మొదటి స్కందములో కథ ప్రారంభంలో ఎవరి వలన ఈ విశ్వానికి (Universe), సృష్టి (Creation), స్థితి (pre servation), లయ (Dissolution) ఏర్పడుతూ ఉంటాయో ఆ పరాత్పరునికి ప్రతినిత్యము స్తుతి చేస్తున్నాను, అంటూ ప్రారంభించారు. విశ్వం సృష్టి, విశ్వం యొక్క ఆవిర్భావం స్థితి, విశ్వం యొక్క నిర్వహణ, విలయం అంటే విశ్వం యొక్క అంతం ఈ మూడు ప్రక్రియలు ఓ నిరంతర చక్రాన్ని పోలి ఉన్నాయి. ఈ ప్రక్రియ ఆధునిక సిద్ధాంతాలైన Cyclic Universe Model, Expanding Universe Theory, Big Bang Theory పోలిక కలిగి ఉంది. ఈ అనంత విశ్వం ఒక పరమ పురుషుడి (GravitationalForce) ఆధీనంలో నడుస్తోంది. పరమ పురుషుడు ఒక్కడే ఈ లోకాలను సృష్టిస్తూ, రక్షిస్తూ, అంతం చేస్తూ ఉంటాడు (Energy).

పోతన అనేక సందర్భాలలో విశ్వ ఆవిర్భావానికి సంబంధించిన మూల సూత్రాలను భక్తి తత్పరతను కలిగించే బ్రహ్మ, విష్ణుమూర్తి, మహేశ్వరుడు మూల కారకులు అంటూ అనేక చోట్ల వివరించారు. ఈ వివరణ నేటి విశ్వ ఆవిర్భావ శాస్త్రానికి పోలిక కలిగి ఉంది.

సీ. విశ్వజనస్థితివిలయంబు లెవ్వని వలన నేర్పడు ననువర్తనమున
వ్యావర్తనమునఁ గార్యములం దభిజ్ఞుఁడై తాన రా జగుచుఁ జిత్తమునఁ జేసి
వేదంబు లజునకు విదితముల్ గావించె నెవ్వడు బుధులు మోహింతు రెవ్వ
నికి నెండమావులు నీటఁ గాచాదుల నన్యోన్యబుద్ధిఁ దా నడరునట్లు
ఆ. త్రిగుణసృష్టి యెందు దీపించి సత్యము భంగిఁ దోఁచు స్వప్రభానిర స్త
కుహకుఁ డెవ్వఁ డతనిఁ గోరి చింతించెద, ననఘు సత్యుఁ బరుని ననుదినంబు.

❖ ఎవనివల్ల ఈ విశ్వానికి సృష్టి, స్థితి, లయలు ఏర్పడుతుంటాయో, ఎవడు సర్వతోముఖమైన కార్య నిర్వహణలో సమర్థుడో, ఎవడు సమస్తానికీ రాజై విరాజిల్లుతుంటాడో, ఎవడు సంకల్పమాత్రం చేతనే బ్రహ్మదేవునికి వేదాలన్నీ తేటతెల్లం చేశాడో, ఎవని మాయకు పండితులు సైతం లోబడిపోతారో, ఎవనియందు సత్వ, రజస్తమో గుణాత్మకమైన ఈ సృష్టి అంతా ఎండమావుల్లో, నీళ్లలో, గాజు వస్తువుల్లోలాగా అసత్యమై కూడ సత్యంగా ప్రతిభాసిస్తూ ఉంటుందో, ఎవడు తన తేజస్సుతో మాయను దూరంగా తొలగిస్తాడో, అనఘుడూ, సత్యస్వరూపుడూ అయిన ఆ పరాత్పరుని ప్రతినిత్యమూ స్తుతి చేస్తున్నాను.

త. పరమపూరుషు డొక్కడాద్యుఁడు పాలనోద్భవ నాశముల్
సొరిదిఁ జేయు ముకుంద పద్మజ శూలి సంజ్ఞల బ్రాకృత
స్ఫురిత సత్త్వ రజస్తమంబులఁ బొందు నందు శుభస్థితుల్
హరి చరాచరకోటి కిచ్చు ననంత సత్త్వ నిరూఢుఁడై.

మొదటి స్కంధము

ఈ అనంత విశ్వానికి అధీశ్వరుడైన పరమపురుషుడు ఒక్కడే. ఆయనే సత్వ రజస్తమో గుణాలను స్వీకరించి హరి, విరించి, రుద్రుడు అనే ముమ్మూర్తులు ధరించి ఈ లోకాలను రక్షిస్తూ, సృష్టిస్తూ, అంతం చేస్తూ ఉంటాడు. అందులో అనంత సత్యగుణ సంపన్నుడైన శ్రీహరి చరాచర ప్రపంచానికి అపార శుభాలను అనుగ్రహిస్తాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మ. అణువో కాక కడున్ మహావిభవుఁడో, యచ్ఛిన్నుఁడో, చిన్నుఁడో,
గుణియో, నిర్గుణుఁడో యటంచు విబుధుల్ – గుంఠీభవత్తత్త్వ మా
ర్గణులై యే విభుపాదపద్మ భజనోత్కర్షంబులం దత్త్వ వీ
క్షణముం జేసెద రట్టి విష్ణు బరమున్ సర్వాత్ము సేవించెదన్.

ఆ పరమాత్ముడు అణుస్వరూపుడా? లేక విశ్వమంతటా వ్యాపించిన మహా స్వరూపుడా? దేశకాలాదులచేత అపరిచ్ఛిన్నుడా? లేక పరిచ్ఛిన్నుడా? ఆయన సగుణుడా? లేక నిర్గుణుడా? అని పండితులు వ్యర్థమైన తత్వాన్వేషణం చేసిచేసి చివరకు ఏ భగవంతుని పాదపద్మాలను అతిశయంగా భజించడం ద్వారా తత్వస్వరూపాన్ని గుర్తిస్తారో అట్టి సర్వవ్యాపకుడూ, సర్వోత్కృష్టుడూ, సర్వాత్మకుడూ అయిన పరాత్పరుణ్ణి భజిస్తాను.

శా. ప్రారంభాది వివేక మెవ్వఁ డొసఁగుం? బ్రారంభసంపత్తి కా
ధారం బెయ్యది? యేమి హేతువు? యదరం బే స్వరూపంబు సం
సారానుక్రమ మూర్ణనాభిపగిదిన్ సాగించె నెల్లప్పుడుం
భారం బెన్నఁడు లేదు! నీ మనువు దుష్ప్రాపంబు వాణీశ్వరా!

❖ ఈ జగత్తుయొక్క సృష్టిని ప్రారంభించే విజ్ఞానం నీ కెవడు ప్రసాదిస్తున్నాడు! ఆ ప్రారంభసంపదకు ఆధార మేమిటి? ఈసృష్టి నిర్మాణానికి హేతు వేమిటి? దీనికి ప్రయోజన మేమిటి? దీని స్వరూప మేమిటి? ❖❖గెస్తున్నా నీకు శ్రమ అనేది లేకుండా ఉన్నది. సరస్వతీనాథా! నీ జీవనపద్ధతి అందరికీ లభ్యపడేది కాదు.

క. మండలములోన భాస్కరుఁ, డుండి జగంబులకు దీప్తి నొసఁగెడి క్రియ, బ్ర
హ్మాండములోపల నచ్యుతుఁ, డుండుచు బహిరంతరముల నొగి వెలిఁగించున్.

❖ తన మండలంలోనే తానుంటూ సూర్యుడు లోకాలకు కాంతి నిస్తున్నాడు. అలాగే అచ్యుతుడు బ్రహ్మాండం లో వుంటూనే లోపలా, వెలుపలా ప్రకాశింపజేస్తున్నాడు.

రెండవ స్కంధం

రెండవ స్కంధంలో 32 వచనంలో ప్రకృతికి ఆధారమైన (fiveelements) గగనం, వాయువు, తేజస్సు, జలం, పృథ్వి, పంచభూతాలను దేహంగా 14 భువనాల స్వరూపమైన విరాట్ రూపంగా వివరించారు, ఈ విశ్వసృష్టికి కారణమైన శక్తి అణు రూపంలో ఉందా అనే ప్రశ్నతో ప్రారంభించి ఈ జగత్తు యొక్క సృష్టిని ప్రారంభించే విజ్ఞానం ఏది? విశ్వమంతటా వ్యాపించిన మహా స్వరూపుడు ఏ శక్తి లో ఉంది. నారదుడు బ్రహ్మను ప్రపంచం ఏ విధంగా సృష్టించబడింది? ఈ విశ్వ సృష్టి జరిగిన వర్ణన ఆధునిక కాస్మాలజిస్టులు చెప్పే విశ్వవిస్తరణ, విశ్వ నిర్మితి, పరిణామ వాదం (evolutionary theory) యధాస్థితి వాదం (study state theory) మహావిస్పోట సిద్ధాంతంలో (Big Bang theory) పోలి ఉన్నాయి. పోతన రెండవ స్కందంలో 73 నుండి 91 వరకు వివరించిన పద్య గద్యాలను పరిశీలిస్తే మన పూర్వులు కాలాన్ని యుగాలుగా, మహాయుగాలుగా, కల్పాలుగా విభజించి సృష్టి, స్థితి, లయం తిరిగి సృష్టి చక్ర నేమి క్రమంలో జరుగుతాయని ఊహించారు. ఆది అంతం లేకుండా విశ్వవిస్తరణ విశ్వముకులన జరుగుతాయని ఆధునిక శాస్త్రవేత్తలు విశ్వ స్పందన సిద్ధాంతం(pulsation theory of universe)తో చెప్పిన విషయంతో పోలిక ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రెండవ స్కందంలోని 90వ పద్యం నేటి సూర్య కేంద్ర సిద్ధాంతం (heliocentric theory)తో పోలిక ఉంది. సౌర కుటుంబంలో సూర్యుడు కేంద్రంగా అన్ని గ్రహాలు తిరుగుతూ ఉంటాయని చెప్పారు

రెండవ స్కందంలో 141వ పద్యం నుండి 198 వరకు శ్రీమన్నారాయణుని లీలావతారంబుల అభివర్ణనము అనే అధ్యాయంలో భగవంతుడు ధర్మసంస్థాపన కొరకు జలచరం మత్స్య అవతారం నుండి పరిపూర్ణ మానవుడు కల్కి అవతారం వరకు క్రమంగా అవతరించాడని భాగవతం చెప్పిన విధానం చార్లెస్ డార్విన్ చెప్పిన థియరీ ఆఫ్ ఎవల్యూషన్ జీవ పరిణామ (theory of evolution) క్రమంతో పోలి ఉంది.

బాహ్యాభ్యంతరంబులం గలుగు బ్రహ్మాండ ప్రమాణం బెంత ?
భూ పాతాళ, కకుబ్ వ్యోమ గ్రహ నక్షత్ర పర్వతంబులును
గురి త్సముద్రంబులును ద్వీపంబులును నేప్రకారంబున సంభవించే? (2-222)

222 లో భూమి పాతాళం దిక్కులు, ఆకాశం గ్రహాలు నక్షత్రాలు పర్వతాలు నదులు సముద్రాలు దీవులు ఎలా ఉద్భవించాయి? బ్రహ్మాండం కొలత ఎంత మహా కాలాన్ని, సూక్ష్మ కాలాన్ని ఎలా కొలవాలి? ఈ విశ్వం సృష్టింప బడక ముందు ఏమి ఉండేది ఇలాంటి ప్రశ్నలతో పోతన విశ్వసృష్టికి ఆధారమైన ఎన్నో విషయాలను సహేతుకంగా ప్రశ్నించాడు

మూడవ స్కంధం

మహాభాగవతంలో మూడవ స్కంధములో మైత్రేయుడు అణు, పరమాణువు సిద్ధాంతాన్ని సూక్ష్మకాలం నుండి మహత్కాలం వరకు కాల విభజనను విదురునకు విశదీకరించిన వర్ణన, 18వ శతాబ్దంలో డాల్టన్ అటామిక్ థియరీతో పోలిక ఉంటుంది. ఈ వర్ణన ఖగోళశాస్త్రంలోని చంద్రగమనం, గ్రహగమనాలు, సూర్యగమనం, రాశీ చక్రాలు లాంటి ఎన్నో నేటి వైజ్ఞానిక అంశాలతో పోలి ఉంది.

భారతీయ జ్ఞాన పరంపరను తెలుగు సాహిత్యంలో సీసము తేటగీతి, వచన ప్రక్రియల ద్వారా తెలియచెప్పిన ఏకైక కవిగా బమ్మెర పోతన ఎప్పుడు మన మదిలో నిలిచిపోతారు. ఆంధ్ర మహాభాగవతం భక్తి గ్రంధమే కాక వైజ్ఞానికంగా కాలాన్ని లెక్కించిన మార్గదర్శిగా తెలుగు సాహిత్య వైజ్ఞానిక సౌరభాలను అందరికీ పంచుతోంది.

అని మైత్రేయుడు విదురునితో పలికి కాలస్వభావం వివరించాలనుకున్నవాడై ఈ విధంగా అన్నాడు.

సీ. భువిఁ దనకార్యాంశమునకు నంతము నన్య వస్తుయోగంబు నేవలన లేక
ఘటపటాదిక జగత్కార్యంబునకు నిజ సమవాయకారణత్వమునఁ బరఁగి
జాలసూర్య మరీచి సంగతగగనస్థ మగు త్రసరేణు షడంశమరయఁ
బరమాణు వయ్యెఁ; దత్పరమాణువం దర్క గతి యెంత తడవు దత్కాల మగును
తే. సూక్ష్మకాలంబు; వినుమది సూర్యమండ, లంబు ద్వాదశరాశ్యాత్మకం బనంగఁ
గలుగు జగమున నొక యేఁడు గడచి చనినఁ, గాల మెంతగు నది మహత్కాల మనఘ!

❖ భగవంతుని సృష్టికార్యానికి అంతు అనేది లేదు. దానికి వేరే వస్తువులతో సంయోగం కూడా అవసరం లేదు. జగత్తులో కుండలు-బట్టలు తయారయ్యే తీరు ఒకటి-సృష్టికార్యం మరియొకటి. కుండ ఈ లోకంలో తయారు కావాలంటే (1) మట్టి (ఉపాదానకారణం) (2) మట్టిని కుండగా రూపొందించటం (సమవాయ కారణం) (3) కు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ండను చేసేవాడు (నిమిత్త కారణం) అవసరం. అట్లే పట నిర్మాణం. ప్రత్తి– ఉపాదానం; దారాలు, నేత– సమవాయి; వస్త్ర నిర్మాత– నిమిత్తం. లోకంలో ఏ కార్యానికైనా పై మూడు అవసరం) భగవత్ సృష్టిలో భగవంతుడు సమవాయ కారణం కూడా అవుతాడు.

(ఇక సృష్టిని ముక్కలు ముక్కలుగా ప్రస్తరిస్తే ఏర్పడే సూక్ష్మాతి సూక్ష్మాంశానికే "పరమాణువు" అని పేరు) సూర్యుని కాంతి కిటికీలో నుండి ప్రసరించేటప్పుడు మన కంటికి కనిపించే చిన్న చిన్న రేణువులలో ఆరవభాగానికి "పరవాణువు" అని పేరు. ఆ పరమాణువుపై ఒక ప్రక్క నుండి మరియొక ప్రక్కకు సూర్యకిరణం పయనించే కాలానికి "సూక్ష్మ కాలం" అని పేరు. (సూక్ష్మ కాలాన్ని కేవలం ఊహించుకోవలసిందే, అది మిక్కిలి అత్యల్పమైన కాలపరివాణం) సూర్యుడు – మేషం మొదలైన పన్నెండు రాశులలో పయనించే కాల పరిమాణం పేరు మహత్కాలం (దీనికే సంవత్సరం అని పేరు. మహత్కాలానికీ– సూక్ష్మకాలానికీ మధ్యనున్న వివిధ కాల పరిమాణాలు మునుముందు వివరింపబడుతాయి.)

వ. అందుఁ బరమాణు ద్వయంబొక్క "యణు" వగు; నణుత్రితయం బొక్క "త్రసరేణు" వగు; నవి మూఁడు గూడ నొక్క "త్రుటి" యగు; నాత్రుటిశతం బొక్క "వేధ" యనంబరఁగు; నట్టి వేధలు మూఁడు గూడ నొక్క "లవం" బనదగు; నవి మూఁడైన నొక్క "నిమేషం" బనంజను; నిమేషత్రయం బొక్క "క్షణం బగు; తత్క్షణ పంచకం బొక్క "కాష్ట" యనం దగు; నవి పదియై నొక్క "లఘు" వన నొప్పు; నట్టి లఘుపంచ దశకంబొక్క "నాడి" యవంబరఁగు; నట్టి నాడికాద్వయం బొక్క "ముహూర్తం" బయ్యె; నట్టి నాడిక లాఱైన –నేడైన–మనుష్యులకు నొక "ప్రహరం" బగు; నదియు "యామం" బనంజ ను;

దివసపరిమాణ విజ్ఞేయంబు వాడికోన్మాన లక్షణం బెఱింగింతు వినుము; షట్పల తామ్రంబునం బాత్రంబు రచియించి చతుర్మాష సువర్ణంబునం జతురంగుళాయామశలాకంబుఁ గల్పించి దానం దత్పాత్రమూలంబున ఛిద్రంబుఁ గల్పించి తచ్ఛిద్రంబునం బ్రస్థమాత్ర తోయంబు పరిపూర్ణంబు నొందువంత కాలం బొక్క "నాడిక" యగు; యామంబులు నాలుగు సన నొక్క "పగ" లగు; రాత్రియు నిప్పగిది జరగు;నట్టి యహర్నిశంబులు గూడ మర్త్యుల కొక దివసం" బగు; నవి పదునేనైన నొక్క "పక్షం" బగు; శుక్ల కృష్ణ నామంబులం బరఁగిన య ప్పక్షంబులు రెండుగూడ నొక్క 'మాసం' బగు; నది పితృదేవతలకు నొక్క "దివసం" బగు; నట్టి మాసంబులు రెండైన నొక్క "ఋతు" వగు; షణ్మాసంబు

లరిగిన నొక్క 'యయనం' బగు; దక్షిణోత్తర నామంబులం బరఁగినట్టి యయనంబులు రెండుగూడి ద్వాదశ మాసంబులైన నొక్క "సంవత్సరం" బగు; నట్టి సంవత్సరశతంబు నరులకుం బరమాయువైయుండుఁ; గాలాత్ముండును నీశ్వరుండునునైన సూర్యుండు గ్రహ నక్షత్ర తారా చక్రస్థుండై పరమాణ్వాది సంవత్సరాంతంబైన కాలంబునం జేసి ద్వాదశరా శ్యాత్మకంబైన జగంబున సౌర బార్హస్పత్య సావన చాంద్ర నాక్షత్ర మాన భేదంబులం గానంబడు చున్నవాఁడై సంవత్సర పరీవత్స రేడావత్స రామవత్సర వత్సర నామంబుల సృజ్యంబైన బీజాంకురంబుల శక్తిం గాలరూపంబైన స్వశక్తిచేత నభిముఖంబుగాఁ జేయుచుఁ బురుషులకు నాయురాది వ్యయంబులం జేసి విషయాసక్తి నివర్తింపం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జేయుచుం గోరికలు గల వారికి యజ్ఞ ముఖంబులం జేసి గుణమయంబులైన స్వర్గాది ఫలంబుల విస్తరింపజేయుచు, గగనంబునఁ బరువువెట్టు. వత్సరపంచక ప్రవర్తకుండగు మార్తాండునకుం బూజ గావింపు మని మైత్రేయుండు పలికిన విదురుం డిట్లనియె.

❖ రెండు పరమాణువులు ఒక "అణువు". మూడు అణువులు ఒక "త్రసరేణువు". మూడు సరేణువులు ఒక "త్రుటి". నూరుత్రుటులు "వేధ". మూడు వేధలు ఒక "లవం". మూడు లవాలు ఒక మేషం". మూడు నిమేషాలు ఒక్క "క్షణం". ఐదు క్షణాలు ఒక "కాష్ఠ". పది కాష్ఠలు ఒక "లఘువు". పదునైదు లఘువులు ఒక "నాడి". రెండు నాడులు ఒక ముహూర్తం. అట్టి నాడులు ఆరు కానీ ఏడు కానీ అయినచో మనుష్యునకు ఒక "ప్రహరం" అవుతుంది. దానినే "యామ" మనీ లేక "జాము" అని అంటారు.

దిన పరిమాణాన్ని తెలిపే నాడిని కొలిచే విధానం చెబుతాను విను. ఆరు పలాల రాగితో పాత్ర సిద్ధంచేసి, నాల్గు మినుగింజల బరువు గల బంగారుతో నాలుగు అంగుళాల పొడవైన కమ్మీ తయారుచేసి, దానితో ఆ పాత్ర క్రింద రంధ్రం చేస్తే, ఆ రంధ్రగుండా తూమెడు నీరు పూర్తిగా క్రిందకు కారడానికి ఎంత కాలం పడుతుందో కాలాన్ని ఒక "నాడి" అంటారు.

నాలుగు జాములు ఒక "పగ"లవుతుంది. అదే విధంగా నాలుగు జాములు ఒక "రాత్రి" అవుతుంది. పగలు రాత్రి కలిస్తే మానవులకు ఒక "దినం" పదునైదు దినాలు ఒక "పక్షం". శుక్ల పక్షం, కృష్ణ పక్షం అని పక్షాలు రెండు. ఈ రెండు పక్షాలూ కూడి ఒక "నెల". అది పితృదేవతలకు ఒక "దినం".

రెండు నెలలు ఒక "ఋతువు". ఆరు నెలలు ఒక "అయనం". దక్షిణాయనం, ఉత్తరాయణం అని అయనాలు రెండు. ఈ రెండూ కలసిన పండ్రెండు నెలలు ఒక "సంవత్సరం". ఈ సంవత్సరం దేవతలకు ఒక్క దినం అవుతుంది. నూరు సంవత్సరాలు మానవులకు పరమాయువు.

కాలమే ఆత్మగా గల సూర్యభగవానుడు గ్రహాలతో నక్షత్రాలతో కూడిన తారాచక్రంలో ఉన్నవాడై పరమాణువు మొదలుకొని సంవత్సర పర్యంతమైన కాలంలో పండ్రెండు రాశులను చుట్టివస్తాడు. ఈవిధమైన సూర్యగమనం వల్ల సౌరమానము, చాంద్రమానము, నక్షత్రమానము అనే భేదాలతో సంవత్సరకాలం ఏర్పడుతుంది. ఇది సంవత్సరం పరీవత్సరం, ఇడావత్సరం,❖❖❖❖

మూడవ స్కంధములో కపిలుడు దేవహూతికి తల్లి గర్భంలో పిండ ఉత్పత్తి క్రమాన్ని సీసము, తేటగీతి, వచనంతో వివరించిన వర్ణన నేటి ఆధునిక పిండ ఉత్పత్తి శాస్త్రము (medical embryology) తో ఖచ్చితంగా పోలి ఉండడం చాలా ఆశ్చర్యకరమైన విషయం.

-: కపిలుండు దేవహూతికిఁ బిండోత్పత్తి క్రమంబుఁ దెలుపుట :-

సీ. కైకొని మఱి పూర్వకర్మానుగుణమున శశ్వత్ప్రకాశకుం డీశ్వరుండు
ఘటకుండు గావునఁ గ్రమ్మఱ జీవుండు దేహసంబంధంబుఁ దివిరి తాల్ప
దొరకొని పురుష రేతోబిందు సంబంధి యై వధూగర్భంబునందుఁ జొచ్చి
కైకొని యొక రాత్రి గలిలంబు పంచరాత్రములు బుద్బుదమును దశమదివస

తే. మందుఁ గర్కంధు వంతయౌ నంతమీఁదఁ, బేశియగు నంతమీఁదటఁ బేర్చి యుండ
కల్పమగు నొక్క నెల మస్తకమును మాస, యమళ మైనను గరచరణములుఁ బొడము.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

❖ 'ఈశ్వరుడు శాశ్వతంగా ప్రకాశించేవాడు, సర్వమూ, సంఘటిత పరచేవాడు, కాబట్టి జీవుడు తన పూర్వకర్మలను అనుసరించి మళ్ళీ దేహాన్ని పొందగోరుతాడు. జీవుడు పురుషుని వీర్యబిందు సంబంధంతో స్త్రీ గర్భంలో ప్రవేశిస్తాడు. ఒక్క రాత్రికి కలిలమై (శుక్రశోణితాల ద్రవమై), తర్వాత ఐదురాత్రులకు బుద్బుదమై, ఆపైన పదవదినానికి రేగుపండంతయై అనంతరం మాంసపిండమై గ్రుడ్డు ఆకారం పొందుతాడు. ఒక్క నెలకు శిరస్సు ఏర్పడుతుంది. రెండు నెలలకు కాళ్లుచేతులు వస్తాయి.

వ. మఱియు మూపత్రయంబున నఖ రోమాస్థి చర్మంబులు లింగచ్ఛిద్రంబులును గలిగి నాల్గవమాసంబున సప్త ధాతువులును బంచమ మాసంబున క్షుత్తృష్ణలును గలిగి, షష్ఠమాసంబున మావిచేతం బొదువంబడి తల్లికుక్షిని దక్షిణ భాగంబునం దిరుగుచు, మాతృభుక్తాన్న పానంబులవలనఁ దృప్తిం బొందుచు నేధమాన ధాతువులు గల్గి జంతుసంకీర్ణంబగు విణ్మూత్ర గర్తంబందుఁ దిరుగుచుఁ గ్రిమిభక్షిత శరీరుండై మూర్ఛలం బొందుచుఁ దల్లి భక్షించిన కటుతిక్తోష్ణ లవణ క్షారామ్ల ద్యుల్బణంబులైన రసంబులచేతఁ బరితప్తాంగుం డగుచు జరాయువునఁ గప్పంబడి బహిఃప్రదేశంబునందు నాంత్రంబులచేత బద్ధుండై కుక్షియందు శిరంబు మోపికొని భుగ్నంబైన పృష్ఠగ్రీవోదరుండై స్వాంగచలనంబునందు నసమర్థుం డగుచుఁ బంజరంబునందుండు శకుంతంబు చందంబున నుండి దైవకృతంబైన జ్ఞానంబునం బూర్వ జన్మ దుష్కృతంబులం దలంచుచు దీర్ఘోచ్ఛ్వాసంబు సేయుచు నే సుఖలేశంబునుం బొందక వర్తించుచు, నంత నేడవనెల యందు లబ్ధజ్ఞానుండై చేష్టలు గలిగి విక్రిమిసోదరుండై యొక్క దిక్కున నుండక సంచరించుచుం బ్రసూతి మారుతంబుల చేత నతివేపితుం డగుచు యాచమానుండును దేహాత్మదర్శియుఁ బునర్గర్భవాసంబునకు భీతుండు నగుచు బంధన భూతంబగు సప్తధాతువులచే బద్ధుండై కృతాంజలి పుటుండు దీనవదనుండునై జీవుండు దా నెవ్వనిచే నుదరంబున వసియింప నియమింపంబడే నట్టి సర్వేశ్వరుని నిట్లని స్తుతియించు.

❖ మూడు నెలలకు గోళ్ళు, వెంట్రుకలు, ఎముకలు, చర్మం, నవరంధ్రాలు ఏర్పడుతాయి. నాల్గవ నెలకు సప్తధాతువులు శుక్లం, శోణితం, మాంసం, చీము, మెదడు, ఎముక, చర్మం కలుగుతాయి. ఐదవనెలకు ఆకలిదప్పులు సంభవిస్తాయి. ఆరవ నెలలో మావిచేత కప్పబడి, తల్లి కడుపులో కుడివైపున తిరుగుతూ ఉంటాడు. తల్లి తిన్న అన్నంతో త్రాగిన నీటితో తృప్తి పొందుతుంటాడు. ధాతువులు (వాత, పిత్త, శ్లేష్మాలు) అభివృద్ధి చెందుతూ ఉంటాయి. మల మూత్రాల గుంటలలో పొర్లుతూ, అందలి క్రిములు శరీరమంతా ప్రాకి బాధపెట్టగా మూర్ఛపోతూ ఉంటాడు.

తల్లి తిన్న కారం, చేదు, ఉప్పు, పులుపు, మొదలైన తీవ్రరసాలు అవయవాలను తపింపచేస్తాయి. మావిచే కప్పబడి, బయట ప్రేగులచే కట్టివేయబడి తల్లిపొట్టలో తలదూర్చి, వంగి ముడుచుకొని పండుకొని ఉంటాడు. తన అవయవాలు కదలించటానికి శక్తిలేక పంజరంలో చిక్కిన పక్షివలె బంధితుడై ఉంటాడు. దైవదత్తమైన తెలివితో, వెనుకటి జన్మలలోని పాపాలను తలంచుకొని, నిట్టూర్పులు విడుస్తాడు. కించిత్తుకూడా సుఖాన్ని పొందలేకుండా ఉంటాడు.

ఏడవ నెలలో జ్ఞానం కలుగుతుంది. కదలికలు కలుగుతాయి. మలంలోని క్రిములతో కలిసి మెలసి ఒకచోట ఉండలేక కడుపులో అటూ ఇటూ తిరుగుతూ ఉంటాడు. గర్భవాయువులకు కంపించిపోతూ దేహాత్మ దర్శనం కలిగి,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విమోచనాన్ని యాచించుతూ మళ్ళీ గర్భవాసం కలిగినందుకు భయపడుతూ బంధనరూపాలైన సప్తధాతువులతో బంధితుడై చేతులు జోడించి దీనముఖుడైన జీవుడు ఏ దేవుడు తనకు ఈ గర్భవాసం కలిగించాడో ఆ సర్వేశ్వరుని ఈ విధంగా సంస్తుతిస్తాడు.

ఐదవ స్కందం

ఐదవ స్కందంలో ఖగోళ శాస్త్రానికి సంబంధించిన (ASTRONOMY) విషు వత్తులు,(EQUINOXES) చాలా విపుల ంగా పద్య గద్యాలతో వివరించిన తీరు నేటి అధునాతన ఖగోళ శాస్త్ర పరికరాల పరిశీలనతో కచ్చితంగా పోలి ఉ ండడం మన తెలుగు కవుల యొక్క వైజ్ఞానిక దృష్టి కోణాన్ని ఆవిష్కరిస్తుంది

మేష సంక్రాంతి మార్చి 21 వసంతకాలం (VERNALEQUINOX), తుల సంక్రాంతి సెప్టెంబర్ 22 శరత్ ఋతువ ు (AUTUMN EQUINOX)

ఈ రెండు సమయాల్లో పగలు 12 గంటలు రాత్రి 12 గంటలు సమానంగా ఉంటాయి అన్న భాగవతంలో చెప్పి న విషయం నేటి ఆధునీక ఖగోళ శాస్త్రవేత్తలు నిరూపణ చేశారు.

-: భగణ విషయము :-

ఆ. కమలజాండ మధ్యగత్నఁడైన సూర్యుండు, భరితమైన యాతపంబుచేత
మూఁడు లోకములను ముంచి తపింపంగఁ, జేసి కాంతి నొందఁ జేయుచుండు.

❖ బ్రహ్మాండం మధ్యలో ప్రకాశించే సూర్యుడు తన వెలుగులో, వేడిమితో ముల్లోకాలనూ ముంచెత్తుతూ ప్రకా శింప జేస్తాడు.

వ. అట్టి భాస్కరుం డుత్తరాయణ దక్షిణాయన విషువులను నామంబులు గల మాంద్య తీవ్ర సమానగతుల నారోహణావరోహణ స్థానంబుల యందు దీర్ఘ హ్రస్వ సమానంబులుగాఁ జేయుచుండు.

❖ సూర్యునికి ఉత్తరాయణం, దక్షిణాయనం, విషువత్తు అనే మూడు గమనాలు ఉన్నాయి. ఉత్తరాయణంలో ఆ గమనం మందకొడిగా, దక్షిణాయనంలో తీవ్రంగా, విషువత్తులో సమానంగా ఉంటుంది. సూర్యుని ఈ మూడు గమనాలను అనుసరించి ఆరోహణ, అవరోహణ, సమస్థానాలలో రాత్రింబవళ్లు దీర్ఘములుగా, హ్రస్వములుగా, స మానములుగా మారుతుంటాయి.

ఆ. మేషతులలయందు మిహిరుం డహోరాత్రు, లందుఁ దిరుగు సమవిహారములను,
బరఁగఁగ వృషభాది పంచ రాసులను, నొక్కొక్క గడియ రాత్రి దక్కి నడుచు.

❖ మేషరాశిలోనూ, తులారాశిలోనూ సూర్యుడు సంచరించుతున్నప్పుడు పగలు రాత్రీ సమానంగా ఉంటాయి. వృ షభం మిథునం, కర్కాటకం, సింహం, కన్య ఈ ఐదు రాసులలో సంచరించే సమయంలో ఒక్కొక్క గడియ ప్రకార ం రాత్రి కాలం తగ్గుతూ వస్తుంది. పగలు పెరుగుతూంటుంది.

ఆ. మించి వృశ్చికాది పంచరాసులను నొ, క్కొక్క గడియ రాత్రి నిక్కి నడుచు,
దివములందు నెల్ల దిగజాఱు నొక్కొక్క, గడియ నెలకుఁ దత్ప్రకారమునను.

❖ అలాగే సూర్యుడు వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం అనే ఐదు రాసులలో ఉన్నప్పుడు ఒక్కొక్క గ డియ ప్రకారం రాత్రి పెరుగుతుంటుంది. పగటి కాలం తగ్గిపోతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఐదవ స్కంధము రెండవ ఆశ్వాసములో సిమ్ సుమార చక్ర స్వరూపం ద్వారా జ్యోతిర్గణాలు నక్షత్ర గమనాలు గ్రహగమనరీతులు విపులంగా విసిదీకరించారు. ఏ ఆధారంతో గ్రహాలన్నీ సూర్యుడు చుట్టూ తిరుగుతున్నాయో సూర్యుడు తన గమనంలో ఏ నక్షత్ర రాశిలో ఎప్పుడు ప్రవేశిస్తాడో 85వ పద్యం నుండి 98 పద్యం వరకు విపులంగా ఇచ్చిన వివరణ నేటి కెప్లర్స్ లాస్ ఆఫ్ ప్లానెటరీ మోషన్ కు (Keplerμs laws of planetary motion) న్యూటన్స్ లా ఆఫ్ గ్రావిటేషన్ కు (Newton's law of GRAVITATION) సరిగ్గా పోలిక ఉంది. దూరదర్శిని లేని ఆ కాలంలోనే ఆనాటి కవులు తన అమోఘమైన పరిశీలన పరిశోధనతో భారతీయ జ్ఞాన పరంపరను ఎలా అందించారో ఈ వివరణ ఎలా ఇచ్చారో నేటి ఆధునిక శాస్త్రవేత్తలకు ఇంకా ఆశ్చర్యం కలిగిస్తూనే ఉంది.

క. పొందుగ జ్యోతిర్గణముల, నందఱ నా శింశుమారమందుల నుండం
గొందఱు దఱచుగఁ జెప్పుచు, నుందురు; వినిపింతు, విను మనూనచరిత్రా!

❖ సచ్చరిత్రుడవైన రాజా! జ్యోతిర్గణాలన్నీ శింశుమారచక్రంలో ఉన్నాయని కొందరు చెబుతుంటారు. ఆ శింశువారచక్ర స్వరూపం నీకు వివరిస్తాను, విను.

ఎనిమిదవ స్కందం

ఎనిమిదవ స్కందములో వృక్ష, జీవ, సస్య, జంతు, ప్రకృతి వర్ణనలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ప్రసిద్ధమైన వృక్షాల పరిచయం, మూలికలు, వన సౌందర్యం, అత్యంత రమణీయంగా త్రికూట పర్వతంలో వర్ణించబడ్డాయి. ఒక ఏనుగు(గజేంద్రుడు) మరియు మొసలి (మకరి) మధ్య జరిగిన పోరాటం ఉనికి కోసం మనుగడ కోసం చేసే పోరాటంలో హెర్బెట్ స్పెన్సర్ చెప్పిన బలవంతులదే మనుగడ (survival of the fittest) తో పోలి ఉంది.

వ. అది మఱియును మాతులుంగ లవంగ లుంగ చూత కేతకీ భల్లాత కామ్రాతక సరళ పనస బదరీ వకుళ వంజుల వట కుటజ కుంద కురవక కురంటక కోవిదార ఖర్జూర నారికేళ సిందువార చందన పిచుమంద మందార జంబూ జంబీర మాధవీ మధూక తాల తక్కోల తమాల హింతాల రసాల సాల ప్రియాళు బిల్వామలక క్రముక కదంబ కరవీర కదళీ కపిత కాంచన కందరాళ శిరీష శింశు పాశోక

పలాశ నాగ పున్నాగ చంపక శతపత్ర మరువక మల్లికామతల్లికా ప్రముఖ నిరంతర వసంతసమయ సౌభాగ్య సంపదంకురిత పల్లవిత కోరకిత కుసుమిత ఫలిత లలిత విటప విటపి వీరున్నివహాలంకృతంబును, మణివాలుకానేక విమల పులినతరంగిణీ సంగత విచిత్ర విద్రుమలతా మహోద్యాన శుక పిక నికర నిశిత సమంచిత చంచూపుట నిర్దళిత శాఖిశాఖాంతర పరిపక్వ ఫలరంధ్రప్రవర్షిత రసప్రవాహ బహుళంబును, గనకమయ సలిల కాసార కాంచన కుముద కహ్లార కమల పరిమళ మిళిత కబళాహార సంతతాంగీకార భార పరిశ్రాంత కాంతా సమాలింగిత కమార మత్త మధుకర విటసముదయ సమీపసంచార సముదంచిత శకుంత కలహంస కారండవ జలకుక్కుట చక్రవాక ఒక బలాక కోయష్టిక ముఖర జలవిహంగ విసర వివిధ కోలాహల బధిరీభూత భూత భోంతరాళంబును, దుహినకరకాంత మరకత కమలరాగ వజ్రవైదూర్య నీల గోమేధిక పుష్యరాగ మనోహర కనక కలధౌత మయానేక శిఖరతట దరీవిహరమాణ విద్యాధర విబుధ సిద్ధ చారణ గరుడ గంధర్వ కిన్నర కింపురుష మిథున సంతత సరససల్లాప సంగీత ప్రసంగ మంగళాయతనంబును గంధగజ గవయ గండభేరుండ ఖడ్గ కంఠీరవ శరభ శార్దూల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శశ చమర శల్య భల్ల సారంగ సాలావృక వరాహ మహిష మర్కట మహోరగ మార్జాలాది నిఖిల మృగనాథ సమ
ాహ సమర సన్నాహ సంరంభ సంచకిత శరణాగత శమన కింకరంబునై యొప్పు నప్పర్వత సమీపంబునందు.

❖ ఆ త్రికూట పర్వతం మాదీఫలం, లవంగం, పుల్లమాదీఫలం, మామిడి, మొగలి, జీడి, అంబాళం, తెగడ,
పనస, రేగు, పొగడ, ప్రబ్బ, మట్టి, కొండమల్లె, మొల్ల, ఎఱ్ఱగోరంట, తుమ్మ, కోవిదారం, ఖర్జూరం, నారికేళం, ఎ
ావిలి, చందనం, వేము, మందారం, నేరేడు, నిమ్మ, పూలగురివెంద, ఇప్ప, తాడి, తక్కోలం, తమాలం, గిరకతా
డి, రసాలం, మద్ది, మోరటి, మారేడు, ఉసిరిక, పోక, కడిమి, గన్నేరు, అరటి, వెలగ, ఉమ్మెత్త, కలజువ్వి, దిరిసె
న, ఇరుగుడు, అశోకం, మోదుగు, పొన్న, సురపొన్న, సంపెంగ, తామర, మరువకం, మంచిమల్లె మొదలైన వా
టితో ఎల్లప్పుడూ నిండి ఉన్నది. ఆ చెట్లు కొమ్మలూ రెమ్మలూ పెనవేసుకొని ఉండేవి. ఆ చెట్లూ తీగలూ నిండుగా
పొటమరిస్తూ చిగురిస్తూ మొగ్గలు తొడుగుతూ పూలు పూస్తూ ఎడతెరపి లేకుండా వసంతకాలపు చక్కదనాలకు నె
లవై ఉంటాయి. ఆ తోటలలో ముత్యాల చిప్పలతో కూడిన ఇసుక తిన్నెలు కుప్ప తెప్పలుగా ఉన్నాయి.
ఎనిమిదవ స్కంధం గజేంద్రమోక్షంలో మొసలికి చిక్కిన ఏనుగు భగవంతుడా భయం కలుగుతుంది నా గతి ఏమ
వుతుందో అన్న సందర్భంలో పోతన ఉత్పలమాల, కందములతో రాసిన సాహిత్య విన్యాసం భారతీయ జ్ఞాన ప
రంపరను ఈ తరానికి విశ్వశాస్త్రాన్ని(cosmogy), మరియు బ్లాక్ మేటర్ బ్లాక్ హోల్స్(black
holes) ను పరిచయం చేస్తుంది.

ఉ. ఎవ్వనిచే జనించు జగ; మెవ్వని లోపల నుండు లీనమై;
యెవ్వని యందు డిందుఁ; బరమేశ్వర్నఁ డెవ్వడు; మూల కారణం
బెవ్వ; డనాదిమధ్యలయుఁ డెవ్వడు; సర్వముఁ దానయైన వాఁ
డెవ్వడు; వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్.

ఈ లోకం ఎవనివల్ల పుట్టుతుందో, ఎవనితో కలిసి ఉంటుందో, ఎవని లోపల లయం పొందుతుందో, ఎవడు ప
రమాత్ముడో, ఎవడు ఈ విశ్వానికి మూలకారణమో; ఎవడు పుట్టడము, గిట్టడము, పెరగడమూ లేకుండా ఉంటా
డో, ఎవడు అన్నీ తానేయై ఉంటాడో– అటువంటి ప్రభువైన భగవంతుణ్ణి. నేను శరణు కోరుతాను.

క. ఒకపరి జగములు వెలి నిడి, యొకపరి లోపలికిఁ గొనుచు నుభయముఁ దానై
సకలార్థ సాక్షి యగు న, య్యకలంకుని నాత్మమూలు నర్థిఁ దలంతున్.

❖ ఒకసారి లోకాలను సృష్టిచేసి, ఇంకొకసారి తనలో చేర్చుకుంటూ, ఆ లోకాలూ రెండూ తానేయై, అన్ని వి
షయాలనూ ఆలోకిస్తూ ఆత్మలకు ఆత్మయైన ఆ పరమాత్ముని ఆసక్తితో ధ్యానం చేస్తాను.

క. లోకంబులు లోకేశులు, లోకస్థులుఁ దెగిన తుది నలోకం బగు పెం
జీఁ కటి కవ్వల నెవ్వం, డే కాకృతి వెలుఁగు నతని నే సేవింతున్.

❖ లోకాలూ, లోకాలను పాలించేవారూ, లోకాలలో ఉండేవారూ అందరూ నశించిన అనంతరం, ఆ కారు
చీకట్లకు అవతల అఖండమైన రూపంతో ప్రకాశించే దేవుణ్ణి నేను భావించి సేవిస్తాను.
ఎనిమిదవ స్కందంలోని వామనమూర్తి (వామనావతారం) విశ్వరూపం పొందే పద్యం (622) విశ్వవిస్తరణను అద
్భుతంగా వర్ణిస్తుంది. ఇందులో సాపేక్షత, రిలేటివిటీ, క్వాంటంమెకానిక్స్ వంటి భౌతికశాస్త్ర అంశాలు కనిపిస్తాయి.
వామనుడు గొడుగు అంత పరిమాణం నుండి అంతరిక్షం మేఘమండలం చంద్రుడు ధ్రువుడు మీదుగా సత్య

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లోకం వరకు పెరగడం, విశ్వం నిరంతరం విస్తరిస్తుందనే (expansion of unverse) ఆధునిక సిద్ధాంతాన్ని గుర్తుచేస్తుంది.

చిన్న పాదంతో మొదలై విశ్వమంతటా వ్యాపించడం ద్వారా స్థలం (space xyz) కాలం (time) లాంటి కొలతలు సాపేక్షమని పోతన పద్యం ద్వారా తెలియవస్తుంది. వటుడి రూపంలో ఉన్న దైవిక శక్తి (potential energy) అనంతమైన విశ్వరూప శక్తిగా (kinetic energy) విస్తరించడం శక్తి నిత్యత్వ సూత్రాన్ని (law of conservation of energy)గుర్తుచేస్తుంది. వామనుడు అణువుల (atoms, micro)స్థాయి నుండి బ్రహ్మాండం (universe, macro)వరకు పెరగడం విశ్వ ఆవిర్భావాన్ని గురుత్వాకర్షణకు (gravitational force) లోబడని దివ్య శక్తిని సూచిస్తుంది. పోతన తెలుగు సాహిత్యం భక్తిని మాత్రమే కాక భారతీయ జ్ఞాన పరంపర లోని వైజ్ఞానిక పరమైన ఆలోచనలను అద్భుతంగా ఆవిష్కరించింది.

శా. ఇంతింతై వటుడింతయై, మఱియుఁ దా నింతై, నభోవీథిపై
నంతై, తోయదమండలాగ్రమున కల్లంతై, ప్రభారాశిపై
నంతై, చంద్రుని కంతయై, ధ్రువుని పైనంతై, మహర్వాటి పై
నంతై, సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై.

❖ పై విధంగా దానాన్ని తీసుకొన్న వామనుడు కొద్ది కొద్దిగా ఎదిగినాడు. ఇంతవాడు అంతవాడైనాడు. అంతవాడు మరింత వాడైనాడు. క్రమక్రమంగా పెరిగిపోతున్నాడు. వరుసగా ఆకాశం కంటె మేఘమండలం కంటె, వెలుగుల రాశికంటే పైకి పెరిగాడు. చంద్రుని వరకూ, ధ్రువతారవరకూ, మహర్లోకం వరకూ, ఆ పైన సత్యలోకం వరకూ పెరుగుతూ బ్రహ్మాండమంతా నిండిపోయినాడు.

మ. రవిబింబం బుపమింపఁ బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై
శ్రవణాలంకృతియై గళాభరణమై సౌవర్ణకేయూరమై
ఛవిమత్కంకణమై కటిస్థలి నుదంచ ద్ఘంటయై నూపుర
ప్రవరంబై పదపీఠమై వటుఁడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్.

❖ వామనుడు బ్రహ్మాండమంతా నిండిపోతున్న ఆ సమయంలో సూర్యబింబం క్రమక్రమంగా అతనికి గొడుగుగా , తర్వాత శిరోమణిగా, తర్వాత మకర కుండలంగా, తర్వాత కంఠాభరణంగా, ఆ తర్వాత బంగారు భుజకీర్తిగా, అటు తర్వాత కాంతులీనే కంకణంగా, అనంతరం మొలలోని గంటగా, ఆ పైన మేలైన కాలి అందెగా, చివరకు పాదపీఠంగా ప్రకాశించింది.

మ. ఒకపాదంబున భూమిఁ గప్పి దివి వేటొంటన్ నిరోధించి యొం
డొకటన్ మీఁది జగంబులెల్లఁ దొడి, యొం డొంటిన్ విలంఘించి, ప
ట్టక బ్రహ్మాండ కటాహముం బగిలి వేఁడ్రంబై పరుల్ గానరా
కొకఁడై వాగ్ధృగలభ్యుఁడై హరి విభుం డొప్పారె విశ్వాకృతిన్.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

❖ విశ్వరూపాన్ని ధరించిన త్రివిక్రముడు ఒక అడుగుతో భూలోకాన్నీ, ఇంకొక అడుగుతో స్వర్గలోకాన్నీ, మరియొ ఇక అడుగుతో పై లోకాలనూ కప్పివేసినాడు. క్రమంగా అన్నింటినీ దాటిపోయినాడు. ఆ మహారూపం పట్టకపోవ డం వల్ల బ్రహ్మాండభాండం పెటపెటలాడి బ్రద్దలైపోసాగింది. ఆయన తప్ప ఇంకెవరూ కనిపించకుండా పోయినా రు. ఆ విశ్వరూపుడు మాటలకూ, చూపులకూ అందరానివాడై శోభించినాడు.

ఆ. ఒక పదంబు క్రింద నుర్వి పద్మము నంటి, కొన్న పంకలవము కొమరుఁ దాల్చె;
నొకటి మీఁదఁ దమ్మి కొదిఁగిన తేఁటినా, వెలసె మిన్ను నృప! త్రివిక్రమమున.

❖ రాజా! ఆ విశ్వరూపంలో ఒక పాదం క్రింద ఉన్న భూమండలం పద్మానికి అంటుకొన్న చిన్న బురదముద్ద వ లె ఒప్పింది. ఇంకొక పాదం మీద ఉన్న ఆకాశం పద్మంమీద వ్రాలిన తుమ్మెదవలె ప్రకాశించింది.

ముగింపు..

బమ్మెర పోతన ఆంధ్ర మహాభాగవతము కేవలము భక్తితత్వంతోనే కాక 12 స్కందములలో ప్రకృతి వర్ణన, కాల నిర్ణయము, విశ్వావిర్భావము, ఖగోళ విషయాలు, అండపిండ బ్రహ్మాండ వర్ణనలు, ఋతువుల వర్ణనలు, గర్భంలో పిండ ఉత్పత్తి దశలు లాంటి ఎన్నో వైజ్ఞానిక విషయాలతో ఇప్పటికీ పోతన భాగవతం ఆధునిక శాస్త్రవేత్తలు చె ప్పిన ఎన్నో సిద్ధాంతాలతో పోలి ప్రయోగాలు సాంకేతిక పరికరాలు లేని ఆ రోజుల్లోనే ప్రకృతిని పరిశీలించి పరిశ ోధించి తపస్శక్తితో భగవత్ భక్తి ఆరాధనతో మన ముందుకు ఎన్నో విషయాలను తీసుకొచ్చిన పోతన శాస్త్రీయ ద ృక్పథం (scientificattitude) **గల కవిగా మన మది గదిలో నిత్య నది ప్రవాహంగా ఆయన పద్యగద్య ధారలు ప్ర వహిస్తూనే ఉంటాయి**

ఆధార గ్రంథాలు:
1.పోతన భాగవతము, తిరుమల తిరుపతి దేవస్థానములు – తిరుపతి
2. శ్రీమద్ భాగవత పంచరత్నములు, గీతా ప్రెస్ – గోరఖ్ పూర్
3. విశ్వరూపం – నండూరి రామ మోహన్ రావు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీనాంధ్ర లేఖనల్లో - జ్ఞాన సంప్రదాయాల పరిశీలన

డా. మెండా దేవానంద్ కుమార్

తెలుగు శాఖాధ్యక్షులు

డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం

1.0. ఉపోద్ఘాతం :

మానవ నాగరికత వికాసం నది లోయ పరివాహిక ప్రాంతంలో వర్ధిల్లినాయి. నాటి విశేషాలను వివిధ రూపాల్లో భద్ర పరిచారు. నాటి సమాజం, రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలు మరియు మతపరమైన ఆచారాల విజ్ఞానాన్ని గురించి ప్రాచీన ఆంధ్ర శాసనాలు అందిస్తాయి. శిలా శాసనాలు, గుహ శాసనాలు, స్తంభ శాసనాలు, తాళపత్ర గ్రంథాలు మొదలైన ప్రాథమిక చారిత్రక ఆధారాలుగా ఉపయోగపడ్డాయి, ఇవి కాలక్రమేణా భాష, సంస్కృతి మరియు విజ్ఞాన సంప్రదాయాల అభివృద్ధిని తెలియజేస్తాయి. లిపి యొక్క ఆరంభం సుమారుగా క్రీ.పూ. 3200 సంవత్సరాలలో నేటి ఇరాక్‌లోని మెసొపొటేమియాలో క్యూనిఫాం లిపి రూపంలో జరిగింది. ప్రపంచంలోని అత్యంత పురాతన లిపులలో ఇది ఒకటి. భారతదేశంలో క్రీ.పూ. 3వ శతాబ్దంలో బ్రాహ్మీ లిపి అభివృద్ధి చెందింది, ఇది అనేక భారతీయ లిపులకు మూలమైంది.

2.0. కీలక పదాంశాలు :

శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు, ఆర్థిక వ్యవస్థలు, విజ్ఞాన సంప్రదాయాలు, లిపి, బ్రాహ్మీ లిపి

3.0. లిపి ప్రారంభం:

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 7000 భాషలు ఉన్నప్పటికీ అన్నిటికి లిపులు లేవు. లిపి ఉన్న భాషలో రాసే విధానం నాలుగు రకాలుగా రాస్తున్నారు. 1. ఎడమ నుండి కుడికి రాసే పద్ధతి (తెలుగు) 2. కుడి నుండి ఎడమకు రాసే పద్ధతి (ఉర్దూ) 3. ఎడమ నుండి కుడికి, కుడి నుండి ఎడమకు రాసే పద్ధతి (సింధు ప్రజలు ఉపయోగించిన సర్పలేఖన లిపి) 4. పై నుండి క్రిందకు రాసే పద్ధతి (చైనీస్) మొట్టమొదటి లిపి వ్యవస్థలలో క్యూనిఫాం ఒకటి, ఇది మెసొపొటేమియాలో సుమారుగా క్రీ.పూ. 3200లో ఉరుక్ నగరంలో అభివృద్ధి చేయబడింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

3.1. భారతదేశంలో లిపి ప్రారంభం:

భారతదేశంలో, బ్రాహ్మీ లిపి క్రీ.పూ. 3వ శతాబ్దంలో పూర్తిగా అభివృద్ధి చెందిన వ్యవస్థగా కనిపించింది, ముఖ్యంగా అశోకుడి శిలా శాసనాలలో దీనిని చూడవచ్చు. గుప్తుల కాలం సంస్కృత భాష, బ్రాహ్మీ లిపి కి స్వర్ణ యుగంగా చెప్పవచ్చు.

3.2. తెలుగు లిపి మూలం:

తెలుగు లిపి ఉత్తర భారత బ్రాహ్మీ లిపి కుటుంబానికి చెందినది. భట్టిప్రోలు శాసనాలలో కనిపించే బ్రాహ్మీ లిపిని పోలిన లిపి నుండి దక్షిణ భారతదేశంలోని లిపులు పరిణామం చెందాయి. లిపి లేఖన పద్ధతులు వివిధ రకాలుగా ఉంటాయి, వాటిలో చిత్రలిపి (hieroglyphs), శబ్దలేఖనం (phonetic writing), మరియు శరాకార లిపి (cuneiform) వంటివి ముఖ్యమైనవి. వీటితో పాటు, అక్షరాలను వ్రాయడానికి వివిధ రకాల విధానాలు కూడా ఉన్నాయి.

4.0. లిపి లేఖన పద్ధతుల రకాలు:

చిత్రలిపి (Hieroglyphs):

వస్తువులు, భావనలను చిత్రాల రూపంలో సూచిస్తారు. ఈజిప్టు లిపి దీనికి ఉదాహరణ.

శబ్దలేఖనం (Phonetic Writing):

శబ్దాలను అక్షరాల రూపంలో సూచిస్తారు. అచ్చులు, హల్లులు కలిసి పదాలను ఏర్పరుస్తాయి.

శరాకార లిపి (Cuneiform):

మెసపటేమియాలో ఉపయోగించే ఒక రకమైన లిపి, ఇందులో శరాకార రూపంలో అక్షరాలు ఉంటాయి.

గ్రంథ లిపి:

పల్లవ లిపి నుండి ఉద్భవించిన సాంప్రదాయ దక్షిణ భారతీయ బ్రాహ్మీ లిపి. లిపి లేఖన పద్ధతులు, చరిత్రలో నాగరికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, సమాచారాన్ని భద్రపరచడానికి, తెలియజేయడానికి ఎంతో ఉపయోగపడ్డాయి. శాసనాల రచన విధానం అనేది ఆ కాలపు సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు, భాష, వ్యాకరణం, సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. శాసనాలు సాధారణంగా రాజులు ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యమైన సంఘటనల నమోదు కోసం ఏర్పాటు చేసేవారు. వాటిలో పద్యాలు, గద్యాలు, వ్యాకరణ సూత్రాలు, సంధులు, సమాసాలు వంటివి ఉపయోగించబడతాయి.

5.0. సాహిత్య రచన : శాసన రచనలో పద్యాలు, గద్యాలు, చంపూ ప్రక్రియలను ఉపయోగించేవారు. వీటితో పాటు, శాస్త్ర, సాంకేతిక, గణిత గ్రంథాలు, ఇతర రచనల్లో కూడా పద్యాలను ఉపయోగించేవారు. రాజులు తమ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆస్థాన పండితులకు అగ్రహారాలు దానం చేసి శిలా శాసనాలు చెక్కించేవారు. దేవాలయాలకు దానం చేసిన దేవుడి మాన్యంగా ఇచ్చిన గ్రామాల సమాచారం దేవాలయాల గోడల మీద చెక్కించేవారు.

భాష :

శాసనాల్లో వాడే భాష, పాత సంస్కృత, ప్రాకృత, ద్రావిడ భాషల మిశ్రమం నుండి వచ్చింది. తెలుగు భాషలో రాసేటప్పుడు వాక్య రచన విధానం, సంధి, సమాస, కారక, విభక్తి, అక్షరాల అమరిక వంటివి ఉండేవి.

వ్యాకరణం :

వ్యాకరణ సూత్రాలు శాసన రచనలో ప్రముఖ పాత్ర పోషించాయి. ఆనాటి ప్రజలు సులభంగా అర్థం చేసుకోడానికి అనువుగా వ్యాకరణ సూత్రాలను అనుసరించేవారు.

విషయం:

శాసనాలు రాజుల దానాలు, విజయాలు, ప్రజల సంక్షేమం, ముఖ్యమైన సంఘటనలు, భూమి వివరాలు, సాక్షుల పేర్లు, వంటి అనేక విషయాలను నమోదు చేసేవారు.

ప్రయోజనం:

ఆనాటి పరిస్థితులను ప్రజలకు తెలియజేయడం శాసనాల ముఖ్య ఉద్దేశ్యం. పుట్టు పూర్వోత్తరాలు అనేది ముఖ్యంగా బ్రాహ్మీ లిపి నుండి తెలుగు లిపి ఎలా ఆవిర్భవించిందో తెలిపే చరిత్ర. ప్రాచీన కాలంలో చిత్రాలు, వంకర టింకర గీతలతో మొదలైన లిపి, కాలక్రమేణా, ముఖ్యంగా విజయనగర సామ్రాజ్యం కాలంలో, కన్నడ లిపి నుండి విడివడి స్వతంత్ర రూపాన్ని సంతరించుకుంది.

ప్రారంభ దశ:

మొదట్లో లిపి చిత్రాల రూపంలో ఉండేది. రాతిబండలు, రాగిరేకులు, తాటాకులు వంటివాటిపై చెక్కడం వలన, రాపడం వలన అది క్రమంగా పరిణామం చెందింది.

బ్రాహ్మీ మూలం:

దక్షిణ భారతదేశంలోని అన్ని లిపులు బ్రాహ్మీ లిపి నుండే ఉద్భవించాయి. బ్రాహ్మీ లిపిలో రాసిన శాసనాలు మొదట భట్టిప్రోలులో లభించాయి.

కన్నడ ప్రభావం:

1100–1400 మధ్య కాలంలో తెలుగు, కన్నడ భాషల లిపిలు ఒకేలా ఉండేవి. ఈ దశలో తెలుగు, కన్నడ నుండి వేరుపడి స్వంత లిపిని అభివృద్ధి చేసుకుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విజయనగర కాలం:

విజయనగర సామ్రాజ్య కాలంలో తెలుగుకు రాజుల మద్దతు లభించి, కన్నడ లిపి వాడకం తగ్గి తెలుగు లిపి పూర్తిగా ఏర్పడింది.

ఆధునిక రూపం:

ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న లిపి, పూర్వపు లిపిల నుండి పరిణామం చెందింది. అక్షరాలు గుండ్రంగా, అందంగా మారడానికి పూర్వీకుల ప్రయత్నాలు కారణం. ప్రాచీన తెలుగు లిపి లేఖన పద్ధతులు బ్రాహ్మీ లిపి నుండి ఉద్భవించాయి, ముఖ్యంగా దక్షిణ బ్రాహ్మీ లిపి నుండి అభివృద్ధి చెందాయి. కాలక్రమేణా, ఈ లిపి కదంబ లిపి ద్వారా తెలుగు-కన్నడ లిపిగా పరిణామం చెంది, 7వ శతాబ్దం తర్వాత స్వతంత్రంగా అభివృద్ధి చెందింది. భట్టిప్రోలు వంటి శాసనాలలో ప్రారంభ తెలుగు లిపి రూపులు కనిపిస్తాయి. తెలుగు లిపికి మూలం బ్రాహ్మీ లిపి. శాతవాహన రాజులు ఈ లిపిని దక్షిణ భారతదేశానికి తీసుకువచ్చారు, ఇది అన్ని దక్షిణ భారత భాషల మూలానికి దోహదపడింది.

కదంబ లిపి ప్రభావం:

కదంబ రాజవంశం బ్రాహ్మీ లిపి నుండి ఈ లిపిని అభివృద్ధి చేసింది, ఇది తరువాత తెలుగు-కన్నడ లిపిగా మారింది. తెలుగు-కన్నడ లిపి విభజన: సుమారు 1300 CE తర్వాత తెలుగు మరియు కన్నడ లిపులు విడిపోయాయి.

ప్రారంభ ఆధారాలు: ఆంధ్రప్రదేశ్ లోని భట్టిప్రోలు స్థూపంలో లభించిన శాసనాలు ప్రారంభ తెలుగు లిపికి సంబంధించిన ఆధారాలను అందిస్తాయి. ఆధునిక రూపం: ఆధునిక తెలుగు లిపి, అబుగిడ (సిలబిక్-ఆధారిత వర్ణమాల) వర్గానికి చెందినది, 36 హల్లులు మరియు 16 అచ్చులతో ఉంటుంది.

6.0. తెలుగులో ప్రసిద్ధమైన శాసనాలు:

1. ధనంజయుని కలమళ్ళ శాసనము
2. ఎఱ్ఱగుడిపాడు శాసనము
3. పుణ్యకుమారుని తిప్పలూరి శాసనము
4. సత్యాదిత్య చోళుని మాలెపాడు శాసనము
5. అరకట వేముల శాసనము
6. వేల్పుచెర్ల శాసనము

7 గణ్ణత్రిణేత్ర వైదుంబ మహారాజు-వన్దాడి శాసనము

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

8. కొండపత్తి శాసనము

9. కొరవి శాసనము

10. కొన్ని పద్యశాసనాలు

11. పాండురంగని అద్దంకి శాసనము

12. యుద్ధమల్లుని బెడవాడ శాసనము

13. జినవల్లభుని కుర్క్యాల శాసనము

14. బణపతి దీర్ఘాసి శాననము

15. గూడూరు శాసనము

16. ఉప్పరపల్లి శాసనము

17. పిరంగిపురము శాసనములోని తెలుగు పద్యములు

18. చిడిపిరాళ్ళ శాసనము

తెలుగు శాసనాల్లో అనేక రకాల విజ్ఞానాంశాలు కనిపిస్తాయి. వాటిలో ముఖ్యమైనవి చరిత్ర, భాష, సంస్కృతి, పరిపాలన, దానాలు, మత విశ్వాసాలు మరియు సామాజిక జీవితం వంటి అంశాలున్నాయి. చరిత్ర పరంగా, శాతవాహన, విష్ణుకుండిన, తూర్పు చాళుక్య, కాకతీయ, గజపతుల వంటి అనేక వంశాల పాలన, వారి విజయాలు, యుద్ధాలు తెలుస్తాయి. భాషాశాస్త్రం ప్రకారం, ప్రాచీన తెలుగు పదాలు, క్రియలు, వ్యాకరణ నిర్మాణాలు ఈ శాసనాల ద్వారా తెలుస్తాయి. శాసనాల్లోని సమాచారంతో పాటు, పరిపాలనలో ఉన్న అధికారుల వివరాలు, దానధర్మాలు, విరాళాలు, పన్నులు, స్థానిక పరిస్థితులు కూడా తెలుస్తాయి.

7.0. తెలుగు శాసనాల్లోని విజ్ఞానాంశాలు :

చరిత్ర :

శాతవాహనులు, విష్ణుకుండినులు, తూర్పు చాళుక్యులు, కాకతీయులు, గజపతులు, రెడ్డి రాజులు మొదలైన రాజుల విజయాలు, యుద్ధాలు, శాంతి సందేశాలు తెలుపుతున్నాయి.కొన్ని శాసనాలలో 'తెలుగు' అనే పదం తొలిసారిగా వాడబడింది. ప్రాచీన తెలుగు పదాలు 'అమ్మ', 'అక్క', 'చెట్టు', 'పుట్ట'. ప్రాచీన క్రియలు 'తిను', 'కొట్టు', 'నడు'. బ్రాహ్మీ లిపి నుంచి తెలుగు లిపి ఎలా అభివృద్ధి చెందిందో సూచించే ఆధారాలు లభించాయి. పరిపాలన మరియు దానాలు,అధికారుల పేర్లు, వారి హోదాలు. పన్నుల వివరాలు. బ్రాహ్మణులకు, దేవాలయాలకు దానం చేసిన భూములు, వస్తువులు. మత విశ్వాసాలు శైవ, వైష్ణవ, బౌద్ధ మతాలకు సంబంధించిన వివరాలు. దేవాలయాల నిర్మాణాలు, విగ్రహాలు. ఆనాటి ప్రజల జీవన విధానం,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సామాజిక వర్గాల గురించి సమాచారం లభిస్తుంది. ఉదాహరణకు మందడం శాసనం వల్ల రుద్రమదేవి పుట్టిన తేదీ తెలిసింది.

రాజకీయాలు మరియు పాలన: రాజుల విజయాలు, పరిపాలనా విధానాలు, భూమి పంపిణీ, పన్నుల వ్యవస్థ వంటి వాటిపై సమాచారం లభిస్తుంది.

సామాజిక ఆచారాలు: అప్పటి సమాజంలోని కుల వ్యవస్థ, స్త్రీల స్థితిగతులు, సామాజిక సంబంధాలు, సామాన్యుల జీవన విధానం వంటి విషయాలు శాసనాల ద్వారా తెలుస్తాయి.

ఆర్థిక వ్యవస్థ: వాణిజ్య మార్గాలు, ఆర్థిక లావాదేవీలు, ప్రజల ప్రధాన వృత్తులు, దానధర్మాలు వంటి ఆర్థిక వ్యవహారాల గురించి అవగాహన ఏర్పడుతుంది.

మతపరమైన సంప్రదాయాలు: వివిధ మతాల ఉనికి, వాటి అభివృద్ధి, ఆలయాల నిర్మాణం, దానాలు, పూజా పద్ధతులు మొదలైన విషయాలను శాసనాలు తెలియజేస్తాయి.

8.0. ముగింపు :

తెలుగు భాష తొలి రూపాన్ని, శాసనాలలో ఉపయోగించిన లేఖన పద్ధతి, పదజాలాన్ని అర్థం చేసుకోవడానికి శాసనాలు ముఖ్యమైనవి. క్రీ.శ. 6-7 శతాబ్దాల నుండి పూర్తి తెలుగు శాసనాలు లభిస్తున్నాయి, వీటిలో ధనంజయుని కలమళ్ళ శాసనం మొదటిదిగా భావిస్తారు. కళలు, వాస్తుశిల్పం, సంగీతం, విజ్ఞాన శాస్త్రం వంటి సాంస్కృతిక అంశాల గురించి సమాచారం వీటిలో లభిస్తుంది. చరిత్రకారులు మరియు పురావస్తు శాస్త్రవేత్తలు ఆంధ్రప్రదేశ్ చరిత్రను పునర్నిర్మించడానికి శాసనాలు ఒక ప్రాథమిక ఆధారంగా పనిచేస్తాయి. శాసనాలు అప్పటి సంస్కృతి, విజ్ఞానం, ఆచార వ్యవహారాల మూలాలను వివరిస్తాయి. తొలి తెలుగు భాష స్వరూపాన్ని, పరిణామక్రమాన్ని తెలుసుకోవడానికి శాసనాలు కీలకమైనవి.

9.0. ఆధార గ్రంథాలు :

1. కృష్ణమూర్తి భద్రిరాజు, సంపాదకులు – తెలుగుభాషా చరిత్ర - తెలుగు విశ్వవిద్యాలయం - హైద్రాబాదు - 1995.
2. చిన్నయసూరి, పరవస్తు - బాలవ్యాకరణం - వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ - మద్రాసు – 1950.
3. నారాయణరావు, చిలుకూరి- ఆంధ్ర భాషా చరిత్రము - వాల్తేరు, ఆంధ్ర విశ్వకళాపరిషత్ - 1937.
4. పరబ్రహ్మ శాస్త్రి, పి.వి - తెలుగు శాసనాలు - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి హైదరాబాదు - 1975.
5. బాలేందు శేఖరం, లక్ష్మీరంజనం ఖండవల్లి - ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి.
6. వెంకటపతి రెడ్డి కసిరెడ్డి - తెలుగు భాషా వికాసం - కె.వి.ఆర్. పబ్లికేషన్స్ హైదరాబాదు.
7. శాస్త్రి బి.యన్. – శాసనాలు - మూసీ పబ్లికేషన్స్ – హైదరాబాదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భాషాభివృద్ధి వ్యూహంగా పద్య గణితం

డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం,
కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయంప్రతిపత్తి),
కొత్తపేట, విజయవాడ -1.
చరవాణి : 90320 44115 / 8897 547 548
email:krkrishna2011@gmail.com

భారతి సేవా సమితి, విజయవాడ వారి సౌజన్యంతో

కీలకపదాలు: భాషా బోధన, బోధన పద్ధతులు, భాషా నైపుణ్యాలు, పద్య గణితం, గణితం - తెలుగు సహ సంబంధం

సంక్షిప్తి: ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు బోధన విషయంలో నూతన విధానాలు, పద్ధతులను అమలుచేయాల్సిన తక్షణ అవసరం ప్రస్తుత విద్యారంగంలో ఎంతగానో ఉంది. సనాతన బోధన పద్ధతులు పునాదిగా చేసుకుంటూ, ఇతర విషయాల్లోని అంశాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక విద్యారంగం అవసరాలు తీరుస్తూనే, మాతృభాష అధ్యయనం పట్ల విద్యార్థుల్లో ఉత్సుకత రేకెత్తించాల్సిన కర్తవ్యం కూడా ఉపాధ్యాయులపై ఉన్నది. పద్యం, అర్థ తాత్పర్య వివరణ, గద్య పఠనం, వివరణ అన్నట్లు సాగిపోతున్న తెలుగు బోధనలో వైజ్ఞానిక అంశాలను ఇమిడ్చి బోధిస్తే విద్యార్థుల్లో భాషాధ్యయనం పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఈ ఆలోచనతో గణితం, తెలుగు భాషలకు ఉన్న సహ సంబంధాన్ని తెలుగు బోధనకు అన్వయం చేసి, తరగతుల్లో భాషాబోధనలో నూతన విధానాలను అనువర్తింపజేయాలన్నదే ఈ పరిశోధన వ్యాస ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం గణితశాస్త్రంలోని వివిధ సాహిత్య పద్ధతుల్లో సాగే అంశాలను తీసుకుని, వాటిని భాషా బోధనకు అనువుగా మార్చి, బోధన చేయడానికి వివిధ పద్ధతులను పరిశీలన చేయడం జరిగింది. విద్యార్థులకు భాషా నైపుణ్యాలు నేర్పించడంతో పాటు మాతృభాష తెలుగు పట్ల ప్రేమను, భాషాధ్యయనం పట్ల ఆసక్తిని కలిగించాల్సిన బాధ్యత కూడా భాషోపాధ్యాయులపై ఉంటుంది. విద్యార్థులు ఆసక్తి చూపించే గణితం వంటి విజ్ఞానశాస్త్రాల్లోని అంశాలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉపయోగించుకుంటూ భాషాధ్యయనం చేయించినట్లయితే, విద్యార్థులు తమకు తెలియకుండానే ఎంతో ఆసక్తితో తెలుగు నేర్చుకుంటారు. క్రీడా పద్ధతులు, వివిధ సాహిత్య ప్రక్రియలు మేళవిస్తూ భాషా బోధన చేస్తే భాషాధ్యయనం పట్ల విద్యార్థుల్లో ఆసక్తి మరింతగా పెంచవచ్చు. ఈ కోణంలో ఉపాధ్యాయులు భాషాబోధనలో మార్పులు తీసుకువస్తే, విద్యార్థులకు ఆసక్తి కలిగి, తెలుగు భాషా అధ్యయన శీలురుగా, వ్యవహర్తలుగా మారే అవకాశం ఉంది.

ఉపోద్ఘాతం

బిడ్డ పుట్టడంతోటే అతడి భాషాధ్యయనం ప్రారంభమవుతుంది. పొత్తిళ్ళలో పెట్టుకుని తల్లి తన పసిపాపతో మాట్లాడే ప్రతి మాటా అతడి మస్తిష్కంలోకి చేరుతుంది. తల్లి ఏ భాషలో మాట్లాడుతోందో అతడికి అర్థమవుతుంది. ఫలానా భాష అనే పేరు తెలియకపోయినా, తాను తిరిగి ఆ భాషలో ప్రతిస్పందించలేకపోయినా రోజుల వయసున్న బిడ్డ కూడా భాషను అర్థం చేసుకుంటాడని అనేక పరిశోధనల్లో నిరూపితమైంది. అంటే, తల్లి అత్యంత సహజమైన తన ప్రేమను వ్యక్తీకరించటానికి అసంకల్పితంగా ఏ భాషను ఉపయోగిస్తుందో ఆ భాషనే ప్రతి బిడ్డా ప్రాథమికంగా అధ్యయనం చేస్తాడు. అతడు క్రమంగా పెరిగి, భాషను ఉపయోగించి తన భావాలు చెప్పే వయసుకు చేరుకునేసరికి తల్లి మాట్లాడే భాష అతడి మీద అత్యధికంగా ప్రభావం చూపిస్తుంది. ఆ తర్వాత తండ్రి, ఇతర కుటుంబ సభ్యులు మాట్లాడే భాష అతడి ఆలోచన మీద పనిచేస్తుంది. ఈవిధంగా మొట్టమొదటగా తల్లి, ఆ తర్వాత ఇతర కుటుంబ సభ్యులు బిడ్డ చేత భాషాధ్యయనం చేయిస్తారు. ఎప్పుడైతే భాషాధ్యయనం ప్రారంభమవుతుందో అప్పుడే భాషా బోధనలో సవాళ్ళు మొదలవుతాయి. తల్లి బిడ్డ ఎదుట భాషను ఉచ్చరించే తీరు, ఉపయోగించే మాండలికం, హావభావ వ్యక్తీకరణలు, అంగవిక్షేపాదులన్నీ బిడ్డ మీద అసంకల్పితంగా ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ ప్రక్రియ జరుగుతోందనే విషయం అటు భాషా వ్యవహర్తలకు గానీ, బిడ్డకు గానీ తెలియదు. కేవలం యాదృచ్ఛిక / అసంకల్పిత బోధన, అధ్యయనం ఇక్కడ జరుగుతాయి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, తల్లితో పాటు కుటుంబ సభ్యులు చక్కని భాషను దైనందిన వ్యవహారంలో ఉపయోగిస్తే పిల్లవాడికి ఆ భాష పట్ల చక్కని అభిప్రాయం కలిగించటంతో పాటు ప్రాథమిక అధ్యయనం కూడా సవ్యదిశలో సాగుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆంగ్ల విద్యావ్యామోహం కారణంగా తల్లిదండ్రుల్లో తీవ్రంగా కనిపిస్తున్న ఒక ధోరణి ఏమిటంటే... బిడ్డకు ఆంగ్ల భాష బాగా రావాలనే కోరికతో నిత్య వ్యవహారాలన్నిటికీ ఆంగ్ల భాషనే వినియోగించటం. కనీసం చిన్నమాట కూడా తెలుగులో మాట్లాడటానికి తల్లిదండ్రులు ఈ రోజుల్లో ఒప్పుకోవటం లేదు. తప్పులున్నా, రాకపోయినా ఆంగ్లమే మాట్లాడాలని బిడ్డల్ని శాసిస్తున్నారు. దీంతో ఒకరకమైన ఇబ్బందికర పరిస్థితుల్లో బిడ్డలు ఆంగ్లభాషకు అలవాటు పడుతున్నారు. ఫలితంగా వారి ఆలోచనల్లో ఎదుగుదల కుంటుపడుతోంది. ఎన్నో శాస్త్రీయ పరిశోధనల్లో ఈ విషయం నిరూపితమైంది కూడా. భాషా బోధనలో ఇది తొలి సవాలు. దీన్ని ఎదుర్కోవలసింది తల్లిదండ్రులే. ఇందుకు మరొక పరిష్కారం లేదు. మాతృభాష పట్ల బిడ్డకు ప్రేమ కలిగించి, వారి మేధోవికాసానికి బాటలు వేయాల్సింది తల్లిదండ్రులే తప్ప మరొకరు కాదు. ఇక, భాషా బోధనలో రెండో దశ లేదా రెండో సవాలు పాఠశాలలో మొదలవుతుంది. ''ఆటపాటల వంటి క్రీడా పద్ధతుల్లో భాషాబోధన / అధ్యయనం చేయించాలని విద్యావిధానాలు''1 చెబుతున్నాయి. పద్యాలు, గేయాల వరకు అయితే ఏ ఇబ్బందీలేదు. వర్తమాన విద్యావిధానం సూచిస్తున్న శ్రవణ సామర్థ్యాన్ని వీటితో సాధించవచ్చు. ఇక, పఠనం, లేఖనం వంటి భాషా నైపుణ్యాల సాధనకు ఉపాధ్యాయుడు సాధారణ బోధన పద్ధతులతో పాటు నూతన బోధన విధానాలను అనురించాల్సి ఉంటుంది.

గణితం- భాష

గణితంలో భాషకు ప్రాధాన్యత ఉండదనే వాదన సాధారణంగా అన్నిచోట్లా వినిపిస్తుంది. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు తరగతుల్లో ఎవరైన గణిత అధ్యాపకుడు భాష గురించి మాట్లాడినా, చేస్తున్న లెక్కల్లో భాషాదోషాలు పట్టుకున్నా విద్యార్థులే మ్యాథ్స్ లో లాంగ్వేజ్ ఏంటి సార్? అంటూ సన్నాని నొక్కులు నొక్కుతారు. ఇది చాలా చోట్ల కనిపించే సన్నివేశం. ఎందరో ఉపాధ్యాయులు / అధ్యాపకులకు అనుభవంలోకి వచ్చిన సందర్భం కూడా. భాషకు, గణితానికి సంబంధం ఏమిటనేది? అర్థం లేని ప్రశ్న అనేది చాలా మంది వాదన లేదా భావన. ఇంకా మాట్లాడితే, గణితానికి, భాషకు మధ్య సంబంధం గురించి మాట్లాడటం అనేది ఓ పిచ్చివాడి ప్రేలాపన. బాహ్య పరిశీలనలో ఈ రెండు అంశాలకు మధ్య లంకె ఏమీ ఉండదనే అనిపిస్తుంది. కానీ, కొద్దిగా పరిశీలన చేస్తే శ్రశ్రగణితం, భాష - ఈ రెండు ఒకదానితో ఒకటి అంతర్గత సంబంధం కలిగి ఉన్నాయనే విషయం స్పష్టమవుతుంది. అంతేకాదు...

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భాషను అభివృద్ధి చేయటానికి మనకు ఉన్న అత్యుత్తమమైన మార్గాల్లో గణితం ఒకటనే విషయం స్పష్టమవుతుంది.''2 వర్తమాన సమాజ పరిస్థితులు, విద్యారంగాన్ని పరిశీలిస్తే తల్లిదండ్రులతో సహా మొత్తం సమాజం భాషకు అతి తక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. గణితం, విజ్ఞానశాస్త్రాల అధ్యయనం పైనే అందరికీ ఆసక్తి ఉంది. ఈ క్రమంలో భాషాభివృద్ధి కుంటుపడుతోందనేది భాషావేత్తల ఆందోళన. అయితే, కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటూ, భాషాబోధనలో వినూత్నత తీసుకున్న వస్తే సమాజం కోరుకున్న విజ్ఞానశాస్త్రాలను వారికి నేర్పిస్తూనే భాషను అభివృద్ధి చేయవచ్చు. విద్యార్థుల్లో భాషాధ్యయనం పట్ల ఆసక్తి కలగజేయవచ్చు. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో 15 సంవత్సరాల పాటు అధ్యాపకుడిగా పనిచేసిన ప్రస్తుత పత్ర రచయిత తన ఛాత్రోపాధ్యాయుల సహకారంతో చేసిన కొన్ని ప్రయోగాలు 'భాషాభివృద్ధి వ్యూహంగా పద్యగణితా'న్ని ఎంచుకుంటే చక్కని ఫలితాలు వస్తాయని నిరూపించాయి. వాటిలో కొన్నిటిని ఈ పత్రంలో వివరించడం జరిగింది. (సందర్భానుగుణంగా కొన్ని శ్లోకాలను కూడా ప్రయోగానికి తీసుకోవటం జరిగింది. పద్యాలతో పాటు వాటిని కూడా ఈ వ్యాసంలో ప్రస్తావించటం జరిగింది)

శ్లోకాలతో ఆల్‌జీబ్రా

ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చేసరికి విద్యార్థుల్లో అవగాహన, వినియోగ నైపుణ్యాలు బాగా ఎక్కువగా ఉంటాయి. వీరికి గణితాన్నిబోధించే సందర్భంలో ఉపాధ్యాయుడు భాషా పరమైన కొన్ని ప్రయోగాలు చేయాలి. ఎలాగంటే...ఎనిమిది నుంచి పదో తరగతి వరకు ఉన్న గణితశాస్త్ర పాఠ్యగ్రంథాల్లో ఆల్‌జీబ్రా అంశాలు బోధించే సమయంలో మన ప్రాచీన గణిత గ్రంథాల గురించి సందర్భానుగుణంగా ప్రస్తావన తీసుకురావాలి. ఉదాహరణకు... లీలావతి గణితంలో ఉన్న అంశాలను ప్రస్తావన చేసి, అందులోని కొన్ని శ్లోకాలను విద్యార్థులకు నేర్పించాలి. అంతిమంగా శ్లోకరూపంలో ఉన్న గణిత సమస్యలను విద్యార్థుల చేత సాధన చేయించాలి. ఇందుకు ఒక ఉదాహరణ చూద్దాం.

బాలే! మరాలకుల మూల దలాని సప్త / తీరే విలాస భర మంథర గాణ్య పశ్యమ్

కుర్వచ్చ కేలి కలహం కలహంస యుగ్మం / శేషం జలే వద మరాలకుల ప్రమాణమ్!!

ఈ శ్లోకానికి3 భావం ఏమిటంటే.. ఓ అందమైన సరస్సులో కొన్ని హంసలు విహరిస్తున్నాయి. అక్కడ ఎన్ని హంసలు ఉన్నాయో వాటి సంఖ్యామూలంలో 7/2 వంతు కేళీవిలాసంతో నెమ్మదిగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సరస్సు ఒడ్డుకు చేరుకున్నాయి. మిగిలిన రెండు హంసలు హాయిగా జలక్రీడలాడుతూ ఉంటే మొత్తం హంసల సంఖ్య ఎంత? ఇదీ భాస్కరాచార్యుడు మనల్ని లీలావతి పేరుతో అడిగిన ప్రశ్న. సాధారణ గణితభాషలో చెప్పాలంటే ఈ లెక్కను ఎక్స్ మైనస్ సెవెన్ బై టు ఎక్స్ అనే సమీకరణాన్ని సాధన చేయమని అడగాలి.

ఇలా అడగటం కన్నా కవిత్వఛాయలో ఓ అందమైన ప్రకృతి దృశ్యం, దూరంగా ఒక సరస్సు, అందులో హంసలు ఆడుకోవటం, కొన్ని హంసలు అలా ఆడుకుంటూ ఆడుకుంటూ ఒడ్డుకు రావటం... ఇలా ఓ మధురమైన భావనను పరిచయం చేస్తూ విద్యార్థిని లెక్క అడగటం అతడికి ఏదో తెలియని ఉత్సాహాన్ని తీసుకువస్తుంది. లెక్క చేయాలని ప్రయత్నించే క్రమంలో విద్యార్థి శ్లోకాన్ని అనేకసార్లు ఎంతో శ్రద్ధగా చదువుతాడు. ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటాడు. సమస్యకు సాధన కనుగొనే సమయానికి శ్లోకం కూడా విద్యార్థికి కంఠతా వచ్చేస్తుంది. ఈ క్రమంలో విద్యార్థి అతనికి తెలియకుండానే నూతన పదాలకు అర్థం నేర్చుకుంటాడు. నేర్చుకున్న కొత్త పదాలను నూతన సందర్భాల్లో వినియోగిస్తాడు. తానూ అలాంటి శ్లోకాన్ని రాయాలని ప్రయత్నిస్తాడు. ప్రస్తుతం విద్యారంగంలో అనుసరిస్తున్న నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఇ) ప్రకారం విద్యార్థులు సాధించాల్సిన విద్యాప్రమాణాలైన 'అవగాహన, ప్రతిస్పందన, ప్రశంస, నూతన సందర్భాల్లో వినియోగించటం' అనే సామర్థ్యాలు కూడా విద్యార్థిలో పెరుగుతాయి. గణితంతో పాటు భాషాధ్యయనం పట్ల కుతూహలం కూడా విద్యార్థిలో వృద్ధి చెందుతుంది.

కటపయాది పద్ధతి : మన ప్రాచీన గణితశాస్త్రవేత్తల్లో ప్రసిద్ధి పొందిన మరొక వ్యక్తి ఆర్యభట్ట. ఈయన ప్రకటించిన కటపయాది పద్ధతి 4 అత్యంత మనో వైజ్ఞానికమైందిగా పాశ్చాత్యులు సైతం అంగీకరించారు. అక్షరాలకు, అంకెలకు మధ్య సంబంధాన్ని ఏర్పరచి, అతి పెద్ద సంఖ్యలను సైతం అతి తేలికగా గుర్తుంచుకునే విధానం ఇది. దీని ద్వారా సాధారణంగా అందరూ గణిత పరిభాషలో చెప్పుకునే 'పై' విలువను 22 స్థానాల వరకు అతి తేలికగా గుర్తుపెట్టుకోవచ్చు. ఆర్యభట్ట ఇచ్చిన అక్షరాలు, అంకెల సంబంధాన్ని ఈ పట్టిక ద్వారా ప్రకటించవచ్చు. కేవలం 'పై' విలువ మాత్రమే కాదు... సాంఘికశాస్త్రం విషయంలో విద్యార్థులు సాధారణంగా ఎదుర్కొనే సమస్య ` 'సంవత్సరాలు గుర్తుపెట్టుకోవటం' కూడా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆర్యభట్ట పద్ధతి ద్వారా నివారించవచ్చు. ఈ విధానం విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించి, భాషాధ్యయనం పట్ల వారికి ప్రేరణ కలిగిస్తుంది.

పద్యాలతో భాగాహారం

మల్లన గణితంలోని సీస పద్యం బాగా వ్యాప్తిలో ఉంది. 'ఖర్జూర ఫలములు గణకుండు కొని తెచ్చి సగపాలు మోహంపు సతికినిచ్చె...'5 అంటూ ఆ పద్యం సాగుతుంది. చివరగా ఈ పద్యంలో పేర్కొన్న వ్యక్తి ఎన్ని ఖర్జూర ఫలాలు కొనుగోలు చేశాడు? ఎవరెవరికి ఎన్నెన్ని ఫలాలు ఇచ్చాడు? అనే ప్రశ్న ఉంటుంది. భాగాహారాలు, శాతాలకు సంబంధించిన ఈ ప్రశ్నను ఇలా పద్యరూపంలో అడగటం వల్ల ఏ మాత్రం కష్టంలేకుండానే సాధకుడు ఫలితాన్ని కనుగొనటం ప్రారంభిస్తాడు. పద్యం కూడా కేవలం ప్రశ్నగా కాకుండా 'ఒక వ్యక్తి ఇంటికి వెళ్తూ ఖర్జూర పండ్లు కొనుక్కోవటం, అందులో సగం భార్యకు ఇవ్వటం, మిగిలినవాటిలో సగం తమ్ముడి భార్యకు ఇవ్వటం...' ఇలా సాగటం వల్ల మన ఇంట్లో జరిగిన సన్నివేశమే అనే భావన విద్యార్థికి కలుగుతుంది. పనిలో పనిగా సీస పద్యం అంటే ఏమిటి? కవి ప్రయోగించిన భాషలోని సౌందర్యం మొదలైన భాషాంశాలూ విద్యార్థి నేర్చుకుంటాడు. అంటే పద్య రూపంలో ఉన్న గణిత ప్రశ్నల్ని సాధన చేయించటం వల్ల గణితం, భాష ` రెండిటి అభివృద్ధి ఏకకాలంలో సాధ్యమవుతుంది.

పద్యాలతో సమీకరణ సాధన

పావులూరి మల్లన బాణీలో ఆంధ్ర లీలావతి పేరుతో తడకమళ్ళ కృష్ణారావు పద్యరూపంలో గణిత గ్రంథం రచించారు. అందులోంచి తీసుకున్న ఉదాహరణ.

సౌధతలమున విహరించె సప్తమాంశ / మష్టమూలంబు శయన గృహాంతరమున
జనగ యేబది యారుండె జాలకముల / గృహ కపోత గణమ్మెంత మహత కీర్తి!

ఈ పద్యం6 భావం ఏమిటంటే మొత్తం పావురాల్లో ఏడో వంతు మేడ మీద ఉన్నాయట. వాటిలో అష్టమూలం అంటే ఎయిత్‌రూట్ పడకగదిలో ఉన్నాయట. మిగిలిన 56 పావురాలు వలలో చిక్కుకున్నాయట. అయితే మొత్తం పావురాలు ఎన్ని అనేది సమస్య. దీన్ని గణితాత్మకంగా ఓ సమీకరణంగా రాయటం కన్నా ఓ ఇంట్లో పావురాలు ఉన్నాయి, వాటిలో కొన్ని పడకగదిలో ఉన్నాయంటూ చెప్పటం వల్ల విద్యార్థికి లెక్క చేయాలనే ఉత్సాహం కలుగుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పావురాలంటే పిల్లలకు చాలా ఇష్టం. రోజువారీ మాట్లాడుకునే ఇల్లు, పడకగది, వల.. అన్నీ మన చుట్టూ ఉన్న విషయాలే కదా? ఇందులో కష్టం ఏముందనే భావం పిల్లాడికి కలుగుతుంది. తేలికగా లెక్క చేసేస్తారు. అంటే విద్యార్థికి గణితం అంటే ఏదో కష్టమైన విషయం అని భయం కలగకుండా మన చుట్టూ ఉన్నవే... మనకు తెలిసినవే అనే భావం కలిగించి వారిని గణిత సమస్యల సాధన పట్ట ఉద్యుక్తులను చేయటంలో భాష ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. ఇక్కడ భాష, గణితం రెండూ ఒకదాన్ని మరొకటి ప్రభావితం చేస్తున్నాయి. గణితాన్ని తేలికచేయటానికి భాష ఉపయోగిస్తే, భాషాధ్యయనానికి గణిత విద్యార్థిని పద్యరూప గణితం ప్రేరేపిస్తుంది.

ఆధునిక కవిత్వం – గణితం : ఆధునిక కవిత్వాన్ని పరిశీలన చేస్తే, ఆరుద్ర వంటి మహానుభావులు సైతం తమ కవిత్వంలో గణితాంశాల్ని ప్రస్తావించిన సందర్భాలు కనిపిస్తాయి. తొమ్మిది, పది తరగతుల్లో విద్యార్థికి పైథాగరస్ సిద్ధాంతం చెప్పాలి. ఉపాధ్యాయులకు ఇదొక పెద్ద సమస్య. ఇందుకు పాఠ్యపుస్తకాల్లోనే నాలుగైదు రకాల నిరూపణలు ఉన్నాయి. ఉపాధ్యాయులు వీటిల్ని విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పటానికి చాలా కష్టపడుతుంటారనేది అందరికీ తెలిసిన విషయమే. ఆరుద్ర రాసిన 'త్వమేవాహం'లో 'పెద్దములు' అనే కవిత ఆధారంగా పైథాగరస్ సిద్ధాంతాన్ని తేలికగా చెప్పొచ్చు. ఎలాగంటే...

చిన్న చిన్న చీమలు వగైరా - అడుగు భుజం

ఉత్పత్తి చేసే ఆహారం మీద ఆధారపడ్డ వారు - అడుగు భుజం

ఈ భుజాల పరస్పర సంఘర్షణల ఫలితం

ఈ భుజాల కర్ణం మీది చతురస్రం

ఈ చతురస్రపు వైశాల్యం ఈజిక్వల్టు

రెండు విభిన్న భుజాలపై గల చతురస్రాల్లోని తమిస్రం 7

శ్రామికవర్గపు శ్రమను పెట్టుబడి దారులు దోచుకుతింటున్నారనే భావాన్ని గణితం ఉపయోగించి ఆరుద్ర ఎంతో తేలికగా చెప్పారు. విద్యార్థికి ఈ ఉదాహరణ ఇస్తే, ఇలాంటి కవితారూప గణితం కోసం అధ్యయనం ప్రారంభిస్తాడు. ఇందులో అంతర్లీనంగా భాషాధ్యయనం కూడా జరుగుతుంది.

సామెతలు- గణితం :

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు సాహిత్యంలో జనసామాన్యానికి అతి చేరువైన సాహితీ ప్రక్రియ 'సామెతలు'. మొత్తం జీవితకాలంలో కనీసం ఒక్క సామెత కూడా ఉపయోగించని మనిషి ఈ భూమ్మీద ఉండడనేది శాశ్వత సత్యం. కనీసం మాటల్లో అయినా అదేదో సామెత చెప్పినట్లు అంటారు. అంతగా మానవ జీవితంలో పెనవేసుకున్నాయి సామెతలు. ఈ సామెతల్లో గణిత సంబంధమైనవి అనేకం ఉన్నాయి. ఆరు నూరైనా నేనాపని చేసి తీరతానంటాడు ఓ పెద్దమనిషి. అసలు ఆరు నూరు ఎందుకవుతుందనేని ఆయనకు అనవసరం. అలాగే, అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అని వాపోతాడు ఓ వ్యాపారి. అమ్మటం, కొనటం.. అందులో ఉన్న లాభనష్టాలు ఆయనకే వదిలేద్దాం. పదహారణాల తెలుగింటి ఆడపిల్లలా ఉందంటారు బొంబాయి నుంచి వచ్చిన తెలుగు రాని కథానాయిక. రూపాయికే దిక్కులేని ఈ రోజుల్లో ఇంకా ఈ అణాలు... అందులోను ఏదో లెక్కపెట్టినట్లు ఈ పదహారు అణాలేమిటంటే.. పదహారు అణాలు సుమారుగా ఈ నాటి రూపాయి - అంటే 100 పైసలుకు సమానం. అంటే నూరుశాతం తెలుగింటి ఆడపిల్లలా ఉందని ఆ సామెతకు అర్థం. దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్షుగా ఉంది నా పరిస్థితి అంటాడు ఒకాయన. క్షణం తీరిక లేదు దమ్మిడీ ఆదాయం లేదంటాడు మరొకాయన. ఇలా ఎవరెన్ని చెప్పినా వారందరి సాదకబాధకాలు వ్యక్తం చేస్తున్నది గణితాంశాల్లో అనేది సుస్పష్టం. ఇలా, గణితరూపంలో ఉన్న సామెతల్ని 8 విద్యార్థుల చేత సేకరింపజేయిస్తే, తెలుగు విద్యార్థుల కన్నా గణిత విద్యార్థులే భాషాధ్యయనంలో ముందుంటారు.

కవిత్వం - గణితం : గత ఏడాది వాలెంటైన్స్ డే సమయంలో ఓ అజ్ఞాత యువకవి రాసిన కవిత వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లో చాలా ప్రసిద్ధి పొందింది. ఓ పత్రిక నిర్వహించిన పోటీ కోసం అతడు ఈ కవిత రాసినట్లు అందులో ఉంది. ఆ కవిత ఏమిటంటే...

ప్రేమ + మనసు మనసు కలపాలి - ప్రేమ - ఈర్ష్యా ద్వేషాలు తీసేయాలి

ప్రేమ X అమ్మానాన్నలను గౌరవించాలి - ప్రేమ / కష్టాలను భాగించాలి

ప్రేమ = ఇష్టాలను మిగుల్చుకోవాలి - ఇదే ప్రేమ గణితం.. ఇదే ప్రేమ జీవితం

ఇలాంటి సరదా ప్రయోగాలు (సాహిత్యం వరకేనని మనవి) విద్యార్థులతో చేయిస్తే, సాహితీ ప్రక్రియల పట్ల ఆసక్తి పెంచుకుని, వాటిని అధ్యయనం చేస్తారు. అంతిమంగా మన లక్ష్యమైన భాషాధ్యయనం నెరవేరుతుంది. ఇలాంటిదే మరో ప్రయోగం...లెక్కల కుర్రాడి వలపు లేఖ 9

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

డియర్ రేఖ, 'వాస్తవ సంఖ్యా సమితి' లాంటి నా జీవితంలోకి 'కల్పిత సంఖ్య'లా చొరబడ్డావు. అప్పటినుంచి 'క్రమభిన్నం'లా సాఫీగా నా జీవితం 'అపక్రమభిన్నా'నికి ఎక్కువ, 'మిశ్రమ భిన్నా'నికి తక్కువగా మారింది. మనిద్దరి వయసులూ 'సామాన్య నిష్పత్తి'లో ఉన్నాయనుకున్నా గానీ మన భావాలు 'విలోమానుపాతం' అని తెలుసుకోలేకపోయా. నువ్వు దక్కవని తెలిసాక నా కన్నీళ్ళ 'ఘన పరిమాణం' కొలిచే పాత్ర లేదు. నా హృదయ వేదన 'వైశాల్యా'నికి సూత్రం లేదు. నీతో 'సంకలనం' ఇష్టాల 'వ్యవకలనమ'ని, కష్టాల 'గుణకారమ'ని అంతంలేని 'ఆవర్తనం కాని భాగాహారం' అని, తెలుసుకోలేకపోయా. కానీ, మన ప్రేమకు 'సమీకరణాలన్నీ' సాధన లేని 'అసమీకరణాలు' అవుతాయని కలలో కూడా ఊహించలేదు. 'నిరూపణ'లేని 'సిద్ధాంతా'నికి 'దత్తాంశం' నువ్వయితే 'సారాంశం' నేనయ్యా. నా 'ప్రమేయం' లేకుండానే నీతో ఏర్పడ్డ ఈ సంబంధం 'తుల్య సంబంధం' కాకపోయినా కనీసం స్నేహబంధమైనా కాలేదు. ఇంతకాలం 'సమైక్యరేఖ'లా ఉన్న నువ్వు ఒక్కసారిగా 'సమాంతర రేఖ'గా ఎందుకుమారావో తెలియదు. ఏది ఏమైనా, అమ్మాయితో వ్యవహారం 'సున్నాతో భాగహారం నిర్వచితం కాద'ని ఇన్నాళ్ళకు తెలుసుకున్నా.

ఇట్లు

నీ విఫలప్రేమ గణిత విద్యార్థి

ఎంతో ఆసక్తిగా ఉన్న ఈ గణిత విద్యార్థి ప్రయోగం సాధారణ సాహితీ విద్యార్థి కన్నా ఎంతో ఉన్నతంగా ఉందని మెచ్చుకోక తప్పదు. ఇలా మరెన్నో ప్రయోగాలు విద్యార్థులతో చేయించవచ్చు. అంతిమంగా భాషాధ్యయనానికి పద్య / కవిత రూప గణితాన్ని సాధనంగా చేసుకోవచ్చు. **ముగింపు.** భాష, విజ్ఞాన శాస్త్రాలు `రెండూ ఒకదానితో ఒకటి అంతర్గత సంబంధం కలిగిఉంటాయి. భాషా బోధనలో ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఏ అంశాన్నయితే ఇష్టపడుతున్నారో ఆ అంశాన్నే ఉపాధ్యాయుడు స్వీకరించి, విద్యార్థుల చేత భాషాధ్యయనం చేయించినట్లయితే మంచి ఫలితాలు రాబట్టవచ్చు. దీనివల్ల తెలుగు బోధనశాస్త్రం చెబుతున్న క్రీడా పద్ధతి, చేస్తూ నేర్చుకోవడం (లెర్నింగ్ బై డూయింగ్) వంటి విధానాలను కూడా బోధనలో వినియోగించినట్లవుతుంది. ప్రధానంగా ప్రాచీన గణితశాస్త్ర గ్రంథాల నుంచి కొన్ని ఉదాహరణలు తీసుకుని, వాటిని అధ్యయనం చేయించడం ద్వారా విద్యార్థి తన ప్రమేయం లేకుండా భాషాధ్యయనం చేయటానికి పూనుకుంటాడు. ఈ తరహా ప్రయోగం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విద్యార్థులను సాహిత్య అధ్యయనం పట్ల ప్రేరణ కలిగిస్తుంది. గణితం, విజ్ఞానశాస్త్ర బోధకులు కూడా కొద్దిపాటి భాషా పరిజ్ఞానం పెంచుకుంటే తమ శాస్త్రాలను మరింత ఉన్నతంగా బోధించడానికి వీలవుతుంది.

పరిశోధన కొనసాగింపు : ప్రస్తుత పరిశోధన పత్రం కేవలం ప్రాచీన పద్యసాహిత్యంతో పాటు కొన్ని ఆధునిక సాహిత్య ప్రక్రియల ద్వారా విద్యార్థులను భాషాధ్యయనం పట్ల ఎలా అనురక్తులను చేయాలో ప్రకటిస్తుంది. ఇదే తీరులో మరికొన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు అవకాశాలు కూడా విస్తృతంగా ఉన్నాయి. గణితం, తెలుగు సహా సంబంధాన్ని మరిన్ని కోణాల్లో పరిశోధించవచ్చు. ఉదాహరణకు గణితం ద్వారా ఛందో నిబంధనల అధ్యయనం, గణిత సూత్రాలు, నియమాలు, సిద్ధాంతాలను సాహిత్య ప్రక్రియల ద్వారా భాషారూపంలో వ్యక్తీకరించడం తదితర అధ్యయన, పరిశోధనలు చేపట్టవచ్చు. ఇతర విజ్ఞానశాస్త్రాలకు కూడా ఈ విధానాలను అన్వయిస్తూ పరిశోధన చేసేందుకు అవకాశాలు ఉన్నాయి.

పాదసూచికలు

1. భారతి, బి; (2014). తెలుగు బోధన పద్ధతులు, 245-246. తెలుగు అకాడమి, హైదరాబాదు.

2. శాస్త్రి, డి.ఎస్.ఎన్; (2014). గణితశాస్త్ర బోధన పద్ధతులు, 24-26. దువ్వూరి పబ్లికేషన్స్, మచిలీపట్టణం.

3. అవధానులు, రేమెళ్ళ; (2015). వేదగణితం, లీలావతీ గణితం & పావులూరి గణితం, 159-168

4. మల్లన, పావులూరి; (1997). సార సంగ్రహ గణితం, 97-99. తెలుగు అకాడమి, హైదరాబాదు.

5. వేంకటేశ్వరరావు, మైథిలి. (2011). సంపూర్ణ తెలుగు సామెతలు, 8-11. రోహిణి పబ్లికేషన్స్, విజయవాడ.

సంప్రదించిన గ్రంథాలు

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం; (2005). పిల్లల భాషాభివృద్ధి కార్యక్రమం, ఉపాధ్యాయుల కరదీపిక, సర్వశిక్షా అభియాన్, హైదరాబాదు.

2. రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ; (2018). పిల్లలు - భాష - భాషాభ్యసనం, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, హైదరాబాదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

క్షయమాసవివరణ – గణితం మరియు జ్యోతిష అంశములు

మార్తి. నారాయణ శర్మ B.Tech, M.S
విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

భారతి సేవా సమితి, విజయవాడ వారి సౌజన్యంతో

కాలగణన అనేది ప్రపంచములో అనాదిగా ప్రతిసంప్రదాయములో వివిధరకాలుగా ఉన్నది. అయితే మన భారతీయ సనాతన సంప్రదాయములో, అతిప్రాచీనకాలంలోనే అది చాలా సూక్ష్మాతిసూక్ష్ముగా ఎంతో వివరముగా మన మహర్షులు చెప్పియున్నారు. వాటిలో సౌరమానం, చాంద్రమానం, నాక్షత్రమానం, సావనమానం, బార్హస్పత్యమానం వ ానం ఎక్కువగా ఉపయోగించేవి. ఖగోళంలో అంశాలు, జ్యోతిషము–వాతావరణము ఇవి అన్నీ కూడా మనము రవిని మ ఖ్య ఆధారముగాచేసుకుని చూస్తాము. కావున ఇతరమానాలలో వచ్చేమార్పులను రవి సంబంధమైన సౌరమానానికి సరిపెట్టేవిధమును, ఆయామానాలకు కాలానుగుణముగా ఎలా సంస్కరణలు చేసుకోవాలి అనేది కూడా మహర్షులు వివరించారు. ఆ సూత్రాలను అనుసరించే వర్తమాన కలియుగములో మన శాస్త్రకారులు అయిన ఆర్యభట, భాస్కరాచార్య, నీలకంఠసోమయాజి, సమంతచంద్రశేఖ మొదలగు పండితులు తగు మార్పులు చేశారు. తెలుగు శాస్త్రవేత్తలయిన మల్లికార్జున సూరి, యల్లయార్యులు, నిత్యానంద మొదలగు వారు కూడా ఎప్పటికప్పుడు వాటిని సరిచేసుకుంటూ వచ్చారు. సౌరమానములో రవి మేషాది ద్వాదశరాశులలో సంచరించే సమయాన్ని బట్టి మేషమాసం, వృ షభమాసం, మిథునమాసం, కర్కాటకమాసం, సింహమాసం, కన్యామాసం, తులామాసం, వృశ్చికమాసం, ధనుర్మాసం, మకరమాసం, కుంభవ ాసం, మీనమాసం అని 12 నెలలు ఏర్పడతాయి. ఇలా ఎప్పుడూ 12 నెలలు మాత్రమే ఉంటాయి.

మన ఆంధ్రదేశములో పరంపరాగతముగా చాంద్రమానము వాడుకలో ఉన్నది. ఈ చాంద్రమానములో చంద్ర–రవులమధ్య దూరాన్ని అనుసరించి ప్రతి 12 డిగ్రీల అంతరమునకు ఒక తిథి ఏర్పడును. అవి శుక్లపక్షము, బహుళపక్ష ము అని పాడ్యమి, విదియా...పౌర్ణమీ, అమావాస్య తిథులుగా ఉంటాయి. ఈ తిథులు అన్నీ కలిపి ఒక చాంద్రమాసము ఏర్పడును. ఇది పూర్ణిమాంతం, అమావాస్యాంతం అని రెండు రకాలు. ఆంధ్రదేశములో మనము అమావాస్యాంత వ ాసాలు అనుసరిస్తాము. ఈ మాస నామాలు పూర్ణిమనాడు చంద్రుడు ఏ యోగతారదగ్గర ఉంటాడో దాన్ని అనుసరించి ఏర్పడును. పూర్ణిమనాడు చంద్రుడు చిత్తా నక్షత్రము దగ్గర ఉంటే చైత్రం అని, మఘనక్షత్రం అయితే మాఘం అని, కృత్తిక అయితే కార్తీకం అని ఇలా ఏర్పడ్డాయి. శుక్ల–బహుళపక్ష తిథులు మొత్తం 30, ఇవి సావనదినాలు అనుసరించి చూస్తే 30 తిథులకు గాను 29.5 రోజులు అగును ఇది ఒక చాంద్రమాసము. సామాన్యముగా ప్రతి చాంద్రమాసములో ఒక రవి రాశి సంక్రమణము జరుగును. ఇలా 12 చాంద్రమాసములు ఒక చాంద్రసంవత్సరము. ఈ తిథులు యొక్క వృద్ధిక్షయాల వలన ఒక చాంద్రసంవత్సరములో మనకు 354 రోజులు ఉంటాయి. కానీ సౌరవర్షము చూస్తే రవి మేష సంక్రమణము మొదలు మరుసటి మేషసంక్రమణమువరకు 365.25 రోజులు ఉంటాయి. కావున ఒక చాంద్రవర్షములో మనకు సౌరవర్షముకంటే 11.25 రోజులు తక్కువ ఉండును.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

	చంద్ర-రవి స్ఫుటాల మధ్య అంతరం	తిథి పేరు
1.	0°-12°	శుక్ల పాడ్యమి
2.	12°-24°	శుక్ల విదియ
3.	24°-36°	శుక్ల తదియ
4.	36°-48°	శుక్ల చవితి
5.	48°-60°	శుక్ల పంచమి
6.	60°-72°	శుక్ల షష్ఠి
7.	72°-84°	శుక్ల సప్తమి
8.	84°-96°	శుక్ల అష్టమి
9.	96°-108°	శుక్ల నవమి
10.	108°-120°	శుక్ల దశమి
11.	120°-132°	శుక్ల ఏకాదశి
12.	132°-144°	శుక్ల ద్వాదశి
13.	144°-156°	శుక్ల త్రయోదశి
14.	156°-168°	శుక్ల చతుర్దశి
15.	168°-180°	శుక్ల పూర్ణిమ
16.	180°-192°	కృష్ణ పాడ్యమి
17.	192°-204°	కృష్ణ విదియ
18.	204°-216°	కృష్ణ తదియ
19.	216°-228°	కృష్ణ చవితి
20.	228°-240°	కృష్ణ పంచమి
21.	240°-252°	కృష్ణ షష్ఠి
22.	252°-264°	కృష్ణ సప్తమి
23.	264°-276°	కృష్ణ అష్టమి
24.	276°-288°	కృష్ణ నవమి
25.	288°-300°	కృష్ణ దశమి
26.	300°-312°	కృష్ణ ఏకాదశి
27.	312°-324°	కృష్ణ ద్వాదశి
28.	324°-336°	కృష్ణ త్రయోదశి
29.	336°-348°	కృష్ణ చతుర్దశి
30.	348°-360°	కృష్ణ అమావాస్య

	చాంద్రమాసము	పూర్ణిమనాడు యోగతార
1.	చైత్రం	చిత్త
2.	వైశాఖం	విశాఖ
3.	జ్యేష్ఠం	జ్యేష్ఠ
4.	ఆషాఢం	పూర్వాషాఢ
5.	శ్రావణం	శ్రవణం
6.	భాద్రపదం	పూర్వాభాద్ర
7.	ఆశ్వయుజం	అశ్వినీ
8.	కార్తికం	కృత్తిక
9.	మార్గశిరం	మృగశిర
10.	పుష్యం	పుష్యమి
11.	మాఘం	మఘ
12.	ఫాల్గుణం	పుబ్బ

ఈ తిథుల హెచ్చుతగ్గులవలన కాలానుగుణముగా గ్రహగతులను అనుసరించి వచ్చేమార్పులవలన చాంద్రమానమును సౌరమానమునకు సరిపెట్టేవిధములో మనకు అధికమాసము, క్షయమాసము వచ్చును. దీనిగురించి జ్యోతిషశాస్త్ర పండితులు అయిన **చింతలపాటి** వీరనీలకంఠ కుటుంబరామశాస్త్రిగారు విపులముగా మనకు సంస్కృతములో "**క్షయమాసతత్త్వవివేకః**" అని, తెలుగులో "**అధికక్షయమాసవిచారసంగ్రహము**" అని వ్రాసారు. అలాగే డి.అర్కసోమయాజి గారు భారతీయ సిద్ధాంతజ్యోతిషం పైన వారు చేసిన పీ.హెచ్.డీ లో కూడా వివరించారు.

గణకరంజని అనే గ్రంథములో బ్ర.శ్రీ.రాళ్ళభండి గోపాలకృష్ణయ్య సిద్ధాంతిగారు కూడా వివరించారు. వాటి ప్రకారముగా గణితముచేయగా సంవత్సరానికి 11.25 రోజులు చొప్పున 3 సంవత్సరాలకు 33.75 రోజులు వ్యత్యాసము. అందుకే 3 సంవత్సరాలకు ఒక అధికమాసము వచ్చును. ఈ అధికమాసములో మనకు రవి సంక్రమణము జరగదు. ఈ రవి సంక్రాంతి లేని అధికమాసాన్ని మలమాసము అని కూడా అంటాము. ఆ తరువాతి వచ్చే మాసములో సంక్రమణము జరుగును.దానిని నిజమాసము అని వ్యవహరిస్తాము. కొన్ని సంప్రదాయాలలో ఇలా చాంద్ర–సౌర వాచ్చుతగ్గులను సవరించే వైజ్ఞానికత లేనందున వారి పండుగలు ప్రతి సంవత్సరము కూడా షుమారు 10 రోజులు వెనక్కి జరుగుతూ ఉండును.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం



1. సామాన్య చాంద్రమాన సంవత్సరము



అధికమాసం ఉన్న చాంద్రమాన సంవత్సరము

ఈ గణితమును ఇంకా సూక్ష్మముగా చేయగా కొన్ని సంవత్సరాలకు సౌరమానముకంటే చాంద్రమానములో రోజులు ఎక్కువగును. అందుచేత షుమారుగా 19 సంవత్సరాలకు ఒకమారు, లేదా 141 సంవత్సరాలకు ఒకమారు ఒక క్షయమాసము వచ్చును. లేదా 19చే గుణించదగ్గ సంఖ్య సంవత్సరాలకు అనగా 19/38/57...సం ||లకు ఒకమారు క్షయమాసము వచ్చును. గణితపరముగా ఒక చాంద్రమాసములో రెండు రవి సంక్రాంతులు జరుగుటవలన అది క్షయ మాసము అని గుర్తించవచ్చు. ఈ క్షయమాసము వచ్చుటవలన చాంద్రమానములో ఒక మాసము లుప్తమగును. దాని వలన 30రోజులు తగ్గించుకుని చాంద్ర-సౌరమాన దినాలు సరిపడువిధముగా ఉండును.

ఈ క్షయమాసము వచ్చే సంవత్సరములో, ఆ క్షయమాసమునకు పూర్వము 3 మాసములలో ఒక సంక్రాంతిలేని అధికమాసము ఏర్పడును. దీనిని సంసర్పమాసము అని అందురు. దీని తరువాత రెండు సంక్రాంతులు ఉన్న క్షయ మాసమును అంహస్పతిమాసము అని అందురు. దీని తరువాత మళ్ళీ వచ్చే సంక్రాంతిలేని మాసాన్ని అధికమాసము అని అంటారు. ఈ 3 మాసాలు కూడా శుభకార్యాలకు నిషిద్ధములు. గతంలో కామన్.ఎరా.1982-82 శ్రీ దుందుభినామ సంవత్సరములో అధిక ఆశ్వీయుజము వచ్చినది. పుష్యమాసములో మకర-కుంభ సంక్రాంతులు రెండు వచ్చుట వలన మాఘమాసము క్షయము అయి అంహస్పతిమాసం వచ్చినది. మళ్ళీ అధికఫాల్గుణము వచ్చినది.

ఇలా తిరిగి మళ్ళీ కామన్.ఎరా.2123-24 శ్రీ స్వభానునామ సంవత్సరములో అధిక ఆశ్వీయుజము, మార్గశిరములోనే ధనుస్సు-మకర సంక్రాంతులు రెండూ జరుగుట వలన పుష్యము క్షయము అయి అంహస్పతిమాసము ఏర్పడును. ఆ తదుపరి వచ్చు తారణ సంవత్సరములో అధిక చైత్రము వచ్చును."అయితే కొన్ని ప్రాచీన గణితాల ప్రకారము రాబోవు 2028-29 శ్రీ కీలకనామ సం ||లో మార్గశిరములో పుష్యమాసము క్షయము అయి అంహస్పతిమాసము ఏర్పడును అని కొందరు పండితులు అభిప్రాయము తెలియజేశారు."

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం



క్షయమాసం – ధర్మశాస్త్రం

"సంసర్పాంహస్పతీమాసావధిమాసశ్చ నిందితాః"

అసంక్రాంతోహి యోమాసః కదాచిత్తిథివృద్ధితః । కాలాంతరాత్సమాయాతి సనపుంసక ఇష్యతే ॥

అంహస్పతౌ తు కర్తవ్యమ్ శ్రాద్ధమాబ్దికమాసికమ్ । పూర్వోత్తరార్ధభేదేన చైకస్మిన్వాసరే పృథక్ ॥

తిద్యర్ధే ప్రధమేపూర్వః ద్వితీయేర్ధేతదుత్తరః మాసావితిబుధైశ్చింత్యా క్షయమాసస్యమధ్యగౌ ।

తిధేరాద్యంతనాడీనామర్ధేమాసౌచతౌవిదుః తన్మాస జనితానాంతుమృతానామేషునిర్ణయః ॥

ఈ క్షయమాసములో ప్రత్యాబ్దికాలు, మాసికాలు యథావిధిగా ఆచరించాలి. జనన, మరణాదుల తిథి నిర్ణయము ఎలందు, తిథిని రెండు భాగలు చేసి, పూర్వభాగం మొదటి మాసము, రెండొవ భాగము క్షయమయిన మాసముగా తెలుస ఎకొనవలెను.

సహకార గ్రంథములు:

1. "క్షయమాసతత్త్వవివేకః" – చింతలపాటి వీరనీలకంఠ కుటుంబరామశాస్త్రిగారు
2. "అధికక్షయమాసవిచారసంగ్రహము", తెలుగు, – చింతలపాటి వీరనీలకంఠ కుటుంబరామశాస్త్రిగారు.
3. గణకరంజని – రాళ్ళభండి గోపాలకృష్ణయ్య సిద్ధాంతిగారు
4. A critical study of the ancient Hindu astronomy in the light and language of the modern D ArkaSomayaji Thesis

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు వారి విజ్ఞాన సర్వస్వం - హంసవింశతి

డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ
తెలుగు అధ్యాపకుడు
SWR ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల
కంచికచర్ల, యన్ టి ఆర్ జిల్లా.

1.0. పరిచయం: తెలుగు సాహిత్యంలో క్రీ.శ.17వ శతాబ్దం ప్రారంభంలో మధుర తంజావూరు రాజుల పాలనాకాలంలో ప్రారంభమైన శృంగారప్రబంధరచనలలో హంసవింశతి చివరిదిగా సాహిత్యవిమర్శకులు భావిస్తారు. ప్రభువులు శృంగారప్రియులు కావడంవల్ల వారిని మెప్పించడంకోసం కవులు శృంగార ప్రబంధాలను రచించారు. తారాశశాంక విజయము,విజయవిలాసము,రాధికా సాంత్వనము, అహల్యా సంక్రందనము మొదలైన రచనలు ఆ కోవలోనివే. ఒకరినిమించి మరొకరు పోటీపడి రచించిన ఈ శృంగారకావ్యరచనా ధోరణిలో వెలువడిన హంసవింశతి అనే ప్రౌఢప్రబంధం సానలుదిరిన రత్నంవంటిది. హంసవింశతి అనే శృంగార కథాకావ్యాన్ని 18 వ శతాబ్దంలో అయ్యలరాజు నారాయణామాత్యుడు రచించాడు. అప్పటికే ప్రసిద్ధమైన శుకసప్తతి అనే కథాకావ్యాన్ని మించిన పోకడలు, కల్పనలు, వర్ణన లను ఈ కావ్యంలో గమనించవచ్చు. ఈయన రాయలసీమ ప్రాంతవాసి. కొండమాంబ, సూరనార్యుడు ఇతని తల్లిదండ్రులు. " సత్కవితా రచనాఢ్యులైన మా యయ్యలరాజవంశజుల నాదికవీంద్రుల సన్నుతించెదన్" (పీఠిక 12) అని కవి చెప్పుకున్న మాటలనుబట్టి వీరి పూర్వీకులు పండితులని తెలుస్తుంది. శ్రీకృష్ణదేవరాయలవారి ఆస్థానంలోని అష్టదిగ్గజాలలో ఒకడు, రామాభ్యుదయము అనే కావ్యకర్త అయిన అయ్యలరాజు రామభద్రుడు ఇతని పూర్వీకుడు. "ఎవని మే ధం బురుడ్భవ కభుక్షవ విధూద్భవ మరుద్ధవగురు ప్రతివిఘాతి" (పీఠిక 15) అని ఆత్మవిశ్వాసంతో చెప్పుకున్న నారాయణామాత్యుడు అసామాన్య ప్రతిభాశాలి, అనుపమాన మేధోసంపన్నుడు. అపూర్వభావనాపటిమ, అసాధారణమైన సరసకవితాధార కలవాడు. వశ్యవచస్కుడు, అతిప్రౌఢుడు కూడా. ఈయన ఈ కావ్యాన్ని శ్రీరామునికి అంకితం చేశాడు. హంసవింశతి ద్వారా ఈ కవి సకలకళా పరిపూర్ణత్వం అవగతమవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ కవి ఒక విజ్ఞాన సర్వస్వం. అటువంటి కవి రచించిన, సాహిత్యలోకంలో తెలుగువారి విజ్ఞానసర్వస్వంగా ప్రసిద్ధమైన హంసవింశతి లోని ఇతివృత్తం, ప్రధానకథ, వివిధ శాస్త్రాంశాలు, లౌకిక విషయాలు, విజ్ఞానశాస్త్రం, గృహాలు, ప్రౌఢ కల్పనలు, కులవృత్తుల పనిముట్లు, కవిత్వ సౌందర్యం అనే అంశాలను గురించి ప్రస్తావించడమే ఈ వ్యాస రచనోద్దేశం.

1.1. ఇతివృత్తం: విశేష ప్రతిభావంతుడైన ఈ కవి సమకాలీన సమాజ వృత్తులను, జీవన విధానాలను, వేషభాషలను, ఆచారవ్యవహారాలను కళ్ళకు కట్టడంతోపాటు తన పాండిత్యనిరూపణకు అవకాశం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కల్పించుకొని ఇటువంటి కల్పితకథలను ఎంచుకోవడానికి ప్రభువులతోపాటు ప్రజల ఆదరణకూడా ప్రధాన కారణం కావచ్చు. ఇందులోని అయిదు ఆశ్వాసాలలో 1395 గద్యపద్యాలు ఉన్నాయి. పరమేశ్వరుడు పార్వతీదేవికి స్త్రీల చిత్తవృత్తిని గురించి చెప్పిన కథలను నలమహారాజుకు ప్రత్యుత్పన్నమతి అనే పురోహితుడు చెప్పడంతో ఈ కావ్యం ప్రారంభమౌతుంది.

2.0. ప్రధాన కథ: ఇందులో హేమావతి, విష్ణుదాసుడు అనే భార్యాభర్తలు ఉంటారు. వారికి ఒక పెంపుడు హంస ఉంటుంది. ఒకరోజు విష్ణుదాసుడు వ్యాపారం నిమిత్తం దూరదేశం వెడతాడు. అప్పుడు హేమావతి హేల అనే దూతి వినిపించే చెప్పుడుమాటలు విని చిత్రభోగుడు అనే రాజుమీద మనసు పడుతుంది. ఆమె మనసును మళ్ళించడానికి వాళ్ళ పెంపుడు హంస ఆమెకు ఇరవై రాత్రులు కథలు చెప్పి కాలక్షేపం చేస్తుంది. ప్రతి కథలోనూ చివర కథానాయిక ఎదుర్కొనే సమస్యను పరిష్కరించమని హంస హేమావతిని అడుగుతుంది. ఆమె చెప్పలేకపోవడంతో హంస తానే పరిష్కారాన్ని చెప్పి ఆ కథను సుఖాంతం చేస్తుంది. ఆ రకంగా ఈ కథలన్నీ పొడుపుకథలలాగా ఉంటాయి. ఇరవై ఒకటవ రోజున విష్ణుదాసుడు తిరిగిరావడం తో కథ సుఖాంతమవుతుంది. హంస చెప్పిన ఇరవై కథలు కలిగినది కావడంవల్ల ఈ కావ్యానికి హంసవింశతి అనే పేరు వచ్చింది.

2.1. కథలు: ఈ కావ్యంలోని అయిదు ఆశ్వాసాలలో ప్రధానకథలతోపాటు ఉన్న కథలలో మొదటిదైన 'హితోక్తులు' లో పేరుకు తగినట్లు హితవచనాలు మాత్రమే ఉంటాయి. ప్రతి కథలోనూ చివరికి సందేశం ఉన్నప్పటికీ ఈ కథలు సాధారణకథలకంటే భిన్నంగా ఉంటాయి. కాని కవిత్వ, సాంస్కృతిక, భాషాంశా లలో మాత్రం ఈ కావ్యం విశిష్టమైనది. శాస్త్రాంశాలను; లౌకిక అంశాలను; వివిధ వృత్తుల వేషభాషలను; పక్షుల, వృక్షాల జాతులను వర్ణించే సందర్భంలో ఆయా అంశాలకు సంబంధించిన పదాలను లేక పరిభాషను సీసమాలికలుగానో, వచనరూపంలోనో ఒకేచోట అందించడం ఈ కావ్యం ప్రత్యేకత. ప్రథమాశ్వాసంలో హితోక్తులు, ప్రాణాలు పోగొట్టుకున్న తెలివితక్కువ నక్క, అసహాయ దంపతుల కథ ఉన్నాయి. ద్వితీయాశ్వాసంలో సాలె దంపతుల కథ, గొల్లపిల్ల దంపతుల కథ, హరిహర బ్రాహ్మణదంపతుల కథ, కంసాలి దంపతుల కథ, ధనచిత్త వైశ్యదంపతుల కథ ఉన్నాయి. తృతీయా శ్వాసంలో ఉన్న కథలు చిత్రకార దంపతుల కథ, భూతచికిత్సకుని దంపతుల కథ, ఇద్దరు భార్యల బ్రాహ్మణ దంపతుల కథ, శివదత్తయోగి దంపతుల కథ. చతుర్థాశ్వాసంలో శఠదంపతుల కథ, హిరణ్యగుప్త వైశ్య దంపతుల కథ, రెడ్డి దంపతుల కథ, బెస్త దంపతుల కథ ఉన్నాయి. పంచమాశ్వాసంలో కుమ్మరి దంపతుల కథ, అత్తాకోడండ్ర రహస్యగోపనము కథ, గాండ్ల దంపతుల కథ, మంత్రి కుమారుని ఇద్దరు భార్యల కథ ఉన్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

3.0. వివిధ శాస్త్రాంశాల పరిచయం: నారాయణామాత్యుడు ఈ కావ్యంలో ఆయా సందర్భాలను అనుసరించి వివిధ శాస్త్రాంశాలను లోకోత్తరంగా వర్ణించాడు. ధనుర్వేదము, తత్తద్వ్యాయామ సాధన విశేషాలు (ప్ర. 205, 206), వైద్యశాస్త్రము(ప్ర. 234), ఆధ్యాత్మిక యోగశాస్త్రము(తృ. 186), గణితశాస్త్రము(చతు. 27-29), జ్యోతిశ్శాస్త్రము(చతు.46, 55-58), మంత్రశాస్త్రము(చతు.95), సంగీతశాస్త్రము, భరతశాస్త్రము (పం.122-126), కలాశాస్త్రము (పం.145-151) మొదలైన శాస్త్రాంశాలను సందర్భశుద్ధితో వర్ణించడమేగాక ఆయా పరిభాషలను పదమాలికలుగా కూడా అందించాడు. ఉదాహరణకు "... ధ్రువము మధ్యము రూపక త్రిపుట జంపె
యేకతాళాటతాళాదు లెల్ల నెఱిగి."(పంచ.122) అనే సీసపద్య గీతిలో సంగీతశాస్త్రంలోని సప్తతాళాలను, "భైరవి మాళవి బంగాళ హిందోళ ...."(పంచ.123) అనే సీసమాలికలో చతుర్వింశతి స్త్రీరాగాలను పేర్కొన్నాడు. శకుడు అనే గణకుని గణితశాస్త్ర ప్రావీణ్యాన్ని వర్ణిస్తూ "... సరవి గుడికట్టు వెరసుల వెరసు వ్రాసి యంతకము చేసి...." అనే ప్రయోగంలోని 'వ్రాసి యంతకము' నుంచే అనుచిత విభాగం కారణంగా (వ్రాసి+అంతకము--> వ్రాసియంతకము లేక వ్రాసంతకము = సంతకము) సంతకము అనే పదం ఏర్పడినట్లు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారి అభిప్రాయం. బాలవ్యాకరణం ప్రకారం క్త్వార్థంబైన యిత్తునకు సంధి లేదు(చూ. బాలవ్యాకరణం-సంధి 8). కాని ఈ కావ్యంలో క్త్వార్థ ఇకారానికి హ్రస్వ అకారం పరమైనప్పుడు చేరి+అచటి=చేరియచటి (తృ.144), ఇడి+ఉన్న=ఇడియున్న(తృ.77) అనే లోపించని రూపాలతోపాటుగా వచ్చి+అటన్=వచ్చటన్ (పంచ.33), చింది+ఆడు=చిందాడు(ద్వి.28) అనే లోపించిన రూపాలు కూడా కనిపిస్తాయి. అంతేగాక ఇకారం పరమైనప్పుడు చూచి+ఇది=చూచిది(తృ-43), పట్టి+ఇచ్చు=పట్టిచ్చు (పంచ.245), అంది+ఇచ్చు+అందిచ్చు (ద్వితీ.161), వచ్చి+ఇట(పంచ.171) అనే రూపాలలో పూర్వపదాంత్య క్త్వార్థ ఇకారం లోపించిన రూపాలు మాత్రమే కనబడుతూ ఉండడం పై అభిప్రాయాన్ని బలపరుస్తుంది(చూ. బాలకృష్ణ 2003:44,330).

4.0. **లౌకిక విషయ పరిచయం**: నారాయణామాత్యుడు కథలలోని వృత్తులను, ఆయా స్త్రీ, పురుష పాత్రల వేషధారణలను, తిరునాళ్ళలోని జనుల కోలాహలం మొదలైన సాంస్కృతిక అంశాలను అపూర్వంగా చిత్రించాడు. ఉదాహరణకు సంపన్నుడైన విష్ణుదాసుడు విదేశీప్రయాణానికి బయలుదేరి తనతో తీసుకొని వెళ్ళిన ఆహార పదార్థాలను "మఱియు గలమాన్నంబులుం గలవంటకంబులు బొంగలి పులియోగిరంబు దధ్యోదనంబు నానవాలు జున్నులు మిగడపెరుగులు నవనీతంపు ఘుటికలు నొలుపుబప్పు నప్పడంబు లు వరుగులు వడియంబులు బెరుగువడియంబులు మిరియంపుబొడి మెంతికూటువ సంబారంబు జింతపండును బజ్జ లుసిరికలు బచ్చ ళ్ళూరుబిండ్లూరుగాయలు ..." (ప్ర.105) అంటూ అనేక భక్ష్య భోజ్యాది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భోజనపదార్థాలను కవి వివరించాడు. ఇంకా వీటిలో గొల్లల కొల్పులు (ద్వి.91), తిరునాళ్ళు, అందలి వాద్యములు, బాణాసంచాలు, దివిటీలు, చోపుదార్లు, హారతులు, ఛత్ర చామరాదులు, చేరిన జనం, జనకోలాహలం (తృ. 29), కోడిపందేల కోలాహలం(తృ. 213-216), భూతచికిత్స, తత్ప్రభావం(తృ.63), వశీకరణ ప్రయోగం (పం.129-131), మర్లుమందులు (పం.152), ఆయావృత్తులు – వేషధారణలు, బ్రాహ్మణ బ్రహ్మచారి వేషం(ప్ర.157), రెడ్డి వేషం (తృ. 90, చతు.163), రెడ్డిసాని వేషం(చతు. 138), తలవరి వేషం (తృ. 87), కరణం వేషం (తృ. 93), వేపారి (మంత్రి) వేషం (తృ. 99), బలిజెశెట్టి వేషం(పం.95), తంబళి వేషం (ప్ర.182), కంసాలి కాంత ధరించిన సొమ్ములు (ద్వి.190) ముఖ్యమైనవి.

5.0. విజ్ఞాన శాస్త్రం: నారాయణామాత్యుడు ఈ ప్రబంధంలో ఆయా సందర్భాలలో అనేక అంశాలను విజ్ఞాన సర్వస్వ పద్ధతిలో వర్ణించాడు. వీటిలో ముఖ్యమైనవి - మృగాల పేర్లు (తృ. 10), పక్షిజాతుల పేర్లు (తృ.13), బాలక్రీడల పేర్లు(తృ. 147), బాలికా క్రీడల పేర్లు (పం.155), కోడి జాతుల పేర్లు (తృ. 213), గొర్రె మేకల జాతుల పేర్లు (చతు. 9), చిన్న జాతి వృక్షముల పేర్లు (చ.11), పెద్ద జాతి వృక్షముల పేర్లు (చ.11), ద్వీపముల పేర్లు (చ.12), మనువుల పేర్లు, చాంద్ర సౌరాది మానములు, (కింపురుషాది) వర్షములు, (భరతాది)ఖండముల పేర్లు (చ. 13), (ద్రవిడాది) దేశాల పేర్లు (చ. 14), పంటల పేర్లు (చ.127), వడ్ల పేర్లు (చ.128), కూరగాయల పేరు మొ.వి (చ.127), పడవలు మొ. అంబుతరణముల పేర్లు (చ. 182), జలచరముల పేర్లు (చ.186, 187), పుణ్యక్షేతములు(చ. 204), మహానదులు (చ.204), సరసీనామములు (చ.207), పుష్కరిణులు (చ.208), పుణ్య తీర్థములు, మహాస్థలములు (చ.209), అష్టోత్తర శత (108) తిరుపతులు (చ.213), అక్కడి 108 అమ్మవార్ల పేర్లు(చ.215), పశుగ్రాసం (గడ్డి) పేర్లు (పం.43 నుంచి...), అప్సరసల పేర్లు (పం.118), వస్త్ర పాత్ర భూషణాదుల పేర్లు (పం.356), పట్టణ గ్రామ పల్లి జానపదముల పేర్లు (పం.359).

ఉదాహరణకు తృతీయాశ్వాసంలోని "కాలిపాతలు దారాలు కట్టుములుక్కు ..."(తృ.212) అనే పద్యంలో కోళ్ళపందెంకోసం ఉపయోగించే పరికరాలను, "డేగ, నెమిలి, పింగళి, కోడిడేగ, కాకి ..." (తృ.213) అనే పద్యంలోపాటు మరొక రెండు సీసపద్యాలలో కోడిజాతుల పేర్లను వివరించాడు.

6.0.ప్రౌఢ కల్పనలు: నారాయణామాత్యుడు ఈ కావ్యంలో చేసిన వివిధ ఋతువర్ణనలు, ప్రాతః, సాయంకాలాది ప్రకృతివర్ణనలు మహాకవుల వర్ణనలకు సాటి అయినవి. ఉదాహరణకు పంచమాశ్వాసంలో-

"అంత వసంతవేళ జగమంతయు సంతసిలంగ దోచె న
త్యంతలతాంతకుంత సమరాంత దురంత నితాంత తాంతతా
శాంతికరంబు కంతుశరసంతతి సంతత కాంతతా సమా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

క్రాంత వనాంతరంబు కలికాతతి దంతురితద్రుమాంతమై."(పంచ. 222) అనే వసంతర్తు వర్ణన నారాయణామాత్యుని రచనావైదుష్యానికి మచ్చుతునక. ఇంకా గ్రీష్మకాల వర్ణనం (ద్వి. 153 నుంచి...), వర్షాత వర్ణనము(చ.220, 221), ప్రచండవాత ప్రహర్షణ ప్రకటాటోప వర్ణనము (పం. 51), హేమంత వర్ణనము (తృ.169 నుంచి...), పురవర్ణనములు (ప్రతి కథలోనూ...), మదన చంద్ర మేఘ మారుత శుక పికాది దూషణము (పం.283 నుంచి...), సాయం ప్రాతఃకాల వర్ణనము (ప్రతి కథలోనూ...), అంధకార వర్ణనము మొదలైనవి ఈ కావ్యంలో ప్రధానమైన వర్ణనలు.

7.0. గృహాలు, కులవృత్తుల పనిముట్లు: ఈ కథాకావ్యంలో వర్ణించిన వివిధ పాత్రల ఇళ్ళూవాకిళ్ళనూ, ఆయా కులవృత్తులవారి పనిముట్లనూ నారాయణామాత్యుడు సొగసుగా కూర్చాడు. ఉదాహరణకు నేతపని చేసే సాలెవాని పరికరాలను "కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు ..." (ద్వితీ.11) అనే సీసపద్యంలో వివరించాడు. ఇంకా సాతాని సంపన్న గృహ స్థితి (ప్రధాన కథ), బ్రాహ్మణ గృహం, గృహోపకరణాలు (ప్ర.151), బ్రాహ్మణ కుమారుని విద్యా పరిశ్రమ (ప్ర.155), గృహోపకరణాలు (ద్వి.137), సకలవిద్యా పారంగత్వము (తృ.128), మంత్రి, అతని పదవీ నిర్వహణము (పం.262), నాయక- అస్త్రవిద్యావ్యాయామ పరిశ్రమలు (ప్ర.205, 206), వైశ్య – గృహ నిర్మాణం, గృహవసతి, వస్తు సంభారాలు, వ్యాపారం(ద్వి.226-231), కాపు (రెడ్డి)- ఇల్లు ఉండే తీరు, పండించే పంటలు, చిత్తరువులు (చ.124-135), చిత్తారి – చిత్ర లేఖన సామగ్రి, చిత్రించే చిత్తరువులు (తృ.8-14), గొల్ల – వాని ఇల్లు, ఇంటి పరిసరాలు, ఇంటిలోని వస్తువులు (ద్వి.75), కంసాలి – అతని వృత్తి సాధనములు (ద్వి.181) అతని నేర్పు (ద్వి.182), బలిజే – వృత్తికి సంబంధించిన కొరముట్లు (పం.96-98), సాలె – నేతపరికరాలు (ద్వి.11), కుమ్మరి – అతని కొరముట్లు, కులధర్మము (పం.9-15), గాండ్ల – వృత్తికి కావలసిన పరికరాలు, అతడు చేసే పనులు (పం.205, 206), బెస్త – నీళ్ళలో ఈడుకొనిపోయే అంబుతరనములు (చ.182), అతని వృత్తి (చ.183) వలలు మొదలైన సాధనాలు (చ. 184, 185) అనేవి ఈ కావ్యంలో కనిపించే కులవృత్తుల, వారి పనిముట్ల వర్ణనలు.

8.0. కవిత్వ సౌందర్యం – అలంకారశాస్త్రం: విష్ణునామాలలోని శ్లేషతో చేసిన స్త్రీ సౌందర్య వర్ణనం (ద్వి.235); ఉత్ప్రేక్ష, క్రమాలంకారాలతో చేసిన స్త్రీ సౌందర్యవర్ణనం(చతు. 88) నారాయణామాత్యుని కవిత్వప్రతిభకు నిదర్శనాలు కాగా చతుర్థాశ్వాసంలో శ్లేష, క్రమాలంకారాలతో చేసిన స్త్రీ సౌందర్యవర్ణన లోకోత్తరమైనది.

సీ. "సారంగ సారంగ సారంగముల(గేరు గమనంబు కనుదోయి కచభరంబు
సారాబ్జ సారాబ్జ సారాబ్జముల నేలు వదనంబు కంఠంబు పదయుగంబు
పున్నాగ పున్నాగ పున్నాగముల(బోలు దెలికనీనికలు పొక్కిలియు నారు
తారక తారక తారకమ్ముల మీఱు దంతముల్ నఖములు దరహాసములు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తే. వడి(బ్రవాళ ప్రవాళ ప్రవాళగతి నదల్చు భుజములు వ్రేళ్ళు నెత్తావి మోవి
రమ్యతరచక్ర చక్ర చక్రముల(దెగడు ముదిత జఘనంబు చనుగవ ముణుగు లరయ" (చ.193)

ఈ పద్యంలో సారంగము అనే పదాన్ని ఏనుగు, జింక, తుమ్మెద అనే మూడు అర్థాలలోనూ, అబ్జ అనే పదాన్ని చంద్రుడు, శంఖం, పద్మం అనే మూడు అర్థాలలోనూ, పున్నాగము అనే పదాన్ని తెల్లకలువలు, సురపొన్న పుష్పం, పాము అనే మూడు అర్థాలలోనూ, తారక అనే పదాన్ని ముత్యాలు, నక్షత్రాలు, వెండి అనే మూడు అర్థాలలోనూ, ప్రవాళము అనే పదాన్ని వీణాదండం, చిగురుటాకు, పగడం అనే మూడు అర్థాలలోనూ, చక్ర అనే పదాన్ని గుండ్రని భూమండలం, చక్రవాక పక్షులు, పాము చుట్ట అనే మూడు అర్థాలలోనూ ప్రయోగించి మనోహరమైన కల్పన చేశాడు.

9.0. ముగింపు: ఈ కావ్యంలోని వర్ణనలద్వారా, పదప్రయోగాలద్వారా నారాయణామాత్యుని కవిత్వకళాప్రతిభతోపాటుగా పాండిత్యప్రకర్ష, లౌకిక జ్ఞానం, భౌతిక జ్ఞానం, భౌగోళిక జ్ఞానం, బహుశాస్త్ర పరిచయ జ్ఞానం మనకు అవగతమవుతాయి. వీటితోపాటు ఇంకా ఈ కావ్యంలో అనేక ఛందో విశేషాలను, భాషా విశేషాలను కూడా మనం గమనించవచ్చు. అందువల్లనే ఈ కావ్యపరిష్కర్త ఈ కావ్య ప్రాశస్త్యాన్ని, లోతైన పరిశీలనావశ్యకతనూ ఇట్లా వర్ణించారు.

" అతిలోక ప్రతిభా విశేషమున వ్రాయంబడ్డదీ హంసవిం
శతి; యవ్యక్తుల చేతిలో నలిగి భ్రష్ట భ్రష్ట మయ్యెన్; యథా
మతి శోధించితి; నింతకుం దరచి సమ్యగ్దృష్టి నేతత్కవి
ప్రతిభన్ నిల్పుడు సాహితీరసికులారా! మీకు(జేమోడ్చేదన్" (మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి, 1964)

10.0. సంప్రదించిన గ్రంథాలు

1. బాలవ్యాకరణం. చిన్నయసూరి, పరవస్తు.
2. విజ్ఞాన సర్వస్వము హంసవింశతి విజ్ఞానము, వినోదము. 1995.డాక్టర్ వెంకటరత్నం, గుంజి. వరంగల్: విజ్ఞానధుని ప్రచురణలు.
3. వ్యాస రత్నప్రభావళి.2021. డాక్టర్ వెంకటరత్నం, గుంజి. హైదరాబాదు:ఎమెస్కో ప్రచురణ.
4. హంసవింశతి. అయ్యలరాజు నారాయణామాత్యుడు. వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (పరిష్కర్త) 1964. చెన్నపురి:వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

డా॥ తరపట్ల సత్యనారాయణ
పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం
రాజమహేంద్రవరం
భారతి సేవా సమితి, విజయవాడ వారి సౌజన్యంతో

ప్రవేశిక :

ప్రపంచ భాషల్లో తెలుగు భాష ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. ప్రపంచదేశాల్లో తెలుగు వారు విస్తృతంగానే కన్పిస్తారు. అమెరికా, కెనడా, జర్మనీ వంటి అగ్రదేశల్లో కూడ తెలుగువారు, తెలుగు వ ూలాలు వున్నవారు గణనీయంగానే ఉన్నారు. ప్రవాసాంధ్రులుగా ఉన్న తెలుగువారు వారి మూలాలను మ రిచిపోకుండా తమవంతు కృషితో మాతృభాషా పరిరక్షణకు, సాహిత్య సాంస్కృతిక వికాసానికి విశేష కృషి చేస్తూ తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని దశదిశలా చాటే ప్రయత్నంలో ముందు వరుసలోనే ఉన్నారు. కా ని మాతృభాషా రాష్ట్రాల్లో తెలుగు మసకబారుతుంది. యునెస్కో ప్రకటించిన వేదికలో అంతరించిపోతున్న భాషల్లో తెలుగుభాష ఉండటం బాధాకరమైన విషయమే కాని నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్న పరిస్థితి ఆ ంధ్రభాషా రాష్ట్రాల్లో స్పష్టంగానే కనిపిస్తుంది. ఒకప్పుడు దేశభాషలందు తెలుగు లెస్సగా ఘనకీర్తిని పొంది న తెలుగు ఇప్పుడు ప్రాచీన వైభవాన్ని కోల్పోయి అంపశయ్య పై అవస్థలు పడుతుంది. ఇదంతా ఎందుకం టే గత వైభవాన్ని గుర్తుచేసి వర్తమాన స్థితిని గుర్తు చేయడానికే. ఆనాటి ప్రాఙ్నన్నయయుగం నుండి నేటి ఆ ధునికయుగం వరకు మనసాహిత్య ప్రక్రియలు సమాజాన్ని ఎంత చైతన్యవంతం చేసాయో ఒకసారి ఆలోచి ంచాలి. ఆంధ్రీకరణతో కవిత్రయభారతం మొదలుకొని వివిధ అంశాలతో వచ్చిన గ్రంథాల్లో ఛందో ఆలంక ారిక శాస్త్ర గ్రంథాలు, వ్యాకరణ శాస్త్ర గ్రంథాలు, లక్షణ గ్రంథాలు, జ్యోతిష శాస్త్ర గ్రంథాలు, గణిత శాస్త్ర గ్ర ంథాలు, అచ్చతెనుగు గ్రంథాలు, యాత్రా సాహిత్య గ్రంథాలు, విజ్ఞానసర్వస్వ గ్రంథాలు, నిఘంటు శాస్త్ర గ్ర ంథాలు, వైజ్ఞానిక శాస్త్ర గ్రంథాలు, ధర్మశాస్త్ర గ్రంథాలు, తత్వశాస్త్ర గ్రంథాలు, భౌతిక రసాయన శాస్త్ర గ్ర ంథాలు వచ్చాయి. చాలా వరకు సంస్కృతేతర భాషల నుండి తెలుగు భాషలోకి అనువాద గ్రంథాలుగా, అ నుసరణ గ్రంథాలుగా, ఆధార గ్రంథాలుగా రావడం తెలుగు జాతికి గర్వకారణం. ఇటువంటి వివిధ వైవిధ ్యం గల గ్రంథాల్లో ప్రధానంగా చెప్పుకోదగ్గవి వైద్య విజ్ఞాన గ్రంథాలు. ఇవి ప్రాచీన కాలం నుండి నేటి ప్రజ ల అనుభవసారంతో లోకానికి అందించిన ఘనత మన ప్రాచీన కవులూ రచయితలదే. అదే వైజ్ఞానిక పర ంపర నేటితరంలో కొనసాగాలి. అందుకే మన పూర్వీకుల వైద్య విజ్ఞానం ఈ తరానికి అందవలసిన అవస రాన్ని గుర్తించాలి.

వ్యాస ముఖ్యోద్దేశ్యం :

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రస్తుతం మనం ప్రపంచీకరణ యుగంలో పరుగులు తీస్తు అలసటనేది మరిచిపోయి సంపాదనే ధే యయంగా పచ్చనోట్ల తివాచీల మీద నడుస్తున్నాం. డాలర్ల వ్యామోహంతో దాంపత్యాన్ని కొనసాగిస్తూ డల్లాస్ వంటి రాష్ట్రాల్లో శ్వేత వారసత్వం కోసం పిల్లలను అక్కడే కంటున్నాం. పైకి మాతృదేశం కోసం, మాతృ భాషకోసం అందంగా ఉపన్యాసాలు ఇస్తున్నాం. కానీ మన ప్రాచీన ఆధునిక కవులు మనకందించిన వైద్య విజ్ఞాన గ్రంథాల కోసం ఆలోచించము. అధ్యయనం జోలికి అసలే పోలేము. కారణం తెలుగు భాషను విస ్మరించడం, ఉపాధి భాషగా తెలుగు లేకపోవడం. ఏదేశ మేగినా ఎందుకాలిడినా నీ దేశాన్ని పొగడడం కాద ు నీ శాస్త్ర గ్రంథాలను పరిశోధించడం, పరిశీలించడం ప్రజలకు వాటి ప్రయోజనాన్ని, ప్రత్యేకతలను తెలి యజేయడం అలవడాలి. నాటి వైద్య పద్ధతులు. ఔషధాలు, మూలికలు, పసరులు, ఆకులు, కాయలు వాటి తో తయారు చేసే విధానం మొదట్లో నాటి వైద్య గ్రంథాల్లో చరకసంహిత వస్తు గుణదీపిక, రసరత్నాకరమ ు, వైద్య చింతామణి, పశువైద్య చింతామణి గృహ వైద్య దీపిక, వస్తు గుణ ప్రకాశిక వంటి వైద్య గ్రంథాలల ో తెలుగు సాహిత్యం అనువాదంతో వచ్చిన అనేక గ్రంథాలు ఆనాటి విజ్ఞానాంశాలను వివరించే ప్రయత్నవే ు ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

కీలక పదాలు : సాహిత్యంలో వైద్య విజ్ఞానాంశాలు, వైద్య నిఘంటువులు, వైద్య గ్రంథాలు, వైద్య పద్ధతులు, వైద్య గ్రంథ ప్రాధాన్యత, ప్రాచీన ఆధునిక భారతంలో వైద్య విజ్ఞానం, వైద్య విజ్ఞాన త్రయ గ్రంథాలు, ప్రక ృతి వైద్య నేపథ్యం, వివిధ గ్రంథాలు, రచనలు మొదలైనవి.

విషయ వివరణ : సాహిత్యం ఎప్పుడూ సమాజహితాన్నే కోరుకుంటుంది. ఈ సమాజం విభిన్న మనస్తత్వా లు గల మనుషుల కూడలి. ప్రతి మనిషికి ఒక ఆలోచన ఒక విధమైన ప్రవర్తన కలిగి ఉండటం లోకరీతిల ో భాగమే. అందుకే "లోకోభిన్నరుచిః" అనే సామెత అనుభవంతో ఏర్పడిందని చెప్పవచ్చు. మానవ జీవన పరిణామ క్రమంలో ఎన్నో మార్పులు జరిగాయి. అనాగరిక జీవన దశ నుండి నాగరిక జీవనదశ వరకు వ ానవజాతి ఎన్నో బాధలను, వ్యాధులను అనుభవించింది. ఆ క్రమంలో మనిషి తన ఆకలి తీర్చుకోవడానికి, ప్రకృతి వైపరీత్యాల నుండి తప్పించుకోవడానికి, తలదాచుకోవడానికి ఎన్నో విధాలుగా పరితపించి ఆలోచి ంచిన కారణంగా ఏర్పడినవే వంటా వార్పు, వసతి, కూడు, గూడు, గుడ్డ అనేవి. ఆ తర్వాత మనిషి మేధస ్సు వికసించి అనేక నూతన ఆవిష్కరణలకు దారి చూపింది. అదే విజ్ఞాన దశగా మారింది. ఈ దశలో మని ష ఎంతో ప్రగతిని సాధించాడు. అందులో భాగమే వైజ్ఞానికాంశాల ప్రతిఫలాలు. తను తినే తిండి దగ్గర న ుండి సంపాదించే ప్రతి వస్తువు వరకు నైపుణ్యంతో కూడిన విజ్ఞాన ప్రకర్షే. మనిషిని ఆధునిక సాంకేతికత వైపునకు నడిపింది. ఈ పరిస్థితులు మనిషి ఆహారం పైనే కాదు అనారోగ్యకారణమైన, ప్రతి అంశం మీద ప్ర త్యేక దృష్టి పెట్టే ఆయా వ్యాధి బాధలకు కారణాన్ని అన్వేషించి, దానికి తగిన నివారణోపాయాన్ని కనుగొ నే ప్రయత్నంలో వెలుగు చూసినదే వైద్య విజ్ఞానం. అప్పటి నుండి మనిషి రోగ కారకాలపై అవగాహన, నివారణ సూత్రాలు కనుగొనడంలో ప్రకృతి సిద్ధమైన వనరులే ఔషధ కారకాలుగా ఉపయోగపడ్డాయి. అప్పటి నుండి ప్రకృతే పాఠశాల, ప్రయోగశాల, వైద్యశాలగా మారి అనేక వ్యాధుల నివారణకు దివ్య ఔషధ ాలను అందించింది. అందులో ఆకులు, వేరులు, పసరులు, పళ్లు, కాయలు, బెరడులు, మూలికలు రకరక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ాల నీళ్లు, మన్ను వంటివి కూడా వ్యాధి నిరోధక వస్తువులుగా ఉత్తమ వైద్య వనరులుగా, స్వస్థత నిచ్చే ప్రకృతి వరప్రసాద వైద్యంగా స్థిరపడి అనేక వ్యాధులను నివారించి మనిషికి ఆరోగ్యాన్ని అందించాయి.

ప్రకృతి వైద్య నేపథ్యం : ప్రాచీన కాలంలో, ప్రపంచదేశాల్లో ప్రకృతి వైద్యమే ప్రాథమిక వైద్యంగా మొదలై అనేక స్వల్పకాలిక, దీర్ఘకాలిక రోగాలను నయం చేసే వైద్య విజ్ఞానంగా సర్వత్రా వ్యాపించి లోకానికి వివిధ పద్ధతుల్లో వైద్యాన్ని అందించింది. ఆ పద్ధతులనే గ్రంథస్తం చేస్తే అవి భావితరాలకు అనేక వైద్య విజ్ఞాన గ్రంథాలుగా పరిచయమయ్యాయి. ప్రాచీన కాలం కంటే ముందున్న ప్రాథమిక మానవ జీవన విధానంలో ఆనాటి అనాగరిక ఆటవిక జానపద గిరిజన తండాల్లో, సమాజాల్లో ప్రకృతి వైద్యమే అందుబాటులో ఉండేది. అడవికి వెళ్లినప్పుడు, ఆహార సేకరణకు వెళ్లినప్పుడు, క్రూరమృగాల దాడికి బలైనపుడు, ప్రమాదాలు జరిగినప్పుడు, గాయాలు కలిగినప్పుడు, ఆనాటి ప్రజాలు తమచుట్టూ వున్న ఆకో, అలమో, పసరో, వేరో ఏదో ఒకటి నలిపి, పసరు రాసి, కట్టుకట్టి ఆ గాయాలను నయం చేసుకునేవారు. ఆ అనుభవంతో ప్రకృతి వైద్యం ఏర్పడింది. దీని వల్ల మేలూ స్వస్థతతో పాటు అనేక నష్టాలు, వికటించి సంఘటనలూ లేకపోలేదు. అవన్నీ అనుభవంతోను, ప్రయోగాలతోను ప్రాథమిక దశలో మానవులు నేర్చుకున్నవే. నాటి నుండి నేటి వరకు ఆ ప్రకృతి వైద్యం కొనసాగుతూనే ఉంది. నేడు మనం వాటిని నాటు వైద్యమని, పసరు వైద్యమని, బెరడు వైద్యమని, మూలికా వైద్యమని, చిట్కా వైద్యమని రకరకాల పేర్లతో పిలుస్తూనే ఉన్నాం. అక్కడక్కడా గిరిజన, జానపదాలలో నేటికి ఈ దేశీయ వైద్యం అందుబాటులో ఉండటం ఆశ్చర్యం కలుగుతుంది. దీని వల్ల ప్రాణనష్టం గాని, ఆకస్మాత్తుగా వికటించడం గాని అంతగా ఉండదు. తోటలోనో, పెరటిలోనో, చేను పక్కనో, గట్టు పక్కనో, బోదు పక్కనో, బాడవ పక్కనో ఎన్నో ఔషధ మొక్కలు కనిపిస్తాయి. వాటితోనే గ్రామీణులు సకలరోగాలను నయం చేసుకునేవారు. ఇంత విశిష్టత ఈ ప్రకృతి వైద్యంలో కనిపిస్తుంది. అందుకే ప్రకృతి వనసంపద ప్రజారోగ్య సంపదగా నేటికి నిలిచిందని గుర్తించవచ్చు.

ప్రాచీన భారతంలో వైద్య విజ్ఞానం : మన భారత ఖండంలో వేదయుగాన్ని ఒక ప్రత్యేక యుగంగా గుర్తించవచ్చు. ఆ కాలంలో కూడ వైద్య విజ్ఞానం విలసిల్లిన జాడలు మనకు చాలా వరకు కనిపిస్తాయి. ఆనాటి గురుకులాలు విద్యా, వైద్య, విజ్ఞాన వ్యాప్తికి నిలయాలుగా వుండేవి. అనేక మంది విద్యార్థులు ఆశ్రమ ధర్మాలు పాటిస్తూ అనేక విద్యలతో పాటు వివిధ వైద్య శాస్త్రాలను సాంగోపాంగంగా అభ్యసించేవారు. అలా అనుభవంతోనే గురు ముఖంగా అనేక ఔషధ మర్మాలను తెలుసుకునేవారు. వివిధ వ్యాధులను నిరోధించడం కోసం, ఆరోగ్య జీవనం కోసం వివిధ వైద్య పద్ధతులు పాటించి రకరకాల చికిత్సలు చేసేవారు, ఆనాటి రాజాస్థానాల్లో కూడా ఎంతోమంది వైద్యులు ఉండేవారు. ఆనాటి వైద్య విషయాలన్నీ ఎక్కువగా సంస్కృత భాషా గ్రంథాల్లోనే ఉండేవి. అటువంటి వైద్య గ్రంథాల్లో మనకు దొరికినవి చాలా తక్కువనే చెప్పవచ్చు.

వైద్య విజ్ఞాన గ్రంథత్రయం : భారతదేశ చరిత్రలో వైద్య విజ్ఞానం అంటే గుర్తుకు వచ్చేది ఆయుర్వేద శాస్త్ర విజ్ఞానమే. భారతాంధ్రీకరణ కవిత్రయంలాగానే భారతీయ ఆయుర్వేద వైద్యంలో కనిపించే వైద్య విజ్ఞాన త్రయంలో చరకుడు, సుశ్రుతుడు, వాగ్భటుడు చెప్పుకోదగినవారు. ఈ వైద్య త్రయంతో భారతీయ ఆయుర్వేదం ప్రపంచానికి పరిచయం అయింది. మనకంటే ముందు ఈజిప్ట్, బాబిలోనియా, చైనా వంటి దేశాల్లో స

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ంప్రదయ వైద్యం చాలా ప్రాచీనతను సంపాదించుకుంది. మన భారతీయ ఆయుర్వేదం వృక్ష, జంతు, ఖని జ, ఔషధ గుణగణాలను, ఫలితాలను వర్గీకరించడంలోను, విషపదార్థాలను శుద్ధి చేయడంలోను, ఔషధ ప దార్థాలను మిశ్రమం చేసి మందులు తయారు చేయడంలోను కొత్త పుంతలు తొక్కి అందరిని ఆకర్షించింద ని చెప్పవచ్చు. మొదటిగా క్రీ॥పూ 3వ శతాబ్దికి చెందిన చరకుడు రచించిన 'చరక సంహిత' ఉత్తమోత్తమ వైద్య విజ్ఞాన గ్రంథం. చరకుడు 'ప్రపంచంలోని ప్రతి వస్తువులోను ఔషధ గుణాలున్నాయని భావించాడు'. తన చరక సంహితలో నాలుగు వందల ఔషధ పదార్థాలను విపులీకరించి, వర్గీకరించి వాటిని ఎన్ని రకాలు గా సంయోగ పరచి ఔషధాలను తయారు చేయవచ్చో వివరించాడు. క్రీ.శ. 12వ శతాబ్దం నాటికి చరక సంహిత టిబెటిన్, చైనా, పర్షియన్, అరబిక్, జర్మన్ వంటి అనేక భాషల్లోకి అనువాదమైందిగా తెలుస్తుంది.

రెండవదిగా క్రీ.పూ 2వ శతబ్దానికి చెందిన సుశ్రుతుడు తన "సుశ్రు సంహిత"లో శస్త్ర చికిత్సా వి ధానాన్ని ప్రవేశపెట్టి దాని ప్రశస్త్యాన్ని ప్రపంచానికి చాటాడు. అంతేకాకుండా శవ పరీక్ష, శరీరంలోని వివి ధ అంగాల ప్రాముఖ్యత, పరస్పర ఆధారితతత్వం వంటి అంశాలు తన గ్రంథంలో చోటు చేసుకున్నాయి. సుమారు వంద రకాలైన శస్త్ర చికిత్సా పరికరాలు తయారు చేసి వాటి ఉపయోగాన్ని వివరించాడు. పుర్రే, మెదడు, రక్తం గడ్డ కట్టే పరిస్థితులు, గర్భస్థ శిశువును బయటకు తీసే పద్ధతి, తెగిన అవయవాలను అతికి ంచే వైద్య పద్ధతులు వంటి అనేక వైద్య విజ్ఞానాంశాలు సుశ్రుతుడు తన సుశ్రు సంహిత ద్వారా ప్రబోధించ ాడు. మూడవదిగా క్రీ.శ. 7వ శతాబ్దానికి చెందిన వాగ్భటుడు "అష్టాంగహృదయం" రచించి వైద్య విజ్ఞానా న్ని ప్రజలకు అందించాడు. అప్పటికే ప్రచారంలో ఉన్న చరక సంహిత, సుశ్రు సంహితలను సులభంగా అ ర్థంకావాలనే ఉద్దేశ్యంతో కొన్ని కొత్త విషయాలను చేర్చి అష్టాంగ హృదయంగా అందుబాటులోకి తెచ్చాడు. ఇది ఆయుర్వేద విద్యార్థులకు ఒక పాఠ్య గ్రంథంగా నిలిచింది. మన ఔషధ పదార్థాలు, వైద్య విధానం వ ంటి అనేక అంశాలు ఇందులో నిక్షిప్తం చేయబడ్డాయి. భారతదేశం గొప్ప ఔషధగుణాలున్న మూలికలకు ఒ క బంగారు గనిలాంటిది. ప్రతి మూలికలోను వందల కొలది మిశ్రమ రసాయన పదార్థాలుంటాయి. ప్రతి చిన్న మొక్కలో కూడా ఎన్నో ఔషధగుణాలు కనిపిస్తాయి. వీటి పై అనేక వైద్య విజ్ఞాన గ్రంథాలు వచ్చాయి. ప్రస్తుతం వీటిమీద పరిశోధనలు వేగం పుంజుకున్నాయి.

ఆధునిక వైద్య విజ్ఞాన గ్రంథాలు : ఆధునిక కాలంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల, వ్యాధుల పట్ల ఒక అవగాప ాన కలిగింది. ఆధునిక విద్య విధానం, సంఘ సంస్కరణ ఉద్యమం ఫలితంగా కవులు, రచయితలు సమా జాన్ని చైతన్యవంతం చేయడానికి సాహిత్యాన్ని సాధనంగా ఉపయోగించారు. అందులో భాగంగానే వైద్య వి జ్ఞానం పై దృష్టి పెట్టి ప్రజలకు వ్యాధులు, లక్షణాలు, చికిత్సలు ఉపయోగపడే మందులు, వాటి తయారి, వివిధ పద్ధతులు వంటి విషయాలతో కూడిన గ్రంథాలు తెలుగు సాహిత్యంలో కనిపిస్తాయి.

రాజమహేంద్రవరానికి చెందిన సంఘసంస్కర్త, ఆధునిక తెలుగు కవితావైతాళికుడు కందుకూరి వి విధ శాస్త్రాల పై రచనలు చేసారు. జంతుశాస్త్రం, శరీర శాస్త్రం, ప్రకృతి శాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం వంటి వి జ్ఞాన శాస్త్రాలను వ్రాసారు. అందులో ముఖ్యంగా "వైద్యశాస్త్ర గ్రంథం" చెప్పుకోదగ్గది. అలాగే తొలి తెలుగు దళిత కవి వైద్య విద్వాన్ కుసుమధర్మన్న నాటి ప్రజలకు వైద్యం పైనా, ఆరోగ్యం పైనా, వ్యాధుల పైనా అ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వగాహన కల్గిస్తు అనేక ప్రసంగాలు, వ్యాసాలు వ్రాసారు. అందులో చెప్పుకోదగ్గది "స్వస్థ వృత్తము" అనే వైద్య విజ్ఞాన గ్రంథం. ప్రముఖ ఆయుర్వేద పండితులైన దీవి గోపాలాచార్యులు "ఆయుర్వేదాశ్రమ గ్రంథమాల" పేరుతో 22 వైద్య విజ్ఞాన గ్రంధాలను ప్రచురించారు. వీరు 1917లో అఖిల భారత ఆయుర్వేద విద్యాపీఠానికి అధ్యక్షులుగా పనిచేసారు. "ఆయుర్వేదమార్తాండ" వంటి బిరుదును పొందారు. వీరి వైద్య గ్రంథాల్లో ముఖ్యంగా ఆయుర్వేద వైద్య పరిభాష, రస ప్రదీపిక, భేషకల్పం వంటివి వ్రాసి "అపరధన్వంతరి"గా పేరు పొందారు. ఆధునిక కాలంలో చాలా గ్రంథాలు వెలుగుచూశాయి. వాటిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి యెర్రా వెంకటస్వామి రచించిన "వస్తుగుణదీపిక", ఇది అత్యంత ఆదరణ పొందిన వైద్య విజ్ఞాన సమాచార గ్రంథం. ఇది ఇప్పటికి అనేక ముద్రణలు పొంది ఉత్తమ వైద్య గ్రంథంగా నిలిచింది. ఇది ఒక వైద్య నిఘంటువుగా చెప్పవచ్చు. దీనిలో ఆయుర్వేద ఓషధులు, వాటిని ఉపయోగించే విధానం, వాటి పూర్తి వివరాలు ఉన్నాయి. వేటూరి వసుదేవ శాస్త్రి రచించిన "వస్తుగుణప్రకాశిక" బి.ఎ. వెంకట స్వామి రచించి సకల "వ మూలికా చికిత్సాసారము", "సకల వస్తు గుణదీపిక", త్రిపురధరి మార్కేండేయులు రచించిన "వైద్య రహస్య చింతామణి", తిరుమలశెట్టి రామకృష్ణదాసు రచించిన "వైద్య కల్ప తరువు", యనమండ్ర గణపతిరావు రచించిన "సారూప్యౌషధ శాస్త్ర సారము", పి.సి అయ్యవారప్పయ్య రచించిన "ఆయుర్వేద వైద్య సంగ్రహము", కరిశెట్టి సీతయ్య రచించిన "ఆయుర్వేద సారసంగ్రహ నిధి", ఆచంట లక్ష్మీపతి రచించిన "వనౌషధ విజ్ఞానము", "ఔషధ యోగ విజ్ఞానము" వంటివి వైద్య విజ్ఞాన గ్రంథాల్లో ఆధునిక కాలంలో చాలావరకు ప్రచురింపబడి, ప్రజల్లో వైద్య విజ్ఞానాన్ని పెంపొందించి చైతన్యం కలిగించాయని చెప్పవచ్చు.

ఆధునిక కాలంలో అనేక వైద్య పద్ధతులతో పాటు అంతుపట్టని వింతరోగాలు వస్తున్నాయి. వీటి నివారణ కొరకు అల్లోపతి, హోమియోపతి, యునాని, నాటువైద్యం, గృహవైద్యం, పశువైద్యం వంటి వైద్య గ్రంథాలు కూడా సహజమైన భాషలో అందరికి ఉపయుక్తంగా ప్రచురించిన వారు చాలామంది కనిపిస్తారు. వారిలో ముఖ్యంగా చెప్పుకోదగిన వారిలో పాలపర్తి నరసింహరావు రచించిన "దీర్ఘరోగ చికిత్సాసారము", మల్లిక వ్రాసిన "చిన్న వ్యాధులు – చిట్కా వైద్యం", మునెయ్య రచించిన "అనుభవ చికిత్సా దర్పణం", గుండు వెంకటేశ్వరరావు, హనుమంతు రచించిన "ఆయుర్వేదము అల్లోపతి మెడికల్ గైడ్", పువ్వాడ సూర్యానారాయణ రచించిన "చికిత్సాసారము", వై. సూర్యనారాయణ రచించిన "గృహ వైద్యము", డా॥ బి.ఎ వెంకట స్వామి రచించిన ఆయుర్వేద "గృహ వైద్య చిట్కాలు", అంబటిపూడి "గృహ వైద్యం", వైద్యశ్రీ లొల్ల రామచంద్రరావు రచించిన "నాటు వైద్యము". డా.జి.టి. ప్రభాకర్ రచించిన "గృహ వైద్యం", డా॥ జి.వి. పూర్ణచంద్ రచించిన "ఆహారవేదం" వేటూరి వేంకటేశ్వర శాస్త్రి రచించిన "ఆయుర్వేద ఇతిహాసం", వేగిరాజు రవివర్మ రచించిన "ఆహార విజ్ఞానం", మల్లాది రామమూర్తి శాస్త్రి రచించిన "రోగ విజ్ఞానం", కన్నయదాసు రచించిన "అనుభవ వైద్య బ్రహ్మ రహస్యం", కవిరాజు మోహన్ రచించిన "ఆయుర్వేద ప్రశ్నోత్తరములు" మొదలైనవి ప్రముఖంగా కనిపించే గ్రంథాలు. ప్రస్తుతకాలంలో పశువైద్య గ్రంథాలు చాలావరకు వెలుగులోకి వచ్చాయి. వారిలో ముఖ్యంగా వైద్యశ్రీ లొల్ల రామచంద్రరావు రచించిన "పశువైద్య సారము", యేవెళ్ళ ర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శీరాముల చౌదరి రచించిన "పశువైద్య చింతామణి", జక్కుల స్వామినాధయ్య రచించిన "సహదేవ పశువైద్యము" వంటి వైద్య విజ్ఞాన గ్రంథాలు తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా కనిపిస్తాయి.

ముగింపు : నాటి నుండి నేటి వరకు వైద్య విజ్ఞాన శాస్త్ర గ్రంథాలు తెలుగు సాహిత్యంలో చాలా వెలువడ్డాయి. ప్రాచీన కాలంలో సంస్కృత ప్రభావం చేత ఆ భాషలలో వచ్చినప్పటికి ఆంధ్రీకరణ అవసరత ఏర్పడిన తరువాత అనువాదానికి ప్రాధాన్యత పెరిగింది. ప్రచారానికి సాహిత్యం కన్నా ముందు భాష అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. ఆ భాష కూడ అధికార భాష నుండి ప్రజా భాషలోకి వస్తేనే ఆ రచన అందరికి చేరుతుంది. తెలుగు సాహిత్య వికాసంలో, విజ్ఞాన రచన ప్రచారంలో భాష ప్రధానంగా గుర్తించబడింది. అందుకే సంస్కృతం నుండి విడివడి సరళతరమైన ప్రజాభాషలో వైద్య విజ్ఞాన గ్రంథాలు రావడం వల్ల ప్రజల్లో ఆరోగ్యం పట్ల, వ్యాధుల పట్ల, నివారణ మార్గాలను, పద్ధతులను, తయారు చేసే మందులు వాటి ప్రయోజనం, తీసుకోవల్సిన మోతాదులు ఇవన్నీ ప్రముఖులు రచించిన ఈ వైద్య గ్రంథాల్లో కనిపిస్తాయి. ప్రకృతి వైద్యం నుండి ఆధునిక అల్లోపతి వైద్యం వరకు తెలుగు సాహిత్యంలో వైద్య గ్రంథాలు రావడం వాటితోపాటు జానపద, గిరిజన వైద్య గ్రంధాలైన నాటు వైద్యం, చిట్కా వైద్యం, గృహ వైద్యం వంటి గ్రంథాలు వెలువడ్డాయి. అంతేకాకుండా పశువైద్య గ్రంథాలు రావడం చెప్పుకోదగ్గ విషయం. ఈ విధంగా తెలుగు భాషాసాహిత్యాల ద్వారా వైద్య విజ్ఞానం ప్రజల్లోకి వెళ్ళి అందరికి ఆరోగ్యం పై అవగాహనతో పాటు ఆరోగ్య పద్ధతులను, ప్రాధాన్యతను కల్గించి ఆధునిక యుగంలో ఈ వైద్య వైజ్ఞానిక పరంపర ఇలాగే కొనసాగాలని ఆశించాలి.

నేటి కాలంలో అనేక వ్యాధులపట్ల, ఆరోగ్యంపట్ల, వైద్య విధానంపట్ల, ఆహార నియమాలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చేవిధంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వైద్య విజ్ఞాన గ్రంథాలు విస్తృతం వెలుగుచూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ మధ్యకాలంలో కరోనా లాంటి భయంకర వ్యాధి ప్రపంచాన్ని చుట్టిసిన సంఘటన కళ్ళముందు కదులుతూనే ఉంది. అటువంటి సంర్భంలో భారతదేశంలో ప్రకృతి వైద్యంగా ప్రారంభమైన ఆయుర్వేద వైద్యం ఎంతో ఉపశమనాన్ని కలిగించింది. అందుకే భారత దేశంలో ప్రకృతి వైద్యానికి అనేక ప్రకృతి వనరులతో నిండిన వనౌషధికి నిలయంగా భావిస్తాము. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధిలో పయనిస్తున్న తరుణంలో పరిసరాల, ప్రకృతి వైద్యంపై ప్రత్యేక పరిశోధనలు జరిగి ఆరోగ్యవంతమైన దేశంగా భారతదేశాన్ని నిలిపే విధంగా పరిశోధనలు జరగాలని నాటి వైద్య వైజ్ఞానిక విజ్ఞాన పరంపర కొనసాగాలని ఆశిద్దాం.

ఆధార గ్రంధాలు :

1. డా॥ జి. లక్ష్మణరావు – మూలికా వైద్యంతో ఆరోగ్యం
2. యర్రా లక్ష్మణరావు – వస్తుగుణ దీపిక
3. జి.వి పూర్ణచంద్ – ఆహార వేదం
4. లొల్ల రామచంద్రరావు – పశువైద్యసారం
5. జి.టి. ప్రభాకర్ – గృహవైద్యం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయ జ్ఞానపరంపరలో తెలుగువారి-ఆలయ, ఆస్థాన నర్తనములు

-డా.అరసి శ్రీ (లక్ష్మణరావు ఆదిమూలం,
నాట్యాచార్యులు, తెలుగు అధ్యాపకులు,
విహంగ సంపాదకులు.

1.ప్రవేశిక :

ప్రపంచంలో భారతీయతకి, భారతీయ విజ్ఞానానికి, సంస్కృతికి ఒక విశిష్ట స్థానం ఉంది. ప్రస్తుత కాలంలో మన దేశాన్ని ప్రపంచదేశాల ముందు సగర్వంగా నిలబెడుతుంది మన భారతీయ జ్ఞానమే అనడంలో ఎటువంటి సందేహం లేదు. మన దేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్త మైనవి. ఎన్నో ఉన్నాయి. వాటిలో నేటి మన్నన పొందుతూ భావితరాల వారికి చేరుతున్న వాటిలో శాస్త్రీయ నృత్యం, యోగా మొదటి స్థానంలో ఉంటాయి. మన ఇతిహాసాలు , పురాణాలలో నృత్యాల ప్రస్తావన కనిపిస్తుంది. అటువంటి శాస్త్రీయ నృత్యాలు భారతీయ జ్ఞాన పరంపరకు నిదర్శనాలు. దేవాలయాలు మన భారతీయతలో ఒక భాగం. అటువంటి దేవాలయాలకు, నృత్యాలకు అవినాభావ సంబంధం ఉంది. అలాగే రాజాస్థానాలలో కూడా నృత్యాలు ఒక వినోదం. ఆ నృత్యాల గొప్పదనాన్ని గుర్తించాలి.

2. ఉద్దేశ్యం : ప్రస్తుత కాలంలో యువత ప్రాశ్చాత్య సంస్కృతి పై మక్కువ చూపిస్తుంటే విదేశీయులు మాత్రం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ముఖ్యంగా మన నృత్యాలు గురించి తెలుసుకుని వాటిని అభ్యసిస్తున్నారు. నేడు మన భారతీయ శాస్త్రీయ నృత్యాలను ప్రపంచం నలుమూలాల ప్రదర్శిస్తున్న వారిలో భారతీయులే కాకుండా విదేశీయులు కూడా ఉన్నారనేది కాదనలేని సత్యం. అటువంటి మన శాస్త్రీయ నృత్యాల గొప్పతనాన్ని , ప్రాచీన కాలంలో నృత్యాలు ఏ సందర్భంలో చేసే వారు, ఎలాంటి పద్దతులు పాటించేవారో అనే విషయాలు మన తెలుగు సాహిత్యంలో ఎన్నో కావ్యాలలో సందర్భాను సారంగా కవులు , కవియిత్రులు తెలియజేసారు. వాటిని తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

3.కీలక పదాలు : నర్తన రీతులు, ఆలయనృత్యం, ఆగమనర్తనం, ఆస్థాన నర్తనం, దేవదాసీ, సాని, గణిక, రుద్ర గణిక, శైవాగమనం, వైష్ణవాగమనం, శాక్తకేయం, ప్రతిష్టా మహోత్సవం, ఆలయనర్తకి, నృత్యకళ, నృత్యారాధన, మొదలైనవి.

4.విషయ వివరణ :"హితేనా సహితం సాహిత్యం" అన్నారు పెద్దలు. హితము అనగా మంచిని బోధించేది సాహిత్యం. 11వ శతాబ్దంలో ఆదికవి నన్నయ్యతో మొదలైన మన లిఖిత సాహిత్య చరిత్ర నేటికి ఎన్నో ప్రక్రియలతో ఎందరో కవులు, కవియిత్రులు , రచయితలు , రచయిత్రులతో రచనలు చేసారు, చేస్తున్నారు.కాలంతో పాటు మారుతూ సాహిత్యం కూడా కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతుంది.

భారతీయ సంస్కృతికి మూలం నాలుగు వేదాలు. ఈ నాలుగు వేదాలను రచించిన బ్రహ్మ దేవుడు వాటి సారాన్ని ఆధారంగా చేసుకుని పంచమవేదం నాట్య శాస్త్రాన్ని రచించాడని ప్రతీతి. దీనిని ఆధారంగా చేసుకుని భరతముని నాత్యశాస్త్రాన్ని , నందికేశ్వరుడు అభినయ దర్పనాన్ని రచించారని చెబుతారు. వీటిని ప్రాతిపదికగా చేసుకుని భారతదేశంలో ఆయా ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాల అనుగుణంగా శాస్త్రీయ నృత్యాలు రూపుదిద్దుకున్నాయి. అవే భరత నాట్యం , కూచిపూడి , మోహిని అట్టం, కథాకేళి , కథక్ , ఒడిస్సీ వంటి నృత్యాలు.

భారతదేశమంలో నృత్యకళ, నాట్యకళ, నర్తన కళ ఇలా ఎన్ని విధాలుగా పిలిచినా శాస్త్రీయ నృత్యకళ జీవంపోసుకొని తనదంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరుచుకున్నది మాత్రం దేవాలయ ప్రాంగణంలోనే. శాస్త్రీయ నర్తనం పుట్టింది దేవాలయ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లలోనే అన్నది జగమెరిగిన సత్యం. తెలుగునాట నట్టువ మేళముగా వృద్ధి చెందిన స్త్రీల లాస్య నర్తనరీతి ముఖ్యమైన మ ాడు సంప్రదాయాలలో ప్రదర్శించేవారు.

అవి 1. ఆగమ నర్తనం , 2.ఆస్థాన నర్తనం,3.ప్రబంధ నర్తన రీతి.

మన ఇతిహాసాలయిన రామాయణ,మహాభారతలలో నృత్యాల ప్రస్తవన,వివరణ కన్పిస్తాయి.నృత్యాన్ని ఇలా వివరించారు.

సీ: భరత వాత్సాయన ప్రభ్రుతి నాగారకాశా
స్త్రంబులు దేశ నైపుణ్యంబు వడయ'

రాముడు తన కుమారులయిన కుశలవులకు క్షత్రియోచిత విద్యలతోపాటు, భరత విద్య రాముడు తన కుమారులయిన క ుశలవులకు శిక్షణ యిప్పించాడని అర్ధం.

ఆంధ్ర మహా భారతంలో అర్జునుని నాట్య పాండిత్యం తెలుపుతూ విరాటపర్వంలో ఎన్నో పద్యాలున్నాయి.

వచ: కర్పూర సాహితంబగు తాంబూలంబు వెట్టి
చిత్రంబులగు చీనాంబరంబులిచ్చి
మణిమయంబులగు నాభరణంబు లొసంగి
సంభావించి యవ్విభుండు ." (విరాట పర్వం. 1 వ ఆశ్వాసం, 248 పద్యం) అంటూ ఆనాడు నాట్యాచార్యులను ఎంత ఘనంగా సత్కరించేవారో తెలియజేసారు.

తిక్కన రచించిన నిర్వచనోత్తర రామాయణంలో లవకుశల
నృత్య పూజ గురించి సింహాసన ద్వాత్రింశికలో .....
మ .....సాంగో పాంగ సంగీతులం
జదురాండ్రొ నెన మండ్రు వచ్చిరట
రా సర్వేశ్వరుం గొల్వగన్.....(అ -- 18 -- ప 166)
ఆనాడు నృత్య విశేషాలు ఎన్నో అనేక పద్యాలుగా వివరించారు.

4.1.ఆగమ నర్తనం :

ఆలయం నిర్మాణ, వాస్తు ,పూజ వంటి కార్యక్రమలాను తెలియజేసే శాస్త్రమే ఆగమ శాస్త్రం. ఆలయంలో చేసే నృత్యామే ఆగమన, ఆరాధన నర్తనం. అవి వైష్ణవగమన, శైవాగమ, శాక్తకేయ.

ఆగమ నర్తనంలో నర్తించే నర్తకీ మణినే ఆలయ నర్తకి, రుద్ర గణిక , ఆగమ నర్తకి, దేవదాసీ వంటి పేర్లతో పిలిచేవార ు. ఇంకా దేవర సాని, గుడిసాని వంటి పేర్లు కూడా అప్పటిలో వాడుకలో ఉండేవి.

ఆగమనర్తకి జీవితంగురించి ఆధునిక కాలంలో నటరాజ రామకృష్ణ ఎంతో పరిశోధన చేసారు. అప్పటికి జీవించి ఉన్న దేవదాసీలను కలుసుకుని మాట్లాడి ఈ నృత్య కళకు పునర్జీవనం చేసారు.

ఈ క్రమంలో వారు ఎన్నో పుస్తకాలు రాసారు. రుద్ర గణిక, ఆలయ నర్తకి, దాక్షిణాత్యుల నాట్య కళ వంటి పుస్తకాలలో ఆగమ నర్తకీ వివరాలను పొందుపరిచారు.

4.1.1.వైష్ణవాగమనం :

స్థితికారుడయిన శ్రీమహావిష్ణువును కీర్తిస్తూ చేసే వైష్ణవాగమ సాంప్రదాయ నృత్యాలు. అహోబిలం, శ్రీకూర్మం, తిరుపతి, శ్రీ పీఠికాపురం, పూరి , శ్రీరంగం, ర్యాలి వంటి అనేక వైష్ణవ క్షేత్రాలలో నృత్యారాధానం జరిగేది. శ్రీమహా విష్ణువు లాస్య ప్రియుడు. అందువలన అభినయ ప్రాధాన్యం గల్గిన నృత్యాలు విశేషంగా నృత్యారాధనలో ఉంటాయి.

శ్రీమహావిష్ణువును కీర్తిస్తూ చేసే వైష్ణవాగమ సాంప్రదాయ నృత్యాల వివరణ ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అహోబిల క్షేత్రంలో ప్రతిష్టా మహోత్సవంలో నాట్య ఆరాధనా విశేషాలను నృశింహ పురాణం వివరిస్తుంది.

సీ . కిన్నెర గంధర్వ గీతా నాదంబులు /వింత చందంబున విస్తరిల్లె
దివ్య దోహా ప్రహాత వాదిత్ర ఘోషంబులు /చిత్ర రూడంబులై చేన్నమీరే
నమర కాంతల లసదభిన యోల్లాసంబు /లభినవ వ్యాసంబులమర బేర్చె
గల్ప భూరుహ పుష్ప కమనీయ వృష్టి య /పూర్వ సౌరభముల బొల్పు మిగిలె

అంటూ నృసింహ పురాణంలో ఎన్నో పద్యాలు రచించబడ్డాయి.

అలాగే నృసింహ పురాణంలో క్షేత్ర ప్రతిస్తాపనలో నృత్యావశ్యకతను , వివరాలను వివరిస్తూ.....

గీ .. ప్రమాదములు నిండె భావన ప్రతిభ నెరసె
నఖిల కళ్యాణ బంగులు నతిశయిల్లె
గరుణ నరసింహ దేవుండు చిరతముగ
దగిలి శ్రీ మదహోబల స్థాయిమైన

(5 వ ఆశ్వాసం , 130 పద్యం).

డా.సప్పా దుర్గాప్రసాద్ రాసిన నర్తన చరితలు పుస్తకంలో ఆలయ నర్తకీమణుల చరిత్రను తెలియజేసారు. 10వ శతాబ్దం చోళ సామ్రాజ్యం తంజావూరులోని ఆలయ నర్తకి కళ్యాణి, 13వ శతాబ్దంలోని శ్రీరంగనాధ పెరుమాళ్ ఆలయంలో ఆలయ నర్తకి మాణిక్యం జీవిత చరిత్రను తెలియజేసారు.

16వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యంలో ఉన్న ఆలయ నర్తకి ముద్దు కుప్పాయి గురించి జీవిత చరిత్రను పుష్పాంజలి పేరుతో నవలగా రచించారు నాట్యాచార్యులు డా.సప్పా దుర్గాప్రసాద్.

4.1.2.శైవాగమనం :

నాట్యాధి దేవుడయిన శివుని ఆలయాలలో నర్తించే శైవాగమ నృత్యాలు. శివుడు తాండవ విన్యాస ప్రియుడు గనుక సప్త తాండవాలు, ప్రేరిణి నృత్తాలతో సాగుతుంది. శ్రీశైల మహాక్షేత్రంలో నాట్య పీఠం ఉండేది. ప్రసిద్ధి క్షేత్రాలైన కంచి, శ్రీశైలం, ద్రాక్షారామం, చిదంబరం వంటి ఆలయాల్లో శైవాగమ నృత్య రీతిలో నృత్యపూజలు జరిగేవి.

దేవాలయాలలో నృత్య పూజలు , నృత్య ఆరాధన విషయాల గూర్చి కేయూర బాహు చరిత్రలో ఆనాటి నృత్య ప్రశంశ ...

.

చ.మిగిలిన వేడ్క నాట్యములు మీదట వేల్పులు చేయుచున్ముదం
గ గణ నినాదమ్ము దరచుగా శిఖరంబుల బట్టి యున్నయ
మ్మోగుళుళ మ్రోతయుం గదిసి మ్రోసిన నోక్కక్క మాట తాల వృం
తి గని యెరుంగ వచ్చు బురి దేవా గృహంబుల మర్దళ ధ్వనుల్ "

(కే.బా.చ.1 ఆ.52 ప.)

శైవాగామన నృత్యారాధన సంబంధించి వివరాలు ప్రాచీన సాహిత్యం కవులు సందర్భానుసారంగా తెలియజేసారు.

15వ శతాబ్దపు కవి శ్రీనాధుడు శృంగార నైషధం లో ...సంధ్యా తాండవం గురించి .....

మ.... సభ మెల్లం గలయంగ నిండం బిడిచే న్సంధ్యావ శేషాదృతా
రభటీ డంబర తాండవ భ్రమరి కారంభమున న్శాం భావీ
ప్రభు పాదాహతి మీందకి న్నెగయుచున్ బ్రహ్మాండ గోళంబు
తోం నభిసంబద్ధము లయ్యెనో రజత శైలాశ్శంబు లన్నట్టుడుల్

(8 వ ఆశా.160 పద్యం)

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శివుని సంధ్య సమయంలో నర్తించే తాండవాన్ని వర్ణించాడు.

ప్రళయ తాండవం గురించిన ప్రస్తావన కాశీ ఖండంలో .....

సీ.. పాదాభిహతి సప్త పాతాళములతోడ/ నుర్వికటాహ ముర్రాత లూగ
నిర్భారతర జటానికురుంబకంబులు / చెదరి బ్రహ్మాండంబు చెంప పెట్ట
భాహర్గళాస్తంభ పరివర్తనంబుల / ద్విక్చక్రవాళంబు త్రెవ్విపడగ
వితతవిశ్వాస మారుత వర్తనంబున / బృధ్వీధరంబులు పెల్లగిల్ల
(5 వ ఆశా , 130 పద్యం)

ద్రాక్షారామ క్షేత్రంలో జరుగుతున్న నృత్య ఆరాధన చూసిన శ్రీనాధ కవి సార్వభౌముడు తన భీమేశ్వర పురాణంలో ఆల య నర్తకీ యొక్క ఆరాధనా విన్యాసాన్ని పార్వతీదేవితో పోల్చాడు అంటే ఆనాటి ఆలయ కళాకారిణులకు ఉన్న గౌరవం తెలుస్తుంది.

గీ: సాని ఈశానియై మహోత్సవము నందు
గేల నవచంద్రకాంతపు గిన్నెపూని
వీధి భిక్షాటన మొనర్చు వేళ, జేయు
మరుల నృత్యంబు జగముల మరులు కొలుపు
(ప్ర.శ్వా. పద్యం 105)

కాశీ ఖండంలో రెడ్డి రాజుల శివభక్తినీ, ఆ ప్రభువులు నిత్యం ఈశ్వర పూజ చేసే సమయంలో నృత్యారాధనం ముఖ మ ండపంలో జరిగినట్లు వివరణలున్నాయి . వాద్య విశేషాలు కూడా ఈ పద్యంలో కన్పిస్తాయి.

ఉ .పల్లకి, చక్కి కాహళము , వంశము, డక్క హుడక్క ఝూర్ఝల్
ఝల్లరి యాదిగా గలుగు శబ్దపంపర తాల బద్ధమై
యుల్లసిత ప్రభందముల కొప్పుగా నాడుదు రగ్ర వేదిపై
బల్లవ పాణు లీశ్వరుని బంట మహీషులు పూజ సేయుగన్ “
(కా.ఖం.సీ. 56)

శ్రీనాధ మహాకవి రచించిన భీమేశ్వర పురాణంలో ఆనాటి ఆలయ నృత్య కళాకారిణులు ఎంతటి పాండిత్య ప్రతిభామూర ్తలో తెలియజేసే పద్యం ఇది.

శా ..గంధర్వోపనిష ద్ర హస్యములు వక్కాణింతు రాలాప సం
బంధ ప్రస్ఫుట ఝుంటు ఝుంటు పద గుంభ స్థాన వర్ణావళీ
సంధానక్రమ దివ్య మంత్ర కములన్ సాయాహ్న కాలంబులన్
గాంధర్వప్సరసల్ పురోపవనిగా కల్ప ద్రుమచ్చా యలన్
(భీ.పు.ప.91)

రాయల కాలం నాటి కవులలో అగ్రగణ్యుడు అల్లసాని పెద్దనామాత్యులు త్రిపుర సంహారం గూర్చి మను చరిత్రలో ఇలా వర్ణించాడు.

ఆ.సాంధ్య నటన చండ చండీశ పదహతి
ధరణి చక్ర మొరిగి శరధి గ్రుంగ
దొరగల్లు పడియె భూర ధేతర భాగ
చక్ర మనగనపుడు శశియు దోచే (మను.అ 5 , 35 పద్యం) అంటూ విశ్లేషించాడు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రాయల యుగంలోని మరొక కవి అయ్యలరాజు రామభద్రుడు తన " రామాభ్యుదయం" కావ్యంలో సంహార తాండవం గురించి ఈ విధంగా వివరించాడు.

మ.. రట ధంభోధర మాలికల్ మల సె ఘర్మద్రుద్విపేంద్రంబులై
పట దంభో కృశాను ధూమతతులై ప్రావృట్పరి వ్రాడ్జటా
చ్చటలో నా మెరసెన్ మెరంగులు దివిన్ సంవర్త వేళా మహా
నటచూడాహి ఫణా సహస్ర మణి సందర్భ ప్రభాచాతురిన్
(రా.భ్యు .6 వ ఆశ్వా . 5 వ ప)

ఇవే కాకుండా ముర‌ముళ్ళ విరేశ్వరుడు, పలివెల కొప్పెశ్వరుడు, కోటిపల్లి సోమేశ్వరుడు, క్షణ ముక్తేశ్వర , శ్రీకాళహస్తి, లేపాక్షి, మహానంది, యాగంటి,పానగల్లు, వేములవాడ,అలంపురం వంటి శివాలయాలలో శైవాగమ నృత్యారాధన జరిగేవి అనడానికి ఎన్నో నిదర్శనలు ఉన్నాయి.

ఆధునిక కాలంలో ఆగమ నాట్యాచార్యులు డా.సప్పా దుర్గాప్రసాద్ రచించిన నర్తన చరితలు పుస్తకంలో ఆలయ నర్తకీమణుల జీవిత చరిత్రలను వివరించారు. దానిలో శ్రీనాధుని కాలంలో దాక్షారామంలోని క్షేత్రంలో ఆలయ నర్తకి మాణిక్యంబ జీవిత విశేషాలు తెలియజేసారు.

4.1.3.శాక్తేయం :

పార్వతిదేవిని అనేక రూపాల్లో పూజిస్తే నర్తించడమే శాక్తేయం. లాస్య నర్తన ప్రియ పార్వతిదేవి.కంచి, మధుర, కాశీ వంటి క్షేత్రాలలో నృత్య ఆరాధానం జరిగేది.ఈ ఆగమ నృత్య విధానం ఉత్తర భారతదేశంలో కంటే దక్షిణ భారతదేశంలోనే ఎక్కువుగా ఆచరించబడింది.

4.2.ఆస్థాన నర్తనం :

పూర్వం రాజులు కొలువులో నర్తించే సంప్రదాయం ఉండేది. ఆస్థాన నర్తకి పదవీతో గౌరవ మర్యాదలణు అందుకునే వారు ఆనాటి నర్తకీమణులు. అలా శాతావాహనులు, చాళుక్యులు, విజయనగర రాజులు, కాకతీయులు, రాచకొండ రెడ్డి రాజులు ఆస్తానాలోనే కాకుండా పిఠాపురం , పెద్దాపురం , గద్వాల్, వనపర్తి, నరసరావుపేట, బొబ్బిలి,కాళహస్తి, బనగానపల్లి,కొల్లాపురం, కార్వేటినగరం వంటి సంస్థానాల్లోను అస్థాన నర్తనం ఉండేది.

విజయనగర శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన నర్తకీ రంజకం కుప్పాయి, విజయనగర అచ్యుతరాయల ఆస్థాన నర్తకీ తిరుమలమ్మ , కాకతీయ ప్రతాపరుద్ర మహారాజు ఆస్థాన నర్తకీ మాచల్ దేవి, రెడ్డి రాజయిన కొమరిగిరి రెడ్డి అర్ధాంగి లకుమా దేవి, గోల్కొండ పాదుషాను వివాహమాడిన భాగామతి , తానీషా ఆస్థాన నర్తకీ తారామతి , తంజావూరు ఆతన నర్తకీ వణులు ముద్దు చంద్రలేఖ, రూపవతి, శశిరేఖ, లోకనాయక ఇలా ఎన్నో తరాలు ఎందరో నర్తకీమణులు ఆస్థాన నర్తకీలుగా నర్తించారు.

దేవతలను , రాజులను స్తోత్ర రూపంలో కీర్తిస్తూ సాగే సంగీత గద్య రచనలు చూర్ణికాలు, కైవారాలు. ఆయా రాజాస్థానాలలో నర్తకీమణులు రాజుపై కైవారాలు కీర్తిస్తూ అభినయం చేసేవారు.

"శ్రీరాజ గోపాల చరణారవిందా భజనానంద సాంద్ర
రఘునాధనాయక రత్న రత్నాకరావ తీర్ణ సంపూర్ణ
పాండ్యతుండీ రాది వై రివీర గజకంఠీరవ కిశోర ....."అంటూ రఘునాధాభ్యుదయం వివరించబడింది."(నృత్య జ్యోతి , నటరాజ రామకృష్ణ ,పేజి:124.)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"కర్పూర వసంత రాయలు" గేయ కావ్యం కర్పూర వసంతరాయలు సి. నారాయణ రెడ్డి రచించిన గేయ కావ్యం. ఈ గ్రంథం 1957 లో ప్రచురితమైంది. సా.శ 1386 నుండి 1402 వరకు కొండవీడును రాజధానిగా చేసుకొని అంధ్రదేశాన్ని పాలించిన ప్రభువు కుమారగిరి రెడ్డి. కుమారగిరి రెడ్డి ఆస్థాన నర్తకి లకుమ. ఈ లకుమా ప్రభువుల ప్రణయగీతవేఁ ఈ కావ్యం. మల్లంపల్లి సోమశేఖరశర్మ రాసిన ఎ×ూూ్ర ాఖీ =జుణణ్'ూ ఖ×చీ+ణూమీా లో కుమారగిరిరెడ్డికి కర్పూర వసంతరాయలు అన్న బిరుదు ఉన్నదని పేర్కొన్నారు. కుమారగిరి రెడ్డి స్వయంగా పండితుడు, కవి. ఇతడు వసంతరాజీయ్యము అనే నాట్యశాస్త్ర గ్రంథాన్ని వ్రాశాడని ప్రతీతి.

ఆస్థాన నర్తకి గురించి వివరాలను నటరాజ రామకృష్ణ తాను రచించిన అనేకపుస్తకాలలో పేర్కొన్నారు. డా.సప్పా దుర్గాప్రసాద్ రాసిన "ప్రేమాంజలి" చారిత్రక ప్రేమ కథా విపంచి కథల సంపుటిలోఆస్థాన నర్తకీమణులుకు చెందిన కథలున్నాయి. ప్రేమ సామ్రాజ్ఞి భాగమతి అంటూ భాగ్యనగరాన్ని నిర్మించిన కులీకుతుబ్ షా ప్రేయసి ,ఆస్తాన నర్తకి భాగమతి చరిత్ర ఈ కథలో ఉంటుంది. కొండవీడును పాలించిన కుమారగిరిరెడ్డి, ఆస్థాన నర్తకి లకుమ కథను ఈ ప్రేమాంజలి కథా సంపుటిలో వివరించారు రచయిత.

4. 3. ముగింపు:

ఈ విధంగా ఆలయ , ఆస్థాన నర్తన రీతులు మన ప్రాచీన సాహిత్యంలో సందర్భానుసారంగా తెలియజేసారు. మన సనాతన భారతీయ జ్ఞాన పరంపరలో నృత్యానికి ఉన్న ప్రాముఖ్యత గుర్తించి దానిని భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత మనందరి పైనే ఉన్నది.

ఆధార గ్రంధాలు :

పెద్దన అల్లసాని -- మనుచరిత్ర
మంచన -- కేయూర బాహుచారిత్ర
శ్రీనాధుడు -- భీమేశ్వర పురాణం
శ్రీనాధుడు -- శృంగార నైషధం
ఎర్రన -- నృశింహ పురాణం
దుర్గాప్రసాద్ సప్పా -- ప్రేమాంజలి
దుర్గాప్రసాద్ సప్పా -- పుష్పాంజలి
దుర్గాప్రసాద్ సప్పా -- నర్తన చరితలు
నటరాజ రామకృష్ణ -- దాక్షిణాత్యుల నాట్య కళా చరిత్ర
నటరాజ రామకృష్ణ -- రుద్రగణిక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయ జ్ఞాన పరంపర - గిరిజనుల వైద్య విజ్ఞానం

డాక్టర్.గుగులోతు పూల్ సింగ్,

పరిశోధకుడు,

సూర్యాపేట. తెలంగాణ.

ప్రవేశిక

భారతీయ జ్ఞాన పరంపర అనేది వేల సంవత్సరాలుగా తరతరాలకు సంక్రమించిన జీవన అనుభవాల సమాహారం. ఈ పరంపరలో శాస్త్రాలు, తత్వాలు, కళలు మాత్రమే కాకుండా ప్రజల దైనందిన జీవితంతో ముడిపడిన అనుభవ జ్ఞానం కూడా కీలకమైన స్థానం పొందింది. అలాంటి అనుభవ జ్ఞానంలో గిరిజనుల వైద్య విజ్ఞానం ఒక అపురూపమైన అధ్యాయం. నాగరిక వైద్య విధానాలు అభివృద్ధి చెందకముందే గిరిజనులు ప్రకృతిని ఆధారంగా చేసుకొని ఆరోగ్య పరిరక్షణకు స్వతంత్రమైన వైద్య పద్ధతులను అభివృద్ధి చేశారు. అడవులు, కొండలు, నదీ తీర ప్రాంతాల్లో జీవించే గిరిజనులు తమ చుట్టూ ఉన్న మొక్కలు, చెట్లు, వేర్లు, ఆకులు, పండ్ల లక్షణాలను గమనించి వాటి ద్వారా వ్యాధులను నివారించే మార్గాలను కనుగొన్నారు. అయితే గిరిజనుల వైద్య విజ్ఞానం పుస్తకాలలో లిఖితంగా కాకుండా మౌఖికంగా తరతరాలకు సంక్రమిస్తూ వచ్చింది. ప్రకృతితో సమతుల్యత, ఆరోగ్యంపై సమగ్ర దృష్టి, జీవన తత్వం గిరిజన వైద్య విజ్ఞానానికి మూల సూత్రాలుగా నిలిచాయి. భారతీయ జ్ఞాన పరంపరలో గిరిజనుల వైద్య విజ్ఞానం కేవలం వైద్య చికిత్సలకే పరిమితం కాకుండా, ప్రకృతి పట్ల గౌరవం, మానవ జీవన విలువలను ప్రతిబింబించే జీవన విధానంగా నిలిచింది. అందుకే ఈ వైద్య విజ్ఞానం భారతీయ సంప్రదాయ జ్ఞానంలో ఒక అమూల్యమైన వారసత్వంగా భావించబడుతుంది. గిరిజనులు పూర్వకాలం నుండి ఇప్పటికీ అడవులలో లభించే సహజ సిద్ధమైన చెట్లు, ఆకులు, కాండం, వేర్లు వంటి వనరులను ఉపయోగించి కాలనుగుణంగా వైద్యానికి సంబంధించిన జ్ఞానాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నారో, ఇంకా చేసుకుంటున్నారో పరిశోధనాత్మకంగా తెలియజేయడం ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కీలక పదాలు: అడవులు, గిరిజనులు, వైద్య విజ్ఞానం, చికిత్స, చెట్లు, ఆకులు, కాండం, వేర్లు, వ్యాధులు, మూలికలు

1.పరిచయం: భారతీయ జ్ఞాన పరంపరలో గిరిజనుల వైద్య విజ్ఞానం ఒక ప్రత్యేకమైన మరియు అత్యంత పురాతనమైన విభాగం. ఇది కేవలం శారీరక వ్యాధులను నయం చేయడమే కాకుండా, ప్రకృతితో మరియు ఆధ్యాత్మికతతో మమేకమైన ఒక సమగ్ర జీవన విధానం. భారతీయ జ్ఞాన పరంపర అనేది వేదాలు, ఉపనిషత్తులు, ఆయుర్వేదం వంటి గ్రంథాలకే పరిమితం కాదు. లిఖిత రూపంలో లేని, కానీ తరతరాలుగా జీవనంలో ప్రవహించిన లోకజ్ఞానం కూడా దీనిలో భాగమే., ప్రకృతితో అనుబంధమైనది గిరిజన వైద్య విజ్ఞానం. ప్రతి దేశానికి తన నైసర్గిక, చారిత్రక, సామాజిక ప్రత్యేకతలు కొన్ని ఉంటాయి. భారతదేశానికి గల ప్రత్యేకతలలో 'గిరిజనులు' అనేది ఒకటి. మన దేశంలో గిరిజనులకు ఒక ప్రత్యేకమయిన స్థానం ఉంది. గిరిజనులు అనగానే ఆకులు చుట్టుకొని, చాలీచాలని వస్త్రాలు చుట్టుకొని, మెడకు కొన్ని రకాల రింగులు చుట్టుకొని, నెమలి ఈకలు పెట్టుకుని ఉండే విచిత్ర జీవులని ఇప్పటి సామాన్య నాగరికలు అనుకుంటారు. అడవులలో ఉండే గిరిజనులు బాహ్య ప్రపంచం మనుషులను చూడగానే పారిపోయే గిరిజనులని యువత అనుకుంటారు. గిరిజనుల భావనలో చెప్పాలంటే వాళ్ళు తమను తాము 'కొండ మనుషులు'గాను, 'అడవి మనుషులు'గాను భావించుకుంటారు. ఈ రకంగా చూస్తే వాళ్లకు మనం పెట్టుకున్న గిరిజనులు, ఆటవికులు అనే పేర్లు వాళ్ల చైతన్యం యొక్క సంస్కృతీకరణే.

2.గిరిజనుల వైద్య విజ్ఞానం: గిరిజన ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సాంప్రదాయ ఆరోగ్య సంరక్షణ పద్ధతులను జాతి-వైద్యం లేదా గిరిజన వైద్యం అని పిలుస్తారు. నయం చేసే మరియు ఉపశమనం కలిగించే ప్రభావాలను కలిగి ఉన్న కొన్ని మూలికలు, జంతువులు మరియు ఖనిజాల గురించిన జ్ఞానం ఒక తరం నుండి మరొక తరానికి అందించబడింది. సాంప్రదాయ వైద్య పద్ధతులు వందల సంవత్సరాలుగా తరతరాలుగా గిరిజనులు ఆచరించిన నిరంతర ప్రయోగం.. వేలాది సంవత్సరాలుగా సాంప్రదాయ వైద్యంలో మొక్కలను ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదం వంటి ప్రపంచంలోని అన్ని వైద్య విధానాలకు సాంప్రదాయ గిరిజనుల వైద్యమే మూలం. సాంప్రదాయ గిరిజనుల వైద్య విధానం యొక్క ప్రాముఖ్యత ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. గిరిజన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సమూహాలతో పాటు, అనేక ఇతర అటవీ నివాసులు మరియు గ్రామీణ ప్రజలు కూడా మొక్కల గురించి ప్రత్యేకమైన జ్ఞానాన్ని కలిగి ఉన్నారు. అడవులు మరియు కొండలలో నివసించే గిరిజన ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు బాధపడకుండా ఉండటానికి వారి పూర్వీకుల నుండి మూలికా ఔషధ జ్ఞానాన్ని నేర్చుకున్నారు. వారు వ్యాధులను నివారించడానికి ఉపయోగించే అన్ని మూలికలను గుర్తించగలరు. గిరిజన సమాజంలో, మూలికలను ఉపయోగించి వ్యాధులను నయం చేసే వ్యక్తిని స్థానికంగా వైడుగుడు, వడ్డె, గున్యా, పూజారి మరియు గురవ అని పిలుస్తారు. గిరిజన వైద్య పద్ధతుల్లో 'మంత్రాలు' మరియు పూజలు, తీర్థాలు మరియు తాయెట్టు వంటి ఇతర మతపరమైన ప్రదర్శనలను ఉపయోగించి రోగులకు మానసిక చికిత్స ఉంటుంది.గిరిజనులు ఉపయోగించే కొన్ని ముఖ్యమైన ఔషధ మొక్కల ఉపయోగాలను పరిశీలిద్దాం.

2.1. అంతర తామర : ఇది జల వనరులలో లభించే అద్భుతమైన మూలిక. బాహ్య ప్రయోజనాలు: శరీరంలో ఎక్కడైనా అసాధారణంగా పెరిగే గడ్డలను, కంతులను కరిగించడంలో ఇది దిట్ట. థైరాయిడ్ సమస్య వల్ల వచ్చే గొంతు వాపు (గలగండం), సిబ్బెం, తామర వంటి చర్మ వ్యాధులకు దీనిని పట్టుగా వేస్తారు. మొండి వ్యాధులు: దీర్ఘకాలికంగా వేధించే ఎగ్జిమా, అల్సర్లు మరియు సిఫిలిస్ వంటి మానని పుండ్లను నయం చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. స్త్రీలలో అధిక రక్తస్రావాన్ని అరికట్టడంలో కూడా ఇది కీలకంగా పనిచేస్తుంది.

2.2. అక్కలకర్ర : నాడుల వ్యవస్థపై ఇది అద్భుతమైన ప్రభావం చూపుతుంది.పురుష శక్తి: నపుంసకత్వాన్ని దూరం చేసి నూతన ఉత్తేజాన్ని ఇచ్చే శ్రేష్టమైన మూలిక.

నాడుల వ్యాధులు: పక్షవాతం, సయాటికా (నడుము నుండి కాలు వరకు లాగే నొప్పి), మరియు మాట సరిగా రాని పిల్లల్లో 'నత్తి' నివారణకు దీనిని వాడుతారు. పంటి నొప్పి మరియు ఎక్కిళ్లకు ఇది తక్షణ ఉపశమనం ఇస్తుంది.

2.3. అడవి కంద : ఇది గడ్డ జాతికి చెందిన మొక్క, దీనిని శుద్ధి చేసి వాడితే అద్భుత ఫలితాలు ఉంటాయి.bఅర్షమొలలు: పైల్స్ (అర్షమొలలు) సమస్యతో బాధపడేవారికి ఇది తిరుగులేని ఔషధం.ఎముకల బలం: విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి, శరీరంలోని కొవ్వు కంతులను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కరిగించడానికి మరియు బోదకాలు (Elephantiasis) వంటి వ్యాధుల వాపులను తగ్గించడానికి ఇది సహకరిస్తుంది.

2.4. అశ్వగంధ : దీనిని 'పెన్నేరు గడ్డ' అని కూడా అంటారు. ఇది సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని.యవ్వనం & నిద్ర: వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారించి, ముఖంలో యవ్వనాన్ని కాపాడుతుంది. నిద్రలేమి, గుండెదడతో బాధపడేవారికి ఇది అమృతంతో సమానం.నడుము నొప్పి: ముఖ్యంగా నడుము నొప్పితో బాధపడేవారికి, శరీర బలహీనత ఉన్నవారికి ఇది శక్తిని ఇస్తుంది.

2.5. అశోకం : స్త్రీల ఆరోగ్యానికి ఇది ఒక రక్షణ కవచం వంటిది.గర్భాశయ రక్షణ: గర్భాశయానికి సంబంధించిన అన్ని రకాల దోషాలను, యోని స్రావాలను అరికట్టడంలో దీని బెరడు అద్భుతంగా పనిచేస్తుంది.

పిల్లల ఆరోగ్యం: చంటి పిల్లల్లో వచ్చే వాత సంబంధిత సమస్యలకు దీనిని ఔషధంగా వాడతారు.

2.6. ఆముదపు చెట్టు : ఇది మన చుట్టూ ఉండే సాధారణ మొక్కే అయినా దీని వైద్య గుణాలు అపారం.

వాత రోగాలు: ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు, నడుము నొప్పికి ఆముదం నూనెతో మసాజ్ చేయడం ఒక ముఖ్య చికిత్స.

శుద్ధి: కామెర్ల వ్యాధిలో కాలేయాన్ని శుద్ధి చేయడానికి, వెంట్రుకల పెరుగుదలకు మరియు నేత్ర రోగాల నివారణకు ఇది ఎంతో తోడ్పడుతుంది.

2.7. తిప్పతీగ: దీని పేరులోనే ఉన్నట్లుగా ఇది 'అమృతం'.

రోగనిరోధక శక్తి: రోగనిరోధక శక్తిని పెంచడంలో దీనికి సాటిలేదు. సర్వ జ్వరాలను (డెంగ్యూ, మలేరియా వంటివి కూడా) తగ్గించగలదు.బరువు తగ్గడం: అధిక బరువును తగ్గించడానికి, రక్తంలోని చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడానికి మరియు తెల్ల జుట్టు సమస్యను నివారించడానికి దీనిని వాడుతారు.

2.8. నేల గుమ్మడి: ఇది భూమిలో పెరిగే ఒక రకమైన గడ్డ.

పురుషోత్తమ ఔషధం: పురుషులలో వీర్యవృద్ధిని పెంచి, సంభోగ శక్తిని వృద్ధి చేయడంలో ఇది అగ్రగామి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అల్సర్ నివారణ: కడుపులో అల్సర్లను తగ్గించడానికి మరియు స్త్రీలలో క్రమం తప్పిన ఋతుచక్రాన్ని సరిచేయడానికి ఇది దోహదపడుతుంది.

2.9. మందార : సౌందర్యంతో పాటు ఆరోగ్యాన్ని ఇచ్చే మొక్క.

కేశ సంరక్షణ: ఆకులు, పూలు జుట్టు రాలడాన్ని అరికడతాయి. పేనుకొరుకుడు ఉన్న చోట మందార ఆకుల రసం రాస్తే జుట్టు తిరిగి మొలుస్తుంది.చర్మం & గర్భం: తెల్ల మచ్చల నివారణకు, మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లకు మరియు గర్భధారణ సమస్యలకు ఇది దివ్యౌషధం.

2.10. మురిపిండ : చిన్న మొక్కే అయినా దీని ప్రభావం చాలా ఎక్కువ.పిప్పన్ను సమస్య: పంటి నొప్పి లేదా పిప్పన్ను పోటు ఉన్నప్పుడు ఈ ఆకుల రసాన్ని వాడితే వెంటనే ఉపశమనం లభిస్తుంది.నులిపురుగులు: కడుపులోని నులిపురుగులను సంహరించడంలో మరియు తామర వంటి చర్మ వ్యాధులను తగ్గించడంలో ఇది మేటి.

2.11. రావి చెట్టు : భారతీయ సంస్కృతిలో పవిత్రమైన ఈ చెట్టు వైద్యపరంగా కూడా ఎంతో గొప్పది.

సంతాన సాఫల్యత: పిల్లలు కలగని స్త్రీలకు సంతాన యోగ్యత కలిగించే శక్తి రావి చెట్టు బెరడు, పండ్లకు ఉంది.

శ్వాసకోశ సమస్యలు: ఉబ్బసం (Asthma) మరియు ఉదర సంబంధిత వాయు సమస్యలను (Gas problems) పోగొట్టడంలో దీని వేర్లు, బెరడు ఎంతగానో ఉపయోగపడతాయి.

ముగింపు:

భారతీయ జ్ఞాన పరంపరలో గిరిజన వైద్యం ఒక సజీవ సాక్ష్యం. అడవిని తల్లిగా, ప్రకృతిని దైవంగా భావించే గిరిజనుల జీవనశైలి నుండి పుట్టిన ఈ వైద్యం, కేవలం రోగాలను నయం చేసే పద్ధతి మాత్రమే కాదు; అది పర్యావరణంతో మనిషికి ఉండాల్సిన విడదీయలేని బంధాన్ని చాటిచెబుతుంది.నేడు ఆధునిక వైద్యం ఎంతో పురోగతి సాధించినప్పటికీ, కృత్రిమ రసాయనాల వల్ల కలిగే దుష్ప్రభావాల నేపథ్యంలో ప్రపంచం మళ్ళీ ప్రకృతి సిద్ధమైన వైద్యం వైపు మొగ్గు చూపుతోంది. తరతరాలుగా మౌఖికంగా అందుతున్న ఈ అపారమైన రహస్య విజ్ఞానాన్ని గ్రంథస్థం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.గిరిజన వైద్య విజ్ఞానాన్ని గౌరవించడం అంటే మన మూలాలను మనం గౌరవించుకోవడమే. ఈ అమూల్యమైన వారసత్వాన్ని కాపాడుకుంటూ, శాస్త్రీయ పరిశోధనల ద్వారా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దీనిని ఆధునిక సమాజానికి మరింత అందుబాటులోకి తెచ్చినప్పుడే, గిరిజన వైద్యానికి సరైన గుర్తింపు లభిస్తుంది. ప్రకృతి ప్రసాదించిన ఈ పచ్చని వైద్యం రేపటి తరానికి ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ప్రస్తుత కాలపు సాంప్రదాయ వైద్యులు చాలా వృద్ధులు. యువ తరంలో ఆసక్తి లేకపోవడం మరియు లాభదాయకమైన ఉద్యోగాల కోసం నగరాలకు వలస వెళ్లే వారి ప్రవృత్తి కారణంగా, ఈ రంగంలోని అపారమైన జ్ఞానం క్షీణిస్తోంది. "వృక్షశాస్త్ర, ఆయుర్వేద మరియు గిరిజన పరిశోధకులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలి. గిరిజన వైద్యంపై పట్టున్న అనుభవజ్ఞులైన పెద్దల నుండి ఆ రహస్య విజ్ఞానాన్ని సేకరించి, డాక్యుమెంటేషన్ చేయడం ద్వారా మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించవచ్చు. ఈ దిశగా అడుగులు పడాలని ఆశిద్దాం.

ఆధార గ్రంధాలు:

1.డాక్టర్. బి. ఏ. వెంకటస్వామి, నాటు(టీ) వైద్యము, గొల్లపూడి వీరస్వామి సన్స్, రాజమహేంద్రవరము,533101

2. సుబ్రహ్మణ్యం. ఎస్, డాక్టర్ తాటికొండ వేణుగోపాలరావు ఆయుర్వేద మొక్కలు- ఔషధ గుణాలు, అమృతం హెల్త్ కేర్ సిరీస్, హైదరాబాద్-60.

3. డాక్టర్ ఉమర్ అలీషా కవి, ఇలాజుల్ గుర్బా(పేదల చికిత్స), రావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, హైదరాబాద్-70

4. కె. బాలగోపాల్, ఆదివాసులు చట్టాలు అభివృద్ధి, పర్స్పెక్టివ్, హైదరాబాద్-27

5. డాక్టర్ పి. రమేష్ నారాయణ,గిరిజన సంస్కృతి -సాహిత్యం, అనంతపురం-515001.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నండూరి 'విశ్వదర్శనం-భారతీయ చింతన'లో జ్ఞాన మీమాంస-

Dr. రాధిక మంగిపూడి,
రచయిత్రి, వక్త, శ్రీ సాంస్కృతిక కళాసారధి
సింగపూర్ **9029409696**
భారతి సేవా సమితి, విజయవాడ వారి సౌజన్యంతో

అనాదిగా మానవుడు నిత్య సత్యాన్వేషి. తెలియని దాని గురించి తెలుసుకోవాలని నిరంతరం ఆలోచిస్తూ ఉంటాడు. ఆదిమానవునకు తన చుట్టూ ఉండే ప్రకృతిని, దాని శక్తులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలనే ఆలోచన ప్రారంభమైనప్పుడే తాత్వికచింతన ప్రారంభమైంది అని చెప్పవచ్చు. తన కంటికి కనిపిస్తున్న జగత్తును అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూనే సృష్టికి మూలం ఏమిటో, దానిని ఎవరు సంరక్షిస్తున్నారో, ఈ చరాచర జగత్తులో మానవుని పాత్ర ఏమిటో, మరణానంతరం ఎక్కడికి పోతాడో.. వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి కుతూహలపడ్డాడు. హేతుబద్ధమైన వివేచన ద్వారా జ్ఞాన సముపార్జన ప్రారంభమైంది. ముఖ్యంగా భారతదేశంలో వైదిక కాలం నుండి మహర్షులు, తపోధనులు, మంత్ర ద్రష్టలు వివిధ శాస్త్రాలకు సంబంధించిన ఎంతో జ్ఞానాన్ని మనకు అందించారు. చిన్ననాటి నుండి మన మాతృభాష అయిన తెలుగు సాహిత్య మాధ్యమంగా ఎన్నో శాస్త్రాలకు సంబంధించిన జ్ఞానాన్ని మనం తెలుసుకుంటూ వస్తున్నాము. వాటిలో నండూరి రామ్మోహన్ రావు గారు రచించిన 'విశ్వ దర్శనం' పుస్తకాలు తెలుగులో తత్వశాస్త్ర అధ్యయనంలో ప్రసిద్ధమైనవి. అవి 'పాశ్చాత్య చింతన' 'భారతీయ చింతన' అనే రెండు భాగాలుగా మనకి లభ్యమవుతున్నాయి. ఈ రెండు భాగాలూ 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రికలో 1980 నుండి 1996 సంవత్సరాల మధ్య కాలంలో కొన్ని విరామాలతో సీరియల్ గా ప్రచురించబడ్డాయి.

భారతీయ తత్వశాస్త్రాన్ని సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో తెలుపే విధంగా సోదాహరణంగా రచింపబడిన గ్రంథం ఈ 'విశ్వదర్శనం భారతీయ చింతన'. నండూరి రామ్మోహన్ రావు గారు తనదైన శైలిలో, ఆర్యుల పూర్వ రంగంతో ప్రారంభించి వేదకాలం నాటి ప్రాచీన తత్వవేత్తల మహర్షుల బోధనల నుండి ఆధునిక దార్శనికుల ప్రతిపాదనల వరకు ఈ పుస్తకంలో పొందుపరిచారు. విషయ సంపన్నతలో విశ్వదర్శనం ఒక విజ్ఞాన సర్వస్వం. ఇది కేవలం చదివి వదిలేసే పుస్తకం కాదు. జీవితంలో ఆలోచించవలసిన, జీర్ణించుకొని అవలంబించవలసిన ఎన్నో అంశాలు ఇందులో ఉన్నాయి. ఇందులో భారతీయ జ్ఞాన మీమాంస గురించి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విపులంగా చర్చించబడింది. ప్రాచీన భారతీయ దర్శన శాఖల ప్రకారం జ్ఞాన శాస్త్రానికి(Epistemology) సంబంధించిన అంశాలు ఈ పుస్తకంలో ఏ విధంగా తెలుపబడ్డాయో ఈ వ్యాసం ద్వారా పరిశీలిద్దాం.

భారతీయ వేదవాంగ్మయం కర్మకాండ మరియు జ్ఞానకాండల సమన్వయంగా చెప్పబడుతుంది. వేదాలు యజ్ఞ యాగాది కర్మకాండనుు ప్రధానంగా ఉపదేశిస్తే, ఉపనిషత్తులు జ్ఞానకాండను ఉపదేశిస్తాయి అనే విషయం అందరికీ తెలిసినదే. ఉపనిషత్కారులు వేద ప్రామాణ్యాన్ని అంగీకరిస్తూనే వేదాలలో కొంతవరకు కనిపించే విశ్వవివేచనను, అంతిమ సత్యాన్వేషణను మరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నించారు. "వేదాలలోని నాసదీయ సూక్తం, పురుష సూక్తం, హిరణ్యగర్భ సూక్తం మొదలైనవి ఉపనిషత్కారులకు ప్రతిపాదికలుగానో ఇన్స్పిరేషన్ గానో ఉపయోగపడ్డాయి." అని చెప్తుంది ఈ విశ్వదర్శనం. ఋగ్వేదంలోని "ఏకం సత్ విప్రా బహుధా వదంతి" అనే మహా వాక్యాన్ని తీసుకొని, ఉపనిషత్కారులు ఈ సృష్టి మూలమైన బ్రహ్మ పదార్థాన్ని అన్వేషించే ప్రయత్నం చేసి వారి అనుభవసారాలను ఉపనిషత్తులుగా ప్రతిపాదించారు. మొత్తం 108 ప్రముఖమైన ఉపనిషత్తులు ఉండగా, వాటిలో దశోపనిషత్తులుగా ప్రసిద్ధి పొందిన కొన్ని ఉపనిషత్తుల సారాంశాన్ని ఈ పుస్తకం మనకు సంక్షిప్తంగా తెలియజేస్తుంది. ఉపనిషత్తులలో ఎన్నో ఉదాహరణలుగా చెప్పబడిన చిన్న చిన్న కథలు ఉన్నాయి. గురు శిష్యుల సంవాదాలు ఉన్నాయి. వివిధ అంశాలపై ప్రశ్నోత్తరాలు ఉన్నాయి. సామాన్య జనులందరూ అన్ని ఉపనిషత్తులనూ చదివి ఆకళింపు చేసుకోగలగడం సాధ్యమయ్యే విషయం కాదు. సంస్కృత శ్లోకాల రూపంలో ఉన్న వీటి సారాంశాన్ని తెలుగులో సోదాహరణంగా సంక్షిప్తంగా అందిస్తుంది విశ్వదర్శనం.

"చాందోగ్య ఉపనిషత్తులోని 'తత్వమసి'; బృహదారణ్యకోపనిషత్తులోని 'అహం బ్రహ్మాస్మి'; మాండోక్య ఉపనిషత్తులోని 'అయమాత్మ బ్రహ్మ'; ఐతరేయ ఉపనిషత్తులోని 'ప్రజ్ఞానం బ్రహ్మ' అనే నాలుగు మహా వాక్యాల విస్తరణే ఉపనిషత్తులు" అని ప్రతిపాదిస్తారు నండూరి రామ్మోహన్ రావు గారు. అన్నింటికంటే చిన్నవైన మాండూక్య, ఈశావాస్య ఉపనిషత్తుల గురించి, అన్నిటికంటే పెద్దవైన బృహదారణ్యక, చాందోగ్య ఉపనిషత్తుల సారాంశాన్ని గురించి, ఐతరేయ, కఠ, కేన, ప్రశ్న, ముండక, తైత్తిరీయ ఉపనిషత్తుల విషయాల గురించి ఈ పుస్తకంలో చక్కగా వివరించబడింది. "జ్ఞానావలంబనం, కర్మాచరణం రెండూ మానవ జీవితానికి సమానమైన ఆవశ్యకాలు. ఒకటి లేనిదే రెండవది లేదు. అవి పరస్పర ఆశ్రితాలు మరియు పరస్పర సంపూరకాలు." అంటారు నండూరి గారు. దానికి సమర్థనగా జ్ఞాన కర్మ మార్గాల ఏకత్వాన్ని, అవిభాజ్యతను, పరస్పర ఆధారిత్వాన్ని బోధించే ఆరు మంత్రాలను ఈశావాస్య ఉపనిషత్తు నుండి విశ్లేషిస్తారు. ఉపనిషత్తులలో వినిపించే 'పూర్ణమదః పూర్ణమిదం' 'సహనావతు సహనౌభునక్తు' వంటి శాంతి మంత్రాలతో పాటు,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నచికేతోపాఖ్యానం, శ్వేతకేతువు కథ, భృగువల్లి కథ, రైక్వుని కథ, జాబాలి కథ, కేకయరాజు కథ, ప్రజాపతి కథ, బాలాకి- అజాతశత్రువుల కథ మొదలైన వివిధ కథలను కూడా ఈ పుస్తకం ద్వారా మనం తెలుసుకోవచ్చు. బృహదారణ్యకోపనిషత్తులో చెప్పబడిన 'మేఘ గర్జనలోని దదద' అనే కథ ఆధారంగానే ఆంగ్లకవి టిఎస్ ఎలియట్ 'వాట్ ది థండర్ సెడ్' అనే కథ రచించాడని తెలియజేస్తారు రామ్మోహన్ రావు గారు ఈ పుస్తకంలో.

ఇక భారతీయ తత్వశాస్త్రంలో ప్రముఖ శాఖలైన సాంఖ్య, యోగ, న్యాయ, వైశాషిక దర్శనాలలో జ్ఞాన సిద్ధాంతాన్ని ఏ విధంగా ప్రతిపాదించారో విపులంగా చర్చించింది విశ్వదర్శనం. సృష్టి మూలాన్ని అర్థం చేసుకోవడానికి వాడుకలో ఉన్న అన్ని వాదనలూ సాధారణంగా 'కార్య కారణ సిద్ధాంతం' (Cause and Effect Theory) గురించి చెప్తాయి. ఒక వస్తువు నుండి మరొక వస్తువు జన్మించినప్పుడు కొత్తగా తయారైన దాన్ని కార్యము అని, మూలమైన మొదటి వస్తువును కారణమని అంటారు. ఉదాహరణకు మట్టి నుండి కుండ పుట్టినప్పుడు మట్టి కారణము, కుండ కార్యము అవుతుంది. ఈ కార్యకరణ సిద్ధాంతం విషయంలో సాంఖ్యులు, న్యాయ దర్శనకారులైన నైయాయికులు భిన్నాభిప్రాయాలను ప్రతిపాదించారు. సాంఖ్యల కార్య కారణ సిద్ధాంతాన్ని సత్కార్యవాదము లేక పరిణామవాదము అని, నైయాయకుల సిద్ధాంతాన్ని అసత్కార్యవాదము లేక ఆరంభవాదము అని అంటారు. ఈ రెండింటి గురించి సోదాహరణంగా వివరించారు నండూరి గారు. సత్కార్యవాదం అనగా కార్యము కారణము వేరువేరు కాకపోవడం. దీని ప్రకారం ప్రపంచంలో ఏ వస్తువూ కొత్తగా పుట్టదు లేక నశించదు. కేవలం పరిణామాన్ని పొందుతుంది. కార్యము కారణంలో అవ్యక్త రూపంలో ఉంటుంది. మట్టి నుండి తయారైన కుండ ఆ మట్టిలో మొదటి నుండీ ఉంది. అయితే అవ్యక్త రూపంలో నిక్షిప్తమై ఉంటుంది. మర్రి విత్తనంలో మర్రిచెట్టు ముందు నుండి దాగి ఉంది. పెరుగు పాలలో అవ్యక్తంగా ముందు నుండి ఉంది. అలాగే ఈ సృష్టి మొత్తం ప్రకృతిలో ముందు నుండి ఉంది. సృష్టి లయించాక కూడా తిరిగి ప్రకృతిలో కలిసిపోతుంది అనేది సాంఖ్యుల సిద్ధాంతం.

ఇక నైయాయికులు చెప్పే అసత్కార్యవాదం ప్రకారం కార్యము కారణము ఒకటి కావు. రెండు పూర్తిగా వేరువేరు. వేర్వేరు లక్షణాలను కలిగి ఉంటాయి. మట్టి నుండే కుండ పుట్టినా కుండ యొక్క లక్షణాలు వేరు. మట్టి లక్షణాలు వేరు. తిరిగి కుండ ఏర్పడడానికి మరొక నైమిత్తిక కారణమైన కుమ్మరి కూడా సహకరించవలసి వస్తుంది. అలాగే పాల నుండి పెరుగు ఏర్పడినా పాల లక్షణం పెరుగు లక్షణం వేరు వేరు. విత్తనాన్ని పగలగొట్టి చూస్తే లోపల చెట్టు కనిపించదు కదా! నూలు దారాలలో వస్త్ర లక్షణాలు ఎక్కడున్నాయి! కనుక వీరి దృష్టిలో సృష్టి సృష్టికర్త నుండి వేరు. ఈ సిద్ధాంతాలను ఈ గ్రంథం ద్వారా సులువుగా అర్థం చేసుకోవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సాంఖ్యుల సిద్ధాంతం ప్రకారం త్రిగుణాత్మకమైన ప్రకృతి ముందు ఒక సమస్థితిలో ఉంటుంది. ఇనుము అయస్కాంత ప్రభావంతో ఎలా అయితే తన ప్రవర్తన మార్చుకుంటుందో అదే విధంగా పురుషుని ప్రేరణతో ప్రకృతి క్రమపరిణామం చెంది ప్రపంచంగా ఏర్పడుతుంది. ఈ క్రమంలో ముందుగా మహత్ ఉద్భవిస్తుంది. దాని నుండి అహంకారము, దాని నుండి మనసు, దాని నుండి జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, పంచభూతాలు, తన్మాత్రలు వంటి మిగిలిన తత్వాలు ఉద్భవిస్తాయని సాంఖ్య సృష్టి క్రమాన్ని వర్ణిస్తుంది ఈ పుస్తకం. సాంఖ్య యోగ న్యాయ వైశేషిక దర్శనాలు వాటిని ప్రతిపాదించిన ఆయా ఋషులచే సూత్ర రూపంలో సంస్కృతంలో రాయబడినవి. వాటిలో ముఖ్యమైన వాటిని ఈ పుస్తకంలో ఉదహరిస్తూ వాటి అర్థాన్ని తెలియజేస్తూ వ్యాఖ్యానిస్తారు నండూరివారు.

ఇక పతంజలి మహర్షి ప్రబోధించిన యోగ దర్శనం భారతీయులకు లభించిన అద్భుత జ్ఞాననిధి. దాని గురించి చెప్తూ ''సాంఖ్యం మెటా ఫిజిక్స్ అయితే యోగం సైకో ఫిజిక్స్. సాంఖ్య అనేది జ్ఞానమార్గం. యోగ అనేది సాధనా మార్గం. అది థియరీ ఇది ప్రాక్టీస్.'' అని చెప్తారు రామ్మోహన్ రావు గారు. ఏ రంగు పువ్వు ఉంచితే స్పటికంలో ఆ రంగు ప్రతిబింబించి, స్పటికం ఆ రంగులోనే కనిపిస్తుం.ది అలాగే చిత్తవృత్తులు పురుషునిలో ప్రతిఫలించడం వల్ల ఆ చిత్తవృత్తులే తాను అని పురుషుడు భావించి ఆయా వికారాలకు లోను అవుతాడు. కనుక చిత్తవృత్తులను నిరోధిస్తే పురుషుడు స్వస్వరూప జ్ఞానం పొందుతాడు అని పతంజలి యోగ సూత్రాలకు అర్థం వివరిస్తారు. అలాగే అష్టాంగ యోగ సాధన గురించి చెప్తూ యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనే ఎనిమిది యోగాంగాల గురించి వర్ణిస్తారు. ఆఖరి మెట్లైన ధారణ ధ్యాన సమాధి మూడింటినీ కలిపి 'సంయమము' అంటారు. ఆ స్థితిలో యోగులకు అణిమ, మహిమ, లఘిమ, గరీమ వంటి అష్టసిద్ధులు లభిస్తాయి. అయితే యోగి ఆ సిద్ధులతో సంతృప్తి పడి ఆగిపోకుండా మోక్ష ప్రాప్తికై యోగ సాధనలో ముందుకు వెళ్లాలి అని తెలియజేస్తుంది యోగ దర్శనం.

ఇక వైశేషిక దర్శనం గురించి అధ్యయనం చేస్తే దీనిని ప్రతిపాదించినది కణాద మహర్షి. ప్రపంచంలో అన్ని వస్తువులు అవిభాజ్యమైన అతిచిన్న అణువులచే లేక కణాలచే నిర్మితమై ఉన్నాయని, ఈ అణువుల లక్షణాలు లేక ధర్మాలను బట్టి వివిధ వస్తువులు ఏర్పడతాయని తెలియజేస్తోంది ఇతను ప్రతిపాదించిన అణువాదం. కణాదుని ప్రకారం ఈ కణాలు రూప, రస, గంధ, స్పర్శ, వేగము అనే లక్షణాలను కలిగి ఉంటాయి. 'కణాదుని అణువాదానికి గ్రీకు తాత్వికుడు డెమోక్రటీస్ ప్రతిపాదించిన అనువాదానికి కొన్ని పోలికలు ఉంటాయని, సోవియట్ పండితులు కూడా అణువాదం మొట్టమొదటిగా ప్రతిపాదించింది న్యాయ వైశాషిక దర్శనాలలోనే అని అభిప్రాయపడ్డారని' కూడా ఈ పుస్తకంలో తెలియజేయబడింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

న్యాయ దర్శనాన్ని 'అన్వేక్షకి' అని కూడా అంటారు. న్యాయ దర్శన కారులను నైయాయికులు అంటారు. దీనినే భారతీయ తర్క శాస్త్రం అని, హేతువాదం అని కూడా చెప్పవచ్చు. నేడు కాంపిటేటివ్ పరీక్షలకు కూడా ఉపయోగపడే లాజిక్ లో చాలాభాగం న్యాయ దర్శనం చదివితే అర్థమవుతుంది. న్యాయఛర్శనం మొత్తం 16 పదార్థాలను ప్రతిపాదించింది. అవి ప్రమాణము, ప్రమేయము, సంశయము, ప్రయోజనము, దృష్టాంతము, సిద్ధాంతము, అవయము, తర్కము, నిర్ణయము, వాదము, జల్పము, వితండము, హేత్వాభాస, ఛలం, జాతి నిగ్రహస్థానం అని చెప్తూ అన్నింటి గురించి వివరంగా ఈ గ్రంథంలో తెలియజేశారు. వీటి ద్వారా వివిధ రకాల తర్క పద్ధతులు వాదాలు గురించి మనం స్పష్టంగా తెలుసుకోవచ్చు.

యదార్థ జ్ఞానాన్ని పొందేందుకు తోడ్పడే సాధనాలను ప్రమాణాలు అంటారు. దాదాపుగా అందరూ జ్ఞాన సముపార్జనకు ఈ క్రింది ప్రమాణాలను ప్రధానంగా అంగీకరించారు. ప్రత్యక్ష ప్రమాణం (Perception): ఇంద్రియాల ద్వారా నేరుగా పొందే జ్ఞానం. చార్వాకులు దీనిని మాత్రమే అంగీకరిస్తారు. అనుమాన ప్రమాణం (Inference): తెలిసిన దాని ఆధారంగా తెలియని విషయాన్ని తర్కంతో ఊహించడం (ఉదా: పొగను చూసి నిప్పు ఉందని గ్రహించడం). ఉపమాన ప్రమాణం(comparison or Anology): తెలిసిన ఒక వస్తువుతో తెలియదా తెలియని దాన్ని పోల్చుకొని తెలుసుకోవడం. శబ్ద ప్రమాణం (Verbal Testimony): వేదాల వంటి ఆప్త వాక్యాలను లేదా విశ్వసనీయ వ్యక్తుల మాటలను జ్ఞానానికి ఆధారంగా తీసుకోవడం. వీటిలో అనుమాన ప్రమాణం 'హేతువు' పరంగా మూడు రకాలు. మొదటిది 'పూర్వవత్'. అంటే కారణం నుండి కార్యాన్ని ఊహించడం. ఇందులో పూర్వజ్ఞానం ఉంటుంది. ఆకాశంలో నల్లని మబ్బులు ఉన్నాయి కనుక వాన కురుస్తుంది అని చెప్పడం. రెండవది 'శేషవత్'. ఇది కార్యం నుండి కారణాన్ని ఊహించడం. నదిలోకి కొత్తగా బురద నీరు వచ్చి చేరింది అంటే ఎక్కడో కొండపై వాన కురిసిందని ఊహించడం. మూడవది 'సామాన్యతో దృష్టం'. అంటే మనకి తెలియని విషయాన్ని సామాన్య జ్ఞానం ద్వారా సార్వత్రికంగా వర్తించేలా ఊహించి చెప్పడం. సృష్టి ఉంది కాబట్టి సృష్టికర్త ఉండి ఉండాలి అని ఊహించడం. అలాగే 'వ్యాప్తి సంబంధం' పరంగా కూడా అనుమాన ప్రమాణాన్ని అన్వయ వ్యతిరేకి, కేవలాన్వయి, కేవల వ్యతిరేకి అనే మూడు విధాలుగా విభజించవచ్చు. తర్కంలో అరిస్టాటిల్ 'సిలోసిజం'కు భారతీయుల 'సిలోసిజం'కు వ్యత్యాసం ఈ గ్రంథంలో స్పష్టంగా వివరించి చెప్పబడింది. అరిస్టాటిల్ సిలోసిజంలో మూడు భాగాలు ఉంటే న్యాయ దర్శనకారుడైన గౌతముడు ప్రతిపాదించిన దాని ప్రకారం సిలసిజంలో ఐదు భాగాలు ఉంటాయి అని ఉదాహరణలతో వివరించారు నండూరి గారు.

ఆ ఐదు భాగాలు:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రతిజ్ఞ(Statement) -ఆ కొండపై నిప్పు ఉన్నది.

హేతువు(Reason)-ఎలా తెలుసంటే అక్కడనుండి పొగ వస్తున్నది.

ఉదాహరణ(Example)-పొగ ఉన్నచోట నిప్పు ఉంటుంది వంటింటిలో వలె.

ఉపనయం(Anology) -వంటింటిలో వలె ఆ కొండపై పొగ ఉన్నది.

నిగమనం(Conclusion)- కనుక ఆ కొండపై నిప్పు ఉన్నది.

ఇవే కాకుండా భగవద్గీతా సారాంశం, పూర్వమీమాంసలోని వైదిక విధులు, ఉత్తరమీమాంసలోని అద్వైత, ద్వైత విశిష్టాద్వైత శాఖల బోధనలు, అవైదిక మతాలైన చార్వాక, బౌద్ధ, జైన సిద్ధాంతాలు... మొదలైన ఎన్నో ఆసక్తికరమైన అంశాల సంక్షిప్త సమాచార సమాహారమే ఈ గ్రంథం. ఈ విధంగా భారతీయ సనాతన తత్వ శాస్త్రం మనకు అందించే జ్ఞాన భాండాగారాన్ని తాను ఆకళింపు చేసుకుని, తిరిగి అందరూ అర్థం చేసుకుని, తత్వ చింతనను అలవాటు చేసుకుని, జీవితంలో ఆచరణలో పెట్టుకోవడానికి వీలుగా ఎన్నో అంశాలను సులభతరం చేసి 'విశ్వ దర్శనం- భారతీయ చింతన' గ్రంథం ద్వారా మనకు అందించారు నండూరి రామ్మోహన్ రావు గారు.

-- 0 --

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉషశ్రీ నవలా లేఖావళి - భారతీయ జ్ఞాన పరంపర

డా. పురాణపండ వైజయంతి
జర్నలిస్టు, **VYUS Channel, Hyderabad.**
భారతి సేవా సమితి, విజయవాడ వారి సౌజన్యంతో

పూర్వకవి స్తుతి, ఇష్ట దేవతా స్తుతి...

కావ్యరచనకు సంబంధించిన నియమాలలో ఈ రెండు నియమాలను కవులైనవారు తప్పక అనుసరిస్తారు. పూర్వకవి స్తుతి కారణంగానే భారతీయ జ్ఞాన పరంపర కొనసాగుతూ ఉంటుంది. వేల సంవత్సరాల నాటి వేదాలు, ఉపనిషత్తులు, ఆరణ్యకాలు, బ్రాహ్మణాలు...ఇత్యాదులను నేటికీ ఉదహరిస్తూనే ఉన్నారు. పూర్వ కవి స్తుతి అనే సంప్రదాయమే ఇందుకు కారణం. కాళిదాసు 'వంశేస్మిన్ పూర్వ సూరిభిః' అంటూ తన కవికులస్థులైన పూర్వీకులకు నమస్కరించాడు. వ్యాసభగవానుడిని స్మరిస్తూ..

—వ్యాసం వశిష్ఠ నప్తారం శక్తేః పౌత్రమకల్మషం
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్...

అంటూ వ్యాసుడి తాతముత్తాతలను, వ్యాసుని పుత్రపౌత్రులను స్మరిస్తాం. జ్ఞానపరంపర కొనసాగడానికి ఇది ఒక సోపానం.

సాధారణంగా కవులు రచన చేస్తున్న సమయంలో తనకు పూర్వం ఉన్న గ్రంథాలను ఉదహరిస్తూ, అందులో ప్రత్యేక అంశాలను గుర్తుచేస్తూ, రచన కొనసాగిస్తారు. ఈ శతాబ్దిలో పురాణేతిహాస ప్రవచనానికి ఆద్యులుగా నిలిచిన ఉషశ్రీ మూడు పదుల వయసు నిండకుండానే లక్ష శ్లోకాల వ్యాస భారతాన్ని వ్యావహారిక శైలిలో అనువదించారు. తండ్రిగారైన బ్రహ్మశ్రీ పురాణపండ రామమూర్తిగారు భారతానువాదమనే బృహత్కార్యానికి పూనుకున్నారు. తండ్రిగారి గ్రాంథిక శైలిని ఉషశ్రీ సరళ వ్యావహారికంలోకి మార్పు చేసి, భారతాన్ని ఆ వయసులోనే ఔపోసన పట్టేసారు. అందుకే ఉషశ్రీ తాను కలం పట్టిన నాటి నుండి తన ప్రతి రచనలోను రామాయణభారతాలను స్పర్శిస్తూ రచన కొనసాగించారు. 1961 ఉ 62 ప్రాంతంలో రచించిన 'పెళ్లాడే బొమ్మా!' నవలా లేఖావళిలో ప్రతి లేఖలోనూ రామాయణభారతాలకు సంబంధించిన ఏదో ఒక గాథను ఉదహరిస్తూ వచ్చారు ఉషశ్రీ. ఈ ప్రక్రియకు అంటే నవలా లేఖావళి ప్రక్రియకు ఉషశ్రీ ఆద్యులని శ్రీరమణ చెప్పారు. ఈ శైలిలో మరొక రచన వెలువడలేదని కూడా ఆయన చెప్పారు. ఈ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లేఖావళి అప్పట్లో 'కృష్ణాపత్రికలో' ముప్పై వారాల పాటు వారంవారం ప్రచురితమై అందరినీ ఆలోచింపచేసింది. పెళ్లి చేసుకోబోయే ఆడపిల్ల తన జీవితాన్ని హాయిగా గడపాలంటే ఎలా ఉండాలో భారతరామాయణ కథలను ఉదహరిస్తూ, ఒక అన్నగారిగా సూచనలిచ్చారు ఈ లేఖలలో. మొట్టమొదటి లేఖలో 'ఈ మనస్సు ఉన్నదే. ఇది బహు ప్రమాదకరమైనది. ప్రమోదానికి ఇదే మూలస్థానం. దీనినే శంకరుడు కోతితో పోల్చాడు. ఉత్త కోతి అన్నాడు మనస్సును' అంటూ భారతీయ జ్ఞానపరంపరను భారతీయులకు అందంచిన జగద్గురువులు ఆదిశంకరాచార్యులను స్మరించారు. జూలై 29, 1961లో ప్రచురితమైన మూడో లేఖలో,¬నేను ఏది చెప్పినా వ్రాసినా భారతం నుంచి ఉదహరించకుండా మాట్లాడ లేదనీ, దేనినయినా వ్యాస శంఖం నుంచి తీర్థం చేస్తున్నాననీ అందరూ అంటున్నారు. భారతేదశంలో భారత వర్షంలో పుట్టిన ప్రాణికి భారతమే జీవనాడి, భారతీయ మానవ జీవిత సర్వస్వాన్ని పతనోత్థానాలతో చిత్రించిన భారత సంహితను విడిచి మాట్లాడేదీ లేదు. ఆ సంహిత విడిచి పుచ్చినదీ కాదు' అంటూ భారతం మీద తనకున్న అపారమైన నమ్మకాన్ని స్పష్టంగా వివరించారు. ఆ లేఖలోనే అగస్త్య మహర్షి గురించి కూడా ప్రస్తావించారు ఉషశ్రీ.

¬అగస్త్య మహర్షికి చిరకాలానికి పెళ్లి చేసుకోవాలనిపించింది. ఆ అగస్త్యుడు పెళ్లి చేసుకునేందుకు ఒక మహారాజు కూతుర్ని ఎన్నుకున్నాడు. ఆ అమ్మాయి పేరు లోపాముద్ర... అంటూ అగస్త్యుడు, లోపాముద్ర కథను వివరించారు. చివరగా 'లోపాముద్ర ఎంత తెలివిగా భర్తను లొంగతీసుకోగలిగిందో ఈ తెలివి ఉంటే నువ్వు పెళ్లి చేసుకో అని నేనను... ఏమంటే అవతలి వాడు అగస్త్యుడు కావాలి కదా... ' అంటూ పెళ్లిచేసుకోబోయే అమ్మాయి వ్యవహరించవలసిన తీరును భారతీయ జ్ఞానపరంపరలోని కథలను ఉదహరిస్తూ, సూచనలిచ్చారు ఉషశ్రీ.

ఆగస్టు 5, 1961లో వెలువడిన నాలుగవ లేఖలో,¬పురుషుడు శాసించీ, స్త్రీ సేవించీ ఒకరి మీద ఒకరు అనురాగ సాధన సాగిస్తున్నారు. ఈ సూత్రాన్ని ఇలా వదిలేస్తే అపార్థాలు వస్తాయి. సర్వసాధారణంగా ఒక అంశాన్ని చెప్పేవాడు, ముఖ్యంగా సూత్రప్రాయంగా చెప్పేవాడు ఏ శబ్దాన్ని ఏ అర్థంలో ప్రయోగించాడో వివరించే భాష్యకారుడు లేకపోతే సామాన్యులు అపోహలో పడిపోతారు. ఒక్కొక్కప్పుడు భాష్యాలకు కూడా భాష్యాలు అవసరమవుతాయి' అని చెప్పే సందర్భంలో వ్యాసమహర్షిని, శంకరభగవత్పాదులను స్మరించారు ఉషశ్రీ.

¬వ్యాసమహర్షి బ్రహ్మసూత్రాలు వ్రాశాడు. ఆనాడు ఆయన సూత్రాలనే అర్థం చేసుకోగల జనత ఉన్నది. అనంతర కాలంలో ఆచార్య శ్రీశంకర భగవత్పాదులు ఆవిర్భవించి వాటికి భాష్యం వ్రాశారు. అప్పటికి భాష్యం అవసరమైంది. తరువాత ఆయన భాష్యాన్ని కూడా వివరించవలసి వచ్చింది,. ఇలా ఉంటుంది. కాలాన్ని బట్టి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మార్పు' అని మనకు జ్ఞానాన్ని అందించిన భారతీయ జ్ఞానపరంపరను తన సాహిత్యంలోకి చొప్పించారు ఉషశ్రీ.

ఆగస్టు 12, 1961లో వెలువడిన ఐదవ లేఖలో –

అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్రను ఉదహరించారు.

వండనలయదు వేవురు వచ్చిరేని
అన్నపూర్ణకు సుద్దియౌ యతని గృహిణి
అతిథులేతేర నడికి రేయైనబెట్టు
వలయు భోజ్యంబులింటనవ్వారిగాగ

ఇటువంటి స్వభావం గల భార్య అలేఖ్య తనూవిలాసుడైన ప్రవరాఖ్యుని ఇంటనో, అల్లసాని వారి ఇంటనో లేకపోయినా మనకంత ఇబ్బంది లేదు. అంటూ ప్రవరుని భార్య అయిన సోమిదేవమ్మ ఔన్నత్యాన్ని మనకు అందించారు. ఈ లేఖలోనే – జరత్కారుడి కథను కూడా వివరించారు¬ జరత్కారుడనే పేరు గల ఓ ఋషి కుమారుడుండేవాడు. ఆయన చిరకాలానికి కాని వివాహం చేసుకున్నాడు కాడు. ఆ రోజులలో వివాహం పున్నామ నరకం నుండి తరిచడం కోసమేనని జ్ఞాపకం ఉంచుకుంటావు కదూ! ఎలాగైతేనేం బ్రహ్మచారికి పెళ్లి చేసికోవలసిన అవసరం ఏర్పడింది. తన పేరు గల పిల్ల దొరితతే పెళ్లాడతానని తిరగడం మొదలెట్టాడు. తిరుగుగూ తిరుగుతూండగా దొరక్కపోతుందా? దొరికింది నాగకన్య. ఆమె పేరు జరత్కారువు. సరేనయ్యా! ఏదో నామ సామ్యం కుదిరింది. పెళ్లి చేసుకుని ఊరుకుందామనుకున్నాడు' .. అంటూ భారతీయ పరంపరలోని జరత్కారువు కథను ఈ నవలా లేఖావళిలో ప్రస్తావించారు. అక్కడితో ఆగలేదు –¬పార్వతిని పరమ శివుని భార్యగా అర్థించడానికి హిమవంతుని దగ్గరకు సప్తర్షులూ వెళ్లారట. రాముడు సరేసరి. స్వయంగా వెళ్లి శివధనుస్సు విరిచి సీతను తెచ్చుకున్నాడు. దుష్యంతుడు ఆశ్రమంలో బ్రతిమాలి ఆమె కొడుకును పట్టపురాజును చేస్తానని మాట ఇచ్చి, శకుంతలను గంధర్వ రీతిని గ్రహించాడు. మత్స్య యంత్రం కొట్టి పాండవులు ద్రౌపదిని తెచ్చుకున్నారు. అయితే ఇది రాచమర్యాద అనుకుంటావు నువ్వు. కాదు యథా రాజా తథా ప్రజాగా సాగిన రోజులవి. అందరికీ అదే అనుష్ఠేయము' అంటూ... ఆ రోజుల్లో పెళ్లి కావలసిన కుర్రవాడి తరఫు వారే ఆ అవస్థ పడవలసి వచ్చేదనే సంప్రదాయాన్ని వివరించారు ఉషశ్రీ.

ఈ లేఖలోనే మేనక, విశ్వామిత్రుల ప్రస్తావన కూడ వచ్చింది.

ఆగస్టు 26, 1961 లో ప్రచురితమైన లేఖలో –

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

–విజ్ఞానాంశాలను అభ్యసించడానికి వయోభేదాలతో నిమిత్తం లేదు. ఆచార్య శ్రీశంకర భగవత్పాదుల శిష్యులందరూ ఆయన కంటే సుమారు పాతికముప్పై ఏళ్ల పెద్దవారే. జ్ఞానానికి వయస్సేమిటి తల్లీ. అది కాలం వంటిది. ఆది కాలం నాటిది. అంతమంటూ ఉండనిది. కాలానికి అంతం వరకూ ఉండేది. ' అంటూ జ్ఞానపరంపరకు వయస్సు అంతరం చూడక్కర లేదనడానికి శంకరుల పరంపరను ఉదహరించారు ఉషశ్రీ.

అదే లేఖలో –

అన్నిటికీ ప్రత్యక్ష ప్రమాణాలు దొరకవు తల్లీ – రష్యాలో అమెరికాలో మనుష్యులను రోదసీలోకి పంపారని, అచ్చుతప్పులను అలంకారంగా భావించే తెలుగు పత్రికలు ప్రచురిస్తూంటే నమ్మగలవారు, సావిత్రి సత్యవంతుడిని బ్రతికించుకుందని ఋషులు చెబితే నమ్మలేకపోతున్నారు. నమ్మలేకపోయినా 'సతీ సావిత్రి' సినిమా వస్తే దానికి శతదినోత్సవం జరిపించగలుగుతున్నారే. ఏమి విడ్డూరం' అంటూ పాశ్చాత్యుల ధోరణిని నమ్మడాన్ని కొంచెం ఘాటుగానే విమర్శిస్తూ, భారతీయ జ్ఞాన సంపద పట్ల గౌరవాన్ని ప్రదర్శించారు.

ఇదే లేఖలో –

చతుర్థాశ్రమ ధర్మాల ఆచరణను స్పష్టంగా వివరించారు.

–శతాబ్దాల తరబడి సంసార సాగరమని, దానిని దాటడం కష్టమనీ అనుభవజ్ఞులు ఘోషిస్తున్నా అందరూ దానిలో ఈతకు ప్రవేశించాక ఇక వెనుదిరగడం కుదరదు తల్లీ. ఉన్నదొక విముక్తి మార్గం... అది చతుర్థాశ్రమ స్వీకారం. వాస్తవానికి ఏ ఒకరిద్దరు వినా మిగిలిన సన్యాసులకు భౌతికంగా సాంసారిక విముక్తి లభిస్తుందే కాని, మానసికంగా ఆ వాసనలు పోవు. పెంచుకున్న మమకారాలు, పెంపొందించుకున్న ఆశలు ఇవన్నీ మనస్సులో బంగారు పిచ్చుక గూళ్లు కట్టుకుని ఉంటాయి' అని సన్యాసం ఆచరించడంలోని కష్టసుఖాలను వివరించారు. ఆ చతురాశ్రమ ధర్మాలు భారతీయులకు జ్ఞానబోధ చేశాయి. ఆ విషయాన్ని ప్రస్తావించారు ఉషశ్రీ.

మరో చోట – జనకుడు, ఊర్మిళల గురించి ప్రస్తావించారు.

–అనగా అనగా అనగా మిథిలా నగరం. ఆ నగరానికి మహారాజు జనకుడు. తత్త్వం – అంటే వేదాంతం – తెలుసుకోవడానికి వ్యాస మహర్షి తన కుమారుడైన శుకుల వారిని పంపించాడు. ఈ శుకుడు జన్మతః విరాగి. శుకుడు వచ్చి జనకుని తలుపు తట్టాడు.

–ఎవరు వారు? అన్నాడు జనకుడు.

–నేను' అన్నాడు శుకుడు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తలుపు తియ్యలేదు జనకుడు. శుకుడు మళ్లీ తలుపు తట్టాడు. అదే ప్రశ్న వేశాడాయన. సమాధానమూ మార్చలేదు శుకుడు. తలుపులు మూసుకునే వున్నాయి. మూడోమారు తట్టేసరికి జనకుడు మళ్లీ ప్రశ్నించాడు.

–ఎవరు వారు?

–అది తెలుసుకునేందుకే వచ్చాను' అన్నాడు శుకుడు.

అంటూ జనకుడు, శుకుల మధ్య జరిగిన జ్ఞాన సంభాషణను ఈ లేఖలో స్పష్టపరిచారు ఉషశ్రీ.

సెప్టెంబరు 9, 1961న ప్రచురితమైన లేఖలో –

శకుంతలదుష్యంతుల ప్రస్తావన తెచ్చారు.

–దుష్యంత మహారాజులుంగారి పట్టమహిషియైన అమ్మాయి లేదూ, ఆ అమ్మాయి గురించి చెబుదామనుకుంటున్నాను. ఆ అమ్మాయి కొడుకు పేరు గుర్తుందా? భరతుడు. ఈ భరతుడి వల్లనే ఈ దేశానికి భారతదేశమనే పేరు వచ్చింది. తెలుసు కదూ' అంటూ శకుంతలదుష్యంతుల కథను ప్రస్తావించారు.

శకుంతల కథలోనే మేనక, విశ్వామిత్రుడు,కణ్వమహర్షి... వీరిని ప్రస్తావిస్తూ.. ఒక్కొక్కరి మనస్తత్వాన్ని విపులీకరించారు.

అవసరమైన సందర్భాలలో కీచక,దుశ్శాసన, రావణుల ప్రస్తావన కూడా చేశారు.

పార్వతీ పరమేశ్వరుల ప్రస్తావన చేస్తూ –

ఆదిశక్తి అయిన పార్వతీదేవికి కూడా మాతృత్వ వాంఛ ప్రబలమైందని వ్యాసమహర్షి అంటాడు. పార్వతీదేవి మొత్తం మీద పుణ్యక వ్రతం చేసి కుమారుడిని కన్నది' అనే సందర్భంలో పార్వతీపరమేశ్వరులు, కుమారస్వామి, శని, గజశీర్షం, విష్ణుమూర్తి, వినాయకుడు... అందరి ప్రస్తావన వస్తుంది.

సెప్టెంబరు 30, 1961 లేఖలో –

నాగరక యుగంలో కూడా వయస్సులో ఉన్న పిల్లలు సిగ్గులమొగ్గలుగా ఉండడం అభివృద్ధికి, అభ్యుదయానికి, ప్రగతికీ నిరోధంగానే భావించాలి... అంటూ లక్ష శ్లోకాల భారతంలో.. ద్రౌపది, శకుంతల, సత్యభామ వంటి వారు ఎంత ధైర్యంగా పలికారో వివరించారు. వారి మాటలలోని జ్ఞానానికి విపులీకరించారు.

మరో చోట – ప్రపంచంలో ఏవీ లేని వేళ – బ్రహ్మదేవుడొక్కడే ఉన్నవేళ – ఆయన ఒక్కడూ ఉండలేక సహాయంగా స్త్రీని సృష్టించుకున్నాడట. ఆ కథ విని ఆచార్య శ్రీశంకరుడు అంటాడూ – ఓరి నీ తస్సాదియ్యా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రజాపతీ – ప్రపంచంలో ఎవడన్నా ఉంటే వాడేం చేస్తాడో అని భయపడాలి కానీ, నువ్వొక్కడివే ఉంటే ఏం భయంరా' అని చాలా చనువుగా చమత్కరించాడు.

శంకరుడు బ్రహ్మచర్యం నుండి డబుల్ ప్రమోషన్‌తో

సన్యాసం పుచ్చుకున్న వాడు.

అందుచేత ఆయనకు స్త్రీని సృష్టించిన బ్రహ్మ మీదనే కోపం వచ్చింది...

అంటూ మరోమారు భారతీయ జ్ఞానసంపదను ప్రస్తావించారు.

అక్టోబరు 14, 1961 ప్రచురితమైన లేఖలో –

–వాల్మీకి కైకను, వ్యాసుడు కుంతినీ స్త్రీజాతికి ప్రతినిధులుగా సృష్టించారు' అని వారిలోని పట్టుదలను, మొండితనాన్ని ప్రశంసించారు ఉషశ్రీ.

అక్టోబరు 21, 1961 లేఖలో –

కాళిదాస విరచిత శ్లోకాన్ని ప్రస్తావించారు.

ప్రాయేణ సామగ్ర్య విధౌ గుణానాం

పరాణ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః

అక్షర లక్షలు ఇందుకు పేచ్చుకున్నాడు అంటూ కాళిదాసుని నెత్తి మీద పెట్టుకున్నారు ఉషశ్రీ.

తరతరాలుగా వస్తున్న భారత భాగవత రామాయణ కథలే నేటికీ చెబుతున్నారు. ఈ చెప్పడంలో తమ చేతి తాలింపు విన్యాసం చూపినవారు పాకరచనా నిపుణులవుతున్నారు...

అంటూ ఉషశ్రీ ఈ నవలా లేఖావళిలో కేవలం భారతీయ జ్ఞాన పరంపరను మాత్రమే అణువణునా ప్రస్తావిస్తూనే వచ్చారు.

భారతీయ జ్ఞానం ప్రపంచానికే ఆదర్శప్రాయం. ఆచరణీయం. అనుసరణీయం.

ఆ జ్ఞానానికి శిరస్సు వంచి వినమ్రంగా ప్రణామాలు సమర్పిస్తున్నాను.

ఉపయుక్త గ్రంథ సూచి

1.. శ్రీమదాంధ్ర భాగవతము ూూ×× పోతనామాత్యుడు

2. శ్రీమదాంధ్ర మహాభారతము ఆది పర్వము నన్నయ భట్టు

3. శ్రీమదాంధ్ర మహాభారతము ఆరణ్య పర్వము ఎఱ్ఱాప్రగ్గడ

4. నవలాలేఖావాళి-ఉషశ్రీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయ జ్ఞాన పరంపరలో తెలుగు వాగ్గేయకారుల పాత్ర

Ms.M.Sai Sruthi

Berlin, Germany

భారతి సేవా సమితి, విజయవాడ వారి సౌజన్యంతో

కీలక పదాలు: సంగీత మాధ్యమం, భారతీయ జ్ఞాన పరంపర, తెలుగు సాహిత్య వికాసం:,వాగ్గేయకారుల పాత్ర.

భావవ్యాఖ్యానానికి భాష ఒక్కటే ప్రాణం. అదే నాడి. భారతదేశంలో అనేక భాషలు, మాండలికాలు ఉన్నాయి. ప్రతి భాష తనను మాట్లాడే ప్రజల జీవనానికి ప్రాణస్వరూపం. అదే విధంగా, తెలుగు ప్రజలకు తెలుగు భాషే జీవన నాడి. భారతీయ జ్ఞాన పరంపరలో తెలుగు భాష, తెలుగు సాహిత్యం పోషించిన పాత్ర అపారమైనది, అమూల్యమైనది. ఆధ్యాత్మికత, తత్వచింతన, భక్తి, సౌందర్యబోధ, మానవ విలువలు – అన్నీ తెలుగు సాహిత్యంలో సమన్వయంగా వ్యక్తమయ్యాయి. సంగీతాన్ని మాధ్యమంగా చేసుకొని తెలుగు సాహిత్యాన్ని అపూర్వంగా అభివృద్ధి చేసిన వాగ్గేయకారులు నా అధ్యయనానికి ప్రధాన కేంద్రబిందువుగా నిలిచారు. నేను సాధించిన కొద్దిపాటి సంగీతజ్ఞానంతో ఇది మరింత స్పష్టంగా అవగతమైంది. సాహిత్యం లేని సంగీతం ఉన్నప్పటికీ, అది వాయిద్యాల ద్వారా వెలువడే ధ్వని మాత్రమేగానీ, భావవ్యక్తీకరణ లేకుండా అది సంపూర్ణంగా సొబగులేదు. భావవ్యాఖ్యానంతో కూడిన సాహిత్యం సంగీతానికి ప్రాణం పోసి, దానికి శాశ్వతత్వాన్ని ప్రసాదిస్తుంది. అటువంటి అద్భుతమైన భావవ్యక్తీకరణతో, అపూర్వమైన సాహిత్యం–సంగీత సమన్వయంతో భారతీయ జ్ఞాన పరంపరను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేసిన అనేక మహానుభావులకు నా వినమ్ర వందనాలు. తెలుగు వాగ్గేయకారులు (సాహిత్యాన్ని, సంగీతాన్ని రెండింటినీ స్వయంగా రచించే కవులు) కర్ణాటక సంగీతం మరియు తెలుగు సాహిత్యాన్ని తమ భక్తి, కళాత్మక రచనలతో సమృద్ధిగా తీర్చిదిద్దడంలో విశేషమైన పాత్ర పోషించారు. ప్రఖ్యాత తెలుగు వాగ్గేయకారులలో కొందరు:

త్యాగరాజ స్వామి పంచరత్న కృతులు – తెలుగు సాహిత్య ప్రాముఖ్యత

కర్ణాటక సంగీతంలోని "త్రిమూర్తులు"లో అగ్రగణ్యుడైన శ్రీ త్యాగరాజ స్వామి, తెలుగు భాషలో భక్తి, భావం, సాహిత్య సౌందర్యాన్ని సమన్వయపరచిన మహావాగ్గేయకారుడు. ఆయన ప్రధానంగా శ్రీరాముని ఉపాసనను తన జీవిత లక్ష్యంగా చేసుకొని, తెలుగులో వేలాది కృతులను రచించారు. వాటిలో **పంచరత్న కృతులు** తెలుగు సాహిత్యానికి, కర్ణాటక సంగీతానికి మణిరత్నాలవంటివి.

పంచరత్న కృతులు – *జగదానందకారక, దుడుకుగల నన్నే, సాధించెనె, కనకన రుచిరా,* ఎందరో *మహానుభావులు* – ఇవి కేవలం సంగీత కృతులే కాక, అత్యున్నత స్థాయి **తెలుగు సాహిత్య సౌందర్యానికి ప్రతీకలు**. ఈ కృతులలో త్యాగరాజ స్వామి తెలుగు భాషలోని సరళతను, భావగాంభీర్యాన్ని, భక్తిరసాన్ని అద్భుతంగా మేళవించాడు. తెలుగు సాహిత్య పరంగా పంచరత్న కృతుల ప్రాముఖ్యత అపారమైనది. వీటిలోని పదప్రయోగం సహజంగా, హృదయాన్ని హత్తుకునేలా ఉంటుంది. అలంకార భాషను ఆశ్రయించినప్పటికీ, భావవ్యక్తీకరణ ఎక్కడా క్లిష్టంగా అనిపించదు. శ్రీరాముని పట్ల త్యాగరాజుని అచంచలమైన భక్తి, ఆత్మనివేదన, వినయం ఈ కృతుల ద్వారా సజీవంగా వ్యక్తమవుతాయి. ఈ కృతులలో కేవలం భక్తి మాత్రమే కాక, తాత్విక చింతన, నైతిక బోధ, మానవ విలువలు ప్రతిఫలిస్తాయి. "ఎందరో మహానుభావులు" వంటి కృతిలో గురు మహిమ, సద్గుణాల పట్ల గౌరవం వ్యక్తమవుతే, "దుడుకుగల నన్నే" లో తన లోపాలను స్వయంగా విమర్శించుకునే ఆత్మపరిశీలన కనిపిస్తుంది. ఈ విధంగా పంచరత్న కృతులు తెలుగు సాహిత్యానికి ఆధ్యాత్మిక లోతును, మానసిక పరిపక్వతను అందించాయి.

సంగీత పరంగా అవి రాగ, తాళ పరిపక్వతకు ప్రతీకలైనా, సాహిత్య పరంగా అవి **తెలుగు భాష భావవ్యక్తీకరణ శక్తికి శిఖరస్థాయి ఉదాహరణలు**. అందుకే, పంచరత్న కృతులు నేటికీ సంగీత సభలలో, ఆరాధనలలో,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విద్యార్థుల అధ్యయనంలో నిరంతరం మార్మోగుతూనే ఉన్నాయి. త్యాగరాజ స్వామి పంచరత్న కృతులు తెలుగు సాహిత్యానికి చిరస్థాయిగా వెలుగులు నింపిన అమూల్య సంపదగా నిలిచాయి. భక్తి, భాష, భావం – ఈ మూడింటి సమన్వయంతో తెలుగు సాహిత్య గౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన అపూర్వ రచనలివి.

తాళ్ళపాక అన్నమాచార్య – తెలుగు పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు, భక్తి–సాహిత్య పరంపరలో చిరస్థాయిగా నిలిచిన మహావాగ్గేయకారుడు. "**పదకవితా పితామహుడు**"గా ప్రసిద్ధి చెందిన ఆయన, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆరాధిస్తూ తెలుగులో వేలాది సంకీర్తనలను రచించి, తెలుగు భక్తి సాహిత్యానికి అక్షయ సంపదను అందించారు. అన్నమయ్య కృతుల ప్రత్యేకత వాటిలో కనిపించే **భావ వైవిధ్యం**. అన్నమయ్య భాషా శైలి సరళమైనది, సహజమైనది. సామాన్య ప్రజల హృదయాలకు చేరువయ్యే పదప్రయోగం ఆయన సంకీర్తనల ప్రధాన లక్షణం. అదే సమయంలో, లోతైన తాత్విక భావాలు సులభంగా అర్థమయ్యే విధంగా వ్యక్తమవడం ఆయన సాహిత్య ప్రతిభకు నిదర్శనం. భక్తి, తత్వం, సౌందర్యం – ఈ మూడింటి సమ్మేళనమే అన్నమయ్య కృతుల ప్రాణం. తిరుమల శ్రీ వేంకటేశ్వరుని లీలలు, మహిమలు, కరుణ, వైభవం అన్నమయ్య సంకీర్తనల ద్వారా తెలుగు ప్రజల ఆత్మలో చెరగని ముద్ర వేశాయి. దేవాలయ ఆరాధనలోనే కాక, సంగీత సభలలో, సాంస్కృతిక వేదికలపై కూడా ఆయన కృతులు నిత్యం మార్మోగుతున్నాయి. తాళ్ళపాక అన్నమాచార్యులు తెలుగు భక్తి సాహిత్యాన్ని ప్రజల జీవితాలతో ముడిపెట్టి, భాషకు, భావానికి, భక్తికి చిరస్థాయిగా గౌరవాన్ని ప్రసాదించిన మహానుభావుడిగా నిలిచారు.

కంచర్ల గోపన్న (భద్రాచల రామదాసు) మరియు క్షేత్రయ్య – తెలుగు భక్తి సాహిత్యంలోని రెండు ధ్రువతారలు

కంచర్ల గోపన్న (భద్రాచల రామదాసు):

తెలుగు భక్తి సాహిత్యంలో హృదయస్పర్శిగా నిలిచిన మహానుభావుడు భద్రాచల రామదాసు. గోల్కొండ కారాగారంలో నిర్బంధంలో ఉన్న కఠిన పరిస్థితుల్లోనూ, ఆయన శ్రీరామునిపై ఉన్న అచంచలమైన భక్తిని తన కీర్తనల ద్వారా వ్యక్తపరిచారు. బాధ, వేదన, వినయం, ఆత్మనివేదన – ఇవన్నీ రామదాసు పాటల్లో సహజంగా ప్రవహిస్తాయి. ఆయన రచనల్లోని భాష సరళమైనదైనా, భావం మాత్రం అత్యంత గంభీరమైనది. కారాగార జీవితంలోని శోకం, నిరాశ, ఆశ, భగవంతుని కరుణపై అపారమైన నమ్మకం – ఇవన్నీ కలిసి ఆయన కీర్తనలను హృదయాన్ని కదిలించే భావోద్వేగ భరిత రచనలుగా తీర్చిదిద్దాయి. రామదాసు కృతులు తెలుగు భక్తి సాహిత్యంలో భక్తుడు–భగవంతుడు మధ్య ఉన్న ఆత్మీయ సంబంధాన్ని సజీవంగా ప్రతిబింబిస్తాయి.

క్షేత్రయ్య: క్షేత్రయ్య తెలుగు సాహిత్యంలో **మధుర భక్తి సంప్రదాయానికి ప్రతీక**. ఆయన రచించిన పదములు అపూర్వమైన కవిత్వం, సున్నితమైన భావగర్భితతతో పరిపుష్టమై ఉంటాయి. భక్తిని కేవలం ఆరాధనగా కాక, ప్రేమగా, అనురాగంగా, అంతరంగ అనుభూతిగా వ్యక్తపరచడమే క్షేత్రయ్య ప్రత్యేకత. ప్రధానంగా శ్రీకృష్ణుని ఆరాధన ఇతివృత్తంగా ఉన్న క్షేత్రయ్య పదములు, నాయిక–నాయక భావాల రూపంలో భక్తిని ఆవిష్కరిస్తాయి. ఈ పదములలో కనిపించే శృంగార భావం లౌకికమైనది కాక, భగవంతునితో జీవాత్మకు ఉన్న మధురమైన అనుబంధాన్ని సూచిస్తుంది. భాషా శైలి సౌమ్యంగా, సంగీతానికి అనుకూలంగా ఉండడం వల్ల, ఆయన పదములు నృత్యం, సంగీత రంగాల్లో విశేష ప్రాధాన్యం పొందాయి. భద్రాచల రామదాసు తన కీర్తనల ద్వారా ఆత్మవేదనతో కూడిన భక్తిని ప్రతిబింబిస్తే, క్షేత్రయ్య తన పదముల ద్వారా మధురమైన ప్రేమభక్తిని ఆవిష్కరించాడు. ఇద్దరూ తమ తమ శైలుల్లో తెలుగు భక్తి సాహిత్యాన్ని సమృద్ధిగా చేసి, భారతీయ జ్ఞాన పరంపరలో చిరస్థాయిగా నిలిచిన మహావాగ్గేయకారులుగా ప్రశంసింపబడుతున్నారు.

నారాయణతీర్థ – కృష్ణభక్తి, సంగీత సాహిత్య పరంపరలో మహాసంతుడు

నారాయణతీర్థులు భారతీయ భక్తి–సాహిత్య–సంగీత పరంపరలో విశిష్ట స్థానం పొందిన మహాసంతుడు, మహావాగ్గేయకారుడు. ఆయన రచించిన **"కృష్ణలీల తరంగిణి"** అనే మహాగ్రంథం సంస్కృత సాహిత్యంలోనే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కాక, భారతీయ నృత్య–సంగీత సంప్రదాయాలలో కూడా అపూర్వమైన కృతిగా నిలిచింది. శ్రీకృష్ణుని లీలలను తరంగాలుగా విభజించి, భక్తి, తత్వం, లలితమైన కావ్యసౌందర్యంతో ఆయన ఈ గ్రంథాన్ని రచించారు.

సంస్కృతంలో రచించినప్పటికీ, నారాయణతీర్థులకు తెలుగు సాంస్కృతిక, భక్తి పరంపరతో గాఢమైన అనుబంధం ఉంది. ఆయన జీవితం, సాధన, ప్రభావం తెలుగు ప్రాంతాలతో, ముఖ్యంగా ఆంధ్రదేశంతో సన్నిహితంగా ముడిపడి ఉంది. భాష ఏదైనా, భావం ప్రజల హృదయాలను చేరినప్పుడు అది ప్రాంతీయ సరిహద్దులను దాటి విశ్వవ్యాప్తమవుతుందనే సత్యాన్ని ఆయన రచనలు నిరూపిస్తాయి. నారాయణతీర్థులు **ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా, కాజా గ్రామంలో జన్మించారు**. ఆంధ్రభూమిలో జన్మించి, కృష్ణభక్తిని కేంద్రంగా చేసుకొని, సంస్కృత భాషలో మహాగ్రంథాన్ని రచించడం ద్వారా ఆయన తెలుగు భక్తి సంప్రదాయానికి విశిష్టమైన గౌరవాన్ని తీసుకొచ్చారు. కృష్ణలీల తరంగిణి గ్రంథం నేటికీ కూచిపూడి వంటి నృత్యరూపాలకు ఆధార గ్రంథంగా నిలిచి, కళా రంగాన్ని సమృద్ధిగా చేస్తోంది. నారాయణతీర్థులు భాషాపరమైన పరిమితులను దాటి, భక్తి, సంగీతం, నృత్యం అనే మూడు రంగాలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన మహానుభావుడు. ఆయన సాహిత్య–సాధన భారతీయ జ్ఞాన పరంపరలో, ప్రత్యేకించి తెలుగు సాంస్కృతిక వారసత్వంలో 0**, స్వరపరచిన మహావాగ్గేయకారుడిగా** కూడా విశేష స్థానం సంపాదించారు. కొత్త రాగాలు, కొత్త తాళాలు సృష్టిస్తూ, శాస్త్రీయ సంగీత పరంపరను విస్తరించిన ఆయన, వాగ్గేయకారుల కోవలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. భాషా పరంగా, భావ పరంగా, సంగీత పరంగా సృజనాత్మకతకు నిదర్శనమైన ఆయన కృతులు, ఆధునిక యుగంలో కూడా వాగ్గేయకార సంప్రదాయం ఎంత జీవంతో ఉందో చాటిచెప్పాయి. శ్రీ బాలమురళీకృష్ణ గారు సంప్రదాయం–సృష్టిశీలతల సమన్వయంతో, భారతీయ కర్ణాటక సంగీతానికి నూతన దిశానిర్దేశం చేసిన మహానుభావుడిగా, ఆధునిక కాలపు వాగ్గేయకారుల్లో అగ్రస్థానంలో నిలిచారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ విషయానికి అంతమే ఉండదు. నేటి ఆధునిక సమాజంలో కూడా ఎందరో సాహిత్య–సంగీతకారులు తమ తమ విధాలుగా తెలుగు సాహిత్యానికి, సంగీతానికి నిరంతరం అపారమైన సేవ చేస్తున్నారు. సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, అదే సమయంలో ఆధునిక భావజాలాన్ని మేళవిస్తూ, వారు తెలుగు కళాసంపదను నిత్యం సమృద్ధిగా చేస్తున్నారని చెప్పవచ్చు. ఈ సందర్భంలో **కళాతపస్వి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మశ్రీ డాక్టర్ కె. విశ్వనాథ్ గారిని** నేను ప్రత్యేకంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఆయన నాకు స్వయంగా తాతగారు; నా తల్లిగారికి పెద్దనాన్నగారు. ఈ వ్యక్తిగత అనుబంధానికి మించి, ఆయన తెలుగు సాహిత్య–సంగీత రంగాలకు చేసిన సేవ అమూల్యమైనది.

డాక్టర్ కె. విశ్వనాథ్ గారు తన సినిమాల ద్వారా తెలుగు సంగీతాన్ని, సాహిత్యాన్ని సామాన్య ప్రజల హృదయాలకు చేరువ చేసిన మహానుభావుడు. శాస్త్రీయ సంగీతం, భక్తి, సాంస్కృతిక విలువలు వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో చిత్రీకరించి, పామర జనానికీ అవి ఆత్మీయంగా అనుభూతి చెందేలా చేసిన ఆయన సృజనాత్మకతను ఎంత చెప్పినా తక్కువే. ఆయన చేసిన కళాసాధన తెలుగు సినిమా ద్వారా సంగీతం–సాహిత్యాలకు గౌరవాన్ని తీసుకొచ్చి, వాటిని జీవనంతో ముడిపెట్టిన గొప్ప ప్రయత్నంగా చిరస్థాయిగా నిలిచింది. శ్రీ వేంకటేశ్వర స్వామి మహాత్మ్యాన్ని తమ కృతుల ద్వారా లోకానికి చాటిచెప్పిన తిరుపతి నారాయణస్వామి నాయుడు గారు, హరికథా సంప్రదాయానికి పునాది వేసి 'హరికథా పితామహుడు'గా కీర్తిపొందిన ఆదిభట్ల నారాయణదాసు గారు, ఆంధ్ర ఆధ్యాత్మిక రామాయణాన్ని రచించి తెలుగు భక్తి సాహిత్యానికి విశిష్టమైన గౌరవాన్ని తీసుకువచ్చిన మునిపల్లె సుబ్రహ్మణ్య కవి గారు, భక్తి–సంగీత సమన్వయానికి ప్రతీకలైన ఇనకటుము నరసింహదాసు గారు, యెడ్ల రామదాసు గారు వంటి అనేక మహనీయులు తెలుగు సాహిత్య, సంగీత, ఆధ్యాత్మిక రంగాలలో అపూర్వమైన కృషి చేశారు. వారి సృజనాత్మక తపస్సు భారతీయ జ్ఞాన పరంపరలో ఒక శాశ్వతమైన, అక్షయమైన స్థానం సంపాదించి, తరతరాలకు ప్రేరణగా నిలుస్తోంది. అటువంటి మహానుభావులందరికీ ఈ అంతర్జాతీయ సదస్సు వేదికగా మా హృదయపూర్వక వినమ్ర వందనములు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయ జ్ఞాన పరంపరలో తెలుగు సినిమా

డా. ఉడాలి విష్ణుప్రియ

తెలుగు శాఖాధ్యక్షులు

సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల

మెహదీపట్నం, హైదరాబాద్,తెలంగాణ.

ఉపోద్ఘాతం

భారతీయ జ్ఞాన పరంపర అనేది భారతదేశానికి చెందిన తాత్విక, సాంస్కృతిక,సామాజిక కళాత్మక జ్ఞాన పరంపరల సమాహారం. ఈ జ్ఞాన పరంపరలో నాట్యం,సంగీతం, నాటకం, కవిత్వం వంటి లలిత కళలకు విశిష్ట స్థానం ఉంది. ఆ పరంపర యొక్క ఆధునిక రూపాంతరము ఈ చలన చిత్ర రంగం. పురాణాలు,ఇతిహాసాలు, జానపద గాథలు . నాట్య శాస్త్ర సిద్ధాంతాలు మొదలైనవి కూడా సినిమా కథనానికి మౌలిక ఆధారాలుగా నిలుస్తున్నాయి. నేటి సమాజ పోకడలకు ప్రతిబింబాలుగా రెండు రంగాలను పేర్కొనాలి. ఒకటి పత్రికలూ, మరొకటి చలనచిత్రాలు. ఇందులో చలనచిత్ర మాధ్యమమైతే పండిత, పామర లోకానికి మరింత సాన్నిహిత్య పాత్రని పోషిస్తుందనడంలో సందేహం లేదు.

కీలక పదాలు : భారతీయ జ్ఞాన పరంపర, నాట్యశాస్త్రం, రససిద్ధాంతం, గురు శిష్య పరంపర, తెలుగు సినిమా, తాత్విక విలువలు, సంస్కృతి.

విషయం విశ్లేషణ

నాట్యశాస్త్రంలో చెప్పబడిన రససిద్ధాంతం, భావ-అభినయ తత్వాలు, ధర్మ,కర్మ వనాలు చలన చిత్రాలలో పాత్రల నిర్మాణంతో,కథా నిర్మాణంతో, భావవ్యక్తీకరణతో స్పష్టంగా దర్శనమిస్తాయి. అలాగే గురుకుల సంప్రదాయం, గురుశిష్య సంబంధం,కుటుంబ విలువలు, సమాజ ధర్మాలు వంటి పలు అంశాలు సినిమాల ద్వారా ప్రజల మనస్సులో నాటుకు పోతున్నాయి. ఇలా చిత్రరంగం ఒక ఆధునిక మాధ్యమంగా మారినా దాని వేర్లు భారతీయ జ్ఞాన పరంపర సంప్రదాయంలో పాతుకుపోయాయి. అందువల్ల సినిమా రంగాన్ని కేవలం సాంకేతిక వినోద సాధనంగా కాకుండా భారతీయ జ్ఞాన పరంపరను సమకాలీన సమాజానికి చేరవేసే శక్తివంతమైన మాధ్యమంగా చూడవచ్చు.

తెలుగు సినిమా ఆరంభం - భక్తి సంప్రదాయం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగులో తొలి టాకీ చిత్రం భాగవత కథకు చెందిన భక్త ప్రహ్లాద. హెచ్ .ఎం . రెడ్డి గారు నిర్మించారు. 1931 లో విడుదలైన ఈ చిత్రంలో సురభి కమలాబాయి నటించారు. ఈవిడ తొలి తెలుగు కథానాయికగా తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ పత్ర సమర్పణకి గాను మచ్చుకు కొన్ని చిత్రాలను ఇక్కడ పేర్కొంటున్నాను. మాయా బజారు, దానవీరశూర కర్ణ, త్యాగయ్య, అన్నమయ్య, వేమన, భక్త రామదాసు, శంకరాభరణం, స్వాతికిరణం, సాగర సంగమం, స్వర్ణ కమలం ,ఈ మధ్య వచ్చిన ఆదిశంకరాచార్య ఇటీవల వచ్చిన అలాగే అశ్వత్తమా వంటి బలమైన పాత్ర చిత్రీకరణ కూడా చూడవచ్చు. ఇల్లా పలు చిత్రాలను పేర్కొనవచ్చు. ముఖ్యంగా భారతంలో కొన్ని ఘట్టాలు సమాజ నీతిని ప్రతిబింబించేవిగా ఉంటాయి. ఈ ఘట్టాలను సినిమాలుగా నిర్మించారు. ఆయా చిత్రాల్లో రాసిన పద్యాలు, సంభాషణలు బహుళ ప్రాచుర్యం పొంది తెలుగు వారి నాలుకల మీద ఇప్పటికీ నర్తిస్తూ సజీవంగా నిలిచి ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు.

ఇతిహాస ఘట్టాలు - ధర్మ దృష్టి

ఆంధ్ర మహాభారతంలో కర్ణునికి దుర్యోధనుడు అంగ రాజ్యానిచ్చి పట్టాభిషేకం చేసే ఘట్టం దాన,వీర,శూర కర్ణ చిత్రంలో అద్భుతంగా చిత్రీకరించారు. కురు రాజా కుమారుల అస్త్ర శస్త్ర ప్రదర్శన సందర్భంగా కర్ణుడు కూడా వచ్చాడు. అర్జునుడితో ద్వంద్వ యుద్ధం ఎంతో భీకరంగా జరుగుతుంది. ఆ సమయంలో కృపాచార్యుడు వారి మధ్యకు వెళ్లి కర్ణుని ఉద్దేశించి అర్జునుడు రాజకుమారుడు, పాండురాజునకు ,కుంతి దేవికి జన్మించినవారు. రాజపుత్రుడు, క్షత్రియ కులానికి చెందినవాడు . అతనితో ద్వంద్వ యుద్ధానికి సిద్ధమవ్వాలంటే నీ తల్లిదండ్రుల వివరాలతో పాటు నీదే కులమో, ఏ వంశమో విశదపరుచు" అంటాడు. అది విన్న కర్ణుడు అవమాన భారంతో తలవంచుకొని మథనపడుతుండగా .. అంతట దుర్యోధనుడు కురువృద్ధులను ఉద్దేశించి మాట్లాడే సందర్భంలోని ఈ సంభాషణలు వినండి.

"ఆచార్య దేవోభవ ...

ఏమంటివి.... ఏమంటివి ?

జాతినెపమున సూత సుతునకిందు నిలువ అర్హత లేదందువా?

హా. ఎంతమాట ఎంతమాట .. ఇది క్షాత్రపరీక్షయే గానీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

క్షత్రియ పరీక్ష కాదే ?.. కాదు.. కాకూడదు..

ఇది కుల పరీక్షయే అందువా?

నీ తండ్రి భరద్వాజుని జననమెట్టిది.?

మట్టికుండలో పుట్టితివి కదా.. నీది యే కులము?

ఇంతయేలా.... అస్మత్ పితామహుడు, కురుకుల వృద్ధుడైన ఈ శాంతనవుడు, శివుని భార్యయగు గంగా గర్భమున జనియించలేదా? ఈయనది ఏ కులమో.. మా వంశమునకు మూలపురుషుడైన వసిష్ఠుడు, దేవ వేశ్య అగు ఊర్వశి పుత్రుడు కాదా.. ఈ ఘట్టం ఆంధ్ర మహాభారతం ఆది పర్వం షష్ఠమాశ్వాసంలో కర్ణుడిని దుర్యోధనుడు అంగ రాజ్యానికి అభిషిక్తుని చేసిన తర్వాత భీముడు కర్ణుడిని ఉద్దేశించి అన్న మాటలు మూల భారతం నుంచి..

"ఉత్తమ క్షత్రియ ప్రవరోపయోగ్య
మైన యంగరాజ్యంబు నీకర్హమగునె
మంత్రపూతమై గురు యాజమాన భక్ష్య
మగు పురోడాశమది కుక్కకార్హమగునే.. అని దెప్పి పొడవగా భీమునికి శరవేగంతో దుర్యోధనుడికి ఇచ్చిన సమాధానమే మూలంలో ఇలా ఉంది.

అనిలజ, నీ కిట్లని పలకను దలపను నగునే లేడి కడుపున బులి పుట్టున్? యిట్టి దివ్య తేజంబున వాడధమాన్వీయమున బుట్టునే చెపుమా?...

శూరుల జన్మంబు జన్మంబును
నేఱు ల జన్మంబు నెఱుఁగ నగునే
మోగిన దధీచి యెమ్మున బుట్టదయ్యెనే
వాసవాయుధమైన వజ్రమదియ
గాంగేయుఁడనమఱి కార్తికే యుండన నాగ్నేయుడన రౌద్రుడనగ శరవ
ణోద్భవుండన గుహుండుద్భవిల్లడి? శరస్తంభ జన్ముడు గాదే ధర్మ విధుడు
నృపుడు , ఘట సంభవుడు గాడే కీర్తిపరుడు వరుడు ద్రోణుండు విప్రుల వలన బుట్ట
రైరి సత్క్షత్రియుత ఘను లేవని గావ ? గడగి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మీ జన్మలు నోట్ల కావే వినగా...

ఆదికవి నన్నయ్య గారి పద్యానికి సంభాషణ ఆణిముత్యాలు అందించి తన అభినయంతో అందరిని అలరించి దుర్యోధన పాత్ర ఔచిత్యాన్ని , కర్ణుని పట్ల స్నేహ పాత్రత ను , ప్రముఖుల జన్మ రహస్యాలు తేటతెల్లం చేశారిక్కడ. దర్శకుడు కె.విశ్వనాథ్ గారు శంకరాభరణం చిత్రం లోకి వెళితే గురు శిష్య పరంపర, భారతీయ శాస్త్రీయ సంగీత జ్ఞానానికి ఇదొక నిలువెత్తు నిదర్శనం. ఈ భారతీయ సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. నాలుగు జాతీయ పురస్కారాలు ఏడు నంది పురస్కారాలు అందుకుంది. గోవాలో 2022 నవంబరు 20 నుంచి 28 వరకు జరిగిన 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రాల్లో రెట్టర్డు ఇండియన్ క్లాసిక్ విభాగంలో ప్రత్యేక ప్రదర్శనకు ఈ చిత్రం ఎంపిక అయి అరుదైన గౌరవం పొందింది. ఈ చిత్రంలో పాటలు, సంభాషణలు అన్నీ భారతీయ జ్ఞాన పరంపర ధోరణిలో సాగుతుంది. వాగ్గేయకారులైన రామదాసు, ముత్తుస్వామి దీక్షితుల కీర్తనలను ఇందులో ఉపయోగించి ఉన్నారు. అవి కాకుండా తాత్విక, ఆధ్యాత్మికత, సంగీత సాహిత్యాలతో అద్భుతమైన పాటలను శ్రీ వేటూరి సుందర రామమూర్తి గారు మన తెలుగు ప్రజానీకానికి అందించారు.

శంకరా నాద శరీర పరా

వేదవిహారా హరా .. జీవేశ్వరా ..

ప్రాణము నీవని గానమే నీదని ప్రాణమే గానమని

మౌన విచక్షణ.. గాన విలక్షణ.. రాగమే యోగమనీ...

రసికుల కనురాగమై రసగంగలో తానమై

పల్లవించు సామవేదమంత్రము శంకరాభరణము...

అద్వైత సిద్ధికి అమరత్వ లబ్ధికి గానమే సోపానము

సత్వ సాధనకు సత్య శోధనకు సంగీతమే ప్రాణము

త్యాగరాజ హృదయమై.. రాజ రాజ నిలయమై

ముక్తి నొసగు భక్తి యోగ మార్గము

మృతియు లేని సుధాలాప స్వర్గము శంకరాభరణము..

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయ తత్వ దృష్టి సంగీతాన్ని కేవలం కళగా కాక , ఆత్మోన్నతికి దారి తీసే సాధనగా చూపిస్తోంది. ఉపనిషత్తుల ప్రకారం ఆత్మా-బ్రహ్మ ఏకత్వాన్ని అనుభవించడానికి అంతఃకరణశుద్ధి అవసరం. ఆ శుద్ధికి సంగీతం ఓ సాధన అనీ ... "అమరత్వం" అనేది శారీరక చిరంజీవిత్వం కాదు మోక్ష భావమనే అర్థం ద్యోతకమవుతుంది. సంగీత సాధన మూలంగా వ్యక్తిలో సత్వగుణం పెరుగుతుంది. అది సత్యాన్వేషణకు ప్రాణశక్తిగా మారుతుందని చెప్పబడింది. "త్యాగరాజ హృదయమై... ఇక్కడ త్యాగరాజుస్వాముల వారిని స్మరిస్తూ భారతీయ సంగీత సంప్రదాయంలో సంగీతానికి ఉన్న గౌరవాన్ని ఇక్కడ తెలియ జేశారు. అలాగే ముక్తినొసగు భక్తి యోగ మార్గము" అనే పాదము భగవద్గీతలో చెప్పిన భక్తియోగభావనతో అనుసంధానమై ఉంటుందని పేర్కొన్నారు. "భారతీయ జ్ఞాన పరంపర ప్రకారం ఇక్కడ భక్తి అనేది అంధ విశ్వాసం కాదు. అది సాధనతో కూడిన యోగ మార్గం" అన్న విషయం ఈ సందర్భంలో ధ్వనింపజేస్తోంది. ఈ చిత్రంలోని కొన్ని సంభాషణలను క్రింద ఉటంకిస్తున్నాను. శంకర శాస్త్రి పాత్ర శిష్యురాలికి సంగీతం నేర్పేటప్పుడు "రాగం అంటే శబ్దం కాదు, ఒక అనుభూతి. ఆ అనుభూతిని పండించడమే కళాకారుడి లక్షణం" సంగీతం దేవతారాధన.. దాన్ని భోగాలకు వాడుకుంటే అది శంకరాభరణం కాదు. సంకరభరణం అవుతుంది. "కళ చావదు, కళాకారుడు చావడు శంకరం నిలుస్తుంది". ఈ చిత్రంలోని సంభాషణలు రచయిత కీ.శే. జంధ్యాల గారు రాశారు. "వేద వేదాంత వనవాసిని పూర్ణ శశి హాసిని" ఈ పంక్తి భారతీయ జ్ఞాన సంప్రదాయంలో వేదాలు మరియు వేదాంతాలు జీవాంతమైన చైతన్యంగా ఎలా అవతరిస్తాయో సూచిస్తుంది. "వనవాసిని" అనే పదం ద్వారా వేద జ్ఞానం నగర జీవనానికి పరిమితం కాకుండా ఆశ్రమ సంస్కృతి, తపస్సు, ఆత్మాన్వేషణతో ముడిపడి ఉందని తెలియజేస్తోంది. భారతీయ జ్ఞాన వ్యవస్థలో గురు శిష్య పరంపరను చాటిచెప్పే సంగీత కుసుమమే స్వాతికిరణం చిత్రం. "శిష్యుని ప్రతిభను చూసి ఓర్వలేని ఓ గురువు కథ." ఎంతో భావోద్వేగ భరితమైన మరియు కళాత్మకమైన సంభాషణలు ఈ చిత్రంలో పొందుపరచబడ్డాయి. శిష్యుడు గురువును మించిన వాడవుతాడు.. గురువు అది చూసి తట్టుకోలేక ఈర్ష్యా అసూయలతో ఎలా ప్రవర్తిస్తాడన్నది చిత్ర సారాంశం.

"సంగీతం అంటే కేవలం శబ్దం కాదు, అది ఒక సాధన, ఒక తపస్సు"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"గురువును మించిన శిష్యుడు అవకూడదా.. గుడిలో అమ్మవారు బయటికొచ్చి నృత్యం చేయదు...కళాకారుడు నృత్యం చేస్తే అమ్మవారు ఆ కళాకారుడిలో ఉంటుంది. కళ, కళాకారుడి ప్రాధాన్యతను చెబుతుంది ఈ సంభాషణ. దర్శకులు , కళాతపస్వి బిరుదాంకితుడు కె.విశ్వనాథ్ రూపొందించిన మరో చిత్ర కుసుమం సప్తపది. కళారాధన, సమాజ నీతి, మనుషుల మధ్య ప్రేమ ఆప్యాయతకు నిలువుటద్దాలు. చిత్రం శీర్షికనే తీసుకుంటే సప్తపది అంటే ఋగ్వేదం లో ఇలా చెప్పబడి ఉంది.

ఖే సప్తపదా భవ, సాఖాయం తే గమేయం, సఖ్యం తే మయో అస్తు, సఖ్యం తే మయో అస్మి

సప్తపది మంత్రాలు గృహ్య సూత్రం లో ఇలా ఉంది. ప్రతి అడుగు క్రింది విధంగా ఉంటుంది. అవి 1. ఆహారం 2. శక్తి 3. వ్రతం/ధర్మం 4. సుఖం 5. పశు సంపద 6. ఋతువులు 7.యజ్ఞము/ధార్మిక జీవనం. ఈ సప్తపది అనేది కేవలం శుభాచారం కాదు.. అది వేదోక్తమని ధార్మిక ప్రమాణం. ఈ చిత్రంలో సోమయాజులు పాత్ర తన మనవరాలి పెళ్లి విషయంలో తను తీసుకున్న నిర్ణయాన్ని ఆ అగ్రహారంలో బ్రాహ్మణులు వ్యతిరేకిస్తారు. సోమయాజి : "త్రికరణ శుద్ధిగా ఆచరించని పని వ్యర్థమని శాస్త్రమే చెబుతుంది" అని వారితో అంటారు. త్రికరణ శుద్ధి అంటే ఆలోచన, మాట, చర్య, ఈ మూడు కూడా శుద్ధంగా ఒకే దశలో ధర్మబద్ధంగా ఉండటం అన్న మాట .మానవుని వ్యక్తిత్వ శుద్ధికి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఇదెంతో దోహదకారని వ్యక్తీకరిస్తోంది. మరల ఇదే చిత్రంలో తన మనవరాలి పెళ్లి విషయంలో నిర్ణయం తీసుకోకముందు సోమయాజుల పాత్ర మానసిక స్థితి ఎంతో ఉద్వేగానికి గురైంది. ఆ సందర్భంలో అల్లు రామలింగయ్య పాత్ర పలికే సంభాషణలు ప్రేక్షక లోకాన్ని ఎంతగానో అలరించాయి.

అల్లు రామలింగయ్య : శంకర విజయంలో ఆది శంకరులు వారికి ఒక మాల కులస్థుడు ఎదురైన సంఘటనను గుర్తు చేసుకోండి అని అంటారు. ఆ దృష్టాంతం ఇది.

ఆదిశంకరులు : తప్పుకో.. దారి విడు

మాల కులస్థుడు : దండాలు దొరా.. ఎవర్ని తప్పుకో మంటారు తమరు. నన్నా? నాలోని పరమాత్మనా? నన్నైతే నా మట్టికుండలోని నీటిలోను, మీ బంగారు పాత్రలోని నీటిలోను ఒకే సూర్యుడు ఒకే రకంగానే కనిపిస్తాడు కదా స్వామి. అలాగే తమ లోను నా లోనూ ఒకే పరమాత్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉన్నాడు. పాత్రల తేడా వంటిదే ఈ కుల మతాల తేడా.. అలా కాక నాలోని పరమాత్మను తప్పుకోమంటారా? ఆ భగవానుడి దర్శనం కోసం దేశమంతా సంచారం చేస్తున్న మీరు .. మీకు ఎదురైన పరమాత్మను తప్పుకో మంటారా స్వామి.. ఆత్మ పరమాత్మ స్వరూపమైనది. ప్రతి మనిషి దేవుడే. దేవుడికి రంగు, రూపం, మతం, తేడాలుంటాయా? అని ప్రశ్నించగానే అప్పుడు ఆ చండాలుడి లోని ఈశ్వరునికి పాదాభివందనాలు చేశారు శంకరాచార్యులు!

ముగింపు : తెలుగు సినిమాలు, ముఖ్యంగా సాంస్కృతిక మరియు తాత్విక విలువలతో కూడిన చిత్రాలు. భారతీయ జ్ఞాన పరంపరను ఆధునిక సమాజానికి చేరవేసే శక్తివంతమైన సాధనాలుగా నిలిచాయి. సాగర సంగమం నుండి అన్నమయ్య వరకు ఈ అధ్యయనంలో పరిశీలించిన చిత్రాలు భారతీయ "జ్ఞాన వ్యవస్థ భావనలను ఓ సాంస్కృతిక జీవన స్రవంతిలా ప్రజల మనస్సుల్లో ఉరకలెత్తించాయి.

ఉపయుక్త గ్రంథ సూచి

1. భరతముని – నాట్యశాస్త్రం (రససిద్ధాంతం, భావ-అభినయ తత్వాలకు మూలగ్రంథం)
2. వేదవ్యాసుడు – మహాభారతం (ధర్మ, కర్మ, సమాజ విలువల విశ్లేషణకు)
3. నన్నయ్య – ఆంధ్ర మహాభారతము
4. దాన వీర శూర కర్ణ చిత్రం యూ ట్యూబ్ (కర్ణుని ఘట్టం, దుర్యోధన సంభాషణల మూలాధారం)
5. భగవద్గీత (భక్తి యోగం, కర్మయోగం, మోక్ష తత్వం)
6. పి.ఎస్. రామమూర్తి – భారతీయ సంస్కృతి చరిత్ర
7. ఎస్.వి. శ్రీనివాస్ – తెలుగు సినిమా చరిత్ర
8. సప్తపది - యూట్యూబ్
9. శంకరాభరణం - యూట్యూబ్
10. స్వాతికిరణం - యూట్యూబ్
11. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రాల విశ్లేషణ గ్రంథాలు (ప్రత్యేకంగా శంకరాభరణం, సప్తపది, స్వాతి కిరణం)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు పాఠ్యాంశాలలో భారతీయ జ్ఞానపరంపర అమలు

వై.బుజ్జ సంస్కృత లెక్చరర్
పి.ఆర్.కాలేజ (అ) ,కాకినాడ

ఇండియన్ నాలెడ్జి సిస్టం (Indian Knowledge System) IKS లేదా భారతీయ జ్ఞాన పరంపర అనునది వేదాలు , ఉపనిషత్తులు , పురాణాలు మరియు పురాతనమైన శాస్త్రాలలో ఎన్నో ఏళ్లుగా నిక్షిప్తమైఉన్న సమగ్రమైన అనుభవపూర్వకమైన మరియు విజ్ఞానాత్మకమైన స్సంప్రదాయం .ఇది వైద్యం, గణితం, ఖగోళశాస్త్రం, వ్యవసాయం, కళలు ,మరియు తత్వశాస్త్రం వంటి వివిధ రంగాలలో ప్రకృతిలో సామరస్యంగా జీవించే మార్గాలను బోధిస్తుంది. జాతీయ విద్యావిధానం ఈ జ్ఞానాన్ని ఆధునిక విద్యలో ఏకీకృతం చేయడానికి కేంద్ర విద్యాశాఖ ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసింది. 2020 అక్టోబర్ లో స్థాపించబడిన ఇది న్యూఢిల్లీ లోని AICTE ప్రధాన కార్యాలయం లో ఉంది.అధికార భాష హిందీ,ఇంగ్లిష్ .భారతీయ సమన్వయ కర్త ప్రో.గంటి.ఎస్.మూర్తి.పాలక భారతీయ జనతా పార్టీ యొక్క హిందుత్వ భావజాలం ద్వారా బోధించడానికి ఒక సాధనం అని అన్నారు.గ్రాడ్యుయేట్లను పనిలో ఆర్థికంగా వృత్తిపరంగా ప్రతికూలంగా మారుస్తాయి. భారతీయ వారసత్వాన్ని కాపాడడం IKS పనిని కొందరు భారతీయ వారసత్వాన్ని కాపాడడం,వాతావరణ మార్పు వంటి ఆధునిక సమస్యలకు పురాతన జ్ఞానం గా భావించే వర్తింపజేయడం మరియు అవసరమైన పాశ్చాత్య ప్రభావాలను తగ్గించే విధంగా భారతీయ విద్యనూ నిర్మూలించడం అను లక్ష్యంతో మార్గనిర్దేశనం చేస్తున్నారు . 2020 సంవత్సరంనందు అమలులోకి వచ్చిన భారతీయ విద్యావిధానం (NEP,2020),విద్య యొక్క అన్ని స్థాయిల్లో పాఠ్యాంశాలలో IKSను చేర్చాలని చెబుతుంది.దీనికి అనుగుణంగా నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ (Nationalcreditframework) (NCF) పురాతన భారతీయ శాస్త్రాలు ,కళలకుసంబంధించిన కోర్సులలో విద్యార్థులు క్రెడిట్ సాధించడాన్ని సాధ్యం చేసింది.భారతీయ రసాయన శాస్త్ర చొరవ కోసం విజన్ 2047లో కూడా IKS చేర్చబడింది. 2022 2023 బడ్జెట్ లో భారతీయ జ్ఞాన పరంపర ఆర్థిక కేటాయింపు 20 కోట్లకు రెట్టింపు చేయబడింది.యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (UGC) సూచనల ప్రకారం ఒక విద్యార్థి మొత్తం క్రెడిట్ లలో 5% అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలలోని IKS కోర్స్లలో ఉండాలని సూచించబడింది.2025 నాటికి 1.5 మిలియన్ల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని UGC లక్ష్యంగా పెట్టుకుంది.మరియు ఆన్లైన్ MOOC కోర్సును ప్రారంభించింది. వ్యవసాయం వాస్తుశిల్పానికి సంబంధించి సాంప్రదాయ భారతీయ జ్ఞానం కు సంబంధించిన కొన్ని పరిశోధన కార్యక్రమాలకు నాయకత్వం వహించి నిధులు సేకరించింది. అన్ని పాఠశాలల్లో 75 సంప్రదాయ భారతీయ ఆటలను ప్రవేశపెట్టడానికి చొరవ చూపుతుతుంది .ఇంటర్ స్కూల్ పోటీలు నిర్వహించబడతాయి ఏడాదిలో ఒకే నవల ఒక సీజనల్ ఆటను ఎంపిక చేసి ఉత్తమ ప్రదర్శన ఇచ్చే పాఠశాలను గుర్తించి ఆయా స్కూల్స్ ప్రదానోపాధ్యాయులను భారత ప్రభుత్వం సర్టిఫికేట్స్ తో గౌరవిస్తారు.
విశ్వవిద్యాలయాలలో అమలు చేయడం 2024 లో ,IITరూర్కి ,IITబిలే 29 డిసెంబెర్ 2023న విద్య మరియు పరిశోధనలను బలోపేతం చేయడానికి ఒక అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. అవగాహన ఒప్పందాలలో భారతీయ సంస్కృతి ,భారతీయ జ్ఞాన పరంపర మరియు డొమైన్ లలో ప్రాజెక్టులను అమలుజేసి అభివృద్ధిజేయడం వంటివి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉన్నాయి. జులై 2024 సంవత్సరంలో ఐ ఐటి నుండి సంగీతం , ముసోపతిలో యంయస్ పరిశోధన పిహెచ్డి పరిశోధనల ను ప్రారంభించింది .సంగీతం ,సాంకేతికత మరియు ఆరోగ్యం మద్య సంబంధాన్ని పెంచడం ద్వారా మానవ శరీరం ,మన స్సు మరియు స్నేహం యొక్క మొత్తం శ్రేయస్సు కోసం భారతీయ సంగీతం వెనుక ఉన్న చికిత్సావిలువలు మరియు శాస్త్రాన్ని అన్వేషించడం వినియొక్క ముఖ్య ఉద్దేశం లక్ష్యం .2024 జులైలో ఉన్నతవిద్యాశాఖ (మధ్యప్రదేశ్)అండర్ గ్రా డ్యుయేషన్ ప్రోగ్రాం లలో రామాయణ మహాభారత ,అర్థశాస్త్రం ,రాజకీయం వేదాలు,చాణక్యనీతి ,సమస్యాపరిష్కార నైపు ణ్యాలను చేర్చడం జరిగింది .రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో భారతీయ జ్ఞాన సంప్ర దాయ కేంద్రాల ఏర్పాటు ను DHEధృవీకరించింది . 2024 ఆగష్టు లో IIT నుండి BTech ప్రెషర్ విద్యార్థుల కోసం త ప్పనిసరి కోర్సు ప్రవేశపెట్టింది . ఈ కోర్సును సంస్థ యొక్క IKS విభాగం కింద అభివృద్ధి చేశారు.మరియు దీనిని ఇంట్ర డక్షన్ నుండి కాన్షియస్నెస్ అండ్ వెల్ బియింగ్ అని పిలుస్తారు .ఈ కోర్సు విస్తృత శ్రేణి అంశాలనన్నిటిని కవర్ చేస్తుం ది. దీని వలన కొన్ని ప్రతికూల చర్యలు కుడా వినిపించాయి.BJPహిందుత్వ భావజాలం ద్వారా బోదించడానికి ఒక సా ధనమని మరియు భారతీయ గ్రాద్యుయేట్లను పనిలో ఆర్ధికంగా వృత్తిపరంగా ప్రతికూలతకు గురిచేస్తాయని కూడా వాదించారు. వాసుదేవంముకుంద్ IKS అధ్వర్యంలో కొత్త పాఠ్యపుస్తకాన్ని ''సూడో సైన్స్ యొక్క ట్రోజన్ హార్స'' గా ప్రవేశ పెట్టడాన్ని విమర్శించారు.1903 Right Brothers ద్వారా ఏరోనాటిక్స్ అభివృద్ధి చేయబడింది. అంతకు పూర్వం 5,000 సంIIల ముందే మహర్షి భారద్వాజన్ యంత్ర సర్వస్వ ఇతిహాసాన్ని రాసారు.మరియు ఏరోనా టిక్ ఇతిహాసంలో ఒక భాగం. వేద యుగంలో విమానాలు ఒక వాస్తవికత అని నమ్మవచ్చు.గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ఐజాక్ న్యూటన్ 1666 ADలో కనుగొన్నారనేది పురాణం చెబుతోంది. న్యూటన్ కంటే ముందు గురుత్వాకర్షణ శక్తిపై ఇ తిహాసాలు రాయబడ్డాయి.దీనికి ఆధారాలు మనం రుగ్వేదంలో చూడవచ్చు. దిల్లీలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం school of education studies prof.Manasi Taslimaan senaani, IKSపాఠ్యాంషాలు. వలసవాదాల నుండి బయట పడడం లేదని విమర్శించారు.స్వదేశీ జ్ఞానవిద్య లేదా వలసవాదం నుండి బయటపడడం ప్రాజెక్టులు చరిత్రలో మరియు ఆధునిక విభాగాలను రూపొందించిన ఆధిపత్య శక్తులలో విమర్శ నాత్మక సంభాషణలో ప్రారంభమౌతాయి. ఇది ప్రాజెక్ట్ బోధనలో ఒకటిగా మారుతుందని చెప్పారు. బెంగలూరులోని క్రీ స్తు జయంతి కళాశాలలో ఆర్ధిక శాస్త్ర అసిస్టెంట్ PROF.జహీర్ ముక్తార్ ప్రభుత్వం పాఠ్య పుస్తకాన్ని హిందుత్వ ఎజెండా ను ప్రచారం చయడానికి ఒక సాధనంగా ఉపయోగిస్తుందని నొక్కివక్కాణిం చారు. పాశ్చాత్య ప్రభావాలను తగ్గించే వి ధంగా భారతీయ విద్యనూ వలసరాజ్యాల నుండి తొలగించడం . ధర్మ కేంద్రీకృత రూపకల్పన ,

పర్యావరణ సమతుల్యత మరియు అభిజ్ఞా

అవగాహన వంటి జ్ఞాన పరంపర సూత్రాలు మానవ విలువలు మరియు పర్యావరణ స్థిరత్వంతో సమలేఖనం చేయడం ద్వారా సాంకేతిక ఆలోచనను సుసంపన్నం చేయగలవు అని IIT DIRECTER 'లక్ష్మిధర్ బెహెర'' ఇండియా టుడే తో అన్నారు.

ముఖ్యాంశాలు : సమగ్రదృక్పథం : భౌతిక ఆరోగ్యం , మానసిక వికాసం మరియు ఆధ్యాత్మికత ఒకదానితో ఒకటి అనుసంధానమై IKS నమ్ముతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆయు: సత్వ బలారోగ్య సుఖప్రీతి వివర్ధనాः L

రస్యాः స్నిగ్ధాः స్థిరా హృదయా ఆహారాः సాత్వికప్రియాः ll

సత్వగుణం కలిగినవారు తేలికగా జీర్ణమై బలాన్ని ,ఆరోగ్యాన్ని పెంచే గుణం కలిగి సంతోషాన్ని కలిగించే రుచికరమైన ఆహారాన్ని ఇష్టపడతారు . కనుక విద్యార్థులు విద్యలో రాణించాలంటే ఆరోగ్యాన్నిచ్చె బలాన్ని చేకూర్చే తేలికైన వాటి ని ఆహారం గా తీసుకోవాలి. అలాగే

దేవద్విజ గురు ప్రాజ్ఞ పూజనం శౌచమార్జవమ్ l

బ్రహ్మచర్యమహింసా చ శరీరం తప ఉచ్యతే ll

దేవతలను ,గురువులను .బ్రాహ్మణులను ,పూజించడం పరిశుభ్రత కుటిలస్వభావం లేకపోవుట .బ్రహ్మచర్యం .అహింస అనే గుణాలు శరీరంతో చేసే తపస్సు అవుతాయి.గాలిలేని చోట దీపం స్థిరంగా ఉండునట్లు యోగిమనస్సు కూడా స్థిరంగా ఉండాలి. విద్యార్థులు ఆహారం , నిద్ర,కర్మలలో సమతుల్యత పాటించడం
మంచిపద్ధతి. గురువుల మీద గౌరవం కలిగి బ్రాహ్మణులను,దేవతలను పూజిస్తూ స్థిరత్వం కలిగి జ్ఞానం సంపాదించాలి.

అందుకే మాతృ దేవోభవ ,పితృదేవోభవ ,ఆచార్య దేవోభవ యాన్యస్మాకం సుచరితాని తాని సేవితవ్యాని ,స్వాధ్యా యాన్మాప్రమదः అని ఉపనిషత్తులలో చెప్పినట్లు తల్లిదండ్రులను గురువులను చక్కగా పూజించవలెను.స్వాధ్యాయం నుండి ప్రమాదం పొందకుము .మంచిపనులను మాత్రమె ఆచరించుచూ వాటిని మాత్రమె సేవించవలెను. ప్రాచినశాస్త్రీ యత : ఆయుర్వేదం,ఖగోళశాస్త్రం గణితం (సున్నా భావన)
,మరియు వాస్తుశిల్పం వంటి ప్రాచిన భారతదేశం సాధించిన ప్రగతి అపారమైనది. ఆయుర్వేదసూత్రాలను ,ప్రత్యేకంగా ఆగడ తంత్రం (టాక్సికాలజి) ఫోర్సెనిక్ మెడిసిన్ మరియు ప్రజారోగ్య రంగాలలోకి అనుసందానిస్తుంది.ఆయుర్వేదంలో అగడతంత్రం,వైద్యన్యాయ శాస్త్రం ,వైద్య నీతి మరియు బాధ్యత,వ్యాధి నిర్వహణ ,ప్రజారోగ్యం మొదలగు నవి చెప్పబ డినవి.

ఆరోగ్యం విందతే రోగీ వైద్యోక్తం పద్యమౌషదం l ససేవ్య తద్వాత్సంసారీ శ్రేయో ధర్మానువర్తనాత్ ll

వైద్యుని దగ్గరకు రోగి వెళ్ళినప్పుడు చక్కటి పద్యం వంటి ఔషదాన్నివ్వవలెను అపుడే రోగికి వైద్యుని పట్ల గౌరవం పెరు గును. నైతిక జీవనం :ధర్మం, నైతికవిలువలు ప్రకృతిలో సామరస్యంగా జీవించడంభారతీయ జ్ఞానపరంపర యిభారతీ య ఆటలను ప్రవేశపెట్టడానికి భారత ప్రభుత్వం క్క ఉద్దేశ్యం.

పుస్తకాద్యయనేనైవ తృప్తిం గచ్ఛేన్న బుద్ధిమాన్ l మస్తకాద్యయనం కర్తవ్యం సాం దర్యమిచ్ఛతా ll

బుద్ధిమంతుడు కేవలం పుస్తకాద్యయనం వలన తృప్తి పడకూడదు , వరం బుద్ధిర్నా సావిద్యా విద్యాయా బుద్ధిరుత్తమ నిరంతర వికాసం :ఇది కేవలం పాతది మాత్రమె కాదు,కాలానికి అనుగుణం గా మారుతూ నూతన అంతర దృ ష్టులను స్వీకరించే సామర్థ్యం కలిగినది. ప్రతి ఒక్కరు నైతిక విలువలు కలిగి జీవించవలెను ప్రసార మార్గాలు : గురు శిష్య పరంపర , వాచక లిఖిత పూర్వక గ్రంథాల ద్వారా ఈ జ్ఞానం తరతరాలకు ఉపయోగపడుతుంది.

అనుద్వేగ కరం వాక్యం సత్యం ప్రియహితం చ తత్ l స్వాధ్యాయాభ్యసనం చైవ వాగ్మయం తప ఉచ్యతే ll

మానవులకు ఎల్లప్పుడూ హితాన్ని కలిగించేవి ,వేదాభ్యాసములు ,ప్రియమైనవి ఉద్వేగం కలిగించనివి మంచి ప్రవర్తన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నిచ్చును . ప్రధాన రంగాలు : ఆయుర్వేదం :ఆరోగ్యం మరియు యోగ జ్ఞాన సముపార్జనకు యోగ అవసరం యోగ చేయడం ద్వారా మంచి ఆరోగ్యంతో జీవిస్తాం గణితం మరియు ఖగోళశాస్త్రం :ఆర్యభట్ట మార్గదర్శక భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు మ్మరియు ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభాట్టీయాన్ని సంస్కృతంలో రాసారు , ఈ గ్రంథం అంకగణితం,బీజగణితం ,సమతల త్రికోణమితి మరియు గోళాకార ఖగోలశాస్త్రాన్ని వివరిస్తుంది. భాస్కరాచార్య సనాతన భారతదేశం కన్నగణిత శాస్త్రవేత్తలలో భాస్కరాచార్యులు చిరస్మరనీయులు. ఇప్పటికి ఇతను కనుగొన్న కొన్ని గణిత సూత్రాలు పాశ్చాత్య శాస్త్రవేత్తలను ఆశ్చర్యంలో పడవేస్తాయి.చిక్కుముడి గణిత సమస్యలను సంధించడంలో భాస్కరులు అగ్రగణ్యులు . భాష మరియు సాహిత్యం: సంస్కృతం సంస్కరించ బడుభాష మృత భాష న ,అమృత భాష , జీవభాష , వ్యాకరణం (పాణిని). సంస్కృతం యొక్క పునాది.క్రమబద్ధమైన విశ్లేషణ .శాస్త్రీయ సంస్కృతాన్ని ప్రామాణీకరించడమే కాకుండా నిర్మాణాత్మక భాషాశాస్త్రం మరియు కంప్యూటర్ సైన్స్ ను కూడా ప్రభావితం జేస్తుంది. **దర్శనం మరియు తత్వశాస్త్రం : తత్వశాస్త్రం వాస్తవికత ,అధిభౌతిక శాస్త్రం, తర్కం మరియు నీటి యొక్క భారతీయ తాత్విక అధ్యయనాన్ని సూచిస్తుంది. వాస్తవికత యొక్క ప్రాథమిక అంశాలు .ఉదాహరణకు సాంఖ్యతత్వశాస్త్రం 25 సూత్రాలను గుర్తిస్తుంది. వేదాంతం సాధారణంగా వేదాంత ముగింపును సూచిస్తుంది.భారతదేశ వేదాంత తాత్విక సంప్రదాయాన్ని సూచిస్తుంది. ఈ పేరు ఆధునిక నిపుణులతో ముడిపడి ఉంది. వీరిలో పరిశోధకుడు శ్రీనివాసన్ (బ్రెస్ట్ ఇమేజింగ్ టెక్నాలజీ),గణేష్ వేదాంతం (బయోఫార్మా),మరియు మార్కెటింగ్ నాయకుడు వేదనారాయణ్వేదాంతం ఉన్నారు, ఇది జ్ఞానం ,భక్తీ మరియు విముక్తిపై దృష్టి సారించే వివిధ పాఠశాలలను కలిగి ఉంటుంది.దేవిని అంతిమ వాస్తవికతగా చూస్తుంది. యోగదర్శనం యోగం అనగా ఐక్యత మరియు దర్శనం . అంటే దృష్టి లేదా**

దృక్పథం :కలిసి అంతర్గత నిశ్చలత యొక్క లెన్స్ ద్వారా ప్రపంచంపై ఒక దృక్పథం.యోగదర్శనం ఆధ్యాత్మిక వృద్ధికి ఎనిమిది అవయవాలను వివరిస్తుంది. యమ &నియమ ,

ఆసనాలు,ప్రాణాయామం,ప్రత్యాహారం,

ధారణ,ధ్యానం &సమాధి,తత్వశాస్త్రం ,లక్ష్యం .యోగాసూత్రాలపై వ్యాఖ్యానాలలో మరియు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి వేదసూత్రాలను ప్రోత్సహించే బోధనలలో సాహిత్యంలో ఒక పదంగా ఉపయోగించబడుతుంది.

భారతీయ జ్ఞానవ్యవస్థ :కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అధ్వర్యంలో ,ఈ సాంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక పరిశోధనలతో అనుసంధానించి ,ఉన్నత విద్యలో ప్రవేశ పెట్టడం ద్వారా భారతదేశ సాస్కృతిక మరియుపరిశోధనలతో అనుసంధానించి ,ఉన్నత విద్యలో ప్రవేశ పెట్టడం ద్వారా భారతదేశ సాస్కృతిక మరియు మేధోపరమైన ఔన్నత్యాన్ని పునరుద్ధరించాలనేలక్ష్యంగా పెట్టుకుంది. తెలుగువారి సంపూర్ణ పెద్దబాలశిక్ష మొదటిసారిగా జనవరి 2004 లో పబ్లిషర్స్ విడుదల చేశారు.దీనిని గాజుల సత్యన్నారాయణ త్రాశారు.అత్యంత ప్రజాదరణ పొందిన ఒకే ఒక కోశం.

ఉపయుక్త గ్రంధ సూచి : మహాభారతం –వేదవ్యాసుఃు - యోగాశాస్తం – పతంజలి - అర్థశాస్త్రం - కౌటిల్యుఃు
పంచతంత్రం –విష్ణుశర్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగువారి వివిధ విజ్ఞాన సమితి - హంసవింశతి

తంత్రవహి శ్రీరామమూర్తి,
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వజూనియర్ కళాశాల, సామర్లకోట.
9966580746

భారతదేశంలోని ఆర్షప్రోక్తమైనజ్ఞానంతో పాటు తరతరాల మేధస్సు ప్రోదిచేసిన జ్ఞానం తెలుగుసాహిత్యంలో కుప్పలుపోయబడింది. ఈ రాశి వాసికెక్కిన కావ్యాలలో హంసవింశతి అగ్రగణ్యమైనది. కర్త అయ్యలరాజు నారాయణామాత్యుడు. 18వ శతాబ్దిలోని తెలుగువారి విజ్ఞానాన్ని కావ్యగతం చేసిన ప్రజ్ఞాశాలి. శుకసప్తతి కంటె మేల్తరమైన కథాకావ్యంగా దీనిని తీర్చిదిద్దాలనే అభిలాషతో రచించినట్లు తెలుస్తుంది. హంసవింశతిలోని వివిధ విజ్ఞాన విషయాలను సంక్షిప్తంగా పరిచయం చేయటమే ఈ వ్యాసం ఉద్దేశం.

నారాయణామాత్యుడు కడప ప్రాంతానికి చెందినవాడు. మానవులలో నైతికతను పెంచుకాంక్ష ఇతనికి మెండు. దాంపత్యధర్మాన్ని దృఢతరము చేయాలని కంకణము కట్టుకున్నాడు. మానవుల స్వేచ్ఛావర్తనమనే వ్యాధికి ఔషధమును చేదుగా గాక తీపిని చేర్చి వ్యాధిని దూరముచేయాలని భావించాడు. రాజు పొందుకోరి వెళ్ళే మానినిని అడ్డుకొని హంస ఇరువది రాత్రులు కథలు చెప్పి మానవతి మానాన్ని కాపాడింది. పరసతులు పొందుకోరుట పాపమని తెలుసుకొని తన మనసు మార్చుకున్న జ్ఞానిగా రాజును చేసింది. ఈ విధంగా సమాజహితమే ధ్యేయంగా కవి కావ్యం రచించాడు. "విశ్వశ్రేయ : కావ్యం" అనే నుడిని నిజం చేసాడు. సామాన్యమానవులే పాత్రలుగా చేసిన స్వతంత్ర కథలే ఇందులోఉన్నాయి. "ఖగోళ భూగోళ జ్ఞానము, ఆయుర్వేద,ధనుర్వేద పరిచితి, భరత సంగీత కళా శాస్త్ర పరిచితి, జ్యోతిర్గణిత మంత్ర యోగశాస్త్ర పరిచితి, శాస్త్రీయ దేశీయ పద్ధతులు కలియ గలిపి చూపించుటకే కొన్ని కథలు సందర్భములు కల్పించుకొనెను"అన్న సి.వి సుబ్బన్న శతావధాని గారి పరిశీలన ఇక్కడ గమనింపదగినది.

"మృగపక్షి జాతులు, కోళ్లు, మేకలు, పొట్టేళ్లు, కొండలు, కంపలు చెట్లు, దీవులు, మనువులు,మానములు,వర్షవులు, ఖండములు, దేశములు,పంటలు, వడ్లు, కూరగాయలు,పడవలు, చేపలు, పుణ్యక్షేత్రములు, తీర్థములు, నదులు, సరస్సులు, పుష్కరిణులు,108 తిరుపతులు, అమ్మవార్లు, గడ్డి, అప్సరసలు,వస్త్రములు, పాత్రలు,భూషణములు,పట్టణములు, పల్లెలు, బాలబాలికల క్రీడలు ఎన్ని రకములున్నవో అన్నియు గుదిగుచ్చిన సీస పద్యాలు,అవి చాలకున్న సీసమాలికలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

, రగడలు, వచనాలు కుప్పలోయుట యందు నారాయణ కవి అందె వేసినచేయి." అని చెప్పిన సి.వి. సుబ్బన్న శతావధానిగారి మాటలు అక్షరసత్యాలు.వీటిలో కొన్నిటిని ఈ వ్యాసంలో పరిచయం చేస్తున్నాను.

1. తెలుగు వంటకాలు:

విష్ణుదాసుడు ఇందులో నాయకుడు. అతనికి దూరప్రయాణం సంభవించింది. ప్రయాణానికి తగిన పటకుటీర పాత్ర సామగ్రి బరువులు పరిచారకుల చేత శకట, అశ్వ, వృష, మహోష్ట్రములకెత్తించారు.ఇక్కడ గుర్రం, ఎద్దు, బండి ఉపయోగించారు అని తెలుస్తోంది. బరువులు మోయటానికి ఒంటెలను కూడా ఉపయోగించారనటం విశేషంగా కనిపిస్తోంది. వీరందరూ తినటానికి పలు వంటకాలు సిద్ధం చేసారు.నారాయణామాత్యుడు ఏ విషయం చెప్పినా పదో ఇరవై రకాలు కాక 100 రకాలు పైనే చెబుతాడు.పరికరాలు అనే పేరుతో కొన్నిటిని చెప్పాడు అవి పొంగలి, పులియోగిరము, దధ్యోదనం, జున్ను, మీగడపెరుగు, అప్పడం, వఱుగులు, వడియాలు, మిరియంపొడి, మామిడి తొక్కులు మొదలైనవి మూటకట్టారట.అటుకులు, పేలాలు, పాకపుచలిమిడి, కుడుములు, దోసెలు, అరిసెలు, రొట్టెలు, పాలకాయలు, చక్కిలాలు గారెలు, బూరెలు, మోరుండలు అంటే మరమరాల ఉండలు, పూరీలు మొదలైన చాలా రకాలు చెప్పాడు. పప్పు బూరెలు, సజ్జబూరెలు అనిబూరెలలో రకాలుకూడా(ప్రథమాశ్వాసం-105 వ.) కవి పేర్కొన్నాడు.

2.**ఆయుధాలు:**మూడవరాత్రి కథలో నాయకుడు "రిపుతల గుండు గండడు" అనగా శత్రువుల తలలు ఛేదించే పరాక్రమం కలిగిన మహా వీరుడు. ఇతడు ఉపయోగించే ఆయుధాలు చెబుతూ ..కోదండము, నారాచము, శూలవఱి, ముసలము, పరశు, చక్ర, పరిఘ, పట్టిస మొదలైన 32 ఆయుధాలు వాడుకలో ఉన్నవి చెప్పాడు.తుపాకిని చెప్పటం కూడా ఇక్కడ విశేషం. ఆయుధాల ప్రయోగము మరియు అభ్యాస విషయాలను కూడా (ప్రథమాశ్వాసం-206 వ.) కవి ఏకరువు పెట్టాడు.

3.**ఆభరణాలు,పూవులు:** కవి నారాయణామాత్యుడు వివిధ సందర్భాలలో ఆనాటి స్త్రీలు ధరించే ఆభరణాలు తెలిపాడు.

కుప్పె రాగిడిబిళ్ళ కుంకుమరేఖ పా - పాపటబొట్టు కమ్మలు బావిలీలు
లలిసూర్య చంద్రవంకలు సూసకము కెంపు - రవల పల్లెరుఁబూవు రావిరేక
బుగడలు నానుగ్రోవులు దీగ మెడనూలు - కుతికంటు సరిపెణ గుండ్లపేరు
సరిగె ముక్కర బన్నసరము నుత్తండాలు - కంకణంబులు కట్లు కడియములును
సందిదండలు నొడ్డాణమందమైన
ముద్రికలు హంసకంబులు మ్రోయుగజ్జె
లలరు బొబ్బిలికాయలు గిలుకుమట్టె
లాది యగు సొమ్ముఁదాల్చి యయ్యబల మెఱయ. (ద్వితీయాశ్వాసం-190)

మణిహారాలు,కాల్కడియాలు, కమ్మలు,చిటిపొటి సొమ్ములతో కట్టాణి, పూసల హారములు, బవిరి కమ్మలు, ముత్యముల హారాలు, గరుడ పచ్చల కీలు కడియాలు,సూసకము తీగ, మెడనూలు, నాను, గుండ్లపేరు, ఒడ్డాణము, రత్నతాటంకాలు, కుప్పె కనపడే విధంగా సవరపు కొప్పు ఇలాంటి అలంకారాలు ఉన్నాయని తెలిపాడు.డొల్లు పోగులు, మణి ముద్రికలు, చేతికి చీర్ణంపు పనితో మెరుస్తున్న సత్తు సున్నపు కాయ పురుషులు ధరించిన ఆభరణాలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

బ్రాహ్మణ కుమారుడు అనేక క్షేత్ర తీర్థములు తిరిగి కాశీనుండి శివలింగాన్ని తెచ్చి తన పురంలో ప్రతిష్ఠించాడు. ఆ శివవ ూర్తి పూజకోసం పూవుల తోట వేసాడు. ఏ పూలమొక్కలు వేసాడో కవి ఒక పద్యంలో తెలిపాడు.ఇందులో పొద్దు తిరుగ ుడు పువ్వులు పూజకు వాడేవారని, చామంతి పూవులను సేవంతి పూలు అంటారని తెలుస్తోంది.

సంపెగల్ మొల్లలు జాజులు గన్నేర్లు విరజాజులును మంచి కురువకములు
ప్రొద్దుదిరుగుడుపూల్ పొన్నలు మల్లెలు పారిజాతములు సేవంతి విరులు
తామరల్ సూర్యకాంతమ్ములు కల్వలు బొండుమల్లెల పొదల్ పొగడ తరువు
లల్లి పువ్వులును నంద్యావర్తములు వాడ గన్నేరులు తురాయి గట్టిపూలు
మాచిపత్తిరి గగ్గెర మరువము కురు
వేరు దవనమ్ములు వట్టివేళ్లగుములు
బిల్వ వృక్షములాదిగా బేరుగలవి
ప్రబలనొక తోట వేయించి బావిద్రవ్వె. (ప్రథమాశ్వాసం-184)

4.వైద్య సంబంధ ఆయుర్వేద ఓషధులు: ఇందులో ఘృతములు, చూర్ణాలు రసాయనాలు, రసాలు, భస్మాలు, కషాయాలు అనేకం చెప్పాడు.అశ్వగంధాదిఘృతము, నైలేయక ఘృతము,పంచగవ్య ఘృతము,కూశ్మాండ ఘృతము, మరీ చ్యాది చూర్ణము,నీలాది చూర్ణము,చూతఫల రసాయనము, భల్లాతకీ రసాయనము,భృంగామలక తైలము, భూనాగతైలమ ు, పాశ్చాత్య నితంబ తైలము, నారాయణ రసము, మదనభైరవ రసము, జ్వరాంకుశము, సంజీవన రసము, తామ్ర భస్మ ము, సీసభస్మము, శంఖభస్మము, సువర్ణభస్మము మొదలైన ఔషధాలన్నీ తెలిసి, డబ్బయ్ రెండు నాడీభేదాల జ్ఞానం కలిగి , మూడువందల అరవై రోగాలకు చికిత్స చేయగల వైద్యుని కథలో ప్రవేశపెట్టాడు కవి. (ప్రథమాశ్వాసం-234)

5.నేత, కంసాలి వృత్తి సాధనాలు: నాలుగవ రాత్రి కథలో కవి ఒక నేతగాని ఇల్లును వర్ణించాడు. అందులో నే త సామగ్రి విశేషాలు తెలిపాడు.

కుంచె మగ్గపు గుంత కూటంబు పగ్గంబు
పంటె త్రొక్కుడు పట్టె పలక దోనె
పరిపరియచ్చులు చరికుండ యూడిత
చీడు దబ్బలు దండె నాడె క్రోవి
కోతిపుల్లలు నాల్క కుదుతరి కొయ్యలుc
జొప్పయూచలు గోత చూఱకత్తి
కారంపు బడుగుల గండెల కప్పెర
గోలెము లాకలు నీలికడవ
గంప డొల్ల కలాసంబు కదురు చెమికె
నూలురాట్నంబు జాలంబు గ్రాలు గోడ
వఱల నా శుభభద్రు నివాసభూమి
యప్పురంబున సంతతం బొప్పుచుండు. (ద్వితీయాశ్వాసం-11)

కమటము, కట్లసంచి, ఒరగల్లు, కత్తెర, సుత్తె, చీర్ణములు, ధమని, శ్రావణము, మొలత్రాసు, పట్టెడ, నీరుకారు, శాణము, పటకారు, మూస, పలునాణెపరీక్షలమచ్చు మొదలైన కంసాలి సాధనాలు ఏడవరాత్రి కథలో చెప్పాడు.కంసాలి పనిలోని నేర్పులను కూడా వర్ణించాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కరగను బోతబోయగను గ్రాచి కదించను గమ్మిదీయగా
నొరయగ వన్నియల్ మిగులనుండగఁ జూపగ బూదెగట్ట రే
కఱుగగ దీయఁ జెక్కగను నచ్చున వ్రేయగ సుద్దగించగా
సొరిది విచిత్ర చిత్రములు సొమ్ములు సేయనతండు నేరిచెన్(ద్వితీయాశ్వాసం-182)

6. గొల్ల ఇల్లు-గొఱ్ఱెలు: గోపాలుని ఇంటిలో ఉన్న వస్తువుల జాబితా అయిదవ రాత్రి కథలో చెప్పాడు. కంబళి, తలదుడ్డు, కవ్వము, మజ్జిగబాన, గొడ్డలి, ఉచ్చు, కావడియుట్లు, చిక్కము, మజ్జిగముంత, కోతకత్తి, చిల్కుడు గుంజ, పూజ బిందెలు, వెన్నపూసచట్టి, పాలబుడిగెలు, వడిసెల, మొదలగు పరికరాలు ఉన్నాయి. కుఱుబవి, దోరచాఱ నలగొండ్లె, ఎఱగొండిలి మొదలైన పేర్లున్న గొఱ్ఱెలు అనేకం ఉన్నాయని చెప్పాడు.(ద్వితీయాశ్వాసం-75)

7.కోమటి అంగడి దినుసులు:జాజికాయలు, జాపత్రి, హరిద్ర, గంధక, నాభిరసము, శిలాభిజిత్తులు, పిప్పిళులు మొదలైన ద్రవ్యాలు అంగడిలో ఉన్నాయట.మెంతి, మంజిష్ఠ,జిలకఱ్ఱ,జీరకము, ద్రాసిపసపు నల్లజిలకఱ్ఱ, నానాధాన్యరాశులు,వేశ్మతతులు,చీని చీనాంబరములు ఇవన్నీ ఆ ఇంటిలో ఉన్నాయని వర్ణించాడు.(ద్వితీయాశ్వాసం-227,229)

8. వేసవి పానీయములు: ఆరవరాత్రి కథలో నాయకుడు బ్రాహ్మణుడు. సంపదపోయినపుడు అతడు తనవృత్తితో ఎలా జీవించాడో వర్ణించాడు.పంచాంగాలు చెప్పి, యాయవరములెత్తి,తలమీద మంత్రాక్షతలు ఉంచి, గ్రహణ సంక్రమణాది కాలంబులను దానములు పట్టి, తిలలు దర్భలుపూని, తీర్థసన్నిధి మంత్రములు చెప్పి, నీరుకాసులు గడించి, జన్నిదవులమ్మి, గ్రహశాంతి జపము జేసి బ్రతుకుతూ చలివేంద్రంలో పనికి కుదిరారని చెప్పే సందర్భంలో అక్కడ దొరికే పానీయాలను ఇలా చెప్పాడు.

లవణ శుంఠీ జంభ రసానుయుక్తమౌ నీరుమజ్జిగ కుండ బారులలర
లఘులయిలానూన లలిత సౌరభమిశ్ర శీతల జలకుంభ జాత మమర
జీరక కైదర్య చారుగంధములొల్కు పలుచని యంబళ్ల పంట్లు దనర
తవయుప్పు నీరుల్లిరసము నించిన చోళ్ళ గంజికాగుల గుంపు కడురహింప
గంధ బర్హిష్ఠ లామజ్జక ప్రశస్తకాయమాన ముహుర్ముహురాయమాన
మంద పవమాన ఘనసార బృందవేదికాలాయ విశాల పానీయశాల యొప్పెన్ (ద్వితీయాశ్వాసం-182)

ఉప్పు, శుంఠి, నిమ్మ రసం కలిసిన నీరు మజ్జిగ కుండలు బారులు తీరి ఉన్నాయి.ఏలకుల వాసన కలిగిన చల్లని జలకుంభాలు, జీలకర్ర వాసన కలిగిన పల్చని అంబళ్ళు, ఉప్పు నీరుల్లి రసము కలిపిన చోళ్లగంజి కాగులు ఉన్నాయి. కురువేరు, నీటివట్టివేరు, పచ్చకర్పూరము గాలులతో చలివేంద్రం ఉనికి తెలిసేలా ఉందని వర్ణించాడు.ఇపుడు కూడా ఇలాంటి పానీయాలు ఉన్నాయి కానీ తయారీలోనూ, పదార్థాలు కలపటంలోను కొంచెం మార్పు వచ్చిందని తెలుస్తోంది.

9.మృగపక్షి సంఘములు: సింహము, ఏనుగు, ఖడ్గమృగం, పంది, తోడేలు, పులి, కారెనుపోతు, కొండగుర్రె, గురపోతు, పెద్దనల్లకోతి, చిరుపులి, వంటి జంతువులు పేర్లు సీసపద్యంలో చెప్పాడు. జెముడు కాకి, పావురాయి, గద్దడేగ, పాలనారాయణపక్షి, లకుముకి, గొరవంక, పావురాయి, సీతువుపిట్ట, బకదారి మొదలైన అనేక పక్షులు పేర్లను సీసమాలికలో చెప్పాడు.మనకు తెలిసిన చిలుక, మాలకాకి, గిజిగాడు, గండభేరుండ, గరుడుడు కాక నామాల కేతుగాడు, అంబటిదారిగాడు, డేకులనారిగాడు, వంగపండు మొదలైన చిత్రమైన పక్షుల తెలుగుపేర్లను ప్రస్తావించాడు.

10.తిరునాళ్ల వేడుకలు: జగతీజ్యోతులు కాగడాలు,బగలొత్తుల్ దివిటీలు వెలుగుతుండగా రామచంద్రపెరుమాళ్ళు తెల్లనిగొడుగు గరుడధ్వజాది వివిధకేతనములతో సేవింపగ, జువ్వలు ఆకాశంలోకి ఎగిరి కాంతులు చిమ్ముతుంటే స్వామి ఊరేగాడట. భేరులు, డోలు, తమ్మెట, వీరణ, ఉరుము, ఒంటకంటి, ఉరుము, తప్పెట, నాగస్వరము చేసన్నాయి, సింగి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నాదము, పిల్లగ్రోవి, వీణె, రుద్రవీణ, స్వయంభువీణ,మనోహరవీణ, నారదవీణ, బాణవీణ, సరస్వతీ వీణ,స్వరమండలం, తంబుర, రావణహస్తం, కిన్నర, తిపిరికిన్నర, సిద్ధకిన్నర, దండె మొదలైన వాద్యఘోషలు వినిపించాయి. ఏకారతి, పంచారతి, అళఘారతి, కుంభారతి, శేషారతి, గరుడారతి, పురుషమృగారతి, మంగళారతి, ఏకదళారతులు స్వామికి సమర్పించారు.కూర్మ, స్వస్తిక, నభోమంటపం, రంగవల్లిక, లింగస్వస్తిక, సర్వతోభద్ర, గిరిబంధ, నాట్యనాగబంధ, కల్పవృక్ష, పాల సముద్ర, గంగాతరంగ, శంఖచక్ర, పద్మంబులను పేరు కల్గిన ముగ్గులు అలంకరించి తిరునాళ్లు చేసారని (తృతీయాశ్వాసం-29)కవి వర్ణించాడు.

11.పాండితీ విషయములు: వేదాలు, షట్ శాస్త్రాలు, అష్టాదశ పురాణాలు అష్టాదశ పర్వాలు, సంస్కృత ఛందస్సులు, అలంకారాలు, సంస్కృత తెలుగు నిఘంటువులు, అష్టప్రాకృతాలు, యతులు విధములు,ప్రాస రకములు, పాకములు మొదలైన విషయాలను ఒక దీర్ఘవచనంలో తెలిపాడు.

12.బాల క్రీడలు:దూచియు జాబిల్లి, బూచి కన్నుల కచ్చి, గుడిగుడి గుంజాలు, కుందెనగిరి, చీకటి మొటికాయ,పులియాటలు, చిడుగుడు,దాగిలిమూతలు,గుప్పిటి గురికోతి బిల్లబిద్యము,గాలిపటము,చాకిమూట,గొబ్బిళ్ళు, వెన్నెలకుప్పలు,గచ్చకాయలు, బొంగరము,గంగెద్దులాటలు,నాల్గుకంబాలాట,కోలాటములు,పులిజూదము,చదరంగం,తాటియాకుల చిలుకలు మొదలైన ఆటలను దీర్ఘసీసమాలికలో చెప్పాడు.ఇందులో మనకు తెలిసిన ఆటలు స్వల్పంగానే ఉన్నాయి.

13 కోడిపందెములు-కోళ్లు: పందెపుగాళ్లు అందరు కోడిపుంజుల దగ్గరకు వచ్చారు.డేగ, నెమిలి, పింగళి, కోడి, డేగకాకి, వన్నెకైదు గల పుంజులను చూసారు.వాటిలో రాజ్య,భోజన, గమన,నిద్రా మరణములను విచారించి (తృతీయాశ్వాసం-213) ఉపజాతులుగా వేరుచేసే జ్ఞానం ఉన్నవారట వారంతా.

కాలిప్రాతలు, దారాలు కట్టుముళ్లు, ముష్టులును నీళ్ల ముంతలు మూలికలును,
గత్తులు పొదుళ్లు మంత్రముల్ కట్టు పసరు లెనయ వచ్చిరి పందగాండ్రేపు రేగి. (తృతీయాశ్వాసం-212)

వచ్చిన వారు కోళ్ల కాలిప్రాతలను చుట్టారు, కత్తులు వేసి సందిట పెట్టి చెక్కు కఱపించారు. గిఱి ఏర్పడగా గీసారు. పందెపుసొమ్ము పెట్టి చిటికె వేసి రెచ్చగొడుతుంటే పుంజులు "భో" అంటూ "ఖళీ ఫెళి" పుంజులు తన్నులాడుతున్నాయని పందెం జరిగే తీరును (తృతీయాశ్వాసం-216) వర్ణించాడు.పందెపు పుంజుల పేర్లను రెండు సీసపద్యాలలో విస్తారంగా చెప్పాడు.పట్టెజుట్టుది, గూబ చిలుక జుట్టుది, అర జుట్టుది, బూడిద వన్నెది,మొద్దుది అంటూ పేర్లు చెబుతూ..

గరుడుండు శరభంబు కంచు డమారము రణభేరి కార్చిచ్చు ఱాతిబొమ్మ
రాముబాణము మిత్తి రాహుత్తి పిడుగు హంవీరుండు పుంజుల వేరువిత్తు
గండకత్తెర గుండెగాలంబు మాష్టీడు పట్టభద్రుడు జెట్టి భైరవుండు
కత్తులపొది సింహగాలి బేతాళుడు పసులపాతర పాదరసము చిలుకు
టమ్ము సుడిగాలి చక్రంబు నలజడదరి శూలము పిరంగి వెలినక్క సాలువంబు
కాళరాత్ర్యంతకుడు పందెగాండ్ర మెచ్చులనెడు పేరుల పుంజుల గొని మొగించి (తృతీయా-213,215)

ఇవే కాక పర్వతములు, చెట్లు పేర్లు చాలా చెప్పాడు. వశీకరణ మంత్రప్రయోగములలో దేవతలు, వాటిలో మోహినీ మంత్రంతో చేసే ప్రయోగ విధానం కూడా వివరంగా చెప్పాడు. ముంగిట పులిజూదం గీయబడిన రచ్చబండ, పంచతిన్నెల చాలు పట్టెలు,ముమ్మూల గూండ్లు, పందిరి కోళ్ళ గూడులు, లేగ కదుపు దొడ్డి, పసుల మేపు, మంగలము, దాలి, తోలు ఇవన్నీ ఎంతో అందంగా అమరిన ఇల్లు రైతుదని (చతుర్థాశ్వాసం-124) వర్ణించాడు.బంగారులు, తీగల గంగాజలములు, కస్తూరి నిగరాలు, నాగమల్లెలు,రామబాణాలు, శ్రీ రంగాలు, అలుగురాజనాలు,సంపంగి పూవడ్లు, పులుగోళ్ళ వంకెలు (చతుర్థాశ్వాసం-128) ఇలా 100 రకాలకు పైగా ధాన్యాల పేర్లు చెప్పాడు.ఇంకా కాయల పేర్లు, పడవలు, జలచరా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ల పేర్లు, తీర్థ, క్షేత్రముల పేర్లు 108 తిరుపతుల పేర్లు, కుండలలో రకాలు, గడ్డిలో రకాలు, గాలివానలు, నృత్యగాన సంబంధి గతులు, రాగాలు, స్త్రీవశీకరణ ఔషధాలు, విదేశాల నుండి దిగుమతి అయ్యే వస్తువులు ఇలా సమస్తమైన విషయాలను ఈ కావ్యంలో నింపి తెలుగు వారి విజ్ఞాన సర్వస్వమా అన్నట్లు రచించాడు.మన ప్రాచీన విజ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందజేయాలనే కవి సంకల్పాన్ని ఆచరించడమే ప్రస్తుతం మనందరి కర్తవ్యం.

ఆధార గ్రంథాలు

1 తెలుగు సాహిత్య చరిత్ర, పంచమభాగము- ఆచార్యకొర్లపాటి శ్రీరామమూర్తి-1998.
2. శబ్దరత్నాకరం-బహుజనపల్లి సీతారామాచార్యులు-ఆసియన్ ఎడ్యుకేషనల్ సర్వీస్-1996
3. సమగ్ర ఆంధ్ర సాహిత్యం, రెండవ సంపుటి-ఆరుద్ర-తెలుగుఅకాడమీ-2012.
4. హంసవింశతి- అయ్యలరాజు నారాయణామాత్యుడు-ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ-1972.

భారతీయ జ్ఞానపరంపర - పోతన భాగవతం - ఒక పరిశీలన

డా. కమ్ముల రవి గంగాధర శేషుకుమార్
MA (Telugu), MA (English), M.Com, M.J.M.C, B.Ed, NET, M.Phil, (Gold Medal) Ph.D
తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పామర్రు, కృష్ణా జిల్లా.
చరవాణి : 9494055776

"భారతీయ జ్ఞానపరంపర"లో అష్టాదశపురాణాల స్థానం విశేషమైనది. అష్టాదశ పురాణాల్లో భాగవతం, అందులోనూ ఎ ోతనగారి భాగవతం మహోన్నతమైనది. పండితులనుంచి పామరులవరకూ, ఆబాలగోపాలాన్ని అలరించి, ఆలోచింపచేసే విధంగా రూపుదిద్దుకుంది. భాగవత సందేశం భారతీయులకే కాకుండా ప్రపంచంలోని ప్రతి మానవునికి స్ఫూర్తిదాయకమైనది. ధర్మాచరణ, ధర్మసంస్థాపన సమస్త విశ్వానికి ఎంత ఆవశ్యకమో తెలియజెప్పిన గ్రంథం భాగవతం. పురాణాలు మిత్రసమ్మతాలు. మిత్రునివలే మార్గనిర్దేశం చేస్తాయి. అందులోనూ పోతనగారి కవితామాధుర్యం, భావసౌందర్యం భాగవతానికి శాశ్వతత్వాన్ని కల్గించాయి. తరాలు మారినా యుగాలు మారినా భాగవతంలోని ప్రతి భక్తుని వృత్తాంతం వ్యక్తి జీవన వికాసానికి తోడ్పడేదిగా ఉంటుంది. వాటిలో స్త్రీమూర్తుల వృత్తాంతాల నేపథ్యం, భారతీయ సంస్కృతీసంప్రదాయాలకు జీవగర్రలుగా భాసిల్లుతాయి. ఆదర్శ మాతృమూర్తి ఎలా ఉండాలో నారదుని తల్లి వృత్తాంతం తెలియజేస్తే, ఆదర్శగృహిణిగా, ఉత్తమ ఇల్లాలిగా మానవాళికి స్ఫూర్తినిచ్చేలా భాగవతంలోని 'సీత' వృత్తాంతం తెలియజేస్తుంది. ఈ పరిశోధనా వ్యాసంలో భాగవతంలోని రెండు పాత్రలకు సంబంధించిన పూర్వాపరాలూ, సందేశబోధలూ పరామర్శించడం జరిగింది.

పోతన భాగవతంలో నారదుని పూర్వ జన్మవృత్తాంత వివరణలో భాగంగా అభివర్ణింపబడిన నారదుని తల్లి పాత మమతానురాగాలకు ప్రతీకగా నిలిచింది. తాను వేదవాదుల ఇంట్లో దాసిగా పనిచేస్తూనే, పసిబాలుడైన నారదుణ్ణి వినయ, విధేయతలకు మారుపేరుగా మలచింది. నారదుని పెద్దలపట్ల గౌరవం, భక్తి కలిగి ఉండేలా తీర్చిదిద్దింది. చిన్నవయస్సులోను బరువూ, బాధ్యతలపట్ల అవగాహన కల్గించింది. తన భావాలూ సుగుణాల కనుగుణంగా తన బిడ్డను క్రమశిక్ష

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ణతో పెరిగేలా ముందు నుంచీ వ్యవహరించింది. సజ్జన సాంగత్యంలోని గొప్పతనాన్ని తెలియజెప్పి, వారి సేవలో తరించడమే వ్యక్తి వికాసానికి తరుణోపాయమని బోధించింది. అలా తల్లి బోధనలే నారదునికి తల్లి మరణానంతరం దీవెనల్లా పనిచేశాయి. చివరికి ఈశ్వర జ్ఞానాసక్తునిగా మారేలా చేశాయి. తదుపరి జన్మలో సాక్షాత్తూ శ్రీహరి భక్తునిగా, నారదునిగా జన్మించి, తరించేందుకు దోహదపడ్డాయి.

ఒక వ్యక్తి జీవితంలో తల్లి ప్రభావం ఎంత కీలకమైనదో నారదుని తల్లి వృత్తాంతం తెలియజేస్తుంది. తల్లికి తగ్గ తనయునిగా నారదుడు నడుచుకోవడం, తల్లి చెప్పినమాట వినడం, చెయ్యడం వంటివి నారదుని జీవన పురోగమనానికి పునాదిలా ఉపకరించాయి. ఆటపాటలు నేర్చాల్సిన వయసులో, పెద్దలు చెప్పిన పనులను తన పాటవం మేరకు నేర్పుగా చెయ్యడం నేర్చుకున్నాడు. వానాకాలం వచ్చిందంటే ఆ నాలుగు నెలలూ యోగిజనుల సేవల నిమిత్తం వారితోపాటు ఒకచోట నివాసముండేవాడు. ఉచితరీతిలో పరిచర్యలొనరించేవాడు. వారివద్ద లభించిన దానినే మహాప్రసాదంగా భావించి భుజించేవాడు. **"వానకెండకు నోడన్ ముంగల నిలుతును నియతిని, వెంగలి క్రియజనుడు నురు వివేకము తోడన్"** (1-105) అన్నట్లుగా వానాకాల, శరత్కాలాల రోజులలో సాగించిన సేవాదుల ఫలితంగా బాలనారదునికి సజ్జనసాంగత్యం ప్రాప్తించేలా దోహదపడింది.

బాలనారదునికి లభించిన సజ్జన సాంగత్యము సామాన్య విషయమేమీ కాదు. నారదుని నమ్రత, విధేయత, సేవావధురీణత లాంటి సుగుణాలే సజ్జన సాంగత్యాన్ని పొందేలా చేశాయి. **"వారల్ కృష్ణచరిత్రముల్ చదువఁగా వర్ణింపఁగా బాఁడఁగా నారావంబు సుధారస ప్రతిమమై"** (1-107) ఆ నారదునిలో హరిభక్తిపట్ల ఆసక్తుడయ్యేలా చేశాయి. వీనుల విందైన శ్రీహరి మహిమల విశేషాలతో నారదహృదయం పరవశించేలా చెయ్యడంతో తత్ఫలితంగా నారదునిలో అచంచల భక్తి సంభవించింది. శ్రీహరి ఆరాధన ప్రారంభమయ్యింది. ఆ విధంగా **"అపచారంబులు లేక నిత్యపరిచర్యా భక్తియుక్తుండనై చపలత్వంబును మాని గొలువఁగా సంప్రీతులై వారు నిష్కపటత్వంబున దేవవత్సలతోఁ కారుణ్య సంయుక్తులై యుపదేశించిరి నాకు నేశ్వరరహస్యోదార విజ్ఞానమున్"** (1-109) అని నారదుడు వ్యాసునికి చెప్పిన మాటల ద్వారా నారదుడు ఈశ్వరజ్ఞానం పొందడం వెనుక వృత్తాంతమంతా వర్ణింపబడింది.

నారదుని తల్లి ఆకస్మిక మరణం కూడా నారదుణ్ణి బంధవిముక్తునిగా, ఆముష్మిక మార్గాన్వేషిగా మారేందుకు కారణమయ్యింది. రాత్రివేళ ఆవుపాలు పిదికి, తేవడానికి వెళ్ళినపుడు పాముకాటుతో మరణించినా, నారదుని తల్లి నారదునిలో ఆజన్మాంతం స్ఫూర్తిగా నిలిచింది. అందుకే **"ఈశ్వరనియందు సమర్పితంబయిన కర్మంబు తాపత్రయంబు మానుపనౌషదంబగు"** (1-110) నని తెలుసుకొనేలా చేసింది. **"కాలక్రమంబున సుఖదుఃఖంబులు ప్రాప్తంబులయినను హరిసేవ విడువందగదు"** (1-101) అని గ్రహించి, పరిపూర్ణంగా విష్ణుచరణ ధ్యానాసక్తితో దైవసాక్షాత్కారం పొందేలా చేసింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పోతన భాగవతంలో సీతాదేవి పాత్ర రెండు స్కంధాలలోనే కన్పిస్తుంది. ద్వితీయ స్కంధంలో (విష్ణువు ధరించిన అవతారాల పరిచయంలో భాగంగా) రామావతార వర్ణన సందర్భంగా 18 పద్యగద్యాలలో వర్ణించబడింది. అలాగే తొమ్మిదో స్కంధంలో శ్రీరాముని వృత్తాంతం సుమారు పంద గద్య, పద్యాలలోనే వర్ణింపబడింది. ఈ రెండు సందర్భాలలో సీతాదేవి పాత్రచిత్రణ కన్పిస్తుంది. అయితే రెండో సందర్భంలోని శ్రీరాముని వృత్తాంతంలో సీతాదేవికి ఎక్కడా సంభాషణలు లేవు. సంభాషణలు లేకుండానే సీతాదేవిలోని సర్వసుగుణాలూ ఆదర్శవంతంగా ప్రకటితమయ్యేలా వర్ణింపబడ్డాయి.

శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చి, పట్టాభిషిక్తుడయ్యి, రాజ్యాన్ని పాలించిన కాలం భాగవతంలో ప్రత్యేకంగా వర్ణింపబడింది. సప్తసముద్రాలు, అష్టదిక్పాలకులనుంచి, సూర్యచంద్రులనుంచి, భూమికి, భూభారాన్ని వహించే ఆదిశేషునికీ, కూర్మమూర్తికే భారం తగ్గి బెంగపోయిందనీ, వర్ణించడం రామరాజ్య వైభవానికి, విశిష్టతకు నిదర్శనం. క్రింది పద్యం దీనికి మరింత సాక్షీభూతంగా నిలుస్తుంది.

క॥ తండ్రిక్రియ రామచంద్రుఁడు, దండ్రుల మఱిపించి ప్రజలఁ దా రక్షింపన్
దండ్రుల నందఱు మఱచిరి, తండ్రిగదా రామచంద్రధరణిపుఁ డనుచున్ (9-336)

అంతే కాకుండా **"మఱియు, నా రామచంద్రుండు రాజర్షిచరితుండును, నిజధర్మనిరతుండును, నేకపత్నీవ్రతుండును, సర్వ లోక సమ్మతుండును నగుచు, ధర్మవిరోధంబు గాకుండఁ గోరికలనుభవించుచుఁ ద్రేతాయుగంబైనఁ గృతయుగధర్మంబు గావించుచు, బాలమరణంబు మొదలగు నరిష్టంబులు ప్రజలకుఁ గలుగకుండ రాజ్యంబు సేయుచుండె"**నని (9-37వ) అల్పాక్షరాలతో అనల్పార్థాన్ని స్ఫురించేలా శ్రీరాముని పాలనాఘనత ఆవిష్కరింపబడింది. క్రింది పద్యంలో ఆదర్శగృహిణిగా, ఉత్తమ భార్యగా సీత నిలిచిన విధానం గురించిన వర్ణనా నైపుణ్యానికి క్రింది పద్యం మచ్చుతునకలా నిలుస్తుంది.

అ॥ సిగ్గు వడుట గల్గి సింగారమును గల్గి, భక్తి గల్గి, చాల భయము గల్గి
నయముఁ బ్రియముఁ గల్గి, నరనాథు చిత్తంబు, సీత దనకు వశము చేసికొనియె (9-338)

శ్రీరాముడు అనేక యజ్ఞయాగాదులు, దానధర్మాలు చేస్తూ పాలించినట్లు చెప్తూ **"భగవంతుడగు రామభద్రుండు ప్రీతితో దేవోత్తముని సర్వదేవమయునిఁ దనుఁ దాన గూర్చి యధ్వరములు సేసెను"** (9-342) అని పేర్కొనడం ద్వారా శ్రీరాముని పాలనా గొప్పతనాన్ని చాటినట్లయింది. **'ఆ రాముని వితరణంబు పొండవోత్తమ! ఏమని పలుకవచ్చు?"** (9-342) అని పరీక్షిత్‌తో శుకమహర్షి చెప్పినట్లుగా ప్రకటించడంద్వారా శ్రీరాముని దాననిరతి వెల్లడిచేయబడింది. వాల్మీకి ఆశ్రమములో పెరిగిన లవకుశులు శ్రీరాముని ముందర చేసిన అద్భుత రామకథాగానం అనంతరం వాల్మీకి మహర్షి సీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తను స్వయంగా వెంట బెట్టుకొని శ్రీరామునివద్దకు వచ్చి పలికిన పలుకులు సీతాదేవి గొప్పతనాన్ని, ఘనతను తెలియజే సాయి.

అ॥ సీత శుద్ధురాలు, చిత్తవాక్కర్మంబు లందు సత్యమూర్తి యమల చరిత
పుణ్యసాధ్వి విడువఁ బోలదు చేకొను, రవికులాబ్ధి చంద్ర! రామచంద్ర" (9-355)

అయితే సీతారాముల అవతారాలు చిరకాలం ఆనందంగా జీవించుటకోసం కాదు. వారి అవతారంలోని దివ్య ఆశయం దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, ధర్మ ప్రతిష్టాపన మరియు ముఖ్యంగా చెప్పాలంటే ఆదర్శ జీవన విధాన సాధనా, నమూనా ప్రతిస్థాపన మాత్రమే అని ప్రకటితమౌతోంది.

ముగింపు :

"భాగవతం అనే బంగారు ఖనిజాన్ని వ్యాసుడు సర్వదేవ ఇతిహాసాలలోనుండి బయటకు తీసి సాహిత్య లోకానికి అందిస్తే పోతన అనే స్వర్ణకారుడు భక్తి, వేదాంతాలనే వివిధ మణులు సేకరించి, అందమయిన కంఠాభరణాన్ని ఆంధ్ర సరస్వతీమతల్లికి అందంగా అలంకరించాడు." అన్న పి.వి.మురళీకృష్ణగారి 'భాగవతానుశీలన' వ్యాసంలోని మాటలు అక్షరసత్యాలు. భారతీయ జ్ఞానపరంపరలో ఏ గ్రంథాన్ని చూసినా లోకా సమస్తా సుఖినోభవన్తు" అనే సందేశం అంతర్లీనంగా ప్రస్ఫుటమౌతూనే ఉంటుంది. 'విశ్వశాంతి'ని విశ్వమంతా సుస్థిరంగా నెలకొల్పాలనే "విశ్వగురు" పాత్రని నిర్వహించడంలో భారతదేశం తిరుగులేని మార్గదర్శిగా వ్యవహరిస్తోంది. ప్రాచీన మహర్షులు, వేదవేదుల దగ్గరనుంచి, జాతిపిత గాంధీజీ వరకూ అనుసరింపబడిన శాంతి, అహింస సిద్ధాంతాలు కూడా భారతీయ జ్ఞానపరంపర లోనివే. ఈ వ్యాసంలోని సీత వృత్తాంతం, నారదుని తల్లి వృత్తాంతం కూడా భారతీయులకే కాకుండా, సమస్త ప్రపంచ దేశాలవారికీ కలకాలం ఆదర్శప్రాయంగా నిలుస్తాయి. నారదుని తల్లి పాత్ర తన కుమారుణ్ణి ఈశ్వరజ్ఞానాసక్తునిగా, శుద్ధ సాత్వికుడైన హరిభక్తునిగా తీర్చిదిద్దిన మాతృమూర్తిగా నిలుస్తుంది. అలాగే శ్రమలోని సౌందర్యాన్ని, సేవలోని ఆనందాన్ని, పనిలో దైవాన్ని చూసుకోవాలని తెలియజెప్పింది. భారతీయ జ్ఞానపరంపరలో భాగమైన ప్రాచీన సాహిత్యంలో ఇలాంటి ప్రబోధాత్మకమన ఆదర్శమూర్తుల ఇతివృత్తాలు తరతరాలకూ తిరుగులేని జ్ఞానదీపాల్లా మానవాళికి వెలుగులు నింపుతాయి. ఆదర్శ ఇల్లాలుగా, తల్లిగా సీతాదేవి వృత్తాంతం భారతీయ జ్ఞానపరంపరలోని భారతీయ ప్రాచీన సాహిత్యం ఔన్నత్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

ఆధార గ్రంథాలు :

1) UGC వారి భారతీయ జ్ఞాన పరంపర డ్రాఫ్ట్ (అంతర్జాలం)
2) ఆంధ్ర మహా భాగవతం - పోతన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

3) పోతన గారి వైచిత్రి – ఆచార్య కేతవరపు రామ కోటి శాస్త్రి

4) పురాణ నామ కోశమ్ – డా!! బూదరాజు రాధాకృష్ణ

5) శ్రీమద్ భాగవతం – వేద వ్యాస మహర్షి

6) ఆంధ్ర సాహిత్య చరిత్ర – పింగళి లక్ష్మి కాంతం

– – –

గురుపరంపరా స్రవంతి ...జ్ఞాన దీపంనుండి జ్ఞాన దీపం వరకు...

బొడ్డపాటి చంద్రశేఖర మాధవరావు

అంగ్లో పన్యాసకులు

భారతీయ జ్ఞానవాహినికి మూలం ఏదని ప్రశ్నిస్తే—అది "గురు–శిష్య పరంపర" అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అది ఒక జ్ఞానధార. వేదాలనుండి వాగ్గేయకారుల వరకూ, ఆశ్రమవాటికల నుండి ఆధునిక విద్యాసంస్థల వరకూ, జ్ఞానం ఒక చిరంతన స్రవంతిలా ప్రవహించింది . ప్రవహిస్తూ ఉంటుంది. ఇది ఓ అనంత జ్ఞానసాగరమవుతుంది. మహాకావ్యసృష్టికి ఎందరో మహర్షులు , తెలుగు సాహితీ సృజనకు ఎందరో రచయితలు కృషి చేసారు.వారిని సంఖ్యామాత్రంగా చూడటం దాని లోతును తగ్గించినట్లే. ఆ సాహిత్య ప్రవాహం వెనుక పనిచేసిన ముఖ్యమైన శక్తి గురుపరంపర. ఇది గురువుల పేర్ల పరంపర కాదు; ఆధ్యాత్మిక, తాత్త్విక , వేదాంత ఆలోచనల, విలువల, దృష్టికోణాల పరంపర. భారతీయ సాంస్కృతిక పరిణామంలో గురువు సమాజానికి నైతిక కేంద్రంగా, శిష్యునికి జీవన మార్గదర్శిగా అవతరించాడు. అలా ఆతణ్ణే కాక, జాతినీ ఉద్ధరించాడు. గురువు శిష్యునికి పాఠాలు మాత్రమే చెప్పలేదు; తన ఆచరణాబద్ధమైన తన జీవన విధానం నుండి, ధర్మవర్తనను, ఉత్తమ వ్యక్తిత్వాన్ని శిష్యుడు అలవరచుకునేలా చేసాడు. జీవితాన్ని త ఎలా జీవించాలో నేర్పాడు. అతనిలో మానవీయ లక్షణాలను పెంపొందించాడు. ఈ సంస్కార, జ్ఞాన పరంపరే మహాకావ్యాల పాత్రల నిర్మాణానికి పునాది. శిష్యుని జీవితాన్ని మలిచేమహాశిల్పులు. నవీనకాలంలో విద్యావేత్తలు , తత్త్వవేత్తలు, సాహిత్యకారులు గురువును నైతిక దీపధారిగా , జాతి నిర్మాణశీలిగా పునర్నిర్వచించారు. ఈ నేపథ్యంలో తెలుగు సాహిత్యంలో గురువు ఎలా ఆవిష్కృతమయ్యాడో, గురుపరంపర ఎలా విలువల పరంపరగా కొనసాగిందో విశ్లేషించడం ఈ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వ్యాస ముఖ్యోద్దేశము.భారతీయ జ్ఞానపరంపర వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ మహాభారతాది కావ్యాలు, గేయ,కథ, నవల, నాటక, ప్రవచన పిల్లకాలువలుగా సాగి ఆనంతమైంది. వాటిలో గలగలలు విందాం.

1.ఉపనిషత్తులు :

1.1 ఉపనిషత్తులు అన్నీ గురుబోధనలే. ఆ పరంపరను ఎంత ఉన్నతంగా నిర్వచించాయో చెప్పే తైత్తరీయ ఉపనిషత్తులోని ఈ ప్రసిద్ధ శాంతి మంత్రం చెపుతుంది.

ఓం సహనావవతు |
సహనౌ భునక్తు |
సహ వీర్యం కరవావహై |
తేజస్వినా వధీతమస్తు మా విద్విషావహై ||
ఓం శాంతిః శాంతిః శాంతిః ||

ఈమంత్రం భారతీయ విద్యాభ్యాసం/విద్యార్జన లోని విశిష్టతను, గురువు ఔన్నత్యాన్ని చెపుతూనే, శిష్యుని పాత్రని, ప్రాధాన్యతనూ ఎంతో గొప్పగా చిత్రిస్తుంది. గురుశిష్యుల మధ్య ఉండవలసిన సంబంధ బాంధవ్యాలు ఎంత స్నేహపూరితంగా వుండాలో చూపుతుంది. దీనితోపాటు ఆ బంధం మధ్య పవిత్రత , పరస్పర గౌరవభావం కూడా ఉండాలని విదితం చేస్తుంది. ఈ మంత్రం జ్ఞానాన్ని గురువు నుండి శిష్యుడు ; మళ్ళీ ఆ అనుయాయి నుండి ఆచార్యుడు కలసి, ఇరువురు జ్ఞానాన్ని పంచుకునే ఉమ్మడి భాగస్వామ్యాన్ని చెపుతుంది. గొప్ప జ్ఞానతృష్ణకు నిదర్శనం. అ క్రమంలో ఒకరి పట్ల మరొకరు అసూయ, ద్వేషాలు లేకుండా ఉండాలి. " ఇలా మనమిద్దరం కలసి ప్రార్థిస్తూ, మనం విద్యను అభ్యసిస్తూ, జ్ఞానాన్ని పంచుకుంటూ, జ్ఞానధారను పెంపొందిద్దాం." అన్న భావన ఈ మంత్ర అక్షరక్షారాన అంతర్వాహినిగా సాగుతుంది.

తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్
సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్ ॥
— ముండకోపనిషత్ 1.2.12.

పరమతత్త్వాన్ని లేదా బ్రహ్మజ్ఞానాన్ని పొందటానికి విద్యార్థి శ్రోత్రియుడు,బ్రహ్మనిష్ఠుడైన గురువును ఆశ్రయించాలి. ఇది గురువు నిష్ఠాగరిష్టతని, జ్ఞానశక్తిని, ఆయన ప్రామాణికతను చెపుతుంది. అంతేకాదు.శిష్యుడు ఎంత శ్రద్ధాభక్తులతో జ్ఞానార్జన చేయాలో ఉపదేశిస్తుంది.

2.మహాకావ్యాలు :

2.1. రామాయణం :

రామాయణ మహాభారత కావ్యాలు భారతీయ సంస్కృతికి రెండు ప్రధాన మూలస్తంభాలు. వీటిలో గురువుల చిత్రీకరణ ఎలా ఉందో చూద్దాం. వాల్మీకి మహర్షి విరచితమై, లవకుశుల మధురగానంతో శ్రోతలను పరవశులను చేసిన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రఘువంశ రాజు శ్రీరామకథ. మహావిష్ణువు అవతార రూపకథ. మానవుడు మాననీయుడై, మహాపురుషుడు ఎలా కావచ్చో చెప్పిన కమనీయ కథ. ఆ తపోధనుడు ఆచార్యులను ఎంత అద్భుతంగా రూపకల్పన చేసారో చూడండి.

*వశిష్ఠుడు : రఘువంశానికి...ముఖ్యంగా దశరథ శ్రీరాములకు రాజగురువు. ఇరువురికీ జ్ఞానబోధ, ఆత్మ ప్రబోదం, మార్గనిర్దేశం చేశారు. యాగరక్షణ నెపంతో విశ్వామిత్ర మహర్షి రామ లక్ష్మణులను తనతో తీసుకువెళ్ళి గొప్ప అస్త్రవిద్యలు నేర్పుతాడు. ఇది రామావతార లక్ష్యానికి , రావణ సంహారానికి ఎంతో అవశ్యకం. శ్రీరామునిలో ఏర్పడిన నిర్వేదాన్ని, వైరాగ్యాన్ని చూసి, వశిష్ఠుడు ఆత్మ విచారణ తత్వాన్ని గురించి బోధిస్తాడు. అదే యోగవాసిష్ఠ మహా గ్రంథం.

**యోగ వాసిష్ఠ సారం : యోగ వాసిష్ఠం.. దీనికే వశిష్ఠ గీత, అఖండ రామాయణం, జ్ఞాన వాసిష్ఠం , మహా రామాయణం మొదలైన పేర్లు ఉన్నాయి. ఇది ఒక ఆత్మ జ్ఞాన గ్రంధం. వాల్మీకి,రామాయణాన్ని 24000శ్లోకాలలో రచించాడు. యోగ వాశిష్టాన్ని 32000 శ్లోకాలలో రచించాడు. రామాయణంలో కనిపించని, రామకథకే చెందిన గ్రంధం యోగ వాసిష్ఠం. శ్రీరాముని పాత్ర ద్వారా తరతరాలకు ఆధ్యాత్మిక జ్ఞానసంపదను యోగవాశిష్ఠం అందిస్తుంది.యోగ వాసిష్టం వైరాగ్య, ముముక్షు, వ్యావహార, ఉత్పత్తి, స్థితి, ఉపశమ, నిర్వాణ అనే ఏడు ప్రకరణాలతో కూడిన అద్వైత వేదాంత సారం.ఇది గురు బోధ, స్వానుభవం, శాస్త్రాధ్యయనం వంటి విషయాల ప్రాధాన్యతను వివరిస్తుంది. సృష్టి, మనసు, సూక్ష్మ శరీరం, పరమాత్మ, జీవుడు, మాయ, తృష్ణ వంటి విషయాలను లోతుగా విశదీకరిస్తుంది యోగ వాసిష్టం. శ్రీరామ లక్ష్మణులు, భరత శత్రుఘ్నులు కులగురువు వశిష్ఠుని వద్ద విద్యాభ్యాసం పూర్తి చేసారు. శ్రీరాముడు తండ్రి ఆజ్ఞతో సోదరులను తీసుకొని తీర్థయాత్రలకు వెళ్ళాడు. అనేక పుణ్యక్షేత్రాలు దర్శించాడు.అయోధ్యకు వచ్చాడు. అప్పటినుంచి రామునిలో ఒక గొప్ప మార్పు. వయసు కు మించిన పరిణతి!ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉంటాడు. తండ్రి అడిగినా ఏమీ చెప్పేవాడు కాదు. దీనికేమైనా ఉత్కృష్ట మైన కారణం ఉంటుందన్నాడు వసిష్ఠుడు. అప్పుడే విశ్వామిత్రుడు వచ్చి యాగరక్షణ కు రాముని పంపమని అడుగుతాడు. దశరథుడు రాముని విడిచి ఉండలేనంటాడు. రాముడు ఇంకా చిన్నవాడు రాక్షసులను ఎదుర్కోలేడు అని భయపడతాడు. వసిష్ఠుడు నచ్చజెప్పి రాముని పంపటం వల్ల అంతా శుభమే జరుగుతుందని చెప్పి, దశరథుని ఒప్పిస్తాడు. దశరథుడు రాముని పిలిపిస్తాడు. విశ్వామిత్రుడు సభా భవనానికి వచ్చిన శ్రీరాముని మానసిక స్థితి చూసి, నీ మనసులో ఉన్న చింత ఏమిటో చెప్పు, అన్నాడు.

అపుడు శ్రీ రాముడు మహాత్మా!ఈ భయ శోకాల నుండి విడివడే, నా హృదయారణ్యంలో దట్టంగా వ్యాపించిన అజ్ఞానాంధకారాన్ని తొలగించే ఉత్తమ జ్ఞానాన్ని ప్రసాదించండి.ఈ సంసారం లో ఉంటూనే తామరాకు మీద నీటి బొట్టులా ఉండేమార్గం తెలపండి, అని ప్రార్థించాడు. అప్పుడు,విశ్వామిత్రుడు,వశిష్టుని రామునకు జ్ఞాన బోధ చేయవలసిందని కోరాడు. వశిష్ఠుడు శ్రీరాముని నిర్వేదాన్ని, మనో నైరాశ్యాన్ని మటుమాయమయ్యే విధంగా చేసిన బోధ సారమే ఈ యోగ వాశిష్ఠం అనే అద్భుత కావ్యం. ఇక్కడ వశిష్ఠ మహర్షి గొప్ప తత్వ వేత్తగా, మానసికవేత్తగా, జీవనగమన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భాష్యకారుడిగా రూపాకృతి నిచ్చి మనముందు నిలిపారు.యోగ వాసిష్ఠసారం ముముక్షువులకు మోక్ష గ్రంథం. జిజ్ఞాసువులకు ఆధ్యాత్మిక విద్యా సారం. ఆధునిక సమాజానికి సందేశ కావ్యం. యువతరానికి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే నీతి పద్య ముక్తావళి. ఈ శ్లోకయోగావాశిష్ఠ కావ్యాన్ని అనేక మంది తెలుగులో పద్యాలుగాను,చక్కని వచనం లోనూ, వ్యాఖ్యాన సహితంగానూ రచించారు.ఇటీవల కాలంలో సుప్రసిద్ధ కథా రచయిత, శ్రీ పదచిత్ర రామాయణ కర్త శ్రీ విహారి...యోగ వాశిష్ఠసారం...అన్న పేరుతో 405 పద్యాలతో సరళ సుందరంగా, గ్రంధసారాన్ని క్లుప్తం గా రచించారు.. యోగ వాసిష్టం ఒక బృహత్ గ్రంథం. రామాయణం అర్థమైనంత తొందరగా అర్థం కాదు. ఇందులోని విషయం అటువంటిది. మూలంలోని సారాన్నంతా విహారిగారు గొప్పగా తేట చేసారు ఇది మానవాళి కంతటికీ చేసిన బోధ కదూ !

3.మహాభారతం

3.1 మహాభారతం మొత్తం ఒక విస్తృత గురుపరంపర కథనమే.

ద్రోణుడు, కృపాచార్యుడు – యుద్ధ విద్య గురువులు

భీష్ముడు – ధర్మబోధకుడు

కృష్ణుడు – అర్జునుడికి తాత్విక గురువు

భగవద్గీత ఒక యుద్ధోపదేశం కాదు; ఒక గురు–శిష్య సంభాషణ. శ్రీరామునికి వశిష్ఠ, విశ్వామిత్రులు ఎలా గురువులో, శ్రీ కృష్ణునికి సాందీపుడు గురువు. ఆ ముని బలరామ కృష్ణులకు ఎన్నో విద్యలు నేర్పాడు. ఇక్కడ మనం గ్రహించవలసింది భగవంతునికైనా గురువు కావాలన్న సత్యాన్ని జగద్విదితం చేయటం కోసమే. శ్రీ మహావిష్ణువు రామ,కృష్ణావతారాలలో వశిష్ఠ,విశ్వామిత్రులకు, సాందీపని వంటి గురువులకు స్వయంగా శిష్యుడయ్యాడు. వారి ఆశ్రమాలకు వెళ్లి, ఎన్నడూ గురువు ఆజ్ఞను మీరక సామాన్యుల వలె వర్తించారు . భక్తి, శ్రద్ధ, వినయ విధేయతలతో విద్యలు నేర్చుకున్నాడు. అలా చేయటంలో శిష్యుడికి వలసిన గుణాలు చూపాడు.గురువు ప్రాధాన్యతనే కాక శిష్యునిలో జిజ్ఞాసతోపాటు , ఒద్దిక, అంతర్వీక్షణ వంటి లక్షణాలు కూడా ఉండాలని నిరూపణ చేయటం కోసమే.

4.శ్రీమద్భవద్గీత

4.1 భగవద్గీత ఒక యుద్ధోపదేశం కాదు; ఒక గురు–శిష్య సంభాషణ.

శ్రీ కృష్ణుడు అద్భుత గురువు. మార్గదర్శి. గొప్ప మానసిక శాస్త్రవేత్త. మహాభారత కావ్యంలో దాయాదులైన కౌరవ పాండవులు రాజ్యాధికారం కోసం యుద్ధానికి సిద్ధమయారు. పాండవవీరుడైన అర్జునుడి రథసారథి శ్రీకృష్ణుడు. అర్జునుడు ఇరువైపులా పరికించి చూడగా తన బంధువులు, గురువులు, స్నేహితులు చూసి, ఖిన్న్ డై, వైరాగ్యం మనసంతా కమ్మేసింది అతని బుద్ధిని నశింప చేసింది. కర్తవ్యమూఢుడయ్యాడు. అపుడు అతణ్ణి కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తూ చావు పుట్టుకలు , కర్మలు, వాటి ఫలితాలు , ఆత్మ తత్త్వం , జన్మ రాహిత్యం – ఇలా అనేక విశేషాల గురించి చెప్పి అతనిలో ఒక స్థితప్రజ్ఞతను కలిగించాడు.ఇది ధర్మ, కర్మ భక్తిజ్ఞాన యోగాల ద్వారా నిష్కామ కర్మ మరియు మానవ జీవితానికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని బోధిస్తుంది. అలా అర్జునునికి రథసారథిగా ఉన్న శ్రీకృష్ణునికి మధ్య

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జరిగిన సంవాదమే భగవద్గీత. ఓ గొప్ప గురు - శిష్యుల మధ్య సాగిన ఆధ్యాత్మిక, వేదాంత పరమైన సంభాషణం. ఓ గొప్ప జ్ఞానబోధ.

5. శ్లోకాలు :

గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః !!
"ఆచార్యదేవో భవ"

అన్నవి చాలాగొప్ప వాక్యాలు .సమాజంలో గురువు అత్యున్నత స్థానాన్ని చెపుతూ ఆయనను భగవంతుని స్థాయిలో తీసుకెళ్తుంది. గురువును త్రిమూర్తులతో పోలుస్తారు. అంటే ఆ ముగ్గురి తత్వాలను పుణికి పుచ్చుకున్నవాడు. గురువు బ్రహ్మ ఈ జగత్తును సృష్టిస్తే, గురువు జ్ఞాన సృష్టిని చేస్తాడు.విష్ణువులా దాన్ని సంరక్షి స్తాడు. మహేశ్వరుడిలా గురువు అజ్ఞానాన్ని, అహంకారాన్ని లయం చేస్తాడు. వెరసి, గురువు సమస్తానికి మూలమైన పరబ్రహ్మ స్వరూపుడు.అలాంటి గురువుకు నమస్కరిస్తు
న్నాను. ఈ శ్లోకాలలోని ఉన్న గొప్ప భావనను చూసారుగా! అందుకే భారతీయ సంస్కృతిలో గురుపూర్ణిమ ఒక ఆధ్యాత్మికోత్సవంగా జరుపుకుంటాం..

6.తెలుగు సాహిత్యం : తెలుగు సాహిత్యం కూడా ఈ పరంపరను గౌరవించింది. ప్రౌది చేసింది.పోతన తన భాగవతంలో "పలికెడిది భాగవతమట, పలికించెడివాడు రామభద్రుడట" అని చెప్పినప్పుడు, కవి తనను కేవలం వాహకుడిగా మాత్రమే భావిస్తాడు. ఇక్కడ అంతర్యామి గురుత్వమే రచనకు మూలం. కవి స్వీయ ప్రతిభను గురుకృపగా స్వీకరిస్తాడు. ఇది జ్ఞాన పరంపరలో వినయానికి ఉదాహరణ.అది చైతన్యప్రకాశం. వేమన దృష్టిలో గురువు మనస్సులోని అజ్ఞానాంధకారాన్ని తొలగించే దీపశిఖ. ఈ విధంగా వేదం నుండి వేమన వరకూ ఒకే సూత్రం స్పష్టమవుతుంది—జ్ఞానం అనేది వ్యక్తిగత ఆస్తి కాదు; అది పరంపరగా ప్రసాదింపబడే పవిత్ర ధార. ఒక గురువు తన శిష్యునికి అందిస్తాడు; ఆ శిష్యుడు గురువై మరొకరికి అందిస్తాడు. ఈ నిరంతర గమనమే అవిచ్ఛిన్న జ్ఞాన పరంపర. ఇందులో వ్యక్తులు మారుతారు; విలువలు నిలుస్తాయి. కాలం మారుతుంది; జ్ఞానం నిలిచిపోతుంది. అదే సత్యం.

**.బుద్ధుని బోధ సుధ

శ్రీ పానుగంటి లక్ష్మీ నరసింహం రచించిన "బుద్ధుని బోధసుధ" ఒక ప్రసిద్ధ తాత్విక నాటకం. దీనిలో గౌతమ బుద్ధుని జీవితం ఆయన బోధనల సారానికి చక్కని నాటకీకరణ. జీవన దుఃఖం, అనిత్యత, కరుణ, మధ్యమ మార్గం వంటి భావాలను నాటకరూపంలో ఆవిష్కరించిన కృతి.

3.సౌందర నందనం పింగళి కాటూరి జంట కవులుగా ప్రసిద్ధులైన పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావులు తెలుగులో వ్రాసిన అత్యుత్తమ పద్యకావ్యము - సౌందరనందము. అశ్వఘోషుడి సంస్కృత నాటకానికి తెలుగు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అనుస్పజన ఈ సౌందరనందం. ఇరవయ్యోశతాబ్దపు ఆంధ్ర మహాకావ్యాలలో సౌందర నందనము ఒకటి. సౌందర నందములో ప్రధాన పాత్రలు మూడే - బుద్ధ భగవానుడు, నందుడు, సుందరి. జ్ఞానబోధ చేసిన బుద్ధుని ప్రశంసతో కావ్యం మొదలవుతుంది. బుద్ధుని జయకారంతో ముగుస్తుంది. ఇందులో బుద్ధభగవానుని మూడు బోధలల వివరణ ఉంటుంది.

4.రామకృష్ణ,వివేకానందులు గొప్ప గురుశిష్యులుగా భాసిల్లారు.ఆధునికయుగంలోసాంకేతికమార్పులు వచ్చినా, గురుత్వం యొక్క అంతరార్థం మారలేదు. పాఠ్యపుస్తకాలు పెరిగినా, ప్రేరణ ఇచ్చే వ్యక్తిత్వం అవసరమే. జ్ఞానాన్ని సమాచారంగా మార్చడం సులభం; కానీ సమాచారాన్ని జ్ఞానంగా, జ్ఞానాన్ని ప్రజ్ఞగా మలచేది గురువే. అందుకే గురు-శిష్య సంబంధం కేవలం విద్యా వ్యవస్థ కాదు; అది సంస్కృతి సంరక్షణ.ఆధునిక కాలానికి వస్తే డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప గురువుగా, తత్త్వ వేత్తగా, వేదాంతిగా విశ్వవిఖ్యాతులయ్యారు. రామకృష్ణ పరమమహంస, స్వామి వివేకానంద, రాధాకృష్ణ...ఇత్యాది గురువుల గురించి నాటకాలు వచ్చాయి.

అవిచ్చిన్న జ్ఞాన పరంపర మనకు చెబుతున్న సందేశం ఒకటే—జ్ఞానం ప్రవహించాలి. అది ఒకరి నుండి మరొకరు, వారినుండి ఇంకొకరు అందుకోవాలి. కాకుంటే జగత్తు సూన్యమవుతుంది. సంస్కృతి నిశ్చేష్టమవుతుంది. గురువు ఆ ప్రవాహానికి మూలస్రోతస్సు; శిష్యుడు ఆ ప్రవాహానికి మార్గం. ఈ ఇద్దరి మధ్య ఏర్పడే విశ్వాసబంధమే భారతీయఆత్మను యుగయుగాలుగా నిలబెట్టింది. నిలబెడుతోంది.

కాబట్టి గురుత్వం అనేది వ్యక్తిపూజ కాదు; అది జ్ఞానపూజ. వాగ్దేవి పలుకుల ప్రసాదం. జ్ఞాన పరంపర అనేది కేవలం వారసత్వం కాదు; అది విధి. బాధ్యత. మనం అందుకున్న జ్ఞానాన్ని మరొకరికి అందించినప్పుడే ఆ పరంపర అప్రతిహతంగా సాగుతుంది. సుస్థిరమై నిలుస్తుంది. భారతీయ సంస్కృతికి జీవనాధారం; అదే మన ఆత్మకు అమృతధార.తెలుగు సాహిత్యంలో గురువు ఒక వ్యక్తి కాదు; ఒక భావప్రవాహం.ఆ భావప్రవాహమే గురుపరంపర.

గురువు లేకుండా జ్ఞానం దశ, దిశ నిర్దేశకత్వాన్ని కోల్పోతుంది . గురు జ్ఞానబోధ ఒక ఉన్మేషం, జాగృతి, ఆత్మవికాస చింతనామృతం. **కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు తమ గురువు శ్రీ చెళ్లపిళ్ల వారి గురుత్వాన్ని ప్రస్తుతిస్తూ చెప్పిన పద్యం ఆస్వాదించండి.**

"తనయెదయెల్లమెత్తన
కృతప్రతిపద్యము నంతకంటె మెత్తన
తన శిష్యులన్న యెడదంగల ప్రేముడి చెప్పలేనిమెత్తన.....చెళ్లపిళ్ల గురువంచుచెప్పికొనగా
అదిగొప్ప తెలుంగునాడునన్."

చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి వారు తమ గురువైన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారికి తమ గురుభక్తిని తెలియచేస్తూ వారి శాస్త్రపాండిత్యం, వాక్పటుత్వం గురించి ఇలా ప్రశంసించారు.

"నాకిద్దరే గురువులు — వేదమొకటి,
వాటి మర్మమును బోధించిన శ్రీపాద కృష్ణమూర్తియొకటి."

***"శబ్దశాస్త్రార్ణవమునందు ముత్యముల గోచరింపజేసినవాడు**
కృష్ణమూర్తి కవికుల తిలకుడు."

***సుప్రసిద్ధ భావకవి దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు ఆంగ్ల సాహిత్యంలో తనకు అభిరుచి కలిగించిన తన గురువు రఘుపతి వెంకటరత్నం గారిని ఏ విధంగా పొగిడారో చూడండి.**

ఈ జడజీవితమును పలికించితివి
ఈ అఘపంకమందు
అంభోజముస్ మొల్పజేసితివి.

ముక్తాయింపు :

జ్ఞానప్రవాహ వాహికలై అనంత జ్ఞానసాగరాన్ని నిర్మించే గురుశిష్య పరంపర గురించి ఇంతగా వర్ణించిన నేను, నా గురువులను స్మరించకపోతే క్షంతవ్యుణ్ణి కాలేను. నేను గుడివాడ అక్కినేని నాగేశ్వరావు కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాను.అప్పుడు నన్ను అత్యంత ప్రభావితం చేసిన లెక్చరర్స్... శ్రీయుతులు గోపరాజు సాంబశివరావు, నూతులపాటి రాఘవరావు, చిరుమామిళ్ల సాంబశివరావు, బాలబొమ్మ దుర్గాప్రసాద్. నలుగురు. వారి జ్ఞానసంపద, జ్ఞానతృష్ణ నన్ను సంభ్రమాశ్చర్యానందాలకు లోను చేస్తుండేది.ఆ జ్ఞానానికి వన్నె తెచ్చే వారి నిరడంబరత్వం. విద్యార్థిగా నా అమాయకమైన అపరిపక్వ, ప్రశ్నలకు సహనంతో సమాధానమిచ్చిన సహృదయులు. భాష పట్ల, సాహిత్యం పట్ల నాకొక స్పష్టతనిచ్చి, దృష్టిని ఏర్పచినవారు. దాని ఫలితమే నా అక్షర సృజనకు ప్రేరణ. స్ఫూర్తి.విశేషించి ప్రస్తావించవలసినా వారు నా తెలుగు లెక్చరర్ శ్రీ నూతులపాటి రాఘవరావు. వారు నాకు తెలుగు బోధించారు. అధ్యయన దృష్టి గొప్ప జ్ఞాన భాస్కరుడు. ప్రజ్ఞాశీలి. వారు ఒక మౌలిక చింతకుడు. ఆయన ఆలోచనలు అనుకరణపు నీడలు కావు; స్వయంస్ఫూర్తిగా ఉదయించిన జ్యోతులు. ప్రతి అంశాన్ని కొత్త కోణంలో పరిశీలించే స్వతంత్ర దృష్టి ఆయనకు సహజం. అందుకే ఆయనలో నేను చూసింది ఉపాధ్యాయుని రూపంలో ఆవిష్కృతమైన స్వచింతన శిఖరం.
నన్ను ప్రభావితం చేసిన గురువులు నలుగురు. వారు త్రిమూర్తుల తత్త్వాలకు మాత్రమే పరిమితం కాదు. నాజ్ఞానసముపార్జనకు వలసిన నలుదిక్కుల దిక్సూచులు. శ్రీ నూతులపాటి నా సాహిత్యాభిరుచికి సొబగులు దిద్దారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఒక దశ, దిశా నిర్దేశనం చేసారు. ఓ అధ్యయనదృష్టిని ఏర్పచారు.స్వతంత్రంగా ఆలోచించటం నేర్పారు. విమర్శనా నయనదృష్టిని తేజోవంతం చేసారు. నా ప్రతి రచనారాంభంలో వారిని స్మరించుకోవటమే వారికి నేను ఇవ్వగలిగే గురుదక్షిణ. నా విధి. నా కృతజ్ఞత. రాఘవరావుగారు గురు శిష్యుల గురించి చెప్పిన మాటలు వినండి.

*గురువు శిష్యుణ్ణి మాత్రమే కాదు, అతని ఆలోచనను కూడా ప్రచోదితం చేస్తాడు. ఆలోచనకు దిశను చూపి, నడక నేర్పుతాడు. *ఉత్తమ గురువును కోసం శిష్యుడు ఎలా తహతహలాడతాడో, గురువూ అంతే. తన జ్ఞానధారను ఒడిసిపట్టుకుని భావితరాలకు వారసత్వంగా అందించగల ప్రజ్ఞావంతుడి కోసం ఆయన హృదయం ఎదురుచూస్తుంటుంది. నిరరీక్షిస్తుండే వాడే ఉత్తమగురువు. *ప్రతిభాన్వితుడైన శిష్యుడు జ్ఞానప్రవాహనికి ఎదురీదే సాహసి. అంటే జ్ఞానాన్ని ఆర్జించే క్రమంలో ఎంతటి ప్రతికూలతలైన ఎదుర్కొనే మానసిక సంసిద్ధత ఉండేవాడు. *గురువు క్షేత్రం. శిష్యుడు విత్తు. సారవంతమైన జ్ఞానక్షేత్రంలో విత్తువై ప్రవేశించి, అంకురించి, దినదినాభివృద్ధితో ఫలవృక్షమై జ్ఞానఫలాలను లోకానికి పంచగలిగిన వాడే ఉత్తమ శిష్యుడు; అలాంటి శిష్యుణ్ని రూపుదిద్దిన గురువే పరమగురువు. నూతులపాటి రాఘవరావుగారు — నా పుంభావ సరస్వతి, నా ప్రాతఃస్మరణీయులు. నా జ్ఞానప్రభాతాన్ని మేల్కొలిపిన ఆచార్య భాస్కరులు.

తెలుగు సాహిత్యము - వేదాంతము

డా.జి.అమృతవల్లి తాయారు
అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్.కె.ఎస్.డి.మహిళా కళాశాల
యుజి మరియు పి.జి. (అటానమస్),
తణుకు.

సంక్షిప్త సారాంశము:- సంస్కృత భాగవతానికి తెలుగు అనువాదం బమ్మెర పోతనా మాత్యునిచే రచించబడిన 'ఆంధ్రమహాభాగవతము ఇది కేవలము పురాణము మాత్రమే కాదు. సాహితీ లక్షణములు ఉన్న అద్భుత గ్రంధము సమస్త వేదాంతమునకు ప్రతీక. చతుర్వేదముల – వేదాంగముల ఉపనిషత్ సారసమన్వితము ముఖ్యంగా 'సర్వవేదాంతసారంహి

శ్రీ భాగవతమాస్యతే' (భాగవతమే అన్ని వేదములసారం) అనే సూక్తిని సార్ధకత చేస్తుంది.

వేదాల సారాంశం, భక్తియోగం, మృత్యువునిజయించడం భగవంతుని మహిమ, వేదాంత సూత్రాలకు వ్యాఖ్యానం, మానవజీవితం సార్ధకత చెందడానికి కావల్సిన మార్గాలు అన్నిటినీ బోధిస్తుంది.

సర్వ వేదాంత సారంహి శ్రీభాగవతమిస్యతే - తద్ర సామృత తృప్తస్య నాన్యత్ర స్యాద్రతిక్వచిత్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రామాయణ భారతాలలో వేనిది- భాగవతం వివరించింది. జీవన్ముక్తి గురించే భయంతో విలవిలలాడిన పరీక్షిత్తుకు కనువిప్పు కలిగించి మోక్షమార్గం చూపించింది. భాగవతం .... పరీక్షిత్తు అంటే ఎవరోకాదు మనమే, పరీక్షిత్తు మాదిరిగా చావుకు భయపడే ప్రతీ వ్యక్తి పరీక్షిత్తే. మృత్యువుకు భయపడిన పరీక్షిత్తుకు భాగవత కథా శ్రవణం పూర్తి అయ్యే సరికి మృత్యువును ఎలా జయించాలో అర్థం అయింది.

మృత్యుభీతిని జయిస్తే మృత్యువును జయించినట్లే అనే సత్యం అవగతమైంది. వెలగపండు గుల్లకు అంటకుండా గుల్లలో పలేవిడిగా ఉంటున్న రీతిలో తన దేహం నండి వేరుగా జీవించడం నేర్చుకున్నాడు మృత్యువు అనే పదానికి ఉపనిషత్తులు ఏమరపాటు అనే అర్థాన్ని చెప్పాయి.

శ్రీకైవల్యపదంబు చేరుటకునై చింతించెదనో లోకర
క్షైకారంభకు, భక్త పాలన కళాసంరభకుస్ దానవో
द्रैకస్తంభకుఁకేళిలోల విలసద్భ్రూల సంభూత నా
నాకంజాతభవాండ కుంభకు మహానందాంగనాడింభకుస్

(జ్ఞానము, వైరాగ్యము, భక్తి , మోక్షము, ఇంద్రియ నిగ్రహము, శరణాగతి)

సృష్టికర్త అయిన బ్రహ్మ ఈ చరాచర ప్రపంచాన్ని సృష్టించాడు ఆసృష్టిలో దేవతలు, మానవులు, తిర్యక్కులు (పశుపక్ష్యాదులు), స్థావరాలు (కదలనివి) అనే నాలుగు వర్గాల జీవరాసులున్నాయి. వాటిలో మరల స్త్రీ , పురుషలింగభేదములు, సత్వ, రజో, తమో గుణ బేధములు ఏర్పడినవి. మానవజాతి ప్రవర్తనను క్రమబద్ధం చేయడానికి బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమాలు, చతురాశ్రమాలు, ధర్మార్థ కామ మోక్షములనే చతుర్విధ పురషార్థాలు ఏర్పడ్డాయి. వాటికి దిశా నిర్దేశం చేయడానికి చతుర్ముఖ బ్రహ్మద్వారా భగవానుడే వేదాలను వెలువరింపజేసాడు. వేదము రెండు భాగములు అయితే మొదటిది దుఃఖనివృత్తిని, సుఖప్రాప్తిని, చేయవలసిన కర్మలను నిర్దేశిస్తుంది. రెండవ భాగము జ్ఞానభాగము. ఇది పరమాత్మను చేరడానికి కావల్సిన మార్గాలను నిర్దేశిస్తుంది. అయితే దానిని సామాన్యులు అవగతం చేసుకోలేరు కనుక స్వయంగా భగవానుడే వ్యాసునిగా అవతరించి మనకు భాగవత మహాపురాణాన్ని కథారూపంలో అందజేసిన ముక్తి మార్గాన్ని సుగమంచేసాడు. అందుకే

యతోవాఇమానిభూతాని జాయన్తే, యేనజాతాని జీవంతి
యత్ ప్రయంత్యభిసంవిశంతీతి, తద్విజిజ్ఞాసస్వతత్ బ్రహ్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సంస్కృత భారతాన్ని వ్యాసభగవానుడు ఆవిష్కరిస్తే, దానిని తరువాత బమ్మెర పోతానామాత్యుడు ఆంధ్ర మహాభాగవత పురాణముగా అనువదించినాడు. భాగవతము అష్టాదశ పురాణములలో ఒకటి కానీ తెలుగు అనువాదం జరిగాక ఇది ఒక అద్భుతమైన సాహితీ గ్రంధము అనడంలో సందేహము లేదు.

పోతన కవిత్వంలో వేదాంతం సూక్ష్మతత్వంగా కాక, సామాన్యుడికి సులభంగా అర్థమయ్యేటట్లు కథలు, ఉపమానాలు, భక్తి రసంతో వ్యక్తవవుతుంది. వేదాంతమునకు మూలభావన పరబ్రహ్మ ఏకత్వం. భాగవతములో శ్రీకృష్ణుడే పరబ్రహ్మస్వరూపుడిగా ప్రతిపాదించబడతాడు. 'వాసుదేవః సర్వమితి సమహాత్మాసుదుర్లభః ' అనే ఉషనిషత్ భావాన్ని భాగవతము ప్రతిధ్వనిస్తుంది. దానినే పోతనామాత్యుడు

'నీవేగదా భూత భవిష్యద్వర్తమానములు - నీవే గదా జగదాధారమై నిలిచినవాడవు'

అనడంలోనే సమస్త వేదాంత సారము బ్రహ్మతత్వ భావన తెలుస్తుంది. శ్రీకృష్ణ పరమాత్మ ఉద్ధవునికి బోధించే ఉపదేశంలో 'జీవుడు నాకంటే వేరు కాడు, నాలోనే నిలిచియున్నాడు' అనుభావన 'అహంబ్రహ్మాస్మి' 'తత్వమసి' అనే మహావాక్యాల సారాన్ని తెలియజేస్తుంది.

భక్తి – జ్ఞానసమన్వయం భాగవతములో వేదాంతం కేవలం తత్త్వచింతనగా కాక, భక్తి మార్గంతో మిళితమై ఉంటుంది. భక్తి ద్వారా చిత్త శుద్ధి కలిగి, జ్ఞాన ప్రాప్తి ద్వారా మోక్షం సాధ్యమవుతుంది.

'నీపాదసేవయే నాకు వేదము, నీనామ స్మరణయే నాకు మోక్షము' అను సూక్తులు ద్వారా భాగవతము సర్వ వేదాంత సారసమన్వితమని తెలియుచున్నది.

అష్టమస్కందంలో పోతనామాత్యుడు సృష్టి క్రమాన్ని వివరిస్తూ శాశ్వతుడైన విష్ణువు యోగీంద్రుని రూపంలో యోగాన్ని, మేనిరూపంలో కర్మానుష్ఠానాన్ని, ప్రజాపతిరూపంలో సృష్టిని, ఇంద్రుని రూపంలో అసురసంహారాన్ని, సిద్ధస్వరూ పునిగాజ్ఞానాన్ని , కాలుని రూపంలో మృత్యువుగాను తన అవ్యయత్వాన్ని తెలియజేస్తాడు అని చెప్పడానికి దృష్టాంతం. గజేంద్ర మోక్షఘట్టం. ఈ ఘట్టంలో పోతనామాత్యుని కలం ద్వారాజాలువారిన భక్తి, ప్రపత్తి, శరణాగతి, అరిషడ్వర్గాలను జయించడం, మొదలగు విషయాలను తెలియజేస్తూ అద్భుతమైన కవితాత్మకమైన వేదాంతసారాన్ని బోధించాడు.

మడుగులో మొసలిబారినపడిన గజేంద్రుడు పోరాడి, పోరాడి అలిసి పోయి నిస్సహాయుడై దేహబలము, మనోబలము రెండు శిధిలముకాగా ఇక ఆకరిరాజు పూర్వజన్మల సుకృతంచేలో కోత్తర శక్తి ఏదో ఒక్కటి సకల జీవరాశుల రక్షణ పోషణ చేసే దివ్యశక్తి ఉన్నది అని తెలుసుకొనిన వాడై నేను, నాది అనే అహంకార, మమకారములను వదిలి

ఎవ్వనిచేజనించు జగమెవ్వని లోపలనుండు లీనమై

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

యెవ్వని యందుడిందు, పరమేశ్వరుడెవ్వడు, మూలకారణం
బెవ్వడనాది మధ్యలయుండెవ్వడు, సర్వముతానయైనవాఁ
డెవ్వడు, వానినాత్మభవునీశ్వరునే శరణంబువేడెదన్

అను పద్యము ద్వారా పరమాత్మ స్వయం వ్యాపకత్వాన్ని తెలియజేసాడు. అంతేకాక గజేంద్రుడు ఆర్తితో

'ముక్తసంగులైనమునులు దిద్ధకులు సర్వభూత హితులు సాధు చిత్తు
లసదృశ వ్రతాఢ్యులై కొల్తురెవ్వని దివ్యపదమువాడు దిక్కునీకు'

జననమరణ, నామరూప, గుణదోషాలు లేని నిర్వికారరూపము కల్గినవాడయినప్పటికీ నీ యొక్క మాయకులోనైనవారు నామరూప వికారాదులను కల్పించి కొన్ని గుణాలను కల్పిస్తున్నారు భవబంధాలను దగ్ధంకావించుకొన్న యోగులు. తమ హృదయాలలో ఆయనను సందర్శిస్తారు. నిరాకారుడైన ఆయన జంతు శరీరుడనైన నన్ను రక్షించ దానికి వస్తాడోరాడో అంటూ భగవంతుని ప్రార్థించుటలోగల ఆర్తిని, భక్తిని తెలియజేస్తాడు. ఎందుచేతననగా భక్తి కలవారు పరమాత్మను వేడుకుంటే, ఆభక్తి దశ దాటినవారు భాగవతులను పరమాత్మే అనుసరిస్తాడు. దానినే ప్రపత్తి అంటారు. వారినే భక్తులు, ప్రపన్నులు అంటారు. ఆగుణములను భక్తి ప్రపత్తులు అంటారు.

కలడందురు దీనులయెడకలడందురు పరమయోగి గణములపాలనే
కలడందురన్ని దిశలను కలడు కలండనెడివాడు కలడోలేడో

సర్వాంతర్యామియైన ఆ పరమాత్మ నన్ను కాపాడు తాడా, అసలు ఉన్నాడా,లేడా అని సందేహపడుతూ

కలుగడే నీ పాలి కలిమి సందేహింప కలిమిలేములు లేక కలుగువాడు
నాకడ్డ పడరాడేనలిన సాధువులచేఁబడిన సాధుల కడ్డపడెడువాడు
చూడడే నీ పాటు చూపులఁజూటక చూచువారలఁగృపచూచువాడు
లీలతో నీ మొరాలింపడే మొరగుల మొరలెరుంగుచుతన్ను మొరగువాడు.

తే ॥ అఖిల రూపులు తనరూపమైనవాడు నీది మధ్యాంతములు లేక యడరువాటు
భక్తజనమూలదీనుల పాలివాడు వినడెచూడడెతలపడే వేగరాడె.

ఆది, మధ్యాంతలయుడైన ఆ పరమాత్మ అందరి మొరలను ఆలకించునాడు అటువంటి ఆయన నా మొర ఆలకించడా అంటూ ఇక భరించలేక శక్తిని కోల్పోయినవాడై శరణాగతిని కోరుతూ

'లావొక్కింతయులేదు ధైర్యము విలోలంబయ్యె , బ్రాణంబులున్
రావుల్ దప్పెను మూర్చవచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నీవేతప్ప నితఃపరంబెరుగమన్నింపందగునే దీనునిన్

రావే యిశ్వర కవవే వరద సంరక్షింపు భద్రాత్మక '

శ్రీమన్నారాయణుని ప్రార్థిస్తూ, శరణాగతిని కొరుతూనువ్వుతప్ప నాకు వేరొకరు వేరు తెలియరు అనుట ద్వారా అనన్య భక్తి శరణాగతి భావనలును అద్భుతంగా తెలియజేస్తాడు.

'అన్యధాశరణంనాస్తి, త్వమేవశరణంమమ' అని ప్రార్థించినట్లైతే పరమాత్మ కరుణిస్తాడనే దృష్టాంతాన్ని ఒక అద్భుతమైన పద్యం ద్వారా

సిరికిం జెప్పడు శంఖచక్రయు గమంచేదొయి సంధింపఁడే

పరివారంబును జీరడభ్రగపతింబన్నింపఁడాకర్ణికాం

తరధమ్మిల్లముఁజక్కనొత్తడు వివాద ప్రోద్ధిత శ్రీకుచో

పరిచేలాంచలమైన వీడడు గజ ప్రాణావనోత్సాహియై

అని గజేంద్రుని కాపాడడానికి వెళ్ళిన మహావిష్ణువుని కళాత్మకంగా వర్ణిస్తూ ' భగవంతుని నిర్మలమైన భక్తి, ప్రవత్తులతో శరణువేడితే ఆయన తప్పక కరుణిస్తాడని, కాపాడతాడని తెలియజేస్తూ ' రసోవైపురుషః , సదేవసోమ్యేదమగ్రమాసీత్, అను వేదాంత వాక్య విచారాన్ని అద్భుతంగా తెలియజేస్తాడు పోతనామాత్యుడు.

ఇక వామనావతీరంలో వామనుడు బాల బ్రహ్మచారిగా కనిపించి 'వేదాంత ప్రకారం బ్రహ్మఅనేది 'అణోరణీయాన్ మహతోమహీయాన్' (క.ఉ). చిన్నరూపంలో వచ్చిన వామనుడు త్రివిక్రముడు గాముల్లోకాలను వ్యాపించాడు. ఇది పరమాత్మ యొక్క అనంత స్వరూపానికి ప్రతీక.

ఇక్కడ పోతన బలిని – అహంకారానికి ప్రతీక, బలివధించడానికి వీలులేని ధర్మాత్ముడు కానీ నేను, నాది అనే అహంకారంతో కట్టవేయబడినవాడు. అహంకారమమకారాలు బంధనాలకు మూలము.

వామనుడు అడిగిన మూడు అడుగుల భూమి జీవుడు తనదిగా భావించే శరీరం, మనస్సు , లోకం మూడు అడుగులతత్వార్థంలో

మొదటి అడుగు – భూలోకం – స్థూలశరీరం, రెండవ అడుగు – భువర్లోకం - సూక్ష్మశరీరం

మూడవ అడుగు – స్వర్లోకం – కారణ శరీరం

బలితన తలపై మూడవ అడుగు పెట్టమని చెప్పడం అంటే జీవాత్మ పరమాత్మను శరణాగతి కోరడం. జీవుడిలో అహంకారం ఎప్పుడు నశిస్తుందో అప్పుడు ఆత్మబ్రహ్మతో ఏకమవుతుంది. అందుకే వామనావతారం ఉపనిషత్సారసమన్వితం, అహంకార నివృత్తి, బ్రహ్మజ్ఞానం, శరణాగతి అనే వేదాంతమార్గాన్ని ఉపదేశిస్తుంది. శ్రీమద్భాగవతము వేదాంత సారసమన్వితము. ఇందులో దశస్కందము పరమాత్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

స్వరూపాన్ని శ్రీకృష్ణరూపంలో అనుభూతికి తీసుకువచ్చే అత్యున్నతభాగం. ఇది కేవలం లీలా వర్ణన కాదు. ద్వైత – విశిష్టాద్వైత – అద్వైత వేదాంతాల సమన్వయభూమిక.

కృష్ణుడు – పరబ్రహ్మస్వరూపము ' కృష్ణస్తుభగవాన్ స్వయం' **(శ్రీ.భా.1.3.28)**

వేదాంతంలో నిర్గుణబ్రహ్మగా, భాగవతంలో సగుణ బ్రహ్మగా కనిపిస్తాడు.

కృష్ణజననం –'అజ్యోపిసన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోయపిసన్' **(గీత)** ' అజుడైన బ్రహ్మయోగమాయ ద్వారా అవతరించటం వేదాంతంలోని మాయ – బ్రహ్మ సంబంధమును సూచిస్తుంది.

బాలలీలలు – అహంకార నాశనం

జీవునిలోని కామ – క్రోధ – అహంకార దోషాల వినాశనాన్ని పూతన తృణవర్త, శకటాసురవధలు తెలియజేస్తాయి. **(విద్యయామృత మశ్నుతే (ఈశావాస్య)**

దామోదరలీలా – భక్తి పరాకాష్ఠ – యశోద ప్రేమతో కృష్ణుడుబంధింపబడుట (నాయమాత్మాబలహీనేన లభ్యః (ముండక) భక్తితోనే బ్రహ్మానుభవ కాలీయ మర్దన – అంతఃశుద్ధి **(విషయవాసనల నివృత్తి)**

(తమ సోమాజ్యోతిర్గమయ **(బృహదారణ్యక)**

గోవర్ధనోద్ధారణం – శరణాగతి సిద్ధాంతం

ఇంద్రా రాధనను విడిచి కృష్ణాశ్రయం కేవలం పరమాత్మను మాత్రమే ఆశ్రయించడం రాసలీల – ఆత్మబ్రహ్మైక్యం బ్రహ్మానందానుభూతి **(రసోవైసః (తైత్తరీయ)** రాసలీల శృంగారం కాదు. జీవాత్మ పరమాత్మల సంయోగం అనుభవైక వేద్యమైన అవ్యక్తానుభూతి

కంససంహారం – అజ్ఞానవినాశం

కంసుడు – అజ్ఞానం

(అసతోమాసద్గమయ) కఠోపనిషత్

ఉద్ధవోపదేశం – జ్ఞాన పరిపూర్ణత

భక్తి – జ్ఞాన సమన్వయం

దశమ స్కంధం – కృష్ణుడు – పరబ్రహ్మం, లీలా, ఉపాసన భక్తి + జ్ఞానం = మోక్షం

వేదాలు, పనిషత్తులు, బ్రహ్మసూత్రాలు – ఇవన్నీ బ్రహ్మతత్వాతన్ని శాస్త్రబద్ధంగా బోధిస్తే , భాగవతము అదే వేదాంతత్వాన్ని హృదయానుభూతిగా మారుస్తుంది. అందుకే పండితులు ఉపనిషత్తులు శిరస్సు అయితే, భాగవతము హృదయము అని ప్రసంశిస్తారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భాగవతము సర్వ వేదాంతసార సమన్వితము, జ్ఞాన – భక్తి – కర్మ సమాహారము – బ్రహ్మజ్ఞానానికి సులభమార్గము.

రుక్మిణీ కళ్యాణము ద్వారా ఒక అద్భుతమైన వేదాంతసందేశము అందుతుంది. రుక్మిణీ లక్ష్మీదేవి అంశంతో జన్మించింది. కృష్ణుడు శ్రీమన్నారాయణుడు అని తెలుసుకొని దీనిని ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలిస్తే ఇది పరమాత్మతో సాయుజ్యం కావడానికి తపన పడే జీవాత్మ సందేశము. జీవాత్మ పరమాత్మను చేరడానికి రుక్మిలాంటి అనేక అవరోధాలు ఎదురవుతాయి. రుక్మి మూర్తీభవించిన అహంకారము. అహంకార, మమకారములే జీవుడికి పరమాత్మను చేరడానికి అవరోధాలు. శిశుపాలుడు చంచల మనస్తత్వానికి ప్రతిక అనేక మంది భక్తులు భగవంతుని పురుషుని గాను, తాము స్త్రీ, (ప్రకృతి మాత) గా భావించుకొని సేవించడాన్ని మధురభక్తి అంటారు. ఆ మధుర భక్తి యొక్క ప్రకాశమే ఈ రుక్మిణీ సందేశము.

ఆదౌ దేవకి దేవిగర్భజననం గోపీగృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం, గోవర్ధనోద్ధారుణం
కంసచ్ఛేదన కౌరవాదిహననం కౌంతేయ సంరక్షణం
ఏతద్భాగవతం పురాణకథితం, శ్రీకృష్ణ లీలామృతం

తెలుగు సాహిత్యంలో - ధర్మశాస్త్రం

డా॥ నామాల రామకృష్ణ
తెలుగు అధ్యాపకులు, రామగుండం

సాహిత్యంలో ధర్మం అనేది కేవలం నియమాలు, విధి, నిషేధాలు కాకుండా ఒక తాత్విక ధోరణి, నైతిక విలువల ఆధారంగా కొనసాగుతున్నది. ఈ ధర్మం రామాయణ కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు ఆయా కాలాలు, ఆయా సమాజాలు, పరిస్థితులను బట్టి ధర్మాచరణ అనేది సమాజ పరిస్థితులను బట్టి పరివర్తనం, వ్యక్తిగత ధర్మం, సమాజ ధర్మం, రాజధర్మం ఇవన్నీ భిన్న పార్శ్వాలతో ఉన్నప్పటికి, వీటన్నింటి మధ్య అంతస్సూత్రంగా ఉండేది మాత్రం ప్రజాధర్మం మాత్రమే. కుటుంబ విలువలతో కూడుకొని ఉంటే దాని ప్రభావం సమాజం మీద పడుతుంది. సమాజం విలువలతో కూడి ఉంటే దేశం మీద కూడా ప్రభావం చూపిస్తుంది.

సాహిత్యానికి సంబంధించినంత వరకు కూడా ధర్మం అనేది కేంద్ర బిందువుగా కొనసాగుతూ ఉండింది. రామాయణం, మహాభారతం, ప్రబంధాలు, కావ్యాలు, ఆధునిక కావ్యధోరణులు, వాటిలో పరిణమించిన రకరకాల ఉద్యమాలు ఇవన్నీ కూడా తమ తమ పరిధిలో ధర్మ విచారణ చేసుకుంటూ వచ్చాయి. రామాయణ, మహాభారతాలు లోక ధర్మాన్ని విశ్లేశిస్తే ఆధునిక కాలంలో వచ్చిన ఉద్యమ సాహిత్యం ఒక పరిమితిని నిర్దేశించుకొని అందులో ఒక పరిమితమైన ధర్మ విచారణ చేసుకుంటూ వచ్చాయి. విప్లవ కవిత్వం, భావకవిత్వం, దళిత వాద కవిత్వం, స్త్రీ వాద కవిత్వం ఒక్కొక్క దానిలో నిర్దేశితమైన ధర్మం ఉంటుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు సాహిత్యంలో ధర్మ విచారణ సాహిత్య నియమాల ప్రచారం కాదు. ఎందుకంటే అది కేవలం పాత్ర, కాలం, పరిస్థితుల నడుమ నైతిక విలువలను వెతికే చర్చ మాత్రమే. కవిత్రయ భారతంలో ధర్మ విచారణ అధికంగా జరుగుతుంది. ధర్మరాజు సాక్షాత్తూ ధర్మావతారుడని చెప్పబడినా నిండు సభలో ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో అతని మౌనం ఎంతవరకు ధర్మం అనేది చర్చనీయాంశం అయింది. భీష్ముడు తండ్రి కోసం ఆజన్మాంతం బ్రహ్మచర్యవ్రత దీక్ష రాజధర్మానికి విరుద్ధంగా మారిన సందర్భాన్నీ చూపిస్తాడు. ద్రౌపది వస్త్రాపహరణ సందర్భంలో భీష్ముని మౌనం కురుక్షేత్ర సంగ్రామానికి పునాది అయింది.

సాహిత్యంలో సంపూర్ణ ధర్మవిచారణ జరగాలంటే రామాయణాన్ని విశ్లేషించాల్సినదే. శ్రీ మహావిష్ణువు యొక్క దశావతారాలలో సంపూర్ణ మానవ అవతారం, మర్యాదా పురుషుడు, ధర్మమూర్తి రాముడే.

"రామో విగ్రహవాన్ ధర్మం" అని సీతాపహరణానికి ముందే మారీచునితో వాల్మీకి అనిపించిన మాటలు. ధర్మానికి రాముడు ఏ విధంగా కట్టుబడి ఉన్నాడనడానికి మారీచుని మాటలే నిదర్శనం. రామాయణ, మహాభారతాలు దర్మం, అధర్మం అనే రెంటి మధ్య సమన్వయ తులనాత్మక భావనను స్ఫురింపచేసింది. ఉత్తరకాండంలో బ్రాహ్మణ కుమారుడి అకాల మరణం వెనుక ఉన్న కారణాన్ని వెతికినప్పుడు ఒక శూద్రుడు దైవత్వం కోసం తపస్సును ఆశ్రయించడమే అని తెలుసుకున్న రాముడు ఆ శూద్రున్ని వధించాడు. ఆనాటి ధర్మం ప్రకారం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు మాత్రమే తపస్సు ఆచరించాలి. కాని ఒక శూద్రడు తపస్సు ఆచరించడం, ధర్మ విరుద్ధం. రాజు చేసిన దోషల వల్ల ప్రజలకు ఆపదలు కలుగుతాయి. తన రాజ్యంలో ఏం జరుగుతున్నదో తెలుసుకోలేకపోవడం అనేది రాజధర్మం కాదు. రాముడు ధర్మావతార మూర్తి అయినా అకాలమరణాలు సంభవిస్తున్నాయి. దానికి ప్రత్యక్ష పరోక్ష కారణం రాముడే. యుద్ధకాండ ఫలశ్రుతిలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పినా, మిగతా ఆరుకాండల్లో చర్చించని వర్ణాశ్రమ ధర్మాల గురించి ఇక్కడ చర్చించడం జరిగింది. ఉత్తరకాండలో వర్ణాశ్రమ ధర్మం గురించి బ్రాహ్మణ, క్షత్రియ వైశ్య శూద్రుల ధర్మాల గురించి విస్తృతమైన చర్చ జరిగింది. రామాయణంలో రాముని ధర్మాన్ని బేరీజు వేసుకుంటే రాజధర్మం కోసం భార్యను త్యజించడానికి కూడా వెనకాడలేదు. రామాయణంలో సీతను లంక నుండి తీసుకురావడానికి రాముడు నానా తంటాలు పడతాడు. సీతను అపహరించిన రావణుని సంహరించి సీతను తీసుకురావడం పరాక్రమవంతుడైన రామునికి సమస్య కాదు. కాని రాముడు వానరుడైన సుగ్రీవున్ని ఆశ్రయించి, అతన్ని రాజుగా చేసి వానరసైన్య సహాయంతో లంకను ముట్టడించాడు. అంటే రాముడు సాక్షాత్తూ విష్ణుస్వరూపుడు అయినా యుగధర్మాన్ని కాలధర్మాన్ని ఆచరించక తప్పలేదు. అందుకే రామాయణంలో విశేషమేమంటే యుగధర్మం, కాలధర్మం, రాజధర్మం, ప్రజాధర్మం, వ్యక్తి ధర్మం మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

అలాగే రామాయణంలో మనకు మూడు రకాల వ్యవస్థలు, ధర్మాలు కనిపిస్తాయి. ఒకటి ప్రజాధర్మం, ఇది పూర్తిగా ప్రజలను అనుసరించి, వారి అభిప్రాయ సేకరణ చేసి నిర్ణయం తీసుకుంటారు. రాముడిని యువరాజుగా పట్టాభిషేకం చేయడానికి దశరధుడు మంత్రుల, సామంతుల, ప్రజాభిప్రాన్ని గౌరవించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నాడు. రెండవది ఆటవిక ధర్మం ఇక్కడ వాలి దుందుభి సంహారం తర్వాత అనుకోని పరిస్థితులలో రాజైన సుగ్రీవున్ని సొంత తమ్ముడు అని కూడా చూడకుండా తరిమికొట్టి అతని భార్య అయిన రుమను చెరపట్టాడు వాలి. రాముడు చెట్టు చాటు నుండి వాలిని వధించిన తర్వాత వాలి భార్యను సుగ్రీవుడు స్వీకరించాడు. ఇది పూర్తిగా ఆటవిక ధర్మం.

ఇం మూడవది నియంతృత్వ ధర్మం. అక్కడ రాజు రావణుడు. అతడు అనుకున్నదే జరగాలి అనే స్వభావం కలిగి ఉన్నవాడు. అతని చుట్టు ఉన్న మంత్రివర్గం, సోదరులు, కొడుకులు అందరూ అతడి లాగానే ఆలోచించాలి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వ్యతిరేకంగా ఉన్నవాడు వెళ్ళిపోవాలి. సమస్య వస్తే అందరినీ సమావేశపరిచి సలహా అడగడం తిరిగి తనకు తోచింది వ ాత్రమే చేసేవాడు. వీటికి ఉదాహరణలు రామాయణంలో అనేకంగా కనిపిస్తాయి.

కోసల రాజ్యంలో మంత్రిగా ఉండాలంటే మొదటి అర్హత లంచం తీసుకోకపోవడం. మంత్రి అనేవాడు ధర్మానికి కట్టుబడకపోతే, నేరం చేస్తే కొడుకునైనా ఉపేక్షించకుండా శిక్షలు అమలు చేసే న్యాయ ధర్మం కొనసాగుతూ ఉన్నది. ం ామాయణంలో రాజధర్మం రాజ్యవ్యవస్థ ఎలా ఉండాలో అయోధ్యకాండలో రాముని నోటి నుండే చెప్పిస్తాడు వాల్మీకి. భర తుడు అడవికి వచ్చి రాముడిని కలుసుకున్నప్పుడు రాజ్యం ఎలా ఉండాలి. రాజధర్మాన్ని రాజు ఎలా పాటించాలి. రాజ్యవ ్యవస్థ ప్రజలకు అనుకూలంగా ఎలా పటిష్ఠం చేసుకోవాలి. అనే విషయాలను రాముడు సవివరంగా చెప్పుతాడు. అయో ధ్యకాండలో నూరవ సర్గ 17వ శ్లోకం నుండి సుమారు 100 శ్లోకాల వరకు ఈ వివరణ అంతా ఉంటుంది.

ఇంక మహాభారతంలో రాజధర్మాన్ని గురించి శాంతిపర్వంలో ధర్మరాజుకు భీష్ముడు బోధిస్తాడు. ఇందులో కొన్ని అంశాలు పరిశీలిస్తే

1. అధికారం అనేది విలాసవంతమైన జీవితాన్ని అనుభవించడానికి కాదు. ధర్మానికి కట్టుబడి రాజవిలువలను పాటిస్తూ రాజ్యాన్ని పరిపాలించడం.
2. రాజు యొక్క ప్రతీ ఆలోచన ప్రజాక్షేమం గురించే ఉండాలి. తనకు ఉన్న ప్రతీ అవకాశాన్ని వదలిపెట్టకుండా ప్రజాపా లన చేయాలి.
3. రాజు మంచి విలువలతో, మంచి వ్యక్తిత్వంతో ఉండాలి.
4. రాజు ఎప్పుడు స్వప్రయోజనాలు ఆశించి పాలన చెయ్యకూడదు. వ్యక్తిగతంగా ఆలోచించకుండా నిర్ణయాలు పారదర ్శకంగా ఉండాలి.
5. దేశ భవిష్యత్తు కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఎప్పటికప్పుడు వాటిని అమలు చేయాలి.
6. ఇవి కేవలం కొన్ని మాత్రమే ఉదహరించడం జరిగింది. ఇతిహాసాలలో రాజుని ధర్మరక్షకునిగా భావించారు. ప్రజ ాసంక్షేమమే పరమధర్మమని చెప్పబడుతున్నది. కాలానుగుణంగా ధర్మపరివర్తనకు కొన్ని ఉదాహరణలు

1. హరిశ్చంద్ర కథ – సత్యధర్మం – రామాయణ ప్రభావంతో పుత్ర ధర్మం, రాజధర్మం, భర్త ధర్మం
2. భక్తిసాహిత్యం – ఆచార ధర్మం మరియు అంత:ధర్మం.

   భక్తులు, భాగవతోత్తములు ఆచారల కంటే భక్తినే ధర్మంగా భావించారు. కులం, ఆచారం, మూఢనమ్మకాలను ప్ర శ్నించారు. చివరకు మానవత్వమే ధర్మమనే భావన పైకి వచ్చింది.

3. వేమన భావం :

   కులమతములు లేవు మానసిక శుద్ధియే ధర్మము

   ఆధునిక సాహిత్యంలో సామాజిక ధర్మ విచారణ జరిగింది. ఇక్కడ ధర్మం దేవుడి నుండి మనిషి దగ్గరకు వచ్చింది

4. గురజాడ కన్యాశుల్కంలో స్త్రీ విక్రయం ధర్మమా?

   సంప్రదాయం పేరుతో స్త్రీ పట్ల మూఢచింతన ధర్మమా. దీని పట్ల సంపూర్ణ పరిశోధన జరగాల్సిన అవసరం ఉన ్నదని నా భావన.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీశ్రీ దోపిడి వ్యవస్థపై తిరగబడ్డాడు. సామాజిక న్యాయమైన ధర్మం శ్రీశ్రీ చట్టపరమైన ధర్మాన్ని జీవనధర్మాన్ని సమానత్వం చెయ్యకపోతే ధర్మ అర్థరహితమైనదని భావన. ఈ విధంగా తెలుగు సాహిత్యం ధర్మాన్ని బోధించడానికే పరిమితం కాకుండా, ప్రతి యుగంలో ధర్మాన్ని ప్రశ్నిస్తూ, పునర్వ్యాఖ్యానిస్తూ నైతిక ధర్మాన్ని ప్రతిపాదిస్తున్నది.

ఈ విధంగా తెలుగు సాహిత్యంలో ధర్మవిచారణ ఒక ప్రవాహంలా కనిపిస్తుంది. ఇది ఇతిహాసాల్లో సంకట నిర్ణయంగా, పురాణాలల్లో ఆజ్ఞాధర్మంగా ఆధునిక రచనల్లో సామాజిక న్యాయంగా చెప్పబడింది. క్రమంగా ధర్మం అనేక రూపాంతరాలు చెందుతూ వస్తుంది. ధర్మం అనేది ఒక స్థిర నిర్ణయం కాదు. అది ఒక మనిషి, సమాజం కాలం కలిసి తిరిగి తిరిగి ఆలోచించే ప్రశ్నగా తెలుగు సాహిత్యంలో నిరంతరం అంతర్వాహినిగా ఉంటుంది.

ఉపయుక్త గ్రంధసూచి:

1. రామాయణం – పుల్లెల శ్రీరామచంద్రుడు
2. కవిత్రయ భారతం.
3. మహాభారతంలో ధర్మసూక్ష్మాలు
4. కన్యాశుల్కం – గురజాడ
5. బసవ పురాణం – పాల్కురికి సోమనాధుడు
6. కుమారసంభవం – నన్నె చోడుడు
7. శతకాలు – వేమన
8. కన్యాశుల్కల – గురజాడ
9. మహాప్రస్థానం – శ్రీశ్రీ

తెలుగు సాహిత్యంలో సంగీతం

డా॥ కోవెల శ్రీలత
తెలుగు ఉపాధ్యాయురాలు
తేజస్వీ ఉన్నత పాఠశాల, హన్మకొండ

నాద తనుమనిశం శంకరం
నమామి మే మనసా శిరసా

మోదకర నిగమోత్తమ సామ
వేదసారం వారం వారం

సద్యోజా తాది పంచవక్త్రజ
సరిగమపదని వర సప్తస్వర
విద్యాలోలం విదళితకాలం
విమల హృదయ త్యాగరాజ పాలం – త్యాగయ్య

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"శిశుర్వేత్తి పశుర్వేత్తి
వేత్తి గాన రసం ఫణి:"

అని ఆర్యోక్తి, సంగీతానికి శిశువులు, పశువులు, పాములు తన్మయత్వం పొందుతాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఈ జగత్తు మొత్తం నాదమయం. సమస్త ప్రకృతిలో నిబిడీకృతమైన ఈ నాదము వీచే గాలి, పారే నీరు, ఎగిరే పక్షులు, పూలపై వాలే తుమ్మెద, కొమ్మలపై కూసే కోయిల ఇట్లా చెపుతూ ఉంటే ప్రకృతిలో ఉండే ఈ చరా చర జగత్తులో లయాన్వితమైన సంగీతం ఇమిడి ఉన్నది. భారతీయ జాతి సంస్కృతికి, నాగరికతకు ప్రతీక సంగీతం. దానిని రక్షించుకోవడం మన బాధ్యత అయితే ఈ సంప్రదాయ సంగీతం రాబోయే తరాల వారికి అందించడం, ప్రయత్నించడం ఒక యజ్ఞం లాంటిది. ఈ అపురూప కార్యాన్ని నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి.

తెలుగు సాహిత్యంలో 11వ శతాబ్దం మొదలుకొని నేటి వరకు ఉన్న అనేక కావ్యాలలో అంతర్లీనంగా నాదము కనిపిస్తూనే ఉంటుంది. ఇతిహాసాలు, పురాణాలు, ప్రబంధాలు, శతకాలు, క్షేత్రమహాత్మ్యాలు సంకీర్తనలు ఇత్యాదులుగా ఉన్నవన్నీ నాదబ్రహ్మమయములే. సంగీత త్రయము (త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి) వారి కీర్తనలన్నీ సాహిత్య మూలలతో పాటు రాగ తాళ సమన్వితములైనవి. ఈ వాగ్గేయ కారులు కీర్తనలు ఉన్నతమైన సాహిత్య విలువలు కలిగినవి. తెలుగు సాహిత్యంలో సామవేదంలో సంగీత సంప్రదాయాలు మనకు విపులంగా కనిపిస్తాయి. వీటి ప్రభావంతోనే సాహిత్యంలో ఛందస్సు, లయస్వరాల నిలయమై ఉన్నది. శాసనాలల్లో కూడా లయాత్మక పదబంధాలు కనిపిస్తాయి. ఛందస్సు, గణాల కూర్పు పద్యాన్ని తాళ లయనడకలో నడిపించడానికి ఏర్పడినది. పద్యాన్ని చదివినప్పుడు లేదా పాడినప్పుడు శ్రవణానందంగా ఉంటుంది. తెలుగు సాహిత్యంలో సంగీతం అనేది సాహిత్యం, భక్తి మరియు సినీగేయాలతో ా ఎనవేసుకొని ఉన్నాయి. పాత సినీ రంగంలోని గేయాలు తెలుగువారి భావోద్వేగాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తూ కర్ణాటక సంగీత సంప్రదాయ ధోరణులను అనుసరిస్తూ బాణీలను చేకూర్చారు.

త్రివర్గ ఫలదా: సర్వే దానయజ్ఞపాదయా– ఏకం సంగీత విజ్ఞానం చతుర్వర్గ ఫలప్రదం

దర్మార్ధ కామాలను మాత్రమే దాన యజ్ఞ జపాదులు కలుగజేస్తాయి.

కాని సంగీత జ్ఞానం మాత్రం చతుర్విధ పురుషార్థాలను ఇస్తుంది అని భావం.

కవి యొక్క అనుభవ పూర్వకమైనది, ఊహాజనిత అక్షరరూపం సాహిత్యం. కవి యొక్క శక్తి సామర్థ్యాలను బట్టి సాహిత్యంలో సహృదయుడు రసానందాన్ని పొందుతాడు. రమణీయమైన అర్థము, శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు మెుదలైన కావ్యగుణాలు మిళితమై ఉండటం వల్ల సహృదయుడు రసానందం పొందుతాడు. ఇలాంటి అనుభవానికి లోనవుతున్నాడు అంటే ఆ కావ్యం సంగీత సాహిత్యాల పరస్పర సంబంధంలో ఉండటమే. "నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలు" అన్న తిలక్ మాట అక్షరసత్యం. సాహిత్యంలో ప్రతి అక్షరం అలాగే ఉండాలి. అప్పుడే పాఠకుడు ఆనందంలో పరమావధి పొందుతాడు. అటువంటి సాహిత్యానికి అందాన్ని చేకూర్చేది సంగీతం. సంగీతం నాట్యం లాగానే కవిత్వంలో కూడా మార్గదేశి సంప్రదాయాలు ఉన్నాయి. ఈ మార్గదేశి పదాలను సాహిత్యంలో మొదట ప్రస్తావించినది నన్నెచోడుడు.

మును మార్గకవిత లోకం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

బున వెలయంగ దేశీ కవిత పుట్టించితేను
తెనం గున నిల్పి రంధ్ర విషయం
బున జన చాళుక్యరాజు మొదలుగ వెలువర్"[1]

అయితే నన్నెచోడుడు తన కవితలో జాను తెనుగు పాలు ఎక్కువగా ప్రయోగించినా కూడా నన్నయ్య కవిత్వంలో తత్సమ సాహిత్యం ఎక్కువగా కనిపిస్తుంది. నన్నయ్య భారతంలో సంస్కృత వృత్తాలతో పాటు దేశీ ఛందస్సు అయిన సీసం, తేటగీతి, ఆటవెలది లాంటివి కూడా అనేకంగా ప్రయోగించాడు. పదాలు పాటలతో ఉన్న దేశీ కవిత నన్నయ్య కంటే ఉంది. అనేక శాసనాలే దీనికి ప్రామాణికంగా ఉన్నాయని చెప్పవచ్చు. ఇక్కడ ఒక విషయం ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. ఆనాటి కాలంలో ప్రజల్లో సాహిత్యం చొచ్చుకుపోయినట్లుగా సంగీతం కాని, నాట్యం కాని ఆదరణ లభించలేదు. ఆనాడు వినోద సమయాల్లో, రాజసభల్లో ఉత్సవ సమయాల్లో మాత్రమే నటగాయకులు కనిపించేవారు. తెలుగు సాహిత్యంలో సంగీతం అనేది సాహిత్యం, భక్తి జానపదం మరియు ఆధునిక సినిమా రంగాలలో సమ్మిళితమై ఉంటుంది. త్యాగయ్య కీర్తనలు, అన్నమయ్య పద సంకీర్తనలు, క్షేత్రయ పదాలు, ఇవన్నీ ఉన్నతమైన సాహిత్య విలువలను సంతరించుకొని ఉన్నాయి. త్యాగయ్య కీర్తనలు తెలుగు భాషకు గొప్ప సాహిత్య సంగీత సంపదను చేకూర్చాయి. ఆయన కీర్తనలతో పాటుగా నాటకాలు కూడా రచించారు. (నౌకాచరిత్రము, ప్రహ్లాద భక్తి విజయం) ఈ నాటకాలు కూడా సంగీత ప్రపంచంలో రాగతాళ గతులలో ప్రదర్శించబడ్డాయి.

15వ శతాబ్దం సాహిత్యంలో స్వర్ణయుగముగా అభివర్ణించడం జరిగింది. కృష్ణదేవరాయల కాలంలో వచ్చిన అనేక ప్రబంధాలలో సంగీతం గురించిన ప్రస్తావన అద్భుతంగా ఉంటుంది. వసుచరిత్ర, మనుచరిత్ర, ఆముక్త మాల్యద వంటి ప్రబందాలలో ఈ ప్రస్తావనలు మనకు కనిపిస్తాయి.

అల్లసాని పెద్దన రచించిన మనుచరిత్రలో కూడా సంగీత ప్రస్తావన ఉంది.
వాలారున్ కొనగోళ్ళ నీ వలసతన్ వాయించుచో నాటకున్
మేళంబైన విపంచి నిన్న మొదలున్ నీ వంట మించేసి యా
యాలాపంచె యవేళ బల్కెడు బ్రభూతాయతావాతాహతా
లోల త్తంత్రుల మేళవింపగదవే లోలాక్షి ! దేశాక్షికిన్ !"[1]

రాగాలకు సరిపడా నిర్ణీత స్వరానికి మార్చడానికి వీలుగా కదిలేమెట్లతో కూడిన వీణలు ఆనాటి సంప్రదాయం.

వసుచరిత్రలో రామరాజ భూషణుడు ఆనాటి రాగాల విషయంలో హిందోళ రాగానికి ఉన్న స్వరాలలో రిషభ, పంచమాలు కలిపితే వసంత రాగం అవుతుందని ప్రస్తావించాడు.

అరిగాపంచమ మేవగించి నవలాలవ్వేళ హిందోళమై
ఖరి సూపంచిక జాత మాత్మరవభంగ వ్యాకులం బైవనీ
ధర నాలంబిత పల్లవ ద్రత విధుల్దా ల్పందదీయధ్వనిన్
సరిగా గైకొనియెన్ వసంతము మహా సంపూర్ణ భావోన్నతిన్"[2]

మొదట ఋషభ పంచమాలు రెండు కాక 'సగమదని" అని ఐదు స్వరాలు కూడుకున్న ఔడవరాగమైన హిందోళములో దానిలోనే రిషభ పంచమాలు కలిపి వసంత రాగాన్ని ఆవ్వేళ సంపూర్ణరాగంగా ఆలపించారు.

ఆముక్త మాల్యదలో కృష్ణదేవరాయలు సంగీతద వాద్య ప్రస్తావన చేస్తాడు. విష్ణు చిత్తుని స్వపుర ప్రవేశంలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"మృదగంబు సాంగం భావజంచు దండె తాళంబులును కిన్నెర సన్నగాశెవీణముఖ"

అని అనేక వాద్యముల ప్రస్తావన చేస్తాడు. అలాగే మాలదాసరి కథలో బ్రహ్మవేళల వచ్చి మంగళ కైశికీ రాగం లో భగవంతుడుని స్తుతిస్తాడు. అతని వాద్యాల ప్రస్తుతి ఇక్కడ కనిపిస్తుంది. చిట్టి తాళాలు, దండె ఉపయోగించాడని చెఎ ్పాడు.[3]

ఆధునిక కాలంలో సంగీతానికి పరాకాష్ఠ చెందిన కావ్యం విశ్వనాథవారి మ్రోయి తుమ్మెద. అంటే ఆధునిక సా హిత్యంలో సంగీత కావ్యాలు ఉన్నా వాటన్నింటిలో మ్రోయితుమ్మెద శిఖరాగ్రమయినది. ఈ నవలలో విశ్వనాధ సంగీతా నికి బీజాక్షరమైన ప్రణవము నుండి అకార ఉకార మకారములు ఉద్భవించినాయని "ఓం" అనే శబ్దం నుండి సంగీత స ్వరాల పుట్టుక ఉందని చెప్పారు. ఈ నవల ఒక సంగీత విద్వాంసుని చరిత్ర. ఆ సంగీత విద్వాంసుని పేరు నారాయణరా వు. ఈయన కరీంనగర్ నివాసి, హిందుస్థానీ సంగీత విద్వాంసుడు. అంతేగాకుండా దేవీ ఉపాసకుడు. ఈయన సంగీత గానామృతానికి విశ్వనాథ వారు పునీతులయ్యారు. ప్రణవనాదంలో సంగీతం ఇమిడి ఉన్న సత్యాన్ని నారాయణ రావు జీ విత ఆధారంగా ఈ నవలలో విశ్లేషించారు. అందుకే ఈ నవలకు సితబంభరం (తెల్లని తుమ్మెద) మ్రోయి తుమ్మెద అని నామకరణం చేసారు విశ్వనాథ.

ఒక సంగీత విద్వాంసునికి ఎదురయ్యే పరిస్థితులను ఈ నవలలో స్పష్టంగా కనిపిస్తాయి. నారాయణరావు గారి గాయక విద్వత్తు ఇక్కడ మనకు ప్రస్ఫుటిస్తుంది. ఒక సంగీత విద్యార్థి దేశ పర్యటన చేస్తూ, అనేక మంది విద్వాంసులను కలుసుకొంటూ వారి వద్ద ఉండి విద్యార్జన చేస్తూ, విద్వాంసుడు అవుతాడు. అంటే "భ్రమణ పరిభ్రమణము" తుమ్మెద ఏ విధంగా అనేక పుష్పముల నుండి ఏ విధంగా మకరందాన్ని స్వీకరించి ఒక దగ్గర చేరుస్తాయో ఒక సాధకుడు అనేక వి ద్వాంసుల వద్ద సాధన చేసి విద్యను నేర్చుకొని విద్వత్తు పొందడమే ఈ "భ్రమణ పరిభ్రమణము" అందుకే ఈ నవల మ్రై ాయితుమ్మెద అయినది.

అనాహత నాదం నుండి ఆహత నాదం ఏ విధంగా తన ప్రస్తావన కొనసాగిస్తుందో, ఎన్నెన్ని రూపాంతరాలు చె ందిందో కవి అద్భుతంగా వర్ణించారు. సంగీత సాహిత్యాల సమ్మేళనం సరస్వతీ స్తనద్వయం, సంగీతం సాహిత్యము నం దు రసాస్వాదననే సరస్వతీ సాక్షత్కారము.

మనకు వేదాలలో సామవేద పఠనం నుండి సంగీత సంప్రదాయం మనకు కనిపిస్తుంది. వీటిలో ఛందస్సు, ల య, స్వరాల భావన మొదటి నుండి ఉంది. మహాభారతాన్ని అనువదించిన కవులు ఛందస్సుతో కూడుకున్న పద్యాల దా ్వరా శ్రవణానందాన్ని కలిగించారు. పద్యం కేవలం చదవడమే కాకుండా పాడుకోవడానికి కూడా అనుకూలంగా ఛందసు ్సను ప్రయోగించారు. పోతన భాగవతంలోని అనేక ఘట్టాలలోని పద్యాలు సంగీత మయములైనవి. గజేంద్ర మోక్షము, ్ర పహ్లాద చరిత్ర, రుక్మిణీ కళ్యాణం, నారాయణ కవచం, ఇలా అనేక ఘట్టాలలోని పద్యాలు సంగీత భావనతో పాడుకుంట ారు తెలుగువారు.

అంకిలి సెప్పలేదు చతురంగ బలంబుల తోడి నెల్ల యో
పంకజ నాభ నీవు శిశుపాల జరా సుతులన్ జయించి నా
వంకకు వచ్చి రాక్షస వివాహమునన్ భవదీయ శౌర్యమే
యుంకవ సేసి కృష్ణా ! పురుషోత్తమా ! చేకొని పొమ్ము వచ్చెదన్ ! – రుక్మిణీ కళ్యాణం – భాగవతం

ఈ ఒక్క పద్యం చాలు సంగీత సాహిత్యాలు కలబోసి ఉన్నాయని చెప్పడానికి. తాళ్ళపాక తిమ్మక్క రచించిన సు భద్రాకళ్యాణం ద్విపదలో రాయబడింది. సంగీత బాణీలతో అద్భుతంగా పాడుకోవడానికి వీలుగా రాయబడింది.

సినీ సాహిత్యానికి వస్తే సముద్రాల రాఘవాచార్యులు, ఘంటసాల, ఆరుద్ర, కృష్ణశాస్త్రి, దాశరథి, వేటూరి, ఆత్రే య లాంటి వారు సినీ సంగీతంతో పాటు సాహిత్యానికి పెద్దపీట వేసారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉదాహరణలుగా :

1. కృష్ణతరంగాల సారంగరాగాలు
   కృష్ణలీలా తరంగి నీ భక్తి గీతాలు
   సస్యకేదారాల సరస గాంధారాలు
   స్వరస హృదయ క్షేత్ర విమల గాంధర్వాలు
   క్షీరసాగర శయన దేవగాంధారిలో
2. సంగీత సాహిత్య సమలంకృతే
   స్వరరాగ పదయోగ సమభోషితే
   హే భారతీ మనసా స్మరామి
   శ్రీ భారతీ శిరసా నమామి.

తెలుగు సాహిత్యంలో సంగీతం అనేది ఒక అలంకారం కాదు, ఆత్మస్వరూపం. పద్యానికి లయ, గేయానికి రాగం, భావానికి స్వరం కలిసినపుడు చదివే పాఠకుడు సంపూర్ణ ఆనందాన్ని పొందుతాడు. అందుకే తెలుగు సాహిత్యం వినబడే సాహిత్యం, సంగీతం చదవబడే సంగీతంగా నిలిచింది.

ఉపయుక్త గ్రంథాలు :

1. సంగీత రత్నాకరము
2. వాగ్గేయకారుల చరిత్ర
3. కుమారసంభవం – నన్నెచోడుడు
4. ప్రబంధ సాహిత్యం
5. ఆరోహణ – బాలా త్రిపుర సుందరి
6. అన్నమయ్య సంకీర్తనలు
7. జానపద సాహిత్యం – బిరుదురాజు రామరాజు

తెలుగు సాహిత్యం --నాట్యకళ

- భమిడిపాటి గౌరీశంకర్

తెలుగు విభాగాధిపతి

గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ & మేనేజ్‌మెంట్

శ్రీకాకుళం

ప్రకృతిలో కనిపించే వాద్య - గాన - నృత్తములు అనుకూలమగు సందర్భములను గమనించి తొలిమానవులు వాటిని అనుసరించిరి.మనిషి ప్రారంభం నుండి సంఘజీవి. సుఖదుఃఖ సమయములో గుమిగూడి యుండుట సహజము. అట్లు చేరిన జన సమూహములు ఆనంద సమయములలో ఆట - పాటలను కొనసాగించేవారు. వారి యొక్క ఆట, పాటలే సంగీత - సాహిత్య -నృత్యములకు బీజ

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రూపములనంటారు. "వివాహము, పుత్రోదయము, ప్రమోదము, అభ్యుదయము మున్నగు సమయములందు వినోదముల కొరకు నృత్తము ప్రవర్తితమైనద"ని భరతముని మహర్షుల ప్రశంకు సమాధానమిచ్చెను. ఇలా వెలువడిన తొలి మానవుని ఆట - పాట (ballad dance) నుండియే సర్వ కళలను ఉత్పన్నములైనవని ప్రొఫెసర్ ఆర్.జి. మౌల్టిన్ సిద్ధాంత రూపమున ప్రతిపాదించెను. గ్రీకు విషాద నాటకోత్పత్తి - వికాసములను గొర్చి వివరించునట్లు ప్రతిపాదించిన సిద్ధాంతమిది. అయినా సర్వభాషలకును వర్తించునని విమర్శకుల విశ్వాసము.

విద్యార్థులు భరతముని నాట్యశాస్త్రమును గురించి తెలుసుకొనే అవకాశం ఉంది. నాట్యశాస్త్రము శరీఎరమునకు ఆరోగ్యమును సమకూర్చుతుంది. శరీరమును అనేక రకముల భంగిమలలో 'నాట్యం' అనేది నియత్రించగలదు. దీని వలన శరీరాకృతి, అవయవముల ఆరోగ్యము వంటీవి సంప్రాప్తించును. మ్యారో బిక్ష్ అనె ఆధునికమైన, శాస్త్రియమైన, జానపదమైన మూలరూపమైన భారతీయ నృత్యం గురించి విద్యార్థులు తెలుసుకొని ప్రాథమిక సూత్రములైన అభ్యసిస్తే ఆరోగ్యం సిద్ధించే అవకాశముందని గ్రహిస్తారు.

భారతీయ నాటక కళా విజ్ఞాన సర్వస్వముగా వెలసిన మహాగ్రంథము భరతముని విరచితమైన నాట్యశాస్త్రము. ఇది క్రీస్తుశకము ప్రారంభంకు ముందే రచింపబడినదని పేర్కొనవచ్చును. 'నాట్య 'మనగా ప్రదర్శించు నాటకము, లేదా నాటక ప్రదర్శనము. నాట్యశాస్త్రమునందు కవి దృష్టిలో నాటక రచనా విధానము విపులముగా వివరించబడినది. ఈ నాట్యశాస్త్రమునకు అభినవగుప్తుడు (క్రీ.శ.10వ శతాబ్దం) 'అభినవ భారతి ' అను పేర ప్రామాణికమగు వ్యాఖ్యానమును రచించెను. "ప్రణమ్య శిరసా దేవో పితామహేశ్వరో/ నాట్యశాస్తం ప్రపక్ష్యామి బ్రహ్మాణా య దుదాహృతం" అని ప్రతిజ్ఞ చేసి, నాట్యశాస్త్ర ప్రవచనమునకు పూనుకొన్న భరతముని 'నాట్యశాస్తము ' (నాట్యవేదము) బ్రహ్మోక్తమని నిర్దేశించి, దానికి దివ్యత్వమును ఆపాదించెను. ఇందుకు పెద్ద కథ ఉందనే వారున్నారు. (భరతుడనగా నటుడని అర్థము కూడా ఉన్నది) తొలి మానవుని ఆటా - పాట నుండి సర్వ కళలు విలసిల్లినవని విశ్వసించువారు నాట్యకళ యొక్క దివ్యత్వమును అంగీకరించురు. ఇట్టి నాట్యశాస్త్రమునందు కొన్ని సార్వకాలిక సత్యములున్నవని.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

1. గ్రామ్య ధర్మ ప్రవృత్తికి లోనైన యుగ సంధిలోన ప్రజలకు స్వధర్మ నిరతులను కావించుటకు దృశ్యము, శ్రవ్యము, లలితాత్మకమును అయిన కళగా నాట్యమవతరించెను.

2. నిర్విఘ్నముగా నాట్య ప్రయోగము జరగవలెనన్న "నాట్యగృహము " అవస్రము. ఇదు ఇందు పాఠ్య గేయములు శ్రవ్యతరములై యుండును. గ్రంథాతరమున పాలకుల ధర్మములన్నియు 'నాట్య ' ప్రధానము శ్రేష్టముగా ఉండును.

3. నాట్యమనగా నాటక ప్రదర్శనము కావున వాటికి చెందిన కళలు 'సాహిత్య, సంగీత, నృత్త, గీత, వాద్య, చిత్ర, శిల్పాదులు ఇందు ప్రయిక్తకములు.

4. సుకుమార ప్రయోగమునకు స్త్రీలే సమర్ధులు. నాట్యము స్త్రీ పురుషు లిరువురు చేతను చక్కగా ప్రదర్శించవలయును.

5. భరత శిష్యులు తొలి ప్రదర్శనములను రెండింటిని బ్రహ్మకు రచించి, అభ్యాస సమయములందు, ప్రయోగకాలమందు వారితో కూడానుండెను. ఇందుకు కళావేత్తలు, కళాహృదయుల సహకారము అవస్రము. కావుననే నాట్యము "సహకా కళ" (Co-operative art)

6. నాట్యమును ప్రదర్శించుటకు యోగితుల్యులైన నటీనటులు కావలయును.

7. నాట్య ప్రయోగము యజ్ఞమువంటివి. కనుకనే కాళిదాసు నాట్యమును "చాక్షుస క్రతువు "గా పేర్కొనెను.

నృత్త - నాట్య –నృత్యము: నృత్త నాట్యములలో ఏది ప్రాచీనము? వాని ఆవిర్భావము ఏది? నాట్య - నృత్త - నృత్య పదములకు మూలమైన నట్ - నృట్ అనునవి సంస్కృత ధాతువులా? లేక ప్రాకృత ధాతువులా? అనెడి చారిత్రక విచారణమును ప్రాచీన భారతీయాలంకారికులు ఎవ్వరునూ చేసినట్లు కనబడదు. ఇట్టీ విమర్శనను ఆధునిక సంస్కృత పండితులు ప్రారంభించారు. 'నట్' ధాతువు నుండి నాట్యము అను పదము (నటనము, నటుడు, నటి అనే పదములు), 'నృత్' అను ధాతువు నుండి 'నృత్తము' అను పదము (నర్తనము, నర్తకి, నర్తకుడు అను పదములు), 'నృత్ ' అను ధాతువునకు 'క్యచ్' అనే ప్రత్యయము చేరి 'నృత్యము' అనే పదములు సంస్కృత ధాతువులనియు వారి అభిప్రాయము. 'నాట్' అనే ధాతువు నుండి 'నాట్Yఅము' అను పదము వచ్చినదని ప్రాచీన భారతీయాలంకారికులు (నాట్య దర్పణ కర్తలు - క్రీ.శ. 1100- 75) తెలిపెను. 'నృత్' 'నట్'

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ధాతువులు ఋగ్వేద కాలము నుండి కలవని తెలియుచున్నది. కాని.. ఇందు 'నట ' శబ్దమునకు 'వ్యాపించు' అను అర్థమును మాత్రమే వాడకములో ఉన్నదని తెలియుచున్నది. వివిధ రూపములలో "నృత్య" అనెడి పదము వేదములన్నింటిను కలదు. కాని అది కూడా 'నృత్తము' అను అర్థము వలననందే అది ప్రయుక్తమైనదని విమర్శకుల అభిప్రాయం. కావున నాట్యము ప్రత్యేక కళగానే ఆవిర్భవించినది. అభివృద్ధి చెందినది.

పతంజలి కాలమున (క్రీ.పూ. 2వ శతాబ్ది) నటులు సకుటుంబముగా ప్రదర్శనము చేసేవారు. ఈ అంశమును పాణిఈయ షష్ఠాధ్యాయ ప్రథమ పాద ద్వితీయ సూత్రమును వ్యాఖ్యానించిరి. నాట్య శాస్త్రమందు నృత్తము (తాండవము), నాట్యము అను పదములు కలవు. కాళిదాసు (క్రీ.శ. 4వ లేదా 5 శతాబ్ద) మాళవిక 'భవిత 'మనెడి 'నాట్యము 'ను ప్రదర్శించినట్లు తన మాళవికాగ్ని మిత్రమునందు పేర్కొనెను. ఇది అభినయ పూర్వకమైన నృత్తమన్నమాట; దీనినే 'నృత్య 'మందురు. అయితే కాళిదాసు నాట్య పదమును కూడా ప్రయోగించెను. "నాట్యం భిన్నరుచేః జనన్య భుధాప్యేకం సమారాధనం". నిఘంటుకారుడు అమర సింహుడు (క్రీ.శ. 4వ శతాబ్ది) "తాండవం, నటనం, నాట్యం, లాయం, నృత్యంచ నర్తనే ' (అమరకోశము - నాట్య వర్గము - 9సూ) అని వివరించెను. ఇందు నృత్త పదము ఏ అర్థమునందు ప్రయుక్తమయినదో తెలియదని పండితుల అభిప్రాయం. క్రీ.శ. 15వ శతాబ్దానికి చెందిన విప్రదాసుడు తన 'సంగీత చంద్రము 'నందు 'నాట్యము నృత్యమునకు పర్యాయ పదముగా 'కంపడుచున్న 'దని స్పష్టముగా తెలిపెను. అట్లే "నృత్య శబ్దము నృత్తమునకు పర్యాయపదముగా వర్తించుచున్నదనెను. నాట్య - నృత్య - నృత్త పదములను ఒకటితో మరొకటి పోల్చి నిర్వచించుటకు పూనుకొనిన వారిలో ధనుంజయుడు (క్రీ.శ. 10వ శతాబ్దం) ప్రథముడని చెప్పవచ్చును. ధనంజయ, ధనికుల అభిప్రాయము ప్రకారము వీటిని క్రింది విధముగా వర్గీకరించవచ్చును.

నాట్యము	నృత్యము	నృత్తము
1. అనుకరణాత్మకము	- అనుకరణాత్మకము	- గాత్ర నిక్షేప సూత్రము
2. రసాశ్రయము	- భావాశ్రయము	- తాళ-లయాశ్రయము
3. సాత్వికాభినయ బహుళము	- ఆంగికాభినయాశ్రయము	- కేవలము ఆంగికాభినయం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

4. నాటకాదులందలి భేదము - డోంబి - శ్రీగదితాదులందలి - భేదములు

5. దీనిని నిర్వర్తించువాడు నటుడు - దీనిని నిర్వర్తించువాడు'నర్తకుడు' - దీనిని నర్వర్తించ్చువాడు 'నర్తకుడు '

6. వాక్యార్థాభినయము - పదార్థాభినయము - అభినయ శూన్యము

7. 'నట్ ' ధాతు నిష్పనము - 'నృత్ ' ధామ నిష్పనము - 'కృత్ ' ధాతు నిష్పనము

8. శ్రవ్యము , ప్రేక్షణీయము - ప్రేక్షణీయము - ప్రేక్షణీయము (సంవాదాత్మకము)

శాంతనికేతన్ చెందిన డా.కె.ఎం. వర్మగారు నాట్యశాస్త్రమందలి సమాధానమును పురస్కరించుకొని నాట్య -నృత్త -నృత్యము పదములను గూర్చి విపులమైన చర్చ చేసారు. పరమేశ్వర ప్రయుక్తము నృత్తము. బ్రహ్మ సృష్టిచే 'నాట్యము ' వెలసినది. భరతముని నృత్త (తాండ), నాట్యములను సమ్మిళితము చేయగా నృత్యము ఆవిర్భవించినది. నాట్యము వాక్యార్థాభినయము అగుటచేత రసాశ్రయమని, నృత్యము పదార్థాభినయమగుట చేత భావాశ్రయమని, నృత్తము అభినయ శూన్యమగుట చేత గాత్ర నిక్షేపమాత్రమనియు ప్రాచీనుల మత సారాంశము.

నాట్యము - కొన్ని పదములు: నాట్యము, దృశ్యకావ్యము, ప్రేక్షకావ్యము, ప్రేక్ష, ప్రేక్షణీయము, రూపము, రూపకము, నాటకము అనెడి పర్యాయ పదములుగా ఉన్నవి. శ్రవ్యము, దృశ్యము అయిన నాట్యము త్రైలోక్య భావానుకీర్తనము. నాట్యము లోకమునందలి సుఖదుఃఖములే నాట్యమందును, ప్రదర్శితమగును. కావున నాట్యము లోకావస్థకు అనుకరణము. నాట్యము లోకము కంటే భిన్నము (అనగా అభినయ ప్రధానము) ఇందు చతుర్విధాభినయములు కలవు. 1. సాత్వాకాభినయము 2. ఆంగికాభినయము మూడు విధములు - ముఖము, శరీరము, చేష్టాకృతము 3. వాచికాభినయము (ఇందు - భాష, వ్యాకరణము, ఛందస్సు, లక్షణములు, అలంకారములు, గుణములు, దోషములు, సంభోదనా పద్ధతి, నామకరణ, కాకు స్వర వ్యంజనము, విరామము అను అంగములు కలవు) 4. ఆహార్యాభినయము (అనగా నేపథ్య సంబంధమైనది.) ఇది నాలుగు విధములు 1. పుస్తకము 2. అలంకారము 3. అంగరచన 4. సంజీవము.

నాట్య ప్రదర్శన ప్రధానము

1. రసాస్వాదము - నాట్యమునందు రసవత్త ప్రయోగము కలదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

2. సీనరీ (Scenery) నేటి కాలమున 'దృశ్యము' (Spectacle) అనగా రంగాలంకరణము ప్రాధాన్యము వహించుచున్నది. కాని - పూర్వీకులు ఎవరూ 'సీనరీ'లకి ప్రాముఖ్యతనివ్వలేదు.

నాట్య ప్రయోజనములు:

1. సాంఘీక కళ: దృశ్యము, శ్రవ్యము, లాలిత్యము అయిన నాట్యకళ సార్వపర్ణికకు చెప్పబడింది. (సర్వజనోపభోగ్యమైన కళ).

2. సమాహార కళ: లలిత కళలైన కవిత్వము, సంగీతము, చిత్రలేఖనము, విగ్రహ శిల్పము, వాస్తు శిల్పము అనునవి నాట్యమునందు ఉండుటచే ఇది సమాహారకళ.

3. సహకార కళ: నాట్యమనగా రూపక ప్రయోగము. కావున సమాహార కళే కాదు. సహకార కళ కూడా. కవి, కవులు, నటులు, ప్రేక్షకులు, నటులు ఇలా అందరూ ఇందులో భాగస్వాములే.

రకములు : 1. సంప్రదాయ నృత్యాలు లేదా శాస్త్రీయ నృత్యాలు, 2. జానపద, గిరిజన నృత్యాలు.

శాస్త్రీయ నాట్యరీతులు : కూచిపూడి, భరతనాట్యం, కథక్, కథకళి, మణిపురి, ఒడిస్సీ, మోహినీ అట్టం, సత్రియ నృత్యం, యక్షగానం. **జానపద నాట్యరీతులు ఆంధ్ర:** వీధినాటకం, బుర్రకథ, కోలాటం,పేరణి, తోలుబొమ్మలు, ధింసా, చిందు నృత్యాలు.

అసొం - బిహు, ఖేల్ గోపాల్, రస్ లీల్, కనోయ్, తబల్

బీహార్ - జతాజతిన్, జదుల్, ఛేడ్ కథాపుల్లి, బఖో, జిజియా

గుజరాత్ - గర్బ, దాడియారస్, టిప్పణి, గోంఫ్, భావై

గోవా - ధక్తో, షిగ్మో, తలగడి, టోంగమేల్, మూసల్ ఖేల్

హర్యానా - జుమర్, ఫాగ్, దాఫ్, ఢమాల్, లూర్, గుగ్గ

హిమాచల్ ప్రదేశ్ - జోవా, జాలి, దాగి

జమ్మూ కాశ్మీర్ - రౌఫ్, హీకత్, చక్రి, కుడ్, దమాలి

కర్ణాటక - హుత్తరి, సుగ్గి, కునితి, యక్షగానం

(ఇలా కేరళ, మహారాష్ట్ర), మధ్య ప్రదేశ్, ఒడిసా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ అనే రాష్ట్రాలకు తమవైన ప్రత్యేకత కలిగిన నృత్యాలు ఉన్నాయి.)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నృత్యం: ప్రపంచవ్యాప్తంగా నృత్య ప్రదర్శనలు మరియు నృత్యపోటీలు వివిధ శైలులు మరియు ప్రమాణాలను ప్రదర్శిస్తాయి. నృత్యం అనేది వ్యాయామం లేదా స్వీయ వ్యక్తీకరణ రూపంలో ఒంటరిగా కూడా పాల్గొనవచ్చును. నృత్యం అనేది సాధారన మానవ ప్రవర్తన తగిన నృత్యరూప కల్పన అవసరం ఉండదు. అన్ని భారతీయ శాస్త్రీయ నృత్యాలు నాట్యశాస్త్రంలో వివిధ స్థాయిల్లో పాతుకుపోయాయి. అందువలన సాధారణ లక్షణాలు పంచుకుంటునాయి. ఉదాహరణకు ముద్రలు. వీటిలో అనేక రకాలున్నాయి.

• బ్యాలెట్ • సమకాలీన నృత్యం • జాజ్ • హిప్.హాప్ • ట్యాప్ డాన్స్ • బాల్ రూం • లాటిన్ • సంప్రదాయి (జానపద) • ఆధునిక నృత్యం (క్లాసికల్ బాలెట్) • లిరికల్ డాన్స్ • బెల్లీడాన్ • స్ట్రీట్ డాన్స్ • బాలీవుడ్ నృత్యం • వైమానిక నృత్యం (హుప్స్ మరియు ట్రాపెజీలు వంటి ఉపకరణాలపై ప్రదర్శించేది)

"నాటకమితి నాటయతి విచిత్రరంజనా ప్రవేశనా సఖ్యానం

హృదయం సర్తయతీతి నాటకం "

ఆధార గ్రంధాలు:

1.తెలుగు నాటకం- వికాశం.. డా. పి. ఆర్. అప్పారావు.... నాట్యమాలా ప్రచురణ

2.శివ తాండవం... పుట్టపర్తి నారాయణాచార్యులు... నవోదయ

3.భారతీయ నాట్య శాస్త్రం.... సిద్ధే ంద్రయోగి.... టి.టి.డి. ప్రచురణ

తెలుగు సాహిత్యంలో ఆహార విజ్ఞానము

–డా.కాకుమాని శ్రీనివాసరావు,

తెలుగు విభాగాధిపతి,

ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమవరం.

ఉపోద్ఘాతము :

మహాకవి గురజాడ అప్పారావు తన చివరి రోజుల్లో మేడ పై మంచం మీద పడుకొని ఉన్నాడు. వైద్యుడు, కొడుకు,భార్య కూడా అక్కడే ఉన్నారు. మహాకవి తన కొడుకుని చూసి "బాబూ! నాకు కోకో వైన్ తాగాలని ఉంది, అలాగే ఒక తాంబూలం కూడా తీసుకురా'' అన్నాడు. దానికి కొడుకు వైద్యుని అనుమతి కోసం చూసాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అప్పుడు వైద్యుడు సరే తీసుకురండి అన్నట్లుగా సైగ చేసాడు. దాన్ని గమనించిన మహాకవి వైద్యుని దగ్గరికి పిలిచి, ఆయన చేయి పట్టుకొని ''మన తెలుగు భాషలో ఇప్పటివరకు ఏమితినాలి? ఏమి తినకూడదు, అని చెప్పే ఆహారశాస్త్రమే లేదు. నేను బ్రతికుంటే దానిని రాస్తాను'' అన్నాడు. మరికొన్ని నిమిషాల్లోనే అది నెరవేరకుండానే మహాకవి మరణించాడు.

అది 1915. ఆ తర్వాతా, ఇప్పుడు కూడా అలాంటి పుస్తకాలు తెలుగులో తక్కువే. అయితే ఆయుర్వేదంలో మాత్రం ఆహార శాస్త్రానికి సంబంధించి ఎంతగానో ప్రాధాన్యం ఇవ్వబడింది. అంతకుముందు వేదాలు, ఉపనిషత్తులలో కూడా ఆహార శాస్త్ర సంబంధమైన అంశాలు ఎక్కువగానే చర్చించబడ్డాయి. 1500 సంవత్సరాలకు పూర్వమే నాగరక జీవనం వల్ల ఎలాంటి అనర్థాలు సంభవిస్తాయో చరకుడు చాలా ముందుగానే ఊహించి చెప్పినట్లు అయింది. "అతో నిమిత్తం శిథిలీ భవంతి మాంసాని విముచ్యంతే సందయః (కీళ్లు శిథిలం అవుతాయి)విదహ్యతే రక్తం (రక్తపీడనం లాంటివి సంభవిస్తాయి) విష్యందతే చానల్పం మేదః (కొవ్వు పలుచబడి శరీరంలో అధిక భాగం ఆక్రమిస్తుంది) న సందీయతే ఆస్థిషు మజ్జా (ఎముకల లోపల మజ్జ, మూలుగు తగ్గిపోవడం, దానివల్ల ఎముకలు శిథిలం కావడం జరుగుతుంది) శుక్రం న ప్రవర్తతే (శరీర ధాతువుల సారమైన శుక్ర ధాతువు క్షీణించి రోగాలు వచ్చి ఓజస్సు తగ్గుతుంది) నిరుత్సాహ: స్వసితి అసమర్థశ్చేష్టానం శారీర మానసీనామ్ నష్ట స్మృతి బుద్ధి ఛ్చాయో రోగాణామ ధిష్టానా భూతోన సర్వమాయుర వాప్నోతి" అన్నాడు చరకుడు వీటన్నిటికీ మన ఆహార విహార వ్యవహార తప్పిదాలే కారణమని కూడా చెప్పాడు.

సుశ్రుతుడు కూడా రోగాలు రెండు విధాలు అని చెప్తూ శారీరకమైన రోగాలకు భౌతికమైన ఔషధాలతోనూ, మానసికమైన రోగాలకు శబ్ద స్పర్శ రూప రస గంధాదులతో చికిత్స చేయాలని చెప్పటం నాలో పెద్ద అలజడి కలిగించింది. ఎందుకంటే సాహిత్యంలో లేదా కవిత్వంలో ఈ శబ్ద స్పర్శ రూప రస గంధాదుల ఆస్వాదనను వర్ణించి, వాటి యొక్క భావ, విభావాలతో కవి లేదా రచయిత సౌందర్య అనుభవాన్ని కలిగించటం మనకు తెలిసినదే. ఈస్తటిక్స్ లేదా కళాతత్వశాస్త్రం ఈ అంశం గురించి అధ్యయనం చేస్తుంది. ''AESTHETICS IS THE SCIENCE OF SENSORY COGNITION'' అని ఆ శాస్త్ర ప్రవర్తకుడు అలెగ్జాండర్ బౌమ్ గార్డెన్ చెబుతాడు. మనిషి ఈ ప్రపంచం నుండి పొందిన ఐంద్రియ అనుభవాలను కవి లేదా రచయిత అలౌకికమైన తన వర్ణన చేత రసాస్వాదన దిశగా వీటిని రససిద్ధి కోసం ఉపయోగించటం జరుగుతుంది. ఈ అంశాన్ని భరతుడు తన నాట్య శాస్త్రంలోనూ సిద్ధాంతీకరించి చెప్పాడు. అంటే రోగాలకు ఆహారంతో పాటు అక్షరం కూడా ఔషధం అవుతుంది. సౌందర్యాత్మకమైన ఒక సాహిత్య రచన యొక్క రసాస్వాదన మనలోని మానసిక రోగాలకు చికిత్స చేయగలుగుతుందని తెలిసి ఇది ఒక అద్భుతంగా భావించాను. శారీరక వ్యాధులకు మూడు ముఖ్య కారణాలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉంటాయని చరకుడు చెప్తున్నాడు. బుద్ధిని స్మృతిని ధృతినీ సరైన విధానంలో ఉపయోగించకపోవడమే శారీరక రోగాలకు కారణం అవుతుంది. బుద్ధి అంటే శరీరానికి ఏది మేలు చేస్తుంది?ఏది కీడు చేస్తుంది?అనే విషయాలకు సంబంధించిన జ్ఞానం. స్మృతి అంటే మన ఆహార విహారాలు మనకి మేలు చేస్తున్నాయా లేక చెడు చేస్తున్నాయా అనే ఆలోచన మరియు విచారణ.

ఇక ధృతి అంటే సంయమనం లేదా నిగ్రహం. మనకు ఒకటి హాని చేసేదని తెలిసినప్పుడు దానిని మానడం,మేలు చేసే దానిని కొనసాగించడం అనే ఆచరణే ధృతి. ఈ మూడింటిని అసలు ఉపయోగించకపోవడం,స్వల్పంగా ఉపయోగించటం,మరీ అతిగా ఉపయోగించడం వలన వ్యాధులు మనకు కలుగుతాయి. అలాగే మనకున్న ఐదు జ్ఞానేంద్రియాలు,ఐదు పంచేంద్రియాలు,ఒక ఉభయేంద్రియమైన మనసు... వీటితో మనం చేసే అయోగం,హీనయోగం,అతి యోగం,మిథ్యాయోగం వ్యాధులకు కారణం అవుతుందని ఆయన సూత్రీకరిస్తాడు. అంటే ఇంద్రియాలను సరైన రీతిలో ఉపయోగించుకోకపోవడం,హీనమైన రీతిలో లేదా అల్పస్థాయిలో వినియోగించుకోవడం,అతిగా విపరీతంగా ఉపయోగించుకోవడం. ఇక మిథ్యా యోగం అంటే ఇంద్రియాలను చేయ కూడని రీతిలో చేయించడం. సాహిత్యంలో వీటి యొక్క సద్వినియోగంతో కూడిన సృజనసృష్టి జరిగి పఠితల మనసుకు స్వస్థత కలుగుతుంది అని నా ప్రతిపాదన.

అసలు ఈ సదస్సుకు ఆహార విజ్ఞానం గురించి వ్యాసం రాద్దామన్న సంకల్పానికి ప్రేరణ శ్రీమత్తిరుమల వేంకట రాజగోపాలాచార్యులు గారి 'అన్న విజ్ఞానం' అన్న గ్రంథం.

ఈ అన్న విజ్ఞానము అనే గ్రంథంలో వేదాలు ఉపనిషత్తులలో అన్న ప్రాధాన్యతని గురించి ఏమి చెప్పబడిందో,ఆ విషయాలను కూలంకషంగా ప్రస్తావించడం జరిగింది. ఉదాహరణకి చాందోగ్యోపనిషత్తు నుండి అన్నమయంహి సోమ్య మనః అనే అంశాన్ని ప్రస్తావించి ,అన్నము వలన మనసు తయారవుతుంది,ఆ మనసు నుంచి భావం పుడుతుంది,భావం వలన భవము ఏర్పడుతుందని,మనం తిన్నటువంటి అన్నం మన మనసులోని భావాలకు కారణమవుతుందని ఆయన చర్చించారు. అన్న ప్రభావం భావం పై ఉండటం వలన మనం తినే అన్నంలో ఏ గుణదోషాలైతే ఉన్నాయో ఆ గుణ దోషాలు మనలోకి అంటే మన భవంలోకి సంక్రమిస్తాయి. మనకు అన్నం ఎందుకు -శరీర పోషణానికి. శరీర పోషణం ప్రాణధారణ కోసం. ప్రాణధారణ విజ్ఞాన సముపార్జన కొరకు. విజ్ఞానము ఆనందోపలబ్ధికి అని ఆయన వివరించారు. అంటే అన్నం మూలంగా చివరికి ఆనందం కలగాలని ఆయన చేసిన ప్రతిపాదన.

చాందోగ్యోపనిషత్తు ఆరో అధ్యాయంలో ఉద్దాలకుడు శ్వేతకేతునికి "తత్త్వమసి" అనే మహావాక్యాన్ని వినిపించినప్పటికీ, బ్రహ్మం అనగా చైతన్యం అనే సత్యం అతని అనుభవంలోకి రాక పోవడంతో, శరీరం–మనస్సు–

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జ్ఞానం మధ్య ఉన్న అంతర్గత సంబంధాన్ని స్పష్టపరచడానికి పదిహేను రోజుల ఉపవాసాన్ని విధిస్తాడు.ఈ ఉపవాస కాలంలో శ్వేతకేతుని జ్ఞానం క్షీణించటం, అన్నం స్వీకరించిన తరువాత మళ్లీ జ్ఞానం ప్రకాశించటం ద్వారా, ఆహారం మనస్సుగా, మనస్సు జ్ఞానంగా, జ్ఞానం జీవనచైతన్యంగా మారే క్రమబద్ధమైన తాత్విక ప్రక్రియను ఉద్దాలకుడు అనుభవాత్మకంగా చూపిస్తాడు.

తినబడిన ఆహారం మూడు భాగాలుగా విభజింపబడి, స్థూల భాగం మలముగా, మధ్య భాగం మాంసముగా, సూక్ష్మ భాగం మనస్సుగా మారుతుందని ఉపనిషత్తు ప్రకటించగా, ఇదే క్రమంలో నీరు ప్రాణంగా, వాక్కుక్తిగా, తేజస్సు బుద్ధిగా, అస్తి–మజ్జలుగా పరిణమించటం ద్వారా శరీర నిర్మాణం సప్త ధాతువులుగా వికసిస్తుంది.ఈ ఉపనిషత్ భావమే ఆయుర్వేదంలోని రసం, రక్తం, మాంసం, మేద, అస్తి, మజ్జ, శుక్రం అనే సప్త ధాతు సిద్ధాంతానికి తాత్విక మూలమై, శరీరం జ్ఞానానికి అడ్డంకి కాక, శుద్ధమైతే జ్ఞానం ప్రకాశించే సాధనాక్షేత్రమని నిర్ధారిస్తుంది.

అందుకే ఉపనిషత్తు "అన్నమయం హి సోమ్య మనః" అని సాధికారికంగా ప్రకటిస్తూ, ఆహారమే మనస్సుకు మూలమని, మనస్సే బ్రహ్మజ్ఞానానికి ద్వారమని స్పష్టం చేస్తుంది.

ఇదే భావం తైత్తిరీయోపనిషత్తులో భృగు బ్రహ్మవిద్యలో "అన్నం బ్రహ్మేతి వ్యజానాత్" అనే వాక్యంగా విస్తరించి, అన్నం నుంచే జీవులు జన్మించి, అన్నం వల్లే జీవించి, చివరకు అన్నంలోనే లయమవుతాయని ప్రకటిస్తుంది.

అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలన్నింటికీ ఆధారమైన తత్త్వం బ్రహ్మమే కావడంతో, అన్నం భోగ్యం మాత్రమే కాదు, భోక్త కూడా బ్రహ్మమేనని ఉపనిషత్తు జీవనాద్వైతాన్ని ప్రతిపాదిస్తుంది.అందువల్ల "అన్నంచ బ్రహ్మ భోక్తాచ బ్రహ్మ" అన్న భావనలో, తినేవాడు–తినబడేది–తినే క్రియ అన్నీ బ్రహ్మమేనని, భోక్త–భోగ్య భేదం అద్వైత సత్యంలో లయమవుతుందని స్పష్టమవుతుంది. ఈ సందర్భంలో "తత్త్వమసి" అనే మహావాక్యం, నీవు కేవలం శరీరమూ కాదు, మనస్సూ కాదు, జ్ఞానమూ కాదు, తినేవాడూ కాదు, తినబడేదీ కాదు, ఈ అన్నమయ–ప్రాణమయ–మనోమయ–విజ్ఞానమయ వ్యవస్థ మొత్తాన్ని ప్రకాశింపజేసే సాక్షి చైతన్యమైన బ్రహ్మమే నీవు అనే పరమార్థంగా అవతరిస్తుంది. ఈ పూర్వ రంగం అంతా యెందుకంటే భారతీయ జ్ఞాన వ్యవస్థలో యెన్నో యేండ్ల నుంచి ఒక పరంపరాగతమైన అనుభవ విజ్ఞాన ధార క్రమంగా వికసించిందని నిరూపించటానికే.అయితే పెను విపత్తు లాంటి విషాదమేమంటే ఆ విజ్ఞాన ధార నేడు ఆగి పోవటమే.భారతీయమైన రాచరిక వ్యవస్థ అంతమై విదేశీ జాతుల దాస్యంలో ఇది కనుమరుగై మనది మనకే అపరిచితమై పరాయీకరించ బడింది. ఇప్పుడు ఇలాంటి మేధోమథనాలతో కూడిన సదస్సుల సహకారంతో తిరిగి ఆ విజ్ఞాన విచార ధారను పునఃపునరుజ్జీవింప చేయటమే మనం చేయ వలసిన కర్తవ్యం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయమైన జ్ఞానం,విజ్ఞానం,జీవన దర్శనం ఇందులో ప్రధానమైన అంశాలు.మానవ కోటికే కాక సకల చరాచర జగత్తుకీ అవసరమైన ఆహార విజ్ఞానం తెలుగు సాహిత్యంలో ఎలా ప్రతిఫలించిందీ అనే అంశం ఎంతో ఆసక్తికరమైనదిగా అనిపించింది.

శ్రీ మదాంధ్ర మహాభారతం:

మహాభారతంలో ఆది పర్వంలోనే ఈ ఆహార విజ్ఞాన విశేషాలు యెదురవుతాయి.పైల శిష్యుడైన ఉదంకుడు గురుపత్ని ఆజ్ఞపై పౌష్య దేవి కుండలాలను తీసుకురావడానికి బయలుదేరాడు. దారి మధ్యలో మహోక్షమునెక్కిన ఒక దివ్య పురుషుడు వృషభ గోమయాన్ని భక్షించమని సలహా ఇచ్చాడు.గోమయపు అశుచి వలన ఉదంకునికి పౌష్య దేవి కన పడదు. మాలిన్య ప్రక్షాళన అనంతరం ఆమెను దర్శించుకుని కుండలాలను పొందాడు. పౌష్య మహారాజు ఆతిథ్యం ఇచ్చినప్పుడు అన్నంలో వెంట్రుక ఉండడంతో కోపించి అతడిని అంధుడివి కమ్మని శపిస్తాడు. అల్ప దోషానికి పెద్ద శాపం ఇచ్చాడనే కోపంతో ఉదంకునికి సంతానం కలగకుండా ప్రతి శాపం పెడతాడురాజు.ఉదంకోపాఖ్యానంలో ఆహారాన్ని పవిత్రంగా భావించాలని, నిందించరాదనే సూచన ఉంది.బహుశా దీనికి మూలం తైత్తిరీయోపనిషత్తు లోని అన్నం న నింద్యతే అనే ఋషి వాణి కావచ్చు. వృకోదరుడు అంటే భీముడు అని అర్థం. తోడేలు వంటి పొట్ట లేదా నడుము కలవాడు. అన్ని జంతువులలో కెల్లా ఎక్కువ ఆకలి, బలమైన జఠరాగ్ని కలిగిన జంతువు తోడేలు. భీమునికి బండెడు అన్నం తిన్నా పొట్ట రాదు. అలాంటి భీమునికి విషం కలిపిన అన్నం పెట్టారు. అతని జఠరాగ్ని బలం విషాన్ని సైతం అరిగించేసింది. అలా కాక మందాగ్ని కలిగి ఉంటే అమృతం తిన్నా విషమవుతుంది. రోగాలు వస్తాయి, ఎలర్జీలు కలుగుతాయి అని ఆహార చరిత్ర కారుడు జీ వి పూర్ణచందు రాశారు.

శాంతి పర్వంలోని పర్వత నారద వృత్తాంతము, సువర్ణ ష్ఠీవి కథలో త్రాగకూడని, తినకూడని పదార్థాల జాబితాను చూడవచ్చు.అభోజ్యాలు, ఆపేయములు - గుర్రపు పాలు, ఒంటె పాలు, గాడిద పాలు త్రాగరానివి. స్త్రీ పాలు, గోవు ఈనిన పది దినములలోని పాలు, ప్రేతకర్మల అన్నం, జాత మృత సౌచ అన్నము తినరానివి.పూలమ్మి వాని అన్నము, మద్యముతో కలిసిన మాంసమును తినరాదు. బ్రాహ్మణుడు వైశ్య వృత్తిని అవలంబించినచో ఉప్పు, నువ్వులు, మాంసము, గోవు, ఎద్దు, అన్నము, నెయ్యి, కల్లు, నూనె, తేనె అమ్ముకొని జీవించకూడదు. మహాభారత అనుశాసనిక పర్వంలో అన్నము,అన్నదాన ప్రాశస్యము ఇలా వివరించబడినది.అన్నదానము ప్రాణాధారం. అతిథికి, అలసిన వానికి, బాల వృద్ధులకు వికలాంగులు, వనితలు, ఆకలిచే అన్నమడిగితే తప్పక అన్నము పెట్టవలెను. శునకము వచ్చినా,నీచుడు వచ్చి అడిగినా లేదన రాదు. దేవతలకు పితరులకు విధివిధానముగా పెట్టవలెను. విప్రులకే కాదు వర్ణవిభేదము లేకుండా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సర్వులకు అన్నదానము చేయవలెను.కల్పాది యందు బ్రహ్మ అన్నమే అమృతమని చెప్పాడు. రక్త మాంస పిండములు ఎర్రని రంగు అన్నము కల్లు బలి ఇచ్చినచో సర్పయక్ష రాక్షస భూతములకు ప్రీతి కలుగునని కూడా అనుశాసనిక పర్వంలో చెప్పబడినది.

ఆముక్తమాల్యద:

ఆముక్తమాల్యద కావ్యంలో యామునాచార్యుని వృత్తాంతం మొత్తం ఉపనిషత్తుల నుండి జాలువారిన ఆహార విజ్ఞానామృతం. ఆముక్తమాల్యద చతుర్థాశ్వాసం 194 వ పద్యంలో ఉర్వినాహార దోషంబు విజ్ఞాన నాశనంబునకు మూలంబు అనేటటువంటి ఒక గొప్ప భారతీయ విజ్ఞాన శాస్త్ర పరంపరకు చెందిన సూత్రాన్ని శ్రీకృష్ణదేవరాయలు ఆవిష్కరించాడు. దీని మూలాలు ఉపనిషత్తులలో ఉన్నవే. యామునాచార్యుడు యువరాజై విషయ వ్యామోహంలో మునిగి పరిపాలన వ్యవహారాలను దూరంగా పెట్టడంతో అతనిని సన్మార్గంలోకి నడిపించడం కోసం అతని తాతగారి శిష్యునికి శిష్యుడు శ్రీరామ మిశ్రుడు బయలుదేరుతాడు. ఆయుర్వేదంలో ఉన్నటువంటి ఒక చికిత్స విధానాన్ని ఆయన ప్రయోగించి యామునాచార్యుని సన్మార్గంలోకి మళ్ళిస్తాడు. ముళ్ళు ఇంకా రాని, ముక్తిభామ చెవులకు పల్లేరు పువ్వుల వలే భాసిస్తున్న లేతదైన అలర్క శాకాన్ని ప్రతిరోజు వండి యామునాచార్యుడికి పెట్టమని వంటశాలలో అందిస్తాడు. దానిని తిన్నటువంటి యామునాచార్యునిలో అనతి కాలానికే ప్రజ్ఞ వికసిస్తుంది. ఈ అలర్క శాకము పదానికి టీకా తాత్పర్యాలు రాసినటువంటి పండితులు ముళ్ళ ఉచ్చింత కూర అనీ ముండ్ల ముస్తే కూర అని కూడా అర్థాలు చెప్పారు. ఆయుర్వేదంలో అలర్క అనేటటువంటి పదానికి తెల్ల జిల్లేడు వంటి ఆకుతో పాటు పిచ్చికుక్క అని అర్థం కూడా ఉంది. ఒక రకంగా దీనికి అది సార్థక నామధేయం. అంటే ఇంద్రియాలోలత్వము, విషయ వ్యామోహము వంటి పిచ్చి ముదిరాక దానిని సైతము నిదానించగల ఆకుకూర ఈ అలర్క శాకం. అలాగే శ్రావణ మాసంలో విరివిగా లభించే ఆకుకూరలను వ్యావసాయికులైన రెడ్లు చక్కగా తినే వారని రాయలు రాశాడు.అలాగే మధ్యాహ్నపు భోజనంలో చేపల కూర తిని,దాని ఘాటును తట్టుకోవటానికి సాయంత్రం ఇసుకలో తవ్వి ఉంచిన కొబ్బరి కాయల నీరు తాగేవారని,అలాగే భోజనంతరం తాంబూల సేవనం చేసేవారని సురవరం ప్రతాప రెడ్డి,రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ వంటి వారు వివరాలు అందించారు.

కాశీ ఖండము:

శ్రీనాథ మహాకవి విరచిత కాశీ ఖండములోని వ్యాసుని కోపము అనే ఘట్టంలో గల అన్న జ్ఞాన అవినాభావ అన్యోన్య ఆధ్యాత్మిక సంబంధాన్ని గురించి అన్న విజ్ఞానము అనే గ్రంధంలో లోతుగా చర్చించారు శ్రీమత్తిరుమల వేంకట రాజగోపాలాచార్యులు. కాశి అంటే జ్ఞాన ప్రకాశ స్థానమైన భ్రూ మధ్య భాగము (కనుబొమ్మల మధ్య భాగము)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కాశీ విశ్వేశ్వరుని షోడశ కళలు అన్నంతో పరిపూర్ణమవుతాయి కనుక అతని శక్తి అన్నపూర్ణ. ఈశ్వర శక్తిని షోడశి అంటారు. ఈశ్వరుని జ్ఞాన ప్రకాశ కళ అన్నంతో పూర్ణం కావటం వల్ల కాశీ అన్నపూర్ణ అయింది. వ్యాసుడు అంటే వెన్నెముక.దీని కేంద్రము హృదయము. జ్ఞానాన్నము శిరస్సు నుండి హృదయానికి అన్నపూర్ణ ద్వారా వస్తుంది. మహేశ్వరుని జ్ఞానం వలన మోక్షం కలుగుతుంది. ఈ జ్ఞానం అన్నం వలన కలుగుతుంది. ఆ అన్నాన్ని అజ్ఞానంతో శపిస్తే అతడికి కాశీ నగర బహిష్కారం ఎదురైంది.అలాగే శ్రీనాధ మహాకవి చాటువుల్లో కూడా అనేక ఆహార విశేషాలు చోటు చేసుకొన్నాయి.

సిద్ధయోగి చరిత్ర:

సమాజంలో వివిధ మతాల ఆహార పుటలవాట్లు చోటు చేసుకొంటున్న నేపథ్యంలో పెరిగిన మాంసాహార వినియోగాన్ని నిరసిస్తూ సిద్ధయోగి చరిత్ర వంటి కావ్యాల్లో శాకాహార వినియోగం గురించి జరిగిన ప్రచారం కనిపిస్తుంది.అమృతాహారము,మృతామృత ఆహారము,మృతాహారము అనే మూడు విధాల ఆహారాల రకాలను గద్వాల ఆస్థాన కవి పోకూరి కాశీపత్యవధాని రాసిన ఆ కావ్యంలో గమనించ వచ్చు.

ఉపసంహారం :

ఇంకా తెలుగు సాహిత్యంలో ప్రతిఫలించిన ఆహార విజ్ఞాన విశేషాలు ఈ కోణంలో వెలికి తీసి పరిశోధనలు జరగ వలసి ఉంది.ఇలా ఈ అంశం గురించి జరగ వలసిన భావి పరిశోధనలకు ఈ సదస్సుపత్రం దోహద కారి అవుతుందని నా విశ్వాసం.

ఆధునిక యుగంలో వేగంగా మారుతున్న జీవన సరళి, ఆహార విహారాల్లో చోటు చేసుకుంటున్న విపరీత పోకడల వలన పోతన చెప్పిన అలసులు మంద బుద్ధియుతులు...ఉగ్ర రోగ సంకలితులు పెరిగి పోతున్నారు.ఈ విపత్తు రుగ్మతలకు ఔషధం మన భారతీయ జ్ఞాన పరంపర ప్రభోదించిన ఆహార విజ్ఞానం అనే అవగాహనా చైతన్యం త్వరితగతిన మన సమాజాల్లో కలగటం లోక కళ్యాణానికి దారి తీస్తుంది.

****

ఆధార గ్రంధాలు :

1. శ్రీమదాంధ్ర మహాభారతం
2. చాందోగ్యపనిషత్తు
3. తైత్తిరీయోపనిషత్తు
4. శ్రీ మహాభారత వైజ్ఞానిక సమీక్ష
5. అన్న విజ్ఞానము

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

6. కాశీఖండము
7. అమర కోశం
8. ఆంధ్ర శబ్ద రత్నాకరము
9. వస్తుగుణ ప్రకాశిక
10. ఆముక్తమాల్యద
11. ఆరు రుచులతో ఆరోగ్యం
12. ఆహార వేదం
13. చరక సంహిత
14. సుశ్రుత సంహిత
15. అష్టాంగ సంగ్రహం
16. మహాభారత ధర్మశాస్త్రం
17. విష్ణు పురాణం
18. సిద్ధ యోగి చరిత్ర
19. జీవన్ముక్తి వివేకము
20. ఆంధ్రుల సాంఘిక చరిత్ర
21. సారస్వతాలోకము

తెలుగు సాహిత్యం – రాజనీతి విలువలు – ఒక పరిశీలన

సాదే యాకోబు
తెలుగు శాఖాధ్యక్షులు
శ్రీ వై.యన్. కళాశాల (ఎ), నర్సాపురం

సాహిత్యము సమాజముయొక్క హితము కోరుకుంటుంది. సాహిత్యము ద్వారా మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసే దిక్సూచిగా, మానవ హృదయాలలో జనించే భావాలు తెలియజేయుటకు, జరిగిన చరిత్ర అంతా ముందు తరాలకు అందించటానికి, దేశ జనులను చైతన్య పరచటానికి సాహిత్యం ఉపయోగపడుతుంది. కాబట్టి మన సాహిత్యాన్ని ప్రత్యేక శ్రద్ధతో అధ్యయనం చేసే ప్రక్రియ దేశం అంతటా జరుగుతుంది. వివిధ కళాశాలలో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు ఏర్పాటు చేయుట జరుగుతుంది. దీనికి ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం – నెల్లూరు, భారతీయ భాషా సంస్థ – మైసూర్ వారి సౌజన్యం బహుదాశ్లాఘనీయం. అలాగే మారిస్ స్టెల్లా కళాశాల (అటానమస్), విజయవాడ వారి కృషి అభినందనీయం. ఇటువంటి సదస్సుల వలన కావ్యాలు మథనం చేసే అవకాశం క

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లుగుతుంది. సాహితీవేత్తలు కలయిక ఐకమత్యాన్ని కలిగించి, దేశభక్తిని పెంపొందించి, తెలుగు కీర్తిని దిశదిశలుగా వ్యాపింపజేస్తుంది. తెలుగు భాషా వికాసానికి సాహిత్యం ఎంతో దోహదం చేస్తుంది. "భారతీయ జ్ఞాన పరంపర తెలుగు సాహిత్యం" అను అంశంకూడ ఈ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సుకు వన్నెతెచ్చె విశిష్ట అంశమే. ఇందులో తెలుగు ' సాహిత్యము – రాజనీతి విలువలు – ఒక పరిశీలన' అను ఉప అంశంతో పరిశోధన పత్రము సమర్పించుట నా అదృష్టంగా భావిస్తున్నాను. రాజ్య పరిపాలనలో రాజు పాటించే నీతి నియమాలు విలువలతో కూడిన మంచి పరిపాలన రాజ్యవు సురక్షితముగా ఉండే విధంగా రాజు ప్రజలను కన్న బిడ్డలుగా భావించి బాధ్యతతో పరిపాలించే రీతి రాజనీతి దానిని నారధుడు మొదలుకొని శుక్రాచార్యుడు, విదురుడు, కౌటిల్యుడు మొదలైన వారు నీతిని వసించియున్నారు.

నీతి పరిచయం:

రాజ్యంలోని నీతి నియమావళి ప్రకారం ప్రజలను తయారు చేయడమే రాజు తన పరిపాలన లక్ష్యం. సహనం, సత్యం, ఆత్మ, నిగ్రహం, దైవభక్తి రాజుపై గౌరవం వంటి నీతి నియమాలు పాటించేసేదే నీతి. విలువలు, సత్యం పలకడం, నిజాయితీగా రాజ్యంలో జీవించడం, సహనం కలిగిఉండడం, ధర్మంను అనుసరించడం, దొంగతనం చేయకపోవడం, అందరియెడల ప్రేమ కలిగి జీవించడం, అహింసను పాటించడం, శాంతి, విధేయత, దయ, కరుణ, సానుభూతి, కృతజ్ఞత కలిగిఉండటం విలువలు. వీటిని పాటిస్తూ రాజు ఆదర్శవంతుడుగా ఉండాలి.

ఎథిక్స్ అనే ఆంగ్లపదం ఎథోస్ అనే గ్రీకు పదము మరియు మోర్స్ అనే లాటిన్ పదంనుండి ఏర్పడినది. గ్రీకు భాషలో ఎథోస్ అనగా శీల నిర్మాణం, మోర్స్ అనగా నియమాలు. ఎథిక్స్ అనగా శీత నిర్మాణంలో పాటించవలసిన నియమాలే నీతి సూత్రాలు. ఇవి పాటించిన రాజులు ఉన్నారు. పాటించలేని రాజులు ఉన్నారు. బలి చక్రవర్తి నీతి విలువలు పాటించి రాజ్యపాలన చేసాడు. చివరకు తన సర్వస్వంపోతాయి, అని తెలిసిన ఆడిన మాట తప్పకుండా వామనునికి అర్పించిన తీరే నీతినియమాలకు సత్యవాక్యానికి వారసునిగా నిలిపాయి.

కొన్ని సందర్భాలలలో అసత్యం పలకవచ్చు అని వివరించి చెప్పిన శుక్రాచార్యుని ఆజ్ఞను కూడ శిరస్సా వహించకుండా సత్యమే గొప్పదని నిలిచిన బలిచక్రవర్తిది నీతి. నీతిని పెడచెవిన పెట్టి రాజ్యపాలన చేసిన రాజు ధృతరాష్ట్రుడు. తన కుమారుడు దుర్యోధనుడు గుండెలలో మంటలు రేపిన మయసభ. దుర్యోధనునికి జరిగిన పరాభవం వలన నీవు నామాట కాదంటే నేను ఆత్మహత్య చేసుకొంటానని ధృతరాష్ట్రునితో పలికిన రాజుగా, తండ్రిగా ఖండించకుండా, దండించకుండా నీతిగా పరిపాలన చేయాలి అనే నియమాలను విడిచి విదురునితో పాండవులను రప్పించి దుర్యోధనునితో జూదం ఆడించే ఏర్పాటు చేయించమన్నాడు. విదుర నీతులు: మహాభారతం గొప్పగ్రంథం. ఇందులో అంధుడైన ధృతరాష్ట్రునిడి ప్రక్కనే ఉండి నీతి బోధిస్తాడు విదురుడు. ఆక్రమములో జూదం పాపకార్యం. అన్నదమ్ముల మధ్య ద్వేషాన్ని రగిలిస్తుంది. నీతినియమాలు లేనివారు మాత్రమే జూదం ఆడతారు. రాజకుటుంబం వారికిది ఎంతమాత్రం తగని పని. అనగా రాజకుటంబికులు రాజ్యంలో నీతినియమాలు కలిగి ఆదర్శవంతంగా ఉండాలి. రాజు నీతిని పాటించాలి అనేది విదురనీతి. పాండవులు నీతిని అనుసరించారు. పెద్దలను గౌరవించారు. అందుకే పాండవుల కీర్తి వెన్నెల వలె విస్తరించింది. దుర్యోధనుడు నీతి తప్పి అసూయని పెంచుకొని తండ్రిని ఒప్పించి వారణావతం పంపడానికి పూనుకొన్నాడు. పుత్రునిపై గ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ల ప్రేమతో పాండవులకు ఎట్టి ద్రోహం చేయటానికైనా వెనుకాడడు ధృతరాష్ట్రుడు నీతి తప్పి, నియములు విడిచిపెట్టి పైఁ
ఎని పాండవులపై ప్రేమను నటిస్తాడు. నిజమైన ప్రేమ ఇతరులకు హాని తలపెట్టదు. అయితే విదురుడు అన్ని శాస్త్రాలన
ా చదివిన మహాజ్ఞాని అందుకే దుర్యోధనుని కుయుక్తితో నేతితో కలిపిన లక్క, గుగ్గిలం,మైనం మొదలైన వాటితో నిర్మి
ంచి, నిప్పురవ్వ తగిలిన వెంటనే పాండవులు బూడిదైపోవాలి అనే దుర్యోధనుని పన్నాగం తెలిసిన నీతిపరుడు విదురుడు
.హా

పాండవులు వారణావతం బయలర్దేరారు. పెద్దలందరు దీవించి పంపించే సమయాన "పాండు కుమారులారా! శత్రువుల కుతంత్రాలను అర్థం చేసుకొన్నవారు జాగ్రత్తగా మెలగాలి. లోహంతో చేయబడని శస్త్రం ఉంది. దాని ఆపదనఁ
ండి బయటపడాలి. ఎండిన గడ్డిలో ఉన్న అడవి మండుతున్న కన్నంలో ఉన్న ఎలుక అదను చూచుకొని బయటపడుతు
ంది. పంచేంద్రియాలను స్వాధీనంలో ఉంచుకొన్నవాడు శత్రువుల బారినుండి తప్పించుకోగలడు అని నీతివైపు నిలిచినఎ
ాడు విదురుడు. ఖనకుడనే ఉప్పరవాణ్ణి పాండవుల దగ్గరకు పంపి సొరంగం తవ్వించి, లక్క ఇంటికి భీమునిచే నిప్పంటి
ంచి, గంగానది దాటించే నావికుని పంపి పాండవులు సురక్షితంగా ఉండేటట్లు చేసాడు. పాండవులు విదురుని నీతిని ఎ
ాటించారు. కాబట్టి విదురుని నీతి నేటి సమాజానికి కూడ అవసరం.

<u>విదురుని హితవులు:</u>

ధర్మాధర్మములు తెలిసినవాడవు. నా బిడ్డలకు ఎట్టి ఆపదలు కలుగకుండా ఉండే మార్గమేదో ధృతరాజుకు తెలు
పమనగా విదురుడు ఇలా పలికెను "ప్రభూ, పాండవులను పిలిపించి వారి రాజ్యము వారికిచ్చి, వారితో మంచిగా ఉండ
టమే న్యాయం. పరధనానికి ఆశపడటం అన్యాయం". శకుని మాటలను పాటించడం తగని పని అని ధైర్యంగా పలుకఁ
ా దానికి ధృతంహొష్ట్రుడు విదురుని దేశంనుండి బహిష్కరిస్తున్నాను అన్నాడు.

విదురుడు పాండవులున్న కామ్యకవనంనకు వచ్చి విదురుని నీతిని పాటించే పాండవులకు "నాయనలారా! మీర
ు సత్యాన్ని, ధర్మాన్ని వదలకండి. సహనం లోకాలను జయిస్తుంది. అని హితవు పలికాడు. ధృతరాష్ట్రుని కోరికపై విదురు
డు ఇలా అన్నాడు "మహారాజా! బలవంతునితో విరోధం తెచ్చుకున్న బలహీనునికి, ధనం పోగొట్టుకున్న వానికి, దొంగ
బుద్ధిగలవానికి, కామాసక్తి గలవానికి నిద్రపట్టదు. లోకులు నిందించే పనులు చేయరాదు. పరుల సంపదలను చూచి అ
సూయపడరాదు, అందరితోనూ మంచిగా ఉండాలి. కోపం, పొగడ్తలకు ఉబ్బిపోవడం, గర్వం, అసంతృప్తి, అహంకారం,
ఏ పనీ చేయకపోవడం – చెడ్డవారి లక్షణములు. స్త్రీ వ్యామోహం, జూదం, మద్యపానం, వేట, కఠినంగా మాట్లాడడం,
కఠినంగా దండించటం, ధనాన్ని దుబారాగా ఖర్చు పెట్టడం మంచివారికి తగని పనులు. తనకు తగిన వేషం ధరించడం
, తనను తాను పొగడుకొనకుండుట, బాధించిన వారికి కీడును చేయకుండుట, ఒకరికిచ్చిన దానిని గురించి బాధపడకు
ండుట, ఎన్ని కష్టాలు వచ్చినా నీతి మార్గంనుండి తొలగక ఉండుట మంచివారి లక్షణములు ఇలా అనేకమైన నీతులు వి
దురుడు బోధించాడు. ఇవి ఆధునిక ప్రపంచానికి ఎంతో ఉపయుక్తములు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నారదుడు బోధించిన రాజనీతి:

ఆదికవి నన్నయ రచించిన ఆంధ్ర మహాభారతం – సభాపర్వం ప్రథమాశ్వాసంలో అద్భుతమైన రాజనీతిని రాజు పాటించవలసిన విలువలు నిర్ణయాలు ప్రజలపట్ల పాటించవలసిన నీతిన మిక్కిలి వివరంగా నారదుడు ధర్మరాజుకు బోధించాడు. శ్రీకృష్ణుని కోరికపై ధర్మరాజు రాజసూయ యాగం చేశాడు. మయుడుచే నిర్మించి ఇచ్చిన అపూర్వమైన సభా భవనంలో వైభవంగా ప్రవేశించాడు. దానికి రాజులు, మునులు పాండవులను దర్శించారు. ఆ సందర్భముగా వచ్చిన నారద మునీంద్రుడు ధర్మరాజుకు రాజనీతిని ఇలా బోధించాడు. "జనవర! కురువంశంలో అందరు ధర్మమార్గాన నడుచుకున్నారు. వారిది అయిన యోగ్యమైన మార్గమున అనుసరించి నేర్పుగా నడుచుకోవాలి. తాతముత్తాతల నాటినుండి అనుసరిస్తున్న క్రమాన్ని అనుసరించి బ్రాహ్మణులను మంత్రులుగా నియమించాలి. రాజులు విజయమే లక్ష్యముగా ముందుకుసాగాలి. ధీరుడు ధర్మములు తెలిపిన వాడు బాగా చదువుకొన్నవాడు మొదలైన గుణములు కలిగినవానిని పురోహితునిగా నియమించాలి. మంచిబుద్ధితో యాగాలు మరువకుండా జరిపించే వానిని యాజ్ఞకుడిగా నియమించాలి. అనేక యుద్ధాలలో ఆరితేరినవాడు నమ్మకమైనవానిని సైన్యాధ్యక్షునిగా నియమించాలి. మిక్కిలి సమర్థుడుగా కనిపించే మంత్రి రాజ పుత్రులను గొప్ప ధనవంతులను చేసి వ్యతిరేకపక్షంగా ఉండకుండా చూచుకోవాలి. ఎందుకంటే ధనము ఎటువంటి వారికైన చెడుబుద్ధి కలిగిస్తుంది అని రాజ్య పరిపాలనలో తీసుకోవలసిన జాగ్రత్తలు నీతులు నారదుబు బోధించాడు.

ఓ ధర్మరాజా! గొప్పవారిని, వైద్యులను సన్మానించాలి. ఉత్తములు, మధ్యములు, అధములు అనువారిలో మంచి పరీక్ష చేసి ఉద్యోగాలలో నియమించి, సమయమునకు జీతంలు సరిపోయే విధంగా ఇవ్వాలి. సరిపోయే విధంగా జీతం ఇవ్వకపోతే రాజుకు కీడు కలుగుతుందని నారదుడు బోధించెను.

రాజును నమ్మి యుద్ధరంగంలో మరణించిన వారి కుటుంబపోషణ నిమిత్తం కావలసిన ధనం రాజు ఇవ్వాలి. ఉద్యోగులు దొంగలతో కలిసి లంచములు తీసుకోకుండా చూడాలి. అభాగ్యులకు, రైతులకు, వ్యాపారస్తులకు ప్రభుత్వమే ఋణములు ఇవ్వాలి. వారి అభివృద్ధికి తోడ్పడాలి. మూగవారికి, చెవిటివారికి, గ్రుడ్డివారికి, అంగవైకల్యం కలిగినవారికి, బంధువులు లేనివారికి సహాయం చేయాలి. ఇట్టి నీతిని పాటించే నేటి ప్రభుత్వాలు కూడ నెలవరి భృతిని కొనసాగిస్తూ ఉంటాయి. రాజు నిత్యము విద్వాంసులతో, ముఖ్యమైనవారితో సభలు సమావేశాలు జరపాలి.

"వార్తయందు జగము వర్ధిల్లుచున్నది
యదియు లేని నాడు యఖిల జనులు
నంధకార మగ్నులగుదురు గావున
వార్త నిర్వహింపవలయు పతికి" – ఆంధ్ర మహాభారతం – సభాపర్వం – 51

ఇలా వార్తలు కూడ ప్రజలందరికి తెలియజేయాలి. రాజ్యముయొక్క పనితీరు ప్రజలకు ఎప్పటికి అప్పుడు తెలఎ—ాలి. అంతరేంద్రములను జయించి దేశకాల బలములు మరియు దైవ బలములను కలిగి రాజ్య పరిపాలన చక్కగా చేయ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

గాలి. అంతేకాదు నాస్తిక్యం, బనృతంబు, ప్రమాదం, బాలస్యం, బనర్థాజ్ఞుల తోడి చింతనంబు, క్రోధంబు, దీర్ఘచింత, దీర్ఘ సూత్రత, యెఱుకగల వారి నెఱుంగమి, యర్థంబులయంద నర్థక చింత, నిశ్చిత కార్యంబులు సేయమి, మంత్రంబుల రక్షింపమి, శుభంబుల బ్రయోగింపమి, విషయంబులందగులుట అను పదునాలుగు రాజ దోషంబులు రాజులైన వారు చేయకూడదు" అని నారదుడు రాజనీతిని ధర్మరాజుకు బోధించాడు. కాని ఈ రాజనీతి నేటి రాజ్య పరిపాలకులకు అం దరికి ఆదర్శం. నీతివలననే రాజు పరిపాలన చిరకాలం రాజును చిరంజీవిగా, మంచి పరిపాలకుడిగా జీవింపచేస్తుంది.

ముగింపు:

సాహిత్యము సమాజము యొక్క మేలు కోరుకున్నట్లే నీతి రాజ్యపరిపాలనలో శాంతిని, సుస్థిరత్వాన్ని ఇస్తుంది. బలి చక్రవర్తి, శుక్రచార్యుడు, విదురుడు, నారద మునీంద్రుడు ఉపదేశించిన నీతులు పాటిస్తే రాజ్యపాలనలోనే కాదు దై నందిన జీవితంలో కూడ రారాజులుగా వెలుగొందుతారు. పెడదారిన పడుతున్న యువతకు పెద్దల నీతులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి. ఎందుకంటే ఇవి చదివి ఆచరించే విధంగా అర్థం అయ్యే విధంగా బోధించాలి. ఈ నీతులు విశ్వమానవ లోకానికి విజయం కలుగచేయాలి.

సంప్రదించిన గ్రంథాలు:-

1) శ్రీమదాంధ్రమహాభారతం - సభాపర్వం - ప్రథమాశ్వాసం - నన్నయ
2) కథామంజరి - విదురుడు - శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి
3) జీవనయాయం - డా॥ చినమిల్లి సత్యనారాయణ రావు గారు
4) రాజనీతి తత్వం - ఆచార్య నీతి అనంతరామ శాస్త్రి

తెలుగుసాహిత్యం - శాస్త్రకావ్యసంవీక్షణం

డా. గంగిశెట్టి లక్ష్మీనారాయణ
తెలుగు ఉపన్యాసకులు
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి

ప్రపంచదేశాలలో నాగరికత కనువిప్పినాటికే సభ్యతాసంస్కారాలతో, నైతికధార్మిక ఆదర్శాలతో, శాస్త్రవిజ్ఞానంతో ప్రసిద్ధిగాంచిన దేశం భారతదేశం. భారతీయభాషలు బాహిరంగా వేరైనప్పటికీ భారతీయ సంస్కృతిని, జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని ఆవిష్కరించటంలో ఒకే అంతస్సూత్రం కలిగినవి. తెలుగు వాఙ్మయంలో గణితశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, ఖగోళశాస్త్రం, వైద్యశాస్త్రం, ఆరోగ్యవిజ్ఞానశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, యుద్ధతంత్రశాస్త్రంవంటి అనేక శాస్త్రాలకు సంబంధించిన అంశాలు ప్రాస్తావికంగా కావ్యాలలోను, ప్రత్యేకించి శాస్త్రవిషయ విశ్లేషణకై శాస్త్రకావ్యాలలోను ప్రస్ఫుటంగా ఉన్నాయి. వేయి సంవత్సరాల కావ్యసాహిత్యంలో కాంతులు విరజిమ్ముతున్న శాస్త్రకావ్యాలు భారతీయ విజ్ఞాన పరంపరని చిత్రిక పడుతున్నాయి. తెలుగుసాహిత్యంలోని శాస్త్రకావ్యాల సంవీక్షణ చేయడం ప్రస్తుత పత్ర ప్రధానోద్దేశ్యం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శాస్త్రకావ్యాలు శాస్త్రప్రధానమైనవి. **"నిదేశగ్రంథయోः శాస్త్రం, శస్త్రమాయుధలోహయోः"** అంటూ శాస్త్ర, శస్త్ర శబ్దాలను అమరకోశం నిర్వచించింది. **"శిష్యతే అనేన శాస్త్రం, శంసనాత్ శాస్త్రమిత్యభిధీయతే"** అనే నిర్వచనాలు కూడా ఉన్నాయి. వీటిచే శాసింపబడుతారు లేదా తెలుసుకోబడతారు అనే అర్థంలో శాస్త్రశబ్దం ప్రయోగించబడింది. రాజశేఖరుడు కావ్యమీమాంసలో శాస్త్రకవులు, కావ్యకవులు అని కవులను విభజించాడు. భారతీయ వాఙ్మయం జ్ఞాన, విజ్ఞానాల భాండాగారం. **"మోక్షేధీः జ్ఞానమన్యత్ర విజ్ఞానం శిల్పశాస్త్రయోः"** – మోక్షోపయోగి అయిన ఆధ్యాత్మిక బుద్ధివిశేషం జ్ఞానం, లౌకికమైన శాస్త్ర శిల్పాది విషయాలలో బుద్ధివిశేషం విజ్ఞానం అంటూ జ్ఞానవిజ్ఞానాల మధ్య ఉన్న విభజన రేఖని అమరకోశం పేర్కొనింది. భారతీయవాఙ్మయం మనిషిని ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే ఐహిక, పారలౌకిక మార్గదర్శిని. భారతదేశంలోని విశ్వవిద్యాలయ అనుదాన ఆయోగ సంస్థ (యు.జి.సి) ధేయవాక్యం కూడా **"జ్ఞానవిజ్ఞాన – విముక్తయే".**

సస్యానందం

గ్రహాలు, నక్షత్రాలు, భూభ్రమణం మొదలైన వాటి ఆధారంగా ముహూర్తాలను మాత్రమే కాకుండా వానల రాకపోకలను కూడా మన ప్రాచీన ఋషులు పరిశోధించారు. వ్యవసాయశాస్త్రం లేదా కృషి శాస్త్రానికి సంబంధించి సంస్కృతంలో అనేక ప్రామాణిక గ్రంథాలున్నాయి. పరాశర మహర్షి రచించిన కృషిసంగ్రహः అన్న గ్రంథం ప్రసిద్ధ వ్యవసాయ గ్రంథం. ఈ గ్రంథానికి కృషిపరాశర అనే పేరుంది. నారద మహర్షి రచించిన మేఘమాల గ్రంథం గ్రహగతుల్ని అధ్యయనం చేసి వర్షాగమనాన్ని వివరించింది. అలాగే పాదపవివక్షం, వృక్షదోహదం, వృక్షాయుర్వేదం మొదలైనవి వృక్షాలకు సంబంధించిన శాస్త్రగ్రంథాలు. ఈ గ్రంథాలు సంస్కృతంలో ఉన్న కారణంగా సామాన్యప్రజానీకానికి అర్థమవడం కష్టం. అందువల్ల కొందరు కవిపండితులు ఈ శాస్త్రవిషయాలను తెలుగులో రచించి ప్రజలకు దగ్గర చేశారు. ఆ మార్గంలో ఉదయించిన శాస్త్రకావ్యమే సస్యానందం. 14 వ శతాబ్దానికి చెందిన దోనమామాత్యుడు ఈ కృషిశాస్త్రగ్రంథాన్ని జ్యోతిష, కృషిశాస్త్రాల సమన్వయాత్మకంగా రచించాడు. వర్షశాస్త్రంగా ఈ గ్రంథానికి పేరుంది. సస్యం అనగా పంట అని అర్థం. పంటకి ఆనందం కలిగించేది వర్షం, అందుకే సస్యానందం అనే పేరుని పెట్టాడు దోనయామాత్యుడు. సంగ శేషాచల శాస్త్రి గారు ఈ గ్రంథానికి తెలుగులో తాత్పర్యం రచించారు. క్రీ.శ 1891లో ఈ గ్రంథాన్ని తడకమళ్ళ వేంకట కృష్ణారావు గారి పరిష్కరణతో పువ్వాడ సూర్యనారాయణ రావు అండ్ బ్రదర్స్ వారు తొలిసారిగా ప్రచురించారు. ఈ గ్రంథంలో4 అధికారాలు, 232 గద్యపద్యాలున్నాయి. మేఘనిర్ణయం, ధాతుప్రకారం గర్భకాలం, ద్రోణప్రకారం, ద్రోణప్రమాణం, చంద్రయోగం, ఫలపక్షియోగం, ఆషాఢ లక్షణం, వాయుప్రకారం, శ్రావణమాసగర్భం, గ్రహణోత్పాతం, మేఘలక్షణం, శుక్రోదయాస్తలక్షణం, గ్రహచార లక్షణం, బుధోదయ లక్షణం, గ్రహయుద్ధం, గ్రహాధికారదేశాలు, వర్షప్రశ్నోత్తరం, గురసంచారం మొదలైన విషయాలు ఈ గ్రంథంలో వివరించబడ్డాయి. వర్షపాతాన్ని ఆధునిక శాస్త్రవేత్తలు మిల్లీ మీటర్లు, సెంటీమీటర్ల ప్రమాణాలతో కొలుస్తున్నారు. ప్రాచీనశాస్త్రవేత్తలు ద్రోణప్రమాణాలతో కొలిచారు.

కం. కొలువుగ నరువదిమూడం - గుళములు ముఖవృత్తమైన కలశము దైవ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జ్ఞులు బయల నిలిపి వర్షము - వెలిసిన నవి నలుతుమైన వెసద్రోణమగుస్ (సస్యానందం 2-31)

63 అంగుళాల ముఖవృత్తం గల ఒక కలశాన్ని తీసుకోవాలి. దానిని ఆరుబయట వర్షంలో ఉంచాలి. వర్షం వెలిసాక అందులో నీరు 4 తూములుంటే ఒక ద్రోణం వర్షం కురిసినట్లని దోనయామాత్యుడు పేర్కొన్నాడు.

రాత్రి కురిసిన ముంచును బట్టి తరువాతి సంవత్సరంలో కురువబోయే వర్షపాతాన్ని దోనయ పేర్కొన్నాడు.

సీ. దైవజ్ఞులాత్మమీదటి యేటవర్షంబు
గొలఁదిని దెలియంగ గోరిరేని
పుష్యమాసంబున బున్నమ మునిమాపు
దొరకొని పలిమెడు దూదియుంచి
మడక లోపల బెట్టి మఱుగేమియును లేని
పొడవున నిడి వేగు బోకదూది
పిడువంగ ధారయై బెరసిన నయ్యేట
వాన కాలములోన వఱపులేదు
ఆ.వె. అందులేక కొన్ని బిందువులగునేని
మధ్యవృష్టి దూదిమంచునీట
దోగదేని వానదోగదు మేదిని చిన్మయ ప్రకాశ! శ్రీగిరీశ! (సస్యానందం1-42)

రాబోయే సంవత్సరంలో ఎంత వర్షం కురుస్తుందో తెలుసుకోవాలంటే పుష్యమాసంలో పౌర్ణమి రోజున ప్రదోష సమయం ంలో పలిమెడు దూది నాగలికి తగిలించి ఆరుబయట పెడతారు. దూదికి, ఆకాశానికి మధ్య ఏ అడ్డం ఉండకూడదు. తరువాతి రోజు ఉదయం వరకు ఆ దూది అలాగే ఉండాలి. పొద్దున్నే ఆ దూదిని పిండాలి. ఆ దూదినుండి ధారగా నీళ్ళు కారితే రాబోయే సంవత్సరంలో వానలు పుష్కలంగా కురుస్తాయి. కొన్ని చుక్కలు కారితే మధ్యరకం వానలు కురుస్తాయి. మంచుకు దూది కొంచెం కూడ తడవక పోతే వానలు కురవవు, కరువు ఏర్పడుతుందని ఈ పద్యం ద్వారా తెలుస్తోంది. దీనిని తూలపరీక్ష అంటారు. ఈ పరీక్షని చాగంటి శేషయ్య గారు ప్రయోగాత్మకంగా చేసి ఇందులో నిజముందని పేర్కొన్నారు. ఈ గ్రంథంలో మబ్బులు కాటుక క్రోపులు(2-42), ఓరంత ప్రొద్దు (1-44), నూలి పున్నమ(2-64) వంటి నుడికారాలు సాందర్భికంగా ప్రయోగించబడ్డాయి. మత్తకోకిల, తోటకం, తరళం, మానిని, కవిరాజవిరాజితం, తరువోజ, చౌపద వంటి విశేష ఛందస్సులలో దోనయామాత్యుడు పద్యాలను రచించాడు. మేఘాలలోని రకాలు, తొలకరి వాన ఆధారంగా ఆ సంవత్సరపు వర్షపాతం, వాయుప్రసారాధారిత వర్షపాత విశ్లేషణ, మేఘపరివేషం ఆధారంగా వర్షాగమనం వంటి అనేక అంశాలని దోనయామాత్యుడు పేర్కొన్నాడు.

ధనుర్విద్యావిలాసం: మన భారతదేశంలో అతి ప్రాచీన కాలం నుండి వాడుకలో ఉన్న సాధనం ధనుస్సు. ధనుర్వేదం యజుర్వేదానికి ఉపవేదం. మహాభారత సంగ్రామంలో ధనుర్యుద్ధం విశేషప్రాధాన్యాన్ని కలిగి ఉంది. 18వ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శతాబ్దానికి చెందిన కృష్ణమాచార్యులు ధనుర్విద్యావిలాసం అనే శాస్త్రకావ్యాన్ని రచించారు. ఈ గ్రంథాన్ని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు పరిష్కరించగా ప్రాచ్యలిఖిత భాండాగారం, మద్రాసు వారు 1950లో ముద్రించారు. కృష్ణమాచార్యులు రచించిన తన కావ్యానికి ధనుర్విద్యా విలాసం అని పేరు పెట్టారు. దీనికి తగ్గట్టుగానే ఇతివృత్తాన్ని ఎన్నుకున్నారు. ప్రబంధ రీతిలో రాసిన శాస్త్రకావ్యం అయినప్పటికీ ఎక్కువగా శృంగార, రస వర్ణనలు లేకుండా విషయ వివరణ ప్రాధాన్యంతో సాగింది.

ధనుర్విద్యావిలాసం ముఖ్యంగా ధనుర్నిర్మాణం నుండి బాణప్రయోగం వరకు ఉండే లక్షణాలను తెలియజేస్తుంది. ఈ కావ్యం మూడాశ్వాసాలతో రచించబడింది. ఇందులో ధనుస్సుకు సంబంధించిన అంశాలు, లక్షణాలున్నాయి. మొదటి ఆశ్వాసంలో ఇష్టదేవతార్చన మొదలుకొని సుకవిస్తుతి, కుకవినింద, కృతిపతి, కృతి ప్రేరకులు, ధనుర్నిర్మాణం మొదలైన అంశాలను తెలియజేసాడు. రెండవ ఆశ్వాసంలో ధనుస్సుకి సంబంధించిన విషయాలు, తూణీరం, మేఖలాబంధం, గుణం (మౌర్వీ) మొదలైన వర్ణనలు చేసారు. మూడవ ఆశ్వాసంలో లక్ష్య శుద్ధిలాభం, స్థాన ప్రతిష్టానం మొదలుకొని దివ్యాస్త్ర మంత్ర తంత్రప్రయోగోపసంహారం వరకు గల విషయాలను వర్ణించారు. ధనుర్విద్యావిలాసం అనేది యుద్ధ తంత్ర శాస్త్ర కావ్యం. ఎందుకంటే యుద్ధంలో ఏవిధంగా ధనుస్సుని ప్రయోగించాలి, ఈ విద్యను ఎలా నేర్పించాలి అనే విశేషాలను తెలిపే గ్రంథం. ధనుర్విద్యావిలాసంలో ధనుస్సు ఎలా ప్రయోగించాలి, అందుకు కావలసిన పద్ధతులు ఏమిటో వివరించింది.

రథం, గజం, అశ్వం మొదలైన వాటిని విలుకాడు అధిరోహించినప్పుడు విల్లుని ఎలా ప్రయోగించాలి, అందులో ఉండే మెళకువలని ఈ గ్రంథం వివరిస్తోంది. దివ్యాస్త్రమంత్రతంత్రప్రయోగోపసంహారం సంధించిన అస్త్ర విశేషాలు కూడా వివరించబడ్డాయి. ఈ గ్రంథంలో వివిధ అస్త్రాలు, ధనుస్సు లక్షణాలు,ధనుర్ధారుల లక్షణాలు, స్థానాలు, బాణాలు, వింటినారి మొదలైన అంశాల వివరణ ఉంది.

ఖడ్గ లక్షణ శిరోమణి : యుద్ధానికి ఉయోగించే ఆయుధాలలో ఖడ్గానికి విశేషమైన ప్రాధాన్యం ఉంది. క్రీ.శ18 వ శతాబ్దానికి చెందిన నవనప్ప రచించిన ఖడ్గలక్షణ శిరోమణి ఒక చంపూకావ్యం. నవనప్ప పుదుక్కోటను పరిపాలించిన తొండమాన్ రాజుల కాలంలో జీవించాడు. ఇతని తండ్రి నల్ల పిచ్చయ్య. ఇతడు శ్రీ రాయ రఘునాథ తొండమాన్ (1769 - 1789) రాజు చేత సన్మానించబడ్డాడు. ఖడ్గలక్షణ శిరోమణి కావ్యంలో మొత్తం 77 పద్యాలు, ఒక చిన్న వచనం, ఒక పెద్ద వచనం ఉన్నాయి. లభించిన ప్రతి ఒక్కటి మాత్రమే కావడం చేత సాంకేతిక పదజాలం లోపించకుండా అక్కడక్కడ అవసరమైన సవరణలు చేసి యథామాతృకంగా దీన్ని ముద్రించినట్లు నిడుదవోలు వెంకటరావు గారు పీఠికలో పేర్కొన్నారు. ఈ గ్రంథాన్ని నిడదవోలు వెంకటరావు గారు పరిష్కరించగా 1950 లో మద్రాసులోని ప్రాచ్యలిఖిత భాండాగారం వారు ప్రచురించారు. సంస్కృత సాహిత్యంలో ఖడ్గశాస్త్రం యొక్క ప్రస్తావన వైదిక కాలంనుండి ఉంది. మన పూర్వీకులు ఆయుధాలను ముక్తాముక్తాయుధాలని(చేతి నుండి విడిచిపెట్టే, విడిచిపెట్టని) ద్వాత్రింశిక ఆయుధాలుగా (32) వర్ణించారు. సంస్కృతంలో లక్ష్మీనారాయణసంవాదం అనే గ్రంథంలో అసితో మొదలుకొని 32 ఆయుధాల లక్షణాలు చెప్పబడినట్లు నవనప్ప పేర్కొన్నాడు. కాని ఈ లక్ష్మీనారయణసంవాదం లభించలేదు. దీనిని చూసి మధ్యయుగ కాలంనాటి ఖడ్గాల గూర్చి తెలుగులో ఖడ్గలక్షణ శిరోమణి రచిస్తున్నట్లు మాత్రం నవనప్ప ఖడ్గలక్షణశిరోమణి కావ్యంలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పేర్కొన్నాడు. ఖడ్గాల ప్రస్తావన, వాటి రకాలు, లక్షణాలు ప్రాచీన కాలం నుండే ఉన్నట్లు తెలుస్తుంది. ద్వాత్రింశికాయుధాలలో ఖడ్గం ప్రధానమైనది. అసి, ముసల, ముద్గర, కోహణ, కణయ, కంపణ, శిల్లు, భలాతక, భిండివాల, కరవాల, గద, అపుది, అంగల, అంతక, వంకిని, కుంత, కోదండ, కఠారి, తోమర, పరశు, త్రిశూల, వజ్రముష్టి, చక్ర, సబళ, ఈటె, ఇనుపకోల, సెలకట్ట, పట్టీశ(పట్టెసము), ప్రకూర్మ, నఖర, మయూరదండం, నారసం అనేవి అతిప్రాచీనమైన ద్వాత్రింశికాయుధాలు. ఖడ్గలక్షణ శిరోమణి గ్రంథరచయిత నవనప్ప తెలుగువాడు. కమ్మరి వృత్తి కుటుంబాకి చెందిన వాడు. ఆ వృత్తిలోనే ఎక్కువ నైపుణ్యం సంపాదించుకున్నాడు. ఈ ఖడ్గాల తయారీలో అణువణువు పరిశీలించి వాటి లక్షణాలను ఈ గ్రంథంలో వివరించాడు. నవనప్ప స్వయంగా ఖడ్గాలను తయారు చేయడం వల్లనే ఖడ్గానికి సంబంధించిన అతి సూక్ష్మాతి సూక్ష్మమైన అంశాల్ని కూడా తన రచనలో ప్రస్తావించాడు.

హయలక్షణ విలాసం : సంస్కృత వాఙ్మయంలో గుర్రాల గురించి ఎన్నో విషయాలు ఉన్నాయి. **"తస్మాదశ్వా అజాయంతా"** అన్న మంత్ర భాగాన్ని (యజుర్వేదము 31-8) అనుసరించి దేవతలు చేసిన యజ్ఞం నుండి గుర్రం పుట్టినట్లుగా విద్వాంసులెందరో పేర్కొన్నారు. దుష్టులను సంహరించడానికి, సత్పురుషులనిరక్షించడానకి, ధర్మస్థాపన చేయడానికి పరమాత్మ అవతరిస్తుంటానని చెప్పాడు. దశావతారాలలో కల్కి అవతారం అశ్వసంబంధి. అలాగే శ్రీవైష్ణవ సంప్రదాయంలో విద్యాధిపతిగా చెప్పబడే హయగ్రీయస్వామి అవతారం అశ్వసంబంధితమే. బ్రహ్మోత్సవాలలో శ్రీనివాసుడు అశ్వవాహనంపై విహరించడం సాంప్రదాయికంగా ఉంది. ఇలా భారతీయ సంస్కృతిలో అశ్వానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ గ్రంథాన్ని 15వ శతాబ్దానికి చెందిన మనుమంచిభట్టు పద్య రూపంలో రచించాడు. ఈ గ్రంథానికి అవతారిక లేకపోవడం వల్ల కవికి సంబంధించిన విషయాలు సమగ్రంగా తెలియడం లేదు. కాని ఆశ్వాసాంత గద్యలో ''ఇది సకల సుకవి -భైరవాచార్య పుత్ర పరమ పవిత్ర'' అని చెప్పుకోవడం చేత తండ్రి భైరవాచార్యుడని తెలుస్తోంది. కవిపేరులోని భట్టు శబ్దం ఆధారంగా ఇతడు వైదిక బ్రాహ్మణుడని ఊహించవచ్చు. ఈ గ్రంథాన్ని మనుమంచి భట్టు కుమార కంపరాయలకు అంకితమిచ్చాడు. కృతిపతికి సంబంధించిన వివరాలు అంతగా లభించడంలేదు. కాని ఆశ్వాసాంత పద్యాల వల్ల కంపరాయలు చాళుక్య వంశీయుడని యుద్ధ విద్యలో ఆరితేరిన వాడని, ఔబలరాయుని కుమారుడని, రాయచౌహత్తమల్ల బిరుదు కలవాడని తెలుస్తోంది. మనుమంచిభట్టు రచించిన హయలక్షణ విలాసంలో ఐదు ఆశ్వాసాలున్నాయి. ఇందులో అశ్వప్రశంస, అశ్వలక్షణాలు, ఉత్తమాశ్వ లక్షణాలు, చికిత్సా విధానం మొదలైన ఎన్నో విశేషాలను వివరించాడు. మనుమంచిభట్టు రాసిన ఈ హయలక్షణ విలాసంలో ఐదు ఆశ్వాసాల్లో వివిధ రకాలైన వృత్త పద్యాలను, కందం, తేటగీతి, ఆటవెలది మొదలైన పద్య రీతులను వాడడంతోపాటు విశేషంగా నర్కుటం, తోటకం వృత్తాలను ప్రయోగించాడు. హయలక్షణ విలాసం యొక్క కృత్యాదిలో మనుమంచి భట్టు ముందుగానే తన ప్రణాళికని పేర్కొన్నాడు. అశ్వ ప్రశంస, ఆవర్త లక్షణం, ప్రదేశ ప్రమాణం ఇత్యాది అంశాలని పేర్కొన్నాడు.

గణితశాస్త్రం, తుపాకిశాస్త్రం, కావ్యశాస్త్రం, కామశాస్త్రం, ధర్మశాస్త్రం, వాస్తుశాస్త్రం, ధనుశ్శాస్త్రం, అశ్వశాస్త్రం, గజశాస్త్రం, యోగశాస్త్రం, కృషిశాస్త్రం, ఖడ్గశాస్త్రం వంటి అనేక శాస్త్రాలతో ప్రాచీనాంధ్ర శాస్త్రసాహిత్యం విలసిల్లుతోంది. ఈ శాస్త్రాలకు సంబంధించిన పారిభాషిక నిఘంటువులు రావాల్సి ఉంది. అలాగే ఇప్పటికీ ప్రాచ్యలిఖిత గ్రంథాలయాల్లో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పరిష్కరణకు నోచుకోని గ్రంథాలు చాలా ఉన్నాయి. వాటి పరిష్కరణలు జరగాల్సి ఉంది. విశ్వవిద్యాలయాల్లో డా. జి. మస్తాన్ రావు, డా. కె. రమేశ్, డా. వి. రాంబాబు వంటి వారు శాస్త్ర గ్రంథాలపై మౌలిక పరిశోధనలు చేసారు. ఇంకా లోతుగా విభిన్న కోణాలలో శాస్త్రగ్రంథాలపై పరిశోధన జరగవలసిన అవసరం ఉంది. సస్యానందాన్ని జ్యోతిర్విజ్ఞానులు, వ్యవసాయశాస్త్రజ్ఞులు తులనాత్మక మరియు అనువర్తిత దృక్కోణంలో కలిసి పరిశోధన చేసినప్పుడు అనేక నూతన విషయాలు బహిర్గతాలు అవుతాయి. ధనుర్విద్యావిలాసం, ఖడ్గలక్షణశిరోమణి, హయలక్షణవిలాసం వంటి రచనలు సమకాలీన ప్రయోజన దృక్కోణంతో కాకుండా మన పూర్వీకులు పరిమిత వనరులున్న పూర్వకాలంలోనే ఎంతో విజ్ఞానసంపన్నులు అన్న విషయం తెలుసుకోవడానికి ఉపకరిస్తాయి. తద్ద్వారా మనం నూతన ఉత్సాహంతో శాస్త్ర, కావ్య సాహిత్యాలను తులనాత్మకంగా అధ్యయనం చేసి నూతన అంశాలను ఆవిష్కరించగలుగుతాం.

ఉపజీవ్యగ్రంథాలు

1. కృష్ణమాచార్యులు, 1950. ప్రభాకరశాస్త్రి, వేటూరి (పరిష్కర్త), *ధనుర్విద్యావిలాసం*. మద్రాసు: ప్రభుత్వప్రాచ్యలిఖిత భాండాగారం.

2.దోనయామాత్యుడు, 2016. జ్యోతివాసు, ఉన్నం (పరిష్కర్త), *సస్యానందం*. చీరాల: రావికృష్ణకుమారి.

3.నవనప్ప, 1950. వేంకటరావు, నిడదవోలు (పరిష్కర్త), *ఖడ్గలక్షణశిరోమణి*. మద్రాసు: ప్రభుత్వప్రాచ్యలిఖిత భాండాగారం.

4. మనుమంచి భట్టు, 2006. రవికుమార్, సూర్యదేవర (సంపాదకుడు), *హయలక్షణవిలాసం*. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

తెలుగు సాహిత్యం - వేదాంతం

డా. దార్లపూడి శివరామకృష్ణ

తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల

పాతపట్నం - శ్రీకాకుళం జిల్లా

'అర్థమయితే సిద్ధాంతం. అర్థం కాకుంటే వేదాంతమ'నే ఆర్యోక్తి ఉంది. వేదాంతమంటే ఏమిటి? దాని వలన ప్రయోజనాలనేమిటి? అసలు అదో శాస్త్రమా? ఏ వయసు వారు దానిని చదవాలి ఇలా అనేకమయిన ప్రశ్నలు తొంభై శాతం జనాభాలో ఉన్నాయంటే సందేహం లేదు. రామాయణ, భాగవత, భారత, ఉపనిషత్, పురాణాల గురించి 'వేదాంతం' జ్ఞానబోధ చేస్తుంది. అసలు జ్ఞామంటే ఏమిటి అని ప్రశ్నించే సందేహశీలురకు 'వేదాతం' అంటే వేపకాయంత వెర్రిచందంగానే అనిపిస్తుంది. కాని.. ఇది అత్యంత లోతైన శాస్త్రం. అధ్యయనం చేయడానికి ప్రతీఒక్కరూ వివేకానందుడూ, శంకరాచార్యులు కాలేరు. అనేకానేక అర్థాలు, నిర్వచనాలు ఇందులో ఇమిడి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఉన్నాయి. జీవనగమనానికి, నిర్దిష్టమైన విలువలతో కూడీ జీవిత పథానికి ఇది 'శాస్త్రంగా' రూపొందించారు పూర్వులు. ఇంగ్లీషులో 'ఫిలాసఫీ' అని వ్యవహరిచే దీనిని సంస్కృతంలో రకరకాలుగా పిలుస్తారు. దర్శనశాస్త్రమని, తత్వశాస్త్రమని, తర్కశాస్త్రమని, అన్వీక్షికి (కౌటిల్యుడు), మననశాస్త్రమని, విచారణ శాస్త్రమని, ఆలోచన ఇలా రకరకాలుగా నిర్వచించారు. 'బంగారం'ను ఎన్ని రకాల ఆభరణాలుగా పిలుచుకొన్న మూలం 'స్వర్ణమే'. వేదాంతశాస్త్రం కూడా అంతే..! **'నిర్వాణ సోపానాలకు దారితీసేదని బౌద్ధులన్నారు. 'సంసార హేతు నివృత్తివిద్య 'ని శంకరుని ఉవాచ. 'బ్రహ్మసాయుజ్య విద్య'ని రామానుజుడు, 'సర్వ విద్యా ప్రతిష్ట'యని రాధాకృష్ణ పడితుడు 'ఆత్మదర్శనమని' పద్మభూషణ్ బి.సి.రాయ్, సద్గురు డా. సచ్చిదానంద మూర్తి తదితరులు పేర్కొన్నారు.** పెక్కుమంది 'దర్శనశాస్త్ర'మన్నారు. ఎవరెలా పిలిచినా నిర్దిష్టమైన నిర్వచనం ఒక్కటే. అది - **మనోగతమైన భావ ప్రపంచ జ్ఞానం భౌతిక ప్రపంచాన్ని గురించి మనిషి తెలుసుకొనేదంతా మానసిక ప్రపంచంలోనే ఉందని** ' వేదాంతం చెబుతుంది. శాస్త్రంగా అధ్యయనం చేయాలంతే..!

వేదాంతశాస్త్రమునే 'దర్శనం' అనే వారున్నారు. (ఎక్కువగా దర్శనాలనే మాట వ్యవహారంలో ఉంది.) అనగా 'చూడటం'. మామూలు నేత్రాలతో కాదు. అంతర్నేత్రాలతో 'దర్శించాలి'. పరమాత్మ సత్యం. అంతరాత్మ సాక్షాత్కారం వంటివి యోగులు ఫలవంతం చేసుకున్నారంటే కారణం 'దర్శనం'. "వేద విషయ నిర్ణయమైన ఉత్పన్నం దర్శనశాస్త్రం' అని 'నిరుక్తం' (వేదాలకు నిఘంటువు) చెబుతుంది. వేదాలలో చెప్పిన విషయాలకు అనుభవ పూర్వకంగా నిర్ధారణ అవుతుంది. ఆత్మదర్శనానికి ఇది సహాయకారి. (వేదాంతం లేదా) దర్శన శాస్త్రం వలన ఆత్మ సాక్షాత్కారం లభిస్తుంది. దీని బంధాలు నశించి, బ్రహ్మదర్శనమవుతుందని శంకరుల భాష్యం. చిత్తవృత్తి నిరోధనం సాధ్యమని యోగశాస్త్రం చెబుతుంది. కర్మ మీమాంస ప్రయోజనాలు లభ్యమవుతాయని జైమిని, కుమారిలుడు, ప్రభాకరుడు ఇత్యాది మీమాంస కర్తలు చెప్పారు. అందరూ కూడా 'వేదాంతం' వలన జ్ఞానం కలిగే ప్రయోజనముందనే చెప్పారు. వర్తమాన మనిషి 'ఉపయోగం లేని పనిచేయడు కదా మరి'. కనుక అందరికి వేదాంతం (దర్శనం) ఏదో ఒక ప్రయోజనన్ని సమకూర్చుతుంది. ఈ ప్రపంచంలో ఒకవిధమయిన క్రమం ఉంది. ఇది భౌతిక, నైతిక, ఆధ్యాత్మిక సూత్రాలకు లోబడి ఉంటుంది. దీన్నే 'ఋగ్వేదం'లో "స్వధ" లేక 'ఋతము' గా వర్ణించారు. వీనిలోని ఆధ్యాత్మిక సూత్రాలను మనిషి తెలుసుకోగలడు. ఇటువంటి వారు పూర్వకాలంలో ఎంతోమంది ఉన్నారు. వారి మార్గాన్ని అనుసరిస్తే (కఠితర మార్గం కాదది) ఆ సత్యాలు నేటి 'మనిషి' తెలుసుకోవచ్చు. అయితే నాటివారు గ్రహించిన **సత్యాలకు** నేటివరు తెలుసుకొన్న **వాస్తవాలకు** కనిపించవచ్చు. కనుకనే పూర్వీకులను, 'ద్రష్టలు' అన్నారు. **ఏమిటి వారు చూసినది? ధర్మమీమాంస, కర్మమీమాంస, పూర్వ మీమాంస వంటివి వారు దర్శించారు.** వర్తమానంలో కూడా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వీటిని దర్శించవచ్చని వేదాంతం సరళగాఏ చెబుతుది. (చెబుతున్నది). 'సత్యదర్శాంకై తాపత్రయ పడాలి' అనే కర్మ, క్రియ అవసరం.

పై అంశాల నేపథ్యంలో ఓ మహత్తరమయిన అంసాన్ని ఆవిష్కరించుకోవాలి. **ప్రకృతిలో ఉన్న సమస్తమయిన పదార్థములను 16 తత్వాలుగా వర్గీకరించవచ్చునది న్యాయ దర్శన కర్త గౌతముడు చెప్పాడు. ఈ ప్రకృతిలో ఉండే సంస్తమైన పదార్థములు త్రిగుణాత్మకంగా ఉంటాయని సాంఖ్య దర్శన కర్త కపిల మహర్షి వ్యాఖ్యానం.** ప్రపంచంలో ఉన్న తత్వాలు 24. అవన్నీ సత్త్వ, రజస్సు, తమోగుణాలతో కలసి ఉంటాయి. వీటికి అతీతంగా (గుణాలకతీతంగా) ఒక విశిష్టమైన పురుషుడున్నాడు. అతనే ఈశ్వరుడు. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధుల ద్వారా అతడిని తెలుసుకోవచ్చునని యోగం యొక్క పరమ ప్రయోజనమని 'యోగదర్శన ' కర్త పతంజలి బోధ. సంసార బంధ హేతు నివృత్తికి, మోక్ష ప్రాప్తికి దర్శనశాస్త్రం దారి తీస్తుందని వేదాంత సూత్రకారుడైన బాదరాయణుడు చెబుతారు. ఈ వాదాన్నే శంకరాచార్యులవారు సమర్థించారు. ఈ ప్రపంచమంతా దుఃఖమయమని, దీనిని నుంచి విముక్తి పొందటమే దర్శనశాస్త్రం ప్రయోజనమని సిద్ధార్థ గౌతముడు బుద్ధుడు చెప్పాడు. అయితే ఈ సత్యాన్ని తెలుసుకోవటం ఎలా? సమాధానం తెలుసుకోవటం సులభ విషయమైతే కాదు. కాని సత్కర్మల ద్వారా సాధ్యమేనని చెబుతుంది 'వేదాంతం' సాకారమయిన భగవంతుని యందు విశ్వాసముంచి, ఆయనను జపం, తపం, ఉపాసన, భక్తి, అర్చన, సేవా వంటి ద్వారా సంతృప్తి పరచి ఆయన ద్వారా మోక్ష సాధనా మార్గం ఏర్పరుచుకోవచ్చు.

భారతీయ వేదాంతం ప్రధానంగా నాలుగు అంశాలు చుట్టూ ఉంటుంది. ఈ అంశాలను ప్రముఖంగా చర్చకు వస్తాయి. 1. భగవంతుని ఉనికి లేదా నిరాకరణ 2. ఆత్మ ఉన్నదా? లేదా? 3. ఆత్మకు మానవుడు చేసే కర్మకు సంబంధం ఉందా? లేదా? 4. మొక్షం అంటే ఏమిటి? అయితే ఈ అంశాలు ఈశ్వరుని చుట్టూ ఉందటం మరో విశేషం. భగవంతుడని కూడా అంటారు. భగవంతుని శబ్దానికి మారుగా 'ఈశ్వర ' శబ్దాన్ని దర్శనాలు వినియోగించటం ఇక్కడ విశేషం. ఈశ్వర స్థాపన ఎంత అవసరమని చెబుతారో, అనవసరమని కూడా 'వేదాంతులు ' చెబుతారు. ఇదో విశేషం. ఉదాహరణకు **బాదరాయణుని 'వేదాంత సూత్రాలు', కణాదుని 'వైశేషిక సూత్రాలు', గోతముని 'న్యాయ సూత్రాలు', జైమినీమీమాంస సూత్రాలు' ఈశ్వరుడు ఉన్నాయని చెబుతాయి. భాష్యకారులు తమ తర్కంతో ఈశ్వర నిరూపణ చేస్తారు. వారిలో వాత్స్యాయనుడు, ఉద్యోతకారుడు, ఉదయాచార్యుడు, కుమారిల భట్టు, ఈశ్వర కృష్ణుడు** భారతీయ చింతనా రంగంలో నాస్తిక సమాజ భావజాలాన్ని నిర్మూలించే కారణంగా 'ఈశ్వరవాదం' పుట్టిందని కొందరి భావన. (వేదాంతం)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దర్శనాలు ప్రధానంగా క్రియావాదం, అక్రియావాదం, మోక్షం వంటి అంశాలను చర్చకు తెస్తుంది. వీటి వివరణల విషయంలో స్పష్టమైన, సరళమయిన, నిర్ధారితమైన 'నిజమైన స్పష్టత ' ఎంత? అది ఎంతమందికి చేరగలుగుతుదనేది కొడా ప్రధానమయిన చర్చనీయాంశ సూత్రమే. అయితే చిన్న ఉదాహరణను ఇక్కడ ప్రస్తావించుకోవాలి. వేదాంతులు చెప్పే మోక్ష నిరూపణలో లోతైన క్లిష్టత ఉంది. వైవిధ్యం ఉంది. ఈ వైవిధ్యంలోవి భారతీయ సంస్కృతి, నాగరికతల ఐక్యతకు, దాని విసిష్టతనం కావలసిన 'అన్వేషణా మార్గదర్శక నియమాలున్నాయి.' అనేది సత్యం. 'చార్వాక దర్శనం' తప్పా మిగిలినవన్నీ 'మోక్షం' సాధ్యమేనని చెబుతున్నాయి.

భారతీయ సాంప్రదాయాన్ని వేదాంతం (దర్శనాలు) నాలుగు రకాలైన పురుషార్థాలుగా గుర్తించింది. ధర్మం, అర్థం, కామం, మోక్షమని వర్గీకరించారు. ఈ నాలుగు లౌకికార్థంలో ఒక విధంగా, శాస్త్రార్థంలో మరో విధంగా నిర్వచిస్తారు. ఇది చాలా లోతైన చర్చ. కొంతమంది అర్థం, కామాలకు ప్రాధాన్యతనిస్తే (చార్వాక దర్శనాలు), మరికొన్ని మోక్షాన్ని మాత్రమే సత్యమంటున్నాయి. ఉదాహరణ శంకరుని అద్వైత వేదాంతం. ఈ అంశాల చర్చల్లో మానవుని సాంఘిక జీవన ప్రస్థావన ఉందనేది నిజం.

వాటిని నాలుగు రకాలుగా చెబుతుది 'వేదాంతం'. అవి **1. బ్రహ్మ చర్యాశ్రమం (విద్యార్థి దశ), 2. గృహస్థాశ్రమం (భార్యాపిల్లలు) 3. వాన పస్థాశ్రమం (అనురక్తి లేకపోవటం), 4. సన్యాసాశ్రమం (ఏకాంత జీవనం)** ఈ నాలుగు ప్రయాణాల్లో అనేకమయిన మానవ ధర్మాలను నిర్వర్తించడానికి అవకాశముంది. ప్రతీరోజు మానవుడు ఐదు యజ్ఞాలు చేయాలని ఇవన్నీ చెబుతాయి. **1.దైవయజ్ఞం (దేవతల స్మరణ), 2. పితృ యజ్ఞం (మాతా పితరుల సేవ), 3. పశుయజ్ఞం (పశుపక్ష్యాదుల పట్ల దయ) 4. అధ్యయన యజ్ఞం (గ్రంథాలు చదవాలి) 5. అధ్యాపనం (తాను చదివింది ఇతరులకు చెప్పాలి) వంటివి.**

భారతీయ వేదాంతానికి పరాకాష్టగా ఉపనిషత్తులను పేర్కొంటారు. భగవద్గీత మరోమెట్టు. ఉపైషత్ అంటే 'దగ్గర కూర్చోని అభ్యసించట'మని భాష్యం. నాలుగు వేదాలకు చివరి భాగంగా వీటిని చెబుతారు. ఇందుచేతనే వెటిని 'వేదాంథమ'ని కూడా పేర్కొంటారు. వీటిలో ప్రధాంగా 1.బ్రహ్మవిద్య 2. తద్భిన్నమైన విద్యలున్నాయి. బ్రహ్మ విద్యను ఆత్మవిద్య, మోక్ష విద్య, గుహ్య విద్య, ఉహ్యాత్మక విద్యా, సంపా విద్య అనే పేర్లు కూడా ఉన్నాయి. ఉపనిషత్ లు కొన్ని పద్యరూపంలో, కొన్ని గద్యరూపంలోనూ ఉన్నాయి. నాలుగు వేదాలకు ఔగుణంగా ఉన్న ఉపనిషత్తులున్నాయి. ఐతరేయ ఉపనిషత్, కౌషీతకీ, ఉపనిషత్ (ఋగ్వేదం) ఛాందోగ్యపనిషత్, కేశ ఉపనిషత్ (అధర్వణ) వంటి వాటికి అనుబధంగా మరికొన్ని ఉన్నాయి. ఇవన్నీ ఎన్నెన్నో అంశాలను చెబుతున్నాయి. తెలుగు సాహిత్యంలో ఉన్న గ్రంథాలన్నీ లోతైన అంశాలను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అమూలగ్రంగా వీటిని చర్చిస్తున్నాయి. పురాణాలు వటివి ఉన్నాయి. వీటి అధ్యయనమంటే గజ ఈతగాడు సముద్రాన్ని ఈదటం వంటిదే. వ్యాసుడు లాంటివారే' ఇదో అనంత మార్గాలను సులభంగా అర్థం చేసుకునేందుకు (ఆచరణా...?!) "భగవద్గీత"ను చదవాలి. అధ్యయనం చేయాలనటం సమంజసం. ఏది ఏమైనా భారతీయ వేదాంతం సాహిత్యరూపంలో ప్రపంచమంతటా అందుబాటులో ఉండటం భారతీయులుగా గర్వించాల్సిన విషయం.

ఆధార గ్రంథాలు:

1. భగవద్గీత - గీతప్రెస్ - గోరఖ్ పూర్

2. భారతీయ తత్వశాస్త్రం - సమగ్ర పరిశీలన పరిశీలన - ఆచార్య గూడ సుందర రామయ్య - తెలుగు అకాడమీ

3. విశ్వ దర్శనం - నండూరి రామ్మోహనరావు - నవోదయ

తెలుగు సాహిత్యం – సంగీతపరంపర

– తోటే చిట్టిబాబు, తెలుగు అధ్యాపకులు
డి.యన్.ఆర్. కళాశాల (ఎ), భీమవరం

ప్రవేశిక : సిరులివ్వలేని భవిష్యత్తులోను అద్భుత ఘనులివ్వగల శక్తి, సామార్థ్యాలు సాహిత్యానికి వున్నాయి. సాహిత్యం మానవ జీవితంలో ఒక ప్రముఖమైన పాత్రను పోషిస్తుంది. మనస్సుకు హాయిని కలిగిస్తూ, వినోదాన్ని, విజ్ఞానాన్ని, ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని అందించడం సాహిత్య పరమావధి. మానవులలో పరివర్తన తీసుకువచ్చి వారి మనస్సులను ప్రక్షాళన చేయడమే కాకుండా వారి ఆలోచనలను వికసింపచేస్తుంది. సంఘ చైతన్యం అనేది సాహిత్యం ద్వారానే సాధ్య మవుతుంది. ఎప్పుడైనా సరే సాహిత్య సృష్టికర్త ప్రజా శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా కలిగివుంటాడు. ప్రజా శ్రేయస్సుకు అవరోధాలుగా వున్న శక్తులను తన కలం ద్వారా ఎదిరించడానికి కవి ప్రయత్నిస్తాడు. నాగరికాభివృద్ధికి, సంఘ సంస్కారానికి సాహిత్యం అనేది అత్యవసరం. సాహిత్యానికి మూల ప్రదార్థం కవియొక్క ఊహా శక్తి. కవి అసంభవాలను సహితం సంభవాలుగా ఊహించి సాహిత్యంలో చూపించ గలడు. సాహిత్యం శాస్త్ర విజ్ఞానానికి దిశానిర్దేశం చేయడమే కాకుండా సూచనలు, గమ్యాలు భవిష్యత్ ప్రణాళికలను అందిస్తుంది. సాహిత్యాన్ని రూపకల్పన చేసి దృశ్యంగా చూపించడానికి నాటక రంగ నిర్మాణములో సంగీత సాధనాలలో ఎంతో ఉపయోగ పడుతుంది.

కీర్తన – సాహిత్యం : ప్రపంచలో ఏ భాషా సాహిత్యాన్ని తీసుకున్నా గేయ సాహిత్యానికి అధిక ప్రాధాన్యం వుంది. ఇది శ్రోతలను ఆకట్టుకునే విధంగా వుంటుంది. గేయాన్ని ఎక్కడైనా ఏ సందర్భంలోనైనా పాడవచ్చు. కానీ కీర్తనను మాత్రం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భగవత్ సంకీర్తనకు మాత్రమే పాడతారు.తెలుగు సంకీర్తనాకారులు రాసిన అన్ని కీర్తనలు కూడా భక్తి పారవశ్యములు. అందులో అన్నమయ్య మధుర భక్తి పారవశ్యం ఎక్కువగా ఉంది.

కీర్తన : కొడుకునే కాదనుచు – గృహమే చెఱసాలనుచు – కోపించి వెళ్ళితి.
కూలీ వానిగనైనా – నీ యింట పనిచేసి – కనికరమె కోరుదు – కాదనకు
నా తండ్రి – దిక్కెవ్వరును లేరు – క్షమియించి బ్రోవుము

ఉప శీర్షిక : తెలుగు సాహిత్యం – సంగీతం ఈ రెండూ కూడా విడదీయరాని సంబంధం కలిగివున్నది. హితముతో కూడుకున్నది సాహిత్యం అయితే, సాదరంగా ఆహ్వానించేది సంగీతం అవుతుంది.

సంగీతం అనేది స్వర, వాద్య మరియు గాత్ర శబ్దాల సమ్మేళనం. ఇది భావాలను వ్యక్తీకరించే ఒక ప్రాచీన మరియు కళాత్మక రూపం. అది ప్రణవా నాదమైన ఓంకారం నుండి ఉద్భవించిన సంగీతం. భారతీయ సంస్కృతిలో ప్రధానంగా (1) కర్ణాటక సంగీతం (2) హిందూస్థానీ సంగీతం (3) జానపద సంగీతం మరియు చలనచిత్ర సంగీతం వంటి వివిధ రూపాలలో వర్ధిల్లుతుంది. ఇది మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి ప్రతీక. సంగీతం స్వరం వాయిద్య శబ్దాల మిశ్రమంతో కూడిన ఒక వినసంపైన కళారూపం. ఇది భావవ్యక్తీకరణకు శృతి, రాగం, తాళాలను ఉపయోగించి మానసిక ఆనందాన్ని ఇస్తుంది. భారతీయ సంగీతం వేదాల కాలంనుండి ఉద్భవించి, హిందూస్థానీ మరియు కర్ణాటక వంటి ప్రధాన సాంప్రదాయ రూపాలుగా వర్ధిల్లుతోంది. అలాగే జానపద, చలనచిత్ర సంగీతం వంటి అనేక రకాలు ప్రాచుర్యంలో వున్నాయి. సంగీతం అనే పదం గ్రీకు భాషలోని (Mousike Art of the Muses) నుండి వచ్చింది. ఇది భారతీయ సంస్కృతిలో ప్రణవ నాదమైన "ఓంకారం" నుండి ఉద్భవించినట్లుగా భావిస్తారు. ప్రాథమిక అంశాలు : సంగీతంలో శృతి (Pitch), రాగం (Melody), తాళం (Rithm) మరియు భావం చాలా ముఖ్యమైనవి. సంగీతం వినడం, అభ్యసించడం వల్ల మెదడులో సమతుల్యత ఏర్పడు తుంది. ఇది కేవలం వినోదం కోసమే కాకుండా మనోవికాసానికి ఒత్తిడి తగ్గింపునకు, ఆధ్యాత్మికతకు కూడా ఉపయోగపడుతుంది. సంగీతాన్ని నేర్చుకునే విషయంలో చూస్తే నేర్చుకోవడానికి గురువు అవసరమైనప్పటికీ ఈనాటి కాలంలో పుస్తకాలు, సాధన ద్వారా కూడా సంగీతాన్ని అభ్యసించవచ్చు. సంగీతం ప్రదర్శించేటప్పుడు త్యాగరాజు ఆరాధనోత్సవాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో శాస్త్రీయ సంగీత నృత్య విన్యాసాలు ప్రదర్శించబడతాయి. సంగీతం ప్రకృతిలో భాగమై జీవన గమనంలో కీలకపాత్ర పోషిస్తూ మానవులను అలరిస్తుంది. సంగీత శబ్దాన్ని కాలంతో మేళవించి వినసంపుగా మార్చే విలక్షణమైన ప్రక్రియ. సంగీతం విశ్వమంతా వ్యాపించి వుంది. ప్రకృతిలో సంగీతం మిళితమై జీవన గమనంలో భాగమై పోయింది. ఇది ఒక సుప్రసిద్ధమైన చతుష్షష్టి కళలలోల ఒకటి.

భారతీయ సంగీతం : భారతీయ సంగీతం, శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, చలనచిత్ర సంగీతం, ఇండియన్ రాక్ సంగీతం, ఇండియన్ పాప్ సంగీతం బహుళ రకాలను కలిగి వుంది. సంగీతంలో శశుర్వేత్తి, పశుర్వేత్తి, వేత్తి గాన రసం ఫణి అన్నారు పెద్దలు. సాంప్రదాయక సంగీతం కర్ణాటక సంగీతం, హిందూస్థానీ సంగీతం, భారత పాప్ సంగీతం , తుమ్రి, దాద్రా, గజల్, ఖవ్వాలీ, చైతీ, కజ్రి, సూఫీ.

ఆధునిక సంగీతం : బాంగ్రా, చలనచిత్ర సంగీతం, పాప్ సంగీతం, రాక్ సంగీతం, జజ్ సంగీతం, ట్రాన్స్ సంగీతం మొదలైనవి.

భావనలు : రాగము, తాళము, పల్లవి, తాళదశ ప్రాణములు, షడంగములు, స్థాయి, స్వరము, గీతము, కృతి, వర్ణము, రాగమాలిక, పదము, జావళి, తిల్లాన, మేళకర్త రాగాలు కటపయాది సంఖ్య జానపదము. అదేవిధంగా సంగీత ధ్వనుల్లో స్థాయి, తీవ్రత, నాదగుణము, ప్రతిధ్వని, అనునాదము, సహాయక కంపనము, గ్రామ్‌ఫోన్, రేడియో.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సామవేదము : నాలుగు వేదాలలో సామవేదము భారతీయ సంగీతానికి మూలము. ఇందులో ఏడు నుండి పది స్వరాలు వాటి సంగతులు వున్నాయి. ఇవి వికార, విశ్లేష, వికర్షణ, అభ్యాస, విరామ, స్తోభాలు మొదలైనవి. అవి ఈనాటికీ సంగీతంలో గమకాలుగా వుంటాయి. మరి కొంత కాలానికి సంగీతంలో వాది, సంవాది, ఆరోహణ, అవరోహణ, మంద్ర, తారా స్థాయిలు మొదలైన ప్రక్రియలు వస్తాయి. సంగీతం నాట్యకళలు భారత జాతికి అతి ప్రాచీనమైనవి. భారతీయ సంగీతానికి మూల వేదాలు, వేదాలలోని స్వరాలు రుగ్వేదం – మంత్రాల గురించి వివరిస్తుంది. ఈ మంత్రాలకు కొన్ని లయాత్మక పదాలు చేర్చి పాడేవారు. వీటిని స్తోభాలు అంటారు.

ముగింపు : ఈ నాటి సమాజానికి సమస్త మానవాళికి సాహిత్యం, సంగీతం మానసిక ఆనందాన్ని ఇస్తుంది. నేటి కాలంలో ప్రజలలో ఒత్తిడి విపరీతంగా పెరిగిపోతుంది. ఎంత ప్రమాదకారిగా ఆ ఒత్తిడి వుంటుందో అంతే విధంగా ఒత్తిడిని తట్టుకోవడానికి ప్రజలు సాహిత్య గోష్టిలలోను, సంగీత కచేరిలలోను పాల్గొని వారికున్న వేదన బాధలన్నీ అక్కడే వదలుగొట్టుకుంటానికి ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. సంగీతం – సాహిత్యం మనిషికి రెండు కళ్ళు లాంటివి. సాహిత్య అనుభవం అనేది భాషా వాదులకు భవిష్యత్ తరాలకు ఎనలేని ప్రయోజనాలను ఇస్తుంది. తెలుగు సాహిత్యం అనేది తెలుగు భాషలో వెలువడిన రచనల సంపుటి. దీనిని నన్నయకు ముందు కాలంనుండి ఆధునిక యుగం వరకు వివిధ యుగాలుగా విభజించారు. ఇందులో పురాణాలు, ప్రభందాలు, శతకాలు, నవలలు, నాటకాలు వంటి విభిన్న ప్రక్రియలు వున్నాయి. ముఖ్యంగా నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుడు వంటి కవులు మరియు శ్రీకృష్ణదేవరాయలు యుగం వంటి కాలాలు వ ముఖ్యమైనవి. ఇది సంస్కృత, ప్రాకృతం ప్రభావంతో ప్రారంభమై, భారత, భాగవత అనువాదాలతో ప్రారంభమై భక్తి, జానపద, ఆధునిక, సాహిత్య ప్రక్రియలతో సుసంపన్నమైనది.

పరిశీలించిన ఆధార గ్రంధాలు :

(1) విజ్ఞాన శాస్త్రం – సాహిత్యం – తన్నీరు కళ్యాణ్ కుమార్.
(2) అన్నమయ్య పద సాహిత్యం – ఆచార్య పొన్నా లీలావతి.
(3) తెలుగు సాహిత్య అధ్యయనం – పింగళి లక్ష్మీకాంతం

"తెలుగు సాహిత్యం – ఆంధ్ర నాట్యం – పరిశీలన

డా॥ గౌరారపు శ్రీనివాస్,
తెలుగు శాఖాధిపతి,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి,
ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

1. **పరిచయం:**
2. **ప్రాచీనత – శాస్త్రీయత**
3. **ఆంధ్రనాట్యం – లక్షణాలు**
4. **ఆంధ్రనాట్యం – నృత్య కళాకారులు – విశేష కృషి**

ముగింపు

ఆధార గ్రంధాలు

1. పరిచయం:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు వారి నాట్య రీతులలో ఆంధ్రనాట్యం ఒకటి. తెలుగు ప్రజల జీవన విధానాన్ని అనేక నృత్య రీతులు తెలుగు సాహిత్యంలో కనిపిస్తున్నాయి. అయితే ఇవి ఒక్కొక్క ప్రాంతంలో, కాలంలో ఒక్కొక్క పేరుతో ప్రాచుర్యం పొందాయి. ఈ ఆంధ్రనాట్యం మొదట అనేక పేర్లతో పిలువబడింది. పూర్వం దీనిని దేవాలయాలలో స్త్రీలు మాత్రమే ప్రదర్శన చేసేవారు. దీనిని శాస్త్రీయ నృత్య రూపకంగా నేర్చుకుని ప్రదర్శన చేసేవారు. అప్పట్లో ఈలాంటి ప్రదర్శన చేసే వారిని "కళావంతులు" అని పిలిచేవారు. ఇందులో నాట్య శాస్త్ర రీతులున్నాయి. 'భామాకలాపం' వంటి నృత్యాలతో సంబంధాలున్నాయి ఇది బౌద్ధుల కాలంలో ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందింది. జానపదులు, గిరిజనులు, రకరకాల వృత్తుల వాళ్ళు ఈ నాట్యాన్ని అనేక పేర్లతో ప్రదర్శన చేసేవారు. ఇది మన 'కూచిపూడి' కంటే కూడా పురాతనమైనది. నటరాజ రామకృష్ణ గారు రచించిన 'ఆంధ్రనాట్యం' అనే గ్రంధంలో ఈ నాట్య కళను గురించి ఎన్నో విషయాలను పరిశోధించి విపులీకరించి ఈ కళ యొక్క శాస్త్రీయతను ప్రాచీనతను ప్రపంచానికి చాటారు.

2. ప్రాచీనత – శాస్త్రీయత:

2.1 ప్రాచీనత : తెలుగు ప్రాంతాలలో పురాతన నృత్య రూపకం ఆంధ్ర నాట్యం. ఇది పేరిణి నృత్యానికి సమానంగా సాగింది. యుద్ధాలకు ముందు వీటిని ప్రదర్శించేవారు. ఆంధ్ర నాట్యం ప్రాచీన ఆలయ నృత్యరూపం. శివతాండవంలోని అనేక నృత్య భంగిమలు, ఆగమ నృత్య అంశాలు ఆంధ్ర నాట్యంలో కనిపిస్తాయి. నృత్య రత్నావళి, నాట్య శాస్త్రం వంటి గ్రంధాలలో దీని ప్రస్తావన ఉంది. కాకతీయుల కాలంలో ప్రాచుర్యంలో ఉంది. ఇది ప్రాచీన కళ. ఇది భక్తి, శక్తికి ప్రధానమైనది.

2.2 శాస్త్రీయత: తెలుగు సాహిత్యంలో ఆంధ్రనాట్య శాస్త్రీయత శాస్త్రీయ నృత్యాలలోని నాట్యశాస్త్ర సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకుంది. అభినయం, శుద్ధనృత్యం, నృత్తం, భావ, రసమయాల కలయికతో సాగిన శాస్త్రబద్ధమైన ప్రాచీన నాట్యకళ ఆంధ్ర నాట్యం. ఆంధ్రనాట్య శాస్త్రీయతలో నాట్యశాస్త్ర సూత్రాలు, సాహిత్య సంబంధ అంశాలు, నత్తం, నృత్యం, నాట్యం, కథా కథనం, లయ, భావవ్యక్తీకరణ స్పష్టంగా కనిపిస్తాయి. ఇంతటి శాస్త్రీయత కలిగిన ఈ కళను ప్రదర్శించిన వారిని కళావంతులని పిలిచేవారు. 3000 సంవత్సరాల చరిత్ర ఉండి, ఆధునిక కాలంలో 'ఆంధ్రనాట్యం' గా సరికొత్త నృత్య సంప్రదాయాన్ని అద్దుకుంది.

3. ఆంధ్రనాట్యం – లక్షణాలు:

తెలుగు సాహిత్యంలో ఆంధ్రనాట్య లక్షణాలు ఆగమ, ఆస్థాన, ప్రబంధ సంప్రదాయాల మిశ్రమంతో కలసిఉన్నాయి. ఇందులో భక్తి, శృంగారభరితమైన కథలతో ప్రదర్శింపబడ్డాయి. ప్రారంభ దశలో స్త్రీలు ఈ నాట్యకళను ప్రదర్శన చేశారు. ప్రారంభంలో కచేరి, కేళిక దర్బారు, మేజువాణి పేర్లతో పిలువబడిన ఈ నృత్యం చివరకు 'ఆంధ్ర నాట్యం' పేరుతో స్థిరపడింది. ఈ ఆంధ్రనాట్యంలో నృత్యం, అభనయం కలసి ఉంటాయి. అందువల్ల దీనిని 'నట్టువ మేళం' అన్నారు. దీనికి మూడు ప్రధాన లక్షణాలున్నాయి.

3.1 ఆరాధన నృత్యం: మన సంద్రాయంలో దేవాలయాలలో దేవత లేదా దేవుని ముందు ఏ పూజను చేస్తున్నామో దానికి సంబంధించిన నృత్యాన్ని నర్తకి ఒక నిర్దుష్ట స్థానంలో ఉండి ప్రదర్శించడం. ఇందులో ప్రధానం ఆరాధన ఉంటుంది. ఆరాధ్య దైవాన్ని ప్రసన్నం చేసుకోవడం కోసం ఈ విధమైన ఆరాధన నృత్యాన్ని ప్రదర్శించడం. ఆంధ్రనాట్యం లక్షణాలలో ప్రధమంగా కనిపిస్తుంది.

3.2 ఆస్థాన నృత్యం: రాజులు, జమీందారులు, భూస్వాములు, పండితులు, ఉన్నత వర్గాలకు చెందిన వారి ఆస్థానాలలో ఈ నృత్యాన్ని ప్రదర్శించేవాళ్ళు. అందువల్ల వీరిని రాజనర్తకులు, ఆస్థాన నర్తకులు అని పిలిచేవారు. ప్రస్తుతం ఈ నృత్య రీతులు కనిపించడంలేదు. రాజా స్థానాలు లేకపోవడం దీనికి కారణం అయి ఉండవచ్చు. ఇందులో సాహిత్యం, కవిత్వ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ం, రాజనీతి, సాంప్రదాయ సంగీతం వంటి అంశాలు కనిపిస్తాయి. ఆ కాలంలో ఈ నృత్య రీతికి, నృత్యకళల స్త్రీలకు ఎంతో గౌరవ మర్యాదలు ఉండేవి. రాజులు ప్రత్యేక వసతులు, అగ్రహారాలు ఇచ్చి గౌరవించారు.

3.3. ప్రబంధ నృత్యం: ప్రబంధ సాహిత్యంలోని కొన్ని కథాంశాలను తీసుకుని ప్రధానంగా గ్రామ జానపదులు నివాసాలలో ఈ నృత్యాన్ని నర్తకులు ప్రదర్శన చేసేవాళ్ళు. సామాన్య ప్రజలకు అర్థం అయ్యే విధంగా ప్రదర్శనలు ఉండేవి. ఇందులో సామాజిక స్థితిగతులు సమస్యలు కూడా ఇమిడి ఉండేవి. భామాకలాపం, గొల్లకలాపం వంటి నృత్య రీతులు ప్రదర్శన చేసేవాళ్ళు.

3.4 శైలి : ఇది శాస్త్రీయ నృత్య శైలి. ఇందులో నృత్యం, అభినయం, ముద్ర ప్రధాన లక్షణాలు. ఇది స్త్రీలు ప్రదర్శించే వాళ్ళు. నట్టువ మేళ సంప్రదాయానికి చెందినది. దీని శైలి 'నాట్యమేళ' కు భిన్నంగా కనిపిస్తుంది. మొదట 'కళావంతుల ు' అనే మహిళలు నృత్యకారులు ప్రదర్శించేవారు. 'ఆంధ్రనాట్యం' గా నేడు పిలువబడుతున్న ఈ నాట్య రీతి, ప్రాచీన కాలం నుండి వస్తున్న ఆనాటి జానపద నృత్యాలు, కళారూపాలైన ఉరుములనృత్యం, గుస్సాడి నర్తనం, డప్పుల నాట్యం, జోగుఆట, తప్పెటగుళ్ళు వంటి కళలతో కలసి జీవించింది. కాలాంతారాలలో ప్రత్యేక నాట్యరీతిగా అవతరించి 'ఆంధ్రనాట్యం'గా గుర్తింపు పొందింది.

4. ఆంధ్రనాట్యం నత్య కళాకారుల విశేష కృషి: ఎంతో ప్రాచీన శాస్త్రీయత కలిగిన గొప్ప సాంప్రదాయ నృత్యరీతి ఆంధ్ర నాట్యం. ఎన్నో కళలు, నృత్య రీతులు కాలగర్భంలో కలసి అంతరించిపోయాయి. అలాంటి కళలలో ఒకటి ఆంధ్రనాట్యం. మళ్ళ ఈ కళకు జీవం పోసిన మహానుభావుడు నటరాజ రామకృష్ణ గారు. ఆ తరువాత నేటి వరకు మరెందరో కళాకారులు ఈ కళను నేర్చుకుని ప్రపంచానికి చాటుతున్నారు.

4.1 డా॥ నటరాజ రామకృష్ణ: రామకృష్ణ గారు గొప్ప కళాకారుడు. ఆయన శాస్త్రీయ నృత్య రీతులలో నాట్యం చేసేవారు. 18 ఏళ్ళ వయస్సులో ఇచ్చిన ప్రదర్శన వల్ల నాగపూర్ 'నటరాజ' బిరుదు ఇచ్చారు. కాకతీయుల కాలం నుండి వస్తున్న నృత్య రీతులలో 'ఆంధ్రనాట్యం' ఉందని గ్రహించి దానికి మళ్ళీ ప్రాణం పోశారు. అందుకోసం ఆయనే స్వయంగా, శ్రీ వెంకటేశ్వర కళ్యాణం, కుమార సంభవం, మేఘ సందేశం వంటి ప్రదర్శనలు చేశారు. 40 పైగా నాట్యగ్రంధాలు రచించారు. దీనికోసం హైదరాబాద్‌లో 'ఆంధ్రనాట్యం' సంస్థను నెలకొల్పి ఎంతో కృషి చేశారు.

గోల్కొండ నవాబుల ఆస్థాన నర్తీమణులైన తారామతి, ప్రేమావతుల మందిరాలను వారి గౌరవార్థం బాగు చేయించారు. వీరు ఆంధ్రనాట్యంలో ఆరితేరిన నర్తక మణులు. వర్థమాన, కళాకారుల కోసం, వృద్ధ కళాకారుల కోసం ఎంతో ధన సహాయం చేసి 'ఆంధ్రనాట్యం' కళ కోసం ఆయన కృషి ఎనలేనిది.

4.2 సప్పా దుర్గా ప్రసాద్: నటరాజ రామకృష్ణ గారి శిష్యులు. వీరు కూడా గురువు గారి లాగా ఆంధ్ర నాట్యానికి గుర్తింపు తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. ఎన్నో విలువైన గ్రంధాలు రచించారు. సినిమాలలో, నాటకాలలో, అనేక ప్రత్యేక సందర్భాలలలో ఈ నాట్య ప్రదర్శనను చేశారు. దీని కోసం ఒక సంస్థను స్థాపించారు. 'ఆలయనృత్యం' అనే నృత్య రీతిలో విశేష కృషి చేశారు.

4.3 కళాకృష్ణ: ఆంధ్రనాట్యానికి పేరు తెచ్చిన మరో నృత్య కారుడు కళా కృష్ణ. ఆంధ్రనాట్యంలోని 'నవజనార్థన పారిజాతం' అనే నృత్య రూపకం ద్వారా గొప్ప పేరు తెచ్చుకున్నాడు. సత్యభామ వంటి స్త్రీ పాత్రలను ఎక్కువగా ప్రదర్శించారు. దేశ విదేశాలలో కొన్ని వందల ప్రదర్శనలు చేశారు. ఎంతో మంది శిష్యులను తయారుచేసి ఈ నాట్యకళకు జీవం పోశారు.

4.4 అరసిశ్రీ: ఆంధ్రనాట్యం, ఆలయ నృత్య రీతులలో శిక్షణ పొందారు. ఆంధ్రనాట్యంలో ఎన్నో ప్రదర్శలు ఇచ్చారు. శైవాగమ, వైష్ణవాగమ సద్దమల్లో శిక్షణా తరగతులు నిర్వహించారు. 'శ్రీనాట్య మయూరీ కళాక్షేత్ర' అకాడమీ రాజమండ్రిల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ో స్థాపించాలి. గొప్పసేవ చేశారు. ఆంధ్రనాట్యాలలోని ఆలయ సంప్రదాయ నాట్యాన్ని విస్తృతంగా ప్రాచుర్యంలోనికి తెచా
్చరు.

4.5 శీలం మహేశ్ రెడ్డి: ఆధునిక నాట్య కళాకారుడు. తన తల్లిదండ్రుల నుండి ఈ నాట్యకళను నేర్చుకుని ప్రదర్శనలు ఇస్తున్నాడు. 'ఆంధ్రనాట్యం' పై ఎం.ఏ. కోర్సును నడిపాడు. నేటి తరం కూడా ఇటువంటి నాట్య కళాకారులు ఉండడం గొప్ప విశేషం. వీరి కృషి వల్లనే ఈ 'ఆంధ్రనాట్యం' ఇంకా జనాదరణ పొందుతుంది.

4.6 పూర్వకాలం – నృత్యకారులు: ప్రారంభ దశంలో దేవదాసి సంప్రదాయంలో ఆంధ్రనాట్యం ఆనవాళ్ళు కనిపిస్తాయి. ఈ నృత్యకళను తమ జీవనాధారంగా నమ్ముకుని జీవించిన

- నాయుడుపేట రాజమ్మ, చెయ్యూరు శారద, మదురాంతకం అండాలు
- మచిర్ల రాధ, నాగమణి, పూల మహాలక్ష్మి, సామ్రాజ్యం

వంటి కళాకారులు తమ జీవితాలను ధారపోసి ఈ నృత్యకళను బ్రతికించారు.

ముగింపు: ప్రతి కాలంలోనూ ఈ కళకు ఆదరణ లభించడం విశేషం. జీవం ఉన్న కళ 'ఆంధ్రనాట్య కళ'. కళల కాణా చిగా పేరు గాంచిన ఈ నృత్యరీతిని నేర్చుకుని తమ ప్రదర్శనల ద్వారా ప్రపంచ ఖ్యాతిని నిలబెట్టిన కళాకారులందరికీ ఈ జాతి ఋణపడి ఉంది.

అంతరించిపోతున్న అరుదైన కళల నుండి కొత్త జీవాన్ని, పోసుకుని చైతన్యంతో ముందుకుపోతున్న 'ఆంధ్రనాట
్యం'కు సేవ జేసిన ప్రతి ఒక్క కళాకారునికి యావత్తు తెలుగుజాతి శిరస్సు వంచి ప్రణమిల్ల వలసిందని ఘంటాపదంగా చెప్పడం అతిశయోక్తి కానేరదు.

ఆధార గ్రంథాలు:

1. ఆంధ్రనాట్యం – డా॥ నటరాజ రామకృష్ణ – 1987
2. తెలుగు తేజోమూర్తులు – ఈరంకి వెంకట కామేశ్వర్
3. నాట్యం – నృత్యం – అభినయం – పోచంపల్లి సుదర్శనరావు
4. లలితకళల – నాట్యకళ – డా॥ వి. రాఘవన్
5. ఆంధ్రప్రదేశ్ జానపద నృత్యాలు – వికీపీడియా

తెలుగు సాహిత్యం – గిరిజన వైద్యం

డా. కోలా శేఖర్
తెలుగు శాఖాధ్యక్షుడు
ఆంధ్ర లొయోల (స్వ) కళాశాల,
విజయవాడ – 08, ఆంధ్ర ప్రదేశ్.

కథలు రాసేవాళ్ళు నవలలు రాయలేరు. ఈ రెండూ రాసేవాళ్ళు కవిత్వం అసలు రాయలేరు. కవిత్వము, వచనమూ రా
సేవాళ్ళు నాటకాలు రాయలేరు. అలాగే కొందరు కాలమ్స్ రాస్తారు, వ్యాసాలూ రాస్తారు. కానీ ఇవన్నీ ఒకే వ్యక్తిలో ఉండ డం అరుదు. ఒక గురజాడ, విశ్వనాథ, ఒక కొ.కు., ఒక రావిశాస్త్రి కథలు, నవలలు, నాటకాలు అన్నీ రాశారు. వీరు అరుదైన రచయితలు. అలాగే అన్ని ప్రక్రియల్ని ఆలవోకగా రాసిన అరుదయిన వారిలో డా॥వి.ఆర్.రాసాని కూడా ఒకర
ు. ఆయన కథలు రాశారు. నవలలు రాశారు. కవిత్వమూ, కాలమ్ రచనలూ, నాటికలూ చేశారు. అలాగే మంచి విమర
్శనా వ్యాసాలు రాశారు. అంతకు మించి మంచి నటుడు. నాటక ప్రయోక్త. రాసాని తన రచనల ద్వారా రాయలసీమ ప్ర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జల ఆకాంక్షల్ని, ఆవేదనల్ని, కష్టాలను, వివిధ కులాల సంస్కృతీ సాంప్రదాయాల్ని అంతకుమించి దళిత బహుజన గిరిజన జీవితాల్లోని చీకటి కోణాలను ఆవిష్కరిస్తున్న రచయిత. రాయలసీమ ఆత్మ ఆతని కథల్లో ప్రతిబింబిస్తుంది. అందుకే అతని రచనల్లో కనిపించేటంత వస్తు, జీవన వైవిధ్యాలు మరే ఇతర రచయితల రచనల్లోను కనిపించవు. ఆ రచనల్ని ఆసాంతం చదివితేగానీ ఈ బహుముఖ ప్రజ్ఞ అవగతం కాదు.

మెరవణి, పయనం, మావూరి కతలు వంటి కథా సంపుటాలు, చీకటిరాజ్యం, మట్టి బతుకులు, చీకటి ముడులు, ముద్ర, బతుకాట, వలస, పరస, ఏడో గ్రహం వంటి నవలల్ని, కాటమరాజు యుద్ధం, తరిగొండ వెంగమాంబ, చెంచునాటకం, అజ్ఞాతం వంటి నాటకాలను, దృష్టి, జలజూదం, నేలతీపి, మనిషి పారిపోయాడు, స్వర్గానికి ఇంటర్వ్యూ వంటి నాటికలను ముద్రించారు. ఆంధ్రప్రభ వారపత్రికలో ఇది తిరుపతి, ఆంధ్రభూమి దినపత్రికలో మా వూరి కతలు, కామధేనులో రాయలసీమ నటరత్నాలు, కళాదీపిక పక్షపత్రికలో లోకూలు అన్న పేర్లతో కాలమ్ రచనలు చేశారు. రాయలసీమ వేడుక పాటలు, జానపద గేయాలలో పురాణాలు, పనిపాటలు వంటి విమర్శనా గ్రంథాలను మరెన్నో విమర్శనా వ్యాసాలను రాశారు. వీరి రచనల్లో సాంస్కృతికాంశాలు, తాత్త్విక అంశాలతోబాటుగా విస్తృతమైన జానపద వైద్యం కనిపిస్తుంది. తాను చూసిన అనేక వైద్య పద్ధతులన ఎన్నింటినో సందర్భానుసారంగా తన రచనల్లో చిత్రించారు. అలా రాసాని ప్రస్తావించిన కురవ – జానపద వైద్యాన్ని ఈ వ్యాసంలో పరిశోధించటం జరిగింది.

గిరిజన వైద్యం : డా॥వి.ఆర్.రాసాని తన నవలల్లో అనేక జానపద వైద్య పద్ధతుల్ని పేర్కొన్నారు. గొర్రెలకు వచ్చే 'ఉదరకోశ వ్యాధుల' నివారణకు 'గాడిద కడుపాకు' బాగా పని చేస్తుందని రాసాని శరవయ్య పాత్ర ద్వారా చెప్పిస్తాడు. "పరం (పిల్లల్ని కనని గొర్రె) పగటి పళ్ళగీలింది (జబ్బు చేసింది)... ఆ ఆకూ, తెల్ల గడ్డలు, మిరేలు నూరి పెటితే తగ్గుతుందేమోనని" మందును తయారు చేసే మార్గాన్ని తెలిపాడు.'గాడిద కడుపాకు' గ్రామాల్లోని వారికి పరిచయమైన ఆకు దీనిలోని ఔషధగుణాలను తెలియజేయడం రాసాని వారిలోని విషయసేకరణా సామర్థ్యానికి నిదర్శనం. ఇలాంటి జానపద వైద్యం రాసాని నవలల్లో కోకోల్లలుగా దర్శనమిస్తాయి. చిత్తూరు జిల్లా 'నడిగడ్డ కురవపల్లె' ప్రజలు సంవత్సరానికొక్కసారి 'తూరు ప్ప అడవి' అని పిలవబడే 'బాకరాపేట', 'తలకోన' అడవులకు వెళ్ళి అనేక రకాలైన చెక్కలు, ఆకులు సేకరించి, వాటిని ఎండబెట్టి, ఆ చెక్కలను తినిపించడమో, లేక ఆకులు కాల్చి పొగవేయడమో చేస్తుంటారని రాసాని ముఖాముఖిలో వివరించారు.

గొర్రెలకు వచ్చే వింత వ్యాధులకు 'బండారు పట్టడం' అనేది గొర్రెల కాపర్లలో వున్న జానపద వైద్యం. "జేరిపోతాకు (ఈ ఆకు జెర్రిపోతు శబ్దం చేసినట్లు శబ్దం చేస్తుందట), కోడి పొదగడాకు (కోడి పొదిగినట్లు పొదిగేచెట్టు ఆకట), అడవి నిమ్మాకు, శవ్వాకు, పెద్దమానాకు, తురాయి ఆకు, పంది ముట్టాకు, పొట్టి ముండ్లాకు,గబ్బోటాకు (ఇది పొలాలలో కూడా ఎరుగుతుంది),రాంబాణం ఆకు, రాతి సామ్రాణి, దొమ్మాకు, ఎర్ర నగిరాకు, పొగాకు, ముడుపుదామర (అత్త పత్తి), అడవి పసుపాకు, అడవి తులసి, చేప పొలుపాకు, పుల్సర పాకు (అజీర్తి చేసినప్పుడు పుల్సర వాసన వస్తుందట), నాగబూతం (పాములా బుసలు కొడుతుందట. దీన్ని తాకాలంటే నాగుబాము మంత్రం వేసి తాకాలట), పెనుభూతం (ఇది ఆకుల్లో క్షుద్రశక్తి లాంటిదట. దీనికీ మంత్రం వేయాల్సి ఉంటుందట), తెల్లుప్పిలాకు, నల్లుప్పిలాకు, సువ మందాకు, నేతాకు (నెయ్యి వాసన వచ్చే ఆకు), ఉండ్ర సుండ్ర, అయిదు చేతులాకు, అయిదు వేళ్ళాకు, గొర్రె గాబాకు, చిప్ప తొట్టాకు (ఇది పొలాల్లో పెరిగేది), ఎర్రబ్బంతి, తెల్లబ్బంతి... వంటి అడవి ఆకుల్ని తెచ్చి, రాత్రిపూట ప్రతిరోజూ ఒకసారి చొప్పున, ఒక కుంపటిలో వేసి కాల్చి గొర్రెలకు పొగ వేస్తారు. ఇలా కొన్ని రోజులవరకు చేస్తారు. దీన్నే 'బండారు పట్టడం' అంటారు."

ఇంకా "ఆ తర్వాత తెల్ల బులికి చెక్క, గంగిరేణి చెక్క, బొట్టిముల్లు చెక్క, ఎర్ర బులికిచెక్క, నొంగుచెక్క, సుంకురే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సి చెక్క వంటి చెట్ల చెక్కలు పచ్చివి దంచి అందులో రాళ్ళ ఉప్పు వేసి... ఆ మిశ్రమాన్ని గొర్రెల నాలుకలకు రుద్ధి, తినిపిస్తారు." గొర్రె కాలు విరిగితే "బందారాకును మట్టసంగా పెట్టి కొడవలి తీసుకొని వచ్చి ఎముకల తుండుపైన పెట్టి ఒక అడుగా పొడవుతో...కొసలు కత్తిరించి సిద్ధం చేశాడు. అంతే పొడవుతో కొన్ని ఎదురుదబ్బలు చీల్చి తీసుకువచ్చాడు బీశే రయ్య. ఇద్దరూ కలిసి విరిగిన గొర్రెకాలు చుట్టూ బందారాకు పేర్చి దబ్బలేసి, సన్నని నులకదారంతో బాగా బిగించి కట్టకట్టారు." కాలు కట్టి బాగుచేసే వారు. వారం రోజులలో కాలు మామూలుస్థితికి వచ్చేదంటని రాసాని చక్కగా వివరించారు. పశువులకు వచ్చె 'కుర్రం' గుర్తించటం "కుర్రం వచ్చిన గొడ్డుకి... యిద్దోసూడు.. ముక్కు నోరు పుండయింది. మేత తినలలేక జోము (చొల్లు) కార్చుకుం టావుంది... యిది ఎక్కువైతే కాళ్ళకు దిగుతుంది. అప్పుడు గొడ్డు యిదేమాదిరి మబ్బేసు కోని నాలుగు కాళ్ళు కుంటుతుంది. అప్పుడు దాన్ని కుంటుకుఱం అంటారు." అంతే కాదు దానికి చేయవలసిన వైద్యాన్ని కూడా వివరిస్తారు "జిట్టవాకు, జిల్లేడు కొనలు, రెప్పాలకొనలు, ఇసందారాకు, తక్కెళ్ళాకు, నేలపైన అల్లుకోనుంటాది సూడు తాళిబొట్లా కు అదీ, తెల్లగడ్డలు, మిరపగింజలు (మిరియాలు)" వాటన్నిటిని దంచి మందుగా తయారు చేసి, నోట్లోపెట్టి మింగిస్తారు. దాంతో కుర్రం పోతుంది. పశువులకు 'అర్రుగడ్డ' వస్తే "ముండ్ల ఎర్రబద్దాకు" తో వైద్యం చేస్తారం టా. ముండ్ల ఎర్రబద్దాకుని బాగా దంచి, చెంబులోనికి రసం తీస్తారంట. ఆ పసరు తీసుకొని అర్రుగడ్డపైన దట్టంగా రాస్తారంట. దాంతో ఆ గడ్డ తగ్గిపోతుంది.

'సబ్బవాపు'కు "ఇది గంగమ్మ...వళ్ళంతా పుండు పుండ్లయితాది. దాని కప్పుడు వళ్ళు సలవజేయాల. లేకంటే తగ్గదు. దానికి యాపాకు పూయాల." అప్పుడు తగ్గుతుంది.

'గుండి చీల' కు "గుండె...ఆర్ట్ పెయిలన్నా...యిదొస్తే గొడ్డు ఉన్నిటుం డి నిలవనా పడిపోతుంది. దీనికేమీ మందులేదు గానీ... గొడ్డు అట్ట పడిపోంగానే ఒక గుండ్రాయి తీసుకొని ఎదరొమ్మున గుద్దితే లేచి పరిగెత్తుతుంది."

'నెరెడువాపు' కు "నెరెడంటే పిచ్చన్నా... పొట్టలో వుంటుందది. గొర్రెలు పాడూ కోసేటప్పుడు చూడలేదా ఏలిపొడువుతో నల్లంగుంటుంది. దాంట్లో పచ్చంగా ఏసుకుంటుంది. దాన్ని కోసి పారేయాల. లేకంటే.. అది పగిలితే మాంసం చేదెక్కి ఎళ్ళతుంది. ఆనేక ఆ మాంసం పారేయాల్సిందే"

'అమ్మోరు' మరియు 'గాలమ్మోరు' కు

"మామూలు అమ్మోరు వస్తే... మూడు పూట్లా కల్లు తాపించాల. గాలమ్మోరికైతే రాగిపిండి, ఉద్దెపప్పు, పెసరుపప్పు అన్నీ కలిపి కాంచి పాయసం పెట్టాల. ఆ పాయసం సల్లార్చి ఎదురు గొట్టంలో పోసి తాపిస్తేసరి... ఎలనీళ్ళగాలు గాడా తాపిస్తే... బిరీనా కొలుకుంటుంది." పశువులకు 'మెడలు పడితే' వాటికి "నెటికి తీస్తాం. చెట్టుకోసి కొమ్ములు కట్టేసి, మెడకు పగ్గం గట్టి, ఎనకకాళ్ళ సందునతీసి లాగి నెటిక తీస్తాం. మెడకు ఎలనీళ్ళు పోసి మర్థిస్తాం" పశువులకు అప్పుడప్పుడు 'కండ్లపోతాయి' దీనినే 'గువ్వపోటు' అని కూడా అంటారు. దానికి " గొడ్లకు సామాన్యంగా కండ్లు పోవన్నా... నిజానికి కండ్లు పోతాయంటే... ఆసు తప్పుడ పక్షి వొగటుంటుందన్నా... అది పొడుస్తుందనాన్న కండ్లకుబట్టీ... చెట్లకు అల్లుకుంటుంది సూడు పొడపత్తిరాకు... ఆ ఆకుల్లో ఒక తెల్లగడ్డ, ఒక ఉప్పురాయి యేసి దొగ్గడ దొగ్గడగ నూరి, దాన్ని వొగ పసుపుగుడ్డలో యేసి రెండు చుక్కల పసరు కంట్లో పిండితే సాలు... ఎట్టా కంటికయినా సరే సూపొచ్చేస్తుంది"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఇన్ని రకాల ఆకులు, చెక్కలను పరిచయం చేయటం రాసాని నిశిత లోక పరిశీలనకు; గ్రామ జీవితానికి; అద్భుత వాస్తవీకరణకు నిదర్శనం. వీటన్నిటిని ఆయా సందర్భాలలో కథకు అనుగుణంగా కళాత్మకంగా ప్రయోగించటం రాని సామర్థ్యానికి గీటురాయి.

ఆధారగ్రంథాలు:

1. తెలుగు జానపద సాహిత్యము – డాక్టర్ చింతపల్లి వసుంధర రెడ్డి
2. తెలుగు జానపద సాహిత్య పురాణగాథలు – డాక్టర్ రావి ప్రేమలత
3. ఆంధ్రుల జానపద విజ్ఞానం – డాక్టర్ ఆర్వీయస్. సుందరం
4. తెలుగు జానపద విజ్ఞానం సమాజం–సంస్కృతి–సాహిత్యం – ఆచార్య నాయిని కృష్ణకుమారి
5. వలస – డాక్టర్ వి.ఆర్. రాసాని
6. మావూరి కథలు, మెరవణి, పయనం – డాక్టర్ వి.ఆర్. రాసాని

తెలుగు సాహిత్యంలో యోగశాస్త్రం - భక్తియోగ

ఆలూరు చంద్రకళ(పరిశోధక విద్యార్థిని)
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

యోగ అనగానే అందరికీ ఆసనాలు, ప్రాణాయామ, ధ్యానం మొదటగా గుర్తుకొస్తాయి. కానీ యోగ అంటే శరీరారోగ్యానికి, మానసికాలోచనలకు క్రమశిక్షణ. అంతేకాకుండా భౌతిక ప్రపంచం నుండి ఆదిభౌతిక ప్రపంచానికి మార్గనిర్దేశం. అయితే సంస్కృత-ఆంధ్ర నిఘంటువులో ముదిగంటి గోపాలరెడ్డి గారు యోగకి ఈ అర్థాన్నిచ్చారు. "ఆత్మయందు మనసు కలిగి యుండుట. ధ్యానము, చిత్తవృత్తులను నిరోధించుట." అలాగే పారమార్థిక పదకోశంలో పొత్తూరి వేంకటేశ్వరరావుగారు "చిత్తవృత్తులను నిరోధించడం యోగమని పాతంజల

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

యోగ సూత్రాలలో రెండవదైన "యోగశ్చిత్త వృత్తి నిరోధః" అనే సూత్రం తెలియజేస్తున్నది. సుషుప్తి మినహా మిగిలిన అవస్థలలో చిత్తంలో ఏదో ఒక జ్ఞానం కలుగుతునే ఉంటుందనీ, ఇదే చిత్త వృత్తి అనీ ఆచార్య పుల్లెల శ్రీరామ చంద్రుడు గారు పాతంజల యోగ సూత్రాలకు తమ బాలానందినీ వ్యాఖ్యలో నిర్వచించారు."

కొందరి దృష్టిలో యోగం అంటే సర్వవ్యాప్తమైన పరమాత్మలో, పరిమితమైన 'ఆత్మ' కలయిక చెందడమే యోగం. అయితే మరికొందరి దృష్టిలో యోగం అంటే ఏకాగ్రతను కలిగి ఉండటం. యోగాభ్యాసంలో ఎన్నో విధాలు ఉన్న మనలో ఉండే దివ్యత్వాన్ని కనుక్కోవడమే ప్రయోజనం. దానికోసం చిత్తమాలిన్యాలని తొలగించగా నిర్మలమైన మనసు ప్రకాశిస్తుంది. యోగలో వివిధ విధానాలు ఉన్నాయి. అవి హఠయోగ, అష్టాంగ యోగ, విన్యాస యోగ, కుండలియోగ, అయ్యంగర్ యోగ మరియు జ్ఞాన యోగ, భక్తి యోగ, కర్మ యోగ, రాజ యోగ ఆధ్యాత్మికతకు, మనో నియంత్రణకు దోహదపడే ఇతర ప్రధాన యోగ మార్గాలు.

స్వామి వివేకానంద "BHAKTI-YOGA is a real, genuine search after the Lord, a search beginning, continuing, and ending in Love. One single moment of the madness of extreme love to God brings us eternal freedom." జ్ఞానము, యోగము భక్తికి అంగాలుగా భావించడం వల్ల భక్తి ముఖ్యమైనది. "భక్త్యా జానాతీతి చేన్న అభిజ్ఞాస్యా సామర్థ్యాన్" (భగవద్గీత-12వ అధ్యాయం, 7వ శ్లోకం) అనే గీతలోని వాక్యాన్ని బట్టి భక్తి మోక్షానికి సాధనమని తెలుస్తుంది. భక్తి సర్వశ్రేష్టమైనది కావడం వలన, కర్మ చేసే వారికంటే, జ్ఞానులకంటే, యోగుల కంటే భక్తుడు శ్రేష్టుడు, గొప్పవాడని భగవద్గీత తెలియజేస్తున్నది. అర్జునుడి ప్రశ్నల నుండి భగవంతుని సమాధానాల ద్వారా భగవద్గీతలో భక్తి యొక్క గొప్పదనం తెలియజేయబడింది. ఈశ్వరుని పట్ల పరమ ప్రేమను చూపడమే భక్తి. తెలుగు సాహిత్యంలో భక్తి యోగకి ప్రముఖమైన స్థానం ఉంది. భగవంతుడి పట్ల వివిధ రకాలు భక్తి తెలియజేసే మార్గాలు తొమ్మిది విధాలు(నవవిధ భక్తి మార్గాలు). వీటి గురించి తెలుగు సాహిత్యంలో ఆంధ్ర మహాభాగవతంలో ప్రహ్లాద చరిత్ర ఘట్టంలో వివరించారు పోతన.

"తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్, చింతనం
బను నీ తొమ్మిది భక్తి మార్గముల సర్వాత్మున్ హరిన్నమ్మిస
జ్ఞనుడై యుండుట భద్రమంచు దలతున్ సత్యంబు దైత్యోత్తమా"

విశ్వమంతా శ్రీమన్నారాయణ స్వరూపమున్నదని నమ్మి సజ్ఞనుడై ఉండాలి. అదే మనకు శ్రీరామ రక్ష అని, ఇదే సత్యమని పై పద్యం ద్వారా పోతనగారు నవవిధ భక్తులను తెలిపారు. రుక్మిణీ కల్యాణ ఘట్టంలో కూడా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పోతన పరమాత్మ పరిచయ ప్రాప్తిని కలుగజేసుకోవడానికి నవవిధ భక్తి విధానలు ప్రదర్శించాడు.(1. శ్రవణం 2. కీర్తనం 3. స్మరణం 4. పాదసేవనం 5. అర్చనం 6. వందనం 7. దాస్యం 8. సఖ్యం 9. ఆత్మనివేదనం).

1. శ్రవణం: "భద్రం కర్ణేభిః శృణు యామ దేవా" అని వేదం చెప్పింది. భగవంతుని గురించి, ఆయన గుణాలను, నామాలను, కథలు, పాటలు మొ..వినడం. చూడడం వల్ల మనకు ఆనందం కలుగవచ్చు కానీ వినడం వల్లనే విషయ పరిజ్ఞానం కలుగుతుంది. ఈ శ్రవణ జ్ఞానమే జీవిత పురోగమనానికి నాంది అవుతుంది. మంచి మాటలను ఏకాగ్రతతో వింటే నిజమైన జ్ఞానం లభిస్తుంది.

"కల్యాణాత్మకమైన విష్ణు కథలాకర్ణించుచున్ ముక్తుండౌ
కల్యుండెవ్వడు తృప్తుడౌనని వినంగా క్రొత్త తాచుండు సా
కల్యం బేర్పడ భూ సురోత్తమ! యెఱుంగం బల్కవే! రుక్మిణీ
కల్యాణంబు వినంగ నాకు మదిలో గౌతూహలంబయ్యెడిన్"

మేలు చేసే విష్ణు కథలను వినే వానికి తృప్తి లేనట్లు నాకు తృప్తి లేదు. కాబట్టి నేను ఈ రుక్మిణీ కల్యాణాన్ని వింటాను. ఈపద్యంలో 'ముక్తుండౌకల్యుడు' అంటే పాపంతో విడువబడినటువంటి పుణ్యాత్ముడని అర్థం. నిజానికి పోతన ఇక్కడ 'ముక్తుండౌకల్యుడు' ఎందుకంటే ఈయన భాగవత రచన ఉద్దేశ్యమే 'శ్రీకైవల్య పదంబు చేరుటకు' అని, భక్తులు, జ్ఞానులు, విజ్ఞానులు, కర్మచేసినవారు కూడా ఈ గాథలు వినడం ద్వారా ధన్యులవుతారని ఈ శ్రవణాభక్తి వల్ల జ్ఞానం, జ్ఞానం వల్ల మానవునికి వైరాగ్యం, భక్తి కలుగుతాయని, వీటివల్ల మానవునికి భగవంతునిపై విశ్వాసం కలుగుతుంది. ఈ విధంగానే పరీక్షిత్త మహారాజు భాగవతంను వినడం వల్లనే మోక్షాన్ని పొందాడు.

2. కీర్తనం: భగవంతుని నామ, రూప, గుణ, చరిత్రను శ్రద్ధాగా, ప్రేమపూర్వకంగా పదేపదే పలుకుటనే కీర్తనం అంటారు. కీర్తనలో ఒళ్లంతా పులకరించడం, కంఠం గద్గమవటం, కళ్ళనుండి ఆనంద భాష్పాలు రాలడం, హృదయం ముగ్దమవటం మొదలైన లక్షణాలతో విలసిల్లెదే "కీర్తనభక్తి' స్వరూపంగా చెప్పవచ్చు.

నల్లని మేని నగవు చూపుల వాడు
తెల్లని కన్నుల దేవుడు|| తిరముగ ధృవునికి దివ్యపదంబిచ్చి తెరచి రాజన్నట్టి దేవుడు॥(అన్నయ్య సంకీర్తనలు)

ఆ భగవాన్భక్తుల ద్వారా ఈశ్వరుణ్ణి ప్రేమ, ప్రభావ, తత్త్వ రహస్యాలు వినడం వల్ల, శాస్త్రాలను చదవడం వల్ల భగవంతుని పట్ల శ్రద్ధ కలుగుతుంది. అప్పుడు మానవులు పైన చెప్పిన కీర్తన భక్తిని పొందగలుగుతారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

3. స్మరణం: భగవంతుని నామ, రూప, గుణ, ప్రభావ, లీలా తత్త్వ రహస్యాదులకు సంబంధించిన అమృతమయ గాథలను శ్రద్ధగా, ప్రేమగా విని, విన్నవాటిని, చదివిన వాటిని మననం చేసుకోవడం, ఇంద్రియ విషయ రహితంగా ఏకాంతంలో మననం చేసుకుంటూ భగవంతుని స్వరూపంలో లీనమైపోవడం స్మరణభక్తిగా చెప్పవచ్చు.

"శ్రీరామ నీ నామ మేమి రుచిరా/ఓ రామ నీ నామమెంత రుచిరా
శ్రీరామ నీ నామ మేమి రుచిరా/ఓ రామ నీ నామమెంత రుచిరా...."

ఈ కీర్తనలో కంచెర్ల గోపన్న గారు రామనామ గుణాన్ని మళ్ళీ మళ్ళీ స్మరించుకుంటున్నారు. అపవిత్రుడైనా, పవిత్రుడైనా, ఏ స్థితిలో ఉన్నా, ఎవరు ఆ భగవంతున్ని స్మరిస్తారో వారు బాహ్యంగా, అంతరంగికంగా పరిశుద్ధులు అవుతారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు "ఏ పురుషుడు సకల భూతాలలోనూ, సకలాత్మరుడు, వాసుదేవుడగు నన్ను చూచునో, సకల భూతాలను వాసుదేవుడగు నాయందే దర్శించునో అట్టివానికి నేనెన్నడును అదృశ్యుడను కాను. అట్లే నాకు కూడా అట్టివాడు అదృశ్యుడు కానేరడు. సర్వకాల సర్వావస్థల యందు నిరంతరం నన్ను స్మరించి యుద్ధం చెయ్యి. ఈ విధంగా నాయందే అర్పింపబడిన మనోబుద్ధులు కలవాడవ నిస్సందేహంగా నన్నే చేరుకోగలవు" అని అర్జునునికి తెలిపాడు.

4. పాదసేవనం: ఆ ఈశ్వరుడి దివ్య మంగళ రూపాన్ని కానీ, చిత్రపటం కానీ, లేదా మానవ మూర్తి యొక్క మనోహర చరణాలను శ్రద్ధాపూర్వకంగా దర్శించడం, పూజ చేయడం, సేవ చేస్తూ ఆ భగవంతుని పొందడం కోసం తన్మయులై చేసేదే "పాదసేవనం"గా చెప్పవచ్చు.

"సుడిగొని రాము పాదములు సోకిన ధూళి వహించి రాయి యే
ర్పడ ఒక కాంత యయ్యెనట, పన్నుగ నీతని పాదరేణు లి
య్యెడ వడి నోడ సోక నిది ఎట్లగునో యని సంశయాత్ముడై
కడిగె గుహుండు రామపదకంజయుగంబు భయమ్ము పెంపునన్"

రాముడు పడవ మీద కాలు పెట్టబోతుంటే...ఓర్నాయనోయ్! ఆగు స్వామీ! ఆమధ్య నీ కాలు దుమ్ము తాకి రాయి స్త్రీ మూర్తి అహల్య అయ్యింది. ఈ చెక్క పడవమీద పెడితే ఎమువుతుందో! అని పైకే అనేస్తూ... పరుగెత్తుకెళ్లి... రాముడి కాళ్లను గంగ నీళ్లతో కడిగి...తన భుజం మీద ఉన్న ఉత్తరీయంతో మెత్తగా తుడిచి...ఇప్పుడు పెట్టు స్వామీ పడవమీద కాలు...అని ఆనందంతో తబ్బిబ్బులవుతున్న వేళ అని మొల్ల రామాయణంలో గుహుడి ద్వారా పాదసేవ చేసింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

5. అర్చనం: ఏదైనా భగవంతుని రూపానికి భౌతిక సామాగ్రితో గానీ, లేదా సకల భూతాలలో పరమాత్మ స్థితిని భావించుకొని, శ్రద్ధ, భక్తులతో భగవంతునికి సేవలు చేయడం. ఆయన తత్త్వ రహస్య చరిత్రలను తెలుసుకుంటూ ప్రేమ నిండిన హృదయంతో ముగ్ధులు కావడం "అర్చన భక్తి" అనబడుతుంది.

"సప్త ద్వీపవిశాలభూభరము దోఃస్తంధంబుకం బూని సం
ప్రాప్త శ్రీయుతుఁడై మహావిభవ సంవచ్చామరిం గల్గి దు
ర్వ్యాప్తి జెందక వైష్ణవార్చనల మేరం గాలమం బుచ్చుమన్
సుప్తం బొందక యొప్పె సద్గుణగరిష్టం డఁబరీషం డిలన్"

అంబరీష మహారాజు రాజర్షి. ఆయనకు సంపదలన్ని లభించాయి. కానీ ఆయన మాత్రమాసంపదలకు ఆధీనుడు కాలేదు. నిరంతర జాగరూకుడై సద్గుణ గరిష్ఠుడై వైష్ణవార్చన చేసేవారు. అర్చనతో ఎందరో భక్తుల చరితార్థులైయ్యారు, వారిలో అంబరీషుడు మొదటివాడు. అలాగే అనాథలకు, అభాగ్యులకు, నిరాశ్రయులకు శ్రద్ధాపూర్వకంగా భగవత్స్వరూపులుగా భావించి, భగవత్ప్రీతికై సేవ చేయడం మొదలైనవన్నీ భగవంతుని బాహ్య పూజా విధానాలే.

6. వందనం: శాస్త్రాలలో వర్ణించిన భగవత్స్వరూపానికి, నామానికి ఇంకా లోహాలతో తయారు చేసిన విగ్రహానికి, చిత్రానికి లేదా మానసిక మూర్తికి శారీరకంగా లేదా మానసికంగా శ్రద్ధా పూర్వకంగా సాష్టాంగ ప్రణామం చేయడం, లేదా సమస్త చరాచర భూతాలను పరమాత్మ స్వరూపంగా భావించి శ్రద్ధగా, శారీరకంగా లేదా మానసికంగా నమస్కరించడం "వందన భక్తి".

"క్షోణితలంబు నెన్నుదురు సోకగ మ్రొక్కి నుతింతు సైకత
రశ్రేణికి జంచరీక చయ సుందరవేణికి రక్షితామర
శ్రేణికి దోయజాత భవ చిత్త వశీకరణైక వాణికిన్
వాణికి నక్షదామ శుక వారిజ పుస్తక ర మ్య పాణికిన్"

నల్లని అందమైన శిరోజాలు గల తల్లికి, దేవతలను రక్షించునామెకు, బ్రహ్మదేవుని మనసు వశపరచుకున్న దేవికి, రుద్రాక్షమాల, చిలుక, పద్మము, పుస్తకము చేతుల ధరించువాణికి, సరస్వతీదేవికి, నా నుదురు నేలను తాకునట్లు వంగి, భక్తితో నమస్కరించెదనని పోతనగారు తెలియజేశారు. భగవంతుని పట్ల సాటిలేని ప్రేమను కలిగి, భగవంతున్ని పొందడమే ఈ వందన భక్తి ఉద్దేశ్యము.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

7. దాస్యం: భగవంతుని పట్ల సాటిలేని ప్రేమను పొందడానికి ఆయనను నిత్యము సేవించడానికి ఆయనకు భౌతికంగా, మానసికంగా సమీపంలోనే ఉండడమే "దాస్యభక్తి". రామాయణంలో లక్ష్మణుడు, హనుమ వీరు దాస్య భక్తికి ప్రతినిధులు.

"రమ్మా పానని ! భాసనిశ్చలుఁడవై రాఁబోన నీ చేత నౌఁ
బొమ్మా ప్రాణమునచ్చుఁ జూచుకొనిన భూదేవతాపుత్రికీ
విమ్మ యిచ్చెద నానవాలు పనిసేఁ డీదేర్పఁగా మ్రోలఁటే
ర్కొమ్మా రే పని యుంగరం బొసంగి కాకుత్ స్థుండను నిండియున్." (రామభ్యుదయం)

రామనామానికి, రామపిలుపుకు అత్యంత శీఘ్రంగా స్పందించాడు, శ్రీరామభక్త హనుమంతుని జీవితమంతా దాస్యభక్తియే. కాబట్టి మనమందరము భగవంతుని ప్రేమకై తనువు, మనసును అర్పించి దాస్య భక్తిని ఆచరించాలి.

8. సఖ్యం: భగవంతునికి నమ్మకమైన మైత్రీభావంతో ఆయన అభిరుచులకు అనుగుణంగా మెలగడం, అనన్య ప్రేమ కలిగి ఉండి, ఆయన గుణ, రూప, లీలాదులను తెలుసుకొని ముగ్ధులై నిత్యప్రసన్నులై ఉండడాన్ని సఖ్యభక్తిగా చెప్పవచ్చు.

"కరినేలింది హుళక్కి, ద్రౌపదకి కోకల్ మెచ్చి ఇచ్చింది ద
బ్బర, కాకాసురునిన్ కటాక్షమున చేపట్టిందబద్ధంబహో
శరణన్నన్ పగవాని తమ్మునికి రాజ్యంబిచ్చుటల్ కల్ల, ఈ
సరి, నన్నేలిన నిక్కమీ కథలు, కృష్ణా! దేవకీనందనా"(వెన్నెలకంటి జన్నమంత్రి - దేవకీనందన శతకం)

భక్తులు అందరూ ఒకేరకంగా వుండరు. అతిచేనవు తీసుకునే భక్తులు కూడా వుంటారు. అలాంటి అతిచేనువు భక్తులలో వెన్నెలకంటి జన్నమంత్రిగారు ఒకరు. ఆయన అంటున్న విషయం అందరికీ అర్థమయ్యేదే. జన్నమంత్రిగారిని తరింపజేస్తేనే దేవుడు కవిగారి మన్ననకి పాత్రమౌతాడు. లేకపోతే పురాణప్రసిద్ధ కథలన్నీ బూటకమేనని కవి ఈ పద్యంలో అంటున్నాడు.

9. ఆత్మనివేదనం: తమ సర్వస్వమును సర్వకర్మలలో శ్రద్ధ, భక్తులను అత్యంత ప్రేమగా భగవంతునికి సమర్పణ చేసుకోవడమే ఆత్మనివేదన భక్తిగా చెప్పవచ్చు.

"స్థూలభూత వినిర్మిత స్థూల దేహ
మంతరించును జన్మజన్మాంతమందు
దానిలోనుండు సూక్ష్మభూతకృతలింగ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దేహ మటువోక నిల్చు ముక్తిదశవఱకు"

భగవదిచ్ఛ మినహా స్వతంత్రమైన కోరికలు ఏవీ లేకుండా ఉండడం, భగవంతునిపై విశ్వాసముంచి నిర్భయంగా, నిశ్చింతగా ఆనందంగా ఉండడం. భగవద్భక్తి తప్ప మోక్షాన్ని కూడా వాంఛించకుండా ఉండడం వంటివి అన్నీ 'ఆత్మనివేదనభక్తి" లోని పద్ధతులు. భక్తి యోగం అనేది ఆధ్యాత్మిక విముక్తిని మరియు దైవంతో ఐక్యత పొందడం అనేవి భక్తి మార్గంగా అర్థం చేసుకోబడుతుంది. యోగములో ఎవరిని ఎక్కువ శ్రేష్ఠులుగా కృష్ణుడు పరిగణిస్తాడు అని అర్జునుడు అడగటంతో ఈ అధ్యాయము ప్రారంభమవుతుంది. భగవంతుని సాకార రూపం పట్ల భక్తితో ఉండేవారా? లేక నిరాకార బ్రహ్మంను ఉపాసించే వారా? అని. ఈ రెండు మార్గాలు కూడా భగవత్ ప్రాప్తికే దారితీస్తాయి అని శ్రీ కృష్ణుడు సమాధానమిస్తాడు. కానీ తన సాకార రూపమును ఆరాధించేవారే అత్యుత్తమ యోగులని ఆయన భావిస్తాడు. దీనిని బట్టి యోగాలలో అన్నింటి కంటే అత్యుత్తమమైనది, తేలికైనది భక్తియోగం అర్థం అవుతుంది.

ఆధార గ్రంథ సూచి:

ఈరనారప్ప, బి. 2020 భాగవతంలోని గజేంద్రమోక్షం- ప్రతీకాత్మకత, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం

పోతన, బమ్మెర. ఆంధ్రమభాగవతం. https://share.google/RHYJnueNRqvcMmDek

మొల్ల, ఆతుకూరి. మొల్ల రామాయణం: https://share.google/CEIDPwCPXGWIkm4kq

రామభద్రకవి, అయ్యలరాజు. రామాభ్యుదయం 1917 వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

నరసింహము,కూచి. ఆత్మనివేదనము 1926(https://share.google/l9FbLbk9zNES6Z5QF)

వెంకట్ రెడ్డి, ఆర్. 2014. ధ్యానం - పద్ధతులు, ప్రయోజనాలు తెలుగు అకాడమీ, హైదరాబాద్

బ్లాగు: https://raaji-bhaktiprapancham.blogspot.com/2011/04/blogpost.html?m=1

విజయవల్లీదేవి, వేములకొండ. అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల్లో ఆత్మనివేదన, 1988 ఏం. ఫిల్ గ్రంథం

పాదసేవనం:https://telugubhagavatam.org/?Details&Branch=vyasamulu&Fruit=padasevana

స్వామీ వివేకానంద, BHAKTI YOGA, 2002, CELEPHAIS PRESS, England

తెలుగు సాహిత్యంలో దాన ధర్మ,గుణ శీలములు

డా.ఆరాల లింగమల్లయ్య
తెలుగు అధ్యాపకులు,
ఉప్పల్,హైదరాబాద్,తెలంగాణ.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతీయ వేదాలు,పురాణాలు,శాస్త్రాలు,ఇతిహాసాలు దానధర్మ ప్రాశస్త్యాన్ని గురించి ఘనంగా చెప్పాయి. సృష్టిలో మానవజన్మ ఉత్తమమైంది. మానవుల కున్న సద్గుణాల్లో ఉత్తమోత్తమమైంది దయ.దైవ గుణాల్లో దయ ఒకటిగా దయా భూతేషు' అని భగవద్గీత చెప్పింది."సర్వభూత దయకు సత్యవాక్యమునకు నుత్తమం బు ధర్ము తొండి అంగ నొరుల నొప్పి కొడకుపతాప మొనరించు. నదియ కడు నధర్మ మనిరి బుధులు" స ర్వప్రాణుల మీద దయగలిగి ఉండడం. సత్యం పలకడం ఈరెండు ఉత్తమ ధర్మాలు. ఇతరుల బాధ తెలుసు కోకుండా హింసించడమే అధర్మం అని భారతం.

'అహింసా పరమో ధర్మః అహింసా పరమం తపః
అహింసా పరమం సత్యం తతో ధర్మః ప్రవర్తతే.
పరమధర్మం, పరమ తపస్సు, పరమ సత్యం అహింస'

భూతదయ దయాగుణమే పరమ ధర్మమని వ్యాసమహర్షి భారతంలో ఎన్నో సార్లు చెప్పాడు. భారతం భూ తదయకు చాలా ప్రాధాన్యత నిచ్చింది. శ్రీమదాంధ్ర భాగవతంలో 'నితాం, పార, భూత దయయును దాసస మందార నాకు దయసేయ గాదే." అని సుదాముడు తనకు భూతదయను అనుగ్రహించమని మాధవుని వేడుకున్నాడు. ఈ దయయొక్క ప్రయోజనం ఉపకారం. ఈ మానవ శరీరం పరోపకారం కోసమేనని 'పరో ప కారార్థ మిదం శరీరం' అన్నారు పెద్దలు. అంతేగాక 'శరీర మాద్యం ఖలు ధర్మ సాధనమ్, ధర్మ సాధనా ల్లో మొదటిది ముఖ్యమైంది శరీరం. కాబట్టి శరీరం ద్వారా ప్రతి ఒక్కరూ ధర్మాన్ని సాధించి ఆచరించాలి. జీవితం శాశ్వతం కాదని అందరికీ తెలుసు. అస్తమించడానికే సూర్యుడు ఉదయిస్తాడు. అలాగే అంతరించ డానికి దేహం ఆవిర్భవిస్తుంది. అస్తమించేలోగా సూర్యుడు సమస్త కార్యాలు సాధించడానికి ఉపయోగ పడ తాడు. నశించే లోగా చతుర్వేద పురుషార్థాన్ని సాధించడానికి దేహం ఉపయోగపడాలి.సత్పురుషులు ఎపుడూ పరవాతా వరణలోనే విసుగ్నులై ఉంటారు'విభాతి కాయః కరుణా సరాణాం, పరోపకారణ ననసేన ' చందనంవల్ల శరీరానికి శోభరాదు.దయాగుణం గలవాళ్ల శరీరానికి పరోపకారమే ఆభరణం. పరోపకార ం చేసే పద్ధతులు చాలా ఉన్నాయి. వాటిల్లో ముఖ్యమైంది దానం. పాత్రులయిన వాళ్లకు తమ శక్తి కొలది దానం చేయడం మానవ ధర్మం.'దాన ధర్మాత్వం ధంగి! భూతానాం నేహ విద్యతే!' దానధర్మాన్ని మించిన ధర్మం లేదు.కాబట్టి ధర్మాన్ని ఆచరించాలి అనుకున్న ప్రతిఒక్కరూ దానం చేయాలి.

బృహదారణ్య కోపనిషత్తులో ప్రజాపతి దేవ, మానస దానవులకు చేసిన ఉపదేశంలో మానవుల ప్ర ధానధర్మంగా దానం గురించి చెప్పబడింది.

'త్రయాః ప్రాజాపత్యా, ప్రజాపతా పితరి బ్రహ్మ చర్యం
దేవా మనుష్యా అసురాశి, ఉషిత్వా బ్రహ్మ చర్యం దేవా ఊ బ్రవీతు నా భవానితి:
తేభ్యో హైతదక్షర ముచాచ ద ఇతి, వ్యజ్ఞా ఇతి, వ్యజ్ఞా క్షెత్రి హో చుః,
దామ్యతేతి న అజ్ఞేతి: ఓవి హవాచ, వ్యజ్ఞా సిష్టేతి, జో

దేవతలు, మానవులు, అసురులు– ఈ ముగ్గురు ప్రజాపతి పుత్రులు. వాళ్లు ప్రజాపు దగ్గర బ్రహ్మ చర్యాన్ని పాటిస్తూ శిష్యభావంతో ఉన్నారు. బ్రహ్మచర్య వ్రత పరిసమాప్తి అయిన తరువాత దేవతలు తండ్రి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అయిన ప్రజాపతితో 'మాకు ఉపదేశం చేయండి' అని అడిగారు. ప్రజాపతి వాళ్లకు 'ద' అనే అక్షరాన్ని ఉప దేశించి మీరు దీని అర్థం తెలుసుకున్నారా అని అడిగాడు. దేవతలు అవును ఇది మాకు అర్థమైంది. మీరు మాకు ఈ అక్షరం దాసీరా దమాన్ని – ఇంద్రియ చమనాన్ని ఉపదేశించారు. అని అన్నారు. దేవతలు భోగ లాలసులు. ఇంద్రియ నిగ్రహం లేని వాళ్లు. అందుచేత వాళ్లకు ఇంద్రియ నిగ్రహం అవసరం. 'ద' అనే అ క్షరంతో ప్రజాపతి ఇదే బోధించాడు. అవును. మీరు సరిగానే అర్థం చేసుకున్నారు' అన్నాడు ప్రజాపతి. ఇం ద్రియ సుఖాలతో మునిగి తేలీ దేవతలకు 'దమం' అవసరం.

"ఆధమైనం మనుష్యా ఊచుః బ్రవీతు నా భవానితి
తేభ్యో హైత దేవాక్షర మువాచ, 'ద' ఇతి:
వ్యజ్ఞాసిష్టానె ఇతి; వ్యజ్ఞనిక్ష్మేతి హోచుః
దత్తేతి న ఆజ్ఞేతి: ఓమితి హోవాచ, వ్యజ్ఞా నిష్టేతి"

తరువాత మానవులు ప్రజాపతితో మాకు ఉపదేశం చేయమని ఆడిగారు. ప్రజాపతి కూడా 'తో' అ క్షరాన్ని ఉపదేశించి మీకు అర్థమయిందా అని అడిగాడు. మానవులు అవును మాకు అర్థమైంది.మాకు మీ రు దానం చేయండి. అని ఉపదేశించారు అన్నారు. మానవులు స్వభావ సిద్ధంగా లోభులు, స్వార్థపరులై ఉ ంటారు. కాబట్టి ఆజోషం నుండి విముక్తి పొందడానికి దానమే మార్గం అని ప్రజాపతి ఉద్దేశం. అవును మీ రు సరిగానే అర్థం చేసుకున్నారు అన్నాడు ప్రజాపతి.

"ఆధమైన మసురా ఊచుః బ్రవీతు నో భవానితి:
తేభ్యోవాతదే వాక్షర మువాచ, 'ద' ఇతి,
వ్యజ్ఞాసిష్టాం ఇతి, వ్యజ్ఞనిక్షేతి హోచుః,
దయధ్వమితి సఇష్టేతి, ఓమితి హవాచ, వృజ్ఞానిష్టేతి.'
తదేతదేవైషా దైవీ నాగసువదతి స్తనయిత్నుం, ద ద ద ఇతి–రామ్యత,
దత్త, దయభ్వమితి: తదేతత్ త్రయాః శిక్షేత్–మం, దానం, దయామిత్రి."

తర్వాత అసురులు ప్రజాపతిని తమరు మాకు కూడా ఉపదేశం చేయండి అని అడిగారు. ప్రజాపతి అసురులకు కూడా 'ద' అనే ఒక అక్షరాన్ని ఉపదేశించి, మీకు అర్థమయిందా అని అడిగాడు. అసురులు అవును అర్థమయింది. మీరు మాకు ఈ అక్షరం ద్వారా 'దయచూపుము' అని ఉపదేశించారు అన్నారు. రా క్ష సులు, హింసా ప్రవృత్తి కల్గి ఉంటారు. నిర్ణయులు, కాబట్టి వాళ్లకు దయ అవసరం. 'ద్ర' అనే అక్షరంతో ప్రజాపతి ఇదే బాధించాడు. ఆవును మీరు సరిగానే అర్థం చేసుకున్నారు అన్నాడు ప్రజాపతి. ఈ విధంగా ప్రజాపతి తన సంతానానికి 'జ'అనే ఒక్క అక్షరంతో దము, దానం, దఁగు అనే ధర్మాన్ని ఉపదేశించాడు. మానవులకు దానమణి. ధర్మాన ప్రజాపతే ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఆనాడు ఆయన చేసిన అనుశాసన ం నేటికి కూడా మేఘము గర్జన రూపంలో చెప్పే దైదవాణి 'చచద'గా మనకు వినిపిస్తూ ఉంది. అంటే దవ ఁనం చెయ్యి.దానం చెయ్యి, దయ చూపు అని ఈ కథలో ప్రజాపతి తన సంతానానికి పక్షపాతం లేకుండా సమానంగా 'ద'అనే అక్షరాన్ని ఉపదేశించాడు. ఇది తల్లిదండ్రులు సంతానంతో పక్షపాతం లేకుండా అంద

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రిని సమానంగా చూడాలని తెలియజేస్తున్నది. అంతేకాదు ఉపదేశం చేసేవాళ్లు ఎదుటి వాళ్లలోని లోపాలు కనిపెట్టి ఉపదేశించాలని చెప్తున్నది. ప్రజాపతి తన సంతానానికి హితం కోసం చెప్పిన ఈ మూడు ధర్మా వ ానవులు తమ కర్తవ్యంగా పాటించడం మంచిది. ఎందుకంటే మానవుల్లోనే కామక్రోధలోభ స్వభావాలున్నా యి. కాబట్టి ఈ మూడు సూచనలు మానవులకు పూర్తిగా వర్తిస్తాయి. కామ ప్రవృతి మానవులు దమం, క్రో ధ స్వభావం గల మానవులు దయలో ప్రవృత్తిగల మానవులు దానం అలవరచుకోవాలి. ప్రజావతి ఈవిధం గా ఉపదేశించినప్పటికీ మానవులు. ఆంతులు, తూరులు, లోభులుగా ఉంటున్నారు. భగవద్గీతలో

"త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్రనరి,
కామరి భస్తగా లోభం తస్మాపేతచ్ త్రయం త్యజేత్.

కామ,క్రోధ, లోభాలు మూడు నరకానికి వాకిళ్లు. ఇవి ఆత్మ నాశనకారులు. కాబట్టి వీటిని పదిలి వేయాలి అంటున్నది. కామం దేవతల స్వభావం,క్రోధం రాక్షస స్వభావం,లోభం మానవ నైజం.వీటిని వది లించుకోవడమే దయ – దానం కలిగి ఉండడమనే ప్రజాపతి చేసిన ధర్మాపదేశం.ఈ కామాది దుర్గుణాల్ని వదిలిన వాడు సర్వాత్కృష్టమైన మోక్షగతిని పొందుతాడు.ఉపనిషత్తులో మానవులందరి కర్తవ్య ధర్మంగా చెప ్పబడిన చాను పృతుల్లో బ్రాహ్మణక్షత్రియ వైశ్యవర్ణాల వారి కర్మగా చెప్పబడింది.మనుస్మృతిలో ఇలా ఉంది.

'దానం ప్రతిగ్రహం దైవ బ్రాహ్మణానా మకల్పయత్,
ప్రజానాం రక్షణం దానం క్షత్రియస్య సమాదిశత్.
పశూనాం రక్షణం దానం ---వైశ్యస్య కృషి మేవ చ.

జాన మీశ్వర భావశ్చ క్షాత్రం కర్మ స్వభావ" అని భగవద్గీతలో దానం కేవలం ఒక్క–క్షత్రియ కర్మ గా చెప్పబడింది. బ్రాహ్మణులు దానం ఇవ్వడం, స్వీకరించడం రెండూ చేయవచ్చు. క్షత్రియులు, వైశ్యులు దానం ఇవ్వాలిగాని వాళ్లకు పూచ్చుకునే అర్హత లేదు. దానం చేయడం వల్ల దాత పాపం గ్రహీతకు, గ్రహీ త పుణ్యం దాతకు వస్తుందట. అందువల్ల దానం స్వీకరించడం చేత వచ్చే పాపాన్ని తపస్సాధనతో తొలగిం చుకోగల శక్తి ఒక్క బ్రహ్మజ్ఞాన సంపన్నుడైన బ్రాహ్మణునికి మాత్రమే ఉంది. కాబట్టి బ్రాహ్మణుడు మాత్రమే దానం తీసుకోవడానికి గాని ఇవ్వడానికి గాని అర్హుడు. క్షత్రియులు, వైశ్యులు ధనవంతులు గాబట్టి వాళ్లకు దానం ఇవ్వడమే విధిగా చెప్పబడింది. ఇక సేవాకర్మలో ఉన్న శూద్రులు వాళ్లే ఇతరుల్ని సేవిస్తూ జీవిస్తున్న కారణం చేత దానం చేసే శక్తి లేనివాళ్లు. అందువల్లే బ్రాహ్మణ,క్షత్రియ, వైశ్య వర్ణాల వాళ్లకు చెప్పబడిన దానకర్మ శూద్రులకు చెప్పలేదని భావించాలి. అయినప్పటికీ సేవ గూడా దానమే గనుక శూద్రులు సేవా దానం ద్వారా దానఫలితాన్ని పొందగలరు. వర్ణాశ్రమ ధర్మా లంటూ ఈ విధంగా చెప్పినా దానం మానవ లందరి కర్తవ్య ధర్మం. భారతంలో యక్ష ప్రశ్నలకు ధర్మరాజి ఇలా సమాధానం చెప్పాడు.

'యక్షుః కించిత్రం మరివస్వత్యుః మరణించేవాడికి సుత్రుడెవరు.
యుధిష్టిరుః: దాసం మిత్రం మరిష్యతుః, మరణించే వాడికి దానామి పాత్రుడు యక్షుః!

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దానం చకసుతో చ్యతే, దానమంటే ఏమిటికి యుధిష్ఠిరః దానం పై భూతరక్షణమ్.భూతరక్షణమే ద
ానం.యక్షః కిం యుధిష్ఠిరః: దైవం చేన ఫలం ప్రోక్తమ్ దాన ఫలం దైవం.అని చెప్పాడు. మానవులు ఏఏ
దానాలు చేస్తారో అవి మరణానంతరం ముందు నడుస్తాయి. స్వర్గాది పుణ్య లోకాలకు కారణమౌతాయి.
తర్వాత ఉత్తమజన్మకూ హేతువౌతాయట.“ఇంద్నఁజేసిన పుణ్యంబ యంద్నఁగుడుచు,మీది జన్మంబునకు న
ది మేల్నఁ జేయులు గాన తమ శక్తితోఁ గూడదానధర్మ చిర పరోపకారంబులు సేయ వలయు.” రాబోయే
జన్మకు మేలు చేసే దానధర్మాన్ని యథాశక్తి చేయాలి.దానం చేసే స్వభావాన్ని అలవరచుకోవాలి. దానం చే
యని వాడు ‘అదత్తేన చ దోషేణ దరిద్రా భూత్పు నర్భువి’ మరుజన్మలో దరిద్రుడై పుడతాడట.దానం వల్లనే
సత్సంతానం కల్గుతుందని ‘దానం కొద్దీ బిడ్డలు’ అంటారు. కాబట్టి దానం అవశ్యం ఆచరించాలి. వేదం
దానాన్ని అత్యంత ఆవశ్యక కర్మగా చెప్తున్నది.‘జ్ఞానం యజ్ఞాస్లాం సరభం, దక్షిణాల్లోకి చాతారః సర్వభూతా
న్యాసజీవంతో, దానేనారాత్ రహసుదంత, జ్ఞానేన ద్విషన్తో మైత్రా భవస్తి. దానే సర్వం ప్రతిష్ఠితం తన్మజ్ఞాన
ం?పరమం పదస్తి-ఇతి’ సకల ప్రాణుల జీవనం దాతన్ని ఆశ్రయించి నడుస్తుంది.దానం వల్ల శత్రువులు క
ాడ మిత్రులవుతారు.అందువల్ల దానం ఉత్తమమని తైత్తిరీయారణ్యకం’ శతహస్త సమాహర్త సహస్ర హస్త
సంకీరజడి నూరు చేతులతో సంపాదించు.వేయి చేతులతో దానం చేయి అని అధర్వణ వేదం చెప్పిన గొప్ప
ఉపదేశం విశ్వసాహిత్యంలో కన్పించదు. దానం ఇహలోకంలో కీర్తిని పరలోకంలో సుఖాన్ని ఇస్తుంది. ఇప
ా, పర సాధకమైన దానం అత్యంత ఆవశ్యకమైంది.శిబి మొదలైన రాజు మహాదాతలు గనుకనే ఈనాటికీ
స్మరించబడుతున్నారు.

“కారేరాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వారేరీ! సిరి మూటగట్టుకొని పోవంజాలిరే? భూమిపై
బేరైనం గలదే?శిబి ప్రముఖులుం బ్రితిన్ యశః కాములై
యీరే? కోర్కెలు! వారలన్ మఱచిరే! యిక్కాలమున్ భార్గవా!”

ఆధార గ్రంథాలు

1. గీతా మకరందము శ్రీమద్భగవద్గీత వ్యాఖా తెలుగు- శ్రీవిద్యాప్రకాశా నందగిరి స్వాముల వారు
2. తెలుగు అధర్వవేద సంహిత, అనువాదం - విద్వాన్ విశ్వం
3. భర్తృహరి సుభాషితములు అనువాదం - ఏనుగు లక్ష్మణకవి
4. శ్రీమదాంధ్ర భాగవతము - పోతనామాత్యుడు
5. శ్రీమదాంధ్ర మహాభారతము ఆది పర్వము నన్నయ భట్టు
6. శ్రీమదాంధ్ర మహాభారతము ఆరణ్య పర్వము ఎఱ్ఱాప్రగ్గడ.

తెలుగు సాహిత్యం- సంగీతం-విభిన్న కోణాలు

డా॥బి. సుబ్బారావు
తెలుగు అధ్యాపకులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆంధ్ర లయోల కళాశాల
విజయవాడ-8, NTR జిల్లా

1. తెలుగు సాహిత్యం మరియు సంగీతం పరస్పర సంబంధం

తెలుగు సాహిత్యం మరియు సంగీతం ఒకదానితో ఒకటి అంతర్లీనంగా సమన్వయమై ఉన్న కళారూపాలు. సాహిత్యం భావానికి రూపాన్ని అందిస్తే, సంగీతం ఆ భావాన్ని హృదయానికి చేరేలా మలుస్తుంది. ఈ సమన్వయం పాట, కీర్తన, ే గయం వంటి గేయకళల్లో మరింత స్పష్టంగా కనిపిస్తుంది. సాహిత్య సంగీత సమన్వయం లేకపోతే పాటలు, కీర్తనలు లే దా గేయాలు సంపూర్ణ ప్రభావం చూపవు. తెలుగు సాహిత్యం–సంగీత సంప్రదాయం ఈ సమన్వయంతోనే శతాబ్దాలుగ ా నిలిచింది.

2. ప్రాచీన తెలుగు సాహిత్యం – సంగీత లక్షణాలు

నన్నయ్య, తిక్కన, ఎర్రప్రగడ వంటి మహాకవుల రచనలు ఛందస్సు, యతి, ప్రాసలతో లయాత్మకత కలిగి ఉండేవి. ఈ రచనలు చదవడానికి మాత్రమే కాక, గానానికి కూడా అనుకూలంగా రూపుదిద్దబడ్డాయి. ప్రతి పదం, శబ్దం, లయ భా వం సంగీతంతో సమన్వయమై ఉంటుంది. ప్రాచీన కావ్యాలు చదివితే, శ్రోత హృదయంలో భావప్రసాదం, శబ్దసౌందర్య ం నేరుగా అనుభూతి అవుతుంది.

బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే ...

బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే
పరబ్రహ్మమొకటే పాడరా ఓ మనసా
ఆభరణములు నానావిధములైనట్లు
బంగారము ఒక్కటే యుండునట్లుగా
జీవులందరిలో జీవాత్మ ఒక్కటే
బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే ...

"బ్రహ్మోక్కటే" పాటలో సంగీతం, సాహిత్యం,
భావసౌందర్యం పరస్పర సమ్మేళనంలో ఉంటాయి. ఇది
కేవలం వినోదం మాత్రమే కాదు, **భక్తి, తత్వ,**
మానవీయ విలువల గల ఒక సంపూర్ణ సంగీత అనుభవంను ఇస్తుంది.

3. భక్తి ఉద్యమం – సాహిత్యం మరియు సంగీతం

భక్తి ఉద్యమంలో తెలుగు సాహిత్యం–సంగీతం అత్యున్నత స్థాయికి చేరింది. అన్నమయ్య, త్యాగరాజు వంటి భక్తికవులు భక్తిని ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారు. భక్తికావ్యాలు సరళమైన పదజాలంతో, రాగాలు, తాళాల తో సమన్వయమై ఉండడం వల్ల ప్రతి వ్యక్తి ఆ గీతాన్ని సులభంగా అర్థం చేసుకొని, వినూత్న అనుభూతిని పొందగలిగా డు. భక్తి సాహిత్యంలో భక్తి భావం, వినయ, ఆధ్యాత్మికత– మూడు అంశాలు సంగీతం ద్వారా మరింత ప్రభావవంతం అయ్యాయి.

కీర్తనలలో సాహిత్యం – సంగీత సమన్వయం

ఉదాహరణ: త్యాగరాజ స్వామి రచించిన కీర్తన **"ఎందరో మహానుభావులు".**

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఈ కీర్తనలో త్యాగరాజ స్వామి తన గొప్పతనాన్ని ప్రదర్శించకుండా, ఇతర మహానుభావులను స్మరిస్తూ నమస్కరిస్తాడు. పదజాలం సరళమైనదిగా ఉండి, లోతైన భక్తి భావాన్ని వ్యక్తపరుస్తుంది. రాగం (శ్రీ రాగం) మరియు తాళం (ఆది తాళం) కీర్తన భావానికి అనుగుణంగా ఎంపిక చేయబడ్డాయి. సంగీతం సాహిత్యాన్ని మించకుండా, పదాల స్పష్టతను, భావానికి రీతిగా హృదయానికి చేరేలా చేస్తుంది. ఇక్కడ సాహిత్యం కేంద్రం, సంగీతం ఉపకరణం; వీటి సమన్వయం భక్తి భావాన్ని మరింత ప్రభావవంతంగా మార్చుతుంది.

ఎందరో మహానుభావులు అందరికీ వందనములు
చందురూ వర్ణుని అంద చందమును
హృదయారవుందమున
జూచి బ్రహ్మానందమనుభవించు వారెందరో
మహానుభావులు
సామగాన లోల మనసిజ లావణ్య
ధన్య ముర్ధన్యులెందరో మహానుభావులు
మానసవన చర వర సంచారము నెరిపి మూర్తి బాగుగ
పొగడ
వారెందరో మహానుభావులు ...
సరగున పాదములకు స్వాంతమను సరోజమును
సమర్పణము
సేయువారెందరో మహానుభావులు

4. జానపద సాహిత్యం – సంగీతం

లాలిపాటలు, కోలాటం పాటలు, బుర్రకథలు, వీధినాటకాలు ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయి. జానపద గేయాల్లో శాస్త్రీయ రాగాలు ఉండకపోయినా సహజ లయ, స్వరాల ద్వారా భావాలను హృదయానికి చేరుస్తాయి. ఈ సమన్వయం భక్తి లేదా వినోద లక్ష్యాలను సులభంగా సాధించగలదు.

మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు
మచ్చుకైనా లేడు చూడు మానవత్వం వున్నవాడు
నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు
యాడ వున్నాడో కాయాన్ని కంటికి కానరాడు
మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు
మచ్చుకైనా లేడు చూడు మానవత్వం వున్నవాడు
నిలువెత్తు స్వార్థము నీడలగొస్తుంటే
చెడిపోక ఏమైతదమ్మ చెడిపోక ఏమైతదమ్మ
ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల
దిగ జారుతున్నాడోయమ్మా దిగ జారుతున్నాడోయమ్మా
అవినీతి పెను ఆశ అంధకారంలోనే
అవినీతి పెను ఆశ అంధకారంలోనే

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చిక్కిపోయి రోజు శిధిలమౌతున్నాడు

మనవత్వం ఉన్న మనిషి ఈ సమాజంలో ఎక్కడున్నాడు. అన్న ప్రశ్నను గుండె లోతుల్లోకి తీసుకెళ్లే గీతమిది. నిలువెత్తు స్వార్థంతో రూపాయి కోసం గడ్డి తినే మనిషి, పందికి-చెట్టుకి మొక్కుతూ సాటి మనిషిని గుర్తించలేని పరిస్థితిని ఈ పాట తీవ్రంగా ప్రశ్నిస్తుంది. మత పిచ్చి చెలరేగి, విభేదాలు పెరిగి, మానవత్వం మరిచిపోయిన ఈ కాలంలో అసలైన మనిషి ఎక్కడున్నాడో అనే వేదన ఇందులో ప్రతిధ్వనిస్తుంది. అక్షరం ముక్కరాని పశువుల కాపరిగా జీవితం ప్రారంభించి, అనేక కష్టాలను అనుభవించిన పల్లెటూరి కవి అందె శ్రీ తన జీవనానుభవాలనే జానపద సాహిత్యంగా మలిచి, సమాజంలోని అసమానతలు, స్వార్థం, మానవ సంబంధాల పతనాన్ని సరళమైన కానీ పదునైన పదాలతో చిత్రించారు. గ్రామీణ జీవితపు గంధం కలిగిన ఈ జానపద గీతం ప్రజల హృదయాలను కదిలించి, మనవత్వంపై ఆలోచనకు నెట్టింది. ఇలాంటి లోతైన సామాజిక స్పృహ కలిగిన సాహిత్యానికి గాను అందె శ్రీ గారు ప్రజల మన్ననలు పొందడమే కాకుండా, తమ సాహిత్య సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ పట్టాను కూడా అందుకున్నారు.

5. ఆధునిక తెలుగు సినిమా పాటలోని సాహిత్యం - సంగీతం

విధాత తలపున ప్రభవించినది అనాది జీవన
వేదం...ఓం...
ప్రాణనాడులకు స్పందననొసగిన ఆది ప్రణవనాదం... ఓం...
కనుల కొలనులో ప్రతిబింబించిన విశ్వరూప
విన్యాసం...
ఎదకనుమలలో ప్రతిధ్వనించిన విరించిపంచి
గానం....ఆ ఆ.....
సరసస్వరసురఝరీగమనమవు సామవేద సారమిది...
సరసస్వరసురఝరీగమనమవు సామవేద సారమిది...
నే పాడిన జీవన గీతం... ఈ గీతం..
విరించినై విరచించితిని ఈ కవనం..
విపంచినై వినిపించితిని ఈ గీతం....

ఉదాహరణ : "విధాత తలపున ప్రభవించినది" - సిరివెన్నెల సీతారామశాస్త్రి.

ఈ పాటలో సాహిత్యం భావోద్వేగాలతో, తాత్వికతతో కూడి ఉంది. సంగీతం, వాద్యాలు, లయ-స్రుతితో కలసి సాహిత్య భావాన్ని మరింత లోతుగా ప్రసారింపజేస్తాయి. సినిమా పాటలు కేవలం వినోదం కోసం కాక, సామాజిక, మానవ, తాత్విక సందేశాలను ప్రేక్షకుల హృదయానికి చేరువ చేస్తాయి.

ఈ పాటలోని సాహిత్యం జీవితం విధి, ప్రయత్నం, కాలం
మధ్య సాగించే ప్రయాణమని తెలియజేస్తుంది.
మనలోనే విశ్వం ప్రతిబింబిస్తుందని, మన
హృదయంలోనే సత్యం, దేవత్వం ఉన్నాయని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కవితాత్మకంగా చెప్పబడింది. పదాలు సరళమైనవైనా
భావం లోతైనది, తాత్వికతతో నిండినది.
సంగీతం ప్రశాంతంగా, ధ్యానాత్మకంగా సాగుతూ శ్రోతను
ఆలోచనలోకి తీసుకెళ్తుంది. లయ–రాగాలు జీవన
ప్రవాహంలా సహజంగా అనిపిస్తాయి.
మొత్తానికి, ఈ పాట జీవితం సుఖ దుఃఖాల
సమ్మేళనమని, మార్పే శాశ్వతమని, అంతరంగ
శాంతియే నిజమైన విజయమని తెలియజేస్తుంది.

సాహిత్యం–సంగీతం మధ్య తులనాత్మక సమన్వయం

కీర్తనలలో సాహిత్యం ప్రధానంగా, సంగీతం ఉపకరణంగా ఉంటుంది; సినిమా పాటల్లో రెండు సమాన ప్రాధాన్యం కలిగి ఉంటాయి. కీర్తనలో భావం ప్రాధాన్యం, సినిమా పాటలో భావం + దృశ్య ప్రభావం ప్రాధాన్యం. అయినప్పటికీ మూల సూత్రం ఒకటే: సాహిత్యం భావానికి రూపం, సంగీతం ఆ భావానికి జీవం. ఈ పరస్పర ఆధారపడే సంబంధం తెలుగు సాహిత్య–సంగీత సంప్రదాయానికి శాశ్వత మూలాధారం.

ముగింపు

తెలుగు సాహిత్యం– సంగీతం అనేవి కాలానుగుణంగా మారినా, భావవ్యక్తీకరణకు ఉండే సమన్వయం ఎప్పటినుండి ఇదే. ప్రాచీన కీర్తనల నుండి ఆధునిక సినిమా పాటల వరకు, సాహిత్యం మరియు సంగీతం కలిసినప్పుడు మాత్రమే గేయం సంపూర్ణతను పొందుతుంది. ఈ సమన్వయం తెలుగు సంస్కృతికి శాశ్వత విలువనిస్తే, భవిష్యత్తు తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుంది. కీర్తన అయినా, సినిమా పాట అయినా – సాహిత్యం మరియు సంగీతం మధ్య ఉన్న అనుబంధం మన సంస్కృతిని సంపూర్ణంగా నిలబెడుతుంది.

ఆధార గ్రంథాల పట్టిక (References)

1. త్యాగరాజ స్వామి కీర్తనలు, ప్రసిద్ధ రచనలు – శికర్ణాటక సంగీత గ్రంథాలయాలురి
2. అన్నమయ్య సంకీర్తనాలు – తెలుగు భక్తి సాహిత్య పరిశోధన, డా. వెంకటేశ్వరరావు
3. తెలుగు సాహిత్య చరిత్ర – డా. సి. నారాయణరెడ్డి, విశ్వభారతి ప్రచురణలు
4. కర్ణాటక సంగీత శాస్త్ర గ్రంథాలు – రాఘవేంద్ర శాస్త్రి
5. సినిమా పాటల సాహిత్య విశ్లేషణ – సిరివెన్నెల సాహిత్య పరిశీలన, ఆంధ్ర ప్రెస్
6. జానపద గేయాలు, పల్లె గేయాలు – తెలుగు జానపద గేయ సంపద, డా.బి.వి.రాజు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

(నృత్తం – నృత్యం – నాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం – పేరిణి నృత్యం)

శ్రీ. ఎలికా. శ్రీనివాసులు
తెలుగు ఉపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల
తంగెళ్ళ గ్రామం, మర్రిపూడి(మండలం), ప్రకాశం (జిల్లా).

ఉపోద్ఘాతం:–

సాహిత్యం అనగా సమాజ హితమును కోరుకునేది అని అర్థం. తెలుగు సాహిత్యానికి చాలా ప్రాధాన్యత ఉన్నది. తెలుగు ప్రాచీన భాష. అధికార భాషా హోదా ఉంది. తెలుగు సాహిత్యంలో నాట్యకళకు చాలా ప్రాధాన్యత ఉంది.

1. నృత్తం:–

నృత్తం అంటే భావాభినయం లేని, కేవలం తాళం మరియు లయబద్ధమైన శరీర కదలికలతో కూడిన నృత్యరీతి. ఇది శ ుద్ధ నృత్యం, ఇందులో ముద్రలు, అభినయం ఉండవు. కేవలం కరణాలు, అడుగులు మరియు భంగిమలకు ప్రాధాన్యత ఉంటుంది. ఇది నాట్యంలో ఒక ప్రాథమిక మరియు సాంప్రదాయక రూపం.

నృత్తం ముఖ్య అంశాలు:–

భావ రహితం:– ఇందులో భావాలు లేదా అర్థం ఉండదు.

లయబద్ధం:– తాళం మరియు లయను అనుసరించి సాగుతుంది.

సాంప్రదాయ దుస్తులు:– సాంప్రదాయమైన దుస్తులు ధరించి ఈ నాట్యం చేస్తారు.

ప్రాథమిక అంశం:– నాట్యం నేర్చుకునే వారు మొదటగా అడుగులు, భంగిమ కోసం నృత్తాన్ని అభ్యసిస్తారు.

నృత్యం, నాట్యం మరియు నృత్తం మధ్య తేడాలున్నాయి.

నృత్తం అనేది కేవలం శరీర కదలిక, అయితే నృత్యంలో భావం ఉంటుంది.

నాట్యంలో అభినయంతో పాటు కథను చెబుతుంది.

2. నృత్యం:–

నృత్యం అంటే సంగీతానికి అనుగుణంగా లయబద్ధంగా శరీరాన్ని కదిలించడం. ఇది భావాలను, ఆలోచనలన ు, వ్యక్తపరచడానికి, ఆనందం పొందడానికి లేదా వ్యాయామం కోసం చేసే శారీరక కదలికల కళారూపం. ఇది భావోద ్వేగాలను, కథలను చెప్పడానికి ఉపయోగించే ఒక కళారూపం. దీనిలో శరీరం, శక్తి, స్థలం, సమయం ప్రధాన అంశాల ుగా ఉంటాయి.

వివరణ:– శారీరక వ్యక్తీకరణ:– నృత్యం అనేది మాటలు లేకుండా శరీరం ద్వారా సృజనాత్మకంగా తమ భావాలను, ఆ లోచనలను వ్యక్తపరచడం.

సంగీతానికి అనుగుణంగా:– సాధారణంగా సంగీతం యొక్క లయకు అనుగుణంగా అడుగులు వేయడం లేదా కదలడం జరుగుతుంది.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కళారూపం:– ఇది ఒక కళ, దీనిలో సౌందర్య విలువలు ఉంటాయి. మరియు తరచుగా కొరియోగ్రఫీ (కదలికల అమరిక) ద్వారా ప్రదర్శించబడుతుంది.

ప్రాచీన మూలాలు:– ఇది మానవ సమాజాలలో వేడుకలు, మతపరమైన ఆచారాలలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

అంశాలు:– నృత్యంలో శరీరం, శక్తి, స్థలం మరియు సమయం అనే నాలుగు ప్రధాన అంశాలు ఉంటాయి.

రకాలు:– ఇది సాంప్రదాయ, జానపద, ఆధునిక నృత్య శైలులలో అనేక రూపాల్లో ఉంటుంది.

3. నాట్యం:–

నాట్యం అనేది ఫ్రెంచి పదం, డాన్సెర్ నుండి ఉద్భవించింది. దీనిని సాధారణంగా సంగీతానికి పారవశ్యమై శరీరంలో ఏర్పడే కదలికలుగా చెప్పుకోవచ్చు. అంటే లయబద్ధమైన సంగీతానికి, శరీరం లయబద్ధంగా కదలడం అన్న మాట. ఇది భారతీయ సంస్కృతిలో అంతర్భాగం. వేడుకలు మరియు ఆచారాలలో కీలక పాత్ర పోషిస్తుంది. కూచిపూడి, భరతనాట్యం, కథాకళి వంటి శాస్త్రీయ నృత్యాలు భారతదేశంలో చాలా ప్రసిద్ధి. ఇవి నృత్యం యొక్క భావోద్వేగ, శారీరక కదలికలను ప్రతిబింబిస్తాయి.

ముఖ్యలక్షణాలు:–

భావ వ్యక్తీకరణ:– ముఖ కవళికలు మరియు హస్తముద్రలు ద్వారా కథను చెబుతుంది.

లయ మరియు తాళం:– సంగీతం, వాద్య పరికరాలకు అనుగుణంగా కదలికలు ఉంటాయి.

సాంస్కృతిక వారసత్వం:– నాట్యం తరతరాలుగా భారతీయ సాంస్కృతిక మరియు మతపరమైన ఆచారాలలో కొనసాగుతుంది.

నాట్యం నేర్చుకోవడం అనేది ఒక కళాత్మక విద్య. ఇది శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి, భావోద్వేగ వికాసానికి తోడ్పడుతుంది. నాట్యాన్ని ప్రధానంగా రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. అవి

1) సంప్రదాయ నృత్యాలు లేదా శాస్త్రీయ నృత్యాలు

2) జానపద, గిరిజన నృత్యాలు

4. కూచిపూడి నృత్యం:–

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక భారతీయ నాట్యం. ఇది కృష్ణా జిల్లాకు చెందిన కూచిపూడి (మొవ్వ మండలం) గ్రామంలో ఆవిర్భవించింది. క్రీ.పూ 2వ శతాబ్దంలో ఈ ప్రాంతములోని బ్రాహ్మణులు ఈ శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసించటంతో దీనికి ఈ పేరు వచ్చింది. ఇది దక్షిణ భారతదేశం అంతటా పేరుగాంచింది.

చరిత్ర:–3000 ఏళ్ళ క్రితం భరతముని ఈ నాట్యానికి సంబంధించిన వివిధ అంశాలని వివరించాడు. ఒక పద్యం ద్వారా అప్పట్లో నాలుగు విధములైన నృత్యం ఉన్నట్లు గోచరిస్తూ ఉంది. వీటిలో దక్షిణ భారతానికి చెందిన దక్షిణాత్య కూచిపూడికి పూర్వ విధానమని తెలుస్తున్నది. క్రీ.పూ 2వ శతాబ్దంలో శాతవాహనులు ఈ కళకు గొప్ప ఆరాధకులుగా ప్రసిద్ధిగాంచారు. దశాబ్దాలుగా ఈ నాట్య ప్రదర్శనలు వైష్ణవారాధనకే అంకితమైనాయి. అందుకే ఈ రూపాన్ని భాగవత మేళ నాటకం అంటారు. అప్పట్లో అత్యంత పవిత్ర దేవాలయమైన ఆంధ్రవిష్ణు దేవాలయం ఆవరణలో లభ్యమైన శాసనాల ప్రకారం దాదాపుగా మూడు వందల మంది దేవదాసీలు రాజమర్యాదలు అందుకునేవారు. ఇక్కడ లభ్యమైన శిల్పా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లు కూడా ఆ నృత్య కళాకారిణుల దైవపూజగా భావించే అపురూప భంగిమలను దాచిపెట్టినట్లు కనిపిస్తాయి. చాలా కా లం వరకు కూచిపూడి నృత్యం దేవాలయాలలో ప్రదర్శింపబడేది. సాంప్రదాయం ప్రకారం పూర్వం బ్రాహ్మణ కులానికి చెందిన మగవారే కూచిపూడి నృత్యాన్ని చేసేవారు. అందుకే వీరిని కూచిపూడి భాగవతులు అంటారు.

15వ శతాబ్దంలో సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యాన్ని అభివృద్ధి చేసి పరిపుష్టం గావించాడు. ఆయన అనుచరులు బ్రా హ్మణులు కూచిపూడిలో స్థిరపడి ఈ నాట్యాన్ని అభ్యసించటంతో ఆ ఊరి పేరే ఈ నాట్యానికి సిద్ధించింది. వేదాంతం ల క్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి, తాడేపల్లి పేరయ్య, భాగవతుల విస్సయ్య వంటి కూచిపూడి నృత్యకారులు దీనిని విస్తరించి సంస్కరించారు. ఇది భరతుని 'నాట్య శాస్త్రాన్ని' అనుసరిస్తుంది. చురుగ్గా లయబద్ధంగా కదిలేపాదాలు, శిల్ప సదృశమైన దేహభంగిమలు, హస్తాలు, కళ్ళతో చేసే కదలికలు, ముఖంలో చూపించే భావాలు, ముఖాభినయంతో కూ చిపూడి నృత్య కళాకారులు సాత్వికాభినయం, భావాభినయం చేయడంలో ఉద్ధండులు, నృత్యకారులు ధరించే ఆభరణాల ు తేలికగా ఉండే బూరుగు అనబడే చెక్కతో చేస్తారు.

శైలి:–కూచిపూడి భరతనాట్యానికి దగ్గరగా ఉంటుంది. ఒకే పాత్ర గల నృత్యాలు, గాత్రాలలో జాతి స్వరం, తిల్లానాలు ఉంటాయి. అదే నృత్యం అయితే భక్తుడు దైవంలో ఐక్యమయ్యే కాంక్షను తెలియజేసే సాహిత్యం ఉంటుంది.

కూచిపూడి వారి నాట్య ప్రదర్శనములు చాలా ఉన్నాయి. వాని అన్నింటిని కలాపములని, భాగవత నాటకములని రెండ ు రకములుగా విభజింపవచ్చును. వీనిలో కలాపములు మూడు. సత్యభామా కలాపము. ఈ కలాపములోని విశేషమే మనగా, కథ గాని కథ యొకటి ఉండును. అనగా పేరునకు మాత్రము వీనిలో భామ వేషము వేసెడి పాత్ర యొక్కటే ప్ర ధానము. సూత్రధారుడు అనగా విదూషకుడో అట్టివారే నాట్యము నడిపింతురు. పదాభినయములోని ప్రధాన కళా భాగము. ఆడుటకనువుగా పేరున కడ్డము తెచ్చి పెట్టుకున్న కథ ఆధారముగా గల ఈ కలాపములు ఉపరూపకముల క ోవకువచ్చును. కూచిపూడి వారిది లాస్యకళ. సత్యభామా కలాపమున దశ విధ లాస్యాంగములలో ప్రదర్శించబడును. ఇందు కలాపమందలి నాట్యగత్తె తాను స్వయముగా పాడును అభినయించును.

కృష్ణుని భార్య సత్యభామను అనుకరిస్తూ చేసే నాట్యం, భామాకలాపం. ఇది ఉషరూపకము.

గొల్ల భామా కలాపం భాణిక అను ఒక ఉషరూపకం. ఇందు మూడు ప్రధాన భాగములుగా ఉన్నాయి. గొల్లభామ తెర బయలుదేరి రంగమున గొల్లకులము వారిని గురించి ఉపన్యసించి తన చుట్టును ఉన్న పౌరాణిక గాథలు అల్లుకొని పద ాభినయం చేయుట మొదటి భాగం. ఇలా మూడు భాగాలున్నాయి. దీనిలో శృంగారము ముఖ్యము.

ఒక ఇత్తడి పళ్ళెంపై పాదాల నుంచి, రెండుచేతుల్లోనూ వెలిగించిన దీపాలని ఉంచి, శిరసుపై నీరు నింపిన ఒక పాత్ర న ుంచి నాట్యం చేయడాన్ని తరంగం అంటారు. అనాది కాలం నుండి కూచిపూడి నృత్యశైలి ప్రామాణిక గ్రంథాలైన అభిన య దర్పణ, నందికేశ్వర భరతర్ణవలపై ఆధారితం. ఈ శైలిని నట్టువ మాల, నాట్యమాలగా విభజించారు నట్టువ మాల :– భరత నాట్యానికి పునాది అయిన నట్టువ మాల రెండు రకాలు.

పూజా నృత్యం:– గుడిలో బలిపీఠం పై ప్రదర్శించేది.

కాళికా నృత్యం:– కళ్యాణ మండపంలో ప్రదర్శించేది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నాట్యమాల:– కూచిపూడికి పునాది అయిన నాట్యమాల పురుష సమూహం చేసే నృత్య రూపకం. ఇందులో స్త్రీ పాత్రల ు కూడా పురుషులే అభినయిస్తారు. ఇది 3 రకాలు

సాంప్రదాయక నృత్యం:– దేవతలకై ఉద్దేశింపబడ్డది. కాళికా నృత్యం:– మేధావులకై ఉద్దేశింపబడ్డది.

సాధారణ నృత్యం:– భాగవతం అను రకం.

కదలికలు, సంగీతం:– తరంగానికి చేసే గాత్రాన్ని కృష్ణ భగవానుని జీవిత ఘట్టాలని క్రోడీకరించే కృష్ణ లీలా తరంగిణి అంటారు. భామాకలాపంలో గర్విష్టి సత్యభామ, కృష్ణ భగవానుని పాత్రలుంటాయి. సత్యభామ పాత్ర ప్రేమలోని వివిధ పార్శ్వాలని అభినయిస్తుంది. కృష్ణుడికి దూరమైన సమయంలో విరహవేదనని అనుభవిస్తూ, తాము కలసి ఉన్నప్పుడు ఎంత సంతోషంగా ఉన్నామో గుర్తు తెచ్చుకొంటూ అతని గూర్చి కాంక్షిస్తుంది. కృష్ణునికి రాయబారం పంపటంలో ఇద్ద రూ కలసి కథని సుఖాంతం చేస్తారు.

అంతర్జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనం:– తెలంగాణా, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో 2014 డిసెంబర్ 26 నుండి మూడు రోజులపాటు సిలికానాంధ్ర ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో 4వ అంతర్జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనం 6327 మంది కూచిపూడి కళాకారులతో జరిగింది. అపురూప కళ విశ్వ వేదికల మీద ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలను నమోదు చేసింది. ఈ ప్రదర్శన గిన్నీస్ ప్రపంచ రికార్డులో చేర్చబడింది. అంతరించిపోతున్న మన కళను నేటి తరానికి సగర్వంగా పరిచయం చేసే బృహత్తర యజ్ఞం చేస్తుంది. ముఖ్యంగా శివపార్వతి నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ప్రముఖ కూచిపూడి నర్తకులు:– కృష్ణ భారతి, చింతా కృష్ణమూర్తి, జూనియర్ ఎన్.టి.ఆర్, నటరాజ రామకృష్ణ, పద్మజా ెండ్డి, బాలకొండలరావు, మంజు భార్గవి, రాధారెడ్డి, రాజారెడ్డి, యామినీ కృష్ణమూర్తి, వెంపటి చినసత్యం, శోభానాయుడు , వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్

5. ఆంధ్రనాట్యం:– ఆంధ్రనాట్యం చాలా ప్రాచీన నృత్యరీతి. ఈ నృత్యం బౌద్ధకాలం నుండి ప్రాచుర్యంలో ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఇది గుడిలో దేవాంగనలు ఆడే నృత్యంగా మొదలయి ఒక పూర్తిస్థాయి నృత్యశాస్త్రంగా వికసించింది.

చరిత్ర:– ఆంధ్రనాట ఎంతో కాలం ప్రాచుర్యంలో ఉన్న ఈ నాట్యం దేవాలయాలకే కాక ఉత్సవాలలో కూడా ప్రదర్శించబడేది. 3000 యేళ్ళ క్రితం ఈ నాట్యాన్ని సామాజిక, ఆర్థిక కారణాల వల్ల నిలిపివేశారు. కానీ 50 యేళ్ళ క్రితం ఆంధ్రనాట్యమని నామకరణం చేసి కొందరు ఔత్సాహికులు ఈ నాట్యాన్ని పునరుద్ధరించారు. వీరిలో డా॥నటరాజ రామకృష్ణ ప్రముఖులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఈ నాట్యాన్ని పూర్తిస్థాయి నృత్య సాంప్రదాయంగా ప్రవేశ పెట్టారు . ఆంధ్ర నాట్యం అని నామకరణ చేయక ముందు ఈ నృత్యాన్ని వ్యవహారంలో కచేరీ, కేళిక దర్బారు, మేజువాణి మొదలగు పేర్లతో పిలిచేవారు. నృత్యం ఇంకా అభినయం రెండూ ఈ ప్రాచీన నృత్యంలో కనిపిస్తాయి.

శైలి:–సాధారణంగా నృత్యరీతులను రెండు భాగాలుగా చూడొచ్చు.

1.నాట్యమేళం:– ఇది మగవారు మాత్రమే చేసేది. (పాత్రలు పురుషులవే ఉంటాయి)

నట్టువ మేళం:– ఇది స్త్రీలు ఒంటరిగా చేసేది. భరతనాట్యం, మోహినియాట్టం, ఒడిస్సీ మొదలైనవి నట్టువమేళం సాంప్రదాయానికి చెందినది. కథాకళి, యక్షగానం నాట్యమేళానికి సంబంధించినవి. కూచిపూడి కూడా కొంతవరకు నాట్యవే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ాళానికి సంబంధించినది గానే కనిపిస్తుంది. నట్టువ మేళం శైలి ప్రధానంగా ఆడవారు చేసేది. ఇదే కాలక్రమంలో ఆంధ్ర నాట్యంగా పరిణమించింది.

ఈ నృత్యం మూడు విధాలుగా అభివృద్ధి చెందింది.

1. ఆరాధన నృత్యం:- దేవాలయాలలో పూజా సమయాలలో చేసేది.

2. ఆస్థాన నృత్యం:- రాజ ఆస్థానాలలో చేసేది.

3. ప్రబంధ నృత్యం:- ఇవి సాధారణ జనం మధ్య ప్రదర్శించేందుకు రూపొందించబడినది. ఆరాధన, ఆస్థాన శైలిలతో పోల్చితే ఇది జన సాధారణానికి సులువుగా అర్థమయ్యే రీతిలో చేయబడేవి. సామాజిక సమస్యలు - స్థితిగతులు వంటి విషయాలకై ఈ నృత్యరీతి అంశాలు ఆధారపడి ఉండేవి.

6. పేరిణి నృత్యం:- పేరిణి నృత్యం లేదా పేరిణి శివతాండవం తెలుగు వారి ఒక ప్రాచీన నృత్యం. దీన్నే "యోధుల నృత్యం" అని కూడా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో యోధులు యుద్ధరంగానికి వెళ్ళబోయే ముందు పరమశివుడి ముందు ఈ నాట్యాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదర్శించేవారు. ఓరుగల్లును దాదాపు 2 శతాబ్దాలపాటు పాలించిన కాకతీయుల హయాంలో ఈ కళ బాగా పరిఢవిల్లింది. ఈ నృత్యం మనిషిని ఉత్తేజ పరస్తుందనీ శివుడికి నివేదనగానూ పరిగణిస్తారు. ఈ కళకు సంబంధించిన ఆధారాలు ఓరుగల్లుకు సమీపంలో ఉన్న రామప్పదేవాలయంలో గల శిల్పకళలో గమనించవచ్చు. కాకతీయుల శకం ముగియగానే ఈ కళ దాదాపు కనుమరుగైపోయింది. మళ్ళీ ఆంధ్ర నాట్య పితామహులుగా పిలువబడే ఆచార్య నటరాజ రామకృష్ణ కృషితో మళ్ళీ వెలుగులోకి వచ్చింది.

చరిత్ర:-పేరిణి నృత్యం చేసే ప్రతి వ్యక్తీ శివుణ్ణి తనలో ఆవహించుకుని ఆవేశంతో నృత్యం చేస్తాడు. మేళవింపు విధానం ఎరణికి అతి ముఖ్యమైనది. ఓ పరమ శివా! నాలో శివ శక్తిని ప్రవేశింపచేసి, నా శరీరాన్ని పవిత్ర మొనరించి, నా శరీరం ద్వారా నీ పవిత్ర నృత్యాన్ని లోకానికి ప్రసాదించు అని ప్రార్థిస్తూ, ఈ నర్తనాన్ని ప్రారంభించాలి. ఈ ప్రారంభమే నృత్యకారుల్లో ఆవేశ పరుస్తుంది. ఆ ఆవేశంతోనే నృత్యకారుడు పేరిణి నృత్యాన్ని శివతాండవ నృత్యంగా మలుచుకుంటాడు.

పేరిణి తాండవం రెండు విధాలు. ఒకటి పురుషుల చేతా రెండవది స్త్రీల చేతా చేయబడుతుంది. పురుషుని యొక్క పరుషత్వాన్ని లోకానికి తెలియచేస్తూ ప్రదర్శించే నర్తనమే పేరిణి శివతాండవం. ఇది వీరులు చేసిన వీరనాట్యం.

ఈ నృత్య భంగిమలు రామప్ప దేవాలయంలోని శిల్పంలో కనబడుతాయి. సంగీతానికి సప్తస్వరాలు ప్రాణం. అలాగే వాద్యబృందంగానికీ త,ది,తో,ణం ఆధారమైనట్లు, నృత్యం ఎన్ని విధాలుగా రూపొందినా దానికి ప్రధాన స్థానాలు ఎనిమిది మాత్రమే. ఇటువంటి సూత్రా స్థానాలు రామప్ప శిల్పంలో రూపొందించబడ్డాయి. అంతేకాదు ఆ స్థానాలను ప్రయోగించేటప్పుడు, వాయించవలసిన తొలి మృదంగ శబ్దాన్ని తూకంలో ప్రయోగించారు.

ముగింపు:-ప్రాచీన కాలం నుండి సాహిత్యం, సంగీతం, శిల్పం, చిత్రలేఖనం, నృత్యం వంటి లలితకళలు ఎంతగానో దోహదపడుతున్నాయి. కళలు కళ కొరకా? లేక జీవితం కొరకా అనే మీమాంస కంటే జీవితంను కళాత్మకంగా మలుచుకొనుటలో ఎక్కువ ప్రయోజనమున్నది.

రిఫరెన్స్:-

1. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి - జానపదకళలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు సాహిత్యంలో – విద్య విశిష్టత

డా॥ కాగిత సుబ్బారావు,
సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం,
పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్, విజయవాడ.

తెలుగు సాహిత్యము :

తెలుగు సాహిత్యం అనంతమైనది. అపారమైనది. అజరామరమైనది. "సహితస్య భావః సాహిత్యమ్","హితేన సహిత ం సాహిత్యమ్"అని ఆర్యోక్తి . అనగా సాహిత్యము మేలును కూర్చునట్టిది. హితాన్ని బోధించేది. ధర్మాన్ని ఉపదేశించేది సా హిత్యమని చెప్పవచ్చు. ఇంకాఆనందదాయకమైనది. నీతిని బోధించునది.ధర్మ ప్రతిపాదనము చేయునది కూడా సాహిత్య మే.ఈ సాహిత్యంవల్ల లోకంలోని పాఠకులు

ప్రధానంగా రెండు పరమ ప్రయోజనాలు పొందుతున్నారు.అవి :1.ఆనందము, 2.ఉపదేశము. ఈలాంటి అరుదైన సాహి త్యము మనకుదొరకుటయే మన పూర్వజన్మ సుకృతము.తెలుగుసాహిత్యము కల్పతరువు. తెలుగుసాహిత్యము స్పృశించని కోణం అంటూ ఏదీ లేదు. మనమే కోణంలో చూసిన అది మనకు కళ్ల ముందే సాక్షాత్కరిస్తుంది. సాహిత్యంలో అనేక ప్ర పక్రియలు ఉన్నాయి. తెలుగు సాహిత్యం కోరిన వారికి కోరిన వరాలు ఇచ్చే చింతామణి లాంటిది. అటువంటి తెలుగు సాహిత్యానికి వెయ్యేళ్ల నాటి చరిత్ర ఉంది. ఇంతటి ఘనచరిత్ర కలిగిన తెలుగు సాహిత్యము దొరుకుట ఆంధ్రుల అదృష్ట ము.

విద్య :

"విద్" అనే సంస్కృత మూలధాతువు నుండి విద్య అనే పదం పుట్టింది. దీనికి తెలుసుకోవడం లేదా "అవగాహన చే సుకోవడం" అని అర్థం. అసలు విద్య అంటే జ్ఞానాన్ని, నైపుణ్యాలను అందించడం,మానవులలో దాగి ఉన్న అంతర జ్ఞానా న్ని వెలికి తీయడం విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశం. మన సంస్కృతిని వారసత్వాలకు అందిస్తూ సామాజికీయం జేయడం . ఇలాంటి మహోన్నతమైన విద్యను అర్థించేవాడు విద్యార్థి. విద్యార్థి అనగా విద్యను అర్థించేవాడుఅని అర్థం కదా!

తెలుగు సాహిత్యంలో అనేక మంది కవులు తమ రచనలలో విద్య యొక్క గొప్పతనం, విద్యార్థి ఎలా ఉండాలి ? విద్య ఎలా వస్తుంది ? విద్య యొక్క పరమ ప్రయోజనం, విద్యను ఎలా నేర్చుకోవాలి ? విద్య నేర్చుకోకపోతే లోకం ఎ ారిని ఏమంటుందో ? ఇలా "విద్యను గూర్చి అనేక అంశాలు చాలా వివరంగా, వివరించిన అనేక పద్య పరిమళాలు మన కవులు ఏర్చి కూర్చి, అరటిపండు వొలచిన చందంగా మనకు అందించారు. ఇలాంటి గొప్ప విద్యను గూర్చి చెప్పిన పద్య కుసుమాలు ఒకసారి పరిశీలిద్దాం". విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతామ్" అని హితోపదేశం లో చక్కగా చెప్పబడింది. వినయం వల్ల విద్య వస్తుంది అని ముందుగా విద్యార్థికి వినయం ఉండాలి అని చెప్పిన వైనం ఆలోచనాత్మకంగా ఉంది.

పోతన మహానుభావునిచే రచించబడిన "ఆంధ్ర మహాభాగవతంలో" ప్రహ్లాద చరిత్రలో తను రాక్షసుడు అయిన ప్పటికి హిరణ్యకశిపుడు తన కుమారుని ప్రహ్లాదుడిని చదువుకోవడానికి పంపుతూ చెప్పె పద్యం ఒక సారి పరిశీలించితే విద్య గొప్పతనం మన కళ్లు తెరిపిస్తుంది.

ఈ పద్య పరిమళం చదువుకున్న వారి గొప్పదనాన్ని, చదువుకోని వారి అజ్ఞానాన్ని వివరిస్తుంది. మంచి, చెడుల వి వేకం చదువు వల్లనే కలుగుతుందని చాటి చెబుతుంది.

పద్యం :

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చదవని వాఁడజ్ఞుండగుఁ
జదివిన సదసద్వివేక చతురతగలుగు!
జదువగ వలయును జనులకు
జదివించెద నార్యులొద్ద, చదువుము తండ్రీ!

అనగా విద్యను నేర్చుకోనివాడు అజ్ఞాని అవుతాడు. చదివిన వాడికి మంచి చెడుల మధ్య విచక్షణ (తేడా) తెలిసే నేర్పు కలుగుతుంది. అందువల్ల ప్రజలందరూ విద్యను నేర్చుకోవాలి. నిన్ను జ్ఞానులైన గురువులవద్ద చదివిస్తాను అనే పద్యంలో చదువు ప్రాముఖ్యత,విద్య గురువుల వద్దనే చదువుకోవాలనే సందేశాన్ని ఇస్తుంది.

ప్రహ్లాదుడు కూడా గురువులు తనకు విద్యను ఎలా నేర్పారో, తాను కూడ చదువు ఎలా చదవాడో తెలిపే పద్యం ఒకసారి తిలకించినట్లయితే ఆశ్చర్యము, ఆనందము మనకు కలుగుతాయి.

పద్యం :

చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థముఖ్య శాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు
చదువులలో మర్మమెల్ల ఁజదివితిఁ దండ్రీ

అన్న ఈ పద్యంలో గురువులు ఎంత చక్కగా చదివించారో ఏఏ శాస్త్రములు తాను చదివాడో, చదువులలో ఉన్న మర్మమంతా చదివాను అన్న మాటలలో గొప్పదనం, గూఢార్థం ఈనాటి విద్యార్థులకు శిరోధార్యం.

గురజాడ అప్పారావు " కన్యక " గేయంలో విద్య యొక్క గొప్పతనాన్ని చక్కగా వివరించె తీరు, ఒకసారి చూడండి.

" విద్య నేర్చిన వాడు విప్రుడు,
వీర్యముండిన వాడు క్షత్రియు
డన్న పెద్దల ధర్మ పద్ధతి మరచి" అంటారు.
విద్య నేర్చుకున్న వాడు బ్రాహ్మణుడు అనే కదా అర్థం.
అంతేకాక విద్య నేర్చుకోపోతే ఏం జరుగుతుందో కూడా క్రింది పంక్తులలో వివరించారు.
"విద్య నేర్చక బుద్ధిమాలినచో
కలగవా యిక్కట్లు" అంటారు.
విద్య నేర్చుకోకపోతే కష్టాలు తప్పవని లోక సత్యాన్ని చాటి చెప్పారు.

భర్తృహరి "సుభాషిత త్రిశతిని" తెలుగులో అనువదించిన ఏనుగు లక్ష్మణకవి రాసిన "సుభాషిత రత్నావళి" లోచక్కని పద్యాలు విద్య గొప్పతనాన్ని విశిష్టతను చాటి చెబుతున్నాయి.

మచ్చుకు కొన్ని :

పద్యం :

విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి, విద్య గురుండు, విదేశబంధుడున్
విద్య విశిష్ట దైవతము, విద్యకు సాటి ధనంబు లేదిలన్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విద్య నృపాల పూజితము, విద్య నెరుంగనివాడు మర్త్యుడే?

విద్య రహస్యంగా దాచిపెట్టుకున్న డబ్బులాంటిది. మనుషులకు విద్య అందం. విద్య వల్లనే కీర్తి, ప్రతిష్టలు కలుగుతాయి. అన్నిసుఖాలను అందజేసేది విద్యే. విద్య గురువులాగా వివేకాన్ని కలిగిస్తుంది. విదేశాలలో చుట్టం విద్య. విద్య అన్నింటికంటే గొప్ప దైవం. విద్యకు సాటి వచ్చే సంపద ఈ లోకంలో మరేది లేదు. రాజాధిరాజుల చేత కూడా పూజింప బడుతుంది.అందుకే ఇంత గొప్పదైన విద్యనునేర్చుకోనివాడు మనిషికాదు? జంతువు అనే అర్థం విద్య పరమార్థాన్ని వివరిస్తుంది.

పద్యం :

" హర్తకు గాదు గోచర మహోర్నిశమున్ సుఖపుష్టిజేయు స
తీర్థి ఘటించు విద్యయను దివ్యధనంబఖిలార్థ కోటికిన్
పూర్తిగ నిచ్చినన్ పెరుగు, పోదు యుగాంతపు వేళనైన భూ
భర్తలు తద్ధనాధికుల పట్టున గర్వము మానుటొప్పగన్"

భావం : విద్యా ధనాన్ని దొంగలు హరింపలేరు. సర్వవేళలా అది సుఖాన్ని కలిగిస్తుంది. కోరిన వారికందరికీ ఇస్తున్న తరుగక ఇంకా వృద్ధి చెందుతూనే ఉంటుంది. ప్రళయ కాలంలో కూడా నశించదు.ఇట్టి విద్యా ధనం ఉన్న వారి యెడ రాజులు గర్వాన్ని వదలుకోవడంసముచితం అని చక్కగా వివరించిన పద్య రత్నం.

చదువు కూడా ఎలా చదవాలో, ఎలాంటి చదువు ఉపయోగం ఉండదో చక్కగా సాటి చెప్పె మరొక ఆణిముత్యం. " భాస్కరశతకంలో".

పద్యం :

"చదువది యెంత గల్గిన రసజ్ఞతయించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణ సంయుతులెవ్వరు మెచ్చరెచ్చటం
బదునుగ మంచికూర నలపాకము చేసిననైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!"

భావం : మనిషి యెంత చదువుకున్న రసగ్రహణ శక్తి లేకపోతే ఆ చదువు వ్యర్థం. బుద్ధిమంతులు అతని చదువును మెచ్చుకోరు. ఎలా గంటే మంచి కూరను చాలా రుచిగా నలపాకంలాగా వండినా, ఆ కూరలో ఉప్పు లేకపోతే రుచి కలుగదు కదా ! ఎంతో అద్భుతంగా చెప్పిన పద్యం.

ఇక ప్రజా కవిగా వెలుగులు వెలార్చిన మరొక కవి దిగ్గజం వేమనగారు కూడా విద్య యొక్క ప్రాముఖ్యతను, లోకానికి చాటి చెప్పిన తీరు అనన్య సామాన్యం.

వేమన

చదువు జదవకున్న సౌఖ్యంబులును లేవు
చదువు జదివెనేని సరసుడగును
చదవు మర్మమెరిగి చదవుగ చూడుము

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విశ్వదాభిరామ! వినురవేమ!

భావం :

చదువు లేనివారికి సౌఖ్యము లభించదు. చదవుకున్న వాడే సజ్జనుడు. చదువుకోవాలనే అభిలాష కలవాడు విద్యల ోని సారాన్ని మర్మాన్ని గ్రహించడానికి చదవాలిగాని, వృధా పఠనము వలన ప్రయోజనము లేదు అని చదివే వారు ఎలా ఉండాలో చక్కగా వేమన వివరించారు.

పద్యం : ఎంత చదువు చదివి ఎన్ని నేర్చినగాని
హీనుడవగుణంబు మానలేడు
బొగ్గుపాలగడుగ పోవునామలినంబు
విశ్వదాభిరామ! వినురవేమ!
ఎంత చదువు చదివిన హీనుడు తన అవగుణాన్ని మాన లేడని చెప్పె పద్యం. ఆలాగే

పద్యం : " విద్యలేని వాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుడు కాడు
కొలని హంసలకడం గొక్కెరయున్నట్టు
విశ్వదాభిరామ! వినురవేమ!
విద్య లేనివాడు పండితుల దగ్గర ఉన్న గాని పండితుడు కాడని చెప్పె పద్యసౌరభం. ఇది అలాగే

పద్యం : "హీనుడెన్ని విద్యలభ్యసించినగాని
ఘనుడుగాడు హీనజనుడేగాని
పరిమళముల మోయు గార్ధభము గజమౌనె
విశ్వధాభిరామ! వినురవేమ!
ఓ వేమా! సుగంధ ద్రవ్యములు మోసినంత మాత్రాన గాడిద ఏవిధముగా ఏనుగు కాజాలదో అట్లే ఎన్ని శాస్త్రము లు చదివినను దుర్మార్గుడు గొప్పవాడు కాలేడని పద్యభావం.

తెలుగు బాల! శతకం రచించిన జంధ్యాల పాపయ్య శాస్త్రి (కరుణశ్రీ)గారు విద్య యొక్క గొప్పతనం చాటి చెబుతూ రాసిన పద్యం చూడండి.

పద్యం :
"దొరలు దోచలేరు దొంగలెత్తుకపోరు
భ్రాతృ జనము వచ్చి పంచుకోరు
విశ్వవర్ధనంబు విద్యా ధనంబురా
లలిత సుగుణ జాల తెలుగుబాల"

అనే పద్యంలో విద్య అనే సంపదను దొరలు అంటే రాజులు దోచుకోలేరు. దొంగలు ఎత్తుకుపోలేరు. అన్నదమ్ములు, అక్కచె ల్లెళ్లుఆస్తిపంచుకున్న చందాన ఈవిద్యా ధనాన్ని పంచుకోరు. ప్రపంచాన్ని అభివృద్ధి చేసేది విద్య మాత్రమే అనే ఈపద్య భా వం రమణీయంగావర్ణించబడింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మరొక మేలి పద్యం: " బడికి నడువలేడు, పాఠాలు వినలేడు
చిన్న పద్యమప్పజెప్పలేడు
రాజరాజు బిడ్డరా నేటి విద్యార్థి
లలిత సుగుణ జాల! తెలుగుబాల"

అన్న పద్యం నేటి విద్యార్థి దుస్థితిని కళ్లకు కట్టినట్లు చెప్పారు.
హితోక్తి శతకంలో గద్దల శాంయూల్ విద్యార్థికి ఎటువంటి లక్షణాలు ఉండాలో వివరిస్తూ చెప్పిన జాతి ముత్యం చూడండి.

పద్యం : "గురుభక్తియు విద్యలపై
తరగని విశ్వాస సంపద, వినయము నిరం
తర సాధన, ధారణ పున
శ్చరణము విద్యార్థికియవసర లక్షణముల్"

అన్న పద్యంలో గురువుల పట్ల భక్తి, చదువుల పట్ల అపారనమ్మకం, పెద్దలపట్ల వినయం, నిరంతరం కష్టపడేతత్వం, ఏదైనా అంశాన్ని గ్రహించి నిలుపుకోవడం (ధారణ), నేర్చుకున్న అంశాన్ని వల్లె వేసుకోవడం అనే సుగుణాలు విద్యార్థికి చాలా అవసరమని నొక్కివక్కాణించిన పద్య రత్నమిది.

సుమతీ శతక కర్త బద్దెన తనదైన రీతిలో విద్యను గూర్చి ఇలా చెబుతారు.
"ఇచ్చునదె విద్య, రణమున
జోచ్చునదె మగతనంబు, సుకవీశ్వరులున్
మెచ్చునదెకైత, వాదుకు
వచ్చునదె కీడు సుమ్ము వసుధను సుమతీ!

అనగా భూమియందు ధనము నొసగునదియెవిద్య, యుద్ధ భూమియందు ప్రవేశించునదే పౌరుషము. మంచి కవిశ్రేష్టులు మెచ్చుకున్నట్టిదే నేర్పరితనము తగవునకు వచ్చునదియే హాని అని దీనర్థం.

విద్యలో అక్షరం ప్రధానం. అలాంటి అక్షర గొప్పతనాన్ని తెలియజేస్తూ రావినూతల ప్రేమ్ కిషోర్‌గారు "నలుగురమవుదాం" అనే కవితా సంపుటిలో తొలి గురువు అమ్మ కాబట్టి ఇలా అంటారు.

"అమ్మ ముద్దులో
అక్షరాల ముద్దర్లున్నట్టుంది ఒంటినిండా అచ్చరాల సుద్దలే ఇప్పుడు ప్రతి అక్షరంలోనూ అమ్మేకన్పిస్తుంది.
"నన్నో అక్షరాల పుట్టని చేసిన
అమ్మకు అక్షరాన్నవ్వడం మినహా
మరేమివ్వగలను ?- అంటారు.

అంటే అమ్మ మాటల్లోనే కాదు ముద్దుల్లోను అక్షరాల గుర్తులు ఉన్నాయి. అందుకే నేను అమ్మను ప్రేమించినంతగా అక్షరాన్ని ప్రేమిస్తాను. అమ్మకోసం బాగా చదువుకొని అమ్మ కోరిక తీరుస్తాను. అమ్మను గుర్తు చేసుకుంటూ అమ్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రేమను తెలిపే అక్షరంగా మారుతాను" అని, ఆలాగే అమ్మ నేర్పిన అక్షరం ఎంతగా ఆయన్ని ప్రభావితం చేసిందో వివరిస్తూ...

" నా గుండె గవాక్షాల్లోనే కాదు
మూసిన నా కనురెప్పలపై కూడా
అక్షరాలు కవాతు చేస్తుంటాయ్
నిరంతరం నిద్రాభంగం చేస్తుంటాయ్" అంటారు.

ముగింపు : ఈవిధంగా విద్య యొక్క గొప్పతనాన్ని మన తెలుగు సాహిత్యంలో ప్రాచీన్న కవులు, ఆధునిక కవులు, ఎన్నో విధాలుగా తమ రచనలలో వీనులకు విందుగా, పసందుగా వివరించారు.

విద్య అనే నాగలికి శ్రమ అనే బరువు చేరితే అది పండించని పంట ఉండదు. ఒకరు ఏ రంగంలో ఉన్నతంగా ఎదగాలన్న కేవలం విద్యయే తొలిమెట్టు, మలిమెట్టు. ప్రతి మజిలీకి ఏకైక దారి విద్య. అక్షరం ఆయుధమే కాదు. జీవితంతో సంబంధం. ప్రగతితోఅనుబంధం. బ్రతుకు అనే పాలలో అమేయమైన రుచి చవి చూపించేది విద్య. కుసుమాలు విరబూయని వనం లాంటిది విద్యలేని జీవితం. అంతులేనిది విద్య. అజ్ఞానమనే దరి నుండి ఆవలి ఒడ్డుకు చేర్చే వారధి విద్య. అలాంటి బృహత్తరమైన, మహత్తరమైన విద్యనుగూర్చి మన తెలుగుసాహిత్యం అనేక పద్య పరిమళాలను, విశేషంగా, సశేషంగా మనకు అందిస్తుంది."అభ్యాసం కూసు విద్య" అన్నారుఅలాంటి విశిష్టమైన విద్యను, తెలుగు సాహిత్యాన్ని చదివి నేటి విద్యార్థులు, ప్రపంచంలో ఎవరెస్ట్ శిఖరమంత గొప్పగా ఎదగాలి.

ఆధార గ్రంధాలు

1. మహాభాగవతం – బమ్మెర పోతన (సప్తమ స్కందం)
2. వేమన నీతి – వేమన పద్యాలు
3. నలుగురమవుదాం– రావినూతల ప్రేమ్‌కిషోర్
4. సుభాషిత రత్నావళి – ఏనుగు లక్ష్మణ కవి
5. భాస్కర శతకం – మారద వెంకయ్య
6. తెలుగు బాల శతకం – జంధ్యాల పాపయ్య శాస్త్రి (కరుణశ్రీ)
7. హితోక్తి శతకం – గద్దల శాంయూల్
8. సుమతీ శతకము – బద్దెన.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన తెలుగు సాహిత్యంలో స్త్రీ విద్య

డా॥ రొబ్బి శశికళ
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ
ఎం.ఆర్. డిగ్రీ కళాశాల (అటానమస్), విజయనగరం

ప్రాచీనకాలముల పురుషులలోనే ఏ కొద్దిమందియో విద్యాభ్యాసము చేసెడువారని చెప్పినచో, స్త్రీవిద్య కెంత ప్రా ముఖ్యముండెడిదో మనము గ్రహింప వచ్చును. పూర్వకాలముననే గాక మన చారిత్రక కాలమున స్త్రీలలో విద్య నభ్యసిం చువారీ క్రింది వర్గములకు సంబంధించినారేగాని యితర స్త్రీలు లేరు.

1. రాజ కుటుంబంలోని స్త్రీలు; 2. సామంతకుటుంబములలోని స్త్రీలు ; 3. కళావంతులు; 4. వేశ్యలు

ఆ కాలమున, సాంసారిక జీవితము నడుపుతక్కిన జాతుల స్త్రీలకు విద్య అనవసరమను నభిప్రాయము వ్యాప్తిలో నుండెను వాత్స్యాయన కామ సూత్రములను పరిశీలించిన, స్త్రీలకు నేర్పు విద్య ఆ కాలమున కేవలము పైవారికి మాత్రవే ఎ నిర్దిష్టమైనదని మనము గ్రహించవచ్చును–

వాత్స్యాయనుడందు స్త్రీలు నేర్చుకొనదగిన విద్యల నిట్లు నిరూపించియున్నాడు.

1. చదువు ; 2. వ్రాత; 3. గణితము; 4. సంగీతము; 5. నాట్యము; 6. వాద్య ప్రవీణత;

7. చిత్రలేఖనము; 8. చేతిపనులు –

అ) విగ్రహములను పూవులచే అలంకరించి, నైవేద్యము పెట్టుట.

ఆ) నేలపై పిండితో విగ్రహముల నేర్పరుచుట (ముగ్గులు పెట్టుట) పరుపులు. తలగడలు పూవులతో నింపుట.

ఇ) దంతములకు వస్త్రములకు, తలవెండ్రుకలకు, గోళ్ళకు, శరీరమునకు రంగులు వేయుట

ఈ) జపమాలలు, పూలమాలలు హారములు గ్రుచ్చుట –

ఉ) దారముతో గాని, నారుతో గాని, చిలుకలను పూవులను, గుత్తు లను తురాయిలను, తలగడ కుచ్చులను తయారుచేయుట

ఊ) బొమ్మలను, విగ్రహములను నిర్మించుట –

ఎ) పానీయములు : వంటలు

ఏ) ఆభరణములు, వస్త్రములు ఇతరులకు అలంకరించుట –

ఐ) మాట్లాడుటలో మెలకువలు గ్రహించుట

ఒ) సాధారణ పరిజ్ఞానము

ఓ) పొడుపు కథలు, పద్యములు నేర్చుట వినోద క్రీడలు

ఔ) శరీర వ్యాయామము – కత్తి, దండము, విల్లు, బాణము, వీని నుపయోగించు నేర్పు సంపాదించుట.

పై విద్యలన్నియి తీరిక యున్నవారికే తప్ప తక్కిన స్త్రీలకు కావని ఆయా విషయముల తత్వమునుబట్టి గ్రహింపవ చ్చును. ఇక పై చెప్పిన వన్నియు క్షత్రియ కన్యకలకు,సామంతుల బాలికలకు నేర్చదగినవై యున్నవి.

నన్నెచోడకవి పార్వతీదేవి నేర్చిన విద్యలను గూర్చి యిట్లు చెప్పి యున్నాడు పార్వతికి 'ఓం నమశ్శివాయ మంత్రవ ఱతో అక్షరాభ్యాసమైనది.' దీనిని బట్టి బాలురతోపాటు బాలికలకు అక్షరాభ్యాసము చేసెడివారని తెలియు చున్నది. ఆమె

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చిల్కబొమ్మలు, దంతపు బొమ్మలు, గాజు బన్నరలు (పాత్రలు) కొయ్యబొమ్మలు చేయుట నేర్చినది బొమ్మరిల్లు కట్టినది. గుజ్జున గూళ్ళు వండినది. తాను నిర్మించిన శివుని ముందు నాడుచు నాట్య
విద్య నేర్చినది. అతనిని స్తుతించుచూ సంగీతము నభ్యసించినది. అతనిని చిత్రించుచుచి త్రలేఖనముల నల వరచుకొన్నది. ఆతనికి పూజలు చేయుచు పత్రములను ఛేదించి, పూవు గుత్తులను, ఆ ఆకులతో చిత్రబంధ
ములు చేయుచుండెడిది. ఇట్లు శివుని పూజించుట వలన సకల విద్యలు ఆమెకు కరతలామలకమైనవి

ముగ్గులు పెట్టుట స్త్రీలు నేర్చిన విద్యలలో ముఖ్యమైనది. ప్రతి శుభకార్యమునకు, అలికి ముగ్గులు పెట్టుట అత్యావశ్యకము. ఈ విద్య ఈనాడును ప్రచారమున సున్నదే. శివరాత్రినాడు శ్రీశైలదేవాలయము నందంతటను ముగ్గులు కలపని పాల్కురికి సోమనాధుడు చెప్పియున్నాడు.

క్రీడాభిరామమున – ఒక వేశ్య తన గృహముపకు, పన్నీరు కలయంపి జల్లి ముగ్గులు పెట్టి కాశ్మీరము నుండి తెప్పించిన రంగులతో యింటి ముంగిలి చిత్రములు వ్రాయించినది –– స్తంభములు కూడ పూలమాలలతో ప్రత్యేకోత్సవ సందర్భమునకు తగినట్లు అలంకరించినది.

వివాహాదుల యందు స్త్రీలనలంకరించుట, ఆనాటి స్త్రీలభ్యసించిన విద్య లలో నొకటి– సుగంధోదకము లచే, స్నానము చేయించి, పెండ్లి కుమార్తెకు దివ్యాంబరము కట్టించి శరీరమునకు చందనములది, కొప్పున పువ్వులు, కన్నులకు కాటుక పెట్టి, మోలికి రంగు పూసెడివారు. ఆ వెనుక ఆభరణములను నలంకరింప జేసెడువారు. ఆ నగలు, ఆయా అవయములకు, అతికినట్లు సరిపోయెడివి – హంసతిలకము, కొప్పున, మేఖల (వడ్డాణము) నడుమున, వక్షమున హారములు – చెప్పుల తాటంకములు –ముఖ్యమగు నగలు. ఇదియు స్త్రీ లభ్యసించెడు కళలలో నొకటి.

రాజకన్యలకు, యుద్ధము చేయుట, రాజ్యపాలన చేయుట బాలికలైన నాటినుండి నేర్పెడివారు. వీరికి సామాన్యముగా బాలికలు నేర్వదగిన విద్యలు మొదట నేర్పి, ఆ వెనుక, పై రెండింటి యందును ప్రవీణులుగా జేసెడివారు.

రాణీ రుద్రమదేవికి గణపతిదేవ చక్రవర్తి యిట్టి శిక్షణ నిచ్చుట చేతనే ఆమె రాజ్యమునెట్లు పాలించి, పాశ్చాత్యులమన్ననలందినదో ఈ వరకే తెలుపబడినది. ఆమె బాల్యమున స్త్రీలభ్యసింపదగిన విద్యల నన్నింటియందు ఆరితేరినదగుటచేతనే ఆమె అన్ని ప్రజాహిత కార్యములొనర్చి రాజ్యము 'రామ రాజ్యముగా' పాలించినది. రుద్రమదేవి సోదరి గణపాంబ నలుబదేండ్లు రాజ్యమునెంత సమర్థతతో పాలించినదని ఇది వరకే
మనము తెలుసుకొన్నాము.

నాయకురాలు

వీరిరుపురి కంటె ముందుగా, యుద్ధ నైపుణ్యము, మంత్రాంగ సామర్థ్యము ప్రకటించిన నారీమణి నాయకురాలు. ఆమె వీరజగా రెడ్డి కుమార్తె. పంటరెడ్డి భార్య. ఆమె తన గ్రామమున మంచి పలుకుబడి గలిగియుండి, అందరిచేతను గౌరవింపబడుచుండెడిది.

అనుగురాజు ఒక నాడు వేటకు వెళ్ళి' తిరిగి వచ్చు చుండగా మార్గ మధ్యమున, నాయకురాలు, తన గ్రామమున కాతని యాహ్వానించి, అనుగురాజునకు అతని పరివారమునకు, అఖండమైన అతిథ్య మిచ్చెను. అనుగురాజు, అందులకు చాల సంతోషించి, ఆమెకు కోరుకొమ్మని యానతిచ్చెను. నాయకురాలు ఏడు గడియలు తాను పల్నాటి రాజ్యమునకు మంత్రిగా నుండునట్లు చేయవలసినదిగా కోరెను. అదియును, ఆమె యెప్పుడు తనకు వీలగునో అప్పుడే, మంత్రిత్వము వహించుననియు రాజు తన యంగీకారమును, రాజు ముద్రికలోనున్న ఆజ్ఞాపత్రముపై లిఖిత పూర్వకముగా సుండవలెనని విన్నవించెను. రాజట్లే చేసెను. ఆమె ఆ నాటి
నుండి అప్పుడప్పుడు రాజా స్థానమునకు వచ్చెడిది. ఆ స్థానమున ఒక బ్రహ్మనాయుడు తప్ప తక్కిన వారందరు నామెను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

గౌరవించెడివారు. నాయకురాలిది గ్రహించి... బ్రహ్మనాయనిపై కక్ష సాధింపదలచెను. అనుగురాజు చనిపోయిన వెను క నలగామరాజు రాజయ్యెను.

వెంటనే నాయకురాలు, అనుగురాజిచ్చిన పత్రమును చూపి నలగామ రాజును మంత్రిగా చేయవేడెను. ఆతడును అంగీకరించెను. నాటి నుండి నాయకురాలు, తన మంత్రాంగ చాతుర్యమును ప్రదర్శించుట ప్రారంభించెను. నలగామ రాజునకు, ఆతని మంత్రి బ్రహ్మనాయనికి మనస్పర్ధలు గలిగించెను. అంతేకాక ఆమె రాజ్య తంత్రములలో జోక్యము గలి గించుకొని రాజ్యము, నల గామరాజునకు, ఆతని తమ్ముడైన అంగురాజునకు
చెరిసగముగా విభాగము చేయించెను. దీనివలన దాయాదులలో కలత లేర్పడినవి. క్రమక్రమముగా ఇది పల్నాటి యుద్ధమునకు మూలమయి, రాజ్యనాశనమునకు కారణమైనది .

ఏ యుద్ధము యొక్క పర్యవసానము సాధారణము గానిదే. నాయకురాలు, పల్నాటి వీరచరిత్ర యందు ప్రదర్శించి న అసాధారణ శక్తి సామర్థ్యము లను శ్రీనాథుడు విపులముగా వర్ణించియున్నాడు. ఆ కాలమున
రాజ్యతంత్ర ప్రవీణ మరియొక మహిళ శీలమ్మ. ఈమె బ్రహ్మనాయని తల్లి. ఆమె రామాయణ మహాభారతములను బాగు గా చదివి అందలి అంశములన్నింటిని జీర్ణించుకొన్నది. అందుచే ఆమెకు మతము, సాంఘిక
వ్యవస్థ, రాజనీతి వీనియందు మంచి ప్రజ పట్టుబడినది గురిజాల యుద్ధము నకు వెడలుటకు ముందు,
బ్రహ్మనాయనికి, ఆమె చేసిన యుపదేశము, ఆమెకు గల రాజనీతి పరిజ్ఞానమును, సాంఘిక సంప్రదాయ విజ్ఞతయు వి శదీకరించు చున్నది. యుద్ధమునందు, ఆటవికులనుగాని. గొల్లలను గాని, కట్టేవారిని గాని, దేవాలయమున శరణు చొ చ్చినవారినిగాని, భార్యలు వెనుకనున్న వారినిగాని హింసింపకూడదని చెప్పినది. తన
కుమారుడు లేనప్పుడామె గూఢచారులను గుర్తించెడిది.

రాజులు. మంత్రులు, సామంతులు మొదలగువారి స్త్రీలు విధిగా పై విద్యలు నేర్చెడువారుకాని తక్కిన సామాన్య జాతుల స్త్రీలు ఇంచుమించుగా విద్యాగంధములేని వారనియే చెప్పవచ్చును. కాని వారు పురాణములు, భారత భాగవత రామాయణములు పుణ్యకథలు వినుటయందాసక్తియేగాక శ్రద్ధను కనబరచెడివారు.
శివరాత్రి ఉత్సవములో స్త్రీలు పురుషులలో అట్టివి– అనగా – శివునికి సంబంధించిన, కథలు, వినుటయందు పాల్గొ ని రని పండితారాధ్య చరిత్ర వలన తెలియుచున్నది. వారు జాగరము చేయునప్పుడు, రాత్రియంతయు పాటలు పాడుచుం డెడివారని మనకు నిదర్శనములు గలవు విద్దికూచి రామాయణ ఆరు కాండలును,
మనోహరమై, మధురమైన కంఠముతో రాత్రియంతయు పాడెనని తెలియుచున్నది.

కుటుంబ విద్యావిధానమున తల్లి కెంత ప్రాధాన్యమున్నదో చాళుక్య సోమేశ్వరుడు తన అభిలషితార్థ చింతామణి యందిట్లు వివరించియున్నాడు."విద్యాభ్యాసము చేయించినవాని కంటె ఉపధ్యాయుడధికుడు. తండ్రి ఉపాధ్యాయునికన్న అధికుడు; తల్లి తండ్రి కన్న అధికురాలు"

భోగినీ స్త్రీలకు, పైని చెప్పిన ఉత్తమజాతి కన్యకల కిచ్చెడి విద్యా విధానమునకన్న విలక్షముగా నుండెడిది. ప్రతి భోగినీ స్త్రీయు విధిగా ఎనిమిదవ ఏట నుండి నాట్యవిద్యలో శిక్షణ పొందవలసినదే నాట్య విద్యలోనే కాదు ఆమె సంగీతమున సాహిత్యమున, చిత్రలేఖనమున ప్రవీణురాలు కావలెను. ముఖ్యముగా నాట్యవిద్య వీరి జన్మహక్కు.

'చల్లవ' సమస్త గాంధర్వ విద్యా విశారదయని ఇది వరకు చెప్పబడినది. క్రీడాభిరామమున ఒక వేశ్య గృహమున చిత్రశాలావిష్కరణము ఎంతో గొప్పగా జరిగినది.అందలి చిత్రములన్నియు శృంగార రసాత్మకములే. గోపికా కృష్ణులు– అహల్యా అమరపతులు– దాశకన్యాపరాశరులు తారాచంద్రులు – వీరి సమాగమ చిత్రము

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లందుండినవి.ఈ చిత్రశాలతో గూడిన వేశ్యాగృహములు పై భవమున రాజ భవనములను మించి యుండెడి. దీనిని బట్టి వేశ్యలలో, చిత్రకారిణులుండెడివారిని మనము గ్రహింపవచ్చును.

ఆ కాలమున వీరిలో కవయిత్రులుకూడ నుండినట్లు తెలియుచున్నది. క్రీ.శ. 1165నాటి ఒక శాసనమున, దేవిక వి కొమ్మె పేర్కొనబడినది. ఈమె కవియిత్రి యనియు, దేవాలయగణికలలో నొకతెయని మనము నిశ్చయించ వచ్చును.

ముగింపు :

"ముదితల్ నేర్వగరాని విద్యగలదే? ముద్దార నేర్పించినన్" అనే ప్రసిద్ధ పద్యం ఉంది, ఇది ప్రేమతో, ముద్దుగా నేర్పితే ఎవరైనా నేర్చుకోగలరనే భావాన్ని తెలియజేస్తుంది. ఈ పద్యం ప్రధానంగా చిలకమర్తి లక్ష్మీనరసింహ కవి రచించిన "ప్రసన్నయాదవం" లేదా "నరకాసురవధ" నాటకంలో శ్రీకృష్ణుడు సత్యభామకు యుద్ధకౌశలాలు చూపిస్తూ పలికిన ఆణిముత్యంగా కనిపిస్తుంది.

ఉపయుక్త గ్రంథములు

1.	కుమార సంభవము	– మహాకవి కాళిదాసు
2.	పండితారాధ్య చరిత్ర	– పాల్కురికి సోమనాథుడు
3.	క్రీడాభిరామం	– శ్రీనాథుడు
4.	వాత్సాయన సూత్రాలు	– వాత్సాయనుడు.
5.	ప్రసన్నయాదవం	– చిలకమర్తి లక్ష్మీనరసింహం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన విద్యలు – బోధన పద్ధతులు

డా. గోపినాథ్ రాథోడ్ పి.
సహాయ ఆచార్యులు
తెలుగు శాఖ, పిజి సెంటర్, గద్వాల్,
పాలమూరు విశ్వవిద్యాలయం

వ్యాస సంగ్రహం :

ఏదైనా ఒక విషయం గురించి ఒక వ్యక్తి మరొక వ్యక్తికి తెలియ జేయడమే విద్యాబోధన. బోధన అనగా ఉపదేశించు, తెలుపు, మేలుకొలుపు మొదలైన అర్థాలు ఉన్నాయి. బోధన వల్ల విషయం పట్ల అవగాహన పెరుగుతుంది. తార్కికమైన ఆలోచన, హేతుబద్ధమైన సిద్ధాంతాలను స్థాపించడానికి వీలవుతుంది. ఈ బోధనా విధానంలో ప్రాచీనులు అనేక పద్ధతులను ఉపయోగించారు. విషయాన్ని బట్టి, విద్యార్థుల అవగాహనా స్థాయిని బట్టి, గురువులు వివిధ బోధనా విధానాల్ని ఉపయోగించారు. ఉపాఖ్యాన పద్ధతి, చర్చా పద్ధతి, సంవాద పద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, ఉపన్యాస పద్ధతి, ఆలంకారిక పద్ధతి, ప్రయోగ పద్ధతి మొదలైనవి ఆనాటి గురువులు ఉపయోగించిన బోధనా పద్ధతులు ఈ వ్యాసంలో ప్రాచీన కావ్యాల్లో బోధనా పద్ధతులు ఏవిధంగా ప్రతిఫలించాయో పరిశీచడం జరుగుతుంది..

ఉపోద్ఘాతం :

ప్రాచీన ఉపనిషత్తుల్లోనూ, రామాయణ, భారత, భాగావతాల్లోను, కావ్యాల్లోనూ సందర్భాన్ని బట్టి అప్పటి బోధనా పద్ధతులు వివరించబడ్డాయి. ఏదైనా ఒక విషయాన్ని చెప్పడం ఉపన్యాస పద్ధతి. దాన్ని ప్రయోగపూర్వకంగా విద్యార్థులకు తెలపడం ప్రయోగపద్ధతి. ఉన్నది ఉన్నట్లు కాకుండా విద్యార్థుల్ని ఆకర్షించడానికి పోలికలను, ఉపమానాలను చెప్పడం ఆలంకారిక పద్ధతి. ప్రధాన కథ, ఉపకథలతో విషయాన్నీ చెప్పడం ఉపఖ్యాన పద్ధతి. ఇలా ఎన్నోరకాలైన బోధనాపద్ధతులు ప్రాచీన విద్యావిధానంలో ఉన్నాయి. తెలుగు కావ్యాల్లో వ్యక్తమైన కొన్ని బోధనాపద్ధతుల్ని ఈ వ్యాసంలో వివరించడం జరుగుతుంది.

Key words :- విద్య, బోధన, ప్రయోగం, ఉపాఖ్యానం, ఆలంకారికం, ఉపన్యాసం, ప్రశ్నోత్తర, సంవాదం, చర్చా, ఉపమానం.

ప్రాచీన తెలుగు కావ్యాల్లో ప్రతిఫలించిన విద్యాబోధన పద్ధతులను క్రింది విధంగా వివరించవచ్చు.

1. ఉపాఖ్యాన పద్ధతి :-

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కథల ద్వారా విద్యార్థులకు విషయాన్ని బోధించటాన్ని ఉపాఖ్యాన పద్ధతి అంటారు. ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు జ్ఞానం, వినోదం రెండు కలుగుతాయి. ఉపనిషత్తుల కాలం నుండి దక్షిణాంధ్ర యుగం వరకు పైన చెప్పిన బోధనా పద్ధతులనే గురువులు విద్యాబోధనలో ఉపయోగించినట్లు కావ్యాంతర్గత విషయాలను బట్టి తెలుస్తుంది.

కఠోపనిషత్తులో నచికేతుని కథ, ఛాందోగ్యోపనిషత్తులో ఉషస్తి కథ, జానశ్రుతి కథ, గాంధారవాసి పురుష దృష్టాంత కథ, ఇంద్ర విరోచనుల కథ, మొదలైన ఉపాఖ్యానాలు ఉన్నాయి. ఒక్కొక్క ఉపాఖ్యానం ఒక్కొక్క రకమైన జ్ఞానాన్ని బోధిస్తుంది. వీటి గురించి డా. ఆర్. మల్లేశుడు గారు 'మహాభారతంలో విద్యావిధానం' అనే సిద్ధాంత వ్యాసంలో కొంత వివరించారు. ఐహికసుఖాలపై ఆశ వదిలిన, త్యాగపరుడైన మానవుడికే పరమాత్మతత్వం గోచరిస్తుందనే నీతి నచికేతుని కథలో ఉంది.

ఛాందోగ్యోపనిషత్తులో చెప్పబడిన 'గాంధారవాసి పురుష దృష్టాంత కథ'లో క్రింది అంతరార్థం గమనించదగింది. గాంధార దేశియుని కళ్ళకు గుడ్డకట్టి కొందరు వ్యక్తులు అతడిని ఒక నిర్మానుష్యమైన అడవిలో విడిచి వెళ్ళిపోతారు. అతడు కేకలు వేస్తాడు. అప్పుడొక మహాపురుషుడు అక్కడికొచ్చి అతని బంధనాలను తొలగిస్తాడు. అతడు చేరవలసిన గమ్యం వైపు దారి చూపిస్తాడు. అతడు ఆ దిక్కును అనుసరించి వెళ్లి స్వస్థానానికి చేరుకుంటాడు. ఇది ఈ కథలో కనిపించే వాచ్యార్థం, ఇందులో అంతరార్థం ఏమిటంటే మానవుడు 'సత్' నుండి రావడం, సంసారమనే అరణ్యంలో చిక్కుకోవడం, మోహం అనే వస్త్రం అతని కళ్ళకు కప్పిఉంచడం, భార్యాబిడ్డలు అనే బంధాల్లో చిక్కుకొని ఉండడం, పుణ్యపాపాలనే దొంగలు అతనిని ఈ లోకానికి తీసుకొని రావడం ' గురువు చూపిన గుర్తుని పట్టుకొని అతడు స్వస్థలాన్ని చేరుకోవడం మొదలైనవి ఈ ఉపఖ్యానం లోని అంతరార్థం.

మహాభారతం లోని ద్రౌపదీ పాండవులు కూడా ప్రతీకాత్మక పాత్రలే. పంచ పాండవులు కూడా పంచేంద్రియాలకు ప్రతీకలు, ద్రౌపది మదస్సుకు ప్రతీక, మనస్సు ఇంద్రియాలను తన ఆధీనంలో ఉంచుకొని మనిషిని ముందుకు నడిపిస్తుంది. అలాగే ద్రౌపది, పాండవులను తన మంచిమాటలతో స్వాధీనపరచుకొంటుంది. తన సేవలతో భర్తల ఆధారాభిమానాలు పొందింది. ద్రౌపది ప్రేరణ వల్లనే భీముడు ఎన్నో విజయాలు సాధించాడు. ఆర్జునుడు యుద్ధం చేశాడు. శ్రీ కృష్ణుడు రాయబారం నడపగలిగాడు, కథానాయిక ద్రౌపది లేని భారతం నిర్జీవం.

2. చర్చా పద్ధతి / గోష్టి పద్ధతి :-

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"చర్చ్యతే అనేయేతి చర్చా" అని వ్యుత్పత్తి, పలువురు మేధావులు కలిసి తమ భావాలను తార్కిక పద్ధతిలో వ్యక్తం చేయడమే చర్చ, ఈ పద్ధతి వల్ల విద్యార్థుల ఆలోచనలకు, ప్రతిస్పందనలకు అవకాశం కల్పించి వాటిని క్రోడీకరించే వీలు కలుగుతుంది.

ఆనాడు చర్చల్లో మేటి అనిపించుకున్న వ్యక్తికి బహుమతి ఇవ్వడం జరిగేది. జనక మహారాజు ఒక యాగం చేస్తూ, అక్కడికి వచ్చిన వేదవేత్తల్లో ఎవరు గోప్పవారో తెలుసుకోవడానికి ఒక ఉపాయం పన్నాడు. వేయి ఆవులకు, ఒక్కొక్క ఆవు కొమ్ములకు ఎనిమిది తులాల బంగారాన్ని కట్టి, వాటిని కొట్టంలో ఉంచాడు. వేదవేత్తలను చూసి మీలో మేటి అయినవారు ఆ గోవులను తోలుకపోవచ్చని అంటారు. అప్పుడు యాజ్ఞవల్క్యుడు ముందుకు వచ్చి తన శిష్యుడితో గోవులను తోలుకోపోమ్మని చెబుతాడు. సభలోని పండితులు యాజ్ఞవల్క్యుని పాండిత్యాన్ని పరిశీలించడానికి ఎన్నో ప్రశ్నలు వేస్తారు. యాజ్ఞవల్క్యుడు అందరిని జయించి మేటి వేదవేత్త అనిపించుకుంటాడు.

అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత పాండవులు ఉపప్లావ్యం చేరుతారు. అక్కడికి శ్రీ కృష్ణుడు, విరాటుడు, ద్రుపదుడు మొదలైన పాండవ హితులు వస్తారు. భవిష్యత్తులో ఏవిధంగా నడచుకోవాలి.? యుద్ధం చేయాలా? సంధి చేసుకోవాలా? అనే విషయం గురించి చర్చ జరుపుటకు సభను ఏర్పాటు చేస్తారు. మానవ ప్రయత్నంగా మొదట సంధి చేయడమే మంచిదని ఆ సభలో పెద్దలు తీర్మానిస్తారు. శ్రీ కృష్ణుడు పాండవుల పక్షాన రాయబారిగా హస్తినాపురానికి వెళ్ళడానికి సిద్ధపడతాడు.

3. సంవాద పద్ధతి :-

ఇది చాల ప్రాచీనమైన బోధనా పద్ధతి. సంవాదంలో కనీసం ఇద్దరు వ్యక్తులు పాల్గొనవలసి ఉంటుంది. జీవాత్మను ఎదుటి వ్యక్తిగా భావించి ఉపనిషత్తుల్లో సంవాదం జరిపిన సందర్భాలు ఉన్నాయి. తండ్రీకొడుకులు, స్నేహితులు, భార్యాభర్తలు, గురుశిష్యులు ఈ సంవాదంలో కనిపిస్తారు.

ఛాందోగ్యోపనిషత్తులో శిష్యుడు గురువును సూక్ష్మమైన 'సత్తు' నుండి మహత్తైన ప్రపంచం ఎట్లా పుట్టిందని? ప్రశ్నిస్తాడు. అప్పుడు ఆ గురుశిష్యుల మధ్య ఈ విధంగా సంవాదం జరిగింది.

గురువు : (శిష్యుని చూసి) ఒక మర్రి పండును తీసుకొని రమ్మన్నాడు.

శిష్యుడు : ఇదిగో తెచ్చాను

గురువు : దాన్ని త్రుంచు

శిష్యుడు : త్రుంచాను

గురువు : దానిలో ఏముంది ?

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శిష్యుడు : చాల సూక్ష్మమైన విత్తనాలు ఉన్నాయి.

గురువు : వాటిలో ఒక విత్తనాన్ని చీల్చి చూడు

శిష్యుడు : చీల్చాను

గురువు : దానిలో ఏముంది.

శిష్యుడు : ఏమిలేదు ?

పై విధంగా సంభాషణ జరిగిన తర్వాత గురువు శిష్యునితో ఇలా అంటాడు. సూక్ష్మమైన విత్తనం నుండి పెద్ద మర్రిచెట్టు ఎ విధంగా వచ్చిందో అదే విధంగా సూక్ష్మమైన 'సత్తు' నుండి జగత్తు ఏర్పడింది. ఈ జగత్తులో ఆత్మ నిండి ఉంటుంది. అది సత్యమైనది. అది నీవే అని ఉపదేశిస్తాడు.

శాంతిపర్వంలో 'కపిల గో సంవాదం' విశిష్టమైంది. ఇందులో గృహస్థాశ్రమ ధర్మాల గురించి కపిలుడికి, గోవులో ప్రవేశించిన 'స్యూమరశ్మి'కి మధ్య సంవాదం జరుగుతుంది. కపిలుడు, స్యూమరశ్మితో ఈ విధంగా అంటాడు. ఆత్మ సుఖాన్ని మాత్రమే కోరేవాడు, ఇతర సుఖాలను కోరడు. అతడు శోక రహితుడు, కామ రహితుడు, సంగ రహితుడు అలాంటి వాడికి ఈ ఇహలోక సుఖలతో పనేమిటి? అతడు సుఖప్రదమైన స్వర్గాది లోకాలను అభిలషించడు"(శాంతి : 5ఆ; 310ప). ఇంకా ఆనుశాసనిక పర్వంలో నారద వాసుదేవ సంవాదం, వాసుదేవ పృథివీ సంవాదం, గోశ్రీ సంవాదం అనేవి ప్రసిద్ధ సంవాదాలు,

4. ప్రశ్నోత్తర పద్ధతి :-

మొదట ప్రశ్న, తర్వాత 'సమాధానం' ఆ సమాధానంపై తిరిగి ప్రశ్న ఇలా సాగేటటువంటి బోధనే ప్రశ్నోత్తర పద్ధతి, పాశ్చాత్యుల్లో 'సోక్రటీస్' మొదటిసారి ఈ పద్ధతిని విద్యాబోధనలో ఉపయోగించారు. సందేహ నివృత్తికి, ఆలోచనల తేనెతుట్టెలను, కదలించడానికి ఈ పద్ధతి ఎంతో ఉపయోగకరం.

మహాభారతంలోని ఆనుశాసనిక, శాంతి పర్వాల్లో ఈ పద్ధతి కనిపిస్తుంది. భీష్ముడు, ధర్మరాజుకు ప్రశ్నోత్తర పద్ధతిలో అన్ని నీతులను, ఆచారాలను, ధర్మాలను బోధించాడు. ధర్మరాజు జిజ్ఞాస కలిగిన ఉత్తమ విద్యార్థి. భీష్ముడు సకల విద్యల మర్మాలు తెలిసిన ఉత్తమ గురువు. వీరి మధ్య ప్రశ్నోత్తరాలు ఈ విధంగా ఉన్నాయి.

ధర్మరాజు : పితామహా! దాన విశేషాలను తెలపండి?

భీష్ముడు : కన్య, గృహం, భూమి, నీరు, వస్త్రం మొదలైన వాటికంటే గోదానం గొప్పది. గోవుకు ఎన్ని రోమాలుంటాయో అన్ని దివ్య సంవత్సరాలు గోదాన ఫలం వల్ల స్వర్గంలో ఉంటారు.

ధర్మరాజు : అన్నిటి కంటే గొప్పదానమేది?

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భీష్ముడు : యాచకుడు కోరినదాన్ని ప్రేమతో ఇవ్వటం అన్నిటికంటే గొప్పదానం. వీరశయనం అన్నిటికంటే గొప్పదానం.

5. ఉపన్యాస పద్ధతి :-

బోధనంశాన్ని గురువు మౌఖికంగా, అనుస్యూత రూపంలో చెప్పడాన్ని ఉపన్యాస పద్ధతి అంటారు. విషయ వివరణకు ఈ పద్ధతి చాల ఉపయోగపడుతుంది. ఇందులో విషయ ప్రస్తావన, భావానుక్రమం, విషయ క్రోడీకరణ వంటి ప్రధాన ఘట్టాలు ఉంటాయి. ఈ పద్ధతి ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలలో అంతగా ఉపయోగపడదు. అయినా ఉన్నత విద్యాస్థాయిలో మంచి ఫలితాన్ని ఇస్తుంది.

పురాణేతిహాసాల్లో సూతమహర్షి మంచి కథకుడుగా, ఉపన్యాసకుడుగా కనిపిస్తాడు. అందుకే యజ్ఞయాగాల సమయంలో శౌనకాది మహర్షులు, సూతమహర్షిని పురాణప్రవచనం చేయమని కోరేవారు. సందర్భాన్ని బట్టి, స్థల కాలదులను బట్టి అతడు తగిన పురాణాలను ప్రవచనం చేసేవాడు. అలాగే నారద మహర్షి, మార్కండేయ మహర్షి, సనత్కుమారుడు, శుకయోగి, వ్యాసుడు మంచి ఉపన్యాసకులుగా, ప్రవచన కర్తలుగా ప్రసిద్ధిగాంచారు.

6. ఆలంకార పద్ధతి :-

గురువు విద్యను బోధించడానికి కొన్ని ఆలంకారిక అభ్యసన నియమాలను పాటించాలి. అభ్యస నియమాలలోని రకాలను డా.ఆర్. మల్లేశుడు గారు తన ('మహాభారతంలో విద్యావిధానం'పుట : 29) సిద్ధాంత వ్యాసంలో ఇలా పేర్కొన్నారు.

1. సాదృశ్య పద్ధతి (Method of Comparison)
2. భేద పద్ధతి (Method of Contrast)
3. సామీప్య పద్ధతి (Method of Contiguity)

ఉపనిషత్తుల్లో రూపకాలంకరం ఆధారంగా విషయ బోధన చేయడం జరిగింది.

"ఆత్మానం రథినం విద్ధి, శరీరం రథమేవతు !
బుద్ధింతు సారథిం విద్ధి, మనః ప్రగ్రహ ఏవచ" ! (చాందోగ్యోపనిషత్తు పుట,25)

శరీరమే-రథం, ఆత్మ-రథి, బుద్ధియే-సారథి, మనస్సు-పగ్గము అని తెలుసుకో. పై శ్లోకంలో రూపకాలంకారం సహాయంతో మానవ తత్వాలను వివరించడం జరిగింది. వ్యాసుడు, శుకయోగికి ఆలంకారిక పద్ధతిలో అహింస గొప్పతనాన్ని వివరించాడు.

"జంతు పదము లేల్ల దంతి పాదంబులో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నడగు క్రియ నహింస యందు సకల

ధర్మములు నడంగు గర్మ సంత్యాగికి

నైన భూతదయ సమర్థ గుణము" (శాంతి; 5ఆ;145ప)

లోకంలో జంతువుల అడుగులన్నీ ఏనుగు అడుగుల్లో లీనమైపోతాయి. కాబట్టి కర్మ పరిత్యాగం చేసిన వారికీ కూడా భూతదయ చాలా ఉత్తమమైన గుణంగా కనిపిస్తుంది. అని వ్యాసుడు తన కొడుకైన శుకమహర్షికి బోధించాడు.

వ్యాసుడు ఆత్మతత్వాన్ని ఆలంకారిక పద్ధతిలో శుకునకు ఈ విధంగా బోధించాడు.

"జలమునందు నిలిచి జల పక్షి మునుగదు

మేడిపండు మశకపీడ బొరయు

దట్ల విషయ సమితి యందు దానది దన

యందు నుండి వికృతి నొంద దాత్మ" (శాంతి; 5ఆ; 172ప)

పై పద్యంలో నీటిపక్షి నీటిలో ఉన్న మునిగిపోదు, మేడి పండులో ఎన్ని పురుగులున్న వాటి వల్ల ఆ పండు బాధింపబడదు. అలాగే ఆత్మ విషయంలో చిక్కుకొని ఉన్నా, ఆత్మలో విషయాలున్నా ఆత్మకు వికారం కలుగదు. ఇక్కడ ఉపమాలంకార పద్ధతిలో ఆత్మ స్వరూపాన్ని వ్యాసుడు, శుకునకు బోధించాడు.

7. ప్రయోగ పద్ధతి :-

"ఒక విషయాన్ని ఇతరులకు బోధించడానికి ముందు తానాచరించి ఇతరుల ముందు ప్రకాశింపజేయడాన్ని ప్రయోగం అంటారు. ఈ పద్ధతి వల్ల విద్యార్థులకు విషయం సులభంగా బోధపడుతుంది. కేవలం సిద్ధాంత జ్ఞానం వల్ల విద్యార్థికి పరిపూర్ణమైన జ్ఞానం లభించదు. విద్యార్థి తాను గ్రహించిన విషయాల్ని ప్రయోగ పద్ధతి వల్ల అనుభవంలోకి తెచ్చుకుంటాడు.(మహాభారతం విద్యావిధానం పుట; 31)ఈ పద్ధతి వల్ల ఎంత కష్టమైన విషయాన్నైనా ఆసక్తిగా నేర్చుకునే అవకాశం ఉంది. ఉపనిషత్తుల్లోను, రామాయణ, భారతాది కావ్యాల్లోనూ ఈ పద్ధతిలో జ్ఞానాన్ని బోధించిన సందర్భాలు ఉన్నాయి. ఆత్మ విశ్వమంతా వ్యాపించి ఉందని గురువు చెప్పగా, అది ఎందుకు కనిపించడం లేదని శిష్యుడు అడుగుతాడు. శిష్యుడి సందేహాన్ని తీర్చడానికి, గురువు అతనికి ఒక ఉప్పుగడ్డను తీసుకురమ్మంటాడు. శిష్యుడు తెచ్చిన ఉప్పుగడ్డను గురువు శిష్యుడికి నీళ్ళలో కలిపి రేపు రమ్మని అంటాడు. మరుసటి రోజు ఉదయాన్నే వచ్చిన శిష్యుణ్ణి గురువు రాత్రి నీళ్ళలో కలిపిన ఉప్పుగడ్డని తీసుకురమ్మంటాడు. శిష్యుడు నీటిలో ఉప్పు గడ్డని ఎంత వెదికిన దొరకదు. అదే విషయాన్నీ గురువుతో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చెబుతాడు. అప్పుడు గురువు శిష్యునితో ఇలా అంటాడు, నీటిలో ఉప్పుగడ్డ కరిగిపోయింది. దాన్ని నీవు కంటితో చూడలేవు, చేతితో తాకలేవు, నాలుకతో మాత్రమే తెలుసుకోగలవు, అలాగే శరీరంలో ఉన్న ఆత్మను నీవు ఇంద్రియాలతో తెలుసుకోలేవు, మరొక విధంగా తెలుసుకోవచ్చు అని గురువు శిష్యునికి ఆత్మతత్వాన్ని గురించి బోధించాడు. ఇది ప్రయోగ పద్ధతివల్ల కలిగే ప్రయోజనం.

ముగింపు :-

పై విధంగా ఉపనిషత్తుల్లోనూ,ప్రాచీన తెలుగు కావ్యాల్లోనూ, ప్రాచీన విద్యలు – బోధన పద్ధతులు కనిపిస్తున్నాయి. వాటివల్ల మానవుడు శారీరక, మానసిక, ఆధ్యాత్మిక రంగాల్లో పరిపూర్ణ వికాసం పొందడానికి ఈ బోధన పద్ధతులు చాల అవసరం. ప్రాచీన కాలంలో విద్యా విధానం గురువు కేంద్రంగా జరిగేది. అంటే విద్యార్థి గురువు దగ్గరే గురుకుల వాసిగా, లేదా ఆశ్రమ వాసిగా ఉంటూ విద్యార్థిని ఉన్నతుడిగా , స్వయం కృషివలుడిగా, ఆదర్శవంతుడిగా, సర్వతోముఖాభివృద్ధికి ఈ పద్ధతులు ఎంతగానో దోహదపడ్డాయి. ఈ పద్ధతులు నేటి విద్యావిధానంలో కూడా అనుసరణియమే.

ఆధార గ్రంథాలు

1. సుబ్రహ్మణ్యం జి.వి(సంపా)- కవిత్రయ మహాభారత వ్యాఖ్యానం, తి.తి.దే.ప్రచురణలు,తిరుపతి,2003
2. మల్లేశుడు ఆర్.- మహాభారతంలో విద్యావిధానం, గాయత్రి ప్రింటర్స్, ప్రొద్దుటూరు,1989.
3. చినవీరభద్రుడు వాడ్రేవు.- ఉపనిత్ సుధాలహరి, యువభారతి ప్రచురణలు, హైదరాబాద్, 2011.
4. శాస్త్రి.ఎం.వి.ఆర్.-మనచదువులు(విద్యావిధానవిశ్లేషణ), నవతప్రచురణలు, హైదరాబాద్,2001.
5. సత్యదేవప్రసాద్ పి. – చదువుల చెట్టు (భారతీయ విద్యాబోధనా శాస్త్రం), నవభారతి ప్రచురణలు,హైదరాబాద్, 1989.
6. సచ్చిదానందమూర్తి కె. – విజ్ఞాన సర్వస్వము (4వ సందర్శనము – మతములు),తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ, హైదరాబాద్,1992

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తొలి తెలుగు గణిత గ్రంథం – పరిశీలన

శ్రీమతి ప్రఖ్యనాగరేఖ,

లెక్చరర్, తెలుగు విభాగం,

కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయం ప్రతిపత్తి), విజయవాడ.

ప్రవేశిక:

భారతీయ గణిత చరిత్రలో ఒక ప్రధాన అధ్యాయం తెలుగు భాషలో గణిత గ్రంథాల రచన.అందుచే గణితం సంఖ్యల శాస్త్రం, సిద్ధాంతాల - సమస్యల సమాహారమైన మేధో పరిశ్రమగా కాక దైనందిన జీవితానికి అనుసంధానమై, సామాన్య ప్రజలఅవసరాలు తీర్చే విజ్ఞానంగా రూపొందింది. పదకొండవ శతాబ్ద మలి కాలంలో మల్లన్నతో మొదలై తడకమళ్ళ వేంకట కృష్ణారావు (సా.శ 1861) వరకు తెలుగు భాషలో గణిత శాస్త్ర రచన ఒక కావ్య రచన వలె కొనసాగింది . దాదాపు అన్నీ సంస్కృత మూలాలకు అనువాదాలే అయినప్పటికీ 'పరతంత్రములో స్వతంత్రం' అన్నట్లు మల్లన రచన సాగింది.

కమ్మనాడు (ప్రస్తుతం ప్రకాశం జిల్లా-ఒంగోలు సమీప ప్రాంతం) లోని పావులూరి గ్రామకరణమైన మల్లన రచించిన 'సార సంగ్రహ గణిత' మే తెలుగు గణిత సాహిత్యానికి తొలి సోపానం. నన్నయకు సమకాలికుడు, పిఠాపురం సమీప గ్రామం నవఖండ వాడను అగ్రహారంగా పొందిన మల్లనకు మనుమడే ఈమల్లన. గ్రంథ కర్తే అగ్రహార గ్రహీత అనే వాదనలు కూడా ఉన్నాయి.

సార సంగ్రహ గణితంలోని విషయ వస్తువు, రచనా విధానం, గణిత పద్ధతులు, సామాజిక అంశాలు వంటి విశేషాలను అవకాశమున్న మేరకు సదస్సు ఉద్దేశానుగుణంగా ప్రస్తావిస్తాను.

నన్నయ-మల్లన:

నన్నయకు పూర్వం తెలుగు భాషలో కొన్ని గద్య - పద్య రచనలు, శాసనాలలో ఛందోబద్ధ పద్యాలు ఉన్నప్పటికీ, వ్యాకరణానుసారం సాహిత్య ప్రమాణాలతో ఒక స్థిర పద్ధతిన సాగిన కావ్యం 'ఆంధ్ర మహాభారతం'. అందుకే తెలుగున 'ఆదికవి' నన్నయార్యుడైనాడు. తరువాత సుమారు ఏబది సంవత్సరాలకు తొలి తెలుగు గణిత గ్రంథం 'సార సంగ్రహ గణితాన్ని' అందించి పావులూరి మల్లన తెలుగు గణితానికి ఆదికవి గౌరవం పొందాడు. ఈ రెండు గ్రంథాల నడుమ ఏ తెలుగు కావ్యం ఉన్నట్లు తెలియరాలేదు. కావ్యం, గణితం రెండును సాహిత్య పరంగా చాలా విభిన్నమైనవి. కావ్యానికి సరసమైన

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విపులీకరణ అవసరమైతే గణితానికి నిశితం, ఖచ్చితమైన సంక్షిప్తత అనివార్యం.ఈ రెండిటి మధ్య సమన్వయం సాధించడానికిఎంతో నేర్పు కావాలి.మల్లనఇది సాధించడంలో సుకవి మల్లుడైనాడు.

పదకొండవ శతాబ్దపు తొలి భాగపు చివరి సమయాన నన్నయ- సంస్కృత భారతం, రాజరాజ నరేంద్రుని కోరిక ప్రేరణగా; ధర్మబోధ ద్వారా నైతికత, పండిత జనరంజకత లక్ష్యంగా; తెలుగు సాహిత్య భాష స్థిరీకరణ, గంభీరము-ఛందోలంకారయుతమైనమార్గ -దేశి సమన్వయ శైలి నియమంగా; భావాత్మక,కథాత్మక వర్ణన, కవిత్వ భాష మార్గంగా మహాభారత రచన చేశాడు. తరువాత అర్ధ శతాబ్ద కాలానికి పావులూరి మల్లన -సంస్కృత గణిత గ్రంథాలు, ప్రత్యేకించి మహావీరాచార్యునిగణిత సార సంగ్రహం, సామాజిక ప్రయోజనం ప్రేరణగా; గణిత బోధన ద్వారా జీవన నైపుణ్యం, సామాన్య మరియు వ్యాపార జన అవసరాలు లక్ష్యంగా; తెనుగున గణిత భాష నిర్మాణం, సూటిగా సరళమైన దేశి శైలి నియమంగా; సంఖ్యాత్మక, తర్కాత్మక వర్ణన, గణిత శాస్త్ర భాష మార్గంగా సార సంగ్రహ గణితాన్ని రూపొందించాడు. పద్య గద్య మయ చంపూ కావ్య రచన, తెనుగించు విధము, స్వేచ్ఛానువాదం వంటి అంశాలలో నన్నయ్యను అనుసరించి మల్లన తన రచన చేశాడు. 'శ్రీ వాణీ.....'తో నన్నయ,'శ్రీ కంఠం.....తోమల్లనతమ తమ కావ్యరచనకు శ్రీకారం చుట్టారు. రెండు శ్లోకాలను 'శ్రేయసే'తో ముగించారు. తెలుగు కావ్యానికి సాంప్రదాయ సంస్కృత శ్లోకంతో శ్రీకారం పలికిన 'శార్దూలాలు' కావ్యారంభఔచిత్యాన్ని పాటించడం జరిగింది. అయితే మల్లన ప్రతి అధ్యాయ ప్రారంభంలోనూసంస్కృత శ్లోక రచన చేశాడు. మహాభారత గ్రంథం'భారత భారతీ సముద్రం'. గణిత గ్రంథం 'అభినవ సంఖ్యామణి దీప్తి సార సంగ్రహ గణిత సముద్రం'. నన్నయ సంస్కృత మూల గ్రంథకర్త వ్యాస మహర్షిని వినయంగా స్మరించాడు. కాని మల్లన మహావీరాచార్యుని అసలు ప్రస్తావించనేలేదు. అనువాదం అనే మాటే లేదు. 'గణితము తెలుగున గావింప తెలుగు భాషలో గణితాన్ని రచిస్తున్నాను' అని మాత్రమే అన్నాడు. ఈ విషయమై పరిశోధకులలో అనేక వాదోపవాదాలు ఉన్నాయి. తెలుగు భాషా వికాసానికి నన్నయ, మల్లన రచనలు ఎంతగానో దోహదపడ్డాయి అనేది నిర్వివాదాంశం.

మహావీరాచార్య- మల్లన: నేటి కర్ణాటక ప్రాంత నివాసి, జైనమతస్తుడైన మహావీరాచార్య సా.శ 850 ప్రాంతంలో గణిత సార సంగ్రహం రచించాడు. పూర్వగ్రంథాల వలె గాక ప్రస్తుత పాఠ్యపుస్తకాల రీతిలో ఉండే తొలి గణిత గ్రంథమిది. ప్రవేశిక గాక ఎనిమిది అధ్యాయాలుగా విభజింపబడింది. ఈ గ్రంథం

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆధారంగా మల్లన తన గణితాన్ని పది అధ్యాయాలుగా రచించాడు. మహావీరుని గ్రంథంలో జైన సంస్కృతి- సంబంధిత పదాలు, ఆరాధనను అవకాశం కల్పించుకుని రచించాడు. మల్లన జైన ప్రస్తావన ఆసాంతం తొలగించడంతో పాటు మూల గ్రంథకర్త పేరును కూడా ప్రస్తావించలేదు. జైన సందర్భాలన్నీ శైవ సందర్భాలుగా మారాయి.'ఎనిమిది' అదనపు 'రెండు' తో 'పది'గా, గణిత సార సంగ్రహం- సార సంగ్రహ గణితంగా తెలుగున వెలుగు చూశాయి.'సూత్రితమైన తదంశంబు చెప్పగ నగు నిజబుద్ధిన్'అనుటలో శాస్త్రం ఎవరు చెప్పినా అదే కదా-స్వంత ప్రజ్ఞతో చెప్పడమే నా కర్తవ్యం అని వ్యక్తపరచితన రచన అనువాదంగా చెప్పడానికి అంగీకరించలేదనవచ్చు!

సార సంగ్రహ గణితం:-

తెలుగు నాట ఎంతో ప్రసిద్ధి పొందిన సార సంగ్రహ గణిత వ్రాతప్రతులు కేవలం మొదటి మూడు అధ్యాయాలు మాత్రమే ఇప్పటివరకు లభ్యమై పరిష్కరింపబడటం, ముద్రణకు నోచుకోవడం జరిగింది. తొలి తెలుగు కావ్యం, తొలి తెలుగు గణిత గ్రంథం రెండునూఅసంపూర్తిగా అది కూడా సుమారు మూడు పర్వాలు-అధ్యాయాలు గా మాత్రమే లభించడం యాదృచ్ఛికమా ? లేక మరేమైనా బలమైన కారణాలు ఉన్నాయా? అనేది అన్వేషించవలసిన అంశం. అరణ్యపర్వం'శారద రాత్రుల'తర్వాత ప్రకీర్ణ గణితం'భిన్న దృశ్య జాతి'అనంతరం ఏమైంది అనేదిసుమారు వెయ్యి సంవత్సరాల తర్వాత కూడా శేష ప్రశ్నలే!

మల్లన తన గ్రంథాన్ని పది అధ్యాయాలు వరుసగా పరికర్మ, భిన్న, ప్రకీర్ణ, త్రైరాశిక, మిశ్ర, క్షేత్ర, ఖాత, ఛాయా, సువర్ణ, సూత్ర గణితాలుగా విభజించాడు. అందుచే ఈ గ్రంథాన్ని దశవిధ గణితం అని కూడా అన్నారు. జన సామాన్యంలో విస్తృత వినియోగం, ప్రసిద్ధి వలన'పావులూరి గణితం'అనే పేరు ప్రచారంలో ఉంది. అర్కాది గ్రహసంచార గణనతో ప్రారంభించి ద్వీప విస్తారముల వరకు'దర్కింపన్గణిత ప్రవృతి వెలిగా దక్కొండెఱిగించునె'అని గణిత ప్రశంస చేసి తన వంశక్రమ వివరాలు మల్లన ఇచ్చాడు. గణితం అనే సముద్రానికి దాని పరిభాష ఆధారతలమని, అష్టవిధ పరిక్రియలు జలాలని, భిన్నాల ప్రకరణంలోతు అని, ప్రకీర్ణ సమస్యలే మొసళ్ళు, త్రైరాసికం తరంగం, మిశ్రగణితం రత్నాలు, ఖాత వ్యవహారం పాతాళ తళం, కరణోపాయాలు పొంగులు, గణితజ్ఞుల చర్చలను గర్జనలుగా పోలుస్తూఅట్టి సముద్రం లో మణులు సంగ్రహించడం బ్రహ్మకైన వశం కాదు అని సమాసాలతో, అలంకారాలతో,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సముద్ర గాంభీర శైలిలో సాగిన సీస పద్యం మల్లన కవిత్వ ధారాశుద్ధికి ఒక ఉదాహరణ. వివిధ మానాలు, కొలతలు, ఒకటితో మొదలై 36 స్థానాల వరకు సంఖ్యానకం, అంకెలకు సంకేతంగాపారిభాషిక పదాల వివరణ ఇచ్చాడు. 'గద్యం కవీనాం నికషం వదంతి'అన్నట్లు గ్రంథంలో విషయ సూచిక శబ్దార్థాలంకారాలతో వినసొంపుగా సమాస ప్రయోగాలతో ఒక విన్యాసంగా కనబడుతుంది. 'వేదాలకు ఓంకారం వలె, గణితానికి గుణకారం ప్రథమ పరికర్మ' అనడం ఒక విశేషం. సంకలన వ్యవకలనాలను పరిక్రియల పట్టిక నుండి వదిలేసి కొత్తగా సంకలిత, వ్యుత్కలితఅనే వాటిని చేర్చి, అవి వాణిజ్య వ్యవహారాలు, ఆదాయ వ్యయ నిర్ణయాలకు ఉపకరిస్తాయి అని పేర్కొన్నాడు.

పరికర్మ గణితంలో -'హిమకర వసురస...'అనే అందమైన కందం సమాధానంగా 12345654321 సంఖ్యను, 'నగగతిగజ...'అనే పద్యం హృద్యంగా 65432123456 సంఖ్యను ఇస్తే,'రత్నశైలశరాగ్ని.... చతురుడగువాడుసర్వజ్ఞ చక్రవర్తి'అనే సీసగీతి రెండు సంఖ్యల గుణకార ఫలితంగా 34 అంకెల సంఖ్యను వినిపిస్తుంది. గుణకారానికి గుణ్య గుణకాలుగా ఏవో రెండు సంఖ్యలు ఇచ్చి వాటి లబ్ధం కనుగొనడం ఉంటుంది. కానీ ఫలితాలలో ఇలాంటి చమత్కారాలు భారతీయ గణితజ్ఞులకే సాధ్యం. ప్రస్తుత జాతీయ విద్యా విధానం గణిత విద్యలో సూచించిన మనోరంజన-వినోద గణితానికి, చిక్కు సమస్యలకు నిధి వంటి భారతీయ గణిత జ్ఞాన పరంపరను, ప్రత్యేకించి మల్లనార్యుని పరామర్శించాలి. పరికర్మ గణితంలో అనంతరం మిగిలిన ఏడు పరిక్రియల విధానాలు ఉన్నాయి. భాజ్య సంఖ్యలువరుసగా తొమ్మిది ఇచ్చి, భాజకం 37 అయిన వచ్చే విభక్తాలు ఎంతెంత? అనే ప్రశ్న'రామచంద్రులు రామబాహులు...చెప్పుమా'అంటూ'మత్తకోకిల'అనుప్రాసల శబ్ద సంగీతాన్ని ఆలపిస్తుంది. సంకలితం , వ్యుత్కలితంప్రకరణాలలోఅంక శ్రేఢి, గుణశ్రేఢిసూత్రాలు, సమస్యలు ఉన్నాయి. అందులోని చదరంగం గళ్ళ సమస్య చారిత్రక ప్రాముఖ్యం గలది.'మొదలొకడు నిల్పి.....'అనేకందం చదరంగం మొదటి గడిలో ఒక గింజ, రెండవ గడిలో రెండు, మూడవ గదిలో నాలుగు...ఇలా రెట్టింపుగా ఉంచితే మొత్తం ఎన్ని గింజలు కావాలి? అని ప్రశ్నిస్తుంది. 'శరశషట్క....'చంపకమాల సమాధానాన్ని,'వర చతురంగ గేహముల వడ్లను.....'అనే తరువాతి పద్యం అప్పటి కొలమానం ప్రకారం పుట్లు, తూము, కుంచం, మానికలలో ఎన్ని గింజలో లెక్క చెప్పింది. సమస్య రూపకల్పన, గణితీయ సాధన, ప్రయోగాత్మక అనువర్తనం-ఎంత శాస్త్రీయ విధానం! ఇది పావులూరి కరణం ప్రతిభ. భిన్నాలనుపయోగించి అనేక

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రక్రియలు,సమస్యలు ప్రకీర్ణ గణితంలో చోటుచేసుకున్నాయి. జన బాహుళ్యంలోఇటీవల వరకు పెద్ద బాలశిక్ష ద్వారా ప్రచారమైన ఒక మనోజ్ఞ సామాజిక చిత్రం-ఒక సీసంగీతం..

'ఖర్జూర ఫలములు గణకుండు కొని తెచ్చి..... యడుగవలయు దేవ! యవ ధరింప. 'సౌందర్యం, నైపుణ్యం, రస పోషణ, ధార, గణితం, కుటుంబ నేపథ్యం కలబోసిన అద్భుత ప్రదర్శన. వివరణకు సమయం సరిపోదు. మల్లన చెప్పినట్లు గణితం కదా, "అజునకు నోపనగునే!" .ఇక నేను ఎంత?

ముగింపు: సార సంగ్రహ గణితం తొలి తెలుగు గణిత గ్రంథం. గణిత కావ్యం అనదగినది. తెలుగు నాట గణితానికి, సామాన్యుల అవసరాలకు దారివేసింది. తరువాత అట్టి రచనలకు దోహదపడింది. నన్నయ సాహిత్యంలో భావానికి శాస్త్రబద్ధతనిస్తే, మల్లన్న గణితంలో శాస్త్రానికి భాషాపుష్టి నిచ్చాడు. ఎన్నో కొత్త పుంతలు త్రొక్కాడు. భారతీయ గణిత జ్ఞాన పరంపరలో ఎగిసిన తొలి తెలుగు పతాకం పావులూరి మల్లన.

ఆధార గ్రంథాలు /పత్రాలు:

*గణిత భారతం (1997), ప్రఖ్య సత్యనారాయణ శర్మ,

విక్టరిపబ్లికేషన్స్, విజయవాడ.

*తెలుగులో తొలి గణిత గ్రంథకర్త- పావులూరి మల్లన మోనోగ్రాఫ్ (2008) విద్వాన్ తెన్నేటి, తెలుగు అకాడమీ హైదరాబాదు.

*పావులూరి గణితం మోనోగ్రాఫ్ (2007) విద్వాన్ తెన్నేటి, తెలుగు అకాడమీ హైదరాబాదు.

*మహావీరాచార్యుని గణితసార సంగ్రహం,

సారమతి తెలుగు వ్యాఖ్యానం, విద్వాన్ తెన్నేటి (2003) తెలుగు అకాడమీ హైదరాబాద్.

*లీలావతీగణితం (భాస్కరాచార్య విరచితం).

అనువాదం - వివరణ వేదము. లక్ష్మీనారాయణ శాస్త్రి (1934)

వావిళ్ళ రామస్వామి శాస్త్రులు & సన్స్, చెన్నపురి.

*The Pavuluri Ganitham, The first Telugu work on Mathematics(1987),studiengurIndologieund Itanistik.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రామాయణంలో రాజనీతి

డా.పరుచూరి విజయలక్ష్మి

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ.ప్ర) గుంటూరు

వాల్మీకి రామాయణం భారతీయ ఇతిహాస సాహిత్యంలోనే కాకుండా, రాజకీయ–నైతిక ఆలోచనల చరిత్రలో కూడా విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ఇందులో శ్రీరాముడు ఒక ఆదర్శపురుషుడిగా మాత్రమే కాకుండా, సమర్థుడైన రాజనీతి నిపుణుడిగా దర్శనమిస్తాడు. అయోధ్యాకాండంలో శ్రీరాముడు భరతునితో చేసిన సంభాషణలో వెలువడిన కుశలప్రశ్నలు, అవసరమైన చోట లక్ష్మణునితో చెప్పిన రాజ లక్షణాలు, పరిపాలనలో పాటించవలసిన అంశాలు పరిశీలిస్తే ఒక సమగ్ర రాజధర్మ–రాజనీతిని భవిష్యత్ తరాలకు అందించిన రాజ నీతిజ్ఞుడుగా కనిపిస్తాడనడంలో ఎటువంటి సందేహంలేదు. ఈ పరిశోధనా వ్యాసం ఆ ధర్మాధిష్ఠిత పాలన, న్యాయపాలన, పరిపాలనా నైతికత, ఆర్థిక క్రమశిక్షణ, ప్రజాసంక్షేమం వంటి అంశాలను విశ్లేషిస్తూ, అవి ఆధునిక ప్రజాస్వామ్య పాలనకు ఎంతవరకు అన్వయించగలవో పరిశీలిస్తుంది.భారతీయ రాజకీయ ఆలోచనల వికాసంలో ఇతిహాసాలు విశేష పాత్ర పోషించాయి. వేదాలు, ధర్మశాస్త్రాలు, అర్థశాస్త్రంతో పాటు రామాయణం కూడా ఒక నైతిక–రాజకీయ గ్రంథంగా పరిగణించవచ్చు. రామాయణంలో రాజు వ్యక్తిగత ప్రయోజనాలను కాకుండా ప్రజాహితాన్ని ప్రధానంగా భావించాలనే భావనస్పష్టంగాప్రతిఫలిస్తుంది..రామాయణంలో రాజుకు ఉండదగిన లక్షణములు రాజార్హతలు చెబుతూ

''దమ: శమ:క్షమా ధర్మో ధృతి సత్య పరాక్రమ:
పార్థివానాం గుణా: రాజన్ దండాశ్చప్యపకారిషు"||
"సామం దానం క్షమా ధర్మ:సత్యం ధృతి పరాక్రమౌ
పార్థివానాం గుణా రాజన్ దండశ్చాప్యపకారిషు"||

ఇంద్రియజయము, చిత్తశాంతి, ఓరిమి, ధర్మమూ, ధైర్యము, సాంత్వనము,దానం, సత్యము, పరాక్రమము, అపరాధులను శిక్షించుట మొదలగునవి రాజగుణములుగా పేర్కొనబడినవి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"కచ్చిత్తే ధర్మనిత్యస్య కార్యేషు న వ్యతిక్రమః"

భరతా! నీవు ఎల్లప్పుడూ ధర్మాన్నే ఆధారంగా చేసుకొని రాజ్యకార్యాలు నిర్వర్తిస్తున్నావా?అని అడిగిన దానిని బట్టి చూస్తే రాజ్యపాలనకు ధర్మమే మూలమని తెలుస్తుంది ధర్మం అంటే మతం కాదు – న్యాయం, నైతికత, బాధ్యతల సమాహారం. రాజు చట్టానికి అతీతుడు కాదు. అదే నేటి రాజ్యాంగ పాలనలో Rule of Law భావన. అంటే ప్రభుత్వాధికారులు చట్టానికి లోబడి మాత్రమే పని చెయ్యాలి. నేటి పాలనలో చట్టాలున్నాయి కాని అధికారులు ఆచట్టాలను చుట్టాలుగా చేసుకొని పాలన సాగించడం జరుగుతుంది . అందుకే ధర్మ బద్ధమైన పాలన కనుచూపుమేరలో కనిపించడంలేదు.

అదేవిధంగా లక్ష్మణుడికి రాజ ధర్మాలను గురించి చెబుతూ రాముడు

"క్రోధోహి శత్రు: పరమో నృణాం సదా
క్షమా పరం భూషణమాహురార్యా:"

రాజుకు కోపము పరమ శత్రువు. క్షమ రాజుకు అలంకారము. అంటే కోపంలో రాజు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. అంటే నాయకుడు తన భావోద్వేగాలను నియంత్రించగలిగి నపుడే సమర్థవంతమైన పాలన స్సాధ్యమవుతుంది అనేది రాముని మాట. ఈనాటి నాయకులకు ఇది అత్యవసరం. ఇప్పుడు జరుగుతున్న రాజకీయాలను పరిశీలిస్తే శాసన సభా సమావేశాలలో కూడా కోపాలను అదుపులో ఉంచుకోలేక ఎటువంటి మాటలను వాడుతున్నారో మనకు తెలుసు. ఏ భావోద్వేగాన్ని నియత్రించుకోలేక పోవడం చేతనే మన చట్టసభల్లో ప్రజా సమస్యలు చర్చించాల్సిన సమయాన్ని దుర్వినియోగం చేస్తూ పాలనమీద పాలకుల మీద గౌరవాన్ని తగ్గిస్తున్నారుకదా! అందుకే రాముడు రాజుకి ఇంద్రియ నిగ్రహం ఉండాలని తెలియజేసాడు.

"కచ్చిదాత్మ సమా శ్శూరా శ్శ్రుతవంతో జితేన్ద్రియా:
కులీనస్సేంగితజ్ఞా శ్చ కృతాస్తే తాత మంత్రిణ:"

నీమంత్రులు నీతో సమానమైన పరాక్రమము కలవారు, ధీరులు, నీతిశాస్త్ర కోవిదులు, ఉత్తమ కులములో పుట్టిన వారు, చూడగానే ఇతరుల మనోభావాలు గ్రహించ గలిగినవారినే మంత్రులుగా నియమించుకున్నావు కదా! రాజు వంటరిగా పరిపాలించడు. మంత్రుల అర్హత పాలన స్థాయిని నిర్ణయిస్తుంది. మనకు సలాహాలిచ్చే మంత్రి రాజ్యక్షేమాన్ని కాంక్షించే వాడు, రాజును అనుక్షణం నీతిగా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అనుసరించేవాడు. సత్యము పలికే వాడై ఉంటే రాజు రాజ్యాన్ని, ప్రజలను కాపాడుతూ పరిపాలన చేయగలుగుతాడు. రాజు చిన్నవాడైనా మంత్రి సమర్థుడు అయితే గొప్ప అభివృద్ధిని సాధించిపెడతాడు. .వెయ్యిమంది మూర్ఖులను వదిలేసి ఒక్క విద్వాంసుడికి ఆశ్రయమివ్వు. ఎందుకంటే క్లిష్ట పరిస్థితులలో సహాయపడే వాళ్ళు ఆ విద్వాంసులు మాత్రమే. సామర్థ్యాన్ని బట్టి అర్హమైన వారిని అర్హమైన ఉద్యోగాలలో నియమిస్తున్నావుకదా! ఆ పని వాళ్ళు చేయగల సమర్థులో కాదో గమనించకుండా నియమిస్తే ఆపనులలో కోరుకున్న ఫలితాలు రావుకదా! ఈనాటి ప్రజా స్వామ్యములో క్యాబినెట్, సివిల్ సర్వీస్ ఉద్యోగాలు ఇదే సూత్రంపై ఆధారపడి పనిచెయ్యాలి.

"వ్యసనే కచ్చిదాడ్యస్య దుర్బలస్య చ రాఘవ
అర్థం విరాగా: పశ్యన్తి తవామాత్యా: బహుశ్రుతా:"

ధనవంతునికి పేదవానికి మధ్య ఏదైనా గొడవ జరిగితే ధనానికి ఆశ పడి న్యాయాన్ని అన్యాయంగా మార్చకుండా నిజాయితీగానే నీమంత్రులు ఉంటున్నారుకదా! అనడం చేత మంత్రులకూ ఉండాల్సిన నిష్పక్షపాత వైఖరి సూచించబడుతుంది.

ఈనాడు మంత్రులు వాటాలకు ఆశ పడకుండా పేదవాడికైనా నిస్వార్థంగా అండగా నిలబడి రక్షించ గలగాలి. అపుడే నేటి వ్యవస్థలోని ముఖ్యమంత్రికి గాని, ప్రధానమంత్రికి గాని మంచిపేరు తేగలరు. వారే నియమించిన మంత్రులు ధనానికి ఆశ పడితే ప్రభుత్వాలే అపనిందలపాలై కూలిపోయే పరిస్థితులు వస్తాయి.

రాజులు అధికారులను నియమిచడంలో బాధ్యతలను అప్పగించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు ప్రజా సేవకులమని గుర్తుపెట్టుకొని రాజుకు అన్నివిషయాలలో చేదోడు వాదోడుగా ఉండాలి. రాజు ఏవైనా చెడుపనులు చేస్తున్నపుడు వాటిని ఆపడానికి ప్రయత్నించాలి మంత్రులు రాజుకు హితాన్ని చెప్పవలసిన సమయములో చెప్పకపోవడం చేతనే రావణుడు నాశనమవడానికి కారణము అంటూ కుంభకర్ణుడు

"యుద్ధే కాపురుషైర్నిత్యం భవద్భి: ప్రియవాదిభి:
రాజాన మనుగచ్ఛాద్భి: కృత్య మేతద్ధి సాధితం||"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

యుద్ధమంటే భయపడే మీరు రాజుకు హితాన్ని చెప్పవలిసినపుడు సీతాపహరణం తప్పు అని చెప్పకుండా రాజుకు నచ్చినట్లు మాట్లాడినారు. రాజు చెయ్యకూడని పని చేస్తున్నపుడు వారించక పోతే మీరు శత్రువుల కిందే లెక్క అంటాడు.ఇది ఇప్పటి సలహాదారులకు చెందుతుంది.

"గృహీతచ్చైవ పృష్ట స్స కాలే ద్రుష్టస్సకారణ:

కచ్చిన్నముచ్యతే చోరా: ధన లోభాత్ నరార్షభా"||

సరైన కారణం ఉంటేనే, సరైన కాలంలోనే శిక్షించు చున్నావు కదా! నీరక్షక భటులు ధనము మీది ఆశ తో దొంగలను వదలి వేయుట లేదుకదా అంటే అవినీతికి అసలు చోటుండ కూడదు అనేది రాముని అభిప్రాయము. నేటి పాలనలో పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థలు ఈవిషయాలను బాగా మననం చేసుకోవాలి. శిక్ష ఖరారు చేయడం ఆలస్యం అవుతుంది అంటే అన్యాయమే జరుగుతుంది అని రామాయణార్థం "అన్యాయో న కృత: కశ్చిత్ దుర్బలో నావమానిత"

బలహీనవర్గాల రక్షణ రాజధర్మానికి ప్రధాన పరీక్ష ఇది నేటి రాజ్యాంగంలోని **Social Justice, Human Rights** భావనలకు అన్వయిస్తుంది.

ఇప్పుడు తప్పుచేసినవారు పైకోర్టు ఆపై కోర్టు అంటూ కేసులువేస్తూ బెయిల్స్ పొందుతూ కొన్ని సంవత్సరాలవరకు వీలైతే జీవితకాలము శిక్షలనుంచి తప్పించుకుంటున్నారు. అధికారంలో ఉన్నవాడైనా, ధనికుడైనా, పేదవాడైనా తగిన సమయములో తగిన న్యాయం చెయ్యగలగాలి అంటే తప్పు చేసినవాడు ఎంతటి వాడైన శిక్ష అనుభవించి తీరాలి అనేది రామాయణ నీతి. న్యాయం లేని పరిపాలన ఎక్కువ కాలము నిలబడదు అనేది ఈమాటలభావము న్యాయం ఆలస్యమైతే అన్యాయమే జరుగుతుంది అన్న సిద్ధాంతానికి రామాయణమే మూలం.

శ్రీరాముడు గుహునితో రాజ్యాన్ని రక్షించుకోవడం చాలా కష్టమంటూ చతురంగ బలాలు, ధనాగారము, దుర్గముల విషయములలో జాగ్రత్తగా వ్యవహరించాలి అని చెబుతాడు. దీనిని బట్టి కోశ రక్షణ రాజ్య రక్షణకు అత్యంత ఆవశ్యకము అని తెలుస్తుంది. రాజ్య రక్షణకు ధనము అత్యావశ్యకము. అదే అర్థము. మనుష్యుల జీవితానికి మూలం అర్థమే. 'ధనం మూలం ఇదం జగత్' కదా! అటువంటి అర్థాన్ని సంపాదించు ఉపాయములను గురించి తెలియజేసే శాస్త్ర మె కౌటిల్యుని అర్థ శాస్త్రము. అంతే గాక ధర్మార్థ కామములలో అర్థం ఒక్కటే ప్రధాన మైనది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రాజ్యానికి ఉన్న అతిపెద్ద ఆదాయ మార్గము పన్నులు. రాజు భూమికి అద్దెలు వసూలు చేయడు కాని దాని రక్షణ కొరకు పన్నులు విదిస్తాడు.

"బలిషడ్భాగముద్ధృత్య నృపస్యారక్షత: ప్రజా:

అధర్మో యో2స్య సో2స్యాస్తు యస్యార్యో2నుమతే గత:||"

రామాయణ కాలమున ప్రజలు పంటలో ఆరవ భాగాన్ని పన్నుగా చెల్లించే పద్ధతి అమలులో ఉన్నట్లు తెలియుచున్నది.

"కచ్చిత్వాం నావజానంతి యాజకా: పతితం యథా

ఉగ్రప్రతి గ్రహీతారం కామయానా మివస్త్రియ:"

పట్టకూడని దానము పట్టీ ధనాన్ని సంపాదించి యాగము చెయ్యాలనుకున్న పతితుని యాజకుడు అనాదరము చేయునట్లు, ఇష్టము లేకపోయినా బలాత్కారము చేసే వాడిని స్త్రీలు అవమానించినట్లుగా, బలవంతముగా పన్నులు వససూలు చేసి ధనార్జన చేయు నిన్ను ప్రజలు అవమానము చేయుటలేదు కదా? అని ప్రశ్నించిన దానిని బట్టిచుస్తే రాజు ప్రజలనుండి బలవంతముగా అంటే పరిమితికి మించి వసూలు చెయ్యడం అధికారికి మంచిదికాదు.సమతుల్య ఆర్థిక విధానం ఉండాలనేది రాముని భావన. ఈ నియమం రామాయణ కాలం నాడే కాదు ఈనాటికి కుడా ఇదే పద్ధతిని అనుసరించాలి. ఇప్పటి ప్రభుత్వాలు ఇది తప్పని సరిగా అవగాహన చేసుకోవలసిన విషయం.

అదేవిధంగా రాబడికి మించిన వ్యయము చేయరాదు. రాజు సంపదను విచ్చల విడిగా ఖర్చు పెట్టకూడదు. రాముడు భరుతుని కుశల ప్రశ్నలు అడుగుతూ

"ఆయుస్తే విపుల: కశ్చిత్ కచ్చిదల్పతరో వ్యయ:

అపాత్రేషు నాతే కోశో గచ్ఛతి రాఘవ:||"

భరతుడా నీకు రాబడి అధికంగాను వ్యయము తక్కువ గాను ఉన్నదా?నీ ధనము అధికముగా అపాత్రులకు, నట విటా గాయకాదులకు చెందుటలేదు కదా. రాజే కాదు కుటుంబంలో కూడా ఆదాయానికి మించి ఖర్చులు చేస్తే అప్పులపాలై అవమానాలు పొందుతూ చివరికి ఆత్మహత్యలకు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పాల్పడుతున్నారు. ఆదాయములో నాలుగవ వంతుమాత్రమే ఖర్చుపెట్టాలి. తప్పని సరి పరిస్థితి వస్తే సగభాగము ఖర్చుపెట్టాలి.

ఈనాడు మనప్రభుత్వాలను పరిశీలిస్తే ఉచితాల పేరిట ధనాన్నిఆదాయానికి మించి విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ, ఎప్పటికప్పుడు అభివృద్ధి పేరిట అప్పులు చేస్తూ ప్రజలను అప్పుల ఊబిలోకి తోస్తున్నారు. దేశాభివృద్ధి అనేది కుంటు బడి పోతుంది. మిగిలిన దేశాలకంటే మనం వెనకబడి పోవడం జరుగుతుంది. తరువాతి తరాలవారికి అప్పులు తప్ప ఆదాయమేమి ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము

తృప్తికలవాడిని, ధైర్యవంతుణ్ణి, నిజాయతీపరుణ్ణి, రాజభక్తి గలవాణ్ని సేనాధిపతిగా నిర్ణయించుకున్నావు గదా? బలవంతులు, పూర్వం ఎన్నో విజయాలు సాధించినవాళ్ళు, శూరులు అయిన వాళ్ళను సత్కరించి గౌరవిస్తున్నావు గదా? సైన్యానికి తగినన్ని ఆహారపదార్థాలు, తగినంత జీతాలు సరైన సమయంలో అందిస్తున్నావు గదా?

సైన్యంలో పనిచేసేవాడికి దేశభక్తి ఉండాలి. దేశంకోసం ప్రాణత్యాగం చెయ్యడానికి కూడా వెనుకాడని వాళ్ళనే నియమించుకోవాలి. అదేవిధంగారామాయణ కాలంలోనేకాడు ప్రభుత్వం ఈనాడైనా ఎటువంటి రాజకీయాలకు తావీయకుండా సైనికులకు కావాల్సిన ఏర్పాట్లు చెయ్యగలగాలి. అప్పుడే వారు ధైర్యంగా దేశాన్ని కాపాడే పని చెయ్య గలుగుతారు.

స్వదేశంలో పుట్టిన వాడిని, విషయాలన్నీ బాగా తెలిసిన వాడిని, సామర్థ్యాన్ని బట్టి సేవకులను ఆయాకార్యాలకు సమర్థత, సమయస్ఫూర్తి ఉన్నవాడిని, యథార్థమే మాట్లాడేవాడిని దూతగా నియమిస్తున్నావు గదా?

రాజ్యపాలనకు సమాచార వ్యవస్థ చాలా ముఖ్యం. రాజులను చార చక్షులు అంటాము కదా! గూఢచారుల మీద ఆధారపడి రాజ నిర్ణయాలు ఉంటాయి. అందుకే నిజాయితీ, సత్య నిష్ఠ కలిగినవారినే గూడాచారులు నియమించుకోవాలి. ఇది ఇప్పటి ఇంటిలిజెన్సు ఏజన్సీలు సరిగా పనిచేస్తేనే అధికారంలో ఉన్న వాడు నిష్పక్షపాతంగా న్యాయం చేయ్యగలుగుతాడు.

రాముడు ఉపదేశించిన రాజనీతి విశేషాలు కాలాన్ని దాటి నిలిచిన పాలనా సూత్రాలు. ఇవి ధర్మాధిష్ఠిత పాలన, నైతిక నాయకత్వం, ప్రజాసంక్షేమం, అధికార వినియోగంలో సంయమనం వంటి విలువలను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రతిపాదిస్తాయి. అందువల్ల రామాయణం ఒక ఇతిహాసమే కాకుండా, భారతీయ రాజకీయ ఆలోచనలకు మార్గదర్శక గ్రంథంగా నిలుస్తుంది.

ఈ సూత్రాలు నేటి ప్రజాస్వామ్య పాలనలో ఎదురవుతున్న నైతిక, పరిపాలనా సంక్షోభాలకు సమగ్ర పరిష్కార మార్గాలను సూచిస్తాయి.

అందుకే రామాయణం ఒక ఇతిహాసమే కాకుండా, భారతీయ రాజనీతి శాస్త్రానికి పునాది. నేటి పాలకులు కూడా ఈ కుశలప్రశ్నలను ఆత్మపరిశీలనగా స్వీకరిస్తే, నిజమైన రామరాజ్యం సాకారమవుతుంది.

ఆధార గ్రంధాలు:

1. **వాల్మీకి రామాయణం- అరణ్యకాండ, యుద్ధకాండ**
2. **కౌటిల్యుని అర్థశాస్త్రం**
3. **రామాయణం-రాజనీతి**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు రామాయణం- శబరి పాత్ర చిత్రణ

డా. నూనావత్ రాంబాబు, సీనియర్ ప్రాజెక్టు ఫెలో.

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు

పరిచయం : రామాయణంలో ప్రతి పాత్ర ఒక ధర్మానికో లేక సత్యానికో లేదా ఒక భక్తి తత్త్వానికో ప్రతీకాత్మకంగా మలచబడింది. పరిశీలనాలోచనాలతో పరికిస్తే రామాయణంలోని ప్రతి చిన్న పాత్రలో కూడా ఒక గొప్ప తత్త్వం దర్శితమౌతుంది.

శబరి పాత్ర ఇతివృత్తం : రామలక్ష్మణులు కబంధున్ని వధించి అతని కాయాన్ని దహిస్తారు. అతడు పొగలేని నిప్పుల పైకి లేచి నిర్మల పీతాంబరాలు ధరించి అంబర వీధిలో హంస యుక్త విమానంలో దశదిశలు తన తేజస్సుతో వెలుగిస్తూ సీతను పొందే మార్గం రామునికి తెలియజేస్తూ సుగ్రీవునితో స్నేహం చేయమని చెబుతాడు. సుగ్రీవుని ఉనికికి దారి తెలియచేస్తూ మతంగ మహాముని మహత్యాన్ని వివరిస్తూ మతంగా శ్రమ వర్ణన చేసే సందర్భంలో శబరిని గురించి ఇలా పేర్కొంటాడు.

'శ్లో॥ తేషా మద్యాపి తత్రైవ దృశ్యతే పరిచారిణీ
శ్రమణీ శబరి నామ కాకుత్స్థ చిరజీవినీ
త్వాంతు ధర్మేస్థితా నిత్యం సర్వభూత నమస్కృతమ్
దృష్ట్వా దేవోపమం రామ స్వర్గలోక గమిష్యతి'...వాల్మీకి రామాయణంలో అరణ్యకాండ – సర్గ 73, శ్లో-25)

అంటూ కబంధుడు రామునికి శబరిని గురించి తెలియచేస్తాడు. "మహర్షులకు పరిచారిణి అయిన శబరి చిరంజీవిగా పంపా తీరంలోగల ఆశ్రమంలో ఉంది. ఆమె నిన్ను చూసి స్వర్గానికి వెడుతుంది. అని చెప్పడంలో శబరి సన్యాసిని అయి గురుశుశ్రూష చేసింది. అయినా ఆమెకు ముక్తి కలుగలేదు. నీ దర్శనాంతరమే ఆమెకు మోక్ష ప్రాప్తి కలుగుతుంది. నీ దర్శనార్థమే ఆమె జీవించి ఉంది అనే భావం వ్యంజింపచేశాడు వాల్మీకి. కావ్య నాయకుడైన శ్రీరాముడు ముక్తి ప్రదాత అనే భావం , అటు తర్వాత శబరి ఇతివృత్తం రామాయణంలో అరణ్యకాండ చెప్పబడి ఉంది.

రామలక్ష్మణులు కబంధుడు చెప్పిన గుర్తులను అనుసరిస్తూ పడమటి దిక్కుగా 'వెళ్ళి అక్కడ గల పర్వతం మీద ఆ రాత్రి విశ్రమిస్తారు. ప్రాతఃకాలాననే పంపా సరస్సు యొక్క పడమటి తీరాన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రమ్యమైన శబరి ఆశ్రమాన్ని చూస్తారు. మనోహరమైన ఆ ఆశ్రమాన్ని వీక్షిస్తూ శబరి సమీపానికి వెళ్ళారు. సిద్ధమైన యోగాభ్యాసం గల శబరి వారిని చూసి అంజలి చేసి, పాదాభివందనం ఆచరించి, శాస్త్రోక్త విధిని వారికి పాద్యం, ఆచమనీయం, ఆతిథ్యం మొదలైన సర్వవిధ ఉపచారాలు చేస్తుంది.

తర్వాత రాముడు శబరిని ఇలా ప్రశ్నించాడు. ఉగ్రమైన తపస్సు కల శబరీ నీ తపస్సుకు విఘ్నాలుగా ఉండే కామాధులను జయించావా? నీ తపస్సు వృద్ధి అగుతోందా తపస్సే ధనంగా గల శబరీ కోపాన్ని జయించావా? ఆహారాన్ని నిగ్రహించావా? మీ వ్రతాలన్నీ ఫలించాయా? నీ మనస్సు సుఖంగా ఉందా? చారు భాషిణీ నీ గురుపూజ సఫలమైందా? అని ఆమెను ప్రశ్నిస్తాడు రాముడు. తపస్వినీ, తపస్సిద్ధి కలిగినదీ సిద్ధులకు సమ్మతమయిన వర్తనం కలది, వృద్ధురాలు అయిన శబరి ఇలా సమాధానం చెప్పింది. రామా నీ దర్శనం వలన నా తపస్సు ఇపుడే పరిపక్వమయింది. ఇపుడే ఫలించింది. పురుష శ్రేష్ఠుడువైన ఓ రామా! సాక్షాద్విష్ణువగు నిన్ను నేను పూజించి నందు వల్లా నా జన్మ సఫలమయింది. నీ నిర్హేతుక కటాక్షం వల్ల పరిశుద్ధురాలను అయినాను. ఓ శత్రు సంహారకా ఆచార్యనుగ్రహంతో కూడిన నీయనుగ్రహంచే పునరావృత్తి లేని పరమపదాన్ని పొందుతాను. అని చెప్పి రామా నీవు చిత్రకూటంలో ఉండగా నేను శుశ్రూష చేస్తూ ఉండిన ఆచార్యులు దివ్య విమానం ఎక్కి దివ్య లోకానికి పోయారు. త్రికాల వేదులైన వారు భగవత్ ప్రాప్తికి ఉపాయంగా ఉండు యోగసిద్ధి లేకపోయిననూ ఆచార్యుని అనుగ్రహంచేత కలిగే భగవదనుగ్రహం వల్ల మోక్షాన్ని పొందవచ్చు అని తెలిసిన వారైన ఆ మహర్షులు ఓ శబరీ అత్యంత పరిశుద్ధంగా ఉండు ఈ ఆశ్రమానికి శ్రీరాముడు వస్తాడు. లక్ష్మణునితో అతిథిగా వచ్చే రామునికి నీవు ఆతిథ్యం ఇచ్చి సత్కరించు ఆతని దర్శన మాత్రం చేతనే ఆశ రహితమయిందీ, శ్రేష్ఠమయిందీ అయిన పరమ పదం నీవు పొందుతావు. అని నాకు చెప్పారు.

ఓ పురుషోత్తమా! నేను పంపా సరస్సు తీరంలో ఉండు వనంలో గల ఫలాలను నీకు గాను సంపాదించి ఉంచాను. అంటుంది శబరి. ధర్మాత్ముడైన రాముడు సదా జ్ఞానం చేత బహిష్కృతం కాని హృదయం గల ఆమెను చూసి శబరీ! మేము కబంధుని వలన మతంగాశ్రమ మహత్వాన్ని మతంగ మహర్షి మహిమను విన్నాము. నీవు చూపితే ఆశ్రమ సీమను చూడ కోరుచున్నాము. అనగా శబరి వారికి మతంగాశ్రమాన్ని చూపెట్టింది. గురువు గొప్పతనాన్ని ప్రతిబింబించే గురుతులను చూపింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మతంగ మహర్షి ప్రభావం వల్ల అక్కడికి వచ్చి చేరి ఉన్న సప్త సాగరాలనూ, దిక్కులకు వెలుగులు వెదచల్లే పూజా వేదికను, పూజ కోసం ఉపయోగించిన పూలు వాడని వైనాన్ని, తడి ఆరని నార వస్త్రాలను వారికి చూపెట్టి ఆచార్యుని ఔన్నత్యాన్ని వర్ణించి చెప్పింది. ఇంక నేను నా గురువుల సన్నిధికి పోగోరుచున్నాను అంది.

లక్ష్మణ సహితుడైన రాముడు ధర్మ యుక్తాలయిన శబరి మాటలు విన్నాడు. ఆశ్చర్యంగా ఉందన్నాడు. ఎంతో ఆనందించాడు, సంశ్రితవ్రత అయిన శబరిని చూసి నీవు నన్ను భక్తితో పూజించావు. నీవు కోరిన లోకాలకు సుఖంగా వెళ్ళు అన్నాడు". రాముడు అట్లనగానే తన జీర్ణ దేహాన్ని రామానుజ్ఞతో అగ్నిలో హోమం చేసింది. దివ్యమైన ఆభరణాలు, పూల హారాలు ధరించి, మంచి గంధాన్ని పూసుకొని, దివ్యంబరాలు ధరించి మెరుపులా ఆ ప్రాంతాన్ని ప్రకాశింపచేస్తూ అందమైన రూపం కలిగిందై మహర్షులు యే పుణ్య లోకానికి పోయారు ఆ పుణ్య లోకానికి వెళ్ళింది. ఇది వాల్మీకి రామాయణంలో కనిపించే వృత్తాంతం.

కథాగతిలో శబరి పాత్ర ప్రాముఖ్యాన్ని అనుశీలన : రామాయణ కావ్యంలో నాయకుడు రాముడు. అతడు సీతా వియోగ దుఃఖం అనుభవిస్తున్న సందర్భంలో నాయిక కోసం అన్వేషించే సమయంలో శబరి పాత్రను ప్రవేశపెట్టారు వాల్మీకి. కావ్య నాయకుడైన రామునికి శబరి ఆతిథ్యం ఇచ్చినందువల్ల మతంగాశ్రమ సందర్శనం వల్ల, సీతా వియోగ దుఃఖం తాత్కాలికంగా ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఇదీ కావ్య నాయకుని కార్య సాధనలో ఉప పాత్ర అయిన శబరి ఉప కరించిన తీరు. ఇక్కడ ప్రకరి అనే అర్థప్రకృతికి శబరి వృత్తాంతాన్ని అన్వయించవచ్చు. ప్రకరి అర్థ ప్రకృతులలో ఒకటి.

అర్థ ప్రకృతులను దశరూపక కర్త :

శ్లో॥ బీజ బిందు పతాకాఖ్య ప్రకరీ కార్యలక్షణాః

అర్థ ప్రకృతయః పంచ పతాః పరికీర్తితాః **.....(దశరూపకసారము, పుట-21,ఆంధ్ర సారస్వతపరిషత్తు, ద్వితీయ ముద్రణ, హైదరాబాద్-1996.)** అని పేర్కొన్నాడు. కథను విస్తరింప చేసే దృష్టితో ఈ అర్థ ప్రక్రుతులు కావ్యంలో ప్రయోగింపబడుతుతాయి.

పంచవిధ అర్థ ప్రకృతులలో ప్రకరి నాల్గవది : అర్థ ప్రకృతుల లక్షణాలు -

1. బీజము- కథకు మూలభూతమైన ఘటనను సూచించుట.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

2. బిందువు - బీజ రూపమైన ఘటనమును పెంచుట.

3. పతాక - కథా మధ్యంలో వచ్చే ఉప కథ.

4. ప్రకరి- ప్రాసంగికంగా వచ్చిన చిన్న కథ

5. కార్యము - కథా పరిణామము అనగా ఫలము.

వాల్మీకి రామాయణంలో శబరి పాత్ర ప్రాసంగికంగా వచ్చిన చిన్న కథ. కబంధుని ప్రసంగంలో శబరి ప్రస్తావింపబడుతుంది. రాముడు శబరి ఆశ్రమాన్ని దర్శించడం శబరి ఆతిథ్యం ఇవ్వడం శబరికి మోక్షప్రాప్తి కలిగించడం అనే విషయాన్ని ఉప కథగా స్వీకరించి పతాక అని చెప్పడానికి వీలు లేదు. ఇది ప్రాసంగికంగా వచ్చిన చిన్న కథ మాత్రమే కనుక దీనిని ప్రకరి అనే పేర్కోవాలి.

అవస్థా పంచకంలో శబరి వృత్తాంతం నియతాప్తి అనే లక్షణానికి లక్ష్యంగా ఉంది. అవస్థా పంచకం-

శ్లో॥ అవస్థాః పంచ కార్యస్య ప్రారబ్ధస్య ఫలార్థిభిః

ఆరంభ,యత్న ప్రాప్త్యాశానియతాప్తి ఫలగామః **....(దశరూపకసారము, పుట-22,ఆంధ్ర సారస్వతపరిషత్తు, ద్వితీయ ముద్రణ, హైదరాబాద్-1996.)**

నాయకుని కార్యసాధనలో వస్తువునందు ఐదు స్థితులు ఉంటాయి. వీటికే అవస్థా పంచకం అని పేరు.

1. ఆరంభము - ముఖ్య కార్యసాధనంలో నాయకాదులకు కలిగే ఔత్సుక్యం

2. యత్నము ఆటంకాలు కలుగుతుంటే వాటిని నివారించుకొంటూ కార్యసాధనకు నాయకులు చేసే ప్రయత్నం.

3. ప్రాప్త్యాశ-సాధనోపాయాలు ఆటంకాలు రెండూ ఉంటాయి. ఫలప్రాప్తి సంభవిస్తుందన్న ఆశ కలుగుతుంది.

4. నియతాప్తి- ఆటంకాలు నివారింపబడి ఫలప్రాప్తి నిశ్చయంగా కలుగుతుందని విశ్వాసం.

5. ఫలాగమము - ఉద్దేశించిన ఫలం సమగ్రంగా ప్రాప్తించడం.

ఈ ఐదు అవస్థా భేదాలలో నియతాప్తి అని అవస్థా భేదానికి శబరి పాత్ర ఉదాహరణంగా ఉంది.

రాముడు సీతాన్వేషణలో కలిగిన ఆటంకాలను తొలగించుకొని అనగా కబంధ బంధనుండి విముక్తుడై అతనికి ముక్తి కలగజేసి అతని ద్వారా సుగ్రీవుడు తన కార్యసాధనలో సహాయ భూతుడు కాగలడని తెలుసికొని అతని వద్దకు వెళ్లే మార్గంలో శబరి ఆశ్రమాన్ని చూస్తాడు. మనో క్లేశోప శమనం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పొందుతాడు. కనుక ఇక్కడ నాయకునికి ఫలప్రాప్తి నిశ్చయంగా కలుగుతుందనే భావాన్ని సుచ్యార్థ సూచకంగా ధ్వనింప చేయబడింది. అందువల్ల నియతాప్తి అనే అవస్థా భేదానికి దీనిని ఉదహరించవచ్చు. సంధి పంచకంలో శబరి వృత్తాంతం అవమర్శ సంధికి ఉదాహరణంగా చెప్పవచ్చు. ఐదు అర్థ ప్రకృతులు, ఐదు అవస్థలు క్రమంగా చేరితే వస్తువులో ముఖ, ప్రతి ముఖ, గర్భ, అవమర్శ,ఉప సంహృతి(నిర్వాహణ సంధి) అనే పంచ సంధులు ఏర్పడతాయి.

1. ముఖ సంధి - కథ బీజరూపంలో ఉంటుంది. నాయకుడు తన కార్యాన్ని ఆరంభిస్తాడు.

2. ప్రతిముఖ సంధి- దీనిలో కథ కొంత పెరుగుతుంది. నాయకుడు కార్యసాధనకు యత్నిస్తాడు.

3. గర్భ సంధి- దీనిలో కార్యఫలం ప్రాప్తించే సూచన కనబడుతుంది.

4. అవమర్శ సంధి – ఇందులో కథ గర్భసంధి కంటే కొంత ముందుకు సాగుతుంది. నాయకుడు కోప, వ్యసన వినోభానాదుల నుండి కొంత తేరుకొని నిలబడతాడు.

5. నిర్వాహణ సంధి - దీనిలో ఇంతవరకు నానా ముఖాలుగా ఉన్నా కార్యమంతా ఏకముఖమై ముగుస్తుంది. నాయకుడు ఉద్దిష్ట కార్య ఫలాన్ని పొందుతాడు.

పై పంచ సంధులలో శబరి వృత్తాంతం అవమర్శ సంధికి లక్ష్యంగా ఉంది. శబరి ఆశ్రమంలో కావ్య నాయకుడైన రాముడు సీతా వియోగ దుఃఖోపశమనాన్ని పొందుతాడు. కొంత శాంత చిత్తుడవుతాడు. కథ కొంత ముందుకు సాగుతుంది. కనుక కథా గతిలో శబరి పాత్ర అవమర్శ సంధికి ఉదాహరణగా పేర్కొనవచ్చు.

సీతను రావణాసురుడు అపహరించిన తరువాత దుఃఖ మగ్న మానసంతో దగ్ధ హృదయం కలవాడై విపినంలో విలపిస్తూ సంచరిస్తున్న సమయాన శబరి ఆశ్రమం చేరిన రామునికి ప్రథమంగా కొంత స్వస్థత చేకూరింది. ప్రశాంతత కలిగింది. ఇది నాయకునికి ఫల ప్రాప్తి కలుగుతుంది అనడానికీ, ఇతివృత్తం సుఖాంతం శుభాంతం కాగలదనడానికి సుచ్యార్థ సూచ్యంగా భవిష్యర్థ సూచకంగా శబరి ఇతివృత్తం ఉందని కూడా చెప్పవచ్చు. కథా గతిలో శబరి పాత్ర సాధించిన ప్రయోజనాలలో ఇది కూడా ఒకటని పేర్కొనవచ్చు.

వాల్మీకి రామాయణ కథా గతిలో పాత్ర స్థానాన్ని కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు ఇట్లు వ్యక్తీకరించారు. "sabari remains from the stand Point of construction of the story

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

simply as a relief to Rama when he was so disappoint " **(Wiswanatha Sathya Narayana, What is Ramayana to me, page -97,Maruthi nagar, vijayawada.)** అన్న విశ్వనాథవారి మాట అర్థవంతంగా ఉంది.

ఈ ఘట్టంలో శ్రీరాముని అప్రాకృత పురుషత్వం చక్కగా వ్యంగీకరింపబడింది. అని ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారు పేర్కొన్నారు. "శబరి స్త్రీ యయ్యును బ్రహ్మచర్యము నవలంబించి యోగసాధన కావించి, గురు కృప బలంచే పరమపురుషుడైన శ్రీరాముని దర్శించి మోక్ష సామ్రాజ్యమును జూరలాడెను ఆదికవి ఈ ఘట్టమున శ్రీరాముని యప్రాకృత పురుషత్వమును చక్కగా వ్యంగ్యము చేసియున్నాడు....**(డా॥ మల్లాది గోపాల కృష్ణశర్మ, శ్రీమత్ రామాయణ వైభవం, పుట-5,ఆర్ష భారతీ ప్రకాశన్, అనంతవరం, గుంటూరు జిల్లా- 1971)**

"రామాయణ కావ్య నాయకుడైన శ్రీరాముని సకల సద్గుణ సంపన్నునిగా, ఆదర్శ మానవునిగా, ధర్మ ప్రతిష్ఠాపన ధర్మరక్షణ ధర్మాచరణ దీక్షా పరతంత్రునిగా, శరణాగత వత్సలునిగా, పరాక్రమంలో విష్ణు సమానునిగా, చంద్రునివలె ఆహ్లాదకరమగు దర్శనం ఇచ్చే వానిగా, కోపం వస్తే ప్రళయాగ్ని సమానునిగా సహిష్ణుతలో సర్వం సహాస మునిగా చిత్రించుట వాల్మీకి యొక్క ప్రధాన ఉద్దేశం.

ఈ గుణాల కనుగుణంగానే సర్వత్ర శ్రీరాముని వర్తనాదులను అనువర్తింప చేశాడు వాల్మీకి. కానీ శ్రీరాముడు భగవంతుడు అని ధ్వని గర్భితంగా చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి.

ఆధ్యాత్మ రామాయణాదులు శ్రీరాముని భగవంతునిగా వాచ్యంగా పేర్కొన్నాయి. వాల్మీకి వాచ్యంగా శ్రీరాముని భగవంతుడని పేర్కొన్న సందర్భాలు చాలా తక్కువ. అహల్య, కబంధ, శబరి మొదలైన వారికి దివ్య పద ప్రాప్తి కలగజేసిన సందర్భాలలో మాత్రమే వాల్మీకి శ్రీరామున్ని అప్రాకృత పురుషునిగా ధ్వనింప చేశాడు.

శబరి స్త్రీ, అందులో సేవాభావం కలిగినట్టిది. అయినా నియమమైన వ్రతాచరణ, ధర్మాచరణాదులు కలిగినట్టిది. తన దర్శనార్థం నిరీక్షిస్తున్నట్టిది. తననే శరణాగతి పొందినట్టిది అటువంటి శబరి ఆతిథ్యం అతి ప్రేమతో స్వీకరించి ఆమెకు దివ్యత్వం ప్రసాదించడం వలన కథా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నాయకుడైన శ్రీరాముని శరణాగత వత్సలత గుణాన్ని ఉన్నతం చేయడం శబరి పాత్ర వలన వాల్మీకి సాధించిన పరమ ప్రయోజనాలలో ఒకటిగా పేర్కొనవచ్చు.

ఒక కవి తన కావ్యంలో ఒక పాత్రను సృజించేటప్పుడు ఆ పాత్ర ద్వారా ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించే సృష్టిస్తాడు. రసపోషణకు ఉపకరించేది గానో, కావ్య శరీరానికి అంగమై పరిపుష్టి నొందేందుకో, ఒక ఆభరణమై ప్రకటించేందుకో, సందేశానికి సంకేతంగానో, ఒక ధ్వనిని వినిపించడానికో, ఒక అనుభూతికి ప్రతీకగానో ధర్మానికి మార్గదర్శకంగానో, తాను అన్వేషించి దర్శించిన సత్యానికి అక్షరరూపం కలిగించడానికో హృదయంబుధిని మథించి మథించి సాధించిన సుధను సహృదయులు ముందుంచడానికో తన కావ్యంలో శబరి పాత్ర సృష్టిరు.

ఉపయుక్త గ్రంథ సూచికలు :

1. గోపాలాచార్య -శబరి, శ్రీ మదభయ వేదాంతచార్య పీఠము ట్రస్టు; నడిగడ్డపాళెం, చుండూరు-1981.
2. బుచ్చిసుందర రామమూర్తి, శబరి(కావ్యము)శ్రీసత్యన్నారాయనాంబుక్ డిపో,రాజమండ్రి 1951.
3. రామానుజాచార్యులు,గుదిమెళ్ళ;శబరి(కావ్యం)శ్రీవాసుదాసాశ్రమము,నడిగడ్డపాళెం,పంచమ, 1977.
4. రాంబాబు నూనావత్. రామాయణంలో శబరి భక్తి తత్వము, ప్రచురణ.రోషన్పబ్లికేషన్ విశాఖపట్నం 2017.
5. శేషాచార్యులు, గట్టుపల్లి;వాల్మీకి రామాయణము,అరణ్య కాండము, శశిలేఖా ముద్రాక్షరశాల, 1918.
6. శ్రీనివాస సోదరులు; శబరి ఖండకావ్యము, వేంకటరామా ప్రెస్ వేలూరు-1943.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రామాయణంలో మానవతా విలువలు

పి. యామిని అమ్మాజీ

డి.ఎస్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలు

ఉపోద్ఘాతము-రామాయణము-గొప్పదనము :

"కూజంతమ్ రామరామేతి మధురం మధురాక్షరం
ఆరుహ్యకవితా శాఖాం వందే వాల్మీకి కోకిలం
కావ్యం రామాయణం సీతాయాశ్చరితం మహత్
పౌలస్త్య పథమిత్యేవ చకార చరిత వ్రతః"

రామాయణం మూర్తీభవించిన ధర్మ స్వరూపుడైన రాముని చరిత. "రామో విగ్రహవాన్ ధర్మః" ధర్మము మూర్తీభవిస్తే రాముడే ! అందుకే రామ నామము సకల పాప హరము, మోక్ష ప్రదమని పెద్దలు చెబుతారు.
"రమంతే సర్వేజనాః గుణైత ఇతి రామః" 'తన సద్గుణముల చేత అందరినీ సంతోషింపజేసేవాడు) నాటికి, నేటికీ ఏనాటికీ ధర్మమూర్తి అయిన రాముని ధర్మపత్ని సీత. వీరి చరిత్ర మానవులందరకు ఆదర్శం. ధర్మం కోసం ధర్మ బద్ధంగా జరిగిన రావణ వధ, జన్మరీత్యా బ్రాహ్మణుడు అయినప్పటికీ, స్వభావరీత్యా రాక్షసుడు. (రజో గుణ ప్రధానుడు), లోక కంటకుడు అయిన రావణ వధ రాక్షసత్వం మీద మానవత్వం గెలుపుకు సాక్ష్యం. తండ్రీ కొడుకుల బంధానికి, భార్య భర్తల బంధానికి, అన్నదమ్ముల బంధానికి, యజమాని-సేవకుల బంధానికీ, మిత్ర బంధానికి, రాజు-ప్రజల మధ్య బంధానికి ఆదర్శం రామాయణం.

మానత్వం - నిర్వచనం :-

"మనిషి తనమే మానవత్వం" తన ఆలోచనల వలన కానీ, మాటల చేతగానీ, క్రియా చేతగానీ, స్వభావం చేత గానీ, మానవాళికి చెడు చేయక మంచి చేయడమే మానవత్వం.

లక్షణాలు :

- కరుణ
- ప్రేమ (బంధం)
- దయ
- అహింస
- ఆదర్శవంతమైన జీవితం
- మానవ విలువలకు ప్రాధాన్యత

పై లక్షణాలే కాక, రామాయణంలో వీని అన్నింటి కంటే గొప్పదైన "త్యాగము" ప్రతిష్టించబడినది. ఎదుటి వారి సుఖము కొరకు తన సుఖము త్యాగము చేసిన పుణ్యమూర్తి రాముడు. ధర్మంలోనే కాదు త్యాగం లోనూ పాలుపంచుకుని, కష్టాలకు మారు పేరుగా నిలిచినా, నారీ శిరోమణిగా పేరుగాంచినది సీతా సాధ్వి. వీరి చరితముతోనే సాహిత్యంలో మానవతా పరిమళాలు గుభాళించడం మొదలు పెట్టాయి.

మానవత్వానికి తొలి లక్షణం కరుణ.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"మా నిషాద ప్రతీష్ఠాంత్వమ గమశ్శాశ్వతీత్సమాః"
యత్క్రౌంచ మిథునాదేక మవధీః కామ మోహితం"

ఓరి నిషాధుడా ! క్రీడిస్తున్న పక్షిజంటలో మగ పక్షిని నిర్దయగా వధించిన పాపానికి చిరకాలం మనశ్శాంతిని కోల్పోయి అలమటించెదవుగాక. అంటూ వాల్మీకి కరుణ శోకమై, శ్లోకమై అప్రయత్న అనుష్టప్ చంధమై, రామాయణ కావ్యానికి ఆ ాందీ బీజమయినది.

తండ్రీ కొడుకుల బంధం :-

నేటి తరములు మృగ్యమై పోతున్న తండ్రీ కొడుకుల బంధం పునరుజ్జీవం పొందాలంటే రామాయణం వినవల సిందే. తండ్రికి అసత్యవాది అన్న మాట రాకూడదని తెల్లవారితేరాజుగా పట్టాభిషిక్తుడు కావలసిన రాముడు కైక మాట ప్ర పకారం 14 ఏండ్లు వనవాసానికి బయలుదేరాడు.

అందుకే "పితృవాక్య పరిపాలకుడు"గా కీర్తించబడ్డాడు. పైగా ఆవేశపడిన లక్ష్మణుని "సర్వనాశనకరమైన క్రోధా నికి వశుడవు కాకు" అని హెచ్చరించాడు.

స్వయంగా తండ్రే, అడవులకు వెళ్ళవద్దని ప్రాధేయ పడినా, తల్లి, సోదరులు, సచివులు, యావత్ ప్రజ వద్దని ఘ ోషించినా, తండ్రి యిచ్చినమాట కొరకు అడవులకు సాగిన రాముడెక్కడ? ఆస్తులు మాత్రమే తీసుకొని బాధ్యత వద్దంటు న్న నేటి కొడులెక్కడ?

"మానవతావాదం ఆధునికం అని వాదించే మేధావులకు అంతరించిపోతున్న బంధాలు మానవత్వాన్ని నిలబెట్టే మూల స్థంభాలని తెలియదనుకోవాలి.

భార్య భర్తల బంధం :-

అన్యోన్య దాంపత్యానికి సీతారాములనే ఉదాహరణగా చూపుతారు. రాముడు వనవాసం వెళుతుంటే సీతమ్మ త ండ్రి, తల్లి, సోదరుడు, కొడుకు, కోడలు అందరికీ వారి వారి ప్రత్యేక అస్తిత్వం ఉంటుంది కానీ, భార్యకు తన భర్తను అ నుసరించడం తప్ప మరోమార్గం లేదు. నా భర్తయే నాకు ఆశ్రయం. అందువల్ల నిన్నే అనుసరించాలని నిశ్చయంతో ఉ న్నాను. నేను నీ వెనుకనే నడుస్తూ, నీవు భుజించిన తరువాతనే భుజిస్తూ నీకు అసంతృప్తి కల్గించే పనులేమి చేయక, స ంతోషంగా నీతో ఉంటాను. నీ సంరక్షణలో భద్రంగా ఉంటాను.

"నీవు లేనిదే స్వరంలోనైనా జీవించగోరను" అని రాముని ఒప్పించి బయలుదేరినది. పట్టు పుట్టములపై నారచీ ర కట్టినది. కాలినడక సాగినా, కందమూలాలు తిన్నా బాధ పడలేదు. మాయోపాయంతో రావణుడు అపహరించినా రా ముని స్మరిస్తూ, నిరాహరియై ఎదురు చూసింది.

సీత కొరకు రాముడు తల్లడిల్లి పోయాడు. తుదకు భార్య పవిత్ర అని తెలిసినా రాముడు ఆమె గొప్పదనము మ ల్లోకాలకు తెలియజేయడానికే అనుమానకరముగా మాట్లాడి, సీతాగ్ని ప్రవేశమునకు ప్రోద్బలం చేసి, "అగ్నిపునీత సీత" అని లోకానికి చాటి చెప్పాడు.

ధర్మమూర్తి అయిన రాముడు ప్రజలకొరకు రాజు జీవనం అని నమ్మినవాడు. పరునింట నున్న సీతను తాను భార్యగా ఏలుకోవడం వలన, అయోధ్య జనులలో క్రమంగా పాతివ్రత్య ధర్మాలను ప్రశ్నించడం మొదలవుతున్నాయని గు ర్తించి, ధర్మపరిరక్షణ కొరకు సీతమ్మను త్యజించాడు. ధర్మ సూక్ష్మాలనే ఇరుసులలో బడి నలిగినది సీతమ్మ ఒకతే కాదు, రాముడు కూడా, వ్యక్తిగత శ్రేయస్సు కంటే సమాజ శ్రేయస్సే ముఖ్యం అని తలచిన రాముడు సీతమ్మను వాల్మీకి ఆశ్రమ ం దగ్గర్లో విడిచి పెట్టమని లక్ష్మణునకు చెప్పాడు. ఇది అమానవీయమని గళమెత్తిన వారెందరో ఉన్నారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సీతకు రాములవారు అన్యాయం చేయడం కాదు. ధర్మ ప్రతిష్టాపన కొరకు సీతారాములు ఇరువురూ, తమ సౌఖ్యాన్ని త్యాగం చేస్తూ ఎడబాటు అనే విషాన్ని దిగమ్రింగుతూ, సమాజానికి సుస్థిర నియమావళిని అందించారు.

అన్యోన్య దాపంత్యమంటే భౌతికంగా దగ్గరగా ఉండడం కాదు, ఆత్మలు ఐక్యమవడం. అందుకు ఆదర్శం సీతా రాములు. అహంతో, ఆధిపత్యపు పోరుతో తృటిలో వీగి పోతున్న నేటి వివాహ బంధాలను ఆ అమృత మూర్తులు కాపాడ ుగాక.

అన్నదమ్ముల బంధం :-

అన్నదమ్ముల అనుబంధం గురించి చెప్పవలసి వస్తే రామలక్షణుల వలె అని చెప్పటు పరిపాటి.

"నదేవలోకాక్రమణం నా2మరత్వమహం నృణే
ఐశ్వర్యం వాసి లోకానాం కామయే నత్వయా వినా" అనునది లక్ష్మణుని భ్రాతృభక్తికి పరాకాష్ఠ.

"యశ్చరామం న పశ్యేత్తు యంచరామో నపశ్యతీ
నిందితః స వసేల్లోకే స్వా2త్మాపేనల నిగర్హతి"

క్షణం కూడా రాముని చూడకుండా ఉండలేడు. ఆయన అనుగ్రహానికి దూరమైతే తట్టుకొనలేడు. అటువంటి రామునికి అన్యాయము జరుగున్నదని, దైవ సమానమైన తండ్రిని దూషించాడు, కైకను చంపబోయాడు. రాముడు అతని ని వారించాడు. వనవాసానికి బయలుదేరి రాముని వెన్నంటి ఉన్నాడు. 14 ఏండ్లు నిద్రాహారాలు మాని రాముని సేవించిన వ్రతదీక్ష లక్ష్మణునిది. రాముడు సైతం లక్ష్మణుడు ఇంద్రజిత్తు వలన గాయపడి మూర్ఛతుడు అయినప్పుడు "వేయి మంది సీతలు లభించవచ్చు. కానీ సోదరుడు మరలా రాడని విహ్వలంగా రోదిస్తూ, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డాడు.

ధర్మ రక్షణతోగానీ, బంధంతోగానీ వీరు అపూర్వ సోదరులు. అందుకే అవతార పరిసమాప్తిలో విధిలేక రాముడు ు లక్ష్మణునికి బహిష్కార శిక్ష వేయగా, లక్ష్మణుడు నేరుగా వెళ్ళి సరయు నదిలో మునిగిపోయాడు.

రాముడు రాజ్యం లవకుశులకు అప్పగించి భరత, శతృఘ్న సమేతంగా నదీ ప్రవేశం చేశాడు.

రామ భరతుల బంధమూ శ్లాఘనీయమే. తాను రాజ్యాభిషిక్తుడననీ తెలిసీ భరతుడు సమ్మతించలేదు. స్వయానా తల్లియైన కైకను వధించబోయాడు. రామునిచేర, తిరిరిగి అయోధ్యకు రమ్మని ప్రార్థించాడు. చివరకు తాను నారవస్త్రాలు ు ధరించి 14 సంవత్సరాలు కందమూలాలు భుజిస్తూ, రామ పాదుకలను సింహాసనముపై ఉంచి రాజ్యపాలను చేశాడు. 14 ఏండ్లు తరువాత రాముడు తిరిగి రాకపోతే ప్రాయోపవేశం చేస్తానన్నాడు. రాముడు సైతము గుహుడు రుచికరమైన ఆహారం సమర్పించినా, భరతుడు కందమూలాలు తింటున్నాడని గుర్తు చేసుకోగానే, తానూ పక్వాహారం ముట్టలేదు. లక్ష్మణునివలె వెన్నంటి లేకపోయినా భరతుని భ్రాతృ ప్రేమ కూడా అఖండము, అమోఘమైనది. శతృఘ్నుడు సదా భరత ుని అనుసరించేవాడు. ఈ విధంగా అన్నాదమ్ములు ఎలా ఉండాలో రామలక్ష్మణ భరత శతృఘ్నలు ఆదర్శం.

యజమాని-సేవకుల బంధం :-

దశరథునితో సుమంత్రుడు మెలిగిన తీరు, తనను తాను రామబంటుగా భావించిన మారుతి రాముని సేవించిన తీరు అనన్యసామాన్యము.

"యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిం"

ఇప్పటికీ రామ సంకీర్తన జరిగేచోట అంజలి ఘటించి హనుమ ఉంటాడన్నది విదితమే.

మిత్ర బంధం :-

రాముడు హనుమంతున్ని మిత్రుని భావించాడు. సీత జాడ కనుగొన్న హనుమను రాముడు ఆలింగనం చేసుకొన్నాడు. దాస్యమైతేనేమి, సఖ్యమైతేనే వీరి బంధం శాశ్వతము. రామ సుగ్రీవుల మైత్రి ఆదర్శమైనది. అగ్నిప్రవేల్చి మిత్రత్వా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

న్ని ప్రమాణం చేసికొన్న వీరిరువురూ, పరస్పరమూ మేలుచేసుకొంటూ త్రికరణ శుద్ధిగా మిత్రత్వాన్ని పాటించారు. రామ విభీషణ మైత్రీ, రాముడు-గుహుల మైత్రీ, ఇలా ప్రతీ మైత్రీ బంధం ఆదర్శప్రాయమే. నేడు స్వార్థ సంధ్రంలో ఓలలాడుత ూ, ఎప్పుడు మునుగుతుందో, ముంచుతుందో తెలియని ఫ్రెండిషిప్‌ల కన్నా నిస్వార్థమైన, నిష్కపటమైన మైత్రీ బంధానికి నిలువెత్తు సాక్ష్యం రామాయణం.

రాజు-ప్రజల మధ్య బంధం :-

రాజైన వాడు ప్రజల కొరకే బ్రతకాలి అనేది రాముని సిద్ధాంతం. అందుకే

"లంకాపతివైరి రాముని వంటి రాజులుగలడే" అన్పించుకున్నాడు. ప్రజలలో ఒక ధర్మము సన్నిగిల్లుతుందనే త న సరస్వమూ అయిన సీతను త్యజించి, భర్తగా, వ్యక్తిగా, సుప్తావస్థలోనికి వెళ్ళి కేవలం రాజుగా జీవించాడు. రాజు అన్న వానికి వ్యక్తిగత జీవితం కంటే ప్రజల మనోభావాలు ముఖ్యము అని రాముడు అభిప్రాయపడ్డాడు. ఆచరించాడు.

అందుకే రాముడు వన వాసానికి వెళ్తున్నప్పుడు యావత్తు అయోధ్య శోకదేవత అయి అతని అనుసరించినది. రాముడు తనతో వస్తున్న ప్రజ నిదురబోతున్నప్పుడు, సుమంత్రుని సహాయంతో వారిని ఏమరచి మరొక మార్గాన వనాం తము లోనికి సాగిపోయాడు. రాముని పునరాగమనముతో అయోధ్య వాసులు తిరిగి ప్రాణము వచ్చినట్లు సంతోషించార ు. "సీతను అనుమానించాడు" సీతకు తీవ్ర అన్యాయం చేశాడు అని తరతరాలు గా నిందను రాముడు మోస్తూనే ఉన్నా డు. ఇలా తరతరాలుగా తాను నిందించబడతానని రామునికి తెలుసు. కానీ ప్రజలలో ధర్మము పట్ల తృణీకార భావం ం ాకూడదని రాముడు సీతపై మగ్నమైన మనసు. భగ్నమౌతున్నా, దుఖార్తి నిలువునా దహిస్తున్నా, కేవలం ధర్మ సంరక్షకుడై న ఇక్ష్వాకుల వంశ తిలకమై నిలిచాడు. రామునితో సమానంగా బాధ అనువభించినా సీతమ్మతల్లి పట్ల తరతరాల సాను భూతి అయినా ఉంది. రామయ్యకు నింద తప్పలేదు. నిజానికి నింద మోపినది రాముడే ! సీతగాదు. ప్రజ కొరకు ఇంత టి మనోవ్యధను మనసున మోసిన రాజు "న భూతో న భవిష్యతి".

అందుకే రామనామము సకలపాప హరము.

"ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరీమం భుయో భుయో నమామ్యహం"

ముగింపు :

రామాయణం – మానవతా విలువల దర్పణం !
రామాయణం – మహనీయ వ్యక్తిత్వ సమర్పణం !
రామాయణం – ఇహపర సాధన సంవరణం !
రామాయణం – సాహితీమాత శిరో భూషణం !

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ధర్మప్రబోధతత్వం – ఆంధ్రమహాభారతం

డా.ఎస్.జ్యోత్స్నారాణి
తెలుగు శాఖాధ్యక్షులు,
సప్తగిరి డిగ్రీ కళాశాల, విజయవాడ.

"యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత:
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం"

ధర్మం సుస్థిరమైనది.శాశ్వతమైనది.ధర్మాన్ని ఎవరు నాశనం చేయలేరు. ధర్మానికి భాద మాత్రమే కలిగించగలరని ఆ గ్లాని కలిగినపుడు తనను తాను సృష్టించుకుంటానని భగవత్‌గీతలో కృష్ణుడు చెప్పాడు.

ధర్మ శబ్దం 'ధృ'అనే ధాతువు నుండి పుట్టింది. 'ధృ'అంటే పట్టివుంచేది అని అర్థం. 'ధరతి లోకానితి ధర్మ:' అంటే లోకములను ధరించేది ధర్మం. 'ధ్రియతే వా జనైరితి' అంటే జనులను పట్టివుంచేది ధర్మం.మానవజీవితానికి ఆధారవైన ఈ ధర్మానికి వేదమే మూలము. ధర్మములను వినిపించునది కనుక వేదానికి శ్రుతి అని పేరు.ధర్మం అంటే మానవుని లౌకిక,నైతిక, ఆధ్యాత్మిక సత్‌ప్రవర్తన అని వేదాలు వివరించాయి. స్మృతి కారులు 'కృతయుగములో తపస్సే ధర్మమని, త్రేతాయుగమున జ్ఞానమే ధర్మమని, ద్వాపరయుగమున యజ్ఞమే ధర్మమని, కలియుగములో దానమే ధర్మము తెలిపారు. తర్వాతి కాలంలో ఆచారమే ధర్మమని చెప్పబడింది.

సంస్కృత మహాభారతంలో వ్యాస మహర్షి తెలిపిన అర్థాన్నే తెలుగులో ప్రతిపాదించమని రాజరాజనరేంద్రుడు తనను కోరినట్లుగా నన్నయ స్పష్టంగా చెప్పాడు. తిక్కన కూడా ధర్మార్థకామ మోక్షాలకు మహాభారతమే మూలమని పేర్కొన్నాడు. సమస్త ధర్మాలకు తార్కణమైన మహాభారతమునే వేదసంహితను వ్యాసుడు లోకహితం కోసమే చేసానని వర్ణించాడు. ఎర్రన, నన్నయ మార్గాన్ని అనుసరించి తద్రచనయకా భారతపూరణ చేసినట్లుగా చెప్పుకున్నాడు. సంత ఆంధ్రమహాభారతానికి ఏమాత్రం తక్కువ కాకుండా కవిత్రయం వారు తెలుగు ఆంధ్రమహాభారతాన్ని నిర్మించారుఅనుటలే అతిశయెాక్తికానరాదు.

ధర్మోరక్షితి రక్షిత: అన్న సూక్తిని ఆంధ్రమహాభారతం నిరూపిస్తుంది. ధర్మతత్వజ్ఞుల ధర్మమార్గాన్ని శాశ్వత విశేష ధర్మాలను వాటిని అనుసరించిన విధానాలు గురించి భోదించబడింది.మనిషి జీవితంలో వ్యక్తిజీవితం– వ్యక్తిగత జీవితం, సామాజిక జీవితం అనే రెండు భాగాలు ఉంటాయని ఈ రెండు పాత్రలను ధర్మబద్ధంగా నిర్వహించుకోవాలని చెబ్బబడింది. వ్యక్తి జీవితం సామాజిక జీవితానికి దీప్తిని కలిగించాలి సామాజిక శ్రేయస్సుకోసం అవసరమైనప్పుడు వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయాలి. ఆ త్యాగమే ధర్మం.

ఈ విధంగా సమాజశ్రేయస్సు కన్నా వ్యక్తిగత జీవితానికే ప్రాముఖ్యాన్ని ఇచ్చే మనిషి ఆదర్శప్రాయుడు కాగలడని ఆంధ్రమహాభారతం ఉపదేశిస్తుంది. ధర్మరాజు, కర్ణుడు, ధుర్యోధనుడు ద్వారా ఈ విషయాలు మనకు అవగతమగుచున్నవి. వ్యక్తిగత జీవితంకన్నా సమాజశ్రేయస్సుకు, నిర్వీకార ప్రశాంతకు ప్రాధాన్యాన్ని ఇచ్చినవ్యక్తిగా ధర్మరాజు కానరాగా, వ్యక్తిత్వానికి, వ్యక్తిగతశ్రేయస్సుకు ప్రాముఖ్యాన్ని ఇచ్చిన వ్యక్తులుగా కర్ణదుర్యోధనాధులు కానవస్తారు. అందుకే ధర్మరాజులా శాశ్వతపథానికి చేరుకోలేకపోయారు. కర్మఫలభోగమైన స్వర్గప్రాప్తిని మాత్రమే పొందగలిగారు. అందుకే మనకు ధర్మ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ం తప్ప మరొకమార్గం లేని కావ్యంగా రామాయణం కనిపిస్తే, అనేక ధర్మ సంఘర్షణలకు ఆపద్ధార్మాలకు ఆలవాలమైనది గా మహాభారతం కనిపిస్తుంది.అంటే రామాయణం ఒక ధర్మప్రతిష్ట కావ్యంకాగా, మహాభారతం ధర్మప్రభోధం ఉంది.

ఉపఖ్యానాలలో ధర్మప్రభోదం:

ధర్మప్రభోదానికి ప్రధాన కథతోపాటుగా మహాభారతంలోని అనేక ఉపఖ్యానాలు ఉన్నాయి. ఈ ఉపఖ్యానాలు శా శ్వత ధర్మాలను, విశేష ధర్మాలను జన్మమృత్యురహ్యాసాలను, కాలప్రభావాన్ని విధివిలాసాన్ని అనేక విధాలుగా ప్రకటితమ వుతున్నాయి. వీటిలో కొన్ని ప్రధానకథతో సంబంధం ఉన్నవికాగా, మరికొన్ని అప్రధాన కథతో సంబంధం లేనికూడా ఉన్నాయి. ముఖ్యంగా ధర్మప్రభోధంకోసమే ధర్మరాజుకు కానీ, ఇతరులకు కానీ వివరించినవి అనేకం ఉన్నం ు. ఈ ఉపఖ్యానాలు ధర్మతత్వాన్ని నిరూపణ చేయటమే కాకుండా మానవజీవితంలో ఎదురయ్యాటటువంటి కార్యాకారణ సంబంధాలతోపాటుగా విధిలేక కాలప్రభావాన్ని గురించి వివరిస్తాయి. మానవుడు కాలచక్రంలో బంధితుడైన జీవి కాల ము ఆది మధ్యాంతర రహితమై నిరంతరం కొనసాగిస్తూ ఉంటుంది. భూత,భవిష్యత్ వర్తమానాలనే విభాగం తన జీవితా న్ని బట్టి మానవుడు ఏర్పరచుకునేదే తప్ప అనంతమైన కాలానికి మాత్రం సంబంధించినది కాదు. కాబట్టి మానవుడు తా ను చేసేపనులనుబట్టి అతడి జీవన విధానము మరియు జీవితానంతంర లభించే సుఖపథం నిర్ణయించబడతాయి. కనుక నే మానవులు ధర్మాన్ని అనుసరించి ధర్మపథం చేరుకునేందుకు ప్రయత్నించాలని ఈ ఉపఖ్యానాల ద్వారా ప్రకటితమవుత ుంది. **శకుంతలోపాఖ్యానం**లో ధర్మాలలో శాశ్వతమైనది సత్యవాక్కు అనే విషయం గురించిన ప్రస్తావన ఉంది. శకుంతల , దుష్యంతుల మధ్య జరిగిన సంభాషణలో సత్యమే చిట్టచివరకు నిలుస్తుందని తెలుస్తుంది. నన్నయ 'మాట తప్పిన దుష ్యంతుని ప్రవర్తనను సరిదిద్దే క్రమంలో గృహస్థాశ్రమ ధర్మంలో సంతానం కంటే సత్యం గొప్పదని నూఱు నూతులు తవ్వి ంచిన పుణ్యంకంటే ఒక బావి తవ్వించటం పుణ్యంఅని, నూరు బావులు కట్టించటం కంటే ఒక యజ్ఞం వలన వచ్చిన పు ణ్యంకంటే, నూరు యజ్ఞాలఫలం కంటే ఒక కొడుకును పొందిన పుణ్యం మిన్న. నూరుగురు కొడుకులు కన్న పుణ్యం క ంటే ఒక సత్యవాక్యమే శ్రేష్టం. ఒక త్రాసులో బాహాటంగా వేయి అశ్వమేధాల ఫలం ఒకవైపు, ఒక్క సత్యాన్ని మాత్రమే వ ఱొక వైపు ఉంచి రెండు వైపులా తూచగా సత్యం వైపు బరువు వలన మొగ్గు (ముల్లు చూపి) చూపిస్తుందని కాబట్టి సత్య ధర్మమే గొప్పదని నిరూపిస్తుంది. కాబట్టి సత్యకాక్పాలనకు మహాభారతం అగ్రస్థానాన్ని కల్పించింది. నూరుగురు కొడుకు లకంటే ఒక్క సత్యవాక్కుమేలనే సత్యాన్ని ప్రకటించింది సత్యవాక్కు అంటే ఉన్నట్లుగా చెప్పడం మాత్రమే కాకుండా ఇతరు లను బాధింపబడనిధి కూడా సత్యమే అనే ధర్మసూక్ష్మాన్ని శకుంతలోపాఖ్యానం ద్వారా తెలుస్తుంది.

సత్యవాక్యం తర్వాత అంతటి స్థానాన్ని పొందినది అహింస. సత్యహింసలనే రెండు ప్రధాన ధర్మాలకు మూలకం దమైనది ధర్మవ్యాధోపాఖ్యానం. ఈ ఉపఖ్యానంలో "హింసచేయనివాడు ఒక్కడైనా ఈ సృష్టిలో ఉండడని తమ తమ శక్తా నుసారం హింసకు దూరంగా ఉండటం కూడా అహింసయే అనే ధర్మసూక్ష్మాన్ని భోధిస్తుంది. ధర్మవ్యాధుడు ఒక మాంస విక్రేత ధర్మస్వరూపాన్ని తెలుసుకునేందుకై సుశీల అనే ప్రతివ్రత చేత ప్రభోధితుడైన కౌశికుడు అనే బ్రాహ్మణుడు ధర్మవ్యా ధుని వద్దకు వస్తాడు. అతడి వృత్తిని, జీవన విధానాన్ని చూచి ఆశ్చర్యం పొందతాడు. కౌశికుని ఆశ్చార్యాన్ని గుర్తించిన ధ ర్మవ్యాధుడు అతని సందేహాలను తీరుస్తాడు. వృత్తిపరంగా, ఇతడు విధించి తెచ్చిన జంతువుల మాంసమును మాత్రమే త ానను తగిన వెలకు అమ్ముతానని తనకు తానుగా హింసచేయనని వివరిస్తాడు. తల్లిదండ్రుల సేవ, సత్యము, శౌచము, ద యా గుణము మొదలైన వాటియందు శ్రద్ధ, పరనిందాలాపము పట్ల విముఖత, ఏకపత్నీవ్రతము, నిందాస్తుతులయందు సమానభావము తన స్వభావ లక్షణాలని కౌశికునకు వినయపూర్వకంగా వివరిస్తాడు. ఈ ధర్మవ్యాధోపాఖ్యానం ద్వారా వ ఱహాభారతం హింసకూ, సత్ప్రవర్తనకు గల భేధాన్ని వివరించింది. దేశకాల వర్ణాశ్రమ జీవన విదానాలను కొనసాగిస్తూనే ధర్మమార్గాన్ని అనుసరించవచ్చునని భారతం ప్రభోధిస్తోంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మహాభారతంలో మహాప్రస్థానిక పర్వంలో పాండవుల లౌకికగాథకు ముగింపుకు వస్తుంది. ధైర్యసారోదారుడు, నిశ్చలహృదయుడు అయిన ధర్మనందుడు సతీసోదరుల మరణానంతరం నిర్వకల్పుడై మహాపథంలో సాగిపోతాడు.హస్తినాపురాన్ని దాటినప్పటినుండి వారిని వెన్నంటివచ్చిన శనకం మాత్రం అతడిని అధికమైన భక్తితో అనుసర్తిస్తూ ఉంటుంది. ఇంద్రుడు దివ్యవిమాన సహితుడై వచ్చి అతడిని రథము ఎక్కి స్వర్గానికి రమ్మని ఆహ్వానిస్తాడు. యాత్రమొదలైనప్పటి నుండి ఇంతవరకూ తన వెంటవచ్చిన సారమేయాన్ని విడిచిపెట్టడం మహాపరాధమని అధర్మమని ధర్మరాజు ఇంద్రునితో పలుకుతాడు. శునకం పొందలేని స్వర్గసుఖం తనకు కూడా వద్దని సభక్తిపూర్వకంగా తిరస్కరిస్తాడు. శరణాగతుడై ఆశ్రయించి వెంటవచ్చిన వారిని విడిచిపెట్టడం క్షత్రియధర్మానికి, మానవధర్మానికి కూడా విరుద్ధమైన చర్య అని తన ధర్మతత్వాన్ని వివరిస్తాడు. ధర్మాలలో దానగుణంకూడా ఉజ్వలమైనదని, సక్తుప్రస్తుడనే బ్రాహ్మణుడు కథద్వారా తెలుస్తుంది. దానంలోనే ధార్మికత ఉంది అనేది ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. సక్తుప్రస్తుడనే బ్రాహ్మణుడు ఉంఛవృత్తిలో జీవిస్తూ ఆకలిగా ఉన్నవారికి అన్నం పెట్టుటయే పరమధర్మమనే సూక్తిని నమ్మిజీవించే వ్యక్తి.. వారి ఇంటికి ఒకరోజు వృద్ధబ్రాహ్మణుడు ఆకలిగొని వారికి అతిథిగా వస్తాడు. అదే సమయానికి కుటుంబసభ్యులు అందరూ ఆనాటి భోజనాన్ని పంచుకొని తినేందుకు సిద్ధంగా ఉంటారు. అప్పుడు వచ్చిన అతిథిని ఆదరించి అతని ఆకలిని తీర్చేందుకు ఒకరితరువాతనొకరు తమ వంతు ఆహారాన్ని సంతోషంగా సమర్పిస్తారు. తాము క్షుదార్తులైనప్పటికి అతిథిని సంతృప్తిపరచడంలో వారు చూపిన సహృదయతకు వారి ధర్మనిరతికి వృద్ధవిప్రుని రూపంలో వచ్చిన యముడు సంతోషింభరితుడగుతాడు. వారి దానగుణానికి ప్రశంసించి వారి వాంచితార్థాన్ని ప్రసాదిస్తాడు.

ఈ ఉపఖ్యానంద్వారా దానగుణాన్ని వర్ణిస్తూ భారతం అర్హతను, పాత్రతను గుర్తించి చిన్నవస్తువునైనా సమర్పించటం ఉత్తమమైన ధర్మమని వివరించింది.జన్మత: కవచకుండలాలను తీసియిచ్చిన కర్ణని దానశీలతను, రాజసూయ,అశ్వమేథయాగాలలో విశేష ధనరాశులను తన రాజ్యంతో సహా దక్షిణగా యిచ్చిన యుధిష్టరుని ఉదారగుణాన్ని కంటే సక్తుప్రస్థుడి దానగుణం ఈ ఇద్దరిని మించినది అని వర్ణించింది. దానం అనేది దాతలకు పుణ్యఫలాన్నిచ్చేది మాత్రమే కాకుండా స్వీకరించే వారికి కూడా వారి అవసరాన్ని తీర్చేదిగా, ఉపయోగకరంగా ఉండటమే ధర్మసూక్ష్మమనే ప్రభోదాన్ని బోధించింది. అరణ్యవాసం సమయంలో యక్షుని ఆజ్ఞను ధిక్కరించి సరోవర జలాన్ని భీమార్జున నకులసహదేవులు విగతజీవులు అవుతారు. ధర్మరాజు తన జ్ఞానాన్ని బుద్ధి కుశలతను ప్రకటించి యక్షుని ప్రశ్నలకు సమాధానాలు చెప్పి అతని సంతృప్తుల్ని చేస్తారు. యక్షుడు ధర్మరాజుని నీ సోదరులలలో ఒకడిని జీవింపచేస్తాను, కోరుకోమనగా, ధర్మరాజు నకులుడిని బతికించమని కోరుకుంటాడు. అపుడు మహాపరాక్రమవంతులైన భీమార్జులు నీ సోదరులు కదా.వారిలో ఒకరిని కోరితే లాభమయినపుడు వారిని కాక నకులుడిని ఎందుకు కోరుకున్నావో అని ప్రశ్నిస్తాడు? మాతండ్రి పాండురాజుకు ఇద్దరు భార్యలు. కుంతి దేవి సంతానంలో జేష్ఠుడైన నేను జీవించి ఉన్నాను. అదే విధంగా మాద్రి దేవి సంతానంలో ఒకడు జీవించవలదా! అని యక్షుణ్ణే ధర్మం చెప్పమని ప్రశ్నిస్తాడు. భీమార్జునులలో ఒకరిని పొందిన లాభం భౌతికమైనదని, అశాశ్వతమైన శరీరానికి సంబంధించినది మాత్రమే అవుతుందని, అంతకన్నా ఉన్నతమైన ఆత్మ తృప్తిని కోరి నకులుడిని జీవింపజేయమని అడిగానని ధర్మరాజు చెపడంలో అతని యొక్క ధర్మబుద్ధికి సంతోషించిన యక్షుడు వరం కోరుకోమనగా దొంగల పాలు అయిన బ్రాహ్మణుని యొక్క అరణిని ప్రసాదించమని అర్థిస్తాడు. మిగిలిన తన సోదరులు జీవించాలని కానీ, అరణ్యవాసం సులభంగాగానీ, అజ్ఞాతవాసం నిర్విఘ్నంగాగానీ కొనసాగాలనీ కానీ, పదమూడు సంవత్సరాల తర్వాత తమ రాజ్యం తమకు రావాలని కానీ కోరుకోలేదు. యుధిష్టరిడి ధార్మిక బుద్ధికి నిర్లోబత్వానికి ప్రసన్నుడైన యక్షుడు అరణిని ప్రసాదించడమేకాక భీమాదుల నలుగురిని జీవింపచేసి అజ్ఞాతవాసంలో పాండవులను ఎవరు గుర్తించకుండా ఉండే వరం కూడా ఇస్తాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

యక్షుడు తాను ధర్మదేవతనని చెప్పి తనను ఆశ్రయించిన వారిని తాను ఎల్లప్పుడు కాపాడతానని, అభయం ప్ర సాదిస్తాడు.దీనినిబట్టి చూస్తే ధర్మరాజు మానవ బంధాలకు ప్రయోజనాలకు అతీతమైన ధర్మమార్గాన్ని అనుసరించి నేను ధర్మంతప్పి చలించనని ఎంత కష్టం వచ్చినా ధర్మహానికి ఒడికట్టని విధానాన్ని ప్రకటించడమేకాకుండా, అలోతత్వాన్ని చ ూపి అదిదైవిక ధర్మసాధనలో కృతార్థుడైనాడు.

"సర్వమునందును దానున్
సర్వము దనయందు నుండు సంచారంబున్
సర్వము నకు దన వలసిన

సర్వాత్మకు నట్టి వృష్ణిసత్తము దలతున్" అని తిక్కన తన భారతంలో సిద్ధధర్మ స్వరూపుడిగా, ధర్మప్రతిస్థాపనకై భగవంతుడూ ఎల్లవేలలా రక్షిస్తాడని పేర్కొన్నాడు.

ధర్మం భౌతికానికీ, ఆధ్యాత్మికానికీ చెందుతుంది. ఈ విశ్వం అంతా దేనిని ఆవరించి నడుస్తుందో అదే ధర్మమని చెప్పాలి. ఆ ధర్మం మూలంగానే భౌతికాన్ని అధిగమించి ఆత్మానుభూతిని మానవులు అందుకుంటారు. ధర్మమే విశ్వంభ రి.ఈ విశ్వానికి ఒక స్థిరత్వం, పవిత్రత ఆ ధర్మం మూలంగానే కలుగుతుంది.

ఆధార గ్రంధాలు

1. ఆంధ్రమహాభారతం–ఆదిపర్వము,నన్నయ, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ,తిరుపతి,2011.
2.ఆంధ్రమహాభారతం–ధర్మతత్వం, డా.డి.విద్దేశ్వరి,ఆగస్టు,1998.
3. తిక్కన ధర్మాద్వైతము–డా॥దివాకర్ల వేంకటావధాని, ఆంధ్రసారస్వత పరిత్పత్రిక,1960.
4. నన్నయ భారతి, వ్యాససంకలనం,పొట్టిశ్రీరాములుతెలుగు విశ్వవిద్యాలయం,2001.
5. మహాభారత ధర్మసూక్ష్మ దర్శనము–ఎమ్.చంద్రశేఖరశాస్త్రి,1990.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భారతం – మోక్షజ్ఞానం – ఆత్మ-పరమాత్మ

డా.నల్లపనేని విజయలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), గుంటూరు.

మోక్షానికి ముక్తి, కైవల్యము, నిర్వాణము, శ్రేయస్సు, అమృతము, అపవర్గము అనే పేర్లున్నాయి. శరీరేంద్రియా భ్యామాత్మనో ముక్తత్వం ముక్తిః (శరీరేంద్రియాల నుండి ఆత్మ వెలుపలకు రావడం ముక్తి) అని, నాస్తిమృతం మరణ మస్మిన్నిత్యమృతం (మరణం దీనియందు లేదు) అని, దుఃఖాదీనాం మోక్షణ మవసానం మోక్షః (దుఃఖాదుల యొక్క వినాశం మోక్షం) అని, ఆత్మానం పాశేభ్యః మోచయతీత మోక్షః ముచ్ల్ మోక్షణే (జీవుని పాశముల నుండి విడిపించునది) అని అమరకోశం చెపుతున్నది. ఈ అన్ని అర్థాలలోనూ భారతంలో మోక్ష పదప్రయోగం జరిగింది. మానవుడు ఏ విధంగా ముక్తిని పొందగలడు అనే అంశంపై ఎంతో చర్చ జరిగింది. దేహం గురించి, ఇంద్రియాల గురించి, ఆత్మ, పరమాత్మల గురించి, సత్త్వ, రజ, స్తమో గుణాల గురించి మహర్షుల ప్రబోధాల రూపంలో వివరించబడింది. తత్సంసంధమైన జ్ఞానాన్ని గ్రహించిన తరువాత ఏయే మార్గాల ద్వారా ముక్తికి ప్రయత్నం చేయాలో వివరించబడింది. ఆత్మ స్వరూపాన్ని గుర్తించి, ఆ ఆత్మలోనే పరమాత్మను దర్శించటమెలాగో తెలపబడింది.

భారతంలో మోక్షజ్ఞానాన్ని తెలిపే ప్రబోధాలలో భీష్ముడు ధర్మరాజుకు చెప్పినవే ఎక్కువగా ఉన్నాయి. అయితే వాటిలో కొన్ని భీష్ముడు స్వయంగా బోధించినవి అయితే మరికొన్ని మహర్షులు ఇతరులకు బోధించినవి. సంవాదంగానో ఇతిహాసం రూపంలోనో ఉన్న అటువంటి ప్రబోధాలను భీష్ముడు ధర్మరాజుకు వినిపించాడు. వాటిలో శాంతిపర్వంలోని 'మనుబృహస్పతి సంవాదం', 'వార్ష్ణేయాధ్యాత్మము' అనే ఇతిహాసం, 'యజ్ఞవల్క్య జనక సంవాదం', పంచశిఖుని తత్త్వోపదేశం, వ్యాసుడు శుకునికి చేసిన ఉపదేశం, వైరాగ్య ప్రబోధం, నారదుడు భీష్మునికి ఉపదేశించిన విష్ణుమంత్ర ప్రభావం, అరిష్టనేమి సగరునికి చేసిన ఉపదేశం, జనకునికి పరాశరుడు ఉపదేశించిన పరాశర గీత, వశిష్ఠ జనక సంవాదం, నారదుడు శుకుడికి చేసిన తత్త్వోపదేశం, సనత్సుజాతుడు నారదుడికి చేసిన ఉపదేశం, హర సనత్కుమార సంవాదం ఆనుశాసనికపర్వంలోని ఉమామహేశ్వర సంవాదం, నారదపుండరీక సంవాదం ముఖ్యమైనవి. వీటిలో ఆత్మ, పరమాత్మలను గురించి వారు తెలియజేసిన అంశాలను పరిశీలిద్దాం.

జీవుడు :

(అ) వ్యాసుని ప్రబోధం :

సృష్టికి మూల ద్రవ్యాలు ఐదు. అవే పంచభూతాలు. అవి నేల, నీరు, కాంతి, గాలి, ఆకాశాలు. "పరమాత్ముడు ఈ పంచభూతాలను, చరాచర ప్రాణికోటిని సృష్టికాలంలో ప్రవర్తింపజేస్తాడు. ప్రళయకాలంలో వాటిని తనలో విలీనం చేసుకొంటాడు. శ్రోత్రం, శబ్దం, ఆకాశంయొక్క గుణాలు. త్వక్కు, స్పర్శం వాయువుయొక్క గుణాలు. చక్షువు, రూపం అగ్నియొక్క గుణాలు. జిహ్వా, రసం జలంయొక్క గుణాలు. ఘ్రాణం, గంధం పృథ్వియొక్క గుణాలు. పంచభూతాల నుండి పంచ జ్ఞానేంద్రియాలు, పంచ విషయాలు జనించాయి.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వినుమై దింద్రియములకును
మనంబు షష్ఠంబు సప్తమత్వము బుద్ధిం
బనుగొను భవ్యక్షేత్ర
జ్ఞునియం దష్టమత గల్గు సుగుణా భరణా (శాంతి-5-165)

"పంచ జ్ఞానేంద్రియాలకు తోడు ఆరవది మనస్సు. ఏడవది బుద్ధి. జీవుడు ఎనిమిదవ వాడుగా పరిగణించబడతాడు." అని వ్యాసుడు వివరించాడు. ఆరణ్యపర్వంలో మార్కండేయుడు కూడా ఇవే విషయాలను వివరించాడు.

ఆత్మ-పరమాత్మ :

(అ) వ్యాసుని ప్రబోధం :

అవనిఁబొందదు దినమున నప్రమేయ
మండజంబు హిరణ్మయ మండమధ్య
మున వెలుంగు నుజ్జ్వలపక్ష ఘనత దాని
నెఱుఁగు సంతత యోగసమేతుఁ డనఘ (శాంతి - 5- 151)

"ఆత్మ అనే చిన్మయమైన పక్షి ఉన్నది. అది భూమిని తాకదు. ఆకాశంలో ఏ ప్రమాణానికీ గోచరం కాదు. యోగశక్తి గలవాడు మాత్రమే దానిని చూడగలరు." అని ఆత్మను గురించి వ్యాసుడు వివరించాడు.

అనఘ ! దేహంబుకంటె వేఱయిన దేహి
సూక్ష్మరూపము శాస్త్రోక సుకృతముల బ్ర
శాంతజనములు గాంతురు సాధనముల
నాదరింపరు దర్శనానంతరమున (శాంతి-5-195)

శరీరంలోనే ఉంటుంది. కానీ శరీరం కంటే వేరైనది. అటువంటి ఆత్మ యొక్క సూక్ష్మరూపాన్ని దర్శించాలంటే శాస్త్రాలలో చెప్పబడిన పుణ్యకర్మలు ఆచరించటం చేత ప్రశాంతతను పొందినవారికి మాత్రమే సాధ్యం. సూర్యుడి స్వరూపం నీటిలో ప్రతిబింబంగా కనిపించిన విధంగా ఆత్మ బుద్ధిలో ప్రతిబింబం రూపంలో కనిపిస్తుంది. సత్త్వగుణ ప్రధానులైనవారు ఆత్మను యథాతథంగా చూడగలరు. (శాంతి-5-195, 196)

ధనం తనకు చెందినదైనపుడు ప్రీతిని కలిగిస్తుంది. భోజనం తాను తిన్నపుడు తృప్తిని కలిగిస్తుంది. 'ఆత్మ' ధనం, 'ఆత్మ' భోజనం అలాంటివి కావు. దానిని తనది అనుకోకపోయినా, భుజించకపోయినా ప్రీతిని, తృప్తిని కలిగిస్తుంది. ఆత్మభావనతో కలిగే బలం గొప్పది. అందువలన ఆత్మతత్త్వప్రాప్తికి ప్రయత్నించాలి. ఆత్మతత్త్వాన్ని చూడటమే వేదార్థాలను గ్రహించడం. (శాంతి-5-193)

(ఆ) నారదుని ప్రబోధం : (ఉమామహేశ్వర సంవాదంలో భాగంగా)

పంచభూతాలు, వాటి గుణాలైన శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు, ఇంద్రియాలు, మనసు కలిసి దేహమేర్పడుతున్నది. ఇది జీవుడి కంటె భిన్నమైనది. ఈ రెండూ వేరువేరనే నిర్ణయాత్మకమైన దృష్టి కలవాడు తన మనస్సును ఇంద్రియార్థాల నుండి మరలించటానికి శక్తి కలిగిఉంటాడు. కోరికలు, విషయవాసనల నుండి విముక్తమైన మనసు ముక్తి మార్గాన్ని చూపుతుంది. ఆ ముక్తి దశలో దేహమే నేననే అభిమానాన్ని వదిలిపెట్టి ఆత్ముడు ప్రకాశిస్తాడు. ఆ తత్త్వమే పరమాహంసుడని చెప్పబడే తత్త్వం. ఆత్మతత్త్వాన్ని తెలుసుకోగలిగే జ్ఞానం మనసును జయించటం వలననే కలుగుతుంది. ఆ ఎరుక పరమశాంతిని ప్రసాదిస్తుంది. (అను-5-251 నుండి 253)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

(ఇ) బృహస్పతి ప్రబోధం :

"హారం మణులతో చేసినదైనా, బంగారంతో చేసినదైనా, వెండితో చేసినదైనా, మట్టి పూసలతో చేసినదైనా అది ఆ రూపంలో నిలిచి ఉండటానికి సూత్రం ఆధారంగా ఉంటుంది. అదే విధంగా సృష్టిలోని జీవరాసులు అన్నింటా ఆత్మ సంధాన కర్తగా ఉంటుంది. ఆత్మలేకుండా జీవికి ఉనికి లేదు" అని బృహస్పతి తెలిపాడు. (శాంతి-4-194)

పై విధంగా ఆత్మతత్త్వాన్ని వివరించాక మహర్షులు పరమాత్మతత్త్వాన్ని వివరించటానికి ప్రయత్నించారు.

(ఈ) సనత్కుమారుని ప్రబోధం :

"పంచభూతాలు, వాటి గుణాలు, పది ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, అహంకారం, ప్రకృతి అనేవి ఇరవై నాలుగు తత్త్వాలు. ఈ ఇరవై నాల్గింటి సముదాయాన్ని దేహంగా జ్ఞాని భావిస్తాడు. కట్టెలో నిప్పు ఉన్నట్లుగా ఈ దేహంలో పురుషుడు ఉంటాడు. అతడే నేను అనే

జ్ఞానాన్ని పొందటమే ఆ పురుషుడిని దర్శించే విధానం. తపోనిష్ఠలో ఉన్నవారైనా ఈర్ష్య, దురభిమానాలు గలవారికి ఈ వివేకం కలగదు. వేదం పురుష తత్త్వాన్ని అమృతార్థ తత్త్వమని, బ్రహ్మమని తెలియజేస్తున్నది.

బ్రహ్మం యొక్క నిజతత్త్వాన్ని తెలుసుకోవటం, తెలియజెప్పటం చాలా కష్టం. బ్రహ్మ తత్త్వం ఓంకారం చేత మాత్రమే చెప్పదగింది. అహంకారంలేనివారి చేత ఆరాధించబడేది. ద్వంద్వాతీతమైనది.

అప్రమేయ మవిజ్ఞేయ మచల మాది
విరహితంబు నితాంతంబు విమల మవ్య
యంబు పుండరీకాక్ష మనక్షవిషయ
మచ్యుతము సదసత్పరమైక్య భాసి (ఆను-4-190)

బ్రహ్మము అప్రమేయము, అవిజ్ఞేయము, అచలము, అచ్యుతము, ఆద్యంతరహితము. బ్రహ్మ తత్త్వాన్ని నారాయణుడు ఒక్కడే అవగాహన చేసుకోగలడు. ఆయన వలననే దేవతలు, మునులు మొదలైన వారు ఆ తత్త్వ స్వరూపాన్ని తెలుసుకొన్నారు. బంధాల నుండి విముక్తులైనవారు మాత్రమే ఆ తత్త్వాన్ని దర్శించగలరు. అహంకారాన్ని వదిలిన జీవునిలో పంచవిధాలైన ఇంద్రియాలు, మనసు, బుద్ధి లీనమైపోతాయి. అలా లీనమైన అన్నింటితోపాటు జీవుడు పరతత్త్వంలో లీనమైపోతాడు. అదే అద్వైత స్థితి" అని సనత్కుమారుడు వివరించాడు. ఆత్మ ఒక్కటేనని, బుధ్యమానుడు, ప్రబుద్ధుడు, అబుద్ధుడు అనేవి ఆత్మ పరిణామదశలని సనత్కుమారుడు తెలిపాడు.

"ఆత్మతత్త్వం క్షర, అక్షర, పర అనే పేర్లతో వేరు వేరు దశలలో ఉంటుంది. ఇరవై అయిదవ తత్త్వమైన వాడికి ప్రబుద్ధుడని పేరు. అతడు అబుద్ధుడిని పురుషుడి తీరులో చూస్తాడు. ప్రకృతిలో లీనమౌతాడు. ఇరవై ఆరవ తత్త్వానికి అబుద్ధుడని పేరు. అది మాటకు, మనసుకు అందనిది కాబట్టి దానికాపేరు వచ్చింది. ఇరవై అయిదవ తత్త్వమైన ప్రబుద్ధుడు ఇరవై ఆరవ తత్త్వమైన అబుద్ధుడు తానే అని గుర్తిస్తే అవి రెండూ ఒకటి అవుతాయి. అదే కైవల్యస్థితి లేదా అద్వైతస్థితి. ప్రబుద్ధుడు అబుద్ధుడిని వేరుగా భావిస్తే తాను పొందిన ఉత్తమజ్ఞానమంతా ప్రకృతికి ధారపోసినట్లే అవుతుంది. అలా కాకుండా ఆ అజ్ఞానాన్ని తొలగించుకొని తనకంటె మించినది మరొకటి లేదు అనే జ్ఞానాన్ని పొందాలి" అని తత్త్వంలో ఉండే మూడు దశలను గురించి వివరించి చెప్పాడు. ఇది యోగులు భావించే షడ్వింశతి తత్త్వం.

సాంఖ్యయోగులు భావించే షడ్వింశతితత్త్వం కొంత భిన్నంగా ఉంటుంది. ఇరవై నాలుగు తత్త్వాలలో ఇంద్రియాల కంటె మనసు, దానికంటె అహంకారం, దానికంటె బుద్ధి, దానికంటె ప్రకృతి ఎక్కువ. వీటిన్నిటి కంటె పురుషుడు ఎక్కువ. సహజసిద్ధంగా చేతనధర్మం లేని ప్రకృతి చైతన్యం గల పురుషుడు అనే తత్త్వాన్ని ఆశ్రయించి చైతన్యం కలదవుతుంది. పురుషునికి గుణాలు లేవు. గుణాలు గల ఇరవై నాలుగు తత్త్వాలు పురుషుడిని చేరటం వలన అతడు కూడా గుణాల

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ు కలవాడవుతున్నాడు. ఇరవై అయిదవ తత్త్వం వాడైన జీవుడు నిర్మలమైన బుద్ధితో ప్రసన్నమైన ఆత్మ కలవాడై ప్రకృతిని ఉపేక్షించినట్లయితే ఇరవై ఆరవ తత్త్వపు సిద్ధిని పొందుతాడు. జీవుడు ప్రకృతిలో తాదాత్మ్యం పొందితే విశ్వమంతా అనేక వస్తువులతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఇరవై ఆరవ తత్త్వంతో తాదాత్మ్యం పొందితే ఏకత్వం సిద్ధిస్తుంది. మొదటిది అజ్ఞానం వలన, రెండవది జ్ఞానం వలన సిద్ధిస్తాయి. వీటికే అవిద్య, విద్య అని పేర్లు. ఇరవై అయిదవ తత్త్వం వాడైన జీవుడికి ఈ రెండు దశలూ కలిగే అవకాశం ఉన్నది. అవిద్య బంధానికి కారణం. విద్య మోక్షానికి కారణం.

విద్యామయషడ్వింశుడు
విద్యావిద్యావిభేదవిరహితుఁడజరుం
డాద్యు డనంతుం డచ్యుతుఁ
డద్యతనుఁ డనాది కేవలాత్మకుఁ డరయన్ (ఆను-4-229)

విద్యాస్వరూపుడైన ఇరవై ఆరవ తత్త్వం వాడు విద్య, అవిద్య అనే దశలు లేనివాడు. ముసలితనం, మృత్యువు లేనివాడు. ఎప్పుడూ ఏక స్వరూపంతో ఉండేవాడు. తనకు తానే అయినవాడు. జీవుడు ప్రకృతిని వదిలివేసి ఇరవై ఆరవ తత్త్వపు సిద్ధిని అంటే పరమాత్మతనాన్ని పొందటాన్నే ముక్తి అంటారు. ఈ సాంఖ్యయోగ జ్ఞానాన్ని తన గురువైన కపిలమహర్షి లోకానికి అనుగ్రహించాడని సనత్కుమారుడు వివరించాడు. (ఆను-4-177 నుండి 235)

ఈ ఇరవై ఐదవ, ఇరవై ఆరవ తత్త్వాల గురించిన వివరణే వశిష్ఠుడు జనక మహారాజుకు చేసిన ప్రబోధంలో క్షర, అక్షర తత్త్వాల వివరణ రూపంలో కనిపిస్తుంది.

(ఉ) వశిష్ఠుని ప్రబోధం :

"అంతటా కర చరణాది అవయవాలు కలిగి ఉండి సర్వత్రా వ్యాపించి ఉండేదీ, ఆది, అంతం, క్షయం, వృద్ధి అనేవి లేనిదీ అయిన ఏకైక తత్త్వాన్ని 'అక్షరము' అంటారు. అక్షర తత్త్వం నుండి ఇరవై నాలుగు క్షర తత్త్వాలు ఆవిర్భవించాయి. అక్షర తత్త్వం విక్రియను పొందినపుడు దానినుండి మహత్తత్త్వం ఆవిర్భవిస్తుంది. మహతత్త్వం నుండి అహంకారం, పంచభూతాలు, పంచగుణాలు, దశేంద్రియాలు, మనసు ఆవిర్భవిస్తాయి. ఇవన్నీ కలిపి ఇరవై నాలుగు తత్త్వాలు. క్షర తత్త్వాలన్నీ అక్షర తత్త్వం తాలూకు విలాసాలే అయినా అక్షర తత్త్వానికి ఎక్కడా, ఎప్పుడూ క్షర భావం ఉండదు. ఈ ఇరవై నాలుగు తత్త్వాలూ విజ్ఞానానికి అందుతాయి. కాని ఇరవై ఐదవదైన అక్షరమైన పరమతత్త్వం విజ్ఞానానికి అందదు. ఇది నాశనం లేనిది. స్వత:సిద్ధంగా నిర్గుణమైన అక్షర తత్త్వం తన విక్రియ అయిన ప్రకృతి గుణాలు తనకే సంక్రమించటం చేత తాను కూడా సగుణత్వాన్ని పొందుతుంది. మబ్బులు తొలగినపుడు పూర్ణచంద్రుడు ప్రకాశించిన విధంగా అక్షర తత్త్వం కూడా అఖండ శాంతిబోధతో మునుపటి గొప్పతనాన్ని పొంది మళ్ళీ ప్రకాశిస్తుంది." అని వశిష్ఠుడు క్షర, అక్షర తత్త్వాలను వివరించాడు. ఈ క్షర, అక్షర తత్త్వాలనే ప్రకృతి, పురుషులకు సంబంధించిన తత్త్వాలుగా కూడా వ్యాఖ్యానించాడు. సాంఖ్యులను ప్రకృతి వాదులుగా పేర్కొన్నాడు. ప్రకృతి, అవ్యక్తం, క్షేత్రం, ప్రధానం, సత్త్వం అనేవి ఒకే తత్త్వానికి గల పేర్లని చెప్పాడు.

"ప్రకృతి తనను తాను బుద్ధిగా, అహంకారంగా, పంచభూతాలుగా, శబ్దాది విషయాలుగా ఇంద్రియాలుగా విస్తరించుకొంటుంది. పురుషుని వలన ఈ విస్తరణ అంతా జరుగుతుంది. ప్రకృతిని ఎరిగినవాడు కనుక క్షేత్రజ్ఞుడని, ప్రకృతిలో ఉండటం వలన పురుషుడని జీవుడు పిలవబడతాడు. ప్రకృతి వేరు. పురుషుడు వేరు. ప్రకృతి జ్ఞానమైతే పురుషుడు తెలిసికొనవలసినవాడు. ప్రకృతికి గుణాలున్నాయి. పురుషుడు నిర్గుణుడు. పురుషుడు జ్ఞాని అయినప్పుడు ప్రకృతి మూల తత్త్వాలైన అహంకార, మమకారాలను వదిలించుకొంటాడు. అప్పుడు పురుషుడు నిశ్చయవృత్తితో నిరామయ నిర్మల పదాన్ని పొందుతాడు. ఈ విధంగా ప్రకృతిని విడిచిపెట్టిన పురుషుడు (ఇరవై ఐదవ తత్త్వం) అక్షరుడనబడతాడు. దీని కంటె

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పైన ఉన్న ఉత్తమతత్త్వాన్ని సాంఖ్యులు మాత్రమే గుర్తించారు. అది ఇరవై ఆరవదైన పరతత్త్వం. ఈ పరతత్త్వం జ్ఞానసంపన్నము. కొలతకు అందనిది. శాశ్వతమైనది. ఇది తన క్రింద నున్న తత్త్వాలను దర్శిస్తూ ప్రకాశిస్తుంది. దృశ్యమూ, అదృశ్యమూ అయిన జీవతత్త్వ, పరతత్త్వాలకు బ్రహ్మము అనే పేరు కూడా ఉంది. ప్రకృతికి ఆ పేరు లేదు. జీవుడు తనను తానను తెలుసుకొని పరతత్త్వాన్ని దర్శించేటప్పుడు ప్రకృతిగుణాలు నశిస్తాయి. తన్మయత్వాన్ని పొంది తన కేవల జీవతత్త్వ సిద్ధిని గ్రహిస్తాడు. ఆ తరువాత తనను తాను పరతత్త్వంగా దర్శించి అందులో లీనమౌతాడు. అదే అనంతపదం. నిరామయ స్థితి. అదే శివం, పరబ్రహ్మం, వికార రహితం, సనాతనమూ అయిన పదస్థానం" అని వశిష్ఠుడు క్షర, అక్షర తత్త్వాలనే ప్రకృతి, పురుషుల తత్త్వాలుగానూ ఎంతో వివరంగా వ్యాఖానించాడు.

జీవుడిని అక్షరమని, ప్రకృతిని క్షరమని అంటారు. కొందరు పెద్దలు ఈ రెండింటినీ క్షరాలని పేర్కొనగా మరికొందరు ఈ రెండింటినీ అక్షరాలని పేర్కొన్నారు. అది ఎలా సాధ్యమో వశిష్ఠుడు చక్కగా వివరించాడు. ఆద్యంతాలు లేకపోవటం, ఈశ్వరతత్త్వాన్ని కలిగి ఉండటం మొదలైనవి జీవుడికి, ప్రకృతికి ఉన్న సాదృశ్యాలు. అహంకారం మొదలైన ప్రకృతిగుణాలను పొందినపుడు పురుషుడు తనను తాను ప్రకృతిగా భావిస్తాడు కాబట్టి అతడిని క్షరము అనవచ్చు. ప్రకృతి పురుషుని పొందినపుడు గుణ వికార రహితంగా ఉంటుంది. కాబట్టి అప్పుడు దానిని నిర్గుణమని, అక్షరమని అనవచ్చు అని తెలిపాడు. (శాంతి-6-5- నుండి 64)

(ఊ) సనత్సుజాతుని ప్రబోధం :

సనత్సుజాతుడు కూడా ఇరవై నాలుగు తత్త్వాలను పేర్కొన్నాడు. అతడు "సముద్రంలో అలలు పుట్టినట్లుగా ఈ ఇరవై నాలుగు తత్త్వాలు విష్ణుమూర్తి నుండి ఉద్భవిస్తాయి. క్రమంగా తిరిగి ఆ దేవదేవునిలోనే లయమౌతాయి. వీటి వల్ల ఆయనకు ఏ విధమైన వికృతి కలగదు. అవ్యక్తమంటే మూలప్రకృతి. ఇరవై ఐదవ తత్త్వమే పరబ్రహ్మం. అతడే పురుషుడు. అవ్యక్తప్రకృతి పురుషచైతన్యం వల్ల చైతన్యవంతమై సృష్టి కార్యాన్ని నిర్వహిస్తుంది. ఈ విధంగా మహావిష్ణువే లోకకర్తయై శివుని వలన తిరిగి జగత్తును లయింపజేస్తున్నాడు" (ఆను-1-332 నుండి 334) అని వివరించాడు.

(ఋ) యాజ్ఞవల్క్యుని ప్రబోధం :

యాజ్ఞవల్క్యుడు ప్రకృతి, పురుషుల స్వరూప స్వభావాలను విపులంగా వివరించాడు. "ప్రకృతి సత్త్వ, రజో, తమో గుణాల ప్రభావం వల్ల అంతరాత్మలో వేర్వేరు వికృతులను కలిగిస్తుంది. అది దాని సహజ స్వభావం. పురుషుడు చైతన్య సహితుడు. ప్రకృతికి చైతన్యం లేదు. ప్రకృతి సదా తన గుణాల వైపు పురుషుని ఆకర్షిస్తుంది. పురుషుడు తనను తాను తెలుసుకోలేక ప్రకృతి గుణాల వైపు ఆకర్షించబడితే సంసార బద్ధుడై వేర్వేరు సుకృత, దుష్కృత కర్మలు ఆచరిస్తాడు. పురుషుడు తనను తాను తెలుసుకొంటే ప్రకృతి గుణాలలో తగులుకోకుండా శాశ్వతం, నిరంజనం, నిర్మలం, జరావిరహితం అయిన అచ్యుతపదాన్ని పొంది అక్షరుడౌతాడు."

ప్రకృతి అచేతన అని, పురుషుడు సచేతనుడని వస్తుతత్త్వం తెలిసిన మునీంద్రులు వర్ణించటానికి గల కారణాలను కూడా యాజ్ఞవల్క్యుడు తెలిపాడు. "సగుణమైన వస్తువు ఎన్నటికీ అగుణం కాజాలదు. ఇదే విధంగా అగుణమెన్నటికీ సగుణం కాజాలదు. సత్త్వాది గుణాలు కలిగి జడస్థితిలో ఉండే అవ్యక్తానికి (ప్రకృతికి) పురుషధర్మమైన (జీవాత్మ) చైతన్యం ఉండదు. పురుషుడు ప్రకృతిస్వరూపాన్ని సంపూర్ణంగా గ్రహిస్తాడు. కాని ప్రకృతికి ఆ వివేచనజ్ఞానం లేదు. పురుషుడు నిశ్చలదృష్టితో చూచి తనకన్నా పరతత్త్వం లేదని కూడా గ్రహించగలడు. ఈ కారణాల వలననే మునీంద్రులు ఆ తీరున వర్ణించారు." అని తెలిపాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

యాజ్ఞవల్క్యుడు వేదస్వరూపం గ్రహించని వాడి వేదాధ్యయనం వ్యర్థమని పేర్కొన్నాడు. "వేదార్థాన్ని గ్రహించట ం వలన క్షర-అక్షర-తత్త్వాల వివేకం కలుగుతుంది. క్షరాన్ని విడిచిపెట్టి అక్షర తత్త్వాన్ని స్వీకరించాలి. ఇరవై ఐదవదైన అక్షర తత్త్వాన్ని ఉపాసిస్తే క్రమంగా పురుషునికి కేవలత్వానుభూతి కలుగుతుంది. దానివలన ఇరవై ఆరవదైన పరతత్త్వం సాక్షాత్కరించి తాదాత్మ్యం కలుగుతుంది. ఈ విధంగా జీవాత్మ, పరమాత్మల ఏకత్వ మహిమను ఎరుకపరచటమే విజ్ఞానం చేసేపని. చిత్తశాంతి లేనివారికి పరానందం లభించదు. ఏకత్వ మహిమ సిద్ధించదు. మమకారాన్ని విడిచిపెట్టిన వారికి మోక్షం లభిస్తుంది. ఈ విధమైన సుజ్ఞానాన్ని పొందటం వల్ల మాత్రమే మానవుడు జనన మరణ చక్రం నుండి బయటప డగలడు." (శాంతి-6-95 నుండి 110, శాంతి-6-144 నుండి 168) అని సుజ్ఞానావశ్యకతను వివరించాడు.

(ఱూ) నారదుని ప్రబోధం :

అనుశాసనికపర్వంలో నారదుడు కూడా సాంఖ్య మతావలంబులు జ్ఞానం వలన మోక్షం పొందుతారని చెప్పాడు . "ఆత్మను సేవించటం మాని శారీరకమైన తపస్సు చేయటం వలన ప్రయోజనముండదు. అది పరమ ప్రయాసకరం. అవ్యక్తమనే పేరుగల ప్రకృతి ఇరవై ఐదవ తత్త్వమైన ఆత్మకు స్థానమై తన నిజ గుణాలైన సత్త్వ రజ స్తమస్సులను సాధనా లుగా గ్రహించి లోకాలను సృష్టిస్తుంది. అహంకారం పరిత్యాగం వలన ముక్తి లభిస్తుంది" (అను-5-244 నుండి 250) అని చెప్పాడు.

(ఎ) వార్ష్ణేయుని ప్రబోధం :

శాంతిపర్వంలో వార్ష్ణేయుడు శాస్త్రజ్ఞానాన్ని తెలుసుకోవటం వల్ల పరబ్రహ్మజ్ఞానం కలుగుతుందని చెప్పాడు. అత డు "పురుష సమ్మేళనం కారణంగా ప్రకృతి చైతన్యాన్ని పొందుతుంది. చైతన్యం నుండి బుద్ధి, దాని నుండి అహంకారం, ఆ అహంకారం నుండి క్రమంగా పంచభూతాలు ఏర్పడ్డాయి. బుద్ధికి మహత్తన్న వేరొక పేరున్నది. జ్ఞానేంద్రియాలు ఐదు , కర్మేంద్రియాలు ఐదు విషయ పంచకంతో, మనసుతో కలసి పదహారు వికృతులనబడతాయి. ప్రకృతి, వికృతులన్నీ ఒక దానితో మరొకటి మేళవించి పరమాత్మ నివాసం కొరకు శరీరంవలె కనిపిస్తూ ఈ అన్నింటికీ ఆదికర్త అయిన ఆ పరమా త్మకే సాధనాల రూపంలో ఉపకరిస్తున్నాయి. తొమ్మిది ద్వారాలున్న శరీరమనే పురంలో శయనించి ఉన్నందువల్ల ఆ పర మాత్మను పురుషుడు అంటారు. చెట్టులో అగ్ని దాగి ఉన్నట్లుగా దేహంలో భగవంతుడు ప్రచ్ఛన్నుడై ఉంటాడు. చెట్టును మధించినపుడు మాత్రమే అగ్ని కనిపిస్తుంది. అదేవిధంగా యోగ మధనం ద్వారా మాత్రమే పరమాత్మను దర్శించగలం. ఆ విధంగా కనిపించే పరమాత్మ తేజోరూపంలో ఉంటాడు. ఆ తేజో రూప పరమాత్మ నుండే ఈ సృష్టిలోని ప్రాణిలోకమ ంతా పుడుతుంది. ఆ తేజస్సు నుండే పెరుగుతుంది. చివరకు ఆ తేజస్సులోనే సమసిపోతుంది. ఈ సృష్టి, స్థితి, లయలనీ న్ను జరుగుతుండగా ఈ అన్నింటికీ సాక్షీభూతుడుగా దేహస్థుడైన పురుషుడు మిగులుతున్నాడు" (శాంతి-4-270 నుండి 27 8) అని వివరించాడు.

(ఏ) బృహస్పతి ప్రబోధం :

"పరబ్రహ్మ రస గంధ స్పర్శ రూప రహితం. పరబ్రహ్మతత్త్వం సాటిలేనిది. పోల్చి చెప్పటానికి వీలు లేనిది. ఆత్మ ఉనికికి ఆధారభూతమైనది. అందువల్ల ఇంద్రియాలు దానిని గ్రహించలేవు. స్త్రీ పున్నపుంసకత్వాది స్వభావాలు ప్రకృతిల ోనివి. పరబ్రహ్మ ప్రకృతికి అతీతం కాబట్టి ఆయా స్వభావాలకు దూరంగా జ్ఞానమనే దేహంతో వెలుగుతూ ఉంటుంది. వె లిగే దీపం తన కాంతితో ఇతర వస్తువులను ప్రకాశింపచేసే విధంగా జ్ఞానజ్యోతి తన కాంతితో ఇంద్రియాలను, మనసు ను చైతన్యవంతం చేసి వాటిలోని దోషాలను తొలగిస్తుంది." అని బృహస్పతి చెప్పాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చెట్టులో నిప్పు నిక్షిప్తమైన విధంగా శరీరంలో పరతత్త్వం దాగి ఉంటుందని వార్ష్ణేయుడు చెప్పిన ఉదాహరణనే ఇతడు కూడా చెప్పాడు. "కర్రలో నిక్షిప్తమై ఉన్న నిప్పును కర్రను కర్రతో మధిస్తే కనిపిస్తుందే తప్ప గొడ్డలితో నరికితేనో, పెకలిస్తేనో కనిపించదు. ఆ విధంగానే శరీరంలో దాగి ఉన్న పరతత్వాన్ని వేరొక విధానంలో తరచి తరచి చూచి గ్రహించాలి తప్ప శరీరాన్ని బాధించి, హింసించి తెలుసుకోలేము" అని చెప్పాడు.

"మనసుకూ, ఇంద్రియాలకూ అందనంత మాత్రాన ఈ శరీరంలో పరతత్త్వం లేదు అనటం సరికాదు. మన చాపులు వస్తువు యొక్క ఎదుటి భాగాన్నే చూడగలవు గాని అవతలి వైపును చూడలేవు. అంతమాత్రాన ఆ వస్తువుకు అవతలి వైపు లేదు అనగలమా? అన్నంత మాత్రాన అది లేకుండా పోతుందా? పశువును బంధించటానికి వల, పక్షిని పట్టుకోవటానికి ఉచ్చు మొదలైన సాధనాలు అవసరమైనట్లే పరతత్త్వాన్ని దర్శించాలంటే జ్ఞానసంపత్తి కావాలి. నరుడు బుద్ధిలోని మాలిన్యాన్ని తొలగించుకొంటే బుద్ధికి సాక్షీభూతుడైన పరమాత్మను దర్శించగలగుతాడు. అమావాస్యనాడు చంద్రుడు కనిపించనంత మాత్రాన చంద్రుని ఉనికికి భంగం కలగదు. అదే విధంగా నరుడు మలినమైన మనస్సు కారణంగా పరతత్త్వాన్ని గ్రహించలేకపోయినపుడు ఆ పరతత్వమే లేదని వాదించకూడదు. రాహువు కప్పివేసినపుడు సూర్యబింబం కనిపించనంత మాత్రాన అది లేదనలేము కదా ! అదే విధంగా అజ్ఞానం కప్పివేసినపుడు ఆత్మసాక్షాత్కారం లభించదు. అజ్ఞానం తొలగినపుడు మాత్రమే ఆత్మసాక్షాత్కారం కలుగుతుంది. కాబట్టి ఆత్మ శాశ్వతమైనదని గుర్తించాలి." అని ఆత్మ, పరతత్వాల ఉనికిని సందేహించే వారికి సోదాహరణంగా ఆయన సమాధాన మిచ్చాడు.

"జ్ఞానయోగం మానసిక ప్రక్రియ. ఆత్మజ్ఞత, అనాత్మజ్ఞత రెండూ మానసిక చర్యలే. స్వచ్ఛమైన మనసుతో కల్మషాలకు దూరంగా ఉన్న పురుషుడు ఆత్మజ్ఞుడౌతాడు. తనను తాను గ్రహించగలుగుతాడు. అయితే అదే మనసు కలతతో క్షుభితమై ఉన్నపుడు మాత్రం అతడు ఆత్మజ్ఞానాన్ని పొందలేక అనాత్మజ్ఞునిగా, అజ్ఞానిగా మిగిలిపోతాడు" (శాంతి-4-174 నుండి 185) అని వివరించాడు.

ముగింపు :

క్రమక్రమంగా ఇంద్రియాలను, మనసును, బుద్ధిని అధిగమిస్తే ఆత్మను, పరమాత్మను దర్శించవచ్చని మహర్షుల ప్రబోధము. మొదటగా ఇంద్రియనిగ్రహం సాధ్యమయితే మనసును నిగ్రహించటం సులభమౌతుంది. ఈ రెండూ పరస్పరాశ్రితాలు. ఇదే విషయం భగవద్గీతలో కూడా చెప్పబడింది.

ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గ స్తేషూపజాయతే ।
సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధో-భిజాయతే ॥
క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మృతి విభ్రమః ।
స్మృతిభ్రంశా ద్బుద్ధినాశో బుద్ధి నాశాత్ప్రణశ్యతి ॥ (భగవద్గీత -2-62,63)

మనుజుడు శబ్దాది విషయాలను చింతించటం వలన ఆయా విషయాల మీద ఆసక్తి కలుగుతుంది. దానితో మనసుకు అనుబంధమేర్పడుతుంది. ఆ అనుబంధం ముదిరి ఆ వస్తువును అనుభవించాలనే కోరికగా మారుతుంది. దానినే కామమంటారు. కోరిక కలిగినపుడు దానిని అనుభవించటానికి ఎవరైనా అడ్డుపడితే వారిపై క్రోధం కలుగుతుంది. క్రోధం కలిగితే మనిషి యుక్తాయుక్త విచక్షణను కోల్పోతాడు. అవేశంతో తననుతాను మరచిపోతాడు. దానివలన జ్ఞాపకశక్తి నశిస్తుంది. దానివలన బుద్ధి చెడుతుంది. చివరిక అతడు పూర్తిగా చెడినవాడవుతాడు ఇదంతా ఇంద్రియాల వల్లనే జరుగుతుంది. కాబట్టి ఆయా విషయాలమీదకు మనసు వెళ్ళకుండా శబ్ద స్పర్శాది విషయజాలంలో చిక్కుకోకుండా తనను తానును కాపాడుకోవాలి. అందుకే వ్యాసుడు, పరాశరుడు, యజ్ఞవల్క్యుడు, మార్కండేయుడు, బృహస్పతి మొదలైన మహర్షు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లందరూ ముక్తకంఠంతో ఇంద్రియనిగ్రహావశ్యకతను బోధించారు. స్థిత ప్రజ్ఞత, సమదృష్టి, సత్యం, నిగ్రహం, ఋజుత్వం , తపస్సు, అహింస, యోగసాధన మొదలైనవాటి సాయంతో ఇంద్రియాలను నిగ్రహించవచ్చునని వారు తెలిపారు. ఇంద్రియాలను వశం చేసుకొన్న మనిషి అవలీలగా నిశ్చల ధ్యానసమాధిలో ప్రవేశిస్తాడని మార్కండేయ మహర్షి అభిప్రాయం . ఇంద్రియనిగ్రహం కలిగినవానికే మనశ్శాంతి లభిస్తుందని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పాడు. ఇంద్రియనిగ్రహం, మనశ్శాంతి లేనివాడికి వివేకబుద్ధి కలగదు. ఆత్మచింతన కూడా కలగదు. ఆత్మచింతన లేనివాడికి శాంతి లభించదు. శాంతి లేనివాడికి సుఖం లభించదు అని శ్రీకృష్ణుడు తేల్చి చెప్పాడు. (భగవద్గీత-2-67) ఆత్మను, అటు పిమ్మట పరమాత్మను తెలుసుకోవటానికి కూడా ఇంద్రియనిగ్రహమే తొలిమెట్టుగా అటు మహర్షుల బోధలు, ఇటు భగవద్గీత తేల్చి చెప్పాయి.

ఆత్మ, పరమాత్మల అస్తిత్వాన్ని అంగీకరించని బుద్ధుడు కూడా ఇంద్రియనిగ్రహావశ్యకతను బోధించాడు. ఆయన మానవుడు అనుసరించాలని బోధించిన అష్టాంగమార్గంలో ఆరవదైన సమ్యక్ కృషి లక్ష్యం ఇంద్రియ నిగ్రహం ద్వారా మనసును ప్రక్షాళనచేసి మాలిన్యరహితంగా మార్చటమే.

ఆత్మ అనేది శరీరంలోనే ఉంటుంది. కానీ శరీరం కంటే వేరైనది. అది ఏ ప్రమాణానికీ గోచరం కాదు. పుణ్యకర్మలు ఆచరించటంచేత ప్రశాంతతను పొందినవారు, యోగశక్తి గలవారు మాత్రమే దానిని చూడగలరని వ్యాసుని ప్రబోధము. పంచభూతాలు, వాటి గుణాలు, పది ఇంద్రియాలు, మనసు, బుద్ధి, అహంకారం, ప్రకృతి అనేవి ఇరవై నాలుగు తత్త్వాలని, ఈ ఇరవై నాల్గు తత్త్వాల సముదాయమే దేహమని, ఆ దేహంలో దేహానికి భిన్నంగా ఇరవై అయిదవ తత్త్వమైన ఆత్మ ఉంటుందని, ఈ ఆత్మ ఇరవై ఆరవ తత్త్వమైన పరమాత్మకు తనకు అభేదాన్ని దర్శించగలిగితే అదే మోక్షమని సనత్కుమారుడు, వశిష్ఠుడు, సనత్సుజాతుడు, యాజ్ఞవల్క్యుడు బోధించారు. ఇంద్రియ నిగ్రహం ద్వారా చిత్త శాంతిని పొందినవారికే ఆత్మ సాక్షాత్కారం జరుగుతుందని, అటువంటి పుణ్యాత్ములే ఆత్మ, పరమాత్మల అద్వైతస్థితిని గుర్తించగలరని వారి అభిప్రాయం. వార్ష్ణేయుడు, నారదుడు కూడా ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. మనసుకూ, ఇంద్రియాలకు అందని ఆత్మ, పరమాత్మ తత్త్వాలను అంగీకరించేలా చేయటం కోసం అనేక ఉదాహరణలను ఇవ్వటం, దానినే సాంఖ్యమార్గంగా, క్షర, అక్షర తత్త్వంగా, ప్రకృతి, పురుష తత్త్వంగా, క్షేత్ర క్షేత్రజ్ఞ తత్త్వంగా అనేక పర్యాయాలు చెప్పిన విషయాన్నే చెప్పటం వీరి ప్రబోధాలలో గమనించవచ్చు. ఒకే మహర్షి ఈ విషయాన్ని చెపితే దానికి తగిన ప్రామాణ్యం ఉండకపోవచ్చు. ఇవన్నీ భీష్ముడు ధర్మరాజుకు బోధించినవే అయినా తన మాటలుగా కాక వేరు వేరు మహర్షుల ప్రబోధాలుగా వాటిని తెలపటం కూడా ఆ విషయానికి ప్రామాణ్యాన్ని కల్పించటం కోసమేనని భావించవచ్చు. వ్యాసుడు శుకునికి ఆత్మ, పరమాత్మతత్త్వాలను తెలియజెప్పినా అది కూడా భీష్ముని ద్వారానే ధర్మరాజుకు అందింది.

భగవద్గీతలో కూడా క్షేత్ర, క్షేత్రజ్ఞ తత్త్వం గురించిన, క్షర, అక్షర, పురుషోత్తమ స్వరూపం గురించిన వివరణ కనిపిస్తుంది.

ఇదం శరీరం కౌన్తేయ క్షేత్ర మిత్యభి ధీయతే ।
ఏత ద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥ (భగవద్గీత-13-1)
క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత! ।
క్షేత్ర క్షేత్రజ్ఞ యోఃజ్ఞానం యత్తద్ జ్ఞానం మతం మమ ॥
(భగవద్గీత-13-2)

శరీరం క్షేత్రమని, దానిని తెలుసుకొనేవాడు క్షేత్రజ్ఞుడని, భగవద్గీతలో చెప్పబడింది. సమస్త క్షేత్రాలలో (శరీరాలలో) ఉండే క్షేత్రజ్ఞుడు ఒక్కడేనని, అతడే పరమాత్మ అని, క్షేత్ర, క్షేత్రజ్ఞులకు సంబంధించిన జ్ఞానమే వాస్తవమైన జ్ఞానమని చెప్పబడింది. శరీరంలో సాక్షిరూపంలో ప్రకాశించే జీవాత్మ పరమాత్మ కంటె వేరు కాదని, రెండూ ఒకటేనని ఇక్కడ స్పష్టం చేయబడింది.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అలాగే శరీరం, జీవాత్మ, పరమాత్మలనే క్షర, అక్షర, పురుషోత్తమ స్వరూపాలుగా కూడా వర్ణించడం కనిపిస్తుంది.

ద్వా విమౌ పురుషౌ లోకే క్షర శ్చాక్షర ఏవచ ।
క్షర స్సర్వాణి భూతాని కూటస్థో–క్షర ఉచ్యతే ॥
ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః ।
యో లోకత్రయ మావిశ్య బిభ ర్త్యవ్యయ ఈశ్వరః ॥
యస్మాత్ క్షర మతీతో–హమక్ష రాదపి చోత్తమః ।
అతో–స్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ॥ (భగవద్గీత–15–16,17,18)

ప్రపంచంలోని చరాచర జీవుల దేహాలన్నీ క్షర పురుషులని, ఆ దేహాలలోని జీవులు, అక్షర పురుషులని, వీరిరు వురికీ భిన్నమైన పరమాత్మ ఒకటి ఉంటుందని అతడే ఉత్తమ పురుషుడని భగవద్గీత వ్యాఖ్యానిస్తుంది. ఇక్కడ కూడా పర మాత్మ దేహం కంటె, జీవుని కంటె వేరుగా వాటికి సాక్షిగా ఉన్నాడని, జీవుడు తన పురుషత్వంతో తృప్తిపడకుండా పురు షోత్తమత్వానికి అనగా ఆత్మస్థితికి ప్రయత్నించాలని సూచించబడింది. దీనినిబట్టి భారతంలో మహర్షులు ఏవిధంగా ఆత్మ , పరమాత్మల గురించి బోధించారో అదేవిధంగా భగవద్గీతలో కూడా బోధించబడిందని తెలుస్తున్నది.

భారతంలో ఈ ప్రబోధాలన్నీ ఎవరు ఎవరికి చేసినా చివరికి ధర్మరాజుకే బోధించబడ్డాయి. ఈ మోక్ష సంబంధ మైన ప్రబోధాలనన్నింటినీ చక్కగా ఆకళించుకొన్న ధర్మరాజు తుదకు బొందితోనే స్వర్గాన్ని చేరగలిగాడు.

అయితే కథలో ధర్మజునికి ఉద్దేశించినట్లు కనిపించినా నిజానికి సమాజంలోని ప్రతి మనిషినీ ఉద్దేశించి ఎంతో ప్రణాళికా బద్ధంగా వ్యాసుని చేత ఈ ప్రబోధాలు చేర్చబడ్డాయని భావించటానికి అవకాశం ఉన్నది. సహజంగా మనిషి స్వార్థపరుడు. స్వార్థం, లోభం అనే గుణాలు సమాజం విచ్ఛిన్నం కావటానికి కారణమౌతాయి. ఈ అంశాన్ని గమనించిన వ్యాసుడు ఉపనిషత్సారాన్ని జాగ్రత్తగా ఈ ప్రబోధాల రూపంలో కూర్చి, ఆత్మ, పరమాత్మ భావనలు ప్రజలు పూర్తిగా విశ్వసించగలిగేలా వారిలో కలిగే ప్రతి సందేహానికి సమాధానం లభించేలా వాటిని తీర్చిదిద్దాడు. దాని వలన ఆయన విజయ వంతంగా వైదిక మతావలంబు లందరూ పునర్జన్మ సిద్ధాంతాన్ని, కర్మ సిద్ధాంతాన్ని విశ్వసించేలా, స్వర్గం, నరకం వంటి కర్మ ఫలితాన్ని అనుభవింపజేసే తావులను విశ్వసించేలా చేయగలిగాడు. ఈ రకమైన విశ్వాసం ఎపుడైతే కలుగుతుందో సుఖాభిలాషి అయిన మానవుడు కష్టాలకు నిలయమైన సంసారబంధం నుండి విముక్తుడు కావడానికి, స్వర్గం వంటి ఉత్తమలోకాలు పొందటానికి ప్రయత్నంతో స్వార్థం, లోభం వంటి గుణాల నుండి బయటపడటానికి ప్రయత్నిస్తాడు . దాని వలన సమాజానికి మేలు కలుగుతుంది. అందువల్లనే వ్యాసుడు అటు భారతంలోనూ, ఇటు భగవద్గీతలోనూ కూ డా మోక్షానికై నరుడు ప్రయత్నించేలా ప్రేరణ నందించేలా ప్రబోధాలుండేలా జాగ్రత్త తీసుకొన్నాడు. తాను చేసే ప్రతి ప నిని పరమాత్మ గమనిస్తాడనే భావన, తాను చేసే తప్పులకు తప్పక శిక్షననుభవించవలసి వస్తుందనే భయం, తాను చేసే మంచి పనులకు సద్గతి లభిస్తుందనే ఆశలు కల్పించి వాటి సాయంతో మానవుడిని సన్మార్గుడిగా తీర్చిదిద్దాలనే ఆశయం తో వ్యాసుడు చేసిన ప్రయత్నం విజయవంతమైందనే చెప్పాలి.

ఆధారగ్రంథాలు :

కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతము, (ఆరణ్య, శాంతి, అనుశాసనిక పర్వములు), తిరుమల తిరుపతి దేవస్థా నములు, తిరుపతి

అమరకోశము **(గురుబాల ప్రబోధికా సహితము),** శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్స్, హైదరాబాద్, 1996.

గీతామకరందము, శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు, శ్రీ శుకబ్రహ్మాశ్రమము, కాళహస్తి, 1979

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"మహాభారతంలోని వృత్తులు - నాటి ప్రజల జీవన విధానం"

డా॥ డి.మస్తానమ్మ

ఎం.ఎ., ఎం.యిడి., పిహెచ్.డి., పి.డి.ఎఫ్(యు.జి.సి)
పూర్వ అధికార భాషా సంఘం సభ్యులు (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)
& వ్యవస్థాపక అధ్యక్షులుశంకరంబాడి సాహితీ పీఠం, తిరుపతి.
గిడుగు తెలుగు భాష పురస్కార గ్రహీత (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

ఆర్ష వాఙ్మయములో శ్రీ మహాభారతమునకు ఉన్నస్థానము ఇతర గ్రంథములకు లేదు. ఇది సామాన్య మానవుని మొదలు పరిణత ప్రజ్ఞగల విద్వల్లో కముల వరకు నిత్యోపయుక్తము. యథాతథముగా లోకులకుఉపయోగపడు ధర్మోపదేశమునందించిన ఆధ్యాత్మిక ధర్మ శాస్త్ర విషయబంధురమగు ప్రముఖ నిబంధము. ఇది లక్షశ్లోకాల బృహద్గ్రంథం. వ్యాసభగవానుడు మానవజాతిని ఉద్దేశించి సందేశాత్మకంగా చేసినరచన మహాభారతం. ఇలాంటి విశిష్టతలతోనే భారతానికంటే ముందే వెలువడిన గ్రంథం రామాయణము. "భారతీయ సాహిత్యానికి మకుటాయమానమైన గ్రంథాలు రెండు. వెుదటిది వాల్మీకి మహర్షి వేదోప బృంహణంగా అందించిన కమనీయమైన కావ్యం రామాయణం. రెండవది వ్యాసభగవానుడు లోకానికి అనుగ్రహించిన పంచమవేదమైన మహేతిహాసం మహాభారతం"[1]. ఈ మహాభారతం ప్రపంచ వాఙ్మయంలోనే సాటిలేని అత్యుత్తమమైన ఇతిహాసంగా గుర్తించబడింది. అందుచేత వ్యాసభగవానుడే దీని ప్రాశస్త్యాన్ని ఇలా వివరించాడు.

శ్లో॥ సర్వేషాం కవి ముఖ్యానాము ప జీవ్యో భవిష్యతి । - పర్జన్య ఇవ భూతా నామ క్ష యోభారతద్రుమః[2]॥

సకల ప్రాణులకు మేఘం జీవనాధారం అయినట్లు ఈ మహాభారతం మహాకవులకు ఆధారం అవుతుంది. అందుకే 'యదిహాస్తితదన్యత్రయన్నే హాస్తి నతత్ క్వచిత్' - ఇందులో లేనిది మరెక్కడా లేదని కీర్తించబడింది.

ఇంతటి విశిష్టత కలిగిన మహాభారతాన్ని మనం విశ్లేషించి చూస్తే ఎన్నో సామాజికాంశాలు బయటపడతాయి. ఆనాటి ప్రజల జీవన విధానం, వారు ఆచరించిన వృత్తులు, వివిధ వృత్తులవారికి నాడున్న ఆదరణవంటి ఎన్నో విషయాలు తేటతెల్లమౌతాయి. పౌరోహిత్యం, తపోవృత్తి, సూతవృత్తి, బోయలవృత్తి, యాదవుల పశుపాలకవృత్తి వంటివి ఎన్నో ఉన్నాయి. రాజసూయ యాగం నిర్విఘ్నంగా చేసి మయసభలో కొలువుదీరిన ధర్మరాజు వద్దకు నారదమహర్షివచ్చి వివిధ రాజనీతి, ధర్మాలను అడిగాడు. ఆ సందర్భంలో వారిరువురి సంభాషణలో కొన్ని వృత్తులు, ఆవృత్తి వారిపట్ల రాజు తీసికోవలసిన చర్యలు, జాగ్రత్తలు ప్రస్థావించబడ్డాయి. వ్యాపారులు, రైతులు, శిల్పులు వంటి వివిధ వృత్తులు వారి మాటల సందర్భంగా చర్చకువచ్చాయి.

శ్లో॥ కచ్చిదాయస్య చార్థేన చతుర్భాగేన వాపునః। - పాదభాగై స్త్రి భిర్వాపి వ్యయః సంశుధ్యతేతవ॥[3]

కష్టాలలో ఉన్న జ్ఞాతులను గురువులను వృద్ధులను వర్తకులను శిల్పులను ఆశ్రయించిన వాళ్లను ధన ధాన్యాదులిచ్చి చక్కగా ఆదుకొంటున్నావు గదా! గురువులను, వర్తకులను, శిల్పులను పై శ్లోకంలో ప్రస్తావించాడు. ఇంక రైతులనుగూర్చి ప్రత్యేకంగా ప్రస్తావించాడు నారదమహర్షి.

శ్లో॥ "కచ్చిద్రాష్ట్రే తదాకాని పూర్ణానిచ బృహన్తిచ । - భాగతో వినివిష్టాని న కృషిర్దేవ మాతృకా"॥ [4]

వ్యవసాయదారుడు అన్నమూ, విత్తనాలు లేక బాధపడడం లేదుకదా? వ్యవసాయదారులకు నూటికి ఒకటి చొప్పున వడ్డీతో వారికి అను గ్రహంగా, అప్పు ఇస్తున్నావు కదా? అని ప్రశ్నించాడు. అటు తరువాత వర్తకుల గురించి ప్రస్తావించాడు.

శ్లో॥ అగ్ని హోత్ర ఫలా వేదాः దత్త భుక్తఫలం ధనమ్। - రతిపుత్ర ఫలాదారాः శీలవృత్త ఫలం శ్రుతమ్॥

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లాభాలు సంపాదించుకొనడం కోసం దూరదేశాల నుండి వచ్చిన వర్తకులనుండి పన్నుమీద బ్రతికే వాళ్ళు నియమం ప్రకారం విధించిన పన్ను వసూలు చేస్తున్నారు కదా! అని తర్కించాడు. ఇక శిల్పులు బాగోగుల గురించి స్తావించాడు.

శ్లో॥ కచ్చిదభ్యాగతా దూరాద్వణితో లాభాకారణాత్। – యధోక్తమవ హార్యన్తే శుల్కం శుల్కోపజీవిభిః ॥[5]

శిల్పులందరికి నాలుగు మాసాలకు అవసరమైన దానికి తగ్గకుండా, వస్తువులు, శిల్పసాధనాలు, బాగుగా తప్పనిసరిగా ఇస్తున్నావు కదా! అని ప్రశ్నించాడు. దీనిని బట్టి వ్యాపారులు, రైతులు, శిల్పులు ఆనాడు ప్రధాన వృత్తి దారులుగా చెప్పవచ్చు. వారి మంచి చెడ్డలు చూడవలసిన బాధ్యత రాజుపైనే ఉందని నారదమహర్షి స్పష్టంచేశాడు. ఇవి ఆనాటి స్థితిగతులు కాదు, సార్వకాలిక సత్యాలు. నేటి పాలకులకు కూడా అవి శిరోధార్యాలే.

పురోహిత వృత్తి :– పురం యొక్క హితం కోరేవాడు పురోహితుడు. దైవార్చనతోబాటు ప్రజలకు సంబంధించిన వివిధ కర్మకాండలను చేయవలసిన బాధ్యత పురోహితునిదే. దీనితోబాటు రాజమందిరంలో ఉంటూ రాజుకు తగిన సూచనలు చేస్తూ, ఉత్తమ సలహాలు ఇస్తూ, రాజు చెప్పిన రాజకార్యాలు ముఖ్యంగా రాయబారులుగా విధులు నిర్వర్తించేవారు. భారతంలో ద్రుపదమహారాజు – తన పురోహితుని పాండవుల తరపున కౌరవుల వద్దకు రాయబారిగా పంపాడు. అతన్ని ఇలా ప్రశంసించి పంపాడు.

కం॥ "హితుఁడవు మతి మంతుండవు, చతురవచన
కోవిదుడవు సమయజ్ఞుఁడ వు
న్నత వంశ వర్ధనుఁడ వి౦, గిత వేదివి నెచ్చెలివి
సుకృతినట్లగుటన్

తే॥ నాకుఁ గర్తవ్య మగుపని నీకుఁజేయఁ,దగవు
కావున నెల్ల విధముల ఁబూని
పాండవార్థంబు ధృతరాష్ట్ర పాలికరిగి, నేర్పు పాటించి
కార్యంబు తీర్పవలయు"[6]

పాండవుల కోసం ధృతరాష్ట్రుని వద్దకు వెళ్లి, నేర్పుగా మాట్లాడి కార్యాన్ని నెరవేర్చాలని విన్నవించాడు.

తపోవృత్తి:– ఋషులకు, మునులకు, తపస్సు చేయడమే ప్రధానవృత్తి. చతురాశ్రమాలలో సన్యాసాశ్రమం నాల్గవది. వృద్ధాప్యంలో సన్యాసాశ్రమంలో శేషజీవితం గడిపేవారు. అరణ్యాలకు వెళ్లి మౌనముద్రతో కాలం వెలిబుచ్చేవారు. గాంధారి, ధృతరాష్ట్రులు ఆ విధంగానే గడిపారు. వారికి తోడుగా కుంతి, విదురుడు కూడా ఉండి అక్కడే తనువు చాలించారు. ఇంకా మునిదంపతుల శాపం పొందిన పాండురాజు రాజ్యానికి రాకుండా శతశృంగ పర్వతంలో తపము చేశాడు.

మ॥ యతి సంగంబుల సంగతిన్ దురిత కర్మాపేతుఁడై యేగి సం
తత సిద్ధామర యక్ష సేవిత సముద్యచ్ఛృంగమై యున్నయా
శతశృంగంబను పర్వతంబున శుభాచారుండు నిత్యవ్రతో
ద్యతుఁడై ఘోర తపంబు సేసె ముని బృందం బద్భుతం బందఁగన్[7]

పాండురాజు తపోనిష్టకు ముని బృందం ఆశ్చర్యపోయింది. లౌకిక విషయాలకు దూరంగా ఉండాలంటే మునివృత్తిలో తపోదీక్షతో కాలం గడపడం అత్యుత్తమ మార్గంగా వారు భావించారు.

సూతవృత్తి: సూతులనగా గుర్రాలుమేపెడివారు. గంగానదిలో కుంతిచేత పెట్టెలో పెట్టి వదలబడిన కర్ణుడు సూత దంపతులకే దొరుకుతాడు. అతన్ని వారు అపురూపంగా పెంచుతారు.

ఆ॥ "ఘన భుజుండు రాధయను దానిపతి యొక్క సూతు డరుగుదెంచి చూచి రత్న

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పుంజ భరిత మయినమంజసలో నున్న, కొడుకు దానితోన కొను చువచ్చి"[8]

ఆ బాలునికి ఆసూత దంపతులు వసుసేనుడని పేరు పెట్టారు. కుమారాస్త్ర విద్యాప్రదర్శన సందర్భంలో అర్జును నితో సమానంగా విద్యను ప్రదర్శించిన కర్ణుని కృపాచార్యాది పెద్దలు సూతకుల సంజాతుడని, క్షత్రియులతో పోటీపడుట కు సూత కులం వారికి అర్హత లేదని అదిక్షేపించారు. దీనిని బట్టి సూతకులం క్షత్రియుల కంటే అధమమైనదిగా చెప్పవ చ్చు.

బోయవృత్తి :- పక్షులను చంపితిని జీవించుట బోయల ప్రధానవృత్తి. పురాణాలలో బోయల ప్రస్తావన అక్కడక్కడ కనిపి స్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే రామాయణం పుట్టుకకు ప్రధాన కారణం బోయవాడు. అతడు క్రౌంచపక్షిని బాణంత ో కొట్టి చంపకుండా ఉండి ఉంటే వాల్మీకిలో కవితా వేశం పొంగి పొర్లేది కాదు. ఇక భారతంలో చూస్తే - ఏకలవ్యుడు బోయవాడు. పక్షులు, జంతువులు చంపి జీవించుట వారి ప్రధాన వృత్తి. భీష్ముడు ధర్మరాజుకు శరణాగత రక్షణ విధానా న్ని తెలుపుటకు బోయవాని వృత్తాంతాన్ని ఉదహరించాడు. "పాపాత్ముడొకబోయ పక్షుల వధియించి, తినియును బెక్కుమ్మి కొనియు నదియ బ్రదుకుగా దానికి, బహు సాధనంబులు, సవరించుకొని మహాటవిఁజరింప" (ఆంధ్ర మహాభారతము - శాంతిపర్వము- తృతీయా శ్వాసము - 307వ పద్యం) అంటూ ఆ బోయవాని జీవన శైలిని వర్ణించాడు.

ఇతరవృత్తులు :- అజ్ఞాతవాసకాలంలో పాండవులు, ద్రౌపది మారుపేర్లతో విరాటరాజు సభలో చేరారు. మొదట ధర్మరా జు కంకుడను పేరుతో సభలో చేరిపోయాడు. ద్యూత క్రీడలో మంచి నైపుణ్యం కలవాడని చెప్పుకొన్నాడు. భీముడు వల లుడనే పేరుతో చేరాడు. వివిధ రకాల రుచులతో గూడిన వంటలు చేయడంలో తాను నేర్పరినని చెప్పుకొన్నాడు. అర్జున ుడు బృహన్నల వేషంలో వెళ్లి సభలో చేరాడు. తనకు నృత్యగీతాలలో చక్కని ప్రావీణ్యం ఉందన్నాడు. నకులుడు తామగ్ర ంథి అనే పేరుతో వెళ్లి చేరాడు. గుర్రాలకు శిక్షణ - వాటికి చికిత్స చేయుటలో నిపుణుడనని చెప్పుకొన్నాడు. సహదేవుడు తంత్రీపాలుడు అనేపేరుతో వెళ్లి సభలో చేరాడు. తాను గో పర్యవేక్షణలో మంచి నేర్పరినని చెప్పుకున్నాడు. ఇక ద్రౌపతి సైరంధ్రి పేరుతో విరాట రాజు భార్య సుదేష్ణ వద్దకు వెళ్లింది. తాను విచిత్ర మైన పూలమాలలను, వివిధసుగంధ ద్రవ్యా లను తయారు చేయగలనన్నది. వీరు చెప్పిన పనులన్నిటినీ వృత్తులుగానే పరిగణింపవచ్చు. అదేవిధంగా యాదవులను పశుపాలకులుగా పరిగణించవచ్చు. ఇంకా భారతంలో చేపలు పట్టేవారిని గూర్చి గూడా చెప్పబడింది. యముడు గొప్ప శిల్పిగా మహాభారతం కీర్తిస్తున్నది. ఈ విధంగా మహాభారతంలో వివిధ వృత్తులు - వాటిని ఆచరించిన వారిని గూర్చి విపులంగా చర్చించడం జరిగింది. వీటి ఆధారంగా ఆనాటి ప్రజల జీవన విధానాన్ని నేటి తరానికి తెలియజేయవచ్చు.

పాద సూచికలు

1. మహాభారతసార సంగ్రహము - పుట : 23 ఉప్పులూరి కామేశ్వరరావు
ప్రచురణ : శ్రీ జయలక్ష్మి పబ్లికేషన్స్, హైదరాబాద్, 2012.
2. ఆదిపర్వం - 1 - 92వ శ్లోకం
3. సభాపర్వం - 5 - 71వ శ్లోకం
4. సభాపర్వం - 5 - 78వ శ్లోకం
5. సభాపర్వం - 5-113వ శ్లోకం
6. ఆంధ్ర మహాభారతం - ఉద్యోగ పర్వం - ప్రథమాశ్వాసం - 53, 54 పద్యాలు
7. ఆంధ్ర మహాభారతం - ఆదిపర్వం - పంచమాశ్వాసం - 64వ పద్యం
8. ఆంధ్రమహా భారతం - ఆదిపర్వం - పంచమాశ్వాసం - 31వ పద్యం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీమదాంధ్ర మహాభారతము: భీష్మ పర్వము-యుద్ధతంత్రం

డా॥ పులవర్తి పైడిరాజు
తెలుగు ఉపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వి.మాడుగుల, అనకాపల్లి జిల్లా

వ్యాస సంగ్రహం:

తిక్కన విరచితమగు భీష్మపర్వం నాటికీ నేటికీ ఎంతో విలువైన ఆదర్శత్వాన్ని ప్రదర్శించింది అని చెప్పడంలో ఏ విధమైన సందేహం లేదు. ముఖ్యంగా ఈ పర్వంలో చెప్పబడ్డ నీతి నేటి సమాజానికి కూడా అన్వయం చేసుకోగలిగేలా ఉండటం విశేషం. అలాంటి భీష్మపర్వాన్ని యుద్ధతంత్రాన్ని బోధించిన పర్వంగా చూడటంతోపాటు, సమాజానికి ఇచ్చిన సందేశమేంటో పరిశీలించాల్సిన అవసరముంది. మహాభారత భీష్మ పర్వంలోని విశేషాలు, ముఖ్యంగా కురుక్షేత్ర యుద్ధం లో భీష్మునిపాత్రను, భగవద్గీత సందేశాన్ని వివరిస్తాయి. జీవితాన్ని ఒక త్రాసుతో పోలుస్తూ, ధర్మం కోసం ప్రాణాలను ప ణంగా పెట్టిన భీష్ముని కర్మవీరత్వం, నిష్కామ కర్మను ఇక్కడ శ్లాఘించడం జరిగింది. యుద్ధ రంగంలో అర్జునుని విషాద ం, కృష్ణుని విశ్వరూప ప్రదర్శన, కౌరవ-పాండవ సేనల మధ్య జరిగిన భీకర పోరాట ఘట్టాలను ఈ భీష్మపర్వంలో చూ డొచ్చు. దుర్యోధనుని రాజస స్వభావం, ధర్మరాజు వినయం, యుద్ధతంత్రంలోని వ్యూహరచనలప్రాముఖ్యతను ఈ పర్వా న్ని ఆధారం చేసుకుని విశ్లేషించవచ్చు. భీష్ముని అజేయ పరాక్రమాన్ని మరియు యుద్ధ నియమాలను పాటిస్తూ ఆయన సాగించిన ధర్మ యుద్ధాన్ని గురించి ఈ పర్వం వివరించింది. ఇది కేవలం యుద్ధ వర్ణన మాత్రమే కాకుండా, మానవ జీ వితంలోని ధర్మసంకటాలను, ఆధ్యాత్మిక సత్యాలను ప్రతిబింబించే ఒక సమగ్ర వివరణగా ఈ పరిశీలనను చెప్పొచ్చు.

భీష్మపర్వం-వివిధ రకాల యుద్ధ వ్యూహాలు:

మహాభారతంలోని భీష్మ పర్వంలో, కురుక్షేత్ర యుద్ధం మొదటి పది రోజులలో కౌరవ, పాండవ పక్షాలు అనేక రకాల యుద్ధ వ్యూహాలను అనుసరించాయి. వాస్తవానికి యుద్ధ వ్యూహం అంటే సైన్యాన్ని ఒక నిర్దిష్టమైన ఆకృతిలో అవ ర్చి శత్రువును ఎదుర్కోవడం. వ్యూహం అంటే 'నిశితంగా ఆలోచించి రూపొందించిన సైనిక అమరిక' అని అర్థం. కౌటి ల్యుని అర్థశాస్త్రంతో పాటు ఇతర గ్రంథాల ప్రకారం వ్యూహాలు ప్రధానంగా నాలుగు రకాలు. ఈ పర్వంలో వివరించబడి న వివిధ వ్యూహాలను గురించి పరిశీలించినపుడు పలు అంశాలు ద్యోతకమవుతాయి. మౌలిక వ్యూహ రకాలు ఈ పర్వం ప్రకారం యుద్ధ వ్యూహాలు ప్రధానంగా నాలుగు రకాలు: 1. దండ వ్యూహం, 2. భోగ (సర్ప) వ్యూహం, 3. మండల వ్యూహం, 4. అసంహత వ్యూహం. ఇందులో మొదటిది దండ వ్యూహం. సైన్యాన్ని ఒక సరళ రేఖలో లేదా దండం వలె నిలబెట్టడం కనిపిస్తుంది. చూడ్డానికి దండం వలె కనిపించినా, యుద్ధ వ్యూహంలో ఇది ఒక గెలుపు వ్యూహంగా చెప్తారు . రెండోది భోగ (సర్ప) వ్యూహం, పాము వలె వంకరగా సైన్యాన్ని అమర్చడం. ఇలా అమర్చడం వల్ల శత్రువుకి మన వ ్యూహమేంటో తెలియక తికమక పడటం జరుగుతుంది. ఒక మూడవది మండల వ్యూహం, సైన్యాన్ని వృత్తాకారంలో అవ ర్చి యుద్ధం చేయడం. చూడ్డానికి ఇది ఒక దీర్ఘ వృత్తాకారంగా అనిపించినా, శత్రువును మట్టుపెట్టడానికి ఇది సరైన వ ్యూహంగా పేర్కొంటారు. ఇక నాల్గవది అసంహత వ్యూహం. విడివిడిగా ఉంటూనే సమన్వయంతో పనిచేసే సైనిక విభాగ ాల అమరిక. ఇది యుద్ధం చివరల్లో ప్రయోగించే వ్యూహం.

కురుక్షేత్ర యుద్ధం సమయంలో పది రోజుల యుద్ధంలో అనుసరించిన ప్రధాన వ్యూహాలు యుద్ధం జరిగిన ప ది రోజులలో ప్రతిరోజూ ఇరు పక్షాలు వేర్వేరు వ్యూహాలను వేసుకున్నాయి. రెండవ రోజు, కౌరవులు త్రిశృంగ వ్యూహాన్ని, పాండవులు క్రౌంచ వ్యూహాన్ని పన్నారు. మూడవ రోజు, కౌరవులు గరుడ వ్యూహాన్ని, పాండవులు అర్ధచంద్ర వ్యూహాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అనుసరించారు. నాల్గవ రోజు, ఇరు పక్షాలు తుముల యుద్ధ వ్యూహాన్ని అనుసరించాయి. ఐదవ రోజు, కౌరవులు మకర వ్యూహాన్ని, పాండవులు శ్యేన వ్యూహాన్ని పన్నారు. మకర వ్యూహం అంటే మొసలి ఆకారంలో సైన్యాన్ని అమర్చడం. ఆరవ రోజు, కౌరవులు క్రౌంచ వ్యూహాన్ని, పాండవులు మకర వ్యూహాన్ని పన్నారు. ఏడవ రోజు, కౌరవులు మండల వ్యూహాన్ని (వృత్తాకారం), పాండవులు వజ్ర వ్యూహాన్ని పన్నారు. భీష్ముడు సైన్యాన్ని మండల వ్యూహంలో (వృత్తాకారం) రక్షణగా నిలబెట్టగా, అర్జునుడు దానిని ఛేదించడానికి వజ్ర వ్యూహాన్ని పన్నాడు.ఎనిమిదవ రోజు, కౌరవులు కూర్మ వ్యూహాన్ని (తాబేలు ఆకారం), పాండవులు శృంగాటక వ్యూహాన్ని పన్నారు. తొమ్మిదవ రోజు, కౌరవులు సర్వతోభద్ర వ్యూహాన్ని, పాండవులు దృఢ వ్యూహాన్ని అనుసరించారు. సర్వతోభద్ర వ్యూహం అన్ని వైపులా భద్రతను ఇచ్చే వ్యూహం. భీష్ముడు అత్యంత కఠినమైన సర్వతోభద్ర వ్యూహాన్ని పన్నాడు, ఇది అన్ని వైపుల నుండి సైన్యానికి రక్షణ కల్పిస్తుంది. పదవ రోజు, కౌరవులు భీష్మ వ్యూహాన్ని, పాండవులు శిఖండి వ్యూహాన్ని పన్నారు. శిఖండిని ముందుంచి పాండవులు పన్నిన వ్యూహం భీష్ముని పతనానికి దారితీసింది.

యుద్ధంలో మరికొన్ని వ్యూహాల ప్రత్యేకతలు:

క్రౌంచ వ్యూహం: దీనిని కొంగ ఆకారంలో అమర్చుతారు. భీష్ముడు కౌరవ సైన్యం తరపున ఈ వ్యూహంలో ముక్కు భాగంలో నిలబడగా, ద్రోణుడు మరియు కృపాచార్యుడు కన్నుల స్థానంలో, అశ్వత్థామ శిరస్సు భాగంలో ఉంటారు.

అచల వ్యూహం: పాండవులు పన్నిన ఈ వ్యూహంలో పదాతి దళం, అశ్వ దళం, రథ దళం మరియు గజ దళాలను ఒకదాని వెనుక ఒకటి స్థిరంగా అమర్చుతారు.

నర వ్యూహం: భీష్ముడు ఒకరోజున నర వ్యూహాన్ని పన్నగా, దానికి ప్రతిగా పాండవులు అచల వ్యూహాన్ని నిర్మించారు.

సర్వతోభద్ర వ్యూహం: ఇది అత్యంత శక్తివంతమైన వ్యూహం. దీని ముఖ భాగంలో భీష్ముడు ఉండగా, ద్రోణుడు, భూరిశ్రవుడు, శల్యుడు మొదలైన వీరులు వివిధ అంగాలలో రక్షణగా ఉంటారు.

ఈ వ్యూహాలన్నీ శత్రు సైన్యాన్ని చుట్టుముట్టడానికి, తమ నాయకులను రక్షించుకోవడానికి మరియు యుద్ధంలో పైచేయి సాధించడానికి ఉపయోగించేవారు. మహాభారతంలోని భీష్మ పర్వం కేవలం ఒక యుద్ధ తంత్రాలను తెలిపే విశేషమే కాదు, అది ప్రాచీన భారతీయ యుద్ధ తంత్రాల సర్వస్వం అని చెప్పొచ్చు. ఈ పర్వంలో వివరించబడిన యుద్ధ తంత్రాన్ని మూడు ప్రధాన విభాగాలుగా విశ్లేషించవచ్చు.

యుద్ధ నీతి-వ్యూహాత్మక లోతులు:

భీష్మ పర్వంలో కేవలం శారీరక బలమే కాకుండా, మానసిక మరియు నైతిక యుద్ధ తంత్రాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. దీనిలో భాగంగా ప్రధానంగా చర్చించాల్సింది ధర్మ యుద్ధ నియమాలు. యుద్ధం ప్రారంభానికి ముందు ఇరు పక్షాలు కొన్ని నియమాలను అంగీకరించాయి. ఆయుధం లేని వారిని, శరణు కోరిన వారిని, యుద్ధం నుండి తప్పుకున్న వారిని, మరియు మహిళలను (లేదా మహిళలుగా ఉండి పురుషులుగా మారిన వారిని) కొట్టకూడదు. భీష్ముడు శిఖండి పై ఆయుధం పట్టకపోవడానికి ఇదే కారణం. తరవాత చెప్పుకోదగినది నాయకత్వ తంత్రం. వ్యూహం పన్నడంలో సేనాపతి పాత్ర కీలకం. సైన్యాన్ని ఏ ఏ స్థానాల్లో అమర్చాలి, ఏ వీరుడు ఏ అంగాన్ని రక్షించాలి అనేది సేనాపతి నిర్ణయిస్తాడు. యుద్ధాన్ని ఒక 'రసజ్ఞ' (యుద్ధ క్రీడ)గా అభివర్ణించారు. అంటే ఇది కేవలం చంపుకోవడం కాదు, శౌర్య ప్రదర్శన.

ఇక ముఖ్యంగా చెప్పుకోదగినది శ్రీకృష్ణుని వ్యూహం. ఆయుధం పట్టనని ప్రతిన పూనినప్పటికీ, కృష్ణుడు అర్జునుడికి సారథిగా ఉండి మానసిక ధైర్యాన్ని అందించడం మరియు భీష్ముని బలహీనతలను పాండవులకు తెలపడం ఒక గొ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్ప వ్యూహాత్మక తంత్రం. భీష్మ పర్వంలో చెప్పబడిన ఈ యుద్ధ తంత్రాలు శత్రువు బలాబలాలను బట్టి ప్రతిరోజూ మారుతూ, అత్యంత శాస్త్రీయంగా, పరిశోధనాత్మకంగా రూపొందించబడ్డాయి. ఇవి కేవలం కథలు కావు, ప్రాచీన భారతీయ రక్షణ రంగ నైపుణ్యానికి నిదర్శనాలు.

యుద్ధంలో కృష్ణుని సలహాలు: యుద్ధ తంత్రాలలో శ్రీకృష్ణుడి సలహాలు పాండవులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. మహాభారతంలోని భీష్మ పర్వంలో వివరించబడిన యుద్ధ తంత్రాలలో శ్రీకృష్ణుడి సలహాల పాత్ర పాండవుల విజయానికి అత్యంత కీలకమని చెప్పొచ్చు. కృష్ణుడు కేవలం సారథిగానే కాకుండా, పాండవులకు మార్గదర్శిగా, వ్యూహకర్తగా, రక్షకుడిగా దర్శనమిస్తాడు. శ్రీకృష్ణుడి సలహాలు పాండవులకు ఉపయోగపడిన తీరు గమనిస్తే, ప్రధానంగా అర్జునుడి విషాదాన్ని పోగొట్టడం (భగవద్గీత బోధన) కనిపిస్తుంది. ***"కేవలము నొకండ వనయము సర్వధర్మ వికల్పముల నెడల విడిచి దృఢంబుగ నను నొక్కరు శరణంబుగా ననుసరించుము సకల దురితముల నుండి దొలగించి నిన్ను బ్రమోదమెందజేతు"*** (టి.టి.డి. మహాభారతం, భీష్మపర్వం, 224వ పద్యం) అని అనడంలో అర్జునుడిలో కదలిక తీసుకురావడమే ప్రధానమనిపిస్తుంది. యుద్ధం ప్రారంభంలో అర్జునుడు తన బంధువులను, గురువులను చూసి యుద్ధం చేయనని నిరాశలో ఉన్నప్పుడు, కృష్ణుడు అతనికి భగవద్గీతను బోధించి కర్తవ్యాన్ని గుర్తుచేశారు. దీనివల్ల అర్జునుడు తన మోహాన్ని వీడి, యుద్ధానికి సిద్ధమయ్యాడు. అలాగే భీష్ముని పతనానికి చేసిన వ్యూహ రచన గొప్పగా ఉంటుంది. భీష్ముడు యుద్ధంలో అజేయుడిగా ఉన్నప్పుడు, అతడిని ఎలా ఓడించాలో కృష్ణుడు పాండవులకు మార్గం చూపాడు. శిఖండిని ముందుంచి అర్జునుడు యుద్ధం చేయాలని కృష్ణుడు సలహా ఇచ్చాడు. భీష్ముడు శిఖండిపై ఆయుధం పట్టడని తెలిసిన కృష్ణుడు, ఆ సమయాన్ని అనుకూలంగా మార్చుకుని అర్జునుడి ద్వారా భీష్ముని పడగొట్టేలా వ్యూహం పన్నడం కనిపిస్తుంది. ధర్మరాజుకు ధైర్యం నింపడం మరో ప్రధానాంశం. ***"ఓ కృష్ణ! ఉపసంహరింపు... నిట్టలు బలంబున నీవు దిగిన భీష్మునికి తప్పినను బ్రతిజ్ఞాపరుడైన ధర్మసుతుని ధైర్యము బాహువీర్యము రూపమాసిపోక కావడుము..."***(టి.టి.డి. మహాభారతం, భీష్మపర్వం, 160 వ పద్యం) అనడంలో ఇదే ఆంతర్యం. యుద్ధం జరుగుతున్న కొద్దీ భీష్ముని బాణాల ధాటికి పాండవ సైన్యం కకావికలమై, ధర్మరాజు నిరాశకు లోనైనప్పుడు, కృష్ణుడు అతడికి ఓదార్పునిచ్చి పాండవ వీరుల బలాన్ని గుర్తుచేశారు. పాండవుల పక్షాన దైవబలం ఉందని, విజయం తప్పదని ధర్మరాజులో ధైర్యాన్ని నింపారు. అలాగే అర్జునుడు భీష్ముడిపై మృదువుగా పోరాడుతున్నప్పుడు, పాండవులకు కలుగుతున్న నష్టాన్ని గమనించిన కృష్ణుడు, ఆయుధం పట్టనన్న తన ప్రతిజ్ఞను సైతం పక్కనెట్టి, కోపంతో రథ చక్రం పట్టుకుని భీష్ముని సంహరించడానికి దూకుతాడు. ఈ చర్య అర్జునుడిని మేల్కొలిపి, అతడు మరింత తీవ్రంగా యుద్ధం చేసేలా ప్రేరేపించింది.

అనల జ్వాలలు పర్వు నీ ముఖములం దా ధార్త రాష్ట్ర ప్రజం
బును భీష్మాదులు నిద్దెసం గలుగు నీ భూపాలలోకంబు గ్ర
క్కున నొక్కుమ్మడి వచ్చి చొచ్చెదరు, నాకుం చెప్పవే యెవ్వరో
యని శంకించెద నిన్ను భూరికరుణాయత్తైక చిత్తుండవై "

(భీష్మపర్వం–ప్రథమాశ్వాసం, పద్యం,214)

అని కృష్ణుని ప్రతాపాన్ని దగ్గరుండి చూశాడు అర్జునుడు. యోగేశ్వరుడిగా విజయాన్ని నిర్ధారించడం ఈ యుద్ధ భూమిలోనే కనిపిస్తుంది. **"యత్ర యోగేశ్వరः కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరः.."** (టి.టి.డి. మహాభారతం, భీష్మపర్వం, సంపుటం–8, పీఠిక, పుట:44)) అన్న సూక్తి ప్రకారం, కృష్ణుడు ఉన్నచోటే విజయం, సంపద, మరియు నీతి ఉంటాయని చెప్పబడింది. ఈ విధంగా కృష్ణుడి సూచనల వల్ల పాండవులు అధర్మ పక్షాన ఉన్న భీష్ముని వంటి గొప్ప వీరులను కూడా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జయించగలిగారు. సేనాపతి ఎంపికలో కృష్ణుని సలహా చాలా ఉపయోగపడింది. పాండవ సైన్యానికి ఎవరిని సేనాపతి గా చేయాలి మరియు వ్యూహాలను ఎలా అమలు చేయాలి అనే విషయంలో కృష్ణుడి సలహాలు పాండవులకు రక్షణ కవచంలా పనిచేశాయి అని చెప్పొచ్చు. మొత్తంగా, కృష్ణుడి వ్యూహాత్మక సలహాలు, యుద్ధ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు పాండవులను మానసిక కుంగుబాటు నుండి రక్షించడమే కాకుండా, శత్రు పక్షంలోని అజేయులైన వీరులను ఓడించడానికి మార్గం సుగమం చేశాయి.

ధర్మ యుద్ధం కోసం అంగీకరించిన ప్రధాన నియమాలు: మహాభారతంలోని భీష్మ పర్వంలో ఉన్న అంశాల ప్రకారం, కురుక్షేత్ర యుద్ధం ధర్మబద్ధంగా జరగడానికి కౌరవ, పాండవ పక్షాలు కొన్ని ప్రధాన నియమాలను అంగీకరించాయి.

1.ఆయుధం లేని వారిని లేదా నిరాయుధులను కొట్టకూడదు: యుద్ధం చేసేటప్పుడు శత్రువు చేతిలో ఆయుధం లేనప్పుడు లేదా అతని ఆయుధం విరిగిపోయినప్పుడు అతనిపై దాడి చేయకూడదు.

2.పారిపోతున్న వారిని సంహరించకూడదు: యుద్ధ భూమి నుండి భయంతో పారిపోతున్న వారిని లేదా శరణు కోరిన వారిని చంపకూడదు.

3.నేలపైన పడిపోయిన వారిపై దాడి చేయకూడదు: యుద్ధంలో రథం లేదా వాహనం నుండి నేలపై పడిపోయిన శత్రువుపై ఆయుధ ప్రయోగం చేయడం ధర్మం కాదు.

4.సంభాషణలో ఉన్నప్పుడు దాడి చేయకూడదు: ఇరు పక్షాల వీరులు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్న సమయంలో లేదా చర్చలు జరుగుతున్నప్పుడు వారిపై బాణ ప్రయోగం చేయకూడదు.

5.స్త్రీలను లేదా శిఖండి వంటి వారిని ఎదుర్కోకూడదు: యుద్ధంలో స్త్రీలను సంహరించకూడదు. అలాగే పూర్వం స్త్రీగా పుట్టి, తర్వాత పురుషుడిగా మారిన వారిని (ఉదాహరణకు శిఖండి) ఎదుర్కోకూడదని భీష్ముడు నియమంగా పెట్టుకున్నాడు.

6.సమాన బలవంతుల మధ్య పోరాటం: యుద్ధం కేవలం సమాన బలవంతుల మధ్యే జరగాలి (రథికుడితో రథికుడు, పదాతి దళంతో పదాతి దళం) మరియు ఒకరు మరొకరితో పోరాడుతున్నప్పుడు మూడవ వ్యక్తి జోక్యం చేసుకోకూడదు.

ఈ నియమాలు యుద్ధాన్ని కేవలం ప్రాణ నష్టంగా కాకుండా, ఒక వీర క్రీడగా, ధర్మబద్ధమైన శౌర్య ప్రదర్శనగా మార్చడానికి రూపొందించబడ్డాయి. భీష్ముడు ఈ నియమాలకు కట్టుబడి ఉండటం వల్లే పాండవులు శిఖండిని అడ్డుపెట్టుకుని ఆయనను ఓడించగలిగారు.

భీష్మ పర్వం-ధర్మ యుద్ధ నియమాలు నేటి సమాజ అన్వయం: మహాభారతంలోని భీష్మ పర్వం కేవలం ఒక యుద్ధ కథాంశం మాత్రమే కాదు, అది మానవాళికి అవసరమైన నైతిక విలువలు, యుద్ధ నీతిని బోధించే ఒక గొప్ప నిధి. అప్పట్లో ధర్మ యుద్ధం కోసం అంగీకరించిన నియమాలు నేటి ఆధునిక కాలంలో కూడా అంతర్జాతీయ చట్టాలు మరియు మానవీయ విలువల రూపంలో వర్తిస్తున్నాయి. భీష్మ పర్వంలోని ధర్మ యుద్ధ నియమాల సమకాలీన అన్వయం పరిశీలిస్తే,

1. నిరాయుధుల మరియు శరణు కోరిన వారి రక్షణ భీష్మ పర్వంలో యుద్ధం ప్రారంభానికి ముందు కుదుర్చుకున్న ప్రధాన నియమం ఏమిటంటే, చేతిలో ఆయుధం లేని వారిని, ఆయుధం విరిగిపోయిన వారిని లేదా శరణు కోరిన వారిని చంపకూడదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నేటి అన్వయం: ప్రస్తుత కాలంలో అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న జెనీవా, పంచశీల ఒప్పందాలు కూడా సరిగ్గా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. యుద్ధంలో లొంగిపోయిన సైనికులను లేదా గాయపడి ఆయుధం పట్టలేని స్థితిలో ఉన్నవారిని చంపడం యుద్ధ నేరంగా పరిగణించబడుతుంది.

2. సమాన బలవంతుల మధ్య పోరాటం ఒక రథికుడు రథికుడితోనే, పదాతి దళం పదాతి దళంతోనే పోరాడాలనేది నాటి నియమం. ఒకరు మరొకరితో పోరాడుతున్నప్పుడు మూడవ వ్యక్తి జోక్యం చేసుకోకూడదు.

నేటి అన్వయం: ఇది నేటి కాలంలో వృత్తిపరమైన పోరాట పద్ధతులకు పునాది వంటిది. పౌరులపైన కాకుండా, కేవలం శత్రు సైన్యంపైనే దాడి చేయాలనే నియమం దీనికి దగ్గరగా ఉంటుంది.

3. చర్చల సమయంలో, విశ్రాంతి సమయంలో దాడి చేయరాదు దీని ప్రకారం, ఇరు పక్షాలు మాట్లాడుకుంటున్నప్పుడు లేదా చర్చలలో ఉన్నప్పుడు వారిపై బాణ ప్రయోగం చేయడం నిషేధం. అలాగే రాత్రి వేళల్లో యుద్ధం నిలిపివేయాలి.

నేటి అన్వయం: ఆధునిక యుద్ధాలలో సంధి, దౌత్యపరమైన చర్చలు జరుగుతున్నప్పుడు దాడులు చేయకూడదు. ఇది పరస్పర గౌరవం, శాంతి వైపు అడుగులు వేయడానికి దోహదపడుతుంది.

4. మహిళలు మరియు బలహీనుల పట్ల గౌరవం యుద్ధంలో స్త్రీలను లేదా స్త్రీల నుండి పురుషులుగా మారిన వారిని ఎదుర్కోకూడదని భీష్ముడు నియమంగా పెట్టుకున్నాడు.

నేటి అన్వయం: ఆధునిక యుద్ధాల్లో కూడా మహిళలు, పిల్లలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకోకూడదు. యుద్ధ క్షేత్రంలో లేని పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం నేటి అంతర్జాతీయ చట్టాల ముఖ్య ఉద్దేశ్యం.

5. నాయకత్వం, బాధ్యత (ధర్మం) భీష్మ పర్వంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన భగవద్గీత, ఫలితం ఆశించకుండా కర్తవ్యాన్ని నిర్వహించమని చెబుతుంది. నాయకుడు కేవలం అధికారం కోసమే కాకుండా, న్యాయం, కరుణతో పాలించాలని వనరులు పేర్కొంటున్నాయి.

నేటి అన్వయం: ఈ సూత్రం నేటి సైనిక నాయకత్వానికి, వృత్తిపరమైన నైతికతకు మార్గదర్శకంగా ఉంది.

చివరిగా యుద్ధం అనేది కేవలం విధ్వంసం కోసం కాకుండా, శాంతి స్థాపన మరియు ధర్మం కోసం ఉండాలనే ఆలోచన నేటికీ ఆవశ్యకం. భీష్మ పర్వంలో వివరించబడిన నియమాలు కేవలం ఒక కాలానికి పరిమితం కావు. అవి మానవత్వం, క్రమశిక్షణ, నైతికతకు సంబంధించిన సార్వత్రిక సూత్రాలు. ఇవి ఆధునిక సమాజంలో కూడా శాంతి, న్యాయం పరిరక్షణకు అత్యంత అవసరమైనవిగా భావించవచ్చు.

ఆధారగ్రంథాలు: 1.మదాంధ్ర మహాభారతము(రెండవ ముద్రణ), డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం(ప్రధాన సంపాదకులు) టిటిడి ప్రచురణ, తిరుపతి, 2013.

2.మహాభారతం మన చరిత్రే, కల్లూరి భాస్కరం, 2023

3.మహాభారత సారోద్ధారము, బ్రహ్మశ్రీ ముల్లుకుట్ల నరశింహావధానీ పాకయజీ, మారుతీ పబ్లికేషన్స్.

4.మహాభారతం(భరత భవదీప వ్యాఖ్యానం), శ్రీ నీలకంఠ చతుర్ధర్, చిత్రశాల ప్రెస్, సదాశివ పేట,పూణె,2013.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మహాభారతంలో 'ఉపాఖ్యానాలు' – 'ధర్మం'

డా. సిహెచ్. తారకేశ్వరరావు

తెలుగు ఉపన్యాసకులు,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజాం – శ్రీకాకుళం జిల్లా.

మహాభారతం ధర్మోపదేశ ప్రధానమైన గ్రంధం. వ్యాసుడు అనేక సన్నివేశాలతో, పాత్రలతో, కథలతో ఈ అంశాన్ని గ్రంధ చివరికంటూ చెబుతూ వెళ్లారు. ధర్మం నిత్యమైనది, సత్యమైనది. 'ధర్మం' విషయంలో శ్రద్ధ వహిస్తే అర్ధ – కామాలు వాటంతటవే చక్కబడతాయని వ్యాసుని బోధ.

'ఊర్ధ్వబాహుర్వి రౌమ్యేషసచ కశ్చిచ్ఛృణోలి మామ్, ధర్మాదర్ధశ్చ కామశ్చ స ధర్మ: కిం స సేవ్యతే'

అని అతని వివరణ. అనగా కామంచేతగాని, భయంచేతగాని, లోభముచేతగాని, చివరికి ప్రాణాలు రక్షించుకోవడానికి గాని ఎప్పుడూ ధర్మాన్ని విడువకూడదు. ఎందువలననగా – ధర్మం నిత్యమైనది. సుఖదుఃఖాలు అనిత్యమైనవి. కనుకనే భారతానికి భారతమే సాటి. కౌరవ పాండవుల కథతో పాటు ప్రసంగవశంచేత అనేకమైన కథలు, ఉపన్యాసాలు, చేర్చటం చేత దీనికింత వైశిష్ట్యం లభించింది. మహాభారతంలో అనేకానేక ఉపాఖ్యానాలున్నాయి. ఇవన్నీ ధర్మ బద్ధమైన జీవనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తున్నాయి. మానవ జీవనక్రమంలో జరిగే ప్రతీ క్రియా ధర్మశీలమయినది కాకుంటే వ్యక్తి అధోలోకాలకు జారిపోవటం తధ్యమానే ఈ గ్రంధం చెబుతుంది. అయితే మహాభారతంలో దాదాపు వెయ్యి వరకు ఉపాఖ్యానాలున్నాయి. మహాభారత ఉపాఖ్యానాల సర్వస్వం, ప్రధాన కథకు మించిన ఉపన్యాసాలున్నాయి. ఒక్క ఆదిపర్వంలోనే నలభై వరకు ఉపాఖ్యానాలున్నాయి. శాంతిపర్వంలో కూడా ఇదే సంఖ్యలో కనిపిస్తాయి. (వెయ్యి కథనాలను వివరించటానికి స్థల, సమయభావాలున్నాయి) కనుక శాంతి పర్వంలోని ఒకటి రెండు ఉపాఖ్యానాల్లోని 'ధర్మం'ను మాత్రమే రేఖామాత్రంగా చర్చించదలుచుకున్నాను.

ఉపాఖ్యానమనే పదానికి నిఘంటువు "చెప్పుట, కథ, పూర చరిత్రము చెప్పుట, గ్రంథమ'నే అర్థాలను వివరిస్తుంది. శివరాంఆప్టే 'చిన్నాకథ, గల్పిక, ఆఖ్యాయిక, ఉపాఖ్యానైర్వీనా తవాద్భారతం ప్రోచ్యతే బుధైః' 'అని చెబుతారు'. 'నిర్వచించుట, ఇతిహాసము, కథ, కథనము, సందర్భానుసారము

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వాడుపబడు మరొక కథ' అని శబద్ధార్థచంద్రిక అర్థానిచ్చింది. రామాయణ కథ కూడా మహాభారతంలో ఉపాఖ్యానంగానే ఉంది. 'శాంతి పర్వం'లో అనేకమయిన ఉపాఖ్యానాలున్నాయి. యుద్ధానంతరం ధర్మరాజులో ఆత్మన్యూనత పెరిగింది. ముఖ్యంగా కర్ణుని మరణం, అతను తన సోదరుడని తల్లి కుంతి తెలియజేయటం వంటి అంశాల ప్రస్తావన ఇందులో ఉంది. ఆ సందర్భంలో అతడు 'ఆత్మపరిత్యాగం' చేసుకుందామనుకున్నాడు. రాజ్యం తమ్ముళ్లకు వదిలి వనవాసం స్వీకరిద్దమనుకున్నాడు. కానీ తల్లి, సోదరులు, నారదుడు, గురువులు, అతనిని వారించారు. ధర్మం గురించి తెలిసిన నీవే ధర్మ విహితుడవై ధుఃఖించటం మంచిది కాదని చెప్పారు. ఇది త్యాగం కాదని అన్నారు.

ఆపత్కాలే హిసంన్యాసః కర్తవ్య ఇతి శిష్యతే - జరయాభి పరీతేస శత్రు భర్త్యం'ర తేనవా (శాంతి పర్వం)

ధర్మ వ్యతిరేక క్రమమని చెప్పారు. ఎవడైన రాజు సన్యాసం వలన సిద్ధి పొందినట్లయితే పర్వతాలు, వృక్షాలు అతి శీఘ్రంగా సిద్ధి పొంది ఉండాలి. ఎందుకంటే ఇవన్నీ నిత్య సన్యాసులని ఓదార్చేరు. శాంతి పర్వంలో ధర్మరాజు మనస్సుకు శాంతి కలిగే విధంగా అపూర్వ తత్వ విశేషాలను వివరించాడు భీష్ముడు. తత్వంతోపాటు చిన్న ఉపాఖ్యానాలను వివరిస్తూ, వాటి ద్వారా సార్వకాలీన సార్వజనీన సందేశాలు నాటి – నేటి – రేపటి సమాజాని కందేటట్టు చేశారు. రెండు మూడు కథల్ని మాత్రమే స్మశియించుకోవాలి. అందు ఒకటి కపోతోపాఖ్యానం. ఈ కథలో శరణాగతి రక్షణం వలన కలిగే పుణ్యం యుధిష్టరుడు తెలుసుకున్నాడు. ఈ కథ దాదాపుగా అందరికీ విదితమే. బోయవాడు పక్షులను పట్టుకొని అమ్ముకొంటాడు, ఆకలి తీర్చుకుంటాడు. ఒకరోజు పెద్ద వర్షం, ఆకలి, చలి. ఈ స్థితిలో అతనో చెట్టు క్రిందకు చేరాడు . వలలో పట్టుకున్న పక్షులు, అందులో ఒక పెంటి పావురం. ఆ చెట్టుపైన పోతు పావురం. ఈ రెండు పావురాలు అతిధిని సత్కరించుకోవాలని తలిచాయి. ఆ కపోత దంపతుల్లో చెట్టుపైన ఉన్న పావురం చితి పేర్చి అతని చలిపోగొట్టింది. అతనికాహారంగా అగ్నిలో దూకింది. అది చూసిన బోయ పశ్చాత్తాపం పొంది వలలోని పక్షులను వదిలేశాడు. వాటిలో ఆడ పావురం కూడా ఉంది. అది అగ్నిలోపడి చనిపోయిన పావురం యొక్క భార్య. భర్త పోయిన తరువాత నేను బ్రతికి ఉండటంలో అర్థం లేదనుకుంది.

నన్ను మనమున దేల్చి యానంద మొందు - గేలిసలిపెడు నీదగు లీల మరవ
నావసంబే ప్రాణేశ! ప్రాణంబు లిపుడ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నిన్ను కూర్చి యేతెంతు నీవన్న కడకు (శాంతిపర్వం) అలా నిర్ణయించుకొని ఆ కపోతి అగ్నిలో దూకింది. ఓ చిన్న పక్షి చేసిన ఈపని నెటితరానికి కూడా ఓ నీతి సూత్రమే. చిన్న చిన్న సహాయాలు చేసి అపర శిబి, దధీచిల వలే ఫోటోలకు ఫోజులిస్తున్న వారికి ఈ కపోత త్యాగం, దాంపత్యం, సంసారం, వైవాహిక బంధాలు వెనుక నున్న మాధుర్యం, స్మృతి పోరలలోని సారాంశం తెలిపిన మహాభారత గ్రంథం నిత్యనూతనం. ఇది గమనించిన బోయ సహితం పశ్చాతాపంతో

అని పలికి యపుడు యనలము - ఘనముగా దరికొల్పి మది వికాసము బొందు

దన వల్లభు ద్రలచము వల

గొని లీలంజొచ్చి యతని గూడుజనియెను. అతనిలో ఓ తాత్వికత భావన మొలకెత్తింది. ఓ మార్పు అనివార్యమయింది. అతను ఆ కపోత జంట దేవ విమానంలో స్వర్గం చేరటం చూశాడు. వెంటనే తాను అగ్నిని ప్రజ్వలింపజేసి, దానిలోకి దూకేశాడు. అతనికి పుణ్యలోకాలు ప్రాప్తించాయి. ఈ కథ చదివినా, వినినా పాతకాలు దూరమవుతాయి, సుఖశాంతులు లభిస్తాయనే ఫలశ్రుతి వెనుక కవి భావన- వ్యక్తిలోని దుర్మార్గం నశిస్తే.. ఎదర బ్రతుకంతా ఆనంద విలాసమే, సుఖమయమే.. శత్రుభయం లేని జీవన ప్రయాణం హర్షదాయకమే కదా! కథ చిన్నదేకాని.. తిక్కన ఈ కథను 'ఇతిహాసమే' అన్నారు. మానసిక వికాశాన్ని, చిత్ర శాంతిని, ధైర్యాన్ని, ఆత్మ సమర్పణా భావాన్ని చేసుకోవాడం వలన ఈ పావురాలు అమరత్వాన్ని అందుకున్నాయి.

మరో ఉపాఖ్యానం మూడు చేపల కథ.. ఒక మడుగులో దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రుడనే మూడు చేపలున్నాయి. మడుగులో నీళ్ళు తగ్గుతున్నాయి. తమ ఉనికి ప్రమాదమని గ్రహించిన ముందు చూపు కలిగిన దీర్ఘదర్శి 'ఇప్పుడే ఇక్కడి నుంచి వెళ్లిపోదామని' చెబుతుంది. అంతవరకు వస్తే చూద్దామంటుంది ప్రాప్తకాలజ్ఞుడు, సముద్రమంతున్న ఈ మడుగు ఎండిపోవటమేమిటని వారి మాటను కొట్టిపారేస్తాడు దీర్ఘసూత్రుడు. చివరకు దీర్ఘదర్శి వెళ్ళిపోతాడు. వలలో పడిన ప్రాప్తకాలజ్ఞుడు తన ఆలోచనకు పదునుపెట్టి ప్రాణాలతో బయట పడతాడు. ఎటువంటి ప్రణాళికా లేని దీర్ఘసూత్రుడు ప్రాణాలు విడుస్తాడు. ఈ మూడింటి తత్వాన్ని తిక్కనగారు

వినుచేదవ్వుల గార్యము - గాని కొని వలయు పని మున్నకావింపగా, నే

రని జనుడు దీర్ఘ సూత్రుం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

డను సమ్మతస్యాంబు భంగి నాపద నొందును. జీవితంలో దీర్ఘదర్శులు కావాలి. ఇది కేవలం ధర్మరాజుకోసం చెప్పిన కథ కాదు. సమస్త లోకాల కోసం చెప్పినది. మానవ మనస్తత్వం చిత్రీకరణలో పాఠం ముట్టిన కథ ఇది. ఇటువంటిదే మరో కథ గృధ్రజంబుకో పాఖ్యానం. జీవుల తారక వితర్కాల వెనుక స్వార్థ చింతనను ఈ కథలో అద్భుతంగా చిత్రించారు కవి. గ్రద్ద, నక్కల యొక్క జీవన చిత్రానికిది తార్కాణం. అయినా ఎవరి తిండి పాట్లు వారివి కదా. ప్రతీ జీవి మొదటి తాపత్రయం నాలుగు వేళ్ళు కడుపులోకి వెళ్ళే మార్గాలను అన్వేషించటమే కథ. 'అన్ని యుద్ధాలలోకెల్లా ఆకలితో చేసే యుద్ధం అత్యంత హేయం, ధర్మ విరుద్ధమని' భారతమే చెబుతుంది. విదిశా పట్టణంలో ఓ అబ్బాయి మరణించాడు. శవాన్ని పట్టుకొని వారు రుద్రభూమికి చేరుకున్నారు. పీనుగును గ్రద్ద, నక్క చూశాయి. నక్క పగలు తినదు. గ్రద్దకు రాత్రి కనిపించదు. కనుక ఎవరి స్వార్థం వారిది. శవాన్ని తెచ్చిన వారితో 'పీనుగు అక్కడ వదిలి వెళ్ళండి. చీకటి పడితే భూత, ప్రేత పిశాచాలు వచ్చి మిమ్ములను పీక్కు తింటాయని' గ్రద్ద, 'గ్రద్ద మాటలు పట్టించుకోకండి మరికొంత సేపు ఏడ్వండి. ఏ తధాస్తు దేవతలయినా మీ మొర ఆలకించి ప్రాణాలు పొయ్య వచ్చునంటుంది' నక్క. ఈ రెండింటి వ్యత్యాసాలు వర్తమానానికి దర్పణాలు. ప్రతీవారు ఇతరులకు సహాయం చేస్తున్నట్టే మాట్లాడుతారు. కానీ తమ స్వప్రయోజనాలను చూసుకుంటారు. ఇదంతా గమనించిన పరమేశ్వరుడు పిల్లాడిని బ్రతికించాడు. వాటికి ఆకలి దప్పులు లేకుండా చేశాడు! "నేర్పు మాటల తెరవు లెరింగి కొనుటనుదాహరణంబైన ఈ గృధ్రజంబుకోపాఖ్యానంబు" అని ముగిస్తాడు భీష్ముడు. ఈ విధంగా సుధీర్ఘ ఉపాఖ్యానాలకు, లఘు ఉపాఖ్యానాలకు మహాభారతం సర్వస్వమని చెప్పుకోవచ్చు.

మహాభారత రచనలో సొగసు, వాక్యనిర్మాణంలోని ఒడుపు, పాత్ర పోషణలో నేర్పు అన్నింటినీ మించి ధర్మాధర్మాల సునిశిత విశ్లేషణ అందుకుని ఆనందించదగినవారిదే భాగ్యం. చదువుకు అదే సార్థకత.

ఆధార గ్రంధాలు :

1. మహాభారత సారసంగ్రహం– ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు – శ్రీ జయలక్ష్మి ప్రచురణ
2. కవిత్రయ మహాభారతం – వ్యాస సంకలనం – తి. తి. దే. ప్రచురణ
3. మహాభారతం – ఆచార్య చాగంటి కోటేశ్వరరావ్ – ఎమెస్కో ప్రచురణ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మహాభారతంలో సమాజం

డా॥ బి. శ్రీనివాసరావు
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,, ఆముదాలవలస, శ్రీకాకుళం

సన్నయ భట్టు 11 శతాబ్ద కవి. క్రీస్తుశకం 1060 ప్రాంతంలో రాజమహేంద్రవరం రాజధానిగా వేంగీ దేశాన్ని పరిపాలించిన రాజరాజ నరేంద్రుని ఆస్థానంలో ఈయన ఉండేవాడు. రాజు చంద్రవంశపు వాడు. అనాటికీ బౌద్ధ, జైన మతాల తాకిడికి వైదిక మతం ప్రభ తగ్గసాగింది. రాజుకు తన వంశంలో పూర్వీకులైన ఃపాండవోత్తముల చరిత్ర అంటే ఎంతో ఇష్టం. అతడు ఃభారత శ్రవణాసక్తిః కలవాడు. కనుకనే **"మహాభారత బద్ధ నిరూపితార్థ మేర్పడ దెనుగున రచియింపు మధిక ధీయుక్తి మెయిన్"** అని నన్నయను కోరాడు. క్రీస్తు శకం 1050 ప్రాంతంలో సాగిన నన్నయ భారతానువాదం ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం 4వ ఆశ్వాసంలో కొంతవరకు సాగి ఆగిపోయింది. అప్పటికే కన్నడంలో వంపకవి ఃవిక్రమార్జున విజయంః, తమిళంలో పెరిందేవనార్ కవి ఃవెణ్ణుః అనే రచన భారతానికి అనువాదాలుగా వచ్చి ఉన్నాయి. నన్నయకు ఃవాగనుశాసనుడుః (రామరాజ భూషణుడు), ఃఆంధ్ర కవితాగురుడిఃగా (మారన) బిరుదులు ఉన్నాయి. తెలుగులో తొలి మహాకావ్యరచనకు ప్రారంభించిన వాడు కనుక ఃఆదికవిఃగా కీర్తి పొందాడు. నన్నయ పూర్తిగా వ్యాసమహర్షిని అనుసరిస్తూ భారతంను ఆంధ్రీకరించాడు. నన్నయ తన భారతాన్ని ఃఅవతారికఃలో ప్రారంభిస్తాడు. ఇది ప్రథమ పురుషలో ఉంది. దీని ద్వారా సన్నయ వ్యక్తిత్వం, కవిత్వతత్త్వం, నారాయణభట్టు సహాయం, రాజరాజు వ్యక్తిత్వ చిత్రణం వంటివి తెలుస్తాయి. మహాభారతం అవతారికతో ప్రారంభించిన నన్నయ్య తెలుగులో మహాకావ్య రచనకే కాకుండా అవతారిక రచనకు కూడా అద్యుడు అని చెప్పక తప్పదు.

శ్రీ వాణి గిరిజాశ్చరాయ ధధతో వక్షో ముఖాజ్జేషుయే
లోకానాం స్థితి మానహస్య విమితం స్త్రీ పుంనంయోగోద్భవాం
తే వేదత్రయ మూర్తయ స్త్రీ పురంషాన్సం పూజితా వస్సురై
ర్భూయాసుః పురుషోత్త మామ్భుజ భవశ్రీ కన్దరాయ శ్రేయసే

అంటూ సంస్కృత శ్లోకంతో కావ్యరచనారంభించాడు. ఈ మాటల్లో శ్రీవాణి గిరిజలను పేర్లతో ప్రస్తావించిన నన్నయ్య, వారి పతులను మాత్రం విశేషణ నామవాచకాలతో సంబోధించడం గమనార్హం. పురుషోత్తముడు (విష్ణువు), అంబుజభవుడు (బ్రహ్మ), శ్రీకంధరుడు (శివుడు), ఇక్కడ మరో విశేషాంశముంది. విషమును కంఠమున ధరించిన వాడనే శబ్దంలో విషమును కూడా శుభ సూచకంగా ఆయన ఉపయోగించటం నన్నయ కలం చమత్కారం, **'మంగళాధీని కావ్యని'** అన్న సంప్రదాయం చొప్పున కావ్యం మంగళాచరణంలో ప్రారంభం కావాలి. మంగళశ్లోకం ఃమగణంఃతో మొదలైంది. కావున కావ్యం కలకాలం నిలుస్తుందని ఛందశ్శాస్త్రం నిర్వచనం. సన్నయ మహాభారతంను తానే తెలుగు చేస్తూ కూడా **"తెనుంగునన్ మహాభారత సంహిత రచన బంధరుడయ్యే జగద్ధితంబుగన్"** అని చెప్పుకున్నాడు. భారతం కేవలం ఇతిహాసం కాదు. సన్నయే అన్నట్టు **"ధర్మశాస్త్రజ్ఞులు ధర్మశాస్త్రంబని..."** ఈ గ్రంథం గొప్పతనంలో చెప్పుకొచ్చాడు. నన్నయ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

్య మహాభారతంలో ఆది, సభా పర్వాలను పూర్తిగానూ, అరణ్యపర్వంలోని 142 పద్యాలను రచించాడు. ఇంతే కాదు చాముండికా విలాసం అనే మూడు ఆశ్వాసాలు గల 120 పద్యాల గ్రంథాన్ని, ఃఇంద్ర విజయమనే అనే కావ్యాన్ని ఃఆంధ్రశబ్ద చింతామణిః అనే వ్యాకరణ గ్రంథాన్ని (నిజానికిది సంస్కృతంలో ఉంది) రచించాడని చెబుతారు.

"సారమతిం గవీంద్రులు..." అంటూ నన్నయభట్టు భారతావతారికలో తన కవితా గుణాలు చెప్పుకున్నాడు. ఇది అందరికీ తెలిసినవే. నన్నయ్యకు ముందే తెలుగు పదం ఉందని అనేక చారిత్రక సత్యాలుండగా ఃఆదికవిఃగా నన్నయను ఎలా పేర్కొంటారనే భావనలు సాహితీ లోకంలో ఉన్నాయి, నన్నయ కవిత్వం మహాభారత రచనకు ఒక తిన్ననైన రాజమార్గమును చూపింది, రచన సాఫీగా కొనసాగటానికి ఇదొక ఉదాహరణ, తరువాత వచ్చిన తిక్కన, ఎఱ్ఱనలకు చక్కని మార్గదర్శిగా నిలిచింది. చదవడానికి అత్యంత సులభశైలి. మళ్లీ మళ్లీ చదవాలనిపించే ఃకవితార్థయుక్తిఃకి ఆయన సోపానం వేశాడు. పండితులే కాదు పామరులను సహితం సులభంగా ఆకర్షిస్తుందీ. గ్రంథం. కారణం... తెలుగు సొగసులు సంతరించుకున్నది. పోతన గారిలోని పతాక స్థాయికి చేరుకున్న అక్షర రమ్యతకు మూలబిందువు నన్నయ అనడం అతిశయోక్తి, కొన్ని ఉదాహరణలు చూడాలి.

"ధేయుండవు, సకల లోక
స్థేయుండవు, నమ్రులకు విధేయుడవు, వయో
సాయజ్ఞుడ విజ్ఞగముల
నీ యెరుగని యవియువగలవే నీరజనాభా"

వంటి సుకుమార పదసంపద గల పద్యాలు ఎన్నో.. ఎన్నెన్నో ఉన్నాయి. పద్యంలో ఏదైనా ఒక మాట ఎలా వాడితే, అటువంటిదే దానికి పక్కన వాడి మనసుకు ఉల్లాసం కలిగించడం నన్నయ్య గారి అసాధారణ శిల్పం, "దుర్ధమార్థ జలగౌరవ **భారత భారతీ** సముద్రముఃఃః

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

త్రితో స్నిగ్ధమైన సమాసాలు కల్పించడం నన్నయ ఘనాపాటి. **'కృష్ణాజన వస్తు వస్త్ర'** అన్నచోట అనుప్రాస **'విషాదు నిషాదు'**అనే చోట 'యమకం' అద్భుతమైన సమ్మేళనం, **'శారదరాత్రు లుజ్జ్వల లసత్తర తారక హార పంక్తులం..'** అనే శరత్కాలం వర్ణనకు 'రాజహంస గతి'లో చిత్రించిన 'అక్షరచిత్రం' ఆకాలంనాటి 'ఆకాశం'ను వివిధ వర్ణాలలో కలం ద్వారా 'కలిపించిన' నన్నయ కవిత్వంను ఏమని వర్ణించగలం? అంతట వెదజల్లబడిన కర్పూరపు పుప్పొడిలాగా తెల్లని కాంతి ప్రవాహాలు ఆకాశం నిండిపోగా రాత్రులు అందగించిన విధం 'చూసే మనసుకు కనులుంటే' మైమరపు తప్పదు. "చెవికింపయిన చక్కని అక్షరాలను(శబ్దాలను) కూర్చటమే అక్షరరమ్యత" అంటారు. పామినేని శివశంకర్. **'లసవత్తర తారకహార, గంధ బంధురోదార సమీర సౌరభము, పూరము లంబర పూరితంబులై** అనే చోట సమానాక్షర పునరుక్తితో ఇంపైన రచనా విన్యాసం నన్నయకే సాధ్యం, 'గంధ బంధుర సుధాంశు' అన్న పదబంధాల్లో తప్పా మరెక్కడా మహా ప్రాణాక్షరాలు లేవు. అన్నీ మృదువైన పదాల పొందికే..!

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారు ఃసూక్తియనగా రుచిరమైన చమత్కార యుక్తమైన కూర్పు, ఈ చమత్కారము ఒక్కొక్క పదమునందు, పదబంధమునందు, సమాసమునందు, కారకమునందు, వాక్యమునందు బహుభంగుల చూడవచ్చు' సంటారు. నన్నయ రచనలో 'సూక్తుల'కు ప్రత్యేకత ఉంది. కథలో నీతిగాని ధర్మాన్ని గాని చెప్పవలసి వచ్చినప్పుడు ఒక ప్రత్యేకమయిన పద్యరూపంగా తీర్చిదిద్దుతూ, 'క్షమలేని తపసి తపమును, ప్రణత్తు సంపదయు ధర్మ బాహ్య ప్రభారాజ్యముభిన్న కుంభమునతో, యమలట్టు యద్రువంబులగునివి యెల్లన్': 'మతి దలవగ సంసారం బతి చంచల' 'జనఎలుడు మృదుకర్మం' 'ఎంత శాంతులయ్యినెంత జితేంద్రియులయ్యు కడు వివక్తమయిన చోట' 'చనుబొంకగఃబీ ప్రాణత్యయమున, సర్వధనాపహరణమున, పధగాన' 'సుతజల పూరితంబుగలు నూతులు నూరిటి కంటే' వంటివి ఇందుకు మపత్తరమైన ఉదాహరణలు, నన్నయ కవిత్వంలో దీర్ఘ సంస్కృత సమాసాల ప్రయోగమే కాదు ఃతెలుగు పలుకు బళ్ళఃవాడకం కూడా అద్భుతంగా చెవికింపు కలిగిస్తుంది. ఓ ఉదాహరణ–

"వీడె కృతహస్తిడఖిలాస్త్ర విద్యలందు
వీడె యగ్రగణ్యుడు ధర్మ విదుల లోన
వీడె భరత వంశ బెల్ల వెలుగ, గుంతి
కడుపు చల్లగా, బుట్టిన ఘన భుజుందు"

ఇంతే కాదు, అర్జునుని గురించి వర్ణిస్తూ **'హరి విచిత్ర హేమ కవచావృతుడున్నత చావ చారుదీ...'** అనే పద్యంలో గొప్ప చమత్కారం కనిపిస్తుంది. అతడిని ఃఇంద్రచాపంతో కలిసి ఉన్న మేఘంగా ఉత్ప్రేక్షించడం వల్ల అర్జునుడు ఇంద్రుని కుమారుడు అనే విషయం కూడా అవగతమవుతుంది. ఇటువంటి ఉదాహరణల కోసం 'కుమారాస్త్ర విద్యా సందర్శన' ఘట్టం చదప వలసిందే. అరణ్యపర్వం నాలుగో ఆశ్వాసంలో 141వ పద్యంగా పేర్కొన్న సన్నయ్య చివరి పద్యంలో కూడా మెరుపులున్నాయి. భవిష్యత్ సూచికలున్నాయని సాహితీకారుల అభిప్రాయం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శారదరాత్రులుజ్జ్వల లసత్తర తారకహార పంక్తులం
జూరుతరంబులయ్యె, వికసన్నవ కైరవ గంధబంధురో
ధార సమీర సౌరభము దాల్చి సుధాంశు వికీర్యమాణ క
ర్పూర పరాగ పాండురుచి పూరములంబర పూరితంబులై

ఈ పద్యం 'నన్నయభట్టు కవిత్వము సంపూర్ణము' అనే వాక్యంతో ముగుస్తుందని ఎన్నో భారత గ్రంథాలలో ఉంది. ఇందుకు కారణాలు 'ఎవరికి తోచిన విధంగా వారు' వివరించారు. ఈ పద్యం చివరిపాదంలో 'పాండురుచి పూరములు ం అంబర పూరితంబులై' అని సహజ విభజనగా చూస్తారు. అలా కాకుండా 'పాండురుచిపూరములన్ం పరపూరితంబులై' అనే ద్రుత సంధిగా విభజించి చూస్తే 'ఇతురలచేత పూరింపబడినవై' అనే సూచన క(వి)నిపిస్తుంది. అంటే ఇకపై భారతరచన తన చేత కాక 'ఇతరుల చేత పూర్తి చేయబడుతుందనే' సూచన నన్నయ పేర్కొన్నట్లుగా చెబుతారు. 14వ శతాబ్దంలో ఎఱ్ఱన తన ప్రారంభ పద్యంగా 'స్ఫురదారుణాంశు రాగరుచి బొంపిరి వోయి నిరస్త నీరదా..' అనేది నన్నయ శైలిలోనే ప్రారంభించాడు.

చివరగా... 'మహాభారతం'ను నన్నయ తెలుగు వారికిందించిన గొప్ప బహుమానమే చెప్పాలి. **'తింటే గారెలే తినాలి.. వింటే భారతమే వినాలి'** అనే నానుడికి తొలి అడుగులు వేసినవాడు నన్నయ.. ఆయనను నిత్యం స్మరించుకోవడం తెలగు వారికి గర్వకారణం.

ఆధార గ్రంథాలు:

1. మహాభారత సంగ్రహము – డా॥ పుల్లెల శ్రీరామచంద్రులు
2. మహాభారతం – టి.టి.డి. ప్రచురణలు
3. ఉషశ్రీ రామాయణం – మహాలక్ష్మీ ప్రచురణ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆంధ్ర మహాభారతం - గురుశిష్య సంబంధాలు

- డా॥ నెల్లూరు విజయకుమార్,
M.A. M.Phil, Ph.D.,

వ్యాస సంగ్రహం :-

బండికి ఉన్న రెండు చక్రాల లాగా, గుండెకు ఉండే రెండు కవాటాల లాగా సమ ప్రాధాన్యం కలిగిన వారు గురుశిష్యులు. ఈ ఇద్దరి మధ్య బంధాన్ని ఏర్పరిచేది విద్యాబోధన, సత్ప్రవర్తన ఇద్దరికీ ఉండవలసిన ముఖ్యలక్షణం. ఆచార్యుడు, అంతేవాసి, ప్రవచనం, ప్రవర్తన ఈ నాలుగు విద్యాసౌధానికి ఉన్న నాలుగు స్తంభాలు వంటివి. ఆంధ్రమహాభారతం సర్వదేదాల సారం. సర్వ ఉపనిషత్తుల సామరంతా ఇందులో దాగి వున్నది. ప్రాచీన భారతీయ విద్యా సంప్రదాయం ఆంధ్రమహాభారతంలో పలుమార్లు ప్రస్తావించబడింది. గురువు లక్షణాలు, శిష్యుడి విధులు, ఆశ్రమ జీవనం, అంతేవాసి, అధ్యయనం, ఉపనయనం, సమావర్తనం, గురుదక్షిణలు మహాభారత ఉపాఖ్యానాల్లో సందర్భానుసారంగా వివరించబడ్డాయి. ఉదంకుడు, కచుడు, అర్జునుడు, భీష్ముడు, ఏకలవ్యుడు మొదలైనవారు గురుశిష్య సంబంధాలను పెంపొందించారు. ఆశ్రమాలు నాడు విద్యాలయాలుగా వెలుగొందాయి. అన్ని రకాల విద్యలు గురువు సన్నిధిలోనే విద్యార్థి నేర్చుకొనవలసి ఉండేది.

Key Words. :-
గురువు, శిష్యుడు, అంతేవాసి, అధ్యయనం, సపర్య, ఉపనయనము, సమావర్తనం, గురుదక్షిణ, ఉపనిషత్తులు, గురుకుల వాసం.

ఉపోద్ఘాతం :-

'గురువు' అనే పదానికి 'విద్యార్థిలో అంతర్గతంగా దాని వున్న ప్రతిభను గుర్తించి దాన్ని వెలికి తీసేవాడని అర్థం. ఈ ప్రతిభ విద్యార్థిలో వాసనా రూపంలో ఉంటుంది. గురుశుశ్రూష, ఆశ్రమ జీవనం, బోధన, సత్ప్రవర్తన, నిరాడంబర జీవనం వల్ల ఈ ప్రతిభ వికసిస్తుంది. ఇనుమును బంగారంగా మార్చినట్లు సద్గురువు తన బోధనల ద్వారా అజ్ఞానిని జ్ఞానిగా వార్చగలడు. ప్రాచీన కాలంలో తండ్రి, ఉపాధ్యాయుడు, తాత, పినతండ్రి, పెద్ద తండ్రి, అన్న, మేనమామ, భార్య తండ్రి, భర్త తండ్రి, కుల పెద్ద, మంత్రోపదేశం చేసిన ఆచార్యుడు, బృహస్పతి, రాజు మొదలైన వారిని గురువులుగా భావించారు. గురుశిష్యుల మధ్య అనుబంధం విద్య సముపార్జనకు ఎంతో దోహదపడుతుంది. అర్జునుడు గురుభక్తి వల్ల ద్రోణుడి నుండి ఎన్నో అస్త్ర విద్యల్ని నేర్చుకొన్నాడు. భీష్ముడు పరశురాముడి నుండి విలువిద్యలో ప్రావీణ్యాన్ని సంపాదించాడు. ఏకలవ్యుడు ద్రోణుడి ప్రతిమను ఆరాధించి విలువిద్య నేర్చుకున్నాడు. గురుపత్ని కోరికగా పౌష్యమహారాణి కుండలాలు తెచ్చి, సమర్పించి ఉదంకుడు తన గురువైన పైలుడి ఆశీస్సులు పొందగలిగాడు.

ఆంధ్ర మహాభారతం - గురుశిష్య సంబంధాలు :-

గురువు - లక్షణాలు :-'గురువు' అనే వాడు తల్లిదండ్రుల తర్వాత గౌరవించదగిన, పూజించదగిన మహనీయుడు. అందుకనే భారతీయ సంప్రదాయంలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథిదేవోభవ అనే ఆచరణ కనిపిస్తుంది.

ఆంధ్రమహాభారతదేశంలోని ఆదిపర్వంలో ఎవరెవరు గురువులో క్రింది విధంగా చెప్పబడింది.

"తనర జనకుండు నన్న ప్రదాతయును భయత్రాత
యును ననగ నింతులకు మువ్వురొగిన గురువులు, వీర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లనఘ ! యుపనేత మతియు నిరంతరాధ్యాపకుండు

ననగ బురుషున కియ్యేవురనయంబును గురువులు ” **(ఆది; 4ఆ ; 49 ప)**

స్త్రీలకు కన్నతండ్రి, అన్నం పెట్టిన వారు, భయం నుండి రక్షించిన వారు గురువులు. పురుషులకు ఈ ముగ్గురే కాక ఉప నయనం చేసిన వాడినీ, వేదాలు చెప్పిన వాడినీ గురువులుగా పరిగణిస్తారు.

వ్యాస భారతంలో గురువు లేదా ఆచార్యుడి గొప్పదనం క్రింది విధంగా వర్ణించబడింది.

“శరీరమేవ సృజత: పితా మాతాచ భారత

ఆచార్య శిష్టా యాజాతి: సాదివ్యాసా 2 జరామరా” **(శాంతి; పు. 4703, 19 శ్లో॥)**

కేవలం భౌతికమైన జన్మను ప్రసాదించే తల్లిదండ్రుల కంటే అజరమూ, అమరమూ అయిన జ్ఞాన జన్మను ప్రసా దించే గురువు గొప్పవాడని చెప్పబడింది.

ఆంధ్ర మహాభారతంలో రైభ్యుడనే ముని గురుముఖంగా విద్యను అభ్యసించినందు వల్ల అతనికి దివ్యమైన శక్తి సంక్రమించిన వృత్తాంతాన్ని నన్నయ ఇట్లా వర్ణించాడు.

“గురు శుశ్రూష యొనర్చుచు బరమ క్లేశమునజేసి పడసిన విద్యల్

స్ఫురించుగాక గురుముఖ వరహితముగ బడసినవియు వెలయునెయెందున్” (అరణ్య; 3ఆ; 282 ప)

గురు ముఖంగా అధ్యయనం సాగించిన శిష్యుడు కొంత కాలానికి గురువుగా మారడం, అతడు తన శిష్యులకు జ్ఞానాన్ని ప్రసాదించడం జరగుతూ ఉంటుంది. కాబట్టి గురువు సన్నిధిలో విద్యను నేర్చుకున్న విద్యార్థి శారీరకంగా, మా నసికంగా, ఆధ్యాత్మికంగా సంపూర్ణమైన వికాసాన్ని పొందగలడు. అతడు భవిష్యత్తులో మంచి గురువు కాగలడు.

శిష్యుడు – లక్షణాలు, విధులు :-

‘శిష్యుడు’ అంటే ‘విద్యను నేర్చుకొనేవాడు’ అని అర్థం. ఇతడినే అనూచానుడు, ఛాత్రుడు, సమావృత్తుడు, అంతే వాసి, విద్యార్థి, బ్రహ్మచారి అనే పర్యాయపదాలతో పిలుస్తారు. ఈ పదాల వ్యుత్పత్తుల్ని ఆర్. మల్లేశుడు గారు తమ సిద్ధా ంత గ్రంథంలో ఇలా విశ్లేషించారు, “శిక్షింపదగినవాడు శిష్యుడు. గురువు దగ్గర షడంగయుక్తమైన వేదాన్ని అధ్యయనం చేసిన వాడు అనూచానుడు. గురువు యొక్క దోషాన్ని కప్పిపుచ్చువాడు ఛాత్రుడు. గురువు దగ్గర కొంతకాలం విద్యను అ భ్యసించిన తర్వాత గృహస్థాశ్రమాన్ని స్వీకరించినవాడు సమావృత్తుడు. గురువు యొక్క సమీపంలో ఉండేవాడు అంతేవా సి. వేదాధ్యయన వ్రతమును ఆచరించేవాడు బ్రహ్మచారి. క్రొత్తగా వేదాధ్యయనం చేసేవాడు శైక్షుడు. ఒకే గురువు దగ్గర విద్యాభ్యాసం చేసేవారిని సతీర్థులని పేర్కొన్నారు” (మహాభారతంలో విద్యావిధానం; పు. 86). పైన చెప్పిన లక్షణాల్లో ఏ ఒక్కటి లేకపోయినా అతడు విద్యార్థి అనిపించుకోలేడు. పదాలు వేరుగా ఉన్నా, ఆ పదాల లక్షణాలన్నీ కలిస్తేనే విద్యార్థి సమగ్రమైన రూపం మనకు దర్శనమిస్తుంది. ఒక్కొక్క సందర్భంలో విద్యార్థి ఒక్కొక్క విధిని నిర్వర్తించాలి. అతడు చేసే పనిని బట్టి పేర్లు మారుతుంటాయి.

గురుసపర్యలు :-

గురు సపర్య ద్వారా శిష్యుడు అతడి అనుగ్రహం పొందవచ్చు. కోరిన విద్యలను నేర్చుకోవచ్చు.

“గురునకు భక్తుడై పరమాదరమున వే !

దాభ్యాస మెప్పుడు నాచరించు

చును, శౌచీలత వినయంబు త్రిషవణ !

స్నానంబు భాస్కరానల సపర్య” **(శాంతి; 4ఆ; 107ప.)**

బ్రహ్మచారి గురుభక్తి కలిగి, వేదాభ్యాసం నిరంతరం చేస్తూ ఉండాలి. శుభ్రత పాటించే గుణంతో, అణుకువతో మూడు వేళల్లో హోమాలు చేసే సమయంలో స్నానం చేస్తూ సూర్యుడిని, అగ్నిని క్రమం తప్పకుండా ఆరాధిస్తూ ఉండాలి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

గురుకుల వాసం :-

సుబల, మార్కండేయ ఆశ్రమాలు మహాభారతంలో ప్రస్తావింబడ్డాయి. కణ్వాశ్రమం, శౌనకాశ్రమం మొదలైనవి ఆనాటి ప్ర పముఖ విద్యాసంస్థలుగా కనిపిస్తున్నాయి. ఆశ్రమాలకు ముసుల పేర్లు పెట్టడం, రాజ కుమారులు కూడా నిరాడంబరంగ ా ఆశ్రమాలకు రావడం ఆనాటి ఆశ్రమ జీవనంలోని ప్రత్యేకతలు. ఆశ్రమాలకు కావలసిన పాత్రలు, భోజన సామాగ్రి వె ుదలైన వాటిని రాజులే పంపేవారని క్రింది శ్లోకం వల్ల తెలుస్తున్నది.

"ఆశ్రమేషు యథాకలం చైలభాజన భోజనమే
సదైవోపహరేద్ రాజా సత్కృత్యాభ్యర్చ్యమాన్యచ" (వ్యాసభారతం; వనపర్వం; పు.468)

గురుకులాలు పట్టణాలకు దూరంగా ఉన్నా, రాజుల ఆదరాన్ని పొందివుండేవి. నాటి ఆశ్రమాలు నిబద్ధ విద్యా కేంద్రాలు గా ఉండేవి. ఇవి విశ్వవిద్యాలయాలుగా కూడా పని చేసేవి. "ఒకే ఆశ్రమంలో అగ్ని, బ్రహ్మ, విష్ణు, మహేంద్ర, వివస్వత , సోమ, గరుడ, కార్తికేయ స్థానాలుండేవి. ఒక్కొక్క చోట ఒక్కొక్క విద్య నేర్పేవారు. నైమిశారణ్యంలో దాదాపు 10,000 మంది శిష్యులు ఉండేవారు. కణ్వాశ్రమం కూడా ఇటువంటిదే. వేద వేదాంగాలు, దర్శనాల బోధన ఇక్కడ జరిగేది (భార తీయ విద్య; పుట. 70) ఈ శిష్యుల పోషణ భారాన్ని విశ్వవిద్యాలయ కులపతి భరించేవాడు. అర్హులైన వారికే నాటి విశ ్వవిద్యాలయాల్లో చదువుకొనే అవకాశం కల్పించేవారు.

ఉపనయనం :- భారతీయ సంప్రదాయం ప్రకారం విద్యాసంస్కారాలు జరిపిన తర్వాత బాలురు విద్యార్థులుగా లేదా వ టులుగా మారేవారు. ఈ విద్యా సంస్కారాల్లో ఉపనయనం ఒకటి. 'ఉప' అంటే దగ్గరగా, 'నయనం' అంటే కన్ను. ఉపన యనం అనగా 'గురువుకు దగ్గర చేసేది' అని అర్థం. ఉపనయనానికి ముందు బాలుడు తల్లి దగ్గర చివరి సారిగా భుజిం చాలి. ఉపనయన సమయంలో గురువు, శిష్యుడికి గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించేవాడు. వటుడు కౌపీనాన్ని, మేఖలను, యజ్ఞోపవీతాన్ని ధరించాలి. అజినము, దండము ధరించాలి. "ఉపనయన సమయంలో గురువు, విద్యార్థి వక్షస్థలాన్ని స ృశించేవాడు. విద్య హృదయగతం కావాలని, గురు శిష్యుల మధ్య సత్సంబంధం ఏర్పడాలని దీని అంతరార్థం. ఈ సమ యంలోనే గురువు, విద్యార్థిని బండ మీద నిలబెట్టేవాడు. అంటే అతడు జీవితంలో గొప్పవాడు కావాలని అర్థం. గురువు , శిష్యుడి చేతిని పట్టుకొనేవాడు. ఇక నుండి శిష్యుని బాధ్యత తనది అని అంతరార్థం" (మను; పు. 45).

సమావర్తనం :- గురుకులం నుండి గురువు, శిష్యుడికి వీడ్కోలు పలికే సందర్భాన్ని సమావర్తనం (Convocation) అంటారు. చదువు పూర్తి అయిన తర్వాత గురువు, శిష్యుడితో క్రింది విధంగా చివరి బోధన చేసేవాడు, "సత్యంవద, ధ ర్మంచర, స్వాధ్యాయాన్ మా ప్రమద:, ఆచార్యాయ ప్రియంధన మాహృత్య ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీ: సత్యాన్న ప్రమది తవ్యమ్, ధర్మాన్న ప్రమదితవ్యపు, మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ యాన్యనవద్యాని కర్మా ణి తానిసేవితవ్యాని యాన్యస్మాకం సుచరితాని తాని త్వయోపాస్యాని" (తైత్తిరీయోపనిషత్తు).

గురుదక్షిణలు :- గురుదక్షిణ చెల్లించటం వల్ల కలిగే ప్రయోజనాన్ని నన్నయ క్రింది విధంగా వర్ణించాడు. ఉదంకుడు గు రుదక్షిణ చెల్లించిన సందర్భంలో గురువు పైలుడు పలికిన మాటలివి.

"కరమిష్టము సేసితిమా
కరి సూదన దీన నీకునగు సత్ఫలముల్
గురుకార్య నిరతులగు స
త్పురుషులకగు టరుదెయధిక పుణ్యఫలంబుల్" (ఆది; 2ఆ; 6ప)

గురుకార్యం చేయడం వల్ల కలిగే పుణ్యఫలం అధికమైంది. దాన్ని లెక్కించడం సులభతరం కాదు అని గురువు ఉదంకుడి తో అంటాడు. ఉదంకుడు పైలుడి శిష్యుడు. ఇతడు గురుశుశ్రూష చేత గురువును సంతోష పరిచి అణిమాది అష్టసిద్ధు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ల్ని పొందాడు. గురుదక్షిణగా గురుపత్ని పౌష్య మహారాణి కుండలాలు కావాలని కోరింది. ఎన్నో కష్టాలు పడి ఉదంకుడు పౌష్యుని చేరి కుండలాలు తీసుకుంటాడు. మార్గమధ్యలో తక్షకుడు ఆ కుండలాల్ని అపహరించి నాగలోకానికి వెళ్ళిపోతాడు. ఉదంకుడు నాగలోకం చేరి కుండలాల్ని తిరిగి సంపాదించి గురుదక్షిణ చెల్లించాడు. పైలుడు ఎంతో సంతోషించి అతడికి అణిమాది అష్టసిద్ధుల్ని అనుగ్రహిస్తాడు. ఇంకా మహాభారతంలో అర్జునుడు, ఏకలవ్యుడు మొదలైనవారు గురుదక్షిణలు చెల్లించారు. ద్రోణుడు తనకు బాల్యమిత్రుడు, తర్వాత శత్రువుగా మారిన ద్రుపదుడిని పట్టి తెమ్మంటాడు. అర్జునుడు గురువు కోరినట్లు ద్రుపదుడిని బంధించి తెచ్చి అతడి పాదాల ముందు పడవేస్తాడు. ఏకలవ్యుడు ద్రోణుడి ప్రతిమ ఎదుట విద్యను నేర్చుకున్నాడు. అర్జునుడి కోసం ద్రోణుడు ఏకలవ్యుడి బ్రోటన వ్రేలుని గురుదక్షిణగా కోరుతాడు. ఏకలవ్యుడు ఎంతో భక్తి శ్రద్ధలతో తన బ్రోటనవ్రేలుని గురుదక్షిణగా సమర్పించాడు. శ్రీ కృష్ణ బలరాములు సాందీపని వద్ద సకల విద్యలు అభ్యసించారు. మృతుడైన గురుపుత్రుడిని బ్రతికించి శ్రీ కృష్ణుడు గురుదక్షిణ చెల్లించాడు. ఆంధ్రమహాభారతంలో పై విధంగా చాలా చోట్ల గురుదక్షిణలు సమర్పించడం గమనించవచ్చు.

ఆంధ్రమహాభారతం - ఉత్తమ గురుశిష్యులు :- ఉదంకుడు, పైలమహాముని ఆశ్రమంలో క్రింది విధంగా గురుసేవ చేసి, అణిమాది అష్టసిద్ధుల్ని పొందాడు.

"గురుకులము నందు గురులకు,
బరిచర్య లొనర్చి తానపరిమిత నిష్ఠా
పరుడై జ్ఞానము వడసెను,
గురుదయ నణిమాది కాష్టగుణముల తోడన్" **(ఆది; 1ఆ; 92ప)**

గురుకులంలో గురువులకు పరిచర్యలు చేస్తూ, అపరిమితమైన నిష్ఠతో, ఏకాగ్రతతో ఉదంకుడు జ్ఞానాన్ని పొందాడు. గురుదయ వలన అణిమాది అష్టసిద్ధుల్ని పొందగలిగాడు.

కచుడు, తన గురువైన శుక్రాచార్యుడికి క్రింది విధంగా సపర్యలు చేసి మృత్యుంజయ మంత్ర విద్యను పొందాడు.

"పనియేమిపంచిన బదపడి చేసెద
నను కతన బంచిన యక్షణంబ
చేయుచు నిజగురు చిత్తవృత్తికి గడు,
ననుకూలుడై వినయంబు తోడ
మనమున జెయ్వుల మాటల భక్తినే,
ఏకారుడై మఱియంతకంటె.... " **(ఆది; 3ఆ; 106ప.)**

ఏ పని చెప్పినా కాదనకుండా వెంటనే చేస్తూ, గురువు చిత్తవృత్తికి అనుకూలంగా మసులుకొంటూ, వినయంతో ప్రవర్తిస్తూ, ఏకాగ్రతతో దేవయానికి విధేయుడై ఉంటూ కచుడు విద్యను అభ్యసించాడు.

శరద్వంతుడు తన కుమారునకు తానే గురువుగా మారి క్రింది విద్యలను బోధించాడు.

"వేదంబుల్ సదివించె భూసురులతో విఖ్యాతిగానాత్మ సం
వేదిం జేసె జతుర్విధంబగు ధనుర్వేదంబు నానాస్త్ర వి
ద్యాదాక్షిణ్యముతోడ దాన కఱపెం దద్విత్తముల్ సూచి సం
వాదుల్‌గా దననందనుం గృపు శరద్వంతుండు దాంతాత్ముడై" **(ఆది; 5ఆ; 190ప)**

ద్రోణుడు, అర్జునుడికి సకల అస్త్రశస్త్రాలను ప్రయోగోప సంహారాలతో బోధించాడు.

"బహువిధ వ్యూహ భేదనోపాయములను

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సంప్రయోగ రహస్యాతిశయము గాగ
గఱపె నర్జునుదొంటి భార్గవుడు
వింటనిదేయని పొగడం నెల్ల జనులు" **(ఆది; 5ఆ; 230ప)**

అర్జునుడు తగు ఏకాగ్రత వల్ల, గురువు అనుగ్రహం వల్ల పై విధంగా ధనుర్విద్యలో సాటిలేని వీరుడు కాగలిగాడు. పై విధంగా ఆంధ్రమహాభారతంలో ఎందరో గురుశిష్యులు ఆదర్శ పూర్వకమైన ఆశ్రమ జీవనం సాగించి బోధనాభ్యసన కృత్యాలు నిర్వహించారు.

ముగింపు :-

పై విధంగా ఆంధ్రమహాభారతంలోని పలుచోట్ల ప్రాచీన భారతీయ విద్యాసంప్రదాయం ప్రతిఫలిస్తున్నది. గురుకుల వాసంలో శిష్యుడు శారీరక, మానసిక, ఆధ్యాత్మిక రంగాల్లో పరిపూర్ణ వికాసాన్ని పొందగలిగాడు. నాడు గురుకులాలు విశ్వవిద్యాలయాలుగా కొనసాగాయి. శౌనకాశ్రమం, కణ్వాశ్రమం ఇందుకు ఉదాహరణ. దేశ విదేశాల విద్యార్థులు ఈ ఆశ్రమాల్లో విద్యాభ్యాసం చేసేవారు. గురుశిష్యుల మధ్య సత్సంబంధాలు ఉండేవి. అర్జునుడు, ఏకలవ్యుడు, ద్రోణుడు, భీష్ముడు, కృపాచార్యుడు, శ్రీ కృష్ణబలరాములు ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దబడ్డారు.

ఆధార గ్రంథాలు :-

1. జి.వి సుబ్రహ్మణ్యం (సంపా.) – ఆంధ్రమహాభారతము; తి.తి.దే ప్రచురణ, తిరుపతి, 2003.
2. మల్లేశుడు. ఆర్ – మహాభారతంలో విద్యావిధానం
గాయత్రి ప్రింటర్స్, ప్రొద్దుటూరు, 1989.
3. విజయకుమార్. ఎన్ – ప్రాచీన తెలుగు కావ్యాలు – విద్యావిధానం,
(అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాద్
విశ్వవిద్యాలయం, 2016.
4. కృష్ణగాయత్రి ద్వివేది – వ్యాసుడు – తిక్కన – మహాభారత రాజనీతి దర్శనం
(అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాద్
విశ్వవిద్యాలయం, 2002.
5. చినవీరభద్రుడు వాడ్రేవు – ఉపనిషత్ సుధాలహరి, యువభారతి ప్రచురణలు,
హైదరాబాద్, 2011
6. ప్రతాపరెడ్డి సురవరం – ఆంధ్రుల సాంఘిక చరిత్ర, ఓరియంట్ లాజ్మన్,
ప్రచురణలు, హైదరాబాద్, 1989.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆంధ్ర మహాభారతం - రాజనీతి పరిశీలన

ఎన్. శ్రీకాంత్,
తెలుగు అధ్యాపకులు
యస్.ఆర్.ఆర్. & సి.వి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ),
విజయవాడ

వ్యాస సంగ్రహం :-

ప్రాచీన యుగంలో రాజకుమారులు తప్పకుండా నేర్చుకోదగిన విద్యల్లో రాజనీతి ఒకటి. ఇది నిబద్ధ విద్య. అన్ని ఆశ్రమాల్లో గురువులు విద్యార్థులకు ఈ విద్యను బోధించేవారు. రాజకుమారులు సైతం ఆశ్రమాలకు వచ్చి గురువుల వద్ద రాజనీతి మొదలైన విద్యల్ని అభ్యసించేవారు. కౌటిల్యుడు రాసిన 'అర్థశాస్త్రం' ప్రాచీన కాలపు రాజనీతి శాస్త్రానికి నివెత్తు నిదర్శనం . ఇది ఆనాటి రాచరిక వ్యవస్థను సమగ్రంగా వ్యాఖ్యానించిన గ్రంథం.

ఆంధ్ర మహాభారతంలోని చాలా సందర్భాల్లో రాజనీతి ప్రస్తావన వచ్చింది. తండ్రి రాజ్యభారాన్ని కుమారుడికి అప్పగించే సందర్భంలోనో, బాధల్లో ఉన్న రాజును ఓదారుస్తూ విదురాది సజ్జనులు బోధించే సన్నివేశంలోనో ఆనాటి రాజనీతి కనిపిస్తుంది. రాజు యొక్క విద్యార్హతలు, ప్రవర్తన నియమావళి, వర్ణాశ్రమ ధర్మ పరిరక్షణ, మంత్రుల నియామకం , చతుర్విధోపాయాలు, మంత్రి మండలి ద్వారా పరిపాలన, గూఢచారి వ్యవస్థ దేశంలో శాంతిభద్రతలు, సంక్షేమ కార్యక్రమాలు, యుద్ధతంత్రం, మైత్రీ సంబంధాలు, రాయబారాలు మొదలైనవి రాజనీతిలోని ప్రధానమైన అంశాలు. కవిత్రయ ఆంధ్ర మహాభారతంలోని కథల్లో ఈ రాజనీతి అంశాలు వివరించబడ్డాయి. వీటిని పరిశీలించడమే ఈ పరిశోధన వ్యాస లక్ష్యం.

ఉపోద్ఘాతం !-

ప్రాచీన ధర్మశాస్త్రాల్లో 'రాజనీతికి' దండనీతి అనే పదాన్ని పర్యాయ పదంగా వాడినట్లు కనిపిస్తుంది. రాజనీతి అంటే రాజు అనుసరించవలసిన నీతి లేదా రాజ్యం స్వరూప స్వభావాలను, పాలనా విధానాలను తెలియజేసేది అని అర్థం. వేదాలు, శుక్రనీతిసారం, మహాభారతం, కౌటిల్యుని అర్థశాస్త్రం, అశ్వలాయన గృహ్యసూత్రాలు, ఆపస్తంభ సూత్రాలు, విష్ణుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి మొదలైన గ్రంథాలన్నీ రాజనీతిని గురించి వివరిస్తున్నాయి. అంతేగాక శుక్రుడు, కామందకుడు రాసిన గ్రంథాలు **'నీతిసారాలు'**గా పిలువబడ్డాయి. **'పంచతంత్రం'**లో దండనీతికి **'న్యాయశాస్త్రమ'**నే పేరు ఉన్నది. ఛందేశ్వరుని రాజనీతి రత్నాకరం, లక్ష్మీధర పండితుని కల్పతరు, కామధేను అనే గ్రంథాలు రాజనీతిని బోధిస్తున్నాయి వైరిమిత్రాధ్యాయం, సరస్వతీ విలాసం, మానసోల్లాసం వంటి సంస్కృత గ్రంథాలు కూడా ప్రాచీన రాజనీతికి నిలువెత్తు నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి.

రాజు - విద్యార్హతలు :-

రాజ్యాధికారం పొందగోరే క్షత్రియుడు విద్యాసంపన్నుడు కావాలి. రాజు అన్వీక్షకీ, త్రయీ, వార్తా, దండనీతులను అభ్యసించాలి. ద్రోణాచార్యుడు అర్జునుడికి క్రింది విద్యలను నేర్పినట్లు మహాభారతంలో కనిపిస్తుంది. **"ద్వంద్వ సంకీర్ణ యుద్ధముల తెఱఁగు రథమహీ వాజివారణములపై నుండి దృఢ చిత్త సౌష్ఠవ స్థితుల నేయ బహువిధ వ్యూహ భేదనోపాయములను, సంప్రయోగ రహస్యాతిశయముగాఁగఁ గఱపె నర్జునుఁడొంటి భార్గవుడు వింటి నిట్టిదేయని పొగడంగనెల్ల**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జనులు" (ఆది; 5ఆ; 229 ప.). ఇవి ఆనాడు రాజుకుమారులు ప్రధానంగా నేర్చుకున్న విద్యలు. ధర్మరాజు **'తోవర'** ప్రయోగంలో, అర్జునుడు ధనుర్విద్యలో, భీమ, దుర్యోధన, బలరామ, శల్యులు గదాయుద్ధంలో, నకుల సహదేవులు ఖడ్గ చాలనంలో మంచి పాండిత్యాన్ని సంపాందించారు. అభిమన్యుడు అర్జునుడికి మించిన వీరుడిగా యుద్ధవిద్యల్ని ప్రదర్శించాడు.

రాజు – రాజ ధర్మం :-

రాజు దండనీతిని ప్రయోగించి రాజ్యరక్షణ చేయాలి. రాజు లేని రాజ్యంలో అన్నోన్య కలహాలు, ధనాపహరణం, స్త్రీలను వేధించటం ఎక్కువ అవుతాయి. చిన్న చేపను పెద్దచేప మ్రింగినట్లు బలవంతులు బలహీనులను పీడిస్తారు. వ్యవసాయం, వ్యాపారం దెబ్బతింటాయి. రాజు దండనీతి సహాయంతో లోకంలో ధర్మాన్ని నిలబెట్టవలసి ఉంది. రాజధర్మం యొక్క గొప్పదనాన్ని చెపుతూ ధర్మరాజు భీష్మునితో ఇలా అంటాడు.

"అరయగ రాజ ధర్మము సమాశ్రయమై నడుపుం త్రివర్గమున్
గురుతర మోక్ష ధర్మమునకుం దలఁపం దన ప్రాపయూఁత భూ
వర విను ఘోటకంబునకు వాగెయు, దంతికి నంకుశంబు నే
కరణ నివారకంబులు జగంబుల కట్టల తాను నెమ్మెయిన్" **(శాంతి; 2ఆ; 158ప.)**

రాజధర్మం ఆచరించడం వల్ల త్రివర్గాన్ని దాటి మోక్షాన్ని చేరవచ్చును అని ధర్మరాజు అంటాడు.

రాజు – వర్ణాశ్రమ ధర్మ రక్షణ :-

రామాయణ మహా భారతాది ఇతిహాసాల్లో మనిషి వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించి జీవన్ముక్తిని పొందాలని సూచన ఉంది. మానవుడు జీవితంలో నాలుగు ఆశ్రమ ధర్మాలను పాటించవలసి ఉంటుంది. అవి బ్రహ్మ చర్యం, గార్హస్థ్యం, వానప్రస్థం, సన్యాసం. రాజులకు ఇది తప్పని సరిగా పాటించవలసిన నియమాలు. బ్రహ్మచర్యంలో అధ్యయనమే ప్రధాన కర్తవ్యం. విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత వివాహం చేసుకొని గృహస్థుడు కావాలి. సంతానాన్ని పొంది, వారిని పెద్ద వారిని చేసి విద్యాబుద్ధులు చెప్పించాలి. వార్ధక్యంలో వాన ప్రస్థానానికి వెళ్ళాలి. క్రమంగా భవబంధాల నుండి వైదొలగుతూ సన్యాసిగా మారాలి. ఇవి వర్ణాశ్రమ ధర్మాలు. వీటిని పరిరక్షించడం రాజు ముఖ్యవిధి.

రాజు – మంత్రుల నియామకం :-

రాజు మంత్రుల ద్వారా రాజ్యపాలన చేస్తాడు. మంత్రులు నీతిపరులైనపుడు ఆ పరిపాలన ఆనందదాయకం అవుతుంది వారు అవినీతి పరులైనపుడు ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసం పోయి, తిరుగుబాటుదారులు తయారవుతారు. రాజు యంత్రాంగాన్ని ఎలా రక్షించాలో, పర్యవేక్షించాలో మహాభారతంలో క్రింది విధంగా చెప్పబడింది.

"అనఘుల శాస్త్ర విధిజ్ఞుల
ననురక్తుల బితృపితామహ క్రమమున వ
చ్చిన విప్రుల మంత్రులుగా
నొనరించితే కార్య సంప్రయోగము పొంటెన్" **(సభా; 1 ఆ;27 ప.)**

శాస్త్రమర్మాలు తెలిసిన వారు, తాతతండ్రుల కాలం నుండి వంశపారంపర్యంగా వచ్చిన నమ్మకస్తులైన విప్రులను మంత్రులుగా నియమించాలని నారదుడు, ధర్మరాజుతో అంటాడు. అంతేకాదు,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"ధీరుడు ధర్మాధర్మ వి
శారదుడు బహుశ్రుతుడు సమచిత్తుడు వా
ణిరమణీ శ్రిత వదన స
రోరుహ డన జనునె నీ పురోహితుడధిపా" **(సభా; 1ఆ; 29ప)**

ధీరత్వం కలిగినవాడు, మంచిచెడులు తెలిసిన, తెలివైన వాడు, పురాణేతిహాసాలు చదివినవాడు, సమానధర్మం పాటించే వాడు అయిన పురోహితుడిని మంత్రిగా నియమించాలి.

అలాగే సేనాపతి కూడా మంత్రి మండలిలో ముఖ్యపాత్ర వహిస్తాడు. దేశరక్షణ సేనాపతి చేతిలో ఉంటుంది. అటువంటి దేశ సేనాపతి నియామకంలో రాజు క్రింది విధానాన్ని పాటించాలని నారదుడు, ధర్మరాజుకు బోధిస్తాడు.

"నానా విధ రణ విజయ
మహా నిపుణు లవార్యవీర్యులన దగు వారిన్
సేనాధ్యక్షుల సేసితె
నీ నమ్మిన వారి మానవీయుల హితులన్" **(సభా; 1ఆ; 31ప.)**

అనేక రకాలైన యుద్ధ వ్యూహాలు తెలిసిన వీరులను, నమ్మకం కలిగిన వారిని సేనాపతిగా నియమించాలి.

రాజు ఎలాగ యంత్రాంగం నిర్వహించాలో మహాభారతంలోని శాంతిపర్వంలో క్రింది విధంగా వివరించబడింది. **"రాజు జాగరూకుడై రాజ్యాంగాలను, యంత్రాంగాన్ని రక్షించాలి. శరత్కాలపు నెమలి వలె పురివిప్పక యంత్రాన్ని రక్షించాలి. ఆపదలు తెచ్చే కొండదారుల పట్ల జాగరూకుడై ఉంటూ విద్యాంసుల సాహాయ్యం పొందాలి. శత్రువుల తప్పులను పెద్దవి చేసి చెపుతూ, బలవంతులైన శత్రువులను నాశనం చేయడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. రాజు ఆత్మ రక్షాపరుడై, కవచధారుడై, అంగరక్షక పరివేష్ఠితుడై ఉండాలి. ఆత్మ విశ్వాసమే రాజుకు ధనాగారం"**

(శాంతి ; 1ఆ ; 119 - 120 ప.)

రాజు - మంత్రి మండలి :-

సప్తాంగాలతో కూడుకున్న రాజ్యాన్ని రక్షించడానికి అధికారులు అవసరం. రాజు ఒక్కడే రాజ్యరక్షణను చేయలేడు. అందువల్ల మంత్రుల సహాయం తప్పకుండా తీసుకోవలసి ఉంటుంది. అయితే ఈ మంత్రులు ఎంత మంది ఉండాలనే దాని పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే ఎనిమిది మంది మంత్రులుండాలని ఎక్కువ మంది రాజనీతిజ్ఞుల అభిప్రాయం. వారు (1) ముఖ్య సచివుడు, (2) సేనాపతి, (3) కోశాధ్యక్షుడు, (4) పురోహితుడు, (5) గుప్తదూత (గూఢచారి), (6) దుర్గాధ్యక్షుడు, (7) జ్యోతిష్కుడు, (8) వైద్యుడు.

శాస్త్రదృష్టిలో అంతరిక్షంలో సంభవించే ఉత్పాతాలు వాటికి పరిహారాలు, నవగ్రహ సంచార స్థితిగతులు తెలిసిన దైవజ్ఞులు (జ్యోతిష్కులు)ను రాజు నియమించాలి. అవసరమైన సందర్భంలో వారి
సలహాలు రాజు పాటించాలి.

"క్షితినాథ ! శాస్త్రదృష్టి
ప్రతిభను దివ్యాంతరిక్ష భౌమోత్పాత
ప్రతికారులగుచు సన్మా
నితులయి వర్తింతురయ్య నీ దైవజ్ఞుల్" **(సభా; 1ఆ; 33ప.)**

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రాజు గారి మంత్రి మండలిలో అష్టాంగసహితమైన ఆయుర్వేదంలో దక్షులైనటువంటి వైద్యులు ఉండాలి. వారు రాజు పట్ల అభిమానంతో, లోకశ్రేయస్సును కోరే వారై మెలగాలని నారద మహర్షి, ధర్మరాజుతో అంటాడు.

"అనిశము సేవింతురె ని
న్ననఘా ! యష్టాంగయైన యాయుర్వేదం
బున దక్షులైన వైద్యులు
ఘనముగ ననురక్తులై జగద్ధిత బుద్ధిన్" **(సభా; 1ఆ; 34ప.)**

రాజు – చతుర్విధోపాయాలు :-

ప్రధానంగా నాలుగు రకాల ఉపాయాలను ధర్మశాస్త్రాలు చెపుతున్నది. అవి:- (1) సామోపాయం, (2) దానోపాయం, (3) భేదోపాయం, (4) దండోపాయం. అయితే ఈ సంఖ్యలో కొంత తేడా వుందని ద్వివేది కృష్ణ గాయత్రిగారు తమ సిద్ధాంత వ్యాసంలో వివరించారు. "శాస్త్రాల్లో ఉపాయాలు నాలుగని ప్రధానంగా చెప్పబడినప్పటికీ వీటి సంఖ్య పై భినాభిప్రాయాలున్నాయి. మత్స్యపురాణం, అగ్నిపురాణం, బార్హస్పత్య నీతి సూత్రాలు, విష్ణు ధర్మోత్తర పురాణాలలో మరో మూడు కలిపి ఉపాయాలు 7 అని చెప్పబడ్డాయి. అవి :- ఉపేక్ష, మాయ, ఇంద్రజాలం. 'సరస్వతీ విలాసమ'నే గ్రంథంలో ఉపేక్షకు బదులు 'అక్ష' అనే ఉపాయం చెప్పబడింది' (వ్యాసుడు – తిక్కన – రాజనీతి దర్శనం; పుట. 97).

సాధారణ ప్రజలు కూడా 'మామోపాయం' అనే మాటను వాడటం ఇప్పటికీ మనం గమనించవచ్చు. ఈ భిన్నమైన ఉపాయాలను ప్రయోగించి రాజు ప్రజలను కాపాడాలి.

<u>రాజు – రహస్య పరీక్షలు :-</u> ప్రాచీన కాలంలో మంత్రులను నియమించేటప్పుడు రాజులు ఏయే పరీక్షలను పెట్టే వారో మహాభారతంలో వివరించబడింది. నారదుడు, ధర్మరాజుతో ఇలా అంటాడు.

"ఉపధా శుద్ధుల బాప
వ్యపగత బుద్ధుల వినీతివర్తుల సములన్
సుపరీక్ష నియోగించితె
నిపుణుల నర్థార్జనాది నృపకార్యములన్" **(సభా; 1ఆ; 36ప.)**

'ఉపధాశుద్ధులు' అయిన వారినే ఉన్నత పదవులలో రాజు నియమించాలి. 'ఉపధ' అనగా రహస్య పరీక్ష. ధర్మ, అర్థ, కామ, లోభ, భయ పూర్వకమైన రహస్య పరీక్షలు రాజు నిర్వహించాలి. ఉన్నతాధికారులుగా నియమించగోరే వారిని రాజు స్వయంగా పరీక్షించాలి.

రాజు – ఆదాయ వనరులు :- రాజు ఏయే మార్గాల నుండి ఆదాయాన్ని సమకూర్చుకోవాలో తెలుసుకొని ఉండాలి. ముఖ్యంగా ఏడు విధాలుగా రాజ్యానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అవి : కోటలు, గనులు, అడవులు, పశు సంపద, చతుష్పథాలు, స్వదేశీ కోటలు, నగరాలు మొదలైనవి. వీటి నుండి కప్పాల రూపంలో, శిస్తుల రూపంలో రాజు ఆదాయాన్ని సంపాదించుకోవాలి. పూర్వపు రాజులు తమ సంపదలను రహస్య స్థలాల్లో దాచి పెట్టేవారు. యుద్ధాల సమయంలో శత్రువుల బారి నుండి ధనాన్ని కాపాడుకోవడానికి వారు ఈ విధంగా చేసేవారు.

రాజు – పన్నుల విధానం :- రాజు ప్రజల మీద ఏ విధంగా పన్నులు విధించాలో భీష్ముడు, ధర్మరాజుకు క్రింది విధంగా వివరించాడు. "తోటవాడు కుసుమ ఫలాలను కోయునట్లు, రాజు ప్రజల నుండి పన్ను వసూలు చేయాలి. పరుష వచనాలతో పన్నులు స్వీకరించరాదు. ఎక్కువగా పన్నులు వసూలు చేయడం వలన నరపతి ప్రజల చేత సాధించబడతాడు. గోపాలుడు గోవుల నుండి పాలు పితికినట్లు, తుమ్మెదలు పూవుల నుండి మకరందం స్వీకరించినట్లు, పులి తన పిల్లలను

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నోట కరుచుకొని ఎంతో జాగ్రత్తగా ఒక చోట నుండి మరో చోటుకి తీసుకెళ్ళినట్లు రాజు మృదువుగా పన్నులు వసూలు చేయాలి"

(శాంతి; 1ఆ; 359ప.)

రాజు – సత్కారాలు, సేవలు :- రాజు తనను నమ్మి జీవించే మంత్రులను, సైనికులను, రాజ బంధువులను వివిధ సత్కారాలతో గౌరవించాలి. దాని వల్ల వారికి రాజు పట్ల అభిమానం ఏర్పడి, దేశం కోసం ప్రాణాలర్పించడానికైనా వారు సిద్ధం అవతారని నారదుడు, ధర్మరాజుకి బోధిస్తాడు.

"కులపుత్రులైన సద్భు
త్యులకును సత్కార మర్థితో జేయుదే వా
రలు నీ ప్రస్తవమున ని
మ్ముల గృతము దలంచి ప్రాణము విడుతురనిన్" **(సభా; 1ఆ; 39ప)**

రాజు ప్రజల నుండి పన్నులు వసూలు చేయడమే కాకుండా దేశ సంక్షేమం కోసం ప్రజలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నారదుడు అంటాడు.

"సారమతి జేసి మానస
శారీర రుజావళులకు సతతంబు బ్రతీ
కారములు సేయుచుండుదె
యారగ వృద్ధోపసేవ నౌషధసేవన్" **(సభా; 1ఆ; 35ప)**

దేశంలో దొంగతనాలు, దోపిడీలు జరగకుండా రాజు అత్యంత జాగరూకతతో మసలుకోవాలి. దేశ రక్షణ కోసం, శాంతి భద్రత కోసం సైనిక విభాగానికి అధిక వ్యయం, ఇతర సౌకర్యాలు కల్పించాలి.

"చోర భయ వర్జితముగా
ధారుణి బాలించె యధిక ధనలోభమునం
జోరుల రక్షింపరుగా
వారలచే ధనముగొని భవద్ భృత్యవరుల్" **(సభా; 1ఆ; 42ప)**

రాజు – యుద్ధతంత్రాలు, రాయబారాలు :- యుద్ధ వ్యూహాలు – రెండు పక్షాలు, రెండు కక్షాలు, ఒక ఉరో భాగం, ప్రతి గ్రహం ఉంటాయి. ఈ వ్యూహాలు దండ, భోగ, మండల, అసంహతాలని నాలుగు రకాలు. ఈ చతుర్విధ వ్యూహాల గురించి కృష్ణగాయత్రి గారు ఇలా వివరించారు. "వీటిలో తిర్యగ్గతి కలిగినది దండవ్యూహం, వెనక్కి తిరిగి యుద్ధం చేయుటకు వీలైనది ఇది. సైనిక విభాగాలన్నీ ఒకటి తర్వాత ఒకటి యుద్ధం చేయునట్లు సర్వాకారంలో అమర్చబడినది భోగవ్యూహం. సైనిక విభాగాలన్నీ ప్రక్కల నుండి యుద్ధం చేయునట్లు అమర్చబడినది మండల వ్యూహం. నిర్ణీత స్థానాల నుండి యుద్ధం చేయునట్లు సైనిక విభాగాలను అమర్చబడినది అనంత వ్యూహం".

(వ్యా – తి. – మ.రా.ద; పు – 90)

రాజు, పొరుగు రాజులతో మైత్రీ సంబంధాలు పాటించాలి. రాజ్య విభాగాల విషయంలో పాండవ కౌరవుల మధ్య సంజయ, ద్రుపద పురోహిత, శ్రీకృష్ణరాయబారాలు జరిగాయి. యుద్ధం వాంఛనీయం కాదు. అందువల్ల ప్రజాక్షేమం కోసం ధర్మరాజు శ్రీకృష్ణరాయబారం నడిపాడు. రాయబారానికి ఉండవలసిన లక్షణాలను ధర్మరాజు ఇలా వివరించాడు శ్రీకృష్ణుడికి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"మనమునఁ బక్షపాతగతి మాదెసమానుము ధర్మనీతి వ
ర్తనముల రెండు దిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ
ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రానుచితంబుతోడి మె
ల్పున ఁబరుసందనంబునను భూపతులెల్ల నెఱుఁగ నాడుమీ". (ఉద్యో, 3ఆ; 23ప.)

ముగింపు :-

పై విధంగా కవిత్రయ ఆంధ్రమహాభారతంలోని చాలా సందర్భాల్లో రాజనీతి ప్రస్తావన, అధ్యయనం చేయవలసిన విద్యలు ఇందులో వివరించబడ్డాయి. మంత్రుల నియామకం, రహస్య పరీక్షలు, మంత్రిమండలి, పన్నుల విధానం, సేవా కార్యక్రమాలు, రాయబారాలు, మైత్రీ సంబంధాలు చాలా వివరంగా మహాభారత అంతర్గత కథల్లో వివరించబడ్డాయి. ధర్మ బద్ధంగా, నీతినియమాలలో రాజ్యాన్ని పాలించాలని ఈ కథల ద్వారా వెల్లడవుతున్నది.

<u>ఆధార గ్రంధాలు :-</u>

1) జి.వి. సుబ్రహ్మణ్యం (సంపా.) – కవిత్రయ మహాభారతం; తితిదే ప్రచురణలు, తిరుపతి; 2003.
2) రామకృష్ణయ్య కోరాడు – ఆంధ్రభారత కవితా విమర్శనము, ఆంధ్రప్రదేశ్ ప్రెస్,మద్రాస్, 1929.
3) కృష్ణగాయత్రి ద్వివేది – వ్యాసుడు – తిక్కన – మహాభారత రాజనీతి దర్శనం (అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాద్
4) కృష్ణస్వామి మోపిదేవి – భారతం – ధర్మాద్వైతం – వ్యాసుని దర్శనం – తిక్కన సందర్శనం, మోపిదేవి పబ్లికేషన్, విశాఖపట్టణం, 1971.
5) విజయకుమార్ నెల్లూరు – ప్రాచీన తెలుగు కావ్యాలు – విద్యావిధానం (అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాద్ విశ్వవిద్యాలయం, 2016.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆంధ్ర మహాభారతం –పాత్రలు – ధర్మసూక్ష్మాలు

ఆర్.యస్.సంధ్య
తెలుగు అధ్యాపకులు
విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సస్
ప్రగతినగర్,వి.యన్.ఆర్.వి.జె.ఐ.ఇ.టి క్యాంపస్, నిజాంపేట్, హైద్రాబాద్.

ఉపోద్ఘాతం:–

మనభారతదేశం అన్ని భాషలకు, సంస్కృతులకు సాంప్రదాయాలకు పుట్టినిల్లు. అందులోను తెలుగుసాహిత్యంలో , భాషలో మాధుర్యాన్ని చూసి అష్టదిగ్గజ కవులున్న శ్రీకృష్ణ దేవరాయులు ఒక్క తెలుగు భాషనే నిదేశభాషలందు తెలుగు లెస్సు అని కీర్తించడం జరిగింది. మన భారతీయ సాహిత్యంలోని పురాణాలు, గ్రంధాలు, కావ్యాలు అన్ని సామాజిక చైత న్యానికి దోహదపడేవిధంగా మన కవులు, మహర్షులు రచనలు చేశారు. పురాణాలలో ధర్మాచరణ కే పట్టం కట్టారు. ధ ర్మం అనేది జీవన విధానం నిర్దేశించే సాధనం. ఈ ధర్మం ప్రాంతీయ జాతి,దేశం అనే భేదాలు లేకుండా అందరికి అవె ాదయోగ్యమైనది. ఈ ధర్మభావన అనే దానికి వ్యవస్థీకృత రూపం ఇచ్చిందే ధర్మశాస్త్రం. మన పురాణాల్లో ధర్మప్రభోదన లు చెప్పడమే కాదు ఆచరించి చూపించిన వాళ్ళు ఉన్నారు. సమ సమాజ నిర్మాణం కొరకు ధర్మశాస్త్రాలు దోహదపడుతా యి.మహాభారతం, రామాయణం లలో ధర్మానికి ప్రతీకగా నిలిచిన వాళ్ళను గుర్తు చేసుకోవాలి. మన జీవివ గమనంలో కష్ట,సుఖాలు విమర్శలు, ప్రతికూలతలు అనేవి వస్తుంటాయి. వాటిలో చిక్కుకోకుండా సానుకూల ధృక్పధంతో ముందుకు సాగితేనే మనం మన జీవితంలో ముందుకు వెళ్ళడం జరుగుతుంది. బురదలో తామర పువ్వు ఒక ఉదాహరణ. బురద లో పెరగుతున్న తామర పువ్వు తన సౌందర్యాన్ని కోల్పోదు. అలాగే మనిషి మనసు కూడ స్వచ్ఛంగా ఉంటే చెడుమాటల ు, చెడు సహవాసం మనసుపై ప్రభావం చూపవు.

పరిచయం: మన పురాణ ఇతిహసాల్లో ,కధల్లో పాత్రలు, నాయకులు, ప్రతినాయకులు గురించే కాదు ధర్మం –అధర్మం మధ్య జరిగే సూక్ష్మ సంఘర్షణలు ప్రతీకలు కనబడతాయి. మహాభారతంలో విదురుడు, రామాయణంలో విభీషణుడు అధికారానికి తలవంచకుండా నైతికతతో ధర్మాచరణనే ధ్యేయంగా అంత:కరణ శుద్ధితో వారి కర్తవ్యాలను నిర్వర్తించా రు. మన ఇతిహసాల్లో ధర్మాన్ని సత్యాన్ని చాటి చెప్పిన వారిలో విభీషణుడు, విదురుడు ముఖ్యమైన వారు. వీరు ధర్మాన్ని భోదించడమే కాదు ఆచరించి చూపెట్టిన వారు. ఇరువురు చెప్పిన ధర్మ సూక్ష్మాలు నేటి నాగరిక సమాజానికి మార్గ దర ్శకాలు. లిరామాయణంలో విభీషణుని పాత్ర చెప్పుగోదగినది.

విభీషణుడి పాత్ర: విభీషణుడు రాక్షసరాజు. రావణుడికి సోదరుడు, ఒక తల్లి కడుపున పుట్టినా వీరి స్వభావాలు వేరు. వి భీషణుడు మృదుస్వభావి. రాక్షస వంశంలో జన్మించిన వారైన విభీషణుడు, ప్రహ్లదుడు ధర్మస్వభావం కలిగిన వాళ్ళు. ధ ర్మపరమైన స్థైర్యం, ఉండటం గొప్ప లక్షణం. సీతను అపహరించిన రావణుడికి చాలాసార్లు తప్పు అని హెచ్చరించిన వా డు. తన సోదరునికి హితభోధ చేసినందుకు తన ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిసినా కూడా వినయంగా, ధైర్య ంతో అధర్మాన్ని ఎత్తి చూపాడు. సత్యం, ధర్మం, న్యాయం వినయం వంటివి మనిషి ధర్మమార్గంలో నడిపిస్తాయి.జ్ఞానం, తెలివి, బలం కన్నా వినయశీలం గొప్పది. వినయశీలుడైన విభీషణుడుని చివరకు రాజును చేసింది. ధర్మ ప్రభోదనలు చే సిన విభీషణుడి మాటలు రావణుడికి కర్ణ కఠోరంగా అగుపించాయి. కోపావేశలకు గురిచేసాయి. కాని మాట విని ఉం టే రావణాసురుడు లంకను ఏలేవాడు. అందుకే మాట మనిషికి అభరణం వంటిది. మనుషుల కంటే వ్యక్తిత్వాలకు విలు వను ఇవ్వాలి. అధికారానికి లొంగకుండా తప్పును తప్పు అని చెప్పి అవినీతిని ఎదురు నిలబడే వాళ్ళు మన సమాజానికి ఎంతో అవసరం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రాక్షస వంశంలో జన్మించిన విభీషణుడు నితామరాకు మీద నీటి బొట్టు ని వలె చెడును అంటించు కొనలేదు.వ ంనసు చంచలమైనది. ఎల్లవేళల మనిషి దేన్ని పట్టుకుంటాడో దాని వెంబడే మనిషి పరిగెడుతుంటాడు. వైభోవంతమైన ల ంకా రాజ్యాన్ని విభీషణుడు వదులు కున్నాడు. విలాసం, సౌకర్యాలు, సంపదను రాజ్యాధికారాన్ని త్యజించి ధర్మ మార్గాన్ని పట్టుకున్నాడు. చెడు సాంగత్యం లో ఉన్నా వాటి ప్రభావాలకు లోనుకాలేదు. రాముడిని శరణుకోరి భగవత్ ఆశ్రయం పొందాడు.

విదురుడు పాత్ర:– మహాభారతంలో విదురుడు పాత్ర చెప్పకోదగినది. విదురుడు నిజ్ఞాని ధర్మంపై అనురక్తి కలిగినవా డు. ధర్మాన్ని భోదించడమే కాదు ఆచరించి చూపించనవాడు. దాసి కి పుట్టిన కారణంగా విదురుడు ధృతరాష్ట్రుని వలె పాండురాజు వలె రాజు కాలేకపోయినా ఏనాడు రాజ్యసంహసనాన్ని ఆశపడలేదు. ధృతరాష్ట్రునికి మంత్రిగా తన కర్తవ్యా న్ని నిర్వర్తించాడు. మంచి,చెడులను విశ్లేషిస్తూ రాజ్యపాలనలో తగిన సూచనలు ఇచ్చేవాడు. వనవాసం పూర్తి చేసుకొని వెళ్ళిన పాండవులకి తిరిగి వారి రాజ్యం వారికిచ్చేయమని ధృతరాష్ట్రునికి హితభోద చేశాడు. ఆ హితబోధనలు ధృతరాష్ట్రునికి పట్టలేదు. పుత్రవ్యామోహం వీడి రాజ్యాన్ని ధర్మంగా ఇవ్వమని కోరాడు. జరగబోయే కురుక్షేత్ర యుద్ధంగా కుమారు లను కోల్పోతావని అధికారానికి దాసోహం కాకుండా హెచ్చరించినాడు. అయన ధర్మప్రభోదనలు, సత్యానిష్ట అయనను మహాభారతంలో నిధర్మశాస్త్రవేత్తుగా నిలబెట్టాయి. కౌరవులు, పాండవులపై చేసే కుట్రలను, చర్యలను పసిగట్టి వారిని ఆ పదల నుండి రక్షించినవాడు. ధర్మ పక్షాన నిలబడడం, ధర్మాన్ని అవలంభించడం, అర్ధం చేసుకోవడం తేలికైన పనే. కా ని దానిని ఆచరణలో పెట్టడం, అంతర్గత సూక్ష్మాలను గ్రహించడం క్లిష్టమైన విషయం. సంఘర్షణాత్మక పరిస్థితులలో మ నిషి ఆలోచన విధానం ఎలా ఉండాలి, అనేది నైతికతతో ముందుకు వెళ్ళి ఎలా నిర్ణయాలు తీసుకోవాలి అనే విషయాలు మనకు విదురనీతుల లో కనబడతాయి.

విదురనీతులు, విభీషణుడి ధర్మమార్గం నేటి నాగరికత సమజానికి దీపపు కాంతులు. ఈ ఇరువురు ద్వారా మనం నేర్చు కోవల్సిన అంశాలు చాలా ఉన్నాయి.

పోలిక: ధర్మపాలనలో కొన్ని ముఖ్యమైన అంశాలు

1.అధర్మానికి మౌనం పాటించక పోవడం:– విదురుడు:– కర్తవ్య నిర్వహణ గావిస్తూనే హితభోదనలు చేస్తూ అధర్మమైన పనులను ప్రతిఘటించాడు. మౌనం వహించలేదు.

విభీషణుడు: ధర్మ ప్రవృత్తి కాదని, పశ్చాత్తాపంతో తప్పును సరిదిద్దుకోమని రావణాసురుడి అధర్మాన్ని అమోదించలేదు.

2. ధర్మం పక్షాన నిలబడటం:– విదురుడు పాండవుల వినయశీలతను పొగుడుతూ వారి క్షేమాన్ని కోరుతూ కౌరవుల చర్యలను అడ్డుకట్టగా నిలబడ్డాడు.

విభీషణుడు:– నిండు సభలో రావణాసురిడి చర్యను సమర్ధించ కుండా అవమానలను ఎదుర్కొని చివరికి ధర్మపక్షాన రా ముడిని ఆశ్రయించాడు.

3. వ్యక్తిగత లాభం కంటే సమాజ హితం ధ్యేయం:– విదురుడు ఏనాడు రాజ్యాధికారాన్ని ఆశించలేదు. దాసికి పుట్టానని భాదపడలేదు. తన కర్తవ్య నిర్వహణ గావిస్తూ కౌరవ, పాండవుల శ్రేయస్సు కోసం పాటు పడ్డాడు.

విభీషణుడు:– రాజ్యాన్ని, సౌఖ్యాలను విడిచి ధర్మ మార్గంలో నడిచి చూపించిన వాడు.

4. నైతికత– ధైర్యం:– విదురుడు: యుద్ధం జరగకుండా సంధి కార్యం కోసం ఎన్నోసార్లు నచ్చజెప్పి ధృతరాష్ట్రునికి, కౌర వుల కోపాన్నికి గురి ఐనా కూడా విదురుడు ధర్మం పై నిల్చున్నాడు.

విభీషణుడు:– రాక్షస లోకమంత అయనను వ్యతిరేకించినా ధర్మాన్ని విడవలేదు.

5. కులం, వంశం కంటే విలువలు గొప్పవి:– విదురుడు:– దాసికి జన్మించినా, రాజ్యధికారం లేకున్నా మహజ్ఞాని.

విభీషణుడు:–రాక్షస వంశస్థుడైన ధర్మప్రవృత్తి కలవాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

6. భవిష్యత్తు పరిణామాలను గ్రహించే శక్తి:-

విదురుడు:- కురుక్షేత్ర యుద్ధంలో కుమారులను కోల్పోకుండా, తగిన నిర్ణయం తీసుకోమని, సంధికార్యం మేలు చేస్తుం దని ముందే హెచ్చరించారు.

విభీషణుడు:- లంకారాజ్యం నాశనం అవుతుందని, ప్రాణాలకు ముప్పు వాటిల్ల వచ్చు నని ముందే రావణాసురిడికి హె చ్చరించాడు.

7. ధర్మమార్గంలో ప్రయాణించడానికి నేటి నాగరికతకు మనిషి అవలంభించ వలసిన ధర్మసూక్ష్మాలు కొన్ని ఉన్నాయి. అ వి అరిషడ్వార్గాలు.ఇవి మనిషికి సహజంగా ఉండే ఆరు శత్రువులు. వీటిని నియంత్రించకోకపోతే మనిషి తప్పుడు దారి లో వెళ్ళే పరిస్థితి వస్తుంది.

కామం	: అతి కోరిక	క్రోధం	: కోపం
లోభం	: అసంతృప్తి, అత్యాశ	మోహం	: అజ్ఞానం
మదం	: అహంకారం	మాత్సర్యం	: అసూయ

వీటిని జయించిన వాళ్ళు స్వీయ నియంత్రణతో ధార్మిక జీవనం గడిపిన వాళ్ళు మనకు ఆదర్శమూర్తులు.అంత: శత్రువ ్లను జయించడమే అతి గొప్ప విజయం.

8.స్వీయనియంత్రణ:- మంచి-చెడుల విశ్లేషణ సామర్థ్యం,కోపం, శాంతి మధ్యలో జరిగే సంఘర్షణలను , గమనించే అలవాటు ఉంటే మనిషి వివేకంగా, యుక్తిగా జీవించే విధానం అలవడుతుంది.

9.వివేకం(బుద్ధి):- తక్షణమైన ఫలితాల కంటే దీర్ఘకాలిక ఫలితాలకు వివేకం పనిచేస్తుంది.

10.ఆత్మనిగ్రహం:- పూజ, జపం ధ్యానం వంటివి మనిషి నియమమైన జీవనం అలవడుతుంది. ఏకాగ్రతను పెంపొంది స్తుంది.

11.సద్గుణాల అభ్యాసం:- దయ,సహనం,వినయం, సంతృప్తి అనేవి మనిషిని సన్మార్గంలో నడిపిస్తాయి. శాంతియుతమై న జీవనం అలవడుతుంది.

12. సత్సంగం:- మంచి అలోచనాలను, మంచి విషయాలను ధర్మ మార్గంలో అవలభించే వ్యక్తులకు సన్నిహితంగా ఉండటం ద్వారా మనిషి మంచి మార్గాలను పొందుతాడు.

ముగింపు:- ఉన్నతమైన,మార్గ దర్శకమైన జీవనం అరిషడ్వార్గాల నియంత్రణతోనే సాధ్యమవుతుంది. విదురుడు, విభీష ణుడు వీరిరువురు నితామరాకు మీద నీటి బొట్టులా జీవించి చూపెట్టారు.చూట్టూ కుట్రలు, కుతంత్రాలు, పగ, ద్వేషాల తో బ్రతికే వాళ్ళ మధ్య ఉన్నా కూడా వీటిని వారు అంటించు కొనలేదు. తప్పును తప్పని నిర్భయంగా చెప్పినవాళ్ళు, కు టుంబ ధర్మం కంటే లోక క్షేమానికి పాటు పడ్డారు. రాజు కాక పోయినా, రాజ్యం లేకున్నా ధర్మమార్గంలో నడిచి విదురు డు చరిత్రలో నిలిచి పోయాడు. రాజ్య సుఖాలను వదులకొని విభీషణుడు ధర్మమార్గంలో రాముడిని శరణుకోరి చివరికి లంకా రాజ్యానికి రాజు అయ్యాడు. వీరిరువిరి నడవడికను నేటి సమాజానికి ఇచ్చే సందేశం నివ్యక్తిత్వానికి విలువ ఇవ్వ డం అలవర్చుకోవాలి. సొంతలాభం మానుకొని సమాజానికి మేలు చేసే పనులను చేపట్టాలి. రాజకీయల్లో ధర్మపాలనకే పట్టం కట్టాలి. విద్యార్థులు నైతికతతో, విలువలతో, పుస్తక పఠనంతో, సాధనతో విజయాలను చేరుకోవాలి.

ఆధార గ్రంథాలు : 1. ఆంధ్రమహాభారతం, తిరుమల తిరుపతి ప్రచురణ,తిరుపతి

2. ఆంధ్రమహాభారతంలో ధర్మసూక్ష్మములు,డా.యమ్జీపి.శ్రీరామచంద్రమూర్తి,2000.

3.మహాభారతం ధర్మసూక్ష్మదర్శనము,చంద్రశేఖరశాస్త్రి,మల్లాది.

4. మహాభారత మీమాంస,నారాయణశాస్త్రి,చర్ల.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీమదాంధ్ర మహాభారతము 'నన్నయ కవితారీతులు' - లౌకిక ప్రయోజనాలు

డాక్టర్ నారగోని సైదులు

అతిథి ఉపన్యాసకులు

నృపతుంగ విశ్వవిద్యాలయం, బెంగళూరు - 560001

వ్యాస సంగ్రహం:

భారతీయ సనాతన సంస్కృతికి, సంప్రదాయాలకు మణికిరీటాలుగా, ప్రాచీన విజ్ఞాన సర్వస్వాలుగా ప్రపంచఖ్యాతిని గడించిన అత్యంత అద్భుతమైన గ్రంథాలు రామాయణం, మహాభారతం, భాగవతాలు. ఈ మూడు గ్రంథాలు భారతదేశంలో అనాది కాలంగా ధర్మ ప్రచారంలోను, ధర్మ పరిరక్షణలోను ఎనలేని పాత్రను పోషిస్తున్నాయి. దక్షిణ భారతదేశంలో త్రిలింగాలుగా పేరుగాంచిన శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరాల మధ్య నివసిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రాచీన కాలం మొదలుకొని నేటి వరకు ఈ మూడు గ్రంథాలు అత్యంత ఆదరణీయమైన కావ్యాలుగా, ప్రీతిపాత్రమైన ఇతిహాసాలుగా, అనుసరణీయమైన కల్పవృక్షములుగా కొనసాగుతున్నాయి. ఇంతటి విశిష్టత సంతరించుకున్న ఈ మూడు ఉద్గ్రంథాలను సంస్కృత భాషలో వాల్మీకి, వేద వ్యాసుడు రచించారు. అయితే, ఈ మూడు గ్రంథాల్లో మహాభారతం ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే నాలుగు పురుషార్థాల్లోని విశిష్టతను తెలియజేస్తూ- వేదాలు, శాస్త్రాలు, పురాణాలు, ఉపనిషత్తుల్లోని సారాన్ని సముచితంగా విశ్లేషిస్తూ రచించబడింది. అంతేకాదు 'మహాభారతంలో లేని అంశం ప్రపంచంలో లేదు. ప్రపంచంలో ఉన్నవీ, ఉండేవి అన్నీ భారతంలో ఉన్నాయి' అంటూ ధర్మతత్వవేత్తలు, నీతికోవిదులు, కవి పండితులు, చరిత్రకారులు, పౌరాణికులు ప్రశంసించారు. ఇంతటి కీర్తిప్రతిష్ఠలు, ప్రశంసలు పొందిన సంస్కృత పంచమ వేదాన్ని (భారతాన్ని) ఎందరో కవులు వారి వారి భాషల్లోకి, వారిదైన శైలిలో అనువాదం చేశారు. అలా తెలుగు భాషలోకి నన్నయ, తిక్కన, ఎర్రన అనే ముగ్గురు కవులు అనువదించారు. అందులో ఆదికవిగా, తొలి తెలుగు అనువాదకుడిగా, తెలుగు లిఖిత సాహిత్య బ్రహ్మగా, వాగనుశాసనుడిగా పేరుగాంచిన నన్నయ ఆది పర్వం, సభా సర్వం, అరణ్య పర్వంలో సగ భాగం వరకు అనువదించారు. నన్నయ తెలుగు భాషలోకి అనువదించిన శ్రీమదాంధ్ర మహాభారతం విధానాన్ని, ఆయన కవితారీతులను పరిశోధనా పూర్వకంగా విశ్లేషించటం ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం.

కీలక పదాలు: భారతదేశ సంస్కృతి, రామాయణం, మహాభారతం, భాగవతం, ఆదికవి నన్నయ .

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

1. ఆదికవి నన్నయ విశిష్టత:

'జననుత కృష్ణద్వైపా
యనమునివృషభాభిహితమహాభారతబ
ద్ధనిరూపితార్థ మేర్పడ
దెనుగున రచియింపు మధికధీయు క్తి మెయిస్'

(సిమ్మన్న వెలమల, తెలుగు సాహిత్య చరిత్ర, పుట.21)

క్రీ.శ. 1056 – 1060 మధ్య రాజమహేంద్రవరాన్ని రాజధానిగా చేసుకొని వేంగీ దేశాన్ని పరిపాలించిన తూర్పు చాళుక్యరాజు రాజరాజనరేంద్రుడు తన వంశకర్తలైన చంద్రవంశ రాజుల శక్తి సామర్థ్యాల గురించి, వారి చరిత్ర గురించి తెలుసుకోవాలని సంస్కృత భాషలో కృష్ణద్వైపాయనుడు రాసిన పంచమ వేదాన్ని తెలుగు భాషలో రచించమని తన ఆస్థాన కవి, కులబ్రాహ్మణుడైన నన్నయను కోరాడు. దాంతో నన్నయ 'శ్రీవాణీగిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాబ్జేషు' అంటూ తెలుగు లిఖిత సాహిత్యానికి శ్రీకారం చుట్టాడని సాహితీవేత్తలు వారి వారి గ్రంథాల్లో పేర్కొన్నారు. ఈ ప్రకారం తెలుగు సాహిత్యానికి, కవిత్వానికి, అనువాదానికి, పద్యానికి, గద్యానికి ఆదికవి నన్నయే అని చెప్పవచ్చు. అంటే తెలుగు సాహిత్యం నన్నయ అనువదించిన మహాభారతంతోనే ప్రారంభమైంది. నన్నయ సంస్కృతంలో వ్యాసుడు రాసిన జయకావ్యాన్ని తెలుగులోకి అనువదించాలనే సంకల్పంతో ఆది పర్వం, సభా పర్వాలను పూర్తి చేసి, అరణ్య పర్వంలో 142వ పద్యం వరకు అనువదించి మృతినొందాడు. ఆ తరువాత క్రీ.శ. 13వ శతాబ్దానికి చెందిన తిక్కన విరాట పర్వం మొదలుకొని స్వర్గారోహణ పర్వం వరకు మొత్తం 15 పర్వాలు అనువదించగా, క్రీ.శ. 14వ శతాబ్దానికి చెందిన ఎర్రన గారు నన్నయ విడిచిన సగ భాగాన్ని పూర్తి చేశాడు. అలా తెలుగు భాషలో శ్రీమదాంధ్ర మహాభారతము పేరుతో రచించబడిన తెలుగు మహాభారతం మొత్తం 18 పర్వాలు, 63 ఆశ్వాసాలు, 21,507 గద్యపద్యాలతో అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ తెలుగు ప్రజల మణికిరీటంగా తులతూగుతూనే ఉంది, ఉంటుంది కూడా అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. ఇంతటి బృహత్ గ్రంథానికి శ్రీకారం చుట్టిన నన్నయ గురించి, తెలుగు భాషకు ఆయన చేసిన సేవ గురించి ప్రముఖ తెలుగు సాహితీవేత్త దివాకర్ల వేంకటావధాని గారు తన ఆంధ్ర వాఙ్మయ చరిత్రము గ్రంథంలో 'నన్నయ తెలుగు భాషకు కొనరించిన సేవ యింతింతనరానిది. అతడు జనవ్యవహారమునందలి పదజాలమునంతను పరిశీలించి, సంస్కరించి సంస్కృత పదములను తెలుగువాడు పద్ధతి నిర్ణయించి, ధారళమైన నడకగల కొన్ని సంస్కృత వృత్తములను గ్రహించి, తన నాటికే ఉత్తమ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కావ్యములతో నొప్పారుచుండిన కన్నడ వాఙ్మయము నుండి ప్రశస్త లక్షములు సేకరించి, తెలుగున ఉత్తమైన కావ్యరచనా మార్గము తీర్చిదిద్దెను' (పుట. 23) అని నన్నయ విశిష్టతను ప్రశంసించారు.

2. ఆదికవి నన్నయ భారతం – స్వతంత్య కావ్యం:

సంస్కృత సాహిత్యానికి ఆదికవిగా వాల్మీకి. కన్నడ సాహిత్యానికి ఆదికవిగా పంపడు.తెలుగు సాహిత్యానికి ఆదికవిగా కీర్తి గడించిన నన్నయ భారతదేశ వ్యాప్తంగాను, ప్రపంచ వ్యాప్తంగాను నివసిస్తున్న ప్రతి తెలుగువాడు గర్వపడేలా సరళమైన భాషలో మహాభారతాన్ని రచించాడు. సంస్కృతంలో శాస్త్రేతిహాసంగా ఉన్న భారతాన్ని నన్నయ కావ్యేతిహాసంగా మలిచాడు. ఆలంకారిక శైలి కాదని, కథాకథన శైలిని ఎంచుకున్నాడు. దాంతోపాటు వస్తురూప ధ్వనికి ప్రాధాన్యతనిచ్చాడు. అవసరమైన చోట వర్ణనలు కూడా చేశాడు. అయితే, నన్నయ అనువదించిన తెలుగు మహాభారతంపై కొంతమంది విమర్శకులు 'నన్నయ అనువదించిన భారతం యథాతథ అనువాదమా?, స్వతంత్ర అనువాదమా?' అని వాదోపవాదాలు చేశారు. కాని చివరికి నన్నయ వేద వ్యాసుడు రాసిన సంస్కృత భారతాన్ని యథాతథంగా గాక, కొన్ని మార్పులు, చేర్పులు చేసి స్వతంత్రానువాదం చేశాడు అని నిర్ధారించారు. నన్నయ సంస్కృత భాషలో రాయబడిన భారతాన్ని తెలుగులోకి అనువదించే క్రమంలో మూలంలో లక్ష శ్లోకాలకుపైగా ఉన్న శతపర్వసమన్వితమైన భారతాన్ని అష్టాదశ పర్వాలుగా రచించాలని ప్రణాళిక వేసుకున్నాడు. అందుకు అవసరాన్ని బట్టి నాలుగు పద్ధతులను అనుసరించాడు. అందులో మొదటిది- మూలాన్ని సంక్షేపించటం. రెండవది- మూలంలో అనుచితమైన దానిని తొలగించటం. మూడవది- అన్యధా ప్రకల్పనలు (మూలానికి మెరుగులు పెట్టడం). నాలుగవది- అమూలకమైన వర్ణనలు (మూలంలో లేని స్వీయ వర్ణనలు) వంటి పద్ధతులను అనుసరించాడు.

3. ఆదికవి నన్నయ – కవితారీతులు:

నన్నయ రాజరాజనరేంద్రుని కోరిక మేరకు సంస్కృత భాషలో రాయబడిన జయకావ్యాన్ని తెలుగులోకి అనువదించే క్రమంలో తన కవితా గుణాలు లేదా రీతులను ఈ క్రింది పద్యం ద్వారా వ్యక్తం చేశాడు.

'సారమతిం గవీంద్రులు ప్రసన్నకథాకలితార్థయుక్తిలో
నారసి మేలునా, నితరు లక్షరరమ్యత నాదరింప, నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారతసంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్' (ఆదిపర్వం – ప్రథమాశ్వాసం-26)

అని నన్నయ చెప్పుకున్నారు. ఇందులో ప్రధానంగా 'ప్రసన్నకథాకలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థసూక్తి నిధిత్వం' అనే మూడు కవితా లక్షణాలు ఉన్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

3.1. 'ప్రసన్నకథాకలితార్థయుక్తి':

నన్నయ కవితా గుణాలలో మొదటిది 'ప్రసన్నకథాకలితార్థయుక్తి'. ఇది కావ్యం యొక్క అంతర్ స్వరూపము. అంటే ప్రసన్న కథతో కూడుకున్న అర్థాల సంయోజనమైనదే ప్రసన్నకథాకలితార్థయుక్తి. ప్రసన్నమైన కథ అంటే పఠిత మనసుకు సాక్షాత్కరించే కథ అని అర్థం. నన్నయ కథాకథన శిల్పము నందు పారగతుడు కావడంతో సంస్కృత భారతంలో ఉన్న కథలలో అక్కడక్కడ చిన్న చిన్న మార్పులు చేసి, వాటికి ప్రసన్నతను చేకూర్చాడు. కథార్థాలను ఎలా వాచ్యం చేయాలో, ఎక్కడ లక్ష్యార్థంలో చెప్పాలో, ఎక్కడ వ్యంగ్యార్థాన్ని దీపింప చేయాలో తెలిసేలా నన్నయ తెలుగు భారతాన్ని రచించారు. కథాకథనమున అత్యల్ప విషయాలను జాగ్రత్తగా పరిశీలించి అనువదించాడు. మూల కథలో అతి సామాన్యముగా ఉన్న విషయాలకు నన్నయ ఏదో ఒక విశేషాన్ని, చమత్కారాన్ని, అలంకారాలను చేర్చి పాఠకులను తాదాత్మ్యం పొందేలా చేశారు. నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి కవితా గుణానికి ఎన్నో పద్యాలు ఉదాహరణలుగా చెప్పవచ్చు. అందులో ఈ క్రింది పద్యం ఒకటి..

'నిగ్రహ మేది నన్ను ధరణీ వర కూపము వెల్వరించునా
డుగ్రమయూఖ సాక్ష్యముగ నున్నత దక్షిణ పాణిజేసిభూ
పాగ్రణి నాదు దక్షిణకరాగ్రము వట్టితి కాన మున్నుపా
ణిగ్రహణంబు సేసి తదినీయె విస్మృతి బొందబాడియే' (ఆది – తృతీయ – 159)

3.2. 'అక్షర రమ్యత':

మహాభారతంలో అప్పుడు – ఇప్పుడు – ఎల్లప్పుడు అందరికీ గుర్తిండిపోయే సన్నివేశం దుశ్శాసనుడు నిండు సభలో ద్రౌపది బట్టలు ఒలిచే సందర్భం. ఆ సందర్భాన్ని నన్నయ తన రెండవ కవితా గుణమైన అక్షర రమ్యత ద్వారా ఎంత చక్కగా వర్ణించాడో ఈ పద్యాన్ని బట్టి చెప్పవచ్చు.

'కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవులనేకుల్ సూచుచుండన్, మదో
ద్ధరుడై ద్రౌపదినిట్లు సేసిన ఖలున్ దుశ్శాసనున్ లోకభీ
కరలీలన్ వధియించి తద్విపుల వక్షశ్శైల రక్తౌఘని
ర్ఝర మూర్వీపతి సూచుచుండ ననినాస్యాదింతునుగ్రాకృతిన్' (సభా పర్వం – 2వ ఆశ్వాసం-233)

ప్రసన్నకథాకలితార్థయుక్తిలో నన్నయ అక్షరసిద్ధిని సాధిస్తే, అక్షర రమ్యతలో శబ్దసిద్ధిని సాధించారు. ఈ కవితా గుణం ద్వారా సాధారణ జనాన్ని ఆకర్షించే విధంగా నన్నయ పద్యాలు రచించాడు. అక్షరముల వలన పుట్టిన రమ్యతే అక్షర రమ్యత. రసాభావాలకు అనుగుణంగా అక్షరాలను ప్రయోగించటమే అక్షర రమ్యత. పద్య

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రచనా సౌందర్యాన్ని ఇనుమడింపచేస్తూ, కావ్యశయ్యకు సౌందర్యాన్ని సమకూర్చేదే అక్షర రమ్యత. అక్షర రమ్యత సామాన్యులకు, కవిత్వ పాఠకులకు శ్రవణానందాన్ని కలిగిస్తుందని, ఇది నన్నయ ధారామాధురికి తోడైన అదనపు గుణమని సాహితీవేత్తలు నొక్కి వక్కాణించారు.

3.3. నానారుచిరార్థసూక్తి నిధిత్వం: 'మతిఁదలపగ సంసారం

బతి చంచల మెండ మావులట్టులు సంపత్

ప్రతతులతి క్షణికంబులు

గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్' (ఆదిపర్వం-పంచమాశ్వాసం-159)

నన్నయ రాసిన పై పద్యాన్ని ఒకసారి గమనిస్తే- తన కవిత్వాన్ని 'నానారుచిరార్థ సూక్తులకు నిధివంటిది' అని చెప్పుకున్నాడు అనే విషయం అవగతమవుతుంది. అంటే- అనేక అభిరుచులు కలిగించే అర్థాలతో కూడిన సూక్తులు నన్నయ కవిత్వంలో ఉంటాయని అర్థం. నన్నయ కొన్ని సందర్భాలలో చెప్పిన మాటలే సూక్తులై, జనుల నోటికి హృదయ కోటికీ ఎక్కాయి. నన్నయ నానారుచిరార్థసూక్తి నిధిత్వమనే గుణం ద్వారా లోక నీతి ప్రబోధకలు, రాజనీతి ప్రబోధకలు, ఆధ్యాత్మిక ధర్మ ప్రబోధకలు, లోకజ్ఞతా సూచకముల వంటివి రచించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. నన్నయ రచించిన పద్యాలను పరిశీలిస్తే లోకోక్తులు, నీతులు, సామెతలు, పదబంధాలు అవగతమవుతాయి.

4. ఆదికవి నన్నయ కవితారీతులు – లౌకిక ప్రయోజనాలు:

ప్రాచీన, ఆధునిక తెలుగు సాహిత్యాలకు క్రీ.శ. 11వ శతాబ్దంలో పునాది వేసిన ఆదికవి నన్నయ గారి కవితారీతుల్లోని లౌకిక ప్రయోజనాలను ఒకసారి గమనిస్తే- అవి కేవలం సాహిత్య రసాస్వాదనకే పరిమితం కాకుండా, సమాజ జీవనానికి దిశానిర్దేశం చేసేలా ఉన్నాయి. సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి అనువదించే క్రమంలో నన్నయ కేవలం కథానుకరణ చేయకుండా, ఆనాటి సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా కథలోని అర్థాలను మార్చాడు. అంతేకాదు, నన్నయ కవిత్వం ఆనాటి పండిత, పామర, సామాన్య ప్రజల దైనందిన జీవితానికి ఉపయోగపడే నీతులను, విలువలను, లోకజ్ఞతను అందించేందుకు గొప్ప కృషి చేశాడు. నన్నయ కవితారీతులలో ప్రధానమైన 'ప్రసన్నకథాకలితార్థయుక్తి' ద్వారా సంక్లిష్టమైన ధర్మార్థాలను సులభమైన కథాకథన శైలిలో చెప్పడమే కాకుండా, సామాన్య పాఠకునికి సైతం ఇట్టే అవగాహన కలిగేలా తీర్చిదిద్దాడు. రాజధర్మం, పితృధర్మం, సోదరభావం, స్త్రీ గౌరవం, మానవీయ విలువలు వంటి అంశాలను కథా ప్రవాహంలో సహజంగా ఇమిడిపోయేలా చేసి, పాఠకునిలో ఒక కొత్త ఆలోచనలకు పునాది వేశాడు. 'అక్షర రమ్యత' అనే కవితా గుణం ద్వారా తన రచనను శ్రవణానందకరంగా, పఠనానందకరంగా తీర్చిదిద్దాడు. అక్షర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రమత్యలోని శబ్ద సౌందర్యం వల్ల మహాభారత కథలు ప్రజల నోట సులభంగా ప్రసారం కావటానికి అవకాశం ఏర్పడింది. దాంతో సాహిత్యం రాజసభలకే పరిమితం కాకుండా, ప్రజాజీవనంలోకి ప్రవేశించింది. ఇక 'నానారుచిరార్థసూక్తి నిధిత్వం' ద్వారా నన్నయ లోకనీతి, రాజనీతి, ధర్మబోధనలను సూక్తుల రూపంలో అందించటం అద్భుతంగా అనిపిస్తుంది. ఆ సూక్తులు కాలానుగుణంగా సామెతలుగా, లోకోక్తులుగా మారి నేటికీ సమాజంలో స్థిరపడి ఉన్నాయంటే నన్నయ కవితా శక్తి ఎటువంటిదో ఇట్టే అర్థమవుతుంది. ఈనాటి మానవులు అస్థిరమైన ఆస్తుల కోసం మానవత్వాన్ని, ధర్మాన్ని, సత్యాన్ని, బంధుత్వాలను మరిచి పరుగులు తీస్తున్నారు. ఇటువంటి సందర్భంలో నన్నయ రాసిన మహాభారతాన్ని, ఆయన కవితారీతుల్లో పేర్కొనబడిన లౌకిక ప్రయోజనాల్ని తెలుసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది అనేది అక్షరాల సత్యం. నన్నయ కవిత్వం కేవలం ఇతిహాస అనువాదంగా కాక, సమాజ నిర్మాణానికి దోహదపడిన విలువైన సాహిత్య సంపద అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ముగింపు: తెలుగు సాహిత్య చరిత్రలో ఆదికవిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్న నన్నయ తాను రచించిన శ్రీమదాంధ్ర మహాభారతం రచన ద్వారా ఆనాటి, ఈనాటి, రాబోయే తరాలకు అనునిత్యం అవసరమయ్యే లౌకిక ప్రయోజనాలను చక్కగా వెల్లడించాడు. ఒక మహాగ్రంథానికి అనువాదం చేయడమే కాకుండా, తెలుగు భాషకు స్వతంత్ర సాహిత్య స్వరూపాన్ని కల్పించాడు. అంతేకాదు, సంస్కృత మహాభారతంలోని గంభీరమైన ధర్మార్థాలను తెలుగు ప్రజల దైనందిన జీవితానికి అన్వయించాడు. నన్నయ కవితారీతులలో ప్రధానంగా దర్శనమిచ్చే ప్రసన్నకథాకలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థసూక్తి నిధిత్వం వంటి లక్షణాలు ఆయన కవిత్వానికి శిల్పసౌందర్యాన్నే కాక, స్పష్టమైన లౌకిక ప్రయోజనాలను సమకూర్చాయి. రాజధర్మం, లోకనీతి, మానవీయ విలువలు, నైతిక నియమాలు వంటి అంశాలు నన్నయ కవిత్వంలో సహజంగా నిక్షిప్తమై ఆనాటి సమాజాన్ని, ఈనాటి సమాజాన్ని, రాబోయే తరాన్ని చైతన్యవంతం చేసే సాధనంగా మారింది అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. చివరగా నన్నయ కవిత్వం తెలుగు సాహిత్యాకాశంలో చిరస్థాయిగా ప్రకాశించే ధ్రువతారగా నిలిచింది, ఇంకా నిలుస్తూనే ఉంటుంది.

ఆధార గ్రంథాలు:

1. నాగయ్య, జి. 1983. తెలుగు సాహిత్య సమీక్ష,ప్రథమ సంపుటం. నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి.
2. సిమ్మన, వెలమల. 2023. తెలుగు సాహిత్య చరిత్ర. విశాలాంధ్ర ప్రచురణలు, విజయవాడ.
3. వేంకటావధాని, దివాకర్ల. 2019. ఆంధ్ర వాఙ్మయ చరిత్రము, తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్.
4. సత్యనారాయణ, గాజుల. 2011. పెద్ద బాలశిక్ష, ద్వితీయ భాగం. వనజ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అన్నమయ్య బోధించిన సన్మార్గ వచనములు

డా.తాడేపల్లి రామలక్ష్మి, దుబాయ్.

అచ్చ తెలుగు వాగ్గేయకారులలో ఆద్యుడు, అనవద్యుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారు. శ్రీ మన్నారాయణ ుని శ్రీఖడ్గమైన శ్రీనందకాంశతో జన్మించిన అన్నమాచార్యులు చిన్నపాటి నుంచి స్వామివారి పరమభక్తులు. పసిభక్తిగా ఉ న్న తరుణంలోనే తిరుమలేశుని ప్రసాదమని చెప్పే తప్ప ఉగ్గు త్రాగేవాడు కాదట. తల్లి స్వామి జోల పాటలు పాడకపో తే నిదురించేవాడుకాదట. ఐదేండ్ల ప్రాయంలోనే ఉపనయన సంస్కారం పొంది విద్యలన్నిటినీ కరతలామలకం అయ్యేలా అభ్యసించాడు. పదహారవ ఏటనే శ్రీ వెంకటేశ్వరుని సాక్షాత్కారం పొంది నీ కీర్తనలతో నన్ను ఆరాధించమని స్వామి ఆ నుజ్ఞ ఇవ్వగా రోజుకొక్క కీర్తన చొప్పున 32000కీర్తనలతో సంకీర్తనా యజ్ఞం సాగించిన మహా వాగ్గేయకారుడు అన్నమ య్య.

మహామేధావి, అసామాన్య కవి అయిన శ్రీ అన్నమాచార్యుల సాహిత్యంలో నవరసాలు, అనేక శబ్దాలంకారాలు అర్థాలంకారాలు ఎన్నెన్నో కవితా సౌందర్య విశేషాలు నిండి ఉన్నాయి.అన్నమయ్య పరమ భక్తుడైన కీర్తనలలో వివిధ భక్తి ధర్మరాజ జ్ఞాన యోగ విశేషాలు గోచరిస్తాయి. అంతేకాక వివిధ నీతులు, జ్ఞానపదాలు, ఉపనిషత్తులు రహస్యాలు, ఉపా సనా సంబంధిత రహస్యాలు కూడా నిక్షిప్తమై ఉన్నాయి.

"శ్రుతులై శాస్త్రములై పురాణకథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమవీధులై వివిధ మంత్రార్థంబులై నీతులై
క్రుతై వేంటకశైల వల్లభ రతిక్రీడారహస్యంబులై సుతులై

తాళ్ళపాకయన్నయ వచోనూత్న క్రియల్ చెన్నగున్" అని పేర్కొన్నట్టు అన్నమయ్య కీర్తనలు కేవలం పాటలు కా వు. వేదాలు, శాస్త్రాలు, పురాణాల సారాంశం. నీతులు రహస్యాలు మరియు మంత్రార్థాలు తమలో ఇముడ్చుకున్న సంగీ త సాహిత్య పెన్నిధులు. అన్నమయ్య కీర్తనల్లో ప్రతి కీర్తనా ఒక్కొ శాస్త్రముగా వెలుగొండుతాన్నాయి.

"పావనములు హరిభక్తి విభావనములు సర్వమంతర పరమ రహస్యోద్భావనములు

గాయక నికరావనములు తాళ్ళపాక అన్నయ పదముల్" అందుకే సాహిత్యపరముగాను, సంగీత పరంగాను క ూడా ఉదాత్త శ్రేణికి చెందినవైన అన్నమాచార్య కీర్తనలలో ఏ ఒక్క కీర్తనను మనస్ఫూర్తిగా మననం చేసుకున్నా మనసారా గానం చేసుకున్నా మన హృదయం సంస్కరింపబడి భగవద్భక్తితో పరిమళిస్తుంది.

"యోగ మార్గంబున నొకకొన్ని, బుధులు
వైరాగ్య రచనలో వాసింసం గొన్ని
రాగిల్ల శృంగార రసరీతిం గొన్ని
సారస నేత్రుపై సంకీర్తనములు
సరసత్వమున దాళ సముఖముల్‌గాగ
పరమ తంత్రములు ముప్పది రెండు వేలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున
నవముగా రామాయణము, దివ్యభాష
నా వేంకటాద్రి మహాత్మ్యమంతయును
గావించి, రుచుల శృంగార మంజరియు
శతకముల్ పదిరెండు సకల భాషలను

ప్రతిలేని నానా ప్రబంధముల్ చేసి....." అని పై ద్విపదలో చెప్పిన దానిని బట్టి అన్నమయ్య ముప్పది రెండు వేల సంకీర్తనలు, ద్విపదలో రామాయణము, సంస్కృతమున వేంకటాచల మహాత్మ్యము, శృంగార మంజరి, సంకీర్తనా లక్షణం, పండ్రెండు శతకాలు రచించారు.

అన్నమయ్య చూపిన అ అసామాన్య ప్రతిభా పాటవాల వల్లనే అన్నమాచార్యుల వారిని ఆయన సమకాలీనులు పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు, పంచమాగమ సార్వభౌముడు, ద్రవిడాగమ సార్వభౌముడు అని అనేక బిరుదులను ఇచ్చి గౌరవించుకున్నారు.

అన్నమయ్య పుట్టుకతోనే అసమాన్యభక్తి ప్రవృత్తులు కలిగి, అపారమైన మేధస్సుతో సకల శాస్త్రాలు అభ్యసించి, చిన్న వయసులోనే అనన్య సాధ్యమైన పరమాత్ముని సాక్షాత్కారం పొంది, నిరంతర సంకీర్తనా యజ్ఞాన్ని సలిపిన అన్నమయ్య ఏనాడు తనను తాను ఈ సమాజం నుండి వేరు చేసుకోలేదు. ఆయన స్థానంలో మరో పండితుడు ఉండి ఉంటే కేవలం రాజస్థానానికి పరిమితమై ఆ రాజాశ్రయంలో భోగాలు అనుభవిస్తూ తన రచనా వాజ్ఞయంలో తాను మునిగి ఉండేవాడు. అన్నమయ్య స్థానంలో మరో భక్తుడు ఉండి ఉంటే తన దైవం, తన ఆలయం తన ఇంట్లో తన అనుష్ఠానం వీటిలో మునిగి బాహ్య ప్రపంచంతో అంటీ ముట్టనట్లు ఉండేవాడు. అన్నమయ్య స్థానంలో మరో సాధకుడు ఉంటే ఏ అరణ్యాలకో పర్వతాల మీదకో పోయి అక్కడ నిరంతరాయంగా సాధన చేసుకుంటూ జన బాహుళ్యంతో సంబంధాలను తెంపుకునేవాడు. కానీ అన్నమయ్య సమాజాన్ని కాదని దూరంగా బతకలేదు. అతని చుట్టూ ఉన్న సమాజాన్ని నిత్యం ఎరుకతో ఉంచుకున్నాడు. శృంగారం కీర్తనలు రచించినా ఆధ్యాత్మిక కీర్తనల గానం చేసినా నాటి సామాజిక జీవన విధానం ఆధారంగానే ఉన్నాయి.

నిజానికి అన్నమయ్య కాలంనాటికి తెలుగు సాహితీరంగంలో పద్య కవితలకు పట్టాభిషేకం జరుగుతున్నది. లయాత్మకమైన సాహిత్యంలో రెండురకాలైన పద్యం మరియు పదాలలో పద్యం ఛందోబద్ధంగు ఉంటే పదం పాటగా చెప్పబడుతుంది. అన్నమయ్య కాలానికి పద్యాలు రాసే కవే పరమ పూజనీయుడు. పద్యమే కవితకు పరమావధి. సామాన్య జనానికి అర్థమయ్యే ఉపయోగపడే రీతిలో కవిత్వం లేదు. రచన లేదు. జానపద కవితారీతులున్నా పండితలోకంలో వాటికి ప్రాధాన్యత లేదు. పదకవితలను పండితులు ఈసడించుకున్న కాలం అది. అలాంటి కాలంలో పదంకు పట్టం కట్టి చదువరాని పల్లీయుల నోళ్లలో సైతనం పదాలను పాడించిన పద కవితా మహుడు అన్నమయ్య. అలతి పదాలతో అనంతమైన భావాన్ని వెలయించటం అన్నమయ్య సంకీర్తనల ప్రత్యేకత. ఒక ప్రక్క సంస్కృతంలో 'సంకీర్తన లక్షణం' అనే లక్షణ గ్రంథాన్ని వ్రాసిన అన్నమయ్య మరొప్రక్క సామాన్యులకు సైతం అర్థమయ్యే తేట తీయని తెలుగు పలుకులలో పదాలను రచించారు. కలియుగంలో సంకీర్తనలతోనే తరించిపోగలరు అన్న శాస్త్ర వాక్యాన్ని విశ్వసించి అటువంటి ఉద్ధరణ సావ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

న్యులకు సైతం తన సంకీర్తనల ద్వారా సాధ్యపరచాలనే ఉన్నత ఆశయంతో పదరచనే తన సాహిత్య శైలిగా ఎంచుకున్నారు. తెలుగులో ఆ నాటికే ఎన్నెన్ని అందమైన సౌకుమార్య శైలులు ఉన్నాయో అవన్నీ తన పదాలలో చూపించారు. జానపదులు సహజంగా పొలాలలో, చెరువుల గట్ల మీద జరిపే సంభాషణలు, బావామరదళ్ళ కబుర్లు, తుమ్మెద పాటలు, జాజర పాటలు వంటి జానపద శైలులను తన సంకీర్తనలలో ప్రయోగిస్తూ వాటిలోనే వేదపురాణ పాండిత్య భావనలు కలబోసి పదసాహిత్యానికి సైతం శాస్త్ర మర్యాదను కల్పించారు.

అన్నమయ్య స్వార్థంతో తాను,తనభక్తి అని గిరిగీసుకోకుండా తాను చవిచూసిన జీవిత పరమార్థాన్ని పురుషార్థ సాధనను సైతం తన తోటి మానవులకు అందించాలనే తపనతో వేదార్థాలను సంకీర్తనలుగా పాడి, పండితపామరులను సైతం పరవశించేలా చేసిన మహానుభావుడు. తన సంకీర్తనల ద్వారా భక్తి భావాన్నేకాక శరణాగతిని బోధించడంతో పాటు జనసామాన్యంలో ఉన్న ఎన్నో దురాచారాలను, దుర్మార్గాలను, పాపరీతులనూ ఖండిస్తూ జనులకు మానసిక, భౌతిక సంస్కారాలను కలిగించటం కోసం ఎన్నో సద్బుద్ధులను బోధించారు. అలాంటి కీర్తనలు అనేకం ఉన్నాయి.

"అప్పులేని సంసార మైన పాటే చాలు
తప్పులేని జీతమొక్క తారమైన జాలు॥ (అప్పులేని...)
కంతలేని గుడిశోక్క గంపంతయిన జాలు
చింతలేని యంబలొక్క చేరెడే చాలు
వింతలేని సంపదొక్క వీసమే చాలు (అప్పులేని...)

అప్పులు చేసి ఆడంబరంగా సంసారం జరుపుట కంటే అప్పుల పాలవకుండా కాపురాన్ని ఎంత సౌకర్యంగా, గడుపుకోగలిగే అంతేచాలని, అదే సుఖప్రదము. అట్లే అవినీతితో ఆర్జించిన ఆధిక ధనముకంటె ఏతప్పూ చేయకుండా సంపాదించిన జీతము కొంచెమే చాలు. ఎండవానల నుండి రక్షణ కలిగించనిది ఎంత పెద్ద ఇల్లుఉన్నా దానికంటే చక్కగా కప్పబడి నీడ కలిగించే ఇల్లు చిన్నదైనను అదే ఉపయోగకరం.నానా దు:ఖాలకు లోనై తిను పంచభక్ష్య పరమాన్నముల కంటే చీకుచింత లేకుండా చారెడు గంజి తాగినా సుఖమే. అన్యాయంగా క్షణములో ఆర్జింపబడి పదిమందికి విద్రూరంగా అభ్యంతరకరంగా కనిపించే మితిమీరిన సంపదకంటే న్యాయార్జితమైన ధనం మిక్కిలి కొంచెం చాలు. ఈ విధంగా అల్ప వనరుల నుండి అధిక సంతృప్తిని సంతోషాన్ని పొందగల సంస్కారాన్ని విలువలతో కూడిన జీవిత విధానం ద్వారా వికసింప చేసుకోవాలన్నది అన్నమయ్య సందేశంగా తెలుస్తుంది.

"కడుపెంత తాగుడుచు కుడుపెంత దీనికై – పడని పాట్లనెల్ల పడి పోరల నేలా!
పరుల మనసునకు నాపదలు గలుగగ జేయు – పరితాపకరమైన బ్రతుకేలా
యెదిరికెప్పుడు జేము హితమెల్ల దనదనుచు – చదివి చెప్పని యట్టి చదువులెలా
పొదిగొన్న యాసలో బుంగుడై సతతంబు – సదమదంబై పడయు చవులు దనకేలా

శ్రీవేంకటేశ్వరుని సేవానిరతి గాక – జీవన భ్రాంతి బడు సిరులెలా. అనే కీర్తనలో జానెడు పొట్టకోసం మానవులు పడరాని దురవస్థలు పడటం ఎందుకు, ఇతరుల మనసును కష్టపెట్టి పాపం మూటగట్టుకోవడం ఎందుకు? కామక్రోధాలు, ఆశలు, రుచులు, గౌరవాల మీద, దేహం మీద అభిమానం, సుఖదు:ఖాల మీద భయాలు లౌకిక మోహాల నుండి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విముక్తియే ముక్తి మార్గానికి చేరువ చేస్తుందని, సర్వదర్శనము కలవాడే జ్ఞాని అని తెలుసుకుని భగవద్గీతా సారమును తన కీర్తనల ద్వారా అన్నమయ్య ప్రజలకు ధార్మిక జీవన విధానాన్ని గడపమని హెచ్చరించాడు.

అదే విధంగా 'తన కేడ చదువులు తనకేడ శాస్త్రాలు' అనే కీర్తనలో మనో నిగ్రహము లేని వారికి చదువులు శాస్త్రాలు ఎందుకు అని ప్రశ్నిస్తూ చిత్త చాంచల్యము కలవాడు ఎక్కువ చదివిన కొద్ది దురాశ పెరుగుతుంది అని , ఆశపాశాల నుండి విడువటయే శాస్త్రాల ముఖ్య ప్రయోజనం అని బోధించారు.

కులపిచ్చిని గర్హిస్తూ 'ఎక్కువ కులజుడైన ' వంటి కీర్తనలలో మత సామరస్యాన్ని అలవరుకోవాలని, 'బ్రహ్మ మొక్కటే పరబ్రహ్మమొక్కటే' అనే కీర్తనలో సర్వమానవ సర్వ జీవ, సమానత్వాన్ని ఎలుగెత్తి చాటారు. మనుషులలో ఉండే అనేక మూఢనమ్మకాలను, మూర్ఖ రాజసిక తామసిక పూజా విధానాలను కూడా ఖండించి సద్భక్తి విధానాలను జనులకు నిర్దేశించాడు అన్నమయ్య.

ఐహిక జీవితంలో భగవద్ భక్తితోపాటు వినయపు మాట, విద్యార్జన అప్పులు చేయకపోవటం, కోపం వదిలెయ్యటం, అవమానకరమైన యాచనకు దిగకపోవటం, జీవహింస, పరనింద చేయకపోవటం, పరకాంతలను ఆశించకపోవటం, అత్యాశ, అసంతృప్తి, అనుమానం, కామక్రోధాలు, గర్వం, పరనింద, పరులకు హాని, పరస్త్రీలపై అత్యాచారాలు, ధర్మహాని, జ్ఞాన హాని, లంచగొండితనం, యాచన, బానిసత్వం వంటి దుర్గుణాలు సామాజిక సద్గతికి మానవ సంబంధాలలో స్నేహ సౌజన్యాలకు అవరోధం అవుతాయని వాటిని విడనాడమని అన్నమయ్య చేసిన బోధ ఆధ్యాత్మిక కీర్తనలకు కొత్త వైభవాన్ని ఇవ్వటం విశేషం.

భగవత్ అంశతో అవతరించిన మహామహులు ఈ లోకంలో అరుదుగా సాక్షాత్కరిస్తూ ఉంటారు. వారు బోధించిన వచనములు, చేసిన కీర్తనలు, చూపిన మార్గములు దైవత్వాన్ని స్ఫురింపజేస్తాయి. వారి మూర్తి అదృశ్యం అయినా ఎవారి కీర్తి మాత్రం అజరామరం. వారి ఆకృతి అశాశ్వతం అయినా కృతి శాశ్వతం. ఆ విధంగా అన్నమాచార్యులు బోధించిన అసంఖ్యాక సన్మార్గ వచనములతో నిండిన సంకీర్తనలు నిరంతరం జనులకు జ్ఞాన బోధ చేస్తూ వారి అజ్ఞానపు చీకట్లను పారద్రోలటానికి దోహదం చేస్తూ ఆచంద్రతారార్కం నిలిచి ఉంటాయి.

ఉపయుక్త గ్రంథములు

1. అన్నమాచార్య సంకీర్తనా సుధ – ఆచార్య ఎస్.గంగప్ప
2. అన్నమయ్య పదసౌరభం – నేదునూరి కృష్ణమూర్తి
3. అన్నమయ్య శృంగార సంకీర్తనలలో స్త్రీ ధర్మాలు – డా.పొన్నా లీలావతమ్మ.
4. శ్రీ అన్నమాచార్యుని సంకీర్తనలు మధుర భక్తి – డా.అంగలూరి శ్రీరంగాచారి.
5. తెలుగు సాహిత్య సమీక్ష – ఆచార్య జి.నాగయ్య.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అన్నమయ్య సంకీర్తనలలో జ్ఞానభక్తితత్వం

డా॥చుక్కా యశోద
తెలుగు శాఖాధ్యక్షులు
శాతవాహన కళాశాల,విజయవాడ

మానవుడు భగవంతుడ్ని చేరుకోవడానికి మోక్షం పొందడాటానికి ఎన్నో మార్గాలున్నాయి. వానిలో కర్మమార్గం జ్ఞానమార్గం భక్తిమార్గం మొదలయిన ముఖ్యమైన మోక్షసాధనాలు ఉన్నట్టుగా చెప్పవచ్చు.వీటిన్నింటిలో మానవులందరికీ సులభసాధమైనది భక్తిమార్గం ఒక్కటే.భక్తుడు భగవంతుని యందు ప్రదర్శించు భక్తి విధానాన్ని తొమ్మిదిరకాలుగానూ పదకొండు రకాలుగానూ ఉంటాయని తాత్వీకుల అభిప్రాయం. పోతన భాగవతంలో నవవిధభక్తి జ్ఞానభక్తి మార్గాల గురించి ఈ విధంగా చెప్పారు.

"శ్రవణం కీర్తనం విష్ణోస్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనం"

భక్తి సంకుచితమైనదికాదు. అది జాతి, మత,కులాలకు అతీతమైనది. భక్తి భావం మాత్రమే అనేది కాదు. అలౌకికమైన ఆనంద, మధుర మంజులమైన భావన మలయమారుతం లాంటిది. అలాంటి భక్తి పారవశ్యంలో మధుర జ్ఞాన తత్వం అధికంగా కనిపిస్తుంది.'భక్తి జననే భక్తార్ఛకం రక్షితి' అని శంకరాచార్యులవారు చెప్పారు. భక్తి చేత కైవల్యపదం చేరుకోవడానికి పోతనాది ఎందరో మహాకవులు మధురమైన భక్తితత్వం గురించి చెప్పారు.అలాంటి భక్తకవులలో అన్నమయ్య అగ్రగణ్యులు. అన్నమయ్య భగవత్ చింతనలో జీవించి తరించిన ధన్యజీవి దాదాపుగా 32వేల పైచిలుకు సంకీర్తనల ద్వారా తిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వరుని నోరారా కీర్తించి, స్తుతించి తరించిన మహానీయుడు. అన్నమయ్య కీర్తనలు, మధురసంకీర్తనలు మాత్రమే కాకుండా జ్ఞానమును పొందేవిగా ఉన్నాయి.ఉదాహరణకు అన్నమయ్య తన సంకీర్తనలలో భగవంతునికి తానొక స్నేహితునిగా, సేవకుడిగా, తల్లిగా, చెల్లిగా, మరొకసారి పత్నిగా అరమరకలులేని నెచ్చలికాడిగా, మరికొన్ని సందర్భాలలో ఆంతరంగిక సఖిగానూ, చివరకు ఆయనే తన సర్వస్వంగా భావించినట్టుగా కనిపిస్తుంది.స్వామి లేనిదే తనులేడు, తన్ను విడిచి ఆయన ఉండడు. ఇది భగవంతుని పట్ల ఒక భక్తుడికి ఉండవలసిన భక్తితత్వం.

"నా పాలిటి ఘన నిదానమవు నీవే నన్ను
నీపాల నిడుకొంటినీవే నీవే..... నాపాలిటి
బలిసి నన్నేలేదేవుడవు నీవే యెందు
దొలగని నిజబంధుడవు నీవే
పలు సుఖాలిచ్చే సంపదవు నీవేయిట్టే
వెలయు నన్నియు నీవే నీవే..... ..... నా పాలిటి" అని ఆ పరమాత్మనే తన సర్వస్వంగా ఉపాసించాడు అన్నమయ్య. భాగవంతంలో రాధ, గోపికలు, గోదాదేవి, ఆళ్వారులు మొదలయినవారు ఈ జ్ఞానభక్తి ద్వారానే సిద్ధిని పొందారు. అలానే అన్నమయ్య కూడా వెంకటేశ్వరస్వామి దయకు పాత్రుడు కాగలిగాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"కాంతుని నీకలలోనే కౌగిలించి నట్లాయె
నంతలోనే పులకించి నట్లాయెను
చెంతల నా చెక్కులెల్ల చెమరించి నట్లాయె

వింతలెల్లా మేనగంటి విభుడెందున్నాడో" అని కలవర్తిస్తాడు అన్నమయ్య. ఆ దేవదేవుని దివ్యమంగళ విగ్రహాన్ని అన్నమయ్య కన్నులారా చూసాడు. భక్తులందరికీ కన్నులయందు సాక్షాత్కారింపచేశాడు.

"కలగంటి కలగంటి ఇప్పుడిటు కలగంటి
ఎల్లలోకములకు అప్పడగు తిరువేంకటాద్రిశుగంటి
అతిశయంబైన శేషాద్రి శిఖరము గంటి
శతకోటి సూర్యతేజములు వెలుగగ గంటి
చతురాస్యు బొడగంటి చయ్యన మేల్కొంటి
అనుపమ మణిమయమగు కిరీటము గంటి
కనకాంబరము గంటి గ్రక్కున మేల్కొంటి
అరుదైన శంఖచక్రాదు విరుగడ గంటి
సరిలేని యభయహస్తము గంటి
హరిగంటి, గురుగంటి, నంతటి మేల్కొంటి".

అన్నమయ్య నిత్య సేవా కార్యక్రమాల్లో నిమగ్నుడై ఆ స్వామికి కైవారాలు కావించాడు. జోలపాటలు పాడి ఆ స్వామిలీలలు వర్ణించి తరించి పరవశించిపోయి పరతత్వం పొంది భక్తిలోని మాధుర్యాన్ని ఆధ్యాత్మిక చింతనలోని ఆనందభావాన్ని ఆశ్వాదించడమే కాకుండా స్వామివారిపై తనకు గల విరహాన్ని ఈ విధంగా వ్యక్తం చేసాడు.

"ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మరి
యిదిగాక వైభవం బికనొకటి గలదా?
అతివ జన్మము సఫలమై పరమయోగివలె'

అని భక్తుడైన అన్నమయ్య విరహాన్ని పొందాడు. ఆనంద పరవశంతో తారాస్థాయికి చేరి ధన్యుడైనాడు.

కామ– క్రోధ –లోభ – మోహ– మద– మాత్సర్యాలనే అరిషడ్వర్గాల్ని అదుపుచేసుకోలేకపోతే మానవుడు పతనమైపోతాడు. కాబట్టి వాటిని దైవభక్తి చేతనే పోగొట్టుకోవాలని ప్రభోదిస్తూ మానవజన్మ ఎంత హీనమైనవో, నీచమైనవో, అన్నమయ్య చెప్పాడు. కామం మురికితనంవంటిదని, వయోమదం మాంసం వంటిదని, మత్సరం భ్రమవంటిదని, అన్నమయ్య ప్రజల్ని సన్మార్గం వైపు నడిపించాడానికి ప్రభోధించాడు.

మాలతనము వంటిది మతి తగులు కామము
అలరు ముట్టువంటిది అంటు క్రోధము
కేలినొదగించు ఎంగిలి వంటిది లోభము
చుట్టిమద్యము వంటిది మోహము
వట్టి మాంసము వంటిది వయోమదము
పుట్టిన భ్రమ వంటిది పొదిగిన మచ్చరము'

బాధ శరీరంలోపలి రోగం వంటిదని తుదిలేని కోరిక కడుపులోని పుండు వంటిదని వ్యసనాలపై ఆసక్తి తడిగుడ్డతో మెడకోత వంటిదని అన్నమయ్య బోధించాడు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

'ఒడలి లోపలి రోగమొనర పరితాపంబు
కడుపు లోపలి పుండు కడలేని యాస
తడిపాత మొడకోత తలపు విషయాసక్తి'

సంసార బాధల్లోని సుఖాలన్నీ అజ్ఞాన జనితాలని, ఆపదలు కలిగిస్తాయని, ఆశ కొండవంటిదని, బంధం గోడవంటిదని, పెద్దతనం బెండువంటిదని, శరీరం పుండువంటిదని సరసం మేడిపండు వంటిదని, జన్మ ఆకలి వంటిదని చింత వంటిదని, కర్మప్రాకడం వంటిదని శ్రీ వెంకటేశ్వరుని తలచిన కోరిక సౌఖ్యాలగని వంటిదని అన్నమయ్య విశ్లేషించాడు 'బుద్ధి కర్మానుసారి' అంటారు పెద్దలు. వారివారి కర్మల్ని అనుసరించి బుద్ధులుకూడా ఉంటాయి. అన్నమయ్య ఈ విషయాన్నే వివరించి చెప్పాడు. తనకర్మ ఎంతో చేష్టకూడా అంతే ఉంటుంది. పని ఎంతో కూలి అంతే. అలాగే మనసులో హరిని ఎంత తలచుతారో వారి కలిమి బలిమి కూడా అంతే ఉంటుంది. పిండికొద్దే రొట్టె.

'తనకర్మ మెంత చేతయునంతే
కొనకొన్న పనియంత కూలీనంతే
తలపులో హరినెంత తలచె నేడే వాని
కలిమియ సుఖమును గలదంతే
తలతూచ పైడెంత తూకమునెంతే

నెలకొన్న పిండెంత నిప్పటీ నంతే' మానవునికి వైభవం కలిగేసరికి కష్టాలు కూడా పెరుగుతుంటాయి. హరిని తలచుకోవడమే చెడని జీవమని, పంతం, కోపం, తమను చంపేటి శత్రువులు అని తెలుసుకోవడమే. తెలివి అని, ఇతరుల్ని నిందించడమే తన పాలిట మృత్యువనీ, తలచుకోవడమే చివరి జ్ఞానమని, పైకి సుఖాలుగామెరిసే వ్యసనాలే మెడకు తగులుకున్న వురులు అని తెలుకోకపోవడమే అజ్ఞానమని, సాటిలేని శ్రీవేంకటేశ్వరుడే దైవమని వినడమే వినికి అని, నిరంతరము ఆ స్వామినే సేవించడంలో ఆనందం పొందడమే మనుషుల నిజమైన జీవితం అని అన్నమయ్య ఏది జ్ఞానమో, ఏది ఆనందమో, ఏది శాశ్వతమో, ఏది నాశనమో లోకానికి జ్ఞానమార్గాన్ని తెలిపారు. చాలామంది కోరికలన్నీ తీరిన తర్వాత వృద్ధులు అయిన తర్వాత దైవాన్ని ధ్యానించవచ్చు అనుకుంటారు. మానవుడు బ్రతికియున్నంత వరకూ సముద్రంలో అలలు పుడుతూనే వుంటాయి. కాబట్టి మానవుడు చిన్న నాటినుండే ప్రతిరోజూ ఎన్ని పనులున్నా ఎప్పుడో ఒకప్పుడైనా దైవాన్ని ధ్యానించాలని అన్నమయ్య భావించాడు.

సముద్రాన్ని స్తంభింప చేసి తర్వాత సముద్రస్నానం చేయాలనుకుంటే ఆ సముద్రం నిలకడ అయ్యేది ఎప్పుడు? స్నానం చేసేది ఎప్పుడు? ఈ ప్రాపంచిక దాహాలు తీరిన తర్వాత తత్త్వాన్ని తెలుసుకోవచ్చు అనుకుంటే ఈ దాహాలు తీరెదెప్పుడు? తత్త్వం తెలుసుకునేదెప్పుడు? తుదిలేని మనసుకు తుది ఎక్కడ? అని అన్నమయ్య తార్కిక దృష్టితో పరిశీలించి సున్నితంగా ప్రశ్నిస్తూ ప్రజలకు కర్తవ్యాన్ని ప్రభోదించాడు.

'కడలుడిపి నీరాడగా దలచు వారలకు
కడలేని మనసుకు కడమ యెక్కడిది
దాహ మణగిన వెనుక తత్త్వ మెరిగెద నన్న
దాహమేలణుగు తాతత్వమే మెఱుగు' సంసారంలో ఎన్నో చింతలుంటాయి.సంపద ఉంటే పిల్లలుండరు. పిల్లలు ఉంటే సంపద ఉండదు. అన్నీ ఉంటే ఐక్యత ఉండదు. ఐక్యత ఉంటే ఆరోగ్యం ఉండదు. ఇలా సంసారికి ఏదో ఒకటి లోపిస్తూ బాధిస్తూ ఉంటుంది. ఇలాంటి బాధలు పడుతున్న సంసారుల్ని దృష్టిలో పెట్టుకొని అన్నమయ్య

'ఉన్న విచారము లేలనో హాసంసారులాల
ఇన్నిటికితడే రక్షయిదీ మీకు మనరో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తక్కక బ్రహ్మలగన్న తండ్రి కొలిచిమీరు
అక్కున లక్ష్మీనారాయణుల దలచిమీరు
చొక్కి మీమీ దంపతుల సుఖముననుండరో
భవరోగవైద్యుని పాదములు సేవించి
భువి రోగముల పాసి పొదలలో
తవిలి పది దిక్కులు తానైన వాని
గవిని పొగడి దిక్కు కలిగి బ్రతుకరో॥

ఓ సంసారులా ! ఎందుకు విచారిస్తారు? అందరికీ రక్షకుడైన శ్రీహరిని నమ్మిసుఖంగా బ్రతకండి. బ్రహ్మను గన్న తండ్రి అయిన నారాయణుని, లక్ష్మీదేవిని తలచుకొని దంపతులు సుఖంగా వుండండి. జనన మరణాలనే రోగాల్ని పోగొట్టే భవరోగ వైద్యుడైన పదిదిక్కుల్లోనూ నిండిన శ్రీహరిని సేవించి భూమిపై కలిగే రోగాల్ని పోగొట్టుకొని, ఆ దైవాన్నే ప్రాజించి ఆ దైవాన్నే దిక్కుగా కలిగి బ్రతకండి అని అన్నమాచార్యులు తెలిపారు.

పొలతులు జీవులే పురుషులు జీవులే
తలప భావ భేదములే కాని
బలిమి స్వతంత్రము పరతంత్రమొకరికి
ఎలమి నిందులో చెల్లే హీనాధికములే'

పరులను పీడించడం పాపమని, పరోపకారం పుణ్యమని, పరులనున పీడించి బ్రతకడం కన్నా పరోపకాం కోసం పాటుపడే ఆపదలే మేలని, ఈ కడుపు, ఈ కడుపు కోసం కుడిచే (తినే) ఆహారం ఎంత? ఈ మాత్రపు బ్రతుకు కోసం పడరాని పాట్లుపడి పొర్లడమెందుకు? ఇతరుల మనసుకు కష్టాలు కలిగించే బాధాకరమైన బ్రతుకెందుకు? ఇతరుల మేలు చూసి సహించలేక తిరిగే శరీరమెందుకు అని సున్నితంగా ప్రశ్నిస్తూ మానవత్వం గురించి ఈ విధంగా ప్రభోదించాడు.

'పరపీడన సేయుకంటే పాపము మరెందులేదు
పరోపకారము కంటే బహు పుణ్యము లేదు
పరపీడ గావించి బ్రతుకు బ్రతుకట కంటే
పరహితము చేయు నాపదలె మేలు॥
కడుపెంత తాకుడుచు కడుపెంత దీనికై
పడనిపాట్లు నెల్ల పడిపొర నేలా॥
పరుల మనసుకు నాపదలు గలుగగి చేయు
పరితాప కరమైన బ్రతుకేలా
సొరిది నితరుల మేలుచూచి సైపగలేక
తిరువు చుండేటి కష్టదేహ మిదియేలా॥

మనిషిగా పుట్టినందుకు మంచి చెడుల తారతమ్యం తెలుకుకునే జ్ఞానికావాలని, ఈ శరీరాన్ని ధరించినందుకు దయకలిగి బ్రతకాలని ధనికుడైనందుకు దానధర్మాలు చేయాలని, చదువుకున్నందుకు ప్రశాంతచిత్తం కలిగి వుండాలని, ¯ ఎదవి తెరచి మాట్లాడితే ప్రియవాక్కులే పలకాలని, మనస్సు కలిగినందుకు మాధవున్ని తలచుకోవాలని, అన్నమయ్య తన సంకీర్తనల ద్వారా తెలిపాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మనుజుడై ఫలమేది మరి జ్ఞాని యౌదాకా
తనువెత్తి ఫలమేది దయకలుగు దాకా॥
ధనికుడై ఫలమేది ధర్మము సేయుదాకా॥
చదివియు ఫలమేది శాంతము కలుగుదాకా॥
పెదవెత్తి ఫలమేది ప్రియమాడుదాకా
మదికల్గి ఫలమేది మాధవు తలచుదాకా॥

శ్రీహరి కన్నా సంతత సౌఖ్యం ఏదీలేదని దైవధ్యానం భయాన్ని పోగొట్టుతుందని, జయాలు కలిగిస్తుందని, ఆయువును ¯ ఎంచుతుందని, పుణ్యఫలాన్ని ఇస్తుందని తెలియజేసారు. భగవంతునిపై భక్తి ఒక్కటే ముఖ్యమని జంతుబలులు ఇవ్వకూడ దని, అగ్నిగుండాల్లో ప్రవేశించరాదని, భగవంతునికి మనసు అప్పగించి శరణాగతి చేస్తే చాలునని ప్రభోదించాడు.

మొక్కరో మీరు మోసపోక మీకు
దిక్కు దెసైన ఆది దేవునికి ॥
మారు చేతులీయ వద్దు మారుగాళ్ళీయ వద్దు
బీరాన గుండెలు కోసి పెట్టవద్దు
గోరపడి చిచ్చులోన గుండాలు చొరవొద్దు
ఊరకే మీ వారమని వున్న చాలు ॥
సిడి తలలియ్యవద్దు జీవాల చంపవద్దు
బడిబడి పగ్గాల పారవద్దు
సిడిమీద చిత్తరపు చిమ్ములు చిమ్మగవద్దు

కడనుండి దారిగన్న చాలు'అని ప్రాణులపట్ల భూతదయ గలిగి ఉండాలి అని, భక్తిలో మూఢనమ్మకాలు ఉండం ¯దని ఆనాడే తెలియజేసాడు.

హరి పుట్టించిన దేహి హరినే కొలువక
నరుల కొలుచుట అన్యాయమయ్యా
గరిమనేరుగుడిచి కాలువ పొగడపోతే
యెరవెరవే కాక యిత మయ్యానా"

సమస్త చరాచరాలకు కారకుడు శ్రీహరి. అలాంటి హరి పుట్టించిన దేహి హరినే ధ్యానించకుండా నరులను గౌ లవడం అన్యాయమని ఏటిని వదలి కాలువను పొగడడం సముచితం కాదని, దేవుడిచ్చిన బుద్ధిని దేవునిపై పెట్టకుండా ఇంద్రియాలపై పెట్టడం పాపం అని ఒకరి వల్ల దైవం వల్ల వచ్చిన జీవితాన్ని ఇంకొకరి పాలు చేయడం సమంజసం కా దని అన్నమయ్య సంకీర్తనలద్వారా తెలిపారు. పదకవితా పితామహుడైన అన్నమయ్య కాలాన్ని జయించిన సంకీర్తనాకార ుడు. సంకీర్తనలద్వారా తాను చెప్పదలచుకున్న విషయానికి ఆధ్యాత్మికతను చొప్పించి ప్రజలకు, సమాజానికి కావలసిన జ్ఞానభక్తిలోని తత్వాన్ని గురించి చక్కగా ప్రభోదించాడు.

ఆధార గ్రంథాలు

1. పదసాహిత్యం – సాంఘిక సాంస్కృతిక అధ్యయనం, డా॥పొన్నా లీలావతి,2006.
2. తెలుగు సాహిత్య సమీక్ష – ఆచార్య జి.నాగయ్య.
3. తెలుగులో పదకవిత– డా.ఎస్.గంగప్ప.
4. శ్రీపాదరాయల పదకవితా వైభవం – డా॥కె.సర్వోత్తమరావు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

త్యాగరాజ కృతులు - సామాజిక పరివర్తన

చివుకుల మాధవి

సంగీత త్రిమూర్తులైన శ్రీ ముత్తుస్వామి దీక్షితర్, శ్రీ త్యాగరాజు, శ్రీ శ్యామశాస్త్రి కర్ణాటక సంగీతంలో తమదైన శైలితో సంగీత పరంగా, సాహిత్యపరంగా ఎంతో ప్రసిద్ధి పొందిన వాగ్గేయకారులు. వీరిలో ఒకరైన శ్రీ త్యాగరాజు భక్తి జ్ఞాన వైరాగ్యములతో కూడిన రామ భక్తి మార్గంగా తెలుగు సంగీత వెలుగులను మనకు అందించారు. 96 కోట్ల శ్రీరామ జపం చేసి రాముని దర్శించి తరించిన మహనీయులు మన త్యాగరాజు. రామ భక్తి సంగీతమే కాకుండా ఆనాటి పరిస్థితులు సామాజికపరమైన విజ్ఞత వారి కృతులలో కనపడడం ముదావహం. "సహితస్య భావం సాహిత్యం" (సమాజానికి హితం చేకూర్చేది సాహిత్యం) అన్న వాక్యాన్ని సత్యం చేసిన తెలుగు భాషా ప్రవీణుడు శ్రీ త్యాగరాజు.

"బంటురీతి కొలువు ఈయవయ్య రామ" అనే కృతిలో అనుపల్లవిలో "తుంట వింటి వాని మొదలైన మదాదుల కొట్టి నేలకూలచేయు" అనగా మనుషుల యందు ఉండే కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములు విడనాడి రామ నామ మంత్రము నిరంతరము జపించే సేవకునిగా ఉండే వరము ప్రసాదించమని రాముని ప్రార్థించారు. భక్తి ద్వారా ఇవి జయించవచ్చునని సందేశం ఆనాటి సమాజానికి తెలియజెప్పారు.

"నిధి చాల సుఖమా రాముని సన్నిధి సేవ సుఖమా" అనే కృతిలో

"దమ శమ మను గంగాస్నానము సుఖమా

కర్మ దుర్విషయ కూపస్నానము సుఖమా

మమతా బంధనయుత నరస్తుతి సుఖమా"

అంటూ సంపద సంపాదించడం, ఇంద్రియ భోగ భాగ్యాలు, ప్రాపంచిక అనుబంధాల కన్నా నిజమైన ఆనందం భక్తి, స్వీయ నియంత్రణ, దైవాన్ని స్తుతించడం ద్వారా కలుగుతుంది అని తెలియజెప్పారు.

ధర్మవతి రాగంలో కూర్చబడిన "భజన సేయ రాదా" అనే కృతిలో శ్రీ రాముని "పర నారీ సహోదరుని" అని సంబోధిస్తారు. ఈ ఒక్క ఉదాహరణ ద్వారా నిద్రాణమైన సమాజాన్ని జాగృతం చేశారు త్యాగరాజస్వామి. రాముడు పరనారీ సోదరుడు అంటే తన భార్యను తప్ప ఇతర స్త్రీలందరినీ సోదరభావంతో చూసేవారు. రాముడిలోని ఈ ఒక్క లక్షణాన్నైనా సమాజ సభ్యులు అలవరచుకుంటే చాలని త్యాగయ్య కోరిక. సమాజం ధర్మమార్గాన్ని వీడకుండా స్వధర్మాచరణ ఎలా చేయాలో తన కృతులలో స్పష్టంగా చెప్పారు.

"మనసు స్వాధీనమైన నరునికి మంత్ర తంత్రము లేల" అనే కృతి ద్వారా మనసును అదుపులో ఉంచుకోవడం, శరీరాన్ని ఆత్మగా భావించకుండా ఉండడం, సంసార బంధాలను ఇంద్రియ సుఖాలను మాయగా చూడడం వంటి వాటి ద్వారా మోక్షాన్ని పొందవచ్చునని తెలియజెప్పారు.

"పదవి నీ సద్భక్తి కల్గుటే" అనే కృతిలో పదవి అనగా ఉన్నతమైన స్థానము రామునియందు సద్భక్తి కలిగియుండుటే అని తీర్మానించారు. వేదశాస్త్ర ఉపనిషత్తులు తెలిసినా, ధనాదార సుతాగార సంపదలు, ధరణీశుల చెలిమి, రాగలోభయుత యజ్ఞాదులచే భోగములబ్బుట, జపతపాది అరోమాది సిద్ధులచే జగముల నేలుట పదవి కాదు యని, శ్రీ రామతత్వము తెలియుటయే నిజమైన పదవి యని లోకానికి చాటిచెప్పిన మహనీయులు శ్రీ త్యాగరాజు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"సంసారులైతేనేమయ్యా శిఖి పించావతసుండెదుటనుండగ" అనే కృతి ద్వారా లోకమందు సంసారులయున్నంత మాత్రాన దైవభక్తి వైరాగ్యాలను సాధించు అవకాశం కలగదని కొందరు భావిస్తారు - వారికి సమాధానముగా సంసారులు అయ్యుండి కూడా తమ మనోవాక్కాయ కర్మలచేత ఇతరులెవరికీ హింస చేయక ఇతరులను బాధించే దురాలోచనలు చేయకుండా తనకు కల పుత్ర ధనాదులను దైవ సేవకై వినియోగించుచూ వివేకముతో తన పరిసరములు, పరివారము భగవంతుని సేవ యందే వినియోగించుచూ నిత్య దాన స్మరణ కీర్తనాదులచే ఎల్లప్పుడు శ్రీహరిని స్మరించు సజ్జనులు భగవంతుని అనుగ్రహానికి పాత్రులౌతారు అని చాటిచెప్పిన మహనీయులు శ్రీత్యాగరాజు.

"సరిజేసి వేడుక జూచేది సాకేతరామ న్యాయమా" అను కృతి యందు ఆనాటి రాజుల ఆస్థానంలో విద్యావంతులు కళాచతురులు అయినవారు కేవలం బహుమతులు, గౌరవములకు పాకులాడేవారు కాముకులై రాజాదరణ పొందినవారు భక్తిమార్గమును నమ్మిన వారిని హేళన చేయుట చూసి బాధపడిన శ్రీ త్యాగరాజు "ఇటువంటి పనులు నీవు వేడుక చూస్తూ ఉండడం న్యాయం కాదు ఈ పరిపాలన వ్యవస్థని చక్కదిద్ద" మని శ్రీరాముని వేడుకున్నారు. అంటే అప్పటికి రాజమర్యాదలు, సమాజ మర్యాదలు తారుమారు అవడం సహించలేక ఈ అన్యాయం సవరింపమని రాముని వేడుకొనుట సముచితము.

"పరలోకభయము లేక బద్ధులయ్యేరు" అనే కృతిలో "సాధారణముగా జనులు సంసారము, పల్లకీ వాహన సంపదలందు మోహము కలవారై తాత్కాలిక మోహముచే సంసార పాశ బద్ధులై ఉంటారు. వీరు ఇవన్నీఉన్నందుకు పరలోక చింతన కలిగి ఉండాలి కానీ కేవలం దాంపత్య జీవితమే సుఖమనీ, వస్త్రాభరణాలు మేడలు శాశ్వతమని మోహమనే తన్నుకోళ్ళలో పడి జంజాటమందు తగుల్కొని పరలోక భయము లేని వారవుతున్నా" రని ఆత్మవిచారము సల్పినారు.

"బుద్ధి రాదు పెద్దల సుద్దులు వినకయె" అనే కృతిలో రామాయణ ప్రవచనములు చేయుచున్నామని, తామే గొప్పవారమని, భక్తులమని భావించేవారు మహిమలను చూపించి లోకమును వంచించే వారు తమకు తోచిన విధంగా ప్రవర్తిస్తున్నారు అని విమర్శనాత్మకముగా తెలియజెప్పి

"తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే కార్యాకార్య వ్యవస్థితౌ" అంటే భగవధీతను కానీ, పరంపరగా పెద్దలు ఆచరిస్తూ వచ్చిన శిష్టాచార సంప్రదాయము, ఆచారమునే ప్రమాణంగా గ్రహించవలెను అని చెప్పారు. కావున పెద్దల సుద్దులు వినకయే బుద్ధి రాదు జ్ఞానమేర్పడదని సూటిగా సమాజాన్ని హెచ్చరించారు.

"ఎంతనేర్చినా సఫలమేమి" అనే కృతి ద్వారా మనుషులు ఎంత చదివినా ఎంత నేర్చుకున్నా ఆత్మజ్ఞానం లేకపోతే అది వ్యర్థం అని తెలియజేశారు. "సత్తలేని దినములు వచ్చెనా సత్తమాత్రమా సచ్చిత్తశాయి" అనే కృతిలో మానవుని సత్త సామర్థ్యము కన్నా దైవ సత్తయే ప్రధానము అని తెలుపుతూ కలికాలం యొక్క దోషములను వివరించారు. కేవలం వివేకులు మాత్రమే సర్వప్రపంచమును భగవద్రూపముగా దర్శిస్తారు కాబట్టి మనుషులు వివేకము కలిగి యుండవలెనని ప్రబోధించారు శ్రీ త్యాగరాజస్వామి. కలియుగంలో ప్రథమ పాదంలోనే తమ జన్మ కారకులైన తల్లిదండ్రుల యందు ఆపై వివేక విజ్ఞానములిచ్చు గురువులందు భక్తి లేకపోగా నిత్యము దుష్కృత్యములు కూడా చేయు వారికి వివేకం ఎలా కలుగును? అని విమర్శించారు. " రూకలు పదివేలున్న చేరెడు నూకలు గతి గాని ఓ మనసా" అంటే లోకమందలి విషయభోగములను తాము అనుభవించడంతో తృప్తి పొందక మనుష్యులు దురాశకు లోనై భగవంతుని మరచుచున్నారు. "శరీరం కేవలం కర్మకుర్వన్నాప్నోతి కిల్బిషం" అంటే "శరీరస్థితికి తగినంత సంపాదించుకుని జీవించడంలో పాపము అంటదు. కానీ మానవుడు లోభముచే తనకెంత ఉన్ననూ తృప్తిచెందక విషయలోలుడై యుండుట మాని హరిని భజించి శాశ్వతానంద మొంద" మని ఈ కృతిలో కీర్తించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రూకలు పదివేలున్ననూ నిత్యకృత్యములో చారెడు నూకలే అతనికి ఆహారం అవుతుంది. అలానే కోకలు వెయ్యి ఉన్ననూ, వస్త్రములు ఎన్ని ఉన్నా కట్టుకొనుటకు ఒక్కటి చాలు. గ్రామంలో ఎంత పెద్ద అయినా, ఎన్ని గృహములు ఉన్నా తాను వండుకొనుటకు మూడు మూరల తావు సరిపోతుంది. భవిష్యత్తులో ఏ అవసరం వస్తుందో అనేది మానవ సహజమైన ఆలోచన కాని తన ప్రాప్తములో ఉన్నది పోదు, తనకు ప్రాప్తము లేనిది లభించదు అనే పరమార్థసత్యాన్ని గుర్తించుట వివేకుని లక్షణము. ఆపై శ్రీహరి చింతనయే శాశ్వత పరిష్కారము, శాంతిప్రదము లనేది త్యాగరాజ స్వామి భావన.

"మనసా ఎటులోర్తునే" అనే కృతిలో "సాధన ద్వారా భగవంతుని కీర్తించుట ద్వారా మనసును స్వాధీనం లో ఉంచి సరియైన మార్గంలో నడువు" మని సమాజానికి సందేశం ఇచ్చారు. "కలియుగములో రాజస తామస గుణములు కలిగిన వారే ఎక్కువగా ఉన్నందున వారి చెలిమితో కాలము వృధా చేయకుండా సాత్విక గుణములు కలిగిన వారి సాంగత్యములో, భక్తి జ్ఞాన వైరాగ్యములు కలిగిన సత్వ సంపన్నుల సాంగత్యము కలిగి పరమాత్మను కనుగొనుటలో కాలము గడుపుము, నా మాట వినుము" అని నివేదించారు.

"సరస సామ దాన భేద దండ చతుర" అనే రాజధర్మాలను తన కృతులతో తెలిపిన మహనీయులు మన త్యాగరాజు. సామం అంటే శాంతంగా సమాధానం చెప్పడం, దానం ఇవ్వడం, భేదం చూపించడం అంటే విభేదాలు సృష్టించడం, విభజించడం, శిక్ష ఇవ్వడం. ఈ నాలుగూ సమాజ సమతుల్యతకు ఉపయోగపడతాయి. రావణుని సంస్కరించడానికి శ్రీరాముడు అనుసరించిన వ్యూహంగా పేర్కొన్నారు. ఇది సమాజంలో మనిషి ఎలా ప్రవర్తించాలో తెలియజేస్తుంది.

"బలము కులము ఏల రామభక్తి కారణము" అనే కృతిలో భక్తిలో ఉన్నత స్థితిని, లౌకిక బంధాల వ్యర్థతను, రామ భక్తి ద్వారానే సకల సిద్ధులు మోక్షము కలుగుతాయని చెప్పారు. కాకి నీట మునిగినా కొంగ ధ్యానం చేసినా అవి భక్తులు కాలేవు. ఆకులు తినే మేక బలమైన ఉపాసకుడిగా కనిపిస్తుంది కానీ అది భక్తుడు కాదు. అందమైన పక్షులు ఎగరడం సూర్యచంద్రులతో సమానంగా ఉండడం కాదు కదా. అలాగే గుహలలో ఉండే వేషధారులు మౌనంగా ఉండే గురువులు వారిలో నిజమైన గుణం, భక్తి లేకపోతే ప్రయోజనం లేదని బాహ్య ప్రదర్శనలు, కపటభక్తులను విమర్శించారు త్యాగరాజు. "ఎవరికి తెలియబొయ్యేరు వివరము లేని పూజలు చేసేరు" అను కృతిలో ప్రపంచమందు సామాన్యజనులు పూజలు ఎందుకు, పూజ యొక్క లక్ష్యము, ప్రయోజనం గుర్తించకుండా పూజలు చేస్తున్నారని చెప్పి లోకమందు దాంభికులను, వివేకహీనులను పరధన పరకాంతలనే సదా ఆశించువారి దుశ్చేష్టలను చాలా వివరముగా విమర్శించి నిందించారు. పూజలు మొదలు యోగులు చేయు ధ్యానము వరకు అని తెలిపి అహంకారము కపటములు రాజ్యము చేయుచున్నవి అని అది కలియుగ లక్షణముగా పేర్కొన్నారు.

"ఏమి జేసితేనేమి శ్రీరామ స్వామి కరుణ లేని వారిలలో" అనే కృతిలో "లోకమందు అనేక భోగములు సుఖములను అజ్ఞానులై అనుభవించుటే కాకుండా ఇవన్నీ తమ పురుష ప్రయత్నంతో ప్రయోజకత్వముతో సంపాదించుకొన్నవే కానీ దైవ సహాయముతో లభించినవి కావు అని అహంకరించి చెప్పుకొనుచున్నారు. కానీ శ్రీరామస్వామి కరుణ లేనిదే ఆ సంపదలు కళాకాంతులను ఈయవు. భగవంతుని అనుగ్రహము ఉంటేనే ఏ చిన్న పని అయినా చాలా సౌందర్యమును, శాంతిని ప్రసాదించును" అని తెలిపారు. "మేడలు మిద్దెలు కట్టడం అందు లాంతరు జోడులను తగిలించుట రాజ్యములనేలుట అజ్యప్రవాహములతో భూరిసంతర్పణలు చేయుట వేయేల విగ్రహపుష్టితో తాము గురువులమని ఇతరులకు మంత్రోపదేశములు చేయుట వంటి పనులు చేయుచూ శ్రీరామస్వామి కరుణకు దూరులగుచున్నారు పాపము" అని తన విచారమును త్యాగరాజు తెలిపారు. "ఎందుకో బాగ తెలియదు" అన్న కృతిలో కలిమానవుల చర్యలను

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విమర్శించి మిక్కిలి అస్థిరమగు ఈ శరీరమును నిత్యముగా భావించి తమ జీవితమును వ్యర్థం చేసుకుంటున్నారని వైరాగ్య ధర్మమును బోధించారు త్యాగరాజు.

పెద్ద గృహములను శాశ్వత సంకల్పముతో కట్టుకొని పరిజనులు, చుట్టములు, అతిథులు మొదలైన వారిని గొప్పతనమునకై చేర్చుకొని అహంకరించి మరియొక వైపు వీరందరూ ఇల్లు గుల్ల చేయుచున్నారు అనే లోభముతో విలపించుచూ మరల ధనమును సంపాదించి పెట్టెలలో నింపి తాను అనుభవించకుండానే జీవితమును చాలించి దీనులు అవుతున్నారని తెలిపారు. ఆ ధనమును ఇంకెవ్వరో అనుభవిస్తారే కానీ, తాము అనుభవించలేరు. మరియు కాంతాలోలురై అనేక దుఃఖములను అనుభవించి పునర్జన్మలను ఎత్తెదరు అని వివరించారు. ఇట్టి అజ్ఞానులు ఎందుకో బాగా తెలియలేకున్నారు అని త్యాగరాజు యొక్క ఉద్దేశ్యము. "లౌకికముగాను పరమార్థ రూపము గాను మోసగాళ్లు వీరిని సుఖభ్రాంతి చే మోసపుచ్చినదాని చేత కలిగిన శ్రమ ముందు తెలియక తరువాత కొంచెము తెలిసి బాధలు పడుచున్నారు. తమ సుఖదుఃఖములు సంచిత కర్మ బట్టి కలుగునని ఈ సంపదలన్నీ మంచువలె కరిగిపోవుననీ తలచి లోకనాథుడైన శ్రీరాముని భజించి సద్గతి పొందవలెనని చివరికైనా కలిమానవులు ఎందుకో తెలియలేకున్నారు" అని శ్రీ త్యాగరాజు ప్రపంచానుభవమును కూలంకషముగా నిరూపించి శ్రీరాముని భజింపుమని హెచ్చరిక చేశారు. "శాంతము లేక సౌఖ్యము లేదు" అనే కృతి ద్వారా దాంతుడైనను వేదాంతుడైనను లోక పారమార్థికములైన గొప్పతనములు ఎన్ని కలవారైనా శాంతి మాత్రమే ఆనందము కలిగించును అని తెలిపారు. శాంతము అనగా చిత్తమునకు సమాధానము. సుఖదుఃఖములు రెండింటినీ సమానముగా స్వీకరించువారు శాంతి కలిగియుంటారు అని శాంతి లేని వారు స్థిరచిత్తము లేని వారై ప్రకృతి విషయములచే మాటిమాటికీ సంచలనము పొందుతూ ఏ ప్రయోజనము సాధించలేని వారౌతారు. ధనధాన్యాలు ఉన్నా, జప తప సంపద కలిగినా, యాగాది కర్మములన్నీ చేసినా, సకల హృద్భావము తెలిపే ఆగమ శాస్త్రములన్నీ చదివినా, భాగవతులుగా పేరుగాంచినా శాంతి లేనిచో అవన్నియూ వ్యర్థములని త్యాగరాజు భావన.

"దుడుకు గలననన్నే దొర కొడుకు బ్రోచురా" అంటూ తనను తానే ఆత్మవిమర్శకుడిగా, తానే ఒక ప్రధానపాత్ర గా చూపుకొని మానవులలో అన్ని రకాల స్వభావాలను కూలంకషంగా విమర్శించారు. "అప్రియస్య చ పథస్య వక్తా శ్రోతా చ దుర్లభః" అను ఆర్యోక్తి ని బట్టి తమ తమ లోపములను ధీరుడై నిశ్శంకగా గుర్తింపజేయుచూ, భగవద్వికాసమును తోటి మానవులకు అందించే ఆదర్శమూర్తి యని వీరిని చెప్పవచ్చును. ఎంతటి అవగుణములను సైతము క్షాళనమొనర్చుటలో వీరికి సమానులు లేరని చెప్పవచ్చు. తమ కన్న బిడ్డల దుడుకుతనములను, అవగుణములను వారి తల్లితండ్రులు ఎలా సహించి అనురాగముతో మంచి నడవడిని ఎలా బోధిస్తారో అట్టి మాతృప్రేమ పితృహితము లాలనము ఈ మహనీయుని ఉపదేశవచనములలో గోచరిస్తాయి. సకల భూతములయందు నిండి యున్న దైవతత్త్వము గుర్తించక రాగద్వేషములు శత్రుమిత్రాది భావముల తోను, దురహంకారము తోను ఉన్న తాను దుడుకు గల స్వభావము కలిగియున్నాననే ఆత్మవిమర్శ త్యాగరాజు యొక్క ఔన్నత్యము తెలియజేస్తోంది. మానవతను దుర్లభమనుచు నెంచి పరమానందమొందలేక మద మత్సర కామలోభమోహములకు దాసుడై మోసపోతికాక అంటూ ఇటువంటి దుడుకు గల నన్ను ఏ దొర కొడుకు (అంటే శ్రీరాముడు) బ్రోతురా అనియు, సతులకై కొన్నాళ్ళు, ఆస్తికై కొన్నాళ్ళు ధనతతులకై తిరిగాను అని హృదయపూర్వకముగా స్వాభావికమైన పరితాపమును వెల్లడించారు త్యాగరాజస్వామి. చివరగా "ఎందరో మహానుభావులు అందరికీ వందనములు" అంటూ వినయ విధేయులైన మన త్యాగరాజు గాయకులు తోటి గాయకుల పట్ల ఎలా ప్రవర్తించాలో ఆచరించి చూపిన మహనీయులు. వీరి కృతులద్వారా ఆనాటి సమాజానికి మార్గదర్శనము చేసి, భక్తి, జ్ఞాన, వైరాగ్య తత్వమును బోధించిన మహామనీషి. వీరి కృతులు సామాజిక పరివర్తన కలిగించినవి అనుటలో సందేహము లేదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీనాథ కావ్యాలు - నాట్య విశేషాలు

వి. కృష్ణ సంశ్రుతి (పిహెచ్.డి.,)
పరిశోధకురాలు, పురావస్తు & చరిత్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

పరిచయం

భారతదేశం అనేక శాస్త్రాలకు, సంప్రదాయ కళలకు, సామాజిక జీవన సంబంధిత వివిధ ఆవిష్కరణలకు వేదికగా నిలిచింది. చరిత్రకు అందివచ్చిన కాలం నుండి నేటి దాకా వివిధ అంశాలకు సంబంధించిన భారతీయ జ్ఞానపరంపర ప్రపంచదేశాలకు కూడా మార్గదర్శకంగా నిలిచింది. ఈ జ్ఞానం, వేదంగా శాస్త్రంగా కళగా భిన్నభిన్న రూపాలలో నేటికీ ప్రవహిస్తోంది. ఏకత్వంలో భిన్నత్వం అనేది మన భారతీయ తత్త్వ చింతనలో ప్రాణాధారమైన భావన. ఈ భావన నుండి అనుసృజింపబడిన ఒక విశిష్టమైన అంశము నాట్యము. భారతీయ నాట్యానికి శాస్త్ర ప్రతిపత్తిని కలిగించి, నాట్యశాస్త్ర గ్రంథాన్ని రచించిన మహనీయుడు భరతముని.

నాట్యం - నృత్తం - నృత్యం

పంచమవేదంగా ఈ నాట్యాన్ని బ్రహ్మదేవుడు సృష్టించి, భరతుడికి ఉపదేశించాడు. ఒక సామాజిక లక్ష్యం కోసం నాట్యం ఏర్పడింది. ఈ అంశాన్ని నాట్యశాస్త్రం ఈ విధంగా తెలియజేస్తుంది.

శ్లో॥ దుఃఖార్తానాం శ్రమార్తానాం శోకార్తానాం తపస్వినామ్
విశ్రాంతి జననం కాలే నాట్యమే తద్భవిష్యతి *(నాట్య శాస్త్రమ్; 1 అధ్యాయం - 114)*

దుఃఖంతోను శ్రమతోను, శోకంతోను ఉన్నవారికి, తపస్సులకు విశ్రాంతిని, ఆనందాన్ని కలిగించడం కోసం నాట్యం ఉద్దేశించబడినదని భావము.

ఈనాడు మనం నాట్యం, నృత్తం, నృత్యం అనే పదాలను సమానార్థకాలుగా వాడుతున్నాం. నటుడు చేసేటటువంటి ప్రదర్శనను నాట్యం అంటారు. ఇవి చతుర్విధమైన అభినయాలు, ఇతరమైన వివిధ అంశాలతో కూడుకొని ఉంటుంది. తాళము లయలతో కూడుకొన్నది నృత్తము. రాగ తాళ లయలతో ప్రదర్శితమయ్యేది నృత్యము. శివాదేశం మేరకు భరత మునికి తండు మహర్షి ద్వారా ఉపదేశింపబడిన నృత్తమునకు తాండవము అని పేరు. ఇది రెండు విధాలు. ఒకటి తాండవం, శివునిచేత ఇది సృజింపబడి ప్రదర్శితమైనది. రెండవది లాస్యం, పార్వతీదేవి చేత ప్రయోగింపబడినది. ఇక జాయపసేనాని తన నృత్త రత్నావళిలో మార్గదేశి పద్ధతులలోని వివిధ ప్రదర్శనలను తెలియజేశాడు.

శాసనాలలో నాట్యాంశాల ప్రస్తావనలు

తెలుగునాట వెలుగు చూచిన శాసనాలలో నాట్య, నృత్త, నృత్య ప్రక్రియల గురించి కొంత సమాచారం మనకు తెలియవస్తుంది. ఈ ప్రక్రియల ప్రదర్శనకు సంబంధించిన అంశాలు, వ్యక్తుల వివరాలు కూడా కొంతమేర అందివస్తున్నాయి. నాట్యమండపం (SII, Vol VI No. 1412), నాట్యస్త్రీలు (SII, Vol. X, No. 742) నర్తకి (SII, Vol. V, No.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

74) నట్టువ, నాట్యకత్తె (SII, Vol. V, No. 1225) నట్టవుడు (గురువు) (SII, Vol. V, No. 1188) నట్టవోజు (SII, Vol. IV, No. 663) సానులు, మద్దెల కాండ్రు, నట్టువు, మొఖరి, ఆవజకాడు, కరడకాడు, కహళకాడు, మేలినాయకుడు (SII, Vol. V, No. 1188) రంగ మండపము (SII, Vol. IV, No. 788) ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ఈ వ్యాస శీర్షిక అయిన శ్రీనాథ కావ్యాలు–నాట్య విశేషాలు చూసే ముందర ప్రపంచ ప్రసిద్ధి పొందిన కూచిపూడి నాట్యం గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

కూచిపూడి నాట్యం

సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్యాన్ని అభినయ ప్రధానంగా రూపకల్పన చేశాడని కూచిపూడి నాట్య సంప్రదాయ పండితుల అభిప్రాయం. ఆంధ్రదేశంలో కూచిపూడి నాట్యం బహుళ ప్రజాదరణ పొందింది. మగవారు స్త్రీల వేషాలు ధరించి ప్రదర్శనలు ఇవ్వటం, కూచిపూడి నాట్య సంప్రదాయంలో ఒక విశేషం. సా.శ. 1687వ సంవత్సరంలో గోల్కొండ నవాబు అబ్దుల్ హసన్ తానాషా కూచిపూడి గ్రామాన్ని అగ్రహారంగా చేసి కూచిపూడి భాగవతులకు దానం చేయడం జరిగింది. మాచుపల్లి కైఫీయత్ ద్వారా విజయనగర ప్రభువైన వీరనరసింహరాయల ఎదుట కూచిపూడి భాగవతులు ఒక కళిక ప్రదర్శించినట్లుగా తెలుస్తోంది. చారిత్రకంగా నాటి నుండి నేటి దాకా కూచిపూడి నాట్య సంప్రదాయం అనేక విధాలుగా వర్ధిల్లింది. ఎంతోమంది మహిళలు కూచిపూడి నాట్యాన్ని నేర్చుకొని ప్రపంచవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చారు. కూచిపూడి యక్షగానాలు, భామాకలాపం మొ॥ ఎంతో ప్రసిద్ధి పొందాయి.

శ్రీనాథ కావ్యాలు - నాట్య ప్రస్తావనలు

ఇప్పటివరకు లభించిన ఆధారాలను బట్టి, లిఖిత సాహిత్యంలో ఆంధ్రమహాభారతాన్ని మొదటి గ్రంథంగా పరిగణించ వచ్చును. నాటి నుండి నేటి వరకు ఉన్నటువంటి విస్తృతమైన తెలుగు సాహిత్యంలో నాట్యప్రస్తావనలు వివిధ భేదాలతో మనకు కనిపిస్తున్నాయి. తెలుగు కవులలో "కవిసార్వభౌముడు"గా ప్రసిద్ధిని పొందిన శ్రీనాథుని యొక్క శృంగార నైషధం, హర విలాసం, భీమేశ్వర పురాణం, కాశీఖండం, శివరాత్రి మాహాత్మ్యం, పలనాటి వీరచరిత్ర, క్రీడాభిరామం (కృత్తికర్త వినుకొండ వల్లభామాత్యుడు – కాని రచనాశైలి శ్రీనాథునిది) కావ్యాలలో ప్రస్తావింపబడిన మార్గ దేశీ పద్ధతుల నాట్య విశేషాలను పరిశీలిద్దాము. శ్రీనాథుడు తన 7 గ్రంధాలలో

7 రకాల నాట్య పద్ధతులను పేర్కొన్నాడు. అవి నాట్య, నృత్య, నృత్త పద్ధతులలోని గొండ్లి – దీనికే మరొక పేరు కుండలీ; హల్లీసకము; ప్రేంకణము / పెక్కణము / ప్రేంఖోళన / ప్రేంఖోళి; తాండవము (మహాతాండవము, ఆర్భటీ తాండవము); నృత్తము (ప్రమోదనృత్తము, ఆమోద నృత్తము), నృత్యము, నాట్యము అనే పేర్లతో వివిధ సందర్భాలలో వీటిని వర్ణించాడు. తన కాలం నాటి ఈ పద్ధతులను అక్షరబద్ధం చేశాడు. (శ్రీనాథునికి పూర్వము తరువాత వచ్చిన కవులు కూడా అనేక నాట్యాంశాలను అభివర్ణించారు.)

శ్రీనాథుడు తన కావ్యాలలో వివిధ మార్గ–దేశీ పద్ధతులలో ప్రచారంలో ఉన్న నాట్య విశేషాలను అభివర్ణించాడు. ద్రాక్షారామ భీమేశ్వరస్వామి, పార్వతీ దేవితో కలసి బెండపూడి అన్నయామాత్యుడు కట్టించిన మొగసాల వాకిటి మహోత్సవ మండపంలో వేంచేసి 'కుండలీ, దండలాసక, ప్రేరణీ, ప్రేంఖణ, సింధు, కందుక, ధమాళి, చేల, మత్తల్లీ, హల్లీసకాది నృత్యంబులు' అవలోకిస్తున్నాడని శ్రీనాథుడు శ్రీ భీమేశ్వర పురాణంలో (1ఆ–118) వర్ణిస్తాడు. వీటిని శ్రీనాథుడు నృత్యాలు

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

గా భావించాడు. శివరాత్రి మాహాత్మ్య గ్రంథంలో శ్రీశైల శ్రీశాంత భిక్షావృత్తి యతీశ్వరుని కొలువులో కుండలి, దండలాస క, ప్రేరణి, ప్రేంఖణంబులైన చతుర్విధ నృత్యగీత వాద్యాభిజ్ఞులు (1ఆ–23) ఉన్నారని శ్రీనాథుడు తెలియజేస్తాడు.

నాట్యానికి సంబంధించిన వివిధ ప్రక్రియల పేర్లు – వర్ణననే కాకుండా, ఇతర అంశాలు కూడా శ్రీనాథుడు వర్ణించ డం జరిగింది. వీటి ద్వారా ఆనాటి నాట్యస్థితిగతులను తెలుసుకొనే అవకాశం మనకు కలుగుతుంది. 'దత్తిల కోహల భ రత మతంగ నందికేశ్వరాది మతానుసారంబున వివిధ ప్రబంధములు నిర్మించి వానికి బహువిధ స్థాన మండల చారీకర ణాంగ హార రేచక దళన వర్తనాది శిరోభావ చక్షుర్భావ చాలనంబులు మొఱయ దేశీ మార్గలాస్య తాండవంబులు పరిధ వించుచు నిట్లు తాన తూర్య త్రయంబునను సంధించుచున్...' (కాశీ ఖండం 6:40)

కర్పూర లతిక అనే గణిక కాశీలోని రత్నలింగేశ్వరస్వామి సన్నిధాన నాట్యం చేసే విధానాన్ని శ్రీనాథుడు ఇలా వర్ణి ంచాడు. "రత్నేశునాస్థాన రంగ భూమి, గుండలీ నృత్తంబు ఁ గోహలాద్యాచార్య, మత భేదముల దేశ మార్గ సరణిఁ, జా రికాకరణాంగ హార రేచకముల భ్రమరికా వలన వర్తన గతులను, నాడి మెప్పించునెట్టి చోద్యంబొ? తరుణి మీన కేతన హరుఁడెట్లు మెచ్చుటెట్టు? తాను తాండవ విద్యాప్రధాన గురుఁడు, లలన పార్వతి సుకుమార లాస్యజనని" (కాశీ ఖండం 6.169), ఇందులో దేశ, మార్గ పదాలను, నాట్యంలోని అంశాలను, తాండవ లాస్య పద్ధతులకు శివపార్వతులు తల్లిద ండ్రులుగాను శ్రీనాథుడు వర్ణించాడు శాస్త్ర పద్ధతిని అనుసరించి!!

రాజమహేంద్రవర ప్రభువులైన పంటవంశీయులు ఈశ్వరుడిని పూజించేటప్పుడు అగ్రవేదిపై (రంగ మండపము) వల్లకి, చక్కి, కాహళము, వంశము, ధక్క, హుడుక్క, ఝర్జరి, ఝల్లరి మొ॥ వాద్య ధ్వానాలు లయబద్ధంగా సాగగా, వాటి కి అనుగుణంగా వాద విన్యాసాలతో గేయ ప్రబంధాలకు తగినట్లుగా నర్తకీమణులు ఆడుతుంటారని శ్రీనాథుడు కాశీఖం డంలో (1.56) వర్ణిస్తాడు. తాళలయాన్వితం అంటే నృత్తం. ప్రబంధాలకు అనుగుణంగా– అంటే నృత్యం. అవస్థానుకర ణం అంటే నాట్యం అనే భావం కూడా ఇందులో ఇమిడి
ఉందని వ్యాఖ్యాత మల్లంపల్లి శరభేశ్వర శర్మగారి అభిప్రాయం.

తన కాశీఖండంలో శ్రీనాథుడు ప్రమోదనృత్తము (2.37), ఆమోదనృత్తము (6.64), నృత్తగీత వాద్యములు (4.12 0) మొ॥ వాటిని ప్రస్తావించాడు. శృంగార నైషధంలో నృత్య రంగస్థలము (1.46) అతిజవన చతుర తురగ నర్తన క్రీడా డోలాయమాన (1.91), రంగస్థలలాస్య (5.518) కర్ణాటీనృత్య కళా (4.41) మొ॥ పదబంధాలను తెలియజేశాడు.

భీమేశ్వర పురాణంలో స్వామివారి ఊరేగింపులో సాని, ఈశాని, వేషాన్ని వేసుకొని నృత్యం చేస్తూ, వీథులలో భిక్షాట న చేసే దృశ్యాన్ని శ్రీనాథుడు ఆవిష్కరించాడు. "సాని యీశానియై మహోత్సవము నందు, గేలనవ చంద్ర కాంతపు గిన్నె పూని, వీథి భిక్షాటన మొనర్చువేళఁ జేయు, మరుల నృత్యంబు జగముల మరులు కొలుపు" (1.105) ఇక "తాక్ష్యకేతన పతికి నర్తనము గఱపి" (2.62) "వీరభద్ర భుజా విహార హేలా సమారంభ నాటక నాట్యరంగమునకు" (3.17) "శం కర నటన నటన నాట్యశాలకు జేజే" (3.130) "నాట్యసౌధాంతరమున నృత్య జగద్భంకృతమృదంగ నిస్వనంబు" (3.1 76) "పంచాంగ శుద్ధిగా బరిధవించుచు భృంగిమతినాడు నెందేని ప్రతి దినంబు" (3.179) మొ॥ చోట్ల నాట్య సంబంధి తమైన అంశాలను శ్రీనాథుడు ప్రస్తావించాడు. హరవిలాసంలో "అస్తోకాప్సరో భామినీ నటనా లోకన వేళ" (1.24) "ర ంభోర్వశీ ముఖ్యజంభారి వనితాళి తూర్య త్రయమునఁదోడు సూపె" (4.99) "నాక విద్యాధరీ నాట్యశాలల యందు దూ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ర్యత్రయంబులుదుఱఁగలింప" (7.140) అని, శివరాత్రి మాహాత్మ్యంలో "నేర్చె వీణావేణు నృత్యకళలు" (2.82) "మంద్ర కరుండలీ కళాభంగుర నృత్త భావ్య పరిభాసిత సంతత నిర్మలాత్మకా" (3.133) అని వర్ణించాడు శ్రీనాథుడు.

ఇక శ్రీనాథుడు పలనాటి వీరచరిత్రలో నలగామ రాజు ఆస్థానంలో జరిగిన ఒక నాట్య ప్రదర్శనను అద్భుతంగా వర్ణించాడు. 600 సంవత్సరాల నాటి నాట్య ప్రదర్శన విధానాన్ని తెలుసుకొనే ఒక చారిత్రాత్మక ఘట్టంగా ఇది ప్రసిద్ధిని ఎ ాందింది.

పలనాటి వీర చరిత్ర

పాకశాసనకొల్వు పగిదినున్నట్టి – వేళనేతెంచిరి విద్యాధికతను – నాట్యమేళము వారు నవవిలాసముల – వచ్చి నట్ల మత మ్రొక్కి ప్రక్కగా నిల్వ – ఘన వైభవంబునఁగాదు విభుఁడు – నవ్వుచు సెలవిచ్చెనాట్యంబు సేయ – వర మృదంగ ము లెస్స వాయించుమేటి – కుడి భాగమందునఁ గుదురుగా నిలిచెఁ – దాళమానజ్ఞులు దాపటి దిశను – నిలిచిరుత్సా హంబునేరుపుమీఱ – ముఖ వీణెవాయించు ముఖ్యుడొకండు – రాగ మాలపించు రమణులిద్దరును – నిండు వేడుక తి డనిలిచిరి వెనుక – కంజలోచనయును ఘనమైన పాత్ర – మదను పట్టపుదంతి మంజుల వాణి – భరత శాస్త్రోచిత బప ాురాగములను – గరిమితోనేర్చిన కంతు బాణంబు – వచ్చియు సభవారు వర్ణించ చూడ – పిలిచి నాట్యమునకు నేర్పరి యైన – వేత్రపాణికిఁ దగ వినయంబుఁ జూపి – యతఁడొసంగిన గజ్జలతిభక్తితోడఁ – బాదములం గట్టి పంచవర్ణముల – కాశగట్టిగఁగట్టి కడుజపంబడర – మద్దెల తాళాల మధ్య నిల్చుండి – యోరచూపున రాజు నొయ్యనఁజూచి – సమ పాదయుతమైన స్థానక స్థితిని – దాత్పర్యమున దేవతలకును మ్రొక్కి – పుష్పాంజలి యొసంగి పూని నాట్యంబు – సమక ట్టినాదంబు సభయెల్లఁ గ్రమ్మఁ – గైకోలు విడుదలల్ ఘనకళాశైలి – కైముడి కట్నముల్ కనుపింపఁజేసి – వెలయంగఁ దొమ్మిది విధములయినట్టి – భూ చారి నాట్యంబు పొందుగా సలిపి – పదనాఱు విధములై పరఁగినయట్టి – యాకాశ చారియు నమరంగనాడి – యంగ హారాజ్యగలట్టి నాట్యంబు – విదితమౌ తొమ్మిది విధములనాడి – గతిచారి భేదముల్ గనుపడు నట్టు – భ్రమణ సంయుత దీప్తపటిమమీఱంగఁ – బాణి భేదములను బాటించి చూపి – స్థానక సంచయ స ంయుక్త మమరఁ – బ్రేరణి దేశిని ప్రేంఖణ శుద్ధ – దండికా కుండలి తగు బాహుచారి – సప్త తాండవములు సల్పెఁ జి త్రముగ – సభవారలాశ్చర్య సంయుక్తులైరి – తరువాత నిరుమేలఁ దగు చెలులమర – సంయుతా సంయుతా చలన స ంకుచిత – నానార్ధ కరములు నాట్యహస్తములు – శిరమును చూపులు చెక్కిళ్లు బొమలు – దంతోష్టకంఠముల్ తగు చు బుకంబు – ముఖరాగ వక్షంబు మొదలుగానెన్న – నంగంబులాఱును పాగంబులాఱు, ప్రత్యంగసముదం బాఱునుంగూడి – యెనిమిదిపదియగు నెసగునంగంబు – లమరంగనభినయం బాశ్చర్యముగను – మాచర్లచెన్నుని మహిమంబుఁ దెలు పు – నాంధ్ర సంస్కృత వాఙ్మయాది గీతముల – భావంబు లెస్సగాఁ బ్రకటంబుసేయఁ – జూచి రంభాదులు చోద్యంబ ు నొంది – శిరసులు వంచియు సిగ్గును జెంది – రప్పుడు భూమీశుఁడాదరంబొప్ప – వస్త్ర భూషణములు వారికినిచ్చి భట్టును రమ్మని పంపించెఁ బిదప. (పలనాటి వీర చరిత్ర 170–200; 1–32)

ఎంతో హృద్యంగా వివరణాత్మకంగా నలగామరాజు సభలో జరిగిన ఈ నాట్యప్రదర్శన వర్ణన, సమున్నతమైనది. ఇక శ్రీనాథుడు చెప్పిన దేశీ–మార్గ నాట్య విశేషాలు కొన్ని తెలుసుకుందాం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దేశీ - మార్గ నాట్య విశేషాలు

గొండ్లి : సంస్కృతంలో దీనినే కుండలీ అని కూడా అంటారు. గుండ్రంగా అందరూ కలిసి చేసే నృత్యం ఇది. గోండులనే గిరిజన తెగ వారి వలన గొండ్లి అనే పదం వచ్చింది.

ఉదా : తన కీర్తి నర్తకి ఘనతర బ్రహ్మాండ భవన భూముల గొండ్లి పరిధవిల్లన్ (శృం.నై 1.9)

ఒకచోట సాలభంజికగీలు వన్నిన మురిపెంపు రవగొండ్లి పరిధవించు (శృం.నై 7.149)

గొండ్లియాడించుచున్నారు గొరగపడుచు నాడుచున్నది (క్రీడాభిరామం 143)

గగనరంగ స్థలంబునం గ్రొమ్మెఱుంగు మెఱుంగు బోఁడి గొండ్లి పరిధవించె (కాశీఖండం 3-23)

జలదేవతా హస్త చామరా నిలములు కుటిలాలకములకు గొండ్లిబరవ (కాశీ ఖండం 5.52)

హల్లీసకము : ఇది దేశీలాస్యంగా పేరుపొందింది. స్త్రీలందరూ మండలాకారంగా చేరి చేసే నృత్యానికి హల్లీసకం అనే పేరు ఏర్పడింది.

మండలేనతుయన్నృత్యం స్త్రీణాం హల్లీశకంతుతత్ అని హేమచంద్రుడు హల్లీసకాన్ని నిర్వచించాడు.

ఉదా : గగన కల్లోలినీ కల్లోల మాలికా హల్లీసకములతో నవఘళించి (శృం.నై 1.37)

హల్లీసక నటనోద్భటవల్లవ హరికృష్ణ కంఠవనమాల్యమిళద్గల్లత్ సురభులు (క్రీడాభిరామం 25)

ప్రేంకణము : దీనికి పెక్కణం, ప్రేంఖోళన, ప్రేంఖోళి అనే పేర్లు ఉన్నాయి. ఇది ఉద్ధత నృత్యం. జాయసేనాపతి తన నృత్త రత్నావళిలో 7వ అధ్యాయంలో 77వ శ్లోకం నుండి 83వ శ్లోకం దాకా వర్ణించాడు.

ఉదా : అమరవరేణ్య! ప్రేంకణము లాడెడు వేలుపు లేమఁ జూచియే.. (హర విలాసం 1-25)

చాముండి యొనరించు జంపెతాళమునకు భృంగీశ్వరుండాడెఁ బ్రేంకణంబు (కాశీ ఖండం 4.298)

మోక ప్రేంకనంబుల ననగుత్తు మొఱసెనలిగణము విపినములన్ - (శివరాత్రి మాహాత్మం 4.22)

చంద్రభాగాసరిత్సలిలవీచీ ఘటా ప్రేంఖోలికా కేళిరింఖణములు - (శివరాత్రి మాహాత్మం 4.24)

మాతృకాశ్రవణావతంస కప్లోర కోరక ప్రేంఖోళన ప్రక్రియా సమభిహారాను మేయావ తరణంబులు-(శి.మా. 4.2

మత్తల్లీ : నృత్తకరణాలలో అర్ధమత్తల్లి, మత్తల్లి గురించి జాయప తన నృత్తరత్నావళిలోని 4వ అధ్యాయంలో 96,97,98 శ్లోకాలలో వివరించాడు. రసా స్వాదన వలన కలిగిన ఆనందములో చేయు నృత్తము ఇది.

ఉదా : క్షయకాలంబున సీధుసాగర రసాస్వాదాతి రేకంబునన్

నయనాబ్జంబులు ఘూర్ణితంబులుగ సంధ్యాకాలరాత్రీకర

ద్వయతాళానుగతి ప్రకారమున మత్తల్లీ మహానృత్తముం

బ్రియమొప్పారగ నాడు భైరవుడు గల్పించున్మహైశ్వర్యముల్ - కాశీ ఖండం 5.83

తాండవం : ఇది నృత్త సంబంధమైనది. పరమేశ్వరుడు ఈ తాండవ నృత్తమునకు సృష్టికర్త. శ్రీనాథుడు అనేకసార్లు తాండవం గురించి తన కావ్యాలలో ఉటంకించాడు.

ఉదా : అంగనచారీ మండల తాండవారభటికా సంరంభ సంభావనన్ (శృం.నై. 8-150)

అభినవ సంధ్యాతాండవ రభసరయచ్ఛిన్న హిమధరాధరకన్యా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రభు హారాస్థులభంగిన్ నభస్స్థలిం దారకా గణంబులు వొడిచెన్ (శృం.నై. 8.158)

చండతాండవరయోద్రేకార... (శ్రీ.భీ.పు, 2-32), ఆరభటి తాండవ సముద్దండ.. (శ్రీ.భీ.పు. 3.-212)

ఆడెందాండవ మార్భటీ పటహలీలాటోపవిస్ఫూర్జిత - క్రీడాడంబర ముల్లసిల్ల గరళ గ్రీవుండు జూటవీ

క్రోడాఘాట కరోటి కోటర కుటీ కోటీ లుఠల్సింధువీ - చీడోలాపటలీ పరిస్ఫుటతర స్ఫీతధ్వనిప్రౌఢిమన్ (శ్రీ.భీ.పు. 4.148)

కల్పాంత సంధ్యామహాతాండవాడంబరారంభ సంరంభ సంక్షోభితా శేష లోక ప్రచండుండు (కాశీఖండం 7.74)

ఇక శ్రీనాథుడు ప్రేరణి, కందుకము, ధమాళి, చేల, దండలాసకము, సింధు (చిందు) వీటిని గురించి వర్ణించలేదు.

ముగింపు

శ్రీనాథుని గ్రంథాలలోని వందల సంవత్సరాల నుండి వస్తున్న భారతీయ ఆంధ్ర దేశీయ నాట్య జ్ఞాన పరంపరను ఈ వ్యాసంలో స్థూలంగా చెప్పడం జరిగింది. తన కాలం నాటి సమాజంలో తాను చూసిన, తన అనుభవంలోకి వచ్చిన అంశాలలో ప్రధానమైనవాటిని సందర్భోచితంగా తన కావ్యాలలో నిక్షేపించి, ఆ అక్షర అక్షయ సంపదను మనకు అందించి, వివిధ భారతీయ శాస్త్రాల జ్ఞాన పరంపరను తన ప్రబంధాలలో సంగమింపజేసుకొని, తెలుగుజాతికి కవితారూపంలో ఆవిష్కరించి అందించిన మహనీయుడైన శ్రీనాథుడు మనకు స్మరణీయుడు. మొదటిసారిగా కవి సార్వభౌమ శ్రీనాథుడు ఎలుగెత్తి చాటిన 'దేశ భాషలందు తెలుగులెస్స" అనే వాక్యంతో ఈ వ్యాసం ముగిస్తున్నాను.

ఆధార గ్రంధములు

భరతముని - నాట్యశాస్త్రమ్ - ప్రకాశకులు - పి.యస్.శాస్త్రి; 2014, హైదరాబాద్

జాయసేనాని - నృత్త రత్నావళి; ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి ప్రచురణ, 1969, హైదరాబాద్

మల్లంపల్లి సోమశేఖర శర్మ - వ్యాసాలు 1; ఎమెస్కో ప్రచురణ, 2023, హైదరాబాద్

సింగభూపాలుడు - రసార్ణవ సుధాకరము; తెలంగాణా సాహిత్య అకాడమి ప్రచురణ, 2018, హైదరాబాద్

శ్రీనాథుడు - శృంగార నైషధము, ఎమెస్కో ప్రచురణ, 2017, హైదరాబాద్

శ్రీనాథుడు - హర విలాసం, ఎమెస్కో ప్రచురణ, 2017, హైదరాబాద్

శ్రీనాథుడు - భీమేశ్వర పురాణము, ఫాలాక్ష ప్రచురణ, 1997, గుంటూరు

శ్రీనాథుడు - కాశీఖండము; పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ 2012, హైదరాబాద్

శ్రీనాథుడు - పలనాటివీర చరిత్ర - ప్రకాశకులు, బి.కె. స్వామి, 1911, బెజవాడ.

శ్రీనాథుడు - శివరాత్రి మాహాత్మ్యం, ప్రకాశకులు, ఆంధ్రసాహిత్య పరిషత్తు, 1930, కాకినాడ

వినుకొండ వల్లభామాత్యుడు - క్రీడాభిరామం, ఎమెస్కో ప్రచురణ, 2017, హైదరాబాద్

శాసన శబ్దకోశము - కందుకూరి ఈశ్వర దత్తు - ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1967, హైదరాబాద్

సంప్రదాయ కూచిపూడి భాగవతుల చరిత్ర పుటలు - వేదాంతం రాధేశ్యామ్, కూచిపూడి, 2022.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మను చరిత్ర –భారతీయసంస్కృతి

డా. వాసిరెడ్డి భవాని

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ మహిళా కళాశాల(స్వ . ప్ర)గుంటూరు

పరిచయము: ఆంధ్ర సారస్వతము నందు షోడశకళాపరిపూర్ణమైన 16 వ శతాబ్దిని స్వర్ణ యుగముగా భావింప వచ్చును. సాహితీ సమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణ దేవరాయలు భువన విజయమను పేరిట సాహితీ సభను నిర్వహించే వారు. ఆ సభ లో ముందుగా పేర్కొనవలసిన వ్యక్తి ,రాయల వారిచే ఆంధ్రకవితా పితామహుని గా కీర్తించ బడిన వ్యక్తి అల్లసాని పెద్దనగారే.ప్రజలలో వైదిక ధర్మాన్ని వ్యాప్తి చెందించడం కోసం రాజరాజునన్నయ్యగారిని మహాభారతాన్ని అనువదించమని కోరడం జరిగింది. హరిహరాద్వైతాన్నిప్రబోధించడం కోసం తిక్కన భారతాన్ని రచించాడు.రాయల కాలం నాటికి మహమ్మదీయుల ప్రాభవం పెరిగి హిందూ తత్వానికి మహమ్మదీయుల ప్రవృత్తికి మధ్య అంతరాలు పెరిగి పోయాయి. ఇహ లోకంలో నిష్టను పాటించి పరలోకంలో సుఖానుభూతిని పొందడమా?కంటికి కనబడని పరలోక స్పృహ లేకుండా ఇహం లోనే సర్వ సుఖాలను అనుభవించడమా ?అన్న సమస్య హిందువులలో కలిగినది. ఆపరిస్థితులలో రాయల వారు "మీసాలమీది తేనె లవంటి తుచ్ఛ సుఖాలను ఆశించకుండా ప్రజలు ధర్మ మార్గాన సంచరించడానికి అనువైన ప్రబోధాన్ని ప్రబంధ రూపానరచన చేయడం మంచిదని తలంచి ఆ ధర్మానికి రస స్వరూపాన్నిచ్చే కథ స్వారోచిషమనుసంభవమేనని భావించారు. వరూధినీ ప్రవరుల సంభాషణ ప్రతివారి హృదయంలో జరిగే సంఘర్షణకు సమాధానం కాగలదని భావించి రాయలు పెద్దనతో ఈ విధంగా చెప్పియుండ వచ్చును.

ఉపోద్ఘాతము:

"సప్త సంతానములలో బ్రశస్తి గాంచి ఖిలము గాకుండునది ధాత్రి గృతియ కాన
కృతి రచింపుము మాకు శిరీష కుసుమ పేశల సుధామయోక్తుల బెద్దనార్య !"

అని మార్కండేయ పురాణమునందలి స్వారోచిష మనుసంభవమును ఆవిష్కరించ వలసినదిగా కర్పూర తాంబూల మిచ్చెను. పెద్దనయు మహా ప్రసాదముగా స్వీకరించి స్వారోచిష మనుసంభవ ప్రబంధ రచనకు శ్రీ కారము చుట్టి **భారతీయ సంస్కృతిని** ప్రతి బింబింప చేశాడు. మార్కండేయ పురాణంలో నూట

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

యాభై పద్యాలలో ముగిసిన మను చరిత్ర పెద్దన చేతిలో ఎనిమిది వందల పద్యాలకు పెరిగి రసబంధురమైన ప్రబంధంగా రూపు దిద్దుకొన్నది. కనుకనే ప్రథమాంధ్ర ప్రబంధంగా కీర్తించ బడినది.

మనుచరిత్ర

కావ్యమునుశ్రీకారముతో మొదలు పెట్టడం నన్నయ గారితో మొదలైన సంస్కృతి. దానిని కొనసాగిస్తూ పెద్దన గారు విష్ణు మూర్తిని స్తుతిస్తూ

"శ్రీ వక్షోజ కురంగ నాభ మెదపై జొన్నంద విశ్వంభరా
దేవిన్ దత్కమలా సమీపమున బ్రీతిన్నిల్పినాడో యనం
గా వందారు సనందనాది నిజ భక్త శ్రేణికిం దోచు రా
జీవాక్షుండుకృతార్థుజేయు శుభదృష్టిం గృష్ణరాయాధిపున్ "

అను పద్యము నందు లక్ష్మీ దేవిని కౌగలించుకొన్న విష్ణుమూర్తి యెద పై నున్న కస్తూరి పంకమును జూచిన సనక సనందనాదులు భూదేవిని కూడా యెద పై నిల్పుకొన్నట్లుగా భావించారట. ఈ పద్యమును వ్రాయుటలో అంతరార్థము రాయలు శ్రీవైష్ణవుడు కనుక అతనికి అంకితమిచ్చే కావ్యాన్ని విష్ణు స్తుతితో ప్రారంభించినట్లుగా భావింప వచ్చును.

అవతారికలోని వినాయక స్తుతిని పరిశీలించిన "అంకము జేరి శైలతనయాస్థన దుగ్ధములాను వేళ " అను పద్యము నందు పసి ప్రాయము నందు పాలు త్రాగు పిల్లల చేష్టల తో గజాస్యుని పోల్చడం విశేషంగా భావింప వచ్చును. పెద్దన గారు ప్రవరాఖ్యుని పాత్రచిత్రణ పై ప్రత్యేకమైన శ్రద్ధ తో తీర్చి దిద్దినట్లుగా చెప్పవచ్చును. ఆర్యా వర్తనమను దేశమునందు వరుణా నదీ తీరమున అరుణాస్పదమను పురము గలదు. ఆ పురములో ప్రవరాఖ్యుడు నివసించినట్లుగా చెప్పుచూ ప్రవరుని గుణగణములు రూప లావణ్యములను ఈ క్రింది పద్యమున వర్ణించినాడు.

"ఆపురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞ మూర్తి భా
షాపర శేష భోగి వివిధాధ్వర నిర్మల ధర్మ కర్మ దీ
క్షా పర తంత్రు డంబురుహ గర్భ కులా భరణం బనరతా
ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుండలేఖ్య తనూవిలాసు డై "

ప్రవరుడు అరుణాస్పదపురమును వదలకుండా వివిధములైన యజ్ఞ యాగాదులు చేస్తూ భాష యందు పరిజ్ఞానము కలవాడై దీక్షాబద్ధుడై బ్రాహ్మణ కులమునకు ఆభరణము వంటివాడై నిరంతరము తన కర్తవ్యమును మరువని వాడై లిఖించడానికి వీలుకానంత సౌందర్యము కలవాడుగా వర్ణించాడు. బ్రహ్మవంశ

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సంజాతులైన బ్రాహ్మణులు ఎలా వుండాలోప్రవరాఖ్యుని పాత్ర ద్వారా సూచించాడు. అంతే కాక ప్రవరుని అందమును గూర్చిచెప్పు చూ

"వాని చక్కదనము వైరాగ్యమున జేసి కాంక్ష సేయు జార కామినులకు
భోగబాహ్య మయ్యేబూచిన సంపెంగ పొలుపు మధుకరాంగనలకు బోలె"

ఈ పద్యము ద్వారా ప్రవరాఖ్యునికి లోకమున అఖండ గౌరవమును ఆపాదించి గుణవిశేషములను వివరించి ప్రవరుడు ఎంత సౌందర్యవంతుడో అంతటి జితేంద్రియుడని కావ్య ప్రారంభమునందే సూచన చేయడం జరిగినది. అతనికర్మపరాయణత్వము,అతిధి సేవాసక్తిని,పితృభక్తి, శిష్యానురక్తిని పెద్దనగారు ఎంతోనేర్పుతో తీర్చిదిద్దారు. జితేంద్రియత్వములో శుకభీష్మాదుల కన్నా ప్రవరాఖ్యుడే ఆదర్శప్రాయుడన్నంతగా పాత్రౌన్నత్యమును తీర్చి దిద్దారు.

ప్రవరుడు అనుకూలవతియైన భార్యతోడను తల్లిదండ్రులతోడను కూడి అతిథులకు అభ్యాగతులకునుచిత విధమున సేవలు చేసేవాడు. ఒక నాడొక సిద్ధుడు ప్రవరుని యింటికి వచ్చెను. అతనిని అర్ఘ్యపాద్యములతో సత్కరించి ఇష్టమృష్టాన్నములతో సంతృప్తుని గావించి స్వామీ ! మీరు ఎచ్చటనుండివచ్చినారు?ఏయేదేశములనుచూచినారు?ఏయతీర్థములందుస్నానమాచరించినారు? ఏయేగిరి,ద్వీప,వన,సముద్రములను దర్శించితిరో తెల్పుడనియడిగెను.అపుడుసిద్ధుడు నేను కేదారేశ్వరుని భజించితిని హింగుళాశక్తినారాధించితిని,ప్రయాగనిలయుడైనపద్మాక్షునిసేవించితిని,బదరీ నారాయణుని చూచితిని పశ్చిమాచల ,హిమాచల, పూర్వ దిశాచలంబులను సందర్శించితినని పలికెను. ఈ సందర్భము నందు భారత దేశము నందలి పుణ్య క్షేత్రముల ప్రస్తావన తెచ్చుటయే కాక సిద్ధులు తీర్థ సంచారము చేయుట యనెడి సంస్కృతిని పెద్దన గారు సూచించి యున్నారు.

సిద్ధుని మాటలు విన్న ప్రవరుడు ఆశ్చర్య పోయి స్వామీ యింత చిన్న వయసులో అన్ని తీర్థముల నెట్లు సందర్శించితిరని ప్రశ్నించాడు. కానీ మూలమునందు "వాయువు రజ్జువేల ముని వల్లభ ------నమ్మనెద నీ పలుకని యున్నది. అతిథి నట్లు ప్రశ్నించుట యుచితముకాదని వినయపూర్వక ప్రార్థన చేయించి ఔచిత్యమును పాటించెను. మూలము నందు సిద్ధుడు పాద లేపనము ప్రవరునికిచ్చినట్లు చెప్పగా పెద్దన "యొక పసరిది యది 'యని 'చెప్పకుండ అతడే ప్రవరుని పాదములకు పూసెనని వర్ణించెను. ఆ పసరు ప్రభావమున ప్రవరుడు హిమవత్ పర్వత ప్రాంతమునకువెళ్ళెను. పెద్దన హిమవత్ పర్వతము నిట్లు వర్ణించెను.

"అటజని కాంచె భూమిసురు డంబర చుంబి శిరస్సరజ్జరీ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పటల ముహుర్ముహుర్ముర దభంగ తరంగ మృదంగ నిస్వన
స్ఫుట నటనానుకూల పరిపుల్ల కలాప కలాపి జాలమున్
గటక చరత్కరేణు కర కంపిత సాలము శీత శైలమున్ "

అను పద్యము నందు హిమవత్పర్వతము మీది నుండి జాలు వారు ఆకాశ గంగ యొక్క శబ్దమును మృదంగ ధ్వని తో పోల్చుటయే కాక ఆ ధ్వనిని "ముహుర్ముహుర్ముర దభంగ తరంగ"అని చెప్పుట లో పెద్దన గారి సంగీత పరిజ్ఞానము మనకు తెలియ వచ్చుచున్నది. ప్రవరుడు అచ్చటి వింతలన్నింటిని పరికించి చూచి మధ్యాహ్నసమయ మయినది కనుక ఇంటికి వెళ్లవలెనని అనుకొను చుండగా మంచు వలన సిద్ధుడుపూసిన పాదలేపనము కరగిపోవుట వలన పసరు ప్రభావము నశించినది. దిక్కు తోచక ఆ పరిసర ప్రాంతము నందు తిరుగు చుండగా అచట –

"అతడావాత పరంపరా పరిమళ వ్యాపార లీలన్ జనా
న్వితమిచ్చోటని చేరబోయికనియెన్ విద్యుల్లతా విగ్రహన్
శతపత్రేక్షణ జంచరీక చికురన్ జంద్రాస్య జక్ర స్తనిన్
నతనాభిన్ నవలా నొకానొక నారీ శిరోరత్నమున్ "

ఈ పద్యము యొక్క భావము పరిశీలించిన ఇల్లు చేరు దారికోసం ప్రవరుడు వెతుకుతుండగా ఒక చక్కని సువాసన అతనిని చేరుకున్నది. ఇదొక వూరు వలె నున్నది ఇచట జనులెవరైనా కన్పించి తనకు ఇల్లు చేరు మార్గాన్ని చెబుతారేమో నని ఆశపడి ముందుకు వెళ్ళగా అచట వీణ వాయిస్తున్న మెరుపుతీగ వంటి ఒక దేవతా స్త్రీ ని చూశాడు. ఆమె కూడా అతనిని చూచినది. అతని దారికి అడ్డుగా నిలబడి తొలి చూపులోనే ప్రవరుని పై తన మనసు చిక్కుకున్నదని తనను స్వీకరించ వలసినది గా కోరినది. అప్పుడు ప్రవరుడు ఆమెతోతాను భూలోకవాసినని బ్రాహ్మణోత్తముడినని హిమవత్పర్వతము చూడవలెనని ఆశతో ఒక సిద్ధుడు పసరు పూయగా తానిచటికి వచ్చితినని ,తానిల్లు చేరనిచో కర్మభంగమగునని తల్లిదండ్రులు తనరాక కోసం ఎదురు చూస్తుంటారని, బ్రాహ్మణు డింద్రియవశుడై నడచుకొనినట్లైతే ధర్మము పెడత్రోవపడుతుందని కనుక తానిల్లుచేరు మార్గము తెలిపి పుణ్యము కట్టుకొనుమని ఆమెను ప్రార్థించెను. వరూధిని అతని ప్రార్థనలు వినే స్థితిలో లేదు. అతనిపై వలపు ఆపుకొనలేక ఒక్కసారిగా ప్రవరుని పై బడిఅతనిని కౌగలించుకొన్నది.అప్పుడు ప్రవరుడు హా! శ్రీ హరీ!యని ఆమె ను త్రోసివేసెను. అప్పుడు కూడా ఆమె నీ నఖాంకురము సోకినదని నెపమువేసెను. అంతటితో ఆగక అతనితో తర్కము మొదలు పెట్టినది. "వనిత తనంత తా వలచి వచ్చిన చులకన కాదె యేరికిన్" అని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వాపోయినది ఎన్నియజ్ఞాలు చేసినా,జపతపాలు చేసినా భూతదయ లేకపోతే ప్రయోజనం లేదన్నది. నీ చదువెందుకని నిష్ఠూరంగా మాట్లాడింది. ముక్కు మూసుకొని తపస్సు చేసుకొనే మునులు తమ మక్కువ తీర్చుకోవడం మానారా? అని ప్రశ్నించింది. "వెలివెట్టిరే బాడబులు పరాశరుబట్టి దాశకన్యాకేళి తప్పు చేసి"అని పరాశరుని ప్రస్తావన తెచ్చింది. ప్రవరుడు ఇవేమీ పట్టించుకొనే స్థితిలో లేడు. ఆమె పరిష్వంగమున తన కంటిన జవ్వాదిని శుభ్రముగా కడుగుకొన్నాడు. ప్రవరుడు తాను నిత్యం కొలిచే అగ్ని దేవుని ప్రార్థించి అక్కడి నుండి అంతర్ధానమై తన నిత్య పుజాకార్యక్రమాలను నిరాటంకంగా కొనసాగించుకొన్నాడు.

వరూధినీ ప్రవరుల ఘట్టంలోప్రవరుని ధర్మనిష్ఠ,దీక్షాపరతంత్రత పై పెద్దన గారు ప్రత్యేక శ్రద్ధ వహించి నట్లుగా తెలియుచున్నది. సద్బ్రాహ్మణుడు ఎలా వుండాలో,మనిషికి ఎంతటి నిగ్రహం అవసరమో తాత్కాలికసుఖాల కోసం బ్రహ్మానందాన్ని వదులుకోకూడదన్నది పెద్దనగారి వుద్దేశ్యము గా మనము భావింపవచ్చును. ఈ ఘట్టమును. నిశితముగా పరిశీలించినట్లయితే పెద్దన గారు పరిణతమైన సన్యాసముపై కన్నా పరిణత గార్హస్థ్యము పైనే శ్రద్ధ చూపించినట్లుగా మనకు తెలియవచ్చుచున్నది. "కెలకు నున్నతంగేటి జున్ను గృహమేది "యను సీస పద్యములో "భూసురోత్తమ గార్హస్థ్యమునకు సరియె"యని తన యభిమానమును వ్యక్తపరచినాడు.ఆశ్రమమేది యైనను ఆత్మశుద్ధి కావలయునని ప్రవరాఖ్యుని పాత్ర ద్వారా లోకమునకు తెలియ పరచినాడు.

తరవాతి కథలో వరూధినిని ప్రేమించిన గంధర్వుడు ఇదంతయూ గమనించి మాయా ప్రవరుని రూపంలో ఆమెతో సంభోగిస్తాడు.తన వంచన బయట పడుతుందేమోనని సుఖించే సమయంలో కనులు తెరవకూడదన్నాడు. ఆమెకూడా అతనిని ప్రవరుని వలెనే భావించి తన గర్భంలో ప్రవరుని రూపాన్ని మలచుకొన్నది.మాయాప్రవరుడు కూడాతన గుట్టురట్టవుతుందేమోనని సిద్ధుడు కనబడ్డాడని ఇంటి పరిస్థితులు సరిగా లేవని ఆమెకు నచ్చ చెప్పి అక్కడనుండి వెళ్ళి పోయాడు. వరూధిని నవమాసాలు మోసి కొడుకును కన్నది. అక్కడి మునులు ఆ బాలుడికి స్వరోచి అనుపేరు పెట్టారు.

స్వరోచి పెద్దవాడై విశ్వకర్మ నిర్మించిన రాజ్యాన్ని పరిపాలించ సాగాడు. వేటకు వెళ్ళిన స్వరోచికి ఒక స్త్రీ ఆర్తనాదం విన్పిస్తుంది. ఆమెను ఒక రాక్షసుడి బారినుండి రక్షిస్తాడు. ఆ రాక్షసుడు గంధర్వుడైన ఇందీవరాక్షుడు. ఆ ఇందీవరాక్షుడు వరూధిని సోదరుడు అతని కుమార్తె యే స్వరోచిని రక్షించిన మనోరమ. ఇందీవరాక్షుడు స్వరోచికి ఆయుర్వేద విద్యనుపదేశించి తన కుమార్తె అయిన మనోరమ నిచ్చి వివాహం చేస్తాడు. మనోరమ చెలికత్తె లైన కళావతి,విభావసి లను కూడా స్వరోచి వివాహం చేసుకుంటాడు. స్వరోచి కళావతి నుండి పద్మిని విద్యను విభావసి నుండి మృగ పక్షి జాతుల భాషలను గ్రహిస్తాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వన దేవత ఒక ఆడలేడి రూపంలో సంభాషించి స్వరోచిని కలిసి ఒక పుత్రునికి జన్మ నిస్తుంది. అతడే మనువు శాంతి దాంతి దయా సత్య శౌచ నిరతుడు. విష్ణువు గూర్చి తపస్సు చేసి విష్ణు సేవను కోరుకుంటాడు. ధర్మ బుద్ధి తో లోకాలను పరిపాలిస్తే మోక్షం లభిస్తుందని విష్ణువు మనువుకు చెబుతాడు. ఆ విధంగా మనువు ధర్మ బద్ధమైన పరిపాలన చేసి ప్రజలను ఆయురారోగ్యాలతో పుత్ర పౌత్రులతో అష్టైశ్వర్యాలతో నూరేళ్ళు జీవించే విధంగా పరిపాలించాడు.

ముగింపు : మను చరిత్ర లో భారతీయ సంస్కృతిని,మానవ ధర్మాలను ప్రబోధించడమే కాకుండా పెద్దనగారు తన కాలమునందలి మన:ప్రవృత్తులను,ఆచార సంప్రదాయములను ప్రతిబింబింప చేశారు. ఇందీవరాక్షుని వృత్తాంతములో శాప విమోచనము తరువాత స్వరోచికి అతను మేనమామ యను వరుసను కల్పించి అతని కుమార్తె అయిన మనోరమను స్వరోచికిచ్చి వివాహము చేయుట వలన మేనరికపు వివాహములు ఆరోజులలో వున్నట్లుగా మనము భావింప వచ్చును. కళావతి విభావసిలను ఆయుర్వేద విద్య తో బాగు చేయుట వలన ఆయుర్వేద విద్య పై ఆరోజులలో ప్రజలకు ఎంత విశ్వాస మున్నదో తెలియ జేసినాడు. ఇందీవరాక్షుడుతన నగరమును వర్ణించుచూ "ప్రభిన్న గజఘోటచ్చన్నగహనావణములన్ని గనిగద్యుతిరవిన్నగు మణి ప్రకరమున్న గరిమం బేరెన్నగల యంగడుల వన్నె గని సంపదల----ఒప్పునని చెప్పెను. ఆనాడు విజయనగరపు టంగడులలో సూర్య కాంతిని ధిక్కరించగల రత్నమాణిక్యములు విక్రయింపబడుటను పెద్దన సూచించెనని భావింప వచ్చును. స్వరోచి మనోరమల వివాహమును వర్ణించు సందర్భమున ఆకాలమునాటి పైవాహికాచారములను సంప్రదాయములను వర్ణించెను. ఈవిధముగా మనుచరిత్రను పరిశీలించినపుడు ఆనాటి సమాజమునందలి ఆచారవ్యవహారములు,భారతీయసంస్కృతి ప్రస్ఫుటముగా కన్పించును.

ఆధార గ్రంథములు

1. మనుచరిత్ర -అల్లసాని పెద్దన
2. కావ్య లహరి –యువ భారతి ప్రచురణ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మను చరిత్ర - వివిధ శాస్త్ర విజ్ఞానం

డా॥ శ్రీను కేతావత్,

తెలంగాణ విశ్వవిద్యాలయం, తెలంగాణ

శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో అగ్రగణ్యుడు ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన రచించిన తొలి తెలుగు ప్రసిద్ధమైన ప్రబంధం మనుచరిత్ర (స్వారో చిషమను సంభవము). సనకాదులు బ్రహ్మమానస పుత్రులు (సనక, సనందన సనత్కుమార మరియు సనత్సుజాత) వీరికి లక్ష్మీ నారాయణుడు విలక్షణంగా కనిపిస్తున్నారు. స్వామి లక్ష్మీ వక్షస్థలుడే కాదు విశ్వంభరదేవి (భూదేవి)ని ధరిస్తున్నాడేమో! అనే భావనని పొందారు. అదేవిధంగా అర్జునుడు ఇంద్రకీలాద్రిపై తపస్సు చేస్తున్నాడు. కిరాతుడి వేషధారణలో శివుడు అర్జునుడితో యుద్ధం చేసి దయాస్వరూపుడైన పరమ శివుడు 'పశుపతాస్త్రం' ప్రసాదించాడు. ఇలా కృష్ణదేవరాయల కీర్తి వైభవాన్ని ఇనుమడింపజేయాలని ఆకాంక్షిస్తున్నారు పెద్దన. తెలుగు పంచమహాకావ్యాలలో ఒకటైన ఆరు ఆశ్వాసాల కథాకావ్యం మనుచరిత్ర. (1. పెద్దన–మనుచరిత్ర, 2. నంది తిమ్మన– పారిజాతపహారణము, దీని స్థానంలో శ్రీనాథుని శృంగారనైషధం, 3. శ్రీకృష్ణరాయలు– ఆముక్త మాల్యద, 4. తెనాలి రామకృష్ణుని – పాండురంగ మహత్యము, 5. రామరాజ భూషణుని –వసుచరిత్ర) స్వారోచి బ్రహ్మ, వీరి కుమారుడు స్వారోచిషుడు (మనువు). బ్రహ్మ నాలుగు ముఖాలు విద్యా కేంద్రాలు స్వరోచి నలుగురు భార్యలు నాలుగు వేదాల స్థానాలు. 1. మనోరమ ఋగ్వేద స్థానం – ఆయుర్వేద విద్య, అస్త్రహృద విద్య, 2. కళావతి యజుర్వేదస్థానం – పద్మిని విద్య కోరిన సౌఖ్యాలు పొందే విద్య. 3. విభావసి సామవేద స్థానం – మృగపక్షి జాతుల భాషను తెల్సుకొనే విద్య. 4. వనదేవత (లేడి) అధర్వణ వేదస్థానం. ఇమే యందే 'మనువు! ఆవిర్భావించాడు. తెలుగు సాహిత్యంలో మనుచరిత్ర విద్య, నాట్యకళ, మనుచరిత్ర వృక్షజంతు శాస్త్రాలు, ధర్మశాస్త్రం, మొదలగు అంశాలే కాక భారతీయ జ్ఞాన పరంపరను తెలియజేసే చాలా అంశాలు ఈ ప్రబంధంలో అనేకం ఉన్నాయి. కావున నా పరిశోధనాంశంగా 'మనుచరిత్ర–వివిధ శాస్త్ర విజ్ఞానం' అనే అంశాన్ని స్వీకరించడం జరిగింది.

అల్లసాని పెద్దన మనుచరిత్ర అసలు పేరు స్వారోచిషమను సంభవం. అరుణాస్పదపురంలో అందగాడు, ధన, గుణ సంపన్నుడైన ప్రవరాఖ్యుడు/ప్రవరుడను బ్రహ్మణుడు ఉండేవాడు. అతనికి తీర్థయాత్రలు చేయాలనే కోరికతో ఒకనాడు తన ఇంటికొచ్చిన సిద్ధుడు ఇచ్చిన ఆకు పసరుతో హిమాలయాలకు వెళ్లి చూసి తిరిగి ఇంటికెళ్లాలని అనుకొని పసరు కరిగిపోవడంతో వెళ్లలేక అటు ఇటు తిరిగి చూడగా 'వరూధిని' అనే అప్సరస దగ్గరకెళ్ళి ఇంటికెళ్ళే మార్గం తెల్పమనికోరతాడు. కానీ వరూధిని ప్రవరుడిని మోహించి తన కోరిక తీర్చమని వేడుకుంటుంది. ఆమెను తిరస్కరించి దూరంగా వెళ్ళి అగ్నిదేవున్ని ప్రార్థిస్తాడు. నేనె గనుక ధర్మం తప్పని వాడినైతే నన్ను ఇంటికి చేర్చు అని కోరినంతనే ఇంట్లో ఉంటాడు. అప్పుడు వరూధిని ప్రవరున్ని మీద విరహంతో కృశించిపోతు ఉండగా చాటుగా గమనిస్తున్న గంధర్వుడు ముందే ఈ వరూధినిని మోహించిన వాడు కావడంతో ప్రవరూఢిలా రూపం ధరించి వరూధినితో సంగమిస్తాడు. వరూధిని గర్భం దాలుస్తుంది. ఇక అక్కడ ఉండటం మంచిది కాదని భావించి ఏవో మాయ మాటలు చెప్పి మాయ ప్రవరుడు వెళ్లిపోతాడు. ఆ తర్వాత వరూధిని బిడ్డను ప్రసవిస్తుంది. అతన్ని హిమాలయాల్లోని మునులకు అప్పగిస్తుంది. వారు 'స్వారోచి' అని పేరు పెడతారు. అంటే స్వయంగా ప్రకాశించేవాడని. అలా స్వారోచి పెరిగి పెద్దవాడై సకల శాస్త్రాల్ని, విద్యలన్నింటిని నేర్చుకుంటాడు. విశ్వకర్మ మంధర పర్వతం ప్రాంతంలో ఒక నగరాన్ని నిర్మించి ఇస్తాడు. అక్కడి ఆటవిక జాతులకి అతనే రాజు. బక్షుడు వేటకు వెళ్తాడు. అక్కడ మనోరమ అనే గంధర్వ స్త్రీ తనను రాక్షసుడు తరుముతున్నాడు రక్షించమని వేడుకుంటుంది. తన స్నేహితురాండ్లు ఇద్దరు కుష్టువ్యాధి గ్రస్తులని తన వద్ద అస్త్ర హృదయం అనే విద్య ఉందని శాపంచేత ప్రయోగించలేనని చెప్తూ ఆ విద్యను 'స్వారోచికి' ఉపదేశిస్తూ ఆ బ్రహ్మ రాక్షసుడ్ని సంహరించమని చెప్తుంది. అలా స్వారోచి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భీకరమైన యుద్ధం చేసి రాక్షసున్ని సంహరిస్తాడు. ఆ రాక్షసుడు ఇందివ రాక్షసుడుగా మారగా మనోరమ ఆశ్చర్యపోతు ంది. అతను స్వారోచితో నేను మీ తల్లి ఐన వరూధినికి తమ్మున్ని, మనోరమకు తండ్రిని.నేనక ముని దగ్గర కపటోపాయ ంతో ఆయుర్వేద విద్యను నేర్చుకొని అవహేళన చేయగా కోపంతో శాపం ఇచ్చాడు. ఈరోజు ఇలా శాపవిముక్తి కల్గింది అని, తర్వాత 'స్వారోచికి' ఆయుర్వేద విద్యను భోదించి తన కూతుర్నిచ్చి వివాహం చేశాడు. అటు తర్వాత స్వారోచి మన ోరమ కోరిక మేరకు స్నేహితురాళ్ళ వ్యాధిని నయం చేసి 'విభాషిని' విద్యాధర కన్య ఆమెకు పశుపక్ష్యాదులతో మాట్లాడే విద్యవచ్చు, ఆ విద్యను స్వారోచికి ఉపదేశించి పెళ్లి చేసుకుంది. కళావతి బ్రహ్మర్షి కూతురు. ఆమెకు 'పద్మిని' విద్య ద్వాం ా మనం కోరిక సౌఖ్యాలు పొందే విద్య. కళావతి స్వారోచికి ఆ విద్యను ఉపదేశించి పెళ్లి చేసుకుంది. ఇలా ఉండగా వా రికి ముగ్గురు కుమారులు కలిగారు. క్రమంగా వారికి నగరాలను నిర్మించి ఇచ్చాడు స్వారోచి. తర్వాత కొంత కాలానికి వేటకు వెళ్ళాడు స్వారోచి. అక్కడ తన దగ్గరికి ఒక లేడి వచ్చి తనను ప్రేమిస్తున్నాను అంటే స్వారోచి ఆశ్చర్యపోగా, ఆ లే డి తనను కౌగిలించుకొంటే విషయం అర్థమౌతుందని చెప్పగా అలాగే చేయగా ఆలేడి వనదేవతగా మారగా, వారిరువురి కలయిక చేత ఒక శిశువు జన్మించాడు. 'స్వారోచిషువు' ఆ బాలుడు. ఆ బాలుడు పెరిగి పెద్దవాడైన తర్వాత శ్రీమహావి ష్ణువు కోసం తపస్సు చేసి, 'మనువు' పదవిని అదిష్ఠించాడు. మొదటి మనువైన స్వయంభు మనువు తర్వాత 2వ మనువ ుగా 'సారోచిషమనువు'గా కీర్తి గడించాడు. ఇతడు మనుచరిత్రలో సంపూర్ణ జ్ఞానానికి ప్రతీక.

కథను ప్రారంభిస్తూ..

ఉ॥ అంకముజేరి శైలతనయాస్తన దుగ్ధములానువేళ బా: – ల్యంకవిచేష్ట తొండమున అవ్వలిచన్ కబళింపబోయి ఆ:

వంక కుచంబు గాన కపివల్లభహారము గాంచి వే మృణా: – ళాంకురశంక నంటెడు గజాస్యుని కొల్తు నభీష్టసిద్ధికిన్ .అర్ధనారీశ్వర రూపంలోనున్న పార్వతీదేవి తొడపై జేరి బాలగణపతి పాలు తాగుతున్నాడు. పిల్లలు అలవాటు ప్రకారం తల్లి దేహాన్ని తడిమినట్లు అవతలివైపు గౌరిస్తన్యము లేక సర్పహారమును తామరతుండుని పట్టుకొనే గజవదనుడగు విఘ్నే శ్వరున్ని ప్రార్థిస్తున్నాను. ఐతే పార్వతిదేవి వాహనమైన సింహం, శివుని వాహనమైన ఎద్దు, గణపతి స్వరూపమైన ఏనుగ ు, శివుని మెడలో పాము విరూద్ధమైన స్వభావం గలవి ఐనప్పటికీ ఎలాంటి హాని లేకుండా శాంతియుతంగా ఉండే ప్రవ ృత్తిని ఔచిత్యంగా మొత్తంగా ప్రారంభ పద్యంలోనే పూర్తి కథను స్ఫూరింపజేస్తూ జంతు, వృక్ష, పశుపక్ష్యాదములన్నింటిని ప్రస్తావించడం జంతువు పురాణ అస్థిత్వం కావడమే. ఇక్కడ విరుద్ధమైన మనస్థత్వ చిత్రణ కనబడుతుంది.

హిమాలయ వర్ణన : అటజనికొంచె భూమిసురు డంబర చుంబి శిరస్సరజ్ఝరీ: – పటల ముహుర్ముహు ర్ముఠ దభంగ త రంగ మృదంగ నిస్వన: స్ఫుట నటనానుకూల పరిపుల్ల కలాప కలాపిజాలమున్: – కటకచరత్ కరేణు కర కంపిత సాల ము శీతశైలమున్: ప్రవరుడు హిమాలయ పర్వతాన్ని చూశాడు. ఆకాశ శిఖరముల నుంచి ప్రవహిస్తున్న సెలయేళ్ళు క్రిం దికి జారుతున్నప్పుడు 'దభంగ, తరంగ, మృదంగ' తరంగముల ధ్వని మద్దెల చప్పుడును తలపించేవిధంగా ఉండటం చే త మగనెమళ్ళు పురివిప్పి నాట్యం చేస్తున్నాయి. లోయలతో తిరుగుతున్న ఏనుగులు తొండాలతో చెట్లను కదుల్చుతున్నాం ు. ఇందులో ప్రధానంగా నాట్యానికి సంబంధించిన అంశాలతోపాటుగా నెమళ్ళను, ఏనుగులను పేర్కొనడం జరిగింది. ఒక వ్యక్తి ప్రవర్తన, ఆలోచనా విధానం, నైతిక విలువలతో కూడిన విద్య, కృషి, పట్టుదల వల్ల సమాజంలో ఏ స్థాయికి ఎదిగినా తిరిగి సమాజానికి ఎంతోకొంత చెల్లించాలి అనేది పై పద్యం ద్వారా తెల్సుకోవల్సిన సూక్తి. అదే వ్యక్తిత్వ వికాస ానికి తొలిమెట్టు.

మ॥ అకలంకౌషద సత్త్వమున్ దెలియమాయా ద్వారకావంతికా
శికురుక్షేత్ర గయాప్రయాగములు నేసేవింపక కుద్దండ గండక
వేదండ వరాహ వాహరిపుఖడ్గ వ్యాఘ్రు, మిమ్మంచుగొం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

డకురాజెల్లునె బుద్ధిజౌద్య జనితోన్మాదుల్ గదాశ్రోత్రియుల్.

ఔషద ప్రభావం చేత హరిద్వారము, ద్వారకా, ఉజ్జయినీ, వారణాసి, కురుక్షేత్రం, గయా, ప్రయాగక్షేత్రమునే స ప్త ప్రయాగాలు కాకుండా భయంకరమైన గండకి మృగాలు, ఏనుగులు, అడవిపందులు, అడవి దున్నలు, ఖడ్గ మృగము లు, పెద్ద పులులు సంచరించే హిమాలయాలకు వచ్చుట వేదాధ్యయనం చేసి కర్మలాచరించు వారికి తగినది కాదు. ఇం దులో భారతీయ సనాతన ధర్మపరిరక్షణకు సంబంధించిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటితో పాటుగా దీనికి భిన్నంగా కికార ణ్యంలో తిరిగే క్రూరమృగాలను పేర్కొనడం జరిగింది. దీనిలో వేద విద్య, వృక్ష, జంతు, రసాయన శాస్త్రాల ప్రసక్తి కనిపిస ్తుంది. అదేవిధంగా మరొక సందర్భం.

ఉ॥ చూచి ఝళంఝళత్కటకసూచితవేగపదారవింద యై
లేకి కుచంబులున్ దుఱుము లేనడుమల్లలనాడ నయోడన్
బూచిన యొక్క పోకనునుబోదియ జేరి విలోకనప్రభా
వీచికలన్ దదీయపదవీకలశాంబుధి వెల్లిగొల్పుచున్.

వీణ వాయించుచున్న వరూధిని ఒక్కసారిగా ప్రవరున్ని చూడగానే ఆశ్చర్యానికి గురైన వరూధిని వయ్యారంగా లేచి అడుగులో అడుగులేస్తూ ముందుకు రాగ కాళి అందెల చప్పుడు 'ఝళఝళ' అనేవిధంగా స్తనములు, కొప్పు, నడు ము తూగాడగా అక్కడే వెలసిన పోకచెట్టును చేరి వరూధిని చూపుల తరంగాలు ప్రవరుడు వచ్చు మార్గమంతా పాల స ముద్రంలోని నీటి తరంగాల్లాగా ప్రసరించాయి అని భావం ఐతే, ఇక్కడ పోకచెట్టు వృక్షశాస్త్ర , నాట్యశాస్త్ర సంబంధమైన ప్రతీకలతోపాటు మానవ శరీర నిర్మాణ శాస్త్రం మరియు చూపుల తరంగాలు శక్తి, స్థల, కాల కదలిక ప్రవర్తనలను శా స్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేయడం ఇవన్నీ 'భౌతిక శాస్త్ర' సంబంధమైనవి.

మరొక పద్యభాగాన్ని పరిశీలిస్తే..

ఉ॥ ఎక్కడివాడో యక్షతనయేందుజయంతవసంతకంతులన్
జక్కదనంబునన్ గెలువ జాలెడువాడు మహీసురాన్వయం
బెక్కడ యీతనూవిభవ మెక్కడ యేలనిబంటుగామరున్
డక్క గొనంగరాదె యకటా నను వీడు పరిగ్రహించినన్.

భావం: నలకూబరులు, చంద్రుడు, ఇంద్ర కుమారుడైన జయంతుడు, వసంత ఋతువు మన్మథుడు వీరందరి కంటే అందగాడు ఎక్కడివాడోకదా! ఈ శరీర సౌందర్యం ఇలాంటి అందగాడు నాతో ఉంటే మన్మథునైనా సేవకునిగా (బానిసగా) చేసుకోవచ్చు. ఇందులో శరీర సౌందర్యం ఇటీవల దాన్నే కాస్మోటాలజీ, బ్యూటిషియనిస్ట్ అందాన్ని మెరుగుప ర్చే సాధనాలకు సంబంధించిన అంశాలున్నాయి. ఇలా మనుచరిత్ర తెలుగు సాహిత్యానికి సంబంధించిన గొప్ప ప్రబంధ మేకాకుండా ఇందులోని ప్రతి పద్యం ఒక విజ్ఞాన శాస్త్ర సర్వస్వంగా భావించవచ్చు.

ముగింపు: ఇటీవల ప్రపంచీకరణ నేపథ్యంలో అభివృద్ధి పేరిట శాస్త్ర సాంకేతిక పురోభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంస ం కారణంగా అభయారణ్యాలలో ఉండాల్సిన క్రూరమృగాలు గూడెలపై, గ్రామాల్లోని పశుపక్ష్యాదులపై, మానవులపై, వ్య వసాయ క్షేత్రాల దగ్గర భయంకరమైన దాడులు కోకొల్లలుగా జరుగుతున్నాయి. కావున ప్రజలు, పాలకులు అడవులను ర క్షించటం, చెట్లను పరిరక్షించటం ఏకైకమార్గం. తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటూ, ప్రకృతి సమతుల్యతను పాటిం చడం ద్వారా జీవన ప్రమాణాల రేటు పెరిగి ఆరోగ్య భారతం వృద్ధి చెందే అవకాశం వుంది. తద్వారా భారతీయ జ్ఞాన సంపత్తి, విజ్ఞాన పరంపర కొనసాగే అవకాశం వస్తుందని ఆశిద్దాం.

ఆధార గ్రంథాలు: 1. అల్లసాని పెద్దన – మను చరిత్ర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జ్యోతిష శాస్త్రం – తారా శశాంకం

డా. యస్. దివిజాదేవి,

తెలుగు అధ్యాపకురాలు,

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ. ప్ర.), గుంటూరు.

ఆర్షవాఙ్మయం పరిచయం: చరిత్ర కందని కాలంలో దివ్యజ్ఞాన సంపన్నులైన మహర్షులు మనకందించిన జ్ఞాన సంపద ఆర్ష వాఙ్మయం. మహిమాన్వితులైన ఆ మహర్షుల ద్వారా భగవంతుడు ఆవిష్కరించిన నిత్య సత్యాలే వేదాలు. వేదం అనే పునాది పైనే కాలం గడిచేకొద్దీ ఎన్నో ధర్మ హర్మ్యాలు వెలిసాయి. కనుకనే సమస్త సాహిత్యానికి, ధర్మానికి, సంస్కృతికి వేదం మూలాధారమని భారతీయుల విశ్వాసం. వైదిక వాఙ్మయం అంటే వేదాలు, వాటికి సంబంధించిన గ్రంథాలు. వేదాలలోని జ్ఞానాన్ని క్రమబద్ధంగా తెలుసుకోవడానికి, అర్థం చేసుకోవడానికి సహాయపడేవి వేదాంగాలు. ఇవి ఆరు (షడంగాలు) - శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం. వీటిలో కొన్ని వేదార్థాన్ని తెలుసుకోవడానికి ఉపయోగిస్తే, మిగతావి వేదం చేత ప్రతిపాదింపబడిన ధర్మాన్ని ఆచరించడానికి సహాయం చేస్తాయి. భారతీయ సాహిత్యం, సంస్కృతి, ధర్మం, తత్త్వశాస్త్రం మరియు విజ్ఞానానికి మూలాధారంగా నిలిచింది ఆర్ష వాఙ్మయం. ఇది భారతీయ సంస్కృతికి మూలాధారం. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి అమూల్య నిధి.

జ్యోతిష శాస్త్ర పరిచయం: షడంగాలలో ఒకటి జ్యోతిష శాస్త్రం. "గ్రహనక్షత్రాల కాంతి ఆధారంగా జీవితం గురించి తెలియజేసే శాస్త్రమే జ్యోతిష శాస్త్రం". షడంగాలలో ఒకటైన జ్యోతిష శాస్త్రం భారతీయ ఆర్ష వాఙ్మయానికి చెందిన ప్రాచీన విజ్ఞాన శాస్త్రం. జ్యోతిషం గ్రహాలు, నక్షత్రాల గమనాన్ని రాశుల ద్వారా గోచారాన్ని (గ్రహగమనం) అధ్యయనం చేసి మానవ జీవితంపై వాటి ప్రభావాన్ని విశ్లేషించే శాస్త్రంగా పరిగణించబడుతుంది. భారతీయ సంస్కృతిలో జ్యోతిషానికి వేదాంగంగా ప్రత్యేక స్థానం ఉంది. వేదకాలంలో యజ్ఞయాగాలు, శుభకార్యాలకు సరైన కాల నిర్ణయం కోసం జ్యోతిషశాస్త్రం ఉపయోగించబడింది.

జ్యోతిష శాస్త్రంలోని ముఖ్య అంశాలు:

- గ్రహాలు (9 – సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని మరియు రాహు–కేతువులు).
- రాశులు (12 – మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం, ఈ రాసులు ఆయా ఆకారాల్లో భాసిస్తుంటాయి).

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

- నక్షత్రాలు (27 – అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేశ, మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి). ఈ 27 నక్షత్ర మండలాలు గ్రహాలు పయనించే మార్గానికి సమీపంలో ఉన్నాయి. ఆ మార్గాన్నే భచక్రం అని పిలుస్తారు. దానిని 360 డిగ్రీలుగా విభజించారు. 30 డిగ్రీలు ఒక రాశి చొప్పున 12 రాశులుగా విభజించారు.
- భావాలు (12)
- దశా విధానాలు
- యోగాలు
- ముహూర్త నిర్ణయం

జ్యోతిష శాస్త్ర ప్రాముఖ్యత:

- వ్యక్తి జీవితానికి మార్గదర్శనం చేస్తుంది.
- శుభ–అశుభ కాల నిర్ణయం చేస్తుంది.
- వివాహ, వ్యాపార, విద్య నిర్ణయాల్లో సహాయకారిగా ఉంటుంది.
- వర్ష అంచనాలతో వ్యవసాయదారులకు అండగా నిలుస్తుంది.
- మానసిక ధైర్యం, స్థైర్యం అందిస్తుంది.
- భారతీయ సంస్కృతిలో ఆచారాలకు ఆధారంగా నిలుస్తుంది.

జ్యోతిష శాస్త్రం భారతీయ జ్ఞాన సంపదలో ఒక అమూల్య నిధి. ఇది ఖగోళ విజ్ఞానం, తత్వశాస్త్రం, మానవ జీవితం – ఈ మూడింటినీ సమన్వయపరిచే శాస్త్రంగా నిలిచింది. గురుపరంపర ద్వారా తరతరాలుగా నిలిచిన ఈ విజ్ఞానం భారతీయ సంస్కృతికి గౌరవ చిహ్నంగా కొనసాగుతోంది. జ్యోతిషం గ్రహాలు, నక్షత్రాలు, రాశుల గమనాలను అధ్యయనం చేసి మానవ జీవితంపై వాటి ప్రభావాన్ని విశ్లేషించే శాస్త్రం. యజ్ఞయాగాలు, శుభకార్యాల కాల నిర్ణయం, వ్యక్తిగత జాతక విశ్లేషణ వంటి అంశాల్లో ఇది ఉపయోగపడుతుంది. జ్యోతిష శాస్త్రం కేవలం ఖగోళ, గ్రహగణిత విజ్ఞానం మాత్రమే కాదు; ఇది ఒక జీవన మార్గదర్శక శాస్త్రం. ఈ శాస్త్రం శుద్ధతతో, సంపూర్ణతతో తరతరాలకు చేరడానికి ప్రధాన కారణం గురుపరంపర.

తారాశశాంకం కథ: తారాశశాంకం కథ, వృత్తాసుర గాథ, మన్మధ సంహారము, వింధ్యాపర్వత గర్వభంగం, అగస్త్యుడు సముద్రమును త్రాగుట, ధ్రువుని గాథ, ఆకాశగంగను శివుడు శిరస్సున ధరించుట, రాసలీల, దక్షశాప కథనం మొదలగు గాథల ద్వారా సంకేతార్థములతో వివిధ శాస్త్ర విషయాలను ఎన్నింటినో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నిక్షిప్తపరిచారు. వాటిని అర్థం చేసుకోవడంలో సంకేతార్థాలను గ్రహించకపోతే అవి సామాన్యంగానో, అసంభవాలుగానో, నీచమైన విషయాలుగానో కనిపిస్తాయి. వాటి అంతరార్థాలను ప్రతీకాత్మకంగా గ్రహించాడంలోనే మన ప్రజ్ఞ వ్యక్తమవుతుంది.

తారాశశాంకం – జ్యోతిషశాస్త్ర ప్రతీకాత్మకత: విష్ణుపురాణం, భాగవత పురాణం, హరివంశం, శ్రీదేవీ భాగవతం, మొదలైన పురాణ కావ్యాలలో తారాశశాంకం కథ కనిపిస్తుంది. దాన్ని ఆధారంగా చేసుకొని తెలుగు సాహిత్యంలో అనేక కావ్యాలు, నాటకాలు కూడా వచ్చాయి. 18 వ శతాబ్దంలో శేషము వేంకటపతి రచించిన "తారా-శశాంకం" ముందుగా నిషేదింపబడి, విజ్ఞుల వాద ప్రతివాదనల అనంతరం, పండితులు మాత్రమే చదువదగిన గ్రంధంగా పరిగనింపబడింది. . ఈ కథ వెనుక ఉన్న భావాన్ని మనం గ్రహిస్తే అపార్థాలకు తావుండదు. వేదాంత పరంగా కూడా మనం ఈ కథను పరిశీలిస్తే బుద్ధి వికసిస్తుంది. భారతీయ సాహిత్యంలో అశ్లీల సాహిత్యంగా, ఒక నీతిలేని వ్యవహారంగా, ఏవగింపు కలిగించే కథగా తారాశశాంకం సామాన్యులచే గుర్తించబడింది. ఖగోళ శాస్త్ర దృష్టితో చూస్తే తార ఒక నక్షత్రం. ఈ నక్షత్రం గురు (బృహస్పతి) గ్రహం పక్కనుండి చంద్ర గ్రహం వైపుగా కదిలింది. ఈ అంశాన్ని సంకేతార్థంలో తారాశశాంక కథగా చెప్పబడింది. దానిని అర్థం చేసుకోలేని వారు ఒక బూతు కావ్యంగా మలిచి ప్రచారం చేసారు. ఆ కథలోని జ్యోతిష శాస్త్ర అంశాలను జ్యోతిష శాస్త్ర దృష్టితో ఒకసారి పరిశీలిద్దాం.

కథ: అత్రి మహర్షి, అనసూయల కుమారుడు చంద్రుడు. దేవతల గురువైన బృహస్పతి శిష్యుడు. బృహస్పతి భార్య తార. తార చంద్రుని మోహిస్తుంది. తారను తన ఇంటికి తీసుకువెళతాడు చంద్రుడు. తన భార్యను తనతో పంపించమని చంద్రుని అడుగుతాడు బృహస్పతి. నిరాకరిస్తాడు చంద్రుడు. తారా చంద్రులకు ఒక పుత్రుడు పుడతాడు, అతడే బుదుడు. బుదుడు తన పుత్రుడే అంటూ బృహస్పతి వస్తాడు, చంద్రుడు కాదు నా పుత్రుడే అంటాడు. వారి తగువు తీర్చడానికి బ్రహ్మ తారనే బుదుడు ఎవరి కుమారుడు అని అడుగుతాడు. చంద్రుని పుత్రుడు అంటుంది. అప్పుడు బ్రహ్మ బుదుని చంద్రునికి, తారను బృహస్పతికి చెందేట్టుగా తీర్పు చెబుతాడు. కొసమెరుపు ఏంటంటే బృహస్పతి తారను సంతోషంగా స్వీకరించడం. దేవతల అక్రమ ప్రవర్తనకు సంబంధించిన ఈ గాథ వలన ఏదైనా ఉపదేశం ఉండాలి. కానీ అలాంటి ఉపదేశం ఏదీ కనిపించదు. ఇక ఆ గాథ వలన ప్రయోజనం ఏమిటీ ? భగవద్భక్తి బోధకమైన భాగవతంలో ఈ కథ ఎందుకుంది అనే ప్రశ్నలు పక్కనపెట్టి జ్యోతిష పరంగా అర్థం చేసుకుందాం. ఆనాటి స్త్రీల స్వేచ్ఛా ప్రియత్వం మనం ఈ కథలో గమనించవచ్చు. చలం కన్నా పురాణ యుగంలోనే ముందే స్త్రీ స్వేచ్ఛా ప్రతిపాదన జరిగింది. స్త్రీవాదులు కోరుకుంటున్న స్త్రీ స్వేచ్ఛ, స్వేచ్ఛా ప్రణయం కూడా కనిపిస్తాయి. అంటే స్త్రీవాదపు బీజాలు ఆనాడే ఉన్నాయని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అర్థం చేసుకోవచ్చు. స్త్రీవాద దృష్టితో కూడా మనం ఈ కథను అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ జ్యోతిష శాస్త్ర విషయంగా పరిశీలిస్తున్నాం కాబట్టి ఆ కోణం లోనే చూద్దాం.

ప్రతీకాత్మకత: బృహస్పతి, చంద్రుడు, బుధుడు గ్రహాలు. ఈ మూడింటి మధ్య కథ నడిచింది. అంటే ఆయా గ్రహాల అధిష్టాన దేవతలమధ్య కథ నడిచింది అనుకుంటే, గురువైన బృహస్పతి మేధావి వర్గానికి ప్రతీక. అనగా బృహస్పతి ప్రభావము అధికముగా గల వ్యక్తులు మేధావులవుతారు. ఈ మేధావి వర్గానికి తాము చేస్తున్న పనిపట్ల నిబద్ధత ఉండటం వల్ల, తాము ప్రత్యేకంగా పనిచేస్తున్న ఒక్క విషయంపట్ల అధికంగా ఏకాగ్రత కలిగి ఉంటారు. ఒకే విషయం గురించి అధికంగా ఆలోచించడం వల్ల, ఇతర విషయాలను పట్టించుకోరు, ఏమరుపాటుగా ఉంటారు. కొన్ని సందర్భాల్లో తమనుతామే మరిచిపోతుంటారు. తమ భార్యా పిల్లల పట్లకూడా శ్రద్ధ చూపారు. అందుకే "పండిత పుత్రా పరమ శుంఠా" అనే నానుడి స్థిరపడింది. "విద్యా తురాణామ్ న సుఖం, న నిద్రా" అన్నట్టుగా ఉంటాడు మహా మేధావి. గురుగ్రహ ప్రభావజనితులు ఈ విధమైన మనస్తత్వంతోనే ఉంటారు. గురువైన బృహస్పతి తన భార్య సుఖం పట్టించుకోలేదు. అందుకే ఆమె తన సుఖాన్ని తానూ చూసుకుంది. చంద్రునితో వెళ్ళిపోయింది. చంద్రుడు శీఘ్రగమనము గలవాడు. కళల హెచ్చుతగ్గులు సహజంగా కలిగినవాడు. భూమికి దగ్గరగా ఉండటం వలన తనకున్న ఆకర్షణ శక్తి చేత ద్రవ పదార్థాలను ఆకర్షిస్తూ ఉంటాడు. చంద్రుడు భూమికి దగ్గరగా వచ్చే పౌర్ణమి, అమావాస్య మొదలైన రోజుల్లో రక్తప్రసరణ వేగంలో హెచ్చుతగ్గులు వస్తుంటాయి. ఆ వేగం ప్రభావం మనసుపై పడుతుంది. కాబట్టి చంద్రుని ప్రభావం కలిగినవారు చంచల మనస్కులుగా ఉంటారు. చంద్రుడు మనః కారకుడు అని జ్యోతిష శాస్త్రం చెబుతుంది. అలాంటి చంచల మనస్కులకు ప్రతీక ఈ కథలోని చంద్రుడు.

చంద్రుడు గురువుగారి వద్దకు విద్య నేర్వడం కోసం వచ్చాడు. లక్ష్యంనందు ఏకాగ్రత లేకపోవడంచే, స్త్రీ ఆకర్షణకు లోనయ్యాడు, అదీ తల్లిలాంటి గురు భార్యపట్ల. అందుకే "కామా తురాణాం నభయం, నలజ్జా" అంటారు. చద్రుడు వచ్చిన పని వేరు, చేసిన పని వేరు. గురువుకు భయపడలేదు, లోకానికీ వేరవలేదు. అక్రమ సంబంధం పంచమహాపాతకాలలో ఒకటనే ఆలోచన కూడా రాలేదు. ఈ ప్రవర్తన చంచల మనస్కునకు తార్కాణం. చంద్ర ప్రభావ జనితుల ప్రవర్తన ఇలాగే ఉంటుంది. తారా చంద్రుల కుమారుడైన బుధునికి లౌక్యం ఎక్కువ. బుధునిపై చంద్రునికి ప్రేమ ఉంది కానీ, బుధునికి చంద్రుని పట్ల ప్రేమలేదు. అనగా బుధునికి చంద్రుడు శత్రువు. చంద్రునకు బుధుడు మిత్రుడు. అక్రమ సంతానం సమాజంలో వేలెత్తి చూపబడుతుంది. ఆ అవమానానికి కారణమైన చంద్రుని పట్ల బుధుడు ద్వేషం పెంచుకున్నాడు. అలాంటివారు లోకులను ఆశ్రయిస్తారు, అనుసరిస్తారు, అనుకరిస్తారు. వారికి స్వతంత్ర్య బుద్ధి ఉండదు. ఇలా లోకులతో తిరగడం వలన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లొక్యం అలవడింది. ఎవరితో ఎలా మాట్లాడాలో తెలుస్తుంది. ఈ క్రమంలో అతడు శుభులతో కలిస్తే శుభుడు, పాపులతో కలిస్తే పాపి అని జ్యోతిష పరిభాష. బుధుడి ప్రభావం ఉన్నవాళ్ళకు ఎవరితో ఎలా మాట్లాడాలో తెలుస్తుంది. పాండిత్యం కన్నా సంపాదన పట్ల ఆసక్తి కలిగి ఉంటారు. చక్కగా మాట్లాడి అందరినీ వశం చేసుకుంటారు, తమ పనులు నెరవేర్చుకుంటారు. ఇతరుల శక్తినే తమ శక్తిగా వాడుకుంటారు. బుధుని ప్రభావం వలన జన్మించిన వారు ఇలాంటి లక్షణాలను కలిగిఉంటారు.

ఈ విధంగా గ్రహ ప్రభావ జనితుల ప్రవర్తనా పద్ధతులకు అనుగుణంగా ఈ కథలోని గురు, చంద్ర, బుధుల ప్రవర్తన ఉంది. విశేషించి చంద్రుడు చాటుగా గురు భార్యను తీసుకువెళ్ళాడు కాబట్టి ఆకర్షనీయుడు. అటు తరువాత రాక్షసుల సహకారం తీసుకోవడం, అంటే శారీరకంగా బలహీనుడు. చంద్ర ప్రభావంతో జన్మించినవారు ఊబశరీరంతో అందంగా, నిండుగా కనిపించినా, వారికి శారీరక శక్తి అధికంగా ఉండదు. మనః చాంచల్యం గలవారికి ఇతరుల తోడు అవసరం. తోడులేని సమయంలో వారి ప్రవర్తన కార్యదీక్ష కలిగి ఉండదు. కావున చంద్రునికి తోడు లేనిచో చంద్ర ప్రభావం చెడ్డ పనులనే చేయిస్తుంది. లక్ష్యము నందు ఏకాగ్రతను ఇవ్వదు.

ఈ విధంగా తారా శశాంక గాథ గ్రహముల వ్యక్తిగత ప్రభావములను వ్యక్తీకరిస్తూ కథా రూపంలో గ్రహ స్వభావాలు మనస్సుకు పట్టునట్లుగా చేస్తుందని మనం గ్రహించాలి.

ముగింపు: జ్యోతిష శాస్త్రం వ్యక్తిగత జీవిత మార్గదర్శనం, సామాజిక నియమాలు, ప్రకృతి పరిణామాలు మరియు ఆధ్యాత్మిక జ్ఞానానికి మార్గాన్ని చూపిస్తుంది. గురుపరంపర ద్వారా లభించే ప్రత్యక్ష బోధన, అనుభవం, నైతిక విలువలతో జ్యోతిష శాస్త్రం నిజమైన పరిపూర్ణతను పొందింది. ఈ శాస్త్రం భారతీయ జ్ఞాన సంపదను నిలుపుతూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. సాహిత్యంలోని కొరుకుడు పడని వివిధాంశాలను జ్యోతిష శాస్త్ర దృష్టితో, ప్రతీకాత్మకంగా పరిశీలిస్తే అనేక కొత్తవిషయాలు వెలుగులోకి వస్తాయి.

ఆధార గ్రంథాలు:

1. ఆర్ష విజ్ఞాన సర్వస్వం (మొదటి సంపుటము) – తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2. ఆర్ష విజ్ఞాన సర్వస్వం (రెండవ సంపుటము) – తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
3. జ్యోతిష పరిచయం – డా. సి.వి.బి. సుబ్రహ్మణ్యం.
4. జ్యోతిష్య సర్వార్థ చంద్రిక (ప్రథమ స్కంధము) – డా. పండిట్ మల్లాది మణి.
5. అంతర్జాలము.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శుకబ్రహ్మ కైవల్యం : సాంఖ్య దర్శనం

సంపత్ కుమార్ బానోజి,
పరిశోధకులు, తెలుగు శాఖ,
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

వ్యాససంగ్రహం

భాగవతాన్ని అమృతఫలంగా జగత్తుకు ప్రసాదించిన శుకమహర్షి దివ్యచరిత్ర భారత, భాగవత, దేవీభాగవతాలలో కనిపిస్తుంది. వీటిని క్రోడీకరించి 1953లో వకుళాభరణ పరదేశి "శుకబ్రహ్మ కైవల్యం" అనే గ్రంథాన్ని రూపొందించారు. ఈ గ్రంథం కేవలం శుకమహాఋషి చరిత్ర మాత్రమే కాక యోగ, వేదాంత, సాంఖ్య దర్శనాల సమాహారం. గ్రంథ అవతారికలో "ఇందు సాంఖ్యతత్త్వపంచీకరణమును నతి విపులముగా విమర్శింపబడియున్నది" అనే ప్రతిపాదన ఈ వ్యాసానికి ఆలంబన. "శుకబ్రహ్మ కైవల్యం: సాంఖ్యదర్శనం" అనే శీర్షికను సమర్థిస్తూ, శుకమహర్షి జీవితాన్ని ఆయన కైవల్యప్రాప్తిని సాంఖ్య దర్శన సూత్రలతో విశ్లేషించడం ఈ పరిశోధన ముఖ్యోద్దేశం. పరిశోధనకు వకుళాభరణ పరదేశి రచించిన

"శుకబ్రహ్మ కైవల్యం" ప్రథమ ఆకారం కాగా, వ్యాసభాగవతం, దేవీభాగవతం, వ్యాసభారతాలలోని శుకమహర్షి వృత్తాంతాలు, ఈశ్వరకృష్ణ విరచిత సాంఖ్యకారికలు, సాంఖ్యదర్శనానికి సంబంధించిన ఇతర ప్రామాణిక గ్రంథాలు ద్వితీయ ఆకారాలు. సాంఖ్య దర్శనంలోని పంచవింశతి తత్త్వాలు, పురుష ప్రకృతి వివరణను తెలియజేస్తూ, శుకమహర్షి సమదృష్టి, వైరాగ్యాలు (అప్సరసల ఘట్టము, జనకరాజ పరీక్ష, శుకరంభా సంవాదము) సాంఖ్య సూత్రములకు ఏ విధంగా ప్రతిబింబాలో విశ్లేషణాత్మకంగా పరిశోధించి తెలియజేశాను. ఇందులో దుఃఖత్రయ నివారణ, కైవల్యం అనే సాంఖ్యకారికల సాంను శుకమహర్షి కైవల్య ప్రాప్తితో ఏ విధంగా ముడిపడి ఉన్నదో అని పరిశీలించాను. వ్యాస రచన ప్రణాళికలో పరిశోధనాంశ పరిచయం, సాంఖ్య దర్శన విశ్లేషణ, "శుకబ్రహ్మ కైవల్యం" గ్రంథంతో సాంఖ్యదర్శన సమన్వయం, గ్రంథనామ సార్థకత నిర్ధారణ అనేవి ప్రధానాంశాలు. ఈ పరిశోధన "శుకబ్రహ్మ కైవల్యం" గ్రంథంలోని సాంఖ్య దర్శనానికి మాత్రమే పరిమితమైనది. శుకమహర్షి జీవితం సాంఖ్యదర్శనం బోధించు వైకల్పిక దేహాత్మభ్రమ నివృత్తికి, కైవల్య ప్రాప్తికి నిదర్శనమని, శుకబ్రహ్మ కైవల్యం అను గ్రంథనామం సాంఖ్య సిద్ధాంతపరంగా సార్థకమని ఈ పరిశోధనలో నిరూపించాను. భవిష్యత్తులో ఈ గ్రంథంలోని యోగ, వేదాంత దర్శనాలు, ఉపనిషత్ రహస్యాలు ఇతర పరిశోధనలకు మార్గదర్శకాలు కాగలవు.

Keywords/కీలకపదాలు

శుకమహర్షి, కైవల్యం, వకుళాభరణ పరదేశి, శుకబ్రహ్మ కైవల్యం, సాంఖ్యదర్శనం, తత్త్వవివేచన, వైరాగ్యం, మోక్షం, పురుష ప్రకృతులు, పంచవింశతి తత్త్వాలు.

1. ప్రస్తావన

నిగమకల్పతరోర్గళితం ఫలం శుకముఖాదమృతద్రవ సంయుతమ్ ।
పిబత భాగవతం రసమాలయం ముహురహో రసికా భువి భావుకాः ॥ **(వ్యాస భాగవతం, ప్రథమ,1-3)**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దీనిని బట్టి వేదములనబడే కల్పవృక్షానికి పండిన ఫలం భాగవతం అని అర్థమవుతుంది. శుకమహర్షి ముఖారవిందం నుండి జాలువారడం చేత పరమానందదాయకమైన అమృతఫలంగా భాగవతం జగత్ ప్రసిద్ధమైనదని తెలుస్తుంది.

తస్య పుత్రో మహాయోగీ సమదృఙ్నిర్విక్షకః ।
ఏకాంతమతిరున్నిద్రో గూఢో మూఢ ఇవేయతే ॥ (వ్యాస భాగవతం, ప్రథమ,4-4)

వేదవ్యాసుని కుమారుడైన శ్రీశుకుడు గొప్ప యోగీశ్వరుడు, సమదృష్టి కలవాడు, అంతటా పరబ్రహ్మను దర్శించువాడు, నిర్వికల్పుడు. ఎలాంటి వికారాలు లేనివాడు. ఒకే బ్రహ్మమునందు బుద్ధిగలవాడు, భేదరహితుడు, మాయ నుండి మేల్కొన్నవాడు అందువల్ల సామాన్యులకు ఇతడు మూఢునివలె, అజ్ఞాని వలె కనిపిస్తాడు.ఈ రెండు శ్లోకాలు శుకమహర్షి ఔన్నత్యాన్ని ప్రద్యోతనం చేస్తాయి. ఇంతటి మహనీయుని దివ్యచరిత్ర వ్యాసభారతంలోని శాంతి పర్వాంతర్గతమైన మోక్షధర్మపర్వంలో, వ్యాస కృత దేవీభాగవతాంతార్గత ప్రథమస్కంధంలో ప్రధానంగా కనిపించగా, వ్యాసభాగవతంలోని ప్రథమ, ద్వాదశ స్కంధాలలో ప్రాసంగికంగా కనిపిస్తుంది. వీటన్నింటినీ క్రోడీకరించి, 1953 లో పరతత్త్వ విద్యారహస్యవేదియైనా వకుళాభరణ పరదేశి, బ్రహ్మవిద్యాదర్పణంగా శుకబ్రహ్మ కైవల్యం అనే గ్రంథాన్ని ప్రకటించారు. ఈ వచన కావ్య నిర్మాణాన్ని గమనించినట్లయితే ఇది శ్రీశుకమహాఋషి చరిత్రమే గాక యోగ, వేదాంత, సాంఖ్య దర్శనాల సమాహారమని తెలుస్తుంది. ఉత్తరాదిన బహుళ ప్రచారంలో ఉన్న రంభాశుక సంవాదాన్ని కూడా కృతికర్త ఈ గ్రంథంలో కూర్చడం విశేషం. ఈ గ్రంథాన్ని ప్రకటించిన వెస్టు వార్డు అండు కంపెని వారు 'ఇందు సాంఖ్యతత్త్వపంచీకరణమును నతి విపులముగా విమర్శింపబడియున్నది' అని అవతారికలో తెలిపారు. ఈ ప్రతిపాదనను ఆలంబనగా చేసుకుని "శుకబ్రహ్మ కైవల్యం : సాంఖ్యదర్శనం" అనే ఈ వ్యాసాన్ని కూర్చదలచాను.

2. సాంఖ్య దర్శనం

సాంఖ్యదర్శనమేతావత్ పరిసంఖ్యానుదర్శనమ్ ।
సాంఖ్యాః ప్రకుర్వతే చైవ ప్రకృతిం చ ప్రచక్షతే ॥
తత్త్వాని చ చతుర్వింశత్ పరిసంఖ్యాయ తత్త్వతః ।
సాంఖ్యా సహ ప్రకృత్యా తు నిస్తత్త్వః పంచవింశకః ॥ (వ్యాసభారతం, శాంతి, 307, 42, 43)

సాంఖ్యశాస్త్ర విద్వాంసుల తత్త్వాలను లెక్కిస్తూ ప్రకృతినే జగత్తుకు కారణంగా చెబుతారు. అందువల్ల ఈ దర్శనాన్ని సాంఖ్యదర్శనం అని అంటారు. వీరు పురుష ప్రకృతులతో కలిపి లెక్కించి, పురుషుని జడత్వాని కంటే భిన్నమైన ఇరవై అయిదవతత్త్వంగా గుర్తించారు.

పంచవింశతి తత్త్వాలు :

పంచవింశతికం జ్ఞానం తేషాం జ్ఞానమితి స్మృతమ్ ।
మూలప్రకృతిరవ్యక్తమ్ అవ్యక్తాజ్జాయతే మహాన్ ॥
మహతో భూదహంకారః తస్మాత్ తన్మాత్రపంచకమ్ ।
ఇంద్రియాణి దశైకం చ తన్మాత్రేభ్యో భవంత్యుత ॥
తేజ్యో భూతాని పంచభ్యః శరీరం వై ప్రవర్తతే।
ఇతి క్షేత్రస్య సంక్షేపః చతుర్వింశతిరిష్యతే ॥
పంచవింశతిరిత్యాహుః పురుషేణేహ సంఖ్యయా ॥ (వ్యాసభారతం, అనుశాసన, 145, 3-5)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పంచవింశతి తత్త్వాలకు సంబంధించిన విజ్ఞానమే సాంఖ్య విద్వాంసుల చేత జ్ఞానంగా పేర్కొనబడింది. అవి : అ వ్యక్తమైన మూల ప్రకృతి. దాని నుండి జనించిన మహత్తు. దాని నుండి అహం కారం. దాని నుండి శబ్దం, స్పర్శ, రూప ం, రసం, గంధం అనే పంచతన్మాత్రలు, వాటి నుండి వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ అనే కర్మేంద్రియాలు, శ్రో త్రము, చర్మము, చక్షుస్సు, జిహ్వా, నాసిక అనే జ్ఞానేంద్రియాలు, వీటికి తోడు మనసు, వెరసి ఏకాదశ ఇంద్రియాలు. ఆ తన్మాత్రల నుండే ఆకాశం, వాయువు, అగ్ని, జలం, భూమి అనే పంచభూతాలు ఉద్భవించాయి. ఈ చతుర్వింశతి త త్త్వాలు అచేతనాలు కాగా వాటికి చేతనత్వం ఇచ్చేవాడు పురుషుడు. ఈ పురుషునితో కలిపి చతుర్వింశతి తత్త్వాలు పంచ వింశతి తత్త్వాలయ్యాయి.

3. శుకబ్రహ్మ కైవల్యం - సాంఖ్యదర్శనం :

శ్రీకృష్ణుడు ఉద్ధవునకు సాంఖ్య స్వరూప స్వభావాలను తెలియజేస్తూ

అథ తే సంప్రవక్ష్యామి సాంఖ్యం పూర్వైర్వినిశ్చితమ్ ।
యద్విజ్ఞాయ పుమాన్ సద్యో జహ్యాద్వైకల్పికం భ్రమమ్ ॥ (వ్యాసభాగవతం,ఏకాదశ, 24-1)

సాంఖ్యాన్ని అవగాహన చేసుకున్న జీవుడు వైకల్పికమైన దేహాత్మభ్రమను అనగా 'నేను-అతడు' అనే భేదబుద్ధిని వెంటనే విడనాడి, ఈ లోకంలో పరబ్రహ్మ తప్ప శాశ్వతమైనది ఏదీ లేదని తెలుసుకుంటాడని అంటాడు. శ్రీశుకుని జీవితం పైన చెప్పిన అంశానికి ప్రతిబింబం. వ్యాస భాగవతాంతర్గత ప్రథమ స్కంధం, చతుర్థాధ్యాయం ఇందుకు ప్రమాణం.

దృష్ట్వాం నుయాంతమృషి మాత్మజమప్యనగ్నమ్ దేవ్యో హ్రియా పరిదధుర్న సుతస్య చిత్రమ్।
తద్వీక్ష్య పృచ్ఛతి మునౌ జగదుస్తవాస్తి స్త్రీపుంభిదా న తు సుతస్య వివిక్తదృష్టేః ॥
(వ్యాసభాగవతం, ప్రథమ, 5)

ఒకానొకప్పుడు వ్యాసుడు నగ్నంగా వెళుతున్న తన కుమారుని వెంట వేగంగా వెళుతుంటాడు. ఆ సమయంలో దారిలోగ ల నదీజలాలలో అప్సరసలు స్నానం చేస్తుంటారు. వారు శుకునిచూసి వస్త్రాలను ధరింపక మిన్నకుంటారు. కానీ వేదవా ్యసుని చూసినంతనే వారు సిగ్గుతో వస్త్రాలను ధరిస్తారు. అప్పుడు వ్యాసర్షి ఆశ్చర్యపడి మీరు ఇలా చేయడానికి కారణమే మిటి? అని అనగా "మహర్షి! మీ దృష్టిలో ఇంకా స్త్రీపురుష భేదభావం ఉంది. అనగా ద్వైత బుద్ధి పోలేదు. కానీ మీ కు మారుని దృష్టిలో 'సర్వం బ్రహ్మమయమే!' ఆ మహానుభావుడు చరాచర ప్రాణులన్నింటిలో పరబ్రహ్మమునే దర్శిస్తాడు" అ ని అంటారు. జ్ఞానవైరాగ్యాలను బోధించే జనకరాజర్షి వద్దకు శుకమహర్షి సందేహనివృత్తికై వెళ్ళినప్పుడు ఆ రాజర్షి ఈ మహర్షిని పరీక్షించిన సందర్భం 'చంద్రబింబం వంటి ముఖముగల దేవతాస్త్రీలకంటెను మిగులు సుందరవతులుగా నుం డు వేశ్యామణులను రావించెను. ఆ వేశ్యలు మిక్కిలి వినోదముగా ఆడుచుబహుచమత్కారముతో కనుఱెప్పలల్లార్చి సైగలు సేయుచు చిరునవ్వునవ్వుచు గళకంపముచేయుచు అతివిచిత్రముగా శృంగారముగా భ్రూవిక్షేపితముజేసి మోహము పుట్టి నట్లు అభినయించుచు దేవగంధర్వగానమునకు సమానముగా సరససంగీతపదములు శ్రవణానందముగా పాడుచు తం బూరుమీటుచు వీణాగానము జేయుచుండిరి. ఆ సమయంబున శుకులవారు వారి సౌందర్యమును శృంగారచేష్టలను కొ ంచమైనను లక్ష్యపెట్టిచూడక దీర్ఘవైరాగ్యముతో నుండుటంజూచి, రాజేంద్రుడు సంతోషించి తన పురోహితునిం బిలిచి ఆ శుకమహాఋషికి పంచభక్ష్యపరమాన్నంబులతోడ షడ్రసోపేతం బగు సరసాన్నమునును బెట్టించగా, ఆశకుండా పదార్థ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ములందు రుచులు గోరకుండుటను పురోహితుని వలన దెలుసుకుని రాజేంద్రుడు అతని ధృడవైరాగ్యమునకు కడు విస్మయం బంది.....'(శుకబ్రహ్మ కైవల్యము, పుట 78) దీనిని బట్టి శుకమహర్షి అరిషడ్వర్గాలలో కీలకమైన కామాన్ని తన సమదృష్టితో జయించాడని, ధృడవైరాగ్యంతో, శమదమాలతో రుచిని లెక్కచేయలేదని తెలుస్తుంది. ఈ రెండు అంశాలు, శుకరంభా సంవాదం అనేవి వైకల్పికమైన దేహాత్మభ్రమను శుకమహర్షి జయించాడనడానికి ప్రబలసాక్ష్యాలు.

సృష్టి విషయం, శరీరోత్పత్తి, ప్రకృతి రహస్యం, పురుష స్వరూపం, మోక్షం, తత్సిద్ధి, ఈశ్వరప్రశంస తో కూడిన సాంఖ్య దర్శన విశేషాలను ఈ గ్రంథంలో సులభ సుందరంగా విశ్లేషిస్తూ సూక్ష్మ, స్థూల శరీర వివరాన్ని, పంచవింశతి తత్వాలను విస్తారంగా తెలియజేశారు.

4. గ్రంథ నామ సార్థకత - సాంఖ్యదర్శనం :

వ్యాసర్షి తన కుమారునికి శుకుడు అనే పేరు పెట్టాడు. వేదుల సూర్యనారాయణ శాస్త్రి శుక శబ్దానికి అంతరార్థం చెబుతూ యోగ్యమైన బ్రహ్మత్వసిద్ధి గలవాడు, దుఃఖలను కూడా బ్రహ్మముగా చూడగలవాడు అని అంటారు. అందువల్ల శ్రీశుకుని శుకబ్రహ్మ అనడం సబబుగా ఉంటుంది. ఇంతటి బ్రహ్మత్వసిద్ధి కలిగిన శుకమహర్షి పరమపదాన్ని పొందారు. ఈ విషయాన్ని సాంఖ్య దర్శన దృష్టితో వీక్షించి కైవల్యం అనే పదాన్ని ప్రయోగించారు.

సాంఖ్యకారికలలో కైవల్యం (సా.కా. 19), కైవల్యార్థం (సా.కా. 17), కైవల్యమాప్నోతి (సా.కా. 68), పురుషస్య విమోక్షార్థం (సా.కా. 58) అంటూ కైవల్యం అనే పదాన్ని విరివిగా ప్రయోగించారు.

దుఃఖ త్రయాభిఘాతాత్ జిజ్ఞాసా తదభిఘాతకే హేతౌ। (సా.కా. 1)

దుఃఖత్రయ నివారణ విచారణయే కర్తవ్యం! అంటూ సాంఖ్యకారికలు ప్రారంభమవుతాయి.

ప్రాప్తేశరీరభేదే చరితార్థత్వాత్ ప్రధానవినివృత్తౌ ।
ఏకాంతికమాత్యంతికముభయం కైవల్యమాప్నోతి ।। (సా.కా. 68)

శరీర భేదప్రాప్తి నొంది ప్రకృతి నివృత్తికాగా, ఏకాంతికము, అత్యంతికము అయిన కైవల్యాన్ని పురుషుడు పొందుతాడని సాంఖ్యకారికలు ముగుస్తాయి.

ఈ విధంగా సాంఖ్యకారికల సారాన్ని గమనిస్తే శుకబ్రహ్మ సాంఖ్యపథాన్ని అవలంబించి కైవల్యాన్ని పొందాడని తెలుస్తుంది. అందువల్ల శుకబ్రహ్మ కైవల్యం అనే గ్రంథనామం సార్థకమవుతుంది.

5. ఉపసంహారం

- శుకమహర్షి ఔన్నత్యం, ఆయన నిర్వికల్ప దృష్టి, సమదృష్టి భాగవత శ్లోకాల ద్వారా స్పష్టమయ్యాయి.
- వ్యాసభారతం, దేవీభాగవతం, వ్యాసభాగవతం వంటి గ్రంథాలలో శుకుని దివ్యచరిత్ర ప్రాముఖ్యం వివరించబడింది.
- వకుళాభరణ పరదేశి రచించిన 'శుకబ్రహ్మ కైవల్యం' గ్రంథం శుకమహర్షి చరిత్రను, యోగ, వేదాంత, సాంఖ్య దర్శనాల సారాంశాన్ని ఒకచోట చేర్చారు.
- సాంఖ్య దర్శనం ప్రకారం పంచవింశతి తత్వాలు, ప్రకృతి, పురుషుల సంబంధం వివరించబడ్డాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

2277 - 7881

- సాంఖ్య తత్త్వాలకు శుకమహర్షి జీవితం ప్రత్యక్ష నిదర్శనం. ఆయన స్త్రీపురుష భేదాలు, అరిషడ్వర్గాలపై సాధించిన విజయం, దృఢవైరాగ్యం ఈ అంశాన్ని బలోపేతం చేస్తాయి.
- సాంఖ్య కారికలు దుఃఖత్రయ నివారణ, కైవల్య ప్రాప్తి మార్గాలను బోధిస్తాయి. శుకమహర్షి ఈ సాంఖ్యపథాన్ని అనుసరించి కైవల్యాన్ని పొందారు. ఈ అంశాలు 'శుకబ్రహ్మ కైవల్యం' అనే గ్రంథనామానికి సార్థకత చేకూర్చాయి.

6. ఉపయుక్త గ్రంథసూచి

1. అవధానులు, రేమెళ్ళ, షడ్దర్శనములు, శ్రీవేదభారతి, హైదరాబాద్, 2021.
2. అనుభవానంద స్వాముల వారు, సర్వ సిద్ధాంత సౌరభము (దర్శన ఖండము, ప్రథమ భాగము), శ్రీ అనుభవానంద గ్రంథమాల, భీముని పట్టణము, బాపట్ల, 1954.
3. కృష్ణమాచార్యులు, ఎం, శ్రీమద్భాగవత మహాపురాణము, గీతాప్రెస్, గోరఖ్ పూర్, 2013.
4. పరదేశి, వకుళాభరణ, శుకబ్రహ్మ కైవల్యం, వెస్టు వార్డు అండు కంపెనీ, చాకలపేట, మదరాసు, 1953.
5. రామకృష్ణమూర్తి, తిప్పాభట్ల, శ్రీమహాభారతము, గీతాప్రెస్, గోరఖ్ పూర్, 2021.
6. విశ్వనాథ శర్మ, దోర్బల, శ్రీమద్భాగవత మహాపురాణ సంహిత (శ్రీధరీయ భావార్థ దీపికా వ్యాఖ్య), శ్రీగురు మదనానందసరస్వతీ పీఠము, రాంపురం, తొగుట.
7. శ్రీమద్వేదవ్యాసమహర్షి ప్రణీతం, శ్రీమద్దేవీ భాగవత మహాపురాణమ్ (మూలమాత్రమ్), గీతాప్రెస్, గోరఖ్ పూర్, 2015
8. సూర్యనారాయణ శర్మ, వేదుల, అంతరార్థ భాగవతం, గంగాధర పబ్లికేషన్స్, విజయవాడ, 2017.
9. రాకేశ్ శాస్త్రి, ఈశ్వరవిరచిత సాంఖ్యకారిక, సంస్కృత గ్రంథాగారం, ఢిల్లీ, 1998.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రత్నావళీ పరిణయం – వేంకటరాయ కవి కవితా వైశిష్ట్యం

డా. కె. రమేశ్
సీనియర్ ఫెలో
ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, నెల్లూరు

ప్రాచీన కాలం నుండి వెల్లివిరుస్తున్నటువంటి తెలుగు సాహిత్యంలో ఇతిహాస రచనలే కాకుండా మధ్యయుగకాలంలో ప్ర బంధాలున్నాయి. వాటిలో ధూర్జటి వేంకటరాయకవి రచించిన రత్నావళీ పరిణయం ఒకటి. ఈ ప్రబంధం పరిష్కరించబ డలేదు. ఇలా ఎన్నో గ్రంథాలు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారాలలో తాళపత్ర, కాగితపు ప్రాతప్రతుల రూపంలో ఉన్నా యి. వీటిని పరిష్కరించి ముద్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగానే ఈ రత్నావళీ పరిణయ ప్రం ధాన్ని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ప్రచురించింది.

ధూర్జటి వేంకటరాయకవి పరిచయం:

ఇతడు ధూర్జటి లింగరాజకవి తనయుడు. కుమార ధూర్జటి మనుమడు. ధూర్జటి వంశ పయఃపారావార చం్ర దుడ" నని చెప్పుకొన్నాడు. ఈ కవి ధూర్జటి మహాకవి వంశంలోని ప్రాచీన కవులలో చివరివాడుగ కనబడుతున్నాడు. "ర త్నావళీ పరిణయం" అనే నాలుగాశ్వాసాల శృంగార కావ్యాన్ని రచించాడు. తెనుగు భాషలో "మహాకవి సత్కవి ప్రజము మెచ్చునట్లుగ" "అమరంబంతయు పద్యకావ్యముగ సాహితీ కౌశలక్రమ మొప్పగ "రమణీయంబుగ," "భళీయని ప్రఖ్యాతి బొందునట్లు" దృఢభక్తితో శ్రీరామాంకితంగా ప్రాశాడట. ఇవికాక బాల్యంలోనే శతకాలు, దండకాలు, రచించి రాజులచే త కనకాభిశేకాలు పొంది ప్రసిద్ధి చెందినట్లు చెప్పుకున్నాడు. అయితే 'రత్నావళీ పరిణయం' తప్ప తక్కినవన్ని నామ మా్ర తా వశిష్టాలే. రత్నావళి కావ్యంలో కృతిపతి చెప్పిన పలుకులే ఇందుకు సాక్ష్యం. రత్నావళీ పరిణయాన్ని మృదువాక్యనిరూ ఢితో ప్రాయమని కృతిపతి కోరినట్లు తన కవిత్వాన్ని గురించి పరోక్షంగా చెప్పుకున్నాడు. సంస్కృతాంధ్ర భాషలలో నవీనా మృతం వంటి కవితాధార, కథావిధాన ఘటనా సామర్థ్యం వాక్య మాధుర్యం సుందరకవనం తనకు గలవని సూచించాడ ు. తన కవిత్వ ప్రతిభ కాశీశుని కటాక్షం, శ్రీకాళహస్తీశుని కృపావిశేషలబ్ధమని తన విశ్వాసాన్ని ప్రకటించాడు. రత్నావళీ పరిణయంలో ఆశ్వాసాంతగద్యలలో తనకు శ్రీమత్కాళహస్తి పురాధ్యక్షుని యక్షయకటాక్షవీక్ష సమాలబ్ధమై సంస్కృతాంధ్రో భయ భాషా చతుర్విధ కవితావిధాన మబ్బినదని చెప్పుకున్నాడు. ద్వితీయ, తృతీయ, చతుర్థాశ్వాసాల గద్యలలో కవితా వ ధానమని పేర్కొనడం చేత ఈ కవి అవధానాలు కూడా చేసేవాడేమోననే ఊహ కలుగుతోంది. శ్రీకాళహస్తీశునితో బాటు కాశీశుని కూడా స్మరించడం చేత ఇతనికి గల ప్రగాఢ శివభక్తి విదితమవుతోంది. ఇతడు తన వంశీయుల కవితావైశిష్ ్ట్యాన్ని గురించి చాలా గొప్పగా చెప్పుకున్నాడు.

వేంకటరాయ కవి – కవిత్వము : వేంకటరాయ కవి తన రత్నావళీ పరిణయ కావ్యంలో తన కవిత్వాన్ని గురించి కొన్ని అభిప్రాయాలు ప్రకటించాడు. కృతిపతి తన కంకితమీయమని అడిగినప్పుడు

మ. ననుగౌరీశ కటాక్ష లబ్ధ విలసన్మందార మాకందబృం
దనవీనామృత సంస్కృతాంధ్ర కవితాధారాసుధాంబోధిసం
జనితా మేయకథానిధాన ఘటనాంచద్వాక్య మాధుర్యగుం
భనునంభోరుహ మిత్రకాంతి నిధిపిల్వంబంచిపల్కెన్ దయన్ 1-21

ఉ. కావున నీవు హర్షమొసగన్ మృదవాక్య నిరూఢి తోడర
రత్నావళి కన్యకా పరిణయంబు ప్రియంబున మారుకాంకితం
బైవెకయెన్ ఘటింపుమని కాయ భూషణవస్త్ర ముఖ్య సం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భావనజేయ గైకొనుచు మాటికి నెమ్మది వేట్క మీరగన్ 1-25

గీ. వినుతి గావింతుమామక విశదవాక్య
కలశపాదోదిజనితరంగత్తరంగ
ఘుంఘుమారాము చేతనిర్ఘోషణాతి
నిబిడ పేశల సాహితీ నిపుణఫణితి 1-13

"మృదువాక్య నిరూఢితోడ రత్నావళీ పరిణయంబు ఘటింపు" మనినట్లు. "నిబిడపేశల సాహితీ, నిపుణఫణితి'తో వర్ణిస్తా నని పలురకాలుగ తన కవిత్వమెలా ఉంటుందో వర్ణించాడు. వీటిని బట్టి కవిత్వం మృదువుగా ఉండాలన్నది అతని ఆశ యం అని తెలుస్తోంది. ఈ మాటలు ఇతని శైలిని ఉద్దేశించి చెప్పినట్లు కనబడుతోంది. మధుర శబ్దాన్ని ఎక్కువగా వాడ డం చూస్తాము. కవిత్వము శైలి విషయాలలోనే కాకుండ యీ పదాన్ని కథార్థాలలో కూడ ఎక్కువగా ప్రయోగిస్తాడు. కా శీనగరంలోని వారాంగన చేసిన శివస్మరణ కూడా 'మధుర పద్ధతిని'చేసిందని చెప్పాడు. ఇలాగే ద్వితీయాశ్వాసంలో షణ్ము ఖుడు కుంభసంభవుని కథలో వ్యాఖ్యానించిన విధానం గురించి ఈ కింది విధంగా వర్ణించాడు

గీ. అవధరింపుము కుంభసంభవమునీంద్ర
చంద్రుగనుగొని యీరీతిషణ్ముఖుండు
పలికె మందారనిష్యందపటుమరంద
మాధురీ సాధురీతి గుంభనమెసంగ 2-02

కవితా శైలి:

వేంకటరాయకవి శైలి కూడ సుగమంగానే ఉంటుంది.

ఉ. నెన్నుదురిందుఖండముతృణీకృతిశేయుమిటారిశిబ్బెపున్
చన్నులనిమ్మపండులపసన్ వెసమోసరిలంఘటించు వా
ల్గన్నులు నీలవారిజదళంబులు గేరునయారె చూడయా
కన్నియ సాటివేరు త్రిజగంబున మోహనరూప సంపదన్ 1-109

స్త్రీ వర్ణన అష్టాదశ వర్ణనలలో ఒకటి. శృంగార కావ్యాలలో నాయిక అంగవర్ణనను విస్తృతంగా చేయడం ఒక పద్ధతి. వం ర్ణనల విషయంలోనే కాకుండ కథాసన్నివేశాలు కూర్చటంలోను వేంకటరాయకవి ప్రబంధరీతినే అనుసరించాడు. నాయిక కలలో నాయకుడు కనిపించడము. అతనెవరో గుర్తించడము ఇష్టసఖి రాజకుమారుల పటాలను వ్రాసి తీసుకు రావడమ ు వంటి అంశాలు ఉత్తర హరివంశంలోని ఉషా అనిరుద్ధుల పరిణయ కథనుంచి చాలా ప్రసిద్ధి చెందాయి. ఈ పథకమే పింగళి సూరన ప్రభావతి ప్రద్యుమ్నంలో కూడా కనబడుతుంది. ఈ వృత్తాంతాన్ని కుమార ధూర్జటి కూడా ఇందుమతీ ప రిణయంలో అనుసరించటం చూశాము. వేంకటరాయ కవికి ఈ కథావిధానమే నచ్చినట్టుంది. రత్నావళి కూడా ఈశ్వరు డు ముందుగా సూచించిన వ్యక్తినే కలలో గాంచడము, అతని కోసం పలవరించడము, చెలులు లోకంలో ఉన్న రాకుమా రుల చిత్రపటాలను తీసుకురావడము. యథాతథంగా అనుసరించటం జరిగింది. ఇటువంటి కథాసంవిధానంపై ఆనాటి కవులకు గలప్రీతి తెలుస్తోంది. ప్రధాన కథాసూత్రంలో సవ్యత లేకపోవటంతో నాయికానాయకుల సౌందర్యవర్ణన, విర హ వేదన. ప్రకృతి వర్ణనలు మొదలైనవి శృంగార ప్రబంధాన్నిటిలోను ఒకే పద్ధతిలో సాగాయి. నాయికానాయకుల పేర్లు కొత్తగా కల్పించడం తప్ప ఈ కవి కథలో కొత్తదనం ఏది కనిపించదు.

ఇతని కవిత్వం సంస్కృతాంధ్ర పద మిశ్రమం. అనుప్రాసలు, ముక్తపదగ్రస్తాది శబ్దాలంకారాలు అంటే ఇతనికి ప్రీతి ఎక్కు వ కనబడుతుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సీ. తనకీర్తి సంపూర్ణతారాగశ్రీరాగ
తారాగణ ప్రబోద్ధతి చెలంగ
తనకీర్తిలాగల ధరరాజధరరాజ
ధరరాజ సాందృశ్య గరిమె నెనయ
తనకీర్తి వాగ్వినితారక తారక
తారకరోద్ధార తను నెసంగ
తనకీర్తి శారదఘనఘనాఘనఘనా
ఘనఘనాంచత్కదాకలన మెరయ
గీ. ప్రబలె నెరమంత్రి సందోహపట్టభద్ర
భద్రగుణహారినిత్యవైభవ విహారి
చెలువగన్నట్టి చేకూరి కులపయోజ
మహితహేళి రామస్వామి మంత్రిమౌళి 1-56

పూర్వకవుల కవితా ప్రభావం:

పూర్వకవుల పదప్రయోగాలను పదాలను అనుసరించడం ఈ కవిలో కనిపిస్తుంది. ప్రవరుడు హిమాలయ పర్వతాన్ని దర్శించడాన్ని పెద్దన. "అట జనికాంచె భూమిసురు.... డంటూ వర్ణిస్తే, వేంకటరాయకవి కూడా బ్రహ్మ కైలాస పర్వతాన్ని దర్శించడాన్ని పెద్దనలాగే 'అటజనికాంచె పద్మజుడు' అని ఆరంభించాడు.

చ. అటచనికాంచె పద్మజుడు వంతవిరత్నవిశాలరత్నసం
ఘటితవినూత్న మంటపముగాఢభయప్రమధప్రయత్న వి
స్ఫుటకరనేత్రతాడన విజోధితసాధుమునిస్తుతిక్రియా
చటులనతాగమప్రకరసారవచో శివడావిరామమున్ 2-26

"బాలరసాల సాలనవ పల్లవ".

అనెది సుప్రసిద్ధమైన పోతన పద్యమును అనుకరించే ప్రయత్నం కన్పిస్తుంది.

చ. ప్రకటరసాలసాల నవపల్లవఘాదన మోదమేదురో
త్సుకకలకంఠకంఠరవ ధూర్వహమార్వన రీతిగుల్కవ
ల్లకి బలికించిమోహన విలాసముమీరగ తానసంగతిన్
సకలజనంబులద్భుత రసంబువహింపనొనర్చెగానమున్ 1-123

ఈ పద్యంలో కాశీనగరంలో ఒక వారాంగన మధురగాన వర్ణన ఉంది. ఈమె రత్నేశ్వరుని కరుణతో తర్వాతి జన్మలో కథానాయికయైన రత్నావళిగా జన్మించింది. శృంగార ప్రబంధాలలో నాయికల కలకంఠరవాలను చక్కని గానముల రూపంలోను, ప్రణయకలహములను ఏడుపుల రూపంలోను కూడా మధురంగా వర్ణించడం ప్రబంధకవులకు పరిపాటి. యుద్ధవర్ణనలకు పేరెన్నికగన్నవాడు తిక్కన. అతని రచనలలోని గాంభీర్యం, ప్రౌఢిమలను అనుకరించే ప్రయత్నం ఇతని రచనలలో కొంతవరకు కనిపిస్తుంది. రత్నావళిని రాక్షసుడు చెరబట్టినప్పుడు రత్నచూడుడు అతనితో యుద్ధంచేసి రక్షిస్తాడు. ఇక్కడ రత్నచూడుని పరాక్రమాన్ని వర్ణించిన వైనాన్ని యీ వచనంలో చూడవచ్చు.

వ. ఇవ్విధంబున, నవ్వరూధిని సురవిరోధితోడ సమేధ మానబలంబుచలంబున భుజంగ పుంగవుని మీదంగవిసిన పదర కవాకోధరతనయుండు చండకోదండతండ నిర్ముక్తకాండ ప్రకాండమ్ములయ్యసురసేనానివిసరంబు పయింగసిద్విరదంబుల భటచయంబులం ద్రు0చియు నొచ్చియు జయించియు నరదంబుల మెప్పించియు ననేక ప్రకారంబుల నందరకన్నిరూప

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ులై యేపుజూపుచు ఖరాదిదనుజభంజన బొనర్చు రఘురాముచందంబున దారుణ యుద్ధంబు ఘటియింప నందు ఖండ
ంబులగు యేనుగ తుండంబులును విభంగురాంగమ్ములగు శతాంగమ్ములుని విగతాశులగు మహాసురులు దిరూపమ్ముల
గు చాపమ్ములును విపాటితమ్ములగు కిరీటమ్ములును, విచిత్రమ్ములను గాత్రమ్ములునునై రెండవ కడలివిడువున బెడిదంబ
య్యెనప్పుడూ. 4-41

ఛంధోవిశేషాలు: ఇతని కాలంలో వెలువడిన సాహిత్యంలో చిత్రకవితా రీతులైన గర్భ, బంధ, కవిత్వాలకు ప్రాధాన్యాన్ని కల్పించటంతో ఆ ప్రభావం ఈ కవిపై కూడా పడింది... ఆశ్వాసాంత గద్యలలో ఇతను వాడిన ఛందస్సు అనేక విధాలు గా ఉంది. ప్రథమాశ్వాసాంత పద్యంలో కందగీత గర్భిత చంపక మాలికా వృత్తం, చక్రబంధము ప్రయుక్తములయ్యాయి. ఇలాగే కందత్రయ గర్భిత సరసిజవృత్తం, సౌగంధిక కుసుమ మంజరి గర్భితోత్పలమాలికా వృత్తం, రథబంధ కందము. మంగళ మహాశ్రీ, వనమయూరి గర్భితలయగ్రాహి, ద్వాదశదళపద్మబంధ బంధుర వృత్తం. మొదలైన కృతి విశేషాలు ద్వితీయ, తృతీయ, చతుర్థాశ్వాసాల గద్యలలో కనిపిస్తున్నాయి.

రత్న చూడుడు చేసిన శివస్తుతి చిన్నదే అయినా దాన్ని దండక రీతిలో వ్రాశాడు.

సీ. జయ పార్వతీనాథ సద్గుణమణి యూథ
జయ కాశికావాస చారుహాస
జయమేరునగహాస సర్వజ్ఞాలకలాప
జయమన్నధ విభంగ సదమలాంగ
జననదీయుత జూటజుజాహకోట
జయపాదనత బాణజలవితూణ
జయగజాజి ననేల సకలదైత్య విశాల
జయ వినిర్జితదక్ష(తాగ)వాక్ష

గీ. జయ ధనాధిప మిత్ర భాస్వరచరిత్ర
జయ జగత్రరూధార చంచద్విహార
జయ మునీవ్రజ గేయ సజ్జనవిధేయ
జయ గిరినివేశ రత్నేశ స్వప్రకాశ 4-89

అంటూ సాగింది.

భాషా విశేషాలు: కాలాన్ని బట్టి కవిత్వం, రచన శైలి, భాషలో మార్పులు, నూతన ప్రయోగాలు వస్తుంటాయి. అలాగే వెంకటరాయకవి కవిత్వంలో కూడా సహజంగా వాడుకలో ఉన్న ఆ కాలంనాటి జాతీయాలు, సామెతలు కూడా కనిపిస్తున్నాయి. 'గుణముల దొంతి','చామంతిబంతి' లాంటి జాతీయాలతో వ్రాయడమే కాక ఉపమాలంకారాన్ని జాతీయమనిపించేటట్టు వ్రాయడం ఇతని కవిత్వంలోని చాతుర్యం. వసుభూతి భార్య సచ్ఛీలాన్ని వర్ణిస్తూ 'దర్పణములోని తేట అద్దాలకోట' అని అంటాడు.

గీ. ననచునచ్చర పూబోణులభినుతింప
వరలుగుణములదొంతి శామంతిబంతి
దర్పణములోనితేట అద్దాలకోట
సరసిరుహ పాణిగంధర్వ వరునిరాణి 2-09

చ. కులమును వూరుపేరు నిజగోత్రములందున నొక్కడైననున్
తెలియని నీమనో విభుని తెచ్చుటదుర్లభమన్న దేవతా

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లలనయు మూర్ఛజెంది మరలన్ తెలివొంది నిజాప్త కామినీ
తిలకములంగనుంగొని ధృతిన్ బలికెన్ చెలువంబు మీరగ 3-53

అని కలలో కనిపించిన ప్రియుని గురించి మరుని బారికి చిక్కిన రత్నావళితో చెలికత్తెలు అంటారు. ఇందలి "ఊరు పేరు " తెలియక పోవడం జాతీయమైన ప్రయోగం.

రత్నావళి గర్భస్థమై ఉన్నప్పుడు ఆమెతల్లి దయాహృదయవర్ణనను కవి కావ్యోచితంగా చేశాడు. వేదాంతవాదాలతో ఆమె శరీర స్థితిని చమత్కరించాడు.

గీ. వనితచన్గవయద్వైత వాదియయ్యె
ప్రణతిలెగొనుమరిసూన్యవాదియయ్యె
యనివిచారించదలంచి యయ్యతివదృష్టి
యెపుడు శ్రుత్యంతరగతంబు నగుచుదనరె 2-82

రత్నావళీ పరిణయం ముఖ్యంగా భక్తి శృంగార పరమైన కావ్యం. అయినప్పటికీ కవి శ్రీ రత్నేశ్వర లింగ మాహాత్మ్యానికి చాలా ప్రాధాన్యాన్నిచ్చాడు. భక్తిరసంతో పాటుగా రాక్షసునితో రత్నచూడుడు చేసే యుద్ధంలో వీర రసాన్ని కూడా సందర్భోచితంగా పోషించాడు.

ముగింపు:

వెంకటరాయ కవి ఈ రత్నావళి పరిణయం ప్రబంధంలో ప్రధానంగా భక్తి శృంగారాన్ని వర్ణించినప్పటికీ తెలుగు సాహిత్యంలోని ఎన్నో చిత్రకవిత్వా ప్రయోగాలను, ఛంధోప్రయోగాలను తన కవిత్వంలో సంస్కృతాంధ్ర భాషా పద ప్రయోగాలను వాడి కవిత్వంలో నూతన ప్రయోగాలను చేసాడనడంలో సందేహంలేదు. అలాగే ఈ వ్రాతప్రతులు అక్కడక్కడ శిథిలమవడం చేత కొన్ని పద్యాలలో పూరణలు సాధ్యపడలేదు. కాని కథకు ఎక్కడ కూడా భంగం కలగలేదు. అంతేగాక కొన్ని పద్యాలలో ఛంధోవిధమైన ప్రయోగ దోషములు కనిపించినప్పటికీ ప్రబంధం ఆసాంతం చదవడానికి ఎంతో సుఖంపుగా ఉంది.

ఆధారగ్రంథాలు

1. కాంతలక్ష్మి,ఐ. వి. ధూర్జటి వంశకవులు -- సాహిత్య సేవ, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి, 1999.
2. రమేశ్, కె. (పరిష్కర్త), రత్నావళీ పరిణయం, నెల్లూరు: ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, 2025.
3. ధూర్జటి వేంకటరాయ కవి, రత్నావళీ పరిణయం (అముద్రిత ప్రతి).వివరాలు జఘ్ఘశ్రీశీస్త్రబవ చీశీ. =1494, వ్రాతప్రతి తిరుపతిలోని ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంపరిశోధనాలయం, మరొక వ్రాతప్రతి మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని జఘ్ఘశ్రీశీస్త్రబవ చీశీ. ఎజూ దీ 0174 ణ 0664.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన భారతీయ సాహిత్యంలో 'ధర్మం' – మానవ హక్కుల దృష్టికోణం

డా. దోమల ధాత్రి కుమారి

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), గుంటూరు

వ్యాస సంగ్రహం

ప్రాచీన భారతీయ సాహిత్యంలో "ధర్మం" అనేది సమాజ నిర్మాణానికి మూలసూత్రంగా అవతరించింది. సమాజంలో వ్యక్తి స్థానం, వ్యక్తిగత, సామాజిక బాధ్యతలు, పరిపాలనా విధానం, న్యాయవ్యవస్థ, రక్షణా విధానాలు మొదలైనవన్నీ ధర్మం ఆధారంగానే నిర్మించబడ్డాయి. ఆధునిక కాలంలో "మానవ హక్కులు" అనే భావనతో చర్చించబడుతున్న న్యాయం, గౌరవం, రక్షణ, సమానత్వం వంటి అంశాలకు సమానమైన విలువలు భారతీయ గ్రంథాలలో ధర్మం పేరుతో వ్యక్తమయ్యాయి. ఈ వ్యాసంలో వేదాలు, మీమాంస, వేదాంతం, భగవద్గీత, మహాభారతం, రామాయణం మరియు ప్రాచీన తెలుగు సాహిత్యంలో ప్రతిఫలించిన ధర్మ భావనను, ఆధునిక సామాజిక దృష్టితో మానవహక్కుల దృష్ట్యా సమన్వయించి పరిశీలించడమైనది.

ముఖ్య పదాలు: ధర్మం, ఋతం, న్యాయం, అధికారం, వర్ణాశ్రమ ధర్మం, ధర్మగ్లాని, ప్రాచీన సాహిత్యం

ఉపోద్ఘాతం

భారతీయ సంస్కృతిలో ధర్మం సమాజ వ్యవస్థకు ఆధారమైన తత్త్వంగా రూపుదిద్దుకుంది. వేదాలు, స్మృతులు, ఇతిహాసాలు, పురాణాలు వంటి గ్రంథాలలో వ్యక్తి–సమాజ సంబంధాలు ధర్మాన్ని కేంద్రంగా చేసుకొని వివరించబడ్డాయి. వ్యక్తి స్థానం, విధులు, వ్యక్తికి సమాజం అందించే రక్షణ—ఇవి అన్నీ ధర్మపరమైన నియమాల ఆధారంగా నిర్వచించబడ్డాయి. ఈ సందర్భంలో ధర్మం కేవలం మతపరమైన ఆచారంగా కాకుండా, సామాజిక క్రమాన్ని నిలబెట్టే నియంత్రణ సూత్రంగా భావించబడింది. మన దేశంలోని ప్రాచీన తత్త్వచింతనలో ధర్మం, న్యాయం, పరస్పర బాధ్యత వంటి భావనలు సమాజ నిర్మాణానికి, వ్యక్తి ఆచరణకు ఆధార సూత్రాలుగా నిలిచాయని చెప్పవచ్చు. వ్యక్తి తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం ఎంత ముఖ్యమో, సమాజం అతనికి అన్యాయం జరగకుండా కాపాడడం కూడా అంతే ముఖ్యమని ఈ భావన స్పష్టం చేస్తుంది. ఈ కోణంలో పరిశీలించినప్పుడు, ఆధునిక కాలంలో మానవ హక్కుల పేరిట చర్చించబడుతున్న అనేక అంశాలకు సమాన స్వరూపపు ఆలోచనలు భారతీయ ధర్మసూత్రాల్లో అంతర్లీనంగా ఆనాడే ప్రతిఫలించినట్లు గ్రహించవచ్చు.

ఇదే విధంగా పాశ్చాత్య తత్త్వవేత్తలు కూడా తమ మానవ హక్కుల సిద్ధాంతాలను ప్రాచీన గ్రీకు, రోమన్ తాత్త్విక సంప్రదాయాల్లో కనిపించే "Justice", "Natural Order", "Natural Law" వంటి భావనలతో అనుసంధానించి వివరించినట్లు గమనించవచ్చు. ఈ రెండు సంప్రదాయాలను పరిశీలించినప్పుడు, మానవ సమాజంలో న్యాయం, సమానత్వం, రక్షణ వంటి విలువలకు విశ్వవ్యాప్త ప్రాముఖ్యత ఉన్నట్లు స్పష్టమవుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన భారతీయ సాహిత్యంలో - భారతీయుల దృష్టిలో మానవ హక్కుల ప్రయోగాలు, ధర్మం, ధర్మ స్వరూపం – శ్రుతి, స్మృతి వివేచన, ధర్మం-ఋతం, ధర్మగ్లాని – అవతారాల లక్ష్యం, ధర్మం మరియు వర్ణాశ్రమ వ్యవస్థ, ధర్మం – లింగ పరమైన సామాజిక న్యాయం, భక్తి సాహిత్యం - ధర్మ దృష్టి, ధర్మం మరియు సహజన్యాయ భావన, ధర్మం - న్యాయం – హక్కులు, ప్రాచీన తెలుగు సాహిత్యంలో ధర్మ భావన, ధార్మిక ప్రయోజనాలు అనే అంశాల ఆధారంగా పునర్మూల్యాంకన పద్ధతిలో రేఖా మాత్రంగా పరిశీలించడమే ప్రస్తుత వ్యాస ప్రధానోద్దేశ్యం.

భారతీయుల దృష్టిలో మానవ హక్కుల ప్రయోగాలు : భారతీయులు వైదిక ధర్మసూత్రాల ఆధారంగా ధర్మం, న్యాయం, పాడి, అధికారం వంటి పదాలను తమ దైనందిన జీవన వ్యవహారాల్లో అనుసరిస్తూ వచ్చారు. ఈ పదాలు నేటి కాలంలో ''హక్కులు''గా వ్యవహరించబడుతున్న భావాలకు సమీపమైన అర్థాన్ని సూచిస్తాయి. శాస్త్రం నిర్ణయించిన పరిమితుల ప్రకారం వ్యక్తికి కలిగే స్వామ్యాధికారం, స్థానం, అధికారాన్ని ధర్మంలో భాగంగా ప్రాచీన భారతీయ గ్రంథాలు భావించినట్లు మనం గ్రహించవచ్చు.

ధర్మం : ''ధర్మం'' అనే భావన వైదిక, బౌద్ధ, జైన సంప్రదాయాలలో కేంద్రస్థానాన్ని ఆక్రమించింది. ఈ కారణంగానే ఈ మూడు సంప్రదాయాలను సమష్టిగా ''ధార్మిక మతాలు'' అని వ్యవహరిస్తారు. అయితే ప్రస్తుతం మనకు లభ్యమవుతున్న తెలుగు సాహిత్యంలో బౌద్ధ, జైన కవిత్వ సంపద పరిమితంగా ఉండటంతో, ప్రధానంగా వైదిక ధర్మ ప్రభావిత కవిత్వమే అందుబాటులో ఉంది. అందువల్ల ధర్మ భావనను వైదిక దృష్టితో పరిశీలించడం సముచితంగా ఉంటుంది. వైదిక సంప్రదాయంలో ధర్మానికి కీలకమైన ప్రాధాన్యం ఉంది. వేదాల్లో ప్రతిపాదితమైన మౌలిక తత్త్వాలలో ధర్మం ఒక ముఖ్యమైన భావన. వేదార్థాన్ని వివరిస్తూ ఏర్పడిన దర్శనశాస్త్రాన్ని ''మీమాంస'' అని అంటారు. దాని పూర్వశాఖ అయిన పూర్వమీమాంసలో జైమిని రచించిన *మీమాంసా సూత్రాలు* ''అథాతో ధర్మజిజ్ఞాసా'' అనే సూత్రంతో ప్రారంభమవుతాయి.ఇది ధర్మ స్వరూపాన్ని అన్వేషించాలనే సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఆ గ్రంథంలో వేదవాక్యాల అర్థనిర్ణయ విధానాల ద్వారా ధర్మాన్ని ఎలా నిర్ణయించాలి అనే విషయాన్ని సూత్రబద్ధంగా చర్చించడం జరిగింది.

ప్రభాకరుడు, కుమారిలభట్టు వంటి భాష్యకారులు రచించిన భాష్యాలు, వ్యాఖ్యానాల ద్వారా మీమాంసా శాస్త్రం మరింత స్పష్టతను పొందింది; ఫలితంగా ధర్మతత్త్వంపై విస్తృతమైన మరియు సమగ్ర చర్చకు దారితీసింది. వైదిక సంప్రదాయంలో ప్రతిపాదించిన చతుర్విధ పురుషార్థాలలో ధర్మం కూడ ఒకటి (పురుషార్థాలు అంటే మానవులు కోరుకునేది అని అర్థం లేదా మానవుల జీవిత ప్రయోజనాలు అని అర్థం). ఈ ధర్మ, అర్థ, కామ, మోక్షాలు నాలుగు మానవ జీవిత లక్ష్యాలుగా భావించబడతాయి కదా! ఈ నేపథ్యంలో ధర్మం మానవ జీవన నిర్మాణంలో అత్యంత ప్రాథమికమైన స్థానాన్ని పొందింది. వేదార్థాన్ని విశదీకరించే మరొక ముఖ్య దర్శనం ఉత్తర మీమాంస లేదా వేదాంతం. ఈ శాస్త్రంలో బ్రహ్మజిజ్ఞాస మరియు మోక్షసాధన ప్రధాన చర్చావిషయాలుగా నిలుస్తాయి. అయితే పూర్వ మీమాంసలో ప్రతిపాదించిన ధర్మ ప్రాముఖ్యతను వేదాంతం ఎక్కడా ఖండించదు. మోక్షాన్ని కోరుకునే సాధకుడు మోక్షసిద్ధి వరకు ధర్మాన్ని అతిక్రమించకుండా జీవించాల్సిందేనని వేదాంత దృష్టి స్పష్టం చేస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మోక్షాన్ని కోరుకునే సాధకుడు, మోక్షం సిద్ధించేవరకు ధర్మాన్ని అతిక్రమించకుండా జీవించటం అతని కర్తవ్యమని వేదాంత శాస్త్రం పేర్కొంటుంది. వేదాంత ప్రస్థానత్రయంలో భాగమైన భగవద్గీత ధర్మబద్ధమైన కార్యాచరణను మరియు మోక్షసాధనను పరస్పర అనుసంధానంతో వివరిస్తుంది. ధర్మానుసారంగా ఆచరించిన కర్మల ద్వారా పుణ్యం లభిస్తుంది; ఆ పుణ్యఫలంగా స్వర్గప్రాప్తి సంభవించినప్పటికీ, ఆ ఫలాన్ని త్యజించగలిగితేనే మోక్షం సిద్ధిస్తుంది. పుణ్యకర్మల ఫలాన్ని ఆశించకుండా ఉండడమే "కర్మసన్యాసయోగం"గా గీతలో వివరించబడింది. అందువల్ల మోక్షసాధకుడికి ధర్మాచరణ అనివార్యమని వైదిక ధర్మం స్పష్టం చేస్తుంది. అయితే పుణ్యాన్ని ప్రసాదించే ఆ ధర్మం ఏమిటి? వైదిక సంప్రదాయంలోని ఒక ప్రసిద్ధ శ్లోకభాగం దీనికి సమాధానంగా నిలుస్తుంది.

"శ్లోకార్ధేన ప్రవక్ష్యామి కిం పుణ్యంపాపమేవచ
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం"

ఈ శ్లోకభాగం ప్రకారం పరులకు ఉపకారం చేయడం పుణ్యకార్యం; ఇతరులను హింసించడం పాపకార్యం. ఇతరులకు నష్టం కలిగించడం లేదా వారి హక్కులను హరించడం పాపంగా పరిగణించబడుతుందని ఈ వాక్యాలు తెలియజేస్తున్నాయి. ఇలాంటి పాపకార్యాలకు పరలోకంలో దుష్ఫలాలు/దుష్ఫలితాలు కలుగుతాయని కూడా వైదిక ధర్మం ప్రతిపాదిస్తుంది. అందువల్ల ఇతరుల హక్కులకు హాని కలిగించరాదనే నైతిక సందేశం ఈ ధర్మసూత్రంలో అంతర్లీనంగా వ్యక్తమై ఉందని చెప్పవచ్చు.

ధర్మ స్వరూపం – శ్రుతి, స్మృతి వివేచన : ఇంతకీ ధర్మ స్వరూపం అంటే ఏమిటి? అది కేవలం ధర్మశాస్త్ర గ్రంథాలలో పరిమితమై ఉన్నదా, లేక వాటికి అతీతంగా సృష్టిలో అంతర్లీనంగా ఉన్నదా? ఈ సందేహానికి వైదిక నిర్వచనం "ధారయతేతి ధర్మః" స్పష్టతనిస్తుంది. సృష్టిని, అఖిలాండకోటి బ్రహ్మాండాలను నిలబెట్టే అంతస్సూత్రమే ధర్మమని ఈ నిర్వచనం తెలియజేస్తుంది. అంటే ధర్మం గ్రంథాల్లో మాత్రమే ఉండే నియమం కాదు; అది సృష్టిలో స్వభావతః ఉన్న తత్త్వం. ధర్మశాస్త్రాలు లేదా స్మృతులు ఈ మూలసూత్రానికి అనుగుణంగా వ్యక్తుల ప్రవర్తనకు సంబంధించిన విధి–నిషేధాలను నిర్దేశిస్తాయి అంతే. ధర్మశాస్త్ర గ్రంథాలను స్మృతులు అని వ్యవహరిస్తారు. స్మృతులు పేర్కొనే నియమాలు శాశ్వతంగా ఒకే రూపంలో ఉండవు; కాలానుగుణంగా మార్పులను స్వీకరిస్తాయి. అయినప్పటికీ, ఆ మార్పులు సృష్టిలో అంతర్లీనంగా ఉన్న ధర్మసూత్రానికి విరుద్ధంగా ఉండకూడదు. అవి ఎల్లప్పుడూ ఆ మూలధర్మానికి అనుసరణలోనే రూపాంతరం చెందాలి. అయితే ఈ సృష్టిలో అంతర్లీనంగా ఉన్న ఆ ధర్మతత్త్వాన్ని మనం ఎలా గ్రహించగలం? వైదిక దృష్టిలో దేశకాలాలకు అతీతమైన ఆ అంతస్తత్త్వాన్ని అవిష్కరించేది వేదాలు, అంటే శ్రుతి. అందుకే శ్రుతి చిరంతనమైనది, శాశ్వతమైనది, దేశకాలాలకు అతీతమైనది, సందర్భనిరపేక్షమైనది అని భావించబడింది. దీనికి భిన్నంగా స్మృతి కాలసాపేక్షమైనది; సమాజ పరిస్థితుల ప్రకారం మార్పులను అంగీకరిస్తుంది. అయినప్పటికీ స్మృతిలో జరిగే ప్రతీ మార్పు శాశ్వతమైన శ్రుతికి (శ్రుతి నిర్దేశించిన మూలసూత్రాలకు) అనుగుణంగానే ఉండాలి అన్న సూత్రం వైదిక ధర్మచింతనలో ప్రధానంగా ప్రతిపాదించబడింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ధర్మం-ఋతం : దేశకాలాలకు అనుగుణంగా మారే ఆచరణాత్మక నియమాలను ''ధర్మం'' అని, దేశకాలాలకు అతీతంగా అన్ని ధర్మాల మూలసూత్రంగా నిలిచే శాశ్వత ధర్మాన్ని ''ఋతం'' అని వేదసంప్రదాయం. ఋతం అనేది మార్పులకు లోబడని సృష్టి క్రమం. అది స్వయంభూతం; దానిని ఎవరో బయట నుంచి నిలబెట్టాల్సిన అవసరం లేదు. సృష్టి యథాక్రమంగా నడుస్తూ ఉండటానికి కారణమైన అంతస్తత్వమే ఋతం. అది తన స్వరూపాన్ని నిలబెట్టుకునే ప్రక్రియలో అడ్డంకులను స్వయంగా తొలగించుకుంటూ నిరంతరంగా, అప్రతిహతంగా కొనసాగుతుందనే దృష్టి వైదిక ధర్మంలో అనుసరించడం స్పష్టం. ఈ భావనను సాహిత్యంలో కూడా వ్యక్తీకరించారు. శ్రీకృష్ణరాయబార ఘట్టంలో ధృతరాష్ట్ర సభలో శ్రీకృష్ణుడు ధర్మస్వరూపాన్ని వివరిస్తూ ఇలా అంటాడు:

"సారపు ధర్మముస్ విమలఁ సత్యముఁ బాపము చేత బొంకుచేఁ/బారముఁ బొందలేక చెడబారినదైనయవస్థ దక్కులె/
వ్వారలు పేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని/స్తారతమయ్యి సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడుస్"

ఈ పద్యంలో ''ధర్మ నిస్తారతమయ్యి సత్య శుభదాయక మయ్యి దైవముండెడిన్'' అనే భావంలో ధర్మం వెనుక ఉన్న శాశ్వత శక్తి సూచింపబడింది. దీనిని ఋతసూత్రానికి సంబంధించిన భావనగా గ్రహించవచ్చు. ఈ ఋతస్వరూపమే ధర్మగ్లాని సంభవించినప్పుడు తనను తాను స్థాపించుకునే క్రమంలో అవతారాల రూపంలో వ్యక్తమవుతుందని గీతా సిద్ధాంతం (భగవద్గీత) తెలియజేస్తుంది:

ధర్మగ్లాని – అవతారాల లక్ష్యం

''యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత/అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం'' - అని

''పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్/ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే''

ఇక్కడ ''ధర్మగ్లాని'' అంటే సాధువులకు హాని కలగడం, దుష్టుల చేత అన్యాయం జరగడం. సాధువుల రక్షణ, దుష్టుల నియంత్రణ—ఇవే ధర్మస్థాపన లక్ష్యాలుగా చెప్పబడటం గమనార్హం. దీనివల్ల సమాజంలో బలహీనుల రక్షణ ఒక ధార్మిక కర్తవ్యంగా భావించబడిందని తెలుస్తుంది. కనుక అలా హక్కులకు భంగం కల్గించే వారిని వినాశనం చేసి, సాధువుల హక్కులను కాపాడటమే అవతారాల లక్ష్యంగా భగవద్గీతలో చెప్పబడటం ఇక్కడ గమనించవచ్చు.

ధర్మం మరియు వర్ణాశ్రమ వ్యవస్థ : అవతారాల ప్రధాన ఉద్దేశ్యం వర్ణవ్యవస్థలో క్షత్రియుని నిర్వచనంలో కూడా కనిపిస్తుంది. ''క్షతాత్ త్రాయతే ఇతి క్షత్రః'' అనే నిర్వచనం ప్రకారం హానినుంచి రక్షించే వాడు క్షత్రియుడు. బలవంతుల వల్ల బలహీనులకు, దుష్టుల వల్ల సాధువులకు, ధనవంతుల వల్ల పేదలకు హాని జరగకుండా కాపాడటం అతని విధిగా చెప్పబడింది. మహాభారత ప్రారంభంలోని సారమేయుడి ఘట్టం కూడా బలహీనునిపై జరిగిన అన్యాయాన్ని ఖండించే ఉదాహరణగా నిలుస్తుంది. తగు నిది, తగ దీని యెదలో వగవక, సాధులకుఁ బేదవారల కెగ్గుల్ మొగిఁ జేయు దుర్వినీతుల కగు ననిమిత్తాగమంబు లయిన భయంబుల్" దీనిలో సాధులకు, పేదలకు అనే పదాలను ప్రయోగించడం గమనించవచ్చు. సాధువులు, పేదలు వంటి వర్గాల రక్షణ భావం ప్రతిఫలిస్తుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అందువల్ల సాధువులను దుష్టుల నుంచి, బలహీనులను బలవంతుల నుంచి, పేదలను ధనవంతుల అన్యాయాల నుంచి రక్షించడం క్షత్రియుని ప్రధాన లక్షణం, కర్తవ్యంగా నిర్వచించబడింది. ఈ విధంగా సమాజంలో రక్షణ బాధ్యతను వహించే వర్గంగా క్షత్రియ వర్ణాన్ని వర్ణాశ్రమ వ్యవస్థలో ప్రతిష్ఠించారు. హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఒక వర్గాన్ని నియమించడం ద్వారా ధర్మ భావనలో రక్షణ తత్త్వానికి వైదిక ధర్మం ఇచ్చిన ప్రాధాన్యం స్పష్టమవుతుంది.

అయితే వర్ణాశ్రమ ధర్మవ్యవస్థలో సమానత్వం ప్రశ్న సంక్లిష్టంగా ఉంటుంది. వేర్వేరు వర్ణాలకు వేర్వేరు హక్కులు, అవకాశాలు ఉండేవి. అందువల్ల అందరికీ సమాన హక్కులు ఉండేవి కావన్న అభిప్రాయం ఒక వైపు ఉంటే, ఆ సమాజ నిర్మాణానికి అనుగుణంగా నిర్దేశిత హక్కులు అందరికీ ఉండేవన్న మరో అభిప్రాయం కూడా ఉంది. వృత్తులు వారసత్వంగా సంక్రమించడం ఒకరికి భారంగా అనిపించవచ్చు; మరొకరికి నైపుణ్య సాధనకు అవకాశం కావచ్చు.

ఇలా ఆ కాలంలో ఉద్దేశించిన హక్కులు నేటి మానవ హక్కుల భావనలతో కొన్ని సందర్భాలలో ఏకీభవిస్తూ మరికొన్ని సందర్భాలలో సమానంగా లేక విభేదిస్తూ, అప్పటి సామాజిక నిర్మాణానికి అనుగుణంగా వేరు స్వరూపం కలిగివున్నవని చెప్పవచ్చు.

ధర్మం – లింగ పరమైన సామాజిక న్యాయం : లింగ ఆధారిత అంశాలు కూడా సాహిత్యంలో ప్రాధాన్యం పొందాయి. కవిత్రయ భారతంలో ద్రౌపది అవమానం ఒక వ్యక్తిగత సంఘటన మాత్రమే కాక, సమాజ న్యాయవిచారణకు కేంద్రబిందువుగా మారింది. ''కులాంగన నిట్లోనర్తురే'' అనే ఆమె వాక్యం అవమానానికి వ్యతిరేకంగా నిలిచిన ధ్వనిగా భావించవచ్చు. మహాభారత ఇతిహాసమంతా ఈ అన్యాయ ఘట్టం చుట్టూ తిరుగుతుందనిపించేంత ప్రాముఖ్యం దానికి ఉంది. వైదిక ధర్మంలో ఇటువంటి లింగం, వర్ణం వంటి అంశాల ఆధారంగా ఏర్పడిన వివక్షలకు సవాళ్లు బౌద్ధ ధర్మం మొదలైన సంప్రదాయాల ద్వారా ఎదురయ్యాయి. భారత, రామాయణ, భాగవతాల్లో కూడా ఈ అంశాలపై చర్చలు కనిపిస్తాయి. స్త్రీ పురుషులకంటే భిన్నమైన ఇతర లింగ భేదాలకు సంబంధించిన అంశం కూడా ఇతిహాసాల్లో సూచింపబడ్డాయి. శిఖండి, బృహన్నల వంటి పాత్రలు సామాజిక లింగసంక్లిష్టతను ప్రతిబింబిస్తాయి. ఇక జీవజాల పరంగా చూస్తే, ధర్మదృష్టి మానవులకే పరిమితం కాలేదు. నన్నయ మహాభారతంలో రురు, ఉదంకోపాఖ్యాన ఘట్టాలు ఒకరి తప్పుకు సమూహ శిక్ష విధించడం అన్యాయమని సూచిస్తాయి. అంతేకాకుండా దుర్యోధనుడి దురాగతం కారణంగా అపారమైన యుద్ధవినాశం సంభవించడం కూడా సమూహ నష్టంపై ధర్మవిచారణను ఆహ్వానిస్తుంది. ధర్మరాజు యుద్ధనివారణలో ప్రాణరక్షణను లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ దృష్టి విస్తృత న్యాయసూత్రాన్ని సూచిస్తుంది.

భక్తి సాహిత్యం - ధర్మ దృష్టి : ప్రాచీన తెలుగు కవిత్వాన్ని మానవ హక్కుల దృష్టితో విశ్లేషించినప్పుడు శివకవుల కవిత్వం ప్రత్యేకంగా గుర్తించదగినది. సామాజిక అసమానతలను, వివక్షకు కారణమైన కొన్ని ఆచారాలను ఖండించిన ఉదంతాలు అందులో కనిపిస్తాయి. అయితే ఆ సమానత్వ భావన వీరశైవ మతాధారిత పరిమితుల్లోనే వ్యక్తమవడం గమనించవచ్చు. వీరశైవేతరుల పట్ల ప్రతికూల స్వరం వ్యక్తమయ్యే సందర్భాలు ఉండటంతో, ఆధునిక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల ప్రకారం ఈ కవిత్వాన్ని పూర్తిస్థాయి సమానత్వ దృష్టిగా చూడడం కష్టసాధ్యం; దానికి కొన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

స్పష్టమైన పరిమితులు ఉన్నట్లు భావించవచ్చు. భక్తి ఉద్యమ కాలంలో, ముఖ్యంగా తాళ్ళపాక కవుల వైష్ణవ భక్తి సాహిత్యంలో స్త్రీ–పురుష అసమానతలపై, వర్ణ–కుల ఆధారిత సామాజిక వివక్షపై విమర్శాత్మక స్వరం వ్యక్తమవుతుంది. పదకవితాపితామహుడైన తాళ్ళపాక అన్నమాచార్యుల పదాలలో సామాజిక, ఆధ్యాత్మిక సమానత్వ భావనలు పునఃపునః ప్రతిధ్వనిస్తాయి. అయితే ఈ సమానత్వ దృష్టి వైష్ణవ భక్తి పరిమితుల్లోనే వ్యక్తమవడం గమనించవచ్చు. గౌరవం, హక్కు వంటి అంశాలు వైష్ణవులుగా ఉండడమనే ప్రమాణంపై ఆధారపడిన సందర్భాలు కనిపించడంతో, ఆధునిక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాల ప్రకారం ఈ కవిత్వాన్ని కూడా కొన్ని పరిమితులతో కూడినదిగా పరిగణించాల్సి వస్తుంది.

ధర్మం మరియు సహజన్యాయ భావన : ప్రాచీన భారతీయ సాహిత్యంలో కనిపించే వైదిక ధర్మంలోని ఋత–ధర్మ భావనను గ్రీకు, రోమన్ సంప్రదాయాల్లోని 'నేచురల్ లా', 'నేచురల్ జస్టిస్' భావనలతో పోల్చవచ్చని కొందరు అంటారు. సృష్టిలో సహజంగా ఉన్న ఋతసూత్రంపై ఆధారపడిన తత్త్వంగా ధర్మాన్ని నిర్వచించడం వల్ల, వైదిక ధర్మాన్ని కూడా సహజన్యాయ భావనతో సమానంగా చూడవచ్చని ఒక అభిప్రాయం ఉంది. మరికొందరైతే గ్రీకు–రోమన్ భావనల కంటే ఋతం, ధర్మం వంటి వైదిక భావనలు మరింత లోతైనవి, విస్తృతమైనవని పేర్కొంటారు. భారతం, రామాయణం, భాగవతం వంటి గ్రంథాల్లో ఈ ధర్మ భావనకు సంబంధించిన సందర్భాలు అడుగడుగునా కనిపిస్తాయి.

ధర్మం - న్యాయం – హక్కులు : హక్కు అనే భావనకు సమీపార్థంగా ప్రాచీన కాలంలో ఉపయోగించబడిన ముఖ్యమైన పదాలలో ''న్యాయం'' ఒకటి. సంస్కృతంలో ''న్యాయం'' అనే పదానికి తర్కం, విధి, సూత్రం, ఉదాహరణ వంటి అనేక అర్థాలున్నాయి. తెలుగులో తత్సమ రూపంగా వచ్చిన ''న్యాయం'' అనే పదం ప్రధానంగా ధర్మబద్ధమైన, సముచితమైన కార్యం అనే అర్థంలో స్థిరపడింది. దీనికి విరుద్ధంగా జరిగే కార్యాన్ని ''అన్యాయం''గా పేర్కొన్నారు. అయితే ప్రతి అధర్మకార్యాన్ని అన్యాయం అని పిలవలేము. ఉదాహరణకు, ఒక ద్విజుడు తన నిత్యకర్మలను ఆచరించకపోవడం ధర్మవిరుద్ధంగా పరిగణించబడినా, అది మరొకరికి హాని కలిగించకపోతే దానిని అన్యాయం అని వ్యవహరించరు. ఈ సందర్భంలో అన్యాయం అనేది మరొకరికి ఇబ్బంది, నష్టం, హాని కలిగించే కార్యంతో సంబంధించింది.

ప్రాచీన తెలుగు సాహిత్యంలో ధర్మ భావన : సిద్ధాంతరూప ప్రభావం లేకుండానే ప్రాచీన కవిత్వంలో వ్యక్తమయ్యే ధర్మ సంబంధ విలువలు ఆసక్తికరమైనవి. ఈ కవిత్వాన్ని ఏకపక్షంగా ఒక కోణంలో చూడడం సమంజసం కాదు. వైదిక ధర్మభావనలతో నిండిన కవిత్రయ భారతం, రంగనాథ, భాస్కర, మొల్ల రామాయణాలు, పోతన భాగవతం, వివిధ పురాణాధారిత కావ్యాలు—ఇవన్నీ తమ తమ కథాపరంపరల ద్వారా న్యాయం, అన్యాయం, రక్షణ, అవమానం, సముచిత హక్కు వంటి అంశాలను ప్రతిపాదిస్తూ హక్కుల భావనను వివిధ రూపాల్లో ఆవిష్కరించాయి. నన్నయ మహాభారతంలోని శకుంతలోపాఖ్యానంలో మేనక ఇంద్రుణ్ణి ''పాడియే యిప్పని నన్ను పంపగన్'' అని ప్రశ్నిస్తుంది. కోపిష్ఠి స్వభావం గల విశ్వామిత్రుని వద్దకు వెళ్లేందుకు దేవతలే భయపడుతున్నపుడు, తనను అక్కడికి పంపడం న్యాయమా అని ఆమె అడుగుతుంది. నీకు ప్రమాదకారియైనవాడు నాకు ప్రమాదకారియైనవాడు కాదా? అటువంటి వ్యక్తి దగ్గరకు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నన్ను పంపడం సముచితమా? అనే భావం ఆమె మాటల్లో వ్యక్తమవుతుంది. ఇది పై అధికారి తన ఆధీనుడిని ప్రమదకరమైన కార్యానికి బలవంతంగా పంపకూడదనే సూత్రాన్ని సూచిస్తుంది. అలా చేయకపోవడానికి తనకు హక్కు ఉందనే భావం కూడా ఇందులో అంతర్లీనంగా ఉంది. ఇక్కడ ''పాడి'' అనే పదం ''న్యాయం'' అనే అర్థంలో ఉపయోగించబడింది. ''నాకు పాడి జేయు'' అనే ప్రయోగం కూడా ''నాకు న్యాయం చేయి'' లేదా ''నా హక్కును కాపాడు'' అనే భావాన్నే వ్యక్తపరుస్తుంది. ఈ విధంగా పాడి అనే పదం ద్వారా హక్కుల భావన ప్రాచీన తెలుగు సాహిత్యంలో ప్రతిఫలించినట్లు తెలుస్తుంది.

ధార్మిక ప్రయోజనాలు : వ్యక్తులకు లభించిన అధికారాలను లేదా హక్కులను వారు ఎలా వినియోగిస్తారన్నది వారి స్వభావాన్ని నిర్దేశిస్తుంది. కొందరు వాటిని స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటే, మరికొందరు సమాజ సంక్షేమం, ధర్మ పరిరక్షణ వంటి ఉన్నత లక్ష్యాల కోసం వినియోగిస్తారు. ధర్మరక్షణను తన వ్రతంగా స్వీకరించిన శ్రీమహావిష్ణువు, లోకంలో అధర్మం విస్తరించిన ప్రతిసారి అవతారాలు ధరించి ధర్మ పునరుద్ధరణ కార్యానికి ప్రవృత్తుడయ్యాడని వైదిక సంప్రదాయం ప్రతిపాదిస్తుంది. భగవద్గీతలో ఆయన స్వయంగా ప్రకటించిన వాక్యాలు ఇందుకు సాక్ష్యాలుగా నిలుస్తాయి.

''యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత--- సంభవామి యుగే యుగే ॥''

ఈ శ్లోకాల ప్రకారం, సాధువుల రక్షణ, దుష్టుల నియంత్రణ, ధర్మ స్థాపన—ఇవే అవతారాల ప్రధాన లక్ష్యాలు. ధర్మానికి హాని కలిగినప్పుడల్లా అవతరించి సాధువులను రక్షించి, దుష్టులను సంహరిస్తానని ఆయన ప్రకటించాడు.
ఈ సిద్ధాంత తత్వాన్ని వివిధ అవతార కథలు ప్రతిబింబిస్తాయి. సోమకాసురుడు వేదాలను అపహరించి అధర్మానికిపాల్పడగా, విష్ణువు మత్స్యావతారంలో అవతరించి అతన్ని సంహరించి ధర్మాన్ని కాపాడాడు. భూమిని అపహరించి పాతాళంలో నిమజ్జింపజేసిన హిరణ్యాక్షుని వరాహావతారంలో సంహరించి భూమిని పునరుద్ధరించాడు. హిరణ్యకశిపుని దుర్వ్యవహారాన్ని అంతం చేసేందుకు రసింహ రూపం ధరించాడు. బలిచక్రవర్తి స్వర్గాధికారాన్ని ఆక్రమించగా, వామనావతారంలో అతన్ని నియంత్రించి దైవాధికారాన్ని పునఃస్థాపించాడు. పరశురాముడు అధర్మపరులైన రాజులను శిక్షించాడు. రాముడు రావణాదులను సంహరించి లోకక్షేమాన్ని స్థాపించాడు. కృష్ణుడు జరాసంధుని వధింపజేసి అన్యాయాన్ని అరికట్టాడు; కాళీయుడి గర్వాన్ని తగ్గించి గోకులాన్ని రక్షించాడు. పరశురాముడు అధర్మపరులైన రాజులను శిక్షించి సమాజ క్రమాన్ని నిలబెట్టాడు. శ్రీరాముడు రావణాది దుర్మార్గులను సంహరించి లోకక్షేమాన్ని స్థాపించాడు. శ్రీకృష్ణుడు జరాసంధుని వధింపజేసి రాజ్యాధికార దుర్వినియోగాన్ని అరికట్టాడు; కాళీయుడి గర్వభంగం ద్వారా గోకుల ప్రజలను ఉపద్రవం నుంచి రక్షించాడు.

ఈ విధంగా విష్ణువు వివిధ అవతారాల ద్వారా దుర్మార్గులను సంహరించడం, బలహీనులను రక్షించడం, సమాజ క్రమాన్ని నిలబెట్టడం—ఇవన్నీ ధర్మరక్షణ లక్ష్యంతో జరిగిన కార్యాలుగానే చిత్రించబడ్డాయి. ఈ సందర్భాల్లో ఆయన తన శక్తిని స్వప్రయోజనానికి కాక, ధార్మిక సమన్వయానికి, లోకహితానికి వినియోగించినట్లు వైదిక సంప్రదాయం ప్రతిపాదిస్తుంది. ఆయన కార్యాలలో ధర్మపరమైన లక్ష్యమే ప్రధానమై ఉన్నది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ముగింపు

ఈ చర్చ అంతటినీ సమీక్షిస్తే, ధర్మం అనే భావన ప్రాచీన భారతీయ చింతనలో కేవలం మతపరమైన నియమం మాత్రమే కాదని స్పష్టమవుతుంది. అది సమాజ క్రమాన్ని నిలబెట్టే సూత్రం, న్యాయానికి ఆధారం, బలహీనుల రక్షణకు మార్గదర్శకం. వ్యక్తి తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం మాత్రమే కాదు, ఇతరులకు అన్యాయం జరగకుండా కాపాడడం కూడా ధర్మ పరిమితిలోనే భావించబడింది. అందువల్ల ధర్మం భారతీయ సాంస్కృతిక చింతనలో మానవ హక్కులకు, మానవ విలువలకు పునాదిగా నిలిచిన భావనగా భావించవచ్చు. చారిత్రక పరిమితులను గుర్తిస్తూ పరిశీలించినప్పుడు మాత్రమే ఈ దృష్టి పూర్తిగా అర్థమవుతుంది. ఆధునిక కాలంలో మానవ హక్కులు అనే భావన స్పష్టమైన సిద్ధాంతరూపం దాల్చినా, సమాజంలో బలహీనుల పరిరక్షణ, అనగా హక్కుల సంరక్షణ, దుర్వినియోగానికి ప్రతిఘటన, సముచిత స్థానం కల్పన వంటి అంశాలు భారతీయ ధర్మసూత్రాల్లో ఆనాడే ప్రతిఫలించాయని చెప్పవచ్చు.

ఉపయుక్త గ్రంథాలు

1. శ్రీమదాంధ్ర మహాభారతము, ఉద్యోగపర్వము, తితిదే ప్రచురణలు, తిరుపతి.
2. శ్రీమద్భగవద్గీత, జ్ఞానయోగము
3. శ్రీమదాంధ్ర మహాభారతము, ఆదిపర్వము, తితిదే ప్రచురణలు, తిరుపతి.
4. శ్రీమద్భగవద్గీత, చతుర్థ అధ్యాయము, తితిదే ప్రచురణలు, తిరుపతి.
5. మానవాధికారాలు ఒక ఆధార గ్రంథం – అర్జున్ దేవ్, ఇందిరా అర్జున్ దేవ్, సుప్తాదాస్.
6. తెలుగు కవిత్వంలో మానవ హక్కులు - ఒక పరిశీలన - డా. డి. ధాత్రికుమారి
7. Walters, Gregory J. Human Rights in Theory and Practice : A Selected and Annotated Bibliography, with an Historical Introduction. Metucuchen, New Jersey & London : Scarecrow Press and Pasadena, CA & Englewood Cliffs, N.J: Salem Press 1995).

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన ఆంధ్రదేశంలో దేవదాసి వ్యవస్థ – శాసన ఆధారాలు

Ms.B.Karuna Harika
Head, Department of Hindi
Maris Stella College , Vijayawada

భారతీయ సంస్కృతి, ధర్మం, కళలు, ఆధ్యాత్మికత ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా అనుసంధానమై ఉన్నాయి. ఈ అనుసంధానానికి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలిచాయి. ప్రాచీన కాలంలో ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా విద్య, కళ, సంగీతం, నాట్యం, తత్వశాస్త్రాల వికాసానికి ప్రధాన కేంద్రాలుగా వ్యవహరించాయి. ఈ ఆలయ కేంద్రిత సంస్కృతిలో కీలక పాత్ర పోషించిన వ్యవస్థలలో దేవదాసి వ్యవస్థ ఒకటి. నేటి సమాజంలో దేవదాసి వ్యవస్థను ఒక సామాజిక దురాచారంగా మాత్రమే చూడడం పరిపాటిగా మారినప్పటికీ, ప్రాచీన ఆంధ్రదేశానికి చెందిన శాసనాలు ఈ వ్యవస్థకు పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని అందిస్తున్నాయి. ఈ శాసనాలు దేవదాసులను ఆలయ సేవకులు, కళా పరిరక్షకులు, సాంస్కృతిక వారసులుగా స్పష్టంగా సూచిస్తున్నాయి.

దేవదాసి : 'దేవదాసి అంటే పవిత్రమైన దేహం తో జీవితం మొత్తం దేవునికి సేవ చెయ్యడానికి సమర్పించుకున్న స్త్రీ అని అర్థం . ఇది ఒక పవిత్రమైన ఆచారంగా దేవదాసీలు జీవితాన్ని సంపూర్ణంగా ఆలయానికి, దేవారాధనకు, కళాసేవకు మాత్రమే అంకిత భావం కలిగి ఉండేవారు .

ప్రాంతాలు, కాలాల ప్రకారం దేవదాసులను వివిధ పేర్లతో పిలిచేవారు. ఉదాహరణకు:

- దేవదాసి
- దేవారడ్య
- దేవాంగన
- భోగస్త్రీ / భోగం
- సాని / సూళి

ఈ పదాలు వారి ఆలయ సేవా విధులను సూచించేవే తప్ప, అవమానార్థకంగా ఉపయోగించబడినవి కావు.

దేవదాసి వ్యవస్థ – ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక నేపథ్యం భారతీయ జ్ఞాన పరంపరలో నాట్యం, సంగీతం, శిల్పం, చిత్రకళలు దేవారాధనలో భాగంగా పరిగణించబడ్డాయి. భరతముని రచించిన *నాట్యశాస్త్రం* ప్రకారం: "నాట్యం లోకానికి ఉపదేశం చేయుటకు దేవతలచే ప్రసాదించబడిన ఐదవ వేదం." ఈ భావన ప్రకారం నాట్యం ఒక వినోదం కాదు, అది ఒక ఉపాసన. ఈ ఉపాసనను ఆచరణలో నిలబెట్టినవారే దేవదాసులు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దేవదాసులు ఆలయాలలో:

- నిత్య పూజలకు ముందు మరియు తరువాత నాట్య–గాన సేవలు
- ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక ప్రదర్శనలు
- ధార్మిక కథలను ప్రజలకు చేరవేసే అభినయాలు నిర్వహించేవారు.

ఇది భారతీయ జ్ఞాన పరంపరలో కళను జ్ఞాన సాధనంగా భావించిన విధానానికి ప్రత్యక్ష ఉదాహరణ.

ప్రాచీన ఆంధ్రదేశంలో దేవదాసి వ్యవస్థ – శాసన ఆధారాలు ప్రాచీన ఆంధ్రదేశానికి చెందిన శాసనాలు దేవదాసి వ్యవస్థ చరిత్రను అర్థం చేసుకోవడానికి అత్యంత ముఖ్యమైన ఆధారాలు.

1. శాతవాహనుల కాలం (క్రీ.పూ. 2వ శతాబ్దం – క్రీ.శ. 2వ శతాబ్దం)

శాతవాహనుల కాలంలో ఆలయ సంస్కృతి ఆరంభ దశలో ఉన్నప్పటికీ, దేవాలయాలకు సేవ చేసే స్త్రీల ప్రస్తావనలు కనిపిస్తాయి. ఈ కాల శాసనాలలో "దేవదాసి" అనే పదం స్పష్టంగా కనిపించకపోయినా, ఆలయ సేవలో స్త్రీల భాగస్వామ్యం ఉన్నట్లు సూచనలు ఉన్నాయి.ఇది దేవదాసి వ్యవస్థకు ప్రాథమిక రూపంగా భావించవచ్చు.

2. ఇక్ష్వాకుల కాలం – నాగార్జునకొండ శాసనాలు : ఇక్ష్వాకుల కాలానికి చెందిన నాగార్జునకొండ శాసనాలు అత్యంత కీలకమైనవి. ఈ శాసనాలలో:

- దేవాలయాల నిర్వహణ
- దేవాలయ సేవకుల నియామకం
- సేవల కోసం భూములు, ధనం కేటాయింపు

ఇక్కడ ఆలయ నాట్య–గాన సేవల కోసం స్త్రీలను నియమించినట్లు స్పష్టమైన సూచనలు ఉన్నాయి. ఇది దేవదాసి వ్యవస్థకు స్పష్టమైన ఆరంభ దశను సూచిస్తుంది.

3. తూర్పు చాళుక్యుల కాలం : తూర్పు చాళుక్యుల కాలంలో దేవదాసి వ్యవస్థ మరింత వ్యవస్థీకృతంగా మారింది. శాసనాలలో:

- దేవారడ్య
- దేవాంగన
- భోగస్త్రీ

అనే పదాలు విస్తృతంగా ఉపయోగించబడ్డాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దేవదాసులకు:

- నిర్దిష్ట సేవా విధులు
- వేతనాలు లేదా ధాన్యం
- భూముల కేటాయింపు చేయబడినట్లు శాసనాలు తెలియజేస్తున్నాయి.

ఇది దేవదాసులు ఆలయ ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఉన్నారనే విషయాన్ని నిరూపిస్తుంది.

4. కాకతీయుల కాలం – దేవదాసి వ్యవస్థ వికాసం

కాకతీయుల కాలం (క్రీ.శ. 12–14 శతాబ్దాలు) దేవదాసి వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన కాలం. వరంగల్, పాలంపేట, రామప్ప ఆలయాలకు సంబంధించిన శాసనాలలో దేవదాసుల ప్రస్తావనలు విస్తృతంగా ఉన్నాయి. ఈ శాసనాలలో:

- దేవదాసుల సంఖ్య
- వారి నాట్య–గాన సేవలు
- వారికికేటాయించినభూములు స్పష్టంగా నమోదు చేయబడ్డాయి.

కొన్ని దేవదాసులు ఆలయ ఆస్తుల నిర్వహణలో కూడా భాగస్వాములుగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది వారి సామాజిక గౌరవాన్ని సూచిస్తుంది. **అబ్బూరి శాసనం (క్రీ.శ. 1182)** క్రీ.శ. 1182 నాటి అబ్బూరి శాసనాన్ని కోట వంశానికి చెందిన కోటకేటరాజు జారీ చేశాడు. ఈ శాసనంలో దేవాలయాలలో నిత్య దీపారాధన కొనసాగేందుకు దీపస్తంభాలను ఎత్తించి, వాటిలో దీపాలు వెలిగించేందుకు భూములు మరియు ఆదాయాలు దానంగా ఇచ్చినట్లు పేర్కొనబడింది. అబ్బూరి మాత్రమే కాక ఇతర ఆరామాలలో కూడా దీపస్తంభాలు నిర్మించినట్లు ఈ శాసనం తెలియజేస్తుంది. ఇది 12వ శతాబ్దపు ఆంధ్రదేశంలోని ధార్మిక ఆచారాలు మరియు పాలకుల దానశీలతను ప్రతిబింబిస్తుంది.

5. విజయనగర కాలం : విజయనగర సామ్రాజ్య కాలంలో దేవదాసి వ్యవస్థ అత్యంత వ్యవస్థీకృతంగా కొనసాగింది. ఆలయ ఉత్సవాలు, నాట్య సంప్రదాయం ఈ కాలంలో శిఖర స్థాయికి చేరాయి.

శాసనాలలో దేవదాసుల సేవలను నియంత్రించే నియమాలు కూడా కనిపిస్తాయి. ఇది వ్యవస్థ యొక్క అధికారిక స్వరూపాన్ని తెలియజేస్తుంది.**దేవదాసుల సామాజిక స్థానం**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన కాలంలో దేవదాసులు:

- ఆలయ గౌరవ సేవకులు
- కళా సంప్రదాయాల పరిరక్షకులు
- సంస్కృతిక విద్యావంతులు

వారికి ఆర్థిక భద్రత, సామాజిక గుర్తింపు ఉండేది. వారిని సమాజం అవమానించేది కాదు.

ముగింపు : దేవదాసి వ్యవస్థ భారతీయ జ్ఞాన పరంపరలో ఒక ముఖ్యమైన భాగం. ప్రాచీన ఆంధ్ర శాసనాలు దేవదాసులను ఆలయ సేవకులు, కళా పరిరక్షకులు, ఆధ్యాత్మిక సాధకులుగా స్పష్టంగా నిరూపిస్తున్నాయి. దేవదాసి వ్యవస్థను ఆధునిక దృష్టితో మాత్రమే కాకుండా, చారిత్రక – సాంస్కృతిక నేపథ్యంతో అధ్యయనం చేయడం ఎంతైనా అవసరం వుంది .మారుతున్న కాలానుగుణంగా వ్యవస్థను నైతిక ప్రమాణాలతో చూసి తప్పుగా అర్థం చేసుకున్నందున వ్యవస్థ యొక్క అసలైన ఆధ్యాత్మిక భావం లోపించింది. దేవదాశీల యొక్క సామాజిక స్థానం కోల్పవడానికి దారితీసింది.అంతే కాకా ఒక గొప్ప జ్ఞాన–సాంస్కృతిక సంప్రదాయం పతనానికి దారితీసింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీన తెలుగు సాహిత్యం - దేవదాసీ ప్రసక్తి

– **నోసిన వెంకటేశ్వర్లు**
పరిశోధక విద్యార్థి
తెలుగు మరియు ప్రాచ్యభాషా విభాగం
ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయము,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్

మానవ కల్పితాంశాలలోను, ప్రకృతి సిద్ధాంతాలలోనూ వర్గ సమాజం అనేక అసమానతలను, వివక్షలను సృష్టించింది.వ ాత్సల్యస్వామ్య వ్యవస్థలో సర్వాధికారిణిగా విలసిల్లిన స్త్రీ రాజరిక, భూస్వామ్య, పురుషస్వామ్య వ్యవస్థలో తన ప్రాముఖ్యాన్ని కోల్పోయింది. వ్యవస్థ మారగానే తన స్థానం కోల్పోయింది. ఒకానొక కాలంలో సొంతంగా నిర్ణయాలు చేసిన ఆమె తరా ్వాతి కాలంలో పురుషుల నిర్ణయాలనే శిరసావహించే స్థితిలోకి నెట్టివేయబడింది. సబల కాస్త అబల అయిపోయింది. " యత్రనార్యంతు పూజ్యంతే " నుండి నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి " దాక వచ్చింది మనుస్మృతిలో. మొత్తం మీద స్త్రీ పురుషునికి వారసులను కనిపెట్టే యంత్రంగా, మొగవాడికి పడకటింటి వస్తువుగా మారిపోయింది. పురుషుడు, నిరంకుశుడు, బల వంతుడు కావడం వల్ల కుటుంబంలో భార్యతో పొందే ఆనందంతో తృప్తి చెందలేదు. అదనంగా ఆనందాన్ని పొందాలని అనుకుంటున్నాడు. కుటుంబం పరిధిలో ఎంతమంది భార్యలు ఉన్నా కుటుంబానికి సంబంధించని చోట ఆనందాన్ని పొ ందాలనుకొని తన కుటుంబంతో సంబంధం లేనిచోట ఆనందం పొందాలనుకున్నాడు. అదే వాటికా గృహం. వారకాంత లో సంబంధం పెట్టుకోవడం ఒక హోదాగా భావిస్తున్నారు. దాసి వ్యవస్థ పురుషుడు తనకోసం తాను సృష్టించుకున్న వ ్యవస్థ అని నా ఉద్దేశం.

పురాతన కాలంలో దేవాలయాలలో దైవకార్యాలలో పాల్గొనేవారిగా, గొప్ప కళాకారులుగాఉన్న దేవదాసీలే కాల్ర కమంలో వారకాంతలుగా మారవలసి వచ్చిందని సామాజిక శాస్త్రజ్ఞులు చెబుతారు. ఇరుగు పొరుగు కుటుంబాలలో ఉం డే స్త్రీలతో పురుషులు బలవంతంగా గానీ, మరోరకంగా గానీ అక్రమ సంబంధాలు పెట్టుకోవడం మనం చూస్తున్నాము. ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిగతులను బట్టి కూడా ఈ నీచపు పని ఇప్పటికీ కొనసాగుతున్నది. రూపం ఏదైనా కావచు ్చ సారం మాత్రం స్త్రీ పురుషుడి ఆదనపు ఆనందానికి పనికొచ్చే కొరముట్టు కావడం వాస్తవం.

కొన్ని మన కళ్ళముందు ఉండీ మనం చూడని, చూడజాలని విషయాలు అనేకమైనవిగా ఉంటాయి. కొన్నింటిని భయం వలన చూడము. కొన్నింటిని అభద్రత వల్ల చూడము. వీటిలో విడివిడి విషయాలే కాకుండా సామాజిక క్రమాల ు కూడా ఉంటాయి. వీటిని మనకు చూపించడం సాహిత్యం చేసే పనులలో ఒకటి అని నా అభిప్రాయం. ప్రస్తుత కాలం లో స్త్రీలు ఆకాశంలోని అరుంధతీ నక్షత్రంలాగా స్త్రీలు సభ్య సమాజంలో మిగిలిపోయారు. బాల్యంలో తండ్రి, యవ్వనం లో భర్త, వృద్ధాప్యంలో కొడుకు మీద ఆధారపడి బ్రతకవలసిన స్త్రీ జీవితం ' నస్త్రీ స్వాతంత్ర్యమర్హతి " అ రూపొందింది.

మానవజాతి పాటించవలసిన చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థ మోక్షాలలో ' కామము ' అనేది ఒక ప్రధానమై న పురుషార్థం. ప్రతి పురుషుడు ఈ నాలుగు పురుషార్థాలను పొందాలని చారిత్రకకారులు చెబుతారు. ప్రాచీన కాలం న ుండే కొనసాగిన మానవజాతి మనుగడలా కాలానికి అనుగుణమైన ఈ నాలుగింటిలో ఒక విశేషమైన ప్రభావాన్ని తనదై న శైలిలో తెలియజెప్పిన ప్రధానమైన అంశంగా స్త్రీ పురుష సంబంధాలు ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అనాది కాలం నుండి స్త్రీ పురుషసంబంధాల్లో నైతికమూ, అనైతికమూ అయిన ఎన్నో అంశాలను మనం భారతీయ సవ ాజంలో గమనిస్తాము. పురుషార్థాలు మానవుడి నిత్యజీవితంలో ఎంతో ప్రభావాన్ని కలిగి ఉన్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రాచీనకాలం నుండి దేవదాసీ సంస్కృతి సాహిత్యానికి, లలితకళలకు అనుబంధంగాను, అంతర్భాగంగా ఉంటూ ఉంది. సౌందర్యాభిలాషులైన పురుషులకు, నృత్యం, గీతం మొదలైన వాటిపై ఆసక్తి గలిగిన స్త్రీలకు, కన్యలకు దోహదకారిగా కొనసాగింది. రాజరిక యుగాలలో స్త్రీలు పురుషులకు భోగవస్తువులుగా ఉండి, వారికి ఆనందాన్ని కలిగించేవారుగా ఉండేవారని మనం చూడవచ్చు. విజయనగర రాజుల కాలంలో వేశ్యలు, వేశ్యావృత్తి ఎంతో వైభవాన్ని కలిగిఉండేదని చెప్పవచ్చు. గ్రామోత్సవాల్లోనూ, గ్రామంలోని ప్రజల వినోదం కోసం నిర్వహించే నాటకాలు, యక్షగానాలలో భోగము వారు ప్రముఖమైన పాత్రను కలిగి ఉండేవారు. జాతరలలో యక్షులు, గంధర్వులు వంటి వేషాలను దేవదాసీలు ప్రదర్శించేవారు. నిత్యజీవితంలో తమ ప్రతిభతో, తమ వృత్తులతోను, దేవదాసీలు, గుడిసానులుగా ఆనాటి సమాజంలో డబ్బు బాగా సంపాదించేవారు. వారకాంతలు తమ హావభావ విలాసాలతో, వ్యసనపరులైన పురుషులను ఆకర్షించి ఎన్నో సంపదలను, జీవితాలను నాశనం చేసిన సన్నివేశాలను మనం ఎన్నింటినో వర్తమాన సమాజంలోనూ, సాహిత్యంలోనూ గమనిస్తాము. నిగమశర్మ, గుణనిధి వంటి వారు వారకాంత వ్యామోహం వలన నాశనం అయినవారిగా చెప్పవచ్చు. కాళ్ళకూరి నారాయణరావు గారి " చింతామణి " నాటకంలో వేశ్యల జీవితాలను చక్కగా తెలిపారు..

వారకాంతలు తమ వృత్తికి సంబంధించిన స్త్రీలు తమ హావభావ విలాసాలతో సమాజంలోని రసికజనాన్ని, స్త్రీ వ్యామోహపరులను ఆకర్షించి ధనాన్ని సంపాదించుకునేవారు. అయితే కొంతమంది సానులు ఆవిధంగా సంపాదించుకున్న ధనాన్ని సామాజిక ప్రయోజనాలకు, తమ దేవాలయ నిర్వహణలకు, నిత్య కైంకర్యాలకు, అనేక దేవాలయ కార్యాలకు కూడా వినియోగించినట్లు చరిత్రలో మనం చూడవచ్చు. ఉదాహరణకు సురవరం ప్రతాపరెడ్డి గారి " ఆంధ్రుల సాంఘిక చరిత్ర " రచనలో రెడ్డిరాజుల యుగంలో అనపోతారెడ్డి తన రాజ్యంలో ఉన్న " కంచి ", " పేరి ", " పొన్ని " అనే వజ్రగ్రుడు నాట్యగత్తెలకు కొన్ని గ్రామాలను దానంగా ఇస్తే వారు అనేక గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక చెరువులను కట్టించారని చరిత్రకారులు చెబుతున్నారని అందులో రాశారు. అదేవిధంగా బుద్ధుని కాలానికి చెందిన " ఆమ్రపాలి " అనే వేశ్య వైశాలీ నగరంలో బౌద్ధరామాల అభివృద్ధికి తనవంతు ప్రయత్నం చేసినట్లు ఉంది.

కాలక్రమేణా దేవదాసీ వ్యవస్థ దేవాలయం పరిధి దాటి ఊరేగింపుల్లోకి ప్రవేశించిన దగ్గర నుండి జనాలలో వివిధ రకాలైన ఆలోచనలు రేకెత్తాయి అని చెప్పవచ్చు. ఆధ్యాత్మిక వాతావరణం పోయింది. మత వ్యవస్థలో ఉన్న దేవదాసి వ్యవస్థ రాజరిక వ్యవస్థలోకి ప్రవేశించి రాజనర్తకిగా మారింది. తర్వాతి కాలంలో జమిందారీ వ్యవస్థలో వేశ్యగా, సానిగా మారింది. ఏది ఏమైనప్పటికీ మానవ సమాజ జీవనంలో సాని, వేశ్య, అనే పదాలు సభ్య సమాజంలో ఒక అసహనతనం సూచించే పదాలుగా మిగిలిపోయాయి.

<u>వాత్స్యాయన కామ సూత్రాలు:</u>

భారతీయ సమాజంలో రాచరిక వ్యవస్థలు వికసించే కాలం నుండే వేశ్యా వృత్తిలో గల స్త్రీలు విశేషనైపుణ్యం వ్యక్తపరచే అతి ప్రధానమైన అంశాల్లో కామసూత్రాల పరిజ్ఞానం కూడా ఎంతో ఆవశ్యకమైన అంశంగా ఉంటుంది. " కామసూత్రాలు " అనే పదం ప్రతిమనిషికి చిరాకును, జుగుప్సను కలిగించినా భారతదేశంలో అత్యంత ప్రాశస్త్యాన్ని పొందిన సాహిత్యంలో " వాత్స్యాయన కామ సూత్రాలు " అనే గ్రంథాన్ని ప్రాచీన భారతీయ తత్త్వవేత్త అయిన వాత్స్యాయనుడు రచించాడు. ఈ గ్రంథం అనేక భారతీయ భాషలలోనికి, అంతర్జాతీయ భాషలలోనికి తర్జుమా చేయబడి ఒక ప్రాముఖ్యతను పొందింది. వాత్స్యాయన కామసూత్రాల్లో స్త్రీపురుషులు ఆచరించదగినవి, ప్రయోగిపందగినవి మాత్రమే కాకుండా నిషిద్ధమైన అంశాలు సైతం వివరించబడ్డాయి. వైశికీకరణ కళలో (వశీకరణ కళలో) " నిష్ణాతురాలైనటువంటి స్త్రీ " అని అర్థవచ్చు. ఈ కళ వాత్స్యాయన కామసూత్రాల్లో చెప్పబడిన ఒక ప్రత్యేక అంశంగా ఉంది. స్త్రీలు పురుషులను ఎలా ఆకర్షించుకోవాలో, పురుషుల బలహీనతలను స్త్రీలు ఏవిధంగా లాభదాయకంగా మలుచుకోవాలో నియమానుసారంగా స్త్రీలు పురుషులు లైంగిక ఆనందాన్ని ఎలా అనుభవించాలో ఈ శాస్త్రం తెలియజేస్తుంది. ఈ శాస్త్రంలో భారతదేశంలోని రాజవంశా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లు అనేక రాజ్యాలలోని అనేక జాతులవారి ప్రవర్తన విధానాలు, వారి ఆచార సాంప్రదాయాలు మనకు ఇందులో కనిపిస్తాయి. వేశ్యలు, వేశ్యామందిరాలు, వారి కళలు, క్రీడలు ఎన్నో ఇందులో వివరంగా తెలియజేయబడినవి.

రాజరిక వ్యవస్థల్లో దేవదాసీలుగా తగిన స్థానాన్ని పొందేవారు.. రాజులు కూడా గణికల పోషణకు, ఆలంబన చర్యలు చేస్తూ నృత్యగీతాదులచే తమనూ, రాజ్యంలోని సంపన్నకులీకులను, రసిక జనాన్ని ఆనందింపచేయడాన్ని ప్రోత్సహించేవారు. రాజరికయుగాల్లో భారతదేశంలోని గణికలు పాణిని " అష్టాధ్యాయి " భరతముని " నాట్యశాస్త్రం " వాత్సాయన కామ సూత్రాలు వంటి గ్రంథాలను నేర్చుకోవడమే కాకుండా వాటిలోని అంశాలను సామాజిక జీవితంలోనూ, నిత్య జీవితంలోనూ సందర్భానుసారంగా ప్రతిబింబించేవారు.

విజయనగరం రాజధాని పట్టణంలోని అందమైన భవంతుల్లో వేశ్యా వాటికలు ఎంతో విశాలమైన భవనాలను కలిగి ఉండేవి. హంపీ నగరంలో " గణికావీధి " అనే ఒక ప్రత్యేకమైన నగరవీధి ఉండేది. శ్రీనాధుని " క్రీడాభిరామం " లో కూడా పురవర్ణనల్లో వివిధ కులాలకు చెందిన గుడి సానుల వర్ణన ఉంది. కాశీఖండం, భీమేశ్వర పురాణం, శ్రీనాధుని చాటువులలో కూడా కొన్ని చోట్ల వేశ్యల వర్ణన అశ్లీలంగా కనిపిస్తుంది. ప్రాచీన తెలుగు సాహిత్యంలో ప్రాచీన కావ్యాలు, ప్రబంధ సాహిత్యం శృంగార ధోరణులు వ్యక్తం చేస్తూ స్త్రీల శారీరక వర్ణనలు గావించే ధోరణుల్లోనే కాలం కొనసాగాయి. మహారాజుల పోషణలో కొనసాగిన కవులు తమ ప్రభువుల శృంగార కేళీరీతులను ప్రతిబింబించి శృంగార కావ్య నిర్మాణం సైతం గావించిన సన్నివేశాలు కూడా తెలుగు సాహిత్యంలో ఉన్నాయి.

తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధకవులు ఎంతోమంది వేశ్యల శృంగారాన్ని ప్రశంసించిన సాహిత్య రచనలు చేశారు.

కవి		గ్రంథం
శ్రీకృష్ణదేవరాయలు	–	ఆముక్తమాల్యద
గంగాదేవి	–	మధురావిజయము
రంగాజమ్మ	–	మన్నారుదాసవిలాసము
ధూర్జటి	–	శ్రీకాళహస్తీశ్వర మహత్మ్యము
పింగళి సూరన	–	కళాపూర్ణోదయము
తెనాలి రామకృష్ణుడు	–	పాండురంగ మహత్మ్యము
పోతన	–	భోగినీదండకము
అనంతామాత్యుడు	–	భోజరాజీయము
గౌరన	–	నవనాథచరిత్ర
మంచన	–	కేయూర బాహు చరిత్ర
కొరవి గోపరాజు	–	సింహాసన ద్వాత్రింశిక
పాలవేకరి కదిరీపతి	–	శుకసప్తతి
శేషం వేంకటపతి	–	

శశాంక విజయము ..... వంటి కవులు వేశ్యల శృంగారాన్ని ప్రశంసించి సాహిత్య రచనలు చేశారు. ప్రాచీనసాహిత్యంలో శృంగార రసం ప్రధానంగా కావ్య నాయకులు, వేశ్యాలోలులుగాగా ఉన్న కావ్యాలు కనిపిస్తున్నాయి. తెలుగు కావ్యాలలో

ఉత్తర హరివంశం	–	ఊర్వశీ నరకాసురుల వృత్తాంతం
పాండురంగ మహత్మ్యం	–	నిగమశర్మ
నిరంకుశోపాఖ్యానం	–	నిరంకుశుడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

భోగినీదండకము	–	సింగభూపాలుడు
కళాపూర్ణోదయం	–	కలభాషిణి
మనుచరిత్ర	–	వరూధిని
కాళహస్తి మహత్మ్యం	–	మాణిక్యవల్లి
వైజయంతీ విలాసం	–	దేవదేవి
ప్రతాపరుద్ర చరిత్రము	–	మాచల్దేవి మొదలైనవి.

వేమన పద్యాల్లో కూడా మనకు అక్కడక్కడ వేశ్యా ప్రసక్తి కనిపిస్తుంది. వేమన స్వయంగా వేశ్యాలోలుడు, వేశ్యా గృహాలన ు దర్శించిన వాడు అయినప్పటికీ వేమన వేశ్యల నీతి బాహ్యతను నిరసించాడు.

" ఇంటియాలివిడిచి యిల జారకాంత
వెంటతిరువాడు వెర్రివాడు
పంటచేను విడిచి పరిగలేరినయట్లుగా
విశ్వదాభిరామ వినురవేమ " ....అని అన్నాడు.

ఒకానొక దశలో వేశ్యల నాట్యాన్ని, సంగీతాన్ని తన జీవితంలో విశేషంగా అనుభవించి, ఆనందించిన వేమన " ఆడుదా ని జూడగ బ్రహ్మకైన నెత్తు రిమ్మతెగులు " అని అన్నాడు.

ముగింపు: పుట్టుకతో ఎవరూ వేశ్యలు కారు. వేశ్యలుగా బతకాలని తమకు తాము ఇష్టపడి ఎవరూ వేశ్యావృత్తిలోకి ప్రవే శించరు. వేశ్యావృత్తిలోని వారందరూ దాదాపుగా ఆర్థిక పరిస్థితుల ప్రభావంతోనో, ఆకలి నివారణ కోసమో, పురుషుల మోసాలకు బలికావడం వల్లనో ఈ వృత్తిలోనికి ప్రవేశించి ఉంటారు.వాస్తవానికి వేశ్యల ఉనికి సమాజంలో ఉండి ఉండ కపోతే సభ్యసమాజం ఎలా ఉండేదో, సమాజంలో కుల స్త్రీలుగా భావించబడే స్త్రీల యొక్క పరిస్థితులు ఎలా ఉండేవో అ ని ఆలోచిస్తేనే భయం కలుగుతుంది. ఈకోణంలో గమనించినప్పుడు తమ జీవితాలను పణంగా పెట్టి ఈ సామాజిక వ్య వస్థలో ఉత్పన్నమయ్యే వికృత పురుష ధోరణులను ఎన్నింటినో అదుపులో పెడుతున్న విలక్షణమైన స్త్రీలుగా వేశ్యల యొక ్క జీవితం విశిష్టమైనదని చెప్పవచ్చు.

ఆధార గ్రంథాలు:

1. ప్రని ఆకాశం – డా॥ రమేష్ నారాయణ.పి, – ప్రాక్పశ్చిమ సాహిత్య ప్రపంచంలో వేశ్యా ప్రసక్తి
2. ఆంధ్రుల సాంఘికచరిత్ర – ప్రతాపరెడ్డి సురవరం – విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ – విజయవాడ
3. వేమన పద్య రత్నావళి – బ్రహ్మశ్రీ తాడంకి వెంకట లక్ష్మీనరసింహారావు – జె.పి.పబ్లికేషన్స్ – విజయవాడ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శతకాలలో యోగ శాస్త్రం

డా॥ డి.నల్లన్న
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగు విభాగం
రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం
తిరుపతి - 517507

భారతీయ తత్త్వజ్ఞానం షడ్దర్శనాలను ప్రతిపాదించింది. ఈ షడ్దర్శనాలలో 'యోగ' ఒకటి. ఇది నాటి నుండి నేటివరకు మానవుని జీవితాన్ని ప్రభావితం చేసింది. చేస్తుంది.

'యోగ' శబ్దం 'యుజ్' అను సంస్కృత ధాతువు నుండి ఉద్భవించింది. 'యోగ మనగా ఉపాయము, ప్రయత్నము, ధ్యానము, శక్తి, పురుష ప్రకృతుల వియోగమే అని భోజుడు (విజ్ఞాన సర్వస్వం, మతములు, దర్శనముల, పుట - 97) అభిప్రాయపడ్డాడు. స్థిరమగు ఇంద్రియ ధారణము యోగమని కఠోపనిషత్తు వచనము. యోగమంటే చిత్త వృత్తి నిరోధమని, స్థిరంగా ఉండి సుఖాన్ని ఇచ్చేదని తెలుస్తుంది. అయితే ఈ యోగను ఆచరించవలసిన విధానాలను సంగ్రహంగాను, ఆవశ్యకతను పతంజలి మహర్షి ప్రతపాదించాడు. అందుకే దీన్ని పతంజలి అష్టాంగ యోగమని, రాజయోగమని కూడా వ్యవహరిస్తున్నారు. కవిత్రయ భారతంలో భీష్ముడు యోగ విద్యను ధర్మరాజుకు బోధించినట్లు శాంతి పర్వం తెలియజేస్తుంది. యోగుల సాధనకు సంబంధించిన విధానాన్ని అనుశాసనిక పర్వం బోధపరుస్తుంది. ఆంధ్ర మహాభాగవతం చతుర్థ స్కందంలో నారదుడు ధ్రువుడికి ఈ యోగ శాస్త్ర సూక్ష్మాలను వివరించినట్లు తెలుస్తుంది. యోగ వాశిష్టము, భాగవద్గీతలోను యోగశాస్త్ర విషయాలు చోటు చేసుకున్నాయి. తెలుగు శతక సాహిత్యంలో యోగా శాస్త్రానికి సంబంధించిన అంశాలను పరిశీలించడం పత్రం పరమావధి. ఆంధ్ర సాహిత్యంలో శతకమనే పదం నన్నయ ఆంధ్ర మహాభారతంలోని శకుంతలోపాఖ్యానంలో ప్రస్తావించడం జరిగింది. ఆ తరువాత శివ కవుల యుగంలో ప్రత్యేక ప్రక్రియగా పురుడు పోసుకుంది. విభిన్న విషయాలను పాఠకులకు వివరించే ప్రయత్నంలో అనేక మంది శతక కవులు యోగశాస్త్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడం గమనించవచ్చు.

ప్రజాకవి, తాత్వికుడు, సత్యాన్వేషి, మనిషిలోని ఆత్మజ్ఞానాన్ని ఆవిష్కరించిన కవి యోగి వేమన. చిత్తశుద్ధి, నిశ్చలమైన మనస్సు యోగ సాధన ద్వారానే సాధ్యమవుతుందని చెప్పాడు.

రెప్పలు మూసియు విప్పక
తప్పక తన మనసు గూర్చి తత్పదమందున్
ఎప్పుడు చూడం గల్గిన
చొప్పడు నచ్చోట ముక్తి సులభము వేమా (వేమన పద్యాలు; పారిస్ ప్రతి-పద్యం-217)

అంతేగాకుండా యోగ సాధకుడు ధ్యానం చేసేటప్పుడు ఎలా సాధన చేయాలో కూడా వివరంగా విన్నవించాడు

. ముక్కు తుదను దృష్టి ముదముతోడుత నిల్పి
హృదయమందు జాడ నొసగుముక్తి
పదవు లెరుగకున్న పరమాత్మ యోగిరా
విశ్వదాభిరామ వినురవేమ (వేమన పద్యాలు; బండిగోపాల రెడ్డి (సం) పద్యం-300)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జగత్తులో చాలామంది యోగ సాధనకు పూనుకోవడం సర్వసాధరణమే. అయితే యోగ సాధన చేపట్టిన వాళ్ళంతా యోగులు కాలేరు. ఇందులో శరీరంలోని ఋగ్మతలను పోగొట్టుకోవడానికి సాధన చేసేవారు కొందరైతే, మరికొంత మంది ముక్తి సాధన దిశగా పరిశ్రమించే వారు లేకపోలేదు. ఇలా పలురకాలుగా సాధన చేస్తున్న యోగులను గమనించిన యోగి వేమన ఉత్తమ యోగి లక్షణాలను ఆవిష్కరించాడు.

పగలురేయి మఱచి భావంబు మఱచియు
తాను నే ననియెడి తలంపు మఱచి
యుండు వాని నెంచ ఉత్తమ యోగిరా!
విశ్వదాభిరామ వినురవేమ (వేమన పద్యం ఒక వివరణ–పద్యం – 214)

పగలు రాత్రి అనే భేదం మరచి, నేను పరమాత్మ ఒక్కటే అన్న అద్వైత భావనలో వున్న యోగ సాధకుడే ఉత్తమ యోగి అంటాడు వేమన. పతంజలి యోగ సూత్రాలలో యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అని ఎనిమిది యోగాంగాలను తెలియజేశాడు. ఈ అష్టాంగాలలో 'ఆసనం' మూడవది యోగాభ్యాసానికి దాదాపు ఎనభై నాలుగు ఆసనాలున్నాయి. అయితే వీటిలో సుఖాసనము, సిద్ధాసనము, అర్ధ పద్మాసనము పద్మాసనం వంటివి తప్ప మిగతావన్నీ సర్కస్ ఫీట్లంటాడు యోగి వేమన. ఈ అసనాల సాధన కారణంగా ఆరోగ్యం మాత్రమే మెరుగుపడుతుందంటాడు. ఇది వ్యాయామం వల్ల కూడా సిద్ధిస్తుంది కదా.... అంటూ ఆసనాలు గురించి తెలుపుతూ

ఆసనములు పన్ని అంగంబు బిగియించి
యెడలు విరుచుకొనెడు యోగమెల్ల
జెట్టి సాముకన్న చింతాకు తక్కువ
విశ్వదాభిరామ వినురవేమ (వేమన వేదం, ఆరుద్ర; పద్యం – 159)

సమాజంలో వివిధ ప్రాంతాలలో సంచరించిన యోగి వేమన పలు రకాల యోగసాధకులను స్వయంగా దర్శించాడు. వివిధ అంశాలను ప్రత్యక్షంగా గమనించాడు. యోగ సాధకులు అవలంభించే అనేక విషయాలు పరిశీలించి యోగులను మూడు రకాలుగా వింగడించినట్లు తెలుస్తుంది.

ఊరకుంట దెలియ ఉత్తమ జ్ఞానంబు
మానసంబు సేయు మధ్యమంబు
ఆసనాది యోగమధమ యోగంబురా
విశ్వదాభిరాయ వినురవేమ (వేమన పద్యాలు పారిస్ ప్రతి –పద్యం–159)

హిమాలయాలలో యోగదర్శనం సాధకులైన డా॥ యోగశ్రీ ఉత్తమ యోగి లక్షణాలను తెలుపుతూ 1.భగవంతుని యందు ఆత్మను త్యజించుట 2.నిరంతరమైన దైవ చింతన 3. మిక్కిలి శ్రద్ధ కలిగిన వీరిని ఉత్తమ యోగులుగా గుర్తించాడు. ఈ లక్షణాలను నిత్యయోగ సాధకులు కలిగి ఉండడం సహజం. అందుకే సదానందయోగి

తలపు మఱపను వస్తు ద్వితయము విడిచి
శుద్ధమైన యవస్థందు సుస్థిరముగ
నిలచి, యనుభూతి గనువాడె నిత్యయోగి
నవ్యతర బోగి శ్రీ సదానంతయోగి' అని అన్నాడు (సదానంద యోగ శతకం, పద్యం–41)

పతంజలి మహర్షి సూచించిన అష్టాంగ యోగాలలో ప్రాణాయామంకు ప్రాధాన్యమిచ్చిన సదానంద యోగి యోగుల సాధన పద్ధతిని సవివరంగా వివరించాడు. యోగిగా, కాలజ్ఞానిగా, తాత్వికుడుగా కీర్తిగడించిన యోగి నారేయణ యతీంద్రులు కూడా సహజయోగ పద్ధతిని పాఠకుల ముందుంచాడు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

గ (క) ండ్లు అన్నియు మూసి – గాలిమూటగట్టి
ఫాల నేత్రము తెఱచి – తనువు మరచి
లో చూపు చూచితే – లోను కనుపడునయా
నాద బ్రహ్మానంద – నారేయణకవి (నాద బ్రహ్మానంద నారేయణ శతకం – 94)

యతీంద్రులు నారేయణకవి అంతరదృష్టితో పరమాత్మను దర్శించడంలో అయిదు దశలున్నాయని తెలిపాడు. వాటిలో మొదటిది దేహంలోని నవ ద్వారాలు మూసుకోవాలి. గాలిని మూటగట్టడం అంటే రేచక, పూరక, కుంభకమనే మూడు ప్రాణాయామాలను ఆచరించమంటాడు. ఆ తరువాత ఫాల (జ్ఞాన) నేత్రం తెరవడం, అంతర దృష్టి సారించడం దేహాన్ని మరవడం. ఆ తరువాత మనస్సు నిశ్చలమై అంతర్ముఖత్వం, ఏకాగ్రత సిద్ధిస్తుంది. తత్త్వాన్వేషణకు ఈ సిద్ధి చాలా అవసరం. ఈ తత్త్వానేషణ చివరిదశ. ఈ ప్రాణాయామాలను శిక్షకులైన యోగసాధకుల సమక్షంలోనే సాధన చేయకుంటాడు యతీంద్రులు నారేయణకవి.

ఆంధ్ర మహాభారత శాంతి పర్వంలో కౌశికుడు యోగ విద్య ద్వారానే శరీర పరిత్యాగం చేసినట్లు తెలుస్తుంది.

వాయువుల నియతి వృత్తిమ
నోయంత్రణ బొమల నడుమ నూల్కొల్పివిచే
ప్టాయిత శరీరుడై మూ
ర్ధా యోజితములుగ జేసి యత్తల జేర్చేన్ (ఆంధ్ర మహాభారతం, శాంతిపర్వం 4–165)

ఇదే విషయాన్ని యతీంద్రులు యోగి నారేయణ కవి తన శతకంలో ఇచ్ఛామరణంకు సంబంధించిన విషయాన్ని సంక్షిప్తంగా తెలిపాడు.

ఉచ్ఛ్వాసములు లెస్స – ఊర్ధ్వముఖము
చేసి బ్రహ్మరంధ్ర స్థానమందు నిలిపి
ఈడ పింగళ సుషుమ్న నాళముల్ పెనవేసి
అష్టదళములు ముకుళితంబు జేసి
నయన జ్యోతులు వెలుగు నాసాగ్రమున
వుంచి కుండలి శక్తిని కూలవేశి
ఉద్దండము జ్యోతి వునికి లోపల జూచి
త్రికూట ద్వారా కవాటంబు మూసి
కదల మెదలక యున్న కాయమడిచి
ప్రాణి పరమాత్ముడావ్యాళ పరము పదము
చేరి యుండును యోగీంద్ర శ్రేష్ఠగురుడు
ఈ వుపము తెలిసిన మరణము తలచినపుడు (యోగి నారేయణ శతకము పుట – 510)

కవిత్రయ భారతం యోగులు అవలంభించే నియమాలను ప్రస్తావించింది. సాధకుడు సాధన విషయంలో ఎలాంటి మెళకువలు అనుసరించాలో తెలిపింది. మనస్సును ఎలా నియంత్రించుకోవాలో, ప్రకృతిలో మనిషి ఎలా వర్తించాలో కూడా సవివరంగా తెలిపింది.

తెలివొంది మనసు నిశ్చల వృత్తి నేకాగ్ర
మై యున్కి గోరి నిష్కాతిశయము
కలిమి కృత్యంబు మేఘుంబున మెఱుగును

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నలిన పత్రంబున సలిలకణము
బోలె మంతవ్యంబు పొంత జరించుమ
నంబు దానికి బవనంబు గతియు
గతిగాన హితము మారుత ధారణము పవ
మానంబు గ్రమమున గాని నిలువ
దలయ విసువగాదు తలకొని యమ, నియ
మాదు లెనిమిదియును నభ్యసింప
గా విచార మొలయుగలగువితర్కంబు
మణి వివేకమనిలు నెఱికి దెచ్చు (మహాభారతం, శాంతి పర్వం 4-127)

భారతదేశం యోగభూమి. యోగ సాధనకు పుటినిల్లు. గురుశిష్య పరంపర దృష్ట్యా వివిధ యోగ సిద్ధాంతాలు - అభ్యాసాలు వినియోగంలోకి వచ్చాయి. యోగ మనిషి శరీరానికి మనస్సుకు మధ్య సంయోగాన్ని కుదిర్చే సునిశితమైన శాస్త్రమే యోగ. పతంజలి అష్టాంగ యోగ సాధన వల్ల వ్యక్తి చేతన, విశ్వచైతన్యాన్ని సిద్ధిస్తుంది. యోగ సాధన వల్ల వ్యక్తిలో స్వీయ అవగాహన, వేదనలను అధిగమించే శక్తి సామర్థ్యం, మానసిక స్వేచ్ఛ పొందడానికి అవకాశముంది. ఈ విషయాలను మన మహర్షులు, ప్రాచీన అవగాహన పెంచుకొని మరింత లోతుగా పరిశోధన జరగాలని ఆశిద్దాం. ఆకాంక్షిద్దాం.

ఉపకరించిన గ్రంథాలు:-

1. ఆంధ్ర మహాభారతం - కవిత్రయం తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2. నాద బ్రహ్మానంద నారేయణ కవి శతకం-శ్రీ యోగి నారేయణ యతీంద్రులు; కైవార, కొలార్ జిల్లా; కర్నాటక - 2004.
3. యోగ సర్వస్వము - చెరువు లక్ష్మీ నారాయణ శాస్త్రి, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి-2012.
4. యోగ సాధన హిమాలయ యోగ దర్శనము - యోగశ్రీ; నవరత్న బుక్‌హౌస్; 28.22.20, రెహమాన్‌వీధి, అరండల్‌పేట, విజయవాడ - 2014.
5. విజ్ఞాన సర్వస్వం (దర్శనములు - మతములు) కె.వి.ఎల్.ఆర్ విజ్ఞాన సర్వస్వ కేంద్రం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు - 1992.
6. వేమన పద్యాలు - బండి గోపాల రెడ్డి; సంపాదకుడు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి-1992.
7. వేమన్నవేదం - ఆరుద్ర, న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్, కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ-1985.
8. సదానందయోగి శతకము-సదానందయోగి; వావిళ్ళ రామస్వామి శాస్తులు అండ్ సన్స్, చెన్నపురి - 1949.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వేమన సాహిత్యం – తాత్వికత ప్రబోధం

డా. వి. పూర్ణ చంద్రశేఖర రావు,
ప్రధానోపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
పెసర్లంక, బట్టిప్రోలు మండలం

వ్యాస సంగ్రహం:

కాలం మారే కొద్ది సమాజంలో ఎన్నో మార్పులు వస్తుంటాయి. ఆ మార్పులు మనిషిని ప్రగతి పథం వైపు నడిపిస్తే ఆ సమాజం ఆదర్శ ప్రాయమవుతుంది. అవే మార్పులు సమాజాన్ని చెడు మార్గం వైపు నడిపిస్తే అధోగతి పాలవుతుంది. సమాజంలోని కొందరు వ్యక్తుల స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తుంటారు. భారతీయ సమాజంలో ఆధ్యాత్మిక చింతన చాల ఎక్కువగా కనిపిస్తుంది. మనుషులలో ఉన్న దైవ భక్తిని, భగవంతుడి మీద ఉన్న భయాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుంటారు. ప్రజలను మూఢనమ్మకాల వైపు నడిపించి, సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నించారు. దాని వల్ల భారతీయ సమాజంలో ఎన్నో అవకతవకలు ఏర్పడ్డాయి. అలాంటి పరిస్థితుల్లో కొందరు సంఘ సంస్కర్తలు ప్రజల్లో ఉన్న మూఢ భావాలను మార్చేందుకు ప్రయత్నించారు. అలాంటి వారిలో యోగి వేమన పేర్కొనదగిన వాడు. సమాజాన్ని అవపోసన పట్టిన వేమన తన పద్యాలలో నిగూఢమైన తాత్వికతను (philosophy) మరియు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అత్యంత సరళమైన గ్రామీణ తెలుగు భాషలో అందించాడు. అటువంటి వేమన పద్యాలలో తాత్విక ప్రబోధం చేసిన విషయాల గురించి చర్చించడం ఈ వ్యాస ఉద్దేశం.

కీలక పదాలు: ప్రాచీన సాహిత్యం, శతకం, వేమన, ఆధ్యాత్మికత, తాత్వికత ప్రభావం, విశ్లేషణ

పరిచయం: యోగీ వేమన తెలుగు సాహిత్య చరిత్రలో ఒక అద్భుతం. ఆయన పద్యాలు కేవలం ఆటవెలదులు మాత్రమే కాదు, సమాజాన్ని మేల్కొల్పిన సమ్మెట దెబ్బలు. కులమత భేదాలను ఖండిస్తూ, ఆత్మజ్ఞానం, యోగ సాధన, సత్యం, మరియు మనిషి అంతర్గత పరిశుద్ధతను వేమన అతి సరళమైన భాషలో బాలలకు సైతం అర్థమయ్యే రీతిలో ఆటవెలది పద్యాల ద్వారా బోధించారు. ఈ పద్యాలు సమాజంలోని మూఢాచారాలను ప్రశ్నిస్తూ, దేవుడు, దైవత్వం అనేవి అంతరాత్మలోనే ఉంటాడని నొక్కి చెబుతాయి. 15 వ శతాబ్దంలోనే సంఘంలోని చాందస భావాలపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మతం పేరుతో, ధర్మం పేరుతో, దైవత్వం మానవులను తప్పు దోవ పట్టించే ఆలోచనలను వేమన చక్కని పోలికలతో సున్నితంగా విమర్శించారు. తన పద్యాలలో నిబిడీకృతమై ఉన్న తాత్వికత (Philosophy) సామాన్యుడికి సైతం అర్థమయ్యేంత సులభంగా ఉంటూనే, లోతైన సత్యాలను బోధిస్తుంది. వేమన పద్యాలలో తాత్వికతను, ఏది నిజమైన భక్తి, ఆధ్యాత్మికత వంటి ఆలోచనలను ఈ క్రింది అంశాల ద్వారా మనం అర్థంచేసుకోవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

1. ఆత్మజ్ఞానం మరియు అంతర్మథనం: వేమన దృష్టిలో దేవుడు ఎక్కడో లేడు, మనలోనే ఉన్నాడని చెప్పడమే ఆయన తాత్వికతలోని ప్రధాన ఉద్దేశం. బాహ్య పూజల కంటే ఆత్మ శుద్ధి ముఖ్యం అని ఆయన నమ్మారు. దేవుడు ఎక్కడో ఉన్నాడని, పూజలు, పునస్కారాల పేరుతో సమయాన్ని, ధనాన్ని మనుషులు వృధా చేస్తుంటారు.

"ఆత్మ శుద్ధి లేని యాచార మదియేలా
భాండ శుద్ధి లేని పాకమేలా
చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా?
విశ్వదాభి రామ వినుర వేమ"[1] (వేమన పద్యాలు – ఆచార్య జి. శివారెడ్డి (సంపాదకులు) – పుట: 5)

అనే పద్యం ద్వారా మనసు నిర్మలంగా లేనప్పుడు చేసే ఏ పూజ అయినా వ్యర్థమని, మనిషి తనను తాను తెలుసుకోవడమే నిజమైన జ్ఞానమని బోధించారు. మరొక పద్యంలో కూడా అంతర్గతంగా ఎన్నో పాపాలు చేసి, ఇతరులను హింసిస్తూ బ్రతుకుతూ పైకి మాత్రం పూజలు చేస్తూ, పరమ భక్తుడనని ప్రవర్తించే వారిని గురించి కూడా వేమన ఇలా చెప్పారు.

"అంతరంగమందు నభవు నుద్దేశించి
నిల్పి చూడఁదలఁపు నిలుచుఁగాక
బాహ్యమందు శివుని భావింప నిలుచునా
విశ్వదాభిరామ వినర వేమ!"[2] (వేమన పద్యాలు – నేదునూరి గంగాధరం (సంకలనం) – పుట:42)

ఇవి మాత్రమే కాక అనేక పద్యాలలో నిజమైన భక్తికి, కల్మష హృదయానికి మధ్య బేధాన్ని తెలియజేశారు. మనసులో కల్మషాన్ని పెట్టుకొని పైకి ఎంతో గొప్పగా భక్తి పరుడిగా కనిపించినా భగవంతుడు అలాంటి వారిని క్షమించడని తెలియజేశారు.

2. కుల, మత వైషమ్యాల నిరసన: మన సమాజంలో తరతరాలుగా కులాల వేర్లు పాతుకుపోయి ఉన్నాయి. మనుషుల మధ్య అంతరాలు సృష్టిస్తూ, వర్గీకరిస్తూ విబేధాలు సృష్టించే ఈ వ్యవస్థ వల్ల తరతరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **"హిందూ సామాజిక నిర్మాణం మూలాల్లో కులవ్యవస్థ ప్రధానమైనది. వ్యక్తులను, వారి సామాజిక స్థాయిని గుర్తించేందుకు ఆర్యులు అప్పట్లో ఆ విధమైన ఏర్పాట్లు చేశారు. ఒకే తరహా జీవనవిధానం, వృత్తి, ఆహార అలవాట్లు, అంతర్వివాహాలు ఉన్న సమూహాలు కులాలుగా స్థిరపడ్డాయి. తర్వాత కాలంలో పుట్టుక ఆధారంగా కులం నిర్ణయం కావడం మొదలవడంతో, అది సామాజికంగా, రాజకీయంగా ప్రభావపూరిత శక్తిగా మారింది. దేశంలో కులం పుట్టిన తీరు, దాని లక్షణాలు, అందులో వర్ణం, జాతి వంటి అంశాలు ప్రాధాన్యం."[3] (కుల వ్యవస్థ – వట్టిపల్లి శంకర్ రెడ్డి – ఈనాడు దిన పత్రిక, తేదీ: 21-01-2025)** మనుషుల మధ్య కులమతాల పేరుతో జరిగే వివక్షను, దాడులని వేమన తీవ్రంగా ఖండించారు. అందరిలో ప్రవహించేది ఒకే రక్తం, అందరికీ కలిగేది ఒకే ఆకలి అన్నది ఆయన తాత్విక సారాంశం. కులం కన్నా గుణం మిన్న అని చాటి చెప్పారు.

"ఆవు పాలు చూడ నన్నియు నొక రూపం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పుష్పజాతి చూడ పూజ లొకటి..."[4] (వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:512)

ఆవు ఏ రంగులో ఉన్నా ఇచ్చే పాలు తెల్లగానే ఉంటాయి. ఏ చెట్టు పువ్వునైనా దేవుని పూజకే వాడతాం. అలాగే మనుషుల కులాలు వేరైనా, అందరిలో ఉండే జీవాత్మ (ప్రకృతి) ఒక్కటే. భేద భావం మనుషుల సృష్టి మాత్రమే అని ఆయన వాదన.

3. బాహ్య వేషధారణపై విమర్శ: కొందరు సన్యాసులమని, తపస్వీలమని రకరకాల వేషాలు ధరించి కనిపిస్తారు. మరి కొందరు భగవంతుడికి రకరకాల దోపిడీలు ఇస్తుంటారు. మరి కొందరు తల నీలాలు సమర్పించుకుంటుంటారు. రకరకాల మొక్కుబడులు అర్పిస్తుంటారు. కాషాయ వస్త్రాలు కట్టినంత మాత్రాన లేదా తల నీలాలు తీయించుకున్నంత మాత్రాన ఎవరూ యోగి కాలేరని వేమన అభిప్రాయం.

"పరమయోగుల మని | పరముఁ జేరగలేని
మాయజనుల కెట్లు ! మంచికల్గు
వేసములను విడిచి | విహరించుటే ముక్తి"[5] (వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:536)

తలపై వెంట్రుకలు తీయించుకున్నంత మాత్రాన ముక్తి లభించదు. కాషాయం ధరించినంత మాత్రాన ఋషి కాలేదు. అది కేవలం బాహ్య ప్రదర్శన మాత్రమే అని ఆయన నిర్మొహమాటంగా చెప్పారు. అంతర్గత పరివర్తన లేని ఏ వేషధారణ అయినా వృథా అని ఆయన సిద్ధాంతం.

4. బాహ్య పూజల నిరసన: మన దేశంలో పుణ్యం చేయడం పట్ల ఆసక్తి కన్నా పాపం పట్ల భయం ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే పాప భీతి తొలగించుకోవడానికి దేవుడుని ప్రజలు అడ్డం పెట్టుకుంటున్నారు. ఎన్ని పాపాలు చేసినా భాగ్యవంతుడికి పూజలు చేస్తే పాపాలు పోతాయని నమ్మి గుడులు, గోపురాలు చుట్టూ తిరుగుతుంటారు. కాని దేవుడు గుళ్ళలో కంటే మన మనసులోనే ఉన్నాడని గ్రహించలేకపోతున్నాడని అభిప్రాయపడ్డారు.

"పరుల కొరకు తాను పాట్లు పడగనేల
రాయి రప్ప దెచ్చి రాశి జేసి..."[6] (వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:531)

ఎక్కడో ఉన్న రాతి విగ్రహాల కోసం వెతకడం కంటే, నీ మనసును శుద్ధి చేసుకుంటే దేవుడు అక్కడే కనిపిస్తాడని వేమన భావన. మట్టితో చేసిన బొమ్మలకు మొక్కుతూ, పక్కనున్న మనిషిని ప్రేమించకపోవడం వ్యర్థమని ఆయన తాత్వికత.

5. నిర్గుణోపాసన:

"ఉప్పు కప్పురంబు నొక్క పోలిక నుండు
చూడ చూడ రుచులు జూడ వేరు
పురుషులందు పుణ్య పురుషులు వేరయా..."[7] (వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:542)

ఉప్పు, కర్పూరం రెండూ తెల్లగానే ఉంటాయి, కానీ రుచి చూస్తేనే వాటి తేడా తెలుస్తుంది. అలాగే మనుషులందరూ పైకి ఒకేలా కనిపించినా, వారి గుణాన్ని బట్టి వారు గొప్పవారా కాదా అనేది అర్థమవుతుంది. కేవలం వేషధారణను చూసి మనిషిని అంచనా వేయకూడదు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దేవుడు ఒక్కడేనని, రూపం లేని ఆ దైవాన్ని (శివుడు) మనసులోనే దర్శించాలని వేమన బోధించారు.

"అంతరంగమందు అభవు నుద్దేశించి,

బాహ్యమందు శివుని భావింప నిలుచునా"[8] (వేమన పద్యాలు – ఆచార్య జి. శివా రెడ్డి – పుట: 9)

అనే పద్యం ద్వారా బాహ్య ఆడంబరాల కంటే అంతర్గతమైన ఆధ్యాత్మికత ముఖ్యమని తెలిపారు.

ఆత్మ శుద్ధి లేని యాచారమదియేల?

భాండశుద్ధి లేని పాకమేల

చిత్త శుద్ధి లేని శివ పూజలేలరా?

విశ్వదాభిరామ వినుర వేమ"[9] (వేమన పద్యాలు – ఆచార్య జి. శివా రెడ్డి – పుట: 9)

సమాజంలో చాలా మంది ఆచారాలు, సాంప్రదాయాలు అంటూ ప్రాకులాడుతారు. ఆచారాలు మూఢ నమ్మకాలు కాకూడదు. కుండ సరిగా లేకపోతే వంట రుచిగా రాదు. మనసు శుచిగా లేకపోతే పట్టువస్త్రము కట్టుకొని, దురాలోచన చేస్తూ ఇతరులకు కీడు తలపెడుతూ, భగవంతుడు మీద పూలు వేస్తే, భగవంతుడు మంచి ఫలితము ఇవ్వడని అభిప్రాయపడ్డాడు.

మానవత్వమే ధర్మం : మనిషి సాటి మనిషి పైన స్నేహ భావం కలిగి ఉండాలి. ఒకరి కొకరు సహాయకారుగా మెలగాలి. మనిషి మనిషిని గౌరవించలేనప్పుడు దేవుడి కోసం ఎన్ని వ్రతాలు చేసినా, పూజలు చేసినా ప్రయోజనం లేదు. ‘‘

“పూజలు జరిగే చోట దేవుడందురు విశ్వ

మంతయును దేవుడెందులేని

మనుజుడే దేవుడందు మనసు నమ్మి

విశ్వదాభిరామ వినుర వేమ”[10] (వేమన పద్యాలు – ఆచార్య జి. శివా రెడ్డి – పుట: 41)

పూజలు, గుడి గోపురాల్లో దేవుడు ఉన్నాడని అంటారు, కానీ ఈ విశ్వం అంతా దేవుడే నిండి ఉన్నాడని, మనిషిలోని దేవుడిని నమ్మమని, మంచి మనసుతో ఉంటే అదే నిజమైన దైవత్వమని వేమన బోధిస్తున్నాడు.

ముగింపు

వేమన ఒక సామాజిక విప్లవకారుడు మరియు గొప్ప తాత్వికుడు. సంక్లిష్టమైన వేదాంత విషయాలను "ఉప్పు కప్పురంబు" వంటి సాధారణ ఉదాహరణలతో అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లు చెప్పడం ఆయన ప్రత్యేకత. ఆయన పద్యాలు కాలాతీతమైనవి. అవి నేటి ఆధునిక సమాజానికి కూడా దిక్సూచిగా నిలుస్తాయి. మనకు మంచి చెడుల మధ్య తారతమ్యాలను సూచిస్తాయి. జ్ఞానపథం వైపు పయనించడానికి మార్గం సుగమం చేస్తాయి. మత మౌఢ్యంతో అంధకారంలో ఉన్న సమాజానికి వేమన ఒక వెలుగు దివ్వె అయ్యాడు. వేమన పద్యాలు నేటి కాలంలో అపరిమితంగానే లభిస్తున్నాయి. వాటిలో ఏవి వేమన చెప్పినవో ఏవి ఇతరులు వేమన పేరుతో చెప్పినవో చెప్పడం చాలా కష్టం. అయినా వేమన సాహిత్యం ఆబాల గోపాలం అలరిస్తాయనడంలో అతిశయోక్తి లేదు.

పాద సూచికలు:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

1. **వేమన పద్యాలు – ఆచార్య జి. శివారెడ్డి (సంపాదకులు) – పుట: 5**
2. **వేమన పద్యాలు – నేదునూరి గంగాధరం (సంకలనం) – పుట:42**
3. **కుల వ్యవస్థ – వట్టిపల్లి శంకర్ రెడ్డి – ఈనాడు దిన పత్రిక, తేదీ: 21-01-2025**
4. **వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:512**
5. **వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:536**
6. **వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:531**
7. **వేమన – నేదునూరి గంగాధరం (సంకలనం)పుట:542**
8. **వేమన పద్యాలు – ఆచార్య జి. శివా రెడ్డి – పుట: 9**
9. **వేమన పద్యాలు – ఆచార్య జి. శివా రెడ్డి – పుట: 9**
10. **వేమన పద్యాలు – ఆచార్య జి. శివా రెడ్డి – పుట: 41**

ఉపయుక్త గ్రంథ సూచీ:

1. తెలుగు సాహిత్య చరిత్ర – చార్య కొర్లపాటి శ్రీరామమూర్తి – ప్రచురణ:1991, రమణ శ్రీ ప్రచురణలు, విశాఖ పట్నం
2. వేమన పద్యములు – నేదునూరి గంగాధరం – ప్రచురణ:1960, సరస్వతి పవర్ ప్రెస్, విశాఖపట్నం
3. వేమన పద్యములు – చార్లెస్ బ్రౌన్ – ప్రచురణ: 1911, వి రామశాస్త్రులు అండ్ సన్స్, చెన్నై
4. వేమన పద్యాలు – జి. శివారెడ్డి – ప్రచురణ: 2011, రెడ్డి సేవాసమితి, కడప

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వేమన పద్యాలు - వేదాంత ధోరణి

శ్రీ పేరి

రచయిత్రి

హైదరాబాద్

ఉపోద్ఘాతం :

తెలుగు సాహిత్యం చాలా సుసంపన్నమైనది, విస్తృతమైనది. కాలానికనుగుణంగా సాహిత్య ప్రక్రియలలో మార్పులు సంతరించుకుంటూనే వున్నాయి. 'పద్యకవిత్వం' అనగా ఛందస్సు, యతి, ప్రాస నియమాలను పాటిస్తూ వ్రాసేటువంటి ప్రక్రియ. భక్తి వేదాంతం, సామాజిక వేదాంతం, ఇతిహాసం, ధర్మాచరణ, ఆధునిక పద్యం మొదలగు సాహితీ ప్రక్రియలు పద్య కవిత్వంలో గమనించవచ్చు. సామాజిక వేదాంతం అంటే వేదాంత సత్యాలను సామాన్య మానవుడి జీవితంలోకి తీసుకురావడం. అందుకుదాహరణగా 'వేమన' వ్రాసినటువంటి వేల పద్యాలను చెప్పుకోవచ్చు. వేమన పద్యాలు శతబ్దాల కాలంనాటివైనప్పటికీ, ఈనాటికీ ప్రజల నాలుకలపై పలుకుతూనే ఉంటాయి.

వేమన పుట్టు పూర్వోత్తరాలు : వేమన రాజవంశీయుడని, రెడ్డి – కాపు సామాజిక వర్గానికి చెందినవాడని భిన్నాభిప్రాయాలు కనిపిస్తున్నాయి. వారి పుట్టు పూర్వోత్తరాలు గురించి పద్య రూపంలో శిష్యులు రాసారని కొందరు, మకుటం పాతదే కాబట్టి వేమనే స్వయంగా తెలియ చేసుకున్నారని మరికొందరు ప్రస్తావనలు తెచ్చినప్పటికీ, వేమన కొండవీటి సీమలో జన్మించారని తెలుస్తోంది.

"కొండవీటి సీమ కోమటి రెడ్డికి
ననుగు పుత్రుడగుచు నవతరించె
వేమనార్య యోగి విక్రమశాలియై
విశ్వదాభిరామ వినుర వేమ!"

వేమన అతి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ కుటుంబం పట్ల, సమాజం పట్ల బాధ్యతారాహిత్యంతో వ్యవహరించేవాడు. తన అన్న పెదఅనవేమారెడ్డి కొండవీటి ప్రాంతాన్ని పాలించే రాజు అయినప్పటికీ, ఏనాడూ అన్నయ్య మాటలను, శాసనాలను పాటించకుండా నిత్యం మనస్పర్థలతో, గొడవలతో కాలం గడిపేవాడు. వేమనకు 'అభిరాముడు' అనే స్వర్ణ కారుడు స్నేహితుడుగా ఉండేవాడు. అభిరాముడు కేవలం మిత్రుడుగానే కాక, వేమన చేసేటువంటి తప్పుడు పనులను ఎప్పటికప్పుడు ఖండిస్తూ ఒక గురువులా జ్ఞానబోధ చేసేవాడని, కనుకనే పద్యమకుటంలో వేమన 'అభిరామ' అని ప్రస్తావించాడని చరిత్రకారులు చెప్తున్నారు.

స్వర్ణకారుడైనటువంటి అభిరాముడు, ఒక మూలిక సహాయంతో ' పరుసవేది' ని తయారుచెయ్యాలని చూస్తాడు. పరుసవేది ప్రస్తావన పురాణాల్లో కూడా వుంది. అభిరాముడు, వృత్తి రీత్యా స్వర్ణకారుడైనప్పటికీ, వేమనకు 'లోహశాస్త్రం' పై అపార జ్ఞానం కలిగివుండటం చేత, తక్కువ రకం లోహాన్ని పరుసవేది తో జోడించినప్పుడు బంగారం పుడుతుందని

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుసుకున్నాడు. వేశ్య అయినటువంటి మోహనాంగి కోరిక మేరకు 'స్వర్ణాభిషేకం' చెయ్యాలని నిర్ణయించుకుంటాడు. ఆ స్వర్ణ కాసుల కొరకు దివాణంలోని బంగారం వేమన చోరీ చేస్తాడు. పన్ను చెల్లించలేదని అన్యయ్య పెదఅనవేమారెడ్డిని ఖైదు చేస్తారు. వేమన మోహనాంగిని ఆ స్వర్ణకాసులు తిరిగి ఇవ్వవలెనని, తన అన్నగారిని విడిపించుకోవాలని ప్రాధేయ పడతాడు. మెహనాంగి తన వికృతస్వరంతో " ఓరి పిచ్చివాడా! వేశ్యకు పెట్టిన సొమ్ములు గోడకు కొట్టిన సున్నం తిరిగిరావని నీకు తెలీదా?అని గేలి చేస్తుంది. తాను జీవితంలో మోసపోయానని అవసరానికి అక్కరకు రాని సొమ్ములు ఎందుకని విరక్తితో, వైరాగ్యంతో వదినగారు నరసమాంబకు క్షమాపణలు చెప్పి తననితాను ఊరినుండి బహిష్కరించుకుంటాడు. ఆ సమయంలో తన మిత్రుడు అభిరాముడితో,

"ఇనుము కాక పెట్టి ఇనుముతో నూదిన
కనకమగును గాని కంచు కాదు
పరుసవేది సోక బంగారమౌనయా
విశ్వాదాభిరామ వినరా వేమ!"

ఇలా ఇనుమును వేడిచేసి పరుసవేదితో తాకిస్తే బంగారంగా మారుతుంది తప్ప కంచు కానేరదు. అలానే, మంచివారి సాంగత్యం అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ఇక్కడ ఇనుము అజ్ఞానంతో నిండిన సామాన్యమనిషి, పరుసవేది ఆత్మజ్ఞానమైతే, బంగారం జ్ఞానం పొందిన యోగి. ప్రాపంచిక విషయాలలో చిక్కుకుని కాలాన్ని వృధాచెయ్యకుండా మనలోపలవున్న ఆత్మను వెతుక్కోమని వేమన తెలియచేసారు.

వేమన- అద్వైత వేదాంతం : అద్వైతమంటే, జీవుడు దేవుడు ఒక్కటేనని అర్థం. వేమన యోగిగా మారిన తరువాత ఈ అద్వైత వేదాంత తత్వాన్ని సులువుగా సామాన్యులకు అర్థమయ్యేలా తన పద్యాల ద్వారా తెలియచేసారు. దేవుడంటే గుడిలోనూ, పూజామందిరంలోనూ ఉండడని మనలోనే కొలువై వున్నాడని, ప్రతీఒక్కరూ తెలుసుకోవాలని నిక్కచ్చిగా తేల్చిచెప్పాడు.

"బొమ్మరింటనుండు పురుషోత్తముని జూడ బయట తిరుగుచుండ్రు భక్తితోడ
బయట తిరుగువాడు పరమాత్మనెరుగునా?
విశ్వాదాభిరామ వినుర వేమ!"

'జీవో బ్రహ్మైవ నాపరః' అనే అద్వైత వేదాంత సూత్రం ప్రకారం, జీవుడు సాక్షాత్తు ఆ బ్రహ్మమే. అజ్ఞానము వలన మనల్ని మనం ఒక శరీరంగా మాత్రమే భావిస్తాము. జ్ఞానం కలిగినపుడు మాత్రమే ఈ జీవుడే ఆ దేవుడని ప్రస్ఫుటమవుతుంది.

వేమన పద్యం – యోగ సాధన : వేమన పద్యాలలో యోగసాధననేది శారీరిక వ్యాయామానికి సంబంధించినదే కాక, మనసును, ప్రాణాన్ని నియంత్రించి పరమాత్మను చేరుకునే మార్గంగా చూడవచ్చు.

"ఆరు చక్రములను అదలించి చూచిన
ఆత్మ గనగ వచ్చు నవనిలోన
గురుని జూడవచ్చు గుట్టుతో నున్నట్టి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విశ్వాదాభిరామ వినుర వేమ!"

వేమన వ్రాసినటువంటి వేల పద్యాలలో ఈ పద్యం అత్యంత కీలకమైనదిగా చెప్పుకోవచ్చు. శరీరంలోనున్న మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞా చక్రాలను యోగసాధన ద్వారా మేల్కొల్పి, వాటిని ఛేదించి ముందుకువెళ్ళి, 'సహస్రారం' ద్వారా మనలో వున్న పరమాత్మను దర్శించుకోవచ్చు. ఈ భూమిపై జీవించి వుండగానే, బాహ్యప్రపంచంతో మిళితమవుతూనే, యోగసాధన ద్వారా అజ్ఞానాన్ని విచ్ఛిన్నం చేసి తనలోని పరమాత్మను దర్శించుకోవటమే ప్రతీ మానవుడి అంతిమ లక్ష్యమని వేమన తెలియజేసారు.

వేమన – దిగంబరత్వం : వేమన దృష్టిలో శరీరాన్ని కప్పివుంచే వస్త్రాలు కేవలం అలంకారప్రాయమని, ఆత్మకు వస్త్రాలతో, వస్తువులతో పనిలేదని తెలియజేసి దిగంబరత్వాన్ని స్వీకరించాడు.

"కావి బట్టలున్న కష్టాలు తప్పునా?
ముప్పు తప్పునయ్య ముక్తి కలుగు?
లోపల మలినము వదలని వానికి
విశ్వాదాభిరామ వినుర వేమ!"

వేమన శతక పద్యాలలో ఎన్నో పద్యాలు, వేదాంతధోరణిని స్ఫురిస్తాయి. ఆ కోవకు చెందినదే ఈ పద్యం. కాషాయ వస్త్రాలు ధరించినంత మాత్రాన సంసారంలోని ఈతి బాధలు తొలగిపోవని, వేమన సుస్పష్టం చేసారు. ఈ దేహానికి విలాసవంతమైన వస్తువులను, వస్త్రాలను తగిలించినంత మాత్రాన, మృత్యుభయం మనిషిని వీడి పోదని, బాహ్యశుద్ధి కన్నా అంతఃశుద్ధి అవసరమని తెలియజేసారు.

వేమన అంతఃశుద్ధి : వేమన యోగిగా మారాక, వేదాంత దిశగా ప్రయాణం చేస్తున్న సమయంలో జీవుడే దేవుడని తెలుసుకుని శరీరశుద్ధి కన్నా ఆత్మశుద్ధి అవసరమని తెలుసుకున్నాడు.

"చిత్తశుద్ధి లేని శివపూజ లేలయా?
భాండశుద్ధి లేని పాకమేల?
మనసు శుద్ధి లేని మంత్రంబు లేలయా?
విశ్వదాభిరామ వినుర వేమ!"

బాహ్యప్రపంచంలో కట్టిన ఆలయాల కంటే, హృదయంలో కొలువైన పరమాత్ముడికి ఆత్మశుద్ధితో కట్టిన ఆలయమే మోక్షానికి మార్గమని తెలియజేసాడు. ఏకాగ్రత లేని శివపూజ, పాత్రశుద్ధి లేని పాకం, మనఃశుద్ధి లేని మంత్రం ఎప్పటికీ ఫలితాన్ని ఇవ్వవని, అప్పటి సామాజిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వేమన తన పద్యం ద్వారా మోక్షమార్గాన్ని తెలియజేసాడు. ప్రతీ మనిషి బాహ్యాడంబరాలకు చోటివ్వక అంతఃకరణ శుద్ధితో వ్యవహరించాలనేది తాత్పర్యం.

వేమన – సాంఖ్యయోగం : మనుషులు ఈ లోకంలోకి ఎలా వస్తున్నారు? ఎక్కడికి వెళ్తున్నారు అనేది వేమన ప్రశ్న. ప్రతీ మనిషి 'నేను ఎవరు?' అని తెలుసుకోకుండా కాలయాపన చేస్తుంటాడు. 'నేనెందుకు పుట్టాను? నా గమ్యం ఏవిటి?' అని ఎవ్వరూ ఆలోచించరు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత |
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా ||

"అంతా మాయ, చావుపుట్టుకలు సహజం కాబట్టి నీ కర్తవ్యాన్ని నిర్వహించు" అని శ్రీకృష్ణుడు సాంఖ్యయోగం లో అర్జునునికి ఉపదేశం చేసినట్లుగా వేమన తనదైన శైలిలో వేదాంతధోరణిని ఆకళింపు చేసుకుని ఈ విధంగా తెలియచేసారు.

"ఎచట నుండి వచ్చె? ఎచటికి బోవునో?
తన్ను దా నెరుగడు తలపు లేక తన్ను తాను దెలియ తారక బ్రహ్మంబు
విశ్వదాభిరామ వినర వేమ!"

ఈ జీవుడు పుట్టకముందు ఎక్కడ వున్నాడు? మరణించిన తరువాత ఎక్కడికి వెళతాడు? అనే ప్రశ్నలకంటే తనని తాను తెలుసుకోవడానికి చేసే ఆధ్యాత్మిక ప్రయాణం ప్రతీ మనిషికి అత్యంత అవసరమని ఎంతో లోతైన జీవిత పరమార్థాన్ని వేమన తెలియజేసారు. జనన మరణ చక్రం నుండి జీవుడిని దాటించేది ఆత్మజ్ఞానం మాత్రమేనని, మౌనసాధన ద్వారా మోక్షమార్గాన్ని వెతుక్కోవాలని, అంతిమంగా తన అభిప్రాయాన్ని ప్రజలకు సందేశపూర్వకంగా తెలియజేసారు.

ముగింపు : అలతి అలతి పదాలతో ఆటవెలదిలో జీవిత సిద్ధాంతాలను, వేదాంతజ్ఞానాన్ని, మోక్షమార్గాన్ని సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో,పద్యాల రూపంలో వేమన మనకు అందజేశారు. అనంతపురం జిల్లాలోని కటారుపల్లి గ్రామంలో వున్న ఒక గుహలో సజీవ సమాధి చెందారని స్థానికుల కథనం. వేమన కులమతాలకతీతుడు కాబట్టి అన్ని వర్గ వర్ణాల వారు సమాధిని దర్శించుకోవటం విశేషం. 17 వ శతాబ్దానికి చెందిన వేమన వ్రాసిన పద్యాలు ఈనాటికీ అనగా 21వ శతాబ్దంలో కూడా వల్లెవేసుకుంటున్నామంటే వారి రచనాశైలి, ఈనాటి ప్రజను కూడా ఎంత మెప్పించిందో తెలుసుకోవచ్చును.

ఆధార గ్రంధాలు :

- పెద బాలశిక్ష
- వేమన శతకం – డా. మరుపూరు కోదండ రామిరెడ్డి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీ గురజాడ గేయ సాహిత్యం - భారతీయ జ్ఞాన పరిమళం

డా.సాయికుమార్ రుద్రాభట్ల

ప్రొఫెసర్,కె.ఎల్.విశ్వవిద్యాలయం

సమాజంలో మానవుడు ప్రవర్తించవలసిన విధానాన్ని,మనిషికి వుండవలసిన-వుండకూడని లక్షణాలను తన సాహిత్యం ద్వారా సామాన్య ప్రజానీకానికి సైతం అర్థమగునట్లు కవితా సృష్టి గావించిన మహాకవి, నవయుగవైతాళికుడు శ్రీ గురజాడ అప్పారావు. కృష్ణాజిల్లా గురజాడ గ్రామమే వీరి వంశానికి మూలమైనా,గురజాడ వారు మాత్రం విశాఖజిల్లా ,యలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో 1862లో కౌసల్యమ్మ,రామదాసు దంపతులకు జన్మించాడు.కేవలం 53 సంవత్సరాలు మాత్రమే జీవించినా ఆధునిక తెలుగు సాహిత్యంలో, భాషలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి గేయం,నాటకం,కథానిక,వ్యాసం మొదలైన ప్రక్రియలలో సాహితీ సౌరభాన్ని వ్యాప్తి చేసిన వైతాళికుడు వీరు. సంఘసంస్కరణ,భాషా,సాహిత్య సంస్కరణ అనే రెండు మూలస్థంభాలే పునాదులుగా గురజాడ కవిత్వం కొనసాగింది.11 వ శతాబ్దంలో నన్నయ్య సంస్కృత శ్లోకంతో ప్రారంభమైన తెలుగు సాహిత్యంలో భాషా,భావ పరమైన మొదటి మార్పు12వ శతాబ్దంలో శివకవులతో ప్రారంభమైంది. అయితే ఈ మార్పుకు మతం రంగు అంటుకుంది.ఆ తరువాత మనుషులు,వారితత్వాలు,ప్రవర్తనా విధానాలు,ఆలోచనా తరంగాలు,సమాజ పోకడల గురించి పామరులకు కూడా అర్థమయ్యే పద్యాలను ప్రయోగించిన ప్రజాకవి వేమన.ఇక 19వ శతాబ్దంలో కవి వ్రాయ దల్చుకున్న అంశానికి ఊహలోకవిహారాలు,అంగాంగ వర్ణనలు ఆధారంకాకుండా సమాజము,అందలిసామాన్యుడి కష్టాలు ,అధికారుల(రాజుల) ఆగడాలు,స్త్రీ,ధనవ్యామోహాలు అణగారిన మానవత మొదలైన అంశాలే కాన్వాసుగా అద్భుత రచనలు చేసిన ఆధునిక తెలుగు సాహిత్య యుగ పురుషుడు శ్రీ గురజాడ అప్పారావు.మనందరం మానవులం. మనం నివసిస్తోంది మానవ సమాజంలో. ముందర మానవులైన తరువాతే మనం చేసే పని,చేపట్టే వృత్తి,చెలాయించే అధికారం,సంపాదించే ధనం మొదలైన వాటిని బట్టి స్థాయీ భేదాలేర్పడ్డాయి. స్థాయిలు మారగానే తాను మనిషిననే మూల సత్యాన్ని మానవుడు మరచిపోతున్నాడు. తన 20 ఏళ్ళ వయస్సులో ఇంగ్లీషు కవిగా (కుక్క,సారంగధరకావ్యాలతో) సాహిత్యరంగంలో ప్రవేశించి అపారంగా తెలుగు సాహిత్య సృష్టిని గావించిన శ్రీ గురజాడ వారి గేయ సాహిత్యంలో సమాజంలోని విభిన్న భావాలు,స్వభావాలు, వాటిలో తొంగిచూసే భారతీయత మొదలగు అంశాల శోధనయే ఈ పరిశోధనా పత్ర ప్రధానోద్దేశ్యము.

ప్రేమ : సౌందర్యం:--

ఈ రోజున లోకంలో చాల చోట్ల ముఖ్యంగా యువతరంలో "ప్రేమ" పేరుతో చేసే విచిత్ర విన్యాసాలు,వితండవాదాలు మనం చూస్తూనే వున్నాము.ప్రతిఫలాపేక్ష రహితమైన నిర్వికార వాత్సల్య భావాన్ని ప్రేమ అని చెప్పవచ్చు. అలాంటి నిష్కల్మష ప్రేమనే భగవత్స్వరూపంగా అన్నిమతాలూ పేర్కొన్నాయి.అట్టి ప్రేమను గురించి శ్రీ గురజాడ వారు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"కాసులు" అనే గేయ కవితలో **"ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును -ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును "** అంటారు. అలాగే దేశభక్తిగేయంలో-దేశమనేది ఒక వటవృక్షమైతే, కక్షలు,కార్పణ్యాలు,అసూయలు,ద్వేషాలు +*కాకుండా ప్రేమ అనే పూలు విరియాలీంటారు.దేశమంటే మనుషులు కనుక మనుషులందరూ ప్రేమమూర్తులుగానే వుండాలి. **"దేశ మనియెడు దొడ్డ వృక్షం -ప్రేమలనుపూలెత్తవలెనోయి"**-అంటారు గురజాడ. అయితే శరీరాకర్షణకు,ప్రేమకు భేదం స్పష్టంగా చెప్తాడు ఈ కవి. **"మరులుప్రేమని మది దలంచకు-మరులు మరలును వయసు తోడనె"**-- వయసు ఉడిగిపోగానే పోయేది ప్రేమ కాదు.శరీరాని దాటి మనసు అంతరాలలోని సౌందర్యాన్ని చూసి జీవితాంతం ఒకే విధంగా ప్రకటితం చేయగలిగేది మాత్రమే ప్రేమ. ఈ భావాన్నే తరువాతి కాలంలో శ్రీ పింగళి-కాటూరి కవులు తమ సౌందరనందమనే కావ్యంలో,తన భార్య మీద తనకున్న ప్రేమ అపారమైనదంటాడు నందుడు. అప్పుడు బుద్ధుడు అది ప్రేమకాదు.కేవలం శరీర ఆకర్షణ మాత్రమే అంటు ఇలా చెప్తాడు.

లేదు కుమార!తన్మిథునలీలకు ,మర్త్యమనోజకేళికిన్

భేద: మళీకసౌఖ్యములు పెక్కులు భావన చేసి ,భ్రాంతిలో

నీదుచుపెద్దపేరులిడి ,ఇద్దియెనిత్యముసత్యమందు:వు

న్మాదముగాక,ప్రేమయగునా,పరువంపునిగారపుంబసల్: 1

అలాగే సౌందర్యం కూడా రెండు రకాలు. ఒకటి బాహ్య సౌందర్యమైతే రెండవది అంతఃసౌందర్యం. బాహ్యసౌందర్యమే పరమమని భావించే అధికశాతం ప్రజసమాజంలో కనబడతారు. బాహ్య సౌందర్యం వయసుడిగిపోగానే నశిస్తుంది.కానీ అంతఃసౌందర్యం మనము బ్రతికినంతకాలం మాత్రమే గాక చనిపోయిన తర్వాత కూడా మన మంచి గురించి చెప్పుకునేటట్లు చేస్తుంది.ప్రతి వ్యక్తి అంతఃసౌందర్యాన్ని పెంచుకుంటే అరమరికలులేని ఆత్మీయపూర్వక ఆనందమయ జీవితం అందరి సొంతమౌతుంది.రమణ మహర్షి "నాన్ యార్" అన్నా, లలితాసహస్రనామం "అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా"2 అన్నా దీని గురించే. కానీ వర్తమాన సమాజంలో ఇది అరుదుగా కనబడుతోంది అంటారు గురజాడ

"వినుము ధనములు రెండుతెరగులు

ఒకటిమట్టిని పుట్టినది-వేరొకటి హృత్కమలంపు సొరభ

మదియు నిది యెక్కడను కలుగుట అరుదు"-- కాబట్టి మానవులందరూ మనోసౌందర్యాన్ని పెంచుకుంటే దేశంలో వర్గ,జాతి,లింగ భేదాలు- ఈర్ష్య,అసూయ,ద్వేషాలు వంటి భావాలు దూరమవుతాయనేది కవి భావన.

మానవుడు-మానవత: "జంతూనాం నరజన్మ దుర్లభం"-అని (1)ఆదిశంకరులు, 84 లక్షల జీవరాశులలో మానవజన్మ పరమోత్తమం"-ఇలాంటి మాటలు మానవజన్మ పరమోత్కృష్టతను ఉగ్గడిస్తున్నాయి.కానీ అలాంటి మానవుడు తన తత్వమైన మానవత్వాన్ని మాత్రం మరచిపోతున్నాడు.మూర్తీభవించిన స్వార్థంతో కులాలు,వర్ణాలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అనే పేరుతో మానవుడే సాటి మానవులను విభజించి రాక్షసానందాన్ని పొందాడు,పొందుతున్నాడు. దైవ భక్తి,దైవభీతి అంటూ దేవుడికి మొక్కుతూ కాలాన్ని వెళ్ళదీసే భక్తులకు ఈ జగతిలో కొదువ లేదు.విచిత్ర మేమిటంటే ఆ దేవుడి చిత్రాన్నో,విగ్రహాన్నో తయారు చేసింది సాటి మనిషే అనే విషయం మరచిపోతున్నాడు.రాయి,రప్పకు మొక్కుతూ ప్రాణంతో ఎదురుగా కనిపిస్తున్న మనిషిని మాత్రం రాయి రప్పకన్నా హీనంగా చుస్తున్నారంటు గురజాడ ఆవేదన చెందుతాడు:

"దేవుడెకడో దాగెనంటూ కొండకోనలు వెతుకుతుండేవేలా?

కన్ను తెరిచిన కానబడడో -మనిషి మాత్రుడియందు లేడో?

యెరిగి కోరిన కరిగి యీడో?"--అంటారు. "దైవం మానుష రూపేణ" , "దేహం దేవాలయప్రోక్తం జీవో దేవ స్సనాతనః" అహం బ్రహ్మాస్మి "వంటి ఆర్షవాక్యాలను ఈ విధంగా తన కవిత్వంలో విశదపరుస్తాడు కవి.

కుల వర్ణ నిరసనం: చాతుర్వర్ణాలకు పేరుపెట్టినసంస్కృతీ పరిరక్షకులమని చెప్పుకునే పెద్దలు అరుంధతీయునకు మాత్రం "సంఖ్య"(పంచమవర్ణం) ఇచ్చారు.అందువలననే పద్మశ్రీ డా.బోయిభీమన్న వారిని 'అవర్ణ్యులను ' చేశారంటూ బాధపడతాడు.(2) సాటి మనుష్యులను పుట్టిన కులాన్ని,చేసే వృత్తిని బూచిగా చూపి వారిని వెలివేసి,అవమానించి ,అంటకుండా ఆనందపడింది కూడా సమాజంలోని ఒక వర్గం మానవులే. పశువులను సంహరిస్తున్నారు.అది చలా ఏహ్యము అని కులం లేకుండా చేశారు సరే. సాటి మనిషినే దయారహితంగా చంపేసే క్రూరులకు మాత్రం ఉన్నతకులం ఆపాదించినది సమాజం అంటారు ఈ కవి.

"కులము లేదుట ఒక్క వేటున పసరములు హింసించువారికి

కులము కలదట నరుల వ్రేచెడి క్రూర కర్ములకుస్" -- అని వాపోతాడు కవి.

15వ శతాబ్దంలోనె తాళ్ళపాక అన్నమయ్య(1) "జంతుకులమంతా ఒకటే,రాజు అయినా బంటు అయినా పోయే నిద్ర ఒకటే,బ్రాహ్మణుడైనా,చండాలుడైనా చనిపోయిన తర్వాత వెళ్ళేది ఒక దగ్గరకే"అంటు ఎంత బోధించినా మార్పురాలేదు. 17వ శతాబ్దంలో ప్రజా కవి (2)"కులము హెచ్చుతగ్గు గొడవల పనిలేదు,సానుజాతమయ్యె సకల కులము " అన్న ఉపదేశము ప్రజలకు పట్టలేదు.సరికదా గురజాడ కాలానికి ఈ కుల భేదం మరీ పెరిగింది. మనిషిని మనిషిగా చూడాలి,గౌరవించాలి,ప్రేమించాలి తప్ప వారి కులమో,ధనమో వాటికి కారణం కాకూడదు.అసలు మనుషులలో మంచి,చెడు అనేవి రెండే కులాలున్నాయి.ఒకవేళ మంచితనాన్ని మాల అని పిలిస్తే నేను "మాలనే" అంటారు గురజాడ.

"మంచి చెడ్డలు మనుజులందున యెంచి చూడగ రెండు కులములు

మంచి యన్నది మాలనైతే-మాలనేనగుదుస్"--

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దేహం మలినంగా వుంది.శుచి,శుభ్రతా లేదు అనే నెపంతో సాటి మనిషిని దూరంగా పెట్టించి ఆనాటి సమాజం.కానీ మనసంతా మలినమైపోయి చూసే చూపుల మొదలు,చేసే పనులు,ఆలోచనల వరకు కఠోర కల్మష భూయిష్టమైన పెద్ద మనుష్యులనేమనాలి?అని ప్రశ్నిస్తాడు గురజాడ.

"మలిన దేహులు మాలాలనుచును మలిన చిత్తులకధిక

కులముల నెలవొసంగిన వర్ణధర్మమధర్మధర్మంబే? - అని పైకి శుచిగా కనిపిస్తూ మురికి మనసులుగల పెద్దమనుషులను ప్రశ్నించాడు కవి.

రాజకీయాలు-విలువలు: చాణిక్యుడు మొదలు మహాభారతం,భారత రాజ్యాంగం వరకు పాలన,పాలకులు ఎలా వుండాలో విప్పిచెప్పాయి.కానీ కాలక్రమంలో వ్యక్తి స్వార్థం పెరిగి వ్యవస్తలో విలువలు దిగజారాయి.అధికారాన్ని అడ్డంపెట్టుకుని అబలలపై విషబలాన్ని ప్రదర్శించటం ప్రారంభమైనది.గురజాడ వారు అన్నట్లు"రాజు తలచిందేను ధర్మం-రాజు చెప్పిందెల్లా శాస్త్రం "-(3)అనే అహంకారపు భావనలు బయలుదేరాయి.రాజకీయ రాబందులబారినుండి మీ పిల్లలను కాపాడుకునే శక్తిని నింపుకోండి అని కన్యక ద్వారా ఈ సమాజానికి ఉపదేశించాడు కవి.అసలు రాజకీయ నాయకుడనేవాడు ఎలా వుండాలో చెప్తూ::

"బ్రతికి చచ్చియు ప్రజలకెవ్వడు

ప్రీతిగూర్చునో ,వాడె ధన్యుడు"--

ధన సంపాదనే పరమలక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నారు. వ్యక్తిత్వాన్ని చంపుకుని వారి దగ్గర తాబేదార్లుగా వున్నవారు కూడా అదే పంథా అనుసరిస్తున్నారు. చివరకు అది వారికే ప్రమాదంగా మారుతోంది. మహాభారతంలో ధృతరాష్ట్రునితో,"దక్షులెవ్వారులుపేక్ష చేసిన అది వారల చేటగు "(1) అని శ్రీకృష్ణుడన్న మాటలలోని పరమ సత్యాన్ని గ్రహించలేకపోతున్నారు.కన్యక "కాసువీసం కలిగి వుంటే చాలుననుకుని వీర్య మెరుగక విద్య నేర్వక బుద్ధిమలినచో కలుగవా ఇక్కట్లు"అన్న మాటలు ప్రతి రాజకీయ అనుయాయి ఆలోచించాలి.

వాక్పారుష్యం: వాకు అంటె శక్తిస్వరూపం.అందువలననే కాళిదాసు వాగర్థాలను పార్వతీపరమేశ్వర స్వరూపంగా వర్ణించాడు."వాగ్భూషణం భూషణం",(2)-"మాట చేత మన్నన బడయవచ్చు" వంటి అనేక వాక్యాలు వాక్కు యొక్క విశిష్టతను మనకు తెలియజేస్తున్నాయి.అట్టి వాక్కును ప్రతివ్యక్తీ మితంగా,మధురంగా వాడాలి.అందుకునే రుద్ర సూక్తం, వాగ్యజ్ఞేనకల్పతాం ,మధువంత మధురంగా భాషించాలని రుద్రసూక్తం (3)చెప్తుంది. మహాభారతం "వాక్పారుష్యం చన్నే? అంటుంది.ఎవరైనా కోపంతో కొట్టిన దెబ్బ నెప్పి తగ్గిపోగానే మరచిపోతారు.కానీ కోపంలో అన్న మాట కలకాలం వుంటుంది. జీవితాంతం పొడుస్తూనే వుంటుంది.ఈ విషయాన్నే గురజాడ వారు,

"మాస్ ప గలిగితి కత్తి కోతలు-మాస్ పవశమే మాటకోతలు

కత్తి చంపును-మాట వాతలు మానవేనాడున్"-

కాబట్టి ఆత్మస్తుతి ,పరనింద చేయక జాగురూకులై వుండాలి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పరోపకారం: లోకంలో పుణ్యము,పాపము అనే మాటలు సర్వ సాధారణంగా అనేస్తుంటాము. వాటిని గురించి చెప్తూ,"అష్టాదశ పురాణానాం సారం సారం సముధృతం పరోపకారాయ పుణ్యాయ పాపాయ పరపీడనం" (3)అని పాప ,పుణ్యాల యొక్క నిర్వచనం చెప్తారు. పరోపకారమే పుణ్యము. "పరోపకారార్థమిదంశరీరం" అని ఏనాడో మన పెద్దలు చెప్పారు. గురజాడ వారు ఈ విషయాన్నే "సొంతలాభం కొంత మానుకుని పొరుగువారికి తోడుపడవోయి" అంటారు. "వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టమని" ప్రజలకు సందేశమిచ్చారు.కాస్త ధనము తనకు రాగానే కన్నూ,మిన్నూ కానక ప్రవర్తించే వారు సమాజంలో చలామందే వున్నారు.ధనమున్ననాడు ఎగిరెగిరిపడద్దు,కష్టాలు వచ్చిననాడు కుంగిపోవద్దు.నిరంతరం ఇతరులకు మేలుచేయడం గూర్చి ఆలోచించు అంటారు గురజాడ.

"మేలుకొను ఒండొరుల -సిరులకు మిట్ట పడకుడు

కీడుకల్గిన నాడు కుంగకు- ఒరుల మేలుకు పాటుపడునెపుడున్"-- అలాగే ఎంతసేపు తను మాత్రమే సుఖంగా వుండాలి,ఇతరులు మాత్రం తనకన్న తక్కువగా వుండాలి అని కోరుకునే మహానుభావులు కొందరుంటారు.ఆ భావన అది కల్గిన వారినే దహించివేస్తుంది. అందరూ బాగుండాలి. అందులో నేనుండాలి అనే కోరుకోవాలి.

"కాని మనుజుని బుద్ధి లోపల కలవు

తన మేలొరులకీడును తలచు వృత్తులు

కానబోయిన కలచునెవ్వారిన్"- అంటారు ఈ కవి.

ఇతరులు పచ్చగా వుంటే కడుపు మంట వద్దంటాడు."ఒరులమేలుకు సంతసిస్తూ ఐకమత్యం నేర్చుకోమన్నాడు. ఇతరుల సుఖమే,ఇతరుల మంచి తన మంచి అనుకోవటంలోనే సుఖముందంటాడు.

"పరులకలిమికి పొరలియేడ్చే

పాపికెక్కడ సుఖం కద్దోయి

ఒకరిమేల్ తన మేలనెంచే

నేర్పరికిమేల్ కొల్లలోయ్ "__

శాంతి కాముకత: శ్రీ గురజాడ వారు భారత దేశ ఆత్మ అయిన శాంతిని గురించి తన సాహిత్యంలో అనేక చోట్ల సందర్భోచితంగా పేర్కొంటారు. మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభ సమయంలో "దించులంగరు","లంగరెత్తుము" అనే రెండు గేయ కవితలు వ్రాశారు. భారతదేశము "శాంతిసూక్తము" (1)అంటు ఒక సూక్తాన్నే చెప్పింది. అందులో పంచభూతాలతో పాటు అన్నిటికీ శాంతి కలగాలని అంటూ "శాంతిరేవ శాంతిః " అంటుంది. అది మన దేశం శాంతికిచ్చిన ప్రాధాన్యం. **"దించులంగరు దీర్ఘ యుద్ధము-ధర్మపక్షము ముల్లు చూపెను**

నరుల పీనుగు వెంటపోకల -నాటి వెలయును శాంతివృక్షము..

లోకమంతయు ఏకమై -యుద్ధమునె మారణము చేయును "

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అంటూ శాంతి ప్రాధాన్యాన్నుగ్గడిస్తూనే మన దేశాన్ని మనము రక్షించుకోవటానికి యుద్ధం చేయడంలో తప్పులేదంటారు.

"ఉసురులకు విసికితివో! యుద్ధము కలదు దేశముకొరకు పోరుము " అని ప్రభోదిస్తాడు.

ఓర్పు:సహనం:::

శమోదమోధృతిక్షమా,శౌచమింద్రియనిగ్రహః

ధీర్విద్యాసత్యమక్రోధో దశకం ధర్మలక్షణం|| (1)

అంటూ ఓర్పు (క్షమ)ధర్మానికిగల పదిలక్షణాలలో ఒకటిగా చెప్పినది. ప్రస్తుత సమాజంలో లేనివాటిలో ఇది అత్యంత ప్రధానమైనది.క్షమా గుణం క్షరమైపోతోంది. అసహనం రాజ్యమేలుతున్నది.ఈ విషయమై గురజాడ వారు ఇలా అంటారు.కష్టాలు కలిగినప్పుడు వెంటనే కుంగిపోకుండా ఓర్పుతో మంచికై వేచివుండాలి.

"నాటుననుగలయట్టియిడుములు

కేటియందునకలవు-ఓరిమి

యేటికైనను మందు

కలిగిన కలుగు సౌఖ్యంబుల్|| " (లవణరాజుకల)

ఈ విధంగా భారతీయ సంస్కృతిలో భాగమైన ఎన్నో భావాలను తన గేయ సాహిత్యంలో మనకు ప్రభోదించాడు కవి.మనిషన్న వాడు భేదభావములు విడనాడి,ప్రతిఫలాపేక్షరహితమైన ప్రేమగల్గి,పరోపకార బుద్ధితో, శాంతికాముకతతో,ఓర్పుతో ప్రవర్తించినాడు సమాజమంతా సుఖ సౌఖ్యాలతో వర్ధిల్లుతుంది.ప్రపంచశాంతి వర్ధిల్లుతుంది. గురజాడ చెప్పినట్లుగా **"ఎల్లలోకములెల్లఒక్క ఇల్లై -వర్ణభేదములెల్లకల్లై**
మతములన్నిమాసిపోవును-జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును " అనే ఆశంస త్వరితిగతిన విజయవంతమవాలని ఆశిద్దాము.

ఆధార గ్రంథాలు:

1.గురజాడ రచనలు-కవితల సంపుటం

2.కవిత్రయ మహాభారతము

3.తెలుగు సాహిత్య సమీక్ష -ద్వా.నా.శాస్త్రి

4.సౌందరనందము- పింగళి,కాటూరి కవులు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శ్రీ గుర్రం జాషువా ఖండకావ్యాలు - భారతీయత

డా॥ పైడిపాటి ఉమానాథ శర్మ,
ప్రొఫెసర్, కె.ఎల్.విశ్వవిద్యాలయం.
31-6-12, ఏ.ఎస్.ఆర్. వీధి,
మారుతీ నగర్, విజయవాడ-4.

"ధర్మమునకు పిరికితనమెన్నడును లేదు
సత్యవాక్యమునకు చావులేదు
వెఱవనేలనీకు విశ్వనాథుని మ్రోల
సృష్టికర్త తాను, సృష్టినీవు"

– అంటూ భారతీయ సంప్రదాయ ఆత్మను అక్షరాలలో పలికించిన సంప్రదాయ అభిమాని, సంస్కరణశీలి, మానవతావాది అయిన నవయుగకవి చక్రవర్తి శ్రీ గుర్రం జాషువ. కోకిల కూజితం వంటి రసానంద ఝరిని తన కవితా కిసలయముల ద్వారా తెలుగు పాఠకలోకానికి అందించిన కవికోకిల ఇతడు. అప్పుడే పుట్టిన "శిశువు" నుండి కట్టకడన అందరూ చేరే "స్మశానం" వరకు సమస్తము వీరి కవితా వధూటికలే. సాలీడు, గిజిగాడు, గబ్బిలం, గోవు వంటి తిర్యక్జంతువులూ, వీరి కవితా వస్తువులే. దేశమాత దాస్య శృంఖలాలను విడిపించటానికి తమ జీవితాలను ధారపోసిన గాంధి, నెహ్రూ, నేతాజి, పటేలు వంటి మానవ జాతి (జాతీయ) నాయకులు, అలాగే తమ స్ఫూర్తిదాయకమైన సిద్ధాంతాలతో, సందేశాలతో సమతా, మమతలను ప్రబోధించి భారతీయులను చైతన్యవంతం గావించిన బుద్ధుడు, వివేకానందుడు వంటి కారణజన్ములు కూడా వీరి అక్షరాలలో అందంగా ఇమిడిపోయారు. భరతమాత, ఆమె సేవలో పునీతులైన భరతవీరులు శివాజి, రాయలు, వీరచానమ్మ వంటి మహావీరులు వీరి కవితకు వస్తువులే. ప్రాచీనాంధ్ర కవులైన తిక్కన, భట్టుమూర్తిలు, వీరేశలింగం, చెళ్ళపెళ్ళ వంటి ఆధునిక సంప్రదాయ కవుల కవితావైభవాన్ని వీరి కలం అందంగా ప్రస్తుతించింది. ఇలా ఒకటనేమి, ఈ జగాన చర్మ చక్షువు, మనోచక్షువులకు గోచరమయ్యే సమస్త అంశాలపై వీరు కవితలల్లటం వీరి సునిశిత పరిశీలనాదృష్టికి నిలువెత్తు నిదర్శనం. 1895, సెప్టెంబరు 28న, వినుకొండలో, గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు జన్మించి, సంస్కృతాంధ్రభాషలలో పాండిత్యాన్ని సంపాదించి, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, మద్రాసు ఆకాశవాణిలో కార్యక్రమ ప్రయోక్తగా, ప్రపంచ యుద్ధ ప్రచారకునిగా... ఇలా వివిధ ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహించారు. 30కు పైగా కావ్యాలు, శతాధిక ఖండకవితలు శ్రీ జాషువా గారి వ్యక్తిత్వాన్ని, స్వభావాన్ని, భావావేశాన్ని మనకు స్పష్టపరుస్తాయి. విశ్వనరుడిగా, పద్మభూషణుడిగా, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతగా, కవిచక్రవర్తిగా వెలుగొందిన శ్రీ గుర్రం జాషువా గారి కావ్యరాశిలో, ఆయా సందర్భాలలో వారు ప్రవచించిన భారత సంప్రదాయ, సంస్కృతి విశేషాల ఔన్నత్యాన్ని పరిశీలించుటయే ఈ పరిశోధనా పత్ర ప్రధాన ఉద్దేశ్యము.

సత్యము : భారతీయ సంస్కృతిలో అత్యంత ప్రధానమైనది సత్యవాక్పాలనం. దీని ప్రాధాన్యాన్ని సత్యహరిశ్చంద్రుడి కథ ద్వారా మనకు పురాణాలు విశదం గావించాయి. **"సత్యంవద, సత్యన్నాస్తి పరోధర్మః, సత్యమూలాని సర్వాణి, సత్యం బ్రూయాత్ ప్రియంబ్రూయాత్, అసతోమా సద్గమయ"**(1) వంటి అనేక ఉపనిషద్ వాక్యాలు సత్య ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాయి. మూడు సింహాల క్రింద ముండకోపనిషత్తులోని "సత్యమేవజయతే" అని మనం రాసుకున్న వాక్యమే భారతీయ స

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ంస్కృతిలో సత్యానికి మనమిచ్చే ప్రాధాన్యం వెల్లడిస్తుంది. ఈ సత్యాన్ని జీర్ణించుకున్న మహాకవి కనుకనే శ్రీ గుర్రం జాష ువ తన కావ్యాలలో అనేక చోట్ల దీని ప్రాధాన్యాన్ని ఉగ్గడించారు. పిరదౌశి కావ్యంలో గజని మహమ్మదు పారశీక కవికి తన జీవితచరిత్ర వ్రాస్తే, ఒక్కొక్క పద్యానికి ఒక్కొక్క బంగారునాణెం బహుమానంగా ఇస్తానని అల్లా తోడుగా పల్కి మాట తప్పాడు. కుంగిపోయిన జాషువా సుల్తానుకు ఒక ఉత్తరం వ్రాస్తూ ఎవరు నిజమైన నరుడో, ఎలాంటి వారి జీవితం ధ న్యమో తెలుపుతున్నాడు.

"నీచే పూజితుండైనచో అల్లాకున్ సుఖమే? సత్యవాక్యంబెవండుల్లంఘింపడో వాడెపో నరుడు ధన్యుండిద్ధరామండలిన్" (2) అంటాడు కవి. కాబట్టి శ్రీరాముని వలె ప్రతివ్యక్తీ సత్యవాక్కుని కలిగి వుండాలి. అలాంటి వాడే అసలైన నరుడు. వారి జీవితమే ధన్యము.

త్రాసులో వెయ్యి అశ్వమేధ యాగాలు చేసిన ఫలాన్ని ఒక ప్రక్క, ఒక్క సత్యం ఒక ప్రక్క వేసి తూస్తే ముల్లు సత్యం వైపే మొగ్గు చూపుతుంది. అంటూ శకుంతల సత్య ప్రాధాన్యాన్ని ఇలా ప్రకటిస్తుంది.

"సుతజల పూరితంబులగు నూతులు నూటికంటె సూనృత
వ్రత యొక బావి మేలు, మఱి బావులు నూటికంటె నొక్క స
త్కృతువదిమేలు, తత్కృతుశతంబుంబకంటెనొక్క సుతుండు మేలు త
త్సుతశతంబునకంటె నొక్క సూనృతవాక్యము మేలుచూడగన్" (3)

కానీ ఆనాటి నుండి ఈనాటి వఱకు అధిక శాతం మనుష్యులు స్వార్థపూరితులై అసత్య భాషణమే ఆలంబనగా జీవితాలు సాగిస్తున్నారు. జాషువా గారికి ఇది చాలా బాధ కలిగించింది. మానవ జాతి "పలుకులు తేనెలు, చూపులు శిలీముఖమ ులంతరాత్మ చెడ్డది బిడ్డా!" అంటాడు. పిల్లకోతి – తల్లికోతి సంభాషణా రూపేణా మనిషి దేవుడి పేరుమీద కూడా అబద్ధా లాడుతున్నాడంటూ వాపోయాడు కవి.

"మృగములమగు మనలోగల
సుగుణంబులలోన గొన్ని శూన్యమతనిలో
మృగములబద్ధములాడవు
భగవంతునిపేర నతడబద్ధములాడున్" (4)

జాషువా కవిత్వంలో ఇలా అనేక సందర్భాలలో సత్యనిష్ఠ యొక్క గొప్పదనాన్ని మనకు తెలియచేశాడు.

ధర్మ ప్రాధాన్యం : భారతీయ సంస్కృతిలో ధర్మమంటే రాముడు. రాముడంటే ధర్మం. "రామో విగ్రహవాన్ ధర్మః". భార తీయ సంస్కృతిలో ధర్మమంటే వేద ప్రతిపాదితమైన ధర్మమే. దీనిలో మళ్ళీ ఆపద్ధర్మాలూ, విపద్ధర్మాలూ వుంటాయి.

ధారణాద్ధర్మ మిత్యాహుః ధర్మోధారయతిప్రజాః
ప్రభావార్థాయభూతానాం ధర్మప్రవచనం కృతం" (1)

ధరించునది గావున ధర్మము అని పెద్దల మాట. ధర్మమే ప్రజలను నిలిపి వుంచుతుంది. జీవుల ఉత్పత్తి, జీవనము కొర కు ధర్మప్రవచనం చేయబడింది. దీనికిగల విశేష ప్రాధాన్యం తెలిసిన జాషువా తన కవిత్వంలో అనేక చోట్ల ప్రస్తావిస్తాడ ు. మఱిది వదిన పట్ల ఎలా వుంటే ధర్మమో ఒకచోట ఇలా పేర్కొంటాడు కవి. ద్రౌపదీ వస్త్రాపహరణం సందర్భంలో –

అంటగరానియగ్ని కెనయైనది ద్రౌపది; యట్టి సాధ్విప
య్యంట మొగాన బూని, యక్కటా! యశ్రులురాల యేడ్చినన్
దుంటరివై సహోదరులతో సభలోన బరాభవించినా
వంట! మఱిందివై వదినకా మొనగానితనంబు చూపుటల్" (2)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

"ధర్మ ఏవ హతోహంతి ధర్మో రక్షతిరక్షితః
తస్మాద్ధర్మో నహంతవ్యోమానో ధర్మో హతావధీత్" (3)

ధర్మాన్ని బాధిస్తే అది తిరిగి మననే బాధిస్తుంది. రక్షిస్తే మనలను రక్షిస్తుంది. కాబట్టి ధర్మ నాశనం చేయకూడదు. జీవిత కాలం చాలా చిన్నది. కాబట్టి ధర్మ నిర్వహణకై త్వరపడు అని మానవాళిని హెచ్చరిస్తాడు జాషువా.

"నమ్మకములేని నీ జీవనమునకవధి
గుండెగడియారమున దాగియుండునేమొ!
లెక్క ముగిసిననాట చాలించుకొనును
త్వరపడుము మూర్ఖ! ధర్మనిర్వహణకు" (4)

ధర్మాన్ని కూడబెట్టడానికి వేగిరం ప్రయత్నం చేయమని ప్రబోధించాడు జాషువ. అలాగే కవిని కవిగా, ఉత్తమ కవిత్వాన్ని ఉత్తమంగా ఆమోదించకుండా కేవలం కులం కారణంగా ఆపాతమధురమైన సుధాకవితాస్రవంతిని అడ్డుకోవడం ధర్మమా? అని ప్రశ్నిస్తాడు జాషువ.

"చక్కని కవితకు కులమే
యెక్కువ తక్కువలు నిర్ణయించినచో, నిం
కెక్కడి ధర్మము తల్లీ?
దిక్కుంజర వేదికా ప్రతిష్ఠితగాత్రీ?" (1)

శాంతి – ప్రాధాన్యం : భారతీయ సంస్కృతిలో శాంతికి విశేష ప్రాధాన్యం ఉంది. ఆదిదైవిక, ఆదిభౌతిక, ఆది ఆధ్యాత్మిక మనే మూడు తాపములు శాంతిగా వుండాలనే సమున్నత ఆశయంతో మన సంస్కృతి ప్రతీ ఋక్కు చివరా 3 సార్లు **ఓం! శాంతిశ్శాంతిశాంతిః** అని ప్రతీకాత్మకంగా పలుకుతారు. "శాంతి సూక్తము" అనే పేరుతో ఒక సూక్తాన్ని చెప్తూ **శాంతిర్ ఎవ శాంతిః** అని చెప్పిన ఏకైక దేశం భారతదేశం. అందువలననే జాషువా తన కవిత్వంలో చాలాచోట్ల శాంతి ప్రాధాన్యాన్ని బలంగా వినిపించాడు. వ్యర్థమైన కక్షలు కార్పణ్యాలతో జీవితాలను నాశనం చేసుకుంటున్న నీ పుత్రులకు శాంతిసందేశాన్ని ఇవ్వమ్మా! అంటూ భరతమాతను వేడుకున్నాడు జాషువా.

"మనుజత్వంబున హింసయున్ ప్రబల ధర్మంబున్ ప్రతిష్ఠించు బు
ద్ధుని గాంధిన్‌గని పెంచినట్టి ఘన హిందూశాంతి సందేశమం
దన! బ్రహ్మాండవిదాహదోహలుల యున్మాదాగ్ని చల్లార్చు సా
ధనమేదో భవదీయ పుత్రకులకందంజేయుమార్యావనీ!" (2)

అలాగే బుద్ధుడిని గురించి ప్రశంసిస్తూ – "యెక్కడదీ యకారణ ప్రేమ! జోహారు నీ నయన వీథుల తాండవమాడు శాంతికిన్" – అని, క్రీస్తు గురించి కీర్తిస్తూ "ఒక చెంపగొట్ట వేఱొక చెంప జూపించి పరమశాంతిని స్పష్టపరచునాడు" (3) – అని క్రీస్తుయొక్క పరమశాంతిస్వరూపాన్ని మనకు స్పష్టపరుస్తాడు. మరొకచోట శాంతిని గురించి చెప్తూ –

"విసుగుకొనలేదు సృష్టికి విశ్వభర్త
పాలపాపల జన్మల మూలకమున
దెలుపుచున్నాడు శాంతి సందేశములను
విశ్వమా! ధర్మమును కూడబెట్టుమిపుడు" (4) అంటాడు.

మాతృభక్తి – మాతృ దేశభక్తి – విశేషములు :

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మానవజన్మమెత్తిన ప్రతివారూ మాతృమూర్తిని, మాతృదేశాన్ని తప్పకుండా గౌరవించాలి, పూజించాలి. భారతీయ సంస్కృతిలో ఈ రెంటికీ విశేష ప్రాధాన్యం వుంది. శ్రీమద్రామాయణం "జననీజన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అని చెప్పింది. ఆదిశంకరులు **"కుపుత్రోజాయేతి క్వచిదపి కుమాతా నభవతి"** (5) చెడ్డ పుత్రుడు పుడతాడేమో కానీ లోకంలో చెడ్డ తల్లి మాత్రం పుట్టదు. భారతీయ శాస్త్రాలు కూడా **"న గాయత్రీ పరమ్మంత్రం న మాతుః పరదైవతం"** అని తల్లిని మించిన దైవం లేదనే చెప్పింది. జాషువా గారికి తల్లి లింగమాంబ గారంటే చాలా ఇష్టం. ఆయన బయటకు వెళ్తే మళ్ళా తిరిగి ఇంటికి వచ్చేదాకా చేతికర్ర సాయంతో అటు, ఇటు తిరుగుతూ ఎదురుచూస్తూనే వుండేది ఆమె. రక్తం ధారపోసినా నీ ఋణం తీరదమ్మా అంటూ పసివానిలా రోదిస్తాడు కవి.

"అబువది యేండ్లు నాదగు శిరోగ్రమునెక్కిన దల్లి కంటికిన్
జిరుతనుకాకపోనిది, విచిత్రము నేనిలుదాటిపోయినన్
మరలినదాక నా వెనుక మాయమ జీవము మూడుకాళ్ళతో
దిరుగుచునుండు; నీ ఋణము దీరదు రక్తము ధారపోసినన్" (1)

శ్రీనాథుడు గుణనిధి కథలో, నిజం తెలుసుకున్న తండ్రి కొడుకుని గెంటివేశాడు. చేతిలో చిల్లిగవ్వ లేదు. ఆకలిగా వుంది. అప్పుడు తల్లి తన ఆకలిని గమనించి ప్రేమతో ఆహారము పెట్టిన సంగతులన్నీ గుర్తుకువచ్చాయి. తల్లి అంటే ప్రాణంతో సమానమంటూ బాధపడతాడు.

"అరుణ గభస్తిబింబముదయాద్రిపయిం బొడతేరగిన్నెలో
బెరుగునువంటకంబువడపిందెయలుంగుడువంగపెట్టుని
ర్భరకరుణాధురీణయగు ప్రాణము ప్రాణము తల్లియున్నదే?
హరహర! యెవ్వరింక గడుపారగబెట్టుదురీప్సితాన్నముల్" (2) అని వర్ణిస్తాడు. జాషువా గారు తల్లి చనిపోయిన తర్వాత స్మశానంలో కార్యక్రమాలు అయిపోయిన తర్వాత తల్లి గురించి తల్చుకుని పసివానివలె శోకిస్తాడు. అమ్మా! నీ వొసంగిన పాలపుష్టి కారణంగానే నా నాలుకపై కవిత్వం కదలాడింది. వెయ్యి జన్మలకైనా తమ్ముడితో కలసి నీ గర్భానే పుట్టాలని వుంది. తరుగనేదేలేని స్వచ్ఛమైన పుత్ర ప్రేమ నీది అని దుఃఖిస్తాడు.

"తరుగింతేనియులేని నీ మహిత పుత్ర ప్రేమ, యే తల్లికిన్
బురమాయించి త్యజించిపోయితివి మమ్మున్? నీ శరీరంబుతో!
మరణాంతంబున జన్మమే కలిగినన్ మాతల్లి! నీ కడ్పునన్
మరలన్ బుట్టెద వేయిజన్మములకుందమ్ముండువెంటాడగన్" (3)

విచిత్రమేమంటే తల్లులు ఎలా వుండకూడదో కూడా చెప్పాడు జాషువా. కొంతమంది తల్లులు తమ నిరంతర పని ఒత్తిడి నుండి బయటపడటానికి పిల్లలకు ఆహారం పెట్టడానికో, నిద్రబుచ్చడానికో బూచాడు పేరుతో పిల్లలకు భయం నేర్పడం టాడు. అలాంటివి పైశాచిక వాత్సల్యాలు. అవి జాతికి తీరని వజ్రఘాతాల లాంటివని హెచ్చరిస్తాడు. (4) వివేకానందుడు కూడా "**Fear is death**" అంటాడు. నిష్కల్మషమైన లేలేత పసిహృదయాల్లో చదువుల విషయమై వక్ర భావాలు నాటి (చదువురాకపోతే ఇక జీవితమే వ్యర్థం) పట్టభద్రులను చేస్తే పెద్ద పదవులు రావచ్చేమోకానీ మంచి గుణం మాత్రం రాదంటాడు జాషువా.

"ఆదిగురువులైన యంబయు నయ్యయు
మృదువులైనసుతుల యెడదలందు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వక్రగుణముజిల్కి పట్టభద్రులజేయ
గొప్ప పదవిదక్క గుణమురాదు" (1)

యే దేశమేగినా యెందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమిభారతిని అంటాడు రాయప్రోలు. ఈ దేశ వనరులతో విజ్ఞాన్ని ఆర్జించి, విదేశాలకు వెళ్ళే ఈనాటి తరంకాదు జాషువాది. **"విశ్వవిద్యాలయంబులు బిందుచున్న తరళ విజ్ఞాన మధుర దుగ్ధంబుత్రావి బలిసి వచ్చిన ఉన్నత పట్టభద్రా! క్షితిని ప్రేమించుటభ్యసించితివే నీవు?** (పుట-140) దేశమాతను ప్రేవించటం నేర్చుకోని చదువుకూడా ఒక చదువేనా? అనేది జాషువా గారి ఉద్దేశ్యము.

ఈ భూమి పుట్టకముందే నువ్వు పుట్టావు. అన్ని పురాణాలు చదివావు. సకల సంపదలూ కలిగిన దానివి నువ్వు అంటూ పవిత్రమైన భరతమాతకు సప్రశ్రయంగా అంజలి ఘటిస్తాడు కవి.

ఉర్విబుట్టకముందె నీవుంటివేమో
సకలశాస్త్ర పురాణముల్చదివినావు
గొనబు సిరిగలభాగ్యశాలినివి నీవు
భారతంబామణీ! నమస్కారమమ్మ! (2)

సంసారం - దేవుడు : భారతీయ సంస్కృతిలోని చతుర్విధ ఆశ్రమాలలో గృహస్థాశ్రమానికి విశేష ప్రాధాన్యం వుంది. సమాజంలోని ప్రజలందరూ సుఖంగా, ఆనందంగా వుండటానికి ఉపయోగపడే ఆశ్రమము ఇది. అలా అని దానిలో కూరుకుపోకూడదు అంటూ హెచ్చరించినది. "సంసారం సాగరం దుఃఖం తస్మాత్ జాగ్రత, జాగ్రత" - అంటూ దీనిలో నిండా మునిగితే ఎదురయ్యే కష్టాల గురించి భారతీయ సంస్కృతి సమాజాన్ని హెచ్చరిస్తూనే ఉంది. రాయలంతటివాడే సంసార ప్రళయ గర్జనకు ఆగలేక తలక్రిందులైపోయాడు. ఇక సామాన్యుడెంత అంటాడు జాషువ. "సంసారసాగరం" అనే ఏరుతో "సంకటకదంబ! సంసార సాగరంబ" అనే మకుటంతో నవరత్నాల లాంటి 9 తేటగీతులు వ్రాశారు కవి. చిమ్మచీకటిలో అయినా దిక్కుతోస్తుందేమో కానీ సంసార తిమిరంలో మాత్రం కళ్ళు పొడుచుకుని చూసినా బయట పడడానికి మార్గం కనబడదంటాడు కవి.

"సాంద్రనీలాంబుధరపరిచ్ఛిన్నమైన
కృష్ణపక్షనిశీథియందేని, దిక్కు
దోచెడింకాని, నీయందు దోచదకట!
సంకటకదంబ! సంసారసాగరంబ" (1)

అలాగే దేవుడిని కూడా శ్రీ జాషువా తన ఖండకవితలలో అద్భుతంగా వర్ణిస్తాడు. మహాభాగవతంలో గజేంద్రమోక్ష ఘట్టంలో తనను పట్టి పీడిస్తున్న మొసలి బాధ తాళలేక "రావే ఈశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మికా!" అంటూ గజేంద్రుడు ఎన్నిరకాలుగా వేడుకున్నా ఫలితం కనపడలేదు. అసలు దేవుడు వున్నాడా? అని ఏనుగుకు అనుమానం వచ్చింది.

కలడందురు దీనుల యెడ
కలడందురు పరమయోగిగణములపాలం
కలడందురన్ని దిశెలను
కలడు కలడనువాడు కలడో? లేడో? (2)

ఇక్కడ జాషువాకు కూడా అదే సందేహమొచ్చింది. సాటి మనిషిని మనిషిగా చూడకుండా అహంకారంతో కష్టాలపాలు జేసినవారు మాత్రం హాయిగా బ్రతుకుతున్నారు. నీతి, నియమం, శీలం, వినయం, ధర్మం అంటూ గుణవంతునిగా వుం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

డాలని అనుకున్నవారు కష్టాలు పడుతున్నారు. కానీ గుణవంతుడికీ, గుణహీనుడికీ ఇద్దరికీ మరణం తప్పదంలేదే? అని సందేహం వెలిబుచ్చాడు.

"పక్షపాతంబు లేదు దైవమునకండ్రు
ఖలుడు సుఖియించు, గుణశాలి కష్టపడును
కడకు నిద్దరిదెస నొక్కటంటనరయ
మృత్యుదేవతనేల నిర్మించినావు? (3)

లోకంలో పాపము, పుణ్యము అనే రెండు పదాలు తరచుగా వినిపిస్తుంటాయి. **"ఏది పుణ్యము, పాపమెయ్యది? మహాత్మ!"** అని చమత్కారంగా భగవంతుడిని ప్రశ్నిస్తాడు. **"పరోపకారాయ పుణ్యాయ, పాపాయ పరపీడనం"** అని ఆ రెంటికీ మన ఆర్షధర్మం నిర్వచనమిచ్చింది. పుణ్యకార్యాలు చేస్తే స్వర్గానికి, పాప కార్యాలు చేస్తే నరకానికీ పోతారనేది మన నమ్మకం. కానీ అక్కడకు పోయివచ్చినవాడెవడు ఇప్పటివరకు కనిపించలేదు అంటాడు కవి.

స్వర్గనరకంబులున్న వచ్చటికి నరులు
బుణ్యపాపంబులే కొంచు పోవునంచు
పల్కుదురు; గాని కనివచ్చువాడు లేడు
ఈ రహస్యంబు రూపింపవేలనాథా? (1) అని ప్రశ్నిస్తాడు.

మతం - కులం : వైదిక ధర్మం, మహాభారతాది గ్రంథాలు మొదలు ప్రబంధాలు, ఆధునిక రచనలవరకు మనుషులంతా సమానమే అని అరుంధతి, ధర్మవ్యాధుడు, మాలదాసరి మొదలగు అనేక కథల ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా కొందరు స్వార్థపరులైన మూర్ఖుల పుణ్యమా అని అవి కంటితుడుపు చర్యలే అయినాయి గాని ఆచరణలో ప్రయోజనం లేకుండా పోయాయి. అసలు వేదధర్మాన్ని పాటిస్తూ జీవనాన్ని సాగించే ప్రజల సమూహాన్ని వైదికమతం అని పిలిచారు. కాలక్రమంలో అదే "హిందూ" అనే పేరుతో (జీవనవిధానమైన) మతనామంగా స్థిరపడింది. ఆ మతంలో పై నాల్గు వర్ణాలకు ఎర్లుపెట్టిన పెద్దమనుష్యులు అన్ని రంగాలలో సమాజం అట్టడుగున వున్న అరుంధతీయులు, చర్మకారులకు మాత్రం సంఖ్య ఇచ్చింది. అందుకనే భారతీయ వ్యవస్థ మమ్ములను అవర్ణులను (2) చేసిందంటూ బాధపడతాడు శ్రీ బోయి భీమన్న. వారికి సాంఘిక గౌరవం లేదు సమానత లేదు. కనీసం సానుభూతి లేదు. వారు కనబడితే హిందూ సమాజం చీదరించుకుంది అని ఆవేదన చెందాడు జాషువా. **"కసరి బుసకొట్టు ఆతని గాలిసోక, నాల్గుపడగల హైందవ నాగరాజు"** (3) అని వ్యధ చెందాడు. అదే సమయానికి వారు కోల్పోయిన సాంఘిక గౌరవాన్ని, కాలే కడుపుకు కాసింత ఆహారాన్ని అందజేసిన క్రైస్తవ మతం పట్ల ఆ రెండు కులాలలోని అధిక శాతం ప్రజ ఆకర్షితులయ్యారు. మతం మార్చుకున్నారు. మతం అయితే మారింది కానీ వారిలో వారి కులాధిపత్యం మాత్రం పోలేదు. కులం మతాన్ని పక్కకు పెట్టేసింది.

"దేవుడొకడు, మాకు దేవళంబులు రెండు
దేశమొకటి మాకు తెగలు రెండు
మాటవరుసకొక్కమతమందుమే కానీ
కులసమస్యవద్ద కుమ్ములుమ్ము" (4)

వారి మధ్యగల అనైక్యతను తెలియజేసి ఐక్యత అవసరాన్ని తెలియచెప్పాడు. **"సోదరులము మనమందరము, ఈ దేహములు నీటిబుడగ, యెల్లరమొకటే; లేదు కలుంబంతరమని - వేదగ్రంథములు చదివి పృథుకంఠములన్"** (5) అంటాడు జాషువ. కానీ ఇది అమలులో మాత్రం శూన్యము. కుల సమస్య ఎంతగా జటిలమైపోయిందంటే **"మాలబోధకుడెన్నడో మాదిగింట గుడిచినాడని, యమ్మాలగూడెమునకు నెడముగా వుంచి దాహంబు నీయరనుచు గుసగుసలు గల్గు, నిది తేల్చుకొన**

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ుట లెస్స" (1) అని ప్రబోధించాడు కవి. ఆ రోజున సమాజంలో అస్పృశ్యత ఎంత ఘోరంగా వున్నదంటే అలాంటి సమాజంలో బ్రతకడంకన్నా స్మశానమే మేలు అని వారు అనుకునే పరిస్థితి వచ్చింది. స్మశానంలో బలవంతులు, బలహీనులు అనే భేదం వుండదు. అస్పృశ్యత అసలే వుండదు. అంతా అభేదభావమే. ధర్మపాలనమే అంటాడు జాషువ.

"ఇట అస్పృశ్యత సంచరించుటకుతావే లేదు; విశ్వంభరా
నటనంబున్ గబళించి గర్భమున విన్యస్తంబు గావించి, యు
త్కటపుం బెబ్బులితోడమేక నొకప్రక్కనజేర్చి జేకొట్టియూ
రటగల్పించునభేదభావమును, ధర్మంబిందుగారాడెడిన్" (2)

స్త్రీ - గోవు : ఆర్ష సంస్కృతి స్త్రీలు దేవతలతో సమానమని చెప్పింది. మనుధర్మం "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అని వక్కాణించింది. శ్రీ జాషువా గారికి కూడా వారంటే ఎంతో గౌరవం. స్త్రీలు కష్టచరితులు, త్యాగమూర్తులు, విధిచేత, వక్రబుద్ధిగల నరులచేత కూడా వంచితులే అంటాడు కవి.

"అబలయన్న బిరుదమంటించి కాంతల
స్వీయశక్తులదిమి చిదిమినారు
సబల యన్న బిరుదు సాధించి హక్కులు
గడనచేసి కొమ్ము కష్టచరిత" (3)

- అని సందేశమిచ్చాడు కవి. అలాగే భారతీయ ధర్మం సకల దేవతా స్వరూపంగా భావించే "గోమాత" అంటే కూడా జాషువా గారికి ఆరాధనా భావనే. లలితా సహస్రనామం "గోమాతా గుహజన్మభూః" అని లలితాత్రిపురసుందరీ స్వరూపంగా గోమాతను పేర్కొంటుంది. అలాంటి గోవు ఒసగిన పరమ పవిత్రమైన పాలు త్రాగి అది ముసలిదైపోగానే చంపేయటం ధర్మమా అని ప్రశ్నిస్తాడు జాషువా.

"వెలగలయట్టి నీ రుధిరబిందువులెన్ని వ్యయించి పాలుగా
జిలికెదవోకదా? మొదవు చేడియ! నీ బలమెల్ల యిమ్మను
ష్యులకిడి, వృద్ధురాలవయి ప్రుక్కిననీకు గటారిపోటులా
ఫలితము? భారతీయుని కృపా పరతంత్రత గొడ్డువోయెనే?" (4)

అహింస, పశ్చాత్తాపము, కృతజ్ఞత, వినయం, ప్రేమ, త్యాగము వంటి భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో మనుషుల కుండవలసిన అనేక అంశాలపై శ్రీ గుర్రం జాషువ తన నిశ్చితాభిప్రాయాలను వెల్లడించారు. అందువలననే రాజులవలే రాతివిగ్రహాలకు పరిమితమవకుండా ప్రజల నాలుకలపై నిత్యం జీవిస్తున్నాడు జాషువా మహాకవి.

ఆధార గ్రంథాలు :

1. శ్రీ గుర్రం జాషువ - పిరదౌసి మహాకావ్యం
2. శ్రీ గుర్రం జాషువ - గబ్బిలం - మహాకావ్యం
3. శ్రీ గుర్రం జాషువ - ఖండకావ్యాలు
4. కవిత్రయ మహాభారతం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కరుణశ్రీ అమర్‌ఖయామ్ - తాత్త్విక దృక్పథమ్

డా॥ చుండూరు పవన్ కుమార్,

సంస్కృత అతిథి అధ్యాపకుడు, తెలుగు & ప్రాచ్య భాషా విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్,
గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522510,

ప్రవేశిక :

మనిషిని మనీషిగా, మహర్షిగా తీర్చిదిద్దేదే నిజమైన సాహిత్యం. అటువంటి సాహిత్యం మాత్రమే కలకాలం నిలిచి వుంటుంది. అలాంటి సాహిత్యరచనలను సృజించిన సాహితీవేత్తలే సామాన్యజనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. అట్టి రససిద్ధిని పొందిన కొద్దిమంది తెలుగు కవులలో ముందువరుసలో నిలుస్తారు జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు.

"ఎప్పుడో మానిషాదతో పుట్టిందట మొదట కవిత్వం
ఎప్పుడైనా అలాంటి ఘటనతోనే పుట్టడం దాని తత్త్వం"(1)

అని ఆరుద్రగారు కవిత్వ రచనారంభానికి కరుణరసము, ఆర్ద్రతతో నిండిన హృదయములే ప్రధాన భూమికలనిచెప్పినట్లుగా,తన కలం పేరునే "కరుణశ్రీ"గా మార్చుకొని ఎన్నో కరుణరసాత్మక కావ్యఖండాలను మనకందించి తెలుగు సాహిత్యలోకాన్ని సుసంపన్నం చేసిన సాహితీ విద్వన్మణి పాపయ్యశాస్త్రిగారు. కరుణశ్రీ అంటే తెలుగుపద్యం అనిపించేలా పద్యానికి కొత్తదనంతెచ్చిపెట్టారు. వీరి కవిత్వంలో మానవత్వం వుంది. అనుభూతి వుంది. భక్తివుంది. దేశభక్తి వుంది. ప్రకృతి పట్ల అనురక్తి వుంది. తాత్త్వికత నిండి వుంది. పుష్పవిలాపము, కుంతీకుమారి, అంజలి, కరుణామయి వంటి ఖండ కావ్యాలు, ఉదయశ్రీ, విజయశ్రీ, ఆనంద లహరి, అరణకిరణాలు, అనురాగలహరి వంటి పద్య కవితా సంపుటాలు వీరి రచనలలో ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చు. ఇట్టి మహాకవి లేఖిని నుండి జాలువారిన ఉమర్‌ఖయామ్ రుబాయీలకి స్వేచ్ఛానువాదమైన 'అమర్‌ఖయామ్' పేరుకు తగినట్లుగా ఒక అమరకావ్యమే. ఈ కావ్యరచనకుగాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయపురస్కారం వీరికి లభించింది. ఖయ్యాము రుబాయిలను ఎందరో తెలుగు సాహిత్యలోకంలో చక్కగా అనువదించారు. వీరిలో కరుణశ్రీగారి అనువాద విధానము ఒక ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు. ప్రసిద్ధ పారశీ కవియైన ఉమర్‌ఖయామ్‌ను కేవలం త్రాగుబోతు అనీ మగువ, మద్యం తప్ప మరేమీ అతనికి పట్టవనీ, అతడికి ఇహమునందు వాత్రమే దృష్టియనీ, పరలోకంమీద చూపు లేదని,పరమనాస్తికుడని కొందరు సిద్ధాంతీకరించారు . కానీ ఖయాం తత్త్వాన్ని పూర్తిగా అర్థంచేసుకున్న కరుణశ్రీగారు వారి అభిప్రాయాలను ఖండిస్తూ ఖయామునకు భగవంతునిపైన, పరమార్థం మీద దృష్టి ఉన్నదని, ఇహాన్ని పాడుచేసుకోకుండా అందంగా, ఆనందంగా జీవితాన్ని సాగిస్తూనే పరమాత్మ సాయుజ్యాన్ని ఎలాందు మార్గాన్ని సూచిస్తున్నాడని, అతడు ఒక గొప్పఆస్తికుడని చిత్రీకరించారు.

"ఉమరుఖయామ్" మహాకవి రసోజ్జ్వల మార్గము నాశ్రయించి యా
"అమరుఖయామ్" రచించితి; తదాస్తికభావన నుగ్గడించితిన్,
సుమధురమైన ఆ సుకవి సుందరభావ మొకించుకంత యిం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

దమరిన –చిత్తగింపగల రాంధ్రమహోదయు! లౌచితీ ప్రియుల్ !!"(2)

అని అమర్ఖయామ్ కావ్యాంతమునందు ఖయామ్‌కి సుమనోంజలి ఘటించారు కరుణశ్రీగారు.

అమర్ఖయామ్ కావ్యమునందు మూడే మూడు భాగములున్నాయి. మొదటిది ప్రణయిని, రెండవది ప్రపంచము, మూడవది పరమేశ్వరుడు. ప్రణయిని జీవాత్మకు ప్రతీక, ప్రపంచం మాయా సంసారానికి ప్రతీక. జీవుడు భక్తి అనే రసం తో ఈ మాయా సంసారాన్ని దాటి పరమేశ్వరునిలో ఐక్యమగుటయే ఈ అమర్ఖయామ్ యొక్క ప్రధాన సందేశం. ఈ కావ్యములోని అట్టి తాత్త్విక దృక్పథాన్ని గూర్చి యథామతి పరిశీలించడమే నా ఈ వ్యాస ముఖ్యోద్దేశ్యం..

కరుణశ్రీ అమర్ఖయామ్ – తాత్త్విక దృక్పథమ్

"మానవ జీవితమ్మొక అమాయికమైన గులాబి, దీని నే
దానవహస్త మే క్షణము దాకి పుటుక్కున ద్రుంపి వైచునో
గానము – గాన, నీ యమరగాన సుధామధుపాత్ర మిమ్ము చం
ద్రానన! మందహాస మధురాధర మించుక సంచలింపన్"(3)

మానవ జీవితం క్షణభంగురమని, ఏ నిమిషాన మన జీవన ప్రయాణం విధి చేతజిక్కి ఆగునో ఎరుగమని కనుక జీవుడు హృదయపాత్రమున భక్తియనెడి మధువును నింపుకొని సంచరించవలెననెడి ప్రతీకాత్మక తాత్త్విక బోధన ఈ పద్యంలో కనిపిస్తుంది. అలాగే మన జీవితాలు మట్టికుండలవంటివని, కాలము మనకొరకు ఒక్క క్షణం కూడా ఆగదని, మృత్యువు ఏ రూపమునైనా మనల్ని కబళింపవచ్చునని, కనుక ప్రతిక్షణాన్ని వృథాపుచ్చక జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని హృద్యంగా ఈక్రింది పద్యంలో ఇలా వివరించారు పాపయ్యశాస్త్రిగారు–

"కాలము నిల్వబోదు క్షణకాలము, మృత్యువు చేతిలోని కూ
జాలము, నిల్వజాలని నిజాలము, ఎప్పటి కేమొ చెప్పగా
జాలము, గాన ఎందుకిక జాలము? బాలకురంగనేత్ర ! నీ
వాలుగనుల్ తళుక్కుమన వంచుము శీధువు పానపాత్రలో !"(4)

కోడి కూతలో కూడా గొప్ప తాత్త్వికతను దర్శించిన వేదాంతి కవి కరుణశ్రీ. జీవితంలో కరిగిపోతున్న కాలాన్ని తిరిగి ఎన్నటికీ పొందలేమని, మన చేతిలో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవుడు మోక్ష ప్రాప్తికై ప్రయత్నించాలని, సదా జాగరూకుడై మెలగాలని ఈ పద్యం ద్వారా ఇలా ఉద్బోధించారు. కవి–

"ఒక్కొకరోజు తక్కువగుచున్నది మీ బ్రతుకం చెరుంగలే
రొక్కారోకో! యిదేటి కునుకో" యని వెచ్చని హెచ్చరింపుగా
"కొక్కారొకో" యటం చదిగొ కూయుచునున్నది కోడి పాకపై
కెక్కి, లతాంగి! మేలుకొనవే! కొనవే మధుపూర్ణపాత్రమున్"(5)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అశాశ్వతమైన ఈ శరీరాన్ని చూచుకాని మిడిసిపడటం వృథాయని, పాంచభౌతికమైన ఈ తనువు రోగభూయిష్టమైనదని, సిరిసంపదలన్నీ ఎప్పటికైనా నశించిపోయేవేనన్న యదార్థాన్ని, గుర్తెరగాలని హెచ్చరించారు –

"కాయము రోగసంచయ నికాయము, సంపదసొంపు బుద్బుద
ప్రాయము, జీవితమ్ము నిరపాయము కాదనినారు పెద్ద, లో
ప్రేయసి! వేగ రమ్ము! మురిపించి, మెయిన్ మరపించి, యిమ్ము పా
నీయము యుష్మదీయ రమణీయ సుధామధురాధరీయమున్ !"(6)

ఈ భౌతిక ప్రపంచమంతా దుఃఖమయమని, మాయాగ్రస్తుడైన జీవుడు పుట్టినది మొదలు మరణపర్యంతము ఈర్ష్యాసూయలచే నిరంతరం దుఃఖమును అనుభవిస్తున్నాడనే జీవనసత్యాన్ని హృద్యంగా వివరించారు.

"ఏడ్చుచు పుట్టినారెపుడొ! యేడ్చుచు పోదురు రేపు! సాటివా
రేడ్చుదు రీర్ష్యతోడ, పెడయేడ్పుల సంత, జగమ్మిదంత, ఇ
ట్లేడ్చుచు మొండి బండ బ్రతు కీడ్చుట మంచిదా! గోస్తనీ రస
మ్మోడ్చుక త్రావి కన్ను లరమోడ్చుట మంచిదొ నిశ్చయింపుమా!"(7)

పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదని, ఫకీరువైన, బాదుషాలైనా చివరికి ఈ ప్రపంచాన్ని వీడి ఒట్టిచేతులతో వెళ్ళవలసిందేనని, మన వెంట సంపాదించిన ఏ సిరిసంపద తోడు రాదని, బ్రతికి వున్నంతకాలం జీవితాన్ని వ్యర్థ కార్యకలాపాలతో వృథా పుచ్చక మంచిపనులతో సద్వినియోగం చేసుకోవాలని హృద్యంగా ఇలా వివరించారు కరుణశ్రీ.

"పోయిరి బాదుషాలు, పడిపోయెను సౌధములెల్ల, మాయమై
పోయె సమస్తసంపదలు, పోవుచు పూచికపుల్లయైన గొం
పోయిరె? సర్వమున్ విడిచి పోవుచు నుంటి మటంచు బిట్టు వా,
పోయిరి, పాత్రలో మధువు పోయుము ప్రాయము జారకుండగన్"(8)

ఈ పద్యాన్ని చదివినపుడు మనకు శ్రీమదాంధ్రభాగవతంలోని –

"కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వారేరీ సిరి మూటగట్టకొని పోవంజాలిరే భూమిపై
బేరైనం గలదే శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు వారలన్ మఱిచిరే యిక్కాలమున్ భార్గవా!"(9)

అను పద్యం స్ఫురణకు వస్తుంది.

కాకి కావుకావుమని అరిచే అరుపులోనూ జీవన సత్యాన్ని దర్శించి చమత్కరించిన ఘనులు కరుణశ్రీగారు.

"స్థిరములు "కావు కావు" చల జీవితముల్, సిరి సంపదల్ సుఖం
కరములు "కావు కావు" పలు గద్దెలు మిద్దెలు నాత్మశాంతి కా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కరములు "కావు కావు", నవకమ్ములు నిత్యము "కావు కా", వటం
చరచుచునుండె కాకి, కను మల్లదిగో బహరాము గోరిపై !"(10)

మానవుడు తన జేనెడు పొట్టను నింపుకోవటం కోసమై దానవునిగా మారి ఎన్నో ఘోర అకృత్యాలకు పాల్పడుతున్నాడని, ఎంత సంపాదించినా చివరి మజిలీయైన శ్మశానవాటికకు చేరక తప్పదని, మృత్యువు దరి చేరునంత లో స్వార్థాన్ని వీడి, సమాజ హితం కొరకు జీవించి, తోటివారికి సాయంచేసి బ్రతుకును సార్థకం చేసుకోవాలని గొప్ప జీవన పరమార్థాన్ని ఈ పద్యం ద్వారా సూచించారు పాపయ్యశాస్త్రిగారు.

"అర్థ మనర్థ హేతువు, మహా భవనంబులు వాహనంబులున్
వ్యర్థములై నశించుట యథార్థము, మృత్యువు తప్ప దేరికిన్,
సార్థకమౌను నీదు నరజన్మ, విపన్నుల నాదరింపుమా !
స్వార్థము మానుమా! చెలి యొసంగెడి తీయని మద్య మానుమా!"(11)

మానవుడు తన మేధోశక్తితో ఏదైనా సాధించవచ్చునుగానీ, చావుపుట్టుకల రహస్యాన్ని మాత్రం ఎన్నటికీ ఛేదించలేకున్నాడని కవి ఇలా వివరించాడు –

"అంబుధు లీదవచ్చు, ప్రళయాగ్నుల గుప్పిట బట్టవచ్చు, గ్రం
థంబులు వ్రాయవచ్చు, గగనానికి నిచ్చెన వేయవచ్చు, వి
శ్వంబు జయింపవచ్చు, హిమశైలము నెక్కగ వచ్చు గాక, చో
ద్యంబగు చావుపుట్టుకల దైవరహస్య మెరుంగవచ్చునే!"(12)

కపట నాటకాలతో, కుతంత్రాలతో అధర్మ మార్గంలో నడిచి జీవితంలో పైకి ఎదిగానని విర్రవీగరాదని, కాలం ఎదురు తిరిగితే క్షణకాలంలో జీవితం తలక్రిందులవుతుందని, కనుక ఎల్లప్పుడూ సహనం, సమభావనతో సద్వర్తనులుగా మానవులు జీవించాలని కవి సూచించారు.

"పచ్చిగ పావులం గదిపి పండెములం దలక్రిందు చేసి యా
నిచ్చెన లెక్కినా ననుచు నిక్కకు, ప్రక్కకు జూడు మల్లదే!
విచ్చిన నోటితో బుసలు వెట్టెడి ఆపెనుబాము నోటిలో
జొచ్చిన– చచ్చినట్లు తొలి చోటుకు జఱ్ఱున జారకుందువే!"(13)

నిరాహారులై ఉపవాసమున్నప్పటికీ, కఠోర నియమాలతో ఎన్నో వ్రతాలు ఆచరించినప్పటికీ మానవత్వం లేని వానికి మోక్షమెన్నటికీ కలుగదని బోధించారు.

"డొక్కల నెండగట్టి సకుటంబముగా నుపవాస ముండినన్,
చక్కదనాల శిల్పములు సమ్మెటలం బడమొత్తి ముక్కులం
జెక్కిన, శీర్షముల్ చెవులు చేతులు ఛిన్నమొనర్చి నిప్పులం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ద్రొక్కి, నగ్నికుండము దూకిన, దేవుడు మోక్షమిచ్చునే?"[14]

జగన్నాటక సూత్రధారియగు ఆ పరమత్ముని లీలలను తెలుసుకోవటం అసాధ్యమని, దారము కట్టి తోలు బొమ్మలవలె మనల్ని ఆడిస్తున్నాడని, ఈ జీవితం ఒక పెద్ద నాటక రంగస్థలమని, మనమంతా కేవలం పాత్రధారులము మాత్రమేనని, ఎవరి పాత్ర ఎంతవరకో అంతవరకు ఈ జీవన యవనిక పై నటించి, తెరవెనుకకు వెళ్ళి పోవలసిందేనని, ప్రాణం ఉన్నంతవరకు మాత్రమే కులం-మతం, పేద-ధనిక వంటి భేదాలని, మరణించిన పిమ్మట ఏ ా ాచ్చుతగ్గులూ లేని మరుభూమిలో అందరూ సమానులేనని గొప్ప వేదాంతాన్ని ప్రకటించారు కరుణశ్రీగారు.

"నవరసభావ పూర్ణమగు నాటక వేదిక మీద నెల్ల మా
నవులును గజ్జె గట్టి నటనం బొనరించెడి వేషధారులే!
యవనిక ముందె కాని తెర కావల వేసము విప్పినంత రా
జెవడొ! భటుం డెవండొ ! స్ఫురియింపదు సర్వము నొక్క రూపమై!"[15]

భగవంతుడు చిత్తశుద్ధిలేని శుష్క శాస్త్ర వాదములలోనూ, కవిత్వములోనూ, వేద-పురాణేతిహాసాలలోనూ, ఉపవాసాది కఠిన నియమాలలోనూ ఉండడని, నిర్మల హృదయంతో దర్శిస్తే ఈ సృష్టిలోని ప్రతి అణువణువులోనూ ఆ పరమాత్మే సాక్షాత్కరాస్తాడని ఇలా వివరిస్తాడు కవి -

"కన్నులు లేని భిక్షకుని కంఠములో, గుడిగంటలో, సుసం
పన్నుని భర్మహర్మ్యములపై విహరించెడి పావురాలలో,
చిన్నికుకూరు చిర్నగవు చిందెడి చెక్కులలో, తమస్సులో,
వెన్నెలలో, కృషీవలుని వేదనలో నిను గాంతు నో ప్రభూ!"[16]

చివరకు "అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ" అన్న అనన్య భక్తి భావనతో తన సర్వస్వాన్ని పరమాత్మకు అరి ్పంచుకొని మానవుడు ఈ సంసార సాగరం నుండి ముక్తినొందాలని సూచిస్తూ ఈ కావ్యాన్ని ముగిస్తారు కరుణశ్రీ.

"కణకణమందు నీ యునికి గంటి, సుమధ్య సువర్ణ కింకిణీ
క్వణనములందు నీ మధుర గానము వింటి, విశాలసృష్టిలో
అణువణువందు నీ మహిమ లారసికొంటి, ప్రగాఢ భక్తితో
ప్రణతు లొనర్చుచుంటి, నను బాయకుమంటి, దయాపయోనిధీ!"[17]

ఉపసంహారం : **"జంతూనాం నర జన్మ దుర్లభమ్"**[18] అను ఆదిశంకరాచార్యులవారి పలుకు అక్షర సత్యం. ఎన్నో కోట్ల జన్మల పుణ్యఫలం ఈ నరజన్మ. మరి అలాంటి మానవ జన్మను సార్థకం చేసుకోవాలాంటే ఈర్ష్యాసూయా వంటి దుర్లక్షణాలను త్యజించి, మోహాన్ని వీడి, గుండెనిండా మానవత్వాన్ని నింపుకొని, జీవితం క్షణభంగురమనే యదార్థాన్ని గ ్రహించి, మానవ సమాజ అభ్యున్నతికై మనిషి జీవించాలని, తద్వారా మాధవుని అనుగ్రహానికి పాత్రులమై, మోక్షం మన కు సులభంగా లభిస్తుందనే గొప్ప తాత్వికతను కరుణశ్రీగారు ఈ అమార్ఖయాంలోని తేటతెలుగు పద్యాల ద్వారా ఎంత ో హృద్యంగా వివరించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

సందర్భసూచి :

1) డాక్టర్ ద్వా.నా. శాస్త్రి – తెలుగు సాహిత్య చరిత్ర – పు.సం. 447

2) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – పరమేశ్వరుడు – పు.సం. 202 (అమర్‌ఖయామ్)

3) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – ప్రణయిని – పు.సం. 171 (అమర్‌ఖయామ్)

4) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – ప్రణయిని – పు.సం. 172 (అమర్‌ఖయామ్)

5) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – ప్రణయిని – పు.సం. 173 (అమర్‌ఖయామ్)

6) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – ప్రణయిని – పు.సం. 173 (అమర్‌ఖయామ్)

7) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – ప్రణయిని – పు.సం. 174 (అమర్‌ఖయామ్)

8) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం – ప్రణయిని – పు.సం. 178 (అమర్ ఖయామ్)

9) మహాకవి బమ్మెరపోతన – శ్రీ మహా భాగవతము – VIII/అ:20, ప.సం. 589 (మూడవ సంపుటము)

10) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం–2 – ప్రపంచము – పు.సం. 183 (అమర్‌ఖయామ్)

11) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం–2 – ప్రపంచము – పు.సం. 185 (అమర్‌ఖయామ్)

12) డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి – కరుణశ్రీ సాహిత్యం–2 – ప్రపంచము – పు.సం. 185 (అమర్‌ఖయామ్)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

13)	డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి పు.సం. 189	–	కరుణశ్రీ సాహిత్యం–2 (అమర్‌ఖయామ్)	–	ప్రపంచము	–
14)	డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి పు.సం. 193	–	కరుణశ్రీ సాహిత్యం–2 (అమర్‌ఖయామ్)	–	ప్రపంచము	–
15)	డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి పు.సం. 198	–	కరుణశ్రీ సాహిత్యం (అమర్‌ఖయామ్)	–	పరమేశ్వరుడు	–
16)	డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి పు.సం. 199	–	కరుణశ్రీ సాహిత్యం (అమర్‌ఖయామ్)	–	పరమేశ్వరుడు	–
17)	డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి పు.సం. 202	–	కరుణశ్రీ సాహిత్యం (అమర్‌ఖయామ్)	–	పరమేశ్వరుడు	–
18)	జగద్గురు ఆదిశంకరాచార్య శ్లో.సం. 2	–	వివేకచూడామణి	–	బ్రహ్మనిష్ఠామహత్త్వం	–

ఉపయుక్త గ్రంథసూచి :

1)	డాక్టర్ ద్వా.నా. శాస్త్రి ప్రతిభ పబ్లికేషన్స్, హైదరాబాద్.	–	తెలుగు సాహిత్య చరిత్ర	–	
2)	డా॥ జంధ్యాల పాపయ్యశాస్త్రి	–	కరుణశ్రీ సాహిత్యం–2 అమర్‌ఖయామ్ (ఉమర్‌ఖయామ్ రుబాయీలకు స్వేచ్ఛానువాదము)	–	విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
3)	మహాకవి బమ్మెరపోతనామాత్యుడు ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి,	–	శ్రీ మహాభాగవతము (మూడవ సంపుటము)	–	హైదరాబాద్.
4)	జగద్గురు ఆదిశంకరాచార్య	–	వివేక చూడామణి వ్యాఖ్యాత డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు	–	సంస్కృతభాషా ప్రచారసమితి, హైదరాబాద్.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రావిశాస్త్రి కథలు - న్యాయ వ్యవస్థ

డా॥ వి. పవన్ కుమార్ రెడ్డి
తెలుగు అధ్యాపకులు
కె.బి.ఎన్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), విజయవాడ.

పరిచయం : తెలుగు సాహిత్యంలో ప్రముఖ రచయిత రాచకొండ విశ్వనాథ శాస్త్రి. 1922 జులై 30 న జన్మించారు. విశాఖపట్నంలో న్యాయవాద వృత్తి చేపట్టారు. కథకుడిగా, నవలాకారుడిగా, నాటక రచయితగా సుప్రసిద్ధులు. "ఆరు సారా కథలు, ఆరు చిత్రాలు, ఆరు సారో కథలు, మరో ఆరు చిత్రాలు, ఋక్కులు" వంటివి కథా సంపుటాలు. "సొమ్ములు పోనాయండి, మూడు కథల బంగారం, ఇల్లు, రత్తాలు - రాంబాబు, అల్పజీవి, గోవులొస్తున్నాయి జాగ్రత్త" వంటివి నవలలు. "నిజం, తిరస్కృతి, విషాదం" వంటి నాటకాలు రావిశాస్త్రి కలం నుండి వెలువడ్డాయి. రావిశాస్త్రికి ఒక స్పష్టమైన ప్రాపంచిక దృక్పథం ఉన్నది. "ఎందుకు రాసేను" అనే వ్యాసంలో రావిశాస్త్రి ఇలా చెప్పుకున్నాడు. "నిజాన్ని తెలుసుకోవడం, అందులో మంచి చెడ్డలేవో నిర్ణయించుకోవడం, మనుషుల్ని మంచికి మళ్లించడానికి ప్రయత్నించడం రచయితల కర్తవ్యం. రచయిత ప్రతివాడూ తాను రాస్తున్నది ఏ మంచికి హాని కల్గిస్తుందో ఏ చెడ్డకి ఉపకారం చేస్తుందో అని ఆలోచించవలసిన అవసరం ఉందని నేను తలుస్తాను. మంచికి హాని చెడ్డకి సహాయమూ చెయ్యకూడదని నేను భావిస్తాను". సమాజంలో జరిగే చెడును గురించి రచయితలు సాహిత్యంలో చిత్రిస్తారు. తద్వారా పాఠకుడు మంచి వైపుకు నిలబడే అవకాశం, సంస్కారం సాహిత్యమిస్తుంది. రావిశాస్త్రి కథల్లో న్యాయవ్యవస్థ యొక్క పనితీరు, లోపాలు లేదా లొసుగులు వంటి అంశాల్ని పరిశీలించడం ఈ పరిశోధనా వ్యాస ఉద్దేశ్యం.

కీలక పదాలు : కోర్టు, ప్లీడరు, మేజిస్ట్రేటు, పోలీసు, జామీను, సాక్షులు, గవర్నమెంట్, చట్టం, నేరము, శిక్ష, జైలు, బెయిలు, తీర్పు. **రావిశాస్త్రి కథల్లో న్యాయవ్యవస్థ :** రావిశాస్త్రి రాసిన "ఆరు సారా కథలు, ఋక్కులు" అనే కథా సంపుటాలు ప్రసిద్ధమైనవి. వీటిలో నుంచి నాలుగు కథలు తీసుకొని న్యాయవ్యవస్థ గురించి విశ్లేషించాను. అవి: 1. మాయ 2. న్యాయం 3. మోసం 4. తలుపుగొళ్లెం

1. **మాయ :** ఈ కథలో కోర్టు, దాని స్వభావాన్ని గురించిన ప్రస్తావన వస్తుంది. సీనియర్ న్యాయవాది, కొత్తగా ప్లీడరీ పట్టా పుచ్చుకొని వచ్చిన మూర్తికి చేసే సలహాలు, హెచ్చరికలు న్యాయవ్యవస్థ గురించి తెలుపుతాయి. అలాగే ముత్యాలమ్మ ప్రసంగం కూడా లోకంలో జరిగే మాయని బట్టబయలు చేస్తుంది. మొదటగా సీనియర్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

న్యాయవాది చెప్పిన ఈ మాటలు ఎంతో విలువైనవి. "ది ఎర్లీ బర్డు కాచెస్ ది వర్మ్" అన్నాడు ఇంగ్లీషువాడు. పురుగుని పట్టే పిట్ట పొద్దున్నే లేవాలన్నాడు. ఇంగ్లీషువాడేమి తక్కువవాడు కాడు. ఏది చెప్పినా బాగా లాభం ఆలోచించి కానీ చెప్పడు. ఏది చేసినా లాభం తప్ప చెయ్యడు. అందుచేత రోజు వేగిరం లేచి వేగిరం కోర్టుకి వెళ్లి, దగ్గిరుండి కోర్టుగేట్లు తీయించు. సాయంకాలం చక్కా దగ్గరుండి కోర్టుగేట్లు వేయించి మరీ ఇంటికిరా. ఉండడం మాత్రం ఎల్లప్పుడూ కోర్టునే కనిపెట్టుకునుండు. వేశ్యలు వీధిగుమ్మాలు కనిపెట్టుకునుంటారు, నక్కలు స్మశానాన్ని పట్టుకు వేళ్ళాడుతాయి. కొంగలు రేవుని కాసుకునుంటాయి" ... "కోర్టు అంటే ఏమిటో తెలుసా? పెద్ద అడివి!" అని చెబుతాడు. పైగా ఈ కోర్టులు, లా పుస్తకాలు ఇంగ్లిషువాడు పెట్టిన భిక్ష అని గుర్తుపెట్టుకోమంటాడు. ఇంగ్లిషువాడు మహా మాయగాడు అని కూడా చెబుతాడు. వాడి దేశంలో కూడా ఇదే నడుస్తుంది. "సివిల్ కేసవనీ, క్రిమినల్ కేసవనీ సాక్ష్యంతోనే సంబంధం కాని, సత్యంతో సంబంధం లేదు. న్యాయం, ధర్మం, సత్యం మాటలు పేలించు. కాని అంతా మాయేనని తెలుసుకో" అంటూ చెప్పుకొచ్చాడు సీనియర్ న్యాయవాది. చట్టం, న్యాయం పుస్తకాల్లో నిక్షిప్తం అయి ఉంటుంది. దానిని పూర్తిగా అమలు చేయరు. పేరుకే న్యాయస్థానాలు, దాంట్లో కూడా అనేక అన్యాయాలు జరుగుతుంటాయి. అందరికీ సమాన న్యాయం జరుగుతుందనుకోవడం అతిశయోక్తి. న్యాయస్థానానికి కూడా పరిమితులు ఉన్నాయి.

తర్వాత ముత్యాలమ్మ పాత్ర. ముత్యాలమ్మ కూలి పనులు చేసుకునేది. అందులో డబ్బు తక్కువగా వచ్చేది. నీతి గల పని అది. అయితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో సారా వ్యాపారంలోకి దిగింది. ఈ వ్యాపారంలో ముత్యాలమ్మ ఊరి పెద్దల్ని, పోలీసుల్ని పెంచింది. తను బాగుపడక, తన బతుకుని మరింత దారిద్ర్యంలోకి నెట్టేసుకుంది. కన్న కూతురిని మట్టి పాల్జేసింది. తన వ్యాపారం దెబ్బతినింది. తన ఊరిలో పది సారా కొట్లు లేచినాయి. అందుకు పోలీసుల సహకారం ఉంది. దీంతో ముత్యాలమ్మ వ్యాపారం నిలిచిపోయింది. అయితే పోలీసులు మామూళ్ల కోసం రావడంతో, తన దగ్గర చిల్లిగవ్వ కూడా లేదని తెగేసి చెబుతుంది. పోలీస్ హెడ్డు వినుకోడు. కోపంతో, ఆకలితో ఉన్న ముత్యాలమ్మ రోకలిబండ పుచ్చుకొని పోలీస్ హెడ్డు మీదకి తిరగబడింది. దీనితో తనని పోలీస్ అని చూడకుండా అవమానపరిచింది అనే దురుద్దేశ్యంతో ముత్యాలమ్మ పైన అబద్దపు కేసు పెడతాడు. తన కేసు వాదించడానికి ప్లీడర్ మూర్తి సిద్దమవుతాడు.

లోకంలో జరుగుతున్న మాయని ముత్యాలమ్మ న్యాయవాది ఐన మూర్తికి ఈ విధంగా తెలుపుతుంది.

"పీడరు బాబూ సెప్తున్నాయిను! నువ్వే కాదు, ఈ బాబే కాదు, ఏ మనిషి మంచోడని ఒవురు జెప్పినా నాను నమ్మను, ఈ నోకంల డబ్బూ యాపారం తప్ప మరేటి లేదు. పసువులు - నోర్లేని సొమ్ములు - ఆటికి నీతుంది కాని మనకి నేదు. సదువు లేనిదాన్ని నాకూ నేదు; సదువుకున్నోడివి నీకూ లేదు. డబ్బు కోసం నోకం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

నోకవంతా నడుచుకొంటోంది. డబ్బుకి నాను సారా అమ్ముతున్నాను. డబ్బుకి, సదివిన సదువంతా నువ్వమ్ముతున్నావు. డబ్బుకి పోలీసోళ్లు న్యాయేనమ్ముతున్నారు. మందుకోసరం పెద్దాసుపత్రికెళ్తే అక్కడ మందులమ్ముతున్నారు, మంచాలమ్ముతున్నారు. అమ్మకం తప్ప మరేటీనే దీలోకంలో". ఈ మాయలో పడి సామాన్యులు ఎంతటి బాధకి గురవుతారో ముత్యాలమ్మ ద్వారా తెలియవస్తుంది. "ఈ లోకంలో డబ్బు, వ్యాపారం తప్ప మరేం లేదు" అనే మాట ఆరు సారా కథలకి అన్వయంగా కనబడుతుంది. నిజాయితీ గల మనుషులు డబ్బు కోసం ఆశపడి తప్పులు చేస్తారు. ఇక ఎక్కువ కాలం ఆ తప్పులు చేయలేక కుట్రలు మాయలు చేయలేక నిస్సహాయులవుతారు. తమ తప్పుల్ని ఒప్పేసుకుంటారు. కుట్రలు, కుతంత్రాలు చేసి ఎల్లకాలం బతకలేరు. దానికి కారణం వారికి పలుకుబడి లేకపోవడం, ఆర్థిక శక్తి లేకపోవడం వంటివి. ఒక సాధారణ స్త్రీ మూర్తి ముత్యాలమ్మ పాత్ర ఇందుకు నిదర్శనం. "ఒకరి కష్టం మీద ఒకరు బతగ్గూడదు. అంట్లు తోమైనా నీ ఫీజు డబ్బులు చెల్లిస్తా" అని ముత్యాలమ్మ అంటుంది. సారా దొరకలేదు. దొరికిందని కేసు పెట్టారు. దొరకలేదని చివరికి తెలగొట్టేసారు. ఇదీ మాయ. రావిశాస్త్రి సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని, మోసాన్ని చాలా స్పష్టంగా చూపాడు తన కథల్లో. కథా శీర్షికలు కూడా ఔచిత్యంగా ఉంటాయి. నేరుగా విషయాన్ని చెప్పే శీర్షికలు ఉన్నాయి.

ఉదా: మాయ, మోసం, న్యాయం వంటివి.

2. **న్యాయం :** ఈ కథలో మేజిస్ట్రేటుని ప్లీడర్లంతా 'చాదస్తం ముండాకొడుకు' అని విసుక్కుంటారు. "న్యాయంట, ధర్మమట, సత్యమట ! ఇలాటివాడే వెనకటికోసారి 'నిజం చెప్పు ! నిజం చెప్పు !' అంటూ పెళ్ళాం పీక పిసికేసి నూతిలోకి దూకేసేడు. నిజమూ, న్యాయమూ కావాలి; కావాలంటే , నేను కాపరం చేసి పుట్టించాలిగాని, ఎక్కణ్ణించి వొస్తుంది నిజం, న్యాయం? కేసుల్లోనె న్యాయం వుంటే ఈ పోలీసులం మేమెందుకు? ఇంతమంది ఈ ప్లీడర్లు అంతా ఎందుకు? ఈ కోర్టులన్నీ ఎందుకు" అని హెడ్డు లోకంలో జరుగుతున్న మాయని గురించి చమత్కారంగా చెప్పాడు. మాయ లేనిదే ఇవేవీ (కోర్ట్, పోలీస్ స్టేషన్) లేవు. మోసం, మాయ, అన్యాయం, అవినీతి లేకపోతే మానవ సమాజంలో వీటి ఉనికి ప్రశ్నార్థకమవుతుంది.

లోకంలో మనుషులు కూడా సత్యహరిచంద్రులుగా నూటికి నూరు శాతం లేరు. అందువల్ల కూడా ఈ వ్యవస్థలు(పోలీస్, న్యాయ వ్యవస్థలు) నిలబడి ఉన్నాయి. ఈ కథలో నలభై యేళ్ల ఆడ మనిషి మీద కేసు పెడతారు. జడ్జీ ఆమెని కోర్టులో ఈ విధంగా ప్రశ్నిస్తాడు. పేరు లేని పాత్ర ఇది. "నిన్న సాయంకాలం నూకరాజు అనే ఆసామీ ఇంటిప్రక్కన సందులో, నీ స్వాధీనంలో ఒక గేలం వంటసారా ఉండగా, నిన్ను పట్టుకున్నామని,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మదరాసు ప్రొహిబిషన్ ఆక్ట్ సెక్షన్ 4 (1) ఎ ప్రకారం నువ్వు నేరం చేసేవని పోలీసువారు నీమీద కేసు పెట్టేరు. నేరం చేసేవా?" అని ముద్దాయిగా నిలబడ్డ ఆమెని పద్ధతి ప్రకారం ప్రశ్నించేరు.

"కేసు వొప్పేసుకుంటానండి" అందామె. "అంటే, నేరం చేసేనంటావా?

'కేసు వొప్పేసుకుంటానండి' 'నేరం చేసావా'?

'కేసు వొప్పేసుకుంటాను బాబుగారు' 'అంటే నేరం చేసేనంటావా?'

'నేనేం నేరం చెయ్యలేదండి' 'కేసు వొప్పేసుకుంటానండి'.

నేరం చెయ్యలేదట. కేసు వొప్పేసుకొంటుందట. ఇదో సమస్య. అన్నీ సమస్యలే! ఏదీ యెవరూ సాఫీగా సవ్యంగా నడవనివ్వరు" అని విసుక్కుంటాడు జడ్జీ. తర్వాత ఆమె బొట బొట కళ్ళంట నీళ్లు పెట్టుకుంది. తర్వాత చిన్నగా తన బాధని చెప్పుకుంది. తనకి ఎవరూ లేరని, అందుకే ఈ వేశ్యా జీవితంలోకి దిగానని జడ్జీ గారికి వెల్లడిస్తుంది. ఒక రాత్రి ఎంతోమంది తనని గాయపరిచినా తనని కాపాడేవారు లేరని మొరపెట్టుకుంది. శారీరక హింసని, బాధని తట్టుకునేందుకు సారా తాగానని నిజాయితీగా ప్రకటిస్తుంది. ఐతే తనది నీచపు బతుకని, ఇంత హీనం బతుకు బతకలేనని మెడకి తాడేసి ఈ గుమ్మానికి వేలాడ దీసేయండి. నన్ను చంపేయండి అంటూ మేజిస్ట్రేటు గారి వైపు పరిగెట్టిందామె. ఆమె కేసు విచారణ చేపట్టిన జడ్జి గారు ఒక నెల జైలు శిక్ష వేస్తారు. అదే సరైన న్యాయం అంటాడు హెడ్డు. "ఆ తర్వాత మేజిస్ట్రేటు గారు, మిగతా కేసులన్నీ చక చకా పిలవ నారంభించేరు" అనే మాటతో కథ ముగుస్తుంది. నువ్వు ఒక్క కేసుకే ఇంత టైం తీసుకుంటే కేసులు గుట్టలు గుట్టలుగా పెరిగిపోతాయి. పెండింగ్ పడిపోతాయి. వర్తమాన కాలానికి కూడా ఈ కథ వర్తిస్తుంది.

3 . మోసం : ఈ కథలో రాకెట్ అప్పారావు చేసే చాకచక్యమైన మోసాన్ని రచయిత చిత్రించాడు. రాకెట్ అప్పారావుకి పాతికేళ్లుండవచ్చు. గురయ్యకి ముప్పయ్యయిదేళ్లుండవచ్చు. "నీకేటి తెల్దుగురూ!" అని గురయ్యని బురిడీ కొట్టిస్తాడు రాకెట్ అప్పారావు. గురుడి పేరే గురయ్య. మొదట్లో సారా కూలీలకి పైలట్ గా ఉండేవాడు. పోలీస్ ఎవరో, సాధారణ మనిషెవరో సరిగ్గా పోల్చుకోలేని జ్ఞానం లేకపోవడం చేత కూలీలు జైలుకి వెళ్లాల్సి వచ్చేది. దీంతో షావుకార్లు దెబ్బతినడంతో, గురవయ్య సారా కూలీగా కుదురుకున్నాడు. సారా మోయగలవాడే కానీ పోలీసులకి దొరికిపోయేవాడు. తర్వాత స్వంతంగా వ్యాపారం పెట్టుకొని డబ్బు పోగొట్టుకున్నాడు. గురయ్య తనకి తెలిసిన వ్యక్తి రాకెట్ అప్పారావు చేతిలో మోసపోవడమే మోసం కథలో ప్రధానం. 'మోసం' కథ వెనుక కూడా ఓ వాస్తవిక ఘటన ఉంది. "ఆడారి సాయిబు" అనే సారా స్మగ్లర్ ఒకడు ఉండేవాడు. అతను ఏరాడకొండ దగ్గర నుంచి సారా తెస్తున్నాడని పోలీసువాళ్ళకు తానే బోగస్ సమాచారం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అందించి, వాళ్ళను అక్కడ కాపు వేసేటట్లు చేసి, సారాను వేరే చోటు నుంచి తరలించాడు (రావిశాస్త్రియం - పుట 381). సాహిత్యం స్థల కాల బద్ధమైంది. నిర్దిష్టమైన భౌగోళిక నేపథ్యం ఉంటుంది. రావిశాస్త్రి తాను నివసించిన ప్రాంతంలో తాను చూసిన జీవితాలను అక్షర బద్ధం చేశాడనడానికి నిదర్శనం ఈ కథ.

4 . తలుపు గొళ్ళెం : ఈ కథలో ప్రధాన పాత్ర పైడిరాజు. ఇతడొక అనాథ. దొంగ తల్లితండ్రులు పెంచుకుంటారు. దొంగతనం చేయడం నేర్చుకొంటాడు. లోకంలో జరిగే అవినీతిని అర్థం చేసుకొని, లొక్యం తెలుసుకొని బతుకుతాడు. పెద్ద కోటీశ్వరుడు అవుతాడు. పేరు మోసిన కంట్రాక్టర్ గా స్థిరపడతారు.

భూమ్మీద మనిషికి ముఖ్యమైన పనుల్లో మొదటిది: దొంగతనం చేయడం, రెండవది: దొంగల్ని పట్టుకు శిక్షించడం మనిషి జీవితమూ మానవ చరిత్రా రెండూ అందులో ఉన్నాయి.

మానవ జీవన వ్యాఖ్యానంగా ఈ కథ కనిపిస్తుంది. కొత్త ఉపమానాలు తెలుసుకోవాలంటే రావిశాస్త్రి సాహిత్యం చదివితే చాలు అనిపిస్తుంది. అద్భుతంగా వర్ణనలు ఉంటాయి. "మధ్యాహ్నం. మండుటెండ. పన్నెండు గంటలు. ప్లీడర్లు పార్టీలని తినేసినట్టు, పోలీసులు ప్రజల్ని తినేసినట్టు, జడ్జీలు న్యాయాన్ని తినేసినట్టు సూర్యుడు ఆ రోజున ప్రపంచాన్ని తినేస్తున్నాడు". ఈ కథలో కోర్టు వర్ణన రెండు పేజీలు ఉంటుంది. కోర్టు వాతావరణం, కోర్టులో ఉండే లాయర్లు, జడ్జీలు, అక్కడ కనిపించే పోలీసులు ఎలా ఉంటారో చాలా చక్కగా వర్ణించాడు. పైడిరాజు వేలిముద్ర మనిషి. చదువుకోలేదు. "అతను కో అంటే కొన్ని వందల మంది లాయర్లు అతని కాళ్ళ మీద పడతారు". ఇట్లా పైడిరాజు ఏవిధంగా దొంగతనం చేసి ఎట్లా పైకి వచ్చాడో, ఈ వ్యవస్థ అతడికి ఏవిధంగా సహకరించిందో ఈ కథలో తేటతెల్లం చేసాడు. ఈ విధంగా రావిశాస్త్రి ఆరు సారా కథల ద్వారా న్యాయ వ్యవస్థ లోని లోటుపాట్లని బహిర్గతం చేసాడు. ఈ వ్యవస్థలోని అవినీతిని, అన్యాయాన్ని తన కథల ద్వారా బట్ట బయలు చేసాడు.

ఆధార గ్రంథాలు :

1 . నాలుగార్లు - రావిశాస్త్రి రచనా సర్వస్వం
తెలుగు ప్రింట్ ప్రచురణ, హైదరాబాద్, నవంబర్, 2022.

2 . రావిశాస్త్రియం - రావిశాస్త్రి రచనా సర్వస్వం
తెలుగు ప్రింట్ ప్రచురణ, హైదరాబాద్, నవంబర్, 2015.

3 . రూపం - సారం - బాలగోపాల్, హైదరాబాద్ బుక్ ట్రస్టు, అక్టోబర్, 2011.

4 . జులై ౩౦ : (సంపాదకులు) అత్తలూరి నరసింహారావు
ప్రియదర్శిని ప్రచురణలు, హైదరాబాద్ - సెప్టెంబర్, 2021.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

రావిశాస్త్రి 'విషాదం' నాటిక : న్యాయ వ్యవస్థ దృక్పథం

దేవరపల్లి రామయ్య
ఆంధ్రోపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గుమ్మలలక్ష్మీపురం
పార్వతీపురం మన్యం జిల్లా

వ్యాస సంగ్రహం:

రావిశాస్త్రిగా ప్రసిద్ధుడైన రాచకొండ విశ్వనాథ శాస్త్రి ఆధునిక తెలుగు కల్పనా సాహితీ సృష్టికర్తల్లో ప్రత్యేకత గ లవారు. శ్రీకాకుళం జిల్లాలో సాధారణ కుటుంబంలో సీతాలక్ష్మి, నారాయణమూర్తి దంపతులకు 1922 జూలై 30న జని ్మంచారు. వృత్తిరీత్యా న్యాయవాది. 'దారిద్రయం ఎవ్వరికీ, నా పగవారికి కూడా ఉండకూడదని నేను అనుకుంటూ ఉం టాను' అంటారు రావిశాస్త్రి. పేదరికంలో పుట్టిన ఈయన చదువుకుని ఉన్నత స్థానానికి వెళ్ళాక, పేదల పక్షమే వహించి సాహిత్య సృజన చేశారు. ఆయన పేదల రచయిత. సాంఘికంగానూ, ఆర్థికంగానూ అణచివేతకు గురైన వాళ్ళవైపు ని లిచిన నిబద్ధత గల రచయిత. పీడితుల పక్షం వహించిన రావిశాస్త్రి సాహిత్యంలో రాజ్యం స్వరూప స్వభావాలు ప్రతిఫలి స్తాయి. రాజ్యానికి శాసన, కార్యనిర్వహణ, న్యాయవ్యవస్థలు మూలస్తంభాలు. ఇవి ఎవరిపక్షన ఉన్నాయో రావిశాస్త్రి తన సాహిత్యంలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. రాజీ ఎరుగని పోరాటం ఆయనది. మార్క్సిజం అందించిన సామాజిక చల న సూత్రాలలో జీవితాన్ని అర్థం చేసుకున్న రావిశాస్త్రి, స్వాతంత్ర్యానంతర భారతీయ సామాజిక పరిణామాలను తన సా హిత్యంలో ప్రతిబింబింపజేశారు.

స్వతహాగా న్యాయవాది అయిన రావిశాస్త్రి న్యాయస్థానంలో గాక తన నిజజీవితంలోనూ పేదలకు న్యాయం కో సం కలం అంకితం చేసిన గొప్ప రచయిత. వర్గసమాజంలో ప్రత్యక్షంగానే గాక కనిపించకుండా సాగే క్రూరమైన పీడన నూ, న్యాయప్రక్రియలో వర్గ వైరుధ్యాలను అత్యంత స్వాభావికంగా చిత్రించిన ప్రజా రచయితగా చెప్పుకోవచ్చు.రావిశాస్త్రి రచనల్లో అన్నిటికన్నా ప్రధానంగా చెప్పుకోవలసింది న్యాయవ్యవస్థ అక్షరీకరణ. ఆయన చేసిన ప్రతీ రచనలోనూ ఏదో ఒక మూల న్యాయం, తీర్పులు, కేసులు, నేరాలు అనే అంశాలే దర్శనమిస్తాయి. ఇలాంటి కోణంలో రాయబడినదే 'విషా దం'నాటిక. ఈ నాటికలో వస్తుపరంగా తీసుకున్న ఆధునిక న్యాయం తీరు ఎలా ఉందో పరిశీలించేదే ఈ పరిశోధన మ ుఖ్యోద్దేశ్యం.

విషాదం నాటిక -ఇతివృత్త పరిచయం:

'సాహితి' పత్రికవారు రావిశాస్త్రి రాసిన ఈ నాటకాన్ని నవంబరు,1962లో ప్రచురించారు. నవలలోని కథను ్ర పస్తావిస్తే, ఛైర్మెన్ రాజారావు మనవడు జెర్రీ, మేరీ లక్ష్మీ హోటల్ ప్రొప్రయిటర్ కొడుకు బాబీ, సంపన్నుడైన భూ వ్యాఎ ారి జానకిరాం మనవడు జానీ, రిటైర్డ్ ఎస్వీ హనుమంతరావు మనవడు హనీ స్నేహితులు. అల్లరి చిల్లరిగా తిరుగుతూ జల్సాలు చేస్తుంటారు. ఏటి ఒడ్డుకి ఓ యువతి రావడాన్ని జాని గమనించి తన మిత్రులు ముగ్గురితో అక్కడకు వెళ్ళి ఆవె ు రాక కోసం చూస్తుంటాడు. నిజానికి ఆమె గతంలో ఎవడినో ప్రేమించి వాడితో చెన్నపట్నం సినీ రంగానికి తీసుకుపో బడిన అభాగ్యురాలు. తల్లిదండ్రులు లేని ఆమె తన అన్నకు తెలియకుండా అతనితో వెళ్ళిపోతుంది. ఒక వికలాంగుడైన ఽ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ొడుకు పుట్టాక ఆ మోసగాడు ఆమెను వదిలి పెట్టగా ఓ మనసున్న వ్యక్తి ఆమెని చేరదీసి పెళ్ళి చేసుకొంటాడు. ఓసారి ఆ ఏటి ఒడ్డుకి సరదాగా యాత్రకి వచ్చి ఆ వ్యక్తి, కొడుకు ఆమె కళ్ళముందే నీటిలో మునిగి కొట్టుకుపోతారు. ఆమెకు మతి చలించగా అన్న సంరక్షిస్తాడు. ఒక రోజు అక్కడి నుండి తప్పించుకుని భర్త, బిడ్డ కోసం ఆ ఏటి ఒడ్డుకి వచ్చేస్తుంది. ఆ యువతి అన్న పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఆమె కోసం గాలింపు చేపడతారు.

జరిగిన సంఘటన తెలియని నలుగురు దోస్తులు ఆమె కోసం వెళ్ళగా ఆ రోజు కూడా ఆ స్త్రీ ఏటి గట్టుకి వస్తుంది. రాతి మీద కూర్చొని ఉన్న ఆమెను జానీ పలకరించగా మా వారు పిల్లాడిని తీసుకురావడానికి వెళ్ళారని, ఇప్పుడొచేస్తారని అంటుంది. ఆమె భర్త వస్తాడని వారు భయపడినా నలుగురిని ఒక్కడే చేయలేడని అనుకుంటారు. పైగా పోలీస్ డిపార్టుమెంటు హనీ చేతిలో ఉండటంతో తప్పించుకోవచ్చునని అనుకుంటారు. పదిన్నర అయినా ఇంకా తన భర్త రాలేదని కంగారుపడగా, వాచ్ చూసే నెపంతో చెయ్య పట్టుకుంటారు ఆ కుర్రాళ్ళు. అతిగా ప్రవర్తిస్తున్న వారి నుండి ఆమె చెయ్యిని విడిపించుకోగా తాము ఆమెకు స్నేహితులమనీ అంటున్నవారితో ఇది స్మశానం అనీ వారు దెయ్యాలనీ ఏడుస్తుంది. ఆమె కావాలనే ఏదో నాటకం ఆడుతోందని అనుకుంటారు. ఆక్షణంలోనే వాళ్ల ఆయన, బాబు పిలుస్తున్నారని నీటి వైపుకి పరిగెడుతుంది. దీంతో భయంతో అక్కడి నుండి వెళ్ళిపోవాలని స్నేహితులు అనుకుంటూ ఉండగా పోలీసులు వస్తారు. వాళ్ళను పట్టుకుని, ఆమె కోసం పరిగెడతాడు ఎస్సై. ఈలోగా భయపడుతున్న కుర్రాళ్ళని మీరు భయపడవద్దని, డబ్బు, పలుకుబడి ఉన్నవారు సామాన్యుల్లా బెదిరిపోకూడదని అంటారు కానిస్టేబుల్స్. వారెవరి పిల్లలో అడిగి కనుక్కొంటూ వారి తాత తండ్రులెంతటి ఘనమైన వారో ఎంత ధైర్యంగా అక్రమాంగానైనా ఎదురు లేకుండా గడించారని విలాసవంతులుగా ఇప్పటికీ ఉన్నారని వారితో తనకున్న అనుబంధం గురించి చెప్తారు. తమదీ గొప్ప కటుంబమని బతికి చెడిన వాడినని వచ్చె బెత్తెడు జీతంతో పెద్దల కాళ్ళు పట్టుకుని కొడుకుల్ని ఒక వారిలోకి పంపగలిగానని భర్తపోయిన మరదలికి ఒక ఇంటిని కూర్చి తనవద్దే ఉంచుకుని అలా జీవిస్తున్నాని అంటాడు. అంతావిని తలా రూనాయి ఇవ్వగా వారిని ఎాగుడుతాడు. సబ్ ఇన్ స్పెక్టర్ నీతి, నిజాయితీ అంటాడని, నియమ నిబంధనలతో బతకనీయడని తిడతాడు. లోకంలో ఎద, గొప్ప తేడాలని సమర్థిస్తాడు.

ఇంతలో సబ్ ఇన్‌స్పెక్టర్ మతిస్థితిమితం లేనామెని కాపాడి వీరి వద్దకొస్తాడు. నలుగురు కుర్రాళ్ళూ సంపన్నుల వారసులని కానిస్టెబుల్ తన ఆఫీసర్ కి చెబుతాడు. వారి వద్ద నుండి బాగానే ముట్టి ఉంటుందని హేళనగా అంటూ ఆ కానిస్టేబుల్‌ని అక్కడి నుండి పంపించేస్తాడు. బాబి, హని, జాని, జెరి లను ఉద్దేశించి ఇక్కడికెందుకొచ్చారని ఇన్‌స్పెక్టర్ ప్రశ్నల పరంపరని కొనసాగిస్తాడు. హనీ కొంత ఆవేశంగా జవాబిస్తాడు. వచ్చినావిడ ఎవరని అడగగా ఆమెవరో తమకు తెలీదంటారు. తాము విద్యార్థులమనీ ప్రపంచంలో ఏదెలా పోయినా తమకు చదువు తప్ప మరేం పట్టదని జవాబిస్తారు. తమవి హైక్లాస్ ఫ్యామిలీలని, తమని అవమానించడం తగదని దురుసుగా మాట్లాడుతారు. అవసరమైన ఆవేశం తగదని చెప్తూ ఇన్‌స్పెక్టర్ ఆమెవారితో ఏమైనా మాట్లాడిందేమోనని వాకబు చేయగా అదేమీ లేదంటారు. తాము ఆమెని సరిగానైనా చూడలేదంటుండగా వారి పాటలను, ఆటలను ఆ స్త్రీ పట్ల వారి ప్రవర్తనను గమనించానని, కేడీగాళ్ళు, సారా కూలీలు వీరి కన్నా నయమని అంటున్న ఆ ఆఫీసర్‌తో అమర్యాదగా మాట్లాడొద్దని తమకు పోలిస్ వ్యవస్థలో చాలా పలుకుబడి ఉందని తిరగబడటమే కాకుండా, నీతి, ధర్మం గురించి మాట్లాడతారు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పీనల్ కోడ్ లోని సెక్షన్లన్నీ తన చేతిలో ఉన్నాయని నేరం, అనుమానాల కింద రౌడీషీటు ఓపెన్ చేసి జైల్లో పడేసి కొట్టగలనని సబ్ ఇన్‌స్పెక్టర్ అంటాడు. స్టేషన్‌కి రాకపోతే ఏం చేస్తారని హని తిరగబడి మూడు నిముషాల్లో బదిలీ ఆర్డర్ తెప్పించగలనని, తాను పోలీస్ సూపరిండెంట్ హనుమంతరావు మనవడినని సవాలు విసురుతాడు. కొట్టి తీసుకెళ్తానని హనీపై సబ్ ఇన్‌స్పెక్టరు చేయి చేసుకుంటాడు. జాని పారిపోబోగా పోలిస్ కానిస్టెబుల్ 76 పట్టుకుని లాక్కొస్తాడు. ఆడపిల్లల మీద చూపించిన ధోరణిని పెద్దవారి పై చూపితే ఇలాగే ఉంటుందని ఉన్నత ఆఫీసర్ల కుటుంబీకులకు నడత ముఖ్యమని తిరగబడితే చిన్నవారి ముందు తన గౌరవం పోతుందని కొట్టాల్సి వచ్చిందని చెప్పి కిందవాడి ముందు ఊరుకుంటే వాళ్ళిక విలువివ్వరనీ అందుకే తన్నాల్సొచ్చిందని సారీ చెప్పి కరచాలనం చేస్తాడు. ఇక అందరం స్నేహితులం అయ్యామని పార్టీ చేసుకుందామని కానిస్టేబుల్ 476ని పిలిచి వ్యాన్‌లోని బ్రాందీని వారందరికీ ఇమ్మంటాడు. నిజానికి అందులో నారింజరసంనే బ్రాందీగా వారిచే తాగించాక తానంత మంచి వాడిని కానని మద్యం సేవించినందుకు అరెస్ట్ చేస్తాననగానే వారంతా బిత్తరపోతారు. వారు తాగి యువతిని అల్లరి పెట్టారని కేసు పెడతానని తననే బెదిరించి వేషాలేంటారా! అంటూ ఈ విషయంలో ఎంతదూరమైనా వెళ్తాననగానే ఆమెని అల్లరి పెట్టామని ఒప్పుకుంటారానలుగురు. నేను ఫలానా అనీ, గౌరవనీయులమని ఎవరూ నుదుటి మీద రాసుండదని, స్త్రీల పట్ల జంతువుల్లా కాకుండా మనుషుల్లా ప్రవర్తించాలని మీ ఇంట్లో పెద్దల నుండి ఇలాంటివి నేర్చుకుని పోకిరీల్లా ప్రవర్తించడం తగదంటాడు. తమ కుటుంబాలు గొప్పవని బలహీనుల అగచాట్లన్నీ తమవలనేనని ఆరోపించడం తగదని జాని అంటాడు. అయితే తాను బలవంతుడినని, వారు బలహీనులని సబ్‌ఇన్‌స్పెక్టర్ వాళ్ళని కొతడాడు. అది అన్యాయం, అధర్మమని అంటోన్న వారితో యువత కళ్ళు తెరచి వాటిని ఎదుర్కోవాలని దేశాన్ని బాగుపరచాలని బుద్ధి చెప్తాడు. వారికి తానిచ్చింది బ్రాంది కాదని అంటాడు. ఆ యువత మతిస్థిమితం లేనిదని దేశంలో ఆమెలాంటి విషాద జీవితాలను చూసి అల్లరి చేయవద్దంటూ జాగ్రత్తగా మసలుకోమని హెచ్చరించి వారిని ఆ పోలీస్ ఆఫీసర్ వదిలేస్తాడు.

న్యాయం దృక్పథం:

నేటి సమాజంలో న్యాయం ఆశ్రిత పక్షపాతాన్ని చూపమంటుంది. అధికారానికి దాసోహం అని, సాగిలపడమని ఆదేశిస్తుంది. బలహీనుని బలిపెట్టమని, నీతి నిజాయితీలు ఎక్కడున్నా వాటిని కలుషితం చేయమంటూ ప్రేరేపించి సమర్థిస్తుంది. ఆడదాన్ని అంగడి బొమ్మగానే చూడమని పక్కదార్లు పట్టిస్తుందని ఇంకా చెప్పాలంటే 'విషాదం' అనే ఈ నాటిక లోని సబ్‌ఇన్‌స్పెక్టర్ పాత్ర మాటల్లో– "ప్రపంచంలో ఇప్పుడు స్పష్టంగా ప్రతిక్షణం ప్రతిచోటా మూడు సంగతులు జరుగుతున్నాయి. అవేమిటంటే; ఒకటి – అన్యాయం; రెండు– అన్యాయం; మూడు – అన్యాయం!" అంటూ లోకంలో రాజ్యమేలుతున్న అధర్మాన్ని కళ్ళకుగట్టారు. ఇలాంటి పరిస్థితులకు ముందుతరం, యువతరం రెండూ కారణమేనంటూ నిరూపించే ప్రయత్నాన్ని రచయిత చేసారు. దీనికి విరుగుడుగా న్యాయాన్ని నిలపాలంటే ఓ సరైన మార్గదర్శి ద్వారా యువత తప్పులు చెప్పి సరైన దారిలోకి తెచ్చే ప్రయత్నం చేస్తే భవిష్యత్ తరం ధర్మయుతమవుతుందనే అంతర్గత హితబోధ చేసారు.

అనాదిగా పాతుకుపోయిన ధనిక వర్గాలను చూస్తుంటే, పేద, గొప్ప భేదాలు సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని న్యాయవ్యవస్థను పరిశీలిస్తుంటే అర్థమవుతుంది. నాటి నుండి నేటికి జరుగుతున్న ఈ ధోరణులు న్యాయవ్యవస్థకి కూ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

డా తాకిందని అందుకే ధర్మదేవత కుంటుతోందనే ఆవేదనచెంది పరివర్తనలు, పటిష్టతలు, నిబద్ధతలు మాత్రమే వ్యవస్థని బాగుచెయ్యగలవని అంటున్నారు. ఏదేమైనా మంచి చెడ్డలు, హెచ్చుతగ్గులు ఎక్కడైనా ఉంటాయి. కానీ నీతిని తొక్కి అవినీతిని అందలాలెక్కించవద్దని అధికార వికేంద్రీకరణ ఉంటేనే సమసమాజం నిర్మితమై న్యాయానికి గడ్డుకాలం పోయి మంచి రోజులొస్తాయనే సూచన చేయడం గమనించవచ్చు.

సాధారణంగా అవినీతి, అధర్మం అనేది పునాదిని వేసుకోవాలని చూసినపుడు అక్కడెవరైనా న్యాయబద్ధులు ఉంటే వారిని ఒంటరిని చేయడం లేదా అడ్డు తొలగించుకోవాలని చూడటం జరుగుతుంది. పదిమంది చెడుని పాటించే వారిమధ్య ఒక మంచివాడుంటే వాడిని తమదారికి తెచ్చుకోవాలని శతవిధాల ప్రయత్నిస్తారు. అప్పటికీ ఆ వ్యక్తి మారనపుడు తమ అక్కసుని పలు విధాలుగా చూపి మానసిక ఆనందం పొందాలని ప్రయత్నించడంతోపాటు అవతలివ్యక్తి స్థాయిని, పరువుని తీసే ఏ సందర్భాన్ని వదులుకోరు. అలాంటి కానిస్టేబుల్ 420 పాత్ర నీతివంతుడైన తమ సబ్ ఇన్ స్పెక్టర్ గురించి సంపన్న పోకిరీ యువకులకు చెప్తున్న మాటల్లో ఓ ఇంటి దొంగ ఆ ఇంటి గౌరవాన్ని దిగజార్చే దృక్పథాన్ని కలిగి న్యాయాన్ని అతిక్రమించడాన్నిక్కడ చూడవచ్చు. "అందులోనూ ఈ సబినస్పెట్రు– ఆడు తిన్డు, మమ్మల్ని తిన్నివ్వడు. పెద్ద పత్తిత్తు కబుర్లు చెప్పి శీటికీ మాటికీ చింకి లెక్చర్లు దంచి లోకం మరామత్తు జేస్తానంటాడు. ఎవుడినాల ఈడి మాటలు" (రా.వి.శాస్త్రి రచనా సాగరం, పుట:545)

సమాజాన్ని క్షణ్ణంగా పరిశీలిస్తే, ఎక్కడైనా మంచిని వ్యాప్తి చేయడం కష్టం, చెడుని మాత్రం అందలాలెక్కించి నిబద్ధతను పాతాళానికి తొక్కడం చాలా సులభం. ఈ ప్రయత్నాన్ని పై స్వార్థపరుడైన రక్షకభటునిలో చూడొచ్చు. న్యాయాన్ని రక్షించాల్సిన వాడే ఇంత అన్యాయంగా మాట్లాడితే ఇక సామాన్యునికి ఎప్పటికీ దుస్థితి తప్పదు. సాధారణంగా నేరాన్ని వెలికి తీసి దర్యాప్తు చేసే విధి పోలీసులది. అలాంటి సందర్భాలు, కేసులు ఎన్నో రోజుకి వారు ఛేదించాల్సి ఉంటుంది. అప్పుడు డబ్బుని ముట్టజెప్పి తప్పించుకునేవారు తమకి లొంగే రక్షకభటుల జేబులు నింపడానికి చూస్తారు. రూపాయలకు ఆశపడేవారు చేతులు చాచడానికే అలవాటు పడిపోతారు. వారిని నియంత్రించే వారిని వ్యతిరేకిస్తారు. తప్పుడు వ్యక్తులతో సత్సంబంధాలు పెట్టుకుని ఈకాలం నాటిదైన రక్షణ, న్యాయ వ్యవస్థలు బాగా కలిసివచ్చాయి. అప్పటి చట్టాలే కొంత ఆధునీకరించబడి మార్పులు ఆధునీకరించుతున్నా పరిస్థితులలో రాని మార్పులు వారికి లాభించే అంశాలయ్యాయి. ధనం, హోదా కేంద్రీకృతమైతే అడ్డుండదని, ఏది అడ్డంకిగా తోచినా దాన్ని కొనేయగల బలం, తప్పుని కప్పివుంచే బలగం ఉన్న పెద్దలు దేనికీ లొంగాల్సిన అవసరం లేదనే భావనని నాటి నుండీ నేటికీ బలవంతులు పెంచుకున్నారు. వారి అనుయాయులు ఎక్కడున్నా వీరిని సమర్థించి న్యాయం పాటించమని అంటున్నవారిని అడ్డు తొలగించేస్తున్నారని ఈ కథనం ద్వారా అర్థం చేసుకోవచ్చు.

నేటి కాలంలోని స్వార్థం వ్యక్తి స్వలాభాన్ని సమర్థించి, సమాజం ఎటువెళ్ళినా పట్టించుకోవద్దని నూరిపోస్తుంది. ఫలితంగా నీతిమంతుల అడ్డుని తొలగించి అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరింపజేస్తుంది. విధివిధానాన్ని గుర్తుచేసి న్యాయానికి నిలవమని చెప్పేవారికి సొంత ఇంట్లోనే వ్యతిరేకతలుంటున్నాయి. నిబద్ధులను నిలుపుకుంటేనే సమాజహితం చేకూరి శ్రేయస్సు కాంక్షింపబడి స్థాపించబడుతుంది. పూర్వం న్యాయం కొందరికే దక్కే సొత్తు. నేటి ప్రజాస్వామ్యంలో అది అందరికీ దక్కాలని రాజ్యాంగం కోరుకుంది. దీన్ని అడ్డుకునే శక్తులు చేసే అరాచకాలు చాపకింది నీరులా ధర్మానికి పాటుపడే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వారిని చుట్టుముడుతున్నాయి. కలికాలపు వ్యక్తిత్వాలు నీతికి సమాధి కట్టకూడదంటే విలువలను పెంపొందించడం వలన మాత్రమే సాధ్యం. అప్పుడు జరిగిన, జరుగుతోన్న నష్టాన్ని పూడ్చలేకున్నా భవిష్యత్ తరమైనా గాడినపడుతుందని ఆలోచించాలని కోరుకున్నారు. ఆ యోచన కార్యరూపం దాల్చాలని కృషి చేస్తే ఆధునిక సమాజంలో సమాంతర న్యాయం ఊపిరి పోసుకుంటుంది.

ఆధునికత బాగా వంటబట్టిన ఈ సమాజంలో బాగా డబ్బు, పలుకుబడి ఉన్న సంపన్న కుటుంబాలు తమ పిల్లలు ఎంతటి అరాచకాలు చేసినా వాటిని కప్పిపెట్టే దిశగా ప్రోత్సహిస్తుండటం చూస్తూనే ఉన్నాం. విలువలను నేర్పాల్సిన వారే దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం వలన హనీ స్నేహబృందంలాంటి వారు తామేం చేసినా తమ వెనుక కాపాడేవాడున్నారనే పొగరుతో సంఘ విద్రోహక శక్తులుగా ఎదుగుతూ చట్టం, న్యాయాల కంటబడక తప్పించుకుంటున్నారు. సమాజంలో ఎన్నో దారుణాలు చేస్తూ తప్పించుకుంటున్నారు. దీనికి తగ్గట్టు అవినీతి అధికారులకు లంచాలిచ్చి కేసుల్లో చిక్కుకోకుండా తప్పించుకుంటున్నారు. న్యాయ వ్యవస్థలోని కొన్ని లోపాలు వీరి పాలిట వరాలై బయటపడే మార్గాలనిస్తున్నాయి. అందుకే సబ్ ఇన్‌స్పెక్టర్ 'మీ పెద్దవాళ్ళకే నిజంగా బుద్ధున్నట్లయితే మీరిలా తయారవరు. సొసైటీలో అన్యాయాన్నీ, అరాచకత్వాన్నీ, అవినీతినీ మీరే పెంచి పోషిస్తున్నారు' అని నిలదీయడం నేడు వారివల్ల జరుగుతున్న ఘోరాలకు నిక్ష్యాలుగా ఉన్నాయి. కాకుంటే డబ్బు, అధికారాలను అడ్డం పెట్టుకునేలా దిగజారుడిని ప్రదర్శిస్తున్నా దర్జాగా పెద్దల్లా బతికేస్తున్నారు.

ఆధునిక కాలంలో యువత జీవన విధానంలో పెడత్రోవలు పట్టడం వలన కలిగే దుష్పరిణామాలను కూడా ఈ నాటికలో కళ్ళముందుంచారు రచయిత. స్నేహం పేరుతో చదువులను పక్కన పెట్టి మందులు, చిందులు, మగువలు అనే అలవాట్లను ఒంటబట్టించుకొంటున్నారు. అదో గొప్పగా తలుస్తూ ఆడపిల్లలను టీజ్ చేయడం వంటివి చేస్తుండటాన్ని ఇక్కడ గమనింపజేస్తూ పెళ్ళైన స్త్రీల విషయంలో కూడా దిగజారుడుతనంతో ప్రవర్తించడాన్ని పాశ్చాత్య పోకడగా సమర్థించుకోవడాలుగా చూస్తున్నాం. మంచికి ఉపయోగించాల్సిన సాంకేతికత అయిన ఇంటర్నెట్‌లను, అశ్లీలతలను వీక్షించడానికి వాడుతూ, ఉద్రేకం చెందుతూ ఎలాంటి నీచాలకైనా దిగజారుతున్నారు. మద్యం ఏ వయసు వారికైనా చేతికి అందుతుండటంతో మత్తుకి, పార్టీ కల్చర్‌కి అలవాటు పడిపోతున్నారు. డ్రగ్స్ సేవనాలు కూడా బహిరంగమైనాయి. ఇదంతా ఒత్తిడికి తట్టుకోవడానికో, చెడు సావాసాలకు మానుకోలేక పోవడం, తాత్కాలిక ఆనందాలకు తావు కల్పించడం వంటి ఫలితాలుగా ఏర్పడ్డాయి. దేశ భవిష్యత్‌ని తమ చేతుల్లో ఉంచుకోవాల్సిన యువత అదుపు కోల్పోవడం అంటే అభివృద్ధిని తిరోగమింపజేయడమేనన్నది స్పష్టం. అందుకే రచయిత అలాంటి పోకడలను నిరసించి మార్గనిర్దేశనం చేయడానికి ఈ నాటిక కథనం ద్వారా ప్రయత్నించారు. 'జంతు ధర్మం చెప్పి బలహీనుల్ని బాధించకండి. మనం జంతువులం కాదు! మనం మానవులం! మనకి నీతి నియమాలున్నాయి. మనమందరం సోదరుల్లా సమానంగా ఉండాలి' అనే బోధని చేయడంతో పాటు అన్యాయాన్ని ఎదిరించి, తిరగబడి, నాశనం చేయమని చైతన్య పరచి దేశ సంరక్షణ చేయమని పిలుపునివ్వడంలో హితసూచన కనిపిస్తుంది

అనాలోచిన చర్యతలో యువత దారి తప్పితే నేరాలకు రెక్కలు వచ్చి, న్యాయవ్యవస్థకి పెను సవాల్‌గా పరిణమించి దేశ ప్రతిష్ట దిగజారుతుందనేది మేధావుల మాట. అందివస్తున్న సౌకర్యాలు, తప్పు చేయడం వల్ల అదుపు లేకపోవడం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

, నేరం చేసైనా తప్పించుకోగలమనే ధీమా నెలకొనడం వలన ఆధునికతతోపాటు నేర ప్రవృత్తి కూడా పెరుగుతోంది. అందుకే దానికి అడ్డుకట్ట పడాలంటే మానవతా విలువలు పెంపొందించి వ్యక్తిత్వాలనే వెన్నెముకలుగా చేసి నిలబెట్టాలని సూచిస్తూ వివరించారు. దారి తప్పడం గొప్పకాదని సరైన మార్గంలో నడుస్తూ ఆదర్శనీయంగా మెలగడమే ధర్మమని తెలిపి దశ దిశ నిర్దేశించడం గమనించదగ్గ విషయం.

ముగింపు:

'విషాదం' అనే ఈ నాటికలోని ఇతివృత్తం 'బలవంతుడు తల్చుకుంటే న్యాయవ్యవస్థ కళ్ళు కప్పగలడని, ఎంతటి నేరం చేసినా తప్పించుకోగలడని' తెలియజెప్పింది. న్యాయవ్యవస్థలోని లోపాలను చర్చింపజేసి ఆలోచింపజేస్తూ అసలు ఈ వ్యవస్థ బలవంతుల కోసమే ఏర్పడి వారి చేతిలో కీలు బొమ్మైందా? అనే ప్రశ్నను లేవనెత్తేలా సాగింది. బలహీనులెపుడూ బలి పశువేనని ఇదంతా మారాలంటే కొంత ప్రక్షాళన సమాజపరంగా, న్యాయపరంగా, వ్యక్తుల పరంగా జరగాలని సూచించింది. ఇంకా పెడత్రోవలు పట్టి నేరాలు-ఘోరాలకు పాల్పడుతోన్న యువతని దారిలోనికి తెచ్చే ప్రయత్నం చేసింది. స్త్రీల విషయంలో ఇలాంటి దారుణాలు నేరప్రవృత్తి వలన యువకుల్లో చోటుచేసుకుని నేరస్తులుగా మారుస్తోందని వివరించింది. అది తప్పు అని తెలియజేస్తూ విలువలను పెంచుకోవాలని ఆధునిక యువతకి ప్రబోధించింది. సమాజంలో న్యాయం తీరు తెన్నులను చూపుతూ ఆలోచింపజేస్తూ లోపాలను సరిదిద్దుకోమనే సూచన చేయడం మంచి విషయంగా తీసుకోవచ్చు.

ప్రతీ పాఠకుడిని ఆలోచింపచేయడమే కాకుండా వారిలో పరివర్తన రావడం కోసం సమాజంలో ఉన్న వస్తువునే ఇతివృత్తంగా తీసుకోవడం రావిశాస్త్రి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, సమాజంలోని చీకటి కోణాలపై వెలుగు కిరణాలను ప్రసరించిన రావిశాస్త్రి రచనలలో సమాజం నడిచే తీరుపై తనలోని అసహనాన్ని ప్రకటించే తీరు కనిపిస్తుంది. సమాజంలో తాడితులు, పీడితులు, నిరుపేదలు, నిర్భాగ్యులు, స్త్రీ, అన్ని విధాల వెనకబడ్డవారు సముద్ధరించబడాలనే భావం ఆయన రచనలలో లోతుగా పాదుకొంది. విశ్వంగా ఇంట్లోనూ, ఆర్వీయస్‌గా కోర్టులోనూ, చాత్రి బాబుగా క్లయింట్స్‌తోనూ, రావిశాస్త్రిగా పాఠకలోకంలోనూ పిలవబడ్డారు. కోర్టులో పెట్టుకున్న అర్జీ, చేసిన వాదన జడ్డిని కదించకపోతే, కోర్టు లొసుగులు బాగా ఎరుగున్న రావిశాస్త్రి ప్రజల కోర్టులో తన వాదన వినిపించారు. అదే ఆయన సాహిత్యం. ఆయన రచనలలో నాటకీయ శిల్పం చోటు చేసుకోవడానికి గల కారణం కూడా అదేనని తెలుస్తుంది.

ఆధార గ్రంథాలు:

1. ఉత్తరాంధ్ర స్వాతంత్ర్యోద్యమ చరిత్ర -సి. హెచ్. ఆచార్య, గాంధీ భవన్, హైదరాబాద్
2. తెలుగు నాటక రంగం- డా. కందిమళ్ళ సాంబశివరావు, కాకతీయ ప్రచురణ, చిలకలూరిపేట, గుంటూరు.
3. తెలుగు సాహిత్య సమీక్ష- జి. నాగయ్య, నవ్య పరిశోధక ప్రచురణలు, తిరుపతి, 2004
4. తెలుగు నాటక వికాసం- డా॥పోణంగి అప్పారావు, నాట్యమాల ప్రచురణలు, హైదరాబాదు, 1959
5. రావిశాస్త్రి రచనా సాగరం- మనసు ఫౌండేషన్.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కాలువ మల్లయ్య 'సాంబయ్య చదువు' నవల: విద్య ప్రాముఖ్యత

బంటు ప్రసాదరావు
ఆంధ్రోపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వీరఘట్టం
పార్వతీపురం మన్యం జిల్లా

వ్యాస సంగ్రహం

తెలుగు సాహిత్యంలో విద్య ప్రాధాన్యత, నేపథ్యం అనేది ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు మారు తూ వచ్చింది, ఇందులో ధర్మ బోధన, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, సామాజిక చైతన్యం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలు ముఖ్యపాత్ర పోషించాయి. ఇంకా చెప్పాలంటే భావ కవిత్వం వంటి ఆధునిక ఉద్యమాలు పాశ్చాత్య ప్రభావంత ో ఏర్పడి విద్య ప్రాధాన్యతను చాటాయి. ప్రాచీన సాహిత్యం అనగా, వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు విద్యను ధర్మం, నైతిక విలువలతో ముడిపెట్టాయి, ఆత్మజ్ఞానం, పంచకోశ వికాసమే ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి. గురుకుల వ్యవస్థలో వి ద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రకృతితో అనుబంధం, ఆచరణాత్మక అనుభవాల ద్వారా లభించేది, ఇక్కడే సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించేవారు. మధ్యయుగంలో భక్తి వాగ్గేయకారులు భక్తి మార్గంలో తాళ్ళపాక అన న్నమాచార్య వంటి వారు భక్తిని, పదకవితను ప్రోత్సహించారు, ఇది ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా విద్యా బోధన చే ే ఎ విధానం. అలాగే పద్యం, గద్యం, గేయం వంటి వివిధ ప్రక్రియల ద్వారా జ్ఞానాన్ని వ్యాప్తి చేశారు. అయితే గ్రాంథిక భాష ప్రభావం ఎక్కువగా ఉండేది.

పాశ్చాత్య విద్య ప్రభావంతో ఆధునిక తెలుగు సాహిత్యం రూపుదిద్దుకుంది, ఇది సామాజిక ఉద్యమాలకు ప్రేరణ నిచ్చింది. ఆంగ్ల సాహిత్యం ప్రభావంతో వచ్చిన భావ కవిత్వం, వ్యక్తిగత అనుభూతులతో పాటు సామాజిక మార్పును కో రింది. భావ కవిత్వవేత్తలు అభ్యుదయ సాహిత్యంలో భాగస్వాములయ్యారు, విద్య అనేది సమాజంలోని అసమానతలను తొలగించి, పేదరికాన్ని తగ్గించి, దేశాభివృద్ధికి తోడ్పడాలని వాదించారు. ఆధునిక కాలంలో కూడా మాతృభాషలో విద్య ను ప్రోత్సహించడం, ప్రభుత్వ సేవకులుగా కాకుండా ప్రజ్ఞావంతులను తయారు చేయడంపై దృష్టి పెట్టారు. తెలుగు సా హిత్యం విద్యను ఎప్పుడూ ఒక ఉన్నతమైన సాధనంగానే చూసింది. ఇది వ్యక్తిగత వికాసం నుంచి సామాజిక విప్లవం వ రకు వివిధ దశల్లో తన పాత్రను పోషించింది.

కవి పరిచయం:

డా॥ కాలువ మల్లయ్య శ్రీ కాలువ ఓదేలు, శ్రీమతి పోచమ్మ దంపతులకు 1953, జనవరి 2వ తేదీన కరీంనగ ర్ జిల్లా, జూపల్లి మండలంలో, తేలుకుంట గ్రామంలో జన్మించారు. కాలువ మల్లయ్య బాల్యమంతా తాను పుట్టి పెరిగిన తేలుకుంట గ్రామంలోనే సాగింది. అవహేళనకు గురవుతూ వస్తున్న తన కులంలోంచి చదువుకొని ఎదిగి ఆత్మాభిమాన ం నిలుపుకోవాలన్న భావనతోనే మల్లయ్యను ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు స్వస్థలమైన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, తేలుకుంటలోనే చదివించాడు. పదవ తరగతి హెచ్.యస్.సి.లను సమీప గ్రామం ఎలిగేడులో పూర్తిచే శాడు. కరీంనగర్ యస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలలో పి.యు.సి., బి.యస్సీ.లను పూర్తి చేశాడు. ఆ తర్వాత బి.ఎడ్. ను వరంగల్‌ల ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో పూర్తి చేశాడు. ఉన్నత విద్యపై మక్కువతో కలకత్తా యూనివర్సిటీ నుండి య ం.యస్సీ పూర్తిచేశాడు. తెలుగు భాషా సాహిత్యంపై ఉన్న మక్కువతో 1965 వ సంవత్సరంలో ఎం.ఏ. (తెలుగు) పట్టాన ు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పొందాడు. అలాగే 1986లో డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ం నుండి పి.జి.డి.పి.ఆర్. డిప్లమో, 1993లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "తెలుగులో ప్రగతిశీల కథా సాహిత్యం" అనే అంశంపై పరిశోధన చేసి, పిహెచ్.డి. పట్టాను పొందాడు.

సాంబయ్య చదువు నవల- ఇతివృత్త పరిచయం:

చిలుకయ్య, రాజమ్మల దంపతుల కుమారుడైన సాంబయ్య, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి, మొదటి సాధారణ ఎన్నికలు జరుగుతున్న రోజున జన్మిస్తాడు. అణగారిన వర్గానికి చెందిన చిలుకయ్య, తన కుమారుడు చదువుకుని గొప్పవాడు కావాలని, తనలాగా కూలి పనులతో కష్టపడకూడదని బలంగా ఆకాంక్షిస్తాడు. సాంబయ్య చదువు ఆ ఊరి దొర అంజున వెంకట్రావు దొర ఇంట్లోనే నడిచే బడిలో ప్రారంభమవుతుంది. దొరల పెత్తనం ఉన్న ఆ కాలంలో, తక్కువ కులాల వారు చదువుకోవడం దొరకు ఇష్టం ఉండదు. పాఠశాలలో సాంబయ్య కుల వివక్షను, ఉపాధ్యాయుల దండనను ఎదురొక్కాల్సి వస్తుంది. గ్రామంలో నెలకొన్న దారిద్ర్యం, కరువు పరిస్థితులు, రజాకార్ల కాలం నాటి సామాజిక ఉద్రిక్తతలు సాంబయ్య చదువుకు అడ్డంకులుగా నిలుస్తాయి. ఎన్నో కష్టాలను ఓర్చి సాంబయ్య కరీంనగర్‌లో ఉన్నత విద్యను పూర్తి చేస్తాడు. ఈ క్రమంలో అతనికి సామాజిక సంస్కర్తలు, కవుల పరిచయం కలుగుతుంది. ముఖ్యంగా శ్రీశ్రీ రాసిన 'మహాప్రస్థానం' వంటి రచనలు అతనిలో గొప్ప సామాజిక చైతన్యాన్ని, విప్లవ భావాలను కలిగిస్తాయి. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడం మాత్రమే కాదు, అది సమాజంలోని అసమానతలను ప్రశ్నించే జ్ఞానమని అతను గ్రహిస్తాడు.

చదువు పూర్తయిన తర్వాత సాంబయ్య ఉపాధ్యాయుడిగా స్థిరపడతాడు. ఉద్యోగ రీత్యా అతను ఎదుర్కొన్న అనుభవాలు, పల్లెల్లో మారుతున్న పరిస్థితులు అతన్ని ఆలోచింపజేస్తాయి. చదువుకున్న వారు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, మూఢనమ్మకాలను పారద్రోలాలని అతను ఆశిస్తాడు. సాంబయ్య తన పిల్లలకు కూడా విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ, రాబోయే తరాలకు చదువే అసలైన ఆయుధమని సందేశాన్ని ఇస్తాడు.

సాంబయ్య చదువు-విద్య ప్రాముఖ్యత:

నిమ్న కులాలకు చెందిన చిలుకయ్య, అతని కుమారుడు సాంబయ్యవిద్యాభ్యాసం కోసం పడే తపనను, ఆ కాలంలోని దొరల ఆధిపత్యాన్ని ప్రతిబింబిస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో జరిగిన మొదటి ఎన్నికలు, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలు మరియు కుల వివక్షను ఈ రచన కళ్ళకు కట్టినట్లు చూపుతుంది. చదువు ద్వారానే తమ బ్రతుకులు మారతాయని నమ్మే తండ్రి ఆశయం, పాఠశాలలో సాంబయ్య ఎదుర్కొనే అవమానాలు ఇందులో ప్రధానంగా కనిపిస్తాయి. భూస్వామ్య వ్యవస్థలో సామాన్యుల కష్టాలను మరియు అక్షరాస్యత పట్ల వారికి కలిగిన చైతన్యాన్ని ఈ కథ సున్నితంగా విశ్లేషిస్తుంది. చివరకు మార్పు కోసం ఆరాటపడే ఒక సామాన్య కుటుంబం తాలూకు పోరాటమే ఈ నవల.

ఈ నవల కేవలం ఒక వ్యక్తి చదువు గురించే కాకుండా, తెలంగాణ పల్లెల్లో వచ్చిన సామాజిక మార్పును, దొరల పెత్తనంపై సామాన్యుడి పోరాటాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ నవలలో విద్యా ప్రాధాన్యత అనేది కేవలం అక్షరజ్ఞానం సంపాదించడం మాత్రమే కాదు, అది ఒక సామాజిక విప్లవానికి, ఆత్మగౌరవానికి మరియు అణచివేత నుండి విముక్తికి మార్గమని స్పష్టంగా చర్చించింది.

సామాజిక విముక్తి, ఆత్మగౌరవం:

అణగారిన వర్గానికి చెందిన సాంబయ్య తండ్రి చిలుకయ్య, తన కుమారుడు చదువుకుంటేనే తమ బతుకులు మారుతాయని బలంగా నమ్ముతాడు. తనలాగా తన కొడుకు కూడా దొరల దగ్గర బానిసగా, వెట్టి చాకిరీ చేస్తూ బతకకూడదని, చదువు ద్వారానే గౌరవప్రదమైన జీవితం లభిస్తుందని ఆశిస్తాడు. **"చదువుకున్న పోరగాండ్లు తెలివైనోళ్లు అవుతారు"**(కాలువ మల్లయ్య నవలలు, పుట:139)అని నమ్మడం ద్వారా విద్యను ఒక చైతన్య సాధనంగా నవలాకారుడు చిత్రించడం ఇక్కడి ప్రధానాంశం.

కుల వివక్షపై పోరాటం:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విద్య అనేది ఒకప్పుడు కేవలం అగ్రవర్ణాలకే పరిమితమైన హక్కుగా ఉండేది. దొర ఇంట్లో నడిచే బడిలో సాంబయ్య వంటి వారు చదువుకోవడానికి దొర అభ్యంతరం తెలపడం మనం చూడవచ్చు. **"మాదిగోళ్లు చదువుకుంటే అందరి నీ ముట్టుకుంటారు"** (కాలువ మల్లయ్య నవలలు, పుట:127)అనే వివక్షను ఎదిరించి సాంబయ్య విద్యను అభ్యసించడం, విద్య ద్వారా సామాజిక సమానత్వం సాధ్యమని నిరూపించడం ఈ నవలలో చిత్రించ అత్యంత ముఖ్యమైన అంశంగా చెప్పుకోవచ్చు.

మూఢనమ్మకాలు, సామాజిక సంస్కరణ:

మల్లేశం వంటి ఉపాధ్యాయుల ద్వారా సాంబయ్యకు రాజా రామ్మోహన్ రాయ్, వీరేశలింగం, గురజాడ వంటి సంస్కర్తల గురించి తెలియజెప్పి, వారు చేసిన విద్యా వ్యాప్తిని ఆదర్శంగా చిత్రించారు రచయిత. విద్య అనేది మూఢనమ్మకాలను పారద్రోలి, హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ఉపయోగపడాలని ఈ నవలలో బోధించారు. చదువుకున్న వ్యక్తి సమాజంలోని కుల భేదాలను, బాల్య వివాహాలను ప్రశ్నించేలా ఉండాలని నొక్కి చెప్పబడింది. సమాజంలో పాతుకుపోయిన ఈ మూఢనమ్మకాలను నిరసించి, జ్ఞానంవైపు ప్రతిఒక్కరూ నడవాలనే హితబోధ చేయడం ఈ నవలలో చెప్పుకోదగ్గ విశేషం.

సామాజిక చైతన్యం, విప్లవ భావాలు:

ఈ నవలలో సామాజిక చైతన్యం పెంపెందించడమే కాకుండా, విప్లవ భావాలు అందిపుచ్చుకోవాలనే సూచన చేశారు రచయిత. ఈ అంశాలు సాంబయ్య పాత్రలో చిత్రించారు. ఉన్నత చదువుల కోసం పట్టణానికి సాంబయ్య వెళ్ళినప్పుడు, అక్కడ సాహిత్యం, రాజకీయ ఉద్యమాలతో పరిచయం ఏర్పడుతుంది. ముఖ్యంగా శ్రీశ్రీ గారి 'మహాప్రస్థానం' వంటి రచనలు చదివినప్పుడు గొప్ప సామాజిక చైతన్యం కలుగుతుంది. విద్య అనేది కేవలం ఒక వ్యక్తిగత ఎదుగుదలకు మాత్రమే కాకుండా, సమాజంలోని దోపిడీని గుర్తించి, దానికి వ్యతిరేకంగా పోరాడే ఆలోచనను ఇస్తుందని నవలలో వివరించారు రచయిత.

అంకితభావం, క్రమశిక్షణ:

ఈ నవలలో ఉపాధ్యాయుని పాత్ర ఆదర్శవంతంగా, చైతన్యం కలిగించే పాత్రగా చిత్రించారు రచయిత. సాంబయ్య స్వయంగా ఉపాధ్యాయుడిగా మారినప్పుడు, విద్యార్థులను భావి భారత పౌరులుగా ఎలా తీర్చిదిద్దాలో గ్రహిస్తాడు. విద్య అనేది విద్యార్థిలో అంకితభావాన్ని, క్రమశిక్షణను, దేశభక్తిని కలిగించాలని, వారు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని నవలలో చర్చించింది, యువతను ఆ దిశగా మార్పు చేయడం గమనించవచ్చు.

ప్రశ్నించే తత్వం:

విద్య అంటే కేవలం పుస్తకాల్లోని సమాచారాన్ని వల్లె వేయడం కాదు, అది సమాజాన్ని, అన్యాయాన్ని ప్రశ్నించే జ్ఞానమని సాంబయ్య గ్రహిస్తాడు. తన సోదరి సమస్యలు కానీ, సమాజంలోని ఆర్థిక అసమానతలు కానీ పరిష్కరించబడాలంటే జ్ఞానం అసలైన ఆయుధమని నవల ముగింపులో స్పష్టమవుతుంది. క్లుప్తంగా చెప్పాలంటే, విద్య అనేది బానిసత్వపు సంకెళ్లను తెంచుకోవడానికి, ఆత్మగౌరవంతో బతకడానికి, సమాజంలో సమూల మార్పు తీసుకురావడానికి అత్యంత కీలకమైన సాధనమని ఈ నవల ప్రతిపాదించింది.

ఈ నవలలో దొరల ఆధిపత్యం, కుల వివక్ష విద్యార్థుల చదువుపై ఎటువంటి ప్రభావం చూపిందనేది చెప్పబడింది. దొరల ఆధిపత్యం, కుల వివక్ష విద్యార్థుల చదువుపై, ముఖ్యంగా అణగారిన వర్గాల పిల్లలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. గ్రామంలో పాఠశాలకు ప్రత్యేక భవనం లేకపోవడంతో, అది వెంకట్రావు దొర ఇంటి 'కచ్చేరి' గదిలోనే నడిచేది. దీనివల్ల ఉపాధ్యాయుడు (వెంకటయ్య పంతులు) నిరంతరం దొరపై ఆధారపడాల్సి వచ్చేది అలాగే దొర పట్ల భయభక్తులతో ఉండాల్సి వచ్చేది. దొర కొడుకైన శ్యాంరావు సరిగ్గా చదవకపోయినా, అల్లరి చేసినా అతన్ని గద్దించే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ధైర్యం పంతులకు ఉండేది కాదు. బడిలో కుల వివక్ష స్పష్టంగా కనిపించేది. అట్టడుగు వర్గాలకు చెందిన పిల్లలను (మాదిగ పిల్లలను) అందరితో పాటు సమానంగా కూర్చోనిచ్చేవారు కాదు. వెంకట్రావు దొర బడికి వచ్చినప్పుడు, ఒక మాదిగ కులపు అబ్బాయిని చూసి, మాదిగోళ్లు చదువుకుంటే అందరినీ ముట్టుకుంటారని కోప్పడతాడు.

ఈ నవలలో ఉపాధ్యాయులను కించపరచడాన్ని నిరసించారు రచయిత. ఉపాధ్యాయులు దొరల పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలని ప్రయత్నిస్తే, దొరలు లేదా వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులను అవమానించేవారు. ఒక సందర్భంలో శ్యాంరావును పంతులు దండించినందుకు, దొరసాని వచ్చి పంతుల్ని నోటికొచ్చినట్లు తిట్టి, **"నీ చదువు నా కొడుకు పాత చెప్పుతో సమానం"**(కాలువ మల్లయ్య నవలలు, పుట:129) అని ఈసడించుకుంటుంది. ఇది ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి, విద్యార్థులకు సరైన విద్య అందకుండా చేసేది. అలాగే దొరలు పేద పిల్లలు చదువుకోవడాన్ని ఇష్టపడేవారు కాదు. చదువుకుంటే వీరు తమ పనులు చేయరని, తమను ప్రశ్నిస్తారని భయపడేవారు. అందుకే సాంబయ్య తండ్రి చిలుకయ్యతో దొర మాట్లాడుతూ, **"చదువుకుంటే మీ పోరగాండ్లు నాగలి దున్నుతారా? మీకెందుకు ఈ చదువులు?"**(కాలువ మల్లయ్య నవలలు, పుట:143) అని చదువు పట్ల నిరుత్సాహపరుస్తాడు. దొరల ఆధిపత్యం వల్ల బడిలో భయానక వాతావరణం నెలకొనగా, కుల వివక్ష వల్ల పేద విద్యార్థులు ఆత్మగౌరవాన్ని కోల్పోయి, చదువుకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

అణగారిన వర్గాల వారు విద్యాభ్యాసం చేయడానికి ఎదుర్కొన్న ప్రధాన సవాళ్లు, అడ్డంకులు ఏంటనేది ఈ నవల చర్చించింది. పాఠశాలలో కుల వివక్ష అత్యంత దారుణంగా ఉండేది. అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులను తరగతి గదిలో అందరితో పాటు సమానంగా కూర్చోనిచ్చేవారు కాదు. వెంకట్రావు దొర బడికి వచ్చినప్పుడు, ఒక మాదిగ కులపు అబ్బాయిని వీడికి చదువు చెప్పొద్దని, చివర దూరంగా కూర్చోబెట్టమని ఆదేశించడంలో కులవివక్ష స్పష్టంగా కనబడుతుంది. ప్రాచీనకాలంలో గ్రామంలో విద్యా వ్యవస్థ దొరల గుప్పిట్లో ఉండేది. బడి ప్రత్యేక భవనంలో కాకుండా దొర ఇంటి 'కచ్చేరి' గదిలోనే నడిచేది. ఉపాధ్యాయులు దొరల పట్ల భయభక్తులతో ఉండాల్సి వచ్చేది. దొర కొడుకు చదవకపోయినా, అల్లరి చేసినా అతన్ని శిక్షించే ధైర్యం పంతులకు ఉండేది కాదు. దొర కొడుకైన శ్యాంరావును పంతులు దండించినందుకు, దొరసాని వచ్చి పంతుల్ని "నీ చదువు నా కొడుకు పాత చెప్పుతో సమానం" అని కించపరుస్తుంది. ఇది ఉపాధ్యాయుల గౌరవాన్ని తగ్గించి, విద్యాబోధనపై ప్రభావం చూపింది.

విద్యా వ్యతిరేక ధోరణి:

పేదలు, అణగారిన వర్గాల వారు చదువుకోవడాన్ని దొరలు తీవ్రంగా వ్యతిరేకించేవారు. చదువుకుంటే వీరు తమ పనులు చేయరని, తమను ప్రశ్నిస్తారని వారు భయపడేవారు. సాంబయ్య తండ్రి చిలుకయ్యతో దొర మాట్లాడుతూ, **"చదువుకుంటే మీ పోరగాండ్లు నాగలి దున్నుతారా? మీకెందుకు ఈ చదువులు?"**(కాలువ మల్లయ్య నవలలు, పుట:143) అని నిరుత్సాహపరుస్తాడు. చదువుకున్న వారు గ్రామంలో ఉంటే తమ పెత్తనానికి గండమని దొరలు భావించేవారు.

ఆర్థిక ఇబ్బందులు, బాల కార్మిక వ్యవస్థ:

ప్రాచీన కాలంలో పేదరికం విద్యకు పెద్ద అడ్డంకిగా ఉండేది. తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపడం కంటే పనులకు పంపి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాలని ఆశించేవారు. పిల్లలు వ్యవసాయ పనులకు, పశువుల కాపరులుగా వెళ్లాల్సి వచ్చేది. పై చదువుల కోసం పట్టణాలకు వెళ్లాలంటే అయ్యే ఖర్చులను భరించడం సామాన్య కుటుంబాలకు చాలా కష్టంగా ఉండేది. ఈ నవలలో సాంబయ్య కాలేజీ ఫీజు కోసం అతని తండ్రి అప్పులు చేయాల్సి వస్తుంది. అలాంటప్పుడే చదువు భారమవడం, దాంతో చదువు దూరమవడంతో బాలకార్మికులుగా అవతారమెత్తడం కనిపిస్తుంది. గ్రామాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఆహారం కోసం పోరాడటమే ప్రధాన లక్ష్యం కావడంతో విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేయాల్సి వచ్చేది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఈ నవలలో సాంబయ్య విద్యాభ్యాసం కేవలం అక్షరజ్ఞానానికే పరిమితం కాకుండా, శ్రీశ్రీ కవిత్వం ద్వారా ఒక గొప్ప సామాజిక పరివర్తనకు లోనవుతుంది. సాంబయ్య మొదటిసారి శ్రీశ్రీ రాసిన 'మహాప్రస్థానం' పుస్తకాన్ని చదివినప్పుడు అతని ఒళ్లు పులకించిపోతుంది. ఆ కవిత్వం అతనిలో ఒక తెలియని అలజడిని, ఉద్వేగాన్ని కలిగించింది. సమాజంలోని పతితులు, భ్రష్టులు మరియు బాధాసర్పదష్టుల గురించి శ్రీశ్రీ రాసిన మాటలు అతని హృదయానికి హత్తుకుంటాయి. అప్పటివరకు చదువును కేవలం ఉద్యోగం కోసం లేదా జ్ఞానం కోసం మాత్రమే చూసిన సాంబయ్య, శ్రీశ్రీ కవిత్వం చదివాక సమాజంలోని అసమానతలను, దోపిడీని ప్రశ్నించడం ప్రారంభిస్తాడు. శ్రామికుల రక్తం, చెమట చుక్కల విలువని ఆ కవిత్వం ద్వారా అతను గుర్తిస్తాడు. సమాజంలో మార్పు రావాలంటే కేవలం సంస్కరణలు సరిపోవని, ఒక విప్లవాత్మకమైన ఆలోచనా దృక్పథం అవసరమని అతను గ్రహిస్తాడు. అంతకుముందు సంప్రదాయ సాహిత్యాన్ని చదివిన సాంబయ్యకు, శ్రీశ్రీ కవిత్వం ఆధునిక సాహిత్యంపై మక్కువను కలిగించింది. సమాజంలోని సామాన్యుల సమస్యలను ప్రతిబింబించే సాహిత్యమే నిజమైన సాహిత్యమని అతను నమ్మాడు.

ముగింపు:

ఈ నవల కింది తరగతులు చదువుకోవడంలో ఎదుర్కొన్న సమస్యలను చిత్రిస్తూనే, విద్య ఆవశ్యకతను తెలిపి, వారు చదువుకోవడానికి కావలసిన పరిస్థితులను చర్చించింది. అలాగే అణగారిన వర్గాల పిల్లలు కూడా ఇంగ్లీష్ నేర్చుకొని డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని, తద్వారా ప్రపంచంతో పోటీ పడాలని ఆశావహ దృక్పథాన్ని తెలియజేశాడు. సాంబయ్య 'స్వయం పరిపాలన దినోత్సవం' వంటి సందర్భాల్లో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు, పాఠశాలను అత్యంత క్రమశిక్షణతో మరియు అంకితభావంతో నిర్వహించే విధానాన్ని చిత్రించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచేలా వ్యవహరించారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటూ, వారిలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను తీసుకురావాల్సి బాధ్యత ఉపాధ్యాయులకుందని ఈ నవలలో ముక్తకంఠంతో చెప్పబడింది. ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శిగా ఉండాలని అతను నిరూపించారు. సాంబయ్య ఉపాధ్యాయుడిగా స్థిరపడటం వల్ల గ్రామంలోని పేద ప్రజల్లో గొప్ప ఆశ చిగురించింది. ఒక సామాన్య దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి విద్యావంతుడై, ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సమాజంలో పాత సామాజిక కట్టుబాట్లు సడలడానికి కారణమైందని ఈ నవల నిరూపించింది. సాంబయ్య పాత్ర ద్వారా తన పిల్లలకు కూడా ఉన్నత ఆశయాలను నూరిపోస్తూ, విద్యే నిజమైన ఆస్తి అని చాటిచెప్పడాన్ని నేటి దిగువ తరగతివారు తమ పిల్లల విద్య విషయంలో స్ఫూర్తిగా తీసుకోడానికి అవకాశం ఉంది. చివరిగా వృత్తి ద్వారా జ్ఞానాన్ని ఆయుధంగా మలిచి, మూఢనమ్మకాలను పారద్రోలుతూ, అణగారిన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని మరియు సమాజంలో సమానత్వ భావనను పెంపొందించడంలో సాంబయ్య లాంటి వ్యక్తులు అవసరమని ఈ నవల ద్వారా సూచన చేయడం గమనించవచ్చు.

ఆధార గ్రంథాలు:

1.అయిలయ్య, డా॥ బన్న, కాలువల మల్లయ్య కథలు– తెలంగాణా జనజీవితం, నాని ప్రరుచరణలు, వరంగల్.
2.మల్లమ, డా॥కాలువ, కాలువ మల్లయ్య నవలలు, తెలుగగు వచనం ప్రచురణలు, కరీంనగర్, 2001.
3.మల్లయ్య, డా॥ కాలువ, 'నేలతల్లి' శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్ ప్రచురణ, బాల్‌లింగంపల్లి, హైదరాబాద్.
4.వెంకట సుబ్బయ్య, వల్లంపాటి, నవలా శిల్పం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, 1989.
5.శ్రీరామమూర్తి కోడూరి, తెలుగు నవలా సాహిత్యంలో మనోవిశ్లేషణ, కిరణ్‌కిషోర్ పబ్లికేషన్స్, విజయనగరం.
6.సిమ్మన్న, ఆచార్య వెలమల, సాహిత్య విమర్శ సిద్ధాంతాలు–సూత్రాలు, దళితసాహిత్య పీఠం, విశాఖపట్నం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జానపద సాహిత్యం - తరతరాల జ్ఞానం

డా. అనిత మార్గరేట్ నేలటూరి
తెలుగు శాఖాధ్యక్షులు
ఎస్.ఆర్.ఆర్. & సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వ), విజయవాడ

Abstract
తెలుగు సాహిత్యం కన్నా తెలుగు వారి జానపద విజ్ఞానం ఎంతో ప్రాచీనమైనది. జానపద విజ్ఞానంలో భాగంగా జానపద సాహిత్యం ఎన్నో శాఖలుగా విస్తరించి ఉంది. ఆదిమ కాలం నుండి నేటి వరకు ఈ జానపద విజ్ఞానం మార్పు చెందుతూ తరతరాలుగా సాంప్రదాయకంగా విస్తరిస్తూ వస్తున్నది. ఆ జానపద విజ్ఞానంలో భాగమైన జానపద సాహిత్యం యొక్క వ్యాప్తి అనేది గేయాలుగా, కథా గేయాలుగా, జానపద ప్రదర్శన కళలుగా, పండుగలు, జాతరలు, కుల విజ్ఞానం, సామెతలు, జాతీయాలు, నానుడులుగా జన సామాన్యంలోని మాటల్లో దాగి పోయినవి. వాటిని గ్రంథస్తం చేసిన కొందరు పరిశోధకులు, వారు కృషిని సూక్ష్మప్రాయంగా తెలుపుతూ, తరతరాల నుండి నేటికి జానపదుల జ్ఞానం ఎంత చక్కగా భవిష్యత్ తరాలకు అందించారో, వారు ఆ జ్ఞానాన్ని ఎలా భద్రపరుచుకున్నారో మొదలైన అంశాలు ఈ పత్రంలో వివరించటం జరిగింది.

కీలకపదాలు:
జానపద విజ్ఞానం పరిచయం, జాసపద సాహిత్యం, కథాగేయాలు, జానపద కథలు, గేయాలు, పురాగాథలు, పాటలు, కళలు, ప్రదర్శన యోగ్యమైన కళలు, జాతరలు, పండుగలు.ముగింపు.

ప్రవేశిక:

జానపద సాహిత్యాన్ని చాలా కాలం వరకు పండితులు పట్టించుకోలేదని, అది అనాదృత వాఙ్మయంగా తెలిపేవారు. జానపదంపై మానవీయ శాస్త్రాలలో పరిశోధనలు ఆరంభం అయినతర్వాత ఇదే నిజమైన ప్రజా వాఙ్మయంగా అంగీకరించవలసి వచ్చింది. జానపద సాహిత్యం ప్రజల నోళ్ళలో సజీవంగా నేటికీ నిలచే ఉంది. ఆ సాహిత్యం పట్ల ఉన్నటువంటి చిన్నచూపును మన తెలుగు జానపద పరిశోధకులు చేసిన పరిశోధనల కారణంగా ఎంతో గౌరవం ఈ జానపద సాహిత్యానికి రావటం జరిగింది.

జానపద పరిశోధకులు జానపద విజ్ఞానాన్ని అయిదు రకాలుగా వర్గీకరించారు. అందులో మొదటిది జానపద సాహిత్యం, జానపద భాష, జానపద కళలు, జానపద వస్తు సంస్కృతి, జానపద సాంఘికాచాలు మొదలయినవి.

జానపద సాహిత్యం:

జానపద సాహిత్యంలో గేయాలు, కథాగేయాలు, కథలు, నాటకాలు, పురాగాథలు, సామెతలు ఉంటాయి. ఈ జానపద సాహిత్యం దాదాపు అజ్ఞాన కర్తృత్వమే. చాలా ప్రాచీనమైన ఈ జానపద సాహిత్యం కొన్ని విశేషాలు ఉన్నాయి. ఇది పుస్తకాలలో కాకుండా నోటి మాటల ద్వారా ప్రజల నుండి ప్రజలకు ప్రసారమయ్యే మౌఖిక సంప్రదాయాన్ని కలిగిఉంది. గ్రామీణులైన జానపద ప్రజల జీవితాలు, వారి విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలు, కష్టసుఖాలు అన్ని కలగలిపి ఒక నిర్దిష్టతను కలిగి ఉంటుంది. ఈ జానపద సాహిత్యం ఒక రచయితది కాకుండా సమూహంగా ఉన్న ప్రజలకు చెందుతుంది. వారి భాష అతి సరళంగా,సహజమైన ప్రాంతీయ భాషలో అచ్చ మాండలిక భాషను కలిగి ఉంటుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రదర్శన జానపద కళలు:

ఈ జానపద కళలు ఎప్పుడు పుట్టాయో ఎవరు పుట్టించారో తెలియవు. ఆహార సేకరణకు,సంపాదనకు సామూహికంగా కలిసి వెళ్ళిన జానపదులలో కలిగిన ఆనందం, భయాలు నుండి వారిని వారు కాపాడుకోవటం కోసమే అరుపులు, కేకలు వేస్తూ, చిందులు తొక్కేవారు. అలా నృత్యం పుట్టడం, తద్వారా గేయాలు రావటం జరిగింది. ఆ గుంపులోని వ్యక్తి పాడుతున్న గేయాలకు ఎదో ఒక వస్తువు ద్వారా కొన్ని రకాల ధ్వనులను సృష్టించగా అదే కాలక్రమంలో నృత్తగీతాలు అయినాయి. అదే వాద్యమయింది. అలా వాయించేవారు దానిని ఒక వృత్తిగా స్వీకరించి జానపద భిక్షుక గాయకులు అయ్యారు. వారు వద్ద ఉన్న కళా ప్రదర్శనను జానపదులకు ఊరూరా తిరుగుతుండేవారు. ఈ కళలను ప్రజలు ఎంతో ఇష్టంగా, ఆసక్తితో తిలకించేవారు. తెలుగు వారికి ప్రత్యేకమైన ఎన్నో జానపద కళారూపాలు ఉన్నాయి. అవి అన్ని కూడా ప్రదర్శింపబడేవే. వాటిల్లో కొన్ని నృత్యం పేరుతో, కొన్ని ఆటల పేరుతో, కొన్ని భాగవతం పేరుతో, కొన్ని జంగాల పేరుతో, కొన్ని నాటకం పేరుతో, కొన్ని భజన పేరుతో, కొన్ని మేళం పేరుతో, కొన్ని వేషం పేరుతో పిలుస్తుంటారు.

ఉరుము నృత్యం,కోయనృత్యం, గొరవయ్యలనృత్యం, మామిడినృత్యం, నెమలినృత్యం, తప్పెటగుళ్ళ నృత్యం, వీర నాట్యం, తాషా విన్యాస నృత్యం, కోలాటం నృత్యం, జట్టిజాము నృత్యం, కారవామేళ నృత్యం, అశ్వనృత్యం ధింసా నృత్యం, గూనాడి నృత్యం, పేరిణి నృత్యం, గొండ్లి నృత్యం మొదలైనవి.

ఆటలుగా ఉన్న గంగిరెద్దులాట, దొమ్మరాట, గుర్రాలాట, బుట్టబొమ్మలాటలు, మల్లేలాట, తోలుబొమ్మ లాటలు, కోతాట, ఎలుగుబంటాట, బయలాట, జోగాట, కట్టెబొమ్మలాట, కీలుబొమ్మలాట, మాదిగబోగమాట, కొర్రగేదెలాట, మల్లికాసులాట, మాలమాస్లీడాట, పాములాట మొదలైనవి.

కథలు పేరుతో ఉన్న ప్రదర్శన కళలు పంబలోళ్ళకథ, తంబుర కథ, బుర్రకథ, హరికథలు, రుంజ కథ, ఒగ్గు కథ, జంగాళోళ్ళ కథ, బైకాని వారి కథలు, కిన్నెర కథలు, తందనాన కథలు, శారద కథలు, కంజరి కథలు, చెంచిత కథలు, జమిటిక కథలు ఉన్నాయి.

భాగవతం పేరుతో వీధి భాగవతాలు, తూర్పు భాగవతములు, యానాది భాగవతములు, గంటవ భాగవతములు, జేగంట భాగవతములు, చిందు భాగవతం, మాల భాగవతం, చెంచు భాగవతం, నక్కల భాగవతం, కోటకొండ భాగవతం, గొల్ల భాగవతం. మొదలైనవి.

ఇంకా దాసరులుగా,జంగాలుగా చెప్పబడే కథలు మరికొన్ని ఉన్నాయి. అవి బుక్క దాసరి, భాగవత దాసరి, దండె దాసరి, ఎరుకల దాసరి, గొల్ల దాసరి, మాదిగ దాసరి, గోసంగి దాసరి, గరుడ స్థంభం దాసరి, ఎరుకల దాసరి, వీధి దాసరితో పాటు బుడిగ జంగాలు, నక్క జంగాలు, మాలజంగాలు, గంట జంగాలు, వీధి నాటకం, వెన్నెల నాటకంలు కూడా ఉన్నాయి.

ఈ జానపద కళలు అన్ని కూడా సాహిత్యం ఉన్న కళలు. సాహిత్యం అంటే పూర్వ జ్ఞాన పరంపరగానే వస్తుంది. ఖచ్చితంగా తమకు అంటూ ఒక గురువు ఉంటాడు. ఆ గురువు ఎవరైనా కావచ్చు. తండ్రి కావచ్చు, తన బంధువు కావచ్చు. గుంపు నాయకుడు కావచ్చు. ఊరి పెద్ద కావచ్చు. అలా తరతరాల నుండి తమ కళలను వారే కాపాడుకుంటూ వస్తుంటారు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జానపద కథా గేయాలు:

జానపద సాహిత్యంలో కవిత్వం, వచనం అనే రెండు శాఖలుంటాయి. వాటిల్లో కథారహితం, కథాసహితం అనే రెండు అంతర భాగములు ఉన్నాయి. కథా రహితానికి జానపద గేయం అని, కథా సహితానికి కథాగేయం అని పేర్లు ఉన్నాయి .కథలు లేనివి జానపద గేయాలంటే లాలిపాటలు, రైతు పాటలు, జోలపాటలు, అత్తా కోడళ్ళ పాటలు, మోట పాటలు, కర్షక పాటలు, శ్రామిక గేయాలు, దేవతలకు, పనిపాటలు, పిల్లల కోసం పాడే పాటలు, దేవుళ్ళకు సంబంధించిన భక్తి ప్ర పధాన పాటలు ఉంటాయి. 'చందమామ రావే జాబిల్లి రావే కొండెక్కి రావే కోటి పూలు తేవే' మొదలైన పాటలు అప్పటి కప్పుడు పాడేవి. ముఖ్యంగా స్త్రీల పాటల్లో పెళ్ళి పాటలు ఆణిముత్యాలాంటివి. తాంబూలాల పాటలు, తలంటి స్నానపు పాటలు, అప్పగింతల పాటలు, సమర్త పాటలు, విసురు పాటలు, రాట్నాల పాటలు, రోకటి దంపుల పాటలు, కూనలమ్మ పాటలు, పని పాటలు, బావా మరదళ్ళ పాటలు ఉన్నాయి.

'చూపులే నీ బావగారికి
శుభ మంగళం
చేయిలే నీ బావగారికి
శుభ మంగళం
విందు చేసినారు
వియ్యాల వారింట
విందు మాట చెబితే
వింతగా వుంటుంది.

ఇలా జీవితాలను ప్రతిఫలింపచేసే గేయాలు సాహిత్యంలో ఉన్నత స్థానాన్ని కలిగి ఉన్నాయి.

కథా సహితమైన గేయాలు అంటే కథాగేయాలు అని, వీటినే వీరగాథలు అని పిలుస్తారు. తెలుగులో వీరగాథల కు పెట్టింది పేరు. పల్నాటి వీర చరిత్ర, కాటమరాజు కథ, సర్వాయి పాపడు కథ, బొబ్బిలి కథ, ముగ్గురు మరాటీ కథ, లక్ష్మణ దేవర నవ్వుకథ, కాళింగ మడుగు కథ, కృష్ణుడి చల్దులారగించే కథ, కామమ్మ కథ, లక్ష్మమ్మ కథ, విరాట పర్వం జంగం కథ, పేరంటాడ్ర కథలు మొదలైనవి.

జానపద కథలు–పురాగాథలు: గేయ రూపంలో ఉన్న కథలను గేయ కథలుగా పిలిచినప్పటికీ గద్యరూపంలో, వచన కథ న రూపంలోని వాటిని గద్య కథనాలు అంటారు. ఇవి వచన కథలు. పూర్వం నుండి కాకమ్మ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, గంగమ్మ కథలు, వ్యవహారంలో ఉన్నప్పటికి గద్య కథనాలు అయ్యాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే తె లుగు జానపద పరిశోధకులు వీటిని పురాణం, ఐతిహ్యం, కథ అని పిలవటం ఆరంభించారు. వీటిల్లో కల్పనాశక్తి, కుత హలం, వివిధ రసాల సమ్మేళనం కనిపిస్తాయి. తెలుగు వారికి అద్భుతమైన, అపూర్వమైన జానపద పురాగాథలు ఉన్నా యని డా.రావి ప్రేమలత గారు తెలిపారు. తెలుగు నేలలో ప్రతి ప్రాంతము ఒక అద్భుత మైన పురాణమైన కథను నింపి కుని ఉన్నది. గ్రామాల పేర్లు కు ఐతిహ్యాలు ఉన్నాయి. వ్యక్తి ని గురించి గానీ, స్థలాన్ని గురించి గానీ, ఎదో ఒక సంఘ టనను గురించి గానీ, దైవ సంబంధితాలు కానీ, ఐతిహ్యాలుగా ఉంటాయి. అవి జానపదుల నమ్మకాలపైనే ఆధారపడి ఉ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ంటుంది. తెలంగాణలో ఎల్లమ్మ కథలు, సమ్మక్కసారక్క కథలు, రాయలసీమలో గంగమ్మ కథలు, కోస్తా ప్రాంతంలో కృష్ణమ్మ కథలు, గోదావరి గాథలు మొదలైనవి. ఇంకా ముసలమ్మ కథ,రెడ్డమ్మ కథలు కూడా ఉన్నాయి. ఈ జానపద కథలు అన్ని అద్భుత కథలు. మానవాతీతమైన శక్తులు మనిషికి లభించటం ద్వారా ఎంతో ఉన్నతిని పొందుతారు. ఈ కథలు ప్రధానంగా పిల్లలను బాగా ఆకర్షిస్తాయి. ఎందుకంటే వారే మన భవిష్యత్‌కు నాయకులు కనుక. వారిలో ధైర్యం, సాహసం, త్యాగం అనే గుణాలు పెంపొందుతాయి.ఈ కథలు మానవుల సంస్కృతికి తోడ్పడే సోపానాలు.

జానపద భాష–సామెతలు: జానపదులు మాట్లాడిన భాష వలన ఆ ప్రాదేశిక భాషల్లో ఉన్నటువంటి భాషా బేధాలు సులభంగా తెలుసుకొనవచ్చు. అసలు భాషలోని పదాల సంపద ఎంత ఉంది అనే విషయం తెలుస్తుంది. జానపదుల భాష అంటే నిజమైన దేశ్యభాష అంటారు. తెలుగు భాష విషయానికి వస్తే 'తెలుగు భాషలోని దేశ్యభాగం జానపద భాషకు ఆయువు పట్టు. తరతరాల నుండి తెలుగు భాషకు జీవనాడిగా ఉండే దేశ్య పదాలు జానపద భాషకు మూల స్తంభాలు అని ఆర్వీయస్.సుందరంగారు తెలిపారు. తెలుగు భాషలోని సామెతలు, జాతీయాలు, నుడికారులు అన్ని అంతర్భాగంగానే ఉన్నాయి. సామెతలు సంస్కృతికి ప్రతిరూపాలు. అనుభవాల నుండి ప్రపంచ జ్ఞానాన్ని పొందిన వారి నుండి అవి ప్రచారంలోకి వస్తాయి. ఉదాహరణకు నన్నయ తన మహాభారతంలో 'గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్' అంటారు. ఇంకా "గొడ్డు వచ్చిన వేళ బిడ్డ వేళ అద్భుతాలు జరుగుతాయంటారు. కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు. మొదలైన సామెతల నిండా ఎన్నో విశేషాలు, తెలుగు వారి ఆచార సంప్రదాయాలు, తిదులు,రాసులు అన్ని మన సంస్కృతి గొప్పతనవు తెలుస్తుంది.

ముగింపు: ఈవిధంగా జానపద సాహిత్యం ఒక విశిష్టతను పొందిఉంది. నిర్దిష్ట ప్రయోజనాలను కలిగి ఉంది. కంటికి, చెవికి మనసుకి ఆనందాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తూ, జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. సామాజిక జీవనానికి ప్రాంతీయ విజ్ఞానానికి జీవనాడిగా నిలుస్తూ తరతరాల సంప్రదాయాలను, జ్ఞానజ్యోతులను నేటికీ జానపద సాహిత్యం అందిస్తూనే ఉంది అనడంలో అతిశయోక్తి లేదు. నిజమైన భారతీయ జ్ఞానపరంపరకు అసలు సిసలు వారసత్వమైన, సాహిత్యం మైన మన తరతరాల తెలుగు వారి జానపద సాహిత్యమే అని చెప్పవచ్చు.

ఆధారగ్రంథాలు

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం – డా॥ఆర్వీయస్.సుందరం
2. తెలుగు వారి జానపద కళారూపాలు – డా॥మిక్కిలినేని రాధాకృష్ణ
3. జానపద గేయ సాహిత్యం – డా॥బిరుదురాజు రామరాజు.
4. తెలుగు జానపద సాహిత్యం – పురాగాథలు – డా.రావి ప్రేమలత.
5. బాల సాహిత్యం – వెలగా వెంకటప్పయ్య.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జానపద సాహిత్యం - మానంది రెడ్డి వీరగాథ

డా. రమేష్ దాసరి
తెలుగు ఉపాధ్యాయుడు,
లొయోలా పబ్లిక్ పాఠశాల, నల్లపాడు,
గుంటూరు – 522005

వ్యాస సంగ్రహం:

మానవ జీవనానికి అనాది పునాది జానపదమే. మానవ జీవన ప్రగతిలో భాగంగా గొప్ప సంస్కృతి ఏర్పడేందుకు కారణమయింది జానపదం. జానపదాలలో నివసించే ప్రజలను మనం జానపదులుగా వ్యవహరిస్తాం. మనిషి తనలోని రకరకాల భావోద్వేగాలను వ్యక్తీకరించడానికి భాషను, వివిధ సంజ్ఞలను ఉపయోగిస్తాడు. దానికి కొంచం రసాత్మకత, శ్రేయస్సు వంటివి జోడించినప్పుడు అది సాహిత్యంగా పరిగణించబడుతుంది. జానపదుల వ్యవహారంలో ఎంతో విలువైన సాహిత్యం నిక్షిప్తమై ఉంది. దానిని నేటి కాలంలో చాలా మంది పరిశోధకులు తమ పరిశోధనల ద్వారా సేకరించి గ్రంధస్తం చేస్తున్నారు. జానపద సాహిత్యంలో ఒక భాగం వారు పాడుకునే పాటలు. వీటిని మనం జానపద గేయాలుగా వ్యవహరిస్తాం. రాయలసీమ ప్రాంతంలో నా పరిశోధనలో భాగంగా సేకరించిన కొన్ని జానపద గేయాలను వివరించడమే ఈ పరిశోధన వ్యాసం ఉద్దేశం.

కీలక పదాలు: జానపద సాహిత్యం, గేయ సాహిత్యం, రాయలసీమ, క్షేత్ర పర్యటన, విశ్లేషణ

పరిచయం:

జ్ఞాన సంపదలకు పుట్టినిల్లు మన భారత దేశం. తరతరాలుగా తన జీవన గతిని, స్థితిని అభివృద్ధి చేసుకుంటూ ప్రపంచంలోని అన్ని నాగరికతల కన్నా ముందంజలో ఉండేలా చేసింది అలనాటి జానపదులు. **"జనపదాల్లో అంటే గ్రామాల్లో నివసించే వాళ్ళు జానపదులు. వారి సాహిత్యంఏ జానపద సాహిత్యం. చదువు సందెలు, అరమరికలు లేని పామర ప్రజల సాహిత్యం జానపద సాహిత్యం"[1](జానపద సాహిత్యం - ఆర్. వి. ఎస్. సుందరం – పుట:1)** జానపదులు ప్రత్యేకమైన జీవన విధానాన్ని అవలంబిస్తూ సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ ఉంటారు. తమకు కలిగే రకరకాల భావోద్వేగాలను తమకు తోచిన రీతిలో పాటల రూపంలోనో, కథల రూపంలోనో, సామెతల రూపంలోనో వ్యక్తీకరిస్తుంటారు. కొన్ని సందారభాలలో వాటికి మరిన్ని వర్ణనలు జోడించడం కూడా చేస్తారు. వాటిలో ఎన్నో సాహిత్య విలువలు దాగి ఉంటాయి. సాహిత్యం అంటే సమాజానికి హితాన్ని చేకూర్చేది అని అర్థం. సమాజమంటే ప్రజల సమూహారం. జానపదుల సాహిత్యం శిష్ట సాహిత్యం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కన్నా భిన్నమైనది. దీనికి కవులు కానీ, లిఖిత రూపం కానీ ఉండదన్నది అందరికీ విదితమే. జానపదులు ఆశువుగా పాడుకునే పాటలు, చెప్పుకునే కథలు తరతరాలకు మౌఖికంగా ప్రసారం అవుతాయి.

జానపద వీరగాథలు:

జానపద సాహిత్యంలో గేయాలకు ప్రత్యేక స్థానమున్నది. వాటిలో కూడా వీరగాథలు ప్రసిద్ధి చెందినవి. వీర గాధలు అటు శిష్ట సాహిత్యంలోనూ మనకు కనిపిస్తాయి. జానపదుల నోట ఇవ విరివిగా కనిపిస్తాయి. వీరగాధలకు రాయలసీమ ప్రసిద్ధి. అక్కడ ప్రఖ్యాతిగాంచిన వీరుల చరిత్రలు ఎన్నో మనకు కనిపిస్తాయి.

మానంది రెడ్డి కథ:

రాయలసీమ ప్రాంతానికి చెందిన గ్రామీణ వీరుడు మానందిరెడ్డి. వీరి పూర్తి పేరు మహానందిరెడ్డి. వ్యవహారంలో మానందిరెడ్డి అయ్యింది. సాధారణంగా చాలా పేర్లు ప్రాంతీయ అస్తిత్వాన్ని చూపెడతాయి. అటువంటి పేర్లలో, శ్రీశైలం, తిరుపతి, వంటి పేర్లు గమనించవచ్చు. ఈ వరసలోనిదే రాయలసీమ ప్రాంతంలో ఉన్న ''మహానంది'' పుణ్యక్షేత్రం పేరు మీద పెట్టుకున్న మహానందిరెడ్డి పేరు. జానపదుల వ్యవహార శైలిలో ఇలాంటి బ్రష్ట రూపాలు సహజంగా కనిపిస్తాయి.

ప్రొద్దుటూరు దగ్గర కొత్తపేటకు చెందిన భూస్వామి రామిరెడ్డి. ఇతడిది వంద ఎద్దుల సేద్యం. జీతగాళ్లతో, వచ్చిపోయే బంధువులతో, దాన్యం గోతాలతో ఇల్లు కళకళలాడుతుండేది. కానీ చాలా కాలం వరకు రామిరెడ్డి దంపతులకు సంతానం కలగలేదు. ఎన్నో వ్రతాలు చేసుకున్నారు. ఎన్నో క్షేత్రాలను దర్శించుకున్నారు. నల్లమల అడవుల్లో మహాశివుడు మహానందీశ్వరుడుగా వెలసిన మహానంది క్షేత్రాన్ని కూడా దర్శించుకున్నారు. కాల మహిమో,స్వామి మహిమో రామిరెడ్డి భార్య గర్భం దాల్చి 1910 - 1915 మధ్య ప్రాంతంలో పండంటి కొడుక్కి జన్మనిచ్చింది. అతడే మానందిరెడ్డి.

"ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తిరుగుబాటు తర్వాత సామాజిక రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తిరుగుబాటు చేసిన పాలెగార్లను అణిచివేసింది. వారికి ఉన్న అధికారాలను, వారి రాజ్యాలను, పూర్తిగా తమ అధీనంలోకి తీసుకున్నది. పాలెగాళ్ళ వ్యవస్థను పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో కొందరిని ఉరితీయగా, మరికొందరిని అండమాస్ దీవులకు బహిష్కరించారు."[2] (జానపద సాహిత్యం – వీరగాథలు – డా. తంగిరాల సుబ్బారావు – పుట:46) కాగా పాలెగాళ్ళలో కొంతమందికి జమీందారీ హోదా ఇవ్వబడింది, వీరికి కేవలం పన్ను వసూలు హక్కులు మాత్రమే ఇవ్వబడ్డాయి.

ఈ ప్రకారం మానందిరెడ్డి వివరాలు గమనిస్తే... ఇతడు 1900 తరువాత జన్మించాడు. తాత తండ్రులు పాలెగాళ్ళు కాదని పాటను బట్టి తెలుస్తుంది. జమీందార్లు కూడా కాదు. సిరి గల భూస్వాములు మాత్రమే.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

మానందిరెడ్డి కాలానికి వస్తే జమిందారి వ్యవస్థ కొనసాగుతున్నది. కానీ ప్రచారంలో ఉన్న పాటను అనుసరించి ఇతడు ఎక్కడ కూడా జమీందారుగా, నాయకుడిగా చెప్పబడలేదు. కానీ జీవన విధానాన్ని అనుసరించి, సంఘంలో గౌరవ మర్యాదలను అనుసరించి, గ్రామాధికారి అయి ఉండవచ్చని వాడుకను బట్టి తెలుస్తున్నది.

మానందిరెడ్డి తర్వాత రామిరెడ్డి దంపతులకు సంతానం కలగలేదు. అందుకే మానందిరెడ్డి ఏకైక కొడుకుగా మిగిలిపోయాడు. ఇతడు గారాబంగానే కాదు , పుట్టి పెరిగిన వాతావరణంలో వ్యవహారాన్ని అలవర్చుకుంటూ నాగరికతతో పెరిగి పెద్దవాడయ్యాడు. కానీ మేన మామతో ఉన్న వైరం వల్ల అకాల మరణం చెందాడు. హత్య గావింపబడ్డాడు. అతనికి అతని మామకు మధ్యన ఉన్న స్పర్ధలు ఏమిటనేది ఇదమిద్ధంగా తెలియలేదు. అక్కడి వారు చెప్పిన విషయాలను బట్టి అతడు మేనమామ కూతురుని కాకుండా ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అతని సంపద మీద ఆశ పడిన అతని మామ అవమాన భారంతో అతని మీద కోపాన్ని, పగను పెంచుకున్నాడు. అదే అతని హత్యకు దారి తీసింది. మానంది రెడ్డి దానకర్ణుడు అని, అన్నార్తులకు నిత్యాన్నదానం చేస్తుండేవాడని అందరూ అభిమానిచే వారని జనశ్రుతి. అతనికి సంబంధించిన వీర గాధ ఇలా ఉంది.

"పచ్చ శత్రీ సేత బట్టి .. కిర్రు సెప్పులేసుకోని
కట్ట మీదా పోతావుంటేరో—
నా కొడకా మానందిరెడ్డీ
నువ్వు కలకటేరనుకొంటిరో—
మల్లు పంచా కట్టుకోని
నల్లకోటు ఏసుకొని
సందు ఏంటా పోతావుంటేరో—
నా కొడకా మానందిరెడ్డీ
రాజా మానంది రెడ్డి
నువ్వు సందమామనుకొంటిరో—

నున్నాంగా తలదువ్వి
నూగాయ జడలేసి
పచ్చి పసుపు కొమ్మా వంటిదిరో
నీ భార్య నీ మాటలనుకొని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

శానా దుఖామాయెనురో
నా కొడకా మానందిరెడ్డీ
అయ్యా మానంది రెడ్డి
నువ్వు పాలేగాడనుకొంటిరో—

తండ్రి సావు నీకు
తనవు తప్పకుండా
నీకు వలేను కొడకా
నేతాలలేనూరో
నా కొడకా మానందిరెడ్డీ
రాజా మానంది రెడ్డి
నువ్వు పాలేగాడనుకొంటిరో—

వచ్చిపోయే దావాలోనా
దానిమ్మా సెట్టు కింద
ఎండకుచ్చే నేలబడితీరో
నా కొడకా మానందీరెడ్డి
ఏటుకే తెగనరికెరో .." **(పాడిన వారు: సుంకర రమణా రెడ్డి, వయస్సు:67, పుట్టంపల్లి, తేదీ: 15- 04 -2021)**

ముగింపు:

జానపద సాహిత్యం కాలానుగుణంగా వస్తున్న మార్పులకు గురవుతుంది. జానపద పాటలు పాడే వాళ్ళు, కథలు చెప్పే వాళ్ళు నేటి కాలంలో కనుమరుగవుతున్నారు. పాశ్చాత్య సాహిత్యం ప్రభావం వల్ల కానీ, ఆధునికత ప్రభావం వల్ల కానీ నేటి తరానికి దాని ఫలాలు అందటం లేదు. తాత నానమ్మల చేత కథలు చెప్పించుకునే తీరుబడి కూడా ఉండటం లేదు. కొద్ది మంది పరిశోధకులు మాత్రం వీటిని సేకరించడం, బద్రపరచడం ముదావహం. మన చరిత్ర, మన సంస్కృతి భవిష్యత్ తరాలకు అందించడం చాలా అవసరం. వీరగాథలు, ఇతర జానపద గేయాలు నిత్యం పెళ్లి పేరంటాలలో మనం చూస్తూనే ఉంటాం. అవి మన సంస్కృతి వైవిధ్యాన్ని, జీవన విధానాన్ని మనకు గుర్తు చేస్తాయి. ప్రస్తుత వ్యాసానికి ఉన్న పరిమితుల దృష్ట్యా ఒక్క గాధతో ముగించాల్సి వచ్చింది. ఈ పాటలో కూడా వ్యవహారంలో ఎన్నో గేయ బేధాలు ఉన్నాయి. వాటన్నింటినీ సేకరించడం తెలుగు వారిగా మన ధర్మం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పాద సూచికలు:

1. జానపద సాహిత్యం - ఆర్. వి. ఎస్. సుందరం – పుట: 1
2. జానపద సాహిత్యం – వీరగాథలు – డా. తంగిరాల సుబ్బారావు – పుట:46
3. పాడిన వారు: సుంకర రమణా రెడ్డి, వయస్సు:67, పుట్టంపల్లి, తేదీ: 15- 04 -2021

ఉపయుక్త గ్రంథ సూచీ:

1. జానపద సాహిత్యం - ఆర్. వి. ఎస్. సుందరం, ప్రచురణ: 1992, యువభారతి, సికింద్రాబాద్
2. జానపద విజ్ఞానాధ్యనం - జి. ఎస్. మోహన్, ప్రచురణ:2002, విశాలాంధ్ర ప్రచురణలు, హైదరాబాద్
3. తెలుగు సాహిత్య చరిత్ర – ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి – ప్రచురణ: 1991, రమణ శ్రీ ప్రచురణలు, విశాఖపట్నం
4. జానపద సంస్కృతిలో ప్రతిబింబించిన తెలుగు సంస్కృతి – డా. మంతెన నరసరాజు, ప్రచురణ: 2014, కె. వి. ఆర్.& కె. వి. ఆర్ కళాశాల ప్రత్యేక సంచిక, గుంటూరు.
5. జానపద సాహిత్యం - వీరగాథలు – డా. తంగిరాల సుబ్బారావు, ప్రచురణ: 1987, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జానపద విజ్ఞానంలో గ్రామ దేవతలు

డా. బి సరస్వతి

తెలుగు అధ్యాపకురాలు,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి.

వేళ్లూనుకోక పూర్వం కుటుంబంలో తల్లే ప్రధాన పాత్ర పోషించేది. కుటుంబ బాధ్యతలన్నీ ఆమె మోసేది. వ్యవసాయం, పిల్లల పెంపకం, జీవన మనుగడ కావాల్సినవన్నీ చూసుకొనేది. వేద కాలనికి పూర్వం అంటే ముఖ్యంగా ఆర్యుల రాకకు పూర్వం మన దక్షిణ భారతదేశంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉండేదని చారిత్రక ఆధారాలున్నాయి. అదే విధంగా హైందవ సంస్కృతి ప్రకారం సృష్టికి మూలం త్రిమూర్తులు లేదా బ్రహ్మ అనే భావన కన్నా ముందు ఆదిశక్తే ఈ చరాచర జగత్తును సృష్టించిందని నమ్మేవాళ్లు. ఆ క్రమం లోనే ప్రజలను, ప్రకృతిని రక్షించే దేవతగా స్త్రీ స్వరూపాన్ని ఆరాధించే వాళ్లు. శిష్టసంస్కృతి కన్నా పూర్వం స్త్రీని శక్తిగా భావించి పూజించే వాళ్లు. ఆ నేపథ్యం నుంచే దక్షిణ భారతదేశంలో గ్రామదేవతలు వెలిశారని చెప్పొచ్చు.

వైజ్ఞానికంగా అభివృద్ధి చెందని కాలంలో ప్రజలకు వచ్చే క్షయ, కలరా, మసూచి, దద్దు, బొబ్బలు వంటి వ్యాధులను గ్రామదేవతలు నయం చేస్తారని నమ్మే వాళ్లు. అలాగే గ్రామల రక్షణ, పశువులు, వ్యవసాయానికి చెందిన పంటపొలాలు, ధాన్యం... అన్నింటిని రక్షించ దానికి ఒక దేవతను సృష్టించుకోవడాన్ని మనం చారిత్రక ఆధారాల వల్ల అర్థం చేసుకోవచ్చు, శిష్టదేవతలకు, గ్రాము దేవతలకు చాలా భేదం ఉంది. విగ్రహాలు, పూజా విధానం, ఆలయ నిర్మాణం, చరిత్ర... అన్నింటిలో ఈ తేడా గమనించవచ్చు. గ్రామదేవతల విగ్రహాలు రాతితో చేయబడి ఉంటాయి. పూజావిధానంలో వేపాకులు, నిమ్మకాయలు, పసుపుకుంకం, కోళ్లు, మేకల బలి ఉంటాయి. ప్రత్యేకంగా దళిత బహుజనులే ఈ గ్రామ దేవతలకు పూజారులుగా ఉంటారు. ఆలయ నిర్మాణం కూడా తూర్పు వాకిలితో, సూర్యకిరణాలు విగ్రహం మీద పడేవిధంగా నాలుగు గోడల మధ్య చిన్నగా కనిపిస్తుంది. ఎక్కువభాగం ఈ గ్రామదేవతలకం పురాణాలతో సంబంధం లేని స్థల చరిత్రలు లేదా గ్రామదేవతల పుట్టుకకు చెందిన కథలు స్థానికంగా వ్యాప్తిలో ఉంటాయి. ఇవి అక్కడ ప్రజల అస్తిత్వాన్ని, నేపథ్యాన్ని, జీవన విధానాన్ని తెలియజేస్తాయి.

ప్రతి గ్రామదేవత అక్కడి ప్రజల బౌగోళిక, వారసత్వ, జానపద విధానానికి ప్రతీకగా నిలుస్తుంది. జానపద సంస్కృతిలో భాగాలైన గ్రామదేవతలు అనేక చోట్ల అనేక పేర్లతో పిలువబడు తున్నారు. అంకమ్మ, పోలేరమ్మ, జాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ.. ఏ పేరుతో ఉన్నా గ్రామ దేవతల పుట్టుక గురించి, వారి చరిత్ర గురించి కొన్ని సామ్యాలతో కూడిన కథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రతి కథ అక్కడి ప్రజల జీవన విధానం,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆచార సంప్ర దాయాలు, జానపద సంస్కృతితో ముడిపడి ఉంది. అందుకే గ్రామదేవతలు జానపదుల సొత్తు. వారి నమ్మ కాలకు ఉదాహరణ. తెలుగు రాష్ట్రాలలో మనకు కనిపించే అనేక మంది గ్రామదేవతల గురించి పరిశోధకులు అధ్య యనం చేశారు. ఇంకా చేయాల్సిన దేవతలు ఎందరో ఉన్నారు. ప్రస్తుతం అంతగా వెలుగులోకి రాని ఈతముక్క లమ్మ గ్రామదేవత గురించి మాట్లాడుకుందాం.

ఒకవైపు ప్రపంచీకరణతో అమల్లోకి వచ్చిన నూతన ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల స్థానిక చరిత్రలకు, సంస్కృతులకు, ప్రాంతాలకు, వృత్తులకు, భాషలకు, కుటీర పరిశ్రమలకు పెద్ద ఎత్తున ముప్పు వాటిల్లింది. ఈ క్రమంలోనే అస్తిత్వ ఉద్యమాలు తలెత్తుతున్నాయి. ప్రపంచీరణకు ప్రభుత్వాలు ద్వారాలు తెరచి వాణిజ్య పరమైన ఒప్పందాలను కుదుర్చు కొంటున్నాయి.కానీ వాటివల్ల స్థానికంగా జరుగుతున్ననష్టాన్ని మాత్రం పట్టించుకోవటం లేదు. ఇప్పటికే వ్యవసాయం, కులవృత్తులు, కుటీరపరిశ్రమలు, వల్లెలు నాశనం అయి సామాన్య ప్రజలు రోడ్డున పడుతున్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్కృతులతో నిండిన చరిత్రలను అంటే జానపద విజ్ఞానాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని గుర్తిం చాయి చాలా పరిశోధనా సంస్థలు. జానపదాంశాలలోని అనేక విశేషాలను తర్వాతి తరాలకు అందించాల్సిన అవసరాన్ని మనముందుకు తెచ్చాయి. గతాన్ని మర్చిపోతే భవిష్యత్తు ఉండదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రపంచీకరణ నేపథ్యంలో స్థానిక పాటలు, మౌఖిక వాఙ్మయం, కథలు, నమ్మకాలు, సంప్రదాయులు, ఆటలు, ఆచారాలు, గ్రామదేవతల గురించిన అంశాలను సేకరించి, భద్రపరచి ఆ వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించాలి. ఆ నేపథ్యం నుంచే ఈతముక్కల గ్రామదేవత గురించిన విశేషాలను అవగతం చేసుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల గ్రామ దేవతగా వెలసింది. ఈతముక్కలమ్మ, ఈతముక్కలకు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో అడవిప్రాంతంలో కనిపిస్తుంది ఈ దేవత గుడి. ఒకప్పుడు అడవి ప్రాంతమైనా ప్రస్తుతం చుట్టూ పంటపొలాలున్నాయి. ఆకుతోటలతో నిండిన రాజుపాలెం గ్రామ పొలిమేరల్లో ఈ దేవత ఉంది. ఈ గుడి పక్కనే పోతురాజు విగ్రహం, గంగమ్మ దేవాలయం, జాలమ్మతల్లి చెట్టుగా చెప్పుకునే వేపచెట్టు ఉన్నాయి. ఆ చెట్టు ఆకులు మిగిలిన వేపచెట్లంత చేదుగా ఉండవని స్థానికులు చెప్తారు. ఈ గుడి నుంచి రాజుపాలెం ఉన్న బంగాళాఖాతం ఒక్క కిలోమీటరు మాత్రమే. అలాగే ఈ చుట్టుపక్కల జ్వాలాముఖి పేరుతో మరో గ్రామదేవత ఉంది. ఈ గుడి దగ్గర్లోనే అడవి రామలింగస్వామి గుడి ఉంది. ఇంకా శిష్టఆచారాలకు నెలవైన రాములవారి గుళ్లు, ఆంజనే శ్వామి గుడి,శివాలయాలు చుట్టుపక్కల గ్రామాల్లో కనిపిస్తున్నాయి. ఈతముక్కలమ్మ వెలసే నాటికి రాజుపాలెమనే గ్రామం లేదట. అయితే వెంకటగిరి రాజులు తరచూ ఈ ప్రాంతం మీద నుంచి వెళ్తూ ఈ గుడి సమీపంలో విడిది

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చేయడంలో అక్కడ రానురాను ఒక ఊరు ఏర్పడింది. రాజులు విడిది చేశారు కాబట్టి దాని పేరు రాజుపాలెంగా వచ్చిందని స్థానికులు చెప్పు న్నారు. ప్రస్తుతం ఈ గుడి రాజుపాలెంలో ఉంది. పూర్తిగా సముద్ర తీరప్రాంతమైన ఈతముక్కలలో పల్లెకారులు, చాకలి, మంగలి, పద్మశాలి, మాల మాదిగ, రెడ్లు, బలిజె, గవండ్ల, యానాది, ఎరుకల వంటి పలు దళిత బహుజన కులాలకు చెందినవాళ్లున్నారు. వాళ్లే ఈ గుడిలోని ఈతముక్కలమ్మను అరాధిస్తున్నారు. ఈ గ్రామదేవత పుట్టుకకు సంబంధించిన ఒక కథ ప్రచారంలో ఉంది. ఇది పూర్తిగా స్థానిక కథ. జానపదలు కథ. వాళ్లు మౌఖికంగా అందిస్తున్నా కథ. ఈ కథ మిగిలిన గ్రామదేవతల చరిత్రలతో పోల్చి చూసినప్పుడు పెద్దగా మార్పులేవీ కనిపించడంలేదు. అందుకే ఇదో కల్పిత కథ అని చెప్పకపోయిన అక్కడి స్థానికుల నమ్మకంగా ప్రచారంలో ఉన్నదని మాత్రం చెప్పాలి.

ముందే చెప్పుకున్నట్లు స్థానికంగా ప్రజలు ధన, ధాన్య, ప్రాణ రక్షణకోసం గ్రామదేవతలను కొలవటం జాన పదుల్లో కనిపించే సాధారణ లక్షణం. ఈ గ్రామదేవత చరిత్ర గురించి అక్కడ అర్చకులు మడనూరు మల్లయ్య చెప్తారు. సుమారు 400 ఏళ్ల పూర్వం ఈతముక్కల గ్రామం పూర్తిగా పశువులతో నిండి ఉండేది. అనేక రైతు కుటుం బాలుండేవి. నల్లపరెడ్డి వాళ్లు జమిందారులుగా చెలామణి అయ్యేవాళ్లు. వారికి అపారమైన గోసంపద ఉండేది. వాటిని పాలెగాళ్లు కాసేవాళ్లు, పాలెగాళ్లు తోలకెళ్లిన ఒక గోవు రోజు ప్రస్తుతం గుడి ఉన్న పుట్ట దగ్గరకొచ్చి నిల బడేది. తీరా ఇంటికి వెళ్లాక దూడకు కూడా ఇవ్వడానికి దాని దగ్గర పాలు ఉండేవి కావు. కూలీలు పిండబోతే పొదుగులో పాలకు బదులు రక్తం వచ్చేది. దాంతో నల్లపరెడ్డి పాలెగాళ్లను తిట్టేవాడు. అలా మూడురోజులు అలాగే జరగడంతో ఆ ఆవుతో ఉన్న పాళెగాడు గొడ్డలి తీసుకొని ఆ ఆవును వెంబడించాడు. ఆ ఆవు పుట్టదగ్గర నిలబడి ఉండటం, పాలు పుట్టలోకి ధారగా పోవటం గమనించిన పాలెగాడు గొడ్డలితో పుట్టను నరికాడు. అప్పుడు లోపల నుంచి చిన్న పసిపాప గాయపడిన చెంపతో బయటకు వచ్చింది. 'ఎవరు?' అని కోపంతో అరుస్తూ అయిదుగురు పాలెగాళ్లను నరికి వారి తలలను కాళ్లకింద నొక్కిపట్టు కుందట. ఇప్పటికీ ఆ దేవతా విగ్రహం కాళ్లకింద ఐదుగురి గుర్తులుగా చిన్న రాళ్లు ఉన్నాయి. అలాగేఆవిగ్రహం చెంపమీద గాయంగుర్తులూ కనిపిస్తాయి.ఆదేవత ఆగ్రహంతో ఊగిపో తుండడంతో ఆ విషయాన్నంతా అక్కడ ఆవులు మేపుకొంటున్న మరికొందరు నల్లప రెడ్డికి విషయాన్ని చెప్పారు. దాంతో నల్లపరెడ్డి అక్కడకు వెళ్లి పాపను క్షమాపన కోరాడు. పాప శాంతించి నల్లపరెడ్డితో 'కోడికూత, రోకలి పోటు వినిపించని చోట తనకు గుడి కట్టమని, ఊరికి దూరంగా అడవిలో తను వెలుస్తానని' చెప్పింది. ఆమె కోరిక ప్రకారం నల్లపరెడ్డి ఈతముక్కల గ్రామం పొలిమేరలో, ఆ పుట్టదగ్గరే గుడి కట్టించాడు. ఆ రోజు నుంచి ఆ దేవత గ్రామాన్ని రక్షిస్తూ ఉందని అక్కడి ప్రజలు నమ్ముతున్నారు. పైగా ఆటలమ్మ లాంటి వ్యాధులు సోకినప్పుడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

కులాల వారీగా ఆమెకు సద్దులు పెడ్తారు. రెండేళ్లకోసారి లేదా మూడేళ్లకోసారి తిరునాళ్లు చేస్తారు. మాల, మాదిగ, చాకలి, మంగలి, రెడ్లు అనే కులాల భేదాలు లేకుండా అందరూ కలిసి ఆచారం ప్రకారం ఆ దేవతను ఆరాధిస్తారు. కోళ్లు, మేకలు గుడి దగ్గరకు తీసుకెళ్లి అమ్మవారికి బలిచ్చి, వాటిని అక్కడే వండుకొని తినేసి రాత్రిళ్లు ఇంటికి తిరిగివస్తారు. ఒకప్పుడు పాలి ఆచారం కూడా ఈ గ్రామంలో ఉండేదని పెద్దలు చెప్తున్నారు. అమ్మవారు ఒంట్లోకి రావటం కూడా జరిగే దట. రెండు లేదా మూడు రోజులు తిరునాళ్లు జరిగేవి. ఒక్కోరోజు ఒక్కో విధంగా అమ్మవారిని అలంకరించి పూజించేవాళ్లు. సద్దులుగా వేపాకుతో కప్పిన పెరుగన్నాన్ని నైవేద్యంగా పెట్టేవాళ్లు, కావిళ్లతో అమ్మవారి దగ్గరకు మోసుకువెళ్లే వాళ్లు. అలాగే ఆ ఊరిలో కొత్తగా పెళ్లైన జంటలు తప్పని సరిగా ఈతముక్కలమ్మ గుడికి వెళ్లి పూజ చేయడం ఆనవాయితీగా మారింది.

అదే విధంగా ఈతముక్కులలోనే జాలమ్మతల్లి అనే గ్రామదేవత ఉంది. ఆమెకు సంబంధించిన స్థానిక చరిత్రకూడా కనిపిస్తుంది. అయితే ఇది చరిత్రతో ముడి వడి ఉంది. జమిందారులు పరిపాలించే కాలంలో ఒంగోలును పాలించే వారికి, అద్దంకిని పాలించే వారికి మధ్య తరచూ గొడవలు వస్తూ ఉండేవి. దాంతో అద్దంకికి చెందిన జమిందారు తన బాధను అక్కడున్న మంత్రితో చెప్పుకోగా ఆయన, తనకు పరిచయం ఉన్న ఒక యోగీశ్వరుని సాయంతో ఒక శక్తిని పుట్టించి, ఆ శక్తి సాయంతో ఒంగోలు ప్రభువును నాశనం చేయాలను కుంటాడు. మంత్రి, సన్యాసి ఇద్దరూ కలిసి ఈత ముక్కలకు సమీపంలో ఉన్న మడనూరులో, సముద్రానికి వెళ్లే దారిలో ఉన్న రామలింగేశ్వరస్వామి గుడి దగ్గర పెద్ద యజ్ఞం మొదలు పెడతారు.

ఈ విషయం తెలుసుకున్న స్థానికులు అడ్డు చెప్పినా పట్టించుకోకుండా, యజ్ఞానికి బ్రాహ్మణులను, ఋత్విక్కులను రప్పించి సన్యాసి పెద్ద ఎత్తున నిర్వహిస్తాడు. అయితే యజ్ఞం 21 రోజులు పూర్తయ్యేసరికి లోపల నుంచి మంటలతో, వెలుగుతో, భయంకలిగించే విధంగా ఒక దేవత వాళ్ల ముందు ప్రత్యక్షం అవుతుంది. ఆ శక్తిని చూసి తట్టుకునే శక్తిలేక ఆ యజ్ఞం చేసిన సన్యాసి అక్కడికక్కడే మరణిస్తాడు. తోటి వాళ్లంతా భయంతో పరుగులు తీస్తారు. ఆ శక్తి మంటలతో ఎటు వెళ్లాలో తెలియక తూర్పు దిక్కుకు వెళ్తూ ఉంటే, అక్కడ పశువులు కాస్తున్న ఒక రైతు ఆమెను చూసి 'ఎవరు నువ్వు?' అని ధైర్యంగా అడుగుతాడు. అందుకు ఆమె "నేను ఎవరనేది తర్వాత చెప్తాను. నన్ను పుట్టించినవాళ్లు చనిపోయారు. ఈ శరీరం మంటలతో కాలిపోతూ ఉంది. వీటిని ఆర్పుకునే మార్గం చెప్పు' అని అడుగుతుంది. అందుకు ఆ రైతు కాస్త ముందుకు వెళ్తే సముద్రం ఉంది. అక్కడకు వెళ్లు. సముద్రంలో మునిగి మంటలార్చుకొని రా.. అని చెప్తాడు. ఆమె సముద్రంలో మునిగి మంటలు ఆర్చుకొని చల్లగా తిరిగి వస్తూ ఆ రైతును చూసి, 'నేను దేవతను మీ గ్రామాలను చల్లగా కాపాడతాను. నేను ఉండటానికి స్థలం కావాలి. అయితే అక్కడకు కోడికూత, రోకలి పోటు వినిపించకూడద'ని

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చెప్తుంది. అతను 'ఊరికి దక్షిణంగా వెళ్లు., ఆకు తోటలు చాలా ఉన్నాయి' అని చెప్తాడు. అతను చెప్పిన ప్రకారం దేవత ఆకుతోటల్లో శిలలా వెలి స్తుంది. ఆ రోజు నుంచి మడనూరు, ఈతముక్కల గ్రామ ప్రజలు ఆమెను దేవతగా కొలుస్తున్నారు. జ్వాలల్లోంచి పుట్టింది కాబట్టి ఆమెను జ్వాలాముఖి, జాలమ్మ అని పిలుస్తారు. ఆ దేవతే ఆ మాట చెప్పిందని అంటారు.

ఆ తర్వాత ఏడాదికి ఒకసారి రెండు గ్రామాల ప్రజలు కలిసి ఆమెకు తంతులు (తిరునాళ్లు) జరిపేవాళ్లు, ప్రస్తుతం ఐదేళ్లకొకనాడు జరుగుతుంది. అలాగే ఈ దేవత గుడిలో బ్రాహ్మణులు పూజారులు కాదు. జంగమదేవరలు పూజాధికార్యక్రమాలు నిర్వహిస్తారు. కోళ్లు, మేకలు బలిస్తారు. సద్దులు పెడతారు. ఊళ్లకు ఏ అరిష్టం జరగ కుండా ఆ దేవత కాపాడుతుందని నమ్ముతారు. బంగాళా ఖాతంలో తుఫాను ఏర్పడినప్పుడల్లా... సముద్రం పొంగి ఊళ్లోక్ రాకుండా జాలమ్మతల్లి తన పైటచెంగు అడ్డు పెడుతుందని నమ్ముతారు. ఇంతవరకు సముద్రం ఎప్పుడూ ఊరిలోకి వచ్చి ఎరగదు. ఈతముక్కల్లో జాలమ్మతల్లికి గుడి కట్టారు. ఆ రెండు గ్రామాల ప్రజలే కాకుండా చుట్టుపక్కలున్న మండలాల నుంచి కూడా ఈ గుడికి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. నెల్లూరు, తమిళనాడు నుంచి కూడా జాలమ్మతల్లి దగ్గరకు వచ్చే వాళ్లు ఉన్నారు. ఈ గుడికి జరిగే కార్య క్రమాలలో కూడా బ్రాహ్మణులు పాల్గొనడం తక్కువ, దళిత, బహుజన కులాలే ఎక్కువగా పాల్గొంటాయి. ఊరికి ఏ అపచారం జరిగిందని అనుమానం వచ్చినా వెంటనే అమ్మవారికి పూజలు చేస్తారు. ఇప్పటికీ ఊరి మధ్యలో ఉన్న జాలమ్మ చెట్టు దగ్గర భజనలు చేస్తారు. రాత్రిళ్లు చిన్న అమ్మాయి రూపంలో తిరుగుతూ ఊరిని కాపాడతుందని నమ్ముతారు. గ్రామంలోని పెద్దవాళ్లు గజ్జల చప్పుళ్లు వినిపిస్తుంటాయని చెప్తుంటారు. ఇది గ్రామ ప్రజల నమ్మకంతో, కలిసి బతికే ఉమ్మడి జీవితంతో ముడిపడిన కథ. ఇది కల్పితం కాదని వారి వంశీకులు ఇప్పటికీ చెప్తుంటారు. అందుకే గ్రామదేవతలనే అంశం ఊళ్లలోని సామూహిక బంధంతో ముడిపడని విశ్వాసం. ఐక్యతకు చిహ్నం. ఎక్కువ తక్కువలు, భేదభావాలు లేకుండా అందరిని కలిసి ఉండే జీవన విధానం. ప్రతి నమ్మకం వెనుక ఒక కారణం ఉంటుంది. దానిలో సామూ హిక తత్వం దాగి ఉంటుంది.

క్రమంగా గ్రామాలు నగరాలకు వలసలు పోవటం ప్రారంభమైంది. గ్రామాల్లోని పెద్దలు చనిపోవటం చదువు కున్న యువత సొంత ఊరి గురించి, అక్కడి సంప్రదాయాల గురించి, గ్రామదేవతల గురించి పట్టించు కోవటం మానేశారు. పైచదువులు, డబ్బు సంపాదన, ఉద్యోగం, సుఖవంతమైన జీవితం కోసం దేశం, రాష్ట్రం నలుమూలలకు వెళ్లిపోతున్నారు. విదేశాలకు వెళ్లి, స్థిరపడుతున్నారు. గ్రామంలో ప్రధానంగా సాగే ఒకప్పటి పద్ధతులు, ఆచారాలు, సంప్రదాయాలు కనుమరు గయ్యాయి. కులవృత్తులు కూడా పోతున్నాయి. గ్రామ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రజల మధ్య అన్యోన్యతలు, ఆప్యాయతలు తగ్గి పోయాయి. రాజకీయాలు ప్రవేశించి ప్రజలను పార్టీలుగా చీల్చాయి. దాంతో వైరాలు వాటికవే వచ్చేశాయి. పైగా ఎలాంటి లాభం లేని పనులు చేయడానికి ఇష్టపడని నేటితరం గ్రామదేవత గురించి పట్టించుకోవటం పూర్తిగా మానేశారు. ప్రస్తుతం తిరునాళ్లు అనేవి పూర్తిగా జరగటం లేదు. ఏడాదికో, రెండేళ్లకో ఓసారి సద్దులు మాత్రం పెడ్తున్నట్లు అక్కడి వాళ్లు చెప్తున్నారు.వీటన్నింటి వెనుక వారికి తెలియకుండానే ప్రపంచీ కరణ ఆలోచనా విధానం, అమలు ఉంది. 1990లలో అప్పటి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విదేశీ విధానం ఉంది. నేడు ప్రతి గ్రామంలో తిష్టవేస్తున్న పెద్దపెద్ద వ్యాపార సంస్థల కుట్ర ఉంది. ప్రతి వ్యక్తిని తెలియ కుండానే వారి సంస్కృతికి దూరం చేసే అగ్రరాజ్యాల వాణిజ్య సూత్రం ఉంది.ప్రతి వ్యక్తి సొంత ఊరిని, అక్కడి సాంస్కృతిక సంపదను, అక్కడి పాడిపంటలను, అక్కడి సంప్రదాయ ఆచారాలను మర్చిపోతున్న తరుణం ఇది. జానపదమే నిజమైన మనిషి వ్యక్తిత్వం. వాటిలో గ్రామదేవతలు. వాటికి జరిగే ఉత్సవాలు, పూజలు, తంతులతో మను షుల అస్తిత్వం ముడిపడి ఉంది. ముఖ్యంగా దళిత, బహుజన, గిరిజనుల జీవితంలోని అనేక అంశాలకు సాక్ష్యాలు ఈ గ్రామదేవతలు, స్థానిక చరిత్రలు. మాతృ స్వామ్య వ్యవస్థను నేటికీ గుర్తుచేస్తున్న వీటన్నింటిని సేక రించి, డిజిటలైజేషన్ చేసి భద్రపరచాల్సిన అవసరం ఉంది. మన వారసత్వం, నిజమైన అస్తిత్వ చరిత్రలు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నేటి తరం మీద ఉంది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

'పొట్టేలు తెలివి' జానపద హాస్య కథ – చమత్కృతి

డా. నూతక్కి విద్యావతి,
స్కూల్ అసిస్టెంట్,
జెడ్. పి. హెచ్ స్కూల్, రాజుపాలెం, పల్నాడు జిల్లా

వ్యాస సంగ్రహం:

భారత దేశం ఎన్నో సాంస్కృతిక విలువలకు, విజ్ఞాన సంపదలకు ఆలవాలం. ప్రపంచం కళ్లు తెరవక ముందే భారతీయులు నఖ శిఖ పర్యంతం బంగారం ధరించిన ఘనత మనది. అటువంటి సంస్కృతిని తరాలుగా నిలుపుకుంటూ వస్తున్నది జానపదం. జానపదం అంటే జనులు నివసించే సముదాయం అని అర్థం. సాధారణంగా పల్లెల్లో నివసించేవారిని జానపదులుగా వ్యవహరిస్తాం. పల్లెల్లో ఉండే జనులు పాడుకునే పాటలు, ఆటలు, నృత్యాలు, సామెతలు కథలు మొదలైనవి ఈ కోవకిందకు వస్తాయి. **"తరతరాల మన జన సంస్కృతికి ప్రతిబింబంగా జానపదం విరాజిల్లింది. చలన చిత్రాలు, టెలివిజన్లు లేని రోజుల్లో ఆనాటి ప్రజలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని, ప్రాపంచిక విజ్ఞానాన్ని అందించిన ఘనత జానపద కళలకే దక్కుతుంది. జనపదాలు మన ప్రాచీన సాంస్కృతిక, జనజీవన విధానానికి, వస్తు, ఆహార సంస్కృతికి, ఆచార వ్యవహారాలకి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తాయి. నిరక్ష రాస్యులుగా పిలువబడి ఒక ప్రత్యేక సంస్కృతికి ప్రతీకగా నిలిచిన జానపదులు"[1] (జన సంస్కృతికి ప్రతిరూపాలు – ప్రజాశక్తి దిన పత్రిక - తేదీ: 21- ఆగష్ట్, 2025)** అటువంటి జానపదులు చెప్పుకునే కథలే జానపద కథలు. వాటిలో కూడా జానపదుల అనుభవ సారం కనిపిస్తుంది. కథల ద్వారా తమ వారసులకు నీతిని, జ్ఞానాన్ని అందించ వాళ్ళు. సమాజంలో నైతిక విలువలతో, విచక్షణతో ఎలా బ్రతకాలో నేర్పించే వారు. అలాంటి జానపదులు చెప్పుకునే కథల్లో ఒక కథ 'పొట్టేలు తెలివి'. దీనిని గురించి వివరించడమే ఈ వ్యాస ఉద్దేశం.

కీలక పదాలు: జానపద సాహిత్యం, క్షేత్ర పర్యటన, జానపద కథలు, పొట్టేలు తెలివి, భారతీయ విలువల వివరణ

పరిచయం: కాలం చాలా వేగంగా మారిపోతున్నది. మనిషి మనిషి తత్వం నుండి యాంత్రిక విధానంలోకి మారిపోయాడు. ఈ క్రమంలో బంధాలకు , బంధుత్వాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం సంపాదనే ధ్యేయంగా డబ్బు వెంట పరుగులు తీస్తున్నారు. ప్రపంచంలో భారత దేశాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టేది మన కుటుంబ వ్యవస్థ. తరతరాలుగా యుగయుగాలుగా మన దేశంలో వివాహ బంధానికి, కుటుంబానికి, కుటుంబంలోని పెద్దలకు చాలా ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళం. అయితే కాలం మారుతున్న కొద్ది కుటుంబ ప్రాధాన్యత తగ్గిపోతుంది. ఉద్యోగాల కోసం, బ్రతుకు దెరువు కోసం గ్రామీణ ప్రాంతాలలోని జనులు పట్నానికి వలస వస్తున్నారు. దీని వల్ల నేటి తరం బాల్యం కొన్ని సంతోషాలకు, ఆనందాలకు చాలా దూరమైపోతున్నారు. ఒకనాటి జానపదాల్లో ఇంట్లో ఉండే పెద్ద వాళ్ళు తమ ఇంటిలోని పిల్లలతో తమ పూర్వానుభవాలను, జ్ఞానాన్ని పంచుకునే వాళ్ళు. అది కథల రూపంలో కానీ, పాటల రూపంలో కానీ చెప్తే పిల్లలు మరింత ఆసక్తిగా వినే వాళ్ళు. అవి వారి భవిష్యత్తుకి బంగారు బాటలు వేసేవి. కానీ నేటి కాలంలో అన్ని వ్యష్టి కుటుంబాలు అయ్యాయి. అపార్ట్మెంట్ జీవితం అలవాటు అయ్యాయి. మనుషుల మధ్య సంబంధాలు కొరవడుతున్నాయి. ఇటువంటి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పరిస్థితుల్లో నేటి తరం బాల్యానికి జానపద సాహిత్య సొరభం తెలియడం లేదు. తాతయ్య నానమ్మలు చెప్పే కథలు తెలుసుకోలేకపోతున్నారు. దాని వల్ల ఎంతో విలువైన జానపద సంపద భవిష్యత్ తరాలకు అందకుండానే పోతుంది. కొద్ది మంది సాహిత్యాభిమానులు, పరిశోధకులు వీటిని సేకరించి, గ్రంధస్తం చేయడం వల్ల ఇవి భద్రపరచబడుతున్నాయి. ప్రస్తుతం నేను పంచుకుంటున్న జానపద కథ నేను పని చేస్తున్న పాఠశాలలోని ఆయమ్మ చెప్పగా విని మీకు అందిసున్నది.

పొట్టేలు తెలివి - కథ: అనగనగా ఒకూర్లో ఒక పొట్టేలుండేది. అది ప్రతి రోజు ఊరి బయటకు వెళ్ళి గడ్డి మేసి వస్తా వుండేది. ఒక నాడు ఆ ఊరిలో భయంకరమైన కరువొచ్చింది. వానలు పడకపోవడం వల్ల పంటలు సరిగా పండవు. గడ్డి కూడా మొలకెత్తదు. దాంతో మనుషులకే గాదు, పశువులక్కూడా తిండి దొరకడం కష్టమైపోయింది. పొట్టేలుకు ఉదయం నుండి సాయంత్రం వరకూ ఎంత తిరిగినా దాని కడుపు నిండేది కాదు. అలా కొన్ని రోజులు పోయే సరికి సరైన తిండి లేక అది సన్నగా బక్కచిక్కి పోయింది. ఆ ఊరికి కొంచం దూరంలో ఒక పెద్ద అడవి వుంది. ఎక్కడ గడ్డి లేకపోయినా అడవిలో ఉండే కొండ గడ్డిని తిని కడుపు నింపుకోవచ్చని పొట్టేలు ఆ అడవికి బయలుదేరింది. అడవిలో అలా వెళుతూ ఉంటే దారిలో ఒక నక్క తనకు ఎదురైంది. నక్కకు పొట్టేలును చూడగానే నోట్లో నీళ్ళూరినాయి. వెంటనే ఎగిరి పొట్టేలు మీద పడింది. పొట్టేలు బావా... పొట్టేలు బావా... నిన్ను తినాలనిపిస్తోందని అన్నది. పోయి పోయి దీని కంట్లో పడ్డాను. ఇప్పుడెలా తప్పించుకోవాలా.. అని ఆలోచించింది. బాగా ఆలోచించి 'నక్క బావా... నక్క బావా... నేను చెప్పేది ఒకసారి విను. నేను చాలా రోజుల నుండి ఆకలితో ఉండటం వల్ల నాలో ఎముకలు తప్ప కండ లేదు. ఆకలి వల్ల బక్కచిక్కిపోయాను. కాబట్టి నన్నొదిలిపెడితే నల్లకొండకు పోయి నాలుగాకులు, ఎర్రకొండకు పోయి ఏడాకులు, పచ్చకొండకు పోయి పదాకులు మేసి బాగా బలిసి, కొవ్వుపట్టి వస్తా... అప్పుడు తిందువుగానిలే రుచిగా ఉంటాను' అని చెప్పింది. దాని మాటలు .. నమ్మిన నక్క తొందరగా పోయి బాగా బలిసిరా పో" అని నక్క దాన్ని విడిచిపెట్టింది. పొట్టేలు 'బతుకు జీవుడా' అని అక్కడ నుండి వెళ్ళిపోయింది. కొంచం దూరం వెళ్ళగానే దానికి ఒక పెద్ద పులి ఎదురొచ్చింది. అది ఎగిరి పొట్టేలుపై పడింది. 'పొట్టేలు బావా... పొట్టేలు బావా... నిన్ను నేను తినేస్తా' అంది. దానికా పొట్టేలు 'పులి బావా... పులి బావా... ఇప్పుడు నాలో ఎముకలు తప్ప కొవ్వు అస్సలేదు. నన్ను విడిచి పెడితే నల్లకొండకు పోయి నాలుగాకులు, ఎర్రకొండకు పోయి ఏడాకులు, పచ్చకొండకు పోయి పదాకులు మేసి బాగా బలిసి, కొవ్వుపట్టి వస్తాను. అప్పుడు రుచిగా ఉంటాను కాబట్టి తిందువుగానిలే' అంది. పులి అలాగా... ఐతే తొందరగా పోయి బాగా బలిసి రాపో..' అని పులి దాన్ని విడిచిపెట్టింది. పొట్టేలు హమ్మయ్య అనుకుంటూ అక్కడ నుండి చకచకా కొంచం దూరం పోయిందో లేదో అంతలోనే ఒక సింహం ఎదురొచ్చింది. పొట్టేలుని చూడగానే దానికి ఆకలి పెరిగిపోయింది. అది వెంటనే ఎగిరి పొట్టేలును పట్టుకోని 'పొట్టేలు బావా... పొట్టేలు బావా... నిన్ను తినాలనిపిస్తోంది' అనింది. అందుకు పొట్టేలు భయాన్ని అణచుకొని బాగా ఆలోచించి 'సింహం బావా.. సింహం బావా.. ఇప్పుడు నాలో ఎముకలు తప్ప కొవ్వు అస్సల్లేదు. నన్నొదిలేస్తే నల్లకొండకు పోయి నాలుగాకులు, ఎర్రకొండకు పోయి ఏడాకులు, పచ్చకొండకు పోయి పదాకులు మేసి బాగా బలిసి కొవ్వుపట్టి వస్తా... అప్పుడు తిందువుగానిలే' అనింది. అది కూడా సరే తొందరగా పోయి బాగా బలిసి రాపో' అని దాన్ని విడిచిపెట్టింది. అలా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పొట్టేలు నక్క, పులి, సింహాలను తప్పించుకొని నల్లకొండకు పోయి నాలుగాకులు, ఎర్రకొండకు పోయి ఏడాకులు, పచ్చకొండకు పోయి పదాకులు మేసి బాగా బలిసింది. కొన్ని రోజుల దాకా అక్కడే ఉంది. తర్వాత వానలు బాగా పడటంతో అది తిరిగి ఇంటికి పోవాలనుకుంది. కానీ... దారిలో నక్క, పులి, సింహం తన కోసం ఎదురు చూస్తా వుంటాయి గదా, వాటి నుండి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచించింది. అక్కడే ఒక పెద్ద పుచ్చకాయ ఉంటే దానిలో దూరింది. దానిలో ఉండి 'దొర్లు... దొర్లు... పుచ్చకాయ్, దొర్లకుంటె దోసకాయ్...' అనుకుంటూ దొర్లుకుంటా పోసాగింది. అట్లా దొర్లుకుంటూ పోతావుంటే దారిలో ముందుగా సింహం ఎదురైంది. 'ఇదేమిటబ్బా.. పుచ్చకాయ ఇట్లా దొర్లుకుంటూ పోతా వుంది' అని చూసి, ఏదైతే మనకెందుకులే అనుకొని కాలితో ఒక తన్ను తన్నింది. దాంతో అదింకా వేగంగా దొర్లుకుంటా పోసాగింది. అట్లా మరి కొంచం దూరం దొర్లుకుంటా పోగానే పులి ఎదురైంది. 'ఇదేందబ్బా పుచ్చకాయ ఇంత వేగంగా ఇట్లా దొర్లుకుంటా పోతావుంది' అని చూసి 'ఏందోలే' అనుకోని అది గూడా ఈడ్చి కాల్తో ఒక్క తన్ను తన్నింది. దాంతో అది మరింత వేగంగా దొర్లుకుంటా పోసాగింది. అలా ఇంకొంచెం దూరం పోగానే నక్క ఎదురైంది. పులి, సింహం లాగా కాకుండా నక్క చాలా తెలివిగలది. దాంతో అది 'ఇదేందబ్బా... పుచ్చకాయేంది... ఇట్లా దొర్లుకుంటా రావడమేంది. దీని సంగతేంటో చూద్దామని దాని వెనకాలే రావడం మొదలు పెట్టింది. పుచ్చకాయలో వున్న పొట్టేలు తన వెనకాలే నక్క రావడం చూసి దాని నోటికి దొరక్కూడదని అనుకుంది. 'దొర్లు... దొర్లు.. పుచ్చకాయ్.. దొర్లకుంటె దోసకాయ్..." అనుకుంటా మరింత వేగంగా దొర్లడం మొదలు పెట్టింది. అట్లా కొంచం దూరం పోగానే దారిలో ఒక పెద్దరాయి దానికి అడ్డమొచ్చింది. అది చూసుకోలేదు... వేగంగా పోయి దభీమని దానికి కొట్టుకోనింది. అంతే ఆ దెబ్బకు అది ఫక్కున పగిలి రెండు ముక్కలై పొట్టేలు బైటపడింది. పొట్టేలును చూసిన నక్క 'అమ్మదొంగా!... నువ్వా లోపలుంది. నన్నే తప్పించుకోని పారి పోదామనుకుంటున్నావా?' అని ఎగిరి దాన్ని పట్టుకుంది. అప్పుడా పొట్టేలు తెలివిగా 'అదికాదు నక్క బావా.!.. నీ దగ్గరకు బాగా బలిసి మళ్ళా వస్తానని చెప్పి వెళతావుంటే దారిలో పులి, సింహం కూడా అడ్డం పడినాయి. కానీ ముందు నీకే మాటిచ్చా గదా. అందుకని వాటికి దొరక్కూడదని దీన్లో దూరి నీ దగ్గరకే వస్తున్నా.. ఇంతలో నువ్వే కనిపించావు అని చెప్పి సమర్ధించుకుంది. కానీ ఒక్కమాట... పులి, సింహం నా కోసం వెతుక్కుంటూ నా వెనకాలే వస్తున్నాయి. అవి గానీ ఇక్కడ మనల్ని చూసాయనుకో... నన్ను, నిన్ను కమ్మగా కూరొండుకొని తింటాయి. నాతో పాటు మా ఇంటికి రా, అక్కడైతే ఎవరూ వుండరు. నువ్వొక్క దానివే హాయిగా నన్ను తినొచ్చు. ఏమంటావ్' అని అన్నది.. నక్క కూడా సరేనని దానితో పాటే ఊరికి బైలుదేరింది. అడవి దాటి కొంచం దూరం పోగానే పొట్టేలు ఇల్లు నచ్చింది. అది నక్కతో 'నువ్వు కొంచం సేపు ఇక్కడే ఉండు. నేను పోయి ఇంట్లో ఎవరన్నా వున్నారేమో చూసొస్తానని చెప్పింది. నక్క సరేనని అన్నది. పొట్టేలు ఇంట్లోకి పోయింది. వాళ్ళింట్లో ఒక పెద్ద కుక్క వుంది. పొట్టేలు దాన్ని పిలిచి కుక్క బావా... కుక్క బావా... నన్ను తినడానికి నక్క ఒకటి వెంటబడింది. నువ్వే ఎట్లాగైనా నన్ను కాపాడాలి అని చెప్పింది. కుక్క ''అట్లాగా ఆగు దాని సంగతి చెప్తా అని మొరుగుతూ బయటికి వచ్చింది. అంతే... కుక్కను చూడగానే నక్క పై ప్రాణాలు పైనే పోయాయి. దానికి దొరికితే అంతే సంగతనుకుంది. వెనక్కి తిరిగి చూడకుండా అడవి వైపు పారిపోయింది. పొట్టేలు తన ప్రాణాలు కాపాడుకుంది. **(కథ చెప్పిన వారు: మేడిద. రత్నమ్మ, వయసు: సుమారు 55, వృత్తి: వంట మనిషి, ఊరు: రాజుపాలెం)**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చమత్కృతి - విశ్లేషణ: పైన చెప్పబడిన కథలో హాస్యం స్పష్టంగా తెలుస్తుంది. పొట్టేలు, నక్క, పెద్ద పులి, సింహం వంటి వాటి మధ్య బంధుత్వంతో కూడిన సంభాషణను పలికించారు గ్రామీణులు. ఇటువంటి కథలు మనకు 'పంచతంత్రం' లో కూడా కనిపిస్తాయి. కానీ జానపదులు వేటినైనా పలికించగలరు. ఏవిధంగానైనా వర్ణించగలరు. అంతే గాక ఇటువంటి కథనే మనం పేదరాశి పెద్దమ్మ కథల్లో కూడా చూడవచ్చు. ఇక్కడ చమత్కారం అనిపించే మరొక విషయం పొట్టేలుని నక్క, పులి, సింహం మూడు కూడా పొట్టేలు బావ అని పిలవడం, పొట్టేలు కూడా వాటిని 'బావ' అని పిలవడం జానపదులలో ఉన్న గొప్ప లక్షణంగా మనం చూడవచ్చు. ప్రతి ఒక్కరినీ ఏదో ఒక వరసతో కలుపుకొని పిలుచుకుంటూంటారు. ఆ విషయాన్ని ఈ పాత్రలలో అమలు పరిచారు. ఆ కథలో పేదరాశి పెద్దమ్మ తన ముగ్గురు కూతుళ్ల దగ్గరికి వెళ్ళి వచ్చే దారిలో ఎదురైన అడ్డంకుల గురించి, వాటిని ఆమె ఏవిధంగా అధిగమించింది? అనే విషయాలపై మనకు అవగాహన కలుగుతుంది. పైన చెప్పబడిన కథ ద్వారా తెలివిగా ఆలోచించి, సమస్యలను మనం ఎలా అధిగమించాలో జానపదులు తెలియజేశారు. ఈ పరిశోధనా వ్యాసం ద్వారా ఊహాత్మకతకు, వాస్తవికతకు మధ్య వ్యత్యాసాన్ని కూడా గమనించగలుగుతారు. జానపద సాహిత్యానికి ఉన్న మరొక లక్షణం విభిన్న పాఠాంతరాలు, అజ్ఞాత కర్తృత్వం వంటి లక్షణాలు ఈ కథలో మనకు కనిపిస్తాయి.

ముగింపు: జానపద విజ్ఞాన పరిశోధకులు, సాహిత్యాభిమానులు ఇలాంటి కథలను సేకరించి, భవిష్యత్ తరాలకు అందించడం చాలా అవసరం. ఈ పనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయితే మన సంస్కృతి, సాంప్రదాయాలు, మన పూర్వ వైభవం మన భవిష్యత్ తరాలకు అందించిన వాళ్ళం అవుతాము. ఆంధ్రులుగా పుట్టిన ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలలోని జానపద సాహిత్యం, వైజ్ఞానిక విషయాలను భవిష్యత్ తరాలకు అందించడం ఒక బాధ్యతగా గుర్తుంచుకోవాలి. ఎందుకంటే మన సంస్కృతి, మన వైవిధ్యం జానపద విజ్ఞానంలో ప్రతిబింబిస్తుంది. ఎన్నో రకాల జానపద కళలు మనకు నేటికీ అందుబాటులో ఉన్నాయి. వాటిని మనం ఆదరించాలి. తద్వారా ఆ కళలు మరలా జీవం పోసుకుంటాయి. నేటి తరం బాల్యానికి వాటి విలువను తెలియజేయడం చాలా అవసరమని గుర్తించాలి. దీని వల్ల ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా వ్యాఖ్యానం, కథనం కనిపించవచ్చు.

పాద సూచికలు:

1. జన సంస్కృతికి ప్రతిరూపాలు – ప్రజాశక్తి దిన పత్రిక - తేదీ: 21- ఆగష్ట్, 2025
2. కథ చెప్పిన వారు: మేడిద. రత్నమ్మ, వయసు: సుమారు 55, వృత్తి: వంట మనిషి, ఊరు: రాజుపాలెం, పల్నాడు జిల్లా

ఉపయుక్త గ్రంథ సూచీ: 1.జానపద సాహిత్యం - ఆర్. వి. ఎస్. సుందరం, ప్రచురణ: 1992, యువభారతి, సికింద్రాబాద్

2.జానపద విజ్ఞానాధ్యనం - జి. ఎస్. మోహన్, ప్రచురణ:2002, విశాలాంధ్ర ప్రచురణలు, హైదరాబాద్

3. జానపద సంస్కృతిలో ప్రతిబింబించిన తెలుగు సంస్కృతి – డా. మంతెన నరసరాజు, ప్రచురణ: 2014, కె. వి. ఆర్.& కె. వి. ఆర్ కళాశాల ప్రత్యేక సంచిక, గుంటూరు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు జానపద ప్రదర్శన కళలు : ప్రజాజీవితం, సాహిత్య స్వరూపం ఒక విమర్శనాత్మక అధ్యయనం

డా.ఇడికోజు శ్రీనివాసాచారి,

తెలుగు అధ్యాపకులు, హైదరాబాద్,

సారాంశం: తెలుగు జానపద ప్రదర్శన కళలు ప్రజల జీవన అనుభవాల నుంచి పుట్టిన సజీవ సాహిత్య రూపాలు. ఇవి వాచిక సంప్రదాయం ద్వారా తరతరాలకు సంక్రమిస్తూ, ప్రజల సామాజిక చరిత్రను, సాంస్కృతిక గుర్తింపును, సామూహిక చైతన్యాన్ని మోసుకొచ్చాయి. బుర్రకథ, ఒగ్గుకథ, వీధినాటకం, దప్పు, గుస్సాడి, లంబాడి నృత్యాలు వంటి కళారూపాలు వినోదాన్ని మించిపోయి, ప్రజల పోరాటాలకు, ప్రతిఘటనలకు, సామాజిక విమర్శకు వేదికలయ్యాయి. ఈ వ్యాసం తెలుగు జానపద ప్రదర్శన కళలను ప్రజాజీవితం, సాహిత్య స్వరూపం అనే ద్వంద్వ కోణంలో విశ్లేషిస్తూ, వాటి సాహిత్య విలువలను, సామాజిక పాత్రను, విమర్శనాత్మక ప్రాధాన్యతను సమగ్రంగా అధ్యయనం చేస్తుంది.

కీలక పదాలు: తెలుగు జానపద ప్రదర్శన కళలు, ప్రజాజీవితం, వాచిక సాహిత్యం, బుర్రకథ, ఒగ్గుకథ, వీధినాటకం, సాంస్కృతిక చైతన్యం

1. పరిచయం : తెలుగు సాహిత్య చరిత్రను పరిశీలించినప్పుడు ఒక ప్రధాన లోపం స్పష్టంగా కనిపిస్తుంది. అది జానపద సాహిత్యానికి, ముఖ్యంగా జానపద ప్రదర్శన కళలకు తగిన ప్రాధాన్యం లేకపోవడం. గ్రంథసాహిత్యం, రాజసభా కవిత్వం, ఆధునిక ముద్రిత సాహిత్యం వంటి వాటికే ఎక్కువ స్థానం కల్పించబడింది. కానీ ప్రజల జీవితం, వారి బాధలు, వారి ఆశలు, వారి పోరాటాలు ప్రధానంగా జానపద ప్రదర్శన కళలలోనే భద్రపడ్డాయి. జానపద ప్రదర్శన కళలు ప్రజలే సృష్టించిన కళలు; ప్రజల కోసమే ప్రదర్శించిన కళలు. అందువల్ల ఇవి కేవలం కళారూపాలు కాకుండా ప్రజల జీవన పత్రాలు గా పరిగణించాలి. ఈ దృష్టితో తెలుగు జానపద ప్రదర్శన కళలను సాహిత్య అధ్యయనంలో కేంద్రస్థానంలో ఉంచాల్సిన అవసరం ఉంది.

2. జానపద ప్రదర్శన కళలు : భావనాత్మక నిర్వచనం : జానపద ప్రదర్శన కళలు అనగా వాచిక సంప్రదాయంపై ఆధారపడినవి.సంగీతం, నాట్యం, కథనం కలిసిన సమగ్ర కళలు లిఖిత గ్రంథాలపై కాకుండా ప్రజల జ్ఞాపకాలపై ఆధారపడినవి. సామూహిక సృజనాత్మకత ప్రధాన లక్షణంగా కలిగినవి ఇక్కడ రచయిత అనే వ్యక్తిగత భావనకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. సమాజమే రచయిత, కళాకారుడు సమాజపు గొంతు.ఈ లక్షణమే జానపద ప్రదర్శన కళలను ఆధునిక సాహిత్య రూపాలకంటే భిన్నంగా నిలబెడుతుంది.

ప్రజాజీవితం లేకుండా జానపద ప్రదర్శన కళలను ఊహించలేం. రైతుల శ్రమ, కూలీల జీవిత పోరాటం, కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీ, పేదరికం, మహిళల అణచివేత ఇవన్నీ ఈ కళల ఇతివృత్తాలుగా మారాయి.
ఉదాహరణకు, తెలంగాణ ప్రాంత జానపద కళలను పరిశీలిస్తే నైజాం పాలనలో ప్రజలు అనుభవించిన దమనకాండ, వెట్టిచాకిరి వ్యవస్థ, భూస్వామ్య అణచివేత వంటి అంశాలు ప్రత్యక్షంగా ప్రతిబింబిస్తాయి. ఈ అర్థంలో జానపద ప్రదర్శన కళలు ప్రజల ప్రత్యామ్నాయ చరిత్రగా నిలుస్తాయి.

3. జానపద ప్రదర్శన కళలు – సాహిత్యంగా ఎందుకు ?

సాహిత్యం అనేది కేవలం లిఖిత రూపంలో ఉన్న రచనలకే పరిమితం కాదు. మానవ సమాజంలో భావాలు, అనుభవాలు, ఆలోచనలు భాష ద్వారా వ్యక్తమయ్యే ప్రతి రూపం సాహిత్య పరిధిలోకి వస్తుంది. ఈ దృష్టితో చూసినప్పుడు జానపద ప్రదర్శన కళలు (బుర్రకథ, ఒగ్గుకథ, వీధినాటకం, కోలాటం, హరికథ, దప్పు, లంబాడి నృత్యాలు మొదలైనవి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

) ప్రజల జీవన అనుభవాలను మాట, పాట, నాట్యం, సంభాషణల రూపంలో వ్యక్తపరచే ప్రజాసాహిత్య రూపాలుగా గుర్తించబడతాయి. అందుకే జానపద ప్రదర్శన కళలను సాహిత్యంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఏర్పడింది. జానపద ప్రదర్శన కళల్లో కథన నిర్మాణం ఉంటుంది. ఒక ప్రారంభం, సంఘర్షణ, పరిణామం, ముగింపు వంటి కథా భాగాలు స్పష్టంగా కనిపిస్తాయి. పాత్రలు, సంభాషణలు, వర్ణనలు, భావప్రకటనలు ఉంటాయి. ఇవన్నీ సాహిత్యానికి మౌలిక లక్షణాలే. లిఖిత రూపంలో లేనప్పటికీ, మౌఖికంగా తరతరాలుగా సంక్రమిస్తూ వస్తున్న ఈ కథనాలు ప్రజల స్మృతిలో నిలిచిన మౌఖిక సాహిత్యంగా పరిగణించవచ్చు.

ఈ కళల్లో భాషా సౌందర్యం, ప్రతీకలు, ఉపమానాలు, వ్యంగ్యం, హాస్యం వంటి సాహిత్య అంశాలు సమృద్ధిగా ఉంటాయి. గ్రామీణ ప్రజల నిత్యజీవితానికి దగ్గరైన పదజాలం, మాండలికాలు, నుడికారాలు వీటికి సహజ సౌందర్యాన్ని ఇస్తాయి. ఇది ప్రామాణిక సాహిత్యానికి ప్రత్యామ్నాయంగా ప్రజల భాషలో వెలిసిన సాహిత్య రూపం. జానపద ప్రదర్శన కళలు సామాజిక చైతన్యాన్ని వ్యక్తపరుస్తాయి. కుల వివక్ష, లింగ అసమానత, పేదరికం, అణచివేత, అధికార దౌర్జన్యాలపై ఇవి ప్రశ్నలు వేస్తాయి. ప్రజల బాధలు, ఆశలు, ఆకాంక్షలు, పోరాటాలు ఈ కళల్లో ప్రత్యక్షంగా ప్రతిఫలిస్తాయి. ఈ సామాజిక అవగాహన, విమర్శాత్మక దృక్పథం సాహిత్యానికి అత్యంత కీలకమైన లక్షణం.

చరిత్రను లిఖితం కాని రూపంలో భద్రపరచడంలో జానపద ప్రదర్శన కళల పాత్ర విశేషం. రాజుల చరిత్ర కాకుండా, సామాన్యుల చరిత్ర, గ్రామాల చరిత్ర, ఉద్యమాల జ్ఞాపకాలు ఈ కళల్లో నిలిచిపోతాయి. అందువల్ల ఇవి ప్రజల చారిత్రక స్మృతి రూపాలుగా సాహిత్యపరమైన విలువను సంతరించుకుంటాయి.

ప్రదర్శన కళలు అనేవి కాలానుగుణంగా మార్పులకు లోనవుతాయి. సమకాలీన సమస్యలను తమ కథనంలో చేర్చుకుంటూ కొనసాగుతాయి. ఈ చలనశీలతే సాహిత్యానికి ప్రాణం. అందుకే జానపద ప్రదర్శన కళలు స్థిరమైన గ్రంథాల్లా కాకుండా, జీవించే సాహిత్యంగా భావించబడతాయి. అందువల్ల, జానపద ప్రదర్శన కళలు వినోద సాధనలే కాదు ; అవి ప్రజల జీవన అనుభవాల్ని, సామాజిక చైతన్యాన్ని, చారిత్రక స్మృతిని మోసుకొచ్చే సమగ్ర ప్రజాసాహిత్య రూపాలు. ఈ కారణాల వల్లనే జానపద ప్రదర్శన కళలను సాహిత్యంగా అధ్యయనం చేయడం అత్యంత అవసరం.

4. జానపద ప్రదర్శన కళల్లో భాషా స్వరూపం

జానపద ప్రదర్శన కళలు ప్రజల జీవన అనుభవాల నుంచి పుట్టిన సాంస్కృతిక వ్యక్తీకరణలు. వీటిలో భాష కేవలం సమాచారాన్ని అందించే సాధనం మాత్రమే కాకుండా, ఒక సమాజపు గుర్తింపును, చైతన్యాన్ని, చరిత్రను మోసుకొచ్చే ప్రధాన అంశం. అందువల్ల జానపద ప్రదర్శన కళల్లోని భాషా స్వరూపం ప్రత్యేక అధ్యయనానికి అర్హమైనది. మొదటగా, ఈ కళల్లో మాండలిక భాషల ప్రాధాన్యం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రామాణిక భాష కంటే, గ్రామీణ ప్రజలు దైనందినంగా ఉపయోగించే మాండలికాలు, నుడికారాలు, సామెతలు, ఉపమానాలు ఎక్కువగా వినిపిస్తాయి. ఇది కళను ప్రజలకు దగ్గర చేస్తుంది. బుర్రకథ, ఒగ్గుకథ, డప్పు పాటలు వంటి వాటిలో స్థానిక పదజాలం, పలుకుబడులు సహజంగా కలిసిపోతాయి.

మౌఖికత జానపద భాషా స్వరూపానికి మూలం. రాసి సిద్ధం చేసిన పాఠ్యాలకంటే, సందర్భానుసారంగా మారే సంభాషణలు, పాటలు, పద్యాలు ఇక్కడ ముఖ్యమైనవి. ప్రేక్షకుల స్పందనను బట్టి మాటలు మారడం, కొత్త పదాలు చేరడం ఈ భాషను జీవంతంగా ఉంచుతుంది. ఇది స్థిరమైన గ్రంథ భాషకు భిన్నమైన చలనశీల భాషా స్వరూపం. లయాత్మకత మరియు శబ్ద సౌందర్యం. జానపద ప్రదర్శన కళల్లో భాష పాటతో, వాయిద్యాలతో కలిసి ప్రయాణిస్తుంది. అక్షరాల కంటే శబ్దాలకు ఇక్కడ ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. తాళం, లయ, పునరుక్తి, అనుప్రాసలు భాషకు శక్తినిస్తాయి. డప్పు

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్ర మ్రోగుడితో కలిసిన పదాలు ప్రేక్షకుల్లో భావోద్వేగాన్ని రేకెత్తిస్తాయి వ్యంగ్యం, హాస్యం, ప్రతిఘటన భాష. జానపద కళల్లో భాష చాలా సార్లు నేరుగా కాకుండా వ్యంగ్యంగా మాట్లాడుతుంది. అధికార వ్యవస్థలు, సామాజిక అసమానతలు, కులాధిపత్యం వంటి అంశాలను హాస్యంతో, ఎద్దేవాతో ప్రశ్నిస్తుంది. ఇది భాషను ఒక సాంస్కృతిక ఆయుధంగా మారుస్తుంది. స్త్రీల మరియు అణగారిన వర్గాల స్వరం. జానపద ప్రదర్శన కళల్లోని భాషలో స్త్రీల మాటలు, శ్రమజీవుల అనుభవాలు, దళిత ఆదివాసీ వర్గాల భావనలు స్పష్టంగా ప్రతిఫలిస్తాయి. ప్రామాణిక సాహిత్యంలో చోటు దక్కని పదాలు, అనుభవాతులు ఇక్కడ స్వేచ్ఛగా వ్యక్తమవుతాయి. ఇది భాషకు ప్రజాస్వామ్య స్వరూపాన్ని ఇస్తుంది.కాలానుగుణ మార్పు. సమకాలీన రాజకీయ, సామాజిక పరిస్థితులను అనుసరించి జానపద భాష మారుతుంది. కొత్త పదాలు, నినాదాలు, సమకాలీన సూచనలు చేరుతాయి. ఈ మార్పు భాషను స్థిరమైన సంప్రదాయంగా కాకుండా, జీవించే వ్యవస్థగా నిలబెడుతుంది.

ముగింపుగా చెప్పాలంటే, జానపద ప్రదర్శన కళల్లోని భాషా స్వరూపం మాండలికత, మౌఖికత, లయాత్మకత, వ్యంగ్య ప్రతిఘటన స్వభావాలతో కూడిన ప్రజల భాష. ఇది కేవలం కళా భాష కాదు; ప్రజల జీవన భాష. అందువల్ల జానపద ప్రదర్శన కళలను అర్థం చేసుకోవాలంటే, వాటి భాషా స్వరూపాన్ని లోతుగా అధ్యయనం చేయడం అత్యంత అవసరం.

5. బుర్రకథ : జానపద ప్రదర్శన కళల్లో కీలక స్థానం

బుర్రకథ తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల జానపద ప్రదర్శన కళల్లో అత్యంత ప్రాచీనమైనది, ప్రభావశీలమైనది. ఇది కేవలం వినోదాత్మక కథన పద్ధతి మాత్రమే కాకుండా, ప్రజల జీవన అనుభవాలు, సామాజిక సమస్యలు, చారిత్రక సంఘటనలు, నైతిక విలువలను సామూహికంగా వ్యక్తపరచే ప్రజాస్వామ్య కళారూపంగా వికసించింది. గ్రామీణ ప్రజల భాషలో, వారి దైనందిన జీవితానికి సమీపంగా ఉండే కథన శైలిలో బుర్రకథ ప్రజల హృదయాలకు చేరువైంది.
బుర్రకథలో ప్రధాన కథకుడు (బుర్రకథకుడు) కథను నడిపిస్తుండగా, సహాయక కళాకారులు హాస్యం, వ్యంగ్యం, ప్రశ్నోత్తరాల ద్వారా కథకు చైతన్యం నింపుతారు. తంబూరా, డోలు వంటి వాయిద్యాలు కథనానికి లయను కలిగిస్తాయి. ఈ కళలో సంభాషణ, పాట, నాట్యం సమన్వయమై ఉండటం దీని ప్రత్యేకత. అందువల్ల ఇది చదువురాని ప్రజలకూ సులభంగా అర్థమయ్యే ప్రజాకళగా నిలిచింది.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో బుర్రకథ దేశభక్తి భావాలను ప్రచారం చేయడానికి ఉపయోగపడింది. స్వాతంత్ర్యం అనంతరం సామాజిక అసమానతలు, కుల అణచివేత, భూసమస్యలు, కార్మిక హక్కులు వంటి అంశాలను ప్రజల్లో చైతన్యం కలిగించే సాధనంగా మారింది. ముఖ్యంగా తెలంగాణ సాయుధ పోరాటం, తదనంతర ప్రజా ఉద్యమాల సమయంలో బుర్రకథ ప్రజా ప్రతిఘటనకు ఒక బలమైన సాంస్కృతిక ఆయుధంగా పనిచేసింది.

ఆధునిక కాలంలో బుర్రకథ రూపాంతరం చెందుతూ విద్య, ఆరోగ్యం, పర్యావరణం, సామాజిక సంస్కరణ వంటి అంశాల ప్రచారానికి వినియోగించబడుతోంది. అయినప్పటికీ, ఆధునిక మీడియా ప్రభావంతో ఈ కళ కొంతమేర పక్కకు నెట్టబడిన వాస్తవం కూడా ఉంది. అయినా, ప్రజల మట్టివాసనతో కూడిన జీవంత కళగా బుర్రకథ తన ప్రాధాన్యతను నిలుపుకుంటూనే ఉంది. మొత్తంగా చెప్పాలంటే, బుర్రకథ జానపద ప్రదర్శన కళల్లో కేవలం ఒక కళారూపం మాత్రమే కాదు; అది ప్రజల చైతన్యానికి ప్రతిబింబం, సాంస్కృతిక ప్రతిఘటనకు ప్రతీక, సామాజిక మార్పుకు దోహదపడిన శక్తివంతమైన ప్రజాకళ.

6. ఒగ్గుకథ : శైవ తాత్వికత –సామాజిక అర్థాలు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఒగ్గుకథ తెలంగాణ ప్రాంతానికి చెందిన విశిష్టమైన జానపద ప్రదర్శన కళ. ఇది కేవలం వినోదాత్మక కథన రూపం మాత్రమే కాకుండా, శైవ తాత్విక భావనలను ప్రజల జీవన అనుభవాలతో మేళవించి వ్యక్తపరచే ఒక ప్రజాసాంస్కృతిక మాధ్యమం. ముఖ్యంగా మల్లన్న, పోచమ్మ, ఎల్లమ్మ, బీరప్ప వంటి శైవ గ్రామదేవతా సంప్రదాయాలకు సంబంధించిన కథలు ఒగ్గుకథల ద్వారా తరతరాలకు సంక్రమించాయి. ఈ నేపథ్యంలో ఒగ్గుకథలోని శైవ తాత్వికత మరియు దాని సామాజిక అర్థాలను విశ్లేషించడం అవసరం.

ఒగ్గుకథలో ప్రతిఫలించే శైవ తాత్వికత ప్రధానంగా భక్తి, త్యాగం, సమానత్వం, ప్రకృతి ఆరాధన వంటి భావాల చుట్టూ తిరుగుతుంది. ఇక్కడ శివుడు కేవలం వేదాంత శిఖరాల్లో నివసించే దేవుడిగా కాకుండా, ప్రజల మధ్య జీవించే లోకనాథుడిగా దర్శనమిస్తాడు. మల్లన్న లేదా బీరప్ప వంటి రూపాల్లో శివుడు కాపరి, రైతు, అరణ్యవాసి రూపాల్లో అవతరిస్తాడు. ఇది శైవ తాత్వికతను ఎలిటిస్టిక్ భావనల నుంచి విడదీసి, సామాన్య ప్రజల జీవితాలకు దగ్గర చేస్తుంది.
సామాజికంగా చూస్తే, ఒగ్గుకథ అణచివేయబడిన వర్గాల జీవన అనుభవాలకు గొంతుకగా నిలుస్తుంది. కాపర్లు, గొల్లలు, కురుమలు, దళిత బహుజన సమూహాల ఆచారాలు, నమ్మకాలు, వేదనలు ఈ కథల్లో ప్రధానంగా చోటు దక్కించుకుంటాయి. శివుడు వారి కష్టాలను విని, అన్యాయాన్ని ప్రశ్నించే దేవుడిగా ఆవిష్కృతమవుతాడు. ఇది ఒక రకంగా దైవీకృత సామాజిక న్యాయం అనే భావనను సూచిస్తుంది.

ఒగ్గుకథలో కనిపించే శైవ తాత్వికత బ్రాహ్మణీయ ఆచారాల కంటే భిన్నంగా, గ్రామీణ శైవ సంప్రదాయాలకు ప్రతీక. పూజా విధానాల్లో సరళత, ప్రకృతి అంశాల ప్రాధాన్యం, మాంసాహార నైవేద్యాలు, సమూహ భాగస్వామ్యం వంటి అంశాలు ప్రజల జీవన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. ఇది సాంప్రదాయ ధార్మిక వ్యవస్థలపై ఒక మౌన ప్రతిఘటనగా కూడా చూడవచ్చు. ఇంకొక ముఖ్యమైన సామాజిక అర్థం ఒగ్గుకథలో స్త్రీ పాత్ర. ఎల్లమ్మ, పోచమ్మ వంటి శక్తి రూపాలు శైవ తాత్వికతతో అనుసంధానమై, స్త్రీ శక్తిని, సృష్టి వినాశ శక్తుల సమతుల్యతను సూచిస్తాయి. గ్రామీణ సమాజంలో స్త్రీల పాత్ర, వారి కష్టాలు, వారి ఆధ్యాత్మిక అధికారం ఈ కథల ద్వారా వ్యక్తమవుతుంది.
ఆధునిక సందర్భంలో ఒగ్గుకథ కేవలం ఆధ్యాత్మిక కథనం కాదు; అది సామాజిక చైతన్యాన్ని రగిలించే మాధ్యమంగా కూడా మారింది. భూసమస్యలు, నీటి సమస్యలు, కుల వివక్ష వంటి సమకాలీన అంశాలను శైవ తాత్విక రూపకాల ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తోంది. ఈ విధంగా ఒగ్గుకథ శైవ తాత్వికతను సమకాలీన సామాజిక అర్థాలతో మేళవిస్తూ జీవంత కళారూపంగా కొనసాగుతోంది.

ఒగ్గుకథలోని శైవ తాత్వికత దేవతా ఆరాధనకే పరిమితం కాకుండా, సామాజిక సమానత్వం, ప్రజల జీవన గౌరవం, అణచివేతకు వ్యతిరేకత వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. అందువల్ల ఒగ్గుకథను ఒక ధార్మిక కథనంగా మాత్రమే కాకుండా, ప్రజల తాత్విక సామాజిక ఆలోచనలకు ప్రతీకగా, విలువైన ప్రజాసాహిత్య రూపంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది.

7. వీధినాటకం : ప్రజాస్వామ్య కళారూపం

వీధినాటకం జానపద ప్రదర్శన కళల్లో అత్యంత ప్రజాస్వామ్య స్వభావం కలిగిన కళారూపం. ఇది రాజసభల వేదికలపై కాకుండా, వీధుల్లో, గ్రామ చౌరస్తాల్లో, మార్కెట్లలో ప్రదర్శించబడుతుంది. అందువల్ల ప్రేక్షకుడు నిష్క్రియాత్మకుడు కాకుండా, ప్రత్యక్ష భాగస్వామిగా మారతాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వీధినాటకాల్లో సామాజిక సమస్యలు నేరుగా ప్రస్తావించబడతాయి. కులవ్యవస్థ, నిరుద్యోగం, మహిళా సమస్యలు, రాజకీయ అవినీతి వంటి అంశాలు ప్రజల మధ్యే చర్చకు వస్తాయి. ఈ అర్థంలో వీధినాటకం లిప్రజా విద్యా సాధనం గా పనిచేస్తుంది. ఆధునిక ప్రజాస్వామ్య భావనలకు ఇది ముందడుగు వేసిన కళారూపంగా పరిగణించవచ్చు.

8. డప్పు, గుస్సాడి, లంబాడి నృత్యాలు : అణగారిన వర్గాల సాంస్కృతిక స్వరం

తెలంగాణ ప్రాంతంలోని జానపద గిరిజన ప్రదర్శన కళలు కేవలం వినోద సాధనాలుగా కాకుండా, అణగారిన వర్గాల జీవన అనుభవాలకు, వారి చైతన్యానికి, సామూహిక గుర్తింపుకు ప్రతీకలుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో డప్పు, గుస్సాడి, లంబాడి నృత్యాలు దళిత–ఆదివాసీ–బహుజన వర్గాల సాంస్కృతిక స్వరాలుగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. ఇవి చరిత్రలో అణచివేతకు లోనైన సమూహాలు తమ భావాలను, నిరసనను, ఆనందాన్ని, పోరాటాన్ని వ్యక్తపరచుకున్న కళారూపాలు.

డప్పు దళిత సమాజానికి చెందిన శక్తివంతమైన ప్రదర్శన కళ. ఇది పండుగలు, ఊరేగింపులు, సామాజిక కార్యక్రమాల్లో వినిపించే మ్రోగే స్వరం మాత్రమే కాదు; అణచివేతకు వ్యతిరేకంగా వినిపించే నిరసన ధ్వని కూడా. డప్పు లయలో శ్రమజీవుల శ్వాస, కోపం, ఆశలు ప్రతిధ్వనిస్తాయి. శతాబ్దాలుగా శోక సందర్భాల్లోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ డప్పు దళితుల సామూహిక అనుభవాన్ని బహిర్గతం చేసింది. ఆధునిక కాలంలో ఇది ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక ప్రతిఘటనకు ప్రధాన ఆయుధంగా మారింది.

గుస్సాడి నృత్యం రాజ్ గోండ్ ఆదివాసీలకు చెందిన ప్రాచీన యుద్ధ ఆచార నృత్యం. శరీరంపై వేసుకునే వేషధారణ, పాదాల మ్రోగుడు, సమూహ నృత్య విధానం గోండుల సమిష్టి జీవన తత్వాన్ని ప్రతిబింబిస్తాయి. గుస్సాడి ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి, అడవితో ఉన్న ఆధ్యాత్మిక సంబంధానికి సూచిక. ఆధిపత్య సమాజాల చేతుల్లో అణచివేయబడిన ఆదివాసీ చరిత్రను, వారి గౌరవాన్ని, వీరత్వాన్ని ఈ నృత్యం ప్రతీకాత్మకంగా ప్రకటిస్తుంది.

లంబాడి (బంజారా) నృత్యాలు గిరిజన సంచార జీవన సంస్కృతికి ప్రతిరూపం. రంగురంగుల వస్త్రాలు, సమూహ కదలికలు, పాటలతో కూడిన ఈ నృత్యాల్లో మహిళల పాత్ర విశేషం. లంబాడి నృత్యాలు స్త్రీల శ్రమను, స్వేచ్ఛను, సామూహిక ఆనందాన్ని ప్రతిబింబిస్తాయి. చరిత్రలో అణచివేత, అవమానాలను ఎదుర్కొన్న బంజారా సమాజం తమ సంస్కృతిని నృత్య పాటల రూపంలో కాపాడుకుంటూ వచ్చింది. ఇది ఒక రకంగా సాంస్కృతిక స్వీయరక్షణ.

ఈ మూడు కళారూపాల్లో ఒక సామాన్య ధార కనిపిస్తుంది మౌనం చెరిపే స్వరం. అధికారిక చరిత్ర, ప్రామాణిక సాహిత్యం పక్కన పెట్టిన దళిత, ఆదివాసీ, బహుజన వర్గాల జీవితాలను ఇవి కేంద్రంగా ఉంచుతాయి. భాష, శబ్దం, శరీరం, లయల ద్వారా తమ అస్తిత్వాన్ని ప్రకటించుకుంటాయి. అందువల్ల ఇవి కేవలం జానపద కళలు మాత్రమే కాదు ; సామాజిక చైతన్యానికి, సాంస్కృతిక ప్రతిఘటనకు ప్రతీకలు.

ముగింపుగా చెప్పాలంటే, డప్పు, గుస్సాడి, లంబాడి నృత్యాలు అణగారిన వర్గాల ఆనందం, బాధ, పోరాటం, గౌరవం అన్నిటినీ కలిపిన సాంస్కృతిక స్వరాలు. వీటిని అధ్యయనం చేయడం అంటే కేవలం కళను అధ్యయనం చేయడం కాదు; అణచివేయబడిన సమాజాల చరిత్రను, వారి జీవన తత్వాన్ని అర్థం చేసుకోవడమే.

11. జానపద ప్రదర్శన కళలు –ప్రజా చైతన్య సాధన

జానపద ప్రదర్శన కళలు ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన శక్తివంతమైన సాధనాలు. చదువు లేని సమాజాల్లో కూడా ఈ కళలు ప్రజలకు రాజకీయ, సామాజిక అవగాహనను కల్పించాయి. ముఖ్యంగా తెలంగాణ రైతాంగ సాయుధ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

పోరాటం, తెలంగాణ ఉద్యమం వంటి చారిత్రక సందర్భాలలో జానపద కళలు ప్రజలను ఉద్యమాల వైపు మళ్లించాయి
.

ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే జానపద కళలు ప్రజలకు బోధించలేదు; ప్రజలతో కలిసి ఆలోచించాయి. ఈ సహ భాగిత్వమే వాటి అసలైన బలం.

12. ఆధునిక తెలుగు సాహిత్యంపై జానపద ప్రభావం

ఆధునిక తెలుగు సాహిత్యం తన స్వరూపాన్ని నిర్మించుకునే క్రమంలో జానపద సాహిత్యం నుంచి విశేషమైన ప్ర భావాన్ని స్వీకరించింది. ఒక వైపు పాశ్చాత్య సాహిత్య ధోరణులు, ఆధునిక భావజాలాలు తెలుగు సాహిత్యాన్ని ప్రభావి తం చేసినప్పటికీ, మరో వైపు ప్రజల జీవన అనుభవాల నుంచి పుట్టిన జానపద సంప్రదాయం ఆధునిక రచనలకు భాష , భావం, నిర్మాణం పరంగా లోతైన పునాదిని అందించింది. ఈ ప్రభావం కేవలం శైలీ పరిమితంగా కాకుండా, దృక్పథ ం, సామాజిక చైతన్యం స్థాయిలోనూ స్పష్టంగా కనిపిస్తుంది.

భాషా స్థాయిలో జానపద ప్రభావం గణనీయమైనది. ఆధునిక కవిత్వం, కథ, నవలల్లో గ్రామీణ మాండలికాలు, నుడికారాలు, సామెతలు విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. గురజాడ అప్పారావు ప్రారంభించిన వ్యావహారిక భా షా ఉద్యమం తరువాత, ప్రజల మాట్లాడే భాషనే సాహిత్య భాషగా స్వీకరించాలనే ధోరణి బలపడింది. ఇది జానపద భా షా సంప్రదాయానికి ఆధునిక రూపమే.

విషయాల పరంగా జానపద ప్రభావం. ఆధునిక తెలుగు సాహిత్యంలో రైతుల జీవితం, కూలీలశ్రమ, దళిత--బహుజన వర్గాల అనుభవాలు, గిరిజన జీవన విధానాలు ప్రధాన ఇతివృత్తాలుగా మారాయి. ఇవి జానపద గీతాలు, కథ ల్లో ఎప్పటినుంచో ఉన్న అంశాలే. ఆధునిక రచయితలు ఈ ప్రజా అనుభవాలను కొత్త సామాజిక--రాజకీయ దృక్పథం తో మలిచారు.

కథన నిర్మాణంపై ప్రభావం. జానపద కథలలో కనిపించే సరళత, ప్రత్యక్షత, సంఘటనల ఆధారిత కథనం ఆ ధునిక కథలలో, నవలలలో కనిపిస్తుంది. ఫ్లాష్ బ్యాక్ లు, పునరుక్తులు, గీతాత్మక భాగాలు వంటి నిర్మాణ పద్ధతులు జా నపద సంప్రదాయానికి దగ్గరగా ఉంటాయి. ముఖ్యంగా కథ–పాట–సంభాషణల సమ్మేళనం ఆధునిక నాటకాలు, వీధినా టకాలలో స్పష్టంగా కనిపిస్తుంది.

కవిత్వంపై జానపద ఛాయ. ఆధునిక కవిత్వంలో లయ, పునరుక్తి, మౌఖిక శైలి, నినాదాత్మకత పెరిగాయి. గద్ద ర్, వంగపండు ప్రసాద్, సిరివెన్నెల వంటి కవులు జానపద గీతాల శక్తిని ఆధునిక భావజాలంతో మేళవించారు. ఇది క విత్వాన్ని పాఠ్యస్థాయికి మాత్రమే కాకుండా, ప్రజా వేదికలకు తీసుకువచ్చింది.

సామాజిక చైతన్య పరంగా ప్రభావం. జానపద సాహిత్యం ఎప్పటినుంచో అధికారిక చరిత్రకు ప్రత్యామ్నాయంగ ా ప్రజల కథను చెప్పింది.ఆధునిక తెలుగు సాహిత్యం కూడా ఇదే మార్గాన్ని కొనసాగిస్తూ, కుల వివక్ష, లింగ అసమానత , అణచివేత వంటి అంశాలపై స్పష్టమైన విమర్శను అందిస్తోంది. ఇది జానపద సంప్రదాయం నుంచి వచ్చిన ప్రజాస్వా మ్య దృక్పథమే.

నాటకం మరియు ప్రదర్శన కళల్లో జానపద ప్రభావం. ఆధునిక తెలుగు నాటకాలు, వీధినాటకాలు జానపద కళారూపాల నుంచి ప్రేరణ పొందాయి. బుర్రకథ, ఒగ్గుకథ, వీధి నాటకాల శైలులు సమకాలీన రంగస్థల సాహిత్యానికి ప్ర పాణం పోశాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ఆధునిక తెలుగు సాహిత్యం జానపద సంప్రదాయాన్ని వదిలి ముందుకు సాగలేదు; దానిని తనలోనే మేళవించుకుని కొత్త అర్థాలను సృష్టించింది. జానపద ప్రభావం లేకుండా ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు.

13. జానపద ప్రదర్శన కళలు – లిఖిత సాహిత్యానికి ప్రత్యామ్నాయ ధార

జానపద ప్రదర్శన కళలను లిఖిత సాహిత్యానికి అనుబంధంగా మాత్రమే చూడటం సరికాదు. ఇవి ఒక ప్రత్యామ్నాయ సాహిత్య ధార. అధికారిక చరిత్రలు, గ్రంథసాహిత్యం పట్టించుకోని ప్రజల జీవితాన్ని ఈ కళలు భద్రపరిచాయి. ఈ దృష్టితో చూస్తే, జానపద ప్రదర్శన కళలు లేకుండా తెలుగు సాహిత్య చరిత్ర అసంపూర్ణమే.

14. విమర్శనాత్మక విశ్లేషణ : పరిమితులు –సమస్యలు

జానపద ప్రదర్శన కళలు (బుర్రకథ, ఒగ్గుకథ, డప్పు, గుస్సాడి, లంబాడి నృత్యాలు మొదలైనవి) అణగారిన వర్గాల సాంస్కృతిక స్వరాలుగా, ప్రజల చైతన్యాన్ని ప్రతిబింబించే కళారూపాలుగా గొప్ప ప్రాధాన్యతను కలిగి ఉన్నప్పటికీ, వాటి అధ్యయనం, ప్రదర్శన, పరిరక్షణ పరంగా అనేక పరిమితులు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వీటిని విమర్శనాత్మకంగా విశ్లేషించడం సమకాలీన సాహిత్య సాంస్కృతిక అధ్యయనానికి అత్యవసరం.

లిఖిత ఆధారాల కొరత ప్రధాన సమస్య. జానపద కళలు ప్రధానంగా మౌఖిక సంప్రదాయాలపై ఆధారపడినవిగా ఉండటంతో, వాటి మూలరూపాలు కాలక్రమేణా మార్పులకు లోనవుతున్నాయి. దీని వల్ల అసలు కథనాలు, పద్యాలు , లయలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. అకాడమిక్ అధ్యయనానికి అవసరమైన ప్రామాణిక పాఠ్యాలు, ఆర్కైవ్?లు పరిమితంగా ఉండటం పరిశోధకులకు అడ్డంకిగా మారుతోంది.

ప్రదర్శన--సందర్భాల పరిమితి. గతంలో గ్రామీణ సమాజ జీవనంతో సహజంగా ముడిపడి ఉన్న ఈ కళలు, ఆధునిక కాలంలో పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాలు, వేదికలకే పరిమితమవుతున్నాయి. సహజ ప్రజాజీవితానికి దూరమవడం వల్ల ఈ కళల్లోని సహజత్వం, సామాజిక తీవ్రత కొంతమేర తగ్గిపోతోంది.

వ్యాపారీకరణ మరియు ఉపరితలీకరణ. సాంస్కృతిక ఉత్సవాలు, టూరిజం, మీడియా ప్రభావంతో జానపద కళలు ఆకర్షణీయ ప్రదర్శనలుగా మారుతున్నాయి. దీని వల్ల వాటి అంతర్లీన సామాజిక సందేశం, నిరసన స్వరం బలహీనపడుతోంది. అణచివేతపై ప్రశ్నలు వేయాల్సిన కళ, కేవలం వినోద సాధనగా మారిపోతున్న ప్రమాదం ఉంది.

అధిపత్య వర్గాల దృష్టికోణం. జానపద కళలపై జరిగే అనేక అధ్యయనాలు బయటివారి (ఎలిటిస్టిక్/అకాడమిక్) దృష్టితోనే జరుగుతున్నాయి. కళాకారుల స్వరం, వారి అనుభవాలు, వారి వ్యాఖ్యానాలు పూర్తిగా ప్రతిఫలించకపోవడం వల్ల అసలైన అర్థాలు వక్రీకరించబడే అవకాశముంది. ఇది ఒక రకమైన సాంస్కృతిక ఉపనివేశవాదం గా కూడా భావించవచ్చు.

కళాకారుల ఆర్థిక–సామాజిక అసురక్షిత స్థితి. డప్పు కళాకారులు, ఒగ్గుకథకులు, గిరిజన నర్తకులు ఇంకా సామాజికంగా, ఆర్థికంగా అణగారిన స్థితిలోనే ఉన్నారు. వారి కళకు గుర్తింపు లభించినా, జీవన భద్రత, ఆరోగ్యం, విద్య వంటి మౌలిక అవసరాలు తీరడం లేదు. కళకు గౌరవం, కళాకారుడికి అవమానం అనే విరోధాభాసం కొనసాగుతోంది. ఆరవది, తరతరాల మధ్య అంతరాయం. యువత ఆధునిక మీడియా, ఉద్యోగ అవకాశాల వైపు మళ్లడంతో సంప్రదాయ కళలను కొనసాగించేందుకు ఆసక్తి తగ్గుతోంది. దీనివల్ల శిక్షణ, వారసత్వ మార్పిడి ప్రక్రియలో అంతరాయం ఏర్పడుతోంది. భవిష్యత్తులో ఈ కళలు కేవలం ప్రదర్శన వస్తువులుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

చివరిగా, అకాడమిక్ పాఠ్యక్రమాల్లో పరిమిత స్థానం. జానపద ప్రదర్శన కళలకు విశ్వవిద్యాలయ స్థాయిలో సరైన ప్రాధాన్యత, సమగ్ర అధ్యయన రూపకల్పన ఇంకా పూర్తిగా సాధ్యం కాలేదు. ఇవి అనుబంధ అంశాలుగా మాత్రమే మిగలడం వల్ల లోతైన పరిశోధనకు అవకాశం తగ్గుతోంది.

ముగింపుగా చెప్పాలంటే, జానపద ప్రదర్శన కళలపై విమర్శనాత్మక విశ్లేషణలో వాటి మహత్తును గుర్తించడమే కాకుండా, ఎదుర్కొంటున్న పరిమితులు – సమస్యలను స్పష్టంగా చూడాలి. అప్పుడే ఈ కళలను జీవంతంగా కాపాడుతూ, అణగారిన వర్గాల సాంస్కృతిక స్వరాన్ని సమాజ కేంద్రానికి తీసుకురావడం సాధ్యమవుతుంది.

15. సమకాలీన సందర్భంలో జానపద ప్రదర్శన కళల ప్రాముఖ్యం

ప్రపంచీకరణ, ఆధునికీకరణ, డిజిటల్ మీడియా విస్తరణ వంటి పరిణామాల నేపథ్యంలో జానపద ప్రదర్శన కళల ప్రాధాన్యం మరింత పెరిగింది. ఒకవైపు ఆధునిక వినోద సాధనాలు ప్రజలపై ప్రభావం చూపుతున్నప్పటికీ, మరోవైపు ప్రజల అస్మిత, స్థానిక సంస్కృతి, భాషా స్వరూపం ప్రమాదంలో పడుతున్నాయి. ఈ సందర్భంలో జానపద ప్రదర్శన కళలు సాంస్కృతిక ప్రతిఘటన సాధనాలుగా ఎదుగుతున్నాయి. జానపద కళలు స్థానికతను, ప్రాంతీయ అనుభవాలను కాపాడుతూ, ప్రపంచీకరణలో మాయమవుతున్న ప్రజల గొంతును నిలబెడతాయి. అందువల్ల సమకాలీన సమాజంలో వీటి పాత్ర కేవలం సంరక్షణాత్మకమైనది కాకుండా, చైతన్యాత్మకమైనది కూడా.

16. తులనాత్మక విమర్శ : శాస్త్రీయ సాహిత్యం – జానపద సాహిత్యం – ఆధునిక సాహిత్యం

తెలుగు సాహిత్య పరంపరను సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే శాస్త్రీయ (క్లాసికల్) సాహిత్యం, జానపద సాహిత్యం, ఆధునిక సాహిత్యం అనే మూడు ప్రధాన ప్రవాహాలను తులనాత్మకంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఇవి కాలపరంగా మాత్రమే కాకుండా, భాష, దృక్పథం, రచనా విధానం, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో పరస్పర భిన్నత్వం కలిగి ఉన్నప్పటికీ, ఒకదానిపై ఒకటి ప్రభావం చూపుకుంటూ అభివృద్ధి చెందాయి.

i. **శాస్త్రీయ సాహిత్యం:** శాస్త్రీయ సాహిత్యం సంస్కృత ప్రభావంతో, శాస్త్రబద్ధ నియమాలతో రూపుదిద్దుకుంది. వ్యాకరణం, అలంకార శాస్త్రం, ఛందస్సు వంటి నియమాలకు లోబడి రచనలు జరిగాయి. ఇది ప్రధానంగా రాజసభలు, విద్వాంసుల వర్గాలను లక్ష్యంగా చేసుకుని సాగింది. ఇతిహాసాలు, కావ్యాలు, పురాణాలు, శతకాలు వంటి రూపాలు ఇందులో ప్రధానమైనవి.పరిమితి ఏమిటంటే, ఈ సాహిత్యం సామాన్య ప్రజల జీవన అనుభవాలకు దూరంగా ఉండటం. కులవ్యవస్థ, అధికార సంబంధాలు, స్త్రీ–పురుష అసమానతలు వంటి అంశాలను ప్రశ్నించడంలో ఇది తరచూ మౌనంగా నిలిచింది.

ii. **జానపద సాహిత్యం :** జానపద సాహిత్యం ప్రజల నిత్యజీవితం నుంచి పుట్టింది. ఇది మౌఖిక సంప్రదాయంపై ఆధారపడి, పాట, కథ, ప్రదర్శన రూపాల్లో వికసించింది. భాష సరళమైనది, మాండలికతతో కూడినది. శ్రమజీవుల అనుభవాలు, ఆనందాలు, బాధలు, పోరాటాలు దీనికి కేంద్రబిందువులు. జానపద సాహిత్యం అధికారిక నియమాలకు లోబడదు. అందుకే ఇది ప్రజల స్వేచ్ఛా స్వరం. అయితే, లిఖిత ఆధారాల కొరత, కాలక్రమేణా రూపాంతరం చెందడం వంటి పరిమితులు ఉన్నాయి.

iii. **ఆధునిక సాహిత్యం :** ఆధునిక సాహిత్యం వలస పాలన, జాతీయోద్యమం, సామాజిక సంస్కరణ ఉద్యమాల ప్రభావంతో రూపుదిద్దుకుంది. ఇది వ్యక్తి అనుభవాన్ని, సామాజిక అసమానతలను, రాజకీయ చైతన్యాన్ని కేంద్రంగా చేసుకుంది. కవిత, కథ, నవల, నాటకం వంటి రూపాలు కొత్త శైలుల్లో విస్తరించాయి. ఆధునిక సాహిత్యం శాస్త్రీయ సాహిత్యపు భా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

షా కఠినతను విడిచిపెట్టి, జానపద సాహిత్యపు ప్రజాస్వామ్య భాషను స్వీకరించింది. అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో ఇది కూడా ఎలిటిస్టిక్ వర్గాల పరిధిలోనే పరిమితమైందనే విమర్శ ఉంది.

తులనాత్మకంగా చూస్తే, శాస్త్రీయ సాహిత్యం నియమబద్ధ శైలికి ప్రతీక, జానపద సాహిత్యం ప్రజల స్వేచ్ఛా స్వరం, ఆధునిక సాహిత్యం ఈ రెండింటి మధ్య వంతెనగా నిలుస్తుంది. ఆధునిక సాహిత్యం శాస్త్రీయ సంప్రదాయాల నుంచి నిర్మాణాన్ని, జానపద సంప్రదాయాల నుంచి ప్రజాస్వామ్య దృక్పథాన్ని స్వీకరించి, సమకాలీన అవసరాలకు అనుగుణంగా మార్పు చెందింది. ఈ మూడు ప్రవాహాల పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకున్నప్పుడే తెలుగు సాహిత్య సమగ్రత స్పష్టమవుతుంది.

17. జానపద ప్రదర్శన కళలు –సాహిత్య చరిత్ర పునఃపఠనానికి ఆధారం

సాహిత్య చరిత్రను ఇప్పటివరకు ప్రధానంగా గ్రంథాల ఆధారంగా రాయడం జరిగింది. కానీ జానపద ప్రదర్శన కళలను అధ్యయనం చేయడం ద్వారా ప్రజల కోణం నుంచి సాహిత్య చరిత్రను పునఃపఠనం చేయవచ్చు.
ఇది అధికారిక చరిత్రల పాక్షికతను ప్రశ్నిస్తుంది. అణగారిన వర్గాల అనుభవాలు, వారి పోరాటాలు, వారి సంస్కృతి సాహిత్య చరిత్రలోకి ప్రవేశించడానికి జానపద కళలు మార్గం వేస్తాయి.

18. విమర్శనాత్మక ముగింపు విశ్లేషణ

జానపద ప్రదర్శన కళలు కేవలం గతానికి చెందిన సంప్రదాయాలు కావు. ఇవి సజీవ సాంస్కృతిక వ్యవస్థలు. అయితే ప్రభుత్వ విధానాలు, అకాడమిక్ నిర్లక్ష్యం, వాణిజ్య దోపిడీ వల్ల ఈ కళలు తమ అసలైన ప్రజా స్వరూపాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి జానపద కళల అధ్యయనం కేవలం డాక్యుమెంటేషన్?కు పరిమితం కాకుండా, సామాజిక న్యాయం, సాంస్కృతిక సమానత్వం వంటి అంశాలతో ముడిపడాలి. ఇదే నిజమైన విమర్శనాత్మక దృష్టి.

19. ఉపసంహారం

తెలుగు జానపద ప్రదర్శన కళలు ప్రజాజీవితం నుంచి పుట్టిన సాహిత్య స్వరూపాలు. ఇవి ప్రజల చరిత్రను, సంస్కృతిని, పోరాటాలను వేదికపై జీవింపజేశాయి. లిఖిత సాహిత్యానికి ప్రత్యామ్నాయంగా కాకుండా, దానికి మూలాధారంగా ఈ కళలను చూడాలి. తెలుగు సాహిత్య అధ్యయనం జానపద ప్రదర్శన కళలను కేంద్రంగా చేసుకున్నప్పుడు మాత్రమే సమగ్రతను సాధిస్తుంది. అందువల్ల ఈ కళలను ప్రధాన సాహిత్య అధ్యయనంలో భాగంగా చేర్చడం అత్యవసరం.

ఆధార గ్రంథాలు :

1. డా.మిక్కిలినేని రాధాకృష్ణ మూర్తి – తెలుగు వారి జానపద కళారూపాలు, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 1992
2. డా.బిరుదురాజు రామరాజు – తెలుగు జానపద గేయ సాహిత్యం, తెలుగు అకాడమీ, హైదరాబాద్, 2015.
3. డా.కె.ఆశాజ్యోతి – తెలుగు, కన్నడ జానపద గిరిజన సాహిత్యం – తులనాత్మకత, ఆశాజ్యోతి ప్రచురణలు, బెంగుళూరు, 2024.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విద్యావ్యవస్థలో భారతీయ జ్ఞానసంపద పరిరక్షణకు ప్రదర్శన కళలు మరియు సాహిత్య పాత్ర

ఎమ్.వి.విశ్వనాథ్,
డిపార్ట్మెంట్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (భరతనాట్యం ఫ్యాకల్టీ),
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

భారతదేశము ఒక జ్ఞానపీఠం, ఒక విద్యాపీఠం, కళలకు – కళాకారులకు కళాపీఠం.భారతీయసంస్కృతిజ్ఞానం, అనుభవం , ఆచరణాల సమ్మేళనం.వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, శాస్త్రాలు మౌఖిక సాంప్రదాయ విద్యను అనుసరిస్తుంది మరియు గురు – శిష్య పారంపర్య ఇప్పటి తరాలకు కూడా ఎన్నో విషయాలను అందజేస్తుంది మన భారతదేశం.

జ్ఞానము +విద్య + యోగం+ కర్మ ఇవన్నిటిని కలిపితే భారతీయ జ్ఞాన సంపద.

సింధు నాగరికతలో పశుపతినాథుడిగా, యోగా నవ నాథ చరిత్రలో ఆదినాథుడిగా ఇప్పటికీ ఎప్పటికీ లోకనాథుడిగా ఆ శంకరుణ్ణి స్మరిస్తూ ఆయన చేసినటువంటి ఢమరుకనాదం సృష్టిగా భావిస్తాం.

శ్లోకము:

నాదం బ్రహ్మేతి నిష్పతిః |

నాదేశ్వరం ప్రతిష్ఠతః ||

నాదం పరబ్రహ్మం – సృష్టికి మూలమైన పరబ్రహ్మ స్వరూపమే ఈ నాదం ఈ నాదమే విశ్వాన్ని నియంత్రించే ఆధ్యాత్మిక శక్తిగా భారతీయ తత్వ శాస్త్రం పేర్కొంటుంది. నాగరికత నుంచి అనాగరికత వరకు మానవ ప్రయాణంలో నాదం మార్గదర్శక శక్తిగా నిలిచింది. శబ్దం లయగా, లయ శాస్త్రంగా మారిన క్రమంలో మానవుడు సంస్కృతిక క్రమం మరియు చైతన్యాన్ని పొందాడు.

నాదం ⟶ శక్తి ⟶ శబ్దం ⟶ భాష ⟶ భావం ⟶ రసం ⟶ చైతన్యం.

భారతీయ తత్వ శాస్త్రం ప్రకారం నాదం శక్తి స్వరూపం. ఆ శక్తి శబ్దంగా మారి శబ్దం భాషగా రూపాంతరంచెందుతుంది. భాష భావాన్ని మోస్తుంది, భావం రసాన్ని ఉత్పత్తి చేస్తుంది, రసం అనుభవంగా మారినప్పుడే పిల్లలో జ్ఞానం స్థిరపడుతుంది. నాదం నుండి ఉద్భవించిన శబ్దాన్ని ప్రదర్శన కళల ద్వారా శారీరానుభవంగా మార్చి భాష – భావ – రసాల సమన్వయంతో పిల్లలలో చైతన్యాని వికసింపచేయటమే ఈ విశ్లేషణ ప్రణాళిక యొక్కప్రధాన లక్ష్యం.

ఆ ఢమరుక నాదం నుండి వచ్చిన లయను మాహేసుని సూత్రములుగా పానిని మహర్షి గ్రహించి సంస్కృతి వ్యాకరణానికి మూలమైన సూత్రములుగా ధ్వనిని బీజాక్షరాలుగా లోకానికి వివరించడం జరిగింది.

అదే ఢమరుక ధ్వనిలోని నాద తత్వాన్ని నందీశ్వరుడు గ్రహించి, ఆ ధ్వనిని సూత్రాల ఆధారంగా మృదంగాన్ని కనుగొన్నట్లు, మృదంగం ద్వారా ఉద్భవించిన నాదాన్ని "మృదంగభోధిని" గా అభివర్ణిస్తూ, దాని ఆధారంగా వివిధ జాతులు, తాళాలు, లయ విన్యాసాలను శాస్త్రీయ క్రమంలో అభివృద్ధి చేశారు. ఈ జతి – తాళ నిర్మాణాలు మంత్రబీజాక్షరాల గణితాత్మక సమన్వయంతో రూపొందినవిగా భావించబడతాయి. అందువల్ల నాదం, లయం, తాళం అనే మూల సూత్రాలే ప్రదర్శన కళలకు ప్రాథమిక ఆధారములు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

విద్యావ్యవస్థలో భాష వ్యక్తీకరణకు రస సిద్ధాంతాలకు ముఖ్యపాత్ర చేపట్టాలి. నేటి విద్యావ్యవస్థలో విలువాదారిత విద్య అవసరం పెరుగుతున్న నేపథ్యంలో నృత్య కళల ద్వారా భారతీయ జ్ఞాన సంపదను విద్యార్థులకుపరిచయం చేయడం అత్యంత అవసరమైనది.

శ్లోకము:

న వేదాచార శాస్త్రణి న కళానచ కర్మచ |

నాట్యే స్మిన్ దృశ్యతే యన్న తస్మా నాట్యం ప్రచక్షతే ||

N.S - Ch-1(1.114-1.115)

వేదాలలో, శాస్త్రాలలో, కళలలో, కర్మలో ఉన్నది అన్ని నాట్యంలో దర్శనమిస్తాయి అందుకే నాట్యాన్ని పంచమ వేదంగా పేర్కొన్నారు.

శ్లోకము:

ఋగ్వేదాత్ పాఠ్యం జాగృహే

సామవేదత్ గీతమేవచ |

యజుర్వేదా ద భినయన్

రసానదర్వణాదపి ||

ఋగ్వేదం నుండి పాఠ్యం, సామవేదం నుండి గానం, యజుర్వేదం నుండి అభినయం, అధర్వణవేదం నుండి రసం.ఇలా నాలుగు వేదాలు నుండి సారసమగ్ర రూపమే పంచమావేదమైన నాట్యశాస్త్రము. నాట్యశాస్త్రం భారతీయ కళా జ్ఞానానికి మూల గ్రంథంగా నిలుస్తుంది. భరతముని నాట్యాన్ని "పంచమవేదంగా" పేర్కొనడం ద్వారా నృత్యానికి జ్ఞాన పరంపరలో ఉన్న స్థానం స్పష్టమవుతుంది. యునెస్కో సంస్థ 2025 ఏప్రిల్ 17న భారతీయ ప్రదర్శన కళలకు మూలగ్రంథంగా నాట్యశాస్త్రమునుగుర్తించి, " మెమొరి ఆఫ్ ది వరల్డ్ ఇంటర్నేషనల్ రిజిస్టర్ " లో నమోదు చేసినట్లు పేర్కొనబడింది. ఇది నాట్యశాస్త్రానికి ఉన్నవిశ్వవ్యాప్త ప్రాముఖ్యతను మరింత బలపరుస్తుంది. ఇప్పటికే భారతీయ ఉన్నత విద్యావ్యవస్థలో, ముఖ్యంగా పీజీ స్థాయిలో, ఆంగ్లము, తెలుగు, హిందీ వంటి భాషా సంబంధిత సిలబస్లలో నాట్యశాస్త్ర మూల సిద్ధాంతాలు విస్తృతంగా అధ్యయనం చేయబడుతున్నాయి. నాట్యశాస్త్రంలోని ఆరో, ఏడో, ఎనిమిదో ఆదాయాలు – రస సిద్ధాంతం, భావభినయం, అభినయ విధానాలువంటి అంశాల ద్వారా భాషా సాహిత్య విశ్లేషణకు, భావ ప్రకటనకు, సాంస్కృతిక అవగాహనకు ప్రామాణిక ఆధారాలుగా నిలుస్తున్నాయి. ఈ అధ్యాయాలను విద్యార్థులు విద్యాభ్యాసం లో భాగంగా అధ్యయనం చేస్తూ, స్మరిస్తూ, భాషా – సాహిత్య – ప్రదర్శన కళల మధ్య ఉన్న అంతర్గత సంబంధాన్ని గ్రహిస్తూ ముందుకు సాగుతున్నారు.

శ్లోకము:

లోకవృత్తాను కరణం నాట్యమే తత్ప్రవిశ్యతి ! N.S Ch-1(1.107)

నాట్యం సమాజ జీవితం, మానవ విలువలు, అనుభవాలు నేర్పే సాధనం అని చెప్పబడింది.

శ్లోకము: ***నాట్యం నృత్తం తథా నృత్యం త్రివిదం కర్మ కీర్తితం !*** N.S Ch-1(1.89)

నాట్యము మూడు విధాలుగా చెప్పబడింది – నాట్యం, నృత్తం, నృత్యం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

1) నాట్యం – రసాభినయవ్యంజనం నాట్యమిత్యభిధీయతే. (1.92)

2) నృత్తం – యత్ తాళలయసంయుక్తం నృత్తం తత్ సముదాహృతం. (1.90)

3) నృత్యం – భావభినయ సంయుక్తం నృత్యమిత్యభిధీయతే. (1.91)

నాట్యము నృత్తము నృత్యము ఇవి ఒక జ్ఞాన వ్యవస్థ, కేవలం వినోదం కాదు అది శరీరం ద్వారా జ్ఞాన ం ప్రసారం చేసే శాస్త్రీయ ప్రక్రియ. రసభావ సిద్ధాంతం ఆంగీక, వాచక, ఆహార్య, సాత్విక అభినయాలు మరియ ు గురు శిష్య పారంపర్య ఇవన్నీ కూడా మనిషిని మానవుడిగా నిలబెట్టే మూల సిద్ధాంతాలు.

శరీర కదలిక ద్వారా నృత్యం జ్ఞానాన్ని ప్రసారం చేస్తే సాహిత్యం దానిని సూత్రీకరిస్తుంది. ఈ ప్రక్రియ భా రతీయ జ్ఞాన సంపదను జీవిత వారసత్వంగా నిలుపుతుంది.

ఉపనిషత్తులు, భగవద్గీత, భక్తి సాహిత్య జీవన తత్వాన్ని బోధిస్తాయి. ఇవి విద్యార్థులలో ఆలోచనా శక్తి ని, ఆత్మ విశ్లేషణను పెంపొందిస్తాయి. సాహిత్యం ద్వారా భాష నైపుణ్యాలు, సృజనాత్మక రచన, విమర్శనాత్మక ఆలోచన అభివృద్ధి చెందుతుంది భారతీయ ప్రదర్శన కళలు సాహిత్యంపై కొంత శాస్త్రీయ పునాదిని కలిగి ఉన్నాయి ఎందుకంటే నాట్యశాస్త్రం, అభినయదర్పణం, దశరూపకం వంటి గ్రంథాలు కళలకు శాస్త్రీయ ఆధారం.

పదాలు ⟶ భావాలు ⟶ రాగాలు ⟶ తాళాలు

ఇవన్నీ కలిసి సంపూర్ణ జ్ఞాన అనుభూతిని కలిగిస్తాయి.

విద్య అనేది కేవలం ఉపాధి సాధనకు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, విలువల బోధనకు ము ఖ్యమైన సాధనం. భారతీయ విద్యా పరంపరలో జ్ఞానం అనేది జీవన విధానంలో అనుసంధానమయ్యి ఉంది.

ఆధునిక విద్యావ్యవస్థలో సాంకేతిక వైజ్ఞానిక ప్రాధాన్యం పెరిగినప్పటికీ భారతీయ జ్ఞాన సంపదను విద్య లో భాగం చేయడం అత్యంత అవసరం.

శ్లోకము:

న హి జ్ఞానం న హి కళా సా విద్యా న సా కళా |

నాసౌ యోగో న కర్మ నాట్యేస్మిన్ యన్న దృశ్యతే || N.S Ch-1 (1.116-1.117).

నాట్యంలో కనిపించని జ్ఞానం లేదు, నాట్యంలో లేనటువంటి కళ లేదు. విద్య, కళా, మొగం, కర్మ ఇవన్నీ నాట్యంలో దర్శ నమిస్తాయి.

భావాత్మిక విద్య ఆధారిత సమగ్ర విద్యావిధానం: విద్యార్థులు శ్రవణ విద్య ద్వారా పాడుతూ – వింటూ శబ్దం, స్వరం, అ ర్థం మధ్య సంబంధాన్ని గ్రహిస్తారు. ఈ ప్రక్రియ వారి స్మృతి, లయబద్ధత, అంతర్గత ఏకాగ్రతను పెంపొందిస్తుంది. దర్శన విద్య ద్వారా నాటకాలు, నాటికలు, కళా ప్రదర్శనలు చూడటం వల్ల ధర్మం – అధర్మం, సత్కార్యం – దుష్కార్యం మధ్య తేడాను దృశ్య రూపంలో అర్థంచేసుకుంటారు. అనుభవాత్మక విద్యలో భాగంగా స్వయంగా నాటకాలలో పాల్గొనడ ం ద్వారా ఏ పాత్రను చేయవచ్చు, ఏ పాత్రనుచేయకూడదు , ఎలాంటి ప్రయోగాలు(Experiments) సమాజహితానికి అ నుకూలమో విద్యార్థులు ఆచరణాత్మకంగా తెలుసుకుంటారు. ఈ మూడు విధానాల సమ్మేళనంతో ఏర్పడే భావాత్మకవిద్య విద్యార్థులలో నైతిక స్పృహ, భాద్యతాభావం, స్వీయనియంత్రణను పెంపొందిస్తుంది. ఇలా శ్రవణ – దర్శన – అనుభవా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

త్మక విద్యల ద్వారా వికసించే భావాత్మక విద్య విద్యార్థిని కేవలం కళాకారుడిగా కాక, ధర్మబద్ధమైన బాధ్యతాయుత పౌరుడిగా తీర్చిదిద్దుతుంది.

శరీరమే గ్రంథం: నృత్యం ద్వారా భారతీయ జ్ఞాన సంపద సంరక్షణ

భారతీయ ప్రదర్శన కళల దృష్టిలో శరీరమే ఒక గ్రంథం. నృత్యం ద్వారా జ్ఞానం కేవలం వాచకం లేదాలికి తరూపంలో మాత్రమే కాక, శరీరాభినయ రూపంలో సాంకేతికీకరించబడుతూ తరతరాలకు సంక్రమిస్తుంది. ఆంగిక, వాచక, ఆహార్య, సాత్వికాభినయాల ద్వారా భావాలు, తాత్వికభావనలు, నైతిక విలువలు శరీరం అనే మాధ్యమంలో వ్యక్తమవుతాయి. అందువల్ల శరీర గ్రంథం అనగా జ్ఞానం అనుభవంగా మారి కదలిక, భావం, లయ ద్వారా సంరక్షింపబడే భారతీయ కళా సిద్ధాంతం రూపం. ప్రదర్శన కళలు పిల్లలో శారీరానుభవ ఆధారిత విద్య (Embodiedlearning) ను పెంపొందిస్తాయి.శరీరం ద్వారా నేర్చుకున్న జ్ఞానం అనుభవాత్మకంగా స్థిరపడుతుంది. నృత్యం, నాటకం వంటి కళల ద్వారా విద్యార్థులలో సౌందర్యం, మేధస్సు, భావానుబంధం, సృజనాత్మకత వికసిస్తాయి. ఇది కేవలం కళా నైపుణ్యాభివృద్ధికే కాక వారి వ్యక్తిత్వ నిర్మాణానికీ దోహదపడుతుంది. మన పూర్వీకులు నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు, పూజావిధానాలు, ఉత్సవ ప్రదర్శనలు – ఇవన్నీ ఒక విధమైన జీవాంత విద్యాప్రక్రియలే.

ఆచారం + ప్రదర్శన + విద్య – ఈ మూడు సమన్వయంతో ఏర్పడిన భారతీయ విద్యా విధానం పిల్లల మేధాశక్తి, నైతికస్పృహ, సామాజిక బాధ్యతను సమగ్రంగా పెంపొందిస్తుంది. ఈ దృష్టితో చూస్తే శరీరమే గ్రంథం, కళలే వారసత్వం, నృత్యము జ్ఞాన సంపద సంరక్షణకు శక్తివంతమైన సాధనగా నిలుస్తుంది.

భారతీయ జ్ఞాన సంపద పరిరక్షణ అనేది గ్రంథాలను భద్రపరచడమే కాదు; శరీరాలు, భావాలు, అనుభూతులద్వారా జ్ఞానాన్ని నిరంతరం పునఃసృష్టించడం.

తరగతి గది నుండి వేదిక వరకు:

జాతీయ విద్యా విధానం (NEP – 2020) సూచించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ, అనుభవాత్మక, బహుశాఖా మరియు నైపుణ్య ఆధారిత విద్యను అందించడమే ఈ విధానంలోని ప్రధాన లక్ష్యం. Indian Knowledge System (IKS) భావన ప్రకారం, విద్యను కేవలం పాఠ్యాంశాల స్థాయిలోనే పరిమితం చేయకుండా, వాటిని ప్రయోగిక స్థాయిలో అమలు చేయడం అత్యంత అవసరం. జ్ఞానం అనేది పుస్తకాలలోనే నిలిచిపోకుండా, తరగతి గదుల నుండి వేదికల వరకు విస్తరించి, అనుభవం ద్వారా విద్యార్థిలో స్థిరపడాలి. ఈ దృష్టితో ప్రదర్శన కళలు విద్యా వ్యవస్థల కీలక పాత్ర పోషిస్తూ, జ్ఞానాన్ని జీవిత అనుభవంగా మార్చుతున్నాయి.

సవాళ్లు మరియు పరిష్కారాలు:

ఆధునిక విద్యా వ్యవస్థలో సాంకేతిక మరియు ఉపాధి కేంద్రిత విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల భారతీయ జ్ఞాన సంపద, ప్రదర్శన కళలు మరియు సాహిత్యానికి తగిన స్థానం లభించకపోవడం ఒక ప్రధాన సవాలుగా కనిపిస్తుంది. శాస్త్రీయ కళలను అభ్యసించడానికి కావలసిన సమయం, క్రమబద్ధమైన సాధన మరియు నిరంతర మార్గదర్శకత్వానికి అనుగుణమైన అవకాశాలు విద్యార్థులకు పరిమితంగా ఉండటంవల్ల వారిలో ఉన్న సహజ ఆసక్తి పూర్తిస్థాయిలో వికసించలేకపోతున్న పరిస్థితి గమనించవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అంతేకాకుండా, నైపుణ్యమున్న గురువుల కొరత, పరిశోధనాధారిత బోధనకు తగిన ప్రోత్సాహం లేక పోవడం, పాఠ్యాంశాలలో భారతీయ జ్ఞాన సంపదకు పరిమిత స్థానం కల్పించబడటం వంటి అంశాలు కూడా పరిరక్షణకు అడ్డంకులుగా నిలుస్తున్నాయి. ఈ సవాళ్లను అధిగమించడానికి భారతీయ ప్రదర్శన కళలు మరియు సాహిత్యాన్ని విద్యా పాఠ్యాంశాలలో సమగ్రం చేయడం, అనుభవాత్మక విద్యా విధానాలను అమలుచేయడం, వర్క్ షాప్‌లు, ప్రదర్శనలు, గురు – శిష్య పరంపరను ప్రోత్సహించడం అవసరం.

అలాగే జాతీయ విద్యా విధానం – 2020 (NEP – 2020) సూచించిన విధంగా స్థానిక కళలు, భాషలు మరియు సంప్రదాయ జ్ఞానాన్ని ప్రధాన విద్యాదారిలోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఆసక్తిని మరింత బలపరచి,భారతీయజ్ఞాన సంపదను సుస్థిరంగా పరిరక్షించవచ్చు.

సంక్షిప్తాలు:

N.S – నాట్యశాస్త్రం. Ch – అధ్యాయం

గ్రంథావళి :

- కపిల వాత్స్యాయన్, భారతీయ శాస్త్రీయ నాట్యం, పబ్లికేషన్స్ డివిజన్, భారత ప్రభుత్వం.
- సునీల్ కోఠారి, భారతదేశంలోని శాస్త్రీయ నృత్యాలు, రూపా పబ్లికేషన్స్.
- డా. పద్మా సుబ్రహ్మణ్యం, కరణాలు -- భారత నాట్య సమగ్రత, భరత ఇలంగో ఫౌండేషన్.
- భారత ప్రభుత్వం, జాతీయ విద్యా విధానం -- 2020, విద్యాశాఖ, భారత ప్రభుత్వం.
- నిర్ణయసాగర్ ప్రెస్, బొంబాయి, చీఖ్రర్‌తీఖ్ఎ -- Nāṭyaśāstram – Bharata Muni
  సంపాదకులు: Pt. Kedarnath Sahityabhushana
  మాన్మోహన్ ఘోష్ -- English Translation, the Nāṭyaśāstra (Vol. I)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

తెలుగు సాహిత్యం: చారిత్రక పరిణామం, ధోరణులు మరియు సామాజిక ప్రభావం

Santhi Dhanavath

Ph.D. Research scholar

Suravaram prathapa Reddy Telugu university

Janapada girijana vignana peetam(warangal)

సారాంశం

తెలుగు సాహిత్యం భారతీయ సాహిత్య వారసత్వంలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందింది. ప్రాచీన కాలం నుంచి ఆధునిక యుగం వరకూ ఇది భాషా వికాసం, శైలీ నూతనత, భావ సమృద్ధి ద్వారా నిరంతర పరిణామాన్ని సాధించింది. కావ్యాలు, ప్రబంధాలు, భక్తి సాహిత్యం, అలాగే ఆధునిక గద్య–పద్య రచనలు తమ తమ కాలాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థుతులను స్పష్టంగా ప్రతిఫలించాయి. సామాజిక సంస్కరణ ఉద్యమాలు, జాతీయ భావజాలం, దళిత మరియు స్త్రీ ఉద్యమాల ప్రభావంతో తెలుగు సాహిత్యం కొత్త ఆలోచనలకు, కొత్త దిశలకు దారి తీసింది. ఈ పరిశోధన తెలుగు సాహిత్య చరిత్రను, ప్రధాన ధోరణులను మరియు సమాజంపై దాని ప్రభావాన్ని సమగ్రంగా విశ్లేషిస్తుంది.

కీలక పదాలు: తెలుగు సాహిత్య చరిత్ర, సాహిత్య పరిణామం, భక్తి మరియు ఆధునిక ధోరణులు, సామాజిక సంస్కరణలు, దళిత–స్త్రీ సాహిత్యం, సాంస్కృతిక ప్రభావం.

పరిచయం

తెలుగు సాహిత్యం భారతీయ సాహిత్య పరంపరలో ప్రాచీనతతో పాటు విశాలమైన సంపన్న వారసత్వాన్ని కలిగి ఉంది. ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తెలుగు భాషలో రూపొందిన సాహిత్యం అనేక శతాబ్దాల చరిత్రను ప్రతిబింబిస్తూ, కాలానుగుణంగా రూపాంతరాలు మరియు వికాసాలను సాధించింది. ప్రాచీన కావ్య సంప్రదాయం నుంచి మధ్యయుగ భక్తి సాహిత్యం, అక్కడి నుంచి ఆధునిక గద్య–పద్య ప్రక్రియల వరకు తెలుగు సాహిత్యం సమాజ జీవనానికి అద్దంలా నిలిచింది. రాజకీయ మార్పులు, మతపరమైన ఆలోచనలు, సామాజిక సంస్కరణ ఉద్యమాలు దీని స్వరూపాన్ని నిర్దేశించాయి. ఈ విధంగా తెలుగు సాహిత్యం సౌందర్యానుభూతితో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించే శక్తివంతమైన మాధ్యమంగా అభివృద్ధి చెందింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

2. పరిశోధనా విధానం

ఈ అధ్యయనం గుణాత్మక చారిత్రక–విశ్లేషణాత్మక పద్ధతిపై ఆధారపడి రూపొందించబడింది. తెలుగు సాహిత్య వికాసాన్ని సమగ్రంగా అవగాహన చేసుకునేందుకు ప్రాచీన శాసనాలు, కావ్యాలు, ప్రబంధాలు, గద్య రచనలు, సాహిత్య విమర్శ గ్రంథాలు మరియు ఆధునిక పరిశోధనా రచనలు ముఖ్యమైన ద్వితీయ వనరులుగా వినియోగించబడ్డాయి. కాలక్రమ విశ్లేషణ ద్వారా భిన్న యుగాల్లో ఏర్పడిన సాహిత్య ధోరణుల మార్పులను గుర్తించడమైందీ, అంశపర విశ్లేషణ ద్వారా రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు సాహిత్యంపై చూపిన ప్రభావాన్ని విశ్లేషించడమైంది. ఈ విధానంతో తెలుగు సాహిత్యాన్ని విస్తృతమైన మరియు సమగ్ర దృష్టితో అధ్యయనం చేయడం సాధ్యమైంది.

3. ప్రాచీన తెలుగు సాహిత్యం

3.1 ఆదికాలం మరియు నన్నయ యుగం

ప్రాచీన తెలుగు సాహిత్యానికి స్పష్టమైన రూపం నన్నయ భట్టారకుడితో ప్రారంభమైందని పండితులు అంగీకరిస్తారు. అందుకే ఆయనకు "ఆదికవి" అనే విశేష గౌరవం లభించింది. నన్నయ రచించిన *ఆంధ్ర మహాభారతం* తెలుగు కావ్య పరంపరలో ఒక మైలురాయిగా నిలిచింది. సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి అనువదించేటప్పుడు ఆయన కేవలం పదానువాదానికి పరిమితం కాక, స్థానిక సాంస్కృతిక భావాలు, ప్రజల ఆచారాలు, జీవన విలువలను సృజనాత్మకంగా సమన్వయపరిచారు. నన్నయ కవిత్వంలో శాస్త్రీయ దృక్పథం, వ్యాకరణ క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తాయి. ఆయన రచనలు తెలుగు భాషకు ప్రతిష్ఠను పెంచి, సాహిత్యాన్ని రాజాస్థాన పరిమితికి తీసుకెళ్లాయి. తదుపరి యుగాల కవులకు నన్నయ ప్రేరణగా, మార్గదర్శకుడిగా నిలిచి, తెలుగు కావ్య వికాసానికి బలమైన పునాదిని వేశారు.

3.2 తిక్కన–ఎర్రన యుగం

తిక్కన సోమయాజి కవిత్వంలో మానవీయ భావాలు, నైతిక ఆదర్శాలు స్పష్టంగా ప్రతిబింబించబడ్డాయి. ఆయన సరళమైన, కానీ లోతైన శైలిలో పాత్రల అంతర్ముఖ భావాలను జీవంతంగా, స్పష్టంగా చిత్రించారు. తిక్కన కవిత్వం తెలుగు భాషకు సంప్రదాయ బలాన్ని, భావవ్యక్తీకరణలో కొత్త ఆవిష్కరణలను తీసుకొచ్చింది. ఎర్రన ప్రగడ తన ప్రత్యేకమైన కవితా ప్రతిభతో ఆంధ్ర మహాభారతం అనువాదాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన పాటించిన శాస్త్రీయ నియమాలు, క్రమబద్ధమైన సాహిత్య నిర్మాణం తెలుగు కవిత్వానికి మరింత శక్తిని అందించాయి. ఈ తిక్కన–ఎర్రన యుగంలో తెలుగు కవిత్వం భావవ్యక్తీకరణ, శైలి, నిర్మాణ పరంగా పరిపక్వత సాధించి ఉన్నత సాహిత్య దశకు చేరింది. ఇరు కవుల కృషి వల్ల తెలుగు కవిత్వానికి

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

లోతైన భావసారం, ప్రామాణికత లభించడంతో పాటు, తరువాతి యుగాల్లో వచ్చిన కవులకు మార్గదర్శకంగా నిలిచింది.

4. మధ్యయుగ తెలుగు సాహిత్యం

4.1 శైవ–వైష్ణవ భక్తి ఉద్యమాలు

మధ్యయుగంలో శైవ–వైష్ణవ భక్తి ఉద్యమాలు తెలుగు సాహిత్యానికి కీలక దిశానిర్దేశకంగా నిలిచాయి. ఈ ఉద్యమాలు భక్తిని సాహిత్య ప్రధానాంశంగా మార్చి, ఆధ్యాత్మిక భావాలను సామాన్య ప్రజలకు సులభంగా అందించాయి. పోతన రచించిన శ్రీమద్భాగవతం భక్తి రసంతో నిండినది, సరళమైన భాషలో భగవద్భక్తిని హృద్యంగా ప్రతిబింబించింది. అన్నమాచార్యుల కీర్తనలు భక్తి, సంగీతం, సాహిత్య సమన్వయానికి ప్రత్యేక ఉదాహరణలుగా నిలిచాయి. భక్తి ఉద్యమాల వల్ల తెలుగు సాహిత్యం ఆధ్యాత్మిక, సామాజిక విలువలను పంచి, పాఠకులలో భక్తి భావనను పెంపొందించగలిగింది. వీటివల్ల మధ్యయుగ తెలుగు సాహిత్యం లోతైన భావనాత్మకత, సంగీతాత్మకత, సాంప్రదాయ శైలి పరిపక్వతను సాధించగా, తర్వాతి యుగాల్లో వచ్చిన కవులకు మార్గదర్శకంగా నిలిచింది.

4.2 శ్రీనాథుడు మరియు ప్రబంధ యుగం

శ్రీనాథుడు ప్రబంధ సంప్రదాయానికి ప్రాణం పోసి, తెలుగు సాహిత్యానికి నూతన వైభవాన్ని చేకూర్చారు. ఆయన రచనల్లో రాజసిక భావం, వీరత్వం, శృంగార రసాలు సమన్వయంగా వ్యక్తమయ్యాయి. కథన నిర్మాణం, పాత్రల లోతైన భావవ్యక్తీకరణ, కవిత్వ శైలి పరిపక్వత ఆయన రచనలకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ప్రబంధ యుగంలో తెలుగు సాహిత్యం శైలీ, నిర్మాణ, భావన పరంగా ఉన్నత స్థాయికి చేరింది. శ్రీనాథుని కృషి తరువాతి యుగాలలో కవులకి మార్గదర్శకంగా నిలిచింది. ప్రబంధ యుగ సాహిత్యం కేవలం వినోదాత్మకతకు పరిమితం కాక, భావనాత్మక, కళాత్మక వైభవాన్ని అందిస్తూ తెలుగు సాహిత్యానికి శ్రేష్ఠతను నిలబెట్టింది.

5. ఆధునిక తెలుగు సాహిత్యం

5.1 కందుకూరి వీరేశలింగం మరియు సామాజిక సంస్కరణ

ఆధునిక తెలుగు సాహిత్య పితామహుడిగా కందుకూరి వీరేశలింగం ప్రసిద్ధి చెందారు. ఆయన రచనలు సమాజంలో మార్పులు తీసుకురావడంలో ముఖ్యమైన మార్గదర్శకంగా నిలిచాయి. మహిళా విద్య, స్త్రీ-పురుష సమానత్వం, కులవివక్ష, సామాజిక అన్యాయాల పై ఆయన స్పందన స్పష్టంగా కనిపిస్తుంది. సరళమైన గద్యశైలిలో, సమాజంలోని అన్యాయాలను ప్రశ్నించే ధైర్యాన్ని ఆయన సృష్టించగలిగారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

5.2 గురజాడ అప్పారావు మరియు నాటకం

గురజాడ అప్పారావు నాటకాన్ని సామాజిక విమర్శ సాధనంగా ఉపయోగించారు. *కన్యాశుల్కం* నాటకం ఆ సమయపు అశ్లీలత, కులవివక్ష, పద్ధతులను ప్రజలకు స్పష్టంగా తెలియజేసింది. వాడుక భాషను సాహిత్యంతో సమన్వయం చేసి, ఆయన ప్రజాసాహిత్యానికి దారిద్దర్శకుడు అయ్యారు. వీర్ల కృషితో ఆధునిక తెలుగు సాహిత్యం సామాజిక జాగరణ, విమర్శాత్మక భావనలో శక్తివంతంగా అభివృద్ధి చెందింది.

6. తెలుగు కవిత్వంలో ఆధునిక ధోరణులు

ఆధునిక తెలుగు కవిత్వంలో కొత్త ధోరణులు వ్యక్తిగత భావాలను, సామాజిక చైతన్యాన్ని ప్రధానాంశాలుగా ప్రతిబింబించాయి. శ్రీశ్రీ ప్రవేశపెట్టిన అభ్యుదయ కవిత్వం పేదలు, సామాజిక అన్యాయాలు, అన్యాయ వ్యవస్థలను విమర్శిస్తూ సమాజ సమస్యలను ప్రధానంగా పరిచయం చేసింది. విప్లవ కవిత్వం దోపిడీ, అశాంతి, సామాజిక అసమానతలను ప్రశ్నిస్తూ ప్రజల మానసికత, చైతన్యాన్ని రణరంగంలోకి పిలిచింది. స్వాతంత్ర్యానంతర కాలంలో వ్యక్తి అనుభవాలు, ఆత్మోన్నతి, అస్తిత్వ సంబంధ ప్రశ్నలు కవిత్వంలో లోతుగా ప్రతిబింబించబడ్డాయి. ఈ ధోరణులు కవిత్వాన్ని కేవలం భావపరంగా కాక, సామాజిక–మానవీయ దృష్టికోణంలోనూ ప్రభావవంతంగా తీర్చిదిద్దాయి. ప్రయోగాత్మక శైలి, భాషా వినూత్నత, భావనలో లోతు ఆధునిక తెలుగు కవిత్వానికి ప్రత్యేక గుర్తింపును అందించాయి. అందువల్ల ఆధునిక కవిత్వం సమాజం, వ్యక్తి, రాజకీయ, ఆధ్యాత్మిక సమస్యలను సమగ్రంగా ప్రతిబింబించే శక్తివంతమైన వేదికగా నిలిచింది.

7. దళిత మరియు స్త్రీ సాహిత్యం

దళిత సాహిత్యం సమాజంలోని అసమానతలు, కులవివక్ష, నిర□□□□్మక పరిస్థితులను స్పష్టంగా ప్రతిబింబించింది. మాలపల్లి, పంచమి వంటి రచనలు దళితుల వాస్తవ జీవితాలను హృద్యంగా, సున్నితంగా చిత్రించాయి. ఈ సాహిత్యం సామాజిక నిర్మాణంలోని విభేదాలను, పీడనాలను ప్రజలకు తెలియజేసి చైతన్యాన్ని రేకెత్తించింది. స్త్రీ సాహిత్యం మహిళా అనుభవాలు, అణచివేత, ఆవేదన, స్వేచ్ఛాకాంక్షలను లోతుగా ప్రతిబింబించింది. లింగ సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలను సాహిత్యమాధ్యమంగా విశ్లేషిస్తూ, స్త్రీ రచనలు సమాజంపై విమర్శాత్మక దృష్టిని పెంపొందించాయి. దళిత మరియు స్త్రీ సాహిత్య ధోరణులు ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సామాజిక, వ్యక్తిగత, లింగ సమస్యలపై చైతన్యవంతంగా తీర్చిదిద్దాయి. ఈ రచనలు ప్రజలకు సమస్యల అవగాహనను కల్పించగా, సమాజంలోని మార్పుకు ప్రేరణగా నిలిచాయి. అంతేకాక, ఇవి ఆధునిక సాహిత్యంలో సామాజిక బాధ్యత, అవగాహనకు ప్రత్యేక ప్రాధాన్యతను అందించాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

8. సమకాలీన తెలుగు సాహిత్యం

గ్లోబలైజేషన్ ప్రభావంతో సమకాలీన తెలుగు సాహిత్యం కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రపంచీకరణ, మీడియా విస్తరణ, డిజిటల్ వేదికల ప్రాధాన్యం రచనా విధానాలను మారుస్తూ, సాహిత్యాన్ని పాఠకులకు సులభంగా చేరువ చేసింది. వెబ్, సోషల్ మీడియా, బ్లాగ్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్స్ ద్వారా రచనలు వెంటనే పాఠకులతో అనుసంధానమవుతున్నాయి. కథ, నవల, కవిత్వంలో ప్రయోగాత్మక శైలి, భాషా వినూత్నత, కథన నిర్మాణంలో నూతనత పెరిగింది. పరిశీలనాత్మక భావాలు, వ్యక్తిగత అనుభవాలు, ఆధునిక సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యల ప్రతిబింబం సమకాలీన సాహిత్యాన్ని పాఠకులకు మరింత సాన్నిహిత్యవంతంగా చేసింది. ఈ ధోరణులు కేవలం సృజనాత్మకతను మాత్రమే కాక, సమాజం, వ్యక్తి, లింగ, సాంస్కృతిక సమస్యలపై చైతన్యాన్ని పెంపొందించాయి. అందువల్ల సమకాలీన తెలుగు సాహిత్యం కొత్త పాఠకులకు ప్రభావవంతంగా చేరువయ్యే, సమాజంలో తక్షణ స్పందనను సృష్టించే శక్తివంతమైన వేదికగా మారింది.

9. తెలుగు సాహిత్యం: సామాజిక ప్రభావం

తెలుగు సాహిత్యం సమాజంపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. స్వాతంత్ర్య ఉద్యమం నుండి సమకాలీన ప్రజాస్వామ్య చర్చల వరకు, సాహిత్యం ప్రజల ఆలోచనలపై, భావనలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. భక్తి కవిత్వం, దళిత, స్త్రీ, ఆధునిక, సమకాలీన సాహిత్య ధోరణులు సమాజంలో చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి. సామాజిక చైతన్యం, న్యాయసిద్ధాంతాలు, సమానత్వం, పౌర హక్కుల అవగాహనలో సాహిత్యకారుల పాత్ర విశిష్టతను సాధించింది. సమాజంలోని అన్యాయాలు, అసమానతలను ప్రశ్నిస్తూ సాహిత్యం ప్రజల మనోభావాలను, చైతన్యాన్ని ప్రేరేపించింది. కేవలం సృజనాత్మక రచనలకు పరిమితం కాకుండా, సాహిత్యం ప్రజల చైతన్యానికి, సామాజిక మార్పుకు వేదికగా నిలిచింది. ఈ విధంగా తెలుగు సాహిత్యం ఆలోచన, అవగాహన, సామాజిక బాధ్యతలను పెంపొందించి, సమాజంలో సానుకూల మార్పులను సృష్టించింది. భవిష్యత్తులోనూ తెలుగు సాహిత్యం ఈ ప్రేరణను కొనసాగిస్తూ, సమాజంపై దీర్ఘకాల ప్రభావాన్ని చూపుతుందని ఆశించవచ్చు.

10. ముగింపు

తెలుగు సాహిత్యం నిరంతర పరిణామాన్ని అనుసరించి కొనసాగుతోంది. ప్రాచీన నన్నయ, తిక్కన, ఎర్రన కవిత్వాల నుండి మధ్యయుగ భక్తి, ప్రబంధ సంప్రదాయాలు, ఆధునిక సామాజిక–విమర్శాత్మక రచనలు, సమకాలీన ప్రయోగాత్మక కథలు, కవిత్వం వరకు ప్రతి దశ సమాజంతో సాన్నిహిత్యం కలిగి ఉంది. ప్రతి యుగంలోని రచనలు ప్రజల భావాలు, జీవన విధానాలు, సమస్యలను ప్రతిబింబిస్తూ పాఠకులకు ఆలోచన,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

జాగ్రత్త, ప్రేరణను అందించాయి. భక్తి, దళిత, స్త్రీ, ఆధునిక, సమకాలీన సాహిత్య ధోరణులు సామాజిక చైతన్యాన్ని, సమానత్వాన్ని, మార్పును ప్రేరేపించాయి. భాషా శైలి, భావాల లోతు, నిర్మాణంలో వినూత్నత, ప్రయోగాత్మకత తెలుగు సాహిత్యాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాయి. భవిష్యత్తులో కూడా తెలుగు సాహిత్యం తన వైవిధ్యాన్ని, సంపదను కాపాడుకుంటూ, కొత్త సమస్యలు, భావాలను ప్రతిబింబిస్తూ, కొత్త దిశల్లో వికసిస్తుందని ఆశించవచ్చు. ఈ సాహిత్య పరంపర తెలుగు భాషా, సాంస్కృతిక గౌరవాన్ని నిలుపడంలో కీలకంగా ఉంటుంది.

సూచన గ్రంథాలు

1. ఆరుద్ర, సమగ్ర ఆంధ్ర సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1998.
2. కేతన, తెలుగు సాహిత్య పరిణామం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 2005.
3. ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి, తెలుగు సాహిత్య చరిత్ర, ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్, 1996.
4. డా. వెల్చేరు నారాయణరావు, తెలుగు సాహిత్య సంప్రదాయం – చరిత్ర మరియు విమర్శ, ఎమిస్కో పబ్లికేషన్స్, హైదరాబాద్, 2003.
5. శ్రీశ్రీ, మహాప్రస్థానం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1950.
6. గురజాడ అప్పారావు, కన్యాశుల్కం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురణ, హైదరాబాద్, 1963.
7. డా. కె. శివారెడ్డి, ఆధునిక తెలుగు కవిత్వ ధోరణులు, ఎమిస్కో పబ్లికేషన్స్, హైదరాబాద్, 2008.
8. డా. కంచర్ల గోపన్న, తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2010.
9. డా. మేదరమెట్ల వెంకటరావు, దళిత సాహిత్య ఉద్యమం – తెలుగు సందర్భం, పుస్తకమ్ పబ్లిషర్స్, హైదరాబాద్, 2012.
10. డా. కలేకూరి ప్రసాద్, స్త్రీ వాదం మరియు తెలుగు సాహిత్యం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2015.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అంతర్జాలంలో తెలుగు సాహిత్య విజ్ఞానం

వెంకటేశ్వరరావు కట్టూరి,
ఎం.ఏ,ఎం.ఫిల్.

ప్రవేశిక :

ప్రస్తుతం ప్రపంచం అంతా ఒక కుగ్రామంగా మారిపోయింది. కారణం అంతర్జాలం. ఆంగ్లంలో ఇంటర్నెట్ అనే పదానికి సమానార్థంకంగా తెలుగులో అంతర్జాలం అనే పదాన్ని ఉపయోగిస్తున్నాము. ప్రపంచంలో ఏమూల ఏం జరుగుతుంది అనే విషయాలను దృశ్య రూపంలో చూడడం, అంతే కాకుండా ప్రపంచ సంస్కృతి , సాహిత్యాలుతో పాటుగా మన భారతీయ సంస్కృతి ,సాహిత్య సంప్రదాయాలను ఎన్నో దేశాలకు తెలియజేయడంలో అంతర్జాలం కీలక పాత్ర పోషిస్తుంది. అటువంటి అంతర్జాలంలో మన ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన ఎన్నో విషయాలు, పుస్తకాల రూపంలో దృశ్య ,శ్రవణ మాధ్యమాల రూపంలో పొందుపరచడం జరిగింది. జరుగుతుంది. వీటిని మనం ప్రప్రాంచంలోని ఏమూల నుంచి అయినా ఏ సమయంలోనైనా చూడటానికి, తెలుసుకోవడానికి అవకాశం ఉంది.

కీలకపదాలు :

అంతర్జాలం, బ్లాగులు, వెబ్ సైట్స్, ఆప్స్, సెల్ ఫోన్, ఫేస్ బుక్, సాంఘిక మాధ్యమాలు, వాట్స్ అప్, ట్వీట్టర్, టెలిగ్రాం, డిజిటలైజ్,పాడ్ కాస్ట్ ,స్టోరీటెల్, ఇంటర్నెట్ ఆర్కైవ్, యూట్యూబ్ మొదలైనవి.

డిజిటల్ విప్లవం తెలుగు సాహిత్యం పై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. సమాచార సాంకేతికత పెరిగిన తర్వాత, సాహిత్యం కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా అనేక కొత్త పుంతలు తొక్కింది.

విషయ వివరణ :

సాంకేతికత పెరగడం వల్ల తెలుగు సాహిత్యానికి నష్టం జరుగుతుందనే వాదన ఉన్నప్పటికీ, వాస్తవానికి డిజిటల్ మాధ్యమం సాహిత్యానికి కొత్త ఊపిరినిచ్చింది.

ఒకప్పుడు వార, మాస పత్రికల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండేది. ఇప్పుడు వాటి స్థానంలో అంతర్జాల పత్రికల ద్వారా తెలుగు సాహిత్యం విరివిగా విస్తరించింది.అంతర్జాలంలో వ్యక్తి స్వేచ్ఛను,అక్షర స్వేచ్ఛను గౌరవించే తొలి తెలుగు వ ిహిళా పత్రిక 'విహంగ.కామ్,"సారంగ.కామ్, 'కౌముది', 'సంచిక', 'ఈమాట.కామ్ వంటి అనేక వెబ్ పత్రికల ద్వారా సాహిత్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి అందుబాటులోకి వచ్చింది.

తెలుగు అంతర్జాల పత్రికల్లో ప్రాచీన తెలుగు సాహిత్యానికి అత్యధిక ప్రాధాన్యాన్నిచ్చే వాటిలో ఈమాట ఒకటి. దీనిలో తెలుగు ప్రబంధాలు, కావ్యాల్లో ప్రముఖమైన కళాపూర్ణోదయం, మనుచరిత్ర, వసుచరిత్ర, విజయవిలాసం మొదలైన వాటి కథాసారాంశాలను అందించారు. వీటితో పాటు పద్యకవిత్వాన్ని విశ్లేషించే అనేక వ్యాసాలు దీనిలో ప్రచురించారు.'(అంతర్జాలం–సాహిత్య దర్శనం పుట 13)

ఇక సామాజిక మాధ్యమాల ద్వారా తెలుగు సాహిత్యం లో వినూత్న మార్పులు జరిగాయి.

(Social Media) :

: ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రామ్ మరియు బ్లాగుల ద్వారా కవులు, రచయితలు,పరిశోధకులు,తమ రచనలను సామాజిక మాధ్యమాల ద్వారా పాఠకులకు చేరవేస్తున్నారు.

డిజిటల్ యుగం తెలుగు సాహిత్యానికి ముప్పు కాదు, ఇది ఒక అవకాశం. ఇది సాహిత్యాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చింది. అయితే సాంకేతికతను కేవలం ఒక వాహనంగా మాత్రమే కాకుండా, నాణ్యమైన సాహిత్యాన్ని సృష్టించడానికి, భాషా ప్రమాణాలను పెంచడానికి వినియోగించుకోవడం ఇప్పుడు మన ముందున్న ప్రధాన లక్ష్యం.డిజిటలైజేషన్

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వల్ల వందల ఏళ్ల నాటి తాళపత్ర గ్రంథాలు, అరుదైన పుస్తకాలను డిజిటలైజ్ చేసి భద్రపరుస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనేక విశ్వవిద్యాలయాలు,సాహితీ సంస్థలు,సాహితీ వేత్తలు ఎంతో కృషి చేస్తున్నారు.

ముఖ్యంగా మనసు ఫౌండేషన్ మన్నం రాయుడు వంటి సాహితీ కారులు తెలుగు సాహిత్యాన్ని ఇప్పటి వరకు మూడు కోట్ల పేజీలను డిజిటలైజ్ చేసి భద్రపరిచారు.

ఈ విశిష్ట కార్యక్రమం గురించి ఎ. రాజా హుస్సేన్ గారు మన్నం రాయుడు గారిని ముఖాముఖి క్రమక్రమంలో భాగంగా కొన్ని విషయాలను అడగ్గా రాయుడు గారు మాట్లాడుతూ తెలుగు సాహిత్యసేవ కోసం నేను(మన్నంవెంకటరాయుడు) ,సోదరులు డాక్టర్ గోపిచంద్, డాక్టర్ చంద్రమౌళి మా తల్లిదండ్రులు మన్నంనరసింహం, సుబ్బమ్మగార్ల పేరుతో మనసు ఫౌండేషన్ ను 2006లో స్థాపించాం.కనుమరుగు అవుతున్న విలువైన తెలుగు పుస్తకాలు సంరక్షించాలనే భావనతో ప్రఖ్యాత రచయిత'కాళీపట్నంరామారావు' గారిచేతులమీదుగా మనసు ఫౌండేన్ డిజిటీకరణ కేంద్రాన్ని నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కనియంపాడులో 2018లోప్రారంభించాం.తెలుగులో అచ్చైన ప్రతిపేజీని డిజిటైజ్ చేయటం, తెలుగులో నిన్నమొన్నటి తరాల ప్రముఖ రచయితల సాహిత్యాన్ని సమగ్రంగా పాఠకులకుఅందించడం,

ఇతరభాషల్లో తెలుగువారిని గురించిన రచనలను తెలుగులోకి అనువదించటం ఈ సంస్థ తరపున చేస్తున్నాం అని తెలిఎారు.ఇక 'తెలుగు వికీపీడియా', 'డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా' హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వంటి వేదికల ద్వారా ప్రాచీన సాహిత్యం మరియు ఆధునిక సాహిత్యం పరిశోధకులకు,విద్యార్థులకు,భావితరాలకు అందుబాటులో ఉంటోంది.

ఆడియో బుక్స్ మరియు పాడ్‌కాస్ట్‌లు :చదవడం కంటే వినడానికి ఆసక్తి చూపే వారి కోసం 'స్టోరీటెల్' , 'దాసుభాషితం' వంటి యాప్స్ ద్వారా తెలుగు నవలలు, కథలు' కవితలు ఆడియో రూపంలో అందుబాటులోకి వచ్చాయి.

అంతర్జాలం పుణ్యమా అని తాళపత్ర గ్రంథాల నుండి అచ్చు పుస్తకాల వరకు ఎంతో అమూల్యమైన ప్రాచీన తెలుగు సాహిత్యం ఇప్పుడు మనకి అందుబాటులో ఉంది. పద్య కావ్యాలు, ఇతిహాసాలు, ప్రబంధాలు, శతకాలను చదవాలనుకునే వారికి అనేక డిజిటల్ వనరులు ఉన్నాయి.

అంతర్జాలంలో ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అందించే కొన్ని ముఖ్యమైన వేదికలు, వెబ్‌సైట్ల వివరాలను పరిశీలిద్దాం

1. డిజిటల్ లైబ్రరీలు ఉ ఆర్కైవ్స్ :

ప్రాచీన సాహితీ చరిత్ర పుస్తకాలను స్కాన్ చేసి, పి.డి.ఎఫ్ (గ్రాణఖీ) రూపంలో భద్రపరిచే వెబ్‌సైట్లు ఇవి:

ఇంటర్నెట్ ఆర్కైవ్ : ఇందులో 'ఎవశ్రీబస్త్రబ ూతవతీఖ్‌బతీవ' లేదా 'ఎవశ్రీబస్త్రబ దీశీశీనం' అని వెతికితే వేల సంఖ్యలో ప్రాచీన సాహిత్యం దొరుకుతుంది. డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ణూ×) వారి సేకరణ కూడా ఇందులో విలీనం చేయబడింది.

తిరుమల తిరుపతి దేవస్థానమ్: టి.టి.డి వారి వెబ్‌సైట్‌లో అనేక ధార్మిక గ్రంథాలు, పురాణాలు, ఇతిహాసాలు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా 'పోతన భాగవతం', 'కవిత్రయ భారతం' వంటివి మనకు లభిస్తాయి.

2.వికీసోర్స్ :

తెలుగు వికీసోర్స్ : ఇది ఒక అద్భుతమైన వనరు. కేవలం స్కాన్ చేసిన పేజీలు కాకుండా, టైప్ చేసిన పాఠ్యం ఇక్కడ లభిస్తుంది.

మహాభారతం, భాగవతం, రామాయణం వంటి ఇతిహాసాలు.

విజయవిలాసం, మనుచరిత్ర వంటి ప్రబంధాలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

వేమన, సుమతీ శతకాలు మొదలైనవి మనం సులభంగా చదువుకోవచ్చు.

3. సాహిత్య వెబ్‌సైట్లు ఉ బ్లాగులు:

ఆంధ్రభారతి : తెలుగు సాహిత్యాభిమానులకు ఇది ఒక వరం.

ఇందులో నిఘంటువు చాలా ప్రసిద్ధి. ప్రాచీన కావ్యాల్లోని కఠినమైన పదాలకు అర్థాలు వెతకడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. దీనిలో మనం భాష, చరిత్ర, క్షేత్రములు, ఇతిహాసములు,కావ్యములు, శతకములు, కవితలు,కీర్తనలు, ధార్మిక ,బాల,వచన సాహిత్యము, నాటకాలు,లలితకళలు వంటి భారతీయ సాహిత్యం గురించిన ఎంతో సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ఆంధ్రభారతి వెన్ సైట్ నిర్వాహకులు దీని ముఖ్య లక్ష్యాన్ని ఇలా చెప్పుకున్నారు " కంప్యూటర్ల వల్లా, ఇంటర్నెట్ సౌకర్యం వల్లా నేడు ఎవరైనా, ఎక్కడైనా, ఎప్పుడైనా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవటానికి వీలైన పరిస్థితులు వచ్చాయి. ఈ సౌకర్యాలను వాడుకొని, తెలుగులోని ఉత్తమ సాహిత్యాన్ని సాహిత్యాభిమానులకు అందుబాటులో వుంచాలనే మహదుద్దేశంతో మా యీ ప్రయత్నానికి శ్రీకారం చుట్టాము." (ఆంధ్ర భారతి వెబ్ సైట్ నుంచి .....)

తెలుగు వన్ : ఇందులో 'సాహిత్యం' విభాగంలో అనేక పాత నవలలు, కథలు మరియు కావ్యాలకు సంబంధించిన విశ్లేషణలు దొరుకుతాయి.

ఈమాట : ఇది వెబ్ పత్రిక అయినప్పటికీ, ఇందులో ప్రాచీన సాహిత్యంపై లోతైన విశ్లేషణాత్మక వ్యాసాలు,ప్రాచీన సాహిత్య పుస్తకాల పరిచయాలు ఉంటాయి.

4. ఆడియో మరియు వీడియో మాధ్యమాలు అయినటువంటి కేవలం చదవడమే కాకుండా, వినడానికి కూడా చాలా వనరులు ఉన్నాయి:

యూట్యూబ్ లో గరికపాటి నరసింహా రావు,చాగంటి కోటేశ్వరరావు వంటి ప్రముఖుల ప్రవచనాలు, ప్రాచీన సాహిత్యాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా వివరిస్తాయి. అలాగే అనేక పద్యాల ఆడియోలు కూడా లభిస్తాయి.

పాడ్?కాస్ట్: స్పాటిఫై లేదా గూగుల్ పాడ్?కాస్ట్ లో అని వెతికితే, ప్రాచీన కథలను వినిపించే చానెళ్లు ఉన్నాయి.

5.ఫోన్స్ లో ఆప్స్ :

ప్రస్తుత కాలంలో చేతిలోని సెల్ ఫోన్ లో ప్రపంచ జ్ఞానాన్ని తెలుసుకోవచ్చు. అలాంటి ఫోన్ లో ఉపయోగించే ఆప్స్ లో మన ప్రాచీన సాహిత్యాన్ని అందించే ఆప్ "FreeGurukulam " ఆప్. ఇది ప్రస్తుతం వాడుతున్న అండ్రాయిడ్ , ఆపిల్ ఫోన్స్ లో ఉపయోగించ వచ్చును. భక్తి, యోగ, కర్మ , ఇతిహాసాలు, కావ్యాలు , శతకాలు,వేదాలు , వేదాంగాలు, ఉపనిషత్తులు వంటి ఎన్నో గ్రంధాలను పుస్తకాల రూపంగాను, ఆడియో , వీడియోల రూపంలోనూ ఉంచారు. నేను ఎందరో ఆప్ ద్వారా ఆ ప్రాచీన సాహిత్యాన్ని చదవడం జరుగుతుంది అనడంలో అతిశయోక్తి లేదు.

6. ప్రాచీన సాహిత్యంలో ముఖ్యంగా లభించేవి అంతర్జాలంలో మీరు ఈ క్రింది వాటిని సులభంగా పొందవచ్చు:

ఇతిహాసాలు: ఆంధ్ర మహాభారతం, ఆంధ్ర వాల్మీకి రామాయణం.

పురాణాలు: శ్రీమదాంధ్ర మహాభాగవతం, స్కాంద పురాణం మొదలైనవి.తెలుగు సాహిత్యం లో పంచ కావ్యాలు,

ప్రబంధాలు: మనుచరిత్ర, పారిజాతాపహరణం, ఆముక్తమాల్యద.

శతకాలు: కాళహస్తీశ్వర శతకం, దాశరథీ శతకం, నృసింహ శతకం.వంటివి మనం చూడవచ్చు.'సాహిత్యం ప్రక్రియాపరంగానూ, వస్తురూపంగానూ, కాలానుగుణంగా విస్తృత మవుతూ వుంది. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం కూడా సాహిత్యానికి తన తోడ్పాటును అందిస్తూనే వుంది. దీని ఫలితంగానూ ఆదిమకాలంలో రాతిగోడల మీద, చర్మపు చుట్టల మీద, తాళపత్రాల మీద రాయబడిన చరిత్ర, సంస్కృతి, సాహిత్యం కాగితంపై అచ్చు అక్షరాలలో ఒదిగిపోయింది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

.ప్రస్తుత కాలంలో అంతర్జాలంలో అన్నిరకాల వ్యాపారరంగాలను మాత్రమే కాదు, మనుష్యుల జీవనశైలిని కూడా నియంత్రిస్తున్నాయి.'

(అంతర్జాలంలో తెలుగు సాహిత్యం పుట 141)

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరినీ ఏకం చేసి భాషాభివృద్ధి కి ప్రాచీన సాహిత్యం లో ధర్మ సూత్రాలను ప్రజలు ఆదరించి, ఆచరణలో పెట్టడానికి అంతర్జాలం ఎంతగానో ఉపయోగపడుతుంది.మారుమూల గ్రామాలకు సైతం వారుతున్న కాలానికి అనుగుణంగా అంతర్జాలన్ని ఉపయోగించుకొని, విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలి. అంతర్జాలం ద్వారా రాజమహేంద్రవరంలో నూతనంగా పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరులో , మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు భాషాభివృద్ధి కేంద్రం 29-01-2026న ఉపాధ్యక్షులు ఆచార్య. డి.మ్యూనిరత్నం నాయుడు ఏర్పాటు చేసి తెలుగు సాహిత్యాన్ని విదేశాల్లో ఉన్న మన తెలుగు వారికి విద్యనందిస్తున్నారు. అంతర్జాలం లో తెలుగు సాహితీ చరిత్రను అకళింపు చేసుకొని,విద్య ప్రమాణాలు మెరుగు పరుచుకోవడానికి ఉపయోగించుకోవాలి.డిజిటలీకరణ ద్వారా మన విద్యావ్యవస్థను విద్యార్థులకు మరింత చేరువ చేయాలి.

ముగింపు:

ఆచార్య. ఎండ్లూరి సుధాకర్ గారు ఆన్నట్లు'రాతి పలకల నుంచి రాగి రేకుల నుంచి, తాళ పత్రాల నుంచి, అచ్చు యంత్రాల దాకా తెలుగు సాహిత్యం విభిన్న పరిణామాలకు దారితీసింది. మారుతున్న కాలంతోపాటు సాహిత్యం కూడా కొత్త కొత్త మలుపులు తీసుకుంది. ఆదికవి యుగం నుంచి అంతర్జాల యుగంలోకి తెలుగు సాహిత్యం ప్రవేశించింది'అంతర్జాలంలో అంతర్జాతీయ స్థాయిలో తెలుగుభాషాభివృద్ధి,విద్యాభివృద్ధి జరగాలి.భావితరాలకు ప్రాచీన తెలుగు సాహిత్య మార్పులు, తెలుసుకొని ముందుకు సాగాలి.

ఆధార గ్రంథాలు:

1అంతర్జాలంలో తెలుగు సాహిత్యం-సిద్ధాంత గ్రంధం - డా.పుట్ల హేమలత

2.అంతర్జాలం-సాహిత్య దర్శనం.సంపాదకులు-డా.పుట్ల హేమలత

అంతర్జాల పత్రికలు

1.ఈమాట.కామ్

2.తెలుగు సాహిత్యం. కామ్

3.విహంగ.కామ్

4.సారంగ.కామ్

5.కౌముది.కామ్

6.వికీపీడియా.కామ్

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

అనుభవాలు నేర్పిన జ్ఞానము- ఒక పరిచయం

డాక్టర్ గుండ్లూరు వెంకటరమణ తెలుగు శాఖ అధ్యక్షులు

శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

గణపవరం పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పిన్-534198

జ్ఞానం – అర్థం, ప్రాముఖ్యత:

మనిషి జీవనాన్ని అర్థవంతంగా, విలువలతో నింపే ప్రధాన శక్తినే జ్ఞానం అని అంటాం. జ్ఞానం లేకుండా మనిషి ముందుకు సాగలేడు.కొనసాగనూ లేడు. జ్ఞానం అనేది కేవలం పుస్తకాలలో చదివిన సమాచారం మాత్రమే కాదు; ఆ సమాచారాన్ని అర్థం చేసుకొని, అనుభవంతో మేళవించి, జీవితంలో ఆచరణలో పెట్టగలిగే స్థితి. అందుకే జ్ఞానాన్ని మనిషి జీవన మార్గదర్శిగా భావిస్తారు.

సాధారణంగా సమాచారం, విద్య, జ్ఞానం అనే మూడు పదాలు మనకు ఒకటిగా అనిపించినా, వీటిలో తేడా ఉంది. సమాచారం అంటే చదివినది లేదా విన్నది. విద్య అంటే ఆ సమాచారాన్ని పద్ధతిగా నేర్చుకోవడం. జ్ఞానం అంటే ఆ విద్య ద్వారా పొందిన అవగాహనను సరైన సందర్భంలో ఉపయోగించగలగడం. అందువల్ల జ్ఞానం మన ఆలోచనలకు దిశానిర్దేశం చేస్తుంది.

భారతీయ తత్వశాస్త్రంలో జ్ఞానానికి అత్యున్నత స్థానం ఉంది. "సా విద్యా యా విముక్తయే" అనే వాక్యం ద్వారా,అజ్ఞానం నుండి విముక్తి కలిగించేదే నిజమైన జ్ఞానమని చెప్పబడింది.అజ్ఞానం మనిషిని చీకటిలోకి నడిపిస్తే, జ్ఞానం వెలుగులా మార్గాన్ని చూపిస్తుంది. మంచి–చెడు,సత్యం–అసత్యం మధ్య తేడాను గుర్తించగల శక్తి జ్ఞానమే.

జ్ఞానం మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. ఒక వ్యక్తి ఎంత విద్యావంతుడైనా, ఆ జ్ఞానాన్ని సమాజ హితానికి ఉపయోగించకపోతే అది అసంపూర్ణమే. నిజమైన జ్ఞానం వినయం, నైతిక విలువలు, బాధ్యతను పెంపొందిస్తుంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరగడానికి జ్ఞానం దోహదపడుతుంది.

మా గురువు నేర్పిన అనుభవం జ్ఞానం

మా గురువుగారితో నాకున్న అనుబంధాన్ని గురించి రాద్దామనుకుని ఎన్నిసార్లు పెన్ను, పేపర్ తీసుకుని పక్కన పెట్టేశానో.రాయలేకా కాదు.అలాగనిరాత రాక కాదు. బద్దకమా ? మనసు ఒప్పుకోవడం లేదు . సోమరితనమా? అదెప్పుడూ లేదే . అసలు విషయమల్లా ఎలా మొదలు పెట్టాలి? ఏం రాయాలి ? అనేదే . ఆలోచిస్తే ఎందుకింత స్తబ్దంగా వుండిపోయానో ఏమీ అర్థం కావడం లేదు.ఎంత వెదికినా కారణం మాత్రం బోధపడటం లేదు. బహుశా ఈ పెళ్లి,ఈ ఉద్యోగం కొంత కారణం కావచ్చేమో అనుకుంటున్నా.అప్పుడెప్పుడో మా గురువు గారన్న మాటలు ఇప్పుడు నాకు బాగా జ్ఞాపకానికి వస్తున్నాయి .ఆవేమంటే "సొంతంగా ఒక వాక్యం రాయడం ఎంత కష్టమో" అని ఆయనంటుంటే అప్పుడు అర్థమయ్యేది కాదు . ఇప్పుడు నాకు స్వయంగా అర్థమవుతూ వుంది రాయడమంటే ఎంత కష్టమో అని.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

***మా గురువు చాలా చాలా స్మార్ట్ గా కుర్రోడిలాగా చలాకీగా వుంటారు. నిత్యమూ మొహంపై తొనికిసలాడే చిరునవ్వు ,నిత్య నూతన యవ్వనుడిలా నిండుమనసు ,భావ చైతన్యం,ఆలోచనల్లో ఖచ్చితత్వం చేతల్లో చురుకుదనం, నడకలోవేగం,మాటలో స్పష్ట త , వాక్యంలో కొత్తదనం , చెక్కు చెదరని హైర్ స్టైల్... ఇది మా గురువు గారి చిత్రం నాకు తెలిసినంత వరకు .* ఇంకా చెప్పాలంటే నడుస్తున్న కథకి ఒక చిరునామా ,కథల గంప , కథల ఖజానా , నవలల కొట్టు ,మా గురువు గారు. వినాలనే తపన వుండాల్నే గానీ కొన్ని వందల వేల కథల్ని చెప్పగల ఆధునిక కథల కంప్యూటర్ మా మాస్టారు. మనం ఏ రచయిత పేరు చెప్పినా, ఆ రచయితకు సంబంధించిన ఓ పది పదిహేను కథల చిట్టా వరుసగా మన ముందుంచుతారు వికీపిడియాలో లాగా.**

మా గురువు ఆచార్య తుమ్మల రామకృష్ణ గారితో నా అనుబంధం సుమారు సుమారుగా పదిహేనేళ్ళ పై మాటే. నేను 2006లో హైదరాబాటు విశ్వ విద్యాలయంలో పి.జి.లో చేరాను. సార్ మాకు మొదటి క్లాసులోనే విద్యార్థులందరిని లేపి, పరిచయం చేసుకున్నాక , ఒక్కో క్కరిని అడిగిన మొదటి ప్రశ్న "మీరు ఇంత వరకు ఏ పుస్తకాన్నయినా ఈవార నుంచి ఆవార దాకా పూర్తిగా చదివారా అని" ? అందరూ వాళ్ళు చదివిన పుస్తకాల పేర్లు చెబుతున్నారు. కొంత మంది విగ్రహాల్లా గా లేచి నిలబడ్డారు. చివరకి నన్ను కూడా అడిగారు నువ్వేం చదివావని ?నేను తడుముకోకుండా "బైబిల్ ని 3 సార్లు చదివాన"ని చెప్పాను.అందుకాయన 'అవసరమైన పుస్తకాల్ని చదవండ'ని సున్నితంగా మందలించినట్లన్నారు .

తర్వాత గురజాడని ,శ్రీ శ్రీ ని , చలాన్ని ,కొకుని, బుచ్చిబాబుని ,బాపిరాజుని ,విశ్వనాథని ,జాషువాని ,అరుద్రని ఆత్రేయని ,గోపి చంద్ ని,రాయప్రోలుని ,రారాని ,కారాని ,చేరాని ... ఇలా ఎందర్నో కవుల్ని రచయితల్ని .. వాళ్ళు రాసిన పుస్తకాల్ని సుమారు ఓ యాభై దాకా ఏకరువు పెట్టి, వీటినెప్పుడైనా చదివారా?అసలు వీళ్ళ పేర్లేప్పుడైనా విన్నారా?అని ప్రశ్నించే సరికి మా నోట మాట రాలేదు.అప్పుడు సార్ మాకు స్త్రీవాద సాహిత్యం చెప్పేవాళ్లు . తర్వాత కల్పనా సాహిత్యంలో భాగమైన నవలని, కథని కూడా మాకు చెప్పారు .

గురువు గారు మేము మూడవ సెమిస్టర్ లో వున్నప్పుడు ఓ సారి మమ్మల్నందరినీ ఒక అసైన్మెంట్ రాసివ్వమని చెప్పారు. నేను రాజశేఖర చరిత్ర నవల గురించి రాశాను . ఆ అసైన్మెంట్ ఇప్పటికీ నా దగ్గరుంది. మా గురువు దాన్ని చూసి "నీ హాండ్ రైటింగ్ చాలా బావుంద"ని మెచ్చుకున్నారు. అలా పరిచయమై, పెరిగి పెరిగి ఈ మాటలు రాసే దాకా కొనసాగుతూ వస్తోంది.

సమయపాలన విషయంలో ఆయన లాగా నేనిప్పటికీ చేయలేకపోతున్నానే అని ఎప్పుడూ బాధపడుతూ వుంటాను.క్లాస్ కి ఎప్పుడూ 5 నిమిషాలు ముందే వుంటారు. టైమ్ సెన్స్ ఎక్స్ లెంట్ . లేట్ గా వచ్చే వాళ్ళని రానివ్వరు. తర్వాతహా సార్ క్లాసంతే ఎవ్వరూ లేట్ రారు. లేట్ అయితే ఆగిపోతారు. కానీ మధ్యలో వచ్చి డిస్టర్బ్ చేయరు.

2008లో నా ఎం.ఏ పూర్తయ్యాక ఏం చెయ్యాల్నో తెలియని పరిస్థితి . ఎం.ఫిల్ సీట్ వస్తుందో రాదో అనే భయం. అప్పుడు చాలా పోటీ వుండేది . అప్పుడు డిస్క్రిప్టివ్ పద్ధతి వుండేది. ఆ సంవత్సరమే కొత్తగా ఆబ్జెక్టివ్ పద్ధతిని ప్రవేశ పెట్టారు . అదొక పెద్ద కన్ఫ్యూషన్ . వ్రాత పరీక్ష 75 మార్కులు, ఇంటర్వ్యూ 25 మార్కులుండేవి.ఆ టైమ్ లో మా గురువుగారు నన్ను వాళ్లింటికి పిలిచి, కన్యాశుల్కం మీద చెయ్యమని చెప్పి ,ముందు దీన్ని చదివి తర్వాత పద

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

ప్రయోగ సూచీని తయారు చెయ్యమని చెప్పారు. దానికి సంబంధించిన ఇంకా కొన్ని పుస్తకాల్ని ఇచ్చారు. బాగానే ప్రయత్నం చేసి చదివాను. నా అదృష్టమో దురదృష్టమో తెలియదు కానీ నాకు వ్రాత పరీక్షలో తక్కువ మార్కులు వచ్చాయని తెలిసింది . తర్వాత ఇంటర్వ్యూ బానే చేశాననిపించింది కానీ , మా గురువు గారు ఒప్పుకోలేదు.మొత్తానికి ఎం.ఫిల్ లో సీట్ వచ్చింది. చేరాను. కన్యా శుల్కం పద ప్రయోగ వైచిత్రి మీద ఎం.ఫిల్ చేశాను .

ఏం.ఫిల్ లో ఉండగానే నాకు RGNF వచ్చింది . ఏం.ఫిల్ పూర్తవగానే UGC-JRF కి అర్హత సాధించాను ఏం.ఫిల్ పూర్తయాక తర్వాత ఏం చేయాలో అనే క్వశ్చన్ మార్క్ ? పి.హెచ్‌డి వస్తుందో రాదో అనే భయం .పోటీ అలా వుండేది . 12 సీట్లు మాత్రమే వుండేవి . ఏం చేయాలో పాలు పోదు. మళ్ళీ మా గురువు గారు నాకు బాగా సపోర్ట్ చేశారు.కష్టపడి చదివాను.ఇంటర్వ్యూ లో కూడా అందరూ సపోర్ట్ చెయ్యక పోయినా మా గురువుగారు పట్టుబట్టి నాకు సహాయం చేశారు. ఎట్టకేలకు పి.హెచ్‌డి సీట్ వచ్చింది .

నేను 2009 లో పి.హెచ్‌డి. లో చేరాక వెంటనే నాకు పి.జి. విద్యార్థులకు పాఠాలు చెప్పే అవకాశాన్ని ఇచ్చారు మా గురువు గారు. అప్పుడు తెలుగు శాఖాధ్యక్షులుగా ఆచార్య బేతవోలు రామ బ్రహ్మం గారున్నారు. ఆయన నన్ను క్లాస్ కి తీసుకెళ్లి "ఈ అబ్బాయి తుమ్మల రామకృష్ణ గారి స్టూడెంట్ . ప్రాచీన సాహిత్యం బాగా చదువుకున్నాడు. బాగా చెప్తాడు వినండి" అని చెప్పి వెళ్ళిపోయారు. ఆ పరిచయపు మాటల్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను .అలాగే నేను 4 సంవత్సరాల పాటు క్లాసస్ తీసున్నాను. ఆ టైమ్ లో నేను చాలా పుస్తకాలు చదువుకున్నాను .తెలుగు డిపార్ట్ మెంట్ లో ఎవ్వరికీ ఇవ్వని అరుదైన అవకాశం నాకిచ్చారు మా గురువుగారు . అదీ ఆయనకు నా మీదున్న నమ్మకం . ఇదంతా మా గురువు గారి చొరవే అని చెప్పాలి .

రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ డిపార్ట్ మెంట్ లోనే వుండాలి . ఎప్పుడూ ఏదో ఒక పని చెయ్యాలి . చదువుతూ వుండాలి.లేదంటే సార్ డిక్టేట్ చేస్తుంటే నేను కూచుని రాసుకోవాలి . సాయంత్రం అయ్యిందంటే ఆయనతో పాటు ఇంటికెళ్లటం. కాసేపున్నాక అలా బయటికెళ్లటం, ఎమైనా కావాలంటే తెచ్చుకోవడం అలా చేసేవాళ్లం. దారి పొడుగునా ఆయనకి ఫ్రెండ్స్ వుండేవాళ్లు . గురువుగారు ఫ్రూట్స్ కొనుక్కొని అలాగే వెళ్లిపోరు. పండ్ల వానితో మాటా మంచీ అయ్యాకే వెళ్తారు . అలాగే పులవానితో . కూరగాయలవానితో . జ్యూస్ షాప్ వానితో . అందరితో పలకరిస్తారు .ముందు వాళ్ళే ఈయన్ని చూడగానే నవ్వేస్తారు. వాళ్ళతో మాట్లాడేటప్పుడు తన స్థాయి బేధాలన్నీ పక్కన బెట్టి ఒక మామూలు మనిషిగా ప్రవర్తిస్తారు.ఎవరితోనైనా సరే ఇట్టే కలిసిపోతారు. చాలా కలివిడిగా వుంటారు . కార్ మెకానిక్ తో అయితే సరే సరి. వానికి హిందీ నేర్పిస్తారు 'భాయ్ యెహ్ కైసా' ఆనంటూ . నేనుండి 'ఏంది సార్ ఇదంతా' అనంటే "రమణా ! ఈ ప్రపంచంలో నీకు రాని భాష ఏందో చెప్పు ఆ భాషను నేను మాట్లాడతాను.అవసరం మనిషికి దేన్నయినా నేర్పిస్తుంది " అనంటారు నేను ఏం.ఫిల్ చేస్తున్నప్పుడే నన్ను IIIT గచ్చిబౌలి లో టీచింగ్ అసిస్టెంట్ గా పెట్టుకొని అక్కడ నాకు పాఠాలు చెప్పే అవకాశమిచ్చారు మా గురువు గారు. అలా అక్కడ పరిచయమైంది లిడియా. తను ఇప్పుడు ఆస్ట్రేలియాలో సెటిల్ అయ్యింది. నాకు అత్యంత ఆప్త మిత్రుడైన విజయవాడ ప్రకాష్ కి ఆమె బంధువు. ప్రకాష్ సాహిత్యాన్ని అంటే ప్రత్యేకించి చలాన్ని,అతని సాహిత్యాన్ని బాగా ఇష్టపడి చదువుతాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

గురజాడన్నా, కన్యాశుల్కమన్నా మా గురువు గారికి ఎంతో ఇష్టం. ఎంతిష్టమంటే గురజాడ "దేశమును ప్రేమించుమన్నా మంచిది అన్నది పెంచుమన్నా" అనే గేయాన్ని ఫ్రేమ్ కట్టించి ఇంట్లో అందరికీ కనబడేటట్లు హాల్ లో తగిలించుకునేంత. ఎంతిష్టమంటే కన్యాశుల్కాన్ని నోటికి చెప్పేంత.

నాకు చాలా ఆశ్చర్య మనిపించేది. నిజానికి నాకు పద్యం అంటే చాలా ఇష్టం .. నేను పద్యం రాస్తాను .. పాడతాను కూడా. కానీ వచనాన్ని ఆయన ఎలా గుర్తు పెట్టుకుంటారో నాకు ఇప్పటికీ అర్థం కాదు.. నేను కన్యాశుల్కాన్ని లెక్కబెట్టుకొని 30 సార్లు చదివాను. కానీ నాకు మొదటి అంకం తప్ప , ఇంక ముందుకు సాగదు. గురువు గారి సాధన ,పట్టుదల,ఆయన చదివే విధానం అంత నిశితంగా,లోతుగా వుంటాయని నాకిప్పుడు కొంచెంకొంచెం అర్థమవుతూ వుంది.

ఓ సారి నాకు బాగా గుర్తు. కన్యాశుల్కం సంపూర్ణ నాటక ప్రదర్శన విశాఖ పట్నంలో జరుగుతోందని పేపర్లో న్యూస్ వచ్చింది. అదే విషయాన్ని సార్ కి చెప్పాను . వెళ్తావా అనడిగారు . హా వెళ్లోస్తాను సార్ అన్నాను. డబ్బులున్నాయా అనడిగారు. లేవన్నాను . వెంటనే ఓ వెయ్యి రూపాయలు తీసి 'నువెళ్ళి చూసిరా ముందు' అని నా చేతిలో పెట్టారు.ఇలా ఇచ్చేది నాకొక్కడికే కాదు.గురువుగారి దగ్గర పనిచేసే వాల్లనెవరినైనా సరే అదే మాటడిగి లేకుంటే వెంటనే డబ్బులు తీసిస్తారు. విద్యార్థుల్ని అంతగా పట్టించుకుంటారు.

మా గురువు గారు మొదట మనిషిని బాగా నమ్ముతారు . ఆ నమ్మకాన్ని నిలుపుకోకపోతే చాలా బాధపడతారు. తర్వాత అతన్ని నమ్మరు.పొరపాటును ఒప్పుకొంటే వెంటనే క్షమించేస్తారు. ఒక్కోసారి జీవిత కాలం కూడా క్షమించరు. కమ్యూనికేషన్ గ్యాప్ ను మాత్రం అస్సలు ఇష్టపడరు. మా అందరికీ వుండే బలహీనతే అది. మేము ఎవ్వరము కూడా ఇంటికెలితే ఫోన్ చెయ్యము. ఎస్ఎంఎస్ చెయ్యము. చేయకూడదని కాదు .. ఎందుకో చెయ్యము అంతే. బాగా కోప్పడేవారు. దాన్ని అస్సలు ఒప్పుకునే వారు కాదు.చాలా సున్నితంగా వుంటారు. అంతే స్థాయిలో కఠినంగా కూడా. నిజానికి అలాగే వుండాల్సేమో అనిపిస్తుంది . ప్రధానంగా మనుషులంటే ఆయనకి ప్రేమ ఎక్కువ. అందుకే ఆయన అందర్నీ ప్రేమిస్తారు. శత్రువుల్ని కూడా ప్రేమించాలి రమణా అని చెప్పే వాళ్ళు . చాలా ఆశ్చర్యమనిపిస్తుంది కొన్ని సార్లు ఆయన మాట్లాడే మాటలు వింటుంటే. ఆయన జీవితంలోని పరిస్థితులన్నీ అడ్డం తిరిగినా మనో ధైర్యాన్ని కోల్పోలేదు. కొన్ని సార్లు ఈ ప్రపంచమే ఒంటరిని చేసినా ఆయన ఏ నాడూ బాధపడుతూ కూర్చోలేదు. మన పని మనం చేస్తూ పోవాలి అనేవాల్లు.టైమ్ వస్తుంది అప్పుడు మనం చేసిన పనికి తగిన గుర్తింపు వస్తుంది అనే వాళ్లు. దేనికీ తొందర పడకూడదు అని చెప్పేవాళ్లు . I heart fully say my thanks to my beloved guru Professor Tummala Ramakrishna Garu. ఈ సమాజంలో ఎలా బతకాల్నో నేర్పించారు. " సమాజమంతా చాలా బావుంటుందనుకోవద్దు.అరిస్టాటిల్ ఆదర్శ సమాజాన్ని వూహించద్దు రమణా అని నన్ను ఎక్కిరించేవాళ్లు . మనం బావున్నాం కదా అని అంతా బావుంటారని అనుకోకు.మనిషి తాను బతకడం కోసం ఏం చేసినా తప్పు లేద" నుకుంటాడు కాబట్టి మనం ఆలోచించి మాట్లాడాలని చెప్పేవాళ్లు. మా విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకీ , ఉద్యోగాలకీ ఇంటర్వ్యూ లు జరిగేటప్పుడు వివిధ రకాలైన మనుషుల మనస్తత్వాలను , ఆ టైమ్ లో వాళ్ళ వైఖరిని గురించి చెప్పి చాలా బాధపడేవారు . మెరిట్ విద్యార్థులకి అన్యాయం జరగకూడదనే వారు . జాతి ,మత, కుల ,వర్గ ,ప్రాంత

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR:10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume 15, Issue 1(2) January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in
International Conference on "Indian Knowledge System in Telugu Literature"
రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు - భారతీయ జ్ఞాన పరంపర - తెలుగు సాహిత్యం

